
కథలు

# కాటమ రాజు కథలు -1



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

## సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి



గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

## శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

## అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

## వందే గురుపరంపరాం..





Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

# భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# కాటమరాజు కథలు

## మొదటి సంపుటము

[అప్పుల బలరామకథ, పుంపాటి కథ, పెద్దిరాజు కథ, పోలిరాజు కథ, ఖిల్లపల్లి పోతురాజు, కాటమరాజు పట్నం కట్టిన కథ, కరిమాలపల్లి రాజు కథ, పాపయ్య కథ]

సంపాదకుడు :

డా. తంగిరాల వెంకట సుబ్బారావు, M.A., Ph.D.

సహాయకుడు :

డా. చన్నాప్రగడ తిరుపతిరావు, M.A., Ph.D.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - బైతాలు

హైదరాబాదు—1.

ప్రథమ ముద్రణ
సన—1978
ప్రతులు-1,100

మూల్యము రు. 30
ముప్పది రూపాయలు

ముద్రణ :
సౌభాగ్యలక్ష్మీ ఆర్ట్ ప్రింటర్స్,
బషీర్‌బాగ్, హైదరాబాద్-500 029.

# తొలిపలుకు

ప్రపంచపు ప్రముఖ సాహిత్యము లన్నింటియందు వలెనే, తెలుగు సాహిత్యమునను, 'వీరగాథలు' ఒక ప్రత్యేక ప్రక్రియగ, జనాసీకపు ఆచరణను, అందును ముఖ్యముగ జానపదుల మన్ననను, విరివిగ ఆర్జించినవి. ఈ విషయమున తెలుగు సాహిత్యమునకు సంబంధించినంతవరకు, ఒక ప్రత్యేక విశిష్టత కన్పట్టుచున్నది. తక్కిన ప్రపంచ సాహిత్యములలో ఎచటను ఈ సాహిత్య ప్రక్రియ అగ్రశ్రేణికి చెందిన కవులను ఆకర్షించినట్లు కన్పట్టదు. కావి తెలుగు దేశపు మేటి కవులలో ఒకడుగ చారిత్రక ఖ్యాతిని ఆర్జించి, కవి సార్వభౌముడుగ ప్రశంసితుడైన శ్రీనాథునంతటి వానిని ఈ 'వీరగాథా' ప్రక్రియ ఆకర్షించినది. ఆయన రచించిన 'పల్నాటి యుద్ధము' నాడును నేడును పండిత పామర రంజకమై తెలుగు సాహిత్యమున వన్నెకెక్కినది. అంతేకాదు; ప్రపంచమున ఇప్పటికి వివిధ సాహిత్యములలో లభ్యములగుచున్న వీరగాథలను పరిశీలించి చూడగ, కాలరీత్యా, ప్రాచీనతయందు దీనిని అధిగమించిన వీరగాథ కనరాదని పండితుల అభిప్రాయము.

శ్రీనాథుని తరువాత ఎందరో కవులు వివిధ ప్రాంతీయ చారిత్రక సంఘటనలను ఆధారములుగ గ్రహించి అనేక వీరగాథలను రచించిరి. ఇవి యన్నియు జానపదులందు మౌఖిక ప్రచారమున మాత్రమే నిలచి ఉన్నవి. పాడుటకు అనుకూలముగ ఉండు జానపదీయ గీతశైలిలో రచితములగు ఈ గాథలు కొన్ని ప్రత్యేక ఉత్సవ సందర్భములందు, సాంప్రదాయిక గాథాగాయకులచేత పాడబడుచు జనులనురంజింపజేయుచున్నవి. కాని ఆధునిక నాగరికత సంఘమున తెచ్చిన మార్పులవలన అట్టి గాథాగాయకుల సంఖ్య నానాటికి క్షీణించుచున్నది. కావున, క్రమముగ అవి లుప్తములగు పరిస్థితి ఏర్పడు అవకాశము కలదు. అట్టి దురవస్థ సంభవిల్లక మునుపే వానికి ముద్రితరూపములను కల్పించవలసిన ఆవశ్యకత ఏర్పడినది.

ఇదివరలో వేటూరి ప్రభాకరశాస్త్రిగారివంటి పండితులు ఈ గాథలందు ఒకటి రెండింటిని, తగు పీఠికలతో ముద్రింపజేసినను అవి సముద్గములు కావనుట సుస్పష్టము. వీరగాథలను అన్నింటిని, వాని వివిధ పాఠాంతరములను, కాటమరాజు కథలవంటి కథాచక్రములోని గాథలన్నింటిని సేకరించి, సంస్కరించి ప్రకటించుటకు వారికి ఆనాటికి అవకాశము లేకుండెను. అందులకే పరిమిత మైన ఏ ఒకటి రెండింటినో వారు ప్రచురించిరి. ఈ లోపమును పూరించుటకై ఈ వీరగాథలను అన్నింటిని సేకరింపజేసి, సుసంస్కృతరూపములతో, విపులాత్మక పీఠికలతో ప్రచురించుటపై ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయించినది. ఆ నిర్ణయానుసారము జరిగిన కృషిలో తొలుతటివి ఈ కాటమరాజు కథలు; ఇది రెండు సంపుటముల గ్రంథము, అందిపుచ్చుకొని ప్రచురించినది ప్రథమ సంపుటము.

ఈ గ్రంథ సంకలన కర్తలు డా. తంగిరాల వెంకటసుబ్బారావుగారు జానపద వాఙ్మయ రంగమున పరిశోధకులుగ సుప్రసిద్ధులు. ఈ వీరగాథలను, వాని వివిధ పాఠాంతరములను సేకరించుటకు ఆంధ్రప్రదేశమంతట వీరు, వ్యయ ప్రయాసలకు ఓర్చి పర్యటించి, లభ్యములగు తాళపత్ర గ్రంథములను, సాంప్రదాయిక గాథాగాయకులనుండి లభ్యములగు గాథారూపములను సవిమర్శముగ పరిశీలించి ఈ సంపుటములను సమకూర్చుటయేగాక, దానికి పీఠికపుటల పైబడిన పీఠికలను రచించి, వీరగాథల పుట్టు పూర్వోత్తరములను, ఆంధ్ర సాహిత్యమున వానికి గల ప్రాముఖ్యమును సాకల్యముగ వర్ణించిరి. ఇటుల బహుశ్రమకోర్చి 'కాటమరాజు కథలు'ను డా. తంగిరాల వెంకటసుబ్బారావుగారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పరిశీలన సిద్ధము చేసిరి. అందులకై వారికి అకాడమీ సదా కృతజ్ఞతాబద్ధము.

ఈ గ్రంథముద్రణను చక్కగ సకాలమున నిర్వహించిన నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు వారికి మా కృతజ్ఞతలు.

హైదరాబాదు
7-8-76

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

# అంకితము

అన్నెమూ పున్నెమూ ఎరుగని అచ్చం దేవుడిలాంటి అమాయకుడు
సంసారంపట్టని తామరాకుమీది నీటిబొట్టు సర్వసంగ పరిత్యాగి తండ్రి సుబ్బన్న-
ఆ త్తమామల ఆరళ్ళ అడక త్తెరలో చిక్కుకున్న పలుచని పోకచెక్క-
నరకయాతనలను తాల్మితో సహిస్తున్న సాధ్వీమతల్లి కన్నతల్లి సీతమ్మ-
ఆ త్తింటికి వెళ్ళవలసిన ఆక్కలు ఇంతలు అంతలు తమ్ములు-
ధృతరాష్ట్రుడు జగ్గన్నతాత దుర్యోధనాదులు మేన త్తలు-
చుట్టూ కోరలు చాచిన క్రూరసమాజం చుట్టాలు నక్కలూ తోడేళ్ళూ-
గోతులూ గొప్పలూ గుచ్చుకునే సూదిరాళ్లు చిమ్మచీకట్ల తుమ్ములు-
కీచురాళ్ళ ఈతరుప్పలు బెకబెకల బోదురు కప్పలు-
పామరత్వం ప్రవహించే పంటకాలువ పొంత బ్రహ్మజెముడు డొంకల పుంత -
సుడిగుండాల నడిగోదాట్లో చిక్కిన చుక్కాని విరిగిన కుటుంబం తొట్టిపడవ-
ఈ దారుణ పరిస్థితులన్నించినీ ధైర్యంగా ఎదిరించి నాయకత్వాన్ని వహించి
తన లేతనెత్తురు కాగడాకొసని ప్రతిభను వెలిగించి పౌరుషాన్ని మండించి
చీకట్లో తడుముకుంటున్న తమ్ముళ్ళకు వెలుగుబాటలు చూపించి ముందడుగు
వేయించి
తన నియమబద్ధ గాంధేయ జీవితాన్ని చుక్కానిచేసి నిత్యం త్యాగంతో తెడ్లువేసి
నావ దరిజేర్చిన మొనగాడు ! కష్టాల మత్స్యయంత్రాన్ని కూల్చిన విలుకాడు !
అనుజన్ముల అభ్యుదయాన్ని చూసి అనుక్షణం పొంగిపోయే అభినవ ధర్మరాజు

మా అన్నయ్య
మా పాలిటి కన్నయ్య
శ్రీ తంగిరాల వెంకట కృష్ణ సోమయాజుల
పాదపద్మములకు
భక్తి ప్రపత్తులతో.....

——పెద్ద తమ్ముడు
(తంగిరాల వెంకట సుబ్బారావు)

# పీఠికలు - విషయసూచిక

## పీఠిక I

## జానపద విజ్ఞానము - వీరగాథలు


| విషయము | పుట |
|---|---|
| 1. జానపద విజ్ఞానము (Folklore) | i |
| 2. జానపద సాహిత్యము (Folk-literature) | vi |
| 3. వీరగాథలు (Ballads) | viii |
| 4. వీరగాథా నిర్వచనము | x |
| 5. వీరగాథల ప్రాచీనత | xii |
| 6. వీరగాథల ఉత్పత్తి కర్తృత్వములు | xiii |
| 7. విదేశభాషలు-వీరగాథలు | xiv |
| 8. భారతభాషలు-వీరగాథలు | xv |
| 9. తెలుగులో వీరగాథలు | xv |
| 10. వీరగాథా లక్షణములు | xvii |
| 11. వీరగాథల వర్గీకరణము | xix |
| 12. శక్తి కథాచక్రము | xxi |
| 13. పల్నాటి వీరగాథాచక్రము | xxiii |
| 14. కాటమరాజు కథాచక్రము | xxxi |
| 15. బొబ్బిలివరుస కథలు | xxxix |
| 16. పదములు-జంగం కథలు | xxxxii |
| 17. వీరగాథానికలు లేక లఘు వీరగాథలు | xxxxiii |
| 18. వీరగాథానుకరణములు-బుఱ్ఱకథలు | xxxxv |

19. వీరగాథలు-ప్రసవోషణ xxxxvii
20. వీరగాథా కవిత్వము-వారాసుప్రసంగములు xlix
21. వీరగాథల భాష li
22. వీరగాథల ఛందస్సు lii
23. గాథాగానము-సంగీతము lvi
24. వీరగాథల వైశిష్ట్యము lvii
25. గాథాకారులు lviii
26. క్షీణతా కారణములు lix
27. సేకరణ-పరిరక్షణ lx

## పీఠిక II

### కాటమరాజు కథాచక్రము

1. కథల సంఖ్య lxiv
2. చారిత్రకాంశములు lxxi
3. చారిత్రక సంశయములు lxxiv
4 కథా ప్రసక్తి-ఆసన ప్రయాణము lxxvi
5. ఓరుగంటి ప్రతాపుని కాలమే కాటమరాజు కాలము lxxix
6. మనుమసిద్ధి-నల్ల సిద్ధి-ఖడ్గతిక్క న lxxxiii
7. యుద్ధ కాల నిర్ణయము ci
8. యుద్ధకారణములు cviii
9. న్యాయాన్యాయములు cxiv
10. జయాపజయములు cxvii
11. కాటమరాజు వంశవృక్షము cxvii
12. [illegible]వుల రాజధానులు cxxxviii
13. కాటమరాజు జననము cxxxix
14. కాటమరాజు కులగోత్రములు cxxxix
15. కాటమరాజు ఇంటిపేరు cxxxix

16. కాటమరాజు పేళ్లు cxxxx
17. కాటమరాజు బిరుదులు cxxxx
18. కాటమరాజు ఆలమంద cxxxx
19. కాటమరాజు వివాహము cxxxxii
20. వల్లవులు- స్థిరమంచులు cxxxxiii
21. యాదవులు శైవులే : cxxxxiv
22. శ్రీనాథుని కర్తృత్వము cxxxxv
23. వెలుగునకు వచ్చిన క్రొత్త కవులు cl
24. కాటమరాజు కథాచక్రము-వివిధ వీరగాథలు : clx
1. ఆవుల వలురాజుకథ clx
2. పంపాద్రికథ clxiii
3. పెద్దిరాజుకథ clxiv
4. సింహాద్రిరాజు కథ clxvii
5. ఎఱనూకరాజు కథ clxx
6. నలనూకరాజు కథ clxxi
7. పోలురాజు కథ clxxii
8. ఐల్లికురువ పోట్లాట clxxv
9. కాటమరాజుకు పట్నంకట్టిన కథ clxxvi
10. కటియావుల రాజు కథ clxxvii
11. పాపనూక కథ cxxxii
12. కాటమరాజు ఉత్తరాది ఆవుల మేపు clxxxiv
13. గంగ-కాటమరాజు తరకవాదము
(గంగతర్కము లేక పాలేటి కథ) clxxxv
14. ఎఱ్ఱయ్య తరకవాదము clxxxvi
15. కాటమరాజు దక్షిణాది ఆవులమేపు
(పుల్లరికథ లేక జన్నివాడ కథ) clxxxvii
16. భట్టు రాయబారము లేక కల్లి రాయబారము clxxxviii
17. కోటపాటి కాటివృక్షం తెచ్చేకథ cxc

18. వేడుక బొంగరాలకథ
(అలుగుల పోలు) cxci
19. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట cxciii
(i) చల్లవారి జగడము (ఖడ్గతిక్కన కథ) cxciii
(ii) బొల్లావు జగడము cxcviii
(iii) పీరిసీడు యుద్ధము cc
(iv) బాలరాజుల యుద్ధము cciii
(v) ఆవుల యెద్దుల జగడము ccvi
(vi) ఎఱ్ఱయ్యల యుద్ధము ccvii
(vii) కాటమరాజు యుద్ధము ccxi
20. అగుమంచికథ ccvi
21. భక్తిరన్న కథ ccxx
22. పాపనూక వలపోత ccxxiv
23. అగుమంచి వలపోత ccxxiv
24. పల్లికొండ పుట్టుక ccxxv
25. గంగ పుట్టుక ccxxv
26. భైరవ కురువయుద్ధము ccxxvi
27. కంసుడుకథ లేక విష్ణు భాగవతము ccxxviii
25. కాటమరాజు కథలు-వారానువర్తనములు ccxxix
26. కాటమరాజు కథలు-కొన్ని భాషావిశేషములు ccxxxiii
27. కాటమరాజు కథలు-ఛందస్సు ccxli
28. కాటమరాజు కథలు-గాథాకారులు ccliii
(i) కొమ్ముల వారు ccliii
(ii) గొల్లసుద్దుల వారు cclvii
(iii) పొడపోతుల వారు cclviii
29. గాథాకారుల ప్రార్థనలు cclix

30. గంగజాతర లేక గంగ తిరునాళ్లు cclxiv
(i) దొనకొండ గంగ తిరునాళ్ళు cclxiv
(ii) పాలేటి గంగ తిరునాళ్ళు cclxv
31. ఆవుల పరుపు-తానకములు cclxvii
32. వీర బోనము cclxx
33. వీరులు—వీర భూములు cclxxi
1. గంగ దొనకొండ cclxxi
2. పంచలింగాల కొండ-ఎఱ్ఱగద్దపాడు cclxxiii
3. కాటమరాజు విగ్రహములు cclxxv
4. వీనూతల కాటమరాజు ccxxv
5. గూబగుండం బావి ccxxv
6. కాటమరాజు సమాధి cclxxvi
7. జన్నివాడ చదరంగము గుండు cclxxvi
8. సర్వేపల్లి మిట్టలు cclxxvi
34. గొల్ల—యాదవ శబ్దములు cclxxvi
35. నాకు లభించిన తాళపత్ర గ్రంథముల వివరములు cclxxviii
36. నేను పరిశీలించిన ఇతర అముద్రిత వీరగాథలు cclxxxviii
37. నేను పరిశీలించిన ముద్రిత వీరగాథలు cclxxxviii
38. కృతజ్ఞతలు cclxxxix
39. ఛాయా చిత్రములు
1. గంగమ్మ (తిరుపతి)
2. గంగ జాతర చివరిరోజు బంకమట్టితో చేయబడు పెద్ద గంగమ్మ (తిరుపతి)
3. గంగ జాతర (తిరుపతి)

4. యాదవరాజులు పూజించిన
దొనకొండ గంగగుడి
(గంగ దొనకొండ-ప్రకాశం జిల్లా)
5. దొనకొండ గంగ గుడిలో నున్న శక్తులు, యాదవ పేరులు
6. యాదవ పీరుడు (గంగ దొనకొండ)
7. యాదవ పీరులు (గంగ దొనకొండ)
8. పంచలింగాల కొండపై భైరవుని రూపములో
వెలసిన పోలురాజు
9. ఓరుగంటి భేతాళుడు (గంగ దొనకొండ)
10. పెయ్యల తిప్ప లేక ధనముకొండ
(గంగ దొనకొండ)
11. పాపనూక ఒంటి స్తంభం మేడ శిథిలములు
(గంగ దొనకొండ)
12. పాపనూక విగ్రహము (గంగ దొనకొండ)
13. గంగతర్కము జరిగిన పాలేటి ఒడ్డు
(ఎఱ్ఱగర్డపాడు)
14. పాలేటి మధ్యనున్న 'గుంటి గంగ'
(ఎఱ్ఱగర్డ పాడు)
15. పంచలింగాల కొండ (కనిగిరి సీమ)
16. కాటమరాజు కోట
(పంచలింగాల కొండపై నుండి దృశ్యము)
17. పంచలింగాల కొండ దిగువనున్న
'తమతమ దింత'
(కాటమరాజు సింహాసనముండిన ప్రదేశము)

18. 'గుడారుగుట్ట'
(తమకము చింత ప్రక్కన కాటమరాజు
గుడారము వేసికొనిన ప్రదేశము)
19. దొనకొండ గంగగుడికి ఎదురుగానున్న
'కల్లి అరుగులు' లేక 'రాయబారపు అరుగులు'
20. పాలేటి మధ్యనున్న బీరిసీడు విగ్రహము—
చేతిలో కొంగ వాలుక త్తి
(ఎఱగడ్డపాడు)
21. దొనకొండ గంగగుడిలోని
ఒంటికొమ్ము బొల్లావు (కంచుతో చేసినది)
22. దొనకొండ గంగగుడిలోని ఒంటికొమ్ము
బొల్లావు [కొయ్యతో చేసినది]
23. అగుమంచి బావి [గంగ దొనకొండ]
24. అగుమంచిబావి [గంగదొనకొండ]
25. అగుమంచిబావి యొడ్డున గల
'అగుమంచి బొడ్డు'
[అగుమంచి పూజించిన శివలింగము]
26. పెయ్యల తిప్పలోనున్న 'బ త్తిరన్న గవి'
27. చంపుడు కట్టపైనున్న "అగుమంచి పాదాలు"
[దొనకొండ గంగగుడి]
28. అగుమంచి సాగుమానము చేసిన గుండము
[దొనకొండ గంగగుడి]

29. కొమ్ములవారు [ప్రకాశం జిల్లా]
30. సుద్దుల గొల్లలు [గంగ దొనకొండ]
31. సుద్దులవారు ప్రదర్శించెడి "తెర చీర" [గంగ దొనకొండ]
32. సుద్దులవారు ప్రదర్శించెడి "తెర చీర" [పంచలింగాలకొండ- వెంగళాపురము]

పీఠిక-1

# జానపద విజ్ఞానము - వీరగాథలు

నేడు ప్రపంచమున అనేక విశ్వవిద్యాలయములందు 'జానపద విజ్ఞానము' (Folklore) అను విషయమును గూర్చిన పరిశోధనలు విరివిగా కొనసాగుచున్నవి. ఇది యొక ప్రత్యేక శాస్త్రముగా అభివృద్ధి చెందుచు, పండితుల మన్ననలను పొందుచున్నది. అంతే కాదు, ఇది అత్యంతావశ్యకమైన ఒక అధ్యయన విషయముగా కూడ గౌరవమును సముపార్జించుకొనుచున్నది.

ఒక దేశముయొక్క నాగరకతలో జానపద విజ్ఞానము, కీలకస్థానమును ఆక్రమించుకొని యుండును. అది కోటాను కోట్ల ప్రజల నమ్మకములను, అభిప్రాయములను, దృక్పథములను, నైతిక విలువలను ప్రతిబింబించుచుండును. ఒక దేశమును, దాని ప్రజలను, వారి సంస్కృతిని సంపూర్ణముగా అర్థము చేసికొనుటకు జానపద విజ్ఞానాధ్యయనమే మనకు శరణ్యము.

## 1. జానపద విజ్ఞానము (Floklore) :

Folklore' అనునది ఒకే శబ్దము కాదు. అది 'Folk' మరియు 'Lore' అను రెండు శబ్దముల కలయికచే నేర్పడిన సమాసము[1]. ఈ సమాసమును మొట్ట మొదట 'W.J. Thoms' అను పరిశోధకుడు క్రీ. శ. 1846లో సూచించినాడు. అతని దృష్టిలో 'Folk' అనగా నిరక్షర కుక్షులైన రైతులు (unlettered peasantry) ; 'Lore' అనగా పాండిత్యము లేక విజ్ఞానము

---

1. అందు వలననే దీనిని మొదటి రోజులలో 'Folk-lore' అని విడదీసి వ్రాయుచుండెడి వారు. కాని యిప్పుడు 'Folklore', అని ఒకే పదముగా వ్రాయుట పరిపాటియైనది.

(Learning or knowledge). కావున Folklore అనగా 'ఆచరణజ్ఞానము లేదా పల్లెప్రజల సాంప్రదాయిక విజ్ఞానము'. అదియే జానపద విజ్ఞానము[2].

ఈ జానపద విజ్ఞానమును పల్లెపట్టులందే గాక పట్టణములలో సహితము ఒక గుంపుగా కూడి పనిచేయు ప్రజల మధ్య కూడ పరిశీలింప వచ్చునని ఆధునిక జానపద విజ్ఞాన వేత్తలు(Folklorists) అభిప్రాయము. మనము పరిశీలింపవలసినది జానపదమని కాదు;జానపద మనస్తత్వమును. అది విద్యావంతులలో కూడ నుండవచ్చునని ఆధునికవేత్తల నమ్మకము. జానపద జీవితము (Folk-life) నకు సంబంధించిన సమస్త విషయములను జానపద విజ్ఞాన పరిధిలోనికి చేర్చి చేరుచు. "Folklore means Folklearning ; it comprehends all knowledge that is transmitted by word of mouth and all crafs and techniques that are learned by imitation or example, as well as the products of these crafts[3]. దీనినే వీరొక రీతిగా చెప్పి పరిచున్నచో; సంస్కృతికి సంబంధించిన ఏ యే విషయములు, భిన్నభిన్న రూపములలో, మౌఖిక ప్రసరణమునకాని లేదా ఆచార పూర్వకమైన ఉదాహరణముగా కాని ఏ గుంపునకు చెందిన వ్యక్తులయిన్నయెడల సాంప్రదాయికముగా ప్రచార

---

2. కన్నడములో ప్రముఖ జానపద శాస్త్రవేత్తయైన ప్రొ. H. M. నాయక్ గారు 'Folklore'ను 'జానపదము' అని భాషాంతరీకరణము చేసిరి. జనపదమునకు సంబంధించిన సమస్త విషయములును ఇందే గూర్చుము అగునని వారి అభిప్రాయము. కన్నడిగులు 'జానపద'అనునది విశేషణముగా వాడుకున్నారు.(ఉదా॥ జనపద గీతములజనపద కథ, జనపద కళ,ఇత్యాది).

3. William Bascom, International Encyclopaedia of Social Sciences, Vol. 5, P. 496.

మగుచుండునో, ఆ విషయములన్నియు జానపద విజ్ఞానము[4], అని నిర్వచింపవచ్చును. దీనినిబట్టి ఈ జానపద విజ్ఞానమునకు అయిదు ముఖ్యలక్షణము లుండునని తేలుచున్నది. 1. సాంప్రదాయిక ప్రచారమును పొందుట; 2. భిన్నభిన్న పాఠాంతరములను కలిగియుండుట; 3. శాబ్దిక కళలగుచో (Verbal arts) మౌఖిక ప్రసారమున వ్యాపించుట. 4. శాబ్దికేతర కళలగుచో(Non-verbal arts) ఆచారపూర్వకమగు ఉదాహరణముగా వ్యాపించుట; 5. సమాజములో ఏ వర్గమునకు చెందిన వ్యక్తులమధ్య యైనను కనబడుట. ఇటీవలRichard M. Dorson వంటి కొందరు వేత్తలు జానపద విజ్ఞానమునే "జానపద జీవితము" (Folklife) అని పిలచుచున్నారు.

'Folklore' శబ్దము ఇటీవలి వరకును ఒక్క జానపదుల ఆచార వ్యవహారములకు మాత్రమే పరిమితమై యుండెడిది. కాని నేడు దాని అర్థము అతివిస్తృతమై జానపదులకు సంబంధించిన ప్రతి విషయమును సమీకరింపుకొని జానపద సాహిత్యమును కూడ కలుపుకొని ఒక మహాసాగర మైనది[5].

---

4. (By Folklore it is meant) "those materials in culture that circulate traditionally among members of any group, in different versions, whether in the oral form or by means of customary example".
—Jan Harold Brunvand, The Study of American Folklore.

5. Folklore includes folk art, folk crafts, folk tools, folk costume, folk custom, folk belief, folk medicine, folk recipes, folk music, folk dance, folk games, folk gestures, and folk speech as well as those verbal forms of expression which have been called folk literature but which are better described as verbal art. Verbal art which includes such forms as folk tales, legends, myths, proverbs, riddles and poetry, has been primary concern of folklorists from both the humanities and social sciences since the beginnings of folklore as a field of study".
—William Bascom. International Encyclopaedia of Social Sciences, Vol. 5. PP 496-97.

జానపదుల కళలు, చేతిపనులు, పనిముట్లు, దుస్తులు, ఆచార వ్యవహారములు, మూఢవిశ్వాసములు, మంత్రతంత్రములు, చెలుకజోస్యము, నాటు వైద్యము, వంటవార్పులు, సంగీతము, నృత్యము, ఆట పాటలు, వినోదములు, పండుగలు–పబ్బములు, వేషభాషలు, హావభావములు, చూపుసూటులు–వీని అన్నింటితోపాటు 'జానపద సాహిత్యము' (Folk-literature) అని పిలువబడుచున్న నిరక్షరాస్యులైన పల్లెప్రజల శాబ్దిక వ్యక్తీకరణము కూడ జానపద విజ్ఞానముకే చేరును. ఈ జానపద సాహిత్యమును 'శాబ్దిక కళ' (verbal art) అని పిలుచుట ఎక్కువ సమంజసము కాగలదు. ఇందు జానపద కథలు లేక కట్టుకథలు (Folktales), ఐతిహ్యములు (legends), పుక్కిటి పురాణములు (myths), జానపద గేయములు (Folk-songs), జానపద గేయకథలు లేదా వీరగాథలు (ballads), పొడుపు కథలు (riddles), సామెతలు (proverbs) అను వివిధ శాఖలు కలవు. జానపద విజ్ఞానములో ఈ సాహిత్య విభాగము అత్యంత ప్రధానమైనదిగా భావింపబడుచు, మొదటి సుండియు జానపద విజ్ఞానవేత్తల దృష్టిని ఇది మిక్కిలి ఆకట్టుకొన్నది. ఆ వేత్తలు సాహిత్యమునకు సంబంధించిన వారైనను, సామాజిక శాస్త్రములకు సంబంధించిన వారైనను ఈ విభాగమునే ఎక్కువగ విశ్లేషించుచు వచ్చిరి.

ఇటీవలి కాలమున కొందరు విమర్శకులు జానపదులు తమ నిత్యజీవితములో ఉపయోగించెడి వస్తుపరికరముల (Folk accessories) ను కూడ జానపద విజ్ఞానములో చేర్చవలసిన ఒక ముఖ్యాంశముగా పరిగణించుచున్నారు. వీనినే వారు జానపదుల భౌతిక సంస్కృతి లేదా వస్తుసంస్కృతి (Material culture) అనుచున్నారు. వీనిని పూర్వ విమర్శకులు విస్మరించియున్నారు.

---

6. "Folklore (is the) generic name used to denote those traditional beliefs, superstitions, manners, customs and observances of ordinary people which have persisted from earlier into later periods ....., in some cases down to the modern times. Folk tales, traditional ballads, folk songs and proverbs also come under this heading and, by a recent extension of meaning, certain aspects of material culture originally excluded by definition".

—Encyclopaedia Britannica Vol. 9, P-518.

చదువుసంధ్యలు లేని వెనుకబడిన సమూజములలోను. లిపి లేని భాషా సమాజములోను జానపదవిజ్ఞానము ఆ సమూజముల సంస్కృతితో అభిన్నమైనదిగా నుండును. కాని అక్షరాస్య పారిశ్రామిక సమాజములో జానపద విజ్ఞానము ఆ సమాజ సంస్కృతిలో ఒక భాగము మాత్రమే. సామూహికముగా సృష్టింపబడిన వస్తువులు, పుస్తకముల మూలమునగాని లేదా నియమిత విద్యాభ్యాసము వలన గాని పొందిన విజ్ఞానము సమాజసంస్కృతిలో ఒక భాగమనుట సత్యమే. కాని అవి జానపద విజ్ఞానము మాత్రము కానేరవు[7]. మానవ శాస్త్రజ్ఞులు(Anthropologists) ను, వాఙ్మయ పరిశోధకులు (Humanists) ను జానపద విజ్ఞానమును వేరువేరుగా నిర్వచించియుండిరి. (మానవ శాస్త్రజ్ఞుల దృష్టిలో జానపద విజ్ఞానము జానపద సంస్కృతిలో ఒక భాగము మాత్రమే. గ్రంథస్థము కాకుండ మౌఖిక సంప్రదాయమున వ్యాపించు జానపద సాహిత్యము మాత్రమే జానపద విజ్ఞానము. జానపదుల నమ్మకములు, ఆచార వ్యవహారములు, వేడుకలు, వినోదములు మొదలగునవి జానపద సంస్కృతికి చేరును కాని జానపద విజ్ఞానమునకు చేరవు. వాఙ్మయ పరిశోధకుల మతమున జానపద విజ్ఞాన మనునది జానపద సంస్కృతితో అభిన్నమైనది.) అయిననుగ్రాతమూలకమున సంపాదించిన విజ్ఞానము మాత్రము జానపద విజ్ఞానము కానేరదని ఈ రెండు మతములవారును అంగీకరించి యుండిరి.

---

7. "Objects which are mass produced and knowledge which is acquired through books or formal education are a part of culture, which includes total body of learning, but they are not folklore. In non-literature socities folklore is virtually identical with culture, but in literature-industrialized societies it is only a fragment of culture. Anthropologists and humanists have defined folklore differently, but their defiintions are in fundamental agreement in excluding all learning that is transmitted by writing".

—William Bascom

International Encyclopaedia of Social Sciences Vol.5. PP 496-497.

పైన చెప్పిన విషయముల నన్నిటిని పరిశీలింపగా జానపద విజ్ఞానములో ఐదు ప్రధాన భాగము లున్నట్లు తేలుచున్నది.

1. జానపద సాహిత్యము లేక "శాబ్దికకళలు" (Folk literature or verbal artse)
2. జానపద భాష (Folk language)
3. జానపద కళలు లేక శాబ్దికేతర కళలు (Folk arts or non-verbal arts)
4. జానపద శాస్త్రములు (Folk sciences)
5. వస్తు సంస్కృతి లేదా జానపద పరికరములు (Material culture or Folk accessories)

కథలు (tales), గేయములు (songs), గేయకథలు (ballads) అనునవి జానపద సాహిత్యమునకు చేరును. అవి శాబ్దిక కళలు.

వ్యక్తుల పేర్లు, గ్రామముల పేర్లు, మాండలిక భాషలు, జానపద రూప నివృత్తి (Folk etymology), నుడికారము, సామెతలు, పొడుపు కథలు, తిట్లు, ఒట్లు మొదలగునవి జానపద భాషకు సంబంధించినవి.

జానపదుల సంగీతము, నృత్యము, నాటకము, చిత్రకళ, శిల్పకళ, వాస్తు కళ, వరికుప్పలు గడ్డిమేటులు వేయుట, చేతిపనులు, పచ్చబొట్లు పొడుచుట, సింగారించుకొనుట మొదలగునవి శాబ్దికేతర కళలు.

జానపదుల మూఢ విశ్వాసములు, ఆచార వ్యవహారములు, మంత్ర తంత్రములు, చిలుకజోస్యము, సోదె, పూజాపునస్కారములు, నాటు వైద్యము, వంటకములు మొదలగునవి శాస్త్ర విభాగమునకు చెందును.

జానపదుల నిత్యజీవితము నుపయోగించెడి పరికరములు, చెంబులు, గిన్నెలు, మంచములు, కంచములు, నగలు, నట్ట, దుస్తులు, సింగారము చేసికొనుటకు నుపయోగించెడి వస్తువులు పదార్థములు, మొదలగునవి వస్తు సంస్కృతి అగును.

## 2. జానపద సాహిత్యము (Folk-literature):

జానపద సాహిత్యమును లేదా శాబ్దిక కళలను మొదట రెండుగా విభజింప వచ్చును. గద్యాఖ్యానము (Prose narrative), కవిత్వము (Poetry). ఈ కవిత్వమునకు శుద్ధ గీతము (Pure songs) కథన గీతములు (Narrative-

songs) అని మరల రెండుగా విడదీయవచ్చును. ఇందలి శుద్ధ గీతములనే మనము పల్లెపాటలు లేదా జానపద గేయములు (Folk songs) అని పిలుచు చున్నాము. కథన గీతములను 'వీర గాథలు' (Ballads) అనవచ్చును. పొడుపు కథలు సామెతలు అనునవి నిజమునకు జానపద భాషకు సంబంధించినవెయ్యి నను, వానిలో హృదయాపకర్షకమగు రమ్యత ప్రధానముగా నున్నది. కావున వానినికూడ సాహిత్యభాగమున చేర్చికొని అభ్యసించుట పరిపాటియైనది. ఇట్లు చేసినచో జానపద సాహిత్యమున అయిదు ముఖ్య వర్గములు బయటపడును. 1 గద్యాఖ్యానము, 2 జానపద గేయములు, 3 వీర గాథలు, 4 పొడుపు కథలు, 5 సామెతలు. ఈ వర్గములందు కూడ మరల అంతర్భాగములను చూపవచ్చును. ఉదాహరణము సకు గద్యాఖ్యానములో మూడు అంతశ్శాఖలున్నవి : పుక్కిటి పురాణములు (Myths), ఐతిహ్యములు (Legends), 'జానపద కథలు' (Folk tales). ఈ జానపద కథలనే 'జనప్రియ కథలు' (Popular tales), అనియు, 'కిన్నెర కథలు' (Fairy tales) అనియు, 'కట్టు కథలు' (Marchen) అనియు పిలుచుట కలదు. జానపద గేయములలో వలపు పాటలు (Love songs), కన్నీటి పాటలు (Planctus), పిల్లల పాటలు, వేడుక పాటలు, స్త్రీల పాటలు, శ్రామికుల పాటలు, హాస్యపు పాటలు, తత్త్వములు మొదలగు అంతర్భాగములను గుర్తింపవచ్చును. వీరగాథలను లఘు వీరగాథలు (Balladlings), వీర గాథలు (Ballads), వీరగాథా చక్రములు (Ballad-cycles) అని మూడుగా విడదీసి చూపవచ్చును. ఈ వీరగాథలలోను, జానపద కథాదులలోను ఉండెడి రచనా శిల్పమును ఆఖ్యానాంశములను నేడు Tale-type Index, Motif-Index అను అంతర్జాతీయ ప్రసిద్ధిని పొందిన గ్రంథముల నాధారముగా చేసికొని విశ్లేషించి చూపుచున్నారు. (ఇట్టి విశ్లేషణాత్మక విమర్శ తెలుగులోకూడ ప్రారంభము కావలసిన అవసర మెంతేని కలదు)

పొడుపు కథలలో పోలికలు చెప్పబడును కావున ఆ పోలికలను ఆధారముగా చేసికొని వానిని అయిదు రకములుగా వర్గీకరింపవచ్చును. మనుష్యుడో లేక జంతువో స్పష్టముగా తెలియని ప్రాణితో పోలిక చెప్పబడిన పొడుపుకథలు; 2. జంతువుతో పోలిక చెప్పబడిన పొడుపు కథలు; 3. మనుష్యునితో పోలిక చెప్పబడిన పొడుపు కథలు; 4. చెట్టుతో పోలిక చెప్పబడిన పొడుపు కథలు. 5. వస్తువుతో పోలిక చెప్పబడిన పొడుపు కథలు.

సామెతల వర్గీకరణమున మూడు రీతులు అనుసరింపబడుచున్నవి: 1. సామెతలోని మొట్టమొదటి మాటను ఆధారముగా చేసికొని అకారాదిగా సమకూర్చుట; 2. సామెతలోని ఆతిముఖ్యమైన పదమును తీసికొని ఆకారాదిగా కూర్చుట; 3. సామెతలోని విషయమును ఆధారముగా చేసికొని వర్గీకరించుట. ఈ మూడు రకముల వర్గీకరణములలోను మూడవది ప్రశస్తమైనది. వీటిలో కావ సాదృశ్యముగల సామెతలన్నియు ఒక చోట చేరుటకు అవకాశమున్నది. ఈ పద్ధతిలో మొదట విశాల విభాగమును సూచించి పిమ్మట దానిలో ఉపవిభాగములను, అందు వివిధ సామెతల స్థానములను చక్కగా నిరూపింప వచ్చును.


ఇట్లు జానపద విజ్ఞానమున జానపద సాహిత్యము ఒక ప్రధాన విభాగమనియు, అందుగల ఐదు శాఖలలో వీరగాథలు ఒకటి అనియు నిరూపింప వచ్చును. (చూడుడు పట్టి–1; ఎదుటి పుట) ఇప్పుడు తెలుగులోని వీరగాథలను గూర్చి దిఙ్మాత్రముగా తెలిసికొందము: –

### 3. వీరగాథలు (Ballads):

ప్రపంచమున వీరులు లేని దేశములేదు; వీరగాథలు (Ballads) లేని సాహిత్యమును లేదు. డెన్మార్క్ దేశమందును, 'ఫేరో' ద్వీపములందును కవిత్వమంతయు వీరగాథలతోనే నిండిపోయినది. పోర్చుగీసు సాహిత్యమున వీరగాథలు తప్ప వేరొక ప్రక్రియ కానరాదు. 'సిసిలీ' ద్వీపమున ఏడువేల వీరగాథలున్నవని పరిశోధకుల నిర్ణయము. స్పెయిన్, స్కాట్లండు దేశముల వీరగాథా సంపద ప్రత్యేకముగా నెన్నదగినది. మన భారతదేశమున శూరుల నిలయమగు రాజస్థానము వీరగాథల పురిటిగడ్డ; హిందీ సాహిత్య చరిత్ర వీరగాథాయుగముతోనే శ్రీకారము చుట్టుకొన్నది. మహారాష్ట్ర, పంజాబు, ఆంధ్రప్రదేశములు వీరగాథల కాటపట్టులు.

ఆంధ్ర సాహిత్యమున మనము గర్వింపదగినన్ని వీరగాథలున్నవి. ఇవి మన సాహిత్యమునగల 'మార్గ-దేశి' విభాగములలో దేశికి చెందినవి. దేశి సాహిత్యమందలి కవిత్వము నిబద్ధమనియు అనిబద్ధమనియు మరల రెండు విధములు. ఇందు వీరగాథలు 'అనిబద్ధ దేశి'కి చెందును. వీనినే 'శుద్ధదేశి' అనియు పిలువవచ్చును. (ద్విపద కావ్యములు, శతకములు, యక్షగానములు, హరికథలు, వీధినాటకములు మొదలగునవి 'నిబద్ధ దేశి'కి చెందును). ఇంకను సూక్ష్మ పరిశీలన ముచే అనిబద్ధదేశిలో 'పామరదేశి' (జానపదదేశి), 'జాతిదేశి' అని మరి రెండు

పట్టి-1


జానపద విజ్ఞానము
(Folklore)
జానపద సాహిత్యము
(Folk literature)
జానపదభాష
(Folk language)
జానపద కళలు
(Folk arts)
జానపద శాస్త్రములు
(Folk sciences)
జానపద వస్తు సంస్కృతి
లేదా; వస్తు సంస్కృతి
(Folk accessories)
(material culture)
గద్యాఖ్యానము
(Prose narrative)
జానపద గేయములు
(Folk songs)
వీర గాథలు లేదా
జానపద గేయ కథలు
(Ballads)
పొడుపు కథలు
(Riddles)
సామెతలు
(Proverbs)
పుక్కిటి
పురాణములు
(Myths)
ఐతిహ్యములు
(Legends)
జానపద
కథలు
(Folk tales)
లఘు
వీరగాథలు
(Balladlings)
వీరగాథలు
(Ballads)
వీరగాథా చక్రములు
(Ballad-cycles)

శాఖలను గుర్తింపవచ్చును. ఇందు వీరగాథలు పామరజేకి చేరును. పల్లెపాటలు లేక జానపద గేయములు (Folk-songs) వీని సోదరశాఖ. (స్త్రీల పాటలు, రామదాసు భజన కీర్తనలు, బ్రహ్మంగారి తత్త్వములు మొదలగునవి శాఖిదేకి చేరును). (వివరములకై చూ : పట్టి-2; ఎదుటి పుట).


ఈ వీరగాథలు మార్గ కవిత్వములోని ఇతిహాస ప్రక్రియకు మూలకంద ముగా భావింపబడుచున్నవి. (మహాభారతము 'జయము' అనెడి వీరగాథనుండి పరిణమించినదని విమర్శకుల అభిప్రాయము). జానపద విజ్ఞానము(Folklore) నుండి జానపద భాషను, జానపద శాస్త్రములను, జానపద కళలను, వస్తు సంస్కృతి (Material Culture)ని తప్పించినచో జానపద సాహిత్యము (Folk-literature)మిగులును. ఈ జానపద సాహిత్యమున కథలు(Tales), గేయములు(Songs), గేయకథలు(Ballads) అను మూడు ప్రధాన ప్రక్రియ లున్నవి. ఇందలి గేయ కథా ప్రక్రియయే ఈ నా వ్యాసములోని వీరగాథలు.

4. వీరగాథా నిర్వచనము :

'Ballad' శబ్దము 'Ballare' అను లాటిను శబ్దమునుండి పుట్టినది. దీనికి మొదట 'నృత్త గీతము' (dance song)అను అర్థమున్నను, నేడు ఆ యర్థమునశించి 'గేయ రూపమున నున్న కథ' అను అర్థము వ్యాపించియున్నది. Ballad అనునది కావ్యరూపమున lyric ను ఆంతర స్వరూపమున epic ను పోలియుండునని పాశ్చాత్య విమర్శకులు నిర్ణయించిరి. ఇది గేయరూపముననున్న చిన్న ఇతిహాసము, లేదా కథాత్మకమగు పెద్ద గేయము. Ballad శబ్దమునకు సరియైన తెలుగు శబ్దము 'వీరగాథ'. 'జానపద గేయ రూపమునునుండి, వీరరస ప్రధానమగు కథను చెప్పుచు, సంచార గాయక బిక్షువుల (minstrels) చే పాడబడు సరళ కథాగేయమే వీరగాథ' అని తెలుగున నిర్వచింప వచ్చును. కొవ్వలి కథ, దేసింగురాజు కథ, ముగ్గురు మరాటీల కథ, సర్వాయి పాపడుకథ మొదలగునవి దీనికి చక్కని లక్ష్యములు.

ఈ వీరగాథలు గాయక బిక్షువులచే రెండు మూడు రాత్రులు పాడదగిన పరిమాణములో నుండును. ఇట్టి వీరగాథలు కొన్ని ఒక ప్రముఖ వీరుని చుట్టును అల్లబడి, అతని గూర్చియు, అతని బంధువులను గూర్చియు పెక్కుకథలను కల్పించుకొనును. ఒక్కొక్కప్పుడు ఒక కుటుంబమునకు ప్రాధాన్యమిచ్చి, ఆ

పట్టీ-2


తెలుగు దేశి కవిత్వము
అనిబద్ధ దేశి (శుద్ధ దేశి)
నిబద్ధ దేశి
పామర దేశి (జానపదదేశి)
జాతి దేశి
సాహిత్య ప్రధానములు
సంగీతో ద్దేశకములు (ఉదా: త్యాగరాజు కీర్తనలు)
అభినయో ద్దేశకములు (ఉదా॥ క్షేత్రయ్య పదములు, జావళులు)
ప్రదర్శనో ద్దేశకములు (వీథి నాటకములు, యక్ష గానములు, హరికథలు)
పల్లె పాటలు (జానపద గేయములు)
వీరగాథలు (జానపద గేయ కథలు)
గేయము (ఉదా॥అన్నమాచార్యుల కీర్తనలు పెద తిరుమలా చార్యుల పచనములు, సింహగిరి నరహరి వచనములు, ఆధ్యాత్మరామాయణము మొ॥)
పాఠ్యము (ఉదా॥ద్విపద కావ్యములు, శతకములు, అష్టకములు, ఉదాహరణములు మొ॥)
స్త్రీల పాటలు
రామదాసు భజన కీర్తనలు
ముక్తకములు
కథలు

ద్వేషమును గొలిచిన రాజుల వృత్తాంతములను అనేక వీరగాథలలో ఒక పరుస క్రమమున పెద్ద ఇతిహాసమువలె చెప్పబడుచుండును. ఇట్టి వీరగాథల సమూహమును 'వీరగాథా చక్రము' (Ballad-cycle) అందురు. తెలుగులో పల్నాటి వీరకథలును, కాటమరాజు కథలును వీరగాథా చక్రములకు సరియైన ఉదాహరణములు. ఈ వీరగాథా చక్రములను గాథాకారులు (minstrels) నెలల తరబడి పాడుచుందురు. ఇవియే నిజమగు ఇతిహాసము (epics) లనియు, రామాయణ, మహాభారతాదులు కృత్రిమేతిహాసములనియు కొందరు అమెరికను విమర్శకుల మతము.

మరికొన్ని వీరగాథలు మిక్కిలి హ్రస్వముగ నుండి, జానపదులచే పని పాటలయందుగాని, గాయక బృందులచే పగటిపూట బిచ్చమెత్తుకొనునప్పుడుగాని పాడబడుచుండును. ఇవి ఒక గంటలోపుననే పూర్తియగును. వీనిలో కొన్ని కథాత్మకములుగను, మరికొన్ని కేవల కథా సూచకములుగను ఉండును. ఇట్టి వానిని 'వీరగాథానికలు' లేక 'లఘు వీరగాథలు' (Balladlings) అందురు. తెలుగులో గుజ్జాల గోపిరెడ్డి పాట, మానందిరెడ్డి పాట, బుద్దా వెంగళరెడ్డి పాట, బందోళ్ళ కురుమన్న పాట మున్నగునవి లఘు వీరగాథలకు చక్కని ఉదాహరణములు.

## 5. వీరగాథల ప్రాచీనత :

గిరిగహ్వర వాసియగు ప్రాక్తన మానవుని లయాత్మక భాషణమునుండి కాని, నృత్తగీతమునుండికాని కవిత్వము పుట్టియుండును. దీని ప్రాథమికరూపము శబ్దగేయము. దీనితో కథాకథనము కలిసి వీరగాథ ఏర్పడియుండును. ఈ గేయములు, కథాగేయములు పద్య కవిత్వముకన్న ప్రాచీనమనుటలో సందేహము లేదు. గేయముల ఛందస్సులో పద్యముల ఛందస్సు కన్న నియమములు తక్కువగ నుండుట కూడ గేయముల ప్రాచీనతకు పోషకమగుచున్నది. క్రీ.పూ. 8000 సంవత్సరములనాడు ఆర్యులు మనదేశమునకు వచ్చుట ప్రారంభించిరి. అప్పటికి మనదేశమునందున్న నల్లజాతులతో-ముఖ్యముగా ద్రావిడులతో-ఆర్యులు యుద్ధములు జేసిరి. ఈ ఆర్య ద్రావిడ సంఘర్షణలో అనేక వీరగాథలు పుట్టి ఉండవచ్చును. అట్టిదానిలో రామాయణ మొకటి. ఆర్యుల అంతఃకలహములలో (రాజవర్ధనునిలోని అంతఃకలహములలో) మహాభారతము, వర్గ కలహములలో

(పురోహిత వర్గము-రాజవర్గముల కలహము) హరిశ్చంద్రుని కథ పుట్టినవని చెప్పవచ్చును. క్రీ.పూ. 6000-4000 సంవత్సరములకు చెందిన మన వేద ములలో వీరగాథా బీజములున్నవి. ఈ వేదములు ప్రాచీనార్యుల జానపద విజ్ఞాన (Folklore) మని విమర్శకుల తలంపు. ఇందలి ఉపాఖ్యానములు వీరగాథలే. వేదములలో వీరగాథలు 'గాథా', 'నారాశంశీ' అను పేర్లతో వ్యవహరింపబడినవి. త్రేతాయుగమున రచింపబడిన రామాయణము, క్రీ.పూ. 3100 ప్రాంతమున రచింపబడిన మహాభారతము- ఈ రెండును ప్రాచీన వీర గాథలనుండి 'ఐతిహాసిక క్రమము' (epic-process)న ఏర్పడియుండును. నలునికథ, హరిశ్చంద్రునికథ ఈ రామాయణ మహాభారతముల కన్న ప్రాచీన ములైనవి.ఇవి భారతదేశమందంతటను వ్యాప్తినొందిన ఐతిహ్యములు(legends). వీర శబ్ద ప్రాచీనతను బట్టి కూడ వీరగాథలు ప్రాచీనములని తలంపవచ్చును. వివిధ ప్రాకృతములలో వీరగాథ లుండియుండును. అపభ్రంశములోని 'రాసములు' వీరగాథలు కావచ్చును. క్రీ. శ. మొదటి శతాబ్దమునాటి గుణాఢ్యుని 'బృహత్కథ' పిశాచములనబడు జానపదుల ముఖస్థ సాహిత్యమునుండి నిర్మింప బడియుండును. ఈ పిశాచములు ఆదిమ ద్రావిడులని అనుమానింప వీలున్నది. కాళిదాసు కాలమున వత్సరాజగు ఉదయనుని సాహసగాథలు పల్లెలలో ప్రచార మందున్నవి. క్రీ. పూ. రెండవ శతాబ్దము నుండియు రాజస్థానులో వీరగాథ లున్నవని తలంపవచ్చును. గ్రీకు, లాటిను, ఆంగ్లోశాక్సను, జర్మను, హీబ్రూ, టైసీస్ మున్నగు ప్రాచీన విదేశ సాహిత్యములందుగూడ వీరగాథ లున్నవనుటకు సాక్ష్యములున్నవి. భారతదేశమున తమిళము, కన్నడము, పంజాబీ, అస్సామీ భాషలలో ప్రాచీన వీరగాథలున్నవని తెలియుచున్నది. సంగీత నాట్యశాస్త్ర గ్రంథములలోని దేశిరాగములయు, గేయములయు ప్రసక్తినిబట్టికూడ వీరగాథల ప్రాచీనత తెలియనగును. తెలుగులో ప్రాఙ్నన్నయ యుగమున గేయములు, వీరగాథలు గలవనుటకు తార్కాణములున్నవి.

## 6. వీరగాథల ఉత్పత్తి కర్తృత్వములు :

వీరగాథల ఉత్పత్తి కర్తృత్వములు వివాదగ్రస్తమైనవి. పాశ్చాత్య విమర్శకులలో కొందరు, వీరగాథలు అతిప్రాచీన కాలమున జానపద సంఘ ములచే నృత్యమునందు ఆశువుగా సృజింపబడినవని సిద్ధాంతము చేసినారు. మరి

కొందరు ఈ సిద్ధాంతమును ఖండించి, వీరగాథలు మధ్యయుగములలో గాథా కారులచేతను, ప్రత్యేక కవుల చేతను రచింపబడినవనియు, వానికి మూలము ప్రాచీన శిష్ట సాహిత్యమనియు వాదించుచున్నారు.

ప్రాక్తన మానవుని నృత్తగీతములు బాహ్యాకాశము చిన్నబోలు పుట్టును గాని, కథాకథనముతో గూడిన పెద్దపాటి పుట్టులు స్వభావవిరుద్ధము. కావున వీరగాథ జానపద గేయముకన్న ప్రాచీనమైనది కాదనియు, ఇతిహాసములకు మూలము వీరగాథలు కావచ్చునను, ఎ. బి. పం డెంచస్ శిలాక్షరము కన్న ప్రాచీనమైన వీరగాథలు ప్రపంచములో ఏ దేశములోను లభించుట లేదు.

అన్ని వీరగాథలును ఒకే విధముగా పుట్టవు. కొన్ని వీరగాథలు శ్రీనాథాది ప్రత్యేక కవులచే రచింపబడినవి; మరికొన్ని వీరగాథలు జానపదుల ఆశు రచనలుగా పుట్టినవి. వీరగాథ యీ రెండు విధములలో ఏ విధముగా పుట్టినను, సిసలైన వీరగాథా స్వరూప మేర్పడుటకు అది కొంతకాలము ప్రజలలో మౌఖిక సంప్రదాయము (oral tradition)గ నిలిచి వీరచలెను.

నాగరకత వీరగాథోత్పత్తికి పరమ శత్రువు. ఆంధ్ర దేశమున వలెనే కములైన మాగాణి ప్రాంతములకన్న, అనాగరకములైన మెట్టప్రాంతములలో వీరగాథ లధికముగా పుట్టుచున్నవి. దేశ నైసర్గిక స్వరూపము, జాతి మనస్తత్త్వము, కుల స్వభావము మున్నగునవి వీరగాథోత్పత్తులలో ప్రముఖస్థానమును వహించును.

7. విదేశ భాషలు— వీరగాథలు :

ప్రపంచమున డెన్మార్కు, ఫేరోద్వీపములు (Faeroe islands), స్కాట్లండు, పోర్చుగల్, సిసిలీ ద్వీపము, స్పెయిన్ దేశములలో వీరగాథ లత్యధికముగా నున్నవి. డెన్మార్కు దేశమండును, తత్సంబంధమగు ఫేరోద్వీపము లందును కవిత్వమంతయు వీరగాథలలోనే నిండిపోయినది. ఒక్క డెన్మార్కునకే కాక తక్కిన స్కాండినేవియా దేశములు (నార్వే, స్వీడన్, ఐస్లాండ్ దేశముల) కన్నింటికిని వీరగాథలు గర్వకారణమగు సాహిత్యముగా పరిణమించి భాసిల్లు చున్నవి. స్పెయిన్ సాంప్రదాయిక వీరగాథలు (traditional ballads) వీనిని తలదన్నినవిగా నున్నవి. పోర్చుగీసు సాహిత్యమున వీరగాథలు తప్ప వేరొక ప్రక్రియ కానరాదు. ఇటలీదేశ విభాగమగు సిసిలీ (Sicily) ద్వీపమున

ఎడువెల పీరగాథలున్నవని 'పిత్రె' (Pitre) వంటి పరిశోధకులు నిర్ణయించినారు. ప్రపంచమున కొద్దియో గొప్పయో పీరగాథలు లేని దేశము లేదని చెప్పవచ్చును.

8. భారత భాషలు – పీరగాథలు :

భారత దేశమున రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబు రాష్ట్రీ ములలో పీరగాథలు కొల్లలుగా నున్నవి. పీరగాథా సంపదలో డెన్మార్కు, స్పెయిన్ దేశములతో పోల్చదగినది రాజస్థాన్. హిందీ సాహిత్య చరిత్రమున పీరగాథలకొక ప్రత్యేక యుగమును సంతరింప జేసినది రాజస్థాని మాండలికమే. పీరగాథను రాజస్థాన్‌లో 'రాసో' అనియు 'చారణ గీత్' అనియు పిలుతురు. 'పృథ్వీరాజ రాసో' ప్రాచీనమును ప్రథస్తమును అగు పీరగాథ. మహారాష్ట్రీమున శివాజీనిగురించి ఎన్నియో పీరగాథలున్నవి. మహారాష్ట్రీలు పీరగాథను 'పొవాడే' అందురు. పంజాబీయులు పీరగాథను 'వార్' అందురు. 'నాదిర్‌షాదీ వార్' పంజాబీలో మిక్కిలి ప్రసిద్ధికెక్కిన పీరగాథ. కన్నడమున పీరగాథను 'లావణి' అనుచున్నారు. ఇందు కుమార రాముని కథె, కిత్తూరు చెన్నవ్వరాజ కథె, కరి ఐంటన కథె, కెరెగె హోర్, గోవినవాడు మొదలగునవి ప్రసిద్ధ లావణులు. భారత దేశమున ఇతర భాషలందును పీరగాథలు పుష్కలముగా గలవు.

8. తెలుగులో పీరగాథలు :

భరత ఖండమున పీరగాథా సంపదలో రాజస్థాన్‌తో తులదూగగల రాష్ట్రము మన ఆంధ్రదేశము. పౌరాణికములు, చారిత్రకములు, సాంఘిక ములు మున్నగు విభాగముల క్రిందికి వచ్చు పీరగాథలు తెలుగులో కోకొల్లలుగా నున్నవి. సంఖ్యా బలముననే కాక ప్రాథస్థ్య ప్రాచీనతలలో గూడ నివి పన్నెకెక్కినవి. పల్నాటి వీరకథలు, కాటమరాజు కథలు క్రీ.శ. 12, 13 శతాబ్దముల నాటికే తెనుగు గడ్డపై మారుమ్రోగుచుండి నవి. మన బొబ్బిలి కథ ప్రపంచమున వేళ్ళపై లెక్కింపదగిన అత్యుత్తమ పీరగాథలలో నొకటి. ప్రాక్పశ్చిచీ విమర్శకులు చెప్పిన పీరగాథా లక్షణము లన్నింటిని పుణికి పుచ్చుకొనిన పరమ ప్రథస్థ పీరగాథ మనె బొబ్బిలి యుద్ధకథ. తెలుగు సాహిత్యమున పీరగాథ లెక్కువగా నుండుటయే కాక, పీరగాథా చక్రములు (Ballad-cycles) ను ఎక్కువగా నుండుట మరియొక విశేషము:

(తక్కిన భారత భాషలలో నిట్టి సుదీర్ఘ చారిత్రక వీర గాథా చక్రములు కానరావు) పౌరాణికములలో పరశురాముని కథాచక్రము, అస్పష్ట చారిత్రకములలో అంకమ్మ కథా చక్రము, చారిత్రకములలో పల్నాటి వీరకథా చక్రము, కాటమరాజు కథా చక్రము మిక్కిలి ప్రసిద్ధికెక్కినవి. బొబ్బిలి కథ, నేసింగురాజు కథ, బాలనాగమ్మ కథ, కాంభోజరాజు కథ, ముగ్గురు మరాటీల కథ, లచ్చుమమ్మ కథ, కామమ్మ కథ, సన్యాసమ్మ కథ, చిన్నమ్మ కథ, చెరుపలమ్మ కథ, ఎరుకల నాంచారి కథ, పసల చాలుడు కథ, సర్వాయి పాపడు కథ, చిన్నపరెడ్డి కథ, సదాశివరెడ్డి కథ, కర్నూలు నవాబు కథ, రావులమ్మ కథ, బల్లూరి కొంచ్రాయని కథ, బంగారు లిమ్మరాజు కథ, కొమారరాముడి కథ, గాంధారి కథ - మున్నగునవి తెలుగు నేలపై తరతరములనుండి పాడుకొనిపోయిన వీరగాథలు, తెలుగు గాలిలో చిరకాలముగా మారుమ్రోగుచున్న వీరగాథలు; తెలుగు రక్తములో జీర్ణించిపోయిన వీరగాథలు।

ప్రాచీనకవులలో నన్నెచోడుడు, పాల్కురికి సోమనాథుడు, శ్రీధరాదిరామకర్త, పాలవేకరి కదిరీపతి (శుకసప్తతి), అయ్యలరాజు నారాయణామాత్యుడు (హంస వింశతి) మున్నగువారు జానపద సాహిత్య ప్రవృత్తి నెక్కువగా దెచ్చినారు. ఆంధ్ర వాగ్గేయకారుల రచనలు కొన్ని జానపద కవితానుకరణములు. తెలుగు దేశి రాగముల ప్రవృత్తియు, గేయముల ప్రవృత్తియు కొన్ని సంగీత లక్షణ గ్రంథములలో సహితము గలదు. ఉహసుబట్టి పరిశీలించినచో తెలుగు భాష సుస్థిర రూపమును దాల్చినప్పటినుండియు, అనగా క్రీ.శ. 6,7 శతాబ్దములనుండియు వీరగాథ లుండియుండవలెను. ప్రాచీన కవుల ప్రవృత్తినిబట్టి పరిశీలించినచో నన్నయకు పూర్వము నుండియు వీరగాథలు కలవని తెలియుచున్నది. ఉపలబ్ధములను బట్టియు, చారిత్రక సంఘటనలను బట్టియు పరిశీలించినచో తెలుగులో 'పల్నాటి వీరచరిత్ర'యను వీరగాథా చక్రము ప్రాచీనమైనదిగా కన్పట్టుచున్నది. ఇందలి యితివృత్తము క్రీ.శ. పండ్రెండవ శతాబ్ది చతుర్థ పాదమున (క్రీ.శ. 1178-1182 మధ్యకాలమున) జరిగిన చారిత్రక సంఘటనము. ఉత్తర హిందూదేశమున క్రీ.శ. 12వ శతాబ్దమునాటి 'పృథ్వీరాజ రాసో' అను రాజస్థానీ వీరగాథను, క్రీ.శ. 18వ శతాబ్దమునాటి 'తుగ్లకిషా ఖుష్రోన్‌ఖాన్ వార్' అను పంజాబీ వీరగాథను తప్పించినచో, మిగిలినవన్నియును పదునేనవ శతాబ్దమునకు తరువాతివే. తెలుగులో

క్రీ.శ. 12వ శతాబ్దమున 'సిరియాళుని' కథ, 18వశతాబ్ది ఉత్తరార్ధమున పల్నాటి వీరకథలు, పరశురాముని కథలు విరివిగా పాడబడుచుండినట్లు ప్రజల సౌఖ్యములున్నవి.

## 10. వీరగాథా లక్షణములు :-

డా॥బి. రామరాజుగారు జానపద గేయ (folk-song) వరముగాచెప్పిన పదిలక్షణములలోను 'మౌఖిక ప్రచారము, సహజ శైలి, పాడుటకు వీలుగా నుండుట, పునరావృత్తి, జనసామాన్య పరిచిత వస్తువును కలిగియుండుట; ఆశు రచనలు'-అను ఆరు లక్షణములు వీరగాథలకు గూడ వర్తించుచున్నవి: బ్లిస్ పెర్రీ' (Bliss Perry) అను పాశ్చాత్య విమర్శకుడు వీరగాథల నిస్సందేహ లక్షణములను విడమర్చి చెప్పినాడు. మొత్తముపై వీరగాథలకు అతిప్రధానము లైన పదిలక్షణము లుండునని నిశ్చయింప వచ్చును: వీరగాథ గేయస్వరూప మున నుండును- ఇది ప్రథమ లక్షణము. సరళచ్ఛందము, పునరావృత్తి (refrain), గానయోగ్యత- అనునవి ఇందలి ఉపలక్షణములు. వీరగాథ కథాఖ్యానాత్మ కముగా నుండును- ఇది ద్వితీయ లక్షణము. నియమిత పరిమాణము, యథార్థ సంఘటనా జన్యత్వము, దేశీయేతివృత్తము, నాయకాభేదత, వీరరస ప్రాధా న్యము, కథా సౌరళ్యము, హఠాత్ప్రారంభత్వము, సంభాషణా సహితత్వము, వచన రాహిత్యము, విషాదాంతత, అభివర్ధిత పునరుక్తి (incremental repetition) అను పదునొకండును ద్వితీయ లక్షణములోని ఉపలక్షణములు, గాయక భిక్షువుల ఆశుకవనమున జనించుట వీరగాథ యొక్క తృతీయ లక్షణము. కవినామము తెలిసినను వీరగాథ అప్రధాన కర్తృకముగా నుండుట తృతీయ లక్షణములోని అవాంతర లక్షణము. మౌఖిక ప్రసరణము (oral transmission)న దేశమంతయు వ్యాపించుట,మౌఖిక సంప్రదాయము (oral tradition) స తరతరములు జీవించుట వీరగాథల నాల్గవ లక్షణము. బహుజనాదర పాత్రత లేక జనప్రియత్వము (popularity) ఇందలి అవాంతర లక్షణము. వీరగాథ నాటకమువంటి శుద్ధ పరాశ్రయ కవిత్వము (objective poetry)-ఇది దీని ఐదవ లక్షణము.

వీరగాథలలో భాషయేకాక భావములును సరళముగా నుండును. వీరగాథ లలో కొన్ని వడికట్టు పదబంధములు వర్ణనలు పదేపదే ప్రయోగింప బడుచుండును.

వీనిని 'వీరగాథల వారానుచర్యనములు' (ballad common places) అందురు. ఇట్టి శైలీ సారూప్యమును, వారానుచర్యనములను కలిగియుండుట వీర గాథల ఆరవ లక్షణము. ఎంతటి ప్రతిభా వ్యుత్పత్తులు గల కవియైనను సాంప్ర దాయిక వీరగాథను తనంత తాను సృజింప లేడు. వీరగాథ ప్రజలలో సహజ ముగా పుట్టును: తరువాత దీనిపై కవిచేయి పడవచ్చును. ఇట్టి అనితర సాధ్యము లుగా నుండుట వీరగాథల ఏడవ లక్షణము. ప్రపంచమున ప్రసిద్ధ శ్రేష్ఠము వీరగాథలలో ఒక ఏకసూత్రము కాన్పించును. అంతమాత్రమే వీరగాథలు ప్రాక్తన మానవ సంఘమును, వసుధైక కుటుంబమును నిరూపింప సమర్థములని చెప్ప వీలుచున్నది. ఇట్టి అద్వితీయ గుణము (unique character) ను గలిగి యుండుట వీరగాథల ఎనిమిదవ లక్షణము. వీరగాథలు నీతిని వాచ్యముగా బోధింపకున్నను, ధ్వనింపజేయును. 'పెద్ద బలియము, మానవుడు నిమిత్తమాత్రుడు' అనునదియే వీనియందు ధ్వనితమగు నీతి. ఇట్టి నీతిని ధ్వనింపజేయుట వీరగాథల తొమ్మిదవ లక్షణము. వీరగాథలు జీవన సంగ్రామమును సామాన్య మైనిసనివలె యథాతథముగా [illegible] ఓటమి యున్నట్లు వీనిలో విషయమును ప్రతిధ్వనింపజేయుట వీరగాథల పదియవ లక్షణము. ఈ పది లక్షణములలోను కొన్ని వీరగాథలలో ఎక్కువగా వ్యక్తమగును; మరికొన్ని వీరగాథానికరము ఎక్కువగా వ్యక్తపరుచు. వీరగాథలలో ఇతిహాస లక్షణములును, వీరగాథానికరములో జానపద గేయ లక్షణములును హెచ్చుగా కాసనగును.

వీరగాథల ప్రాశస్త్యమును తెల్పు లక్షణములే కాక, వాని లోపములను తెలుపు లక్షణములును కొన్ని కలవు: సామూహిక రసానందమునేకాని వ్యక్తిగత రసానందమును ఈయలేక పోవుట; పదములు వర్ణనలు పదేపదే పునరుక్తము లగుట: కేవల పఠనమువలన ఇందలి కవిత్వపు రసత్వమ్ని నీయకుండుట సంఘటనలు ఘోరాతిఘోరముగా వర్ణింపబడుట; ఒకే పద్ధతి వారిని ఆలి మానించుచు రచన సాగుట; పర్యవసానమున వీవిధమగు పరమార్థమును సాధింపకుండుట; ఛందోవైవిధ్యము లేకుండుట; మిక్కిలి పరిమితమగు పదజాల మును కలిగియుండుట— మున్నగునవి వీరగాథల ప్రధాన లోపములు.

వర్తమాన కాలమున తెలుగు దేశిసాహిత్యమున విస్తరించిన బుర్రకథలు వీరగాథానుకరణములేకాని సాంప్రదాయిక వీరగాథలు కానేరవు. ఈ బుర్రకథ

లకు పైనచెప్పిన ముఖ్య లక్షణము లేవియు వర్తింపవు. కన్నడ దేశిసాహిత్య మందలి లావణీలను, మరాటి సాహిత్యమందలి 'పొవాడే' అను మన బుఱ్ఱకథలతో పోల్చవచ్చును.

## 11. వీరగాథల వర్గీకరణము :-

ఏ సాహిత్యమందైనను వీరగాథలు ప్రధానముగా రెండు వర్గములుగా నుండును: తరతరములనుండి మౌఖిక సంప్రదాయమున వచ్చుచున్న వీరగాథలు మొదటి వర్గము. వీనిని 'సాంప్రదాయిక వీరగాథలు'(Traditional Ballads) అనియు, 'జనప్రియ వీరగాథలు' (Popular Ballads) అనియు పిలుతురు. ఈ సాంప్రదాయిక లేదా జనప్రియ వీరగాథలకు అనుకరణములుగా ప్రత్యేక కవులచే రచింపబడిన వీరగాథలు రెండవ వర్గము. వీనిని 'సాహిత్య వీరగాథలు' (Literary Ballads) అందురు. (తెలుగులో ద్విపదకావ్యము లిట్టివి): ఇందు మొదటి వర్గము మాత్రమే ప్రధానముగా పరిశీలింపబడుచున్నది. వీరగాథలనగా సాంప్రదాయిక వీరగాథలనియే భావము. ఇట్టి వీరగాథలను ఛందస్సునుబట్టి వర్గీకరించుటకన్న ఇతివృత్తములనుబట్టి వర్గీకరించుట సమంజసము. Prof. Louise Pound, Francis B. Gummese మున్నగు పాశ్చాత్య విమర్శకులు వీరగాథల యితివృత్తములనే ప్రధానముగా గైకొని వర్గీకరించిరి.

తెలుగు విమర్శకులలో శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు, హరి ఆది శేషువుగారు, ప్రొ॥ బి. రామరాజుగారు, నేదునూరి గంగాధరంగారు, పింగళి లక్ష్మీకాంతంగారు– వీరగాథల వర్గీకరణ విధానమును కొంతలో కొంత సూచించి వారు. ఇందు శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారి వర్గీకరణము ప్రశస్తమైనది. వీరు 1958లో సూచించిన వర్గీకరణముకన్న 1961లో చేసిన వర్గీకరణము మరింత హేతుబద్ధముగానున్నది. వీరు జానపద గేయవాఙ్మయము నంతటిని 'విడిగేయములు', 'కథా గేయములు' అను రెండు ప్రధాన భాగములుగా విభజించిరి. (ఇవి పాశ్చాత్యులు చేసిన 'Folk-songs: Ballads' అను విభాగములకు సరిగా అన్వయించును). ఇందు కథా గేయములలో 'జంగంకథలు, బొబ్బిలిపాటవంటివి, పదములు, స్త్రీల కథాగేయములు'– అను నాలుగు విభాగములను సూచించిరి.

తెలుగు వీరగాథలను వర్గీకరించుటలో మౌఖిక సంప్రదాయము కొం ప్రమాణము,భాషా మాండలిక విభాగములు, ఇతివృత్తములు, ఛందస్సు, గాథా కారులు, పునరావృత్తి, జానపద వాద్యములు, ప్రధాన వీరులు, కులదైవములు, దర్శనములు—మున్నగువానిని ఆధారముగా చేసికొనవలెనని నా అభిప్రాయము. అయినను ఈ వర్గీకరణములో అతిముఖ్యమైన జానపద వ్యవహారమును విస్మరింపరాదు. నాయభిప్రాయమున జానపద కవిత్వము (Folk poetry)ను పల్లె పాటలు లేక జానపద గేయములు (Falk-songs)— జానపద గేయ కథలు లేక వీరగాథలు (Ballads)అని రెండు ప్రధాన భాగములుగా విభజింపవచ్చును. ఇందు వీరగాథలలో మరల రెండు రకములున్నవి: సాంప్రదాయిక వీరగాథలు (Traditional Ballads), లేక 'జనప్రియ వీరగాథలు' (Popular Ballads)—'వీరగాథానుకరణములు' (Ballads of imitation). ఇందు సాంప్రదాయిక వీరగాథలను మూడు ప్రధాన విభాగములుగా విడదీయవచ్చును: వీరగాథా చక్రములు (Ballad-cycles), వీరగాథలు (Ballads), వీరగాథా నికలు లేక లఘు వీరగాథలు (Balladling:). వీనికో మొదటి విభాగమైన వీరగాథా చక్రములలో ఇతివృత్తములను బట్టి 'శక్తికథాచక్రము, పల్నాటి వీర కథా చక్రము, కాటమరాజు కథాచక్రము, వెలకంటి వీరుని కథాచక్రము,' అను శాఖలను గుర్తింపవచ్చును. 'ఎల్లమ్మ కథాచక్రము, అంకమ్మ కథాచక్రము, చౌడమ్మ పాటలు, ఇతర శక్తికథలు' శక్తికథాచక్రములోని అంతశ్శాఖలు.

రెండవ ప్రధాన విభాగమైన వీరగాథలు ఛందస్సును బట్టి 'బొబ్బిలి వరుస కథలు, పదములు, ఒగ్గుకథలు' అను మూడు వర్గములుగా విడిపోవును. ఇందు పదములలో 'హరిహరీ పదములు, శారద పదములు' అను అంతర్భేద ములు కానవచ్చును. బొబ్బిలికథ, దేసింగురాజుకథ, బాలనాగమ్మకథ, కాంతో రాజాకథ, ముగ్గురు మరాటీల కథ, సాహూలు చిన్నమ్మ కథ, రామమ్మ కథ, లచ్చమ్మకథ, నర్వాయి పాపడుకథ, చిన్నపరెడ్డి కథ, సదాశివరెడ్డి కథ, కొమార రాముడి కథ— మొదలగునవి 'బొబ్బిలి వరుస కథ' లకు ఉదాహరణములు. లచ్చమ్మచాటువు, గజేంద్ర విలాసము, శతకంఠ రామాయణము, కుశలాయికము, శాలివాహన చరిత్ర (పొయిటోలు)— మున్నగునవి హరిహరీ పదములు. శారద [illegible]. శారదా కూర్మేంద్ర, శారద సారంగధర— మున్నగునవి శారద పదములు; కటికాల కుమారరాజు చరిత్ర, కళ్యాణ రాయ చరిత్ర, నిం

లింగ చిక్కయ్య కథ, విరాటపర్వము, వామన విజయము, దేవయాని చరిత్ర మొదలగునవి జంగం కథలకు ఉదాహరణములు.

పైన తెల్పిన మూడవ ప్రధాన విభాగమైన వీరగాథానికలకు (లఘు వీర గాథలకు) 'గుజ్జాల గోపిరెడ్డి పాట, మానందిరెడ్డి పాట, ఉయ్యాలవాడ నారసింహా రెడ్డి పాట, బుడ్డా వెంగళరెడ్డి పాట, ఓబులరెడ్డి పాట, గోరుమన్న పాట,విరూపాక్ష రెడ్డి పాట, ఈడిగ రామన్న పాట, బండోళ్ళ కురుమలన్న పాట, రాచోటి రామయ్య పాట, గడేకల్లు నాగిరెడ్డిపాట, మల్లన్న పాట, ధర్మాపురం నరసింహుని పాట' మొదలగునవి ఉదాహరణములు. ఇవన్నియును కొలది నిముషములలో పాడబడు కథాత్మక లేదా కథాసూచక వీరగేయములు. వీరగాథా చక్రములు నెలలకొలది పాడబడు. సుదీర్ఘకథనమును కలిగియుండును. వీరగాథలు రెండు మూడు రాత్రులలో పూర్తియగును. కాబట్టి వీరగా చక్రములు, వీరగాథలు, లఘువీరగాథలు అను త్రివిధ వర్గీకరణము కొంతవరకును కాలప్రమాణమునుబట్టి చేయబడినదని చెప్పవచ్చును. ఇవన్నియును సాంప్రదాయిక వీరగాథలు.

ఈ సాంప్రదాయిక వీరగాథలను అనుకరించుచు నేడు బయలుదేరిన బుఱ్ఱకథలు, జముకుల కథలు, సుద్దుల కథలు, తందనాన కథలు, బ్రతుకమ్మ పాటలు' అనునవి 'వీరగాథానుకరణము' లనబడును. వీనిలో బుఱ్ఱకథలు– బొబ్బిలివరుస కథలకును జంగం కథలకును అనుకరణములు. జముకుల కథలు హరిహరీ పదములకు అనుకరణములు. సుద్దుల కథలు– కాటమరాజు కథలకును తందనాన కథలు– బొబ్బిలి వరుస కథలకును; బ్రతుకమ్మపాటలు– ప్రాచీనము లైన బ్రతుకమ్మ పాటలకును అనుకరణములని చెప్పవచ్చును. (చూడుడు: పట్టి–శి ప్రక్క– పుట)

ఇప్పుడు 'శక్తికథలు, పల్నాటి వీరకథలు, కాటమరాజు కథలు, అను తెలుగు వీరగాథా చక్రములను గూర్చియు, బొబ్బిలివరుస కథలు, పదములు, జంగం కథలు; అను వీరగాథలను గూర్చియు; వీరగాథానికలు లేక లఘువీర గాథలను గూర్చియు, బుఱ్ఱకథాది వీరగాథానుకరణ ప్రక్రియలను గూర్చియు కొంత వివరముగా తెలిసికొందము.

## 12. శక్తి కథా చక్రము:–

శక్త్యారాధనము భారతదేశమున అతిప్రాచీన కాలమునుండియు గలదు; శక్తులు అనంత విధములు.ఇవి యన్నియు ఆశక్తియొక్క వివిధావతారములే.

జానపదులు ఎల్లమ్మ, అంకమ్మ, గంగమ్మ, పోలేరమ్మ, ముత్యాలమ్మ మున్నగు క్షుద్రశక్తుల నారాధింతురు. ఈ యారాధనా రూపములే మన పల్లెలలో జరుపబడు గ్రామదేవతల జాతరలు. ఈ జాతరలతో ఆ యా శక్తుల కథలను మాలమాదిగలు గానము చేయుచుందురు. ఎల్లమ్మకథలు, అంకమ్మకథలు, చౌడమ్మ పాటలు, పోలేరమ్మ కథ, మాతపురాణము, ఆదిపురాణము లేక ఆరంజోతి కథ మున్నగునవి తెలుగులో వ్యాప్తియందున్న శక్తిపీరగాథలు. వివిధ శక్తులన్నియు ఆదిశక్తియొక్క అపరరూపములే కావున ఈ పీరగాథ లన్నింటిని ఒకే ఒక పీరగాథా చక్రముగా భావించుట యుక్తము. ఈ గాథా చక్రమునకు 'శక్తికథా చక్రము' అని పేరిడవచ్చును; ఇట 'శక్తి' అనగా ఆదిశక్తి అని యర్థము. ఈ శక్తి కథాచక్రములో ఎల్లమ్మకథలు, అంకమ్మకథలు తమతమ ప్రత్యేకతను చూపుచున్నవి. ఇవి కూడ ప్రత్యేక కథాచక్రములుగా పీర్పడియున్నవి.


నేను పరిశోధించినంతవరకును ఎల్లమ్మ కథాచక్రమున తొమ్మిది గాథలును, అంకమ్మ కథాచక్రమున మూడుగాథలును, కలపని తెలియుచున్నది. 'మజ్జిచెట్టు కథ, జలగన్న పార్వతికథ, రేణుక పుట్టుక, రేణుక కల్యాణము లేక రేణుక రాయబారము, గిరిరాజు యుద్ధము లేక రేణుక యుద్ధము, పరశురాముని జననము, పరశురాముని యుద్ధము, గవరమ్మ గాజులు లేక గొంతెమ్మకథ, (గొంతాలమ్మ కథ), జంపన్న వెలుగొండ వెళ్ళుట'– అనునవి ఎల్లమ్మ కథాచక్రములోని వివిధ పీరగాథలు. వీనిని 'పరశురాముని కథలు' అనియు, 'గొత్తు పురాణము' అనియు పిలుచుచుందురు. 'అంకమ్మ కథ, రహద్దేవిరాజు కథ, గంగురాజు కథ, అనునవి అంకమ్మ కథాచక్ర సంబంధులైన పీరగాథలు. వీనికి 'అంకమ్మ పొంగెము,' అని జానపదులలో వ్యవహారము కలదు. ఈ రెండు కథాచక్రములను ఆదిశక్తి కథాచక్రములోని అంతశ్శాఖలుగా తలంపవలెను. చౌడమ్మ పాటలు లఘువీరగాథలనవచ్చును. ఈ లఘుకథ లన్నింటిని వరుసక్రమమున కూర్చి ఒకే పెద్ద ద్విపద పురాణముగా వ్రాయబడిన తాళపత్ర గ్రంథమును నేను చూచితిని. దానికి "చోడు పురాణము" అనిపేరు. అదియును పీరగాథా చక్రమే. పోలేరమ్మ కథ వంటివి విడిగానున్న శక్తి కథలు.

18. పల్నాటి పీరకథా చక్రము:

పీరగాథా చక్రముల సర్వలక్షణములను పుణికి పుచ్చుకొన్నది పల్నాటి పీరకథా చక్రము. ప్రాచీన తాళపత్ర గ్రంథములలో ఈ కథా చక్రమునకు

పటి-5


# అనుగురాజు


(ముగ్గురు భార్యలు)
పెంపుడు కొడుకు
పెద్దన్న బాదరాజు
(దొడ్డనాయని జ్యేష్ఠపుత్రుడు)
(మైలమదేవికి)
నలగామరాజు
కూతురు
రత్నాల పేరమ్మ
(భర్త : అలరాజు)
(భూరమా దేవికి)
కామరాజు
నరసింగ రాజు
పెదమాళ్ళ రాజు
ముట్టిరాజు
(వీరవిజ్జల దేవికి)
పెదమలిదేవుడు
(భార్య : సిరాదేవి)
బిరుదురాజు
పినమలి దేవుడు
బాలమలి దేవుడు

పలనాటి వీర భాగవతము అను పేరు కానవచ్చుచున్నది. 'పల్నాటి వీర చరిత్ర' అను పేరు ఆధునికులు పెట్టినట్టిది. జానపదులు ఈ కథాచక్రమును 'చెన్నుడు కథ' అని పిలుచుచున్నారు. ఇది ఆంధ్రుల చారిత్రక వీరగాథా చక్రము. క్రీ.శ. 12 వ శతాబ్దమున జరిగిన సంఘటనమిది. తెలుగున లభ్యమగుచున్న వీరగాథలలో ఇది ప్రాచీనతమమైనది. ఇంతకన్న ప్రాచీనములైన వీరగాథలు ఇతర భారత సాహిత్యములందును కానరావు. పండ్రెండవ శతాబ్దముకంటె ప్రాచీనమైన వీరగాథలు ప్రపంచమందెచ్చటను లేవని పాశ్చాత్య విమర్శకులు నిర్ణయించినారు. దీనినిబట్టి మన పల్నాటి వీరగాథల ప్రాశస్త్యము మరింత ప్రస్ఫుటమగుచున్నది.

పల్నాడు నేటి గుంటూరుమండలములో నొక ప్రాంతము. దీనిని క్రీ.శ. 12 వ శతాబ్దమున హైహయవంశపు రాజులు పాలించిరి. వీరు కార్తవీర్యార్జునుని సంతతివారు. పల్నాటి సీమను పాలించుటచే వీరిని పల్నాటి హైహయు లందురు. వీరు ఆత్రేయ గోత్రజు లనియు, ఇంటిపేరు 'చాగి' (సాగి) వారనియు తెలియుచున్న ది. ఈ పల్నాటి హైహయ వంశము క్రీ.శ. 1108 ప్రాంతమున 'మందడి రేవినాయకుడు'అను సామంతునిచే స్థాపింపబడెను. ఈ వంశమున తెలియవచ్చు మొదటి పాలకుడు సాగి బేతరాజు (క్రీ.శ. 1108–1110).

ఈ పల్నాటిసీమను క్రీ.శ. 1184 నుండి 1147 వరకును 'అనుగు రాజు' (అలుగు రాజు) అను హైహయుడు పాలించెను. ఇతని పుత్రులే నలగామ రాజు, మలిదేవరాజు. వీరు సవతితల్లుల బిడ్డలు. అనుగురాజు మరణానంతరము పల్నాటిరాజ్యము విభక్తమయ్యెను నలగాముడు గురజాలను, మలిదేవుడు మాచెర్లను పాలింపదొడగిరి. శాసనములను బట్టి నలగాముని పాలనాకాలము క్రీ.శ. 1147–1162. వీరగాథలనుబట్టి యితడు 1182 తరువాత గూడ నుండెనని చెప్పవచ్చును. 'నాయకురాలు' 'నామాంతరముగల నాగమ్మ నలగాముని మంత్రిణి. బ్రహ్మనాయడు మలిదేవుని మంత్రి. నాగమ్మయు బ్రహ్మనాయుడును పరస్పరము స్పర్ధాళువు లగుటచే ఆంతర్యుద్ధము (Civil war) జరిగెను. ఈ ఆంతర్యుద్ధము క్రీ.శ. 1178–1182 మధ్యకాలమున జరిగెనని చారిత్రకులు నిర్ణయించిరి. ఇంకను కొందరు క్రీ.శ. 1181–82 వ సంవత్సరములో జరిగెనని నిర్ధారించిరి. (చూడుము : పట్టికలు–4,5,6)


బ్రహ్మనాయుని వంశక్రమము
(పేరు చెప్పబడ్డ)
వేంగనాయుడు.
వీరనాయుడు
బొద్దనాయుడు (ఉమ్మడి ఆచారము)
భార్య: పిల్ల (వేరు ఆచారము)
పెద్దన్న బాచరాజు
భార్య: ఓబుగాడి
(అనగుంటపాకు దత్తపుత్రుడు)
బ్రహ్మనాయుడు
(పరుగు మూసి ఆచారము)
భార్య: బుతమ్మ
పేరిరెడ్డు
భార్య: గొల్లాంబి
(వీరు బాచంభ్రుని రహస్యముగా
పోషించిన దంపతులు)
సూర్నీడు
మలినీడు
బాచంభ్రుడు
భార్య: మాంబాల

అనుగురాజునకు తన కూతురు మైఎమదేవినిచ్చి పెండ్లిచేసి, పల్నాటి సీమను ఆరణముగా నిచ్చిన 'చందవోలు రాజు'- వెలనాటి రెండవ గొంకరాజు (రెండవ కులోత్తుంగ చోడ గొంకరాజు)గా చారిత్రకులు నిర్ణయించిరి. ఇతని కాలము క్రీ.శ. 1132-1161. ఇతని పుత్రుడు వెలనాటి చోడుడని నామాంతరము గల రెండవ చోడరాజు (రెండవ కులోత్తుంగ రాజేంద్ర చోడయ). ఇతని కాలము క్రీ.శ. 1161-1181. ఇతడు నలగామని మేనమామ. పిల్లనిచ్చిన మామకూడ కావచ్చును. యుద్ధమున నితడు నలగామునకు సహాయము చేసినట్లు తెలియుచున్నది.

మలిదేవునకు పిల్లనిచ్చిన 'వీరసోముడు' కల్యాణము నేలిన కలచూరి బిజ్జలుని పుత్రుడగు సోమేశ్వరుడని చారిత్రకుల మతము. 'సోవిదేవ'. 'రాయ మురారి' అనునవి యీతని బిరుదములు. ఈ కలచూరి సోమేశ్వరుని కాలము క్రీ.శ. 1165-1177. మలిదేవుని మామయగు ఈ వీరసోమునకు కొమ్మరాజు అను పుత్రుడును, 'అలరాజు' అను పుత్రుడును గలరని వీరగాథలను బట్టి తెలియుచున్నది. కాని చరిత్రలో కలచూరి సోమేశ్వరుని సోదరుల ప్రసక్తి యున్నది కాని పుత్రపౌత్రులను గూర్చిన వివరము లేవియును లేవు. కనీసము నామములైనను లేవు. నాకు లభించిన తాళపత్ర గ్రంథములలో వీరసోముడు "చోడవంశమునందు శోభిల్లు రాజు, కాశ్యప గోత్రమునకు ఘనమైన రాజు" అని వర్ణింపబడినాడు.

పల్నాటి వీరకథలలో ఎక్కువభాగము బ్రహ్మనాయనియందు పక్షపాతమును జూపుచు వ్రాయబడినట్టివే. ఇవి బ్రహ్మనాయని అవతార పురుషునిగా చిత్రించినవి. ఈ చిత్రణము నమ్మదగినది కాదు. బ్రహ్మనాయనియందును కొన్ని లోపములున్నవి. అతని శీలమునందును కొన్ని నీలినీడలు కానవచ్చుచున్నవి, ఇట్టి నీలినీడలను ప్రదర్శించు వీరగాథలు నాకు లభించినవి. బ్రహ్మనాయడు. అనుగురాజును, తనతండ్రియగు దొడ్డనాయని సంహరించి, నలగామని సింహాసనమెక్కించెనని Sewell అను చరిత్రకారుడు వ్రాసినాడు. దీనిని సమర్థించు వీరగాథ నాకు లభించినది. ఇట్లే అలరాజు మరణమునకు బ్రహ్మనాయడే ముఖ్య కారకుడని నిరూపించు వీరగాథ కూడ నాకు పల్నాటిలో లభించినది. బ్రహ్మనాయుడు తన కంటెను తన అన్నయగు పెద్దన్న బాదరాజు

కంచెను మహాబలాఢ్యుడగు అలరాజును ఏ విధముగా నైనను చంపించవలెనను కుట్రతో అతనిని సుబాల రాయబారముకకు పంపినాడని యీ వీరగాథలో సున్నది.

నాగమ్మ, వీరగాథలలో చిత్రింపబడినట్లు మిమ్మటాలుడు, వీరుడాలుడు గాదు. ఆమె అసంస్కృతమగు రాజకీయ ప్రజ్ఞ కలిగిన బుద్ధిశాలిని. 'నాయకురాలు' అమెకు అన్వర్థ నామధేయము. ఈ నాయకురాలికి బ్రహ్మనాయనికి మధ్యగల రాజకీయ స్పర్ధలే పల్నాటి యుద్ధమునకు మూలకారణములు కాని, ఫ్యాక్షనిస్టుల మధ్య భేదము లెంత మాత్రమును కాదుసుమా. అసలు అట్టి భేదములు ఆ కాలములో లేవు. బ్రహ్మనాయడు శివుని బంగారు పువ్వులతో పూజించు అగ్గళీకుడు వెంటనే శివభక్తుడు.

వీరగాథలను బట్టి బ్రహ్మనాయకు జయించినట్లుగా కనబడుచున్నను స్థానికోచరితలను బట్టి నలగాముడే జయించినట్లు తెలియుచున్నది. యుద్ధానంతరము బ్రహ్మనాయడు నలగామునకు మరల పట్టము కట్టినట్లుగ కొన్ని వీరగాథలలో గలదు. మరికొన్ని వీరగాథలలో నలగాముడు కొమ్మరాజుడే చంపబడెనని యు, యుద్ధానంతరము బ్రహ్మనాయడు, కన్నమదాసు-వీరిరువురే మిగిలిరనియు బ్రహ్మనాయడు యుద్ధమున మరణించిన వీరులందరికి బతికించి వారితో గుత్తికొండ బింబును ప్రవేశించెనని యు గలదు. ఈ యుద్ధముతో పల్నాటి హైహయ వంశము అంతరించెనని చెప్పవచ్చును. తరువాత ఈ పల్నాటి ప్రాంతమును కాకతీయులు ఆక్రమించిరి.

ఈ యుద్ధమున మలిదేవుని పక్షమున పోరిన పెద్దన్న, కొమ్మరాజు, బ్రహ్మనాయుడు, కన్నమదాసు, బాలచంద్రుడు మున్నగు వీరులకు మాత్రమే 'పల్నాటి వీరులు' అని పేరు. నలగాముని పక్షమున పోరిన వీరులకు ఈ పదము వర్తింపదు. ఈ పల్నాటి వీరుల సంఖ్య అరుంధతీయాదు అనుటకు ఎక్కువ ప్రమాణము లున్నవి.

పల్నాటి వీరకథాప్రక్రమములో ఒక్క బాలచంద్రుని కథ మాత్రమే పంది తలోకమునకు పరిమితమైనది. దీనిని మొట్టమొదట ప్రకటించిన వారు అక్కిరాజు ఉమాకాంతముగారు. ఇది శ్రీనాథ విరచితము. పింగళి లక్ష్మీకాంతంగారు పరిష్కరించిన పల్నాటివీరచరిత్రలో పదునొకండు వీరగాథలున్నవి. కాని నా పరిశోధన

నంబంధించిన ఈ కథాచక్రమున సుమారు ఇరువదియైదు వీరగాథలున్నవని తేలినది. వీనిలో పెక్కు కథలు తాళపత్ర గ్రంథములందు చివికిపోవుచు, గాథాకారుల జిహ్వాగ్రములందు కొనయూపిరితో నున్నవి. శ్రీ నాథుడు, మల్లయ్య, కొండయ్య అను కవులు రచించిన వీరగాథలు కొన్ని నేడు లభించుచున్నవి. ఈ కవులలో ఒక్కొక్కరు ప్రత్యేకముగా ఈ గాథాచక్రమంతటిని వ్రాసియుండురు. కాని యిట్లు ప్రత్యేకముగా ఒకే కవి విరచితముగా నున్న సంపూర్ణ గాథాచక్రమేదియు నేడు లభించుటలేదు. కొన్ని వీరగాథలు ఒక కవివి, మరికొన్ని వీరగాథలు వేరొక కవివి లభించుచున్నవి. నాకు శ్రీనాథ విరచితములై వరుస క్రమమున నున్న పదికథలు లభించినవి. అక్కిరాజువారికి పై ముగ్గురు కవులు రచించిన మూడు రకముల బాలచంద్రుని కథలు లభించినవి.

1862 ప్రాంతమున పల్నాటిలోనున్న ముప్పిగొండ వీర భద్రకవి అనుసతడు, పల్నాటి వీరగాథలనన్నింటిని ఆనుసరించి 'వీరభాగవతము' అను పద్యకావ్యమును రచించెను. పల్నాటి వీరకథా చక్రమయొక్క సంపూర్ణేతివృత్తమును తెలిసికొనుటకు ఈ పద్యకావ్యము మిక్కిలిగ తోడ్పడుచున్నది. మదరాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖితపుస్తక భాండాగారమునను, తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ లిఖితపుస్తక భాండాగారమునను, కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషద్గ్రంథాలయమునను, గుంటూరు నెల్లూరు మండలములలోనున్న 'వీరవిద్యావంతు' లనెడి గాథాకారులకడను పల్నాటి వీరగాథలకు సంబంధించిన తాళపత్ర గ్రంథములు పెక్కు గలవు.

గుంటూరు నెల్లూరు మండలములలో పర్యటింపగా నాకు ఇరువది వీరగాథలున్న మూడు పెద్దపెద్ద తాళపత్ర గ్రంథములు లభించినవి. వీనిలో పెక్కు గాథలు సాహిత్యలోకమునకు పరిచయములేని వినూత్న వీరగాథలు. పింగళి లక్ష్మీకాంతంగారు పరిష్కరించిన- విజయవాడ విశాలాంధ్ర ప్రచురణాలయము వారు 1961లో ప్రకటించిన. పల్నాటి వీరచరిత్రలో 'కల్లుప్రతిష్ఠ' 'బాలచంద్రుని యుద్ధము' అను రెండు వీరగాథలుతప్ప తక్కిన వన్నియును మిక్కిలి సంక్షిప్త రూపములు. ఇవి విశ్వసింపదగినవి కావు. వీనికిని, జానపదులలో వ్యాప్తియందున్న పల్నాటి వీరగాథలకును ఏ విధమగు సంబంధమును లేదు. నేను పరిశీలించినంత వరకును, పల్నాటి వీరకథా చక్రమున ఈ క్రింది వీరగాథ లున్నవని తెలియుచున్నది :-

1. పెద్దన్న [illegible]
2. [illegible]
3. [illegible]
4. పేర్మిదు యుద్ధము లేక పేర్మిదు దండోలు యుద్ధము
5. తప్పలసేడు యుద్ధము లేక తప్పలసేము మారకోల యుద్ధము
6. ఆరణాల్ది యుద్ధము లేక [illegible]
7. రాయసరాలి కథ (దీనిలో అనుబంధాలు మరియు చరిత్ర కథ. తరువాత బ్రహ్మన మాటల్లో కొంత మిగతా కథ వివరించబడింది).
8. అరుగురాజు మరియు లేక మైలార్ల పాలనాలాపు
9. రావగావు కథ లేక శివసంపుల కోట దోష
10. రాజుల పెళ్ళికథ
11. బాలుని పుట్టక. (వివాహము ముందే కలదు)
12. కోడి పోరు- గోపు ఒరుగు; ఇది పెద్ద పేరగాథ. దీనిలో మరల ఐదు కాండలు గలవు: (i) ఒప్పందము. (ii) అర్ధరాత్రి చిట్టిముద్దు పట్ట లేక రాజర పదాలు కోడి చెప్పే రాత్రి. (iii) కోడి పూర్వాశ్రమ; (iv) బాలగోపుల్ని కోడిపుంజుతో ఒక మాలదాసు కోడిపుంజుతో, (v) కన్నమనేని యుద్ధము-గోపు సంహారము.
13. ముంతాది వలస కథ
14. మందపోటు కథ- [illegible] ఒడుగు
15. సురభాల యుద్ధము
16. అలరావమ్మ్లుగారి సురభాల రాజుగారు...
17. కల్లు ప్రతిష్ఠ
18. పాలుని కథ : ఇది సుదీర్ఘమైన పెరగాథ. దీనిలో మరల ఎనిమిది కాండలు గలవు: (1) బొంగరం పుట్టక, (2) పాలగరాలాటు, (3) ఆటలర్పేదిగాని కథ, (4) సద్దాయి దాటుడు, (5) పూదాల మేత పరదు, (6) అనపోతురాజు ఒడుగు, (7) మేళ్ళాలయుద్ధము, (8) కారెంపూడి యుద్ధము.

19. బాలునీ యుద్ధము- ఉత్తరకాండము- మరణము

20. గుఱ్ఱాల సవరణ లేక గుఱ్ఱాల చాటువ

21. అమ్మవారి పుటక

22. కొమ్మరాజు యుద్ధము

23. పేర్నీడు సన్నిగళ్ళ యుద్ధము

24. కన్నమునీడు చింతపల్లి యుద్ధము

25 కల్లిపాడు కథ లేక కల్లి ఒరుగు (బ్రహ్మన్న విరుగు)

ఈ పల్నాటికథలను పిచ్చుకుంట్లు పాడుదురనుట తప్పు. పిచ్చుకుంట్లకు ఈ కథలను పాడెడి హక్కు-లేదు. వీనిని పాడువారు 'వీర విద్యావంతులు' అన బడెడి మాలలు. వీరిని 'పల్నాటి వారు' అనియు పిలుచుట కలదు. వీరు గుంటూరు, నెల్లూరు మండలములలో వ్యాపించి యున్నారు. ఈ వీరగాథా గాన మున పీఠజోడు (పఁబజోడు), తి త్తి, క త్తి, డాలు ఉపయోగింతురు. ప్రధాన గాఁపుడు పల్నాటివీరునివలె పంఁడెండు విరుదములతో వేషమును ధరించును. ఈ వీర విద్యావంతులకు యుద్ధక్షేత్రమగు కారెంపూడిలో గురుపీఠము కలదు. పిడుగువారను నియోగి బ్రాహ్మణులు దీనికి అధిపతులు. వీరిని "పల్నాటి వీరాచార పీఠాధిపతులు" అందురు. పల్నాటి వీరారాధనము ఒక ప్రత్యేకమతముగా ఆచరింపఁబడుచున్నది : ఈ వీరారాధకులు అన్ని కులములలోను గలరు. వీరిని "ఆచారవంతులు" అందురు. వీరందరికిని పీఠాధిపతియే గురువు. యుద్ధక్షేత్ర మగు కారెంపూడిలో పల్నాటివీరుల గుడి యున్నది. దీనిదగ్గర ప్రతి సంవత్సర మును కార్తికమాసములో వీరోత్సవము జరుగును.

## 14. కాటమరాజు కథాచక్రములు :

ప్రాచీనమును ప్రశస్తమును అగు చారిత్రక వీరగాథలలో పల్నాటి వీర కథల తరువాత ఎన్నదగినవి కాటమరాజుకథలు. ఇవి యొక సుదీర్ఘ కథాచక్ర ముగా నేర్పడి యున్నవి. కాని, పల్నాటి వీరకథలను గూర్చి జరిగినంత పరి శోధనము వీనినిగూర్చి జరగలేదు. అందుచే ఈ వీరగాథా వృత్తములోని పెక్కు-గాథలు సాహిత్యలోకమునకు అపరిచితములుగ నుండిపోయినవి. తెలుగు వీర గాథలలో ఇంత పెద్ద 'గాథావృత్తము' (Ballad-cycle) మరియొకటి లేదు.

ఎంత ముత్తము ముప్పదిరెండు పీఠికాదులు కలవని నా పరిశీలనమువలన తెలిసి కొంటిని. ఆ ప్రతిమువు వాని నామములు :-

1. పల్నాటిరాజుకథ (పలురాజు కథ లేక అవుల పలురాజు కథ)
2. పంపాద్రి కథ
3. పెద్దిరాజు కథ
4. సింహాద్రిరాజు కథ
5. ఎరమూకరాజు కథ
6. నలమూకరాజు కథ
7. పోలిరాజు కథ : దీనిలో మరల అను అంతర్భాగాలున్నవి :
   (1) చందగుప్తుని చాటువ
   (2) మల్లికాదేవి చాటువ
   (3) ముక్కంటి చాటువ లేక బ్రహ్మడ చాటువ
   (4) జంగాల చాటువ
   (5) కపోత చాటువ
   (6) గయుడు చాటువ
8. బల్లికురువ పోట్లాట
9. కాటమరాజుకు పట్టం కట్టిన కథ లేక కాటమరాజు పట్టాభిషేకము.
10. కతియావులరాజు కథ
11. పాపనూక కథ
12. అవుల మేపు : (దీనికి మూడు నామాంతరములు కలవు: 'ఉత్తరాది అవులమేపు'- 'కాటమరాజు ఉత్త-ది అవులమేపు' 'అవుల మేపులు : ఉత్తరకాండము')
13. పాతేటి కథ లేక గంగతర్కపు లేక గంగ - కాటమరాజు తరక వాదము
14. ఎల్లయ్య తరకవాదము

51 ఇన్నివాడ ి థ: దీనికి నామాంతరము లున్నవి
'దక్షిణాది ఆవుల మేపు' - 'ఆవుల మేపులు:
దక్షిణ కాండము'- 'చదరంగం కథ'-'పుల్లరి కథ')

16. భట్టు రాయబారము లేక కల్లి రాయబారము
17. కోటపాటి తాటివృక్షం తెచ్చే కథ
18. బొంగరాల కథ : (దీనికి మూడు నామాంతరములు గలవు :
'మమ్మయ్య పోచయ్య బొంగరాలు', 'వేడుక బొంగరాల కథ', 'ఆలుగుల పోలు')
19. ఎల్లుగడ్డపాటి పోట్లాట : దీనిలో ఏడు కాండలున్నవి :
(1) చల్లవారి జగడము, లేక 'ఈర్లమాని కథ', లేక తిక్కనా మాత్యుని కథ'
(2) బొల్లావు జగడము
(3) వీర్నీడు యుద్ధము
(4) కరియావులరాజు యుద్ధము
(5) బాలరాజుల యుద్ధము
(6) ఆవుల యెద్దుల జగడము - ఎల్లయ్యల యుద్ధము
(7) కాటమరాజు యుద్ధము
20. అగుమంచి కథ
21. భక్తిరన్న కథ

ఈ కథలన్నియు తాళపత్ర రూపమున యాదవ గాథాకారుల యింట్లలో నున్నవి. ఇవికాక "పాపనూక వలపోత", "అగుమంచి వలపోత" 'పల్లికొండ పుటక', 'గంగ పుటక', 'భైరవకురువ యుద్ధము'— అను కథలుకూడ ప్రచారమున నున్నట్లు తెలియుచున్నది.

కాటమరాజు చంద్రవంశ క్షత్రియుడు. ఇతడు విష్ణుమూర్తికి దెబ్బది నాల్గవ తరము వాడనియు, శ్రీకృష్ణునికి ఇరువదిమూడవ తరము వాడనియు కొన్ని వీరగాథలలో నున్న వంశవృక్షమునుబట్టి తెలియుచున్నది. ఈ సుదీర్ఘ వీరగాథా చక్రమున కాటమరాజు పితామహుడగు ఆవుల వలరాజునుండి కాటమ రాజు వరకును- మూడు తరములకు సంబంధించిన ముప్పదిరెండు వీరగాథ

లున్నవి. ఈ వీరగాథలన్నియు పరస్పర సంబంధము కలిగి చక్కని క్రమములో ఒక పెద్ద యితిహాసము (epic) వలె నున్నవి.

'ఎలమంచి'ని పాలించెడి 'కవులావుల గంగురాజు'నకు 'గంగమ్మ' యను భార్యయందు 'వలురాజు' హరిపాలుడు, నందగోపాలుడు' 'గోవర్ధనుడు' అను నల్వురు పుత్రులు కలిగిరి. వీరందరును 'ఖండెమొండెముల కోట' నేలు 'కలభూత గంగురాజు' తో యుద్ధము చేసి మరణించిరి. అవుం వలురాజుభార్య 'వల్లమ్మ' ఈ. దంపతులకు సింహాద్రిరాజు, పెద్దిరాజు, ఎరనూకరాజు, నలనూక రాజు, పోలురాజు అను ఐదుగురు పుత్రులును కొమరమ్మ లేక కొమరక్క లేక కొమరగిరి అను కుమార్తెయు పుట్టిరి. వల్లరాజు తరువాత జ్యోతిష్కుల ఆదేశమునుబట్టి ద్వితీయ పుత్రుడగు పెద్దిరాజు సింహాసనమెక్కెను. ఇతడు ఎలమంచిని పదేండ్లు పాలించెను. తరువాత ఇతడు సోదరులతో కలిసి పంపాద్రికి తరలి వచ్చెను. పంపాద్రిలో ఏడేండ్లు పాలించెను.

పెద్దిరాజునకు తప్పి లక్కిన అన్నదమ్ములందరకును సంతానము కలిగెను. పెద్దిరాజుకు అతని భార్య పెద్దమ్మయు సంతానార్థమై కల్యాణ పట్టణములో నున్న సోమేశ్వరుని సేవింపబోయిరి. అట పెద్దిరాజుకు 'పాపనుడురాజు' అను పుత్రుడును. 'పాపనూక' అను పుత్రికయు కలిగిరి. పాపనూక దుష్ట నక్షత్రమున జన్మించినది. అందుచే పెద్దిరాజు వాలికేతుని రాజుతో యుద్ధముచేసి 'ఆర్లపెంట' రణరంగమున నిహతుడయ్యెను. ఏడెండ్ల, బాలుడైన పాపనురాజు వాలికేతుని రాజుపై దండెత్తి, అతనిని చంపి, తండ్రిపగ తీర్చుకొనెను. పెద్దమ్మ సహగమనము చేసెను.

సరిగా ఎద్దరాజు మరణించు సమయమునకే అతని సోదరులు నలుగురును. వివిధ స్థలములలో, పరోపకారార్థము యుద్ధములుచేసి తమతమ శరీరములను త్యజించిరి. సింహాద్రిరాజు శ్రీకూర్మముపై దండెత్తి సిందుభళ్ళాని రాజుతో పోరి చనిపోయెను, ఎరనూకరాజు ఏనుగనాథుని కొండకుపోయి ఎల్లభూపతితో యుద్ధముచేసి చనిపోయెను. నలనూకరాజు నున్నబెజవాడకు పోయి దానిని పాలించు వందికేవ రాజుతో పోరి మరణించెను. పోలురాజు చెఱుకూరి దగ్గర, శ్రీరంగపట్టణ మేలు చోడానిచే పంపబడిన ముక్కంటితో యుద్ధముచేసి మడిసెను.

సింహాద్రిరాజు భార్య సింహాద్రి సీత. ఈ దంపతులకు 'కరియావుల రాజు' అను కొడుకును 'చిట్టి నూక' అను కూతురును పుట్టిరి. కరియావుల రాజు ఓరుగంటి ప్రతాపరుద్రుని సేనానియగు బేతాళునితో ఏకాంగి కయ్యము చేసి జయించెను. ఇతని భార్యపేరు 'నాగమాంబిక లేక కరియావుల నాగ' చిట్టినూక భర్తపేరు 'కల్లంచుల పోలినేడు'. ఇతడు భైరవ కురుక్ష యుద్ధములో చనిపోయినాడు. చిట్టినూక భర్తతో సాగుమానము చేసినది. ఈ దంపతులకు 'పోచయ్య' అను పుత్రుడు గలడు.

ఎరనూకరాజుభార్య 'ఎరనూక సీత'. పుత్రుడు 'భట్టాపుల రాజు. 'ఇతడు ఓరుగల్లులో బేతాళుని తమ్మునితో ఎక్కటి కయ్యముచేసి అతనిని పరిమార్చినాడు. ఇతని భార్యపేరు 'సూరమ్మ' లేక 'సూరమాంబిక'.

నలనూక రాజుభార్య 'నలనూక సీత'. వీరి కొడుకు 'పెయ్యల ఎట్టయ్య'. ఇతడు పాలేటికడ గంగతో వాదించెను. ఇతని భార్య 'భయ్యమాంబిక.'

పోలురాజు భార్య 'సిరిదేవి' వీరికి 'భక్తిరన్న,అయితమరాజు,ముమ్మయ్య' అను ముగ్గురు కొడుకులును, 'అగుమంచి' లేక 'అక్కన్న' అనుకూతురునుగలరు. 'పల్లికొండ' పోలురాజునకు మంత్రి. పోలురాజు చెరుకూరికడ మరణింపగా పల్లికొండ బాలరాజులను తీసికొని పంపాద్రికి పోవుచుండెను. మార్గమధ్యమున బల్లికురువ దగ్గర ముక్కంటి మనుమలు బాలరాజుల నెదిరించిరి. పల్లికొండ బొల్లావును ప్రార్థింపగా ఆది వచ్చి శత్రువులను తరమివేసినది.

పోలురాజుపుత్రులలో అయితమరాజు దొనకొండకు పాలకుడయ్యెను. పెద్దవాడగు భక్తిరన్న ('ఐతిన్న' అని జానపదుల ఉచ్చారణ) కాశికి పోవుచు. కల్యాణ పట్టణములో నున్న కాటమరాజును పాపనూకను తెచ్చి దొనకొండలో నుంచెను. విష్ణు స్వరూపుడగు కాటమరాజునకు గోగణము నంతటిని ఇచ్చి పట్టము కట్టిరి. అతడు శ్రీశైల ప్రాంతమున పశువులమ మేపుకొనుచుండెను. పెయ్యం యెట్టయ్య, పద్మరాఘవుడు అతనితో నుండిరి. పాపనూక దుష్ట నక్షత్రమున జన్మించుటచే ఆమెను దొనకొండ నగరమునకు నొక మేడలో నుంచిరి.

భక్తిరన్న భార్య 'నల్లమేడ' లేక 'వల్లనాంబ'. ఈ భక్తిరన్న కాశికిపోయి వల్లరాజునకును, పెద్దిరాజాదులకును, వారివారి భార్యలకును, మంత్రులకును, మంత్రుల భార్యలకును గయలో పిండప్రదానము చేసెను. ఇతడు కాశిలో నుండగా

పోతమరాజాదులు ఎట్టిగద్దపాటి పోట్లాటలో కూలిరని తలిసి, వెంటనే ముసరక ముల్లో దొనకొండకు వచ్చి, పాపనూకను మేడనుంచి తప్పించి, యాదవవాంశ లందరికిని సహగమనము చేయ నాజ్ఞాపించి, తాను ఎట్టిగద్దపాటికి పోయి, సోదరులకును ఇతర బంధువులకును పాలేటిలో పిండప్రదానము చేసెను.

అయితమరాజు దొనకొండకు పాలకుడు. ఇతని భార్య "నేతివారి పోతు". ఈ దంపతులకు "అల్లు దాడెన్న" అను కొడుకును, "సిరిగిరమ్మ" అను కూతురును గలరు. యుద్ధసమయమున తమ వంశాంకురమును నిలుపుకొనుటకై యాదవులు ఈ అల్లు దాడెన్నకు కొంత సైన్యమును సహాయముగా నిచ్చి కటక మునకు పంపివేసిరి. అయితమరాజు తన పుత్రికయగు సిరిగిరమ్మను చిట్టిమూక కుమారుడగు పోచయ్యకిచ్చి పెండ్లి చేసెను. పోలురాజు తృతీయ పుత్రుడగు ముమ్మయ భార్యపేరు "చిన్నమల్లు". ఈ ముమ్మయ్యయు పోచయ్యయు యుద్ధ సమయమున దొనకొండలో బొంగరము లాడుచుందురు.

పోలురాజుపుత్రిక యగు అగుమంచి లోకోత్తర సౌందర్యవతి. ఈమె భర్తపేరు పుత్తురాజు. ఇతడు ఈమెపు మేనత్తకొడుకు. (కొమరమ్మ పుత్రుడు). ఈ పుత్తురాజు ఓరుగల్లులో ప్రతాపరుద్రుని పెంకెస్వామిపుస స్వారీచేసిన వీరుడు. అగుమంచి-పుత్తురాజుల పెళ్ళికొడుకు పోచయ్య. పోచయ్య పసిబాలుడుగా నున్నప్పుడు అతని తల్లియగు చిట్టిమూక భర్తతో సహగమనము చేసినది. అందుచే ఆ బాలుని అగుమంచి పెంచి పెద్దచేసినది.

పెద్దిరాజాదుల సోదరియగు కొమరక్క లేక కొమరమ్మ భర్తపేరు "పందుముల పాపినాయుడు". ఇతడు పోలురాజుకడ మంత్రి. పల్లికొండ ఈ కొమరక్కకు పెంపుడుకొడుకు. "పుత్తమరాజు", "నాచకూళ్ళనాయుడు", కొమరక్కకు నిజపుత్రులు. "చట్టువారి ఎట్టియ్య", "పుల్లావుల కేశవయ్య" అను మరి యిరువురు కూడ ఈమె పుత్రులుగా వీరగాథలను బట్టి తెలియు చున్నారు. కొమరమ్మ సంతతిలో పల్లికొండ వరపుత్రుడు. ఇతడు మొదట వల్లురాజునకును, తరువాత పోలురాజునకును, పిమ్మట అయితమరాజునకును మంత్రిగా నున్నట్లు తెలియుచున్నది. చట్టువారి ఎట్టియ్య కోటపాడునుండి తాడి కృష్ణమును పెకలించి తెచ్చిన మహావీరుడు. నాచకూళ్ళనాయుడు పాపనూకను పెండ్లాడవలసిన వాడు. కాని ఆమె దుష్టనక్షత్రమున జన్మించుటచే ఆ పెండ్లి తప్పిపోయినది.

శ్రీశైలముకడ ఆవులను మేపుచున్న కాటమరాజు, అక్కడ శ్రామము వచ్చుటచే దక్షిణభూములకు తరలి వచ్చుచుండెను. కనిగిరిసీమలో పాలేటి యొడ్డున గంగతో కాటమరాజు తర్కవాదమును జరపినాడు. మొదట వ్యతిరేకించినను చివరకు ఆమెకు చేయెత్తి మ్రొక్కినాడు. ఆలమందతో నెల్లూరిసీమను ప్రవేశించి, నల్లసిద్ధిరాజుతో పుల్లరి ఒప్పందము చేసికొనెను. తన ఆలమందకు బోయలచే నష్టము వాటిల్లుటచే, నల్లసిద్ధికి పుల్లరినీయక, తిరిగి ఎఱ్ఱగడ్డపాటికి వచ్చెను. నల్లసిద్ధిరాజు పంపిన భట్టురాయశాఖరము ఫలింపలేదు. ఎఱ్ఱగడ్డపాడులో జరిగిన ఘోరయుద్ధములో కరియావులరాజు- ఎఱ్ఱసిద్ధిరాజుతోను, భట్టావులన్న-పాపసిద్ధిరాజుతోను, అయితమరాజు- గండగోపాలరాజు కస్తూరిరాజులతోను, ముమ్మయ్య-ఉందవెల్లి విరిగోపుతోను, నావకూళ్ళనాయడు- గుత్తిభీమునితోను, పోచయ్య-తిర్నమల తిప్పయ్యతోను, కాటమరాజు- నల్లసిద్ధిరాజుతోను పోరాడిరి. కడకు యుద్ధమున యాదవులు జయించిరి. కాటమరాజు తన పగ తీర్చుకొనెను.

ఈ కథాచక్రమున నల్లసిద్ధిరాజు, ఖడ్గతిక్కన చారిత్రకవ్యక్తులు. ఓరుగంటి ప్రతాపరుద్రుని ప్రసక్తికల వీరగాథలను నాకు లభించినవి. పల్నాటి యుద్ధము క్రీ.శ. 12వ శతాబ్ది చతుర్థపాదమున జరుగగా, కాటమరాజు ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట క్రీ.శ. 18వ శతాబ్ది చతుర్థపాదమున జరిగినది. ఇది కాకతీయ మహారాజ్ఞి రుద్రమదేవి పాలనాకాలము చివరిభాగమున, అనగా ప్రతాపరుద్రుడు యువరాజుగా నున్నప్పుడు జరిగినదని శాసనాధారములనుబట్టియు వీరగాథలను బట్టియు తెలియుచున్నది. అనగా కాటమరాజు- నల్లసిద్ధిరాజుల యుద్ధము క్రీ.శ. 1280-1297 మధ్యకాలములో జరిగినది. మనుమసిద్ధియే నల్లసిద్ధియనుట సరి కాదు. మనుమసిద్ధి పుత్రుడు నల్లసిద్ధి. ఇతడు నెల్లూరును పాలించిన తెలుగు చోడుడు. ప్రతాపరుద్రుని యౌవరాజ్యకాలమే (క్రీ.శ. 1280-1296) నల్లసిద్ధి కాలము. ఈ నల్లసిద్ధియే కాటమరాజునకు ప్రత్యర్థి.

నెల్లూరు రాజ్యములోని పచ్చికబీళ్ళలో తన గోగణమును మేపుకొనుటకు కాటమరాజు నల్లసిద్ధితో పుల్లరి ఒడంబడికను చేసికొనెను. నెల్లూరిసీమలో నున్నంతకాలము తన మందలో పుట్టిన కోడెదూడలను నల్లసిద్ధికి ఇత్తునని ఒప్పుకొనెను. కాని అతడు ఒడంబడికను మీరి పచ్చికబీళ్ళనేకాక, వరిపొలములను సహితము మేపివైచెను. నల్లసిద్ధిభార్య కుంచమాదేవి, బోయలచే కాటమరాజు

గారి ఆలమంచను పొడిపించెను. నల్లసిద్ధికి ఈ విషయము తెలియును. ఈ గోహత్య నల్లసిద్ధియే చేయించెనని కాటమరాజు భావించి, దానికి ప్రతిగా పుల్లరి నెగవేసెను. అందుచే ఇరువురకును యుద్ధము సంభవించెను.

ఈ కాటమరాజుకథాచక్రమును శ్రీనాథుడు రచించినట్లుగా ఉదహరించుటే కాక, కొందరు గాథాకవులు వాక్యములను సాక్ష్యమిచ్చుచున్నారు. కాని శ్రీనాథుని పేరుతోనున్న వీరగాథ ఒక్కటి ప్రచారమునకు రాలేదు. గంగుల పినయెల్లయ్య రచించిన ఎఱ్ఱగద్దపాటి పోట్లాటను వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పరిష్కరించిరి. ఇంకను మూడు వీరగాథలున్నవి. మద్రాసు, తిరుపతి ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారములలో ఐదు కథలు మాత్రమే కలవు. తక్కిన కథలన్నియును ప్రజలలోనే యున్నవి. నేను సుమారుగ ఇరువది కథలకు సంబంధించిన తాళపత్ర గ్రంథములను సంపాదించితిని. ఈ ప్రయత్నమున నాకు తెల్సిన గంగుల పినయెల్లయ్యతోపాటు మరి ఆరుగురు ప్రాచీన జానపద కవులు వెలుగునకు వచ్చిరి. వారి పేర్లు : "మద్దులేటి కవి, మల్లయ, కసరబంటి ఘట్టయ్య, కడ్డిబోయిన మారయ్యకవి, కదిరిమంగళము (మంగళపురి) వెంకటాద్రి, జరుగుపల్లె చెన్నయ్య".

ఈ కాటమరాజుకథలను 'కొమ్ములవారు' అను మాదిగలు పాడుచుందురు. వీరు యాదవులను యాచించి జీవింతురు. యాదవులలో కొన్ని శాఖల వారు కూడ ఈ కథలను పాడుచున్నారు. వీరిని 'సుద్దుల గొల్లలు', 'తెరచీర శక్తులు' అను నామములతో వ్యవహరింతురు.

యాదవుల కులదైవము గంగ. ఈమె ఆంధ్రదేశమున గల ప్రధాన గ్రామదేవతలలో నొకతె. కొన్ని గ్రామములలో ఈ గంగకు జాతరలు అతి వైభవముగా జరుపుదురు. ఇట్టి గంగజాతరలలో కాటమరాజు కథలను పాడుట ఆచారము.

ఎల్లమ్మకథలు, అంకమ్మకథలు, పల్నాటి వీరకథలు, కాటమరాజుకథలు– అను ఈ నాలుగు వీరగాథా చక్రములలోను సంవాది సంఘటనలు పెచ్చుగా ఉన్నవి. తలుగులో ఈ నాలుగు గాథాచక్రములతో పాటు రాయలసీమలో బంగారమ్మలు పాడుచున్న 'వెలకంటి వీరుని కథాచక్ర' మొకటి వ్యాప్తియందున్నదని తెలియుచున్నది.

15. బొబ్బిలివరుస కథలు :—

నెలల తరబడి పాడబడు వీరగాథా చక్రముల తరువాత, రెండు మూడు రాత్రులలో పాడబడు వీరగాథలను పరిశీలింపవలసి యున్నది ఈ వీరగాథలలో "బొబ్బిలివరుసకథలు,పదములు,జంగంకథలు'అనుమూడు ప్రధాన విభాగములను గుర్తింపవచ్చును. బొబ్బిలికథవరుసలోను (8+8+9 లేదా 10 మాత్ర లొక పాదము), తద్భేదములోనుఁ (8+8 గాను లేదా 8+9 (10) గాను) ఉండు వీరగాథ లన్నియును 'బొబ్బిలివరుస కథలు' అనబడును. ఇవి యెక్కువగా చారిత్రక సాంఘిక సంఘటనా జనితములు. "హరిహరీ నారాయణాదినారాయణా! కరుణించి మమ్మేలు కమలలోచనుడా!" అను జంపెవరుసలో నుండు కథలును శారద వరుసలో (8+5+5+8 మాత్ర లొక పాదముగా) నుండు కథలును 'పదములు' అనబడును. రగడలు, పద్యములు, దరువులు, కీర్తనలు కలిగి, యక్షగానములను, హరికథలను పోలిన రచనలు జంగంకథలు. పదములు, జంగంకథలు ప్రధాననుగా పౌరాణికేతివృత్తములను కలిగియుండును.

బొబ్బిలివరుస కథలను నాలుగు వర్గములుగా విభజింపవచ్చును: 'చారిత్రకములు, సాంఘికములు, జానపదములు, పౌరాణికములు.' ఇందు చారిత్రకము లలో 'స్పష్ట చారిత్రకములు, అస్పష్ట చారిత్రకములు' అను రెండు అంతర్భాగములు గలవు. ఆట్లే యితివృత్తములనుబట్టి సాంఘిక వర్గములో 'పేరంటాండ్రు, సాహసికులు, ఐందవొట్లు, గజదొంగలు, గ్రామకక్షలు-హత్యలు, కుటుంబ కలహములు, లేచిపోవుటలు' అను ఏడు అంతర్భాగములను గుర్తింపవచ్చును.

బొబ్బిలి కథ, దేసింగురాజు కథ, జగపతిరాజు కథ లేక పెద్దపురం కోడి పుంజుల కథ, 'కొమార రాముడి కథ, రాణీ శంకరమ్మ కథ, సదాశివరెడ్డి కథ, నల్ల సోమనాద్రి కథ లేక గద్వాల సోమనాద్రి కథ, రాజా రామేశ్వరరావు కథ, కర్నూలు నవాబు కథ, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కథ -మొదలగునవి స్పష్ట చారిత్రక వీరగాథలు. ఐంగారు తిమ్మరాజు కథ లేక దేవరాయలు కథ, మూగ్గురు మరాటీల కథ లేక ఆరె మరాటీల కథ, బాలనాగమ్మ కథ, కుంటి మల్లారెడ్డి కథ, వేమన కథ, ఇల్లూరి కొండభ్రాయుడి కథ మొదలగునవి అస్పష్ట చారిత్రక వీరగాథలు.

కన్యకామ్మవారి కథ, కామమ్మ కథ, సన్యాసమ్మకథ, మండపేట పాపమ్మ కథ, శృంగవరపుకోట ఎరుకమ్మ కథ, లంక్ష్మమ్మ కథ, సాస్తూలు


చిన్నమ్మ కథ, వీరరాజమ్మ కథ, సర్దారంగారి కథ, తిరుపతమ్మ కథ, ఎరుకల నాంచారి కథ, రాపులమ్మ కథ, సరోజిని కథ, చాకిరి వేపుడు కథ, అంజమ్మ కథ, ఉయ్యూరు వీరమ్మ కథ లేక గొల్లల వీరమ్మ కథ, గూడూరు నారాయణమ్మ కథ మున్నగునవి సాంఘిక వీరగాథలలో వీరంటాంత్ర శాఖకు చెందినవి. సర్వాయి పాపడు కథ, చిన్నపరెడ్డి కథ సాహసికుల శాఖకు చెందును, బందిపోట్ల శాఖలో మంగర దాలేసాబు కథ వీర్కొనదగినది. వీరూ సాబు కథ, పండుగ శాయన్న కథ, నకిలీపల్లి రాముడు కథ, మస్తాన్ చోర పాట- ఇత్యాదులు గజదొంగల శాఖకు చెందును. 'గ్రామకక్షలు-హత్యలు' అను శాఖలో కుంటి పుల్లారెడ్డి కథ, యల్లమందనాయుడు కథ, చెన్నకృష్ణారెడ్డి కథ, దొర్ని పాడు వెంకటరెడ్డి కథ, పరిగ రామకృష్ణారెడ్డి కథ, సుబ్బిరెడ్డి కథ, ఒడ్డుకింద భయ్యారెడ్డి కథ, వీర్కొనదగినవి. కందెపు సుబ్బయ్యగారి కథ 'కుటుంబ కలహములు' అను శాఖకును, మందలోడు కథ 'లేచిపోవుట' (Elopement) అను శాఖకును చెందును.

గాందారి కథ, కాంభోజరాజు కథ, కమ్మవారి పణతి-పసలంబాలుడు కథ, ఎలనాగిరెడ్డి కథ, రక్తకొమారుడు కథ, రత్నాంగి కథ, కాశీమజిలీ కథలు మొదలగునవి జానపద వీరగాథలు. రామకథా సుధార్ణవము, ఆంధ్ర చరిత్రము లేక శ్రీరంగ మాహాత్మ్యము, వరాహావతార చరిత్రము లేక పండితకథ, పెద్ద కాపుగారికథ, వేంకటేశ్వరుని కథ, మల్లిక దేవమ్మ కథ, జరాసంధుని కథ, కౌశాంబిరాజు కథ, పర్వతాల మల్లారెడ్డి కథ, కొమిరెల్లి మల్లన్న కథ-ఇత్యాదులు పౌరాణిక వర్గమునకు చెందిన బొబ్బిలివరుస కథలు,

(చూడుడు పట్టి-7; ఎదుటి పుట)

మొత్తముపై బొబ్బిలివరుస కథలలో ఆర్ద్రాగము కవిత్వము, ఆర్ద్ర భాగము సంగీతము ఉండును. అందుచే వీనికి పాడునప్పుడు ఉన్నంత రసపుష్టి చదువునప్పుడు ఉండదు. పల్నాటి వీరకథలలోను, కాటమరాజు కథలోను సంగీతమునకన్న సాహిత్యమునకు ఎక్కువ ప్రాధాన్య ముండుటచే, అవి పాడునప్పుడే కాక, చదువునప్పుడును రసవంతములుగనే ఉండును, బొబ్బిలివరుస కథలిట్లుగాక, తంబుర్ర్రతితో గుమ్మెట్ల లయతో పాడునప్పుడు మాత్రమే హృదయావర్జకములుగ నుండును. కథాప్రధానము అగుటచే వీనిలో రసవద్ఘటనలుకూడ అక్కడక్కడ మాత్రమే గోచరించును.

షష్ఠి-I


వీరగాథలు
బొబ్బిలి వరుస కథలు
పదములు
అంగం కథలు
హరిహరీ పదములు
శారద పదములు
చారిత్రకములు
సాంఘికములు
జానపదములు
పౌరాణికములు
స్పష్ట చారిత్రకములు
అస్పష్ట చారిత్ర కములు
పేరంట్రాండ్రు సాహసికులు
బందిపోట్లు గజదొంగలు
గ్రామక్రక్షలు-హత్యలు
కుటుంబ కలహములు
శేషప్రశ్నలు

16. పదములు–జంగంకథలు :–

వీరగాథలలో బొబ్బిలియుద్ధ కథల తరువాత ఎన్నదగినవి 'పదములు–జంగంకథలు.' ఇందు పదములు రెండు విధములు: 'హరిహరీ పదములు', 'శారద పదములు' 'హరిహరీనారాయణా నారాయణా. కరుణించిమమ్మేలుకొమ్మా లోచనమ్మా' అను పరుసతోను, పునరావృత్తితోను ఉండునని హరిహరీపదములు. ఇవి ఖండగతి ద్విపదచ్ఛందముల సమ్మేళనమున ఏర్పడినవని చెప్పవచ్చును. ఈ పరుసలో పాదమునకు రెండు దళము లుండును. మొదటి దళమున మాత్రల క్రమము 5+5+5+5 గాను, రెండవ దళమున 5+5+5+3 గాను ఉండును. హరిహరీ పదములన్నియును పౌరాణికేతివృత్తమును గలిగియుండుటచే నిండు ముగా రామాయణ సంబంధములు ఎక్కువ. ఈ పదములు పాడుకప్పుడో చదువునప్పుడు సహితము రసత్మపై నీచగల కవితాపుష్టిగల రచనలు. ఇవి దేశిసాహిత్యమునకు శిరోభూషణములని విమర్శకుల మెచ్చుకోలు. పసగాడ సన్యాసివంటివారు ఉత్తమ పదకవులు: ఈ హరిహరీ పదములు క్రీ.శ. 1950 నుండి విశాఖమండలమున విజృంభించినవి.

శారద పదములు, హరిహరీ పదములంత యున్నతమైనవి కావు. ఇవి వృత్తప్రధానమగు దరువులు. అంత్యప్రాస నియమముతో పాదమునకు 8+5+5+8మాత్రలతో సాగు రచనలు(కొన్ని పాదములు 5+5+8గా సాగుట కూడ గలదు). ఇవి ఎక్కువగా అష్టతాళమున పదు నడకను గలిగి యుండును. ఈ శారద పదములను తెలంగాణమున శారదకాండ్రు పాడుచుందురు.

జంగంకథలో ప్రధానకథాభాగము 'రగడ' అను ఛందమున సాగును. బొబ్బిలి కథలోని వరుసకు యతిప్రాసలు బిగించుటచే ఈ జంగంరగడ ఏర్పడినదని నా నమ్మకము. ఈ రగడలో పాదమునకు 8+8+9 మాత్ర లుండును. మన జంగంకథలు మహారాష్ట్రుల కాలక్షేపములకు ప్రతిబింబములని కొందరు విమర్శకుల తలంపు. ఈ జంగంకథలు హరిహరీ పదములంత ప్రాచీనమైనవి కావు. ఈ శతాబ్ది ప్రారంభమున గుంటూరు మండలమున తలయెత్తినవి. జంగంకథకు హరికథతోను, యక్షగానముతోను, తెలంగాణయందలి చిరుకలకథతోను సన్నిహిత సంబంధ మున్నదని చెప్పవచ్చును. ముద్రితములైన జంగంకథలు కొల్లలు.

కవిత్వవిషయమున మాత్రము ఇవి గుర్తులుఁ రసవద్రచన నూటికిని కోటికిని ఒకటి ప్రత్యక్ష మగుచుండును. తంబుర గుమ్మెటల ఆర్భాటముతో పాడునప్పుడు మాత్రమే యివి రసవంతములు. వీనిని చదివి ఆనందించుట కష్టము.

17. వీర గాథానికలు లేక లఘు వీరగాథలు:

ఒక గంట లోపులోగాని, లేదా కొలది నిముషములలోగాని పాడబడు గేయకథలు 'వీర గాథానికలు, లేక లఘు వీరగాథలు (balladlings). వీనిని జానపదులు 'పదములు' 'పాటలు' అనుపేర్లతో వ్యవహరింతురు కాని, వీరగాథలకు వలె వీనికి 'కథలు' అను నామమును ఉపయోగింపరు. నేను మౌఖిక ప్రచార మునన్న లఘు వీరగాథలను సుమారు ఎనుబదివరకును సేకరించితిని. కథా ఖ్యానమునెక్కు నిడివిని బట్టి. వీనిని ప్రధానముగా రెండు వర్గములుగా విడ దీయవచ్చును: (1) కథాత్మకములు, (2) కథాసూచకములు. బుడ్డా వెంగళరెడ్డి పాట, అప్పలాపురం చెన్నురెడ్డి పాట, చిన్న మొన్నెమ్మ పాట, చాకలిదుడుమన్న పదము, వానదేవుని పాట మున్నగునవి కథాత్మకములగు వీరగాథానికలు. ఇవి ఒక గంటలోపులో పాడబడును. గుజ్జాల గోపిరెడ్డి పాట, మానందిరెడ్డి పాట, నారసింహారెడ్డి పాట మున్నగునవి కథాసూచకములగు వీర గాథానికలు. ఇవి కొలది నిముషములలో పూర్తియగును.

ఇతివృత్తమును బట్టి పరిశీలించినచో లఘు వీరగాథలలో ఆరు వర్గములు గోచరింనునుఁ చారిత్రకములు, విప్లవ ఉద్యమములు, సాంఘికములు, దానవీర ప్రశంసలు, జానపదములు, పౌరాణికములు. చారిత్రకములలో 'వీర మరణములు, వీర ప్రశంసలు' అను రెండు అంతశ్శాఖలు గలవు. అట్లే సాంఘికములును వర్గములో 'గ్రామకక్షలు-హత్యలు, స్త్రైరిణులు - భర్తృహంతలు, పంచెములు-- స్పర్ధలు,ఆత్మత్యాగములు-కట్టపదములు,విధి వైపరీత్యములు-ప్రమాదములు-' అను ఐదు అంతశ్శాఖలను గుర్తింపవచ్చును.

దొరబారి నరసింహారెడ్డి పాట, ధర్మావురం నరసింహుని పాట, చిన్నప రెడ్డి పాట, అల్లూరి సీతారామరాజు పాట- మున్నగునవి వీరమరణములకు చెందిన చారిత్రక గాథానికలు. పిచ్చుకుంట్లు పాడు నారసింహారెడ్డి పాట, మరుట్ల చిన్న మల్లేశుని పాట, ఓబులరెడ్డి కోటాటపు కోపు, పెనుగొండ కోట మున్నగునవి వీర ప్రశంస చేయు చారిత్రక గాథానికలు.

నల్లగొండ మండలమునను, దాని పరిసరములందును వ్యాపించియున్న పాటలు-ముఖ్యముగా రేణికుంట రాపిరెడ్డి పాట, చిలకమ్మ పాట, పసునూరి వెంకటరెడ్డి పాట, యలకపల్లి యాదగిరి పాట, గొముక్కల గోపైపాలరెడ్డి పాట, కొంత కొండలరెడ్డి పాట,దొడ్డి కొమరయ్య పాట మొదలగునవి విప్లవ జన్మములగు వీర గాథానికలు, (తెలంగాణా విప్లవము : 1945-49).

సాంఘికములలో గుజ్జాల గోపిరెడ్డి, మానంది రెడ్డి, గడేకల్లు నాగిరెడ్డి, బండోళ్ళ కురుమలన్న, గుడిపాటి చలమయ్య, మల్లారెడ్డి, సలపల అమ్మనాయుడు మున్నగువారిపై గల పాటలు గ్రామకక్షలకు హత్యలకు సంబంధించినవి. అద్దాల సుబ్బులు పాట, చిన్న మునెమ్మ పాట, వీరసోమి పాట, గుంటూరు అచెమ్మ పాట మున్నగునవి 'వైరిజనులు-భర్తృహంతలు' అను విభాగమునకు చెందును. అప్పలాపురం చెన్నారెడ్డి పాట, గొల్లెపోతుల పందెము మొదలగునవి 'పందెములు - స్పర్ధలు' అను అంతర్భాగములోనివి. లలికట్ట పదము, ఒద్దిరాజుల పాట, దోన కాటపరెడ్డి పాట, ముసలమ్మ గండి, వరదరాజమ్మ పాట ఇద్దరుదులు ఆత్మత్యాగముతో కూడిన కష్టపదములు. ఎల్లలచెరువు పొంగిన పాట, మూసి పొంగిన పాట, సుల్వాది ప్రళయము, పెన్నేటి పొంగు, అల్లుని పాట. జనగామ రైలు ప్రమాదము జడ్చెర్ల రైలు ప్రమాదము మొదలగునవి 'విధి వైపరీత్యములు - ప్రమాదములు అను అంతర్భాగమునకు చెందిన లఘు వీరగాథలు.

ఇద్దా వెంగళరెడ్డి, సుద్దపల్లి లచ్చమ్మ, యాదాళ్ళ నాగమ్మ, చిన్న అండ్లూరు శివమ్మ, దొక్కా పీతమ్మ మున్నగు వారినిగూర్చి అల్లబడిన పాటలు దానవీర ప్రళయములు. ఎజ్జపోవ పాట, చాకలి దుడుమన్న పదము లేక వీర నాగమ్మ పదము, వానదేవుని పాట, భూపతిరాజు పదము, దొత్తడు పాట, ఒలియ పొచ్చావు పాట మున్నగునవి జానపదములు. రామాల పాట, మాయలేడి పాట, సీతమ్మ చెర, గరుడ పచ్చి పాట, అశోక వనము, ముద్దుటుంగరము లచ్చిణి మార్చ్, కుశలవుల పుట్టుక, మంగమ్మ పాట, తురక బాబమ్మ పాట, బాలోజి గంగ, చెంచిత పాట మున్నగువవి పౌరాణికములు.

ఈ వీర గాథానికలలో చారిత్రక వీర మరణములు, విప్లవ వీర మరణములు, గ్రామకక్షల మూలమున సంభవించిన హత్యలు. ఆత్మత్యాగములతో కూడిన కష్టపదములు, ప్రకృతి తెచ్చిన ప్రమాదములు-ఇవి కరుణ రసప్రధాన

ములు. ఇట్టిపాటలను పాశ్చాత్యులు 'Planetus' లేక 'lamenting ballads' అందురు, మన విమర్శకులు వీనికి 'శాలి పాటలు', 'కన్నీటి పాటలు' అని పేర్లు పెట్టిరి. వీర ప్రశంసలగు గాథానికలలో వీరము, పందెములకు సంబంధించిన గాథానికలలో పట్టుదల, భర్తృహంతలగు స్త్రీవిముల పాటలలో వారి కార్యగర్హణమును ద్యోతకమగును, దాన వీర ప్రశంసలలో ప్రజలకు వారియెడ గల కృతజ్ఞత వెల్లడి యగును. జానపదములలో అద్భుతరసము, పౌరాణికములలో భక్తి రసము పెచ్చు. (చూడుడు పట్టీ-8; ప్రక్క- పుట)

వీర గాథానుకరణములు-బుఱ్ఱ కథలు :-


మీద చర్చింపబడిన వీరగాథా చక్రములు, వీరగాథలు, వీర గాథానికలు-అను మూడు వర్గములును తెలుగు సాంప్రదాయిక వీరగాథా కవిత్వమునకు చెందినవి. ఈ సాంప్రదాయిక వీరగాథా కవిత్వములోని కొన్ని ప్రక్రియలను అనుకరించుచు ఆధునిక కాలమున 'బుఱ్ఱకథలు, జముకుల కథలు, నీద్దుల కథలు, తందనాన కథలు, బ్రతుకమ్మ పాటలు' - అనునవి బయలుదేరినవి. ఈ అనుకరణ ప్రక్రియలలో నేడు బుర్ర కథలు విశేష ప్రచారమున నున్నవి. ఇవి బొబ్బిలియుద్ధ కథలనుండియు జంగం కథలనుండియు రాజకీయ ప్రబోధము కొరకు 1942 ప్రాంతమున ప్రభవించినవి. గుంటూరుమండలము వీని పుట్టిల్లు.

తంత్రి + బుఱ్ఱ = తంబుఱ' ఈతంబుఱతో చెప్పుకథలు 'తంబుఱ కథలు.' ఈ సమాసములో 'తం' లోపించి, శకటరేఫకు పూర్వపు ద్విత్వము వచ్చి, 'బుఱ్ఱకథలు' అను నామము ఏర్పడియుండును, లేదా గుమ్మెటలకు 'బుఱ్ఱలు' అను వ్యవహారము గుంటూరుమండలమున గలదు. బుఱ్ఱలు కొట్టుచు చెప్పు కథలు కావున 'బుఱ్ఱకథలు' అయియుండవచ్చును.

ఈ బుఱ్ఱకథలలో సాధారణముగా జంగం రగడ, ముగ్గురు మరాటీల కథలోని సైసైవరుస, కాంభోజరాజు కథలోని తందనాన వరుసలు ప్రయోగింపబడుచుండును. సర్వాయి పాపని కథవరుస (ఏల వరుస), జముకుల వరుస (హరిహరీ పదముల వరుస), శారద వరుసలు కూడ బుఱ్ఱకథలలో అచ్చటచ్చట ప్రవేశపెట్టబడుచుండును. శ్రీయుతులు సుంకర సత్యనారాయణ, వారణాసి సత్యనారాయణ శాస్త్రి, మున్నగువారు చేయితిరిగిన బుఱ్ఱకథా రచయితలు. బుఱ్ఱకథా గానమున గుంటూరులోని శ్రీ షేక్ నాజర్ అమోఘ ప్రజ్ఞాశాలి.

# వీర గాథానికలు లేక లఘు వీరగాథలు

(Balladlings)



1946-48 మధ్యకాలమున భారత జాతీయ నాయకులపై బుఱ్ఱకథలు అసంఖ్యాకముగా బయలుదేరినవి. రాజమహేంద్రవరములోని కొండపల్లి వీర వెంకయ్య అండ్ సన్సు, కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్ మున్నగు గ్రంథ ప్రకాశకులు బుఱ్ఱకథలను కోకొల్లలుగా ముద్రించుచున్నారు.

ఈ బుఱ్ఱకథలలో ప్రబోధాత్మకములు హెచ్చు. చారిత్రకములు, పౌరాణికములు. వీరగాథా జన్యములు-అను వర్గములకు చెందు బుఱ్ఱకథలును గలవు. ప్రబోధాత్మకములగు బుఱ్ఱకథలలో రాజకీయ, సాంఘిక, జాతీయ ప్రబోధములకు ఉద్దేశించినవియును, ప్రభుత్వ ప్రచారమునకు ఉద్దేశించినవియును గలవు.

హరిహరీ పదములను అనుకరించుచు పుట్టిన ఆధునిక ప్రక్రియ 'జముకుల కథలు'. 'సుద్దుల కథలు' కాటనురాజుకథలకు అనుకరణములు. తెలంగాణమున బొబ్బిలివరుస కథలను అనుకరించుచు 'తందనాన కథలు'ను, సాంప్రదాయికములగు బ్రతుకమ్మ పాటలను అనుకరించుచు ఆధునికములగు బ్రతుకమ్మ పాటలును బయలుదేరినవి. (చూడుడు: పట్టి-9 ; ప్రక్క- పుట)


ఇక మీదట వీరగాథల రసపోషణ, వీరగాథా కవిత్వములోని వారాను వర్తనములు, వీరగాథల భాష, వీరగాథల ఛందోరీతులు వీరగాథా గానమునందలి సంగీతము-అను విషయములు చర్చింపబడును.

19. వీరగాథలు — రసపోషణ :-

వీరగాథలలో వీరము ప్రధాన రసముగా మండును. లాక్షణికులును, విమర్శకులును వీరరసములో ఇరువదినాలుగు ప్రభేదములను గుర్తించిరి. ఈ ప్రభేదము లన్నింటికిని వీరగాథలలో ఉదాహరణములు లభించుచున్నవి. అయినను వీరగాథలలో యుద్ధవీరమే ప్రచురముగా కానగును. 'వీరము' అనగా 'యుద్ధవీరము' అనియే పలువురు లాక్షణికుల అభిప్రాయము. బాలచంద్రుని కారెంపూడియుద్ధము యుద్ధవీరమునకు మహోత్కృష్టమగు ఉదాహరణము. రౌద్ర బీభత్స, కరుణ, భయానక, హాస్య, శృంగార. అద్భుత రసములు వీరగాథలలో ఆయా స్థలములలో నాయకుని వీరమునకు పోషకముగా వర్ణింపబడుచుండును. శాంతరస మెల్లప్పుడును వీరమునకు విరోధిరసమే: శాంతరస ప్రధానమగు గేయ కథలు వీరగాథా నామమునకు అనర్హములు. లాక్షణికులు తెల్పిన నాలుగు విధముల వీరరసాభాసములకు కూడ వీరగాథలలో దృష్టాంతములున్నవి.

పట్టి-1

# వీర గాథానుకరణములు



వీరగాథలలో వీరరసమే ప్రధానమైనను, కరుణరస ప్రధానములగు కథలు కూడ కాలక్రమమున నేర్పడినవి. పేరంటాండ్ర కథలన్నియును ఇట్టివే. బాలనాగమ్మ కథ, గాంధారి కథ, ధర్మాంగద చరిత్ర- పాముపాట మున్నగు వీరగాథలలో వీరరసమ కన్న అద్భుతరసమే ప్రాధాన్యమును వహించుచున్నదని చెప్పనచ్చును. బీభత్స హాస్యరసములు రెండును నాయకవీరమునకు పోషకములుగా మాత్రమేకాక, ప్రత్యేకముగా కూడా వీరగాథలలో వర్ణింపబడుచుండుట గమనింపవచ్చుదు.

20. వీరగాథా కవిత్వము - వారానువర్తనములు :-

మార్గసాహిత్యమున ప్రబంధములవలె, దేశిసాహిత్యమున వీరగాథలన్నియును ఒకే మూసలో తయారయినట్లుండును. వీరగాథలన్నింటను ఒకే రకమగు కథాప్రణాళిక, ఒకే రకమగు వర్ణనలు, అలంకారములు, పదబంధములు ఉండును. ఇట్లు వీరగాథలలో తరుచుగా కాననగు సమానాంశములను 'వీరగాథల వారానువర్తనములు' (Ballad commonplaces) అందురు.

తెలుగు వీరగాథల కథాప్రణాళికలో ఏరుచు తన తల్లిదండ్రులకు లేక లేక కలుగుట, బొంగరము లాడుట, ఆ యాటలో అతని శౌర్యము ప్రకోపింపబడుట, శత్రువులపై దండెత్తి వెడలుట- మున్నగునవి సాధారణముగా నుండును. ఈ కథాప్రణాళికకు, ముఖ్యముగా బొంగరాలాటకు, పల్నాటి వీరకథాచక్రములోని బాలచంద్రుని కథ మూలమై యుండును.

ఇట్లు కథాకథనములో అతిప్రధానమైన ఒక కనిష్ఠాంశమును ఆంగ్లమున 'Motif' అందురు. (దీనిని కన్నడములో 'ఆశయ', 'ప్రేరక', 'కథనఘటక' అని భాషాంతరీకరణము చేసినారు). ఈ 'మోటిఫ్' నకు కథాగమనమును మార్చగలిగిన శక్తి యుండును. కథను చెప్పువాడు దీనిని మరచుటకు వీలులేదు. ఈ మోటిఫ్ పైన చెప్పినట్లు బొంగరాలాటవంటి ఒక సంఘటన కావచ్చును. లేదా సవతితల్లి, పేదరాసి పెద్దమ్మ, కడగొట్టు కొడుకు, లేక కూతురు (వీరు సాధారణముగా మూడవ వారుగాకాని, ఏడవ వారుగాకాని ఉందురు), విశేషమైన శక్తులు కలిగిన చిలుక, కుక్క (బాలనాగమ్మ కథ), పాము (ధర్మాంగద చరిత్ర), గుఱ్ఱం (పల్నాటి వీరకథలలో అలరాజు గుఱ్ఱము 'నవరాల జిమ్మడు', పెద్దన్న బాపరాజు గుఱ్ఱము 'కారుబొల్లడు',) కోడిపుంజు (పల్నాటి వీరకథలు) మొదలగు

పాత్రలు కావచ్చును. లేదా మంత్రదండము, చంద్రాయుధము, ఎగిరిపడే ఎర్ర కంబళి, చెప్పులు, చావురానీయని తులసి వనమాల (బ్రహ్మరాయుడు అలవాటు మెడలో వేసినట్టిది) మొదలగు వస్తురూపమున నుంచవచ్చును. ఉదాహరణకు 'రాముడు క్రొత్త దుస్తులు ధరించి ఊరికి వెళ్ళెను' అను వాక్యము సాధారణ వాక్యము. దీనిలో మోటిఫ్స్ లేవు. అట్లుకాక "బాలనాగమ్మ కొడుకు ఏడు సముద్రములు దాటివెళ్ళి మట్టిచెట్టుతొట్టిలో నున్న చిలుకను పట్టితెచ్చెను." అను వాక్యములో విశేషాంశములు కలవు. ఏడు సముద్రములు దాటుట, మట్టిచెట్టు, చిలుక అనునవి యిందలి 'కథన ఘటకములు' (motifs). ఇవి ఎరగాపడి కన్న జానపద కథలతో ఎక్కువగా నుండును. ప్రపంచములోని వివిధ కథలలో 'మోటిఫ్స్' ను అన్నిటిని సేకరించి 'Motif Index of Folk-literature' అను పేరుతో Stith Thompson అను అమెరికను జానపద విజ్ఞానవేత్త ఆరు సంపుటములను ప్రకటించినాడు.

ఈ కథన ఘటకములు ఒక్కొక్కప్పుడు పదప్రయోగములను సంబంధించియు నుండవచ్చును.ఏ వీరగాథలలోనైనను కోపమును వర్ణించునప్పుడు సాధారణముగా 'తెల్లని గుడ్లకు తెచ్చె రకతంబు'అను వారాసువర్ణనము ప్రయోగింపబడుచుండును. శోకములు వివరించునప్పుడు"కుడికంటి వుదకాలు కుంభవర్షము లాయె, ఎడమకంటి వుదకాలు ఏరులై పారె"అని వర్ణింపబడుచుండును. ఇట్లే 'గక్కున నవ్వు' 'ఆగ్రుడై మండి', 'కండ్ల ఱూచు', 'వినవయ్యా చెప్పెద వివరంబుగాను' 'అప్పుడు-అడె నొకమాట'వంటి పదములు వాక్యములు ప్రతి వీరగాథలోను కానవచ్చును. 'కలికి కలికి గాంధారివేళ, రాయి రాలు కరిగే వేళ'ఇత్యాదిగా రాత్రి వర్ణన కొనసాగును. ఇట్టివానిని 'శబ్దకథన ఘటకములు' (word motifs) అందురు.

విశేషణములు, విశేష్యములు త్రిప్పిత్రిప్పి చెప్పబడుచుండును. (ఉదా॥ "ఎండిదే బొంగరము పైడిదేఱాలె, పైడిదే బొంగరము ఎండిదే ఱాలె")ఎరుకలసాని వేషము,జంగము వేషము,చాల తరుచుగా వర్ణింపబడుచుండును. ప్రాచీనమైన సైన్యవర్ణనములో కూడ 'పరాసువారు, తుపాకులు, ఫిరంగులు' చెప్పబడును. యుద్ధవర్ణన, రణరంగ బీభత్సవర్ణన ఏ వీరగాథలోనైనను ఒకే విధముగా నుండును. నరుకుత వుంటే నల్ల శిరసులు రాలుట, పొడుస్త వుంటే పొట్టపేగులు

పడుట, అప్పుడు తిన్నా పప్పుఅన్నమూ కుప్పలు తెప్పలగుట' ఇత్యాది వర్ణనలు ప్రతి వీరగాథలోను నుండును. (ఈ వర్ణన లన్నింటికిని బొబ్బిలికథ మూలముగా కన్పట్టును) వీరపత్నులకు, వీరమాతలకు దుస్స్వప్నములు వచ్చినట్లు చెప్ప బడును-(ఇదియును 'కథన ఘటక'మే). వీరులు 'ఎండలకు ఎండిపట్టు డేరాలు, సీడలకు సీలిపట్టు డేరాలు' ఎత్తినట్లు పదేపదే చెప్పబడుచుండును. (word motifs).

వీరుడు ఒక ప్రయాణము చేయునప్పుడు మార్గమధ్యమున నున్న ఊళ్ళ పేర్లన్నియును ఏకరువు పెట్టబడును. వీరుని సేవకుల పేర్లు,సంగాతకాండ్ర పేర్లు, జంతువుల పేర్లు వరుసగా పెద్ద పట్టికగా చెప్పబడును. సంఖ్యా వాచకములలో 'ఏడు' శబ్దమునకు ప్రాచుర్యము కాననగును (number motif). కొన్ని వస్తువుల పేర్లు (చంద్రాయుధము, వెండికట్ట కిన్నెర మొ॥) కొన్ని పట్టణముల పేర్లు (వాలుగొండ,దేవగిరి,ఓరుగల్లు మొ॥) పదేపదే వచ్చుచుండును. స్త్రీల స్నాన వర్ణన, అలంకరణపర్వస మున్నగునవి కూడా వారానువర్తనములే.

అలంకారములలో ఉపమాలంకారము హెచ్చు. తెలుగు భాషలోని సిసలైన సామెతలు, జాతీయములు, పలుకుబడులు, వీరగాథా కవిత్వమున కొల్లలుగా నుండును. ఇట్లు అన్ని వీరగాథలకును సమానమగు వారానువర్తనములేకాక, ఒక్కొక్క వర్గమునకు ప్రత్యేకమైన వారానువర్తనములును గలవు. వీరగాథల వారానువర్తనములవలన నిరక్షర కుక్షులైన గాథాకారులు అనేక గాథలను జ్ఞప్తి యందుంచుకొన గలుగుచున్నారు.

21. వీరగాథల భాష :-

'వీరగాథల భాష జానపదుల వ్యావహారిక భాష. ఇది సహజమై, సూటియై, సుందరమై, మధురాతి మధురమై దేశీయతను పుక్కిలించు జీవద్భాష. "అల్పాక్షరముల ననల్పార్థరచన కావించుటయె కాదె కవి వివేకంబు" అను పాల్కురికి సోమనాథుని సూక్తికి వీరగాథల భాష చక్కని యుదాహరణము. ఇది వ్యాకరణాలంకార నియమములకు కట్టువడక, అలతి యలతి పదములలో అప్రయత్నముగా వెడలెడు వ్యావహారిక భాష.

వీరగాథలలో అర్థాలంకారములే కాని శబ్దాలంకారము లుండవని చెప్ప వచ్చును. అర్థాలంకారములలోకూడ ఉపమాలంకారమే హెచ్చుగా వాడబడు

చుండును. ఈ ఉపమాలంకారములు జానపదుల నిత్యజీవితములో చాలసి యున్నవి. దృష్టాంతము, రూపకము, స్వభావోక్తి. అప్రస్తుతప్రశంస మంటి అలంకారములు చెదురుమదురుగా నుండును.

వీరగాథలలో ఇంపైన సామెత లెన్నియో నిలచు. ఈ సామెతలను రెండింతలు జాతీయము లున్నవి. పదబంధములు, పదవిన్యాసములు, కావుదలు మీర గాథలలో అడుగడుగునను ప్రత్యక్షమగుచుండును. ఏమాత్రమాత్రో నిరూపణపు కెక్కని అపూర్వ దేశపదము లెన్నియో వలయు. వైదికమూర్ధన్యము, అన్యదేశ్యములును కాననగును. వ్యావహారిక రూపములు గనుపించెనేమో నన్నిచోటి వ్యాకరణాంశములు కన్పట్టుచుండును. ఇంత వైవిధ్యము గల వీరగాథల వాఙ్మయాన్ని భాషాశాస్త్రజ్ఞులు ప్రత్యేకముగా పరిశోధింపవలసి యున్నది.

## 22. వీరగాథల ఛందస్సు :—

వీరగాథల ఛందస్సు లక్షణగ్రంథములను అంచుటకి రాదు. తెలుగులో ద్విపదవికారములును రగడవికారములును అగు వీరగాథాచ్ఛందము లున్నవి. శాసన ప్రమాణమునుబట్టి తెలుగు ఛందస్సులలో తరువోజ ప్రాచీనమైనదిగా కన్పట్టును. కాని, ఛందఃపరిణామమును బట్టి పరిశీలించినచో "కిటతకిట, కిటరకిట, కిటతకిట, కిటతకిట" అని సాగు ఖండగతి అన్నిటికంటెను ప్రాచీనమైనదిగా తోచును. పూర్వకాలమున వీరగాథలన్నియు ఈ ఛందస్సులోనే ఉండెనేమి. ఈ ఖండగతినుండి మంజరీ ద్విపద, ఈ మంజరీ ద్విపదనుండి ద్విపద, ఈ ద్విపద నుండి తరువోజ, తరువోజనుండి సీసము పరిణమించియుండును.

శక్తికథలలో ఖండగతి, పల్నాటివీరకథలలో మంజరీ ద్విపద, కాటమ రాజు కథలలో ద్విపద బహుళముగా గానవచ్చుచున్నది. వీరగాథలలోని ద్విపద కాని, మంజరీ ద్విపదకాని లాక్షణికులు చెప్పినట్లుగా ఇంద్ర సూర్యగణముల ప్రకారముండవు. ఒక్కొక్క పాదమునకు ఐదుమాత్రల గణములు మూడు, మూడు మాత్రల గణము ఒకటి $(5+5+5+3)$ చొప్పున వీని రచన సాగును. యతిప్రాసము ఐచ్ఛికములేగాని నియతములు కావు; కాని, యతి సర్వత్ర పాటింపబడినదని చెప్పవచ్చును. ఇంద్రగణములలో 'భ'గణము, 'నల'గణము నాలుగు మాత్రలవే కావున, వీనికొక మాత్రను చేర్చి, 'భల', 'నలల' అను

రీతిలో వీరగాథలలో ప్రయోగింపబడుచుండును. ఒక్కొక్కప్పుడు ఈ ద్విపద మంజరీ ద్విపదలు శిథిలములై ఖండగతిగా మారిపోవుచుండును. ఈ ఖండగతి కూడ శిథిలమై మరింత సాగిపోవుటయు గలదు.

బొబ్బిలివరుసలో ఒక్కొక్క పాదమున $8+8+9$ (10) మాత్ర లుండును. యతిప్రాసలు కాకతాళీయములేకాని నిబద్ధములు కావు. ఈ బొబ్బిలి వరుసనుండి $8+8$ మాత్రలొక పాదముగా ఒక వరుస, $8+9$ (10) మాత్ర లొక పాదముగా వేరొక వరుస పరిణమించినవి కాంభోజరాజు కథ, వరాహావతార చరిత్ర (పందికథ), చిన్నపరెడ్డి కథ మున్నగునవి $8+8$ మాత్రలొక పాద ముగా సాగు వీరగాథలు. బాలనాగమ్మ కథ, లక్ష్మమ్మ కథ, కమ్మవారి పణతి-పసల బాలరాజుకథ మున్నగునవి $8+9$ (10) మాత్రలొక పాదముగా సాగు వీరగాథలు.

ముగ్గురు మరాటీల కథలోని వరుస, సర్వాయి పాపని కథలోని వరుస ప్రత్యేకములు. ముగ్గురు మరాటీల కథవరుసను "సైసై వరుస" అందురు. ఇందు పాదమునకు 12 మొదలుకొని 15 మాత్రల వరకును ఉండునట్లుగా కొన్ని పాదములు చెప్పి, చివర 14 మొదలుకొని 16 వరకును మాత్రలుండునట్లుగా ఒక్క పాదములో ముక్తాయింపు చేయబడును. ఈ వరుసలోని పూర్వపాదములు ఇట్లు విరుగుచుండును: $8+4=12$; $8+5=13$; $9+5=14$. $10+5.=15$; ఈ వరుసలోని ముక్తాయింపు పాదము ఇట్లు విరుగును: $8+6=14$; $9+6=15$; $10+6=16$. వీనిలో 8 మాత్రల గణము $3+5$ గా కాని, $4+4$ గా కాని, విరుగును. 9 మాత్రల గణము $3+3+3$ గా విరుగును. 10 మాత్రల గణము $5+5$ గా విరుగును.

ఇక సర్వాయిపాపని కథవరుసను "ఏల వరుస" యని చెప్పవచ్చును; ఇందు $7+7=14$ మాత్రలొక పాదముగా రెండు పాదములును, $7+9=16$ మాత్రలొక పాదముగా మరి రెండు పాదములును చెప్పబడును. మూడవ పాదము చివర 9 మాత్రల సంబోధన మొకటి అధికముగా నుండును. యక్ష గానములలో సుంకరి కొండడు - గొల్లభామ ఏలలు ఇట్లే ఉండును.

ఒక ఖండగతి పాదము, ఒక ద్విపదమంజరిపాదము కలిసి హరిహరీ పదముల వరుస యేర్పడినది. దీనిని "జంపె వరుస" అనియు, "జముకుల వరుస" అనియు పిలుతురు. దీని గణముల నిట్లు నిరూపింపవచ్చును:

5 + 5 + 5 + 5

5 + 5 + 5 + 8 (లేదా 4)

యతి ప్రాసలును, ప్రాస యతులును ఇందు గాననగును.

8 + 5 + 5 + 8 మాత్రలొక పాదముగా అంత్యప్రాసలతో అటులాగ మున సాగెడి రచనలు "శారద పదము" లనబడును. ఈ శారదపద్యములో ఒక్కొక్కప్పుడు మొదటి మూడు మాత్రల గణము లోపించి 5 + 5 + 8 గా రచన సాగుటయు గలదు.

8 + 8 + 8 (లేదా 10)అను బొబ్బిలి వరుసకు యతి ప్రాసలు, అంత్య ప్రాసలు ఏర్పరచుటచే "జంగం రగడ" ఏర్పడియుండును. లేదా మహారాష్ట్రుల గజల్, డోరా, డోరాగజల్ మట్టు" అను ఛందస్సుల ప్రభావముచే ఈ జంగం రగడ పుట్టి యుండవచ్చును. యక్షగానములలో ప్రయుక్తమ లైన పై ఛందస్సులు అచ్చముగా జంగం రగడవలెనే యున్నవి.

వీర గాథానుకరణములగు బుర్రకథలలో బొబ్బిలివరుస - తద్భేదములు, సైసై వరుస, సర్వాయి పాపనివరుస,జముకుల వరుస, శారదవరుస మున్నగునవి అన్నియును గానవచ్చుచున్నవి.

తెలంగాణమున ప్రసిద్ధికెక్కిన మియాసాబు కథ, కొమిరెల్లి మల్లన్న కథ మున్నగువానిలో త్రిశ్రగతి (8 + 8 + 8 + 8) కాననగును. నల్లతంగాళ్ కథ కూడ త్రిశ్రగతిలోనే సాగినది. సుబ్బిరెడ్డికథ రూపకగతి (6 + 6 + 6 + 6) లో నున్నది.

వీరగాథానికలలో త్రిశ్ర, చతురశ్ర, ఖండ, రూపక, మిశ్ర ఆది గతు లన్నింటికిని ఉదాహరణములు లభించుచున్నవి. గుంటూరు ఆదెమ్మ పాట, మరుట్ల చిన్నమల్లేశు పాట, గడేకల్లు నాగిరెడ్డిపాట మున్నగునవి త్రిశ్రగతిలో నున్నవి. సిద్దాపురం కట్టపదమ చతురశ్రగతి (4 + 4 + 4 + 4). ఖండగతి (5 + 5 + 5 + 5)లో నున్న,లము వీరగాథలు పెక్కు గలవు.లలికట్ట పదము, వానదేవుని పాట, సీతమ్మచెర. నల్లగొండపాట మున్నగునవి అన్నియును ఖండగతి లోనే సాగినవి. త్రిశ్రగతికి రెట్టింపు రూపకగతి. అద్దాల సుబ్బులుపాట, అల్లుడు పాట, మల్లన్నపాట మొదలగునవి రూపకగతికి ఉదాహరణములు. మిశ్రగతి (7 + 7 + 7 + 7)లో నడచిన పాటలు 'అప్పలాపురం చెన్నారెడ్డిపాట, గుజ్జాల గోపిరెడ్డిపాట మొదలగునవి. ఐద్దా వెంగళరెడ్డిపాట పోట్ల బూదయ్యపాట ఇత్యా దులు అదిగతి (8 + 8 + 8 + 8)కి చెందినవి. చతురశ్రగతికి రెట్టింపుఆది గతి,

లాక్షణికులు చెప్పిన నవవిధ రగడలకును వీరగాథల వరుసలకును మిక్కిలి సన్నిహిత సంబంధమున్నది. హయప్రచార, తురగవల్గన రగడలు-త్రిశ్రగతికిని; మధురగతి, హరిగతి రగడలు-చతురశ్రగతికిని; ద్విరదగతి, జయభద్ర రగడలు—ఖండగతికిని; హరిణగతి, వృషభగతిరగడలు—మిశ్రగతికిని సరిగా సరిపోవును. ఈ రగడలకు కన్నడిగుల షట్పదులతోగూడ పోలికలున్నవి[8].

---

8. i. శర షట్పది : 4 + 4
4 + 4
4 + 4 + 4 + 2
ఇట్లే ఉత్తరార్ధము

ii. కుసుమ షట్పది : 5 + 5
5 + 5
5 + 5 + 5 + 2
.....

iii. భోగ షట్పది : 3 + 3 + 3 + 3
3 + 3 + 3 + 3
3 + 3 + 3 + 3 + 3 + 2
.....

iv. భామినీ షట్పది : 3 + 4 + 3 + 4
3 + 4 + 3 + 4
3 + 4 + 3 + 4 + 3 + 4 + 2
.....

v. పరివర్తినీ షట్పది : 4 + 4 + 4 + 4
4 + 4 + 4 + 4
4 + 4 + 4 + 4 + 4 + 4 + 2
.....

vi. వార్ధక షట్పది : 5 + 5 + 5 + 5
5 + 5 + 5 + 5
5 + 5 + 5 + 5 + 5 + 5 + 2
.....

పల్నాటి వీరకథలలోను, కాటమరాజు కథలలోను ఎన్నో ప్రాసలు చక్కగా పాటింపబడినవి. కొన్ని కథలలో మాత్రాగణములు కలసివచ్చినను ఎనిమిది ప్రాసలకు భంగము వాటిల్లలేదు. యతిభంగముగా తోచు పదములలో జానపదుల ఉచ్చారణను పరిగణింపవలసి యున్నది. యతిభంగమును వారెంతమట్టికి జానపద కవులు అపశబ్దములను సహితము ప్రయోగించిరనుటకు నిదర్శనములున్నవి. అఖండయతి, ద్విప్రాస, త్రిప్రాస, మున్నగునవి వీరగాథలలో అప్పటప్పుడు కానవచ్చును.

28. గాథా గానము – సంగీతము :-

పాడబడుట వీరగాథల ప్రధాన లక్షణము. కాని గాథా గానమున గొంతు మంద్రస్థాయినుండి తారస్థాయి కెత్తిరను ఎక్కువ రాగభేదములను చూపక, ఛందస్సును సూచించు వైవిధ్యముతో మాత్రమే పాడవలెను. స్వరముతో అక్షరములను మ్రింగివేయక స్పష్టముగా నుచ్చరింపవలెను. వీరగాథలు గేయ రూపమున నున్నను, వానిలో 'ధాతువు' (సంగీతాంశము) కన్న 'మాతువు (సాహిత్యాంశము) ప్రధానమైనది. వీరగాథల ఛందస్సంతయు సంగీతశాస్త్రము లోని 'గతి' లేక 'జాతి' భేదములలో ఇమిడిపోవును. కావున వీరగాథలు తాళ ప్రధానములని చెప్పవచ్చును. స్వరములలో సప్తస్వరము లుంచవచ్చుని, ఒకటి రెండు స్వరములుండును.

వీరగాథలు ఎక్కువగా అట (ఆట) తాళములోను ఆదితాళములోను సాగుచుండును. యుద్ధ ఘట్టములందు ఏకతాళము పడును. జంపె, త్రిపుట, రూపకము, జుల్వా కురుంజి మొదలగు తాళములను సందర్భానుసరించి ప్రయోగింపబడుచుండును. ఇట్లు వీరగాథలు తాళప్రధానము లగుటచే వీనిని పాడుటకు తప్పువాద్యములను విశేషముగా నుపయోగింతురు. పంబకోడు, గుమ్మెటలు మొదలగునవి వీరగాథలలోని తాళమును, తిత్తి, తంబురమంది వాద్య ములు వీరగాథల శ్రుతిని నిలుపుచుండును.

సాంప్రదాయిక వీరగాథలలో ఆయా పేర్లతో రాగములు లేకపోయినను, రసానుగుణముగా వరుసలను మార్చుట కలదు. జంగంకథలలోను బుఱ్ఱకథలలోను రాగచ్ఛాయలు స్పష్టముగా నున్నవి. విషయప్రధానమగు ఘట్టములలో దేవగాంధారి రాగమును, ఏడ్చుటకు ముందుండెడి విచారమును సూచించుటలో తోడిరాగమును, దుర్భరశోకమును వ్యక్తమొనర్చునప్పుడు ఫీలురాగమును; రౌద్రరస పోషణములో శ్రీరాగమును; బీభత్స భయానక రసములలో మోహనరాగమును; సంతోషమును సూచించునప్పుడు శంకరాభరణ, ఆనందభైరవి రాగములను ఉపయోగించుట పరిపాటి. జంగంకథలలో అటతాళము, బుఱ్ఱకథలలో ఆదితాళము హెచ్చుగా కానవచ్చుచున్నది.

సంగీతాంశమునుబట్టి వీరగాథలను మూడు విధములుగా వర్గీకరింప వచ్చును: (1) ఒకే వ్యక్తి పాడు వీరగాథలు, (2) ఒక వ్యక్తి పాడుచుండగా ఇద్దరు ముగ్గురు వంతపాడు వీరగాథలు, (3)అందరును కలిసి పాడు వీరగాథలు. తెలుగు వీరగాథలలోఎక్కువభాగము రెండవ వర్గమునకు చెందునని చెప్పవచ్చును. కిన్నెర కథలు, జాగటకథలు మొదటి వర్గమునకును; కోలాటపు కోపులుగా పాడు భామ వీరగాథలు మూడవ వర్గమునకును ఉదాహరణములు. తక్కినవన్నియును రెండవవర్గమునకే చెందును. వీరగాథలలోని సంగీతమున గూర్చి సంగీతవిద్వాంసులింకను శోధింపవలసి యున్నది. పాశ్చాత్య దేశములలోవలె వీరగాథల సంగీతమును చిత్రించి చూపుటకూడ అత్యావశ్యకము.

ఇక వీరగాథల వైశిష్ట్యమును గూర్చియు, ఆంధ్రదేశములోని వివిధ గాథాకారులను గూర్చియు, వీరగాథల క్షీణతా కారణములను గూర్చియు వీరగాథల సేకరణము-పరిరక్షణములను గూర్చియు స్థూలముగా చర్చింతము.

## 24. వీరగాథల వైశిష్ట్యము :-

వీరగాథల వైశిష్ట్యమును అనేకవిధములుగా నెన్నవచ్చును. వీరగాథా ప్రక్రియ ప్రపంచమున ప్రతి సాహిత్యమందును స్వతంత్రముగా పుట్టిన ప్రక్రియ. ఇది యితిహాస కవిత్వము (Epic poetry)నకు మూలకందము. వీరగాథలు నిసర్గమనోహరములు. సహజత్వమే వీనికి ప్రాణము. ఒక దేశములోని వీరగాథలన్నియును ఆ దేశసంస్కృతిని పట్టియిచ్చు జాతీయతా చిహ్నములుగా నుండును. దేశస్వాతంత్ర్యమును కాపాడుకొనుటకు ప్రజలలో వీరగాథాగానము అత్యవస

రము వీరగాథలు దేశమునకు గర్వకారణములు. ఇవి ప్రజాజీవితమును మణి దర్పణముల వలె ప్రతిబింబింపజేయును.

నవరసములలో కెల్ల విశిష్టమైన వీరరసముచే వీరగాథలు నిండియుండును. ఎన్నడో చనిపోయిన వీరులు గాథాగానముచే మరలపునరుజ్జీవితులగుదురు; శ్రోతల మనోనేత్రములకు ప్రత్యక్షమగుదురు. తెలుగు సాహిత్యమంతయు సంస్కృత పరివర్తనమే అను నిందను బాపగల ఒకే సాధనము వీరగాథా కవిత్వము.

వీరగాథలకు మూడు మహత్తర శక్తులున్నవి: (1) సర్వజనాకర్షణ శక్తి—ఇవి సరళముగా నుండి సర్వజనులను ఆకర్షించును. (2) సంఘ సంచాలక శక్తి—వీరగాథలు సంఘమును సంచలింపజేసి మహావిప్లవములను సృజింప గలవు. (3) విచిత్రానుభూతి దాయక శక్తి—ఇవి శ్రోతలకు విచిత్రమగు ఆత్మీయానుభూతి నొసంగ గలవు.

దేశ దేశములలో వీరగాథలచే శిష్టకవులు ప్రభావితులైనారు. వీరగాథల చలన భాషకు సహజత్వము జీవము కలుగును. కొన్ని సాంఘిక ప్రయోజనములను నెరవేరగలవు. వీరగాథలు 'బుద్ధి బలీయము, మానవుడు నిమిత్తమాత్రుడు' అను నీతిని నిశ్శబ్దముగా ధ్వనింపజేయును.

25. గాథాకారులు :-

వీరగాథలను పాడు దేశద్రిమ్మరులైన గాయక వివిధ భాషలలో వీరులను 'గాథాకారు'లనియు 'గాథకు' లనియుపిలువవచ్చును. ఈ గాథాకారులకు వివిధ నామములున్నవి: Minstrels(English), Jongleurs(French), Scops (Old English), Bards(Irish), Skald(Scandinavian), Minnesingers (German), Troubadours (Spanish), రావీ (అరేబియన్), చారణులు (హిందీ), భోపాలు, మిరోగీలు (రాజస్థానీ), రావత్ (మధ్యప్రదేశ్), వృత్తిగాయకరు (కన్నడము), జంగములు (తెలుగు).

నెడు బిచ్చగాండ్రుగా మారిన ఈ గాథకుల చరిత్రలో నాలుగు ఘట్టములున్నవి. మొదట వీరశిరోమణులగు రాజులు తమ సాహస కృత్యములను తామే గానమొనర్చుకొనెడివారు. తరువాత తమ సాహసములను కీర్తించుటకు ప్రత్యేకముగా భట్టులను నియమించుకొనిరి. కాలక్రమమున రాజ్యము లంతరింపగా,

ఈ భట్టులును వందిమాగధులును రాజ్యములను కోల్పోయిన ఆయా కులముల వారిని యాచించుచు 'యాచకు' లను పేరుతో వ్యవహరింప బడుచుండెడివారు. పాశ్చాత్య నాగరికతా ప్రభావమున ఈ యాచకులకు మన సంఘములో నిచస్థాన మేర్పడి అనాదరణము పొచ్చినది. ఫలితముగా వీరు అన్ని కులముల వారిని యాచించుచు, సంచార గాయక భిక్షువులుగా మారిపోయిరి. కొందరు తమ కుల వృత్తిని విడనాడి అన్యవృత్తులను స్వీకరించిరి.

ఆంధ్రదేశమున ఈ సంచార గాయక భిక్షువులు పలురకముల వారున్నారు: బవనీలు, పంబలవారు, వీరవిద్యావంతులు, కొమ్ములవారు, పిచ్చుకుంట్లు, పూసల బలిజలు, శారదకాండ్రు వీరముష్టులు, జంగములు, దాసరులు, గరుడస్తంభం దాసరులు, భాగవతులు, బీరన్నలవారు,సుద్దుల గొల్లలు, గంగిరెద్దులవారు, బాలసంతువారు, బుడబుక్కలవారు, చిందు మాదిగలు, జోగులవారు, ఇక్కలవారు హట్కరులు,డక్కలవారు. మాష్టీలు, బొమ్మలాటగాండ్రు మొదలగువారు కలరు. ఈ గాథాకారులు అతి ప్రాచీనకాలము నుండియు తెనుగునాట వ్యాపించి యుండిరనుటకు శ్రీనాథుని క్రీడాభిరామము, పాలవేకరి కదిరీపతి (1650) 'శుకస పతి', అయ్యలరాజు నారాయణామాత్యుని (1750) 'హంస వింశతి' మున్నగు కావ్యములు సాక్ష్యమిచ్చుచున్నవి. ఈ గాథకులయందు ముఖస్థరూపమున ఎన్నియో వీరగాథ లున్నవి. నాగరకతా ప్రభావముచే అవి నశింపకముందే రక్షించుకొనవలసిన బాధ్యత ప్రతి ఆంధ్రసాహిత్య తపస్వికిని గలదు.

26. క్షీణతా కారణములు :-

ఆధునిక కాలమున వీరగాథలు నశించిపోవుచున్నవి. ఈ నశింపునకు అనేక కారణము లున్నవి. ప్రౌఢకావ్యములను మరగిన పండితుల ఆలక్ష్యము దీనికి ప్రథమ కారణము.పండితులు దేశికవితలను నిరసించుట ప్రాచీనకాలమునుండియు గలదు. ఇట్టి నిరసనము వలననే మన ప్రాఙ్నన్నయయుగములోని దేశికవితలు రూపుమాసినవి వీరగాథలయెడ పండిత పరిహాసము పాశ్చాత్య దేశములందును గానవచ్చుచున్నది. ప్రాచీనులలో కొందరు మాత్రము వీని ప్రాశస్త్యమును గుర్తించినారు. మొత్తముపై వీరగాథలను పొగడిన వారికన్న తెగడినవారి సంఖ్యయే యెక్కువ. వీరగాథలుకూడ సాహిత్యమున నొక ప్రధానభాగమని

మరచుటచేతను, నిరక్షరాస్యుల నుద్దేశించి చెప్పబడిన జానపద కవిత్వమును ప్రౌఢకవిత్వముతో పోల్చిచూచుట వలనను వీరగాథలయెడ విద్వాంసుల కిట్టి నిరసన భావము కలిగియుండును.

మహాకవులు వీరగాథారచనము కావింపకుండుట వీరగాథల హీనతా కారణములలో నెంచవది. తెలుగులో ఒక్క శ్రీనాథుడు, అంగీసున ఒక గోన బుద్ధారెడ్డి మాత్రమే వీరగాథారచన చేసిన మహాకవులు. తక్కిన కవులెప్పుడు ఇట్టి ప్రయత్నము చేసినట్లు కానరాదు. వీరగాథలను ప్రకటించుటలో పండితులు అనేకము లగు మార్పులను చేయుటవలన కూడ అవి నశించుచున్నవని చెప్పవచ్చును. ముద్రించుటవలన వీరగాథలు నశించిపోవునని తలంచు విమర్శకులు పాశ్చాత్య దేశములలోను ప్రాచ్య దేశములలోను గూడ గలరు. కాని వాకిది సమంజసముగా తోపదు. వీరగాథలోని సాహిత్యాంశమును మాత్రమే ముద్రించినచో వారు చెప్పిన నష్టము కలుగునుగాని, సంగీతాంశమును సహితము పదిలపరచినచో అట్టి నష్టము కలుగజాలదు.

నాగరకత వీరగాథలకు పరమశత్రువు. సంచారము నాగరకమైనకొలది అందలి జానపద కవిత్వము నశించును. నేటి చలనచిత్రములు, నిమ్నజాతులలో క్రైస్తవమత ప్రబోధము, జాతరలను కోడిపందెములను ప్రభుత్వము నిషేధించుట, మౌఖిక వీరగాథలను ప్రకటించుటను ఇష్టపడని గాథాకారుల మూర్ఖత్వము, విశ్వ విద్యాలయముల మౌనము ఇత్యాదులు వీరగాథల హీనతా కారణములలో మరి కొన్నియని నా విశ్వాసము.

27. సేకరణ-పరిరక్షణ :-

జానపద సాహిత్య పరిశోధన మనగా మాటలు కాదు. వీరగాథా సంచయనము అష్టకష్టములతో కూడిన పని. నిరక్షర కుక్షులను మూర్ఖులు, కేవల ద్రిష్మూర్తులను, విపరీతమగు త్రాగుబోతులను అగు గాథాకారులలో వేసుబుద్ధి ఉర్వి కావలెను. భారతదేశములోని వివిధ ప్రాంతముల జానపద సాహిత్యమును ఉద్ధరించుటలో శ్రీరామ నరేశ్ త్రిపాఠీగారును, తెలుగు జానపద గేయములను సేకరించుటలో ఆచార్య బి. రామరాజుగారును ఎన్నికష్టములకు లోనయిరో నేను

అనుభవ పూర్వకముగా తెలిసికొంటిని. ఎన్ని కష్టములున్నను వీరగాథా సంచయనము కొనసాగింప పడినదే. లేనిచో ఈ సాహిత్యమంతయు నశించిపోగల ప్రమాదమున్నది.

జానపద సాహిత్య సంచయనమున మిక్కిలి మెలకువను ప్రదర్శింపవలెను. H.M. Belden అను అమెరికను విమర్శకుడు జానపద సాహిత్యమును సేకరించుచూ ముఖ్యముగా గమనింపవలసిన ఆరు విషయములను తెల్పినాడు:-

1. గాథకుని నోటినుండి పాట లేదా వీరగాథ ఎట్లు వచ్చినదో సరిగా అట్లే వ్రాయవలెను.

(తప్పులు, అర్థము లేని మాటలు మొదలగునవి యథాతథముగా వ్రాయవలెను)

2. పాటను లేదా వీరగాథను ఎప్పుడు ఎక్కడ ఎవరినుండి సంపాదించితిమో గుర్తింపవలెను.

3. వీరగాథను గాథాకారుడు, పాడుచుండగా వ్రాసితిమో, లేక చదువుచుండగా వ్రాసితిమో, లేక ఏదైన వ్రాతప్రతినుండి వ్రాసితిమో తెలుపవలెను

4. ఆ గాథాకారుడు ఈ వీరగాథను ఎక్కడ ఎవరినుండి నేర్చెనో తెలిసికొనవలెను.

5. గాథకుని కులమును, పూర్వికులను, స్వస్థలమును గుర్తింపవలెను.

6. గాథకుడు ముద్రిత వీరగాథనుగూర్చి తెలిసికొనెనో లేదో పరిశీలింపవలెను.

ఈ ఆరు విషయములను దృష్టియందుంచుకొనినపుడే వీరగాథలను నిర్దుష్టముగా సేకరింపగలము.

రామనరేశ్ త్రిపాఠీగారు, ఆచార్య దేవేంద్ర సత్యార్థిగారు భారతదేశమున వివిధ ప్రాంతముల జానపద సాహిత్యమును సేకరించినారు. తెలుగులో మొట్ట మొదట వీరగాథలను సేకరించిన మహానుభావుడు సి.పి బ్రౌను దొర. ఇతడు క్రీ.శ. 1842లో ఒక జంగమును నెలరోజుల పాటు తన యింట నుంచుకొని, అతనిచే బొబ్బిలి కథను. కొమ్మరరాముడి కథను, కామమ్మకథను పాడించి వ్రాయించినాడు. 1874లో J.A. Boyle దొరగారు సర్వాయి పాపడు కథను సేకరించినారు. 19వ శతాబ్ది ఉత్తరార్ధమునుండి వీరగాథలు ముద్రింపబడుట

ప్రారంభమైనది. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, మల్లంపల్లి సోమశేఖర శర్మగారు, నేదునూరి గంగాధరంగారు, శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు, దేవులపల్లి కామేశ్వరరావుగారు, హరి ఆదిశేషువుగారు, ఆచార్య బి. రామరాజుగారు, ఆచార్య తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు, ఆచార్య తూమాటి దొణప్పగారు, డా. నాయని కృష్ణకుమారిగారు తెలుగు వీరగాథలనుగూర్చి ప్రశస్తమగు కృషిని సల్పియున్నారు. ప్రస్తుతము అమెరికాలోని విస్కాన్‌సిన్ విశ్వవిద్యాలయమునకు చెందిన శ్రీ జీన్. హెచ్. రోఫేర్ (Gene. H. Roghair) అను నాతడు పల్నాటి వీరకథలనుగూర్చి కూలంకషముగా పరిశోధన చేయుచున్నాడు. రేడియో శాఖవారు కూడ తెలుగు జానపద సాహిత్యమును ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహించుచున్నారు.

ఈ మహత్తర జానపద సాహిత్యమును సంరక్షించుకొనుటకై పెద్దలు కొన్ని సూచనలు చేసియున్నారు. వీరగాథలను సేకరించుటలో కేవలము సాహిత్యమునేకాక సంగీతాంశమును కూడ పదిలపరుచుకొనవలెను. సంప్రదాయములు నశించిపోకుండ నుండుటకై తద్దాయక విధులను ప్రోత్సహింపవలెను. ముద్రించుటచే వీరగాథలు నశించిపోవునని కొందరి భయము. కాని కేవలము సాహిత్యమునేకాక సంగీతాంశమునుగూడ ముద్రించినచో ఈ భయమునకు తావుండదు. ప్రభుత్వము, సాహిత్యసంస్థలు వీరగాథల సేకరణమునకు నడుము కట్టవలెను.

'జ్ఞాన భారతి'
బెంగుళూరు,
9-9-1975

——తంగిరాల వెంకట సుబ్బారావు

పీఠిక-2

# కాటమరాజు కథాచక్రము

తెలుగు వీరగాథా సంపదలో పల్నాటి వీరకథల తరువాత పేర్కొన దగినవి 'కాటమరాజు కథలు'. వీనికి 'యాదవరాజుల కథలు', 'యాదవ భారతము', 'యదు శాస్త్రము' అను నామాంతరములు కలవు. ఇవి ఆంధ్రదేశము నందంతటను పాడబడుచున్నను, నెల్లూరు ప్రకాశము మండలములలో ముఖ్యముగా దర్శి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి ప్రాంతములందు ఈ కథలకు విశేషప్రచారమున్నది. గుంటూరు, కడప, కర్నూలు మండలములందును కాటమరాజు కథలకు ఆదరము మెండు. పల్నాటి వీరకథలవలెనే, ఇవియును చారిత్రక వీరగాథలు. పల్నాటి వీరకథలు క్రీ.శ. పండ్రెండవ శతాబ్దమున జరిగిన సంఘటనలు కాగా, ఈ కాటమరాజు కథలు పదమూడవ శతాబ్దమునాటివి. ఇవి మొత్తము ముప్పదిరెండు కథలున్నవని యాదవ గాథాకారుల వలన తెలియుచున్నది. ఈ కథలన్నియు కాటమరాజునకును, ఆతని సోదర సోదరీమణులకును, పితృ పితామహులకును సంబంధించిన ప్రశస్త సాంప్రదాయిక వీరగాథలు. ఈ ముప్పదిరెండు వీరగాథలును, చక్కని వరుసక్రమమున ఒక పెద్ద కథా చక్రముగా నేర్పడియున్నవి. దీనిని 'కాటమరాజు కథాచక్రము' (The Ballad-cycle of Katamaraju) అని పిలువవచ్చును. ఈ కథాచక్రము ఐతిహాసిక దశకు మిక్కిలి దగ్గరలో నున్నది.

'కాటమరాజు కథ', 'కాటమరాజు కథ' అనుటయే కాని దీనిని గూర్చిన సంపూర్ణవిషయము లేవియు తెలుగు సాహిత్యలోకమునకు నేటివరకును తెలియవు. మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున ఆరు కథలున్నవి. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి పరిశోధనవలన ఇందలి కథల్లు నాలుగు ముద్రింప

ఐడీనవి. శ్రీ ఆరాధ్యుల పిచ్చయ్యగారు 1937 లో 'పలనాటి చరిత్ర', 'మళ్ళీ కురుప యుద్ధము'అను కథలను 1970 లో 'పోలిరాజు చరిత్ర'ను ప్రకటించి యున్నారు. ఇవితప్ప తక్కినవేవియును అంధ్ర సాహిత్య సంపుటాలను తెలియవు.

1. కథల సంఖ్య :—

'కాటమరాజు కథ' అను ఏకవచన ప్రయోగము తప్పు. నిజమునకు, ఇది ఒక్క కథ కాదు; ముప్పదిరెండు కథల సమాహార చక్రము. ఈ చక్రములోని ప్రధానవ్యక్తి కాటమరాజైనను, ఈ ముప్పదిరెండు కథలలోను ఎ కథకును 'కాటమరాజు కథ' అని పేరు లేకపోవుట ఆశ్చర్యకరము. ఇది వీరగాథా చక్ర మని సూచించుటకే కాబోలును, బహుశములు 'కాటమరాజు కథలు' అను బహు వచన రూపమునే వాడుచున్నారు. పల్నాటి వీరకథలును, కాటమరాజు కథలును వీరగాథా వృత్తములని తెలిసియే కాబోలు బ్రౌను దొరగారు వీని నిజమైన 'చరిత్ర' అను శబ్దమును చేర్చి ప్రయోగించిరేమో. ('పల్నాటి వీరచరిత్ర', 'కాటమరాజు చరిత్ర') వేటూరి ప్రభాకర శాస్త్రిగారు "కాటమరాజు కథ" అను పేరులో సంగ్రథితము చేసినది నిజమునకు "ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట"అను ఒక్క పేరుగాథ మాత్రమే. వేటూరివారి ఛాత్రులు ఆచార్య లిమ్మావజ్జుల కోదండరామయ్యగారు ఈ "కాటమరాజు కథ" కాటమరాజు చరిత్రమును సంపూర్ణముగా అభివర్ణించు గ్రంథమని ప్రశంసించిరి. ఇది ప్రామాదికము. వేటూరివారిచే పరిష్కరింపబడి "కాటమరాజు కథ"గా ప్రకటితమైన ఈ కథ సుదీర్ఘమగు కాటమరాజు కథా చక్రమున ఒక భాగము మాత్రమే. ఈ కథాచక్రము కాటమరాజు పితామహుడగు "ఆవుల పలురాజు" కథతో ప్రారంభమై, కాటమరాజు సోదరుడగు 'ఉత్తిరెడ్డి కథ'తో అంతమగును. ఈ రెండు కథలను మధ్య అనేక కథలున్నవి. వానిలో

---

1. చూ. వారి "కాటమరాజు కథ" అను వ్యాసము, ఆంధ్రపత్రిక, విజయ సంవత్సరాది సంచిక (1963-64), పుటలు 83-86. "వీనిలో కాటమ రాజు కథ యొనరది కాటమరాజు చరిత్రమును సంపూర్ణముగా నభివర్ణించు గ్రంథము." (పుట 86)

"గంగుల పినయెల్లమ్మ రచించిన కాటమరాజుకథ,కథావృత్తాంతమును దొరి నుండి తుదిదాక నభివర్ణించుచుండగా/....." (పుట-44)

"ఎట్టగడ్డపాటి పోట్లాట" ఒకటి. ఇదియే కాటమరాజు వృత్తాంతమును సంపూర్ణముగా అభివర్ణించుననుట పొసగదు.

ఈ కాటమరాజు కథాచక్రమున ముప్పదిరెండు కథలున్నవని చెప్పుటయే కాని, ఆ ముప్పదిరెండు కథల నామములను వరుసగా చెప్పగలిగిన గాథాకారు డెవ్వడును నాకు తటస్థపడలేదు. మదరాసు ప్రభుత్వ పుస్తక భాండాగారమున పల్నాటి వీరకథ లెక్కువగా నున్నవికాని కాటమరాజుకథలు మాత్రము మిక్కిలి తక్కువగ నున్నవి. ఇందున్న మొత్తము కథలు ఆరు మాత్రమే. గురువర్యులు డా. తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు ఆంధ్రపత్రిక విజయ సంవత్సరాది సంచిక (1953-54)లో మదరాసు గ్రంథాలయమున గల ఈ ఆరుకథలను గూర్చి విపులముగ చర్చించియున్నారు. వేటూరివారు పరిష్కరించిన 'కాటమరాజుకథ'ను 1953 లో మదరాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారమువారు ప్రకటించిరి. దీనికి మల్లంపల్లి సోమశేఖర శర్మగారు పీఠిక వ్రాయుచు ఈ కథాచక్రమున ఇంకను మరికొన్ని కథలు ఉండియుండునని యు, అవి మదరాసు గ్రంథాలయమందు సహితము లేవనియు ఒక చక్కని ఊహను వెల్లడించిరి:

"The story proper or the section, dealing with the original agreement and the cause of the quarrel, is not found here in this work. Hence, it seems that there should be some more sections in this work which even the government oriental library does not possess" [2]

సత్యాన్వేషణము పరిశోధకుల లక్షణము. అట్టి అన్వేషణమున నూటికి నూరు పాళ్లును కృతార్థులై నవారు మల్లంపల్లివారు వారు. పైన వెలిబుచ్చిన ఊహయే నాకు కరదీపిక కాగా, ఈ కథాచక్రము నందలి తక్కిన వీరగాథలను సంపాదించుటకు నడుముకట్టి ఆంధ్రదేశమంతయు శోధించితిని. యాదవ వృద్ధు లనేకులను సంప్రదించితిని. ఆంధ్రదేశమున వివిధ ప్రాంతములందు గల గాథాకారులను కలసికొంటిని. సుమారు ఇరుపది ఫరకును తాళపత్ర గ్రంథములను సంపాదించితిని.

---

2. కాటమరాజు కథ, ఆంగ్ల పీఠిక; పుట vii

ఈ త్రివిధ పరిశీలనముతో ఈ కాటమరాజు కథాచక్రమునగల ఇప్పు రెండు వీరగాథల నామములను చాల భాగము నిర్ణయింప గలిగితిని. నాకు తెలిసినంతవరకును కాటమరాజు కథాచక్రమున ఈ క్రింది వీరగాథలున్నవి :-

1. ఆవుల వలురాజు కథ (లేక వలురాజు కథ లేక వల్లూరాజు కథ)
2. పంపాద్రి కథ.
3. పెద్దిరాజు కథ.
4. సింహాద్రిరాజు కథ.
5. ఎఱనూకరాజు కథ.
6. నలనూకరాజు కథ.
7. పోలురాజు కథ లేక శివపురాణము. దీనిలో ఆరు చాటువులు కలవు.
   (1) చంద్రగుప్తుని చాటువ.
   (2) మల్లికాదేవి చాటువ.
   (3) ముక్కంటి చాటువ లేక బ్రాహ్మణచాటువ.
   (4) జంగాల చాటువ.
   (5) కపోత చాటువ.
   (6) గయుని చాటువ.
8. బల్లికురువ పోట్లాట
9. కాటమరాజుకు పట్టంకట్టిన కథ లేక కాటమరాజు పట్టాభిషేకము.
10. కరియావుల రాజు కథ.
11. పాపనూక కథ.
12. 'ఆవుల మేపు'- నామాంతరములు : 'ఉత్తరాది ఆవుల మేపు'; 'కాటమరాజు ఉత్తరాది ఆవుల మేపు', 'ఆవుల మేపులు - ఉత్తర కాంచము'. (ఇక్కడ 'ఉత్తర' అనగా 'ఉత్తర దిక్కు' అని అర్థమే కాని 'తరువాతది' అని అర్థము కాదు. అందువలననే దక్షిణ దిశలో మేపిన ఆవుల మేపునకు 'దక్షిణకాంచము' అని పేరుపెట్టినారు).

18. పాలేటి కథ లేక గంగతర్కము లేక గంగ – కాటమరాజు తరకవాదము.

14. ఎఱ్ఱయ్య తరకవాదము.

15. జన్నివాడ కథ – దీనికి నాలుగు నామాంతరములు : దక్షిణాది ఆవుల మేపు, ఆవుల మేపులు– దక్షిణ కాండము, చదరంగం కథ, పుల్లరి కథ.

16. భట్టు రాయబారము లేక కల్లి రాయబారము

17. కోటపాటి తాటివృక్షం తెచ్చే కథ

18. బొంగరాల కథ– దీనికి మూడు నామాంతరములు: ముమ్మయ్య-పోచయ్య బొంగరాలు, వేడుక బొంగరాల కథ, అలుగుల పోలు.

19. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట– దీనిలో ఏడు కాండలున్నవి :

(1) చల్లవారి జగడము లేక ఈర్లమాని కథ లేకతిక్కనామాత్యుని కథ

(2) బొల్లావు జగడము

(3) బీర్నీడు యుద్ధము

(4) కఱి యావుల రాజు యుద్ధము

(5) బాలరాజుల యుద్ధము

(6) ఆవుల ఎద్దుల జగడము– ఎఱ్ఱమ్మల యుద్ధము

(7) కాటమరాజు యుద్ధము

20. అగుమంచి కథ

21. భక్తిరన్న కథ

పై కథలలో సింహాద్రిరాజు కథ. ఎఱనూకరాజు కథ, నలనూకరాజు కథ– అను మూడు వీరగాథలు తప్ప తక్కినవన్నియును నాకు లభించినవి. ఈ మూడు కథలకును ప్రచారము తక్కువ. అందుచే లభించుట కష్టము. ఇంకను "అగుమంచి వలపోత, పాపనూక వలపోత, గంగ పుట్టుక, పల్లికొండ పుట్టుక"అను మరి నాలుగు వీరగాథలున్నవని తెలియుచున్నది. ఇవి నిజముగా ప్రచారములో నున్నవో లేవో చెప్పలేను. కాటమరాజు కథలతో

పాటు యాదవ గాథాకారులు తరచుగా పాడుచుండు 'కంసుడు కథ' లేక 'కృష్ణ భాగవతము' లేక 'విష్ణు భాగవతము' ను కూడ దీనికి చేర్చవలెనని కొందరు చెప్పుచున్నారు. కాటమరాజు విష్ణుమూర్తి అవతారమే కావున కృష్ణభాగవతము కాటమరాజు యొక్క పూర్వజన్మకథ యగును.

ఈ విధముగా పైన తెల్పిన 21 కథలకు అగుమంచి వలపోత, పాపనూక వలపోత, గంగ పుట్టుక, పల్లికొండ పుట్టుక, కంసుడు కథ- అను ఐదు వీర గాథలను చేర్చినచో మొత్తము ఇరువదియాఱు వీరగాథలగును. ఇందును ఆఱు కథలు తగ్గుచున్నవి. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలోని ఏడుకొండలను ఏడు ప్రత్యేక వీరగాథలుగా భావించినచో ఈ చిక్కు తొలగిపోవును. (ఈ కాంచలేడును ప్రత్యేక వీరగాథల వలెనే పాడబడుచుండును). అప్పుడు కాటమరాజు కథా చక్రములోని మొత్తము వీరగాథలు ముప్పదిరెండగును. లేదా, అగుమంచి వలపోత మొదలగు నాలుగు కథలును, ఈ కథాచక్రమున లేవనియు, కంసుడు కథ దీనికి చేర్చరాదనియు భావించినచో, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటను ఏడు ప్రత్యేక గాథలుగా నిర్ణయించుటతోపాటు పోలురాజు కథను గూడ ఆఱు ప్రత్యేక గాథలుగా దలంపవలెను. అప్పుడు కథాచక్రమున ముప్పదినెండు కథల సంఖ్య సరిపోవును. కాని పోలురాజు కథలోని చాలువలు ప్రత్యేక కథ లనవగినవి పెద్దవి కావు. బొంగరాల కథలోను, భక్తిరన్న కథలోను చిన్న ప్రసక్తిని బట్టి "భైరవ కురువ యుద్ధము"- అను వీరగాథ కలదను అనుమానమును కల్పించున్నది. ఇది చిట్టినూకథర్తయగు కల్లందుల పోర్నిను చేసిన యుద్ధపరాక్రమమును దెలుపు కథయై యుండును.

1909 లో ఐత్తుల లక్ష్మయ్యగారు రచించిన 'రాజవంశ ప్రదీపిక' అను గ్రంథమును బేతపూడి జోగి సూర్యప్రకాశరావుగారు (తెనాలి) ప్రకటించినారు. ఇందు కాటమరాజు కథాచక్రమున వచ్చు యాదవవీరుల ప్రస్తుతి కొంత కలదు. 1917లో 'కాటమరాజు కథ' అను ద్విపదకావ్యము ముద్రింపబడెనని ఆంధ్ర వాఙ్మయ సూచి (పుట. 94)ని బట్టి తెలియుచున్నది. ఇది "నందుల కాటమరాజు" అను కవిచే రచింపబడి, యం. సంజీవకవిచే పరిష్కరింపబడినది. ఇది అలభ్యము. 1928వ సంవత్సరమున ఆంధ్ర యాదవ సంఘమువారు (ఎడవూరు) గుత్తముకొండ భక్తవత్సలకవి రచించిన "కరియాపుల కాటమరాజు చరిత్ర"

అను పద్యకావ్యమును ప్రకటించిరి. ఇందు పెద్దిరాజుకథ మాత్రమే చెప్పబడినది. ముదిగొండ వీరభద్రకవి తన పద్యకావ్యమున పల్నాటి వీరచరిత్ర నంతటిని వ్రాసినట్లుగా ఈ కవి కాటమరాజు సంపూర్ణచరిత్రను తన పద్యకావ్యమున వ్రాయకపోవుట విచారకరము

1947 జనవరినెలలో శ్రీమతి వారణాసి యశోదాదేవిగారు క్రీ॥శ॥ 1000 - 1500 మధ్యకాలమున ఆంధ్రదేశమును పాలించిన సామంత రాజవంశముల చరిత్రను గూర్చి అద్భుతమగు పరిశోధన చేసి ఆ పరిశోధనా వ్యాసమును మద్రాసు విశ్వవిద్యాలయమునకు సమర్పించిరి. అందు ఎఱ్ఱగడ్డపాడు అలవులపాడులను పాలించిన యాదవులను గూర్చి నెల్లూరు నేలిన తెలుగు చోడులను గూర్చి చక్కగా వివరించిరి.

హరి ఆదిశేషువుగారు మదరాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయములోని కాటమరాజు కథలనుగూర్చి 1958 లో కొంత విమర్శ చేసిరి (చూ: జానపద గేయ వాఙ్మయ పరిచయము, పుటలు 28-29) దీనిలో వీరు ఖడ్గతిక్కన యుద్ధమును మాత్రమే ఎక్కువగ చర్చించినారు. ఈ కథ క్రీ. శ. 1170 లో జరిగిన దనియు, ఇది పల్నాటియుద్ధమునకన్న ప్రాచీనమైనదనియు వీరు వ్రాయుట సహేతుకముగా లేదు. ఇదే సంవత్సరము ఆచార్య తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు మదరాసులోని కాటమరాజు కథా ప్రతులను గూర్చియు, ఇతర విశేషాంశములను గూర్చియు ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో నొక అత్యుత్తమ వ్యాసమును ప్రకటించిరి. ఇందు కాటమరాజు కథ, భట్టురాయుబారము, కోటపాటి తాటివృక్షం తెచ్చే కథ,ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట, వల్లురాజు యుద్ధము, ఆగుమంచి కథ-అను ఆరు వీరగాథలను గూర్చి వీరు సాకల్యముగా చర్చించిరి (మదరాసు గ్రంథాలయమునగల కథలు ఈ ఆరు మాత్రమే. ఇందలి చివరి రెండు కథలును నేడు తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధనాసంస్థవారి లిఖిత గ్రంథాలయమునకు తరలింపబడినవి). డా. కోదండరామయ్యగారు తమ వ్యాసమునకు వేరొక అనుబంధమును భారతిలో ప్రకటించినారు. ఈ అనుబంధవ్యాసములో వారు కాటమరాజు యుద్ధకాలమును గూర్చి చర్చించినారు.

మదరాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయమువారు వేటూరివారు పరిష్కరించి యుంచిన కాటమరాజుకథను మల్లంపల్లి సోమశేఖర శర్మగారి పీఠికతో 1959

లోనే ప్రకటించిరి. ఇందొక ప్రధాన కథ మూడనుబంధకథలు గలవు. ప్రధాన కథకు 'కాటమరాజు కథ' అని పేరిడిరి.కాని ఇది నిజమునకు 'ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట'. అనుబంధ కథలలో భట్టురాయబారము, కోటపాటి తాడివృక్షం తెచ్చే కథ, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట అను మూడు కథలున్నవి. ఈ అనుబంధములలో ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటకును ప్రధాన కథకును సంబంధము లేదు. ఇవి రెండును భిన్నకవుల రచనలు. ప్రధాన కథారచయిత కొమనాల గోత్రమునకు చెందిన గంగుల పిన యెల్లయ. ఇతని తండ్రి యెల్లయ, సోదరుడుసర్వన, అనుబంధముల లోని కథారచయితల పేళ్లు తెలియుట లేదు. జానపద గేయములను గూర్చివిశేష పరిశోధన చేసిన ఆచార్య. బి. రామరాజుగారు ఈ ముద్రిత గ్రంథములోని నాలుగు కథలను మాత్రమే ముచ్చటించి యూరకొనిరి. (చూ: వారి 'తెలుగు జానపద గేయ సాహిత్యము' పుటలు 202-210). వేటూరి ప్రభాకరశాస్త్రిగారి పుత్రులు శ్రీ ఆనందమూర్తి 1955 లో 'పరిశోధన' సంచికలలో (5,6,7) మదరాసు గ్రంథాలయములోని అగుమంచి కథను పరిష్కరించి ప్రకటించిరి. ఇది కాటమరాజు కథాచక్రమున చివరి భాగమునకు చెందినది. 1959 లో ఆరుద్ర గారు అగుమంచి పాత్రను గురించి ఒక చిన్నవ్యాసమును ప్రకటించిరి. (చూ. 'అగుమంచి అబ్బురపు పాత్ర,' భారతి 1957 ఆగష్టు సంచిక) ఈ ఆరుద్రగారే 1960 లో వేరొక వ్యాసమును వ్రాయుచు నెల్లూరిరాజులతో పోరాడిన కాటమ రాజు విశాఖమండలమునకు చెందినవాడని నిరూపించిరి (చూ. ఆంధ్రపత్ర, సారస్వతానుబంధము, 27-11-1960)

1962 లో శ్రీ గోవుల నాగేశ్వరకవి 'మదన కుంభినీ యద్ధము అను పెద్దిరాజు నాటకము'ను రచించెను. దీనిని కనిగిరికి చెందిన మద్దిలోయిన రోశయ్యగారు ప్రకటించిరి. ఇదికూడ భక్తవత్సలకవి పద్యకావ్యము వలెనే పెద్ది రాజుకథను మాత్రమే వర్ణించుచున్నది. (ఇందు పంపాధికథలోని చివరి భాగము కూడ కొంత ప్రసక్తమైనది).

10-6-1967 లో ఆంధ్ర యాదవ సంఘ ప్రధాన కార్యదర్శియు, ఉత్తమ సంస్కారియు, వృద్ధ యాదవుడును అగు ఆరాధ్యుల పిచ్చయ్య గారు (తెనాలి తాలూకా, ఎడపూరుగ్రామము) 'వలురాజు చరిత్ర' అను వీరగాథను ప్రకటించిరి.ఇది కాటమరాజు కథాచక్రమున మొట్టమొదటి వీరగాథ.దీని రచయిత

'మద్దులేటి కవి'అని తెలియుచున్నది. మదరాసు గ్రంథాలయమున వల్లూరాజు యుద్ధమను పేరగల కథ నిజమునకు వల్లూరాజుకథ కాదు. అది ఆద్యంత రవిపాతమైన పోలురాజుకథ మాత్రమే. 19-7-1967 లో ఆరాధ్యుల పిచ్చయ్య గారు 'బల్లికురువ యుద్ధము'అను కథను, 5-10-1970 లో 'పోలురాజు చరిత్ర' అను కథనుకూడ ప్రకటించిరి. కాటమరాజు కథాసాహిత్యమునకు పిచ్చయ్యగారు చేసిన సేవ అమూల్యమైనది.

1969 'ప్రగతి' వారపత్రికలో (1-8-69 నుండి 24-10-69 వరకు) ఆరుద్రగారు 'కాటమరాజు కథ' అనుపేరుతో ఒక నాటికను వ్రాసిరి. ఇందు పుల్లరి కథ, భట్టు రాయబారము, తిక్కనామాత్యుని కథ, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట అను వీరగాథలలోని ఇతివృత్తమును ఆరుద్రగారు చక్కగ నుపయోగించుకొని నారు.

2. చారిత్రకాంశములు :—

కాటమరాజు-నల్లసిద్ధులను గూర్చిన చారిత్రకాంశములను మొట్టమొదట తడవినవారు శ్రీమతి వారణాసి యశోదాదేవిగారు. ఈమె 1947లో రచించిన తన పరిశోధకవ్యాసమున అలవులపాడు యాదవులనుగూర్చియు, ఎఱ్ఱగడ్డపాడు యాదవులను గూర్చియు చర్చించిరి[3]. కాని యశోదాదేవిగారు కేవలము గుండ్ల పాలెములో లభించిన ఒక శాసనమునుబట్టియు, ఇతర స్థానిక చరిత్రలను బట్టియు, ఈ యాదవచరిత్రలను చర్చించిరి. కాటమరాజునకు సంబంధించిన వీరగాథలను ఈమె పరిశీలించినట్లుగా లేదు (1947 నాటికి కాటమరాజు వీర గాథలేవియు ముద్రింపబడలేదు). అందుచే ఈమె యిచ్చిన అంశములలో కొన్ని తప్పులు దొరలినవి. నెల్లూరు చోళరాజ్యములోనే యున్న అలవులపాడును వల్లూరాజు, ఆల పోలురాజు పాలించిరనియు,ఎఱ్ఱగడ్డపాడును కాటమరాజు పాలించె ననియు వ్రాసిరి. ఆల పోలురాజు నెల్లూరునేలిన తెలుగుచోళులలో మాధవ మనుమసిద్ధితో పుల్లరివిషయమై పోరాడెననియు, ఆ యుద్ధము క్రీ. శ. 1259లో లింగాలకొండ ఎఱ్ఱగడ్డపాడు దగ్గర జరిగెననియు, నల్లసిద్ధి అతనిని మనుమసిద్ధి

---

3. చూ. రాజమండ్రి ఆంధ్ర చారిత్రక పరిశోధక సంఘమువారి పత్రిక,సంపుటము 28, పుటలు 12-14

అనినను ఒక్కరే అనియు అతని కాలము క్రీ. శ. 1243-1267 అనియు యశోదాదేవిగారు తెల్పియున్నారు. ఇది యంతయు అలపులపాము యాదవుల గూర్చిన వృత్తాంతములో నిచ్చిరి. మరల ఎఱ్ఱగద్దపాడు శాసనమును గూర్చి వ్రాయుచు కాటమరాజు, మూడవ మనుమసిద్ధి లేక మూడవ నల్లసిద్ధితో పుల్లరి విషయమై పోరాడెనని తెల్పిరి. పల్లురాజుకూడ మనుమసిద్ధితో పోరాడెనని తెల్పిరి. కాని పల్లురాజునకును ఆంధ్రపోలురాజునకును గల సంబంధమును గూర్చి కాని, వీరిరువురితో కాటమరాజునకు గల సంబంధమునుగూర్చికాని తనకు తెలియ దనిరి. ఎఱ్ఱగద్దపాడు అనునది గుంటూరుమండలమున ఒంగోలుతాలూకాలో నున్న దనిరి. వ్యక్తుల నామములుకూడ తప్పుగా నిచ్చిరి. ఆవుల పోలురాజు 'అల పోలు రాజు' అనియు, కరియావుల రాజును 'కరియెరరాజు' (Kareoraraja)అనియు, కాటమరాజును 'కంటమరాజు' (Kantamaraja) అనియు తెల్పిరి. అల పోలు రాజు, కాటమరాజు కాకతి గణపతిదేవుని కాలమువారని చెప్పిరి. సంక్షపాలెము శిలాశాసనములో ప్రతాపునిపేరుండుట పొరపాటనిరి. గణపతిదేవుడు ఎఱ్ఱగద్ద పాటి పోట్లాటలో ఆవుల పోలరాజునకు సహాయముచేసెనట.

కాటమరాజు కథాచక్రమును పరిశీలించినచో యశోదాదేవిగారు తెలిపిచ్చిన అభిప్రాయములు చాలవరకు నిలువజాలవు. పల్లురాజు (ఆవుల వలరాజు లేదా వలరాజు) కాటమరాజునకు పితామహుడు. ఇతడు యలమంచిని పాలించెనుగాని అలవలపాడును పాలించినవాడు కాడు. ఈ యలమంచి నేటి విశాఖమండలమున 'పిలమంచిలి' అను పేరుతో నున్నది కావచ్చును. వలరాజుకొడుకు పెద్దిరాజు, పెద్దిరాజుకొడుకు కాటమరాజు. పోలురాజు కాటమరాజునకు పినతండ్రి. (పెద్ది రాజునకు కడగొట్టు తమ్ముడు). ఇతడు సిద్దిరాజుతో యుద్ధమొనర్చెననట సరి కాదు. పోలురాజు నల్లసిద్ధిపూర్వుడైన చోడానితో పోరాడిచనిపోయెను. నల్లసిద్ధితో యుద్ధము చేసినది కాటమరాజు ఒక్కడే. అతని తాత వలరాజుకు పినతండ్రి పోలురాజున్ను నల్లసిద్ధితో పోరిరనుట అసంగతము. వీరు నల్లసిద్ధికంటె పూర్వులు. తమ పితామహుడగు ఆవుల వలరాజుపేరుతో కాటమరాజుడులే – అలవలపాడు గ్రామమును విర్మించియుండురు. ఇది ఎఱ్ఱగద్దపాడునకు మిక్కిలి సమీపమున నున్నది. కాబట్టి అలవలపాడు నేలిన యాదవులు వేరనియు ఎఱ్ఱగద్దపాడును పాలించిన యాదవులు వేరనియు భావించుట సరికాదు.

కాటమరాజు పాలించిన ఎఱ్ఱగడ్డపాడు కనిగిరి తాలూకాలో పెద అలవల పాడునకు సమీపమున గల పంచలింగాల కొండకు ఉత్తరభాగముననున్న పాలేటి తీరమే కాని ఒంగోలుతాలూకాలో నున్న ఎఱ్ఱగడ్డపాడు గ్రామమనుట సరికాదు. యుద్ధభూమియగు ఎఱ్ఱగడ్డపాడు కనిగిరిసీమలో పంచలింగాలకొండ ప్రక్కనే యున్నది. కాని గుంటూరు మండలమున లేదు. మెకంజీ వ్రాత ప్రతులలో రణ రంగము గుంటూరు మండలమున అమరావతి దగ్గర నని యున్నది.[4] ఇది మరింత హాస్యాస్పదము. కనిగిరికి తూర్పుదా పది పండ్రెండు మైళ్ల దూరములో పంచ లింగాల కొండ యున్నది. ఆ కొండ దిగువనే కాటమరాజుకోట యుద్ధభూమి యగు ఎఱ్ఱగడ్డపాడును గలవు.

యశోదాదేవిగారు మనుమసిద్ధియే నల్లసిద్ధియనుట, యుద్ధకాలము క్రీ. శ. 1259 అన్నట్లు, ఇది గణపతిదేవుని కాలమున జరిగెననుట, ఎఱ్ఱగడ్డపాటి యుద్ధ మున ఈ గణపతిదేవుడు ఆవుల పోలిరాజునకు సహాయము చేసెననుట సంశ యాస్పదవి షయములు :

"The date of battle is A.D. 1259. Nallasiddha is identical with Nallasiddha III alias Manmasiddha III (A.D. 1248-1267) and Siddiraja of the Gundlapalem record is identical with Manmasiddha III. Sewell is wrong in placing Siddhiraja and the Yadavas in the 12th century A.D..... The Kakatiya ruler in this period was Ganapati. Pratapa in the Gundlapalem inscription is a mistake for Ganapati. Probably, Alapolu had the support of the Kakatiyas in opposing Manmasiddha III". (J.A.H.R.S. Vol xxiii, P. 13)

---

4. "Mackenzie Mss. say that Katamaraju was the ruler of Amaravathi and Yerragaddapadu and that the site of the battle field was located in the vicinity of Amaravathi"

—J.A.H.R.S., vol xxiii P.14 (Taylor Mac.cat PP, 725-727).

చోడతిక్క ని పుత్రుడైన మనుమసిద్ధికి ముగ్గురు కొడుకులనియు, అందు రెండవవాడు నల్లసిద్ధి అనియు మల్లంపల్లి సోమశేఖర శర్మగారు తెలుపుచున్నారు. (చూ. కాటమరాజుకథ పీఠిక, పుట xxvii). గుంటూరుజిల్లా నరసరావుపేట శాసనము కూడ దీనిని బలపరచుచున్నది. వీరగాథలలో నెచ్చటను మనుమసిద్ధి పేరు లేదు; 'నల్లసిద్ధి' అనియే కలదు. కాబట్టి మనుమసిద్ధి కుమారుడైన నల్లసిద్ధి కాలములోనే (క్రీ.శ. 1280-1297) ఎత్తుగడ్డపాటి పోట్లాట జరిగినదని చెప్పవలెను. క్రీ.శ. 1282 యుద్ధకాలమని దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు నిర్ణయించినారు (భారతి, జూలై 1966). కాటమరాజును నల్లసిద్ధియు కాకతీయ ప్రతాపరుద్రుని కాలము వారనుటకు గుండ్లపాలెము శాసనమే కాక 'కరియాపుల రాజు కథ' అను వీరగాథయు సాక్ష్యమిచ్చుచున్నది. (ఈ వీరగాథయొక్క తాళపత్ర ప్రతులు రెండు నాకు లభించినవి.) తెలుగు చోళులు మొదట పల్లవ సామంతులైనను తరువాత కాకతీయ సామంతులు. ముఖ్యముగ చోడ తిక్క రాజును (క్రీ.శ. 1209 - 1258). అతని పుత్రుడు మనుమసిద్ధియు (క్రీ.శ.1258-1290) కాకతీయ గణపతిదేవునకు విశ్వాసపాత్రులగు సామంతులు. వీరికి వ్యతిరేకముగా గణపతిదేవుడు యాదవులకు సహాయము చేసెసనుట సరి కాదు. యాదవులకును కాకతీయులకును అనాదిగా వైరములున్నవి. గణపతిదేవుని తండ్రిని పెదతండ్రినికూడ దేవగిరియాదవులు చంపిరి. కాబట్టి శ్రీమతి వారణాసి యశోదాదేవిగారిచ్చిన చారిత్రక విషయములు— ముఖ్యముగా యాదవులకు సంబంధించినవి- సందిగ్ధముగా నున్నవి కాని స్పష్టముగా లేవని చెప్పవలెను. ఈమె వీరగాథలను పరిశీలింపకుండుటయే ఈ సందిగ్ధతకు కారణము.

### 8. చారిత్రక సంశయములు :—

చారిత్రక విద్వాంసులు విమర్శకులు కాటమరాజు కథాచక్రమునొక్క చారిత్రకమగు విలువను శంకించుట విచారకరము. మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు కాటమరాజు కథలను గూర్చి యిట్లనినారు ;

"Though the story is very interesting it lacks historicity. Except the names of Nallasiddhi and Nagga Tikkana there is nothing historical in this work.

The story migt be true; but there is no evidence to prove its historicity. Nor is there any evidence to show that the persons mentioned either on the side of Katamaraju or on the side of King Nallasiddhi are historical"

చారిత్రకులు ఇట్లు అనుమానించుటకు కారణమున్నది. ఈ కథాచక్రమున ముప్పదిరెండు వీరగాథలుండగా, ఈ చారిత్రకులకు ఫండితులకు తెలిసిన కథలు మూడు నాలుగు మాత్రమే. ఈ సుదీర్ఘ కథాచక్రమందలి వివిధ కథలను వ్యక్తులను పరిశీలించి నిర్ణయము చేయవలెను కాని, ఏవియో రెండు మూడు కథలను బట్టి సిద్ధాంతములు చేయరాదు. నాకు లభించిన 'కరియావుల రాజు కథ' అను వీరగాథలో ఓరుగంటి ప్రతాపరుద్రుని కాలమున అయితమరాజు, పల్లికొండ, కరియావులరాజు అను ముగ్గురు యాదవ వీరులు శంబుని తిరునాళ్లను జూచుటకై ఓరుగల్లునగరమునకు వచ్చిరనియు, అచట సాహసకృత్యములను చేసిరనియు, ప్రతాపరుద్రుడు వారిని చంప యత్నించెననియు స్పష్టముగానున్నది. దీనినిబట్టి కాటమరాజుకథలు కాకతీయ ప్రతాపరుద్రుని కాలమునాటి వనుట నిస్సంశయము కదా:

ఆంధ్రదేశ చరిత్రలో ప్రధాన రాజవంశములను గూర్చియే ఇంతవరకును పరిశోధన జరిగినది కాని, సామంత రాజవంశములకును చిన్న చిన్న రాజవంశములకును సంబంధించిన చరిత్ర చికటిలోనే మూలుగుచున్నది. శ్రీమతి వారణాసి యశోదాదేవిగారు సామంత రాజన్యుల చరిత్రపై పరిశ్రమించినట్లుగా, నేటి చరిత్రకారులు ఒక్కొక్క మండలమును గూర్చి సమగ్ర పరిశోధన జరుపవలెను. అప్పుడుకాని వీరగాథలలోని సంఘటనలకు చారిత్రక ప్రామాణ్యము లభింపదు. వీరగాథలన్నియును స్థానిక సంఘటనలపై ఆధారపడి పుట్టునుగాని, పెద్దపెద్ద రాజవంశముల మహాయుద్ధములపై వీరగాథ లేర్పడవు (బొబ్బిలియుద్ధముపై వీరగాథ యున్నది కాని, తళ్లికోట యుద్ధముపై వీరగాథ లేదు కదా:) కావున ఇట్టి సూక్ష్మ చారిత్రక పరిశోధనము అత్యవసరము. అట్టి పరిశోధన జరుగువరకును, కాటమరాజుకథల చారిత్రక ప్రామాణ్యమును శంకించుటకు ఏ చరిత్రకారునకును అధికారము లేదు:

---

క్ష. కాటమరాజు కథ, ఆంగ్ల పీఠిక, పుట xi,

వీరగాథలు కేవలము పుక్కిటి పురాణములైనచో ప్రజల హృదయముల నుల్లాస లూగించుచు, వీరరసావేశమున శివమెత్తించు శక్తి వానికుండదు. పౌరాణిక గాథను పాడునప్పుడు స్థానిక చారిత్రక వీరగాథను పాడుచున్నప్పుడున్నంత రసావేశముండదు. వీరగాథలలో నెక్కువ భాగము చారిత్రకమునే. అవి చక్రవర్తులకు సంబంధించిన చరిత్రలు కాకపోవచ్చును. తెనుగునాడ్డపై స్థానికముగా ప్రసిద్ధికెక్కిన కొందరు సామంత రాజకుల, పాళెగాండ్ర, జమీందారుల, శూరుల, సాహసుల, బలిదిపోట్ల వీర సాహస కృత్యముల నభివర్ణించు చరిత్రలనుటలో మాత్రము సందేహము లేదు.

నల్లసిద్ధి చోడరాజని చరిత్రలోను, కైఫీయతులలోను నుండగా,గాథాకర్త నల్లసిద్ధిని వల్లవరాజనుట పొరపాటు కావచ్చును. మన కవులకు ఉత్తరాది రాజులందరును, అయోధ్యరాజులైనట్లే, దక్షిణాది రాజులందరును పల్లవులుగనే కాన్పింతురు. గాథాకర్త చోళుడైన నల్లసిద్ధిని పల్లవరాజుగా పేర్కొనుటకుగల కారణమును రామరాజుగారు చక్కగా నూహించిరి: "ఖడ్గతిక్కన నల్లసిద్ధిని పలుమారి గేయమున 'పల్లవ నలసిద్ధి పట్టాభిరాము'అని సంబోధించి నట్లున్నది. నల్లసిద్ధి నిజముగా చోళుడు. చోళులు పల్లవవంశముల తరువాత అధికారమునకు వచ్చినారు. మొదట వీరు పల్లవులకు సామంతులై వారి బిరుదములను దాల్చి యుందురు. ఇడియున్నగాక ఆంధ్రదేశమంతటి సామంతరాజ కుటుంబము లెన్నియో పల్లవులచే స్థాపింపబడినవని తెలియవచ్చుచున్నది. వారి గౌరవ సూచముగ పల్లవ బిరుదమును తెలుగు చోళులు దాల్చి యుందురు. మొదటి కాకతీయులు తమ వీలికలైన పశ్చిమ చాళుక్య చక్రవర్తుల బిరుదావళిని దాల్చుట మనమెరిగిన విషయమే"[1]

4. కథా ప్రసక్తి – శాసన ప్రమాణము : —

కాటమరాజునకు నల్లసిద్ధికిని జరిగిన యుద్ధమునుగూర్చి మెకంజీ స్థానిక చరిత్రలు(Local Records)పదునెన్మిదవ సంపుటములో విపులముగా నున్నది. దీనిని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తెలుగు ద్విపదకావ్యములను గురించిన విశేష వివరణ గ్రంథ పట్టిక (Descriptive Catalogue)లో నిచ్చియున్నారు. దీనినే మల్లంపల్లి సోమశేఖర శర్మగారు మదరాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక

---

1. తెలుగు జానపద గేయ సాహిత్యము: పుట 207.

కొండొగారము వారు ప్రకటించిన 'కాటమరాజు కథ' పీఠికలో నిచ్చియున్నారు. ఇందు కాటమరాజు తన విస్తారమైన గోగణమును కడప, కర్నూలు మండలములో లంకమల,పాలకొండ, నల్లమల మొదలగు పర్వత ప్రదేశములందు మేపుకొనుచు, నట వర్షాభావము చేత కసపు లభింపమి నెల్లూరు మండలమునకు వచ్చి, నల్లసిద్ధి చోళమహారాజునకు పుల్లరిగా తమ మందలో పుట్టెడి కోడెథూడలను కొన్ని యిచ్చు నట్లు నిర్ణయించుకొని పశువులను మేపుకొనసాగెనని కలదు. ఈ స్థానిక చరిత్రలో యుద్ధకారణములు మూడు చెప్పబడినవి: 1. నెల్లూరు సీమలో గూడ క్షామము వ్యాపింపగా, కాటమరాజు తన గోవులకు బీళలో పచ్చిక సరిగా దొరకనందున నెల్లూరురాజ్యమందలి పంట పొలములనుగూడ మేపసాగెను. ఇది నల్లసిద్ధికి కోపకారణ మయ్యెను. 2. అరణ్యములోని క్రూరమృగములను యాదవులు వేటాడుచుండుట వలనను, వారి మందల విస్తార సంరంభమువలనను అరణ్యమం దలి మృగములు నశించి, మృగవధయే వృత్తిగాకల కిరాతకులకు జీవనభృతి కష్టమై,వారు కాటమరాజునందు ద్వేషులై యుండిరి. 3. ఇదికాక, నల్లసిద్ధి రాజు గారుంచుకొనిన బోగముదాని పెంపుడు చిలుకను కాటమరాజుపినతండ్రి పోలు రాజు బాణముతో గొట్టి చంపెను. ఈ విషయమును కిరాతు లామెతో చెప్పిరి. ఆమె మిక్కిలి కోపించి మృగములను వేటాడు మిషతో కాటమరాజుయొక్క ఆలమందను చంపుటని కిరాతులను ప్రోత్సహించెను. వారి చర్యలను గ్రహించి, కాటమరాజు గ్రుద్దై ఆ కిరాతులను చంపి, నల్లసిద్ధికి పుల్లరినిచ్చుట మానివేసెను.

ఇంకను కొన్ని చారిత్రక చరిత్రలలో కాటమరాజు విషయమున్నది. వానినిబట్టి యుద్ధము చిత్రభాను సంవత్సరమున జరిగినట్లు తెలియుచున్నది.

ఈ కాటమరాజు కథాచక్రమునకు సంబంధించిన విషయములు స్థానిక చరిత్రలలోనేకాక, నెల్లూరు మండలములోని కందుకూరుతాలూకా 'గుండ్లపాలెము' గ్రామములో, బ్రహ్మేశ్వరస్వామి ఆలయముదగ్గర ఒక శిలమీద చెక్కిన శాసన ములో గూడ స్పష్టముగా నున్నవి. ఈ శాసనమును బట్టర్వర్త్, వేణుగోపాల శెట్టిగార్లు సంపాదించి, "తమ నెల్లూరు మండల శాసనములు"—రెండవ సంపుట ములో ప్రకటించిరి. వీరు దీనిని క్రీ.శ. 1258-59 సంవత్సరమునకు చెందినదిగా ననుమానించిరి. ఇంచు వైశంపాయనుడు పరీక్షిత్తునకు చెప్పినట్లుగా యాదవ వంశమంతయు అభివర్ధింప బడుటయేకాక, కాటమరాజునకు నల్లసిద్ధితో తగవునకు

కారణము, యుద్ధకాలము మున్నగునవీ తెలుపబడినవి. ఈ శాసనము మొదటి ప్రక్క 55 పంక్తులు, రెండవప్రక్క 64 పంక్తులు, మూడవ ప్రక్క 42 పంక్తులు, నాల్గవప్రక్క 34 పంక్తులు గలవు. ఇది పైకి గద్యశాసనముగా కానవచ్చినను అచ్చటచ్చట కొన్ని పద్యములును గలవని తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారు నిరూపించియున్నారు. (చూ: వారి వ్యాసము కాటమరాజు కథ; ఆంధ్రపత్రిక, విజయ సంవత్సరాది సంచిక, 1953-54)

ఈ గుంట్లపాలెము శాసనములోని కథలో స్థానిక చరిత్రలోని కథవలె వివరములు లేవు. స్థానిక చరిత్రలలో నల్లసిద్ధికిని కాటమరాజునకు యుద్ధము చిత్రభాను సంవత్సరమున జరగినట్లుండగా, ఈ శాసనములో శాలివాహన శక వర్షంబులు 1170 అగు కాళయుక్తి సంవత్సరమున జరిగినట్లున్నది.[7] (అనగా క్రీ.శ. 1248).

కాటమరాజు యుద్ధవిషయము, ముఖ్యముగా ఖడ్గతిక్కన యుద్ధమట్టము, పట్టపురాణి క్రైఫీయతులో నున్నది. ఇందు కాటమరాజు కోడెదూడలను పుల్లరిగా నిచ్చుట కంగీకరించుట; యాదవులు మొదట అరణ్యమంచును పిమ్మట బీడు లందును పశువులను మేపుకొనుచు వర్షాభావముచే కసవు చాలక నెల్లూరురాజ్య ములోని పరిపొలములను గూడ మేపుట; ఖడ్గతిక్కన యుద్ధము చేసి పట్టపురాణి గ్రామ సమీపమున మరణించుట తెలుపబడినది.[8]

---

7. ఈ శకవర్షంబులనే శ్రీ హరి ఆదిశేషపుగారు క్రీస్తు శకముగా భ్రమించి కాటమరాజు యుద్ధము పల్నాటియుద్ధమునకన్న ముందు జరిగినదని తమ జానపద గేయ వాఙ్మయ పరిచయమున వ్రాసిరి. ఇది ప్రామాదికము. పల్నాటి యుద్ధము క్రీ.శ. 1181 ప్రాంతమున జరిగినదని పలువురు చారిత్రకులు నిర్ణయించినారు. కాటమరాజుయుద్ధము దీని తరువాత సుమారు వంద సంవత్సరములకు జరిగి యుండవలెను. కాటమరాజు చెలికాడు పద్మనాయడను వెలమ ఈ పీర గాథలలో తరచుగా పేర్కొనబడెను. ఇతడు పల్నాటి పాలకుడు. నలగామరాజాదులు హైహయ వంశస్థులు. ఈ హైహయవంశము తరువాత పద్మనాయకులు పల్నాటిరాజ్యము నాక్రమించిరి. ఈ విషయముకూడ కాటమరాజు కథలు పల్నాటి కథలకన్న అర్వాచీనములని ధ్రువపరచుచున్నది.

8. చూ. 'కాటమరాజు కథ'కు మల్లంపల్లివారు వ్రాసిన పీఠిక. పుటలు xviii, xix.

## ౬. ఓరుగంటి ప్రతాపుని కాలమే కాటమరాజుకాలము :-

గుండ్లపాలెము శాసనములో కాటమరాజు ఓరుగంటి ప్రతాపుని కాలము వాడని స్పష్టముగా నున్నది. రాజవంశ ప్రదీపిక ననుసరించి శ్రీకృష్ణుని మునిమనుమడగు వజ్రునితో ద్వాపరయుగ మంతమై ఆ వజ్రుని పుత్రుడగు ప్రతిబాహునితో కలియుగము ప్రారంభమైనది.

ఆ ప్రతిబాహునినుండి కాటమరాజు వరకును పదునేడుమంది యాదవరాజులున్నారు. "శ్రీకృష్ణుడు-ప్రద్యుమ్నుడు-అనిరుద్ధుడు-వజ్రుడు-ప్రతిబాహుడు-సుబాహుడు-ఉగ్రసేనుడు-శృతసేనుడు-ఉపనందుడు - అమృతాంభోజుడు-విజయాంభోజుడు-కనకాంభోజుడు-గజాంభోజుడు-రాయాంభోజుడురత్నాంభోజుడు-వీరవిజయుడు-పద్మరాజు-కూర్మరాజు-సింహాద్రిరాజు - గంగురాజు - వలరాజు-పెద్దిరాజు-కాటమరాజు." ఈ వరుసలోని విజయాంభోజునినుండి కాటమరాజువరకును గల రాజన్యుల కాలములు గుండ్లపాలెము శాసనములో తులనాత్మకముగా నిరూపింపబడినవి. ఒక్కొక్క రాజు ఎన్నేండ్లు పాలించెనో కూడ చెప్పబడినది. ఇందు కాటమరాజు ఓరుగంటి ప్రతాపుని కాలమున ముప్పదిరెండు సంవత్సరములు రాజ్యముచేసి, లింగాలకొండ, ఎట్టడడ్డపాడులో నల్లసిద్ధిరాజుతో యుద్ధముచేసి మరణించినట్లుగా నీశాసనములో స్పష్టముగా నున్నది. కాటమరాజు యుద్ధమున మరణించునాటికి కలియుగము చొచ్చి 3965 సంవత్సరములై నదని ఈ శాసనము నిరూపించుచున్నది.

"..... కలియుగాబ్దాः సూద్రికిరాజు కాలమున విజయాంబోజాబ్దాः ౫౩౦ కనకాంబోజాబ్దాः ౪౯౦ విక్రమార్కుని కాలమున గజయాంబోజాబ్దాः ౪౭౦ రాయాంబోజాబ్దాः ౪౨౦ రత్నాంబోజాబ్దాः ౪౦౨ వీరజయరాజాబ్దాः ౩౯౦ శాలివాహనుని కాలమున పద్మనరాజాబ్దాः ౩౫౪ శ్రీకూర్మరాజాబ్దాः ౩౪౦ భోజరాజుకాలమున సింహాద్రిరాజాబ్దాः ౩౦౦ చోడానికాలమున వల్లురాజాబ్దాः ౧౯౫ పోలురాజాబ్దాः ౮౨ వోరుగంటి ప్రతాపుని కాలమున కాటమరాజు ౩౨ రాజ్యం సేసి లింగాలకొండ యల్రగడ్డపాటను నల్లసిద్ధిరాజుంగూడి యుద్ధంబు సేసి బడుగులవారు చనిపొయ్యే నాటికి కలియుగం చొచ్చి ౩౯౬౫ యేండ్లాయను ....."[9]

---

9. గుండ్లపాలెము శిలాశాసనము, రెండవప్రక్క, పంక్తులు 82 మొదలు 44 వరకును.

ఇందు ప్రసక్తమైన 'ఓరుగంటి ప్రతాపుడు' ఎవరో తెలిసికొనినచో కాటమ రాజుకాలము తెలియును. ఓరుగల్లురాజ్యము నేలిన కాకతీయవంశములో ఇద్దరు ప్రతాపరుద్రులు కలరని చెప్పుట వాడుక.కాని ఇది చాల తప్పువాడుక. ఈ కాకతీయ వంశమ్మపై సమగ్ర పరిశోధన చేసిన ఆంధ్ర చారిత్రక విద్వాంసులు డా. మారేమండ రామారావుగారు తెల్పియున్నారు. వాడుకలోనున్న మొదటి ప్రతాపరుద్రుడు 'రుద్రదేవుడు'. ఇతని కాలము క్రీ. శ. 1158-1196. పల్నాటి యుద్ధము ఈతని కాలమున జరిగినది. కాబమరాజింత ప్రాచీనుడు కాడు. ఈ రుద్రదేవునకు 'రుద్రదేవ మహారాజు' అను పేరు శాసనములలో కానవచ్చు చున్నది కాని, 'ప్రతాపరుద్రు'డను నామమెచ్చటను లేదని రామారావుగారు నిరూ పించినారు. ఇక వాడుకలో రెండవ ప్రతాపరుద్రుడుగా నున్నవాడే అసలు ప్రతాపరుద్రుడు. ఇతని పాలనాకాలము క్రీ.శ. 1296-1323. ఇతడు రుద్రమ దేవి దౌహిత్రుడు. రుద్రమదేవికాలము క్రీ.శ. 1262-1296. ఈ ప్రతాపరుద్రుడు 1296 లో రాజ్యమునకు వచ్చినను, 1280 నుండియు యువరాజుగా నుండి, తిరుగుబాట్లు చేయుచున్న సామంతరాజుల నణచుటలో రుద్రమదేవికి తోడ్పడు చుండెను. కాబట్టి క్రీ.శ. 1280 నుండియు ఈ ప్రతాపరుద్రునకు కాకతీయ రాజకీయ వ్యవహారములతో మిక్కిలి పరిచయముండెను. కావున కాటమరాజు కూడా క్రీ.శ. 1280-1328 మధ్యకాలమున ఉండియుండును. పై శాసనము క్రీ.శ.1258-59 నాటిదికాగా, 1280 నాటి ప్రతాపరుద్రుని ప్రశంస దానిలో ఉండుట అసంబద్ధముకదా! కాని గుండ్లపాలెముయొక్క కాలము నిర్ధరించిచెప్పినది కాదు. దాని పరిష్కర్తలు త్రీయుతులు ఐట్టర్వర్క్, వేణుగోపాలకెట్టిగారలు, శాసనకాలమును క్రీ.శ. 1258-59 అని వ్రాసి, దాని తర్వాత నొక ప్రస్తావన మాత్రమే నుంచిరి. మల్లంపల్లివారు ఈ గుండ్లపాలెముశాసనమును తప్పులతడక యనిరి. కావున దీని ప్రాచీనతను అంగీకరింపలేము. ఇది ప్రతాపరుద్రుని కాల మునకు తరువాతిదియై యుండును. ఈ గుండ్లపాలెముశాసనము 28-10-1483 నాటిదని దేవతపల్లి వెంకటకృష్ణారెడ్డిగారును (భారతి, మే, 1965); 15 వ శతాబ్ది ఉత్తరభాగమునకు చెందినదని ఆరుద్రగారును (భారతి, డిసెంబర్,1960) క్రీ.శ. 1632-1672 మధ్యకాలమునకు చెందినదని మల్లంపల్లివారును (కాటమ రాజు కథ, పీఠిక) భావించినారు.

boox

ఈ గుండ్లపాలెము శాసనము మూడవ ప్రక్కకూడ పుల్లరి ఒడంబడిక, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటప్రతాపరుద్రుని కాలముననే జరిగినట్లు మరొ చెప్పబడినది-: కాటమరాజు కథేతివృత్తమంతయు ఇందు స్పష్టముగానున్నది. "(అ) రుంటలకోన అమరవతి సింహాసె యెలమంచ్చి యేలెను వల్లురాజులె ఆలవల్లపురము అచట కొన్నాళ్లు అడిదెవిజేలెను ఆలు పోలురాజు ప్రతాపునికాలమున యెదుకలాత్మజులు దనుముకొండ్డ మందలుడ, పినయెర్ప పెదయెర్ప యేఁగగ యెర్పలకు అనావ్రిష్టి దాంకి ధేనువులకు మేంతలేదని రాజున్ పద్మనాధుండున్ వివరించ్చుకొని ధేనువులున్ దాకు కదిలిరి పొంకనాడు సిద్ధిరాజుకు పుల్లరి వొడంబడి భూమి చొచ్చి మేపిరి మెపుత నలనన్న ధేనువులుం దాను మరిలి దినసిధుల మీందం గదలి వచ్చి పెన్నవెంట విడిసిరి. నలసిద్ధివారు యెద్దుల యెసిరి ఆదవుల వందను ఆండం తరుచాయ అడవుల వంక్క రంతువదె నెల్లూర ధేనువులుం దారు వదిలి యరగడ్డపాట నిలిచెను నలసిద్ధిరాయభారి పుల్లరికి వచ్చెను,వట్టించి రాయభారిసి పుల్లరిలేదు పొమ్మునిరి లేదుపొమ్మంచేను నెల్లూరి నలసిద్ధిరాజు యరగడ్డపాటికి యెత్తివచ్చెను....."[10] కాబట్టి కాటమరాజు కాకతీయ ప్రతాపరుద్రుని కాలము వాడనుట నిస్సంశయము. వీరగాథలును ఈవిషయమును బలపరుచుచున్నవి.

కాటమరాజు కథాచక్రములోని కరియావులరాజు కథలో ప్రతాపరుద్రుని ప్రసక్తి పలుతావులందు వచ్చినది. అయితమరాజు 'పల్లికొండ, పుత్తమరాజు, కరియావులరాజు, పుల్లావుల కేశవయ్య మొదలగు యాదవవీరులు ఓరుగల్లులో జరగు శంభుని తిరునాళ్ళకు పోయిరి. అప్పుడు ప్రతాపరుద్రుడు వారి కెదురేగి ఆహ్వానించినట్లుగా నాకు లభించిన తాళపత్ర గ్రంథమున కలదు:

"ఎల్లచేనుగమీద రైతాంగ మాయెను పతాబ్భిరుద్రుడు
పుట్టకోట బైటకి భూపతి యెదురేగి వచ్చెను
సాధండ పాలకీలు తగ్గించినారు
పరపేనిగను డిగెను పతాబ్భిరుద్రుండు
స్థిరమందులవారు దిగిరి పాలకలు

---

10. గుండ్లపాలెము శిలాశాసనము, మూడవప్రక్క, పంక్తులు 20-42.



6)

బముకాదీణము పరపించి చదురు ఏరుపరచి
వారిచేతి తాంబూలము వీరంపు కొనిరి
అంతట పతాబ్బిరుద్రుడు ఆడె నొకమాట
మీరున్ను మేమున్ను గోత్రదాయాదులము
అవుల పోలురాజు మాకు అయ్య గావలెను
అయితమరాజు మాకన్న గావలెను
స్థిరమందుల పల్లికొండ మాకు బావ గావలెను
పుత్తమరాజు మాకు మరది కావలెను
అని వరుసక్రమాలు అటు దెల్సుకోని
సౌధంధ పాలకీలు తర్పిచ్చుకోని
వోరుగంటి పట్నానకి వచ్చిరి రాజులు"[1]

ఈ కరియావులరాజుకథలో వోరుగంటి ప్రతాపరుద్రునకును, యాదవ రాజులకును ఒరిగిన అనేక సంఘర్షణలు చిత్రింపబడినవి. ప్రతాపరుద్రుడు యాదవ రాజులను చంపుటకు విషాన్నము పెట్టుసుకత్తులతమ్ములు ఏర్పాటుచేయుట; మొండి గుఱ్ఱమును స్వారి చేయుడని కోరుట. అయితరాజులు పుత్తమరాజును విష్ణుస్వరూపగు పల్లికొండసమాయమున ఈ ఉపద్రవములనన్నిటిని సురక్షితముగా దాటుచురు. కరియావులరాజు ప్రతాపరుద్రుని సేనాధిపతి యగు బేతాలుని తో-ద్వంద్వయుద్ధము చేసి అతని బిరుదుంన్నియును గైకొనుట ఈ వీరగాథలోని ప్రధాన ఇతివృత్తము. "బేతాలుడు" లేక "బేతాంరెడ్డి" కాకతీయ ప్రతాపరుద్రుని సైన్యాధ్యక్షుడనుట చారిత్రక సత్యము. వేదమువారి నాటకమున కూడ ఈ బేతాలుని ప్రసక్తి యుండుట గమనింప దగినది. కావున కాటమరాజు కాకతీయ ప్రతాపరుద్రుని కాలము వాడని ఈ వీరగాథయును సాక్ష్యమిచ్చుచున్నది. "ఉప్పిన్నవాడ కథ" అను వీరగాథలో కూడా ప్రతాపరుద్రుని ప్రసక్తి యున్నది. నాకు కృష్ణామండలమున లభించిన ఈ కథయొక్క తాళపత్ర ప్రతిలో ఈక్రింది భేదముగా నున్నది:

---

1. కరియావులరాజు కథ, - పెదకందివల్లె తాళపత్ర ప్రతి, ఆకులు 2,8.

"అవేళ ఓరుగంటి ప్రతాపరుద్రుండు పంపిన పరిచారకులును"
(పత్రము 26)

"అందుకు ప్రతాపరుద్రుండును మహా సంతోషించి యిట్లగని పలికె
ఓయీ గొల్లరాజా! ఇప్పటి వారిలోకి
నీవు భక్తుండ వైతివి ఆ నీలకంఠునికి
మెచ్చితినోలు గొల్లరాజుకి ఇచ్చెను పచ్చల పల్లకి
ఆ ప్రతాపరుద్రుని మాట రాజు మనసుకు దెచ్చుకోని
గొల్లరాజు పొడవమన్న మాట విని సిద్ధిరాజు పొలపొల పొక్కెను"
(పత్రము 27)

కాబట్టి,కాటమరాజు కాకతీయ ప్రతాపరుద్రునకు సమకాలికు డనుటలో సందేహము లేదు. శ్రీపాద గోపాల కృష్ణమూ ర్తిగారు కాటమరాజు కాకతీయ గణపతిదేవుని కాలమువాడనిరి [12]; కాని దీనిని ఏ ప్రమాణముతో చెప్పిరో తెలియకున్నది.

6. మనుమసిద్ధి – నల్లసిద్ధి – ఖడ్గతిక్కన :–

పల్నాటి యుద్ధమునకు శైవ,వైష్ణవ మత భేదములు కారణములను దుర భిప్రాయము వ్యాపించినట్లుగనే, కాటమరాజుతో యుద్ధము చేసిన రాజు 'నెల్లూరు మనుమసిద్ధి' అని ఒకతప్పుడు ప్రచారము తెలుగుదేశమున కొనసాగుచున్నది. కాటమరాజునకును మనుమసిద్ధికిని ఎట్టి సంబంధమును లేదు. కాటమరాజు కథా చక్రమున గల ముప్పది రెండు కథలలోను ఏ ఒక్క కథయందును మనుమసిద్ధి ప్రసక్తి లేదు. కాటమరాజుతో పోరినది నల్లసిద్ధి రాజు; అతని తమ్ములు పాప

12. " ... ఇక దక్షిణమున గణపతి దేవుని సమకాలికుడగు నల్లసిద్ధి ఎట్టి గడ్డపాటి పోట్లాటలో చచ్చిపోయినాడు. విజయుడైన కాటమరాజు కథ ఈ పేరితో మాత్రమే కాక భట్టు రాయబారము, కోటపాటి తాటివృక్షం తెచ్చేకథ, వల్లురాజు యుద్ధము,ఆగుమంచి కథ వంటి అనేక రూపాలుగా వచ్చింది."—కిన్నెర, డిసెంబర్, 1953, పుట 555

సీద్ధి, ఎట్టసిద్ధి, కొండిక సిద్ధి, కొమార సిద్ధిరాజులని పెరగాథలలో నున్నది. ఈ నల్లసిద్ధి రాజెవరో నిరూపించుట చారిత్రకుల పని. యశోదా దేవిగారు మునుమసిద్ధి కిని, నల్లసిద్ధికిని అభేదమును పాటించిరి. మల్లంపల్లివారు మునుమసిద్ధి తిక్కన కొడుకు నల్లసిద్ధి యనిరి.


కాటమరాజు కథాచక్రమున 'నల్లసిద్ధి' రాజు,' 'భద్దతిక్కన' లేక 'రణ తిక్కన' (పట్టపురాణి ఖైఫీయతులో నితనికి 'కార్య తిక్కన' అని మరియొక పేరు కానవచ్చుచున్నది) ఈ ఇరువురును ప్రసిద్ధ చారిత్రక వ్యక్తులు. నల్లసిద్ధి పల్లవ రాజని, ముక్కంటి సంతతివాడని, భారద్వాజ గోత్రుడని, సూర్యవంశపు రాజని, 'భట్టు రాయబార'మను పేరగాథలోనున్నది ఈ ముక్కంటి పల్లవుడు, ధరణికోట అమరలింగమునకు ఒక బ్రాహ్మణ కన్యవలన పుట్టింపబడ్డాడు. (చూ. మదరాసు ప్రా. లి. గ్రం. వారి కాటమరాజు కథ, పుట 16గి) నెల్లూరు జిల్లా తల్పిగిరి ఖైఫీయతులో త్రిలోచనుడను పల్లవరాజు బ్రాహ్మణకన్యకు జన్మించినట్లున్నది.(అసలు ఈ పల్లవరాజు ఎంచకును బ్రాహ్మణుడనియు, వానిమూలపురుషుడు అశ్వత్థామ సంతతి వారనియు, చారిత్రకులలో ఒక సిద్ధాంతమున్నది ) ఈ త్రిలోచన పల్లవుని గురించిన గాథ అనేకములు కడప, కర్నూలు, నల్లూరు, గుంటూరు కృష్ణా మండలముల స్థానిక చరిత్రల వలన తెలియుచున్నది. వీనిలో ఒకదు రెండు కాల చోళునిసమకాలికునిగా నున్నాడు.కాటమరాజు కథలలో చెప్పబడిన ముక్కంటి పల్లవుడును, ఈ స్థానిక చరిత్రలలోని త్రిలోచన పల్లవుడును ఒక్కడని నిస్సంశయముగా చెప్పవచ్చును. కాని పల్లవరాజుల శాసనములలో మాత్రము ఇటని పేరు కానవచ్చుట లేదు.పల్లవులు భారద్వాజస గోత్రులైనను సూర్య వంశోద్భవులు మాత్రము కారు.

"ముక్కంటిని గురించిన విశేషములు కాటమరాజు కథలో' తెలుపబడ లేదు" అని మల్లంపల్లివారు వాపోయినారు. (చూ. కాటమరాజు కథ, పీఠిక, పుట xxiv) కాని ఇది సరికాదు. మల్లంపల్లివారికి తెలిసిన కాటమరాజుకథలు మూడు నాలుగు మాత్రమే. నాకు లభించిన 'పోలిరాజు కథ' (లేక శివపురాణము)అను తాళపత్ర గ్రంథములో ఈ ముక్కంటి పుట్టుపూర్వోత్తరములను చెప్పుటకు అంతర్గాథ చాటువ కలదు. దీనికి 'ముక్కంటి చాటువ' లేక 'బ్రాహ్మణ చాటువ' అని పేరు.

స్థానిక చరిత్రల ననుసరించి నల్ల సిద్ధిరాజు చోళకులజుడు. సూర్య వంశోద్భవుడు. శాసనములనుబట్టి ఈ తెలుగుచోళులు కాశ్యప గోత్రులు. కరికాల చోళుని సంతతివారు. ఖడ్గతిక్కన చోళుల కొలువులోని వాడేకాని పల్లవుల కొలువులో నుండిన వాడు కాదు. ఖడ్గతిక్కన, అతని తండ్రి సిద్ధన, సోదరులు భాస్కర, కేతనలు, పినతండ్రియగు కొమ్మన కుమారుడైన తిక్కన-వీరందరును నెల్లూరును పాలించిన చోళరాజుల కొలువు లోని వారే; కావున వీరగాథా రచయిత నల్ల సిద్ధిని పల్లవరాజనుట పొరపాటు. ఈ తెలుగుచోళులు మొదట పల్లవుల సామంతులనుటలో మాత్రము సందేహము లేదు. గణపతిదేవుని కాలమునుండి కాకతీయ సామంతులు. నేటినఅకును లభించు చున్న నెల్లూరు తెలుగుచోళుల శాసనములనుబట్టి చారిత్రకులు వారి వంశక్రమము నిట్లు చూపిరి:


(చూ: ప్రక్కపుట)

శ్రీమతి వారణాసి యశోదాదేవిగారు నెల్లూరు తెలుగు చోళుల కాలమును చక్కగా నిచ్చిరి కాని వంశక్రమమున కొందరు రాజులను విస్మరించిరి. మూడవ మనుమసిద్ధికిని నల్లసిద్ధికిని అభేదము పాటించిరి. ఇదిసరికాదు. మూడవ మనుమ సిద్ధికి గల ముగ్గురు పుత్రులలో ద్వితీయ పుత్రుడు నల్లసిద్ధి. ఇతడే కాటమరాజు ప్రత్యర్థి. మనుమ గండ గోపాలుడు మనుమసిద్ధికి పుత్రుడనుటయు సరికాదు. ఇతడు నల్లసిద్ధి కుమారుడు. మనుమసిద్ధికి మనుమడు. 'ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట'కో సి మనుమ గండ గోపాలుడును పాల్గొనినాడు. నల్లసిద్ధియు, మనుమ గండ గోపాలుడును మనుమసిద్ధికి పుత్ర పౌత్రులను విషయము గుంటూరుజిల్లా నర్సా రావుపేట శాసనములో స్పష్టముగా నున్నది: (చూ. భారతి, జూలై 1966, కల గూరగంప)




## నెల్లూరి తెలుగు చోళుల వంశక్రమము

శ్రీమతి వారణాసి యశోదాదేవిగారు:- 1947 (J.A.H.R.S., Vol xxiii : PP 61-114) లో నెల్లూరి తెలుగుచోళుల వంశక్రమము ఈ క్రింది విధముగా జూపిరి.



యశోదాదేవిగారిచ్చిన వంశక్రమములో తెలుగువిద్య తరువాత 'దాయ భీమ' అను నతడును రెండవ మనుమసిద్ధికి అగ్రజుడగు నల్ల సిద్ధియును, మూడవ మనుమసిద్ధియొక్క ద్వితీయ తృతీయ పుత్రులగు 'నల్లసిద్ధి, గోపినాథ' అను వారును సూచింపబడలేదు. ఈ లోపముల నన్నిటిని మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు పూరించిరి. శర్మగారు నెల్లూరు తెలుగు చోళుల వంశక్రమము నీ క్రింది విధముగా చూపిరి:-

కీ.శే. మల్లంపల్లి సోమశేఖర శర్మగారు–1953 (కాటమరాజు కథ, పీఠిక, పుట xxvii)



ఈ వంశపృషముకో ముగ్గురు మన్మసిద్ధి రాజులున్నారు. వీరిలోనే మన్మసిద్ధి రాజు కాటమరాజుతో యుద్ధము చేసెనో పరిశీలింపవలసి యున్నది. 1966 మార్చినెల భారతిలో దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారిచ్చిన నెల్లూరు చోడవంశము పై దానికన్న కొంచెము భిన్నముగ నున్నది.

దేవరపల్లివారు రెండవ మన్మసిద్ధియొక్క తండ్రిని ఎబ్బసిద్ధినా గాక రాజేంద్రచోడునిగా పేర్కొనిరి. బహుశా దివిగారు 'విజయ గండ గోపాల' నామము మూడవ మన్మసిద్ధి నామాంతరమో లేక ఆ మూడవ మన్మసిద్ధి సోదరుని నామమో తెల్సుకొనలేకపోయిరి. దేవరపల్లివారు తెలుగు చోళుల శాసనములలో చాల తఱుచుగా కానగను గండగోపాల శబ్దముల కొక చక్కని సమన్వయము సాధించిరి.

దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారు: 1965 [భారతి, మార్చి, 1965,పుట 78]


వీరు క్రీ.శ. 1214 నాటి దూబగుంట శాసనమును 1257 నాటి నంద లూరు శాసనమును, నరసరావుపేట శాసనమును ఆధారముగా జేసికొని నెల్లూరు చోడవంశ క్రమము ఈ క్రింది విధముగా నిర్మించిరి :

(చూ : ఎదుటి పుట)

ఖడ్గతిక్కన తండ్రియగు సిద్ధన చోడతిక్కన్న పాలిని ప్రధానమంత్రి. నెల్లూరి రాజ్యముపైసేవణసైన్యముదండెత్తి వచ్చినపుడు ఖడ్గతిక్కనకుమారుడును, సిద్ధనద్వితీయపుత్రుడును అగు 'బాచడు' అను 'భాస్కరమంత్రి' ఎదుర్కొని యుద్ధము చేసి ఆ సైన్యమును సంహరించెనని కేతన దశకుమార చరిత్రలోని పద్యమువలన తెలియుచున్నది.[13] ఈ సేవణ దేశాధీశ్వరుడగు సింఘణదేవుని పరిపాలనా కాలము క్రీ.శ. 1210-1247 కావున ఖడ్గతిక్కనయు ఆకాలమువాడు

---

13. "ఉరవడి నుగ్రసేవణ పయోనిధి బాడబవహ్ని చాడ్పునన్
దరికొని కుంభజున్మ క్రియ ద్రాగి రమృషితినాథు మాడ్కి న
చ్చెరువుగ నింక జేసెనని చెప్పు జనప్రకరంబు విక్రమా
భరణుని సిద్ధనార్యసుతు బాచని నన్నన గంధవారణున్"


రాజేంద్ర చోడ
మన్మసిద్ధి
తంగదేవరాజు క్రీ.శ. 1214
తిక్కరాజు క్రీ.శ. 1282
(?) విజయాదిత్యరాజు
ఇమ్మడి గండ గోపాలుడు
క్రీ శ. 1260
(?) తిక్కరాజు
వీర గండ గోపాలుడు
క్రీ.శ. 1258
మన్మసిద్ధి
గండ గోపాలుడు
క్రీ.శ. 1257-63
తిక్కరాజు
నల్లసిద్ధి
మన్మ గండ గోపాలుడు
క్రీ.శ. 1297

కాచలేను. (భాస్కర మంత్రి క్రీ.శ. 1275-77 ప్రాంతమువాడని వేంకటప్పని వెంకటకృష్ణారెడ్డిగారి భావన) చోడ తిక్కరాజు కుమారుడగు మనుమసిద్ధి శాసనములతో మనకు పని లేదు. క్రీ.శ. 1250 సంవత్సరమునకు పెండిమ నుండి నల్లసిద్ధి చెప్పు శాసనములు కొన్ని లభించుచున్నవి. వాని ఆ నల్లసిద్ధి వాంఛపుర ప్రాంత ముపాడు. నెల్లూరి నేలిన నల్లసిద్ధియే మనకు ప్రస్తుతుడు. వాపూరి పల్లవ నల్ల సిద్ధితో మనకు పనిలేదు. కాని ఆచార్య రూ శేషుంత రావుగారు వారిని సామంతులైన ఈ తెలుగుచోళుల రాజ్యము చిత్తూరు మండలము కలదని చెప్పుచున్నారు. కాంచీనగరమునుకూడ నెల్లూరి రాజులుదోని పాలించిరనే రామారావుగారి అభిప్రాయము. చోడ తిక్కరాజును అతని పుత్రుడగు మనుమసిద్ధి, నెల్లూరు కాంచీపురములను రెండింటిని పాలించిరని వీరు వ్రాసిరి. "తిక్కరాజునకు పిదప నెల్లూరు, కాంచీనగరములను పాలించినవాడు అతని కుమారుడగు మనుమసిద్ధ దేవచోళుడు" (తెలుగు విజ్ఞాన సర్వస్వము, మూడవ సంపుటము, పుట 281). పాండ్యులనేక పర్యాయములు ఈ వాంఛీపురము వ్యాప మింపగా, కాకతీయులు వచ్చి తెలుగుచోళులను పూర్తి పరిచిరి. అట్లు తెలుగు చోళులు మిక్కిలి దక్షిణ ప్రాంతమున కాంచీపురమును పాలించుటచేతనే గాథాకర్త వీరిని ప్లవరాజులని సంబోధించి యుండును.

సిద్ధన కొలిచిన చోడ తిక్కరాజు శాసనములు క్రీ.శ. 1209-10 నుండి కానవచ్చుచున్నవి. చోడ తిక్కరాజు కుమారుడగు మనుమసిద్ధి శాసనములు క్రీ.శ. 1249-50 నుండి లభించుచున్నవి. కాబట్టి చోడ తిక్కరాజుకాలము క్రీ.శ. 1209-1249 అని చెప్పవచ్చును. ఇదియే సిద్ధన కాలము. కావున సిద్ధన కుమారుడగు ఖడ్గతిక్కన 13వ శతాబ్దము వాడని నిస్సంశయముగా చెప్పవచ్చును. క్రీ.శ.1258లో సుందరపాండ్యుడు నెల్లూరి రాజ్యముపై దండెత్తి చోడ తిక్కరాజును చంపెనని ఆచార్య మారేమండ రామారావుగారు తెలుపుచున్నారు. అందుచే చోడతిక్కని కాలము క్రీ.శ. 1209-1258 అని చెప్పవచ్చును.

సిద్ధన చోడతిక్కరాజుకడ ప్రధానమంత్రిగా నుండగా అతని పుత్రులు ఖడ్గతిక్కన, బాచడు అనువారు సైన్యాధ్యక్షులుగా ఉండిరని తెలియుచున్నది. చోడతిక్కరాజు మనుమసిద్ధి రాజ్యమునకు రాగ, కవితిక్కన ప్రధానమంత్రి యయ్యెను; ఖడ్గతిక్కన సైన్యాధ్యక్షుడుగా నుండెను. నిర్వచనోత్తర రామాయణ మున మనుమసిద్ధిని స్మరించిన కవితిక్కన మహాభారతమున అతనిని విస్మరించి

నాడు. అనగా తిక్కన భారతరచనా కాలమునాటికి మనుమసిద్ధి చనిపోయినాడు. ఇతని మరణముతో కవితిక్కన మంత్రిపదవిని త్యజించి, యజ్ఞముచేసి, సోమయాజియై మహాభారత రచనకు ఉపక్రమించెనని సాహిత్య విమర్శకులు చెప్పుచుందురు. మనుమసిద్ధి మరణానంతరము అతని పుత్రుడు నల్లసిద్ధి రాజయ్యెను (ఇది క్రీ.శ. 1290లో జరిగియుండును). కవితిక్కన మంత్రిపదవిని త్యజించుటచే ఖడ్గతిక్కన సైన్యాధ్యక్ష పదవితోపాటు మంత్రిపదవినిగూడ నిర్వహించెనని నా అభిప్రాయము. దీనికి కాటమరాజుకథలలో పెక్కు సాక్ష్యము లున్నవి :

"మనుజేశు నలసిద్ధి మంత్రియైనట్టి
కరుణాకటాక్షుండు గాంభీర్య ఘనుడు
స్థిరకీర్తి యగునట్టి తిక్కన పొగడ"[14]

యుద్ధమునకు వివిధ రాజన్యులను ఆహ్వానించుచు సిద్ధన కుమారుడగు తిక్కనయే లేఖలు వ్రాసినట్లు 'ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట'లో గలదు. ఇది ప్రధాన మంత్రి చేయపని.

"సిద్ధన్న తిక్కన్న శీఘ్రమే పిలిచి
లేఖలుద్దగిరికి లిఖియించు మనెను
కోట్ల పర్యంతము కూడును దండు
చిట్లు వ్రాయించుమీ శీఘ్రాన తిక్కఁ
... ... ... ... ... ...
అనిన తిక్కనమంత్రి యన్నిదిక్కులకుఁ
గడు వేగమునఁ బంపెఁ గమ్మ రమ్మనుచు"[15]

ఇట్లు పదానమంత్రి బాధ్యతలను నిర్వహించిన సిద్ధనతిక్కనయే, మరల చల్లవారి దండును జూచి భయపడుచున్న నల్లసిద్ధిరాజుతో సైన్యాధ్యక్షునివలె పౌరుషవాక్యములాడును :

పల్లవ నల్లసిద్ధి పట్టాభిరామ :
చల్లవారిని జూచి సన్నుతించకుము

---

14. భట్టు రాయబారము, కాటమరాజు కథ అనుబంధము, పుట 159.
15. కాటమరాజుకథ, పుట 10.

మనముందు వారెంత మూలబలు గాదు
చల్లవారెంత? యీ సైన్యం బదెంత?
యాదవ బలమది యంతయు నెంత?
ఓ సిద్ధిరాజ! నే నొకడనే పోయి
సమయించి చత్తును శత్రుసైన్యంబు
గహ్వరంబున రాజు గర్జించినట్లు
చల్లవారందఱిని సమయించి చత్తుఁ
జక్కగా నటుకుము సమరంబులోను
పల్లవాధిప! రాజ! పంపుము నన్ను."[16].

లేఖలు వ్రాయుటలో మంత్రిగా వ్యవహరించిన ఖడ్గతిక్కనయే. ఇట్లు మరల సైన్యాధ్యక్షుడుగా ప్రత్యక్షమగుచున్నాడు. కాబట్టి మనుమసిద్ధి కాలమున వేగల సైన్యాధిపతిగా నున్న ఖడ్గతిక్కన, నల్లసిద్ధి కాలమున ప్రధానమంత్రి పదవిని గూడ నిర్వహించెనని ఊహించుట కవకాశ మున్నది.

చోడతిక్కరాజును ఖడ్గతిక్కన తండ్రియగు సిద్ధనమంత్రియు ఒకరనరు వారు. చోడతిక్కన పుత్రుడగు మనుమసిద్ధియు, కవితిక్కన, బమ్మెరపోతన, కాచనలు రెండవ తరమువారు. నల్లసిద్ధి మూడవ తరము వాడు. వెంకమతరము లోనున్న ఖడ్గతిక్కనయే మరల మూడవ తరమున కూడ మంత్రి పదవిని పదవుల నిర్వహించియుండునా అని అనుమానము వచ్చుట సహజము. ఈ ఖడ్గతిక్కన, మనుమసిద్ధికి మంత్రిగానున్న కవితిక్కనకు పెదతండ్రి కుమారుడగుటచే ఈ యనుమానము మరింత బలపడుచున్నది. పెదతండ్రికుమారుడగుటచే ఈ ఖడ్గతిక్కన, కవితిక్కనకంటె వయసులో పెద్దవాడై యుండునని ఈ సంశయాస్పదుల నమ్మకము. మల్లంపల్లి సోమశేఖరశర్మగారు మనుమసిద్ధి కుమారుడగు నల్లసిద్ధియే కాటమరాజునకు సమకాలికుడని యొక్కపక్క నిర్ణయించి యు పై అనుమానమునే దానిని మరల కొట్టివేసిరి చూడుడు :

"చోడతిక్క భూపతియు, అతని కుమారుడు మనుమసిద్ధ భూనాథుడును క్రీ.శ.1209-10, 1249-50 సంవత్సరములనుండి పాలించినట్లు వారి

16. కాటమరాజుకథ, పుటలు 15, 16.

శాసనములవలనఁ దెలియుచున్నట్లిదివఱకే చెప్పఁబడినది. అట్లైనచో కాటమరాజు కథలోని నల్లసిద్ధి, మనుమసిద్ధి ద్వితీయపుత్రుఁడైనఁ గావలెను; లేదా చోడతిక్కరాజు పెదతండ్రియో, పెదతాతయోయైన నల్లసిద్ధియైనఁ గావలెను. ఖడ్గతిక్కన తండ్రియైన సిద్ధనామాత్యుఁడు చోడతిక్కరాజుమంత్రియైనప్పుడు, ఖడ్గతిక్కన చోడతిక్కరాజు పూర్వులైన నల్లసిద్ధి భూవరుల యొద్దనుండుట యసంభవము. మనుమ గండ గోపాలుఁడు క్రీ.శ. 1297 ప్రాంతమున నున్నవాడగుటచేత అతని తండ్రియు, చోడతిక్కభూపతిమనుమడును అయిన నల్లసిద్ధిరాజు క్రీ శ. 1270-1275 ప్రాంతమున నుండవలెను. కాని, కవితిక్కనపెదతండ్రి కుమారుడయిన ఖడ్గతిక్కన, మనుమసిద్ధి కుమారుఁడైన నల్లసిద్ధికి మంత్రి యగునా యని సంశయము''.[17]

ఈ సంశయము నిరాధారమైనదనియు, అనావశ్యకమనియు నిరూపించుటకు నేను రెండు ప్రధాన కారణములను చూపుచున్నాను. అందొకటి చారిత్రకమైనది; రెండవది లోకజ్ఞాన సంబంధమైనది. మనుమసిద్ధి కాలానుగుణముగా మరణించినచో ఆతని తరములోనున్న ఖడ్గతిక్కన్న తరువాతితరమున మంత్రిత్వ సైన్యాధ్యక్ష పదవులను నిర్వహించుట కవకాశము లేదు కాని, మనుమసిద్ధి యుద్ధమున అకాల మరణము నొందినాడు. ఇది క్రీ. శ. 1290 ప్రాంతమున రుద్రమదేవికాలమున జరిగినది. ఈ మనుమసిద్ధి దుర్మరణమునకు కారకుడు ఓరుగంటి ప్రతాపరుద్రుడు. మనుమసిద్ధి మొదటినుండియు కాకతీయ సామంతుడు. ఒకప్పుడు పాండ్యులచే రాజ్యము కోల్పోయి, గణపతిదేవుని దయవలన మరల పొందినాడు. కవితిక్కన గణపతిదేవుని దర్శించి, తన భారతమును వినిపించి మనుమసిద్ధికి రాజ్య మిప్పించినట్లుగా జనశ్రుతియు గలదు. (రుద్రమదేవిపాలనా కాలమున గణపతిదేవు డుండునా అని సంశయింప పనిలేదు. రాజ్య వ్యవహారములను రుద్రమదేవి చూచుకొనుచుండగా, 'కృష్ణా, రామా' యనుకొనుచు భారతాది గ్రంథములయందాసక్తుడై వృద్ధునిగా గణపతిదేవు డుండుటలో అసంభవ మేమియును లేదు.) ఇది క్రీ. శ. 1260 లో జరిగినది. 1262 లో గణపతిదేవుడు మరణించెను. 1290 ప్రాంతమున మనుమసిద్ధి

---

17. కాటమరాజు కథ, పీఠిక, పుట xxviii

మురల పాండ్యులచే తరుమబడెను. కాకతి రుద్రాంబ మొదట అంబదేవుడను సేనానిని నెల్లూరుకు పంపెను. ఆ అంబదేవుడు మనుమసిద్ధితోను పాండ్యులతోను కుట్రపన్ని రుద్రమదేవిపై తిరుగబడగా, యువరాజుగా నున్న ప్రతాపరుద్రుడు వచ్చి, అంబదేవుని ఓడించి, ఈ మనుమసిద్ధిని చంపి, పాండ్యులను తరిమివేసినాడు. ఈ చారిత్రకాంశములను మల్లంపల్లివారు గమనించినట్లు లేదు. కాకతీయ రాజవంశమును గూర్చి గొప్ప పరిశోధన చేసిన మారేపుండ రామారావుగారు, యువరాజుగానున్న ప్రతాపరుద్రుడు మనుమసిద్ధిని చంపుటనుగూర్చి యిట్లు వ్రాసినారు.

"క్రీ. శ. 1290 ప్రాంతమున దక్షిణదిశను పాండ్యులు విజృంభించి, కాంచీ నెల్లూరులను వశపరచుకొని, కాకతీయ సామంతుడగు మనుమసిద్ధిని తరిమివేసిరి. ఆంబదేవుడీ పాండ్యులను వెడలించి తిరిగి మనుమసిద్ధిని నెల్లూరున ప్రతిష్ఠించెను,కాని ఈ యంబదేవుడు ఏ కారణముపలననో, పాండ్యులతోనుమూచవులతోను చేరి, మనుమసిద్ధితో కూడ రుద్రాంబపై తిరుగుబాటు చేసెను. ఈ ప్రమాదమును ఎదుర్కొనుటకై యువరాజగు ప్రతాపరుద్రదేవుడు ససైన్యముగా దక్షిణదేశము ఏగెను. గోన విఠలనాథుడను సేనాని ఐళ్ళాపిమంచలము ప్రవేశించి యూచపల్లిని ఓడించి పెక్కు దుర్గములను జయించెను. అడిదమ్మ యను మరియొ సేనాని మనుమసిద్ధిని చంపి, అంబదేవుని ఓడించెను. ప్రతాపరుద్ర దేవుడు స్వయముగ పాండ్యులపై ఐది బారిని పారద్రోలెను."[18]

దీనినిబట్టి, అడిదమ్మ యను కాకతీయ సేనానిచే క్రీ. శ. 1290 ప్రాంతమున మనుమసిద్ధి చంపబడెనని స్పష్టమగుచున్నది. మనుమసిద్ధి కాటమరాజుతో పోరి మరణించెనన్నట ఎంత అసంగతమో దీనివలన తెలియుచున్నది. మనుమసిద్ధి యీపట్టు నాటికి రుద్రమదేవి కాకతీయ సామ్రాజ్యమునకు మహారాజ్ఞి. ప్రతాపరుద్రుడు యువరాజు. ఇట్లు మనుమసిద్ధి అకాల మరణము నొందుటచే [illegible] అతనికి మురల ఖడ్గమల్లనయే సైన్యాధ్యక్షుడును ప్రధాన [illegible] సహాయము .సంభవముగుచున్నది. ఇది క్రీ. శ. 1290 ప్రాంతమున [illegible] క్రీ. శ. 1270-75 ప్రాంతమున నుండియుండునని మల్లం

---

18. విజ్ఞాన సర్వస్వము, సంపుటము. 8, పుట. 288.

పల్లి వారూహించిరి, అ ఊహాగానమునకన్న ఇతడు క్రీ. శ. 1290 ప్రాంతమున సింహాసన మెక్కెనని పై చర్చనుబట్టి నిశ్చయింపవచ్చును. చోడతిక్కరాజు క్రీ. శ. 1209-10 నుండి 1249-50 వరకును పాలించెనని శాసనములనుబట్టి తెలియుచున్నను, ఇతడు 1258 లో సుందరపాండ్యునిచే చంపబడుటనుబట్టి ఇతని కాలము క్రీ. శ. 1209-1258 అని నిశ్చయముగా చెప్పవచ్చును. ఇతని పుత్రుడగు మనుమసిద్ధి క్రీ. శ. 1258-1290 వరకును పాలించెనని స్పష్ట మగు చున్నది. మనుమసిద్ధి పుత్రుడగు నల్లసిద్ధి క్రీ. శ. 1290 ప్రాంతమున సింహాసన మెక్కెను. నల్లసిద్ధి పుత్రుడగు మనుమ గండ గోపాలుడు క్రీ. శ. 1297 ప్రాంతమున నున్నట్లుగా ఒక శాసనమువలన తెలియుచున్నదని మల్లంపల్లివారు సెలవిచ్చిరి. కాబట్టి నల్లసిద్ధి క్రీ. శ. 1290-97 వరకును నెల్లూరును పాలించె నని చెప్పవచ్చును. మకుమసిద్ధి అకాల మరణము నొందుటచే అతని కొలువులో నున్న ఖడ్గతిక్కనయే నల్లసిద్ధిని కూడ సేనించియుండుట అసంభావ్యము కానేరదు.

ఇక లోకవృత్తమును పరిశీలించినచో, పెదతండ్రి కుమారు డైనంత మాత్రమున వయస్సులో పెద్దవాడుగా నుండుననియు, పినతండ్రికుమారు డైనంత మాత్రమున పిన్నవాడుగ నుండుననియు చెప్పజాలము. ఖడ్గతిక్కన కవితిక్కనకన్న చిన్నవాడగుటయు సంభవమే. సిద్ధనమంత్రికి తన తమ్ముడగు కొమ్మనకంటె సంతాన మాలస్యముగా కలిరియుండవచ్చును. లేదా కొందరు పుత్రికలు ముందుపుట్టి తరువాత ఖడ్గతిక్కన జనియించి యుండవచ్చును. కొమ్మనకు కవితిక్కనయే జ్యేష్ఠపుత్రుడుగా పుట్టియుండవచ్చును. మేనమామల కంటె మేనల్లుండ్రును, పెదతండ్రి కుమారులకంటె పినతండ్రి కుమారులును వయస్సులో పెద్దవారుగా నుండుట లోకమున మనము చూచుచునే యున్నాము. కాబట్టి కవితిక్కనకంటె అతని పెదతండ్రికుమారుడైన ఖడ్గతిక్కన వయస్సులో చిన్నవాడై యుండును. అందుచే నల్లసిద్ధికాలమున కవితిక్కనకు వయసు మళ్లియుండును; (లేదా కవితిక్కన మరణించియుండును); ఖడ్గతిక్కన నడి వయసులో నుండియుండును. ఈతడు యాదవులతో పోరిన తీరు చూడగా మిక్కిలి శరీరధార్ఢ్యముగల యోధాగ్రేసరుడుగా కాన్పించును. కావున ఖడ్గతిక్కన మనుమసిద్ధికాలమున యువకుడుగను నల్లసిద్ధికాలమున నలుబదియేండ్ల నడి

వయస్కుడుగను ఉండియుండునని నా నమ్మకము. మనుమసిద్ధికాలమున మంత్రి గానున్న కవితిక్కన నల్లసిద్ధికాలమున గతించియుండును.

ఈ కాటమరాజుయుద్ధము మనుమసిద్ధికాలమున (క్రీ.శ. 1260-1280) కాక, ఆతని కుమారుడగు నల్లసిద్ధికాలమున (క్రీ.శ. 1290-1297) జరిగిన దనియు, అప్పటికి మనుమసిద్ధియేకాక కవితిక్కనయు మరణించెననియు తెల్పుట కొక ప్రమాణ మున్నది. కాటమరాజు కథాచక్రమునకు సంబంధించిన వీరగాథలలో 'జన్నివాడ కథ' యొకటి. దీని తాళపత్ర ప్రతి నాకు లభించినది. ఇది ఎజ్జగర్ల పాటి పోట్లాటకు కొంచెము పూర్వము జరిగిన కథ. ఇందు పుల్లరి యెప్పందము, కాటమరాజు 'జన్నివాడ' గ్రామమున గుడారము లెత్తించి, పద్మనాయనితో పగడసాలాడుచు నెల్లూరి సీమలో పశువులను మేపుట వర్ణితమైనది. కాటమ రాజును పద్మనాయడును కూర్చుండి పగడసాలాడిన ఒక పెద్దగుండుదాతిని జన్నివాడ గ్రామమున నేటికిని ప్రజలు చూపుచున్నారు. ఈ 'జన్నివాడ' నేటి నెల్లూరి ప్రక్కననున్న జొన్నవాడ. దీని అసలు పేరు 'జన్నవాడ'. ఇది కవి తిక్కన జన్నము చేసిన ప్రదేశము కావున "జన్నవాడ" అయినది. ఈ 'జన్న వాడ' యను గ్రామము కాటమరాజు కాలమునాటికే ఏర్పడినదని పై వీరగాథను బట్టి తెలియుచున్నది. మనుమసిద్ధి మరణానంతరము తిక్కన యజ్ఞము చేసి భారతరచన ప్రారంభించె ననికదా జనశ్రుతి ; అనగా కాటమరాజు పుల్లరికథ నాటికే మనుమసిద్ధి మరణించుట, తిక్కన యజ్ఞము చేయుట, ఆ ప్రదేశమున నొక గ్రామము వెలయుట జరిగిపోయినది. కావున కాటమరాజు యుద్ధకాలము నాటికి కవితిక్కన ఉండియుండడు. ఉన్నచో, పదునైదుపర్వముల మహాభారత మును రచించిన ఈ మహాకవి, తన పీనసోదరునికై దుఃఖించుచు, కనీసమొక కందపద్యమైనను చెప్పియుండును కదా! ఇట్లు కవితిక్కన తన సోదరుడగు ఖడ్గతిక్కన ప్రసక్తి తీసికొనిరాకపోవుట కూడ, యుద్ధకాలమున అతడు లేడని నిరూపించుచున్నది. కవితిక్కన, ఖడ్గతిక్కనకన్న వయసులో పెద్దవాడై, అతని కన్న ముందే గతించియుండును. క్రీ.శ. 1290 ప్రాంతమున మనుమసిద్ధి చంప బడెను. తరువాత నాలుగైదు సంవత్సరములలో కవితిక్కనయు గతించి యుండును. ఆ వెమ్మటనే ఈ కాటమరాజుయుద్ధము (ఖడ్గతిక్కన మరణము) సంభవించియుండును.

చోడతిక్క-రాజు శాసనములు క్రీ.శ. 1209-10 నుండి లభించుచున్నవీ. క్రీ.శ. 1258 లో చోడతిక్క-రాజు సుందరపాండ్యునిచే చంపబడెనని తెలియుచున్నది. మనుమసిద్ధిశాసనములు క్రీ.శ. 1249-50 నుండి లభ్యమగుచున్నవి. కాటమరాజు ఓరుగంటి ప్రతాపరుద్రుని కాలమువాడని గుండ్లపాలెము శిలా శాసనము సాక్ష్యమిచ్చుచున్నది. మనుమసిద్ధి క్రీ.శ. 1290 ప్రాంతములో కాక తీయ సేనానియగు అడిదమ్మచే చంపబడెనని స్పష్టముగా తెలియుచున్నది. ఖడ్గతిక్క-న తమ్ముడగు బాచడు సేవణ సైన్యమును జయించినట్లు ఒక చాటు పద్యము చెప్పుచున్నది. ఈ బాచడు క్రీ.శ. 1275-1277 ప్రాంతమువాడని దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారు నిర్ణయించినారు[18](చూ. భారతి, మార్చి 1965). మనుమసిద్ధి కుమారుడగు నల్లసిద్ధి క్రీ.శ. 1270-1275 ప్రాంతమున నుండి యుండునని మల్లంపల్లివారు నిర్ణయించియున్నారు. మనుమసిద్ధి మనుమడును, నల్లసిద్ధికుమారుడును అగు మనుమ గండ గోపాలుడుక్రీ.శ. 1297 ప్రాంతమున నున్నట్లు తెలియచున్నది. ఈ మనుమ గండ గోపాలుడును కాటమరాజుయుద్ధ మున పాల్గొన్నాడు. కతియావుల రాజు ఎఱసిద్ధిరాజుతోను, భట్టావుల వల్లభన్న పాపసిద్ధిరాజుతోను, అయితమరాజు గండగోపాలరాజుతోను యుద్ధము చేసినట్లుగా ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలో గలదు.[19] కాటమరాజు సోదరుడగు కతియావులరాజు ఓరుగంటి ప్రతాపరుద్రుని సేనానియగు బేతాళుని ద్వంద్వయుద్ధమున జంపినట్లుగా నున్న వీరగాథ లభ్యమగుచున్నది. ఇన్ని విషయములు ప్రబల సాక్ష్య మిచ్చు చుండగా కాటమరాజుకథల చారిత్రకత్వమును శంకించు ప్రబుద్ధుల నేమనవలెనో తెలియకున్నది.

పై విషయములనుబట్టి కాటనురాజుకథలలో వచ్చు ఖడ్గతిక్క-న, నల్లసిద్ధి రాజు, కాటమరాజు, గండగోపాలుడు చారిత్రక పురుషులనియు, ఈ యుద్ధము ఓరుగంటి ప్రతాపరుద్రుని కాలమున-ముఖ్యముగా 13 వ శతాబ్దిచివరి భాగములో, క్రీ.శ. 1290-97 మధ్యకాలమున జరగినదనియు నిస్సంశయముగా జెప్ప వచ్చును. పై చర్చనుబట్టి నల్లసిద్ధిరాజు పితృ పితామహులయొక్కయు, వారి వారి మంత్రులయొక్కయు కాలము లిట్టిండును:

---

19. చూ. కాటమరాజు కథ, వేటూరి పరిష్కృతము, పుటలు 104,105.

చక్రవర్తి — సామంతుడు — సుంకి సేనాధిపతి

గణపతి దేవుడు — చోడ లక్ష్మరాజు (క్రీ.శ. 1209-1254) — సిద్ధన సుంకి

|

గణపతి దేవుడు, రుద్రాంబ — రుద్రసిద్ధి (1258-1290) — పిల్ల లక్ష్మరాజు (మంత్రి), బుద్ధ లక్ష్మరాజు (సేనాధిపతి)

|

ప్రతాప రుద్రుడు — సర్వసిద్ధి (1290-1297) — బుద్ధ లక్ష్మరాజు (సుంకి మంచయ్య సేనాధిపతి)

|

,, ,, — మనుమ గండ గోపాలుడు (1297-1213)

## ఆచార్య మారేమండ రామారావుగారి సిద్ధాంత ప్రకారము కాకతీయ చక్రవర్తుల వంశక్రమము

మొదటి బేతరాజు (క్రీ.శ. 1000-1080)

|

మొదటి ప్రోలరాజు (1080-1075)

|

రెండవ బేతరాజు (1075-1110)

|

రెండవ ప్రోలరాజు (1110-1158)

|

రుద్రదేవ మహారాజు (1158-1195) — మహాదేవ రాజు (1195-1198)


[పల్నాటి యుద్ధము ఈతని కాలమున జరిగినది. ఇతడు నలగామునకు సహాయముగా కొంత సైన్యమునుబంపెను.]

|

గణపతి దేవుడు (1198-1262) — కుందాంబిక (భర్త: నతవాడి రుద్రరాజు)


గణపతి దేవుడు
(1198–1262)


[చోడ తిక్కరాజును అతని పుత్రుడు మనుమసిద్ధియు నితని సామంతులు. ఇతడు 1260లో పాండ్యుల దాడినుండి మనుమసిద్ధిని రక్షించెను]




(1262–1296)

[మనుమసిద్ధి ఈమెకు సామంతుడు. కాని 1290 లో అతడు పాండ్యులతో చేరి కుట్ర పన్నెను. అందుచే యువరాజు ప్రతాపరుద్రుడు అతనిని చంపివేసెను]




(1296–1328)
( ? )

[నల్లసిద్ధియు, అతని పుత్రుడు మనుమ గండ గోపాలుడును ఇతని సామంతులు. ఇతడు యువరాజుగా నున్నప్పుడు 1290 ప్రాంతమున మనుమసిద్ధిని చంపెను. కాటమరాజు నల్లసిద్ధుల ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట యితని కాలమున జరగినది.]

కావున కాటమరాజు క్రీ.శ. 1290-97 మధ్యకాలములో ఎప్పుడో నల్ల సిద్ధితో యుద్ధముచేసి మరణించియుండును. కాకతీయ సామంతులగు తెలుగు చోళుల కాలమును దెలిసికొనుటకు కాకతీయ చక్రవర్తుల వంశక్రమమును పరిశీలించుట యవసరము. (చూ: పై వంశక్రమము)

మనుమసిద్ధి ద్వితీయుడుమాత్రము నల్లసిద్ధియు ఉండరాదని కొన్ని శాసనములలో స్పష్టముగా నున్నది. కొందరు మనుమసిద్ధియే నల్లసిద్ధి యని భ్రమించి, మనుమసిద్ధి కాటమరాజుతో పోరాడెనని వ్రాసిరి. ఈ విషయమును 1909 లో, 'రాజవంశ ప్రదీపిక' వ్రాయువరకు ఎవ్వరు ఖండింపలేదు. కాటమ రాజుతో యుద్ధము చేసినది మనుమసిద్ధి అనియు వానిని చంపి నల్లసిద్ధి తమ్మునిగా పేర్కొనిరి.[20] 1965 లో కూడ కొందరు ఈ భ్రమలోనే ఉండి నల్లసిద్ధి వ్యాసమును ప్రచురించిరి. ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారు మనుమసిద్ధి నల్లసిద్ధులను ఆభేదమును బాపిరి. ఈ వ్యాసము వెలువడిన తరువాతనే మనుమసిద్ధి కాటమరాజు వీరోచిత విషయము గూర్చి వీరిట్లు వివరించిరి: "మనుమసిద్ధి—ఇతడు నెల్లూరును పరిపాలించిన రాజు. నల్లసిద్ధి యని యీతనికి వ్యవహారము కలదు. ఈతడు అమరావతిలో గొల్లపురినికిని పార్వతికిని బుట్టిన ముక్కంటికి పుత్రుడు.[21]" ఇట్లు మనుమసిద్ధియు నల్లసిద్ధియు నొక్కరనుట సరికాదు. మనుమసిద్ధియొక్క ద్వితీయ పుత్రుడు నల్లసిద్ధి యని శాసనములు నిరూపించుచున్నవి. వెలుగుచోటుల శాసనములబట్టి మనుమసిద్ధికి ముగ్గురు పుత్రులు: తిక్కభూప, నల్లసిద్ధ, గోపినాథ. మాగుంట గ్రామశాసనము నల్లసిద్ధికి నలుగురు సోదరులున్నారని చెప్పుచుండుము: "మనుమసిద్ధిరాజు, పాపసిద్ధిరాజు, కొండిక సిద్ధిరాజు కొమార సిద్ధిరాజు" అని పాటలందును. కాని వేటూరివారుపరిష్కరించిన 'భట్టు రాయబారము' అను వీరగాథలో ఈ అయిదుగురి పేర్లనుఖిన్నముగా నున్నవి: "మన్మసిద్ధిరాజు, కొండొక సిద్ధిరాజు, కొమార సిద్ధరాజు, కస్తూరి రాజు, గండగోపాలరాజు" అనికలదు.[22] కోదండ రామయ్యగారు, స్థానిక చరిత్రల నాధారముగా జేసికొని కాబోలు, మనుమసిద్ధి ముక్కంటిపుత్రు డనిరి. కాని భట్టురాయబారము కథలో మనుమసిద్ధి ముక్కంటికి మూడవ తరము వాడుగా చెప్పబడెను.

---

20. "మనుమసిద్ధి రాజు, యశ్రసిద్ధి రాజు, పాపసిద్ధి రాజు, నల్లసిద్ధి రాజు, కుమారసిద్ధి రాజు, ఈ సూర్యవంశ క్షత్రియులు అయిదుగురు అన్నదమ్ములు"

—రాజవంశ ప్రదీపిక, పుట. 138.

21. ఆంధ్రపత్రిక, విజయ సంవత్సరాది సంచిక, పుట. 56.

22. కాటమరాజు కథ, అనుబంధము, పుట 159

"ముక్కంటి కొమరుండు మొగి జనోధీరుడు
జనోధీరుని కుమారుడు మనోధీరుడు
మనోధీరుని కుమారుడు మన్మసిద్ధిరాజు"[23]

తెలుగుచోళుల శాసనములనుబట్టి మనుమసిద్ధి, చోడతిక్కరాజు ద్వితీయ పుత్రుడు.

7. యుద్ధకాల నిర్ణయము :-

నల్లసిద్ధిరాజు నెల్లూరును పాలించిన కాలము క్రీ.శ. 1290-97 అని సైన నిరూపించితిని. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట యీ మధ్యకాలములోనే జరగి యుండ వలెను. అది యే సంవత్సరమో నిరూపించుటకు విమర్శకులు కొంత ప్రయత్నము చేసియున్నారు.

ఖడ్గతిక్కన-బ్రహ్మారుద్రయ్యల యుద్ధము (ఇదియె యాదవుల ఎఱ్ఱగడ్డ పాటి పోట్లాటకు నాంది) మాఘ బహుళ అమావాస్య మంగళవారము నాడు జరగినట్లుగా 'చల్లవారి జగడము' అను వీరగాథలో గలదు.[24] నాకు లభించిన 'ఆవుల మేపులు' అను తాళపత్ర గ్రంథమున ఎఱ్ఱగడ్డపాటిలో యాదవులు చిత్రభాను సంవత్సరమున చెల్లగలరని బ్రహ్మదేవుడు చెప్పినట్లుగా కలదు:

"ఏటిమీద ఆరునెలలకు ఎద్దులు యాదవులు
చిత్రభాను సంవత్సరాన చెల్లనున్నారు"

స్థానిక చరిత్రలలో కూడ ఈ యుద్ధము చిత్రభాను సంవత్సరంబున జరగినట్లుగనే యున్నది. ఈ చిత్రభానుసంవత్సరమునకు సరియైన శకవర్షములు నాలుగున్నవి: 1024, 1084, 1144, 1204 ఈ నాల్గింటిలో దేనితో మాఘ బహుళ అమావాస్య మంగళవారము నాడమ్మెనో పరిశీలించినచో అదియే యీ యుద్ధము జరిగిన సంవత్సర మగును. ఈ పరీక్ష ఒక్క 1084 కు మాత్రమే సరిపోవుచున్నది. అనగా శకవర్షము 1084 + 78 = క్రీ.శ. 1162 ఖడ్గతిక్కన

---

23. కాటమరాజుకథ, అనుబంధము, పుట. 150

24. కాటమరాజు కథ. పుట 28.

యుద్ధకాల మగుచున్నది. కాని యిది సరికాదు అప్పటికి ఖచ్చితమైన కాదు కదా, అతని తండ్రి సిద్ధనమంత్రిదూత సుండియుండుట సంభవము లేదు. కావున చిత్రభానుసంవత్సరమును బట్టి యుద్ధకాల నిర్ణయము చేయజాలము.

గుండ్లపాలెముశాసనములో నొకచోట యుద్ధకాలము శకవర్షము 1170 కాళయుక్తి సంవత్సర కార్తికశుద్ధ పంచమి గురువారమని కలదు: "స్వస్తిశ్రీ శాలివాహన శకవర్షంబులు ౧౧౭౦ అగు నేటి కాళయుక్తి సంవత్సర కార్తిక శుద్ధ గురు నెల్లూరి నలసిద్ధిదాజు సర్వసన్నాహం మెరసి లింగాలకొండ చంబగడ్డపాటి కూడలిసోమేశ్వరుని సందలిసనాన ఆత్రియగోత్ర యాదవ ప్రతియ మధురాపుర మందీశ్వర శ్రీవిష్ణు యోగమాయ దివ్య శ్రీపాదక బకట శాత్రవభంజన నచ్చేర వుంది పౌత్రలాయత్రయం గౌరవ పౌరవుండు ద్వారకాపురి గోపికా వల్లభుని పౌత్రుండు వల్లురాజు లతనిసుతులు పోలురాజు వారి పుత్రులు మొదలైన యాదవులు నలసిద్ధింగూడి యుద్ధము సేసి మృతులైరి."[25]. ఈ శాసన విషయమును బట్టి కాటమరాజు – నల్లసిద్ధిరాజుల యుద్ధము శకవర్షము 1170 అనగా క్రీ.శ. 1248 లో జరిగెనని చెప్పవలెను. కాని యింత చెప్పబడిన శకవర్షంబునకును, తిథివార సంవత్సర నామములకును పొత్తు కుదురుటలేదు. ఈ శాసనములోని యుద్ధకాల సంవత్సరమును గూర్చి మల్లంపల్లి సోమశేఖర శర్మగారు ఇట్లు సెలవిచ్చినారు: "ఇది కూడ సరియైన తేదిగా గనఁబడదు; ఎందువల్ల ననఁగా శకవర్షము 1170 కి సరియైన కార్త్తస్పత్య మానాబ్దము కీలక మాని, కాళయుక్తికాదు. కాళయుక్తియే సరియైన సంవత్సరమని, శకవర్ష సంఖ్యయే తప్పుగా చెక్కఁబడియుండునని యనుకొన్నచో, దానికి సరియైన శకవర్షము 1180 అగును. ఈ 1180, కాళయుక్తి సంవత్సరమున కార్తిక శు 5 గురువారము నాఁడయినదేమో విచారింప వలసియున్నది. ఆ సంవత్సరమున అధికమాసము వచ్చినది. ఇది కార్తికమే, అధిక కార్తికమున నైనను శుద్ధపంచమితిథి శనివార మయినది కాని, గురువారము కాలేదు, నిజకార్తికమున నైనను శుద్ధపంచమి శనివారమే అయినది. అందువలన శకవర్షము 1180 కార్తిక శుద్ధపంచమి గురువారము కూడ సరియయిన తేదిగా గన్పట్టదు. శకవర్షము 1170 సరియైనదేమో యనుకొన్న నా సంవత్సరముననైనను కార్తిక

---

25. గుండ్లపాలెము శిలాశాసనము, నాల్గవభాగము, పంక్తులు 1-17.

శు 5 శుక్రవారమైనది కాని గురువారము కాలేదు. అందువలన నీ గుండ్లపాలెము శాసనము నందిచ్చిన యుద్ధకాలము కూడ సరియైనది కాదు. అందువలన నెల్లూరి నల్లసిద్ధిరాజునకును కాటమరాజునకు యుద్ధ మెప్పుడు జరిగినదియు నిప్పటికి గల యాధారములతో నిర్ణయించుటకు వీలు కాదు." [26] ఒకవేళ ఇందలి తిథి వార పక్షములను నమ్ముకుండ, శకవర్షమునే ప్రమాణముగా గ్రహింతమన్నచో, క్రీ.శ. 1248 నాటికి, నల్లసిద్ధిపాలన కాదుకదా అతని తండ్రియగు మనుమసిద్ధి పాలన కూడ ప్రారంభము కాలేదు. అది కాకతీయ గణపతిదేవుని కాలము. నెల్లూరును చోడతిక్కరాజు పాలించుచుండెను. కాని కాటమరాజు ప్రతాపరుద్రుని కాలమువాడుగా ఈ గుండ్లపాలెము శాసనములోనే రెండు మూడు తావులందున్నది. చోడతిక్కని కుమారుడగు మనుమసిద్ధి కాకతీయ గణపతిదేవుని కాలమున కొంత, రుద్రమదేవికాలమందు మరికొంత జీవించినవాడు. (గణపతిదేవుని 'కాలము క్రీ.శ. 1198-1262; రుద్రమదేవి కాలము క్రీ. శ. 1262-1296; మనుమసిద్ధి కాలము క్రీ శ. 1250-1290) నల్లసిద్ధియు అతని ప్రత్యర్థియగు కాటమరాజును రుద్రమదేవి చివరికాలమందును, ప్రతాపరుద్రుని యౌవరాజ్య కాలమంయును జీవించియుందురు. అనగా క్రీ.శ. 1290-1297. ఈ మధ్య కాలమందే యుద్ధము జరిగియుండును.

ఈ గుండ్లపాలెము శాసనములోనే రెండవప్రక్క 40–44 పంక్తులలో కాటమరాజు ఓరుగంటి ప్రతాపుని కాలమున ముప్పదిరెండు సంవత్సరములు రాజ్యముచేసి, పంచలింగాలకొండ దగ్గరనున్న ఎఱ్ఱగడ్డపాటిలో నల్లసిద్ధిరాజుతో యుద్ధము చేసి చనిపోవునాటికి కలియుగము ప్రవేశించి 3965 ఏండ్లాయెనని యున్నది. దీనినిబట్టికూడ యుద్ధకాలమును నిశ్చయింపవచ్చును. క్రీ.పూ. 3101లో కురుక్షేత్ర మహాసంగ్రామము జరిగినదనియు, అదియే కలియుగ ప్రారంభ మనియు పండితులు చెప్పుదురు. కావున కాటమరాజుయుద్ధము 3965-3101 = క్రీ శ. 864లో జరిగి యుండవలెను. ఇది మిక్కిలి అసమంజసముగా నున్నది. ఈ యుద్ధమింత ప్రాచీనమనుట హాస్యాస్పదము,

సి పి. బ్రౌనుదొరగారు కాటమరాజుయుద్ధము క్రీ.శ. 1159లో జరిగినదని భావించిరి. వీరు 1842 ఆగస్టు 17వతేదీని వ్రాయించిన "భట్టురాయభార" మను

---

26. కాటమరాజుకథ, పీఠిక, పుటలు xxix, xxx

ప్రతిలో ముఖపత్రమున దొరగారు స్వహస్తములతో నిట్లు లిఖించియున్నారు : "The occurrences described in this poem took place at the time when Bhuja Bala vira NallaSiddha Deva Chola Maharaz (a little baron with a long name) ruled Nellore. And it has been ascertained that this was in the year 1081 of Salivahana or A.D, 1159".[27] ఇందు సంఘటన నల్లసిద్ధికాలముననే జరిగినట్లుగా చెప్పబడినను, యుద్ధకాలము మాత్రము సరిగా నీయబడలేదు. క్రీ.శ. 1159 నాటికి ఖర్జతిక్కనతండ్రికూడ పుట్టియుండడు.

న్యూయల్ (Sewell) చరిత్రకారుడు సిద్ధిరాజును యాదవులను క్రీ.శ. 12వశతాబ్దమువారుగా నిరూపించెను. ఇది సరికాదు. శ్రీమతి వారణాసి యశోదాదేవిగారు ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట క్రీ.శ. 1259లో జరిగినదని వ్రాసిరి[28]. మూడవ మనుమసిద్ధి క్రీ.శ. 1248-1267 మధ్య నుంచుటయే దీనికి ప్రమాణము కాఁగోలు. వీరగాథలలో చెప్పబడినట్లుగా మనుమసిద్ధి యీ యుద్ధమున చనిపోలేదనియు, క్రీ.శ. 1267 వరకును అతని శాసనములు లభించుచున్నవనియు ఈమె తెల్పియున్నారు. మనుమసిద్ధికిని నల్లసిద్ధికిని అభేదమును పాటించుటచే ఈమె యిచ్చిన యుద్ధకాలము విశ్వసింపదగినది కాదు. ఇందు ఒక తరము వెనుక బడినది. మెకంజీ వ్రాతప్రతులలో ఈ యుద్ధము క్రీ.శ. 1268 లో జరిగినట్లుగా చెప్పబడినది.[29] క్రీ.శ. 1259ని యుద్ధకాలముగా భావించిన యశోదాదేవిగారు 1268ను కూడ కొంతవరకు అంగీకరించుచున్నారు. ఏమైనను ఈ యుద్ధము కాకతి గణపతిదేవుని కాలముననే జరిగినదని ఈమెగారి వాదము : "This battle evidently took place in Ganapathi's reign and not in Prataparudra's as Manmasiddhi, contemporary of Ganapathi, figures as the king in the battle. The

---

27. శ్రీరామ ప్రశ్నపా. లి. పు. భాం. లోని ప్రతి, డి. నెం. 1048.
28. చూ. J.A.H.R.S. Volume xxiii, P. 13.
29. [illegible] Mac. Cat, P. 727, details of battle A.D, 1157.

battle is placed in A.D. 1263 and Manmasiddhi along with Tikka is said to have lost his life in it. Even accepting the date of the battle as A.D. 1263 Manmasiddha did not lose life in that year, as his records attest his rule till A.D. 1267".[30] మనుమసిద్ధి గణపతిదేవునకు సామంతుడనటలో సందేహము లేదు కాని, కాటమరాజుతో యుద్ధము చేసినది మాత్రము మనుమసిద్ధి కాదు; అతని కుమారుడు నల్లసిద్ధి. ఇతడు ప్రతాపరుద్రుడు యువరాజుగా నున్నప్పుడు నెల్లూరు నేలినవాడు; రుద్రాంబకు సమకాలికుడు. అందుచే యళోదాదేవిగారి వాదము పరాస్తమగుచున్నది. కాటమరాజు యుద్ధము గణపతిదేవుని కాలమున కాదు, ప్రతాపరుద్రుని కాలముననే జరిగినది. బహుశః ప్రతాపరుద్రుడు యువరాజుగానున్న కాలమున జరిగియుండును. దీనికి గల సాక్ష్యములను నేను వెనుక వివరించియుంటిని.

యళోదాదేవిగారు కాని, మల్లంపల్లివారు కాని కాటమరాజు వీరగాథలన్నిందిని పరిశీలింప లేదు. అందుచే ఈ చారిత్రకులు కాటమరాజు యుద్ధకాలమును సరిగా అంచనా వేయలేకపోయిరి. యళోదాదేవిగారైనను ఒక సంవత్సరము (క్రీ.శ. 1259) నిచ్చిరి కాని, మల్లంపల్లివారు యుద్ధకాలమును నిర్ణయించుటకే వీలుకాదని నిస్పృహచెందిరి: "..... గుండ్లపాలెము శాసనము నందిచ్చిన యుద్ధకాలము సరియైనది కాదు. అందువలన నెల్లూరి నల్లసిద్ధిరాజునకును కాటమరాజునకును యుద్ధ మెప్పుడు జరిగినదియు నిప్పటికిగల యాధారములతో నిర్ణయించుటకు వీలు కాదు".[31] కాటమరాజు కథాచక్రమున ముప్పదిరెండు వీరగాథ లుండగా, ఒక్క గుండ్లపాలెము శిలాశాసనమును మాత్రమే ఆధారముగా గ్రహించుట పొడికాదు. తాళపత్రములలో చివికిపోవుచున్న ఆ వీరగాథలలోని చారిత్రకాంశములను గూడ పరిశీలింపవలసియున్నది. అప్పుడే కాలనిర్ణయము సమగ్ర పరిశీలనమగును. ఇట్టి సమగ్ర పరిశీలనము చేసినవారు దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారు. ఈ రెడ్డిగారు తమయొద్దనున్న తాళపత్ర గ్రంథములను ఆధారముగా చేసికొని, ముఖ్యముగా 'ఆవులమేపు' అను వీరగాథను తీసికొని, కాటమ


---

30: J.A.H.R.S., Volume xxiii, P. 14.

31. కాటమరాజు కథ, పీఠిక, పుట xxx

రాజు నల్లసిద్ధితో గావించుకొన్న పుల్లరియెడంబడికను, ఎఱ్ఱగద్దపాటి పోట్లాటను తారీఖులతో సహా నిర్ణయించినారు :

"కాటమరాజుపుల్లరియుద్ధకాలము నిర్ణయించుటకు గుంటూరుజిల్లా సర్వా రావుపేటశాసనము చక్కగా తోడ్పడుచున్నది. అందలి నెల్లూరు చోడవంశము, కాలము పనికివచ్చును.




ఈ నెల్లూరి చోడవంశమందలి 'నల్లసిద్ధి'యే కాటమరాజుతో పుల్లరి యుద్ధము కావించినట్లు ద్విపదచరిత్ర సూచించుచున్నది.

"తనర వ్రాయించ్చిరి తిక్కనచాత
విరుషు సంవత్సరకాలము కా ర్తిక
యా శుద్ధ విదియ యలమి గురువారము
... ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... ... ...
యిలలోన నలసిద్ధిరాజిచ్చిన కవులు"

(ఆవులమేపు 1—59 తాటియాకు)

ఈ ద్విపదలో శకవర్షములు చెప్పకపోయినను, శాసనమందలి శా.శ. 1210 అగు, హేమలంబి కాలముకంటే కొంచెము ముందు కాల మనుట కాక్షేపము లేదు. కాకతీయ 'ప్రతాపరుద్ర భూపతి' కాలమునాటిదన వీలున్నది. కాబట్టి, నెల్లూరి పుల్లరికవులు శా.శ. 1208 అగు విరు సంవత్సర కార్తిక శుద్ధ 3 గురువారము అనగా 16-10-1281 తేది నెల్లూరు కరణము తిక్కన వ్రాసినట్లు స్పష్టమగుచున్నది. క్రీ.శ. 1281 నాటికి నెల్లూరుచోడరాజు నల్లసిద్ధి రాజ్యము సాగినట్లున్నది. క్రీ.శ. 1282 చిత్రభానులో పుల్లరియుద్ధమూ పరిసమాప్తమయి నట్లు ద్విపద కాలచరిత్ర తెల్పుచున్నది:

'చిత్రభాను సంవత్సరము చెలగి కార్తిక
చెతుర్దశి దినమున శనివారమునాడు
ఆ రాత్రి వేగిన ఆవుల పబ్బమూ'

(ఆవుల మేపు, 1-32 తాటియాకు)

శా. శ. 1204 అగు చిత్రభాను సంవత్సరము కార్తిక బ14 శనివారము 17-8-1282 తేదితో సమకాలమగుచున్నది." [32]

పైవిధముగా తెల్పిన దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారి అభిప్రాయముతో ఏకీభవించుటకు నాకెట్టి అభ్యంతరమును లేదు. వీరు కేవలము శాసనములనేకాక వీరగాథలను కూడ పరిశీలించిన మనిషి. వీరిది సమగ్ర పరిశీలనము. కాని, క్రీ.శ. 1290 ప్రాంతమున కాకతీయ యువరాజగు ప్రతాపరుద్రుడు నెల్లూరిపై దండెత్తి కుట్రపన్నిన మనుమసిద్ధిని చంపెనని తెల్పు ఆచార్య మారేమండ రామారావుగారి వాక్యములు వెంకట కృష్ణారెడ్డిగారు నిర్ణయించిన కాలమునకు కొంచెము బాధకముగా నున్నవి. దీనినొక విధముగా తొలగింపవచ్చును. మారేమండ రామారావు గారు ప్రతాపరుద్రుడు మనుమసిద్ధిని చంపినది క్రీ. శ. 1290 ప్రాంతమనిరి కాని, సరిగా 1290అని నిర్ధరించ లేదు. అది 1290కి ముందు కావచ్చును,లేదా తరువాత గావచ్చును. ఏమైనను, కాటమరాజుయుద్ధము మనుమసిద్ధి మరణానంతరము జరగినది. మనమగండ గోపాలుడు రాజ్యమునకు వచ్చుటకు ముందు జరిగినది. మనుమగండ గోపాలుడు క్రీ. శ. 1297 ప్రాంతమున నున్నట్లుగా శాసనాధారమున్నది. క్రీ. శ. 1267 వరకును మనమసిద్ధి శాసనములు లభించుచున్నవని యశోదాదేవిగారు తెల్పుచున్నారు. కాబట్టి యీ యుద్ధము క్రీ. శ. 1267-1297 మధ్యకాలములో ఎప్పుడో జరగియుండును. ఇది ప్రతాపరుద్రుని కాలమున జరగెనని గుండ్లపాలెము శాసనమును, వీరగాథలును తెల్పుచున్నవి. ప్రతాపరుద్రుని పాలనాకాలము క్రీ. శ. 1296-1323. కాని యితడు యువరాజుగానున్నప్పుడు మనుమసిద్ధిని చంపెనని మారేమండ రామారావుగారు తెల్పుచున్నారు. ఇతడు రుద్రమదేవి పాలనాకాలము (1262-1296)లో క్రీ. శ. 1280 లో యౌవరాజ్య పట్టాభిషిక్తు డయ్యెను. అందుచే కాటమరాజు-నల్లసిద్ధిరాజుల యుద్ధము క్రీ. శ.

---

32. 'కాటమరాజు : పుల్లరి యుద్ధకాలము', కలగూరగంప, భారతి, జూలై 1966, పుట 76.

1267-1297 మధ్య జరగెననుట కన్న క్రీ. శ. 1280-1297 మధ్య జరగెన నుట మరింత సమంజసము. ఆ యుద్ధము జరిగిన సంవత్సరము దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారు చెప్పినట్లుగా క్రీ. శ. 1282 కావచ్చును. అదియే చిత్రభాను సంవత్సరమగుట వీరివాదమునకు మరింత బలము నొసంగుచున్నది. క్రీ. శ. 1290 ప్రాంతమున మనుమసిద్ధి ప్రతాపరుద్రునిచే చంపబడెనను మారేమండ రామారావు గారి వాక్యములనే ఆధారముగా గైకొన్నచో, ఈ యుద్ధము క్రీ. శ. 1290-97 మధ్యకాలములో జరిగియుండునని చెప్పవలెను.[33]. మొత్తమునకు ఈ యుద్ధము పాటి పోట్లాట క్రీ. శ. 1280-1297 మధ్యకాలము (అనగా రుద్రమదేవి చివరి కాలము - ప్రతాపరుద్రుని యౌవరాజ్య కాలము)లో జరగెనుట నిస్సంశయము. చిత్రభాను సంవత్సరమునకు క్రీ. శ. 1282 సరిగా సరిపోవుటవలన ఆదియే యుద్ధకాలము కావచ్చును.

8 యుద్ధకారణములు : -

కాటమరాజు కడప కర్నూలు మండలములలో లంకమల, పాలకొండ, నల్లమల మున్నగు పర్వతారణ్య ప్రదేశములందు తన విస్తారమైన గోగణమును మేపుకొనుచు, అచ్చట అనావృష్టిచే పశువులకు కసవు లభింపమి నెల్లూరుసీమకు వచ్చి, నల్లసిద్ధిరాజుతో తన మందలో పుట్టెడి కోడెదూడలను పుల్లరిగా నిర్ణయించుకొని, నెల్లూరిసీమలోని పచ్చిక బీళ్లను మేపుకొనుచు, ఒదంబడికకు విరుద్ధముగా వరిపైరులను గూడ మేపివైచుట; యాదవులు అరణ్యములలోని కిరాతుల జీవన భృతికి అడ్డుతగులుట; నల్లసిద్ధిరాజు ఉంచుకొనిన బోగముదాని పెంపుడు చిలుకను కాటమరాజు బంధువులు చంపుట-అను మూడు కారణములచే యుద్ధము సంప్రాప్తమైనదని స్థానిక చరిత్రలు పదునెన్మిదవ సంపుటములో వివరముగా నున్నది.[34].

---

33. రాజవంశ ప్రదీపికాకర్తయగు బత్తల లక్ష్మయ్యగారు కాటమరాజు యుద్ధము క్రీ. శ. 1800లో జరిగినదని వ్రాసిరి (చూ. రాజవంశ ప్రదీపిక, పుట. 188). కాని దీనికి గల ప్రమాణమును మాత్రము వారు చూపలేదు.

34. చూ. కాటమరాజుకథ, మల్లంపల్లి సోమశేఖరశర్మగారి పీఠిక, పుటలు xii,xiii,

కాటమరాజు, పుల్లరి ఒప్పందము తరువాత, నెల్లూరు రాజ్యములోని అరణ్యములందు పశువులను మేపుకొనుచు, అచ్చట కూడ అనావృష్టిచే కసవు లభ్యము కాకపోగా, నెల్లూరుసీమలోని పైరుచేలను మేపినట్లుగాను, అదియేయుద్ధకారణమైనట్లును పట్టపురావి క్రైఫీయతులలో గలదు: " ..... ఈ ప్రకారం కొన్ని దినములు జరిగిన తరువాతను నెల్లూరిసీమలోను మహత్తు అయిన క్షామం వచ్చి వర్షంలేక పచ్చికపట్లు యెండిపోయి అరణ్యములయందున్న కసవులేక కాటమరాజువారి గోసంరక్షణ అయ్యేది బహు ప్రయాసము కాగా నెల్లూరిసీమలో కపిల భూవుల ఆసరాను యేరుల ఆసరాను యెక్కడెక్కడ ఆకరం చేసిన పైరు వుండగా కాటమరాజువారు గోగణమును ఆ పైరులంకు తోలుక పోయి పొలాలు మేపినారు. అందువల్ల నెల్లూరి నల్లసిద్ధదేవ చోళ మహారాజులవారికిన్ని కాటమరాజువారికిన్ని విరోధంపుట్టి....." [35].

నల్లసిద్ధిరాజు వేశ్యయొక్క పెంపుడు చిలుకను చంపినది కాటమరాజు పినతండ్రియగు పోలమరాజు (పోలురాజు) అని స్థానిక చరిత్రలలో గలదు. ఇది అసమంజసము. కాటమరాజు నెల్లూరిసీమలో పశువులను మేపుకొనుచున్నప్పుడు పోలురాజు లేడు. పెద్దిరాజు మరణించినప్పుడే ఆతని నల్వురు సోదరులును వివిధ ప్రదేశములలో చనిపోయినట్లు వీరగాథలలో గలయ . పోలురాజు చిలుకమఱ్ఱి ఆణ్యమున ముక్కంటిచే హతుడయ్యెను. ఆ పోలురాజుపగ తీర్చుకొనుటకే కాటమరాజు సిద్ధిరాజు రాజ్యమునకు ప్రవేశించెను. సిద్ధిరాజు వేశ్యయొక్క పెంపుడు చిలుకను పల్లికొండ వారించుచున్నను వినక, కాటమరాజే స్వయముగా చంపెనని గాథాకారులు చెప్పుచుందురు. నాకు లభించిన తాళపత్ర గ్రంథమున చిలుకను చంపినది పద్మరాహువుడని యున్నది.

సాంప్రదాయికముగా కాటమరాజుకథలను గానముచేయు గాథాకారులు యుద్ధకారణములను మరియొక రీతిగా చెప్పుచున్నారు: నల్లసిద్ధి నల్లమల ప్రాంతారణ్యమున కొంత భూమిని తన సోదరియగు కుందమాదేవికి అరణముగానిచ్చెను. కాటమరాజు, వర్షాభావమువలన కరవేర్పడగా తన గోవులకు పూరియు నీరునులేక, పద్మనాయని ప్రోత్సాహముతో నల్లసిద్ధి ఆస్థానమునకువచ్చి, అతని బీడులలో

---

35. కాటమరాజు కథ, మల్లపల్లి సోమశేఖరశర్మగారి పీఠిక, పుట. xix

తన పశువులను మేపుకొనుటకు అనుమతినీయవలసినదని ప్రార్థించెను. అంచుల కుగా సంవత్సరమున కింతయని పుల్లరి యిత్తునని ఆతడొప్పందంబడెను. కాలాపనర మును బట్టి తనసోదరికి తరువాత తెలుపుకొనవచ్చునని ఆపెపక్షమున తానే కాట మరాజు కడ కవులు పత్రములు వ్రాయించి పుచ్చుకొనెను. నల్లసిద్ధి సోదరికి ఈ విషయము తెలియదు. కాటమరాజు ఆ నాటి నుండియు నల్లమల ప్రాంత అడవు లలో తన పశువులను మేపుకొన దొడగెను. తన యనుమతి లేనిదే తన అడవు లలో కాటమరాజు పశువులను మేపుకొనుచున్నాడని తెలిసి కుందమాదేవి మిక్కిలి కోపించి, ఆతని పశువులకు నష్టము కలిగింపవలసినదని అచటి బోయలకాజ్ఞాపిం చెను. వారును అట్లు చేయుచుండగా, కాటమరాజు నల్లసిద్ధియే యిట్లు తన పసువు లను చంపించుచుండెనని భావించి, ఆతనియెడ మిక్కిలి కుపితుడై యుండెను. ఇంతలో సంవత్సరము మితి గడచినది. కాటమరాజు కడనుండి పుల్లరి పచ్చనే మోయని నల్లసిద్ధి యెదురు చూచుచుండెను. ఆతడు పుల్లరి చెల్లించు ప్రయత్నము ననే లేడని తెలిసి నల్లసిద్ధి ఆతని కడకు రాయశ్శంగావళియను నొక భట్టును పంపెను. కాని కాటమరాజు, నల్లసిద్ధి అనుమతినిచ్చినట్టేయిచ్చి, అడవులలో మేయుచుండిన తన పశువులను వ్రేయించెననియు, అతనికి తాము ఈయవలసిన పుల్లరికిని-తమకు కలిగిన నష్టమునకును సరిపోయినదనియు, అందుచే ఆతనికి చెల్లింప వలసినదేమియు లేదనియు భట్టునకు దెలిపెను. రాయబారము విఫలము కాగా, భట్టు నెల్లూరికి తిరిగి వచ్చెను. కాటమరాజు గోవులమందలో నష్టమేర్పడిన విషయము తనకు తెలియకపోవుటచే, పుల్లరి నెగవేయుటకే కాటమరాజు ఆ యెత్తు వేసినాడని నల్లసిద్ధి భావించి, ఆతని మీదికి యుద్ధమునకుబోవ నిశ్చయించెను.[36]

కుందమాదేవి కారణముగా కాటమరాజును నల్లసిద్ధియు ఒకరిపైనొకరు అపోహపడిరని పైన తెల్పిన విషయమునుబట్టి తెలియుచున్నది. కాని యీ కారణ ములో రెండు అసంగతములున్నవి. పుల్లరి వ్రాయించుకొనిన విషయము నల్లసిద్ధి తన సోదరికి సంవత్సరాంతము వరకును చెప్పకుండుట; పరిస్థితి యుద్ధము వరకు

---

36. ఈ కారణమును ఆచార్య తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారు తమ వ్యాస ములో నుట్టంకించియున్నారు. కాని నల్లసిద్ధికి బదులు మనుమసిద్ధి నామమును ప్రయోగించి వ్రాసిరి. [చూ. ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక (1953-54). పుట 88].

వచ్చినను కుందమాదేవి తాను పశువులను ప్రేయించిన విషయము తన సోదరునకు తెలుపకుండుట. ఈ రెండును అసమంజస విషయములు. అసలు కుందమాదేవి నల్లసిద్ధి చెల్లెలుగా ఏ వీరగాథలోను లేదు. ఈమె నల్లసిద్ధి రెండవ భార్య యనియు, తన పెంపుడు చిలుకను కాటమరాజు పరివారములోని వారు చంపుటచే, బోయలను ప్రోత్సహించి వారి పశువులను ప్రేయించెననియు, కాటమరాజువారు కోపించి, బోయలను చంపి, పుల్లరి నెగవేసిరనియు వీరగాథలలో గలదు. స్థానిక చరిత్రలలో కుందమాదేవి పేరు లేదు కాని 'నల్లసిద్ధిరాజుగారి బోగంది' అని కలదు.

యుద్ధ కారణములను గూర్చి కనిగిరి సీమలోని గాథాకారులు నాకు ఈ క్రింది విషయములను జెప్పిరి:-

కాటమరాజు నల్లసిద్ధిరాజు సభలోనికి పోయి, పచ్చిక బీళ్లను పుల్లరి కిమ్మని కోరగా, యాదవులు వెఱ్ఱివారనియు, వారి దగ్గరనుండి అత్యధికముగా ధనమును గుంజ వచ్చుననియు నల్లసిద్ధి తలచి, పుల్లరి ఒడంబడికలో ఎక్కువ నియమముల నుంచెనట: నల్లసిద్ధిరాజు యాదవులను జూచి—

"ఆకు రాసే కరణానికి ఆరువేల వరహాలు
ఎఱసిద్ధిరాజుకు ఏడువేల వరహాలు
పాపసిద్ధి రాజుకు పదివేల వరహాలు
కొండికసిద్ధిరాజుకు కోటివేల వరహాలు
కుందమాదేవులకు కుంకుమ పసుపులకు
పదివేల వరహాల పైక మిచ్చేరా ?"[37]—అని ప్రశ్నించినాడట. "ఆరుపుట్ట నేయి మాది, అవుకు పుట్టిన కోడెల్ల మాది" అని కూడ నియమమును జెప్పెనట. కాటమరాజు ఆతని దురాశను గ్రహించి, తెలివిగా మరియొక నియమమును జెప్పెనట: "ఆవుకు పుట్టిన కోడెల్లమీది, నీరున పుట్టిన పూరెల్లమాది" అని ప్రకటించెనట. నల్లసిద్ధిరాజు అందులకు అంగీకరించెను. ఈ ఒప్పందముచే పచ్చిక బీళ్లేకాక, వరి పొలములును యాదవులవే యగుచున్నవి. వరి కూడ నీరున పుట్టినదేకదా: అందుచే వరి పొలములను మేపుకొనుటకు కూడ యాదవు

---

37. నెల్లూరు జిల్లా, దర్శితాలూకా, గంగదొనకొండ గ్రామమునకు చెందిన పూజారి సుబ్బయ్య అను వృద్ధగాథాకారుడు 12-9-1966న నాకు పాడి వినిపించినది.

అకు హక్కున్నదని: పైగా, కుందమాదేవి 'చుండి'[38] బోయలచే కాటమరాజు యొక్క ఆవులను చంపించిన తరువాతనే యాదవులు కోపములో పైరుచేలను మేపినారని. అంతకు పూర్వము పచ్చిక బీళ్లలోనే మేపుకొనుచుండిరని. "నీరున పుట్టిన పూరెల్ల మాది" అనుటచే పరిపాలములేకాక, నెల్లూరి ప్రజలను యాదవులు సొత్తేయగుదురని యీ గాథాకారులు వాదింతురు. మానవుడును నీటిలోనుండిపుట్టిన వాడే నటః "ఆవుకు పుట్టిన కోడెల్ల మీది, నీరున పుట్టిన పూరెల్ల మాది"లని యాదవులు రాగి శాసనము వ్రాయించుకొనిరి. దేవసాక్షులను పెట్టుకొనిరి. అందుచే కాటమరాజుగారి తప్పేమియు లేదని కనిగిరి సీమలోని గాథాకారులు వాదించుచున్నారు.

ఈ పుల్లరి ఒడంబడికను, యుద్ధమునకు దారి తీసిన కారణములను సమగ్రముగా చర్చించు వీరగాథ 'జన్నివాడ కథ'. దీనికి 'పుల్లరి కథ, దక్షిణాది ఆవుల మేపు, ఆవుల మేపులు-దక్షిణకాండము, చదరంగము కథ' అను నామాంతరములున్నవి. ఈ కథ గల తాళపత్ర గ్రంథము నాకు కృష్ణాపండలమున 1964 లో లభించినది. అందు కనిగిరి సీమలోని యాదవ గాథాకారుడు పైన చేసిన వాదమును పూర్వ పక్షము చేయు అంశములు అనేకములున్నవి. పంచి బోయలు ఆవులను ప్రేయుటకు ముందుగానే కాటమరాజు పైరుచేలను మేపినట్లుగా ఈ కథలో నున్నది. స్థానిక చరిత్రలు పదునెన్మిదవ సంపుటములో కూడ ముందు కాటమరాజు నెల్లూరి సీమలోని పరిపైరును మేపినట్లును, తరువాత కుందమాదేవి చిలుకను యాదవులు చంపినట్లును, ఆమె ఆలమందను పొడిపించినట్లును గలదు. వర్షాభావముచే పచ్చికబీళ్లు ఎండిపోగా కాటమరాజు నెల్లూరు రాజ్యములోని పరిచేలను మేపినట్లుగా పట్టపురాణివైపు కీయతు కూడ సాక్ష్యమిచ్చుచున్నది. కుందమాదేవి ఆవులను చంపెనను కోపముతో యాదవులు పరిచేలను మేపినట్లుగా ఎచ్చటను లేదు. "నీరున పుట్టిన పూరెల్ల మూడి" అను ఒప్పందముచే

---

88. 'చుండి' అనునది ఒక బోయపల్లె. కనిగిరినుండి నెల్లూరుకు పోవు మార్గములో పామూరు – నెల్లూరు మధ్యకలదు. ఈ బోయపల్లె పాలకులను 'బోయ దొరలు' అందురు. కుందమాదేవి యీ గ్రామమునుండి బోయలను రప్పించి, కాటమరాజు యొక్క ఆలమందను పొడిపించెనని గాథాకారులు పాడుచుందురు.

వరిచేలును, కడకు నెల్లూరి ప్రజలును యాదవుల సౌ త్తగుననుట పీడివాదము. పచ్చిక బీళ్లవరకే యాదవులహక్కు ప్రైగా,కాటమరాజు నల్లసిద్ధితో ఏదోవిధముగా తగువుపెట్టుకొని, పోలురాజునాటి పగలు తీర్చుకొనవలెనను సంకల్పముతోనే నెల్లూరి సీమకు వచ్చినట్లుగా 'జన్నివాడ కథ'లో స్పష్టముగా నున్నది. కాటమ రాజు తన విస్తారమైన పశుగణమును మేపుకొనుచు, దేశమంతయును పరి భ్రమించుచు, తన తండ్రులనాటి పగలను తీర్చినట్లుగా ఈ కథలో చెప్పబడినది. ఈ కథా ప్రారంభమున కాటమరాజు తన సోదరులను పిలిచి, తమ తండ్రి తాతల పగవారి నందరిని తాను చంపితిననియు, ఇక పోలురాజు పగవాడైన ముక్కంటి వంశములోని వాడగు నల్లసిద్ధితో పోరాడవలెననియు, ఆతనితో పొందు చేసికోరాదనియు నిట్లు చెప్పను:

"ముందు మన పెద్దలు మూడు లోకములు
కద నిల్పె వలురాజు ఘనుడు మనతాత
అతని కుమార్లు ఎంచితే అతిబాలదేవులు
పంచమవేదాంతులు బల్లిదు రేగుశను
మించిన దేశాధిపతులు మెచ్చికొనియాడ
వంచితమ్ముగ కవులావులు పాళ్లు పంచుకోని
అంచితమ్ముగ పుణ్యాలై అటుచెల్లినారు
వారిని చంపిన వారిని తాజెప్పెద వినుడి
ముత్తాత పగవాణ్ణి మొత్తివేసితిని
తమ తాత పగవాణ్ణి సంహరించితిని
సింహాద్రిరాజు పగవాణ్ణి చేరవేసితిని
పెద్దిరాజు పగవాణ్ణి పెరికి వేసితిని
ఎఱనూక రాజు పగవాణ్ణి ఏపణగించితిని
నలనూక రాజు పగవాణ్ణి నరికివేసితిని
పోలురాజు పగవచ్చె తమ్ములారా : పోరాదు మనము
వాడు దగ్గరకు వచ్చెను సిద్ధిరాజుల వారికి మనకు
పొందులు చేసికొని పోరాదు మనము"[39]

---

39. 'జన్నివాడ కథ', తాళపత్ర గ్రంథము, కుచ్చికాయలపూడిప్రతి, ఆకులు 1,2.

దీసినిబట్టి నల్లసిద్ధిరాజు తాతచోడ చిక్కయో, లేక తండ్రి మహమసిద్ధియో, కాటమరాజు పినతండ్రియగు పోలురాజును చంపెనని చెప్పవచ్చును. చోడ తిక్కరాజే చంపియుండును. వీరికొక చుట్టము బలుమూర్తి. ఇట్టివారెట్లు ఏలా శాసనములో "చోడాని కాలమున వల్లురాజాద్రా నిలిచి పోలురాజాద్రా చ—"అని కలదు. కావున చోడ తిక్కరాజు పోలురాజునకు సమకాలికుడుగా కన్పట్టు చున్నాడు. 'చోడాని' పంపిన 'ముక్కంటి'చే పోలురాజు హతమార్చబడిన పోలు రాజు కథతో గూడా సుస్పష్టి. కాబట్టి చోడతిక్కరాజే (క్రీ.శ. 1200-40) పోలురాజును చంపి యుండునని నేను తీర్మానించుచున్నాను. కాని యీ చోడాని శ్రీరంగ పట్టణము నేలుచున్నట్లుగాని వారికి కప్పకట్టించినట్లుగాని పోలురాజు కథలోనున్నది. ఇది నల్లసిద్ధి పల్నాటనుటంటి ఎంతలేదు వారమున్నది. [చరిత్రలోని త్రిలోచనపల్లవుడే పోలురాజుకథలో 'ముక్కంటి' గాను, కరికాల చోళుడే 'చోడాని'గాను పేర్కొనబడినారని అనుమానించుటకు వీలున్నది. కాని వారి కాలములు అతుకవు] ఈ జన్నివాద కథలో కుందమాంబ నల్లసిద్ధిరాజుకును రెండవ భార్యగా చెప్పబడినది. ఈమె కోపము చిలుక అవతారములోనికి వచ్చి కూయుచుండగా కాటమరాజు అలసుంచ బెదరగనియు, అంతనే పద్మరాఘవుడు (కాటమరాజు చెలికాడు) దానిని బాణముతో కొట్టినావనియు ఈ కథలో గలదు.

9. న్యాయాన్యాయములు :-

ఇరు పక్షములవారును ఎరిగికొరు తమదే న్యాయమనియు, మరుపువారిది అన్యాయమనియు భావించినప్పుడే యుద్ధము వచ్చును. ఏ యుద్ధమందును ఒక పక్షమువారిది న్యాయమనియు, మరియొక పక్షమువారిది అన్యాయమనియు మనము చెప్పలేము. పాక్షిక దృష్టితో వ్రాయబడిన కావ్యములనుగాని, పాడబడు వీరగాథలనుగాని నమ్మరాదు. రామాయణ మహాభారతములవంటి గొప్ప ఇతిహాసములే పాక్షిక దృష్టితో వ్రాయబడినవని కొందరు విమర్శకులు అభిప్రాయము. ఈ దృష్టి వీరగాథలలో మరింత స్పష్టముగా గోచరించును. పల్నాటి వీరకథలు బ్రహ్మనాయని పక్షమువైపు మొగ్గుచూసి, ఆతనిని సాత్తు విష్ణుమూర్తిగా చిత్రించుచు రచింపబడినవని. ఇందు నాగమ్మ బహు దుష్టురాలుగా చూపబడినది. నిజమున కామె గొప్ప రాజకీయ ప్రజ్ఞాధురంధరురాలు. బొబ్బిలికథ బొబ్బిలి రాజుల యందభిమానము చూపుచు వ్రాయబడినది. ఇందు విజయరామరాజు పాత్ర

చాల సీచముగ చిత్రింపబడినది. ఇది సత్యదూరమగు చిత్రణము. కాని కాటమ రాజు కథలు వీరగాథా కవిత్వమున తప్ప బుట్టినవని చెప్పనచ్చును. కతియావుల రాజు కథలో ఆతని శౌర్యసాహసము లెట్లు కీర్తింపబడెనో, చల్లవారి జగడములో ఖడ్గతిక్కన శౌర్యసాహసములును అట్లే చిత్రింపబడినవి. చల్లవారి జగడమునకు 'తిక్కనామాత్యుని కథ' అను నామాంతరము కూడ కలదు. ఇది యాదవ గాథా కారుల యొక్కయు, కవుల యొక్కయు హృదయ వైశాల్యమునకు గీటురాయి. లేగ దూడలవంటి అమాయకులైన యాదవుల నిర్మల హృదయమిందు ప్రత్యక్ష మగుచున్నది: కావున యుద్ధములోని న్యాయాన్యాయములను విచారించుటకు నిష్పక్షపాతముగా రచింపబడిన యాదవరాజుల వీరగాథలే మనకు సాక్ష్యములు.

నల్లసిద్ధి రాజ్యములోని పరిపైరులన్నియును కాటమరాజు యొక్క గోగణ ముచే నాశనమైనవి-ఇది సత్యము. కాటమరాజు యొక్క ఆలమంద బోయలచే పొడువబడినది-ఇదియును సత్యమే. ఇట్టిరువురకును నష్టము వాటిల్లి నను మొదట చేసికొనిన ఒడంబడికను మీరుట మాత్రము పొడికాదు. తమకు నష్టము వాటిల్లిన దని తెలిసికొనిన మరుక్షణమే ఒడంబడికను రద్దు చేసికొని, అప్పటివరకును ఒడంబడికలో నున్న ప్రకారము పాటించి, ఎవరిదారిని వారు పోయినచో యుద్ధము జరిగెడిదికాదు. కాని కాటమరాజు అట్లు చేయలేదు. తనకు కలిగిన నష్టమునకు పుల్లరిని ఎగవేయుట ద్వారా 'భర్తీ' చేసికొన్నాడు. ఇది ఒడంబడికకు విరుద్ధము. ఒడంబడిక రద్దు చేసికొని తిరిగి పోవునాటి వరకును, లేదా బోయలు పశువులను చంపు నాటి వరకును నల్లసిద్ధికి చెందవలసిన కోడెదూడల నిచ్చియుండవలసినది. కాని కాటమరాజు నెల్లూరిసీమ నుండి వెడలిపోవుచు, ఒడంబడిక ప్రకారము నల్ల సిద్ధికి చెందవలసిన కోడెదూడలను సహితము తరలించుకొని పోయినాడు. ఈ విష యము పట్టపురావికై ఫిర్యాదులో స్పష్టముగా నున్నది: " ..... నెల్లూరి నల్లసిద్ధ దేవ చోళ మహారాజుల వారికిన్ని కాటమరాజు వారికిన్ని విరోధం పుట్టి కాటమ రాజువారు తమ గోగణమును అదివరకు మందలో వున్న కోడెదూడలు సహా మళ్ళించుకుని నెల్లూరిసీమ విడిచి పట్టపురావికిన్ని పినాకిని నదికిన్ని ఉత్తర భాగ మందుల పైన ప్రాసిన పర్వత ప్రదేశముకు లేచి వస్తుండగా ....." [40], పుల్లరి

---

40. చూ. కాటమరాజు కథ, పీఠిక, పుట xix

యొచంబడిక ప్రకారము 'ఆదిపరపు మందలో వున్న కోడెమూవలు' నల్లసిద్ధికి చెందును. వానిపై కాటమరాజునకు హక్కులేదు. అతడు తన గోగణమును మాత్రమే మరలించుకొని పోవుట బాగుండును. కాని కాటమరాజు 'ఆదిపరపు మందలో వున్న కోడెమూవలు సహా మళ్లించుకొని' పోయినాడు. ఇది కయ్యమునకు కాలుదువ్వుటవంటిది. మొదట, ఒచంబడిక ప్రకారము పుల్లరి నిచ్చి వేసి, తరువాత తనకింత నష్టము వచ్చినదనియు, దానికి పరిహారము చెల్లింపులసి వచ్చియు నల్లసిద్ధిని కోరియుండవచ్చును. లేదా మధ్యవర్తులను నియమించి వ్యాజ్యము చేసి ధర్మము పొందవచ్చును; దానికాదారుండు పంపవచ్చును. ఇట్లు చేయుట పోయి కాటమరాజుతోని తొందరపాటుపు సూచనయును ఈ తొందరపాటుకును కారణము పోలిరాజు నాటి ప్రాత పగలే కావచ్చును.

అట్లే ఒక ప్రక్క పుల్లరిని వేసికొనుచు, తన రాజ్యమున మేయుచున్న గోగణముల క్షేమమునరయకుండుట నల్లసిద్ధి తప్పు. ఒకదానికుండి ఫలితమును పొంద గోరినప్పుడు దానిని సంరక్షింపవలసిన బాధ్యతయు మనపైనుండును గదా: కుందమాదేవి చుండిపోయులచే గోహత్య చేయించునప్పుడు, నల్లసిద్ధి దానిని ముందుగా తెలిసికొని వారించియుండవలసినది. అతడట్లు చేయలేదు. గోహత్యనుపేక్షించుట ఈ రాజు కావించిన మహానేరము:

కాటమరాజును నల్లసిద్ధియు తమతమ విద్వేషములను వితర్కించుకొని సర్దుకొనెడి వారే: కాని కుందమాదేవి వారిరువురిమధ్యను స్పర్ధను రగుల్కొల్పిన ట్లుగా కనబడుచున్నది. కాటమరాజునకు "కుదిరితే ఆరామడ చెదిరితే పన్నెండామడ" విస్తరించియుండు గోగణమున్నది. శ్రీశైల ప్రాంతమున శ్రీమము వచ్చుటచే నెల్లూరి సీమకు తరలి వచ్చినాడు. అతని దురదృష్టముచే ఈ నెల్లూరిసీమయందును వర్షాభావముచే పశువులకు కసవు కరవయ్యెను. ఆకలిచే నకనకలాడు ఆ పశువులను పట్టుట దుర్భరమై వరిపొలములపైకి వదలి యుంతును. లేదా ఆ పశువులే పొరపాటున, పాలకుల ప్రమత్తత వలన పైరు చేలలో పడియుండవచ్చును. ఈ కారణముచే అతని అలమందను పొడిపించుట మహా పాపము: 'పశువులను జాగ్రత్త పరచుకొనుము' అని హెచ్చరించినచో సరిపోయె

డిది. ఈదుష్కార్యమును కుందమాదేవి చేయించినది. దీనిని నల్లసిద్ధియే చేయించినాడని కాటమరాజు అపోహపడినాడు. కావున ఈయుద్ధమునకు ప్రధాన కారణము కుందమాదేవియే. కాటమరాజు-నల్లసిద్ధి : ఈయిరువురును నిర్దోషులేయని నా నమ్మకము.

ఈ దుష్కార్యము చేసిన కుందమాదేవికిని ఒక కారణమున్నది. తన పెంపుడు చిలుకను యాదవులు చంపినారనుట యీ కారణము. ఇది బలమైన కారణము కాదు. పెంపుడు చిలుకను చంపినంత మాత్రమునగోహత్యకు పూనుకొనుట మహాపాపము. ఆది పెంపుడుచిలుక యని యాదవులకు తెలియదు. దాని కూతలకు గోవులు మేతలు మాని బెదరి లేగలను త్రొక్కుకొనుచు పారిపోవుచున్నవి. అట్టి పరిస్థితులలో పసులకాపరులు దానిని కూల్చుట తప్పుకాదు. బాణప్రయోగము జరిగిన తరువాత మాత్రమే అది పెంపుడు చిలుకయని యాదవులు గ్రహించిరి.

10. జయాపజయములు : -

పల్నాటి వీరకథలలో బ్రహ్మనాయడు విజయుడైనట్లుగనే కాటమరాజు కథలలో యాదవులే విజయులైనట్లుగా వర్ణింపబడినది. యుద్ధానంతరము కాటమరాజును అయితమరాజును సజీవులై యున్నట్లు కలదు. దేవతలు పుష్ప వర్షము కురిపింపగా, మరణించిన యాదవవీరులును, ఆవులును, ఎద్దులును తిరిగి బ్రతికినట్లుగా వర్ణింపబడినది. (చూ. కాటమరాజుకథ, వేటూరి వారి పరిష్కృతము, పుట 152) కాని స్థానిక చరిత్రలనుబట్టి నల్లసిద్ధియే విజయుడని తెలియుచున్నది. మల్లంపల్లి సోమశేఖరశర్మగారును ఈయభిప్రాయమునే వ్యక్తము చేసిరి :

Finally, thus Yadavas are said to have become victorious according to this work; but Local Records say that the King Nallasiddhi carried the day[41]

11. కాటమరాజు వంశవృక్షము : -

కాటమరాజు చంద్రవంశ క్షత్రియుడు. చంద్రుని నుండి కవులాపుల గంగురాజువరకును పూర్వవంశము; అక్కడ నుండి కాటమరాజువరకును ఉత్తర


41. Katamaraju Katha, Preface- p. xi

వంశము. పూర్వవంశము పౌరాణికము; ఉత్తరవంశము చారిత్రకము. యాదవుల పూర్వవంశ వృత్తాంతమంతయు గుంద్లపాలెము శాసనములో వివరింపబడినది. ఇది వైశంపాయనుడు పరీక్షిత్తునకు చెప్పినట్లుగానున్నది. - తదిలి వైవస్వతమనువు జన్మించెను. ఆ వైవస్వతమనువునకు యముడు, వైవస్వతుడు అను ఇర్వురు కుమారులును; యమున, తపతి అను ఇద్దరు పుత్రికలును పుట్టిరి. ఈ చతుర్విధ మానవులకు శేన ప్రముఖులైన రాజు లెనమండుగురు జన్మించిరి. - ఇక్కడితో ఈ వంశక్రమము తెగిపోయినది. దీని తరువాత 'ఆ ముని పుత్రికలైన యిలగన్యకు, సోమపుత్రుడైన బుధునకు పురూరవ చక్రవర్తి పుట్టె' అని కలదు. ఇచట 'ఆ ముని' అనగా ఎవరో తెలియరాదు. కశ్యపుడు కావచ్చును. చంద్రుని నుండి వంశక్రమము ఈ క్రింది విధముగానున్నది:

"చంద్రుడు - బుధుడు (భార్య: ఇలగన్య) - పురూరవ చక్రవర్తి - ఆయువు నహుషుడు - యయాతి - యదుపు - ఆసూరుసుడు - వసుదేవుడు - కృష్ణుడు - వజ్రధరుడు - దధిసంగుడు; కృష్ణుని రెండవకుమారుడు అనిరుద్ధ గోవిందుడు - - ం - ఉపనందు - అమృతాంభోజుడు - విజయాంభోజుడు - కరుణాంభోజుడు - గజాయాంభోజుడు - రాయాంభోజుడు - రత్నాంభోజుడు - పేరమిజయరాజు - పద్మనరాజు - శ్రీకూర్మరాజు - సింహాద్రిరాజు - వల్లురాజు - పోలురాజు - కాటమరాజు".


కాని యీ శాసనములో తప్పులు మెండుగా నున్నవి. యాదవుల పూర్వవంశమే కొంత విపరముగా చెప్పబడినదికాని ఉత్తరవంశము మిక్కిలి అసమగ్రముగ నున్నది. వలురాజు పుత్రులు పౌత్రులు సరిగా చూపబడలేదు. వలురాజు తరువాత పోలురాజును, అతని తరువాత కాటమరాజును గలరు. కాటమరాజునకు పోలురాజు పినతండ్రియేకాని తండ్రికాదు. కాటమరాజు తండ్రి పెద్దిరాజు. వలురాజునకైదుగురు పుత్రులుండగా, ఐదవ వాడగు ఒక్కపోలురాజు మాత్రమే చెప్పబడినాడు. పెద్దిరాజాదులులేరు. అట్లే వలురాజు తండ్రియగు గంగురాజును ఎందులేడు. పూర్వవంశమున గూడ కృష్ణుని తరువాత ఉపనందుని వరకును వంశక్రమము సరిగాలేదు.

యాదవుల పూర్వవంశమును గూర్చి 'రాజవంశ ప్రదీపిక'లో సర్వ సమగ్రముగ నున్నది. ఇందు నారాయణమూర్తి - బ్రహ్మ - అత్రి - చంద్రుడు - బుధుడు - పురూరవుడు మున్నగువారు మొదలుగా కలియుగ ప్రారంభమునగల పరీక్షిన్మహారాజు వరకునుగల 617 మంది చంద్ర వంశజుల నామములు, పుత్ర పౌత్రాది బాంధవ్యములు సంపూర్ణముగా నీయబడినవి. ఇది మొదటి భాగము. రెండవ భాగమున కలియుగములోని చంద్రవంశ క్షత్రియులు తెలుపబడినారు. అందు యదు వంశ క్షత్రియులను గురించి వ్రాయబడిన విషయములను ఈ క్రింది విధముగా చూపవచ్చును : -



బత్తుల లక్ష్మయ్యగారు రచించిన రాజవంశ ప్రదీపికలో మూడు దోషములు కొట్టవచ్చినట్టు కనబడుచున్నవి: (i) వీరగాథలనుబట్టి, కవులావుల గంగురాజునకు నల్గురు పుత్రులనియు, వారిలో ఆవుల వలురాజు జ్యేష్ఠుడనియు, ఆ వలురాజునకుసింహాద్రిరాజాదులై దుగురుతనయులనియుతెలియుచుండగా, రాజవంశ ప్రదీపికలో ముగ్గురు వలరాజులు,ఇద్దరుగంగురాజులుచెప్పబడిరి.సింహాద్రిరాజువకు గంగురాజు మూడు తరముల పై వానిగా చూపబడినాడు. ఇది సరికాదు. సింహాద్రి రాజు పితామహుడే గంగురాజు. ఈ గంగురాజు తండ్రి మరల వలరాజని లక్ష్మయ్యగారువ్రాసిరి. దీనికేమి ప్రమాణమున్నదో తెలియదు. నాకు లభించిన తాళపత్రగ్రంథము (జన్నివాడకథ) లో గంగురాజుతండ్రి 'యచమాద్రి' అని యున్నది. గోవుల నాగేశ్వర కవిగారు తమ పెద్దిరాజు నాటకమున గంగురాజు తండ్రి సింహాద్రిరాజని వ్రాసిరి. శాసన ప్రమాణమును బట్టియు, పురాణములను బట్టియు గంగురాజుతండ్రి సింహాద్రిరాజు, సింహాద్రిరాజు తండ్రి శ్రీకూర్మరాజు.

కాటమరాజు కథాచక్రమున మొట్టమొదటికథ 'వల్లురాజుకథ' ('వలరాజు' అను శబ్దమే జనవ్యవహారమున'వల్లురాజు'గను, 'వలురాజు'గను మారియుండును) ఈ వల్లురాజును 'ఆవుల వలురాజు' అందురు. ('ఆవుల' ఇంటిపేరు కానోపును) ఇతడు కవులావుల (=కవిలావుల)గంగురాజు-గంగమ్మ అను చంపతులకు పుట్టెననియు, ఇతనికి హరిగోపాలుడు, నందగోపాలుడు, గోవర్ధనుడు అను ముప్పురు తమ్ములుగలరనియుఇతనిపుత్రులలోసింహాద్రి-పెద్ది-ఎఱనూక-నలనూక-పోలురాజు లనియు నాకు లభించిన'వలురాజుకథ' తాళపత్రగ్రంథములో స్పష్టముగానున్నది. పిచ్చయ్యగారు ప్రకటించిన 'వలురాజుచరిత్ర' యందును ఇట్లేయున్నది. (చూ. పుటలు 1.2). కాబట్టి లక్ష్మయ్యగారిచ్చిన కవులావుల గంగురాజు -వలరాజు (ముగ్గురుతమ్ములు)-గంగురాజు-ఆవులవలరాజు-సింహాద్రి పెద్దినాదాదులు' అను వంశక్రమము తప్పు. హరిగోపాలాదులను సోదరులుగా కలిగిన 'వలరాజు'ను,సింహాద్రి పెద్దినాదాదులను పుత్రులుగా గలిగిన'ఆవుల వలరాజు'ను కొక్కరే. వీరిరువురను వేర్వేరుగా చూపి, వీరిమధ్య మరలనొక గంగురాజును [illegible] అసంగతముగా నున్నది. కావున ఈ చారిత్రక వంశక్రమ ప్రారంభము [illegible] చూపవలయును:-




(ii) బత్తుల లక్ష్మయ్యగారు, సింహాద్రిరాజు కుమారుడగు కతియావుల రాజును, సింహాద్రిరాజు పుత్రికయగు చిటినూకను, నలనూకరాజు సంతానముగా జూపిరి (చూ. రాజవంశప్రదీపిక, పుట. 188). ఇది రెండవతప్పు. కతియావుల రాజును ఆతని చెల్లెలు చిట్టినూకయు సింహాద్రిరాజు సంతానముకాని, నలనూక రాజు సంతానము కాదు. నలనూకరాజునకు ఎఱ్ఱయ్య ఒక్కడే కొడుకు.

(iii) కాటమరాజు కథాచక్రమునబట్టి, పోలురాజునకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. భక్తిరన్న, అయితమరాజు, ముమ్మయ్య అనువారు పుత్రులు. అగుమంచి పుత్రిక. ఈ అగుమంచి, కాటమరాజు మేనత్తయగు కొమరమ్మ పుత్రుడగు పుత్తమరాజును వివాహమాడెను. కాని బత్తుల లక్ష్మయ్యగారు "బత్తినిరాజు, అయితవరాజు, ముమ్మరాజు, అగుమంచిరాజు- యీనలుగురు కుమార్తలు. వీరిలో బత్తినిరాజు అనువాడు శ్రీశైలమఠములో నున్నాడు. తక్కినవారందరు యద్రగడ్డపాటి యుద్ధములో చనిపోయినారు"[42] అని వ్రాసిరి. ఇది మూడవతప్పు. అగుమంచి స్త్రీయేకాని పురుషుడుకాడు.

---

42. రాజవంశ ప్రదీపిక, పుట 188.

లక్ష్మయ్యగారు నలసిద్ధిరాజు సోదరులనుగూర్చ సరిగా చూపలేదు. "నల సిద్ధిరాజు, ఎఱసిద్ధిరాజు, పాపసిద్ధిరాజు, కొండికసిద్ధిరాజు, కొమారసిద్ధిరాజు" అను నైదుగురన్నదమ్ములను గాథాకారులు తరచు పేర్కొనుచుండుదురు. కాని లక్ష్మయ్యగారు కొండికసిద్ధిరాజును పేర్కొనక, 'మనుససిద్ధి' నామమును ప్రథమమున చేర్చిరి. మొత్తముమీద బత్తుల లక్ష్మయ్యగారు కాటమరాజు పూర్వీకుల పురాణవంశవృక్షమును విపులముగా నిచ్చిరిదాని, చారిత్రక వంశ వృక్షమును తప్పుల తడకగా జేసిరి.

1953-54 లో ఆచార్య రిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు ఆంధ్ర పత్రిక సంవత్సరాది సంచికలో ప్రకటించిన వ్యాసములో యాదవరాజుల వంశ క్రమము నిచ్చిరి. వీరు చారిత్రక వంశక్రమమును (వీరగాథల నాధారముగా జేసికొని చెప్పినది) చక్కగా విడదీసిరి కాని, పురాణ వంశక్రమమును సరిగా చర్చింపలేదు. వీరిచ్చిన పురాణ వంశక్రమ మిట్లున్నది: "ఆనంచగోపాలుడు-వసు దేవుడు-శ్రీకృష్ణుడు-మన్మథుడు-అనిరుద్ధుడు-ఇంద్రదేవుడు-శ్రీజవుడు - సాత్య-కురవలుడు-కవులావుల గంగురాజు". ఈ వంశక్రమము కప్పదాటుపలెనున్నది. కురవలుని కుమారుడే గంగురాజనుట అసమంజసము. ఈ గంగురాజు శ్రీకృష్ణునకు వీడవతరమువాడనుట హాస్యాస్పదము. వీరిచ్చిన యీ వంశక్రమమంతయును తప్పు. దీనిని వీరు ఎక్కడ సంపాదించిరో తెలియదు.

తాళపత్రగ్రంథములలోని వీరగాథల నాధారముగా జేసికొని, 1962 లో గోవుల నాగేశ్వరకవిగారు 'మదనకుంభిని యుద్ధమను పెద్దిరాజు నాటకము'ను రచించిరి. ఈనాటకాంతమున వీరు 'యదువంశక్రమము'ను విపులముగా నిచ్చి యున్నారు:— "మొదట విష్ణువు, ఆయనకు బ్రహ్మ, ఆపిమ్మట క్రమంబుగా అత్రి, చంద్రుడు, బుధుడు, పురూరవుడు, ఆయువు, నహుషుడు, యయాతి, యదువు, క్రోష్టువు, వృజినవంతుడు, శ్వాహితుడు, బేరుశేకుడు, చిత్రరథుడు, శశిబిందుడు, పృథుశ్రవుడు, ధర్ముడు, ఉశనుడు, రుచికుడు, జ్యాముఘుడు, విదర్భుడు, కుంతి, దృష్టి, నిర్వృతి,దశార్హుడు, వ్యోముడు,జీమూతుడు, వికృతి, భీమరథుడు, నవరథుడు, దశరథుడు, శకుని, కుంతి, దేవరాతుడు, దేవక్షత్రుడు, సృంజయుడు, కురువశుడు, వసువు, పురహోత్రుడు, అంశువు, సాత్వతుడు, భజమానుడు, అంధకుడు, విధూరథుడు, భోజుడు, హృదికుడు, దేవమీఢుడు,శూరుడు,

వసుదేవుడు, కృష్ణుడు, ప్రద్యుమ్నుడు,అనిరుద్ధుడు, వజ్రుడు,ప్రతిబాహుడు, ఉగ్ర సేనుడు, శ్రుతసేనుడు, ఉపనందుడు, అమృతాంభోజుడు, విజయాంభోజుడు, కనకాంభోజుడు, గజాంభోజుడు, రాయాంభోజుడు, రత్నాంభోజుడు, వీరవిజ యుడు, పద్మరాజు, కూర్మరాజు, సింహాద్రిరాజు, గంగురాజు, వలరాజు, పెద్ది రాజు, కాటమరాజు."

దీనినిబట్టి కాటమరాజు విష్ణుమూర్తికి డెబ్బది నాల్గవతరమువాడు; శ్రీకృష్ణు నకు ఇరువది మూడవతరమువాడు. కాటమరాజునకు సంబంధించిన పురాణవంశ క్రమములలో ఇది మిక్కిలి సమంజసముగా నున్నది. గుండ్లపాలెము శిలాశాసనము కూడ దీనిని బలపరుచుచున్నది.

కాటమరాజు కథాచక్రమున కొన్ని వీరగాథలలో ఈ వంశక్రమ వర్ణన లున్నవి. ప్రకాశం మండలమున కనిగిరిసీమలో 'కంకణంపాడు' అను గ్రామ ములో 1966 లో నాకు లభించిన 'పోలురాజు కథ' అను తాళపత్ర గ్రంథమున చివరి యాకులలో కాటమరాజు వంశక్రమ వర్ణనము ఈ క్రింది విధముగా నున్నది:

"ఆది నారాయణ వంశంబు గనుక
వేదాంత ముఖ్యుండు ఆది బ్రహ్మంబు
ఆదిబ్రహ్మము సుతుడు అరుకులరాజు
తేజర్షిలగ మహదేవేం ద ఘనుడు
ఆ యింద్రునకు సుతుడు కాలయముండు
తొడనుడ అతనికి దుందుమారుండు"

ఈ దుందుమారునకు సూర్యవంశంబు వరుసగా "త్రిశంకుడు-హరిశ్చం ద్రుడు-లోహితుడు-పునోరవుడు-ఇక్ష్వాకురాజు - సూరప్రముఖుండు - అమరుడు- అరణ్యుడు-అజవు - రఘువు - దశరథుడు - శ్రీరాములు-కుశలవులు - లవునకు ప్రతాపుడు" పుట్టినట్లుగా వర్ణింపబడినది. ఆతరువాత, దుందుమారునకు సోమ వంశంఖున గలిగిన రాజుల వంశక్రమము చెప్పబడినది:

"అంతట సోమ వంశంబున సూర్యప్రమణ
సూర్యప్రమణ కొమారుడు పూరుడు
పూరుని తమ్ముడు యదుండు
యదునకు శీలగోపాలు
శీలగోపాలుని కొమారుడు శూరసేనుడు
శూరసేనుని కొమారుడు వసుదేవుడు
వసుదేవుని కొమారుడు శ్రీకృష్ణుడు
శ్రీకృష్ణుని కొమారుడు మన్మథుడు
మన్మథుని కొమారుడు అంభజుడు
అంభజుని కొమారుడు రాయంభోజు
రాయంభోజుని కొమారుడు రత్నంభోజు
రత్నంభోజు కొమారుడు విభూతి భాస్కరుడు
విభూతి భాస్కరుని కొమారుడు జడల శంకరయ్య
జడల శంకరయ్య కొమారుడు విరిజ్ఞపరాజు
విరిజ్ఞపరాజు కొమారుడు అగ్గడాల వొలురాజు
అగ్గడాల వొలురాజు కొమారుడు ఆవుల వొలురాజు
ఆవుల వొలురాజు కొమారుడు పెద్దురాజు
పెద్దిరాజు కొమార ! సద్గుణాకార
కడయంత మంధున వోరన్న కాటమరాజా !"

ఇందలి వంశక్రమమునకును, గోవుల నాగేశ్వరకవి గాంచిన వంశక్రమమునకును భేదమున్నది. కాటమరాజు సోమవంశమువాడు కాగా, ఇందు సూర్యసోమ వంశములు రెండును చెప్పబడినవి. నాగేశ్వరకవి శ్రీకృష్ణునినుండి కాటమరాజు వరకును ఇరువదిమూడు తరములు చెప్పగా, ఈ తాళపత్ర గ్రంథమున పండ్రెండు తరములు మాత్రమే చెప్పబడినవి. పేర్లుకూడ భిన్నముగానున్నవి. అవుల వలురాజు తండ్రి గంగురాజనియు, తాత సింహాద్రిరాజనియు, ముత్తాత కూర్మరాజనియు నిత్యాదిగా నాగేశ్వరకవి నాటకమున నుండగా, ఈ

తాళపత్ర గ్రంథమున ఆవుల వలురాజుతండ్రి అగ్గణాల వలురాజనియు, తాత విరిజ్జపరాజనియు, ముత్తాత జడల శంకరయ్య అనియు నిత్యాదిగా నున్నది.

నాకు కృష్ణామండలమున కైకలూరు తాలూకా 'పెరికగూడెం' గ్రామములో లభించిన (1984 లో) 'జన్నివాడ కథ' అను తాళపత్రగ్రంథమున యదువంశక్రమము పై రెండింటికన్నను భిన్నముగా నున్నది. ఇందు సూర్య సోమవంశములు రెండును సుదీర్ఘముగా వర్ణింపబడినవి. కాటమరాజు నెల్లూరు పచ్చిక బీళ్ళలో పశువులను మేపుచుండగా నెల్లూరిలోని పల్లికొండపెరుమాళ్లు బ్రాహ్మణరూపమున వచ్చి అతనితో యాదవ వంశక్రమము నిట్లు చెప్పను:

"మందరాద్రి సముద్రము దరవంగ మరి గోవు పుట్టె
గోవుల వెంటనే గోవుల రక్షకుడు పుట్టె
గోవుల రక్షకుండు తెచ్చిన అమృతము
వారి దేవాది దేవతలకు పంచిపెట్టించెను
ఆయుగం పొడిమారి ఆదియందుండెను
గోవుల రక్షకునికి జయంత్రుడు అని ఒక కుమారుడు జన్మించెను
ఆకుమారునికి అగసనందనుండు ఒక కుమారుడు జన్మించెను.
ఆ మహారాజుకి అగసనందన కుమారుడు సింహానందనుడు
సింహనందను కుమారుడు అగసనందనుడు
అగసనందను కుమారుడు ఆదినారాయణుండు
అదినారాయణుని కుమారుడు బ్రహ్మ
బ్రహ్మకుమారుడు భృంగుమహాముని
భృంగుమహాముని కుమారుడు అమృతుండు
అమృతుని కుమారుడు ఆదివిశ్వబ్రహ్మ"

ఈ ఆది విశ్వబ్రహ్మనుండి రాజులు తండ్రికొడుకుల వరుసలో నిట్లు చెప్పబడిరి: "ఆది విశ్వబ్రహ్మ కుమారుడు సూర్యుడు-శనేశ్వరుడు-నయనేం ద్రుండు-కాలశంకరుండు-త్రిశంకరుండు - హరిశ్చంద్రుండు- లోహితాస్యుండు-దుందుభానుండు-యవనాశ్వుండు--మహాందాత - కృతాసంధనుండు - శాత్వసంద

నుండు-కనస్తుండు - కల్మషబాంధవుండు - అమితసౌర్యుండు - అంబరీషుండు-సోమంతు-డిల్లీపు-బగిరాజు-రఘు-భాస్కరుడు-ఆగ్నేయరుండు - శ్రీపుగసుండు-బసాసు-పుగిలి-పులివాతి-ధీరుడు-యక్షధీరుండు-పుషి-మిసపుషి-విస్సూట -హరిహార్జుడు-దశరథుడు-శ్రీరాపువుండు-కుశలపులు- కుంచగోపాలుండు - సర్వేశ్వరుండు-కేశగోపాలకుండు - ఆనంచగోపాలకుండు - వసుదేపుడు - శ్రీకృష్ణుడు-మన్మథుడు-ఇంద్రదేవుడు-ఆనంద సేనుండు - అంబోసు-పుట్టించోది - పీరంభోది-విజ యుంభోది-రాయంభోది-చుంచుంభోది-జలంభోది-కనకంభోది-యయాతి-"

"యయాతి కుమారుడు కపులావుల గంగురాజు
కపులావుల గంగురాజు కుమారుడు ఆవుల భూపతి
ఆవుల భూపతి కుమారుడు ఆవుల అమృతయ్య
ఆవుల అమృతయ్య కుమారుడు ఆవుల వలురాజు
వలురాజు కుమారులు ఐదుగురు వారు ఎవరెవరంటే
౧ సింహాద్రిరాజు ౨ పెద్దరాజు ౩ ఎరనూకరాజు
౪ నలసూకరాజు ౫ పోలురాజు....."[43]

మహాభారతము ప్రపంచ ప్రసిద్ధికెక్కిన యితిహాసము. ఇందలి శ్రీకృష్ణుడు దైవాంశ సంభూతుడు. ఇతడు చంద్రవంశ క్షత్రియుడగు యాదవుడు. శ్రీకృష్ణ భగవానుని నుండి కాటమరాజు వరకునుగల తరములను పరిశీలించుట ఆసక్తికము. పల్నాటి వీరకథాచక్రమున బ్రహ్మనాయుడు కృష్ణుని అవతారముగా భావింపబడి 'నీలవర్ణు'నిగా పలుమారులు సంబోధింపబడెను. అట్లే యాదవ భారతమని పిలువబడు కాటమరాజుకథా చక్రమున కాటమరాజుకూడ కృష్ణుని అవతారముగా చెప్పబడి 'నలనన్న' అనుపేరుతో తరచు ప్రస్తుతగుచుండును. మహాభారతమున శ్రీకృష్ణుడే అపరనిష్ఠవగుట ప్రసిద్ధము. (భారత భాగవతములలోని శ్రీకృష్ణపాత్ర ప్రాముఖ్యమును చూచి జానపదకవులు బ్రహ్మనాయని పాత్రను కాటమరాజు పాత్రను అలౌకిక శక్తులతో తీర్చిదిద్దియుందురని నా యను

---

43. 'జన్నివాడ కథ', పెరికగూడెము తాళపత్రప్రతి, ఆకులు 8,9,10,11.

మానము). కావున శ్రీకృష్ణుడు-కాటమరాజు అను ఈ రెండు అవతారముల మధ్యను ఎన్నితరములు దొరలినవో గమనించుట ముఖ్యము. (చూ. Cxxviii, Cxxix పుటలోని పెద్ది పట్టిక).

ఆచార్య తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు శ్రీకృష్ణునినుండి కాటమ రాజువరకును పదునొకండు తరములను మాత్రమే గుర్తించినారు. ఇందు 'శత్రుజుడు, సాత్య, కురవలుడు' అనునవి నూతన నామములు. ఇవి యే యితర పట్టికలోను లేవు. ఇందు చాల తరములు వదలివేయబడినవి.

కంకణంపాడు తాళపత్రప్రతి (పోలురాజుకథ)లో పండ్రెండు తరము లున్నవి. ఇందు కవులావుల గంగురాజు పేరు లేదు. ఆవుల వొలురాజు తండ్రి పేరు 'అగ్గణాల వొలురాజు' అని యున్నది.

గుండ్లపాలెము శిలాశాసనములో పదునేడు తరములు చెప్పబడినవి, ఇందు శ్రీకృష్ణునినుండి ఉపనందుని వరకును వంశక్రమము అన్తవ్యస్తముగా నున్నది. కంకణంపాడు ప్రతిలోవలెనే దీనియందును ఆవుల వలుకాజుతండ్రియగు కవు లావుల గంగురాజు పేర్కొనబడలేదు. కాటమరాజుతండ్రి పెద్దిరాజు కాగా, ఇందు పినతండ్రియగు పోలురాజు ప్రముఖముగా పేర్కొనబడెను.


పెరికగూడెము తాళపత్ర ప్రతియగు 'జన్నివాడ కథ'లో శ్రీకృష్ణుని నుండి కాటమరాజు వరకును పందొమ్మిది తరములు పేర్కొనబడినవి. కాని 'అనిరుద్ధుడు, వజ్రుడు, ప్రతిబాహుడు, సుబాహుడు' మున్నగు వారిందులేరు. 'భోజుడు' అనుశబ్దమిందు 'భోది' అని యున్నది. ఈ 'భోది' నామాంతమునగల రాజు లిందెక్కువగా నున్నారు. ఆవుల వలురాజుతండ్రి 'కవులావుల గంగురాజు' అని వ్యవహారమునను, వల్లురాజుకథ అను వీరగాథలోను నుండగా, ఈ జన్ని వాడకథలో గంగురాజు-వలురాజులమధ్య ఆవుల భూపతి, ఆవుల ఆమృతయ్య అను మరి యిద్దరు రాజులున్నట్లుగా కలదు.

గోవుల నాగేశ్వర కవిగారు తమ నాటకములో నిచ్చిన యదువంశ క్రమము కొంత హేతుబద్ధముగా నున్నది. ఇందు కాటమరాజు శ్రీకృష్ణునకు ఇరువది మూడవ తరమువాడుగా చూపబడినాడు.

పై పట్టికలనుబట్టి, [illegible] ముఖ్యముగా ఆవుల వలురాజులకు పూర్వము పరిచర్యలు [illegible] ఆవుల వలురాజులందరి [illegible] యదుపంశక్రమమునకు [illegible]

కాటమరాజు కథాచక్రమును [illegible] యుండిని. ఈ ముప్పదిరెండు కథలను [illegible] వలురాజులవరకును, పెద్దనాయనివరకు [illegible] వీరగాథలను పరిశీలించినచో కాటమరాజుయొక్క [illegible] చారిత్రక వంశక్రమము (అనగా కాటమరాజు [illegible] గంగురాజునుండి కాటమరాజువరకును [illegible] ఆచార్య తిమ్మాపట్టుల [illegible] సరిగా నిర్ణయింపబడినట్లు, [illegible] విడదీసినారు. ఇట్టి వంశప్రక్షేపము [illegible] స్వల్పదోషములున్నను మొత్తముపై [illegible]

తిమ్మాపట్టులయొక్క [illegible] పుస్తక [illegible] గారములోనున్న ఐదు కథలను, స్థానిక చరిత్రము [illegible] గామ తాలూకా గండరాయి గ్రామమునకు [illegible] రుడు గురవయ్య అను కొమ్ములవాడు చెప్పిన [illegible] మూడింటిని ఆధారముగా చేసికొని ఆ వంశక్రమమును [illegible] కొంచెము ముందునకు పోయి, ఈ కాటమరాజు కథాచక్రమునకు సంబంధించిన నూతన గాథలను పదునారింటిని సంపాదించి, ఆంధ్రదేశమందలి వివిధ ప్రాంతముల యాదవులతోను కొమ్ములవారితోను సంప్రతించి, కనిగిరి దొనకొండ ప్రాంతములను దర్శించి, ఈ వీరగాథలలోని వ్యక్తులకు సంబంధించిన మరికొన్ని


కవులావుల గంగురాజు (భార్య : గంగమ్మ)
ఆవుల వలురాజు (వల్లమ్మ)
హరిపాలుడు
నందగోపాలుడు
గోవర్ధనుడు
సింహాద్రిరాజు (సింహాద్రిసీత)
పెద్దిరాజు (పెద్దమ్మ)
ఎఱనూకరాజు (ఎఱనూకసీత)
నలనూకరాజు (నలనూకసీత)
పోలురాజు (సిరిదేవి)
కొమరమ్మ
కటియావుల రాజు
చిట్టి నూక
భట్టావులరాజు
చట్టువారి యెఱ్ఱయ్య
కాటమరాజు (ఇతడే కథా నాయకుడు)
పాపనూక
భక్తిరన్న
అయితమ రాజు
ముమ్మయ్య
అగుమంచి × ఉత్తమరాజు
అల్లుదాడెన్న
పోచయ్య
పల్లికొండ
ఉత్తమరాజు × అగుమంచి
నాచకూళ్ళ నాయుడు

క్రొ త్తవిషయమునును కనుగొనును. ఆ పరిశోధనలను పట్టి, చిమ్మపల్లి ఆం చిన పై సంశ్లేషమునుల గురించి మాట్లాడుతూ, ఆయన ఎలా ఆలోచించి అంశములను గురించి తెలియజేస్తారు.

పోలాంజి పుట్టాక్కొలు అనేటి ఒక పత్రపేరు ఉన్నదానిని ఆయన మొదటితప్పు. ఇతనిపేరు 'పుత్తడాజు' అని పత్రంలోనుంది. ఆయన పరిశ్రమ పచ్చిన ప్రతి పీరగాథలోను పుత్తడాజు ఉండేవాడు. ఒకసారి ఆయన భార్యతో ఓరుగంటికి పోయిన పల్లికొండ, అయిలదేవరాజులతో గొడవపడ్డాడు. మహాద రుడ్రుడుతిచ్చిన మొండి గుర్రమును తొలగదీసి పొందినట్లు ఆయన చెప్పడాడు. సోదరియైన కొమురక్క పుత్రుడు. మూడురన్న ఎలుదుంటి మూరపువాసు మంత్రిగా నుండిన పల్లికొండను తప్పుబడగును. ఈ పీరగాథలో నిరసనపేరు పుత్తడాజని పలుతావులలుచున్నది. ఇరవు ఎర్రబల్లిలోకొండను ఆ పత్రపరుచు ఇట్లు పర్ణింపబడినది :

"అన్నచూచిన చూపులు పుత్త డాజు మీద అన్నమెనము లేసి
తిమురుచులేచి పుత్తనురాజు ఎరత సింహాసనమీద

లగువు చల్లవము విసుపుగా దొడగినాడు
కనకపూలదట్టి కాళ్ళగా గట్టి
వలపట పైడికుప్పె వొంకిమడ జెక్కి
దాపట పైడికుప్పె జముధాళము దొడగి
చంద్రకావి రుమాల చేతబట్టినాడు
అన్నకొలువుకు పుత్తమరాజు ఆధికొని పచ్చి"[44]

---

44. కతియావులరాజుకథ, తాళపత్రగ్రంథము, పెదకంటిపల్లె ప్రతి (1966), ఆకు 11

'బల్లికురువ పోట్లాట' అను వీరగాథలో కూడ యతి స్థానమున రెండు చోట్ల ఈ 'పుత్తమరాజు' శబ్దమున్నది:

"పుత్తన్న నగ్నికి పొసగ నర్పింతు"
"పుత్తన్న నేతివారి ముద్దన్న ఘనుడు"

పోచయ్యను, అగుమంచికిని పుత్తమరాజునకును జన్మించిన పుత్రునిగా చూపుట తిమ్మావజ్ఝలవారి పట్టికలోని రెండవతప్పు, పోచయ్య, సింహాద్రిరాజు కూతురును కటియావుబరాజు చెల్లెలును అగు చిట్టినూక పుత్రుడు. ఇతని తండ్రిపేరు 'కల్లిందుల పోలినేడు'. ('కన్నందుల పోల్నేడు' అని రాజవంశ ప్రదీపిక). ఈ పోలినేడు పోలురాజు మంత్రులలో నొకడగు కల్లంచుల మారినేని కుమారుడు. ఈ వీరుడు భైరవుని కురువదగ్గర జరిగిన యుద్ధములో మరణించెను.[45] అప్పు డీతని భార్యయగు చిట్టినూక సహగమనము చేయబోవుచు, తన పుత్రుడును ఏడు నెలల పసిబాలుడును అగు పోచయ్యను అగుమంచికి అప్పగించెను. అప్పటి నుండియు పోచయ్యను అగుమంచియే పెంచినది. ఇతడు అగుమంచికి పెంపుడు కొడుకు మాత్రమే. ఈ విషయము 'వేడుకబొంగరాల కథ' అను వీరగాథలో స్పష్టముగా నున్నది. పోచయ్యయే స్వయముగా తన జన్మ వృత్తాంతమును దెల్పును. కాబట్టి పోచయ్య అగుమంచికి పెంపుడుకొడుకే కాని, గర్భవాసమున కన్నవాడు కాడు. కావున తిమ్మావజ్ఝలవారు తమ వ్యాసములో అగుమంచిని గూర్చి వ్రాయుచు-"ఉత్తమ రాజు ఈమె భర్త. పోచయ్య యీమె కుమారుడు" అని వ్రాయుట అవిచార మూలకమని చెప్పవలసి వచ్చుచున్నది. ఇట్లే ఆరుద్రగారు తమ 'కాటమరాజు'

---

45. పోలినేని తండ్రియగు మారినేడుబల్లికురువ పోట్లాటలో మరణించినాడు. అప్పటికి పోలినేడు పసివాడు. అందుచే భైరవకురువను బల్లికురువగా పొరపడరాదు. బల్లికురువ వేరు, భైరవకురుప వేరు. మొదటిదానిదగ్గర తండ్రియగు మారినేడును, రెండవదానిదగ్గర పుత్రుడగు పోలినేడును వీరస్వర్గ మలంకరించినారు.

నాటికలో పోచయ్యపాత్రచే "అందుకే అభిమన్యుడు చాలాకు అలాంటివాడుగా నేలకూలాడు. ఆ అప్రతిష్ఠ తొలగించడానికే ఈనాడు ఈ అంజనాదేవి పుత్రుడైన కుమారుడయి ఈ అభిమన్యుడు పుట్టాడు. పద మామా:"[46] అని పిలిపించడం కూడ తప్పే:

కోదండరామయ్యగారు పల్లికొండను కొమరగిరిగా చూపినారు. ఇది సరికాదు. పోచయ్య అనుమతించి పెంపుచేసుకొనుటకై పట్టుగొని, పల్లికొండ కొమరమ్మకు పెంపుడు కొడుకు; నిజపుత్రుడు కాడు. పల్లికొండ ఒక ప్రసాది. ఆవుల వలురాజును అతని మంత్రియగు తిరుమండు మంత్రిరాజును ఒకనాడు వేటకు పోగా, అటు అరణ్యమున నొక సరస్సులో కమలము నందొక బాలుడు కనపడెను. వలురాజు ఆ బాలుని తెచ్చి, అప్పటికి సంతానములేని తన కుమార్తె కొమరమ్మకిచ్చెను. ఆమె ఆ బాలుని పెంచి పెద్దచేసినది. అతడే పల్లికొండ. అతని బుద్ధికుశలతకు,అద్భుతశక్తికి మెచ్చి వలురాజు అతనిని మంత్రిగా నియమించెను. ఆ వలురాజుతరమునుండి కాటమరాజుతరమువరకును యాదవులకు ఈ పల్లికొండయే మహామంత్రి. యాదవులు ఇతనిని విష్ణుమూర్తి అవతారముగా భావించి, ఇతని ఆజ్ఞను శిరసావహించుచుండిరి. ఇతడు యాదవులకు 'హరిసేవువు' (భక్తిరన్న "శివగురువు") కావున పల్లికొండ పంచముల పాపిశానిని భార్య యగు కొమరమ్మకు పెంపుడుకొడుకు మాత్రమే. (ఈ పల్లికొండ పుట్టుక ఆవుల వలురాజుకథలో వచ్చును). దీనిని కోదండరామయ్యగారి పట్టికలోని మూడవతప్పుగా గాక, పైన తెల్పిన రెండవ తప్పులోని అంతర్భాగముగా పరిగణించుచున్నాను. ఇక శ్రీవారి మూడవతప్పును గూర్చి దిగువ ముచ్చటించుకొన్నాను:—

కోదండరామయ్యగారిచ్చిన వంశవృక్షములో నలమూకరాజు పుత్రుడు చట్టువారి ఎల్లయ్య" అని కలదు. వారి వ్యాసములో వేరొకచోట 'పశువాహనపు ఎల్లయ్య'ను గూర్చి వ్రాయుచు "ఈతనికే చట్టువారి యెల్లయ్యయని నామాంతరము కలదు. ఇతడు నలమూక రాజుయొక్క కుమారుడు" అని వ్రాసిరి. దీనిని

---

46. ఆంధ్ర, 'కాటమరాజు' నాటిక, ప్రగతి సచిత్రవారపత్రిక.

బట్టి 'చట్టువారి యెఱ్ఱయ్య' అనినను "పయ్యావుల యెఱ్ఱయ్య" అనినను ఒకరే నని శ్రీవారి భావముగా స్పష్టమగుచున్నది. ఇది సరికాదు. ఈ యిర్వురు ఎఱ్ఱయ్యలును వేరువేరు వ్యక్తులు. నలనూకరాజు కొడుకుపేరు "పయ్యావుల యెఱ్ఱయ్య" లేక 'పెయ్యల యెఱ్ఱయ్య'. ఇతనికి 'బెజవాడ బెబ్బులి' అని బిరుదు. ఇతడు కాటమరాజునకు సోదరుడు (పితృవ్యపుత్రుడు). అందుచే నితనికి 'నలనన్న యెఱ్ఱయ్య' అనియు నామాంతరమున్నది. ఇతడెప్పుడును కాటమరాజుయొక్క ఆలమందలతో నుండువాడు. "చట్టువారి యెఱ్ఱయ్య" వేరు. ఇతడు కాటమరాజునకు మరదియగును (పల్లికొండకు సోదరుడు కావచ్చును). కోటపాడునుండి తాటి వృక్షమును పెరికి తెచ్చిన వీరుడు ఈ చట్టువారి యెఱ్ఱయ్యయే.

ఈ యిరువురు ఎఱ్ఱయ్యలును వేరనుటకు "ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట" అను వీరగాథలో "ఆవుల యెద్దుల జగడము" అను కాండమున స్పష్టమగు నిదర్శనమున్నది. మంత్రి పల్లికొండ రాజు యిరువురు ఎఱ్ఱయ్యలకును పంపు లేర్పరుపగా, కాటమరాజు వీరిలో నొకరిని తమ్మునిగాను, వేరొకరిని మరదిగాను సంబోధించి, ఉత్సాహమునిచ్చి, యుద్ధము చేయుటకు అనుజ్ఞ నొసఁగును:

"పేర్చేర నలనన్న పిలిచె నందఱిని
తమ్ముని నెఱ్ఱయ్య దాయంగఁబిలిచి
మఱఁదిని నెఱ్ఱయ్య మఱి వేగఁ బిలిచి
యిద్దరు నిలిచియు యుద్ధంబు సేయుఁ
డని చెప్పి యిరువురి నటు కౌగిలించి
'మాకోర్కె పగలపై మనసు రంజిల్ల
మించి పగతుర మెడఁకు మేచి మీఁదఁ
గుప్పులుగ రాలంగ ఘోర యుద్ధంబు
ఓ తమ్ముడా! మఱఁదీ! యుకయాస్తమానము
సీలాపతి కృపను చేయుఁ డాలంబు"[47].

అని కాటమరాజు సెలవీయగా, బెజవాడ బెబ్బులియగు పెయ్యల యెఱ్ఱయ్యయు, చుట్టువారి యెఱ్ఱయ్యయు యుద్ధ సన్నద్ధులై వెడలినట్లుగా గలదు.

---

47. కాటమరాజుకథ, పుటలు 130,131.

దీనినిబట్టి ఎఱ్ఱయ్యలు ఇరువురున్నారనియు; అందు [illegible] పుత్రుడు, కాటమరాజు సోదరుడును, బెజవాడబెబ్బులి బిరుదాంకితుడు అనువాడు 'పెమ్మరి యెఱ్ఱయ్య' అనియు; కాటమరాజునకు మరదియు, పల్నాటివాడు తమ్ముడును అగువాడు 'చట్టువాని యెర్రయ్య' అనియు స్పష్టమగుచున్నది. 'ఎర్రయ్య తర్కవాదము' అను వీరగాథలో గంగతో తర్కవాదము జరపినది పెమ్మరి యెఱ్ఱయ్య; 'కోటపాటి తాటిమృష్ఠం తెచ్చే కథ' అను వీరగాథలో బోయవాడు గాయపడుట చూచి, అనేక వీరులను జయించి తాటి చెట్టును తెచ్చినవాడు చట్టువాని యెఱ్ఱయ్య.

తిమ్మావజ్ఝల వారు పెద్దిరాజుతరములోని రాజీవాసను నిట్లు నిర్మించిరి: సింహాద్రిరాజు భార్య సింహాద్రి సీత, పెద్దిరాజు భార్య పెద్దమ్మ. ఎఱుకూక రాజు భార్య ఎఱునూక సీత, నలనూక రాజు భార్య నలనూక సీత, పోలురాజు భార్య సిరిదేవి. కాని గుత్తము కొంత భక్తవత్సల కవి రచించిన 'రణరంగపుల కాటమ రాజు చరిత్ర' అనుపద్యకావ్యమున సింహాద్రిరాజు, ఎఱునూక రాజు, నలనూక రాజుల భార్యల పేళ్లు భిన్నముగానున్నవి. సింహాద్రిరాజు భార్య 'సరసాంబ' అనియు, ఎఱునూక రాజు భార్య 'ఎఱ్ఱాంబ' అనియు, నలనూకరాజు భార్య 'నల్లాంబ' అనియు ఈ పద్యకావ్యమున నున్నది, పెద్దమ్మ సిరిదేవుల నామములు మాత్రము యథాతథముగానే యున్నవి. 'రాజవంశ ప్రదీపిక'లో సింహాద్రిరాజు భార్య పేరు చెప్పబడలేదు. పెద్దిరాజు భార్య 'పెద్దమ్మ' అనియు, ఎఱుకూకరాజు భార్య 'సీతమ్మ' అనియు, నలనూకరాజు భార్య 'సీతాంబ' అనియు, పోలురాజు భార్య 'సిరిదేవి' అనియు గలదు. మొత్తముమీద పెద్దమ్మ, సిరిదేవి, కొమరక్కల పేళ్లు ప్రసిద్ధమైనట్లుగా తక్కినవారి పేళ్లు అంత ప్రసిద్ధములు కావు. వీరగాథలలో కానవచ్చు గంగురాజు భార్య గంగమ్మ, వల్లూరాజు భార్య వల్లమ్మ, పెద్దిరాజు భార్య పెద్దమ్మ—ఇత్యాది నామములను పరిశీలించినచో, భర్త నామము నిర్వహించిన భార్య నామమును ఉండుట ఆనాటి సంప్రదాయముగా కారణము చున్నది. అట్లే 'సింహాద్రిసీత, ఎఱునూకసీత, నలనూకసీత' మొదలగు పేళ్లనుబట్టి 'సీత' అను శబ్దము భార్యా శబ్దపర్యాయముగా వాడబడినట్లు కూడ తెలియుచున్నది.

ఇట్లు కోదండ రామయ్యగారిచ్చిన వంశవృక్షమున తప్పులేకాక, దానికి చేర్చవలసిన అంశములును కొన్నిగలవు. కాటమరాజు మేనత్తయగు కొమరమ్మకు

'పల్లికొండ, ఉత్తమరాజు, నాచకూళ్లనాయుడు' అనుమువ్వురు పుత్రులు గలరని వారు చూపినారు. ఇందు పల్లికొండ కొమరమ్మకు పెంపుడు కొడుకనియు, ఉత్తమరాజు పేరు పుత్తమరాజుగా నుండవలెననియు పైన నిరూపించితిని. కొమరమ్మభర్త పందుముం పొపినాయుడు. ఇతడు పోలురాజు మంత్రి. ఈ చంప తులకు పల్లికొండచును పెంపుడు కొడుకుతో పాటు 'పుత్తమరాజు, నాచకూళ్ల నాయుడు, పుల్లావులకేశవయ్య, చట్టువారి యెట్టయ్య' అను నలువురు నిజ పుత్రు లును గలరు. ఇందు పుల్లావుల కేశవయ్యను కోదండరామయ్యగారు గుర్తించ లేదు. చట్టువారి యెట్టయ్యను నలనూకరాజు పుత్రునిగా భ్రమించిరి. పుల్లావుల కేశవయ్య ప్రసక్తి కటిమావులరాజు కథలో వచ్చును. ఇతడు కటిమావుల రాజు నకు చెలికాడు, మంత్రి. ఈ బావమరదులిద్దరును పగడసాలాడుచుందురు. చట్టు వారి యెట్టయ్య విష యము కోటపాటి తాటివృక్షం తెచ్చే కథలో వచ్చును.

అయితమరాజునకు అల్లుడాడెన్న అను పుత్రుడేకాక 'సిరిగిరమ్మ' అను పుత్రికయు గలదు. ఈమె ప్రసక్తి 'అగుమంచి కథ'లో వచ్చును. ఈ సిరిగి రమ్మ అగుమంచి పెంపుడుకొడుకగు పోచయ్య భార్య. అగుమంచికథలో ఆమెకు తలంటి పోసినది ఈ సిరిగిరమ్మయే. ఈమెను కోదండరామయ్యగారు గుర్తింపలేదు.

తిమ్మావజ్జుల వారు పెద్దిరాజు తరములలోని రాజులను మాత్రమే గుర్తించిరి. నేను కాటమరాజుతరములోని రాణివాసమునుగూడ గుర్తించితిని, కాటమరాజు భార్యపేరు 'మర్లవాకిగంగ'. కటిమావులరాజు భార్య 'నాగమాంబిక' లేక 'కటి యావుల నాగ'. భట్టావుల రాజుభార్య 'సూరమ్మ' లేక 'సూరమాంబిక'. పెయ్యాల యెట్టయ్యభార్య 'భయ్యమాంబిక'. భక్తిరన్న భార్య 'నల్లమేడ' లేక 'నల్లమాంబ' అయితమరాజు సతీమణి 'నేతివారి పోతు'. ముమ్మయ్య సతి 'చినమల్లు', పుత్తమ రాజుభార్య అగుమంచి. పోచయ్య భార్య సిరిగిరమ్మ. వీరందరును అగుమంచి కథలో ప్రసక్తులగుచురు. అగుమంచికి 'అక్కప్ప' అను నామాంతరము కూడ కలదు.

నేను సూచించిన పై సమాధానాలలో కాటమరాజు పంపన్న మిట్టు డవలెను : -(చూ. ఎదుటి పుటలోని పట్టి).

12. యాదవుల రాజధానులు :-

ఈ యాదవరాజులు 'ఎలమంచి, పంపాది, అర్థపీఠము, భరణి కొండ' అను నగరములను రాజధానులుగా చేసికొని రాజ్యము చేసినట్లుగా చరిత్రాధారములను తెలియుచున్నది. కవులాపుల గణపరాజును, అవుబలిరాజును ఎలమంచిని పాలించిరి. (అవుబలిరాజు కనిగిరి సమీపమున్న పెద్ద అవుబలిపాడును పాలించెనని కొందరందురు). పలురాజు తదుపరి పెద్దిరాజు ఏ మంచిని పరిపాలించి, పిమ్మట సోదరులతో కలిసి పంపాదికి వచ్చెను. పంపాదిలో ఏడేండ్లు పాలించిన తరువాత పెద్దిరాజు సంతానములేకపోవుట కల్యాణ కటకమునకు పోగా, తక్కిన సోదరులందరును చెరి తలయొక దిక్కునకు పోయిరి. అవుల పట్టము కట్టబడిన పోలురాజు తన రాణివాసమును అర్థపీఠిలోనుంచి తాను మంత్రులతో కలసి శ్రీ రంగముపరకును పోయెను. ఈ పోలురాజు సుతుడైన అయితమరాజు ధనమునకొండను పాలించెను. కాటమరాజు నిరంతరము ఆలమంద లతో గలసి దేశాటనము సలిపించుచున్నట్లుగా తెలియుచున్నది. ఇతడు బాల్యమున కల్యాణపట్టణములో నుండెను. తరువాత భక్తిరస్సుచే ఎలమంచికి తేబడెను. పిమ్మట శ్రీశైల ప్రాంతమున ఆలమందను మేపెను. అటుపిమ్మట కనిగిరి సీమకు, నెల్లూరి సీమకు వచ్చెను. ఇతని కోట కనిగిరి దగ్గర పంచలింగాలకొండ దిగువున నున్నది. ఈ యాదవరాజుల రాజధానులలో ఎలమంచి పంపాది అనునవి నేటి విశాఖ మండలమున గలవు. అర్థపీఠము, కర్నూలుజిల్లా కంభము తాలూకాలో నున్నది. ఇట పల్లికొండ బాలరాజుతో ఒక్క రాత్రి మాత్రమే గడపెనందురు. నేటి ప్రకాశంజిల్లా చర్ల తాలూకాలోని గంగదొర కొండయే నాటి ధనమునకొండ లేక ధనముకొండ. ఇట అయితమరాజు కోట శిథిలములు నేటికిని గలవు. అట్లే పంచలింగాలకొండ దగ్గర కాటమరాజుకోటకు గుర్తులు కనబడుచున్నవి.

13. కాటమరాజు జననము :-

ధాతనామసంవత్సర ఫాల్గున శుద్ధ పంచమి గురువారమునాడు కల్యాణ నగరమున సోమేశ్వరుని వరముచే పెద్దిరాజు పెద్దమ్మ దంపతులకు కాటమరాజు జన్మించెను. ఈ విషయము పెద్దిరాజు కథలోను, పాపనూక కథలోను గాథా కారులు కొందరు పాడుచున్నారు. ఫాల్గున శుద్ధ పంచమి యాదవులకు నేటికిని పర్వదినముగా నున్నది.

14. కాటమరాజు కులగోత్రములు :-

కాటమరాజు యదుకులమునకు చెందిన చంద్రవంశ క్షత్రియుడు; ఆత్రేయ గోత్రజుడు. 'అమ్మగారివారు, అయ్యగారివారు, దేవాదులవారు, మారాచపువారు, బడుగులవారు, శివగణము-దేవగణము' అను షడ్దర్శనములలో కాటమరాజు బడుగుల దర్శనమునకు చెందినవాడు. అందువలననే వీరగాథలలో పలుతావులందు కాటమరాజు 'బడుగుల రాజు'గా స్తుతింప బడినాడు. ఈతని కుల దైవము ఆదిశక్తి యొక్క అవతారమగు గంగ. 'వల్లపులు- స్థిరమందులు' అను యాదవ ప్రధానశాఖలలో కాటమరాజు వల్లపులశాఖకు చెందినవాడు. ఈ వల్లపులు రాజ్యమును పాలించువారు. స్థిరమందులవారు వీరికిని మంత్రిత్వమును నెరపు చుందురు.

15. కాటమరాజు ఇంటిపేరు :-

గుత్తమకొండ భక్తపత్సలకవి వ్రాసిన పద్యకావ్యమునుబట్టి కాటమరాజు ఇంటిపేరు 'కతియావులవారు'. వల్లురాజుకథ అను వీరగాథనుబట్టి కాటమరాజు ముత్తాత 'కవులావుల గంగురాజు'. ఇందు 'కవులావుల' అనునది యింటిపేరుగా కానవచ్చుచున్నది. ఈ కవులావుల నామమునే భక్తపత్సలకవి 'కతియావుల'గా మార్చియుండును. లేదా కాటమరాజు పెనతండ్రి కుమారుడగు 'కతియావులరాజు' పేరునే గృహనామముగా భ్రమించియుండును. కాటమరాజు తాత 'ఆవుల వలు రాజు'. ఇందు 'ఆవుల' అనునది గృహనామముగా కన్పట్టుచున్నది. వలురాజు తండ్రికాలములో 'కవులావుల' అను ఇంటిపేరు, వలురాజు కాలములో "ఆవుల"

గా మారియుండును. కాపుర వాత మధ్యకాలమే పేరుగా బ్రిటిష్ వారు కాపు అనిపేరు మొదట 'కవులావులవారు' (కవులకి ఆవులవారు) గా పిలిచేవారనియు, అది క్రమముగా "ఆపులవారు"గా మారినదనియు చెప్పుదురు. వీరిలోగల విస్తార మైన గోసంపదచే వచ్చి వచ్చిపడ్డ పేరని సులభమే. పత్తిపత్రాలలో చెప్పిన "కటీయావుల" అను పేరు పేరగాపులలో ఎచ్చటను కానరాకుండుటచేత,

16. కాటమరాజు పేర్లు :-

కాటమరాజునకు మొత్తము ఏడు పేర్లు ప్రసిద్ధిగా వాడుకలోనివని తెలియు చున్నది. అవి : "కాటన్న, ఆళ్వారన్న, మునన్న, కాటంరెడ్డి, కాటమరాజు, కర్లేయుడు, కాటేడు". మునన్న పుట్టుటచే మునన్న అనియు, అడులను కాచుటచే ఆవున్న అనియు, మహత్తరమగు పట్టును పట్టుకొనుటచే పట్టున్న అనియు నామములు కలిగినది. కాటంరెడ్డిని మనుమలు పుట్టుటచే 'కాటంరెడ్డి రుడు, కాటమరాజు, కర్లేయుడు, కాటేడు' అనుపేర్లు నిర్ణీతములైనవి.


17. కాటమరాజు బిరుదులు :-

కాటమరాజునకు దెబ్బకిమేడు బిరుదులున్నట్లని తెలియుచున్నది. "అంభోజబిరుదు, ప్రళయసూర్యబిరుదు, సింగిలి లోకపాలు, బిరుదు సింగిడీలు, విష్ణు బిరుదు, చంద్ర బిరుదు, గరుడ శార్దూల, కనక పవనము, పిగిలి తలాటము, పిగిలి కుచ్చులు, పంచలోహతలాట, భస్మశంకర"- ఇత్యాది దెబ్బదిమేడు బిరుదులున్నవి.

18. కాటమరాజు ఆలపంద :-

యాదవులకు గోగణమే ప్రధానసంపద. కాగా యాదవ కవయిత్రియొక్క గోసంపదనుగూర్చి ప్రత్యేకముగా చెప్పవలెడు. కాటమరాజు ఆలపంద అతి విస్తారమైనది. దీని అసంఖ్యాకత్వమును వర్ణించుచు గాథాకారుడు ఒక చమత్కారి ప్రమాణమును చెప్పుచుందురు: "మనుడు కాటమరాజు ఆవులపంద కుంటే ఆరామడ చెదిరితే పన్నెండామడ" అని పాడుచుందురు. కాపయుల కెంతటి అద్భుత కవితాశక్తియున్నదో తెలుపుటకు ఈ ఒక్కవాక్యము చాలును. 'కుదిరితే ఆరామడ చెదిరితే పన్నెండామడ' అనునది తలచిన కొలదియు పరవశత్వమును

# కాటమరాజు వంశవృక్షము (వీరగాథలను బట్టి)



కలిగింప ప్రయోగము: అతి విస్తారమైన కాటమరాజు గోగణము దగ్గరగా కుదిరి యున్నచో ఆరామదల వైశాల్యముగల భూమి నాక్రమించుటకు ఆ గోవులు తమ యిచ్ఛవచ్చినరీతి చెదరి మేయసాగినచో పండెండానుతల వైశాల్యముగల భూమి నాక్రమించునట: ఈ ప్రయోగమే నాకు లభించిన "ఉన్నివాడ కథ" అను తాళపత్రగ్రంథములో నిట్లున్నది :

"కుదురు ఆరామద కదులు పన్నెండాముద

కదలినవోయి కామధేనువులు : కాంబోధిమేసెను :" (పత్రసంఖ్య 17)

ఈ విస్తారమైన గోగణమును కాటమరాజు మొదట కడప మండలమునగల పాల కొండ ప్రాంతమునను, తరువాత కర్నూలు మండలములోని నల్లమల ప్రాంత మునను మేపి, ఆ పిమ్మట కనిగిరి మీదుగా నెల్లూరిసీమ కేగెను. అందువలననే కాటోలు ఈ కథకు ప్రచారముకూడ కడప, కర్నూలు, నెల్లూరు మండలము లలో హెచ్చుగా నున్నది. ఈ మండలములలో కాటమరాజును గూర్చిన అనేక విషయములు జనశ్రుతిలో నున్నవి. రాయలసీమ నుడికారమును పుణికి పుచ్చుకొనిన నా ప్రియమిత్రులు దుంపా శ్రీరాములురెడ్డిగారు (కడపజిల్లా, పులివెందుల తాలూకా, బొజ్జాయిపల్లె గ్రామము) కాటమరాజు గోగణమును గూర్చి కడప మండలమున ప్రసిద్ధికెక్కిన ఒక సామెతను దాని వ్యుత్పత్తిని ఈ క్రిందివిధముగా జెప్పిరి ;

"మల్లేల కొండ గడ్డితిని మద్దులపాయ నీళ్ళుతాగితే, చిట్టెలుక కూడా చిట్టెడు పాలిస్తుంది"-అను సామెత నేడు రాయలసీమలో వ్యవహరింపబడుచున్నది. ఈ మాటలను కాటమరాజు స్వయముగా అన్నాడని ప్రజలు చెప్పుదురు. కాటమ రాజుయొక్క ఆలమంద మిక్కిలి పెద్దది. అది యెంత పెద్దది అనగా ఆ మహా గోగణము కదలుమండగా ముందర నడచు ఆవులు గడ్డిని మేయుచు పోవుచుండ వాని వెనుకవచ్చెడి ఆవులు గడ్డిమోళ్ళను కొరుకుచు పోయెడివట; ఇంకను వెనుక వచ్చెడి ఆవులు గడ్డివేళ్లను పెరికి మేయుచు పోయెడివట; ఇక నా యాలమంద లో చిట్టచివర వచ్చెడి ఆవులకు కసవువేళ్లు సహితము లభింపక, తమముందు పోయెడి ఆవులు వేసిన పేడను తినుచుండెడివట. ఇంత విస్తారమైన గోగణమును మేపు

టను బోటును ఏ ప్రాంతమును కాటమరాజునకు అనుకూలింపదేదు. ఆతడు ఈ లసంధ్యాసమగు ఆంధ్రమందలో దేశములన్నియు పరిభ్రమించుచు చివరకు పెండి కొండపట్టణమునకు పుష్కలముగా పచ్చిక సమకూర్చుటకు వాన్ని ఎరనికి పనుపవలేదు. అట్లు కాటమరాజు సేనలు ఎంతయు సమకూర్చుకొని పులిమడుగు ప్రాంతమునకు వచ్చెను. అప్పుడు మల్లంగాసుడు మగ్గురుమిత్రులు "బాణాసురుడు గట్ట" (ఇది బాణాసురుడు తపస్సు చేసెనని ప్రసిద్ధి) మాత్రము కాటమరాజుతొక్కి ఆలయందును బలిమిన్నర చుట్టు మట్టి గోడ గలిగినదటు అప్పుడు కాటమరాజు 'మల్లేశుకొండ గట్టితిని నిప్పు పాయ నిప్పు తాగితే చిట్టెలుక పూచా చిట్టెకు పాలిస్తుంది' అనినాడని కాసుకోసులోని వృద్ధులు చెప్పుచుందురు ('సుద్దపాయి' అనునది దానాసురుని గట్టివగ్గని ప్రవహించెడి ఒక సెలయేరు).

19. కాటమరాజు వివాహము :-

కాటమరాజు భార్యపేరు 'ఆర్లవారి గంగ' లేదా 'పెద్దగంగ' అనియు బిలుతురు. ఈమె ఆదిశక్తియగు గంగమ్మ అవతారము. కాటమరాజు కళ్యాణ పట్టణమున ఏడు సంవత్సరములు బాలుడుగా నున్నప్పుడు అతని తండ్రి పెద్ది రాజు, వాలికేతువరాజుపై దండెత్తిపోయి, ఆర్లపెంట రణమున మరణించెను. అప్పుడు కాటమరాజు తన తండ్రి పగ తీర్చుటకై ఆర్లపెంట రణముకేగి వాలి కేతువరాజును చంపెను. ఆ రణభూమిలో ఆదిశక్తి గంగ అతనిని చూచి మోహించి, తన్ను పెండ్లియాడుమని కోరెను. కాటమరాజు అందుల కంగీకరిం పక, ఆ యాదిశక్తిని మర్లవారింటి పుత్రికగా పుట్టవలసిన దనియు, తాను పశువులను తోలుకొని ఉత్తర భూములకేగి, తిరిగి దక్షిణ భూములకు మరలు నప్పుడు తప్పక ఆమెను వివాహమాడ గలననియు చెప్పి ఒప్పించెను. కాటమ రాజు దక్షిణ భూములకు మరలునప్పుడు పాలేటికడ ఆదిశక్తి గంగ అతనిని అడ్డగించెను. మొదట వ్యతిరేకించినను కడకు కాటమరాజు ఆమెకు చేయెత్తి మ్రొక్కెను. అప్పుడు మర్లవారు వచ్చి తమ బిడ్డను వివాహమాడవలసినదని కాటమరాజును ప్రార్థించిరి. కాటమరాజు కత్తికి పుస్తెకట్టి మర్లవారింటిపడుచును వివాహమాడెను. ఇతని తండ్రి పెద్దిరాజు మదనకుంభినులపైకి యుద్ధమునకు

పోవుమ ఒక సన్యాసుం మతమును ముట్టడించేను. అప్పుడా సన్యాసులు "మావ లెనే నీ బిడ్డలు కూడ సన్యాసులుగా బ్రతుకుదురు" అని శపించిరి. అందువలన కాటమరాజునకు సంతానము లేదు. కాటమరాజు మర్లవారి వీరగంగను వివాహమాడి నట్లున్నదికాని ఆమెతో కాపురము చేసినట్లుగా ఏ వీరగాథలోను లేదు. వీరగంగ ఎల్లప్పుడును దొరకొండ అంతఃపురములో నుండెను. కాటమరాజు ఆలమందలతో దేశాటనము చేయుచుండెను. పాపనూకకు అసలు వివాహమే జరుగలేదు. పెద్ది రాజునకు గల శాపముచే పాపనూకకు లెనే కాటమరాజునకు కూడ, అసలు వివాహమే జరుగలేదని కొందరు గాథాకారులు చెప్పుదురు. ఇది సరికాదు. 'కాటమ రాజుకు పట్నం కట్టినకథ'లో భక్తిరన్న కల్యాణ నగరమునకుపోయి, సువ్వి పాటలు పాడుచున్న పాపనూకను గుర్తించి, ఆమెను కాటమరాజును ఎలమంచికి తీసికొని వచ్చినప్పుకు, కాటమరాజునకు మర్లవారి వీరగంగనిచ్చి వివాహము చేసినట్లుగా స్పష్టముగా నున్నది. కాటమరాజు భార్యగా ఈ వీరగంగ ప్రసక్తి పాపనూక కథ' లోను, 'అగుమంచి కథ' లోను, 'భక్తిరన్న' కథలోను వచ్చును. కాబట్టి కాటమరాజునకు వివాహము జరిగినది, కాని ఆతడు భార్యతో కాపురము చేయలేదు

20. వల్లవులు – స్థిరమందులు :–

యాదవులలో 'వల్లవులవా'రనియు, 'స్థిరమంచులవా' రనియు రెండు ప్రధాన శాఖలున్నవి. యయాతికి శుక్రాచార్యుని కూతురగు దేవయాని యను బ్రాహ్మణ కన్యవలన కలిగిన సంతానము స్థిరమందుల వారు. వీరు ఏడు వేల మంది కలరట. యయాతికి శర్మిష్ఠయను రాచకన్యవలన కలిగిన సంతానము వల్లవుల వారు. వీరు ఆరువేలమంది. ఈ వల్లవులవారు రాజ్యమును పాలించు రాజులు. స్థిర మందులవారు వీరికడ మంత్రులుగానుందురు. అందుచే వల్లవులను 'రాజులవారు' అనియు, స్థిరమందులను 'ప్రధానులవారు' అనియు పిలుచుట కలదు. ఈ వల్లవులవారును స్థిరమందులవారును వియ్యమందుచుందురు. ఆరు వేల మంది వల్లవులతో స్థిరమందులలోని ఆరు వేల మంది వియ్యమందవలసి నదనియు; ఇక స్థిరమందులలో అధికముగానున్న వేయిమందిలో ఐదు వందల మంది ఒక వైపునను, మిగిలిన ఐదు వందలమంది మఱియొక వైపునను వియ్యమందుడనియు పల్లికొండ చెప్పెనట.

కాటమరాజు వంశ పృష్ఠములో పలురాజు, సింహబిరాజు, పెద్దరాజు, కటియాపులరాజు, కాటమరాజు మున్నగు పురుషసింహులుండిరి. వీరి ధార్మ్యచరిత్రము స్థిరమందులవారి చరిత్రలో చూడవచ్చును. ఆప్పటి పల్లెలు పెద్దనిలంచరుగు – కొమరకుప్ప, కిట్టిపాక, తాటిమాని కొండ్రాజుపాలు – స్థిరమందులు వారింటి కోడండ్రు. పలుపులు పాపినాయుడు, పల్లకొండ, పుత్తడిరాజు, కల్లంపల్లి పోతేడు మొదలగు వారంతరుగు స్థిరమందులవారు. వీరు పల్లపులు అల్లుండ్రు, మంత్రులుకూడ. పలురాజు కుమార్తెయగు కాటమరాజు కొడుకుమీద స్థిరమందులపంశమువాడైన పందుముల పాపినాయుడు వివాహమాడెను. సింహబిరాజు కుమార్తెయగు చిట్టినూకను పోలురాజు మనుమడగు కల్లంపల్లి పోతేడు వివాహమాడెను. పెద్దిరాజు కుమార్తెయగు పాపనూకను కొండపల్లి పుత్తయగు నాచకూళ్ల నాయనికిచ్చి పెండ్లిచేయ సంకల్పించిరి; దాని వారినూరి పెద్దలక్షల మున జన్మించుటచేతను, నాచకూళ్ల నాయుని షిల్లలకివ్వనంచుటను పోలరమ్మ అంగీకరింపక పోవుట చేతను ఆ పెండ్లి నిలిచి పోయెను. పల్లపుల పోలురాజు పుత్రికయగు ఆగుమంచి స్థిరమందుల పుత్త ఎరాంగనికిచ్చి పెండ్లి చేసిరి. వల్లపుల ఎలుగురాజు పుత్రికయగు సింగరమ్మను స్థిరమందుల పుత్తరాజు పెంపుడు కొడుకగు పోచయ్యకిచ్చి వివాహము చేసిరి. ఇట్లు పల్లపులును స్థిరమందులును పరస్పరము వియ్యమందుచుండుట కాటమరాజు కథాచక్రమం దంతటను కానసగును.

నేడు యాదవులలో గల వివిధశాఖలలో ఎట్టిగొల్లలు పల్లపులనియు పూజగొల్లలు స్థిరమందులనియు చెప్పవచ్చును.

కొన్ని వీరగాథలలో 'తరమందులవారు' అని కానవచ్చుటచే ఈ శబ్దము యొక్క రూపనిష్పత్తి 'స్థిరమంత్రులు > స్థిరమందులు > తిరమందులు'గా భావింపవచ్చును.

## 21. యాదవులు శైవులే :-

కాటమరాజును విష్ణుమూర్తి అవతారముగా భావించు యాదవులు శైవుల గుట విచిత్రము. "విష్ణవే కృష్ణుడు, కృష్ణుడే కాటమరాజు" అని యాదవుల నమ్మకము. కాటమరాజేకాక బొల్లావుకూడ విష్ణుమూర్తి అవతారమని యాదవులు

ప్రశ్నసీంతురు. కాటమరాజు కథలతోపాటు 'విష్ణు భాగవతము' (లేక కంసుడు కథ)ను గూడ యాదవ గాథాకారులు పాడుచుందురు. కాని యాదవులు వైష్ణవ మతస్థులైనట్లుగా ఏ వీరగాథలోను కానరాము. పైపెచ్చు, ఎక్కడ చూచినను శైవ మత ప్రసక్తియే కానవచ్చును. చల్లపిన్నమనేని మంత్రి బ్రహ్మరుద్రయ్య శివబ్రాహ్మణుడు. పెద్దమ్మ, అగుమంచి జంగమారాధన చేసిరి. పోలురాజు సాక్షాత్తు శివాంశతోనే పుట్టినాడని చెప్పబడినది. ఈ పోలురాజు కథలో 'చంద్రగుప్తుని చాటువ', 'మల్లికాదేవి చాటువ' అను శ్రీశైల క్షేత్ర మాహాత్మ్యమును గూర్చిన శైవ పురాణ గాథలు చెప్పబడినవి. ఈ పోలురాజుకథకు 'శివపురాణ' మను నామాంతరమున్నది. సాక్షాత్తు శివుడే భక్తిరన్నగా జన్మించెనని చెప్పబడినది. ఇట్లు కాటమరాజు కథాచక్రమున శైవ మత ప్రసక్తియే అడుగడుగునను ప్రత్యక్షమగుచుండును. వైష్ణవమునకు సంబంధించి, సింహాద్రిరాజు శ్రీకూర్మమందలి శ్రీ వైష్ణవులకు అభయమిచ్చినట్లుగా ఒక్క సంఘటన మాత్రమున్నది. ఇది తప్ప మరి యెచ్చటను వైష్ణవ మత ప్రసక్తి కానరాదు. కావున యాదవ వీరులందరును శైవులే; పల్నాటి వీరకథలలో కూడ వైష్ణవ మత ప్రసక్తి కన్న శైవమత ప్రసక్తియే హెచ్చుగా నున్నది. తెలుగుదేశమున శైవమత వ్యాప్తియు, తెలుగు సాహిత్యమున వీరగాథల విజృంభణమును ఏక కాలమున జరిగినవని నా అభిప్రాయము.

22. శ్రీనాథుని కర్తృత్వము :-

'పలనాటి వీరభాగవతము' అను పేర ఆ కథా చక్రమంతటిని మంజరీ ద్విపదగా రచించిన కవిసార్వభౌముడగు శ్రీనాథుడే 'కాటమరాజు చరిత్ర'ను గూడ ద్విపదగా రచించెనని జన వ్యవహారము. దీనికొక చక్కని కథను చెప్పుదురు:-

శ్రీనాథుడు పలనాటి వీరభాగవతమును పాడుకొనుటకు అనువుగా రచించినాడని తెలిసి, కొందరు యాదవులు అతని కడకుపోయి, "స్వామీ! తమకు తూమెడు వరహాలనిత్తుము. మా కాటమరాజు చరిత్రను పాటగా వ్రాసిపెట్టుడు" అని కోరిరట. శ్రీనాథు డందుల కంగీకరించి, తూమెడు వరహాలు లభించుననన్న ఆశతో, నడుములు విరుగునట్లు దీక్షతో కూర్చుండి, యాదవ భారతమంతటిని

ద్వీపముగా రచించెను. కాని యాదవులు తూమెడు పరమాన్ని నిమ్మటకు తోలించిరి. గొల్లలిలో ఇనుపకాగమునకు కట్టెను బిగించు రంధ్రమును చూచి "తూము" అనియే పిలుతురు. అందుచే యాదవులొక గొల్లకిముంతలో మూడు పరమాన్ని కాసులు, రువ్వలుగా మార్చిపోసి, శ్రీనాథుని కిచ్చిరిు శ్రీనాథుడు కోపించి "ఇదేమిరా: తూమెడు పరమాన్ని నిత్తుమంటి కదా:" అని ప్రశ్నించెను. "తూము అంటే ఇదే స్వామీ:" అని యాదవులు సమాధానమిచ్చిరి. శ్రీనాథుడు వారి మోసమును గ్రహించెను. హృదయము భగ్గున మండెను. అంచిర పలము దక్కలేదన్న విరక్తితో తాను కష్టపడి వ్రాసిన కాటమరాజు కథాసంతయు విసరి ఒక నదిలో పారవేసెను. ఆ యాకులు నదిలో తేలుచు కొట్టుకొని పోవు చుండెను. యాదవులలో కొందరు నదిలో మునుకి పడుకి దొంకిన ఆకులు వారు తీసికొనిరి. ఆ చరిత్రతో కొందరకు మొదటి భాగము, మరికొందరకు మొదటి భాగము, ఇంకను కొందరికి చివరి భాగము లభించెనట. కాని ఆ యాకులకు శ్రీనాథుడింకను సంఖ్యాక్రమమును గుర్తింపలేదట. రాగతాళములను సూచింప లేదట, అందుచే యాదవులు మరల శ్రీనాథుని కడకు పచ్చిరి. అతడు యాదవులు చేసిన మోసమునకు క్రుద్ధుడై, వేగముగా నడచి పోవుచుండెను. యాదవులాతని వెనుకబడి పోవుచు ఆ పత్రములకు పరుస సంఖ్యలను గుర్తింపుడనియు, కనీసము రాగతాళములైనను తెల్పుడనియు శ్రీనాథుని ప్రాధేయపడుచుండిరి. కోపముతోనున్న శ్రీనాథుడు వారి ప్రార్థనను గణింపక పోవుచుండెను. ముందు శ్రీనాథుడు వెనుక యాదవులు- ఇట్లు కొంతదూరము పోవుసరికి ఒక ఎరుకల గూడెము వచ్చెను. అటనొక ఎరుకత అల్లరి చేయుచున్న తనబిడ్డను విసుగుతో వీపుపై చరచెను. ఆ బిడ్డ ఏడ్వదొడగెను. ఆ యేడ్పును విన్న శ్రీనాథుడు, తన్ను పీడించుచు వెనుక వచ్చుచున్న యాదవులతో నిట్లనెను : "ఓరీ: మీపాటకు ఆ యేడుపు రాగమును పెట్టుకొనుడు, పొండు" అని కసరికొట్టెను అమాయకులగు యాదవులది నమ్మి తమ కథల కా యేడుపు రాగమునే పెట్టుకొనిరి.[48]

---

48. ఈ కథను నెల్లూరుజిల్లా, నెల్లూరుతాలూకా, నరసాపుర గ్రామములో నున్న సుబ్బయ్య అను కొమ్ములవాడు 25-7-1966 న నాకు చెప్పినాడు.

ఈ కథలోని సత్యాసత్యము లేట్లున్నను, నేడు కాటమరాజు చరిత్ర అంతయు ఏయొక్కరి దగ్గరను లభింపకుండుట. ఈ గాథాగానమంతయు ఎక్కువగా శోకభూయిష్ఠమై యుండుట మాత్రము సత్యములే :

శ్రీనాథుడు కాటమరాజు చరిత్రను రచించినాడనుటకు పైన తెల్పిన జన, శ్రుతియే కాక, యిరువురు కవులును సాక్ష్యమిచ్చుచున్నారు. ఈ కవులు కూడ ఏవియో కావ్యములను రచించిన కవులుకాక, కాటమరాజు కథలను రచించిన వారేయగుటచే వీరివాక్యములు మరింత విశ్వసనీయములగుచున్నవి. గుఱ్ఱముకొండ భక్తవత్సలకవి 'కతియావుల కాటమరాజుచరిత్ర' అను పద్యకావ్యమును రచించెను. (ఇది కాటమరాజు చరిత్రను సంపూర్ణముగా వర్ణించు కావ్యము కాదు. ఇందు పెద్దిరాజుకథ, కాటమరాజు ఆర్లపెంటయుద్ధము మాత్రమే వర్ణింపబడినవి) దీని అవతారికలో కవి తనకు శ్రీనివాసుడు కలలో ప్రత్యక్షమై శ్రీనాథుడను కవిశ్రేష్ఠుండు కాటమరాజు చరిత్రను ద్విపదగా రచించెనని చెప్పినట్లు వ్రాసికొన్నాడు.

"... ... ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... ... ... ...
హరికథ విని యా రాత్రి నిద్రింప
శ్రీనివాసుండిట్లు చెప్పెఁగలను
శ్రీనాథుఁడను కవిశ్రేష్ఠుండు ద్విపదగా
రచియించెఁగాటమరాజు చరిత
మది నీవు నాపేర నంకితంబుగఁ బద్య
గద్యాత్మకంబుగా ఘనత నుడువు
మని చెప్పి తిరోహితుఁడయ్యె ....."[49]

ఈ కాటమరాజు కథాచక్రమున నేడు లభ్యమగుచున్న కొన్ని వీరగాథలకు కర్త 'గంగుల పినయెల్లయ్య' అని తెలియుచున్నది. ఈ కవి తాను రచించిన 'ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట' అనుకథలో (ఇదిమదరాసు ప్ర. ప్రా. లి. పు. భాం. న

---

49. కతియావుల కాటమరాజు చరిత్రము, ఆంధ్రయాదవ సంఘ ప్రచురణ, 1926, పుట 8.

'కాటమరాజు చరిత్ర' అనుపేరుతో ముద్రించి. వి. సె 1040. దీనిని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పరిష్కరించగా ఆగ్రంథాలయమువారు 'కాటమరాజుకథ' అనుపేరుతో ప్రచురించిరి. కాని యిది నిజముగా 'పట్టాభద్రవాని పోట్లాట' మాత్రమే)-ఆపరాశికలో తాను వ్రాయబోవు కాటమరాజు చరిత్ర మంతయు ముగ్గు శ్రీనాథుడు రచించెనని, అదియే తనకు ఆధారమని కవియు స్పష్టముగా తెల్పియున్నాడు:

"హరిపాద సేవకుఁడతి భక్తి పరుఁడు
గుణుతైన కొమరాల గోత్రాబ్ధి చంద్రుఁ
డెసయంగ గంగుల యెల్లమ్మ హరి
తనయుడు సర్వజ్ఞ తగు సహోదరుఁడు
పినయెల్లయను వాఁడు ప్రియముఁ దీపింప
వలనొప్పు శ్రీనాథ వచన పద్ధతిని
సలిపెను యది శాస్త్ర చరిత మంతయును"[50].

ఇందలి 'శ్రీనాథ వచన పద్ధతిని' అనుమాట విమర్శకులకు పని కల్పించినది. 'పూర్వము శ్రీనాథుడు వచనముగా వ్రాసిన కాటమరాజు చరిత్రను బట్టి గంగుల పిన యెల్లయ్య మంజరిగా తిరిగి రచించెను' అనునట్లుగా వాక్యార్థమును బట్టి స్ఫురించును. కాని యిది సరికాదు. తెలుగు సాహిత్యమున పూర్వకవులు కొందరు తాము రచించిన పద్య ప్రబంధములను కూడ 'వచన కావ్యము' అని పేర్కొన్నారు. హరిభట్టు అనుకవి తన వరాహపురాణ మను ప్రబంధమును[51], లోకేరావు సోమన అనుకవి తన శివరాత్రి మాహాత్మ్యమును పద్య కావ్యమును వచన కావ్యములుగా పేర్కొనియున్నారు. కావున శ్రీనాథుడు కాటమరాజు చరిత్రను ద్విపదచ్ఛందముననే రచించియుండును కాని వచనమున వ్రాసియుండడు.

---

50. కాటమరాజు కథ, వేటూరి (పరిష్కృతము) పుట 1.

51. "శబ్దభావనవరసాలంకారాను బంధురంబుగా నొక్క ప్రబంధ మాంధ్ర భాషా భవ్యంబగు వచన రచనా కావ్యంబుగా రచియింపం బూనిన సమయంబున" -వరాహపురాణము, అవతారిక.

గుఱ్ఱముకొండ భక్త వత్సలకవి శ్రీ నాథుడు కాటమరాజు చరిత్రను ద్విపదగా రచించెనని స్పష్టముగా వ్రాసియున్నాడు.

ఇట 'శ్రీనాథుని వచన పద్ధతి' అనగా 'శ్రీనాథుడు చెప్పిన విధము ననుసరించి' ఆని ఆచార్య తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారు అర్థము చెప్పిరి[52]. మల్లంపల్లి సోమశేఖరశర్మగారును ఇట్లే యర్థము చెప్పిరి: "ఇక్కడ వచనమనగా ఉక్తి, చెప్పబడినది, వాక్రువ్వబడినది అను నర్థమున చెప్పుకొనవలసినట్టున్నది. 'ఆంధ్రభాషా భవ్యంబగు వచనరచనా కావ్యంబుగా' అని హరిభట్టు చెప్పిన దానిలోని వచనమున్న దానికి శబ్దము, ఉక్తి, పలుకు, నుడికారమనియే యర్థము. అందువలన 'వచన పద్ధతి'యనఁగా 'చెప్పిన పద్ధతి'యని యర్థము చేసికొనవచ్చును"[53].

ఆచార్య బి. రామరాజుగారు మాత్రము ఈ 'వచన పద్ధతి'కి మరియొక యర్థమును సూచించిరి. "వచన పద్దతిని అన్నమాటలు చిత్రములు. శ్రీనాథుడు వచించిన పద్ధతి యని కొందరు సర్దుకొనినటుల కానవచ్చును. నాకు జూడగా వచన పద్ధతి యనగా పాడిన పద్ధతి యని తోచుచున్నది"[54]. అని చెప్పి, ఏగంటి వారి వచనములును, కృష్ణమాచార్యుల వారి సింహగిరి వచనములును పాడబడుట నుదాహరించిరి. తాళ్లపాక వారి వచనములు రాగయుక్తముగానున్నవి. ఇట్టి వచనములను పాడు పద్ధతిలోనే శ్రీనాథుని కాటమరాజు కథ కూడ పాడబడుచుండెడిదని రామరాజుగారూహించినారు. ఒక్క తీరుగా నడువని కాటమరాజు కథాచ్ఛం

---

52. "ఇచట 'శ్రీనాథుని వచన పద్ధతి' యనఁగా 'శ్రీనాథుఁడు చెప్పిన విధము ననుసరించి' యనియే యర్థము చేసికొనవలసియున్నది. అంతియేకాని దీనిఁ బట్టి శ్రీనాథుఁడు కాటమరాజుకథను వచనముగా వ్రాసి నాఁడనియు, దానిఁ బట్టి యాతఁడు ద్విపదగా దీని రచించెననియుఁ జెప్పఁ గుదురదు"—కాటమరాజు కథ వ్యాసము, ఆంధ్రపత్రిక విజయ సంవత్సరాది సంచిక, పుట 85.

53. కాటమరాజు కథ, పీఠిక, పుట xxi

54. తెలుగు జానపద గేయ సాహిత్యము, పుట 205

రము కూడ దీనికి తార్కాణమనిది. రామరాజుగారి యూహ సమంజసముగనే యున్నది. ఏలయన, దొనకొండలో నేటికిని భట్టురాయబారము కథ వచన పద్ధతినే పాడబడుచున్నది. మిగిలిన కథలలో గూడ, శోకాలాపన కొంత యున్నను, వర్ణన తీవ్రముగానుండు యుద్ధ ఘట్టములందు మాత్రము వచన పద్ధతిని పాడబడుచుండుట నేను స్వయముగా వింటిని

పై చర్చను బట్టి 'వచన పద్ధతి'కి ఏ యర్థము చెప్పుకొన్నను, మొత్తము మీద శ్రీనాథుడు కాటమరాజు చరిత్రను ఛందోబద్ధముగనే రచించెను. కాని, వచనము (Prose)గా వ్రాయలేదనుట మాత్రము స్పష్టము.

కాని, శ్రీనాథుడు రచించిన కాటమరాజు కథలలో నొక్కటి కూడ నేడు లభించుట లేదు. అయినను కొన్ని కథలు రచనా విధానమును బట్టి శ్రీనాథ కృతములై యుండునని ఊహింపబడుచున్నవి. వీనియందు కవినామము చెప్పబడలేదు. (పల్నాటి కథలలో నిట్లుగాక, శ్రీనాథకృతములని స్పష్టముగా అవతారికలోగల వీరగాథలు లభ్యము లగుచున్నవి). అట్టి వానిలో ఎట్టగద్దపాటి పోట్లాట ఒకటి. వేటూరి పరిష్కృత కాటమరాజు కథలోనిది అనుబంధముగా నీయబడినది. (కాటమరాజు కథ అను పేరుతో ప్రధాన కథగా ముద్రింపబడినది గంగుల పిన యెల్లయ్య రచించిన ఎట్టగద్దపాటి పోట్లాట). దీనిని గురించి విమర్శకులలవారు ఇట్లు ఊహించినారు: "కవిత్వము రసవంతముగా నుండి రచన మేలయిరదిగా నుండుటచే నిది శ్రీనాథ రచన మేమోయని కూడ ననుమానింపదగియున్నది. ఇందలి రచనము పలనాటి వీరచరిత్ర రచనము సనేక విధములం బోలియుండుటయే యీ యనుమానమునకుం గారణము."[55] ఇట్లు ఊహించునట్టి కథలేకాని, పల్నాటి కథలలోవలె శ్రీనాథ కృతములని ప్రత్యక్షముగా కనబడునట్టివి కాటమరాజు కథలలో లభ్యమగుట లేదు.

## 23. వెలుగునకు వచ్చిన కొత్తకథలు.

కాటమరాజు కథాచక్రమున ముప్పదిరెండు వీరగాథలున్నవని నా పరిశోధన వలన తెలిసికొంటిని. ఇంత సాహిత్యలోకమునకు తెలిసినవి అందు

---

55. కాటమరాజుకథ, వ్యాసము, ఆంధ్రపత్రిక విజయ సంవత్సరాది సంచిక, పుట 48.

కథలు మాత్రమే. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట, భట్టురాయబారము, కోటపాటి తాటి వృక్షం తెచ్చేకథ, అగుమంచికథ, ఆద్యంతరహితమైన పోలురాజుకథ-ఈ అయిదును మదరాసు, తిరుపతి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములలో నున్నవి. ఇందు 'ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట'కు రెండు ప్రతులున్నవి. ఒక ప్రతి గంగుల పిన యెల్లయ రచనగా తెలియుచున్నది. (ఇదియే కాటమరాజు కథ అనుపేరుతో మదరాసు ప్ర.ప్రా.లి.పు భా. వారిచే ప్రకటింపబడినది). రెండవది శ్రీనాథుని రచనగా నూహింపబడుచున్నది. తక్కిన కథల రచయితలు తెలియవచ్చుట లేదు.

కాటమరాజు కథాచక్రములోని ముప్పదిరెండు కథలలోను పై అయిదు కథలను మినహాయింపగా మిగిలినవి ఇరువదియేడు కథలు. ఈ యిరువదియేడు కథలలో నేను శ్రమపడి, ఆంధ్రదేశమున పర్యటించి, మరి పదునేడు కథలను సంపాదింప గలిగితిని. వీనిలో ఏడు కథలలో కవుల నామములున్నవి. మిగిలిన పది కథలలో లేవు. నాకు లభించిన యీ వీరగాథలనుబట్టి శ్రీనాథుడు, గంగుల పినయెల్లయలతోపాటు మరి యేడ్గురు క్రొత్తకవులు వెలుగులోనికి వచ్చిరి. వీరిని గూర్చి వివరింతును:

1. వడరుప మద్దులేటికవి :- ఈ కవి కాటమరాజు కథాచక్రమందలి ప్రథమ వీరగాథయగు 'ఆవుల వలురాజుకథ'ను ద్విపదగా రచించెను. ఇతని తాత (పితామహుడు) మూలయ్య; తండ్రి పెద్దనార్యుడు. ఇతని యింటిపేరు 'ఘనవ ర్తి'యో లేక 'వడరుప' యో కావలెను. లేదా "వడరుప" యనునది గోత్ర నామమైన కావలెను. ఆవుల వలురాజు కథాంతమున తన్నుగూర్చి యిట్లు చెప్పు కొనెను :

"అనుమతి వడరుపాన్వయుడై న
ఘనవ ర్తి మూలయ్య కలిత పౌత్రుండు
పెద్దనార్యుని కూర్మి ప్రియనందనుండు
మద్దులేటను బుధిమంతు డొలురాజు
చరితను పూర్ణంబు చేయంగ దలచి
యిరువంద రచియించె ఇవరమంతయును"

ఇందలి 'అన్వయ' శబ్దముచే మద్దులేటి కవి యింటిపేరు 'చదరుప' యేయనియు, "మనవ ర్తి" యనునది ఈతని పితామహుడైన మూలయ్యకు విశేషణమనియు నేను భావించు చున్నాను. ఈ తాళపత్ర గ్రంథము నాకు 1988లో పల్నాడులో లభించినది.

2. మల్లయ్య :-

ఇతడు "పంపాద్రికథ" ను ద్విపదగా రచించెను. ఇతని తండ్రి జంగ మయ్య. "సలిపెను యమళాస్త్ర చరిత మంతయును" అని చెప్పుకొనిన గంగుల పినయెల్లయ వలెనే యీ మల్లయ్యకూడ యాదవ చరిత్ర మంతటిని వ్రాసి యుండునని అవతారికనుబట్టి తెలియుచున్నది. ఇతడును (గంగుల పిన) యెల్లయ్యయు నొక్కరు కాదనుటకు, "మల్లయ్య" యనుపేరు యతిస్థానమున ప్రయోగింపబడి యుండుట గొప్ప నిదర్శనము. ఇతడు తన అవతారికలో తెర చీర భక్తులను స్మరించినాడు. తెరచీర భక్తులనగా కాటమరాజు కథలను పాడు సుద్దుల గొల్లలు.

ఈ మల్లయ్య రచించిన పంపాద్రి కథయొక్క తాళపత్ర గ్రంథము నాకు నెల్లూరుజిల్లా (నేటి ప్రకాశంజిల్లా) దర్శితాలూకా గంగదొనకొండ గ్రామ ములో 1988 లో లభించినది. ఈ మల్లయ్యకవి యాదవ చరిత్రను వ్రాయుటయే కాక, పాడి, ప్రజలను మెప్పించి, గుజ్జులు గొడుగులు అరిగెలు ధనధాన్య వస్తువులు బహుమానముగా బడసెనటః చూడుడు:

"రయమొప్ప యాదవ రాజుల చరిత
చెప్పేను వినరయ్య జనులార మీరు
వాకలిగి తన కీర్తి వహించి మించి
ప్రాకటముగ చెప్పి ప్రజల మెప్పించి
గుజ్జులు గొడుగులు గురుతైన అరిగెలు
మెరుపటి త్యాగములు, మెండుగానంది
ధనధాన్య వస్తువులు తనర అమృతము
అనుదినము తన యింట అతి తుష్టిగాను
కేమాత కీర్తులు వెలసిన మనుడు

జంగమయ్య సుతుండు జనులు మెచ్చంగ
సంగతిగ కవిత్వ సారస్యమెరిగి
దిట్టముగ యాదవ ధీరుల చరిత
గట్టిగా జెప్పేను కణగి సభవారు
ఆటంకారముగ నవరస అలంకారమున గూర్చి
మాటలు రత్నాలుగాను మల్లయ్య యనువాడు
సొంపుతో వినరయ్య చోద్యవేద్యముగ
పంపాద్రికథ చెప్పేను ప్రఖ్యాతిగాను"

పల్నాటి వీరకథా చక్రమందలి 'కోడిపోరు'కథను రచించిన మల్లయ్యయు ఇతడును ఒక్కరో లేక భిన్నులో తెలియకున్నది కోడిపోరు రచించిన మల్లయ్య తన తండ్రిపేరు చెప్పుకొనలేదు. కృష్ణామండలమున నాకు వేరొక పంపాద్రి కథ లభించినది. కాని అందు కవిపేరు లేదు. అది మల్లయ్యరచనకంటె భిన్నమైనది.

8. కనకబండి ఘట్టయ్య (ఘంటయ్య) :

ఈ కవి రచించిన 'ఆవుల పోలరాజు కథ' తాళపత్ర గ్రంథము నాకు నెల్లూరు మండలము (నేటి ప్రకాశం మండలము)న దర్శితాలూకా గంగ దొన కొండ సమీపమున గల ఎర్రబాలెము గ్రామములో 17-9-1966 న లభించినది. ఈ కథావతారికయందు ఇష్టదేవతా ప్రార్థనము తరువాత కవి తన్ను గూర్చి చెప్పుకొన్నాడు. ఈ కవిపేరు ఘట్టయ్య (ఘంటయ్య?) అనియు, ఇంటిపేరు 'కనకబండి వా'రనియు, స్వగ్రామము 'కొండపల్లె' యనియు, ఇతనిది "కన్నె సిరుల గోత్ర" మనియు, కథావతారికనుబట్టి స్పష్టమగుచున్నది :

"వింతగా చౌషష్టి విద్యలకు నెలవు
పంతమున ఆ కొండపల్లెలోపలను
కొనసాగు కన్నెశిర్లుగోత్ర పావనుడు
గొనకొని కనకబండి కొండప్ప సుతుడు
నెటింప ఘట్టయ్య నేర్చిన కొలది
తేటతెల్లముగాను తెల్పి చెప్పెదను
... ... ... ... ...
ఆవుల పోలురాజుకథ ఆలించి వినుడ

ఈ కనకఖండి ఘట్టయ్య యనుకవి పోలురాజుకథనే కాక, 'కంసుడు కథ' లేక 'విష్ణు భాగవతము' అను కథను గూడ రచించెను. దీని తాళపత్ర గ్రంథము కూడ నాకు లభించినది. ఈ కంసుని కథావతారిక యందు పై వివరములే యున్నవి.

4. పినయెల్లన :

ఈ కవి రచించిన "కటియావులరాజు కథ" నాకు లభించినది. ఇతనిది కౌమనాల గోత్రము, యాదవకులము తల్లి చెన్నమాంబ. ఇతడును మదరాసు ప్ర.ప్రా.లి.వు. భాం. వారు ప్రకటించిన వేటూరి పరిష్కృత 'కాటమరాజుకథ'ను రచించిన గంగుల పినయెల్లయయ్య నొక్కరే కావచ్చును.అతనిదికూడ కౌమనాల గోత్రమే. కాని యీ కటియావుల రాజు కథలో పినయెల్లన యింటిపేరుకాని, తండ్రిపేరు కాని కానవచ్చుటలేదు, ఆ భాగము శిథిలమైనది. సోదరుని పేరు మాత్రము 'సరువ ధీమణి' అనియున్నది. గంగుల పినయెల్లయ్య సోదరుడు'సర్వన' అని మన మెరుగుదుము.కాటమరాజు కథారచయిత తన తల్లిపేరు చెప్పుకొనలేదు. ఈ కటియావులరాజుకథా రచయిత తనతల్లి "చెన్నమాంబ" యని చెప్పుకొన్నాడు


నాకు లభించిన కటియావులరాజుకథ తాళపత్ర గ్రంథము. ఇది పల్నాడులో గామాలపాడు గ్రామమున 31-8-1966న లభించినది. ఈ గ్రంథమున అవతారికలో ఇష్టదేవతా ప్రార్థనము తరువాత కవిని గూర్చి యిట్లున్నది :-

"కౌమనాల గోత్రుండు గుణవిశాలుండు
కొమరొప్ప యాదవ కులవంశ (మను)డు
అతని (కులసతియ)గు చెన్నమాంబ
అంగన చెన్నమాంబకు వరసుతుండైన
ధీరుడైన సరువధీమణి సోమిత్ర
ఆరూఢి పినయెల్లన అతి (మోద) మునను
కరియావుల రాజును ఘనతతో తలచి
రంగుగ కరియావుల రాజు చరిత్ర
భంగతి కెక్కెను శ్రీమాతావందము గాను" (పత్ర సంఖ్య-1)

తండ్రిపేరు, ఇంటిపేరు లేకున్నను, కొమనాలగోత్రము, సోదరుని సర్వాన పేర్కొనబడుటచే నీతడు కాటమరాజుకథ (ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట)ను రచించిన గంగుల పిన యెల్లయ అనియే తలపవలసియున్నది. ఇతడు యాదవ కులమువాడనియు, ఇతనితల్లి చెన్నమ్మ అనియు నాకు లభించిన తాళపత్రప్రతిని బట్టి తెలియవచ్చు ఆధికాంశములు. ఈ గంగుల పిన యెల్లయ లేక పిన యెల్లన యదుశాస్త్ర చరిత్ర మంతటిని (కాటమరాజు కథా చక్రమంతయు) రచించెనని వేటూరి వారు పరిష్కరించిన కాటమరాజుకథలో నున్నది. నాకు లభించిన ఈ కతియావులరాజుకథ దీనికి బలమును చేకూర్చు చున్నది.

5. కట్టెబోయిన మారయ్యకవి :-

ఇతడు యాదవ గాథా చక్రమున 'కాటమరాజుకు పట్నం కట్టిన కథ'ను రచించెను. దీనికి 'కాటమరాజు పట్టాభిషేకము' అను నామాంతరము గాథాకారులలో వ్యవహారమున నున్నది, 'పట్టము' అనుశబ్దమును జానపదులు 'పట్నం'గా నుచ్చరించుచున్నారు. ఈ తాళ పత్ర గంథమును నేను 1984లో కృష్ణామండలమున సంపాదించితిని. ఈ కథకు ముందు పెద్ద అనతారిక యున్నది. మొదటి మూడు పత్రములలోను కవియున్న పట్టణ వర్ణనము, కవివంశాదికము, కృతిపతి వంశాదికము వివరముగా నున్నది.కవి తన ఊరుపేరును చెప్పలేదు కాని, ప్రబంధధోరణిలో పురవర్ణన చేసినాడు. కృతిభర్త కవికి బావగారు. అతనిపేరు జంగమయ్య. ఇంటిపేరు గంగాళపువారు. ఇతడు కొమనాల గోత్రుడని చెప్పబడిసది. ఇందు చేయబడిన కృతి భర్త-వంశక్రమ వర్ణన నిట్లు చూపవచ్చును:



కవియగు కట్టెబోయిన మారయ్య, కృతి భర్తయగు జంగమయ్య భార్య గంగమ్మకు సోదరుడు. అనగా ఈ కవి తన బావగారిపేర వీరగాథను అంకితము చేసెను :

"ఎసగ నా గంగ పాణికు పేర
వరుస గంగాకపు వంశజుని పేర
గురుతైన కొమ్మనాల గోత్రుని పేర
చరనెంచ రామయ్య తనయుని పేర
చప్పన్నదేశాది జంగము పేర
చెప్పనిట్లు బలి ప్రవిద్దంబుగాను
కాటమరాజుకు పట్నము గట్టిన కథయు" (ఆకు-3)

ఆవతారికను బట్టి యీ కవి యింటిపేరు కట్టెబోయిన వారనియు, ఇతడు సకల యాదవ కథలను చదివి చెప్పగలవాడనియు తెలియుచున్నది. కృతిభర్త యగు జంగమయ్య కవిని పిలిచి యిట్లు చెప్పినట్లుగా మారయ్య తన కథావతారి కలో వ్రాసికొనినాడు :

"తన బావమరదిని మారయ్యను తప్పక చూచి
యెనయంగ కట్టుబోయ్ను వారింట
మతిగలవాడవు మరి చెప్ప చదువ
నతినేర్పులయందు నమర మారయ్యవు
సకల యాదవకథలు చదివి చెప్పితివి
వకటి నిన్నడిగేను వనర గావించు
ఆవులను కల్యాణమందుండి
ఏ విధంబున దెచ్చి రెవరింట పెండ్లి
ఏ విధంబున జేసి రెల్లయాదవులు
సుముఖుడై తొల్లి కృష్ణుడు దెచ్చినట్టి
తమక మెక్కించి రే తగవున నతని
మట్టసంబుగ ఆల మందలకెల్ల
పట్నంబు గట్టి రే పగిది చేపట్టి

ఆ కథ నాపేర నంకితముగాను
చేకొని చక్కంగ చెప్పంపు మనుచు" (ఆకు-౩)

'సకల యాదవకథలు' అను ప్రయోగముచే ఈ కవి కాలమునాటికే కాటమరాజునకు సంబధించిన అనేక వీరగాథలున్నవనియు, కాటమరాజుకథ అనునది ఒక్క వీరగాథ మాత్రమే కాదనియు, అదియొక సుదీర్ఘ కథాచక్రమ నియు స్పష్టమగుచున్నది.

పంపాద్రి కథను రచించిన మల్లయ్య తాను జంగమయ్య పుత్రుడనని చెప్పికొన్నాడు. ఆ జంగమయ్యయు, కాటమరాజుకు పట్నం కట్టిన కథను అంకితము పొందిన ఈ జంగమయ్యయు నొక్కరేమో తెలియదు.

6. మంగళపురి వెంకటాద్రి (కదిరి మంగళము వెంకటాద్రి) : —

ఈ కవి పాపనూకకథను రచించెను. ఈ వీరగాథకు సంబంధించిన మూడు తాళపత్ర గ్రంథములు నాకు లభించినవి. 1966లో చిత్తూరు జిల్లాలో లభించిన ప్రతిలో అవతారిక యిట్లున్నది :

"కదిరి మంగలము చిన బసవయ్య సుతుడు
శేష వాల్మీకుడు చెలువొప్ప వెంకటాద్రి చెప్పిన కథయు
ప్రజలకు ఇంపుగాను పాపనూక కథయు
చెప్పేను వినవయ్య చెవుల పండువగాను"

దీనిని బట్టి మూక పేరు 'వెంకటాద్రి' అనియు 'శేష వాల్మీకుడు' అనునది యితని బిరుదమో లేక నామాంతరమో అనియు, తండ్రిపేరు 'చినబసవయ్య' అనియు, ఇంటి పేరు 'మంగళము' వారనియు, నివాసము 'కదిరి' అనియు గ్రహింప వచ్చును.

1964లో కృష్ణాజిల్లాలో లభించిన ప్రతిలో. అవతారిక యిట్లున్నది :

"భావింపంగ మంగళపురి చిన్ని
బస్వన్న పుత్రుండు ప్రఖ్యాతిగాను
శేషు వాల్మీకుండు చెలువొప్ప వెంకటి
ప్రజలకు ఇంపుగాను పాపనూక కథయు

రాజితంబుగ ఈ కథ రచియింప గూర్చి
గానకొని చెప్పెను కులము వినరయ్య"

ఇందు 'కదిరి' పేరులేదు. ఇంటిపేరు 'మంగళపురి' అని కలదు. తండ్రి పేరు చిత్తూరుజిల్లాప్రతిలో 'చిన బసవయ్య' అనియుండగా,దీనిలో 'చిన్న బస్వన్న' అనియున్నది. (రెండింటికిని పెద్ద భేదము లేదు). కవిపేరు "వెంకటి" అని యున్నది. 'శేషనాల్కీకుడు' అను బిరుదమును చెప్పబడినది. కృష్ణాజిల్లాలోనే లభించిన వేరొక తాళపత్ర ప్రతిలో అక్షరము లన్నియు తప్పులుగానున్నవి. అందు "కదిరి" నామమున్నది. కవిపేరు "వెంకట" అసికలదు.

మొత్తముపై పైన తెల్పిన మూడుప్రతులకును రచయిత ఒక్కడే అనుట స్పష్టము. అతని పేరు 'వెంకటాద్రి' లేక 'వెంకటి'. అతని తండ్రి 'చిన బసవయ్య' లేక 'చిన్నబసవన్న'.ఇతని ఇంటిపేరు "మంగళపురి" కాని "మంగళము" కాని కావచ్చును. ఇతడు కదిరి గ్రామమునకు చెందినవాడని ఊహింపవచ్చును. లేదా మొత్తము "కదిరి మంగళము" అనునదియే ఇతని ఇంటి పేరును గ్రామము పేరును కావచ్చును.

7. జరుగుపల్లె చెన్నయ్య :-

ఇతడు "అగుమంచికథ"ను రచించిన జానపదకవి. తాను "అరుంధతి పుట్టింటి ఘనుడ"నని చెప్పుకున్నాడు. ఇతడు పూర్వకవిస్తుతిలో కాళిదాసుని పేర్కొనుటచే మంచి సంస్కారముగల కవియని చెప్పవచ్చును. ఈతని రసవంత మగు కవిత్వమును దీనికి పోషకముగానున్నది. ఈ చెన్నయ్యకవి కాళిదాసుని స్తుతించిన తరువాత బాణాపీఠుల ప్రజ్ఞను కొనియాడినాడు. ఇష్టదేవతా ప్రార్థన, పూర్వకవిస్తుతి తరువాత తన్నుగూర్చి యిట్లు వ్రాసికొన్నాడు :

"వాలాయముగ నందరిని వాక్కున దలచి
సంధిలక్షణమెరిగి చెప్పనేర్చిన యట్లు
ముందుగా సంఖువులు ముద ... ... ...
... ... ... ... ... ... ఘనత విలసిల్లు
చెలగి జరుగున పల్యా చెన్నయ్యను వాడు
పుడమి అరుంధతికి పుట్టింట ఘనుడు
కడువేగ అగుమంచి కథ ... ... ... ..

శ్రీకరంబుగ చెప్పేద చెలగి యాదవుల కథ
ప్రాకటంబుగ వినుడా ప్రఖ్యాతిగాను"

ఈ అగుమంచికథ తాళపత్రగ్రంథము నాకు చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, పెడకంటిపల్లె గ్రామములో 1-8-1966న లభించినది. తోడేటి సుబ్రహ్మణ్యము అను భట్టువాడు (కొమ్ములవాడు) ఇచ్చినాడు. ఈ గ్రంథ లేఖకుడు తోడేటి పాపయ్య కుమారుడగు కోటయ్య అనియు, ఇతడీ వ్రాతను క్రీ.శ. 1891లో వ్రాసెననియు గ్రంథాంతమున నున్నది. ఈ లేఖకుడు, నాకీ గ్రంథము నిచ్చిన సుబ్రహ్మణ్యము వంశములోనివాడే యని ఆ గ్రామవృద్ధులు నాకుచెప్పిరి. ఈ లేఖకునికి "పల్లె" అను శబ్దమును "పల్యా" అని వ్రాయు నలవాటుకలదు. గ్రంథాంతమున 'పెడకంటిపల్లె గ్రామ'మని వ్రాయుటకు బదులు 'పెడకంట్టి పల్యా గ్రామం' అని వ్రాసినాడు. దీనినిబట్టి యితడు వ్రాసిన 'పల్యాచెన్నయ్య' అనునామము నిజమునకు 'పల్లె చెన్నయ్య' అని గ్రహింప వలసియున్నది.

'చెలగి జరుగున పల్యా చెన్నయ్యనువాడు' అను పాదములో 'జరుగున' అను శబ్దమునకు అర్థము కుదురుటలేదు. ఇది కూడా కవి యింటిపేరులోని భాగమేమో! అగుచో కవిపూర్తి పేరు 'జరుగు(న)పల్లె చెన్నయ్య' కావచ్చును. నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకాలో 'జరుగుపల్లె' (జరుగుమిల్లి) గ్రామమున్నది. ఈ గ్రామ నామమును గృహనామముగా గలవారున్నారు.

డా. వేటూరి ఆనందమూర్తిగారు 'పరిశోధన' సంచికలలో ప్రకటించిన అగుమంచి కథయు, నాకు లభించిన తాళపత్ర గ్రంథమును ఒక్కటే. కాని ఆనందమూర్తిగారి గ్రంథమున మొదట అవతారికతోపాటు కథాభాగము కూడ చాల లోపించినది (చూ. పరిశోధన, 1955, సంచికలు 5,6,7). నా తాళపత్ర గ్రంథములో మొదటి ఏడు పత్రములలో నున్న కథాభాగము వారు ప్రకటించిన దానిలో లేదు. అనగా సుమారు 500 పాదములు ఆనందమూర్తిగారి గ్రంథములో లోపించినది. అందుచే వారు కవినామమును నిర్ణయింపలేక పోయిరి.

ఇట్లు నాకు లభించిన తాళపత్ర గ్రంథములనుబట్టి కాటమరాజు కథాచక్రములోని వివిధ వీరగాథలను రచించిన ఏడ్గురు నూతన జానపద కవిపుంగవులు తెలియవచ్చుచున్నారు. నేను చెప్పిన "పినయెల్లన"యు మదరాసు ప్ర.ప్రా.లి.పు.

clix

భాం. వారు ప్రకటించిన కాటమరాజు కథనుబట్టి తెలియుచున్న 'గంగపం పీర యెల్లయ'యు నొక్కరే యుండుచో- ఆర్గురు సూతనకవులు నా పరిశోధనము పలన వెలుగునకు వచ్చిరని చెప్పవలసిన వారు. వీరుపాక ముద్దపలేటికవి, మల్లయ్య, కనకబండి ఘట్టయ్య, కర్టెలోయిన మారయ్య, కంటిమింగళము (మంగళపురి) వెంకటాద్రి, జరుగుపల్లె చెన్నయ్య- ఈ యార్గురును ఆంధ్రసాహిత్యచరిత్రకు సూతనముగా చేర్చవగిన సహృదయ కవిశేఖరులు :

## 24. కాటమరాజు కథాచక్రము - వివిధ వీరగాథలు :-

1. ఆవుల వలురాజుకథ :-

ఇది కాటమరాజు కథాచక్రమున మొట్టమొదటి వీరగాథ. ఆవులవలురాజు కాటమరాజునకు పితామహుడు. ('వలరాజు' అనుపేరే జానపద వ్యవహారమున వల్లరాజు' అనియు, 'వలురాజు' అనియు 'వొలురాజు' అనియు మారినది). దీని రచయిత వడరుప మూలయ్య పౌత్రుడును, పెద్దనార్యుని పుత్రుడును అగు మద్దులేటికవి అని గ్రంథాంతమున గలదు. ఇది ద్విపదచ్ఛందమున నున్నది. వల్లరాజు యుద్ధ మనియు,వలురాజు చరిత్రమనియు దీనికి మరిరెండు నామములు న్నట్లు తెలియుచున్నది.

మదరాసు ప్ర.ప్రౌ.లి.పు భాం. న వల్లురాజు యుద్ధమను కాగితపు ప్రతి కలదు. (R.No. 642. ఇది ప్రస్తుతము తిరుపతి ప్రాచ్య పరిశోధనాలయము వారి లి.పు.భాం. నకు తరలింపబడినది). కాని యిది ఆద్యంత రహితమైన వలు రాజు కథయే కాని, వల్లురాజుకథమాత్రము కాదు. నాకు పల్నాడులో గామాల పాడు గ్రామమున నొక తాళపత్ర గ్రంథము లభించినది. కాని అది అసమగ్రముగా నున్నది చివర కొంతకథ లోపించినది.సంపూర్ణమైన కథను ఆంధ్ర యాదవసంఘ మాజీ ప్రధాన కార్యదర్శియగు ఆరాధ్యుల పిచ్చయ్యగారు (ఎడవూరు) 1987లో "వలురాజు చరిత్ర" అను పేరుతో ప్రకటించిరి.

ఆవుల వలురాజు ఎలమంచి (యలమంచి) పట్టణమేలు ప్రభువు. ఇతని తండ్రి కవులావుల గంగురాజు, తల్లి గంగమ్మ. ఈ దంపతులకు కలిగిన నలుగురు పుత్రులలో వలురాజు పెద్దవాడు. హరిపాలుడు, నందగోపాలుడు' గోవర్ధనుడు ఇతని తమ్ములు. తిరుమందుల తరిమి తిరాజు ఇతనికి ప్రధానిగా నుండెను.

యలమంచికి ఉత్తరముగానున్న ఖండేమొండెముల కోటను కలభూత గంగురాజు పాలించుచుండెను. అతడు బాలుడుగా నున్నప్పుడు, ఆ రాజ్యమునకు ప్రధానులుగా నున్న అచ్యేలరాజు, శివరామరాజు, భాస్కరరాజు, దత్తరాజు, కన్నమరాజు అను బదుగురు నియోగిబ్రాహ్మణులు సర్కారు పైకమును నాలుగు లక్షలు అపహరించిరి. కలభూత గంగురాజు పెద్దవాడైన తరువాత భీమరాజు అను మరియొకమంత్రి ఆ ప్రధానులు చేసిన దొంగతనమును బయటపెట్టెను. గంగురాజు కోపముతో వారిని శిక్షింపబోగా, ఆ ప్రధానులు ఆరునెలల గడువును కోరి, యలమంచి పట్టణమునకు పారివచ్చి, వలురాజు శరణు వేడిరి. వలురాజు వారికి అభయమిచ్చెను. అంత కలభూత గంగురాజునకును వలురాజునకును యుద్ధమయ్యెను. వలురాజు సోదరులు ముగ్గురును, సేనాధిపతులగు పులిమ(ము)ద్దు రామన్నయు, భండారు మల్లడును యుద్ధమునకేగి, కలభూత గంగురాజు సోదరులగు రంగధామరాజు, రఘురామరాజు, చిన్నగంగురాజు అను వారితోడను, సేనానులగు రామలింగన్న, సర్దారు పాపన్నలతోను ఘోరయుద్ధము చేసి అందరును వీరస్వర్గమును చేరిరి.

పిమ్మట వలురాజే స్వయముగా యుద్ధమునకేగ నిశ్చయించెను. తన పుత్రులగు సింహాద్రిరాజు, పెద్దిరాజు, ఎఱనూకరాజు, నలనూకరాజు, పోలురాజులను, కూతురు కొమరక్కను మంత్రియగు పల్లికొండకు అప్పగించెను. సింహాద్రిరాజు పెద్దవాడైనను బ్రాహ్మణులు చెప్పిన జ్యోతిషమును బట్టి, రెండవ కుమారుడైన పెద్దిరాజునకు పట్టము గట్టెను. పుత్రులకు బుద్ధులు గరపి తాను యుద్ధమునకేగెను. కలభూత గంగురాజుతో వలురాజు ఘోరయుద్ధము చేసెను. కడకు గంగురాజును చంపి, అతని భార్య శరణు వేడుటచే గంగురాజు కుమారునకు పట్టము గట్టి, పూర్వపు ప్రధానులను తిరిగి తమ తమ ఉద్యోగములందు నిలిపి, యుద్ధమున తగిలిన గాయములతో వలురాజు వైకుంఠమున కేగెను. అతని భార్య వల్లమ్మ సహగమనము చేసెను.

ఈ వలురాజు కథాప్రసక్తి "వేడుక బొంగరాల కథ", అగుమంచి కథ, భక్తిరన్నకథ మున్నగు ఇతర వీరగాథలలో గూడ కానవచ్చుచున్నది. వేడుక బొంగరాల కథలో పోచయ్య తన మామయగు ముమ్మయ్యతో వలు రాజును గూర్చి యిట్లు చెప్పును.

"మా అయ్య చాలుతాడు మంచితనంబు
దయకలిగి కరణాల వెనకవేసుకొని
కరణాల కొరకు కన్నెమొగిలి విరబూసు
శ్రీవీరకల్లుగా చెల్లె మూకంబ్రి
అరువై అందలాలు ఆచరులలాయె
తరమునాటి పెద్దలు మాలంచట్ట చెల్లిం
రాళ్ళబండి కనుకూడ రక్తము పీరులై పారెను"56

ఆనుమంచి కథలో కొమరక్క తలంబ్రాలు గూర్చు ఆనుమంచితో నిట్లనును.

"మా అయ్య చాలుతాడు మంచితనంబు
దయకలిగి కరణాల వెనకవేసుకొని
కరణాల కొరకు కన్నెమొగిలి విరబూసు
శ్రీవీరకల్లుగా చెల్లె మూకంబ్రి
అరువై అందలాలు ఆచరులలాయె
తరమునాటి పెద్దలు మాలంచట్ట చెల్లిం
రాళ్ళబండి కనుకూడ రక్తము పీరులై పారెను"57

భక్తిరన్న కథలో కాశీయాత్రకు పోయిన భక్తిరన్న గయాక్షేత్రములో యాదవపీరులకు పిండప్రదానము చేయుచు తమతాతయగు పలురాజు నిట్లు కీర్తించును.

---

56. 1967 మే నెలలో తెనాలి తాలూకా ఎడవూరు గ్రామములో లభించిన కాగితపు ప్రతి, పుట 18. ఆరాధ్యుల పిచ్చయ్యగారు దానిని నాకొసంగిరి.

57. చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, పెడకంటిపల్లెలో 1-8-1966 న లభించిన తాళపత్ర గ్రంథము, పత్ర సంఖ్య 18.

"కరణాల కొరకునై కడిసి దండెత్తి
ఖండెమొండెములు నేలబి కలభూత గంగరాజుమీద
ఆలంబుచేసి హతముగ చెల్లితిరి
మెండయిన సేనమీద మెరసి దండెత్తి
దండి సేనలమీద తగ పోరి పోరి
వొళ్ళెల్ల గాయాలు వుక్కుటలుగులు నాటి
వొలురాజ! వో తాత! వొసుధపై వొరిగితివి
అగ్నినోములు నోమితివి హర హరా యనుచు
బొగ్గుల పాలయిపోతివి పొలతి వల్లమ్మ"[58]

## 2. పంపాద్రి కథ

ఆవుల పలురాజు మరణించిన తరువాత సోదరుల సహాయముతో పెద్ది రాజు యలమంచి పట్టణమును పది సంవత్సరములు నిరాఘాటముగా పాలించెను. పిమ్మట తండ్రియు, పితతండ్రులును గతించిన ఆ యలమంచి పట్టణమున నుండుట కిష్టములేక, సింహాద్రి రాజాది సోదరు లేవురును, అల్లుడు పల్లికొండతో కలిసి పంపాద్రికి పయనమై వచ్చిరి. అక్కడ పెద్ద పట్టణమును నిర్మించుకొని సుఖముగా పాలించుచుండిరి. ఇట్లు పంపాద్రిలో ఏడేండ్లు గడపిరి.

సింహాద్రిరాజు పెద్దిరాజాదుల భార్య లేవురును సంతానమును పడయగోరి పంపాద్రి బసవన్నకు నోములు నోచిరి. అందరికిని సంతానము కలిగినది కాని, ఒక్క పెద్దిరాజు భార్యయగు పెద్దమ్మకు మాత్రము సంతానము కలుగలేదు. బసవన్న ఆమె నోమును తిరస్కరించెను. పెద్దమ్మ మిక్కిలి పరితపింపసాగెను. అంత నొకనాటి రాత్రి పెద్దమ్మకు స్వప్నమున కల్యాణ పట్టణమున వెలసియున్న సోమేశ్వరుడు సాక్షాత్కరించి, 'నేను నీకు సంతానమునిత్తును. నా కల్యాణ నగరమునకు రమ్ము' అని చెప్పెను, ఆమె మేల్కొని భర్తతో తన స్వప్న వృత్తాంతమును చెప్పెను. 'ఆ దేవుడు నాకును కనపడినప్పుడు వెళ్ళుదము' అని

---

58. ప్రకాశంజిల్లా, కనిగిరి తలూకా, పంచలింగాలకొండ ప్రక్కనున్న వెంగళాపురములో 1966 సెప్టెంబరు నెలలో లభించిన తాళపత్ర గ్రంథము, ఆకు 15.

పెద్దరాజు తలపెట్టినదేమి. మంత్రులందరూ కలిసి రాజుకు పుత్రసంతానం కలుగుటకు పెద్దరాజు స్వప్నములో చెప్పినది నిజం. ఇలాంటి బలుకు వ్యర్థమని నమ్మరు. ఇది రాసిన వేమనలో పేరుంది. పెద్దరాజు తమ్ముడు పోలరాజుకు చెప్పి మట్టపల్లి నుండి బోయీలలో ఆ పల్లకిని పంచుకొని, రహస్యంగా పెద్దరాజుతో గూడి వెళ్ళి అక్కడివారికి ప్రయాణమైనట్లు చెప్పి పంపాడు. అందరూ 'మంచి పని' అని తమ మనసులో తలచుకున్నది. నాడు బయలుదేరి వారిప్రయాణములో 'పంపాపురము' అనేది వచ్చెను.

వారు ఆ పంపాపురిని సంబరంతో చూచిరి. ఆ పురిలో ప్రజలు ఎంతో ఆనందించిరి. ఎవరి వృత్తులలో, గమకాలలో వారుండిరి. పిల్లలాటలాడి గాను మిక్కిలోనూ; తిండివలె ఏకాంతంగా ముచ్చటించుకొంటూ, గుంపు చొచ్చుకొంచె గానుగు లోను దొరకినవి. మొదటి ప్రతిలో పంపాపురి కథ లేదు. పెద్దరాజు పల్లకొండతో తాము పంపాపురికి వచ్చి ఎన్నేండ్లయినదో తలసికొనుటతో పూర్తి అయినట్లున్నది. సోదరుల పంపకాలు, పెద్దరాజు ప్రయాణము అను కథాంశములు తీసివేయుటవల్ల పల్లకొండ కథలోనికి గానివేయబడినవి. ఇది సరియాజీయో. పెద్దరాజు తన సోదరులతో అయిదుండగాండ్లు పంచుకొని, కల్యాణనగరమునకు ప్రయాణమైనట్లు మొదటి ప్రతిలో పంపాపురి కథయే యుండవచ్చును. ఆ తరువాత పెద్దరాజు కల్యాణంలో చేరుట, అట వారికేకు రాజులతో పోరుట ఇత్యాదికథ పెద్దరాజు కథకు సంబంధించును. కొన్ని గ్రంథములలో పంపాపురి కథ అనునది ప్రత్యేకముగా లేక పెద్దరాజు కథతో చేసియే యుండును. రెండింటిని కలిపి 'పెద్దరాజుకథ' అనియే పిలుతురు. అప్పుడీ కథ పెద్దరాజు మరణముతో నాగిపోవును. బాలుడగు కాటమరాజు తండ్రిపగ తీర్చుకొనుటను 'కాటమరాజు ఆర్లపెంట యుద్ధము' అను పేరుతో ప్రత్యేకముగా చెప్పుదురు.

## పెద్దిరాజుకథ

పెద్దిరాజు సోదరులతో ఆలమందలు పంచుకొని, సంతానార్థమై భార్యాసహితంబుగా పంపాది నుండి బయలుదేరి, వీరగంటి పట్టణము, విజయపట్టణము, నవరత్నపట్టణము,ఓరుగంటి పట్టణము, రేపల్లె,భద్రాచలము, మాహేశ్వరనగరము –మున్నగు పట్టణము లందలి రాజులచే సన్మానింపబడి, అవి అన్నియు నధిగ

మించి, కల్యాణ పట్టణము చేరెను. అప్పుడు కల్యాణము నేలుచున్న మారాసపు గంగురాజు పెద్దిరాజును మిక్కిలిగ నాదరించెను. పెద్దిరాజును పెద్దమ్మయు కాట కోటేశ్వరుని ప్రార్థించిరి. పెద్దిరాజునకు ఆరువదియవ యేట కాటమరాజు జన్మించెను. తరువాత ఏడేండ్లకు పెద్దమ్మ పాప సంహారి నోము నోచెను. అప్పుడు పాపనూక యను పుత్రిక జన్మించెను. ఆమె దుష్ట నక్షత్రమున పుట్టినది. చిత్రభాను సంవత్సరమున ఫాల్గుణ మాసమున బుధవారమునాడు మధ్యాహ్న వేళ, తల్లి గండమునను, తండ్రి గండమునను, ధనధాన్యముల గండమునను, ఆవుల గండమునను, పాపనూక జన్మించెను. ఈ పాపనూక పుట్టిన వీడవనాడే పెద్దిరాజు మారాసపువారి పగ తీర్చుటకై వాలికేతువరాజుపై దండెత్తి పోయి, ఆర్లపెంట రణమున మరణించెను. అప్పటికి ఏడు సంవత్సరముల బాలుడైన కాటమరాజు తండ్రిపగ తీర్చనెంచి, వాలికేతువరాజుపై దండెత్తి పోయి, ఆతనిని సంహరించి, తండ్రి శవమును తీసికొని యింటికి వచ్చెను. తల్లి పెద్దమ్మ భర్త శరీరముతో సహగమనము చేసెను. పసివాండ్రగు కాటమరాజును పాపనూకయు మారాసపువారి యింట పెరుగుచుండిరి. (తరువాత కాశికి పోయెడి భక్తిరన్నవచ్చి, వారిని గుర్తించి, మారాసపువారికి ఆనవాళ్లుచూపి, కాటమరాజును పాపనూకను చులమంచికి గొనిపోవును).

కాటమరాజు కథాచక్రమున ఎక్కువ ప్రచారముగల వీరగాథలలో నిది యొకటి. పెద్దిరాజుకథ, గంగతర్కము, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట, భట్టు రాయ బారము, భక్తిరన్నకథ, కటియావులరాజుకథ—ఇవి తరచుగా పాడబడుచుండును. వేడుక బొంగరాల కథలోను, అగుమంచి కథలోను, భక్తిరన్న కథలోను ఈ పెద్దిరాజుకథా ప్రసక్తి వచ్చును.

నాకు పెద్దిరాజు కథకు సంబంధించిన మూడు తాళపత్ర గ్రంథములు లభించినవి. కాని వీనిలోను ఆద్యంతములు స్పష్టముగా తెలియుట లేదు. 'కాటమరాజు ఆర్లపెంట యుద్ధము' లేక 'కాటమరాజు యుద్ధము-ప్రథమ కాండము' అని పిలువబడుచున్న వేరొక వ్రాతప్రతి కృష్ణామండలమున లభించినది. అందు కాటమరాజు తనతండ్రి పెద్దిరాజు మరణవార్త విని, వాలికేతువరాజుపై దండెత్తి పోవుట, యుద్ధమున నాతనిం జంపుట, పెద్దమ్మ సహగమనము, కాటమరాజును అతని చెల్లెలు పాపనూకయు పెందోట యుద్దమ్మయను మారాసపు రాణిచే పోషింప

పెద్దరాజు పంపెషించెను. మంత్రులు రాజుకు కల్యాణ సంబంధము పంపిన కాయభోజపు పెద్దరాజు స్వయముగా వచ్చి సంబంధ ఆలోచన జరుపు ప్రార్థన మని సూచించిరి. ఇది తమకు చేయబడిన పెద్ద అవమానమని తమ్ముడు బోలరాజుకు ఉపదేశించెను. రాజులలో ఆ సంగతి పంచుకొని, రహస్య దారి పెద్దరాజుతో గూడి కల్యాణపట్టణముపైకి దండయాత్రకు వెళ్లెను. ఇది పంపాకథ. ఇందు 'పంపా' అనుట ఆ ప్రాంతమున పిలువబడిన తటాకమునుబట్టి. నాడు లభించిన తామ్రశాసనములలో 'పంపానదీ' అని పేర్కొనిరి.

నాడు ఈ పంపాతటాక నిర్మాణమునకు రాజులు ప్రతిమలు చేసి ఉంచి అభిషేకించిరి. బుద్ధుడు కృష్ణశిలలో, నందీశ్వరుడు వాటిలో, పద్మపాణిబోధి గ్రామ మిలోను; కాలచక్రుడు వజ్రాసనములో, గణపతి చోళరాజధాని గ్రామములోను దొరకినవి. మొదటి ప్రతిలో పంపాధిపతి పేరున్నది. పెద్దరాజు పట్టి కొందతో తాను పంపాధిపతి పట్టి ఎన్నో చిల్లములకో తలసికొనుటతో పూర్తి అయి నట్లున్నది. సోదరుల పంపకములు, పెద్దరాజు ప్రయాణము అను కథాంశ ములు దీసి చదువాత చిట్టి పెద్దిరాజు కథలోనికి గొనిపోబడిరి. ఇది సరియాటయో. పెద్దరాజు తన సోదరులతో తమముంచుకొని పంచుకొని, కల్యాణనగరమునకు ప్రయాణమగుట చూచి పంపాధిపతి విభేదమేయని యూహించును. ఆ తరువాత పెద్దరాజు కల్యాణపురం చేరుట, అచ్చట వారికేదురైన రాజులతో పోరుట ఇత్యాదికథ పెద్దరాజు కథకు సంబంధించును. కొన్ని గ్రంథములలో పంపాధి కథ ఆనునది ప్రత్యేకముగా ఒక పెద్దరాజు కథతో చెప్పబడి యుండును. రెండింటిని కలిపి 'పెద్దిరాజుకథ' అనియే పిలుతురు. అప్పుడీ కథ పెద్దరాజు మరణముతో నాగిపోవును. బాలుడగు కాటమరాజు రంగప్రవేశము చేయుటను 'కాటమరాజు ఆర్లపెంట యుద్ధము' అను పేరుతో ప్రత్యేకముగా చెప్పుచురు.

## 3. పెద్దిరాజుకథ

పెద్దిరాజు సోదరులతో ఆలమందలు పంచుకొని, సంతానార్థమై భార్యాసహి తంబుగా పంపాద్రి నుండి బయలుదేరి, వీరగంటి పట్టణము, విజయపట్టణము, నవరత్నపట్టణము,ఓరుగంటి పట్టణము, రేపల్లె,భద్రాచలము, మాహేశ్వరనగరము -మున్నగు పట్టణము లందలి రాజులచే సన్మానింపబడి, అవి అన్నియు నదిగ

మించి, కల్యాణ పట్టణము చేరెను. అప్పుడు కల్యాణము నేలుచున్న మారాసపు గంగురాజు పెద్దిరాజును మిక్కిలిగ నాదరించెను. పెద్దిరాజును పెద్దమ్మయు కాట కోటేశ్వరుని ప్రార్థించిరి. పెద్దిరాజునకు ఆరువదియవ యేట కాటమరాజు జన్మించెను. తరువాత ఏడేండ్లకు పెద్దమ్మ పాప సంహారి నోము నోచెను. అప్పుడు పాపనూక యను పుత్రిక జన్మించెను. ఆమె దుష్ట నక్షత్రమున పుట్టినది. చిత్రభాను సంవత్సరమున ఫాల్గుణ మాసమున బుధవారమునాడు మధ్యాహ్నవేళ, తల్లి గండమునను, తండ్రి గండమునను, ధనధాన్యముల గండమునను, ఆవుల గండమునను, పాపనూక జన్మించెను. ఈ పాపనూక పుట్టిన వీడవనాడే పెద్దిరాజు మారాసపువారి పగ తీర్చుటకై వాలికేతువరాజుపై దండెత్తి పోయి, ఆర్లపెంట రణమున మరణించెను. అప్పటికి ఏడు సంవత్సరముల బాలుడైన కాటమరాజు తండ్రిపగ తీర్చనెంచి, వాలికేతువరాజుపై దండెత్తి పోయి, ఆతనిని సంహరించి, తండ్రి శవమును తీసికొని యింటికి వచ్చెను. తల్లి పెద్దమ్మ భర్త శరీరముతో సహగమనము చేసెను. పసివాండ్రగు కాటమరాజును పాపనూకయు మారాసపువారి యింట పెరుగుచుండిరి. (తరువాత కాశికి పోయెడి భక్తిరన్నవచ్చి. వారిని గుర్తించి, మారాసపువారికి ఆనవాళ్లుచూపి, కాటమరాజును పాపనూకను యిలమంచికి గొనిపోవును).

కాటమరాజు కథాచక్రమున ఎక్కువ ప్రచారముగల వీరగాథలలో నిది యొకటి. పెద్దిరాజుకథ, గంగతర్కము, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట, భట్టు రాయ బారము, భక్తిరన్నకథ, కటియావులరాజుకథ—ఇవి తరచుగా పాడబడుచుండును. వేడుక బొంగరాల కథలోను, అగుమంచి కథలోను, భక్తిరన్న కథలోను ఈ పెద్దిరాజుకథా ప్రసక్తి వచ్చును.

నాకు పెద్దిరాజు కథకు సంబంధించిన మూడు తాళపత్ర గ్రంథములు లభించినవి. కాని వీనిలోను ఆద్యంతములు స్పష్టముగా తెలియుట లేదు. 'కాటమ రాజు ఆర్లపెంట యుద్ధము' లేక 'కాటమరాజు యుద్ధము-ప్రథమ కాండము' అని పిలువబడుచున్న వేరొక ప్రాతప్రతి కృష్ణామండలమున లభించినది. అందు కాటమరాజు తనతండ్రి పెద్దిరాజు మరణవార్త విని, వాలికేతువరాజుపై దండెత్తి పోవుట, యుద్ధమున నాతనిం జంపుట, పెద్దమ్మ సహగమనము, కాటమరాజును అతని చెల్లెలు పాపనూకయు పెంచోట ముద్దమ్మయను మారాసపు రాణిచే పోషింప

బతుట వరకును కథగలదు దీనిలోనుండి పెద్దిరాజుకథ వేరనియు, కాటమరాజు ఆర్లపెంట యుద్ధము వేరనియు లోచుచున్నది. ఆర్లో పంపాద్రికథను పెద్దిరాజు కథలో ముడిపెట్టరాదు. కాటికి పలురాజు మరణానంతరముండి, భక్తిరన్న కల్యాణమునుండి కాటమరాజును పాపనూకను యిలమంచికి చెప్పువరకును గల కథాభాగములో మూడు ప్రధాన కథలున్నవని చెప్పవచ్చును:

(1) పలురాజు మరణించిన తరువాత, పెద్దిరాజు రాజుగా సింహాద్రి రాజాది సోదరులందరును పది సంవత్సరములు యిలమంచిలోనుండి, పిమ్మట వారందరును పంపాద్రికి తరలిపచ్చి, పట్టణ నిర్మాణము గావించుకొని సుఖముగా నుండుట, వారి భార్యలందరును పంపాద్రి బసవని నోములు పట్టుట, ఒక్క పెద్దమ్మకు తప్ప తక్కిన వారందరికిని సంతానము గలుగుట పెద్దమ్మ చింతతో నుండుట, ఆమెకు స్వప్నమువచ్చుట, ఇట్లు పంపాద్రిలో ఏడు సంవత్సరములు గడచుట-ఇంతవరకును 'పంపాద్రికథ' లేక 'పంపాద్రి నోములు'.

(2) పెద్దిరాజు సోదరులతో భాగము లేర్పరచుకొని పంపాద్రినుండి కళ్యాణమునకు వచ్చుట, కాటమరాజు పాపనూకల జూచుట, వాలికేతువ రాజుతో యుద్ధముచేసి పెద్దిరాజు కూలుట, తన మరణవార్తను భట్టుచే పురూరుకును భార్యకును తెలియజేయుట—ఇంతవరకును 'పెద్దిరాజు కథ' కాఁదలచెను.

(3) ఏడేండ్ల బాలుడైన కాటమరాజు తండ్రిపగ తీర్చ వాలికేతువ రాజుపై దండెత్తిపోవుట, ఆతని యుద్ధవర్తనము, గంగతోడి సంభాషము, వాలి కేతువరాజును చంపుట, తండ్రి శవమును కనుగొనుట, గంగ తండ్రిని బతికించగా తండ్రితోమాటాడుట, ఆ శవము నింటికి దెచ్చి తల్లికిచ్చుట,తల్లి సహగమనము చేయుట, మారాసపువారి యింటిలో కాటమరాజు పాపనూకలు పెరుగుచుండుట—ఇంతవరకును 'కాటమరాజు ఆర్లపెంట యుద్ధము' లేక 'కాటమరాజు యుద్ధము—ప్రథమకాండము' (కాటమరాజు ఎల్లగడ్డపాడుతో చేసిన యుద్ధము ద్వితీయకాండమగును).

కాని గోవుల నాగేశ్వర కవిగారు తమ 'పెద్దిరాజు నాటకము'లో పంపాద్రిలో పెద్దిరాజు అన్నదమ్ములతో భాగము లేర్పరచుకొనుటనుండి, భక్తిరన్న

వచ్చి కాటమరాజును పాపనూకను తోడ్కొని పోవుట వరకును గల కథాభాగము ననుసరించినారు. ఏమైనను, దీనిని పైవిధముగా మూడు కథలుగా భావించుట ఉచితమని తోచుచున్నది.

## 4. సింహాద్రిరాజు కథ

కాటమరాజు కథాచక్రమున కొన్ని కథలకు విశేష ప్రచారమున్నది. మరి కొన్ని కథలకు అసలు ప్రచారమేలేదు. ఇట్లు ప్రచారశూన్యములైన కథలలో సింహాద్రిరాజుకథ, ఎఱనూకరాజుకథ, సలనూకరాజుకథ చేరును. ఆంత మాత్రమున ఈ కథల అస్తిత్వమును శంకించుటకు వీలులేదు. వీని ప్రసక్తి యితర వీరగాథలలో కూడ కానవచ్చుచున్నది. ప్రచారము తక్కువ యగుటచే వీనికి పుత్రిక లెక్కువగా పుట్టలేదు. దేశమున రెండు మూడు తావులందు ఈ కథలున్నవని తెలియుచున్నది. నాకు లభించిన వేడుక బొంగరాల కథలోను, అగుమంచి కథలోను, భక్తిరన్న కథలోను వీని ప్రసక్తి వచ్చినది. స్థానిక చరిత్రలయందును ఈ రాజుల వివరములున్నవి.

సింహాద్రిరాజు, ఆవుల వలురాజు పెద్ద కుమారుడు. యాదవ రాజ్య సింహాసనము నిజమున కీతనికి రావలెను. కాని పండితులు జ్యోతిషశాస్త్రమును బరిశీలించి పెద్దిరాజే సింహాసనమునకు సమర్థుడని నిర్ణయించుటచే, పల్లికొండ సలహాతో తండ్రి యితనిని ఒప్పించి, చిన్నవాడైన పెద్దిరాజునకు పట్టము గట్టెను. ఈ విషయము వలురాజుకథలో నున్నది గాథాకారులును ఇట్లే చెప్పుదురు. ఇది సింహాద్రిరాజు యొక్క మంచితనమును, ఔచార్యమును, తండ్రియెడగల విధేయతను చాటుచున్నది. నాకు ప్రకాశం జిల్లా, దర్శి తాలూకా, గంగదొనకొండ గ్రామములో 'పంపాద్రికథ' అను నొక తాళపత్ర గ్రంథము లభించినది. అందు వలురాజు తరువాత సింహాద్రిరాజే రాజైనట్లుగా నున్నది

పంపాద్రిలో పంపకము లయిన తరువాత పెద్దిరాజు కల్యాణ నగరమునకు పోయెను. సింహాద్రిరాజు, ఎఱనూకరాజు, సలనూకరాజు, పోలురాజు పంపాద్రిలో నుండిపోయిరి. (ఈ నలుగురును నాలుగుదేశములకు పోయిరని కొన్ని ప్రతులలో నున్నది.) అప్పుడు శ్రీ కూర్మ పట్టణమున సింహళాధీశ్వరుడు శ్రీవైష్ణవులపై దొంగతనమును మోపి, వారిని బాధింప జొచ్చెను, ఆ శ్రీ వైష్ణవులు పంపాద్రికి

వారువచ్చి, సింహాద్రిరాజును శరణుపేరి. అంచుచే నితడు శ్రీ కూర్మముపై దండెత్తి పోయి, ఘోరయుద్ధముచేసి, సింధుభళ్లాని రాజును చంపి, ఆ యుద్ధ మున తగిలిన గాయములతో మరణించెను. అతని భార్య సింహాద్రి సీత సహ గమనము చేసెను. భూమాటి శంకరయ్య అనునతడు సింహాద్రిరాజునకు సేనాధి పతి. ఇతడును పై యుద్ధమున మరణించెను. ఇతని భార్య భూమాటి శంకరమ్మ గుండమున బడెను.

సింహాద్రిరాజునకు కటియాపుల రాజు అను కొడుకును, చిట్టినూక అను కుమా రైయు గలరు. ఈ కటియాపుల రాజు మహాశూరుడు. ఏ యాదవవీరుడై నను ఇతని తరువాత చెప్పవలసినవాడే: చిట్టినూక కొడుకు పోచయ్య.

వేడుక బొంగరాల కథలో సింహాద్రిరాజు కథాప్రసక్తియున్నది. పోచయ్య తన మేనమామయగు ముమ్మయ్యతో నిట్లనును:

"శ్రీ కూర్మము మీద మీపెదతండ్రి సింహాద్రిరాజు
శ్రీ వైష్ణవుల కొరకు సింధు భళ్లాని రాజుల మీద
విడిబడి యుద్ధము చేసి
గట్టిగ ఎదురొమ్ము గాయాలు నాటి
సింధుభళ్లాని రాజుల శిరసులు నరికి
చంద్రాయుధములు నాటి చెల్లె మీ తండ్రి"[59].

అగు మంచి కథలో కొమరక్క తన కోడలు అగుమంచితో సింహాద్రి రాజు కథను చెప్పును. ఇట సింహాద్రిరాజు యుద్ధ వర్ణనము అత్యద్భుతముగా కొనసాగినది.

"శ్రీ కూర్మము బోయెను సింహాద్రిరాజు
శ్రీ వైష్ణవుల కొరకు సింధుభళ్లాని రాజుల మీద
పోరి పోరి వైరుల పొట్టలు చీరి

---

59. యాదవవీరుల కాలితపు ప్రతి, పుట 18.

వుక్కుటలుగులమీద రాజుల వుక్కణగించి
దండిగా పగతుల తల లుత్తరించి
వుక్కు జీరారాజుల వుక్కణగించి
గొడుగులు తప్పించి పడగల నరికిరి
పడగలు తప్పించి గొడుగుల నరికిరి
పడగల కింద రాజుల గొంతులు కోసిరి
చక్రాల కొందరిని శిరసులు ఖండించిరి
పగవారి ఆయుధములు భారంబులాయె
ఈటెల పోట్లకు ఈవలాపల వెడలి
వాటముగ వచ్చిన ఆయుధములు పక్కలు నాటి
సింధుభళ్ళాని రాజుల శిరసులు ఖండించి
వరిగెను మాయన్న వల్లవుల రాజు"[60].

భక్తిరన్న కథలో కాశీయాత్రకు పోయిన భక్తిరన్న గయ యొద్ద పితృ దేవతలకు పిండప్రదానము చేయుచు సింహాద్రిరాజును గురించి యిట్లు ప్రశంసించును: (ఈ ప్రశంసలో రసవంతమగు కవిత్వమును ప్రత్యక్షమగును):

"శ్రీ కూర్మము మీదను చెలగి దండెత్తి
సింహాద్రి వో తండ్రి: చనుదెంచి పోతివి
మూకలయి వొక్కరొక్కరిని మొనకట్టి చంపితివి
చేకొని వారిని చెండాడి చంపితివి
బారులకు ఎదిరించి పగతురద్రుంచి
దురములో రిపులను త్రుళ్లణచి నీవు
సింధుభళ్ళాని రాజు శిరస్సు తెగ నరికి
చంద్రాయుధాలు తాకి చెల్లితివి నీవు
సింహాద్రి వో సీత: సిరిగల కాంత:
అయ్యగూడి ప్రాణంబు అప్పగించితివి

---

60. పెడకంటి పల్లె తాళపత్రప్రతి, ఆకు 18.

హంసవలె వో తల్లి! అగ్నిలో నుడికిస్తివి
నిమిషంబులోపల నీరయి పోదువి
కాశిలో అన్నంబు గైకొందు మీరు"[61].

## ౬. ఎఱనూకరాజు కథ

ఇరవు ఆపుల చలరాజు త్మలీను పుత్రుడు. చలరాజు అనంతరము పెద్ది రాజు సింహాసనము నధిష్ఠింపగా, ఈ యెఱనూకరాజు యువరాజపదవి చేపట్టెను. ఇతని భార్య పేరు ఎఱనూక సీత. కుమారుడు భట్టాపురాజు. పులిమద్దుల రాఘవుడు ఇతని సేనాని.

ఎఱనూక రాజు ఒకప్పుడు ఏనుగనాథుని కొండకు పోగా, అక్కడ ఎరుకలకు సంబంధించిన ఒక బెబ్బులి వేటుపడి ఎఱనూకరాజు మరుగు జొచ్చెను. అతడు ఆ బెబ్బులికిని ఎరుకలకును అభయమిచ్చి, ఎల్లభూపతిరాజుతో యుద్ధము చేసి మరణించెను. ఎఱనూకసీత భర్తతో సాగుమరణము చేసినది. ఎఱనూక రాజు సేనాని పులిమద్దుల రాఘవుడును ఈ రణమున మరణించెను. అతని భార్య యగు దేవమ్మ అగ్నిగుండమున బడెను. వేటుక బొంగరాల కథలో ఈ యెఱనూకరాజు కథాప్రసక్తి యిట్లున్నది:

"ఎరుకల పగలకు ఎరనూకరాజు
ఏనుగనాథు కొండకు ఏతెంచి పోయి
ఎల్లభూపతితో ఎదిరించి పోరి
ఎదురొమ్ము గాయాలు ఏకమగ నాది
ఏనుగకొండ తావాయెను ఎరనూక రాజుకు"[62]

అగుమంచి కథలో కొమరక్క తన అన్న ఎఱనూకరాజు నిట్లు ప్రశంసించును:

---

61 వెంగళాపురము తాళపత్ర గ్రంథము, ఆకు 18.

62. యడవూరు కాగితపు ప్రతి, పుట 14

"ఏనుగనాథు కొండకు బోయె ఎరనూక మాయన్న
ఎరుకల కొరకై ఏటుబడి బెబ్బులి
ఎరనూక మాయన్న మరుగు జొచ్చెను.
మరుగు జొచ్చిన బెబ్బులి కొరకై మాయన్న
నూటొక్క-రాజుల నుగ్గుగా జంపి
వురవడిని బాణాలు వుక్కుటలుగులు నాటి
ఈటెల పోట్లును ఎదురొమ్ము తగిలి
బల్లాల పోట్లును భారంబులాయె
ఎర్రభూపతిరాజు ఏపణగించి
ఏనుగకొండను ఎరనూక వొరిగె"[63].

## 6. నలనూకరాజు కథ

ఇతడు ఆవుల వలురాజునకు నాల్గవ కుమారుడు. ఇతని భార్య నలనూక సీత. పుత్రుడు పెయ్యాల ఎఱ్ఱయ్య లేక పయ్యావుల ఎఱ్ఱయ్య. మంత్రి చట మారయ్య. ఒకప్పుడు నలనూకరాజు 'నున్న బెజవాడ' (ఇది నేటి బెజవాడ కాదట, వేరొక బెజవాడ యట) అనుపట్టణమునకేగెను. ఆ పట్టణము నేలు 'నున్న భూపతి' నలనూకరాజును సుంకము చెల్లింపుమని నిర్భంధించెను. (ఈ నున్న భూపతి స్త్రీల షష్ఠోజనులకు కూడ పన్ను వసూలు చేసెడివాడని గాథాకారులు చెప్పుచుండురు). ఆ రాజు దౌష్ట్యము. నంతమొందింప దలంచి, నలనూకరాజు అతనికి సుంకమును చెల్లింపక, నున్నభూపతియగు నంది కేశవరాజుతో యుద్ధము చేసి, 'దిగ్వీదేవుని పెంట' దగ్గర కూలి పోయెను. నలనూకసీత సహగమనము చేసెను. నలనూకరాజు మంత్రియగు చటమారయ్య కూడ ఈ యుద్ధమున మరణింపగా ,అతని భార్య మారమ్మ గుండసున బడెను. నలనూకరాజు పుత్రుడగు పెయ్యాల యెఱ్ఱయ్య నున్నభూపతిని చంపి 'బెజవాడ బెబ్బులి' అని పేరు మోసెను. వేడుక బొంగరాల కథలో ఈ నలనూకరాజు కథాప్రసక్తి యిట్లున్నది: పోచయ్య తన మేనమామయగు ముమ్మయ్యతో నిట్లనును:

---

63. పెడకంటి పల్లె తాళపత్రప్రతి, ఆకు 18.

"నున్న బెజవాడకు పోయిన నలసూరరాజు
కచ్చెకు కాలు దువ్వి కడసి పోరాడి
నందికేశ్వరరాజు చేతి నడుకులు తగిలి
నడికల్లున చెల్లె మీ అయ్య నలసూరరాజు"[64].

అగుచుంచి కథతో కొనరక్క తన అన్నయను నలసూరరాజు నిట్లు తల పోయును :

"నున్న బెజవాడకు పోయిన నలసూరరాజు
కంచుకు పెంచుకు లక్ష్మల గాజుల సుంకరు లేడు
నున్నభూపతి రాజుల నుగ్గుగా జంపెను
పుక్క జీరారాజుల పుక్కిణగించి
దండిగా పగతుల తల లుత్తరించి
వొళ్లెల్ల గాయాలు పుక్కిటలుగులు గాటి
నున్నభూపతి రాజు మీద పొరిగె మాయన్న."[65].

సింహాద్రిరాజు కథ, ఎఱనూకరాజు కథ, నలసూరరాజు కథ—ఈమూడు వీరగాథలును నాకు లభింపలేదు. ఆంధ్రదేశమున, ముఖ్యముగా కనిగిరి సీమలో పర్యటించి, వీనిని శోధించి సంపాదింప వలసియున్నది.

## 7. పోలురాజు కథ (ఆవుల పోలురాజు కథ) లేక 'శివ పురాణము'

కాటమరాజు కథా చక్రమున పోలురాజు కథకున్న ప్రశస్తి ప్రచారములు మరి యే యితర కథకును లేవు. దీనికి 'శివపురాణ' మను నామాంతరము కలదని నాకు లభించిన ఒక తాళపత్ర గ్రంథమును బట్టి తెలిసికొంటిని. పోలురాజు వలరాజునకు కనిష్ఠ పుత్రుడు. ఇతడు ఈశ్వరాంశతో పుట్టినవాడు; గొప్ప శివ భక్తుడు. ఇతని భార్య పేరు సిరిదేవి లేక నూకాంబ. ఇతనికి భక్తిరన్న, అయిత

---

64. యదవూరు కాగితపు ప్రతి, పుట 14

65. పెదకంటి పల్లె తాళపత్రప్రతి, ఆకులు 18,19.

మరాజు, ముమ్మయ్య అను ముగ్గురు పుత్రులును, అగుమంచీయను పుత్రికయు గలరు. పెద్దిరాజు కల్యాణనగరమునకు పోవుచు పోలురాజుకు ఆవులపట్టము కట్టెను. అందుచే నితనిని 'ఆవుల పోలురాజు' అనియు పిలుతురు.

ఈ పోలురాజు చెరుకూరి దగ్గర ఆలమందతో నుండగా, శ్రీరంగ పట్టణ మేలు చోడానిరాజు పెట్టు బాధలు పడలేక చెరుకూరిలోని జంగములు పోలు రాజును శరణు వేడిరి. పోలురాజు వానికి అభయమిచ్చెను. వావేరీనదికి కట్టకట్టు టకై వెట్టి చేయవలసినదిగా జంగముల నాజ్ఞాపించుచు చోడానిరాజు పురహరుడను యోధుని పంపెను జంగములా పురహరుని ఒకరాత్రికి నిలిపిరి. ఈలోగా తాము పోలురాజు మరుగు జొచ్చిరి. కల్లందుల మారిసిడు, మసిలి నాయడు మున్నగు వీరులను తోడిచ్చి. పోలురాజు ఆ జంగములను శ్రీశైలమునకు పంపివేసెను. పురహరుడు శ్రీరంగమునకుపోయి చోడానితో జరిగిన విషయము చెప్పెను. చోడాని మండిపడి, పోలురాజుపైకి 'ముక్కంటి' అను వీరుని పంపెను. పోలు రాజునకును ముక్కంటికిని చెరుకూరి దగ్గర చిలకలమఱ్ఱి రాణ్యమున గొప్ప యుద్ధము జరగెను. యాదవ వీరు లెందరో ఆ యుద్ధమున మరణించిరి. కడకు పోలురాజును ఒరగి పోయెను. పోలురాజు చనిపోవుచు తన పుత్రులను ఆలమంద లను మేనల్లుడగు పల్లికొండకు అప్పగించును. ఇది యీ వీరగాథలోని ప్రధాన కథ. వేడుక బొంగరాల కథ, ఆగుమంచి కథ, భక్తిరన్న కథ-అను మూడు ఇతర వీరగాథలలో కూడా ఈ పోలురాజు కథాప్రసక్తి వచ్చును.

పోలురాజు కథ మిక్కిలి ప్రచార మందున్న వీరగాథయేకాక, మిక్కిలి దీర్ఘమైన వీరగాథ కూడ. ఇందలి ప్రధాన కథలో మధ్య మధ్య కొన్ని ఉప కథలు వచ్చును. ఈ యుపకథలను జానపదులు 'చాటువలు' అందురు. ఇట్టి చాటువలు పోలురాజు కథలో ఆరున్నవి: (1) చంద్రగుప్తుని చాటువ (2) మల్లి కాదేవి చాటువ (3) ముక్కంటి చాటువ లేక బ్రాహ్మణ చాటువ (4) జుంగాల చాటువ (5) కపోత చాటువ (6) గయుడు చాటువ. ఇందు మొదటి రెండు చాటువలును శ్రీశైలక్షేత్ర మాహాత్మ్యమునకు సంబంధించిన కథలు. ఇవి పోలు రాజు పూర్వజన్మమును గూర్చి వివరించును. చంద్రగుప్తుని చాటువలో వచ్చు గంగమైలావే పోలురాజుగా జన్మించెననియు, చంద్రగుప్తుని కుమార్తెయగు మల్లి కాదేవియే సిరిదేవిగా పుట్టి పోలురాజునకు భార్యయైనదనియు చెప్పబడినది. ఈ

దంపతులకుమారుడు శ్రీవైష్ణవుడైనవాడుమహా పవిత్రుడుగా పుట్టెను. ముక్కంటి చాటువలన బ్రాహ్మణ చాటువలన అనునది చూడగా పోలురాజుపైకి పంపిన ముక్కంటి అను బ్రాహ్మణుడు జన్మవృత్తాంతమును తెలుపగా : జంగాల చాటువలో చోడాసిచే పీడింపబడిన జంగములు మొర్ర పోలురాజును వేడుకొనుట కలదు. కపోత చాటువ శిబి చక్రవర్తి కథను, గయుని చాటువ గయోపాఖ్యాన కథను తెల్పుచు పోలురాజు జంగాలను అభయమిచ్చుటను సమర్థించును.

నాకు ఈ పోలురాజు కథకు సంబంధించి, మూడు తాళపత్ర గ్రంథములు లభించినవి. ప్రకాశం జిల్లా, చర్ల తాలూకా, ఎర్రబాలెము గ్రామములో లభించిన ప్రతి సమగ్రప్రతి. కనిగిరి తాలూకా వంకణంపాడు గ్రామములో లభించిన ప్రతి సమగ్ర ప్రతి. కృష్ణాజిల్లా, గుడివాడతాలూకా, పుచ్చకాయలపూడి గ్రామములో లభించిన ప్రతి శిథిలమై అక్షరములు సరిగా లేకయుటలేదు. ఇందు ఎర్ర బాలెము ప్రతిలో కవి పేరు కనకబుంది ఘట్టయ్య అని కలదు. ఇది 'ఆవుల పోలురాజుకథ' అనిపేరుతో నున్నది. కాబట్టి దాటువరాజు ఇంటిపేరు ఆవు వారనుట రూఢియగుచున్నది.

ఇంతవరకును చెప్పబడిన యాదవ వీరుల కథలలో ఒక గొప్పగుణము కొట్టవచ్చినట్లు కనబడును. ఆవుల వలురాజును, అతని పుత్రులిద్దరును పరోపకారార్థమై తమ ప్రాణములను తృణప్రాయముగా నెంచి త్యజించిన మహాపురుషులు. వలురాజు మొదలుకొని పోలురాజు వరకును వారు చేసిన యుద్ధములలో స్వార్థము లవలేశమైనను లేదు. అగ్రజన్ములగు బ్రాహ్మణుల యొక్కయు, వైష్ణవులు, జంగముల వంటి భక్తుల యొక్కయు, ఎరుకల వంటి నిమ్నకులముల యొక్కయు ఆపదలను కాపాడుటకై తమ ప్రాణములను బలివెట్టిరి. ఈ వీరుల చరిత్రలను బట్టియే "పరకార్యం మీద పాడైపోయింది యాదవకులం" అను లోకోక్తి పుట్టినది. ఈ లోకోక్తిని సుద్దులవారు తరచుగ చెప్పుచుందురు. ఖడ్గ తిక్కన యుద్ధములో చల్ల పిన్నమసీడు 'తమ తరమునాటి పెద్దల' గొప్ప తనము నిట్లు చాటును ;

"తరతరముల తాత తండ్రులు మేము
భట్టుల బ్రాహ్మల వైష్ణవోత్తముల

వెట్టి చెరలో మాన్పి వెనుక వేసికొని
ప్రాణాలొసగి కీర్తి ప్రబలియున్నాము"

ఇట్లు పరోపకారము చేసిన సింహాద్రిరాజు, పెద్దిరాజు, ఎఱనూకరాజు, పోలురాజు–ఈ యైదుగు రన్నదమ్ములును వివిధ రణరంగములలో ఏకకాలమున మరణించిరట. ఆర్లపెంట రణములో నొరగిపోయిన పెద్దిరాజునకు తన సోదరుల మరణవార్తలు తెలియును.

## 8. బల్లికురువ పోట్లాట

లేఖకుడు దీనిని 'బల్లికురువ యుద్ధము' అనినాడు. అవతారికలో కవి మాత్రము 'బల్లికురువ పోట్లాట' అనియే పేర్కొనెను. ('ఆ చంద్ర తారార్కమై వెలసినట్టి, బల్లికురువ పోట్లాట ప్రజలార వినుడి'). కవినామము తెలియ వచ్చుటలేదు. దీని తాళపత్రగ్రంథము నాకు ప్రకాశం జిల్లా,దర్శి తాలూకా, గంగ దొనకొండ గ్రామములో 1966 లో లభించినది.

చెరుకూరిలో చిలకలమఱ్ఱి ఠాణ్యమున ముక్కంటితో పోరి పోలురాజు మరణించగా, పల్లికొండ బాలరాజులను (భక్తిరన్న, అయితమరాజు, ముమ్మయ్య లను) తీసికొని, ఆలమందలను తోలుకొని అర్థవీడునకు వచ్చెను. (ఈ అర్థవీడు నేడు కర్నూలు జిల్లా తాలూకాలో గలదు). ఈ అర్థవీటిలో గల సిరిదేవి, కొమరక్క మొదలగు అంతఃపురస్త్రీలకు పోలురాజు మరణవార్త చెప్పెను. వారు సహగమనమునకు సిద్ధము కాగా,పోలురాజు ఆజ్ఞగా పల్లికొండ వారిని వారించెను. ఆ స్త్రీలను బాలరాజులను, ఆలమందలను తోడ్కొని యలమంచికి ప్రయాణ మయ్యెను. దారిలో చీకటి పడగా బల్లికురువ అనుచోట విశ్రమించెను. చిలకల మఱ్ఱి దగ్గర పోలురాజును చంపిన ముక్కంటియొక్క మనుమలు బాలరాజులను చంపుటకై బల్లికురువపైకి దండెత్తి వచ్చిరి. పల్లికొండ శ్రీహరిని ప్రార్థించెను. శ్రీహరి ఒంటికొమ్ము బొల్లావును పంపెను. శ్రీశైలమునకు పోయిన కల్లందుల మారినీడు, మసిలినీడు వచ్చిరి. బొల్లావు గొప్ప యుద్ధముచేసి శత్రువులను తరిమి వేసెను. ఈ యుద్ధమున కల్లందుల మారినీడు, మసిలినీడుమరణించిరి. వారిభార్యలు సహగమనము చేసిరి. మారినీని కుమారుడగు పోలినీని సిరిదేవియు, మసిలినీని కుమారుడగు బీరిసీని కొమరక్కయు పెంచసాగిరి. మరునాడు పల్లికొండ బాల

రొట్టులను తీసికొని పంపా ది మీదుగా చులమండికి పచ్చెను. అప్పుడు యల మంచిని కాటమరాజు పినతల్లిపుత్రులగు చల్లవారు పాలించుచుండిరి. పల్లికొండ ఈ చల్లవారిని మోసగించి, ఆ రాజ్యమును అపహరించి, పోలురాజు ద్వితీయ పుత్రుడైన అయితమరాజును సింహాసనమునుండి క్రిందపెట్టెను. ఇంతటితో ఈ కథ ముగియును.

చల్లవారు ఏడుగురు అన్నదమ్ములు. వీరిలో చల్ల పిన్నమనిడు పెద్ద వాడు ఈ అన్నదమ్ము లేడ్గురును మహావీరులు. పల్లికొండ బాలరాజులతో వచ్చు చున్నాడని తెలిసి చల్ల పిన్నమనిడు సింహాసనము దిగి ఎదురేగెను. పల్లికొండ అయితమరాజునకు కన్నుగీటెను. అయితమరాజు లిచ్చగా బోయి పిన్నమనిని సింహాసనముపై కూర్చుండెను. పల్లికొండ పెంటనే అయితమరాజును చేతులెత్తి మ్రొక్కెను. అవతార పురుషుడగు పల్లికొండ నమస్కరించుటచే ఎక్కిన సభ వారందరికిని అయితమరాజునకు మ్రొక్కక తప్పలేదు. ఈ మోసముచే చల్ల వారికి రాజ్యము పోయెను. [చల్లవారు పల్లికొండ చేసిన ఈ మోసమును సహించియుండిరి. కాటమరాజుయుద్ధమున మాత్రము వీరు పల్లికొండతో "రాజ్యమును మోసముచేసి అయితమరాజున కిప్పించిరను, మా శౌర్యమును మాత్రము మోసగింపలేవు. యుద్ధమున మొట్టమొదటి తాడా మాది" అనిరి. పల్లి కొండ సమ్మతించి, వారికి మొదటి తాడా నిచ్చెను. చాగలకొండ దగ్గర చల్ల వారిని చూచి నల్లసిద్ధి గడగడ వణకెను. మహావీరుడగు ఖడ్గలిక్కను నల్లసిద్ధి భయమ ను బాపి. చల్లవారిపై బెబ్బులివలె దండెత్తి వచ్చెను].

## 9. కాటమరాజుకు పట్నం కట్టిన కథ

నాకు లభించిన తాళపత్ర గ్రంథమున ఈ వీరగాథా శీర్షిక యిట్లే యున్నది. 'పట్టము' అనుటకు జానపదులు 'పట్నం' అందురు. దీనిని 'పట్టణము' గా భ్రమింపరాదు. కాబట్టి యీ కథాశీర్షిక 'కాటమరాజునకు పట్టము కట్టిన కథ' అని యందదగును. అందుచేతనే గాథాకారులు దీనిని 'కాటమరాజు పట్టాభి షేకము' అనియు పిలుచుచున్నారు. కావున ఈ శీర్షికలోని 'పట్నం' అను మాటకు "పట్టాభిషేకము' అని యర్థము.

వెట్టి చెరల్ మాన్పి వెనుక వేసికొని
ప్రాణాలొసగి కీర్తి ప్రబలియున్నాము"

ఇట్లు పరోపకారము చేసిన సింహాద్రిరాజు, పెద్దిరాజు, ఎఱనూకరాజు, పోలురాజు–ఈ యైదుగు రన్నదమ్ములును వివిధ రణరంగములలో ఏకకాలమున మరణించిరట. ఆర్లపెంట రణములో నొరగిపోయిన పెద్దిరాజునకు తన సోదరుల మరణవార్తలు తెలియును.

## 8. బల్లికురువ పోట్లాట

లేఖకుడు దీనిని 'బల్లికురువ యుద్ధము' అనినాడు. అవతారికలో కవి మాత్రము 'బల్లికురువ పోట్లాట' అనియే పేర్కొనెను. ('ఆ చంద్ర తారార్కమై వెలసినట్టి, బల్లికురువ పోట్లాట ప్రజలార వినుడి'). కవినామము తెలియ వచ్చుటలేదు. దీని తాళపత్రగ్రంథము నాకు ప్రకాశం జిల్లా,దర్శి తాలూకా, గంగ దొనకొండ గ్రామములో 1966 లో లభించినది.

చెరుకూరిలో చిలకలమఱ్ఱి తాణ్యమున ముక్కంటితో పోరి పోలురాజు మరణించగా, పల్లికొండ బాలరాజులను (భక్తిరన్న, అయితమరాజు, ముమ్మయ్య లను) తీసికొని, ఆలమందలను తోలుకొని అర్థపీడునకు వచ్చెను. (ఈ అర్థపీడు నేడు కర్నూలు జిల్లా తాలూకాలో గలదు). ఈ అర్థపీటిలో గల సిరిదేవి, కోమ రక్క మొదలగు అంతఃపురస్త్రీలకు పోలురాజు మరణవార్త చెప్పెను. వారు సహగమనమునకు సిద్ధము కాగా,పోలురాజు ఆజ్ఞగా పల్లికొండ వారిని వారించెను. ఆ స్త్రీలను బాలరాజులను, ఆలమందలను తోడ్కొని యభిమంచికి ప్రయాణ మయ్యెను. దారిలో చీకటి పడగా బల్లికురువ అనుచోట విశ్రమించెను. చిలకల మఱ్ఱి దగ్గర పోలురాజును చంపిన ముక్కంటియొక్క మనుమలు బాలరాజులను చంపుటకై బల్లికురువపైకి దండెత్తి వచ్చిరి. పల్లికొండ శ్రీహరిని ప్రార్థించెను. శ్రీహరి ఒంటికొమ్ము బొల్లావును పంపెను. శ్రీశైలమునకు పోయిన కల్లందుల మారినీడు, మసిలినీడు వచ్చిరి. బొల్లావు గొప్ప యుద్ధముచేసి శత్రువులను తరిమి వేసెను. ఈ యుద్ధమున కల్లందుల మారినీడు, మసిలినీడుమరణించిరి. వారిభార్యలు సహగమనము చేసిరి. మారినిని కుమారుడగు పోలినిని సిరిదేవియు, మసిలినిని కుమారుడగు బీరినిని కోమరక్కయు పెంచసాగిరి. మరునాడు పల్లికొండ బాల

మహావీరుడు. ఇతని భార్యపేరు నాగాంబిక లేక కటియావుల నాగ. ఇతడు నల్లని అందమంద కధిపతియగుటచే ఇట్టి పేరు వచ్చినదేమో ! చిట్టినూక యితని తోబుట్టువు. పల్లికొండ తమ్ముడగు పుల్లావుల కేశవయ్య మరనికి మంత్రిగా వ్యవహరించుచుండును. కటియావులరాజు బల శౌర్యములను నిరూపించు కథయే యీ వీరగాథ.

పల్లికొండ అయితమరాజాదులంతో యలమంచి[66] లో నుండగా ఓరుగల్లు పట్టణమునుండి 'బాచయ్య' అను బ్రాహ్మణుడు యలమంచికి వచ్చెను. ఆ సమయమున అయితమరాజు గంగ జాతరను మహా వైభవముగా జరిపించుచుండెను. బాచయ్య ఆ తిరునాళ్లను, యాదవుల వైభవమును చూచి ఆశ్చర్యపడెను. కటియావులరాజు శౌర్యమును గూర్చి ఆతడు వినియున్నాడు. ఆతని నెల్లైసను ఓరుగంటికి తీసికొని పోయి, అచట నున్న బేతాళుని ఓడించి, వాని గర్వము నణచవలెనని బాచయ్య నిశ్చయించుకొనెను. (ఓరుగంటిలోనున్న బేతాళుడు ఒకప్పుడు బాచయ్యను అవమానించెను. ఆ పగ అతని మనస్సులో నున్నది). అందుచే బాచయ్య యాదవులను ఓరుగంటి శంభుని తిరునాళ్లకు రండని ఆహ్వానించి వెడలి పోయెను.

అయితమరాజు, పుత్తమరాజు. కటియావులరాజు, పుల్లావుల కేశవయ్య, పల్లికొండ మొదలగు యాదవ వీరులందరును, అంతఃపుర కాంతాది సమస్త బంధుజనములతో యలమంచినుండి బయలుదేరి, ఓరుగల్లు సమీపమునకువచ్చి, డేరాల నెత్తిరి. ఓరుగంటి ప్రతాపరుద్రుడు యాదవులు తనపై దండెత్తి వచ్చినారని తలంచి రాయబారులను పంపెను. యాదవులు తాము ఓరుగంటి శంభుని తిరునాళ్లను చూడవచ్చితిమని తెల్పిరి.

---

౬౬. ఆవుల వలురాజు, పెద్దిరాజు, చల్లపిన్నమనీడు పాలించిన యలమంచి వేరు, ఈ యలమంచి వేరు అని చెప్పుదురు. పిన్నమనీని నుండి స్వాధీనము చేసికొనిన యలమంచిని పల్లికొండ సింహాద్రిరాజు కుమారులకిచ్చి, అయితమరాజునకు ఓరుగంటి సమీపమున వేరొక యలమంచిని నిర్మించెనని చెప్పుదురు. ఆ రెండవ యలమంచి యిది.

ఏడు ఘడియలలో తిరిగి వత్తుమని చెప్పి, కటియావుల రాజును డేరాల కడ కాపుంచి, అయితమరాజు, పుత్తమరాజు, పల్లికొండ–ముగ్గురును ఓరుగల్లు పట్టణములోని కేగిరి. ప్రతాపరుద్రుడు వారి నెట్లైనను చంపవలెనని తలంచి, అలుగుల సింహాసనము నేర్పరచి ఆహ్వానించెను. పల్లికొండ విష్ణుమూర్తిని, తరమునాటి పెద్దలను తలచుకొనెను. ముగ్గురును దానిపై కూర్చుండిరి. వారికేవిధ మగు ప్రమాదమును జరుగలేదు. కొండెగాండ్ర మాటలు విని ప్రతాపరుద్రుడు యాదవ వీరులకు విషాన్నమును పెట్టెను. పల్లికొండ హరిస్మరణము చేయగా విషము అమృతమాయెను. తరువాత ప్రతాపరుద్రుడు తన ఉక్కు–రెక్క–ల మొండి గుఱ్ఱమును స్వారి చేయుడని కోరెను. ఆ గుఱ్ఱమెట్లైనను యాదవులను తుద ముట్టించునని ఆతడు తలపోసెను. కాని పల్లికొండ మాహాత్మ్యముచే పుత్తమ రాజు ఆ గుఱ్ఱము నెక్కి– నిర్భయముగా స్వారి చేసెను. అప్పుడు ప్రతాపరుద్రుడు యాదవవీరుల గొప్పతనమును గుర్తించి, వారిని సన్మానించి, పచ్చల పల్లకిని బహూకరించెను. శంభుని సేవించుటకై అనుమతి నిచ్చెను.

ఇంతలో పల్లికొండ చెప్పిన ఏడు ఘడియల కాలము గడచి పోయెను. ఊరిబయట గుడారుల కడనున్న కటియావులరాజు ఆవేశమును ఉత్సాహమును పట్టలేక, గుఱ్ఱమునెక్కి– ఓరుగంటి పట్టణమునకు బయలుదేరెను. మార్గమధ్యమున బేతాళుని పూ–తోటలోని పూలుకోసి తన గుఱ్ఱమున కలంకరించెను. ఆతని నెదిరించిన బోడి లను చంపి పూలతోటను ధ్వంసము చేసెను. పిమ్మట ఓరుగంటి నగరమును ప్రవేశించెను. రాజవీథిలో బేతాళుడు వ్రేలాడగట్టిన బిరుదునుచూచెను. ఆ బిరుదుల కిందుగా దూరిపోవుట వీరుడైనవానికి అవమానము. అందుచే వానిని విప్పమని బేతాళునకు కబురు పెట్టెను. అతడు వినలేదు. అందుచే కటియావుల రాజు లంఘించి ఆ బిరుదులను తన కత్తితో తెగనరికెను. ఇది బేతాళునకు కోపకారణమయ్యెను. అతడు కటియావుల రాజును ఏకాంగి జగడమునకు ఆహ్వానించెను. మహా సంతోషముతో కటియావులరాజు అంగీకరించెను. బేతాళుని తల్లి, భార్యయగు చిటిగోపు కటియావుల రాజుతో పోరాడపలదని బేతాళుని వారించిరి. అతడు వినలేదు. ఇరువురకును జరిగిన ఘోరయుద్ధమున కటియావులరాజు బేతాళుని సంహరించెను. బేతాళునిభార్య చిటిగోపు సాగుమానము చేసెను.

ప్రతాపరుద్రుడు, కటియావుల రాజు చేసిన చెడుకుపనిని సూచించుటకై, అయితమరాజు కడకు బేతాళుని నెత్తురు కోకలు పెంపెను. అయితమరాజు కోపించి, కటియావుల రాజును చంపుడు రాజ్ఞాపించెను. పల్లికొండ కటియావుల రాజును రహస్యస్థలమున నుంచెను. యాదవులు తిరిగి యలమంచికి పోవుచు గవిలికొండ దగ్గర మజిలీ చేసిరి. కటియావుల రాజు లేడు కదాయని ప్రతాపరుద్రుడు యాదవసైన్యమును ఛీకొనెను. పల్లికొండ రహస్య స్థలమునుండి కటియావులరాజును రప్పించెను: అతడు ప్రతాపుని సైన్యమును చీల్చి చెండాడెను. యాదవులు క్షేమముగా యలమంచి చేరిరి:

"ఆస్తులు, బాలలు, ఆడశ్రీలతోను
పసిబిడ్డ బాలాది బంధువర్గములోను
ఆపగిండంత ముల్లు అరికాల నాట కుండాను
క్షేమాన యలమంచి చేరిరి వారు"[67].

ఈ కథా ప్రసక్తి జన్నివాడ కథలో కూడ వచ్చును.

ఈ కటియావులరాజు కథను సంబంధించి 'ముగ్గురు మాష్టీలకథ' అనియు 'ఒంటి మాష్టిని కథ' అనియు రెండు విధములగు రచన లున్నవి. ఓరుగల్లుతో కటియావుల రాజుతో పోరాడిన బేతాళుడు మాష్టిడు ఇతనికి 'కన్నమాధీరుడు' 'రంపాల కేశవుడు' అను మరి యిద్దరు తమ్ములు గలరు. పేరును పేరులే. కటియావులరాజు ఏకాంగి జగడమున బేతాళుని చంపగా, బేతాళుని సోదరులును యుద్ధ సన్నద్ధులయిరి. వీరిలో కన్నమధీరుని కూడ కటియావులరాజు చంపెను. రంపాల కేశవుని భట్టావుల పల్లభన్న చంపెను. ఇట్లున్న కథను "ముగ్గురు మాష్టీలకథ" అందురు. ఒక్క-బేతాళుని వృత్తాంతముతో ముగియు కథను 'ఒంటి మాష్టిని కథ' అందురు. ఈ రెండును భిన్నకవుల రచనలు. అనగా 'కటియావుల రాజు-ఒంటిమాష్టినికథ'ఒక కవి రచన; 'కటియావులరాజు-ముగ్గురు మాష్టీలకథ' అనునది వేరొక కవిరచన. ఈ రెండింటికిని కథాకథనమున కొంత భేదమున్నది. ముగ్గురు మాష్టీలకథలో బాచయ్య యలమంచికివచ్చి యాదవుల నాహ్వానించుట, యాదవవీరులు ఓరుగంటికి వచ్చునప్పుడు శకునములగుట, పల్లికొండ ఆ శకున

---

67. పెడకంటి పల్లె తాళపత్ర ప్రతి, అకు 66.

ఫలితములను అయితమరాజునకు చెప్పుట, ప్రతాపరుద్రుని సమక్షముననే ద్వంద్వ యుద్ధము జరుగుట చెప్పబడినది. ఇందు ప్రతాపరుద్రుడు కుత్సితునిగా కాక, ధర్మపరుడగు చక్రవర్తిగా చిత్రింప బడెను. అతడు బేతాళుని కటియావుల రాజును తన కొలువునకు పిలిపించి, వారి పోరు మాన్ప ప్రయత్నించును. కాని ఎంతచెప్పినను బేతాళుడు వినడు. ముగ్గురు మాష్టీల మరణము, చిటిగోపు సాగుమానముతో ఈ కథ ముగియును. ఒంటి మాష్టీని కథలో మొదట కొన్ని అకులు నష్టమైనవి. అందుచేనిందు బాచయ్య యలమంచికి వచ్చుట, యాదవుల ఓరుగంటి ప్రయాణము లేవు. ఇందు ప్రతాప రుద్రుడు కుత్సితునిగా, కొండెములను విని నమ్మెడి మూర్ఖపు రాజుగా చిత్రింప బడెను. ఇతడు యాదవులను చంపుట కెన్నియో ప్రయత్నములు చేయును. బేతాళుని మరణము తర్వాత ఇతడు కటియావుల రాజును అయితమ రాజుచే చంపింప యత్నించును. కటియావుల రాజు లేడని తెలిసికొని, గవిలికొండ దగ్గరనున్న యాదవులపై దండెత్తును.

నాకు పై రెండు విధములగు రచనలును లభించినవి. ముగ్గురు మాష్టీల కటియావుల రాజు కథ పల్నాడులో గామాలపాడు గ్రామమునను, ఒంటి మాష్టీని కటియావుల రాజు కథ చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, పెడకంటి పల్లె గ్రామములోను సంపాదించితిని. ఇందు మొదటి కథను ప్రధానకథగాను, రెండవ దానిని అనుబంధముగాను చేర్చితిని. ప్రధాన కథా రచయిత కామనాల గోత్రు డును, యాదవకులుడును, చెన్నమాంబా పుత్రుడును అగు పినయెల్లన్న (కాటమ రాజు కథను రచించిన గంగుల పినయెల్లయ యితడే కావచ్చును). ఇందలి ఛందస్సు ఆక్కడక్కడ ద్విపదవలె నున్నను మొత్తముపై మంజరియే. ఒంటి మాష్టీని కథా రచయిత తన నామ మెచ్చటను తెలుపుకొనలేదు. (అవతారికా భాగము నష్టమైనది). ఇది మంజరీ వికారమగు రచన. గణములు శిథిలమై, సాగి పోయి, లయాత్మక వచనము వలె నున్నది. ప్రొద్దుటూరులో నొక యాదవ గాథాకారుడు పాడిన కటియావుల రాజు కథ పై రెండింటి కన్నను భిన్నముగా నున్నది.

ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలో ఈ కటియావుల రాజు ఎఱ్ఱసిద్ధి రాజుతో పోరి అతనిని చంపును,

## 11. పాపనూక కథ :-

పాపనూక కాటమరాజునకు చెల్లెలు. ఈమె చుట్టనక్షత్రమున జన్మించినది. ఈమె పుట్టిన యేడవనాటికే తండ్రి పెద్దిరాజు ఆర్ల పెంటరణములో హతుడయ్యెను. తల్లి ఆగ్నిగుండమున బడెను. భక్తిరన్న ఈమెను కాటమరాజును కల్యాణము నుండి యిలమంచికి దెచ్చెను, భక్తిరన్న పాపనూకను తన తల్లి సిరిదేవి కప్పగించి, అగమంచితో సముముగా పెంచి పోషింపుమని చెప్పి, తాను కాశీయాత్రకు పోయెను.

ధనముకొంతలో పాపనూక యీడేరి యింటనున్నది. పల్లికొండ యీమెకు వివాహము చేయ సంకల్పించెడు. తన తమ్ముడు నాచకూళ్ళ నాయని కిచ్చి పెండ్లి చేయవలసినదని అయితమరాజును సిరిదేవిని కోరినాడు. అయితము రాజాచులు పురోహితుని బిలిచి పాపనూక జాతకమును చూడుడనిరి. పురోహితులామె జాతక చక్రమును పరిశీలించి, పాపనూక ఫాల్గుణ మాసమున బహుళమందు నాలుగు ఘడియల జమిలి నక్షత్రమున బుధవారమునాడు పట్టపగటివేళ భూమిని తన్నుచు పుట్టినదనియు, ధనధాన్యముల గండమునను, తల్లి దండ్రుల గండమునను, గోత్ర గండమునను పాపనూక జన్మించెననియు, అంచుచే ఆమెకు వివాహము చేసినచో —

"ఇచ్చిన వాడిండ్లు ఇలమీద క్రుంగును
పుచ్చుకున్నవారిండ్లు భూమి మీద వెలుసును
ఎదురిండ్లు మనవయ్య ఏక పుణికెల పాపకు
విధి అమిళతో పుట్టెను వినవయ్య చెల్లెలు
మధ్యానాన బుట్టింది మగువ పాపన్న
వద్దయ్య నగరువెళ్ళ కణిత నియ్యరాదు
మంచిది గాదయ్య మనుము లిచ్చినయపుడె
కొంచపడక మీరు గోకులాధీశ
ఇంటనే వుంచరయ్య యిల్లు వెళ్లకుండా

మాటవాసి దక్కదు మన్నర్కము లేదు
రాజలక్ష్మి తొలగును నగరు వెళ్ళినయపుడె
పూజలక్ష్మి తొలగును పుట్టింటనే వుంచుడా
ఇల్లటముగాను ఇంటనే పెండ్లి

చెల్లెలు పాపనూక పెండ్లి చేయుడా మీరు" —[68] అని అయితమ రాజుతో చెప్పిరి. యాదవులీవృత్తాంతమును విని భయపడిరి. పాపనూక పెండ్లి చేసి, నాచకూళ్ళనాయని ఇల్లరిక ముంచుకొనవలెనని అయితమ రాజును, సిరిదేవియు తలంచిరి. కాని కొమరక్క తన కుమారుని ఇల్లరికముంచుట కిష్ట పడలేదు. అందుచే పాపనూక వివాహమాగిపోయెను. అవివాహితగా పాపనూక యింటనుండుట దోషమనియు, అట్లున్నచో యాదవ వంశమంతయు నాశనమగు ననియు, ఆమెను ఒంటరిగా ఊరిబయట నొక మేడలో నుంచుడనియు పురోహితులు చెప్పిరి. అట్లు చేయుటకు సిరిదేవి మిక్కిలి తొందరపడెను. కాని ముందు వెనుకలాలోచించి, అయితమరాజు తన తల్లిని వారించి, పాపనూకను మేడలో పెట్టు విషయము మందలోనున్న కాటమరాజునకు కమ్మలు పంపి తెలి పెను. కాలారి తెచ్చిన కమ్మలు చదివి కాటమరాజు మిక్కిలి దుఃఖించెను. అతని చెలికాడు పద్మరాఘవుడు అనేక విషయములు చెప్పి కాటమరాజునోదార్చెను. అతడు తన యనుమతిని తిరుగు కమ్మలు పంపి తెలిపెను అప్పుడు సిరిదేవి కాపులను పిలిచి ఊరిబయట ఒంటి స్తంభపు మేడ నిర్మింపుడని ఆజ్ఞాపించెను. కాపులు బండ్లు కట్టుకొని, అడవులకుపోయి, కలప కొట్టుకొని వచ్చి సుందరముగా ఏడంతస్తుల మేడను నిర్మించిరి. ప్రతి అంతస్తునందును చక్కని అలంకరణము వేసి పూర్వ యాదవుల చిత్రపటము లుంచిరి. తనకు రాబోయెడి విపత్తును గ్రహింపక అమాయకముగా నిద్రించుచున్నపాపనూకను పీరగంగ మేల్కొల్పెను. ఆమెకు తలంటు పోసి, చక్కగా అలంకరించెను. అప్పుడు సిరిదేవి అసలు విషయము చెప్పెను. పాపనూక మిక్కిలి దుఃఖించి, బంధువర్గమును శపించెను. యాదవకాంతలందరును పాపనూకను ఊరిబయటి మేడలో ప్రవేశపెట్టి తిరిగి వత్తురు.

---

68. పాపనూక కథ, తాళపత్ర గ్రంథము, కుచ్చికాయలపూడి ప్రతి, 1964, ఆకులు 10, 11

ఈ కథకు సంబంధించి నాకు మూడు తాళపత్ర గ్రంథములు లభించినవి. మూడును ఏకకవి కర్తృకములే. కవి పేరు కదిరిమంగళము (మంగళపురి) వెంకటాద్రి.దొనకొండలో పాపనూక నివసించిన మేడ శిథిలములు నేటికిని గలవు. ఆట అతి ప్రాచీనమైన పాపనూక విగ్రహము లభించినది. దానిని దొనకొంద గంగగుడిలో భద్రపరచినారు. యాచప వీరులందరును ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలో మరణించినప్పుడు ఈ పాపనూక కూడ అగుపించితో కలసి చిచ్చురికినది.

## 12. కాటమరాజు ఉత్తరాది ఆవులమేపు :

ఈ కథకు "ఆవులమేపు", "ఉత్తరాది ఆవులమేపు", 'ఆవుల మేపులు-ఉత్తర కాండము' -అను మూడు నామాంతరములున్నవి. ఈ కథా చక్రమున గల ముప్పదిరెండు వీరగాథలలోను కాటమరాజునకు పూర్తిగా సంబంధించిన కథ యిది యొక్కటియే. ('మేపు' శబ్దమిచ్చట జానపదులచే నామవాచకముగా ప్రయోగింపబడినది. 'మేపు' అనగా 'మేపుట' అని యర్థము).

కాటమరాజు తన విస్తారమైన గోగణమును శ్రీశైల ప్రాంతారణ్యములో పండ్రెండు సంవత్సరములు మేపెను. ఇతనితో కూడ పన్నెండు ప్రభువగు వెలమ పద్మరాహువుడును, కాటమరాజు పినతండ్రి నలనూకరాజు పుత్రుడగు పెయ్యల యెఱ్ఱయ్యయు నుందురు. కాటమరాజు శ్రీశైల ప్రాంతములందే యున్నచో దక్షిణ దేశమున పోలురాజు పగ నెరవేరుటకాని, తన్మూలమున యాచప వినాశముగాని సంభవింపదు. అందుచే హరుడు బ్రహ్మనదిగి యాదవుల ఆయుఃప్రమాణమును తెలిసికొనగోరెను. "ఏటిమీద ఆరు నెలలకు ఎద్దులు యాదవులు, చిత్రభానుసంవత్సరాన చెల్లనున్నారు." అని బ్రహ్మ చెప్పగా,ఈశ్వరుడు కాటమరాజును దక్షిణ భూములకు పంపనెంచి, నల్లమల ప్రాంతమున పచ్చగడ్డి లేకుండ చేసెను. నీరును పూరియు లేక ఆలమందలు మలమల మాడిపోవుచుండెను. త్రిమూర్తులు బలిజ వేషములలో వచ్చి, కాటమరాజుతో దక్షిణాదిని నెల్లూరి సీమలో వలసినంత పచ్చికయు నీరును లభించుననియు, ఆలమందల నటకు మళ్ళించుకొని పొమ్మనియు దెల్పిరి. కాటమరాజు పద్మరాహువునితో నాలోచించి, దక్షిణాది భూములకేగ సన్నాహాలు చేయించుకొనెను. తరువాత నతడు ధనముకొండకేగి, పినతల్లి సిరిదేవితోను,

అయితమరాజాది సోదరులంతోను, తన దక్షిణాదియాత్రను గురించి చెప్పెను. పోలురాజునాటి ప్రాత పగలు తిరుగదోడునేమోయని సిరిదేవి మిక్కిలి భయపడి అతనిని భారియజూచును. కాని కాటమరాజు వినడు. దక్షిణ భూములకేగి, ముక్కంటి వంశమువాడగు నల్లసిద్ధితో ప్రాత పగలు తీర్చుకొని వత్తునని ప్రతిజ్ఞపట్టి, తనమందను మరలించుకొని, పాలేటి యొడ్డునకు వచ్చిచేరెను.

ఈ కథకు సంబంధించి నాకు రెండు తాళపత్ర గ్రంథములు లభించినవి. రెంటిలోను ఏకకర్తృకములే కాని, కవి పేరు తెలియవచ్చుటలేదు.

## 13. 'పాలేటి కథ' లేక 'గంగతర్కము' లేక 'గంగ-కాటమరాజు తరకవాదము' :-

ఉత్తరాది నుండి కాటమరాజునకుగల 'కుదిరితే ఆరామడ-చెదిరితే పన్నెండామడ' విస్తరించియుండు మహా గోగణమంతయు వచ్చి, పాలేటి యొడ్డున విడిసెను. తాళ్ళూరి మిట్టల దగ్గర కొన్ని మందలు, బొమ్మిరెడ్డిపల్లి మిట్టలదగ్గర మరికొన్ని మందలు, ఇంకను కొన్ని మందలు చాకిరేవు మిట్టలు, ఆలవలపాటిరేవు, ముద్దుపాటిరేవు, మంగోలుపాటిరేవు, కోటపాటిరేవు, లింగాలకొండ కెదురుగాను విడిసినవి. ఈ మందలన్నింటిని పాలేరు దాటించి, దక్షిణ భూములకేగవలెనని కాటమరాజు తలంపు కాని యాదవుల కులదైవమగు గంగ, ఆ పాలేటి కడ ప్రత్యక్షమై "నేను నీ కులదేవతను. నన్ను పూజింపుము. నాకు చేయెత్తి నమస్కరింపుము." అని హెచ్చరించును. కాటమరాజు ఆమెను లక్ష్యపెట్టక. "నీవు ఆడుదానవు, నీకు నేను చేయెత్తి నమస్కరింపను!" అని సమాధానమిచ్చును. గంగయు కాటమరాజును ఇట్లు ఎంతయో సేపు వాదించుకొందురు. గంగ ఎంత భయపెట్టినను కాటమరాజు చలింపడు. అప్పుడామె పాలేటిని విపరీతముగా పొంగించి, ఆలమందలు నదిని దాటుటకు. వీలులేకుండ చేయును. కాటమరాజునకు ప్రియమైన మట్టిపెయ్యను ఒక గుండురాతి క్రింద దాచి వేయును. అయినను కాటమరాజు గంగకు చేయెత్తి మ్రొక్కడు. అంత గంగాదేవి పాలేటిలో నొక్కచుక్క నీరు లేకుండ చేయును. ప్రాగుటకు నీరు లేక పశువులు మూర్ఛపోవును. ఆ పశుఘోష వినలేక, కాటమరాజు గంగను పూజిం

చుడి కొప్పుకొనును. ఆమెకు ఏటేట జాతరలు చేయుటపును, కులదై వముగా పూజించుటకును అంగీకరించి, చేయెత్తి మ్రొక్కును. అప్పుడు గంగమ్మ సంత సించి, మట్టిపెయ్యనిచ్చి, ఆలమందకు పుష్కలముగా నీటి నొసంగెను.

కాటమరాజు కథా చక్రమున మిక్కిలి ప్రచారమున నున్న వీరగాథలలో ఈ గంగతర్క మొకటి. గంగ జాతరలలో ఈ కథను తప్పక పాడుచుందురు. ఇద్దరు వ్యక్తులు గంగవేషను, కాటమరాజు వేషము ధరించి, చేతిలో కత్తులు పట్టుకొని సంవాద రూపమున దీనిని పాడునప్పుడు వినుట జీవితమున నొక అపూర్వానుభూతి: రాయలసీమలో, ముఖ్యముగా కడప కర్నూలు మండలములలో నిట్టి యనుభూతులు తరచు కలుగుచుండును.

ఈ పాలేటి కథకు నాకు మూడు తాళపత్ర గ్రంథములు లభించినవి. మూడును ఒకే అజ్ఞాత కవి కృతములు.

## 14. ఎఱ్ఱియ్య తరకవాదము :-

ఇది కృష్ణామండలమున లభించిన మరియొక నూతన వీరగాథ (తాళపత్ర గ్రంథము). ఇతివృత్తము పై రీతిగనే యుండునుగాని, అందలి కాటమరాజు స్థానమును దీనిలో పెద్దయ్యల యెఱ్ఱియ్య ఆక్రమించును. ఆలమందలో గంగ భయంకర వేషమున ప్రత్యక్షమై ఎఱ్ఱియ్యను భయపెట్ట జూచును. కాని ఎఱ్ఱియ్య అమెను లెక్కచేయడు. తన్ను గొల్వుమని చెప్పు గంగను ఎఱ్ఱియ్య ధిక్కరించి ప్రశ్నించును. గంగ యెన్నియో మాయలు చూపును. ఎఱ్ఱియ్య చలింపడు. అంత గంగ మహా కోపముతో—

"పోలురాజు పగలు పోకుండ నిలిపి
వారికి మీకును వైరంబు చేసి
సరి వీరకల్లుగా సంపింతు నేను
ఏనుగులు గుఱ్ఱాలు ఎద్దులావులను
ఔనాపశానలు సంపింతు నేను"[69]—అని ప్రతిజ్ఞ పట్టి అదృశ్యయగును.

---

69. కృష్ణాజిల్లా, కైకలూరు తాలూకా, పెదకగూడెంలో 1964 లో లభించిన తాళపత్ర ప్రతి, ఆకు 33.

ఒక విధముగా 'పాలేటి కథ' సుఖాంతమని చెప్పవచ్చును. అందు గంగ చివరకు శాంతించి మాయమగును. కాని యీ 'యెఱ్ఱియ్య తరకవాదము'లో మాత్రము గంగ యాదవులను శపించి మాయమగును. కావున దీనిని విషాదాంత మన వచ్చును.

## 15. కాటమరాజు దక్షిణాది ఆవులమేపు (పుల్లరి కథ)

'కాటమరాజు దక్షిణాది ఆవులమేపు'అను కథకు మరి ఆయిదుపేళ్లున్నవి. "పుల్లరి కథ, జన్నివాడ కథ, చదరంగం కథ, దక్షిణాది ఆవులమేపు, ఆవుల మేపులు-దక్షిణ కాండము." వీనిలో'జన్నివాడ కథ', 'పుల్లరి కథ' అను పేళ్లకు ప్రాచుర్యము హెచ్చు.

గంగకు పాలేటి కడ చేయెత్తి మ్రొక్కిన కాటమరాజు, తన ఆలమందలతో పాటు పాలేటిని దాటి, నెల్లూరిసీమ కేగినాడు. పోలురాజునాటి పగలు తీర్చవలెనని సోదరులతో చెప్పినాడు. నెల్లూరును పాలించు నల్లసిద్ధిరాజు కడకు తన కంపటీలను పంపి, "సీరున పుట్టిన పూరెల్లమాది, ఆవుకు పుట్టిన కోడెల్లమీది" అని రాగి శాసనములు వ్రాయించుకొని, పెన్న యొడ్డునగల రంగనాథస్వామి దేవాలయములోని దేవసొమ్ములను బెట్టుకొని, నెల్లూరి పచ్చిక బీళ్లలో తన పశు గణమును మేపుకొను చుండెను. కాటమరాజు ఆలమందలు పచ్చిక బీళ్లనే కాక, నెల్లూరి సీమల్లోని వరిపొలములను గూడ మేసివైచెను. పొలములలోని కాపులు నెల్లూరునకు పోయి, నల్లసిద్ధి రెండవ భార్యయగు కుందమాదేవితో మొరపెట్టుకొనిరి. కుందమాదేవి కాటమరాజుపై కోపించి, అతని ఆలమందలను బోయలచే పొడిపింతుననెను. ఆమె అన్నగారు 'భావరాజు' అట్టి పని చేయవలదని చెల్లెలిని వారించెను. అందుచే నామె తన పెంపుడు చిలుకను ఆలమందలున్న తావునకు పంపెను. ఆ చిలుక పలు రకముల కూతలు కూయుచు, కాటమరాజు ఆవులను బెదరించెను. ఆ యావులు విపరీతముగా భయపడి లేగలమ్రొక్కుకొనుచు పరుగిడసాగెను. పద్మరాఘవుడది చూచి ఆ చిలుకను తన బాణముతో నేసెను. ఆ చిలుక కుందమాదేవి కడకువచ్చి ప్రాణములు విడిచెను. కుందమాదేవి ఆగ్రహావేశముతో చుండు బోయలను పంపి కాటమరాజు మందను పొడిపించెను. అది చూచి కాటమరాజు క్రుద్ధుడై, ఆ బోయలను, చంపించి, గోసంగి వీరులను

లలమంరలలో నెల్లూరి కోటపైకి పంచె త్రొంచెను. గోసంగి పీరులు నెల్లూరు పట్టణమంతటిని ధ్వంసముచేసిరి. తరువాత యాదవులంచరును నల్లసిద్ధిరాజునకు పుల్లరి నెగవేసి, ఎఱ్ఱగడ్డపాటికి తరలి వచ్చిరి.

నాకు, ఈ కథాసంబంధమగు తాళపత్ర గ్రంథము కృష్ణామండలమున కైకలూరు తాలూకా పెరికగూడెము అను గ్రామములో గుజ్జర్లపూది చింతాలు అను కొమ్మలవానికడ లభించినది (21-9-1964); కవి అజ్ఞాతుడు.

## 16. భట్టు రాయబారము లేక కల్లి రాయబారము

ఎక్కువగా పాడబడుచున్న కాటమరాజుకథలలో నిది యొకటి. దీనిని దొనకొండ గంగజాతరలోను, పాలేటి గంగజాతర (ఎఱ్ఱగడ్డపాడు దగ్గర) లోను ప్రతి సంవత్సరమును పాడుచున్నారు. దీనికి సంబంధించిన వ్రాతప్రతులు మదరాసు ప్ర. ప్రా. లి. పు. భాం. న మూడున్నవి (డి. నెం. 1041, 1042, 1043). ఈ ప్రతులలో 'భట్టు రాయభారము' అనియున్నను, జానపదులలో ఈ కథకు 'కల్లి రాయబారము' అనియే ప్రసిద్ధి.

దీని కర్త యెవరో తెలియరాదు. బ్రౌను దొరగారు ఒక వ్రాతప్రతిలో దీని కర్త 'రాయశృంగావళి' అని వ్రాసినారు. ఇది తప్పు. రాయశృంగావళి అను వాడు నల్లసిద్ధిచే కాటమరాజు కడకు పంపబడిన భట్టు. దొరగారు పొరబడి యితడే దీని రచయిత యని భావించిరి.

తన భూములలో పశువులను మేపుకొని, పుల్లరి నీయకుండ ఎఱ్ఱగడ్డపాటికి వచ్చిన కాటమరాజుకడకు, నెల్లూరి నల్లసిద్ధిరాజు ఒక భట్టును రాయబారమంపెను. అతనిపేరు 'రాయ శృంగావళి'; బ్రాహ్మణుడు. అతడు కాటమరాజు సభకు వచ్చి పుల్లరి చెల్లింపుడని యాదవులను కోరును. అతనికి సమాధానము చెప్పుటకై కాటమరాజు తన పక్షమున 'కొమార బంగారము' అను మరియొక భట్టును సభకు రప్పించును. ఈ యిరువురు భట్టును తమతమ యేలికల పక్షమున కాటమరాజు కొలువులో భాషించుకొనుట యీ వీరగాథలో సంభాషణాత్మకముగ రచింప బడినది. ఒక భట్టు భాషించిన పిమ్మట మరియొక భట్టు భాషించుటగా ఈ కథా రచన సాగును. రాయ శృంగావళి భట్టు తన వాదమంతయును వినిపించి, కడ

పట—"బుద్ధిమాలియు వెఱ్ఱి బుద్ధులు పోక, పెద్దరికాల్ మాని పెట్టు పుల్లరిని" అనును. ఇతని వాదమునకు సమాధానము చెప్పి, కాటమరాజు పక్షము వాడగు కొమారబంగారము భట్టు—"వదరక పలుమారు పసుధేశునెదుట, కదిలి రమ్మనుమి మీ కలవారినెల్ల" అనును. ఇట్లు ఒక్కొక్కడును తన ఏలికను గూర్చి, తమ బలసంపదను గూర్చి వీరావేశముతో గొప్పలు చెప్పుకొనును. ఒకడు చెప్పుకొనిన గొప్ప మరొకనికి కోపకారణమగును. ఆ కోపముతో వారాడుకొనిన పలుకులయందెన్నియో సామెతలు, పలుకుబళ్ళు, దేశీయోపమలు కొల్లలుగా దొరలును. కడకు రాయశృంగావళి కోపముతో కాటమరాజు నిట్లనును.

"దబ్బరకాదు మాధనమును నిపుడు
గొల్లవంకరబుద్ధి గొబ్బున మాని
చెల్లించుమీ రాజ: చెడిపోకమీరు"

ఈ మాటతో కాటమరాజు ఉగ్రుడై లేచి, మాటిమాటికి 'గొల్ల, గొల్ల' యనుచున్న భట్టును చంపబోవును. ఆ భట్టు భయపడి పద్మనాయని చాటునకు తప్పుకొనును. పద్మనాయడు కాటమరాజును శాంతచిత్తునిచేసి, భట్టునకు కట్నాలిప్పించి పంపెను. యాదవుల భట్టు తమ వీరులందరును యుద్ధమునకు సిద్ధముగానున్నారనియు, సిద్ధిరాజు నెత్తిరమ్మను మనియు రాయశృంగావళిని హెచ్చరించును. రాయభారము విఫలము కాగా, రాయ శృంగావళి నెల్లూరుకు వెడలిపోయెను.

కాటమరాజు కథాచక్రమున ఈ 'భట్టురాయభారము'ను ఒక ప్రత్యేక పద్ధతిలో పాడుదురు. దీనిని 'పాడుదు'రనుటకన్న 'చదువుదు'రనుట సమంజసము. ఇందు రాగ వైవిధ్యము లేక, భావ గర్భితముగా ఆయా భాగములకు యుక్తమైన ఊనిక (stress) తో వచన కవిత్వము వలె చదువుదురు. గాథాకారులు రెండు వర్గములుగా చీలిపోవుదురు. ఒక వర్గమువారు నల్లసిద్ధి పక్షము భట్టువలెను, రెండవ వర్గమువారు కాటమరాజు పక్షము భట్టువలెను నటింతురు. దొనకొండలో గంగగుడికి ముందు రెండు అరుగులున్నవి. ఈ అరుగులపై ఈ ఈ భట్టు ఒకరి కొకరెదురుగా నిలబడి రాయభారము కథను కొనసాగింతురు. ఒక పక్షమువాడు ఒక భాగమును చదువగా, రెండవపక్షమువాడు దానికి సమాధానముగా మరియొక భాగమును చదువును. పిమ్మట మొదటి పక్షములోని మరి

యొక వ్యక్తి పాట నుపయోగించుకొనును. దానికి రెండవపక్షములోని వేరొకవ్యక్తి సమాధానము చెప్పును. ఇట్లు భట్టు రాయబారానంతరము కూడ చాలా రమణీయముగా ప్రదర్శింపబడుతుంది. ఈ గాథాగానము నింబడి పాడెడి అరుగులను 'కల్లి అరుగులు' అని పిలుచురు. కల్లి రాయబార కథను పాడు అరుగులు కావున ఈ పేరు వచ్చినది. ఎర్రగడ్డ పాడు దగ్గర గంగగుడి వద్ద జరుగు జాతరలో కల్లి రాయబారకథను పాలేటి మధ్యగల గుల్లని గుండురాళ్ళదగ్గర పాడుదురు. ఈ రాళ్ళను 'కల్లిగుండ్లు' అందురు.

## 17. కోటపాటి తాటివృక్షం తెచ్చేకథ

వేటూరి పరిష్కృతమగు కాటమరాజు కథలో నిది రెండవ యనుబంధముగా ముద్రింపబడినది. దీని ప్రాతప్రతులు మదరాసు ప్ర. ప్రా. లి. పు. భాం.నగలవు, కవి అజ్ఞాతుడు.

ఇది భట్టు రాయబారమునకు తరువాత జరిగిన కథ. నెల్లూరి భట్టు రాయబారము విఫలమైనది. కాటమరాజు యుద్ధసన్నద్ధుడు కాసాగెను. నల్లసిద్ధితో తనకు రాబోవు యుద్ధములో సహాయపడవలసినదిగా ధనముకొంచలోనున్న తన సోదరుడు అయితమరాజునకు కమ్మ వ్రాయుమని పద్మనాయనితో చెప్పను. కమ్మ వ్రాయుటకు వ్రాలాకులు లేవని పద్మనాయడు పలికెను. కాటమరాజు, పంచలింగాలకొండకు దగ్గరలోనున్న 'కోటపాడు [70] గ్రామములో నుంచి వ్రాలాకులున్నవని తెలిసికొని, చట్టువారి యెల్లయ్యను బిలిచి వానిని తెమ్మనెను. అతడు ఆ కోటపాటికి పోయి, తన్నడ్డగించిన అనేక వీరులను జయించి, వ్రాలాకుల మంచి చెడ్డలు తనకు తెలియకపోవుటచే ఆ తాటిచెట్టునే పెల్లగించి తెచ్చివేసెను. పద్మనాయడు కరణములచే కమ్మలు వ్రాయించి, కాలారి చేతికిచ్చి దొనకొండలో నున్న అయితమరాజు కడకు పంపెను.

అయితమరాజు తనకు వచ్చిన కమ్మయొక్క శుభాశుభము లెరుగగోరి ఫలములు నింపిన యొక పళ్ళెరమున ఆ కమ్మనుంచి, భవిష్యత్ఫలములు తెలిసిన ఫలములు సిరిదేవిముందు పెట్టెను. ఆమె మొదట కమ్మను తాకక ఫలములను

---

70. ఈ కోటపాడు గ్రామము నేటికిని పంచలింగాలకొండకు తూర్పుగా మూడు మైళ్ళదూరమున పాలేటి యొడ్డున నున్నది. నేను చూచితిని.

తాకినచో యాదవులకు శుభమనియు, ఆట్లుకాక కమ్మనే తాకినచో అశుభమనియు ఆతడు భావించెను. సిరిదేవి మొదట కమ్మనే ముట్టినది: కమ్మచదివి వినిపించి నది. కాటమరాజునకు సహాయము చేయుటకై ఎఱగడ్డపాటికి పోవలెనని ఎల్ల రును నిశ్చయించిరి. బాలరాజుల (ముమ్మయ్య – పోచయ్యల)ను మాత్రము ధనముకొండ రక్షణకై అచటనే నిలిపి, తక్కిన యాదవ వీరులందరును ఎఱ్ఱ గడ్డపాటికి తరలిపోయిరి.

కాటమరాజు తన కడకు వచ్చిన సోదరులను బంధువులను ఆహ్వానించి గౌరవించెను. కాశికి పోయిన భక్తిరన్న రాలేదని అందరును ఒక ప్రక్క విచారించుచు, వేరొక ప్రక్క నల్లసిద్ధితో యుద్ధము చేయుటకై ఉవ్విళ్ళూరుచు పగచాటి పంతములు పల్కుచుండిరి.

ఈ కథనుగూర్చి వ్రాయుచు తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారు, "ఇది యసంపూర్ణముగా మాత్రమే యుపలబ్ధమగుచున్నది. తక్కిన గ్రంథ భాగము దొరకునేమో పరిశోధింపవలసిన యపసరమున్నది" అనిరి. ఇది ప్రామాదికము, వేటూరి వారిచ్చిన అనుబంధములో ఈ కథ సంపూర్ణముగనే యున్నది.

## 18. వేడుక బొంగరాల కథ (అలుగుల పోలు) :-

దీనికి 'బొంగరాల కథ, ముమ్మయ్య–పోచయ్య బొంగరాలు, అలుగుల పోలు' అను నామాంతరములున్నవి. ఇది పల్నాటి వీరకథా చక్రములోని బాల చంద్రుని బొంగరాల కథనుబట్టి వ్రాసినట్లుగా నున్నది. ఈ రెండు ప్రసిద్ధ వీర గాథా చక్రములను ఒకే కవి సార్వభౌముని చేతినుండి వెలువడియుండుటచే నిట్టి కథాసామ్యము లున్నవని తలపవచ్చును.

పోలురాజు మూడవ కుమారుడు ముమ్మయ్య. చిట్టినూక కన్నకొడుకును, ఆగుమంచి పెంపుడుకొడుకును అగువాడు పోచయ్య. ఈ మేనమామ – మేనల్లుడు ఇరువురును కలసి ధనముకొండలో బొంగరము లాడుట యిందు వర్ణితము. ఈ కథయొక్క తాళపత్ర ప్రతి చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, పెడకంటి పల్లెలోను, కాగితపు ప్రతులు కడపజిల్లా ప్రొద్దుటూరులో నొకటి, గుంటూరు జిల్లా తెనాలి తాలూకా యడవూరులో మరియొకటి నాకు లభించినవి. కాని వీనిలో ఏదియును సమగ్రముగా లేకపోవుట దురదృష్టము.

అయితమరాజాచులు ఎఱ్ఱగడ్డపాడులో నల్లసిద్ధితో యుద్ధము చేయ చుండిరి. ధనముకొండలోనున్న ముమ్మయ్య పోచయ్యలకు ఈ విషయము తెలి యదు. సిరిదేవి వారించినను వారు వినక, దేవతా బొంగరాలను తీసికొని, సంగ డీలతో కలిసి, చాలురావులకవ బొంగరాలు నాడసాగిరి. మామయు అల్లుడును పందెములొడ్డి పంతముతో నాడసాగిరి. ధనముకొండలోని స్త్రీలు ఆ బొంగరా లాటను చూడవచ్చిరి. బాలరాజులు విసిరిన బొంగరము ఒక వైశ్యాంతపు తగిలి ఆమె మూర్ఛపోయెను. మూర్ఛనుండి లేచి. ఆమె బాలరాజులను దూషించెను' ఆ దూషణనుబట్టి కాటమరాజాదులు ఎఱ్ఱగడ్డపాడులో యుద్ధము చేయుచుండిరని బాలరాజులు గ్రహించిరి. వెంటనే తల్లుల అనుమతిని గైకొని పాలేటికి పయన మైరి. వారికి కొన్ని దుశ్శకునములయ్యెను. ఆ శకునములను గూర్చి మామ మ మ్మయ్య అల్లుడగు పోచయ్యను ప్రశ్నించును. పోచయ్య ఆ శకున ఫలము లను చెప్పను. (ఇంతటితో నాకు లభించిన ప్రతులలో కథ నిలిచి పోయినది).

ప్రొద్దుటూరులో శూలం రాముగోవిందప్ప అను యాచక గాథాకారుడు తరువాత కథ నిట్లు చెప్పినాడు: "బాలరాజులు పాలేటికి వచ్చుసరికి యుద్ధము పరిపూర్తియైనది. కాటమరాజు పంచలింగాల కొండపైకి పోవుచుండెను. ఈ బాల రాజులను చూచి శత్రువులని భ్రమించి, తన చేతనున్న బల్లెము వారిపై విసరెను. దానిచే బాలరాజులు కూలిపోయిరి. పిమ్మట కాటమరాజు వారిని ముమ్మయ్య– పోచయ్యలుగా గుర్తించి, చేసిన పనికి విచారించి, తానును ఆత్మహత్య చేసి కొనెను. బాలరాజులిట్లు అలుగులచే నొరిగిపోయిరి కావున దీనికి 'అలుగులపోలు· అని పేరు వచ్చినది."

కాని పై కథాపూరణము సత్యముగా దోపము. వీలయన, 'ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట' అను తరువాత కథలో ముమ్మయ్య పోచయ్య యుద్ధము చేసినట్లు స్పష్టముగా వర్ణింపబడినది. 'బాలరాజుల యుద్ధము' అనుపేరుతో వీరి యుద్ధ మును ప్రత్యేకముగా వర్ణించు నొక కొండ యున్నది. కావున ధనముకొండ నుండి బయలుదేరిన బాలరాజులు ఎఱ్ఱగడ్డపాటికి వచ్చి, నల్లసిద్ధిరాజు సైన్యముతో యుద్ధముచేసి, వీరస్వర్గ మలంకరించిరనుటయే బొంగరాలకథకు సరియగు పూర ణము. ముమ్మయ్య-ఉండవెల్లి విరిగోపు అను శత్రువీరునితోను, పోచయ్య-తిర్ల మల తిప్పయ్య అను పగవానితోను యుద్ధము చేసిరని ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలో

స్పష్టముగా నున్నది. ఈ బొంగరాల కథలో వలురాజునుండి పోలురాజు వరకును గల పూర్వ వీరుల కథలన్నియును ప్రసక్తములగును.

## 19. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట

ఈ వీరగాథకు సంబంధించిన ప్రాతప్రతులు మదరాసు ప్ర ప్రా.లి.పు. భాం. లో నాలుగున్నవి. (D. No. 1031, 1032, 1033, 1034). ఈ నాలుగును 'ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట' అను పేరుతోనే యున్నవి. ఇదేకథ 'కాటమ రాజు చరిత్ర' అను పేరుతో గూడ రెండు ప్రతులలో నున్నది. (D.No. 1040, 1044). ఈ ప్రతులలో D.No. 1040 అను దానిని వేటూరి ప్రభాకరశాస్త్రి గారు పరిష్కరించగా, ఆ గ్రంథాలయమువారు మల్లంపల్లి సోమశేఖర శర్మగారి పీఠికతో 1953 లో ప్రకటించియున్నారు. (ఈ ప్రతులలోని నామమును చూచియే కాబోలును దీనికి 'కాటమరాజుకథ' అని పేరు పెట్టినారు. ఇది సరికాదు. దీనిని ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట అనుటయే సమంజసము. ఈ కథాచక్రమున ఏయొక్క వీరగాథకును 'కాటమరాజుకథ' అను పేరులేదు). దీని రచయిత గంగుల పినయెల్లయ.

ఈ యెఱ్ఱగడ్డపాటి పోట్లాటనంతటిని ఒకే వీరగాథగా భ్రమింపరాదు. ఇది యేడు కథల గుత్తి. ఈ యేడింటిని 'కాండలు' అందురు. ఈ కాండల వరుస క్రమమిట్లుండును: 1. చల్లవారి జగడము 2. బొల్లావు జగడము 3. బీర్నీడు యుద్ధము 4. బాలరాజుల యుద్ధము 5. ఆవుల యెద్దుల జగడము 6. ఎఱ్ఱయ్యల యుద్ధము 7. కాటమరాజు యుద్ధము. ('కజియావుల రాజు యుద్ధ' మను కాండ కూడ కలదని కొన్ని ప్రసక్తుల వలన తెలియుచున్నది). గాథాకారులు ఈ యేడు కథలను వేరువేరుగనే పాడుచున్నారు. (వేటూరివారు అన్నింటిని కలిపి 'కాటమరాజు కథ' అని ప్రకటించిరి). ఈ యేడు కథలలోను మొదటి రెండు కథలకును నాకు తాళపత్ర గ్రంథములు లభించినవి. ఈ మొదటి రెండు కథలకే విశేష వ్యాప్తి యున్నది.

(i) చల్లవారి జగడము (ఖడ్గ తిక్కన కథ) :-

ఇది చిత్రభాను సంవత్సరము మాఘ బహుళ అమావాస్య మంగళవారము నుండి ఫాల్గుణ బహుళ దశమి గురువారము వరకును జరిగినది. దీనికి 'తిక్కనామాత్యుని కథ', 'ఈర్లమాని కథ' (=పేరుల మాను కథ) అను రెండు నామాంతరములున్నవి. కాటమరాజు పినతల్లి ముగ్గురు బిడ్డలు కలరు. చల్ల పిన్నయ్య, చల్ల గోవిందు, చల్ల అనంతుడు, కోనేరు, అచ్యుతుడు, పుణ్ణుడు, వెంకటాద్రి. వీరిందరి పేరు చల్లవారు. వీరలమంచి రిపతులైన వీరేశ్వరుని మహావీరులు. వీరు యుద్ధములో మొట్టమొదటి కాణాను ఆక్రమించిరి. 'చాగల కొండ చల్లగెరిగల' యొద్ద వీరి కాణా. చాగలకొండ పంచలింగాల కొండకు దక్షిణముగా ఇరుపదినాల్లు మైళ్లదూరమున గలదు. నల్లసిద్ధి ఈ కాణాను జయించికొని, కాటమరాజున్న ఎజ్జగట్టపాటికి పోలేడు. ఈ చల్లవారు తిక్కన తోను, నల్లసిద్ధితోను గావించిన యుద్ధమును వర్ణించుకథ యగుటచే దీనిని 'చల్ల వారి జగడము అందురు. ఇది ఖడ్గ తిక్కన చూపిన మహాశౌర్యమును ప్రసర్శించు కథయగుటచే దీనిని 'తిక్కనామాత్యుని కథ' అనియు పిలుతురు. చల్లవారి పక్షమున ఖడ్గతిక్కనతో పోరి మరణించిన 'బ్రహ్మ రుద్రయ్య' అను శివ బ్రాహ్మణుని గౌరవార్థము యాదవులు జమ్మిచెట్టు కింద యజ్ఞముచేసి, అతనికి 'వీరతోసము' నర్పించి, బ్రహ్మహత్యా దోషమును బాపుకొనిరి. జమ్మిచెట్టునకు 'వీరవృక్ష' మని పేరు; అనగా 'వీరుల మాను'. పదాది 'వ' కారము లోపించుట జానపదుల భాషలో గానవచ్చునొక ముఖ్య లక్షణము. 'వీ' లోని వకారము 'ర్మా' లోని రకారము లోపించి 'ఈరుల మాను' గా మారి, 'రు' లోని అచ్చు లోపించి తరువాతి ల కారముతో సంశ్లేషము నొంది 'ఈర్లమాను' అయినది. యాదవులు జమ్మిచెట్టు క్రింద బ్రహ్మ రుద్రయ్యను గూర్చి యజ్ఞముచేసిన కథా వస్తువు వున్నది కావున దీనికి 'ఈర్లమాని కథ' అని కూడ పేరు వచ్చినది.

కాటమరాజు కథాచక్రములో ఖడ్గతిక్కన కథకున్న లోకవ్యాప్తి మరియే కథకును లేదు. ఇతడు పుట్టుకచే బ్రాహ్మణుడైనను, గొప్ప క్షాత్రమును పదర్శించుటచే ఇతనికింత పేరు వచ్చినది. చల్లవారిని చూచి భయపడుచున్న నల్ల సిద్ధిని, తన్ను యుద్ధమునకు పంపుమని రణ తిక్కన కోరుట, తిక్కన్న చాగల కొండదగ్గరనున్న చల్లవారి కాణాకు వచ్చుట, అతడు చల్లవారితో పోరి సైన్యము నష్టముకాగా తిరిగి నెల్లూరు చేరుట, తల్లిదండ్రులును భార్యయు అతనిని హేళనచేయుట, ఖడ్గతిక్కన రెండవమారు యుద్ధమునకు వచ్చుట,

చల్లవారు బ్రహ్మహత్యాదోషమంటు నని భయపడుట, చల్లవారి మంత్రి బ్రహ్మ రుద్రయ్య యను శివబ్రాహ్మణుడు ఖడ్గతిక్కనతో పోరుట, వారిరువురును మర ణించుట–తిక్కనామాత్యుని కథలోని ప్రధానాంశములు. ఖడ్గతిక్కన్న-బ్రహ్మ రుద్రయ్య యిరువురును మాఘమాసమున అమావాస్యతిథిని మంగళవారము మధ్యాహ్నవేళ మడిసిరని కథలోనున్నది. వీరిరువురి యుద్ధము లోకోత్తరముగా వర్ణింపబడినది: తెలుగు సాహిత్యమున బ్రేళ్ళపై లెక్కింపదగిన యుద్ధవర్ణనలలో నిదియొకటి :

"అప్పుడు తిక్కన్న యగ్ని చందమునఁ
గదిసెను గోపాగ్ని కన్నుల నురల
నదలించి రుద్రుని నడ్డానవై చె
వడిరుద్రుఁడంత నావాటు దప్పుకొనెఁ
గరవాలు గై కొని కదిసె రుద్రుండు
విడిబడి రిద్దఱు వీరయుద్ధమున
ధరణిపై నొండొరుం దప్పించుకొనుచు
లంఘించి వెనుకకు రాగడిల్లుచును
బ్రాకుచు దూఁకుచుఁబై కి రేఁగుచును
దాటించి నఱుకుచుఁ దాఁకి పొడ్చుచును
నుఱివడితో వచ్చి పరువడి సేసి
కటపెట ఖంఖంగు ఘల్లుఘల్లనుచు
మెఱపులవలె మీఱి మెఱయుచుఁ బిడుగు
చఱపులవలె గొవ్వసడిని బ్రేయుచును
నిర్వురు పోరిరి దుర్వారులగుచుఁ
దిక్కఁడుద్రిక్కుఁడై తెగబ్రేయ రుద్రుఁ
డక్కడఁ జెక్కలై యవనిపైఁ బడియెఁ
బడుచునే రుద్రుఁడాపక ఖడ్గ ధారఁ

మిందుక యాముం ్రే తం ద్రుంచివై చె"71.

ఇట్లు సజీవుడై ఖడ్గతిక్కనయే కాని, మిగత జీవుడై ఖడ్గతిక్కన మాచ మహా శౌర్యమును ప్రపంచించెను. ఖడ్గతిక్కని తండ్రియగు సిద్ధనా మాత్యుడు కుమారుని మరణమును విని, యుద్ధభూమికి వచ్చి, అతని కళేబరమును తనుగొనజాలక వెతుకొనుచుండెను. అప్పుడు తెగిపడిన తిక్కన్న కండలు ఎగిసెగిసి పడుచుండెను. శరీరంబంతయు చూపు ముక్కలు ముక్కలగు వరకును పోరిన మహోహుడు ఖడ్గతిక్కనను. పెదజరుగంతను సిద్ధరా ఆ కండలనే మూట కట్టుకొని నెల్లూరికేగెనాడు:

"జలనిధిలో మీనముల్ చలియించునట్లు
నెత్తుటి ఎఱులోఁ దత్తుసియలుగఁ
దిక్కన్న కండలు తేలాడుచుండె
నెగిసెగిసి పడుచుండె నీవలాచలకుఁ
గనుగొని యవి సూచి కస్తూరిరుగార్చ
వాపి ధోవతిని నా కండలు పొదివి
యాతఁడు నెల్లూరి కప్పుడేతేరఁ"72

ఇటనొక ముఖ్యవిషయము గమనింపదలసి యున్నది. యాదవ జానపద కవులు యాదవుల ప్రత్యర్థియైన ఖడ్గతిక్కన శౌర్యమునుగూడ ఇంత ప్రశస్తముగా వర్ణించిరి. ఇది వీరగాథల చరిత్రలో అపూర్వ విషయము. సాహిత్యమున, ముఖ్యముగా వీరగాథలలో ఇట్టి నిష్పక్షపాత వైఖరి మరి యెచ్చటను కానరాదు. ఇది యాదవుల హృదయ నైర్మల్యమునకు మచ్చుతునక :

ఇట్లు ఖడ్గతిక్కన–బ్రహ్మరుద్రయలు పరస్పరము ఖండించుకొని మరణించిన తరువాత, నల్లసిద్ధియే స్వయముగా చల్లవారిపై దండెత్తి వచ్చును. చల్లవారు గొప్పయుద్ధము చేసి, నల్లసిద్ధి సోదరుడగు కొమారసిద్ధి రాజును కూల్చిరి. అంత కస్తూరి సిద్ధిరాజు విజృంభించును. చల్లవారేడ్గురును ఆతనితో

---

71. కాటమరాజుకథ, వేటూరి పరిష్కృతము, పుటలు 26,27.
72. Ibid, పుట 29.

కొంత తడవు పోరి మరణింతురు. ఇక్కడతో చల్లవారి జగడము పూర్తియగును. దశమి గురువారమునాడు చల్లవారు చనిపోయిరట. ఈదశమినుండి మరల వరుసగా అమావాస్యవరకును యుద్ధములు చెప్పబడినవి. కాటమరాజు యుద్ధము అమావాస్యనాడు జరగినదట. అనగా ఖడ్గతిక్కన యుద్ధమునకును కాటమరాజు యుద్ధమునకును సరిగా నొక నెల దినముల వ్యవధానమున్నది. ఖడ్గతిక్కన యుద్ధము మాఘమాసమున అమావాస్య మంగళవారమునాడు కాగా, కాటమరాజు యుద్ధము ఫాల్గుణ మాసమున అమావాస్య మంగళవారమునాడు జరగియుండు నని ఊహింపవచ్చును. కాబట్టి చల్లవారి జగడము దశమి గురువారమునాడని వీరగాథలో నున్న దానినిబట్టి అది ఫాల్గుణ బహుళ దశమియని ఊహించుట సమంజసము. వీరగాథలనుబట్టి యీ సంవత్సరము పేరు 'చిత్రభాను'

ఖడ్గతిక్కన మరణమునకును చల్లవారి మరణమునకును చాల వ్యవధానమున్నది. దాదాపు 25 రోజుల యెడమున్నది. ఈ వ్యవధానములో నల్లసిద్ధి వివిధ రాజన్యులనుండి సైన్యములను సమకూర్చుకొని యుండును. మాఘ బహుళ అమావాస్య మంగళవారము ఖడ్గతిక్కన—బ్రహ్మరుద్రయ్యలు మరణించినరోజు. అనగా తిక్కన మొదటి దండయాత్ర యీ అమావాస్యకు పూర్వమే జరగినది. బహుళ చతుర్దశినాడు జరగియుండును. వీరగాథనుబట్టి రెండు దండయాత్రలకును ఒక్క రోజుకన్న ఎక్కువ వ్యవధానములేదు.

ఈ వీరగాథలో ఖడ్గతిక్కన చాగలకొండ దగ్గర చల్ల పిన్నమనేని మంత్రియగు బ్రహ్మరుద్రయ్యతో పోరి మరణించినట్లున్నది. కాని పట్టపురావి కైఫీయతులో ఈ ఖడ్గతిక్కనవృత్తాంతము భిన్నముగా నున్నది. తిక్కన మొదటి యుద్ధము పట్టపురావి గ్రామమునకు ఈశాన్యముగా పరుగుదూరమున పెన్నానదికి ఉత్తర భాగమందు గల సోమశిలపట్టణము దగ్గర జరగినట్లున్నది. ఈ మొదటి యుద్ధమున నితడు చల్లవారితో పోరినట్లు లేదు. కాటమరాజుతోను, కరియావుల రాజుతోను, పోరినట్లున్నది. ఖడ్గతిక్కన అపజయమునొంది, నెల్లూరునకు పోయి తిరిగి సైన్యముతో వచ్చినప్పుడు చేసిన రెండవ యుద్ధము కూడ సోమశిలపట్టణము నొద్ద పెన్నానదీ తీరముననే జరగినట్లున్నది. ఈ రెండవ యుద్ధమున ఖడ్గ

తిక్కన కాటమరాజును, కటియాపులవారిని, వారికి సహాయముగా వచ్చిన చల్లవారిని విరుగబొడిచి, పట్టపురాజ్యమునకు పుత్తరమున గల పెన్నానదీ తీరము వరకును వారిని తరిమి కొట్టినట్లుగా గలదు. ఆక్రమణ చైపబలము చాలక తిక్కన మరణించినట్లుగా చెప్పబడినది. ఖడ్గతిక్కన మరణించిన ఆ ప్రదేశమును 'తిక్కనపాడు' అని నేటికిని పిలుచుచున్నారు. ఆక్రమణ గుఱ్ఱముపై నధిరోహించిన ఖడ్గతిక్కన వీరగల్లు కూడ కలదు. వీరగాథలో చెప్పబడిన చాగలకొండ ప్రదేశముదాని, బ్రహ్మరుద్రయ్య పేరుకాని యీ పట్టపురాజ్య కైఫీయతులో లేవు. తిక్కన మొదలిపోరి చేసిన యుద్ధము చల్లవారితో చేసినట్లుగా లేదు.

(ii) బొల్లావు జగడము :—

మాఘమాసమున అమావాస్య మంగళవారమునాడు ఖడ్గతిక్కన-బ్రహ్మరుద్రయ్యల యుద్ధము జరిగినట్లుండి, దశమి గురువారమునాడు చల్లవారు రణమున గూలినట్లును వెనుకటి వీరగాథలోనున్నది. అనగా, చల్లవారు ఫాల్గుణ బహుళ దశమి గురువారమునాడు చనిపోయిరని తలంపవచ్చును. ఈ బొల్లావు జగడము ఏకాదశినాడు జరిగినట్లుగా నున్నది. అనగా ఫాల్గుణ బహుళ ఏకాదశి శుక్రవారమని యూహింపవచ్చును.

చాగలకొండ రాణాలో చల్లవారు మడియగా, నల్లసిద్ధిరాజు తన సైన్యముతో మరికొంత ముందునకు నడచి 'అడ్డావుకట్ట' కడ నిలిచెను. ఆతని ఆపార సేనావాహిని "దిరిసెల, కటియెద్దుకురువ, ఆదూరు, పెండ్రేల, అన్నెబోయిన పల్లె, ఈదల భీమవరము, చీమపెంట, చిదిమడుగుపాడు, ఆరుమూడు గుళ్ళు, మారినీనిపల్లె, మంగల్లిపాడు, దామిసెట్టి చెరువు, కంపమడుగుపాడు, గుజ్జర్ల వాగు, వెలుగోడు" మొదలగు ప్రదేశములలో విడిసినది. ఆ నల్లసిద్ధి సైన్యములో కొన్ని ఆపశకునములైనవి. యుద్ధమున తమ సైన్యములన్నియు మడియగలవని సంధ్యగోపాలుడు ఆ శకున ఫలితములను వివరించెను. కాని వీరనాయకులతని మాటలను లెక్కింపలేదు.

ఆ నాడు ఏకాదశి. పల్లికొండ నాటి యుద్ధము బొల్లావువంతని గ్రహించెను. యాదవులు బొల్లావు నలంకరించి. యుద్ధము చేయవలసినదిగా ప్రార్థించిరి. అవతారమూర్తియగు ఆ బొల్లావు వారి ప్రార్థన నంగీకరించి, నల్లసిద్ధిసేనపై పడదుమికి, వేలకొలది భటులను పరిమార్చి, వీరులను నేలగూల్చెను. ఇట బొల్లావు చేసిన ఘోర యుద్ధము అత్యద్భుతముగా వర్ణింపబడినది:-

"ఘనరౌద్ర కోపమున ఘంట మువ్వలును
జలరేగి ప్రమోగంగఁ జొకళింపుచును
ఘల్లునఁ బై దూకె ఘనులఁ బడఁ దాకె
లేవకుండగఁ ద్రొక్కి రేచి కోపాన
నాదుటందెలు ప్రమోగ నాల్గు పాదములఁ
ఖాదాలు తాటించెఁ బగతుర పైనఁ
దన్నె సమ్మెట ప్రేట్లు తాకినయట్లు
పతియలై పుఱ్ఱెలు వడఁగ నాడాడ
ప్రబ్దలై గుండెలు వఱగంగ దళము
పొడమాపి పగతుర బొల్లియావపుడు
సుడిసితన్నఁగఁ ప్రేవు చుట్టుకొనివచ్చెఁ
గొందఱు విల్మాక గుంపులై యున్నఁ
గొమ్మ చక్కఁగ వంచి కుదురుగాఁ బొడిచె
పెడ మొగంబుగ వెఁటఁ ప్రేగులు వెళ్లు
వాలము మెడఁ జుట్టి వడినేలఁ గొట్టి
పాలేట గంగ భూపాలునిఁ జంపె
నంచికనుమ నాగరాజు నడికలనఁ జచ్చెఁ
గొందఱు మన్నీలు గుట్టలై పడిరి
యెడలేక చంపెను వెస నాదిమూర్తి" [73].

---

73. Ibid, పుట 53.

తగు విధముగా యుద్ధము చేయుచున్న బొల్లావును చూచి నల్లసిద్ధి సైన్యములు పరుగు పెట్టినవి. బెదరి పారిన సేన తమ యేలికయగు సిద్ధిరాజుతో మొర పెట్టుకొనెను. బొల్లావుయొక్క బొడ్డుగంట మహాత్మ్యమును సంధ్యగోపాలుడు నల్లసిద్ధికెరిగించెను. కాని నల్లసిద్ధి దానిని లెక్కసేయక. గొప్ప వీరులను కొంచరినేరి, ఆ బొల్లావుపైకి పంపెను, మాయోపాయమున ఆ యీవు వీరులను జంపినది. పారిపచ్చిన కొంచరు వీరులు బొల్లావు గొప్పతనమును నల్లసిద్ధిరాజు వారి ప్రశంసను విని మంచిపది బొల్లాపుపైకి బోయవీరులను పంపెను. ఆ బోయలు బొల్లావుతో ఒక రేయి పగలు యుద్ధముచేసి, బల్లెములతో దానికి బలమైన గాయములు చేసిరి. అప్పుడు బొల్లావుశౌర్యము అభిమన్యుని శౌర్యమువలె అతిలోక సుందరముగా వర్ణింపబడినది.

"పెక్కు మ్రుంగినలతో పెద్ద శేషుండు
సాహసంబునఁ బోరు చందాన నావు
కొమ్ములఁ జిమ్ముచు గొరసెల మట్టి
యాకొని బొల్లావు అలుగులఁ దినుచు
దాహంబు గొని రక్తధారఁ ద్రావుచును
ధీరులౌ బోయలం దిండ్లు ద్రిప్పుచును
వింతగాఁ బున్నమ వెన్నెల గాయ
నంతంత బిల్ల దీపులాడినయట్లు" 74.

యుద్ధము చేయుచుండెను. బొల్లావు జగడమునకు అమరులు మెచ్చి కనకరథమును బంపిరి. ఏకాదశి రోజున ఇరువది యేడు ఘడియలకు "కరిపరదు డంపిన కనకరథమెక్కి, యరిగెను బొల్లావు నా విష్ణుకథకు." కొమ్మలచారు చాల తరచుగా పాడెడి వీరగాథలలో ఈ బొల్లావు జగడ మొకటి. తానకముల రోజున దీనిని తప్పక పాడుదురు.

(iii) బీరిసీడు యుద్ధము : –

ఫాల్గుణ బహుళ ఏకాదశినాడు బొల్లావు వైకుంఠమేగగా, ద్వాదశినాడు బీరిసీడు యుద్ధముచేసెను. ఆ రోజు శనివారము కావలెను. ఇతడు 'మంగల్లి

74. Ibid, పుట 75.

పాడు' ధాన్యమున వేచియున్న గోసంగి పీరుడు. ఆరువేల గోసంగి దళమునకు నాయకుడు; కొంగవాలుకత్తి గోసంగి పీరుల ఆయుధము. ఇతని తండ్రి మసిలి నీడు బల్లికురువ యుద్ధమున మరణించెను. తల్లి మారెమ్మ సహగమనము చేసినది.

బీరసీని పుట్టుకను గూర్చి కొమ్ములవారొక వింత కథను చెప్పుచుందురు. పార్వతీదేవి బీరతీగలలో తన మైలబట్టను పడవేయగా బీరసీడు పుట్టివాడట. ఆ బీరతీగలలోని బాలుని సిరిదేవి పెంచినది. బీర తీగలలో పుట్టుటచే 'బీరసీడు' అని పేరిడిరి. ఇతడు యాదవుల ఆలమందలతోనుండు మాతంగి పీరుడు (చూదిగ). ఇతనికన్న ముందు 'ఉలవన్న' అను మాలపీరుడు యాదవుల ఆలమందకడ నుండెడివాడు. తరువాత అతడేకారణమునఁనో యాదవులకు దూరమైనాడు. ఆ ఉలవన్నను కూడ పోలురాజు భార్యయగు సిరిదేవియే పెంచినది. ఆమె తన కుడి చంటి పాలతో బీరసీని, ఎడమ చంటిపాలతో ఉలవన్నను పెంచినదట. కుడి చంటి పాలు త్రాగుటచే బీరసీడు యాదవులతో కూడియున్నాడనియు, ఎడమ చంటి పాలు త్రాగుటచే ఉలవన్న ఎడముగా పోయినాడనియు గాథాకారులు చెప్పుచుందురు.

బీరసీనితో పాటు 'చిన్నయ' అను మరియొక గోసంగి పీరుడు కలడు. వీరిరువురకును ఇద్దరిద్దరు తమ్ములు గూడగలరు. "చినగబ్బి పెదగబ్బి చిన్నయ్య తమ్ములు, పిన రంతు పెదరంతు బీరన్నతమ్ములు." అని గాథాకారులు పాడుచుందురు.

'అడ్డావుకట్ట' దగ్గర బొల్లావు మరణింపగా, నల్లసిద్ధి సైన్యములు ఆ ధాన్యాను గడచి, మరికొంత ముందునకు నడచి, మంగల్లిపాటికి వచ్చి నిలిచెను. సిద్ధిరాజు రాకను జూచి బీరసీడు తన గోసంగి పీరులను బిలిచెను. నాలుగువేల గోసంగులు వచ్చి బీరన్నను కీర్తించిరి. బీరన్న ఆ గోసంగి పీరులతో గలసి, అయితమరాజు కడ కేగి యుద్ధమున కనుజ్ఞ వేడెను. తరువాత వీరభద్రుని ప్రార్థించి, ఆతని విశ్వరూపమును పొంది, తనకత్తి పదును చూచుటకై ఒక మద్ది మానును నరకి నాడు. (గంగ జాతరలలో నేటికిని మద్దిమ్రానును నరకుట ఒక ముఖ్యభాగము. బీరసీడు వేషము వేసిన వ్యక్తి కత్తిని చేతబట్టి, ఊరిబయటకు పోయి, అట భూమిలో పాతబడియున్న అరటి బోదెను నరకును). తరువాత తన గోసంగులతో గలసి నల్లసిద్ధి సైన్యముపై బడెను :

"బారులై యుండెడు బలములఁ జూచి
యుగ్రుఁడై బీరన్న యుటిమి తాఁజూచి
చేతి పట్టకత్తి చెలఁగి జళిపించె
తళుకు తళ్కున మెఱసెఁ దందర కుడువ
బాతుపై నెగసేటి భైరవులెను
గొదకొని బీరన్న గోసంగులంత
మదగజంబుల మీద మఱి చేగఁగదిసి
కదిసిన యా భద్ర గజముల నెదిరి
మసిలమ్మ పుత్రుఁడు మార్కొని నిలిచి
యదలించి మెరవడి నంజె తాటించి
దట్టించి యందెలు ధళధళయనఁగ
నేటికి మత్స్యంబు లెమరెక్కి నట్లు
కొండలై వచ్చేటి ఘోర గజములను
దొండముల్ తెగనఱుకఁ దునియలై రాలి
మొండెము లెగురు నని మొఱ చెట్టుచుండు"[75]

ఇట్లు ఘోరరణము చేయుచున్న గోసంగి వీరులను జూచి, నల్లసిద్ధిరాజు కలవర మంది. తన సరదారుల పరాకును బాపెను. వారును ఉత్సాహపూరితులై గోసంగు లపై విజృంభించిరి. గోసంగులును బీరిసీడును గొంత తడవు యుద్ధము చేసి—

"కుడి యెడను నొఱగిరి గోసంగులంత
జాగిలాల్ బీరన్న సరసను దొఱగె
దండి గోసంగులు ద్వాదశినాడు
వైకుఠంమునకై వఱగి రావేళ
బీరన్న చెల్లెను బృథ్వి కఁపింప"[76].

---

75. Ibid, పుటలు 89,90

76, Ibid, పుట 94.

బీరిపీడును గోసంగులును మరణించుటరికి ప్రొద్దు క్రుంకెను. నల్లసిద్ధి, ఆట దగ్గ రలోనున్న 'కొప్పుకొండ'లో గుహ లెక్కువగా కలవని విని, అట విశ్రమింప దలంచి, తన సైన్యముతో నాకొండకడ కేగెను. ఆ కొండదగ్గర కాచియున్న 'కొమ్ము కసినేడు', తలికొండపాడులో నున్న 'దార సంబినేడు' అను పీరు లిర్వు రును నల్లసిద్ధి నెదిరించిరి. వీరును కాటమరాజు పక్షమునకు చెందిన గోసంగి పీరులే. పీరితో పోరు సరికి తెల్లవారెను.

(iv) బాలరాజుల యుద్ధము :

బీరిసీడు యుద్ధము తరువాత, మరునాడు బాలరాజుల యుద్ధము జరిగినది. కావున దీనిని ఫాల్గుణ బహుళ త్రయోదశి ఆదివారముగా నూహించుట యుక్తము.

నల్లసిద్ధిరాజు సైన్యము చాగలకొండ, అడ్డావుకట్ట, మంగలిపాడు, ఠాణా లను జయించి వచ్చుచున్నదని తెలిసి, ఎఱ్ఱగడ్డపాడులోని యాదవులు యుద్ధ సన్నద్ధులైరి. అయితమరాజు తక్కిన సోదరులతోగలసి కాటమరాజు కడకు వచ్చెను. తామందరును యుద్ధమున మరణించినచో తమ యాదవ వంశము నాశ నము కాకుండా, అయితమరాజు పుత్తుడగు అల్లుదాడెన్నకు ఆలమందనిచ్చి, గోపాలకులతో సహా కటకమునకు పంపివేసిరి. యుద్ధము చేయవలసిన వీరులు మాత్రము ఎఱ్ఱగడ్డపాడులో నిలిచిరి. మంత్రి పల్లికొండ యాదవ వీరులకు ఈ క్రింది విధముగా పగల నేర్పాటు చేసెను. ఏ వీరుడు ఏ వీరునితో పోరాడవలెనో నిర్ణయించుటయే 'పగల యేర్పాటు'. (నేడు ఆటల పోటీలలో చేయు ఏర్పాటు వంటిదే యీ పగల యేర్పాటు)

కటియావుల రాజు × ఎఱ్ఱసిద్ధిరాజు
భట్టావుల వల్లభన్న × పాపసిద్ధిరాజు
అయితమరాజు × గండగోపాలరాజు మరియు కస్తూరిరాజు
ముమ్మయ్య × ఉండవెల్లి విరిగోపు
నేతివారి ముద్దయ్య × పెదవేగి భావరాజు, పెద వరుడరాజు

నాచహళ్ల నాయడు × గుత్తి భీముడు

పోచయ్య × తిర్ణమల తిప్పయ్య

కొండువారి కొండయ్య, గోవుల గంగయ్య } × నల్లసిద్ధి సైన్యము

ఇట్లు అయితమరాజు తమ్ములతోను పరివారులతోను యుద్ధసన్నద్ధుడై 'అపర సరస్వతి' యను భట్టును సిద్ధిరాజు కడకుపంపి యుద్ధమున కాహ్వానించెను. నల్లసిద్ధిరాజు సైన్యములును అయితమరాజు సైన్యములును రణరంగమున కేకొన్నవి. ఆ సమయమున కాటమరాజును పద్మరాఘవుడును కనకలమకసుపై కూర్చుండి, పగడసాల నాడు చుంచురు. ఈ యాటను వారు యాచవుల యుద్ధముతో పోల్చి ఆడుదురు.

ఆ భీకర యుద్ధమున బాలరాజులగు ముమ్మయ్య పోచయ్యలు విజృంభించి శత్రు సైన్యములను నుగ్గు నుగ్గు చేయుచుండిరి. పోచయ్య కన్నెకొమారకము నేలు కనకసు గంగురాజుతోను, చెన్నపట్టణపేలు చంద్రశేఖరునితోను, తిర్ణమల తిప్పయ్యతోను ఘోర యుద్ధముచేసి, ఆ ముగ్గురి తలలు ఖండించి, ఆ తరిగిన శిరస్సులను తన చేతబట్టి, నలనన్నకమకసు కడకువచ్చి, పగతుర తలలతో నతనికి 'పాదకానుక' పెట్టెను. ఒకప్పుడు ఆరవెల్లి దగ్గర పోచయ్య పశువులను పిలువగా నవి రాలేదు. అదిచూచి కాటమరాజు సోదరపక్ష పాతముతో ముమ్మయ్యను పొగడి పోచయ్యను పరిహసించెనట. ఆ పరిహాసమును బాపుకొని, తాను వీరుడననియు, ముమ్మయ్య కంటె గొప్పవాడననియు చాటుకొనుటకై పోచయ్య యిట్టి కానుకను కాటమరాజున కొసంగెను. అయినను మొదట కాటమరాజు ఆ శిరస్సులు పోచయ్య నరికినవని నమ్మలేదు. అప్పుడు పోచయ్య శ్రీహరిని ప్రార్థించి, ఆ శిరస్సులను పలికించెనట. అప్పుడు కాటమరాజు నమ్మి, అతని శౌర్యమును ప్రశంసించెను. వీడెమునిచ్చి మరల పోచయ్యను యుద్ధమునకు పంపెను.

పోచయ్య నలనన్నకడనుండి తిరిగి యుద్ధభూమికి వచ్చుసరికి ముమ్మయ్య మరణించెను. పోచయ్య తన మామకై మిక్కిలి దుఃఖించి, రెట్టించిన కోపముతో విజృంభించెను.

"ఆ గుఱ్ఱై పోచయ్య యశ్వంబునెక్కి
కాలు తాటించి కరాళించి దూకెఁ
జేరి విమతుల తోడఁ జేసెయుద్ధంబు
పోచయ్య యొక్కఁడే పొసఁగబదివేల
నప్పుడే వెన్నంటి హతము సేయంగఁ
కాల్బలంబుల నటికి కల్లుగాఁ జంపి
యామీఁద బగతుర నాముకొని కదిసి
జళిపించి బల్లాల సంధించగాను
చాచి బల్లాలపైఁ జొకళించియును
దడయని కోపాగ్నిఁ దలలు ఖండించి
యాముకొని పోచయ్య హతముసేయంగ
ఘోరు ఘోరనియెడి గోపాలురెల్ల
వేడుక మీఱుచు వెలయ నుఱుమాడి
యేన్గుల నశ్వాల నెన్నంగ బలము
విరివిగా రణమందు వఱిగిన విధము
ఘోరాజిఁబీనుగుల్ గుట్టలై యుండె
దురములో శిరసులు దొంతులభంగి
గుట్టలై యుండెను కొదవ లేకుండ."[77]

యాదవ వీరులందరును తమ తమ కేర్పాటుచేసిన పగలను సాధించి, తమ యశ్వములు రణములో కూలగా, ఎదురొమ్ము గాయాలు తగిలి, పూచిన తంగేడు చెట్లవలె నలనన్న కడకు వచ్చిరి. నలనన్న వారినందరిని ఓదార్చెను.

---

77, Ibid, పుటలు 116, 117.

ఈ బాలరాజుల యుద్ధము పల్నాటి వీర చరిత్రలోని బాలచంద్రుడి యుద్ధమువలె నున్నది. శత్రువుల తలలు నరికి, పంతమీడేర్చుకొనిన పోచయ్య అచ్చముగా బాలచంద్రునివలెనే కన్పట్టును. బ్రహ్మనాయనివలెనే కాటమరాజు కూడ మొదట పోచయ్యను పరిహసించును. ఇట్టి సన్నివేశ సామ్యములు పల్నాటి వీర భాగవతమును రచించిన శ్రీనాథకవి సార్వభౌముడే యాదవ భారతమున గూడ రచించెనను టకు ప్రబలమగు తార్కాణములు.

(v) ఆవుల యెద్దుల జగడము :

త్రయోదశి ఆదివారమునాడు బాలరాజుల యుద్ధము జరుగగా, చతుర్దశి నాడు ఆవుల యెద్దుల సహాయముతో ఎఱ్ఱయ్య లిరువురును యుద్ధము చేసిరి. ఒకే రోజున రెండు తిథులుండవచ్చును. కాని వీరగాథలలో చెప్పిన దానినిబట్టి చూడగా ఉదయమునుండి సాయంకాలము వరకును ఒక యుద్ధము జరిగినట్లుగా నున్నది. కావున ఇందలి ఒక తిథి ఒక రోజును సూచించును. కాబట్టి త్రయోదశి ఆదివారమునాడు బాలరాజుల యుద్ధము కాగా. చతుర్దశి సోమవారమునాడు ఆవుల యెద్దుల జగడము-ఎఱ్ఱయ్యల యుద్ధము జరిగినపని చెప్పవలెను.

యుద్ధమునందలసిపోయిన యాదవులను నలనన్న ఓదార్చినాడు. మరునాడు మంత్రి పల్లికొండ చట్టువారి యెఱ్ఱయ్యకును, సలుగుబెద్దులకును, పుల్లెద్దు బసవన్నకును పంతములకలదని చెప్పెను. పాపసిద్ధి రాజు తన దండులో పయనమైవచ్చినాడు. సంధ్యగోపాలుడు ఆవుల గొప్పతనమును గూర్చి చెప్పగా వీరులు తిరస్కరించిరి. యాదవులు తమ నక్షత్రావులను అశ్వములపైకిని, సలుగుబెద్దలను మదగజములపైకిని ఉరికించిరి. పాపసిద్ధి సైన్యము ఆలమందపై గుబగుబయని ధర గుబ్బటిల్లునట్లుగా తుపాకులు కాల్చిరి. అయినను ఆవులు లేగలు బెదరలేదు. శత్రువులపై విజృంభించి మహాయుద్ధమును చేసినవి.

"మేదినిపైఁజూచి మెండైన దళముఁ
దాటించి తన్నినఁ దలలూడిపడెను
గాలు దాటింపుచు గడు వేగనెగసి

లేళ్ళపై సింహములే లేచినయట్టు
లెడపక పగతుర యెదములు పగుల
దన్నుచుఁ ద్రొక్కుచు దళములఁ గూల్చి
నాలుకల్ చాచియు నతికోపమునకు
బగవారు శత్రువులు పట్టవచ్చినను
నుతికి తలపునుకలు నూడిపడఁదన్ను "[78]

(vi) ఎఱ్ఱయ్యల యుద్ధము :–

ఇట్లు యుద్ధము చేయుచున్న యాదవుల లేగల ధాటి కాగలేక పాపసిద్ధి సైన్యము పారిపోసాగెను. అంతలో కాటమరాజు పల్లికొండతో నాలోచించి, చట్టు వారి యెఱ్ఱయ్యకును పెయ్యోల యెఱ్ఱయ్యకును పగల నేర్పరచి పంపెను. వారిరువురును రణరంగమునకు వచ్చి, ఎద్దులను ఆవులను పేరు పేరున నాహ్వానించి, శత్రు సైన్యముపై పురికొల్పిరి. ఎద్దులు చెలరేగి ఏనుగులను చంపెను. నక్తావులు చెలరేగి గుఱ్ఱములను చంపెను.

"ఎద్దులు చెలరేఁగె నేన్గులమీద
దంతి ఘటనులతోఁ దగిలి పోరాడి
కొమ్మునఁ జిమ్మినఁ గుంభముల్ పగిలి
యేనుగులన్నియు నిలఁ గూలిపోయె
మమ్మరముగ నెద్దులు మొత్తముగ గూడి
చిమ్మియేన్గులఁ గూల్చి చీదర రేఁగి
యెర్రయ్య చూడంగ నెగసి మావటులఁ
దలలూడఁ దన్నుచుఁదగఁ బొడ్చి చంపు
గుర్రాల మీదను గొదకొని కదిసి
నర్రావులన్నియు నతి కోపమునను

---

78. Ibid, పుట 129

బాహములో తాదించి వాలంబులెత్తి
చెలఁగి రోషంబునఁ జెవులు రిక్కించి
తురగంబులను బోడిచేఁ దుది పదముగాను
వెనువెంట నెఱయ్యా వెసకొల్పుచున్న
చంగలింపుచు నెగసి శంకయేలేక
అశ్వాల రౌతుల నటుతన్నగాను
తన్నుకుఁ చలఁగన్ని తల్లడిల్లుచును
నుఱుచుచు ధరణిపై నన్నియు వ్రాలి
అగచాట్లు పడుచుండె నా తలలన్ని
భావమఱిది చూచి పకపక నగుచు
నడచె శిరసులపైని నక్రావులెల్ల
నశ్వాల కెదురెక్కి హతము సేయంగ
నలుగుచెద్దలు నేను సాహసంబునను
జెక్కిళ్ళఁ బొడిచినఁ జెవులకుచూరు
పక్కలఁ బొడిచిన బరులకు వెతలుఁ
గుతికెఁ బొడిచిన గొంతులు చినుగ
వెన్నున గొమ్ములు వెళ్ళగుమ్ముచును
బకాళించితన్నఁ గుంభములు పగిలి
మెదడు కుప్పలు గాఁగ మేదినిమీద
నెరనన్న యెఱయ్య వేడుకపడుచుఁ
గరుల నుఱుమాడుచుఁ గలని లోపలను
గొలావు లెద్దులుఁ గలను సేయంగ
నెరనన్న యెఱయ్య వెల కొల్పఁగాను"[79]

---

79. Ibid, 184, 185.

ఇట్లు యుద్ధము చేయుచున్న ఎద్దులను ఆవులను చూచి పాపసిద్ధిరాజు చోద్యపడెను. వాని పోరునకు దేవతలు హర్షించిరి. కొంత తడవు పోరాడి, ఎద్దులును ఆవులును అవనిలో నొరగినవి. అప్పుడు చట్టువారి యెఱ్ఱయ్య, పెయ్యల యెఱ్ఱయ్య ఈ యిరువురును శ్రీకంఠ రాజుపై కురికి అతనిని చంపిరి. తరువాత పాపసిద్ధిరాజుతో పోరి అతని తలనరికిరి. భానుడు గ్రుంకగా వారిరువురును నలనన్నకడకు వచ్చిరి.

ఎఱ్ఱయ్యల యుద్ధము ఆవుల యెద్దుల జగడములోని భాగమా ?

ఇతివృత్తమును బట్టి చూడ ఆవుల యెద్దుల జగడమును, ఎఱ్ఱయ్యల యుద్ధమును ఒకే కాండగా భావింపవచ్చును. మొదట ఆవులు లేగలు యుద్ధము చేసినవి. పాపిసిద్ధి సైన్యము పారిపోయెను. అప్పుడు ఎఱ్ఱయ్య లిరువురును యుద్ధమునకు వచ్చిరి. ఎద్దులను ఆవులను పురికొల్పిరి. పిమ్మట వారే యుద్ధము చేసిరి. ఈ యుద్ధమంతయు నొకే రోజున జరగినట్లున్నది. కావున పై రెండు కాండలను ఒకే కాండగా భావించుట యుక్తము. అప్పుడు మొత్తము కాండలు ఆరు మాత్రమే యగును ఇది సంప్రదాయ సిద్ధముగా వచ్చుచున్న 'ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట ఏడు కాండలు' అను దానికి విరుద్ధము కదా ? కాని ఈ దోషమును పరిహరింపవచ్చును. నాకు ఈ కాండలను గూర్చి చెప్పిన దొనకొండలోని పూజారి బోదయ్య అను గాథాకారుడు, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట ఏడుకాండలని చెప్పియు, ఉదాహరణముల నిచ్చుటలో ఎనిమిది పేళ్ళిచ్చినాడు. అతడు చెప్పిన కాండలు : 'చల్లవారి జగడము, బొల్లావు జగడము, బీరిసీడు యుద్ధము, బాల రాజుల యుద్ధము, ఆవుల యెద్దుల జగడము, ఎఱ్ఱయ్యల యుద్ధము, కతియావుల రాజు యుద్ధము, కాటమరాజు యుద్ధము ? "కాండలు ఎనిమిదియా ?" అని ప్రశ్నించినచో ఆ గాథాకారుడు ఒప్పుకొనలేదు. కాండలు మాత్రము ఏడే అనుచున్నాడు. ఉదాహరణముల నెనిమిదింటి నిచ్చినాడు. దీనిని బట్టి చూచినను 'ఆవుల యెద్దుల జగడము—ఎఱ్ఱయ్యల యుద్ధము' అనునవి ఒకే కాండయని స్పష్టమగును. అప్పుడు మొత్తము కాండల సంఖ్యయు మారదు. కావున 'కతియావుల రాజు యుద్ధము' అను కాండ యొకటి ప్రత్యేకముగా నున్నదని తెలియుచున్నది. అది నాకు లభింపలేదు.

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పరిష్కరించిన 'పాటలరాజు కథ'లో కటియావులరాజు యుద్ధము, తక్కిన యుద్ధముల వలె ప్రత్యేకముగా పరిగణింపబడలేదు. అట్లని పూర్తిగా ఎత్తివేయబడిందని చెప్పలేము. పల్లికొండ పగలు నేర్పాటు చేయుము మొట్టమొదట కటియావుల రాజు పేరును పేర్కొనుము. అతనిని ఎల్లసిద్ధి రాజుతో పోరాడవలసిందిగా ఆజ్ఞాపించుము. ("కటియావులను నీవు కదిసి బలంబు, నెల్లసిద్ధిరాజుతో నెదిరించి నిలుము"—పుట 104). అనగా కటియావుల రాజు ఎల్లసిద్ధి రాజుతో యుద్ధము చేసెనని తెలియుచున్నది. కాని వీరిరువురి యుద్ధ వర్ణనము మాత్రము ఎచ్చటను కానరాదు అయినను, దీనినీ యుద్ధము తరువాత కటియావులరాజు యుద్ధమునను సమాయత్తమగుట వర్ణింప బడినది. అయితమరాజు, కటియావులరాజు యుద్ధసన్నద్ధులై నలనన్నకడకు వచ్చినట్లుగా చెప్పబడినది: అందు కటియావులరాజు యుద్ధాలంకరణ మిట్లున్నది:

"కరియావులన్నయుఁ గడు సాహసమున
ధీరుడై నెలపంక తిరుమణి పెట్టి
యురమున గంధంబు నొప్పుగాఁ బూసి
కరములఁ జేమపూ కడియములఁ బెట్టి
మేలైన రత్నంల మెడనూలువేసి
డాకాలి పెండెంబు ధరియించెనంత
బిరుదులు ధరియించి పరువడి వచ్చి
నలభై మూళ్లదట్టి నడుమునఁ గట్టి
యేకాంగి భీముని యినుప రాగోల
వంకిణిఁ జేపట్టి యోపినయట్లు
వనరైన చెంగావి వలిపంబు గట్టి
కరియావులన్నయు గజముపై నెక్కి—"[80].

---

80. Ibid, పుటలు 99, 100

ఇట్టి వర్ణనలనుబట్టి కతియావులరాజు యుద్ధమును వర్ణించు ప్రత్యేక కాండ యొకటి కలదని నిశ్చయముగా జెప్పవచ్చును. ఆవుల యెద్దుల జగడము, ఎఱ్ఱయ్యల యుద్ధము—రెండును ఒకే కాండ యగుటను గూడ నిది సమర్థించు చున్నది. ఈ కతియావులరాజు యుద్ధము వరుస క్రమమున బీరిసీని యుద్ధము తరువాత నుండును.

మరునాడు అమావాస్యయని చెప్పబడినది. కావున ఎఱ్ఱయ్యల యుద్ధము చతుర్దశినాడు జరగినదని తలంపవచ్చును. ఆవుల యెద్దుల జగడము పల్నాటి వీర భాగవతములోని 'గుఱ్ఱాల సవరణ' యను కథను పోలియున్నది.

(vii) కాటమరాజు యుద్ధము ;-

యుద్ధములో గాయపడిన యాదవ వీరులందరును చతుర్దశి నాటి రాత్రి శివ పురాణమును వినిరి. మరునాడు అమావాస్య చతుర్దశి సోమవారము కావున ఈ అమావాస్య మంగళవార మగును. నల్లసిద్ధిరాజు దండుతో నేతెంచెను. అప్పుడు నలనన్న, పద్మరాఘవుడు-ఇరువురును యుద్ధమున కాయత్తపడిరి:

"కట్టిరి హనుమంత కాళలు వేగ
హనుమంత కాళపై రేమంత ముండ్ల
చేమంతి బంతులు చెలఁగుచు వేసి
కనక వడ్డాణంబు కట్టిరి మీఁద
మేలు తుమ్మెద తెక్క- మీఱిన వన్నె
సంపెంగ నూనెచే వంపించి కురులు
వీరజడలల్లిరి వేడుక పడుచు
ముడిచిరి గేదగుల్ ముంచుకొనియుండ
ఫాలమున కస్తూరి బాగుగా దిద్ది
పచ్చల పులిగోరు పతకముల్ దాల్చి

నన్నపు రుద్ర సన్నద్ధులైర పిమ్మట, కాటమరాజు కాశిసుండి భక్తి రన్న రాలేదని విచారించుట. కాశిలో నున్న భక్తిరన్నకు ఈ యుద్ధము సంగతి తెలియదనియు, తెలిసిన వెంటనే కినకిరిథముపై ధనమ్ము కొండకు రాగలదనియు, పల్లికొండ చెప్పుట. అప్పుడు కాటమరాజు పల్లికొండ దగ్గర సెలవు తీసికొని "ముమ్మూర్తు లిచ్చిన ముక్కమ్మికుంతంబు, దాచేతఁగోర్కెతో డాయంగ బట్టి", (నిజంగా పల్నాటి యుద్ధములో బ్రహ్మనాయని కుంతమును ఇట్టిదిగనె చెప్పబడినది). చెలికాడు పద్మనాయనితో గూడి, నల్లసిద్ధిపైకి వెడలెను. కాటమరాజుతో కటార్లుపట్టిన లక్షగోపరులు నడచిరి దేవతలు దివినుండి చూచుచుండిరి. బాజా భజంత్రీలతో, పంచ వాద్యములతో, త్రిజగంబులును దిగులు పొందునట్లుగా, నవపింజ గొడుగుల క్రింద నలనన్న కదిలెను.

ఇట్లు తనపై నెత్తిపచ్చిన నలనన్న విగ్రహమును చూచి నల్లసిద్ధిరాజు ఆశ్చర్యపడెను. ఇరు సైన్యములును ఢీకొని ఘోర యుద్ధము చేయసాగెను. కొంతవడికి నల్లసిద్ధియు కాటమరాజును తలపడిరి. వీరి యుద్ధము వీర రసస్ఫూర్తితో వర్ణింపబడినది.

"దక్షుండు శంభుండు తారసిలినట్లు
ధరణి గవ్వార మెగయఁ దగను బోరాడి
కడు రామ రావణుల్ కదిసినయట్లు
పృథివి ఘూర్ణిల్లగా బోరి రిద్దఱును
మత్స్యంబు మత్స్యంబు మల్లాడినట్లు
వారిధి వారిధి వడిఁ గలిసినట్లు
వడికొని పోరిరి వసుధపై నంత

---

81. Ibid, పుట 140.

మేరువు మేరువు తారసిలినట్లు
సాహసంబునఁ బోర సాహసాత్మకులు
ధరణి ధూమము నెగసె తందరనొంది
సురలు మూసిరి కండ్లు చోద్యంబునంది
సూర్యునికిఁ గావురు చుట్టినట్లాయెఁ
గడువేగ చంద్రునిఁ గప్పినట్లాయె."[82]

ఇట్లు యుద్ధము చేయుచుండగా, కాటమరాజు కాలాంతకునివలె లంఘించి, తన కుంతముతో సిద్ధిరాజు ఎదురొమ్మున పొడిచెను. గుండెలుపగిలి నలసిద్ధి రణములో కూలుచు నలనన్న యురమున పొడిచెను. కాటమరాజునకు గాయము లాయెను.

సిద్ధిరాజు చనిపోగా, అతని ప్రధాని చింకర్ల భీమన, కాటమరాజు సంగడి కాడగు పద్మ రామవునితో కదిసెను ఇరువురును కొంత తడవు పోరాడగా భీమినేడు నేలగూలెను. పద్మరామవునకు ఘాణములు నాలెను. తరువాత యుద్ధ భూమి వర్ణింపఁబడినది. ఈ రణభూమి వర్ణన నన్నెచోడ తిక్కనల రణభూమి వర్ణనలతో నే మాత్రమును తీసిపోవునది కాదు :

"చినిగిన డొక్కలు చిదికిన తలలు
పాఱేటి రక్తాన బడిన మొండాలు
వక్కలు ముక్కలై పరఁగె రణమందు
బెదువులు దంతముల్ పెనగొనియుండెఁ
జెక్కిళ్లఁ జెవులును జేతులు మఱియు
మోకాటి చిప్పలు ముంజేతిప్రేళ్ళు
కనుగ్రుడ్లు నాడాడ కండలు నుండుఁ
బుట్టెలుఁ బునుకులు ప్రోగులై యుండెఁ

---

82. Ibid పుట 148.

బంధ్ల నందును గణచి పట్టి నాయకులు
తదుపుగా రణమునఁ దలలు పడియుండె
బాసులు చేపట్టి పరఁగ విడువకను
నటు ఒక్క ప్రాణాన నల్లాడు నరులు
మొనచెగిన హస్తముల్ మోపులై యుండెఁ
గుమ్మరి చేసిన కుండల కుచురు
గూర్చినట్లు తలలు గుట్టలై యుండె
గజములు నశ్వాలు కాలుబలములును
రణమందు నరలేక రాసులై యుండె.[83]

ఇట్లు మొత్తముపై ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలో ఏడు కాండలున్నవని చెప్పవచ్చును: (1) చల్లవారి జగడము, (2) బొల్లావు జగడము, (3) బీర్నీడు యుద్ధము, (4) కటియావులరాజు యుద్ధము, (5) బాలరాజుల యుద్ధము, (6) అవుల యెద్దుల జగడము–ఎఱ్ఱయ్యలయుద్ధము, (7)కాటమరాజు యుద్ధము. ఇందు కటియావులరాజు యుద్ధకాండమును సంపాదింపవలసి యున్నది. అది యే తిథిని జరగినదో యీ కథలో లేదు. తక్కిన యుద్ధములు ఈ క్రింది తిథులలో జరగినవని వీరగాథలను బట్టి తెలియుచున్నది:

ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట.....చిత్రభాను సంవత్సరమున జరగినది.

1. చల్లవారి జగడము :–

(i) ఖర్జతిక్కన × చల్లవారు.....మాఘ బహుళ చతుర్దశి, సోమవారము

(ii) ఖర్జతిక్కన × బ్రహ్మరుద్రయ్య ..... మాఘ బహుళ అమావాస్య, మంగళవారము, మధ్యాహ్నవేళ.

(iii) చల్లవారు × కొమరసిద్ధి, కస్తూరిసిద్ధి ..... పాల్గుణ బహుళ దశమి, గురువారము.

---

83. Ibid పుటలు 151, 152.

2. బొల్లావు జగడము.....ఫాల్గుణ బహుళ ఏకాదశి, శుక్రవారము.

3. బీర్నీడు యుద్ధము....." " ద్వాదశి, శనివారము.

4. కటియావుల రాజు యుద్ధము..... ?

5. ముమ్మయ్య—పోచయ్యల యుద్ధము (కాలరాజుల యుద్ధము) } ఫాల్గుణ బహుళ త్రయోదశి, ఆదివారము.

6. ఆవుల యెద్దుల జగడము—ఎఱ్ఱయ్యల యుద్ధము...ఫాల్గుణ బహుళ చతుర్దశి, సోమవారము.

7. కాటమరాజు × నల్లసిద్ధి యుద్ధము
పద్మ రాఘవుడు × చింకర్ల భీమన్న యుద్ధము } ...ఫాల్గుణ బహుళ అమావాస్య, మంగళవారము.

ఈ విధముగా మొత్తము ఈ యెఱ్ఱగడ్డపాటి పోట్లాట అంతయును చిత్రభాను సంవత్సరమున మాఘబహుళ చతుర్దశి సోమవారమునాడు ప్రారంభమై, ఫాల్గుణ బహుళ అమావాస్య మంగళవారమునాడు అంతమైనదని చెప్పవచ్చును. అనగా ఈ యుద్ధము సుమారు ఒక మాసము జరగినదని చెప్పవలెను. కాని యిందులో యథార్థముగా యుద్ధము జరిగినది ఎనిమిది దినములు మాత్రమే. ఖడ్గతిక్కన బ్రహ్మ రుద్రయ్యల యుద్ధమునకును—చల్లవారు కొమరసిద్ధి కస్తూరి సిద్ధులతో పోరుటకును మధ్య సుమారు ఇరువదియైదు దినముల వ్యవధాన మున్నది. ఈ వ్యవధానమున నల్లసిద్ధిరాజు బహుళ సైన్యములను సమీకరించు కొని యుండును.

ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలో యాదవులు గెలిచిరి. వారి గెలుపునకు హరిహరులు మెచ్చి పుష్ప వర్షము కురిపించిరి. మంతి పల్లికొండ, ముమ్మయ్య పోచయ్యలను బిలచి, రణవార్త నెరిఁగింప వలసినదిగా కాశిలోనున్న భక్తిరన్న కడకు పంపెను. కాటమరాజు పగ మిగులకుండ పగ తీర్చుకొనెను. ఇట యాదవులు చేసిన యుద్ధమంతయు సమీక్షింపబడినది. (చూ. కాటమరాజుకథ, పుటలు 152,153). కాటమరాజు పాలేటి గంగకు పగవాని శిరసు 'పాదకానుక' వెట్టి, కాశినుండి భక్తిరన్న వచ్చువఱకును రణభూమిని కాపాడుమని కోరెను. గంగ, తన తమ్ముడగు పోతురాజుతో గలసి, రణభూమిలోని శవములు క్రుళ్ళిపోకుండ,

కాకుల గద్దల పాలుగాకుండ కాపాడుకుండెను. ఇంతటితో "ఎఱ్ఱగద్దపాటి పోట్లాట" అను సుదీర్ఘ వీరగాథ సమాప్తమగును. దీని తరువాత, దొనకొండలో నుండి ఉన్నలకై ఆందోళనము చెందు 'అగుమంచి కథ', బాలరాజులవలన సోదరుల మరణవార్తను విని, కాకుండి తిరిగి వచ్చిన 'భక్తిరన్న కథ' వచ్చును.

## 20. అగుమంచి కథ

అగుమంచి పోలురాజు పుత్రుడు. అయితమరాజునకు చెల్లెలు. కొమరమ్మ పుత్రుడగు పుత్తమరాజు భార్య. కాటమరాజు, కటియావులరాజు భట్టావులరాజు, ఎఱ్ఱయ్య, భక్తిరన్న, అయితమరాజు, ముమ్మయ్య మున్నగు అన్న లందరును ఈమెను మిక్కిలి గారాబముతో చూచుచుందురు. కథా ప్రారంభమున కవి యీమెను గూర్చి యిట్లు చెప్పను :

"భక్తుని చెల్లెలు భామలోను
వుత్తమురాలు అగుమంచి పుత్తడిబొమ్మ
కాటమరాజుకు ఘనమైన చెల్లెలు
మేటి గుణములతోను మెలగు అగుమంచి
అయితన్న చెల్లెలు ఆణిముత్యపు బొమ్మ
భట్టావులరాజుకు బాగైన చెల్లెలు
చుట్టాల సురభియా సుందరి అగుమంచి
కరియావుల రాజుకు గాంభీర్యపు చెల్లెలు
మరియూచ గలిగిన మగుప అగుమంచి
ఎరనన్న చెల్లెలు హేమంపుబొమ్మ
ముమ్మన్న చెల్లెలు ముద్దు రాచిలుక
కొమ్మలలోకెల్ల పూగొమ్మ అగుమంచి
వీరన్న చెల్లెలు పృథివిలోపలను
పొందుగా నిల్లాలు పుత్తమ రాజుకు
కుందనపు బొమ్మ తుంసతి అగుమంచి"[84]

---

[84] పెద్దకంటిపల్లె శాసనప్రతి గ్రంథము, ఆకు 2.

యాదవ కాంతలందరిలోను అగమంచి గొప్ప సౌందర్యవతి. ఆడువారిలో కెల్ల అగుమంచితీరు, మొగవారిలోకెల్ల ముమ్మయ్యతీరు" అని వాడుక. సింహాద్రి రాజు కూతురు చిట్టినూక సహగామనము చేయగా ఆమె పుత్రుడగు పోచయ్యను ఆమె పెంచి పెద్ద చేసినది. అగుమంచికే 'అక్క-న్న' అను నామాంతర మున్నది

అగుమంచి అన్నలందరును ఎఱ్ఱగడ్డపాటి యుద్ధమునకే పోయిరి. ఆమె ధనముకొండలో నున్నది. పావురములచే వార్తల నంపెదమన్న అన్నల నుండి ఏమియు వార్తలు రాలేదు అగుమంచి దిగులు చెందినది. శివరాత్రి వచ్చినది. ఆనాడు అగుమంచి ఉపవాసముండి జంగమార్చన చేయనెంచెను. అత్తయగు కొమరక్క- "శివరాత్రి మనకు పనికిరాదు. నేను ఇదివరలో శివరాత్రి చేయుటచే నా అన్నలందరును రణములో నొరగి పోయినారు" అని హెచ్చరించినది. ఈ సందర్భమున కొమరక్క- తన తండ్రి వలురాజు కథను, అన్నలగు సింహాద్రి రాజు, పెద్దిరాజు, ఎఱనూకరాజు, నలనూకరాజు, పోలురాజుల కథలను అగు. మంచికి చెప్పినది అయినను అగుమంచి తన నిశ్చయమును విడనాడలేదు. శివ రాత్రి చేసి జంగమార్చన చేసినది. మరునాడు అగుమంచి తలంటుకొన దలచెను. తల్లి సిరిదేవి తన కోడండ్ర నొక్క-క్క-రినే పిలిచి, తనకూతురు అగుమంచికి తలంటు పోయుడని కోరును. భక్తిరన్న భార్యయగు నల్లమేడను మొదట కోరును. ఆమె "రాజుల చెల్లెలు రమణి అగుమంచికి, తేజముతో సిరసంట తీరుగా దమ్మ" అనును. అంత సిరిదేవి కాటమరాజు భార్యయగు వీరగంగను కోరును. ఆమె 'అతివ సిరసంట అత్తనే వెరతు' అనెను. ఇట్లే అయితమరాజు భార్య నేతివారి పోతు, భట్టావులరాజు భార్య సూరమ్మ. కటియావులరాజు భార్య నాగమాంబిక, ఎఱ్ఱయ్య భార్య భయ్యమాంబిక, ముమ్మయ్య భార్య చినమల్లు-వీరందరును అగు మంచికి తలంటి పోయుటకు భయపడుదురు.అప్పుడు పోచయ్యభార్య సిరిగిరమ్మను పిలుతురు ఆమె అంగీకరించి, బంగారు గిన్నెతో తలచమురు తెచ్చుచుండగా ద్వారబంధము తగిలి నూనె ఒలుకును. దానిని అశుభముగా దలంతురు. యాదవ కాంతలందరును మరునాడు సాగుమానము చేయవలసియున్నదనియు, ధనము కొండ కాలిపోవుననియు అగుమంచి శకునము చెప్పను. అగుమంచి స్నానమాడిన నీరు పెసలకు నిమ్మలకు పారును. కొమరక్క- మొదలగు స్త్రీలు అది చూచి దుశ్శకునముగా దలంతురు. కొమరక్క-, తన కాలమున గూడ నిట్లే జరగెన నియు, అప్పుడు తన అన్నలేవురును మరణించిరనియు. చెప్పను.

తలంటు పోసి కొనిన అగుమంచి తన అన్నలిచ్చిన ఆభరణములను చీర లను ధరించి అద్దములో జూచుకొనును. ఏమన్న యిచ్చిన వస్తువులు ధరించినను అవి వెలవెల పోయినట్లు కనబడును. అప్పుడామె తన అన్నలకు ఆపద వచ్చెనని తలంచును. తమ కులదైవమగు గంగగుడికి పోయి,బోనములు పేటలు చెల్లించి,తన అన్నల కుశలవార్తలడుగును. గంగ విగ్రహము వెల వెల పోవును. అగుమంచి కోపించి, గంగను దూషించి, యింటికివచ్చి, ఆ రాత్రి నిద్రించును. ఆమె కలలో గంగ కనిపించి, ఆమె అన్నలు పాలేటి యొడ్డున ఎఱ్ఱగడ్డపాడులో కూలిరని తెల్పుటకు కొన్ని సంకేతములు చెప్పును. అగుమంచి ఉలికి పడి మేల్కాంచి, ఆ రాత్రికి రాత్రే తన అత్తింటి నుండి పుట్టింటికేగి, తల్లితోను వదినెలతోను తన స్వప్న వృత్తాంతమును చెప్పును. కాటమరాజు భార్యయగు వీరగంగ, అగుమంచి స్వప్నమున కర్థము చెప్పును. అగుమంచి తన కలను చెప్పచుండగా, వీరగంగ ఆ కలను విప్పచుండెను. ఇట్లు అగుమంచి స్వప్న వృత్తాంతమంతయు వ్యాఖ్యానింప ఐదుసరికి తెల్లవారెను.

ఇంతటితో నాకు లభించిన కథ పూర్తియైనది. ఇట్లున్న యీ కథను వేటూరి ఆనందమూర్తిగారు అసంపూర్ణమని భావించిరి. (వారు 'పరిశోధన' లో ప్రకటించిన అగుమంచి కథకూడ ఈ ఘట్టముతోనే ముగియు చున్నది). కాని యిది సరికాదు. అగుమంచికథ యింతటితో సంపూర్ణమే. నాకు లభించిన తాళపత్ర గ్రంథమున ఈ కథా భాగము తరువాత "అగుమంచి కథ సంపూర్ణము" అని కలదు. తరువాత పాలేటి నుండి జనవదేవుడు వార్తలు తెచ్చుట, అగుమంచి, పాపనూక ఇత్యాది యాదవకాంతలు అగ్నిలో పడుట-కథాంశములు దీని తరువాత వచ్చు 'భక్తిరన్న కథ'లో నుండును.

నేను పైన వివరించిన 'అగుమంచికథ' చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, పెడకంటిపల్లెలో నొక భట్టువాని కడ లభించిన తాళపత్ర గ్రంథములోనిది. ఈ అగుమంచికథకు మదరాసు ప్ర. ప్రా. లి. పు. భాం. న ఒక తాళపత్ర ప్రతియు, (R.No. 884); తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయ లిఖిత పుస్తక భాండాగారమున నొక కాగితపు ప్రతియు (No. 1599) గలవు. మదరాసు ప్రతికి తిరుపతి ప్రతి పునఃప్రతికయే. ఈ మదరాసు ప్రతి నాధా

రముగా జేసికొని వేటూరి ఆనందమూర్తిగారు 1955 లో 'పరిశోధన' 6, 7, 8 సంచికలలో అగుమంచి కథను పరిష్కరించి ప్రకటించిరి. దీనిలో ప్రారంభమున నున్న కాటమరాజు ప్రశస్తి యీ కథకు సంబంధించినది కాదు. ఇందు కథా భాగములో మొదట 950 పాదములు (నాకు లభించిన తాళపత్ర గ్రంథమున ఏడు తాళపత్రములలోని విషయము) లోపించినవి. ఈ లుప్తభాగములో అవతారిక, అగుమంచి సౌందర్య వర్ణన, ఆమె శివరాత్రి నవలంబించుటకు తలపోయుట-అను అంశములున్నవి. (నాకు లభించిన తాళపత్ర గ్రంథమున నివియన్నియు గలవు). నాప్రతిలోని అవతారికను బట్టి దీని రచయిత 'జరుగుపల్లె చెన్నయ్య' అని తెలియుచున్నది. ఇందలి కవిత్వము చాల ప్రశస్తమైనది. అగుమంచి సౌందర్య వర్ణన ప్రబంధ కవిత్వమును మించియున్నది:

"....
నల్లతుమ్మెద బోలు నాతి తన కురులు
అలర చంద్రుని బోలు అతివ నీ ముఖము
మెరుగు టద్దము బోలు మెలత చెక్కిళ్లు
(కాముని చెరకు) విండ్ల గతి నుండు బొమలు
చెలువంపు బేడిసకు సరివచ్చు కనులు
నిండు సంపగి మొగ్గ నెలత నాసికయు
కనకకాంతిని బోలు కాంతదేహంబు
దానిమ్మ విత్తుల తనరు పల్వరుస
తామరతూడులు తరుణి హస్తములు
కనక కలశంబులు కాంతకుచములును
కొదమ సింహము బోలు కోమలి నడుము
నిళ్ల సుడిని బోలు నెరవైన నాభి
అరటిస్తంభము బోలు అతివ పెనుదొడలు
పొట కర్రలనవచ్చు బిగువారు పిక్కలు
చిగురుటాకుల బోలు చెలియ పాదములు

పగడపు మొగ్గలు పాదముల వ్రేళ్లు
నక్షత్రముల బోలు నఖముల తీరు
కామధేనువు బోలు కమలాక్షి మోము
భూదేవి సాక్షిగా పొగడంగ తగును
తరుణి కీర్తి గంధంబు తగు చంద్రబింబ."[85].

## 21. భక్తిరన్న కథ :

ఇది కాటమరాజు కథాచక్రమున చిట్టచివరి కథగా తోచుచున్నది. భక్తిరన్న పోలురాజునకు పెద్ద కొడుకు. ఈశ్వరాంశతో పుట్టిన శివభక్తుడు. ఎఱ్ఱగడ్డ పాడులో యుద్ధము జరగునప్పుడితడు కాశిలో నున్నాడు. ఈ యుద్ధమునకు చాలకాలము ముందుగనే భక్తిరన్న శ్రీశైల పర్వతములో తన తపస్సు చాలించి ధనముకొండకు వచ్చును. పాపనూక యన్నచో నితనికి మిక్కిలి యభిమానము. తల్లి దండ్రులు లేని ఆ పాపనూక నితడు కంటికి రెప్పవలె జూచుకొనువాడు. ఆమెను అగుమంచితో సమముగా జూచుకొనుమని తనతల్లి సిరిదేవితో చెప్పి, యితడు తరమునాటి పెద్దలకు పిండప్రదానము చేయు నుద్దేశముతో కాశికి పోవును. గయలో వలురాజు, సింహాద్రిరాజు, పెద్దిరాజు, ఎఱనూకరాజు, నలనూకరాజు, పోలురాజు మున్నగు వల్లవులకును, వారివారి ప్రధానులగు తిరుమందులకును భక్తిరన్న పేరుపేరున పిండములు వదలుచుండును. అంతలో నాశ్చర్యముగ బాలరాజులు పిండములకై చేతులు చాచుదురు. భక్తిరన్న నిశ్చేష్టుడై "ఇదియేమిఁ" అని అడుగగా, తాము ఎఱ్ఱగడ్డపాటి రణములో మరణించిన విషయమును ఆ ముమ్మయ్య - పోచయ్యలు ఎరిగించుదురు. అంత భక్తిరన్న అచటి మునులను ప్రార్థించి, మేఘ రథమును పొంది, దానిపై ధనముకొండకు వేంచేయును.

పాపనూకను తనతల్లి సిరిదేవి మేడపెట్టినదని తెలిసి భక్తిరన్న మిక్కిలి దుఃఖించును. పాపనూక మేడకు కాశితీర్థమును ప్రసాదమును పంపించును. తల్లి సిరిదేవి అతనికి భిక్ష పెట్టగా దానిని తాను భుజింపక, ఎఱ్ఱగడ్డపాడులో కూలిన తన సోదరులకు పిండప్రదానము చేయుటకై కొనిపోవును. పాలేటి నుండి బసవ

---

85. పెదకంటిపల్లె శాసనమాత్ర గ్రంథము, ఆకు 2.

దేవుడు వార్తలు తెచ్చుననియు, అప్పుడు అంతఃపురస్త్రీలందరును అగ్నిప్రవేశము చేయవలసినదనియు ఆజ్ఞాపించి, భక్తిరన్న పాలేటికి పయనమగును. మార్గమధ్యమున మూసినది కడ బసవదేవుడు, రణమున నాటిన గాయములతో భక్తిరన్న కెదురగును. భక్తిరన్న ఎట్టగడ్డపాటికిపోయి, యుద్ధమున మరణించిన తన సోదరులను చూచి దుఃఖించి, వారికి 'కైలాస బండ' కడ పిండప్రదానము చేయును. మంగలిపాడు ఠాణాకు పోయి, అచట పడియున్న బీరిసీని, చెన్నప్పను చూచి, యాదవ వీరులతోపాటు ఆ గోసంగి వీరులకు గూడ 'వీరకత్తులు' చేయించి, జాతరలలో కొల్పులు చేయించెదనని వారితో చెప్పను. ఆ వీరులు తృప్తిగా కన్నులు మూసి కైలాసమేగిరి. తాను కాశినుండి వచ్చువరకును పీనుగులు చెడిపోకుండ రణభూమిని కాచియున్న గంగకు, బలులు బోనములతో నేటేట జాతరులు చేయింతునని ప్రకటించెను.

దొనకొండలో బసవదేవుడు తెచ్చిన వార్తలువిని యాదవ కాంతలందరును కడు దుఃఖించి, చిచ్చురికి, కనకరథములపై కైలాసమేగిరి. ధనముకొండతోని లక్కసిరి మేడలన్నియు కాలి భస్మమైనవి. (ఈ కాలిపోయిన కోటశిథిలములను నేటికిని గంగ దొనకొండలో చూడవచ్చును. యాదవులు నివసించిన పెయ్యల తిప్ప, పాపనూక మేడ యుండిన స్థలము, గంగ గుడి నేటికిని అచట ప్రత్యక్షమగును).

నాకు ఈ భక్తిరన్న కథకు సంబంధించి రెండు తాళపత్ర ప్రతులు, ఒక కాగితపు ప్రతి లభించినవి. కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా కుచ్చికాయలపూడి గ్రామములో నొక తాళపత్ర గ్రంథము. ప్రకాశం జిల్లా, కనిగిరి తాలూకా, వెంగళాపురము[86]లో మరియొక తాళపత్ర గ్రంథము, గుంటూరు జిల్లా తెనాలి తాలూకా యడపూరు గ్రామములో నొక కాగితపు ప్రతి దొరకినవి. ఈ మూడింటను కథ అసమగ్రముగనే యున్నది. తాళపత్ర ప్రతులు రెండింటను, భక్తిరన్న కాశినుండి వచ్చి పాపనూక మేడకు కాశీ తీర్థమును పంపుటతో కథ ఆగిపోయినది. కుచ్చికాయలపూడి ప్రతిలో లేఖకుడు తాను భక్తిరన్న కథ సంపూర్ణముగా వ్రాసినానని చెప్పుకొన్నాడు. ఇదియే సత్యమైనచో నీ భక్తిరన్న కథ తరువాత ఒకటి

---

86. ఈ వేంగళాపురము పంచలింగాల కొండకు దగ్గరలో నున్నది.

రెండు కథలుండి యుండవలెను. 'పాపనూక వలపోత', 'అగుమంచి వలపోత' అను కథలున్నవని కొందరు గాథాకారులు చెప్పుచున్నారు. ఈ రెండు కథలును దీని తరువాతవి కానోపును.

కాని, నేటి గంగ దొసకొండ సమీపమునగల ఎబ్బాలెము గ్రామములో నొక యాదవగాథాకారుని యింటిలో నేనొక తాళపత్ర గ్రంథమును చూచితిని (17-9-1966న) అది భక్తిరన్న కథ. దాని అంత్యమున అగుమంచి మున్నగు యాదవ కాంతలందరును అగ్నిలో పడి మరణించినట్లున్నది. కాపున పై ప్రతులు మూడును అసమగ్రములనియే తలపవలసియున్నది. లేఖకుడు పొరపాటున సంపూర్ణమని వ్రాసియుండును. అయిసను 'పాపనూక వలపోత' 'అగుమంచి వలపోత' అను కథలు లభించువరకును ఏ విషయమును చెప్పలేము. ఎఱ్ఱాలెములో నేను చూచిన భక్తిరన్నకథలో అంత్యమిట్లున్నది: (ఇదియే కాటమరాజు కథా చక్రమునకు భరత వాక్యము కానోపును).

"మంటలు మండెను మిటిపొడపునకు
పంతమున వచ్చేసు దాలరాజుల చెల్లెలు
వచ్చి చంపుడు కట్ట వరుసతో నెక్కెను
హస్తములు మొగిచి అగ్నిదేవునికి
ప్రస్తుతింప దొడగె పాలేటి వీరుల
గగనంబు భూదేవి వలరాజు దలచి
వప్పుగా వరములు వనరంగనిచ్చె
హస్తములు ముకుళించె సభవారి కపుడు
గుప్పున అగుమంచి గుండాన దుమికె
చమురు కుండలు వేసి సఖియలు అడిలిరి
పొగులుచు వెలవెల పోయిరందరును
ఐంగారు కంబాన వరగిన ఐసవన్న యపుడు
మగురు మూర్తుల దలచి ముక్కన్ను దెరిచె
శాషింప ధనకొండ భస్మమై పోయె

లక్క-సిరి కూటాలు రాచలోగిండ్లు
చిచ్చులు తగిలి కాలె సిరిదేవి కూటాలు
కొమరగిరి కూటాలు కొలిమి మంటలై మండె
అగుమంచి కూటాలు అగ్గి తగులబడెను
కాటమన్న నలగంగ కూటాలు కనుకులై మండె
బత్తుని నల్లమేడ భద్రాక్ష కూటాలు
భద్రాక్ష కూటాలు కాలి భస్మంబు లాయె
చిత్తర్వు కూటాలు చిచ్చులు తగిలె
కొల్లారు కూటాలు కొలిమి మంటలై మండె
కైలాసగిరికి కాంతలు పయనమైరి
కనకరథము లెక్కిరి-గోప-కాంతలందరుచు
పాపనూక మేడమీదికి పరమేశ్వరుండు
చిత్రబాణములు శివుడు శీఘ్రమే పంపె
పాపనూక మేడ భగ్గున మండె
పాపనూక అగుమంచి పషిణి రథమెక్కిరి
యెరణప్ప, తల్లప్ప, యేణాక్షి అక్కప్ప,
సిరిదేవి, కొమరక్క, సీతలందరూను
మరివేగ అగ్నిచే పుడిసి రందరును
బత్తుని నల్లమేడ పణతి వీరగంగ
కరియావుల నాగ కాంతలందరును
కనక రథములు ఎక్కి కైలాస మేగిరి
కాంతలు రాగాను కరకంఠకుండు
బత్తినన్న కైలాస బండ కడకుండి
పాలేటి పీరులు ప్రఖ్యాతిగాను
బసువన్నకు దండ ప్రణామము చేసిరి
కరుణతో యాదవులు కైలాన మేగిరి"[87].

---

87. ఎఱ్ఱుకాలెము తాళపత్ర ప్రతి, ఆకులు 43, 44.

దీని చివర "శ్రీముఖ నామసంవత్సరము మోడి కొండప్ప కుమారుడు ముసలయ్య వ్రాసిన భక్తుని కథ" అని యున్నది.

ఈ భక్తిరన్న కథలో 'గౌతమ చాటువ' అనునొక ఉపకథ వచ్చును. ఇది పరశురాముని కథా చక్రములోని 'మట్టిచెట్ల కథ' కానోపును.

యాదవ గాథాకారులు చెప్పుదానిని బట్టియు, ఇతర వీరగాథలలోని ప్రసక్తులను బట్టియు, ఉన్నప్రతిని బట్టియు ఈ కాటమరాజు కథా చక్రమున ఇంకను ఈ క్రింది వీరగాథలున్నవని ఊహించుటకు వీలు కలుగుచున్నది :-

## 22. పాపనూక వలపోత :-

దుష్ట నక్షత్రమున పుట్టినదను భయముచే సిరిదేవియు, అయితమరాజును కాటమరాజు చెల్లెలగు పాపనూకను ధనముకొండ బయట ఏడంతస్తుల మేడకట్టి అందుంచిరి. కాశికి పోయిన భక్తిరన్నకు ఈ విషయము తెలియదు: అతడు కాశి నుండి రాగనే పాపనూకను గురించి తల్లిని ప్రశ్నించును. ఆమెను బొబ్బయట మేడలో నుంచినారని తెలిసికొని మిక్కిలి దుఃఖించును. ఆమెను తోడ్కొని రండని దాదులను పంపును. (ఇంతవరకును తెలిసిన కథయే). ఆ తరువాత పాపనూక వచ్చి, తన్నభిమానించెడి భక్తిరన్నతో యాదవులు చేసిన అపకారమును చెప్పుకొని బిట్టు దుఃఖించియుండును- అదియే 'పాపనూక వలపోత' కావలెను. లేదా, బసవదేవుడు పాలేటి వార్తలు తెచ్చినప్పుడు ఈమె తన అన్నలకై దుఃఖించి యుండును. ఈ రెండవ యూహ కన్న మొదటి యూహయే సముంజసము. ఏలన, ఈమె యాదవులు యుద్ధమున మరణింతురని శపించినది కదా! తానిచ్చిన శాపము ననుసరించి వారు మరణించిరి. అట్టివారికై యీమె వలపోసి యుండునా యని అనుమానము. ఏమైనను ఈ కథను శోధింపవలసియున్నది.

## 23. అగుమంచి వలపోత :-

బసవదేవుడు పాలేటి వార్తలు తేగా, ఈమె తన అన్నల మరణమును విని వారికై మిక్కిలిగా వలపోసియుండును. అన్నలందరును ఈమెను మిక్కిలి అభిమానముతో జూచియుండుటచే, వారికై యీమె కడుంగడు పరితపించి యుండుట సులభముగా నూహింపవచ్చును.

## 24. పల్లికొండ పుట్టుక : -

ఆవుల వలురాజును, అతని మంత్రి తరిముత్తరాజును వేటకు పోయి, దప్పిక కాగా ఒక సరస్సులో నీరు త్రాగ బోయిరి. ఆ సరస్సులో నొక కమలము గిర గిర తిరుగుచుండుటను జూచిరి. పరిశీలింపగా ఆ కమలమున నొక చక్కని బాలుడుండెనట. రాజు, మంత్రి-యిరువురును ఆ బాలుని కొరకై చేతులు చాపిరి. రాజు చేతులలోనికి ఆ బాలుడు వచ్చినచో అతడు రాజగుననియు, మంత్రి చేతులలోనికి వచ్చినచో మంత్రి యగుననియు వారు తీర్మానించుకొనిరి. ఆ బాలుడు మంత్రి చేతులలోనికి వచ్చెను. అందుచే నతడు మంత్రియగునని నిశ్చయించిరి.

వలురాజు ఆ బాలుని తీసికొని పోయి తనకూతురు కొమరక్కకిచ్చి, పెంచుమని చెప్పెను. ఆ బాలుడు పెద్దవాడు కాగా, అతని తెలివి తేటలను జూచి వలురాజు ఆతనిని మంత్రిగా జేసెను. అతడే పల్లికొండ. ఈ పల్లికొండ రఘుపతి విష్ణుమూర్తి అవతారమని యాదవుల నమ్మకము. ఇతడు త్రికాలజ్ఞుడు. యాదవులలో మూడు తరముల వరకును ఇతడే మంత్రి. వలురాజు, పోలురాజు, అయితమరాజు-ఈ మూడు తరములలోను పల్లికొండయే మంత్రి. ఇతడు కొమరక్క పెంపుడు కొడుకగుటచే వలురాజు ఇతనిని మనుమనిగాను, పోలురాజాదుల అల్లునిగాను, కాటమరాజాదులు బావగాను సంబోధింతురు. ఇతని పుట్టుకను దెల్పు పైకథను సేకరింప వలసియున్నది.

## 25. గంగపుట్టుక : -

ఇది కంసుని కథలో కొంత సూచింపబడును. దీనిని గూర్చిన ప్రత్యేక కథ కలదని తెలియుచున్నది. కంసుడు దేవకీ వాసుదేవులను చెరలో నుంచును. దేవకి అష్టమ గర్భమున కృష్ణుడు జన్మింపగా, వసుదేవుడతనిని రేపల్లెకు గొని పోయి, నందునికిచ్చి, కృష్ణమాయవలన ఆ నందునకు పుట్టిన బాలికను దెచ్చి దేవకి ప్రక్కలోనుంచును. కంసుడు వచ్చి దేవకికి అష్టమగర్భమున జన్మించినది. ఆ శిశువని భ్రమించి, ఆమెను నరకుటకై ఆకాశమున కెగుర వేయును. ఆమె పైకె

గిరిపోయి, కంసునితో 'నిన్నుచంపువాడు రేపల్లెలో పుట్టి పెరుగుచున్నాడులే!' అని చెప్పి మాయమగును. అట్లు మాయమైన కృష్ణమాయయే భూలోకమున గంగ నవతరించినది. కృష్ణుడే కాటమరాజుగా నవతరించినాడు. ఈ విధముగానుండు 'గంగపుట్టుక (గంగపుటక)' అను వీరగాథను సహితము సంపాదింపవలసి యున్నది.

## 26. భైరవకురువ యుద్ధము

వేడుక బొంగరాల కథలోను, భక్తిరన్న కథలోను వచ్చిన ప్రసక్తులను బట్టి కాటమరాజు కథాచక్రమున 'భైరవ యుద్ధము' అను వీరగాథ యొకటి ఉండి తీరవలెనని నేనూహించుచున్నాను కజియాపులరాజు బావయు, చిట్టినూక భర్తయునగు కల్లందుల పోలినీడు దీని నాయకుడు. ఈ తిరుమందుల వీరుడు భైరవుని కురువలో జలోధీరుడను వానితో యుద్ధముచేసి మరణించినట్లును, అతని భార్య చిట్టినూక సహగమనము చేసినట్లును, ఈ దంపతులకు పుట్టిన పోచయ్య అను పసికూనను అగుమంచి పెంచసాగెననియు, పై రెండు కథల లోను ప్రసక్తమైనది. వేడుక బొంగరాలకథలో పోచయ్య, మామయగు ముమ్మయ్యతో తన తల్లి దండ్రులను గూర్చి యిట్లు చెప్పును :

''కల్లందుల పోలినేడు రాళ్ళవిడ్డి భైరవుని కురువ దగ్గర
జలోధీరుని జంపి సేనల నరికి
గట్టిగా ఎదురొమ్మున గాయాలు నాటి
చిత్తు చిత్తుగా నరుకులు తగిలిననాడు
అప్పుడు మాతల్లి చిటినూక గుండానికి
సాగుమానము కావలెనని సయ్యన లేచి
పయనమై అప్పుడు పరుగున రాగ
ఏడు నెలల బాలుడయి వుంటిని నేను
వల్లవుల కాంతలు తిరుమందుల కాంతలు శీఘ్రముగ వచ్చిరి
చిటినూక కొల్లు సిరిదామర కొల్లు

పోచయ్యను పెంచుకునేము అని వచ్చిరి
అప్పుడు అగుమంచి అతి త్వరగ వచ్చె
వచ్చిన అగుమంచి చేతికి వయ్యన చిటినూక
అందముగ నిమ్మపండు అగ్నిదేవుని కిచ్చిన చందాన
ఇచ్చెను అగుమంచి చేతికి వయ్యన చిటినూక
మండలాపతితోడ మడిసె గుండమున'88.

భక్తిరన్న కథలో భక్తిరన్న కాశియాత్రకు పోయి, అట గయలో పితృ దేవతలకు పిండప్రదానము చేయుచు, వలురాజు, సింహాద్రిరాజు, పెద్దిరాజు, ఎఱనూకరాజు, నలనూకరాజు, పోలురాజు, బల్లికురువ పీరులు-వీరందరను వారి వారి భార్యలతో, మంత్రులతో, మంత్రుల భార్యలతోసహా తలచి, వారి పేర పిండములు వేయును. చిట్టచివరన, భైరవరాజు కురువ దగ్గర మరణించిన కల్లందుల పోలి నేనిని చిటినూకను దలచి, పిండప్రదానము చేయుచు నాతని కథ నిట్లు చెప్పును:

"రాళ్ళదిడ్డి భయిరవరాజు కురువవద్ద
జలోధీరుని చంపి సేనల నరికి
పోట్లు నాటి కల్లందుల పోలినేడ : చెల్లితివి
నిప్పలలోపల నిలిచి కాలితివి
అప్పా: చిటినూక: నీ అబ్బరపు కొడుకును
చెల్లెండ్లకు వొప్పగించి చిచ్చులో పడితివి
కలకంఠి చిటినూక కాంతరో నీవు
కాశిలో అన్నము గయికొండు మీరు:"89

ఇందలి 'రాళ్ళదిడ్డి' అనునది భైరవరాజు కురువ దగ్గర నున్న ఊరు పేరు కావచ్చును. ఈ కథయున్నదనుటకు వేడుకబొంగరాల కథయు, భక్తి రన్న కథయు గొప్ప సాక్ష్యమిచ్చుచున్నవి. కావున ఈ 'భైరవకురువ యుద్ధ ము'ను గూడ సంపాదింపవలసియున్నది.

---

88. యడపూరు కాగితపు ప్రతి, పుట 18.

89. వెంగళాపురము తాళపత్ర ప్రతి, ఆకు 19.

'బల్లికురువ యుద్ధము', ఈ 'భైరవకురువ యుద్ధము' నొక్కటే యని భ్రమింపరాదు. పీలయన, భక్తిరన్న కథలో బల్లికురువ పీరులను స్మరించిన తరువాతనే, యీ భైరవకురువ పీరుడగు కల్లందుల పోలినేడు ప్రత్యేకముగా చెప్పబడినాడు. కావున రెండును వేరువేరు కథలు. బల్లికురువ పోట్లాట నాకు లభించినది. దాని యితివృత్తమునకును ఈ భైరవకురువ ఇతివృత్తమునకును సంబంధములేదు. బల్లికురువ పోట్లాటలో మరణించిన వారు కల్లందుల పోలినేని తండ్రియగు కల్లందుల మారినేడు (అతని భార్య మారెమ్మ), గోసంగి పీరుడగు మసిలినేడు (అతని భార్య పేరు కూడ మారెమ్మయే - ఈ మసిలినేని కుమారుడే బీరినీడు). ఈ యిరువురు పీరులు ముక్కంటి మనుమలతో పోరాడిరి. భైరవ రాజు కనుములో మరణించినది ఒక్క కల్లందుల పోలినేడు మాత్రమే. ఇతడు కల్లందుల మారినేని కుమారుడు, సింహాద్రిరాజున కల్లుడు, చిట్టినూక భర్త. ఇతని ప్రత్యర్థి జలోధీరుడు. కాబట్టి బల్లికురువ యుద్ధమునకు భైరవ కురువ యుద్ధమునకును సంబంధము లేదనుట స్పష్టము. రెంటింటికిని మధ్య పెక్కు ఏండ్ల అంతరమున్నది.

## 27. కంసుడు కథ లేక విష్ణుభాగవతము :-

దీనిని గూడ యాదవ గాథాకారులు తరచుగా పాడు చుందురు. కాటమ రాజు విష్ణు స్వరూపుడుగా భావింప బడుటచేతను, కంసుని కథలోని 'కృష్ణ మాయ'తో గంగగా నవతరించెనని చెప్పబడుట చేతను, ఈ కథ కూడా కాటమ రాజు కథా చక్రమునకు సంబంధించినదిగా భావింపవచ్చును.

ఈ కథకు నాకు మూడు తాళపత్ర ప్రతులు లభించినవి. చిత్తూరు మండలమున లభించిన రెండు ప్రతులు అసమగ్రములుగా నున్నవి. ప్రకాశము మండలమున దొనకొండ ప్రాంతమున లభించిన ప్రతి సమగ్రముగానున్నది. పోలురాజు కథను రచించిన 'కనకబండి భట్టయ్య' అను కవియే యీ విష్ణు భాగవతమును గూడ రచించెను. ఇతడు కొండయ్య కుమారుడనియు, కన్నెసిరుల గోత్రమువాడనియు అవతారికను బట్టి తెలియుచున్నది.

ఈ వీరగాథ ద్విపదచ్ఛందమున నున్నది. కంసునిపుట్టుక, ఆతని దౌష్ట్యములు, కృష్ణుని జననము, బలరామ కృష్ణులు కంసుని చంపి, తలిదండ్రుల చెరలు బాపి, ప్రజలను కాపాడుట – ఇందు వర్ణింపబడినవి.

ఇట్లు మొత్తముపై కాటమరాజు కథా చక్రమున జ్ఞాతాజ్ఞాతములైన కథలు సుమారు ముప్పదిరెండు కలవని నిస్సంశయముగా జెప్పవచ్చును. ఈ గాథాగానను, ఈ సంప్రదాయములు నశించి పోవక మునుపే, వీనిని సంపాదించి ముద్రించి, తరువాతి తరముల వారికి అందించవలసిన బాధ్యత ప్రతి ఆంధ్రుని పైనను గలదు.

## 25. కాటమరాజు కథలు - వారానువర్తనములు

వీరగాథలకు సాధారణములైన 'వారానువర్తనములు' (Common places) 'కథనఘటకములు' (motifs) మాత్రమేకాక, కాటమరాజు కథలకు ప్రత్యేకమైన కొన్ని వారానువర్తనములు కథనఘటకములు కలవు. ఈ కథల ప్రారంభనలలో సాధారణముగా "శ్రీ జాహ్నవీగంగఁ జిత్తమునఁదలఁచి" అను వాక్యము వచ్చుచుండును. ఆవులను పేరు పేరున పిలుచుట పెక్కు కథలలో గలదు. (పాపనూకకథ, ఆవులమేపు, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట, కంసుడు కథ). పాలు పితుకునప్పుడు 'తొలిచుక్క పొడవంగ దోరావుల బితికి, మలిచుక్క పొడవంగ మైలావుల బితికి' అని వర్ణింపబడుచుండును. సందర్భము వచ్చినప్పుడెల్ల కాటమరాజు వంశవర్ణన చేయబడును. విష్ణువునుండి కాటమరాజు వరకును గల తరములు చెప్పబడును. కాటమరాజు యొక్క ఆలమంద విస్తారమైనదని చెప్పుటకు పదేపదే "కుదురు ఆరామడ, కదులు పన్నెండామడ" అనియు "కుడిరితే ఆరామడ, చెదిరితే పన్నెండామడ" అనియు చెప్పబడుచుండును.

విశేషణ విశేష్యములను పరస్పరము మార్చి, త్రిప్పిచెప్పుట కాటమ రాజు కథలలో ఎక్కువగా కాననగును.

"ఎద్దుల జ్ఞానమ్ము ఎర్రయ్యకు దెల్సు
ఎర్రయ్యజ్ఞానమ్ము ఎద్దులకు దెల్సు" (ఉత్తరాది ఆవులమేపు)
"చుక్కపెయ్య లరువంగ చూడియావుల వేసిరి

చూడియావు లరువంగ చుక్కపెన్యుల వేసిరి
పాడియావు లరువంగ పక్కలేగల వేసిరి
పక్కలేగ లరువంగ పాడియావుల వేసిరి"

(– దక్షిణాది ఆవులమేపు)

"గొడుగుల దప్పించి పడగల నరికిరి
పడగల దప్పించి గొడుగుల నరికిరి"

(– అగుమంచి కథ)

పల్నాటి వీరకథలలో గానవచ్చు వారానువర్తనములు కొన్ని కాటమరాజు కథలలోను గన్పట్టుచున్నవి. పురనిర్మాణ వర్ణన, పల్నాటి వీరకథలలోవలెనే యున్నది. వలురాజు పుత్రులు పంపాద్రి పురమును గట్టించుట, బ్రహ్మనాయడు మాచెర్ల పట్టణమును వీరమేడపిని నిర్మించుటతో పోల్చవచ్చును. దిండ్లు తివాశీలు, జముఖాణములు పరపించి రాజసభ సమావేశమగుట; 'కాశమీదను కాశ హాను మంతకాశ, హానుమంత కాశపై రేమంతముళ్లు' అనువర్ణనము; 'బ్రాహ్మణులు దీవింప భట్లు పొగడంగ' అనునది పల్నాటి కథలలోని వారానువర్తనముల వంటివే.

గంగవర్ణన కాటమరాజు కథలన్నింటను ఒకే విధముగా నున్నది. పండ్రెండు చేతుల భాగీరథి గంగ, పండ్రెండు భద్రాయుధములతో భయంకరముగా వర్ణింపబడును.

"పన్నెండు చేతుల భద్రాయుధములు
పగరాజు మర్దించు పమఱు వకచేత
అసురుల మర్దించు అంబు వకచేత
దుష్టుల మర్దించు దుడ్డు వకచేత
శూలము వకచేత సింగి బొకచేత
కరవాల మొకచేత కత్తి వకచేత
శంఖము వకచేత చక్రమొకచేత
విల్లంబు లొకచేత పిఱె వకచేత

పరశువు శూలధారిణి హరినీలవేణి
విరివిగ జడలన్ని విరబోసికొనియు"

యుద్ధములో యాదవ వీరులు మరణించినప్పుడు ఈ గంగ యాదవ కాంతలకు కలలో ప్రత్యక్షమై కీడును తెలియజేయును. పెద్దిరాజుకథలోను, అగు మంచి కథలోను ఇట్లు జరిగినది.

కరణములచే కమ్మలు వ్రాయించుట, కాలారిచే ఆ కమ్మలు పంపించుట కాటమరాజు కథలలో తరచుగా వచ్చును. ఏ కథలోనైనను కాటమరాజు పద్మ రాఘవునితో పగడ సాలాడుచున్నట్లుగనే వర్ణింపబడుచుండును. ఇది శ్రోతలకు విసుగు కలుగునన్నిసారులు చెప్పబడును.

వీరగాథా కవిత్వములో నొక విచిత్రమగు వారానువర్తనమున్నది. ఒక పని నొక వ్యక్తికి చెప్పగా, ఆతడా పనిని వెంటనే చేసినట్లుగా వీరగాథలలో నుండదు. ఎందరినో యడుగగా, వారందరును తిరస్కరించినట్లును, కడకొక ప్రత్యేక వ్యక్తినడిగినట్లును, అతడాపనిని చేసినట్లును చెప్పబడును. అగుమంచి కథలో ఆమెకు తలంటు పోయవలసివచ్చెను. ఆమె తల్లియగు సిరిదేవి తన కోడండ్ర నందరను వరుసగా నొక్కక్కరినే పిలిచి, అగుమంచికి తలంటవలసి నదిగా కోరును. వారెవ్వరును సమ్మతింపరు. కడకు పోచయ్య భార్యయగు సిరిగిరమ్మ ఆమెకు తలంటుటకు అంగీకరించును. సిరిదేవి పెద్దకోడలిని పిలిచె ననియు, ఆమె అంగీకరింపలేదనియు, రెండవకోడలిని పిలిచెననియు, ఆమెయు నంగీకరింపలేదనియు, ఇట్లే తక్కిన కోడండ్రనైదుగురిని కోరెననియు, వారెవ్వ రును అంగీకరింపకపోగా కడకు సిరిగిరమ్మను కోరెననియు మనము తేల్చిచేయు దుము. వీరగాథాకవి అట్లు వదలడు. సిరిదేవి ఒక్కొక్కరినే పిలుచుట, వారు సమ్మతింపకుండుట మెల్లగా వర్ణింతును. సిరిదేవి కోరుమాటలు, కోడండ్రు తిరస్కరించుమాటలు ఒకే మూసలో పోసినట్లుండును. సిరిదేవి, సిరిగిరమ్మతో కలిపి మొత్తము ఎనమండుగురను ప్రశ్నించినది. ఈ యెనిమిది ప్రశ్నలు ఒకే విధముగానుండును; మొదటి ఏడ్గురు కోడండ్ర జవాబులును ఒకే రీతిగా నుండును. అయినను వీరగాథా కవి పునరుక్తి దోషమునకు వెరవక ఈ సంభాషణలన్నిటిని విపులముగా వర్ణించును. ఇదియొక వారానువర్తనము. ఇట్లే పాపనూక కథలో ని ద్రబోవుచున్నపాపనూకను లేపి తలంటు పోయవలసివచ్చును.అప్పుడు సిరిదేవి

తన కోడండ్ర నందరిని వరుసగా కోరును. అందరును ఒకే రీతిగా తిరస్క-రింతురు. కడకు కాటమరాజుభార్య వీరగంగ ఆ పనికి ఒప్పుకొనును. పల్నాటి వీరకథలలో బాలచంద్రుడు గూడ ఇట్టి పనినే చేయును. సంగ డీలతో యుద్ధమునకు బోవుచు అనపోతును వెనుకకు పంపు నెపముతో, మాంచాల మేడలో తాను మరచిన ముద్దుటుంగరమును తీసికొని రమ్మని వెంటనే అన పోతును కోరడు. మొదట ఒక సంగడీనిని కోరును. అతడంగీకరింపక పోగా మరియొకనిని కోరును. ఇట్లు ఆరుగురు సంగడీలను కోరి, కడకు అనపోతును కోరును. కట్టపదములవంటి లఘువీరగాథలలో గూడ నిట్టి వారానువర్తనము కాననగును.

కాటమరాజు కథలలో చాల తరచుగా వచ్చు మరికొన్ని వారానువర్తనములు :-

(1) 'తరమునాటి పెద్దలు'
(2) 'శ్రీ వీరకల్లుగా చెల్లు'
(3) 'గట్టిగా ఎదురొమ్ముగాయాలునాటి'
(4) 'యదు బలంబులకు ఏట్లు పోట్లాయె'
(5) "ఎదురొమ్ము గాయాలు ఏట్లు పోట్లుబడి,
పగవారి ఆయుధములు భారంబులాయె"
(6) 'అంతట గాయాలు అతిభారమాయె'
(7) 'ఎత్తివచ్చిన బాణాలు ఎదురొమ్ము నాటినాయి
జారివచ్చిన బాణాలు జబ్బలు నాటినాయి'
(8) 'వుక్కుటలుగులమీద వొరిగిరి రాజులు'
(9) 'అన్నలకు తమ్ముడు ఆ పోలురాజు'
(10) 'వలపట పార్శ్వాన వంకిళ్ళు నాటి
దాపట పార్శ్వాన తగిలె నరుకులును'

పైడమ్మ చింత, పంపాద్రి బసవన్న, కల్యాణ కాంతసోమప్ప, కాటమరాజు కుచ్చులడేగ, భాగీరథి గంగ, ఒంటికొమ్ము బొల్లావు, మంద బసవన్న, జంగనూలు, సొగుమానము, బ్రాహ్మణుల జోస్యము, అలుగుల సింహాసనము, విషభోజనము, ఉక్కు-రెక్కల గుఱ్ఱము, బేతాళుని పువ్వులతోట, బేతాళుని బిరుదులు, స్వప్న వృత్తాంత సేతములు, నెత్తురుకోకలు, శకునములు, ఆలమంద, పుల్లరి, పెంపుడు

చిలుక, వ్రాలాకులు, బ్రాహ్మణవీరుడు, బొంగరాలాట, పిండప్రదానము,—మొద లగువవి ఈ కాటమరాజు కథాచక్రములో కొన్ని ప్రధానములగు కథనఘటకములు (Motifs).

## 26. కాటమరాజు కథలు - కొన్ని భాషావిశేషములు :-

1. ఉపమాలంకారములు :-

నెల్లూరి సీమలో మేయుచున్న కాటమరాజు ఆలమందను బోయలు బాణములతో గొట్టిరి. ఆ బాణముల వేట్లతో ఎఱ్ఱగ రక్తము కారుచున్న ఆ తెల్లని ఆవులు ఎట్టి అద్భుతోపమలతో వర్ణింపబడెనో చూడుడు.

''మోదుగలు పూసి బూరుగల మీద వ్రాలినట్లుండెను
బూరుగలు పూసి మోదుగుల మీద వ్రాలినట్లుండెను
నెత్తురు మడుగులు నేల పగిలిన రీతి
కోసారక వేట్లు పడెను గోవులిచ్చట''

( - దక్షిణాది ఆవుల మేపు)

కాటమరాజు కథలలోని మరికొన్ని ఉపమలు :-

''అందంబుగా వెదురాకు చందమున
తిరుమణి తిరుచూర్ణము దిద్దిరి తోడ''
''కందుకంబును బోలె కాంతితో నెగసి.''
''పెక్కు ముంగిసలతో పెద్ద శేషుండు
సాహసంబున పోరు చందాన నావు''
''బాతుపై నెగసేటి భైరవు వలెను.''
''ఏటికి మత్స్యంబు లెదురెక్కినట్టు''
''ప్రతి గింజలవలె పండ్లు దెరచెదవు
నూతిలో గప్పవలె గాతరించేవు''
''ఆకులన్నియుఁబండి యామఱ్ఱి మీద
వడిజేసి సుడిగాలి సుడిసినయపుడు

కారాకు డుల్లిన కైవడితోను"
"కాకరకాయలు కడు పెద్దకాగ
చేదెక్కువవునట్లు చెలగె నీగుణము"
"అందెలఱుండివలె ఆరడికి సైచి"
"మొట్టె గోడిగవలె మిట్టిపడియేవు"

3. దృష్టాంతము :

"కదనంబు కేగిన కాటి గుఱ్ఱాలు
చెదరక జగడంబు సేయంగగలవె"
"నఱ్ఱావుల కదుపు నాఁబోఁతెయైన
గుఱ్ఱంపు పొజుతో గూడంగ గలవె"
"బూరుగు తానెంత పొడుగు బెరిగినను
చందనంబుతో నది సరితూగ గలదె"
"ఎలమి జీలుగు చెట్టదెంతలావైన
నలమేడ కంబాల నాచంగ గలదె"
"పాములు ఖారలు పదినూరులైన
విష్ణు వాహనముతో వివదింప గలవె"
"ఎలమి దూదికొండ లెంత ఘనమైన
అనలంబు నొకయింత అణపంగగలవె"
"మదియించి యున్నట్టి మత్తేభములును
పొదిలి సింహము గూడి పోరంగ గలవె"
"ఉప్పెన కదులునే ఉడుత చప్పుడుకు"
"యతిప్రాసలుండని యాకైత లేల ?
సుతి గూడి నడువని సొగసుపదమేల ?
పతి సూచి మెచ్చని బంటుతనమేల ?
ఇతరులు మెచ్చని యీపెసాధన మేల ?"

3. అప్రస్తుత ప్రశంస :

పిరికివాని బింకమును గూర్చి చెప్పుచు, "ఏకులతో బాకులెంత లేసినను, నాట నోవున అవి నలియును గాక" అని అప్రస్తుత ప్రశంస చేయబడినది.

ఇట్లే రూపకములు, స్వభావోక్తులు, శబ్దాలంకారములు, ఉక్తి వైచిత్రులు పెక్కు గలవు.

4. సామెతలు లేక లోకోక్తులు (Proverbs) :-

'పురజింప గవివాత పులియున్నయట్టు'
'ఏట్నిండి పారగా నెంపలిచెట్టు
పారకుండగ నాచి పట్టంగ గలదె'
'పులి కడుపున గొజ్జె పుట్టు చందమున'
'గొల్లమీద పుల్లరి గోగుమీద బచ్చలి'
'ఉలవ లెత్తామంచె ఱొళ్లనడిగెదవు'
'ఎద్దు రూపము దప్పి ఏదు రూపమాయె'
'తెడ్డడిగినప్పుడే కొయ్యడిగినట్టు'
'పేదవాని కోపము పెదవుల తీట'
'పేరేమొ లొటపెటల్ పెదవులు మృదువు'
'రక్షించు వారిని రమ్మని పిలిచి
భక్షింప జూచిన పని యింత లేదు'
'బూరె గంపలకాడ పొర్లుదండాలు'
'ళారికకు దెలుపను శాస్త్రమున్నాదె,
'దూరాన బెట్టిన తురాయులదండు
అల కోలపెట్లకు నాగదన్నట్లు'

5. జాతీయములు (Idioms):-

1. చెప్పని ఒక్కపొద్దు = అనాహూతుడై వచ్చుట, గౌరవము లేని పనిచెయుట
'ఊరకే చెప్పని ఒక్కపొద్దనగ'
2. ఉప్పుగల్లుగా చిదుము = చిత్తుగా నోడించు

'కసిమసంగుచు నుప్పుగల్లుగా జదిమె'

9. కవిలె కట్టుము = నోరుమూసికొనుము, మాటాడవలదు
'కట్టుమా నీకవిలె కట్టుమా చాలు'

4. వానలేని పిడుగు=హఠాత్తుగా సంభవించినట్టిది
'వానలేని పిడ్డువలె మీదబడెను'

5. అశ్మశకాంత్రంబు=హస్తిమశకాంతరము = మిక్కిలి భేదమగు, అతుకని, పరస్పర భిన్నమగు
'అశ్మశకాంత్రంబు ఆడితిమాట'

6. ఒడికట్లు పడు=మెలిదిరుగు (?)
'ఒకరిపై బడి యొకరు ఒడికట్లుబడిరి ?

7. గమిడి తీసినట్లు=బాహాటమగు, సులభముగా లభించు, ఆటంకము తొలగిపోవు
'వారి మందకు గమిడి వడిదీసినట్లు'

8. 'ఈగవ్రాలక యుండ, నీలె యిడకుండ' = చెడిపోకుండ, క్రుళ్లిపోకుండ

9. నక్కలే దిక్కగు = చనిపోవు, యుద్ధమున కూలు
'నక్కలే దిక్కాయె నట్టడివిగాదె'

10. ఆయువు నూరేడులగు=చనిపోవు
'ఆయువు నూరేడు లాయెనటంచు'

11. గోరుచుట్టుపై నీలె గ్రుచ్చినట్లు=కష్టము మీద ఇంకను కష్టము వచ్చు.
'గోరుచుట్టుపై నీలె గ్రుచ్చి నట్లాయె'

12. 'పెట్టిన తిరుమణి పేడె త్తకుండ
పూసిన గంధంబు పురి చిట్లకుండ' } = ఏ మాత్రమును అలయకుండ, మిక్కిలి సునాయాసముగా

13. బద్దిగొర్ల జేయు=బలి యిచ్చు
'బద్దిగొర్ల జేతుము భాగీరథికిని'

14. వసపోసినట్లు వదరు = ఎక్కువగా మాటాడు, అతి వాగుడు
'వసపోసినట్లుల వదరేవుగాక'

15. కుడుముల వేట=భోజనము చేయుట
'పోట్లాట కుడుముల వేట్లాట కాదు'

16. కాకి నెపముల నేన్నుఁ=కుంటి సాకులు చెప్పు
'కరువు బడి వచ్చిన కాలమైతేను
కాకి నెపముల నెన్నఁగా దగు మీకు'

17. 'ఎడమచే కుడిచేయి ఎరుగనివాడు' = ఏమియు తెలియనివాడు, యుక్తా యుక్త విచక్షణ లేనివాడు

18. టముకుచేయు = అందరకును దెలియ జెప్పు
'డాకతో మారాజు టముకు సేయంగ'

19. కాకి పారగు=నాశనమగు (?)
'కాకినాడంతయు కాకి పారాయె'

20. 'అదిగోను పులియంచె, అదిగోనుతోక'=గోరంతలు కొండంతలుగా జేయు, భయపడు వారిని మరింత భయపెట్టు

21. చెఱఁగునఁబై డి=ముంగొంగు పసిడి = మన స్వాధీనములో సిద్ధముగా నున్నది.
'చెలికాండ్ల చి త్తము చెఱఁగునఁబై డి'

22. చాటున కెక్కు = ప్రసిద్ధికెక్కు
'సాటున కెక్కిన సభవారి నంపి'

23. కంస బాధలు పెట్టు=విపరీతమగు బాధలు పెట్టు

ఇట్టి జాతీయములెన్నియో కలవు. మచ్చునకు కొన్ని మాత్రము చూపితిని

6. పలుకుబడులు, నుడికారములు, నానుడులు (usages) :-

నాకు లభించిన తాళపత్ర గ్రంథములనుండి కొన్ని మాత్రము చూపుచున్నాను:

1. 'ముత్తాత పగవాణ్ణి మొ త్తివేసితిని
పెద్దిగాఁజు పగవాణ్ణి పెరికి వేసితిని'

2. 'తొలిచుక్క పొడవంగ దోరావుల పితికి
మలిచుక్క పొడవంగ మైలావుల పితికి'

3. 'తరమునాటి పెద్దలు'

4. అళ్లున నవ్వు, గళ్లున నవ్వు, చెక్కిట బాగాలు చెదరంగ నవ్వు,

5. కండ్లజూచు

6. 'అప్పుడు (అయితన్న) ఆడెనొక మాట'

7. 'వలవల కన్నీరు వలపొయ్యసాగె
ముత్యపు కన్నీరు ముక్కంట రాల్చె
పగడపు కన్నీరు పలువరుస జారె
నడుము నక్కున విరిగి నేలకు వరిగె'

8. 'ఎండలకు ఎత్తించె రాజు ఎండిపట్టు గుడార్లు
నీడలకు ఎత్తించె రాజు నీలిపట్టు గుడార్లు
మంచులకు ఎత్తించె రాజు మైనపుజిడ్డి గుడార్లు'

9. 'ఎత్తి వచ్చిన బాణాలు ఎదు రొమ్ము నాటినాయి
జారివచ్చిన బాణాలు జబ్బలు నాటినాయి'

10. 'పగవారి ఆయుధములు భారంబులాయె'

11. 'శ్రీపీరకల్లుగా జెల్లె మా తండ్రి'

12. 'పసిబిడ్డ బాలాది'

13. 'గట్టిగా ఎదు రొమ్ము గాయాలు నాటి'

14. 'ఆ గొర్రు గేయని ఆవులు అరచెను'

15. 'సిరులు మించిన పసిడి పుట్టము గట్టి
చిలుకల రవికె తొడిగి'

16. 'కుదురు ఆరామడ చెదురు పన్నెండా మడ
కదలిన వోయి కామధేనువులు'

17. "చాల బొల్లావులు సంగటావులును
నేల యీనిన రీతి నెల్లూరి యిరుమేల
తెల్ల బొల్లావులు ఒక్క దేముడెరుగు"

18. 'కట్టని చీరెలు గావు ఓయమ్మ
కన్నకిడు పేమియు గాదమ్మ నీది'

19. 'జళిపించి కటార్లు సాహసంబునను
సూర్య సోమ వీథుల జొచ్చి నరుకంగ'

20. "పెదరేమిడి గడ్డి పెద్దావుల పొడుగు
గుఱుగు చెంగలగడ్డి కుర్రలేగల పొడుగు
మళ్లు వక్కిన గడ్డి మనుజుల పొడుగు
చేదుబోదగడ్డి చెట్ల పొడుగు గలదు
గోగడనెడి గడ్డి గొడ్డుటావుల పొడుగు
చిలకవాలు తెగడు చెలికలలో మేపులు
చెలికలలో ఆవులు చెదరి మేయగాను"

## 7. పదజాలము :-

వీర గాథలలో దేశ్యపదములు, వృత్తి పదములు ఎన్నియో కలవు. వీనిలో చాల భాగము నిఘంటువులలోని కెక్కలేదు. కొన్ని శబ్దములను జానపదులు మనముపయోగించెడి అర్థములోగాక వేరగు నర్థముతో నుపయోగించుచున్నారు. కొన్నింటికి అర్థము తెలియుటలేదు. అట్టి పదములు కాటమరాజు కథలనుండి కొన్ని ఈ దిగువ నిచ్చుచున్నాను.

(i) అపూర్వ పదములు :

కాలారి = కాలరి (దూత)
కాటార్లు = కటార్లు
ఖాన = చాల (ఖానాపఖానలు = మిక్కిలి ఎక్కువ)
ఆగ్రుడై = ఆగ్రహియై
హాగ్రులై = ఆగ్రహాలై
ఏక పొగడుచు = నిరంతరము పొగడుచు
గండపెండెములు = గండపెండేరములు
వలపక్షము = పక్షపాతము
అచ్చాళి మూక = జంజాటము లేని సైన్యము

గమీడి—ద్వారము

ఆళువరికట్ట=వప్రము

పలపోత = దుఃఖము

చంవుడుకట్ట=సహగమనము చేయునప్పుడు గుండములో దుము
కుటకు వీలగు ఎత్తయిన దిబ్బ

సాగుమానము=సహగమనము

అడియారాలు=అడియాలములు=గురుతులు, చిహ్నములు

పషిజి=పసిడి

బాగాలు=వక్కలు

రాగిడిలు, గణిడీలు, చిల్సిపెలు, మెండ్యెంబు (మేడ్యంబు), తరిమళ్ళబడి, తండారి, సారసత్తు, సిరికళలు, కంపటీలు (కంపటులు), పసినంబు, తుదిపదము, గూఖ జంకులు, వడసార, తలపొలము, కైరగాండ్లు, కూతుపంతాలు, కమికెము, కరపట్నాలు, అవుగుళాలు, గముకులు, పందువలు, పయితల్లి, కోరుదల, సోకెత్తు యంబెట్టవు, దామెన, ఆరాళ్ళములు, కలనావి, కోరితము, అల్లటి – ఇత్యాది శబ్ద ములకు అర్థములను కనుగొనవలెను.

(ii) వైరి సమాసములు :

పాదకానుక, కనకపొడి, ఘనగుంపు, పీరజడ, రత్నకడియాలు, ఘనవాల కనకపువ్వులదట్టి – మొదలగునవి

(iii) వ్యావహారికపదములు—వ్యాకరణాంశములు :

వీరగాథలలో జానపదుల ఉచ్చారణను బట్టియే సంధికార్యములు జరగు చుండును. పదాది వకారములోని హల్లునుచ్చరింపకుండుట (ఆడు, ఈడు, ఇను, ఏడి, ఈర్లు); వకారములేనిచోట వకారమునుచ్చరించుట(వెండ, వితడు, వొరిగి); 'వచ్చు'ను 'ఒచ్చు'గా పల్కుట; క్త్వార్థంబైన యిత్తునకు సంధిచేయుట (మెరసి + అడు=మెరసాడు, దాగి + ఉండు=దాగుండు మొ।।); కర్మధారయంబులందుత్తునకచ్చుపరంబగునపుడు టుగాగమము రాకపోవుట; 'నుండి' అనుటకు 'నుంచి' అనుట; 'అవతారము'ను 'అవుతార'మనుట; 'శ్రీలు' అనుటకు 'శ్రీలం' అనుట;

'సృష్టి'ని 'శ్రిష్టి' అనుట షష్ఠి కు వర్ణమునకు ముందు నగాగమము రాకుండుట; (కాటమరాజుకు గాయాలునాటె); 'మగడు' శబ్దమును 'మొగుడు'గా నుచ్చరించుట—; 'మూస్తు, పోయిస్తే, చేస్తిమంట్రి,' మొదలగు వ్యావహారిక రూపములు హెచ్చుగా వాడుట; 'వస్తువులు' అను పదములో ప్రథమావిభక్తి ప్రత్యయమును వ్యాకరణ విరుద్ధముగా లోపింపజేయుట (వస్తులు), 'ఎదలు' అను శబ్దములో లేని ప్రథమా విభక్తి ప్రవేశపెట్టుట (ఎడపక పగతుర ఎదములు పగుల) మొదలగు విశేషములనేకములు కాటమరాజు కథల భాషలో కాననగును.

(iv) అన్యదేశ్యములు :

చీట్లు (చిఠ్ఠి), వజ్రీలు (వజీర్), ముస్తీదు (ముస్తఈద్), సరదార్లు (సర్దార్), పౌరాలు, జముఖానంబు, నాడాలు, అవుదాలు (హౌదా), పౌజులు (ఫౌజ్), తాకీదు, కవులు, బాకీ, దిలాస, ఆర్కాతు, జవాబు, తురాయి, తురుపు, పేజీబు, బందె, పల్లటి (పల్టీ), మొదమాదు (మోతెమద్), జండ (ఝండా) — ఇత్యాది అన్య దేశ్యపదములు కూడకొన్ని కనబడుచున్నవి.[90] కాని పల్నాటి వీరగాథలు, కాటమరాజు కథలు ప్రాచీనములగు వీరగాథలగుటచే మొత్తముపై వీనిలో అన్య దేశ్యములు తక్కువయనియే చెప్పవలెను.

27. కాటమరాజు కథలు — ఛందస్సు :—

పల్నాటి వీరకథలలో ఎక్కువభాగము మంజరీ ద్విపదలో నుండగా, కాటమరాజుకథలలో ఎక్కువ భాగము ద్విపదలో నున్నవి. ఈ వీరగాథలలోని ద్విపద పాల్కురికి సోమనాథాదుల ద్విపదకంటె భిన్నమైనదని పూర్వము నిరూపించితిని (చూ. పీఠిక—1). ఇందు గణములలోని మాత్రలు 5+5+5+3

---

90. కాటమరాజు కథలలో "ఘనముగా జలజైను గడు చంద్రికలను" అను వాక్యములోని 'జలజైను' శబ్దమును 'Gelatine' అను ఆంగ్ల శబ్ద భవముగా డా॥ బి. రామరాజుగారు అనుమానించుచున్నారు. (చూ. తెలుగు జానపద గేయ సాహిత్యము, పుట 666).

గానుండును. 'భ', 'నల' అను ఇంద్రగణములకు కూడ ఒక లఘువును చేర్చి అయిదు మాత్రల గణములుగా మార్చివేయుదురు. (దీనిని 'వీరగాథా ద్విపద' అనవచ్చును).

(భల)
"పలగంగ తెరచీర **భక్తులకు** మొక్కి-
(భల) (నలల)
సరవితో **వాయగల చదువగల** యట్టి" (పంపాద్రి కథ)

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పరిష్కరించిన కాటమరాజు కథలో ప్రధాన భాగము మంజరిలోనున్నది. అనుబంధములు ద్విపదలో నున్నవి. మంజరిలో నున్న కథలలో గూడ ప్రారంభమున అవతారికాభాగమును ద్విపదలో రచించుట పరిపాటి. ఈ ప్రారంభమును జూచి దానిని ద్విపదగా భ్రమింపరాదు. గంగుల పినయెల్లయ్య కూడ తన కథావతరణిక ద్విపదలోనే అందుకొనినాడు:

"శ్రీ జాహ్నవీ గంగఁ జిత్తమునఁ దలచి
రాజితంబుగ విఘ్నరాజుకు మ్రొక్కి-
కమలేశుఁ గీర్తించి కమలాప్తుఁదలఁచి
కరి చర్మధరుడైన ఘనునిఁ బ్రార్థించి
చవుషష్టి విద్యా విశారదుల నెంచి
కవివర్యులకు నమస్కారంబు సేసి"

ఇందలి రెండవ ద్విపదలోనే ప్రాసభంగమైనది. ఈ యవతరణికను విడచి, కథలోనికి రాగా, మంజరియే సర్వత్ర గోచరించును:

"ఎలమి వైరంబున్న యెఱ్ఱగడ్డపాట
బల్లవరాజుతోఁ బగవచ్చె ననుచు
వీరగంగమ ముందు వీరులై మేము
పగఱతోఁ బోరాడి పగదీర్తుమనుచు
శ్రీకరంబై నట్టి సృష్టిలోపలను
కాటమరాజను వాఁడు ఘనపుణ్యపురుఁడు"

ఈ గ్రంథమున అనుబంధములుగా నీయబడిన భట్టురాయబారము, కోట పాటి తాటివృక్షం తెచ్చేకథ, ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట-అను మూడు కథలును ద్విపదలోనే కలవు. ఆరాధ్యుల పిచ్చయ్య గారు ప్రకటించిన 'వలురాజు చరిత్రము, పోలురాజు చరిత్ర, బల్లికురువ యుద్ధము'- అను కథలు కూడ ద్విపదలోనేకలవు

నాకు లభించిన తాళపత్రగ్రంథములలో ద్విపదలోనున్నకాటమరాజుకథలు: 'ఆవుల వలురాజు కథ, పంపాద్రికథ (దొనకొండప్రతి), పోలురాజు కథ (ఎఱ్ఱ బాలెం ప్రతి), బల్లికురువ పోట్లాట, కాటమరాజుకు పట్నం కట్టిన కథ, పాపనూక కథ (కుచ్చికాయలపూడి ప్రతి), ఉత్తరాది ఆవుల మేపు (దొనకొండప్రతి), పాలేటికథ, ఎఱ్ఱయ్య తరకవాదము, వేడుక బొంగరాల కథ, అగుమంచికథ భక్తిరన్న కథ', ఇక మంజరీ ద్విపదలోనున్న కాటమరాజు కథలు: 'పంపాద్రి కథ (కుచ్చికాయలపూడి ప్రతి), పెద్దిరాజు కథ, కాటమరాజు యుద్ధము- ప్రథమ కాండము లేక కాటమరాజు ఆర్డపెంట యుద్ధము, పోలురాజు కథ (కంకణంపాడు ప్రతి), కఱియావుల రాజు కథ, పాపనూక కథ (పెడకంటిపల్లె ప్రతి), ఉత్తరాది ఆవులమేపు (ఎడవూరు ప్రతి), గంగ-కాటమరాజు తరకవాదము, దక్షిణాది ఆవులమేపు, చల్లవారి జగడము, బొల్లావు జగడము'.

కాటమరాజు కథలలో బహుళముగా కాననగు ద్విపదలకు **ఉదాహరణములు** :

(i) "వల్లురాజు మొదలైన వరుస పెద్దలును
చెల్లిరి యలమంచి స్థిరముగా వారు
వారు చెల్లిన వెనుక వారి కుమాళ్లు
చేరి విచారము చేసిరందరును
పెద్దలు ఇచ్చోట పేరున చెల్ల
వద్దిక తా యలమంచి వమ్మదు తమకు
ఏటికి యలమంచి ఏమి నిత్యంబు
వాటముగ పంపాద్రి వచ్చిరి వారు"

—పంపాద్రికథ (దొనకొండప్రతి)

(ii) "ధనకొండలోపల తగవేడ్క-తోను
పనివడి కంతసరి బాలలిద్దరును
బొంగరాలాడిన పూనిక వినుడి
సంగతి చెప్పెదను శ్రవణానందముగ"

—వేటుక బొంగరాల కథ

(iii) "శ్రీకంతు మదిలోన చెలగి నుతియించి
చేకొని శ్రీహరిని చిత్తాన దలచి
పంకజగర్భునకు ప్రణమిల్లి మ్రొక్కి-
పొంకముగ శారదను బుద్ధిలో దలచి"

—భక్తిరన్నకథ

కాటమరాజు కథలలో సక్రుత్తుగా కాననగు మంజరి ద్విపదలకు ఉదాహరణములు:—

(i) అల్లుడ పల్లికొండ! అన్న సింహాద్రి
వన్నెగల తమ్ములార వసుధేశులార
ఎన్నడు నామాట కెదురాడలేదు
సోమప్ప కల్యాణము చూడరమ్మనెను
వచ్చిన సంతాన మిత్తునని పలికె"

—పెద్దిరాజు కథ (కుచ్చికాయలపూడిప్రతి)

(ii) "భోరున ఆ చల్ల భూనాథసుతులు
తమవంతు పగవార్ని ధాత్రిపైగూల్చి
అంచితముగ వారేగు దన్నదమ్ములును
పల్లవరాజుల బలములు ద్రుంచి"

—చల్లవారి జగడము

(iii) "శ్రీమతై బీరవ్వ యుతిమి తాఁ జూచి
చేతి ఘట్టకత్తి చెలఁగి జళిపించె

scanned by

తక్కు తకుక్కున మెఱసెఁ దందర కుడువ
బాతుపై నెగసేటి భైరవు వలెను"

—బీరినీడు యుద్ధము

తరతరములనుండి పాడుటవలన కాబోలు ఈ కాటమరాజు కథలలో కొన్ని ద్విపదపాదములు మంజరీద్విపదపాదములు శైథిల్యమునొంది ఖండగతిగా (5 + 5 + 5 + 5) గా మారిపోయినవి. కటియావులరాజు కథ, పాపనూక కథ, గంగతర్కము, దక్షిణాది ఆవులమేపు (ఱన్నివాడ కథ), బొల్లావు జగడము- అను వీరగాథలలో నిట్టి ఖండగతి కాననగును :

5 5 5 5

"రంగుగా, కరియావు, లారాజు, చరిత్రను,
సంగతిగ, చెప్పేను, శవజానందముగను,
కలియుగభేతాళుడు, కన్నమా, ధీరుండు,
రంపాల, కేశవుడు, రణశూరు, లు ముగ్గురు"

ఇందు క్రిగీతలున్న భాగములలో పదిమాత్రలును ఒకే ఆవృత్తముగా నున్నవి. 5 + 5 గా విడుటలేదు అయినను పాదమున మొత్తము మాత్రలసంఖ్య (20) చెడదు. పాపనూక కథలో ఖండగతి యింతకన్న స్పష్టముగా నున్నది :

ఇచ్చినా, వారిండ్లు, ఇలమీద, క్రుంగునూ,
పుచ్చుకున్న, వారిండ్లు, భూమిమీ, దవెలుసును,
ఎదురిండ్లు, మనవయ్య, ఏకపుణి, కెలపాపకు,
విధి ఆమిశ, తో పుట్టె, వినవయ్య, చెల్లెలూ.

ఇందు 'పుచ్చుకున్న' 'కెలపాపకు' ఆను ఆవృత్తములలో ఆరేసి మాత్రలున్నను, ఇవి పాడుటలో అయిదు మాత్రలుగనే ఉచ్చరింపబడును.

కొన్ని కథలలో ఈ శైథిల్యము మరింత ముదిరిపోయి, లయాత్మక వచనఖులా యనునంతగా రూపరియున్నవి. చిత్తూరు మండలమున చంద్రగిరి తాలూకా

పెడకంటి పల్లెలో నాకు లభించిన కటియావులరాజుకథ తాళపత్ర గ్రంథములో నిట్టి లయాత్మక వచనములు కాననగును. కటియావులరాజునకును పల్లికొండ కును జరిగిన సంభాషణము :

"ఎన్ని దినములు చూతు బావ ? ఎన్ని గడియలు చూతు :
మూడు దినములు చూడు మరిది : మూడు గడియలు చూడు :
అయిదు దినములు చూడు మరిది : అయిదు గడియలు చూడు
మూడు దినములు చూడనె బావ : మూడు గడియలు చూతుగాని
అయిదు దినములు చూడనె బావ : అయిదు గడియలు చూతుగాని"

దక్షిణాది ఆవులమేపు (జన్నివాడ కథ)లోని శైథిల్యము చూడుడు :

"భూమిలో రాజులంతా పుల్లరికిత్తురుగాని
నీరున బుట్టిన పూరెల్ల ఇవ్వ నీతమా తమకు
ఆ ఖర్ముడిచ్చిన నా కవుళ్లు కాలవేసి భూమిని
పాడుచేసి పోదామనిరి పాకనాటి ప్రజలు"

గంగతర్కము (గంగ-కాటమరాజు తరకవాదము) కథలో గూడ నిట్టి శైథిల్యము కాననగును :

"శ్రీరాజాధిరాజు రాజు కాటమరాజు
దక్షిణాదికి ఆవుల తోలించుకోని
బలువైన సంపదలు వచ్చి పాలేట నిలచి
ఆరునూరు గుత్తి కవ్వములు యాదవులు కొందరు
తరమునాటి గోకులము వచ్చి తాళ్లూరి మిట్టల దిగెను"

పైన తెల్పిన యుదాహరణములలో ఖండగతిలోని పంచమాత్రాకములగు ఆవృత్తముల నడకలేదు. కొన్ని పాదములలో నించుమించుగ ఇరువది మాత్రలు కిట్టుచున్నవి. మరికొన్ని యింకను దీర్ఘముగా సాగియున్నవి.

ఇట్లు మంజరీ ద్విపదపాదములు, ద్విపదపాదములు, ఖండగతిగా మారుట లో మరియొక వింత ఛందస్సు బయటపడుచున్నది. ద్విపద కథలలో అన్ని

పాదములును ఖండగతిగా మారినచో చిక్కులేదు. కాని యిందు కొన్ని మాత్రమే మారి, తక్కినవి మంజరిగానో లేక ద్విపదగానో ఉండిపోవును. అందుచే కథలో కొన్ని తావులందు ఒక ఖండగతి పాదము, ఒక మంజరీ పాదము నుండుట తటస్థించును. అప్పుడది హరిహరీపదముల వరుసగా కన్పట్టును. ఇట్టి విచిత్ర పరిస్థితి పల్నాడులో నాకు లభించిన కఱియావులరాజు కథలో నున్నది. (ఈ కథలో ప్రధానఛందస్సు మంజుతి. మధ్యమధ్య ఖండగతి యున్నది):

వేదాద్రి, నరసింహు, వేడుకతో, సేవించి, (ఖండగతి)
మరలి వో, రుగంటికి, మరిసాగి, పోత, (మంజరి)
తటాకము, లునుమంచి, తరుగు మే, డలుచూచి, (ఖం)
గోపురము, లును ఆట, కూటములు, చూచి, (ఖం)
.....
కొల్లారు, మిద్దెలును, కొలువుకూ, టము చూచి, (ఖం)
చల్లనీ, చి త్తపువు, చవికెలను, చూచి, (మం)
.....
బహుబంతి, కూటములు, భద్రశా, లలుచూచి, (ఖం)
సొంపైన, సూర్యసోమ, పీఠులు, చూచి (మం)

ఇట్లు ఖండగతి పాదము మంజరీ ద్విపదపాదము కలసిన ఛందస్సును 'జంపె వరుస' యందురు. (హరిహరీ పదములన్నియును ఈ జంపెవరుసలోనే యున్నవి). ఈ జంపెవరుసలో మాత్రాగణము లిట్లుండును: $5+5+5+5$, $5+5+5+3$. కొందరు విమర్శకులు దీనినంతయు నొకే పాదముగా భావింతురు. మరికొందరు దీని నొకే పాదములో రెండు భిన్న దళములుగా నూహింతురు. తరువోజలోవలె ఈ పాదమునకంతకును ఒకే యతి పాటింప బడదు. మొదటి దళములో 1-3 గణాద్యక్షరముల కున్న యతికిని, రెండవ దళములో 1-3 గణాద్యక్షరములకున్న యతికిని సంబంధము లేదు. అందుచే నిది యంతయు నొకే పాదముగా భావించుటకన్న, రెండు దళముల కూడికచే

నేర్పడిన పాదముగా దలంచుట యుక్తము. జంపెవరుస యనగా నొక ఖండగతి పాదము, ఒక మంజరీద్విపద పాదము కలియగా నేర్పడినదనుట సమంజసము.

కాటమరాజు కథలలో నిట్లు ఖండగతి, మంజరీద్విపద పాదములు దగ్గరగా నుండి జంపెవరుసలవలె కాన్పించు కథలేకాక, ఈ రెండు పాదములకును ఏక యతిని పాటించిన విచిత్రకథ కూడ నాకు లభించినది. (మొదటి దళమున ఖండ గతి యుండుటచే దీనిని తరువోజ యనుటకు వీలులేదు. రెండును మంజరీ ద్విపద పాదములుగనే యుండి, ఏకయతిని పాటించినచో నప్పుడు 'తరువోజ' యగును). నేను చిత్తూరు మండలమున 'గంగతర్కము' (పాలేటికథ)ను సంపాదించితిని. అందు ప్రారంభమున కొన్ని పంక్తులు లయాత్మక వచనమువలె సాగియున్నను మొత్తముపై ఖండగతియే హెచ్చుగ దోచుచున్నది. కొన్ని పాదములలో మంజరీ ద్విపదయు గోచరించుచున్నది. దగ్గరగానున్న రెండు పాదములకు భిన్నయతిని గాక, ఏకయతిని పాటించుట యిందలి విచిత్రము :

"బొల్లావులు ఎద్దులు — భోగవతి నత్రావులు వొచ్చి
బొమ్మిరెడ్డి పల్లెమిట్టల వారి — బోడావులు దిగెను.
జలతారు గుడార్లు — జగజంపు గొడుగులు
చల్లవారు ఏగురు — సాహసమునులు
సకలాంబరభూషిత — సంపన్నులై వొచ్చి
సాకిరేవు మిట్టలవారి — సలుగుటావులు దిగెను.
కొమరొప్ప రెణభేరి — గోకులము వొచ్చి
కోపులేటిరేవున బసువన్న — గొబ్బున నిలచెను.
ఆరువేల గోపాల్కులు — అందెలు ఎద్దులు
అలవలపాటి రేవున వారి — అందలావులు దిగెను.
మూడువేల షాడావులు — ముద్దుమోము లేగలు
ముస్తీదులై వొచ్చి — ముద్దుపాటి రేవున వారి—
ముచ్చటావులు దిగెను".

పై పంక్తులలో కొన్ని జంపెడరుసల వలె నున్నవి. మరికొన్ని శిథిలత్వము పొచ్చిన ఖండగతికి చిహ్నములుగా నున్నవి. ప్రతి పాదద్వయమునకును ఏక యతి విధిగా నున్నది. పూర్వమిది తరువోజ రూపమునన్నుండి, కాలక్రమమున నిట్లు శిథిలమైనదాయను అనుమానము కూడ వచ్చుచున్నది.

మొత్తముపై కాటమరాజు కథల ఛందస్సులో ద్విపద, మంజరీద్విపద, ఖండగతి పరస్పరము మిశ్రితములగుట కానవచ్చుచున్నది. ద్విపదకన్న మంజరీ ద్విపదయే ఎక్కువగా ఖండగతికి ప్రోవతీసినది.

యతిప్రాసలు :—

వీరగాథలలో యతిప్రాసలు ఇచ్ఛికములే కాని నియతములు కావని చెప్ప వచ్చును. అట్లని యివి పూర్తిగ వర్జింపబడినవని భావింపరాదు, పల్నాటి వీర కథలలోను, కాటమరాజు కథలలోను, హరిహరీ పదములలోను, జంగం కథల లోను యతి సర్వత్ర పాటింపబడినది. శిథిలములైన ద్విపద, మంజరీ ద్విపదలలో గూడ గణములు శిథిలములైనవి కాని, యతిభంగము కాలేదు. ఉదాహరణమునకు పెద్దిరాజు కథలోని ఈ క్రింది పాదములు చూడుడు :

"తూర్పున ఆ రాజుకు — తుమ్మవృక్షంబు వీడ
పడమట ఆ రాజుకు —ఫాలబ్రహ్మవృక్షంబు నీడ
వుత్తరమున ఆ రాజుకు — వుసిరి వృక్షంబు నీడ
దక్షిణమున ఆ రాజుకు — దానిమ్మ వృక్షంబు నీడ
పాలకాడ ఆ రాజుకు — పసిడి తంగేడు"

ద్విపదలో సాగిన ఆవుల వలురాజు కథలో యతియేకాక ప్రాసకూడ ఎచ్చటను భంగము కాలేదు. పల్నాటి వీరకథలలోను, కాటమరాజు కథలలోను యతిభంగమును వారించుటకై జానపదకవులు అర్థరహితములగు పదములను వ్యవహారిక పదములను వేసి యతిని కిట్టించిన సన్నివేశములును చెక్కుగలవు.

"మాణిక్యముల గద్దెపై – మతడు గూర్చుండె" (అతడు)
"నా తండ్రి నాయుడా : – నతి వేగమునను" (అతి)
"రావించి యిట్టనె – రప్పుడా బ్రహ్మ" (అప్పుడా)

కాటమరాజు కథలు :

"మనిచెప్పె కలభూత మండలాధిపుడు" (అని)
'వలలన్ని చాలుగా–వడ్డుడీ చక్క–' (ఒడ్డుడీ)
'చలరేగి మ్రోగంగ–చొకళింపుచును' (చెలరేగి)
'వైకుంఠమున కయి–వరగి రావేళ' (ఒరగి)
'వల్లెల్ల నేజాలు వడివడి నాచె' (ఒల్లెల్ల)
'వక ఘటంబేసుగులు వడిమావటీలు' (ఒక)
"నిరతంబు సేవించి నిటుమీద జెపుదు" (ఇట)

అఖండయతియు పలుతావులందు ప్రయోగింపబడినది :

1. "... ... ... ... కలభూత గంగురాజేంద్రు
డెలమితో ఖండెమొండెమ్ముల కోట" —(ఆవుల వలురాజు కథ)
2. "నీనిటు నిలువ నిన్నేలినవాడు" — ( ,, )
3. "అడవికాలయ విట్టయలు వున్నచోట
నా డుండ మఱునాడు నడువలేదాయె" (పోలురాజు కథ)

4. "బెబ్బులివలె పెడబొబ్బలిడుకొనుచు
నేతేరగని మసిలి నేయు డిట్లనియె" (బల్లికురువ పోట్లాట)

ఈ వీరగాథలలో కొన్నిచోట్ల యతిభంగమైనట్లు శిష్టులకు గోచరించినను, జానపద పరిభాషలో, వారి యుచ్చారణలో ఆ పదమును పఠిశీలించినచో యతి భంగము కాదు. ఉదాహరణమునకు ఈ క్రింది పాదములను చూడుడు :
"ఇలకీ రి చెన్నొందు వీర శౌర్యంబు" (ఆవుల వలురాజు కథ)

పల్నాటి వీరకథలు :

"ఏవేళ జూచిన వీర ఘోషములు" (ఆవుల వలురాజు కథ)
"విప్ర మాన్యంబులు ఇచ్చు కట్నములు" ( ,, )
"ఇమ్మగ రాజును వియ్యాలవారు" (పోలురాజు కథ)
"ఎన్నగల కంపటము వెంటు బెట్టుకొని" ( ,, )
"ఎక్తువ కావేరి వెట్టి సేయించె" ( ,, )

పై పాదములలో యతిభంగమైనట్లు కన్పట్టుచున్నది. ఇది సరికాదు. పెద్ద అక్షరములున్న పదములను జానపదులావిధముగానుచ్చరింపరు.'వీర'ను'ఈర' అనియు, 'విప్ర'ను'యిప్ర' అనియు 'వియ్యాలవారు'-'ఇయ్యాలవారు', 'వెంట'-'ఎంట', 'వెట్టి'-'ఎట్టి' అనియు పల్కుదురు. అప్పుడు యతిభంగ మెట్లగును ? కావున వీరగాథలలోని యతులు జానపదుల యుచ్చారణానుసారముగ ప్రయోగింపబడుచుండునని చెప్పవలెను. వారి యుచ్చారణదృష్టితోనే వానిని మనము పరిశీలింపవలసియున్నది.

ప్రాస విషయమున గూడ వీరగాథలు లాక్షణిక మర్యాదలను పాటింపవు. ప్రాసపూర్వాక్షర మొక పాదములో దీర్ఘముగా నున్నచో, రెండవ పాదములోను దీర్ఘముగానే యుండవలెనుగాని హ్రస్వముగా నుండరాదు. కాని వీరగాథలలో నొక పాదమున ప్రాసపూర్వాక్షరము దీర్ఘముగాను, రెండవ పాదమున హ్రస్వముగాను నుండుట గలదు. ఆవుల వలురాజు కథలోని ఈ క్రింది యుదాహరణములను చూడుడు:

(i) "నియమంబుతో మ్రొక్కి నిలచి తరువాత
కాయజు శత్రునకు గలిగినయట్టి"
(ii) "దీవెన లిప్పించి తిరుమండ్లుతోను
భవగుణ సంపన్ను బాహు విక్రముడు"

పెక్కుచోట్ల 'ద' కార '' ద కారములకు ప్రాస పాటింపబడినది. (జానపదులు మహాప్రాణము నుచ్చరింపరు కదా :)

"హృదయ పద్మమునందు నుంచి సేవించి
బుధులను గొనియాడి పూర్వ సత్కవుల"

ఆవుల వలురాజు కథలో కొన్ని తావులందు లాక్షణికులు చెప్పిన ద్విప్రాస,త్రిప్రాస పాటింపబడినవి. ఈ ప్రాసలు రెండు పాదములకే పరిమితము కాక నాలుగైదు పాదముల వరకును కొనసాగింపబడి చక్కని రసావిష్కరణము నకు తోడ్పడినవి.

ద్వి పాస : (i) "చేసిరి యాదవ శౌర్య విక్రములు
నేసిరి యాదవు లనేక పీనుగుల
కోసిరి చేతులు గొంతులు కాళ్లు
తోసిరి కలభూత దొరబంధు జనుల"

(ii) "మెట్టిరి క్షత్రియుల మెదడు వెళ్లురక
తట్టిరి చౌడోలి దంతాల పైన
పట్టిరి కడదొలగు పొరుబంటులను
పెట్టిరి సరుదార్ల పేర్లు పదినూర్లు"

త్రిపాస : (i) "పరిపిరి పగవారిపైన బాణాలు
నెరిపిరి యాదవులు నేకటంబుగను"
.....

(ii) "నిలిపిరి ప్రఖ్యాతి నెలయ లోకముల
కలిపిరి చెయ్యి చెయ్యి కయ్యంబులంది
పులిపిరి శిరములు పుచ్చకాయలుగ
మలిపిరి పేర్వేర మన్నె నాయకుల"

ఇట్లు వీరగాథలలో పల్నాటి వీర కథలలోను, కాటమరాజు కథలలోను యతిప్రాసలు బింకముగ పాటింపబడినవని చెప్పవచ్చును. ఒక్క బొబ్బిలి వరుస కథలలో మాత్రము యతిప్రాసలు ఐచ్ఛికములుగా నున్నవని చెప్పకతప్పదు. పదములు జంగం కథలు కూడ యతిప్రాసల విషయమున శ్రద్ధ జూపిన ప్రక్రియలే.

## 28. కాటమరాజు కథలు - గాథాకారులు :

కాటమరాజు కథల నెక్కువగా కొమ్ములవారు పాడుచుందురు. వీరు మాదిగలలో నొక తెగ. కథాస్థానమైన కనిగిరి సీమలో కొమ్ములవారే గాక, గొల్లలలో పూజగొల్లలు కూడ ఈ కథలను పాడుచున్నారు. కందుకూరు తాలూకాలో 'పికిలి వారు' పాడుచున్నారు. వీరును గొల్లలే. విశాఖ పట్టణ మండలమున 'పొడపోతుల వారు' కాటమరాజు కథలను గానము చేయుదురు. వీరి కులము తెలియుట లేదు. రాయలసీమలో భట్టువాళ్లు (మాదిగలు), ఎఱ్ఱ గొల్లలు; తెలంగాణమున ఎఱ్ఱ గొల్లలు, మందుచ్చవారు, బీరన్నల వారు యాదవ కథలను పాడు గాథాకారులు. కనిగిరి సీమలో కాటమరాజు కథలను పాడు పూజగొల్లలను 'యాచకులు' అని పిలుతురు. తెలంగాణమున వీరికి 'తెరచీర భక్తులు' అని పేరు. రాయలసీమలో, ముఖ్యముగా కర్నూలు మండలమున వీరిని 'సుద్దులన్నలు' అందురు. పంపాభారతి కథను రచించిన మల్లయ్యకవి కృత్యవతరణికలో 'తెరచీర భక్తు'లను స్మరించినాడు.

(i) కొమ్ములవారు :-

కొమ్ములవారు గంగదర్శనమునకు చెందిన మాదిగలు. వీరు తాము జాంబవంతుని వంశమువారమని చెప్పుకొందురు. ఈ కొమ్ములవారినే చిత్తూరు మండలమున 'భట్టువారు' అనియు పిలుచుచున్నారు.

కొమ్ములవాడు యాదవులను యాచింతురు. వారి గోత్రములను చెప్పుదురు. కాటమరాజు కథలను, విష్ణుభాగవతమను నామాంతరముగల 'కంసుడు కథ' ను వీరు పాడుచుందురు. ఈ కథలను పాడుటలో వీరణములు, తిత్తి, తాళములు, కొమ్ములు నుపయోగింతురు. తమ వీరగాథా సంపదను కాపాడుచుండిన వారగుటచే యాదవులు వీరిని మిక్కిలిగ అభిమానింతురు. కాటమరాజు కథలన్నియు వీరికడ తాళపత్ర గ్రంథ రూపమునను, ముఖస్థము గను నున్నవి.

గంగ జాతరలలో ఈ కొమ్ములవారు పాల్గొని, గావు పట్టుట, కొమ్మల నూదుట, తానకములు పాడుట, కాటమరాజు కథలు చెప్పుట చేయుదురు 'కాటమ

రాజు సైన్యమున ప్రత్యేకముగా గోసంగి దళమున్నట్లు వీరగాథలలో చెప్ప బడినది. దాని నాయకుడు బీరిసీడు. ఇతడు మాతంగ వీరుడు. ఈతని సంతతి వారే నాటినుండి నేటివరకును ఈ కథలను గానము చేయుచున్నారని నాయూహ. వీరే నేడు 'కొమ్ములవారు' అని పిలువబడుచున్నారు.

పల్నాటి వీరకథలను పాడెడి హక్కు కన్నమదాసు సంతతివారుగా నూహింపబడుచున్న వీరవిద్యావంతుల కున్నట్లే, కాటమరాజు కథలను పాడెడి హక్కు బీరిసీని సంతతివారగు కొమ్ములవారికి మాత్రమే కలదు. నిజమునకు గొల్లలు వీనిని పాడరాదు. పల్నాటి వీరకథలను తెలగలు, కంసాలులు, పిచ్చు కుంట్లు మున్నగువారు పాడుచున్నట్లే, కాటమరాజు కథలను వివిధ శాఖలకు చెందిన యాదవులు పాడుచుండుట జరగుచున్నది. (కొమ్ములవారికి వాక్చుద్ధి తక్కువయను తలంపుతో తాము ఈ గాథాగానమున కుపక్రమించితిమని కొందరు యాదవ గాథాకారులు నాతో చెప్పియున్నారు.)

ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట తరువాత భక్తిరన్న బీరిసీని సంతతి వారగు మాదిగలను బిలిచి, యాదవకథలను లోకమున వ్యాప్తిచేయుటకై అనుమతి నిచ్చెనని చెప్పుదురు. భక్తిరన్న కాశినుండి తనతోపాటు పండ్రెండు మంది శిష్యులను దెచ్చెను. వారందరును యాదవ కథలను వ్యాప్తిచేయుటకే నియోగింప బడిరి. తన శిష్యులతోపాటు కొమ్ములవారును పదపూడవ భాగమునకు అర్హులని భక్తిరన్న నిశ్చయించెనట. కాటమరాజు కథలను చెప్పుచు యాదవుల నాశ్రయించి జీవించవలసినదని భక్తిరన్న కొమ్ములవారితో జెప్పెనట.

ఈ కొమ్ములవారు ఏ యాదవుని యింటిముందు కథ చెప్పినను అతడు వీరిని సన్మానించి తీరవలెను. అట్లు చేయనిచో ఈకొమ్ముల వారు అతని యింటిముందు గుడారు నెత్తుదురు. (ఇదికూడ భక్తిరన్న శాసనమేయట), ఇట్లు గుడారు నెత్తి నప్పటికిని ఆ యింటివారు ఈ కొమ్ములవారిని గౌరవింపనిచో, ఆ గుడారును కూల్చి రండని భక్తిరన్న చెప్పెనట. ఇట్లు ఇంటిముందు గుడారును కూల్చినచో ఆ ఇంటిలోని యాదవులందరును నశించిపోవుదురని భక్తిరన్న శాపమట: కావున కొమ్ములవారిని యాదవులు అత్యంత భక్తి శ్రద్ధలతో నాదరింతురు. ఈ

భక్తి రన్న శాపము మూట యేట్లున్నను, తమ పూర్వుల కథలను కాపాడిన వారగు టచే ఈ కొమ్ములవారిపై యాదవుల కభిమానముండుట సహజముగదా !

కాటమరాజుకథలు పాడు గాథాకారులు బడుగుల అచారమునకు చెందిన వారు. ఈ బడుగుల ఆచారమునకు ఆరు ముఖ్యమైన ఎస్తువులుండవలెను. అవి; 'గుడారు, కొమ్ము, వీరణము. బొల్లావు, వీరద్రాడు, బసవదేవుడు.' వీనిని కొంచెము వివరించెదను.

గుడారు :—

కథను చెప్పెడి ప్రదేశములో గుడ్డలతో పెద్ద గుడారమును వేయుదురు. ఆ గుడారములోపల గోడలకు యాదవుల కులదైవమగు గంగయు, కాటమరాజు కథలలోని ప్రధాన ఘట్టములను రంగులలో చిత్రింపబడిన పెద్ద పెద్ద గుడ్డల నతికింతురు. ఈ గుడ్డలకు 'తెరచీర' లనిపేరు. ఈ తెరచీరలను బట్టియే యీ గాథాకారులకు 'తెరచీర భక్తు' లని పేరు వచ్చినది. తెలంగాణమున పాండవుల వారను గాథాకారులును ఇట్లే కథలలోని ప్రధాన ఘట్టములను చిత్రరూపమున ప్రదర్శించి భారతకథలను పాడుచుందురు. ఇంగ్లండు వంటి విదేశములలో గూడ వీరగాథా గానమున ఈ చిత్రరూప ప్రదర్శనమున్నదని తెలియుచున్నది.

కొమ్ము ;—

ఇత్తడితో చేయబడి వంకరగా పొడవుగానుండు గొట్టమునకు కొమ్ము అనిపేరు. కథాగానమును ప్రారంభించుటకు ముందును, యాదవుల గోత్రనామములను చెప్పునప్పుడును, తానకములను పాడు సమయమందును కొమ్ముల నూదుదురు. ఈ కొమ్ములధ్వని శంఖారావమువలె భయమును గొల్పును.

వీరణములు :—

అంకమ్మ కథలలోను, పల్నాటి వీర కథలలోను ఉపయోగించెడి పంబజోడు వంటివే యీ వీరణములు కూడ. కాని పంబజోడుకును వీనికిని కొంచెము భేదమున్నది. పంబజోడు పెద్దది; శబ్దము చాల యెక్కువ. దీనిమ్రోగంటలుండును. పల్నాటి కథలలో నుపయోగించు పంబజోడును 'పీతజోడు'

cc-0.

అందురు. ఈ కాటమరాజుకథలలో నుపయోగించెడి వీరణములు వీరజోడు కన్న చిన్నవి. శబ్దమును తక్కువయే. పంబజోడువలెనే వీరణములును రెండుండును. ఒకటి వాద్యకారుని తొడలపై అనుకొని యుండును. దీనిపై నాను కొని రెండవది యుండును. మొదటిది శ్రుతి తక్కువ, రెండవది శ్రుతి యెక్కువ. మొదటి వీరణము వేప లేక రేల చెక్కతో చేయబడి యుండును. రెండవది ఇత్తడితో చేయబడును. (పల్నాటి వీరకథలలో నుపయోగించెడి వీరజోడులో రెండును ఇత్తడితో చేయబడినట్టివే). ఈ వీరణములు మానికంత లావున, రెండు జేనల పొడవుండును. పల్నాటి వీరజోడులో మొదటిది యించుమించు వీరణ మంతే యుండును గాని, రెండవది మాత్రము దీనికి రెట్టింపు ప్రమాణమున నుండును. ఈ వీరణములకు మేక లేక జింక చర్మములను ఉపయోగింతురు.

బొల్లావు:—

ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలో పాల్గొన్న ఒంటి కొమ్ము బొల్లావు యొక్క బొమ్మ యిది. దీనిని చెక్కతోగాని, ఇత్తడితో గాని చేయుదురు. తానకములు పాడునప్పుడు, తానకముల వారు దీనిని నెత్తిపై బెట్టుకొని, శివమెత్తి గంతులు వేయుదురు.

వీరభద్రుడు :-

పల్నాటి యుద్ధమున బ్రహ్మనాయడు జరపిన శివనందులకోట యుద్ధములో యాదవులతనికి తోడ్పడిరట. అందుచే నతడు యాదవులకు శివనందులకోట దోపులో లభించిన గుడారు, వీరభద్రుల, గంగ-పోతురాజుల విగ్రహములు బహూకరించెనట. తానకములు పాడునపుడు శివమెత్తి గంతులు వేయువారిని వీరభద్రుళ్ళతో కాళ్ళమీదను చేతులమీదను కొట్టుదురు. ఈ వీరభద్రుల్ల మూడు ముళ్ళతో నుండు బారెడేసి పగ్గములు.

బసవదేవుడు :—

ఎఱ్ఱగడ్డపాడులో యాదవులారగిరను వార్తను దొనకొండకు తెచ్చినవాడు బసవదేవుడు. ఈ బసవదేవుని విగ్రహము కూడ గాతాకారుల కడమండును. దీనిని కూడ పూజింతురు.

గొఱ్ఱకారులు ఈ కాటమరాజు కథలను పాడునప్పుడు వీరణములనేకాక, ప్రతిని నిలువుకొనుటకు తిత్తి, లయకు తాళములను గూడ నుపయోగింతురు. ఇందు ప్రధాన కథకునకు పల్నాటి వీరకథకునకున్నంత వేషముండదు కాని, నిలువుటంగీ, పండ్రెండు మూరల పాగా, కాళ్ళకు గజ్జెలు, నడికట్టు, చేతిలో పిడిగుద్ద మాత్రముండును. గంగతర్కము కథను పాడునప్పుడు ఒకరు గంగ వేషమును, మరియొకరు కాటమరాజు వేషమును వేసికొని, ఎదురెదురుగా నిలుచుండి, చేతిలో కత్తిపట్టుకొని, ఆ కత్తి చివర నొక నిమ్మపండును గ్రుచ్చి కాళ్ళకు గజ్జెలు కట్టుకొని, గంతులువేయుచు, కత్తిని త్రిప్పుచు; గంగ-కాటమ రాజు పరస్పరము వాదించుకొన్నట్లుగా నటింతురు. కడప, కర్నూలు, మండలములలో గంగ తిరునాళ్ళ సమయమున ఈ గంగతర్కము కథను తరచుగా పాడుచుందురు.

ప్రధాన కథకునకు వంతలు ముగ్గురుందురు. వీరిలో నొకడు తిత్తిని పట్టును. రెండవవాడు వీరణములు వాయించును. మూడవవాడు తాళము వేయును. ఈ ముగ్గురిలోను ఇద్దరు కథకుడు చెప్పడానికి 'ఆ' కొట్టుదురు.

(ii) గొల్లసుద్దుల వారు :-

'గొల్లసూక్తులు' అను శబ్దమునుండి 'గొల్లసుద్దులు' అను శబ్దమేర్పడి, కాలక్రమమున నిది కాటమరాజు కథలను పాడెడి ఒక వర్గమునకు పేరుగా మారినది. ఈ గొల్లసుద్దులవారు బడుగుల ఆచారమునకు చెందిన గొల్లలలో ఒక శాఖ. వీరు యాదవులను యాచింతురు. సుద్దులను పాడు గొల్లలగుటచే వీరికి 'సుద్దుల గొల్లలు' అనియు నామాంతరము. రాయలసీమలో వీరిని 'సుద్దులన్నలు' అందురు. నెల్లూరు, ప్రకాశము మండలములలో వీరిని 'యాచకులు' అనియు "తెరచీర భక్తులు" అనియు పిలుతురు. వీరు పూజగొల్లలు. తెలంగాణములో 'ఎట్ట గొల్లలు' ఈ వృత్తిలో నున్నారు. ఈ సుద్దులవారు మేకలను పెంచెదరు.

కాటమరాజు పినతండ్రికుమారుడైన భక్తిరన్న కాశినుండి తనతో పండ్రెండు మంది శిష్యులను తీసికొని వచ్చెననియు, వారిని కాటమరాజు కథ

లను గానము చేయుచు యాదవులను యాచించి బ్రతుకుడని చెప్పెననియు, ఆ శిష్యుల సంతానమే నేటి గొల్లసుద్దుల వారనియు నొక ప్రతీతి. నిజమునకు కాటమరాజు కథలను పాడెడి అధికారము కొమ్ములవారిది. ఈ గొల్లసుద్దులవారు లేదా సుద్దులగొల్లలు కొమ్ములవారి తరువాత ఎన్నదగినవారు మాత్రమే,

కొమ్ములవారివలెనే ఈ గొల్లసుద్దులవారుకూడ పెద్ద గుడారమును వేసి, అందులో కాటమరాజు కథావృత్తాంతములు బొమ్మల రూపములో చిత్రింపబడిన తెరచీరను కట్టి, వీరణములు, కొమ్ములు, తాళములు, తప్పెట మున్నగు వాద్యములతో ఆ గుడారములో కాటమరాజు కథలు పాడుదురు.

అయ్యలరాజు నారాయణామాత్యుడు (క్రీ. శ. 1750) తన 'హంస వింశతి' కావ్యములో సుద్దుల గొల్లలను విపులముగా వర్ణించినాడు (ద్వితీయాశ్వాసములో 87వ పద్యమునుండి 91వ పద్యము వరకును) :

> ''కొమ్ములు వీరణాలు జిగి గుల్కెడు బ్రాతల కృష్ణ లీలలం
> బ్రగ్మ్ము గుడార్లు వీరుడగు కాటమరాజు కథానులాపముల్
> బమ్మిన పుస్తకాలు ముఖపట్టిడి కట్టురుమాలలున్నెట్టా
> సొమ్ములు నామముల్ వెలయు సుద్దుల గొల్లలు వచ్చిరెంతయున్
> (87వ పద్యము)

(iii) పొడపోతుల వారు :-

విశాఖపట్టణ మండలమున యాదవుల గురువులుగా చెప్పబడెడి ఒక ప్రత్యేకమైన తెగయున్నది. వీరిని 'పొడపోతుల వారు' అని పిలుతురు. వీరు కొమ్ములవారి వంటి వాడేమో తెలియదు. యాదవకులమునకు చెందినవారు మాత్రము కారు. వీరు యాచకులును, గురువులును. వీరిని యాదవులు మిక్కిలి గౌరవింతురు.

విశాఖపట్టణ మండలములోనున్న ఈ పొడపోతుల వారు యాదవులకు గోత్రములు చెప్పి, కాటమరాజు కథలను పాడుదురు. వీరికి వాద్యము లేవియు

నుండవు. కాటమరాజు కథలను 'ఆక పదములు'గా పాడుదురు. (వంతలు ఆ కొట్టుచుండగా కథకుడు పాడును.) వీరు యాదవుల ఇండ్లదగ్గర నెలల తరబడి యుండి కాటమరాజు కథలు పాడుదురు.

ఈ పొడపోతుల వారు తూర్పు గోదావరీ మండలములో కూడ సున్నారు.

## 29. గాథాకారుల ప్రార్థనలు :-

కాటమరాజు కథలను పాడు గాథాకారులు మొదట గణనాయకుని ప్రార్థింతురు. పిమ్మట గంగను ప్రార్థింతురు. తరువాత కొన్ని చిల్లర పాటలు పాడుదురు. (ఈ చిల్లర పాటలను వంతలు కూడ పాడుచుందురు). ఇందు సాధారణముగా బొల్లావుపాట, ఏరువగంగ పాట, పాపనూక సువ్విపాట ఉండును. తరువాత ప్రారంభము జరుగును.

మొట్టమొదట చేయు గణపతి ప్రార్థన యీ క్రింది విధముగానుండును:-

గణనాయకా శివ గణనాయకా - గరళాకంధరుడవు గణనాయకా :
హరహరా మహదేవ ,, హరుని కొమారుడవు ,,
శివశివా మహదేవ ,, శివుని కొమారుడవు ,,
బ్రాహ్మణులే నిను గొల్వ గణనాయకా - బ్రహ్మదేముడందురయ్య గణనాయకా
రాజులే నిను గొల్వ ,,, రాయటా రమందురయ్య ,,
కోమట్లే నిను గొల్వ ,, కోటి లాభ మందురయ్య ,,
వెలమలే నిను గొల్వ ,, వేణునాద మందురయ్య ,,
ఎరుకలే నిను గొల్వ ,, కొల్లాపురి యందురయ్య ,, [91]

తరువాత "తొండము నేకదంతమును....." అను పద్యమును, 'తల్లీ నిన్నుదలంచి..."అను పద్యమును పాడుదురు. పిమ్మట గంగప్రార్థన :

వాలు జడలశూలము భాగీరథి గంగా : వై భోగరాణివో భాగీరథిగంగా :
పల్లాజడల శూలము ,, ,, పరమకల్యాణివో ,, ,,
ఎద్దులావులు ఏరుదాటంగ ,, ,, మొద్దులెక్కి మర్లు పిల్చేవు ,, ,,
మర్లవారి మట్టు పెయ్యాను ,, ,, మాటినావు గుంటి మరుగునా ,, ,,

ఇసుక నిప్పులు చేసేవు ,, ,, నీరు మంటలు పెట్టేవు ,, ,, 92

గంగ దొనకొండలో పూజగొల్లలు చేయు గంగప్రార్థన దీనికన్న భిన్నముగా డీర్ఘముగా రసబంధురముగా నున్నది :-

'శ్రీమహాదేవుని శృంగార రాణి
కామితార్థము లిచ్చు కంజాతపాణి
మౌనుల పాలిటి మందారవల్లి
దీనుల పాలిటి దివ్య గీర్వాణి
కొల్హాపురంబున గొలు విచ్చుదేవి
చల్లంగ రక్షించు చంద్రికాదేవి
కనకము గురియించు కనకదుర్గాంబ
శ్రీధనుముకొండలో స్థిరముగానున్న
నీకు మ్రొక్కెదమమ్మ నీరజవేణి :
బ్రహ్మ గవేంద్రుని పాశెంబుతల్లి
సీత నీపుట్టిల్లు శ్రీ పర్వతములు
మగువ నీ పుట్టిల్లు మాల్యవంతములు
తుంగభద్ర వార్ణాసి దోర్దండ నిధులు
గంగాజలనిధులు కలుగని నాళ్ళు
ఎవని మీదుంటివే ఎవని తల మీద
ఉత్తరాదిని పుట్టి ఉంటి మేల్గిరుల
దక్షిణాదిని వెలసి ధనుముకొండను నిలచి
పాలేటి పూజగొను పరమ కల్యాణి
కొమ్మ : లేవమ్మ : ఓ కొమ్మగంగమ్మ :
కొమ్మ : ముగ్గురిగన్న కోమలీ లేవె :

---

91, 92. కృష్ణాజిల్లా, కైకలూరుతాలూకా, పెరిక గూడెములో గుజ్జర్లపూడి మస్తాను అను కొమ్ములవాడు పాడిన ప్రార్థనలు. సేకరణ 21-9-1964

కామధేనువు అరచె గంగమేల్కొ-వె
మేలుకో శాంభవీ ; మేలీయవమ్మ ;
వాక్కి-వ్వవే మాకు ఓ శారదాంబ ;
నీసేవ నే జేతు నీతి మార్గమున
పరసేవ నేనెరుగ పరమ కల్యాణి
నిండు చేతులను పన్నెండాయుధముల
పట్టిన గంగమ్మ పరమకల్యాణి
నీ కథల్ చెప్పంగ నిశ్చయించితిని
వినరయ్య జనులార ; విశదంబుగాను' [93]

ఈ గంగప్రార్థన తరువాత కథ ప్రారంభమగును.

కొందరు గణేశ్వర ప్రార్థనకును గంగ ప్రార్థనకును మధ్య కొన్ని చిల్లర పాటలు పాడుదురు. ఈ పాటలు ముఖ్యముగా గంగదొనకొండ ప్రాంతమందలి గాథా కారుల దగ్గర వినబడుచున్నవి. ఈ క్రిందిది దొనకొండ గంగను గూర్చిన ప్రార్థన :

'నీలిపూవుల చీర నీరేజగంధి
పన్నెండు ఆయుధాల ప్రబలినావమ్మ
వన్నెరో తలకురులు ముడిచినావమ్మ
కన్నెరో ధనకొండ గంగ లేవమ్మ
పుడితివి కనకాద్రి శూముల్లలోను
వస్తివి ఓ గంగ వలగొన్న వమ్మ
వలగొన్న వలగొన్న వలగొన్న వమ్మ
వలగోని పూజలూ వలచినావమ్మ

---

98. ప్రకాశంజిల్లా, దర్శితాలూకా, గంగదొనకొండ గ్రామములో పూజారి బోదయ్య అను పూజగొల్ల పాడిన ప్రార్థన. సేకరణ 12-9-1967.

ఎలయంగ గంగుల ఎల్లయ్యనగరు
ఎలమిసంపదలిచ్చు ఎలమంచి గంగ
రంగుగా దొనకొండ రాయి మల్పించి
కట్టిరి దొనకొండ గంగమ్మ నగరు
చుట్టూరు కొండల్లొ నడుమ దొనకొండ
దొనకొండ వెలసినా దుర్గమ్మయమ్మ
చుట్టూరు ఏరుల్లొ నడుమ పాలేరు
పాలేట వెలసినా పరమ కల్యాణి:''[94]

పైపాటలో గంగుల యెల్లయ్య ప్రసక్తికలదు. కావున ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట రచించిన గంగుల పినయెల్లయ తండ్రి యెల్లయ్యయే పైపాటను రచించెనేమో.

ఏరువగంగపాట (పాలేటి గంగపాట):

''గంగను కొలిచేరూ-ఏరువ
గంగను కొలిచేరూ
ఆకసాన సుళ్ళాడుతురాగా
గంగను కొలిచేరూ-పాలేటి
గంగను కొలిచేరూ
మేఘములోపల మెరుపులు మెరిసిన
గంగను కొలిచేరు-పాలేటి
గంగను కొలిచేరు''[95]

బొల్లావుపాట:

'కనకవాళ్ళ బోటిమీద
[illegible]
[illegible]

ఉద్దాగీరి ముద్దాపసుపు
ఆవుకొచ్చెనూ-బొ
ల్లావు కొచ్చెనూ!'[96]

పాపనూక సువ్విపాట :

'సువ్వి సువ్వనలార! సువ్వన్నలార!
సువ్వన్ని పాపమ్మ పేయన్నపాడు
మచ్చావతారుడే మాయావులన్న
హెచ్చుగా దక్షిణాది ఆవులమేపు
పచ్చోడ్లు నే దంచి పాలెసరుపెట్టి
పాయకా నే జూతు పాలేటిత్రోవ
కట్టమీదంగళ్ళు గంగరేగుల్లు
ఘనమైన గుడిపాడు గంగ పుట్టిల్లు
మొగలి పూతీరమ్మ మొగసాలతీరు
మొగవారిలోకెల్ల ముమ్మయ్య తీరు
ఆవంపు తీరమ్మ అద్దములా తీరు
ఆడవారిలోకెల్ల అగుమంచి తీరు
చేరెడూ చేరెడూ చెవుల పోగుల్లు
చెలువుడు కాటమరాజు చెల్లెల్ని నేను
కాశీకి బొయ్యేటి వో యన్నలార
కాశీకి పడమటా గంటమోగింది
పాటిమీది పుచ్చల్లే పైన దోసల్లే
పెద్దమ్మ పెట్టింది వెలలేనిసొమ్ము
కాకరా పూసింది వెలలేనిపూత
పెద్దమ్మ పెట్టింది వెలలేని సొమ్ము"[97]

---

94, 95, 96, 97. ఈ నాలుగు పాటలను గంగదొనకొండకు చెందిన మోడి గంగులు అను పూజగొల్ల పాడి వినిపించెను. 17-9-1966.

## 30. గంగజాతర లేక గంగ తిరునాళ్ళు :-

యాదవుల కులదైవము గంగ. ఈమె శక్తిస్వరూపిణి. ప్రధాన గ్రామ దేవతలలో నీ గంగ యొకతె.ఆంధ్ర దేశమున అనేక గ్రామములలో ఈ గంగకు దేవాలయములున్నవి. నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, కడప మండలములలో ఈ గంగగుడులు హెచ్చు. ఈ గంగకు ప్రతిసంవత్సరమును గొప్ప యుత్సవములు చేయుదురు. యుత్సవములను 'గంగ జాతరలు' లేక గంగతి రునాళ్ళు' అందురు. ఈ జాతరలలో కాటమరాజు కథలు పాడింతురు; పశువులను పూజింతురు; తానకములు పాడుదురు. రాయలసీమలో ఈ జాతరను 'ఆవుల పబ్బం' అనికూడ పిలుతురు. కర్నూలు మండలమున కోవెలకుంట్ల తాలూకా పెదయమ్మనూరు గ్రామములో కుంమనది యెద్దున ప్రతిసంవత్సరము చైత్రమాసమున గొప్ప గంగజాతర జరుగును. (1966 ఏప్రిల్ 12వ తేదిని ఈ గంగజాతరను నేను చూచి ఆనందించితిని).

(i) దొనకొండ గంగ తిరునాళ్ళు :

ప్రకాశము మండలమున కథాస్థలములైన ధనముకొండ (నేటి గంగ దొనకొండ), పంచలింగాల కొండల యొద్ద గంగదేవళము లున్నవి. ఇవి అతి ప్రాచీనములైనవి. నాటి యాదవులు పూజించిన విగ్రహములివియే. దొనకొండలో చైత్రశుద్ధ దశమి మొదలు తొమ్మిదిరోజులు గంగకు తిరునాళ్ళు జరుపుదురు. ఏడుదినములు గంగకు ఊరేగింపు చేయుదురు. ఎనిమిదవ దినమున సుడులు, బోనములు జరపుదురు. తొమ్మిదవనాటి రాత్రి 'భట్టు రాయబారము కథ'ను పాడింతురు. దొనకొండలో గంగగుడిముందు రెండు అరుగులున్నవి. ఈ యరుగులపై సుద్దులవారు రెండు వర్గములుగా చీలి నిలబడుదురు. ఒక వర్గమువారు కాటమరాజు భట్టులవలెను, రెండవ వర్గమువారు నల్లసిద్ధిరాజు భట్టుల వలెను వ్యవహరించి, పరస్పర నిందలతో రాయబారపు కథ నంతటిని పాడుదురు. ఈ అరుగులను 'రాయబారపు అరుగులు' లేక 'కల్లి అరుగులు' అందురు.

గంగదేవళము ముందు పెద్ద గుడారమును వేయుదురు. దీనిపేరు నందుల గుడారు. ఈ గుడారులో పగటిపూట కాటమరాజు కథలు పాడుచుందురు. ఈ యుత్సవములలో కడపటిదినమున బొల్లావు ప్రతిమను అగుమంచి

బావికడకు తీసికొనివెళ్ళి, అక్కడ మ్రుగ్గువేసి, బొల్లావు నెత్తుకొని, ఆవేశముతో పరుగుపెట్టుచు, కల్లి అరుగుల కడకు వచ్చి, అక్కడ మరల మ్రుగ్గువేసి, షడ్దర్శనములవారిని సెలవడిగి, భట్టు రాయభారము కథను ప్రారంభింతురు.

ఈ దొనకొండ ప్రాంతమున పల్లెలలో నొకవింత సామెతయున్నది. 'దొనకొండ పోయి గంగను కొని తెచ్చుకున్నావు' అనునది. కష్టములనే వ్యక్తి యైనను తనంతతానుగా తెచ్చుకొన్నప్పుడు దీని నుపయోగింతురు. దీని వ్యుత్పత్తి తెలియవచ్చుటలేదు.

(ii) పాలేటి గంగతిరునాళ్ళు :-

కనిగిరి సీమలో పెద అలవలపాడు గ్రామసమీపమున గల ఎఱ్ఱగడ్డపాడు, పంచలింగాలకొండ ప్రాంతమున పాలేటి గంగగుడి కలదు. ఇక్కడ వైశాఖ మాసమున బహుళ పాడ్యమి మొదలు పంచమి వరకును గంగ తిరునాళ్లు జరుగును. ఈ జాతరకు ఆ చుట్టుప్రక్కల ప్రజలందరును కుంకుమ బళ్లతో ప్రభలు కట్టుకొనివచ్చి, యొడ్డున గంగమ్మకును, కాటమరాజువారికిని పశుక్షేమమును గోరి పొంగళ్లు పెట్టుదురు. కొమ్ములవారు పాలేటి యిసుకతిప్పలపై రాత్రివేళ కాటమరాజు కథలు పాడుదురు.

కాటమరాజు ఉత్తరాదినుండి దక్షిణాదికి పోవునప్పుడు ఆతని పశువుల మందను గంగ అడ్డగించిన ప్రదేశము ఇక్కడనే కలదు. ఇక్కడ పాలేటిమధ్య గల యొక పెద్ద గుండురాతిపై గంగ విగ్రహము చెక్కబడియున్నది. దీనిని 'గుంటి గంగమ్మ' అందురు.[98] కాటమరాజు నడ్డగించిన గంగ యీమెయే. ఈ

---

98. దరిసి తాలూకాలోని 'తూర్పు గంగవరము' గ్రామములో వేరొక 'గుంటి గంగ' కలదనియు, అట తిరునాళ్లు విశేషముగా జరుపబడు ననియు, వానికి 'గుంటిగంగ తిరునాళ్లు' అని పేరనియు మిత్రులు శ్రీమాన్ కె రామానుజాచార్యులవారు తెలియజేయుచున్నారు.

గుండుదగ్గరనే భక్తిరన్న యుద్ధానంతరము కాశినుండి వచ్చి యాదవ వీరులకు పిండప్రదానముచేసెను. ఇక్కడనుండియే యాదవులు కైలాసమునకేగుటచే దీనిని 'కైలాసబండ' అని పిలుతురు. దీనిప్రక్కనే గోసంగివీరుడగు బీరిసీని విగ్రహము చెక్కిన రాయి మరియొకటి కలదు. ఈ ప్రాంతమున ఏటిలోనొక రావిచెట్టున్నది. యాదవవీరులు యుద్ధానంతరము తమ కత్తులను పాలేటిలో కడిగి యీ చెట్టుదగ్గర పాతిరని ప్రతీతి. ఈ రావిచెట్టుదగ్గరనే 'భట్టు రాయ బారము' 'భక్తిరన్నకథ' మున్నగునవి పాడుదురు.

పాలేటిగంగ తిరునాళ్ళ గూర్చి వెంగళాపురమునకు చెండిన బొడ్డెబోయిన అయ్యన్న కుమారుడు గంగయ్య అను యాదవ గాథాకారుడు ఈ క్రింది వివరములు నిచ్చినాడు :—

పాడ్యమినాటిరాత్రి పెద అలవలపాడు దగ్గర పాలేటిలోనున్న 'కోసలేటి గంగ' కడకు ప్రజలు తమతమ బొల్లావులను మేళతాళములతో తీసికొనిపోయి, పొంగళ్లు పొంగించి, నివేదనలిచ్చి, వేటలు వేయుదురు. ఆ రాత్రి అక్కడనే గడపెదరు.

విదియనాటి ఉదయమునకు ఎఱ్ఱగడ్డపాడు దగ్గర పాలేటిలోనున్న గుంటి గంగమ్మ కడకు వత్తురు. ఇక్కడ యాదవవీరులకు పిండప్రదానము చేయుదురు. 'బద్దె గొఱ్ఱె'ను నరికి, దాని గుండెకాయనుతీసి, ముక్కలు ముక్కలుగా కోసి, ఒక్కొక్క పిండపు ముద్దలో నొక్కొక్క ముక్క పెట్టుదురు. వచ్చిన ప్రజలకు మాంసము కలిపిన అన్నమును పంచిపెట్టుదురు. తరువాత గుంటిగంగ నుండి పాత గంగగుడి దగ్గరకు వచ్చి (ఇదియును పాలేటిలోనే కలదు) అమ్మవారిని పూజించి, అటనుండి ప్రస్తుతమున్న గంగగుడి[99] కడకు వచ్చి అచ్చట అఖండ

---

99. ప్రస్తుతమున్న గుడి అర్వాచీనమైనది. ప్రాచీనమైన గుడి దీని కుత్తర ముగా నొక ఫర్లాంగు దూరములో పాలేటికిని "రకత కాల్వ" కును మధ్య నుండెడిది. పాలేరు పొంగి అది నాశనమైనదట.

మును వెలిగింతురు. వీదియనాటి రాత్రి పాలేటి యిసుకతిన్నెలపై 'గంగతర్కము' కథ పాడబడును.

తదియనాడు పగలు గంగగుడిదగ్గర సుడిమాను నెత్తుదురు. రాత్రి అమ్మవారి ఉత్సవ విగ్రహము నూరేగింతురు. ఆ రాత్రియంతయు నూరేగింపు జరుగుచునే యుండును. తెల్లవారుసరికి తిరిగి గుడికి వత్తురు.

చవితినాడు 'గావు' చేయుదురు. గావు చేయుట యనగా బలిపశువును నోటితో కొరికిచంపుట. ఇట్లు చంపిన బలిని (మేకపోతును) కొమ్ములవారికిత్తురు. బండ్లు, ప్రభలు మున్నగు నుత్సవమంతయు నీ చవితి రోజుననే జరగును

పంచమినాటి రాత్రి, పాలేటి యిసుకతిన్నెలలోగల గుండురాళ్ళ దగ్గర 'కల్లి రాయబారము' లేక 'భట్టు రాయబారము'కథ పాడుదురు ఈ గుండురాళ్లను "కల్లిగుండ్లు" అందురు. దొనకొండలో అరుగుల నుపయోగించినట్లుగా నిట రాతి గుండ్ల నుపయోగింతురు. అనగా భట్టురాయబారములోని యిరుపక్షములును రెండు రాతిగుండ్లపై నెక్కి వాదించుకొందురు. ఈ కల్లిగుండ్లు గుంటిగంగకు తూర్పుగా నున్నవి.

షష్ఠినాడు వసంతము చల్లుకొనుచు అమ్మవారిని పాలేటిగుడినుండి వెంగళాపురము గ్రామములోనికి తీసికొనిపోవుదురు.

ఈ తిరునాళ్ల సమయమున ప్రాతవడిపోయిన వీరభద్రాళ్లు, శిథిలమైపోయిన తాళపత్ర గ్రంథములు పాలేటిగంగలో పడవేయుట ఆచారము.

చిత్తూరుమండలమున తిరుపతిలో గూడ గంగజాతర మహా వైభవముగా జరుపబడును. కాని యిక్కడ కాటమరాజుకథలు పాడబడకపోవుట విచారకరము.

## 31. ఆవుల పరుపు - తానకములు :

రాయలసీమలో గంగతిరునాళ్ళ సమయమున ఆవులకు పొంగళ్లు పెట్టుట, అలంకరించుట, ఎద్దులతో బరువులులాగు పందెములు వేయుట, మొదలగు వేడు

కలు జరగుచుండును. అందువలననే యీ గంగజాతరకు "ఆవుల పబ్బ" మని పేరు వచ్చినది. కాని ఆవుల పబ్బము వేరు, గంగజాతర వేరు అని రాయలసీమ లోని పెద్దలు కొందరు చెప్పుచున్నారు. ఆవులపబ్బము యాదవులు మాత్రమే చేయు వేడుక యనియు, గంగజాతరను ఏ కులమువారైనను చేయవచ్చుననియు వీరి అభిప్రాయము.

నేడు రాయలసీమలో ఆవులపబ్బ మను పేర పిలువబడునదే పూర్వకాల మున "ఆవుల పచుపు" గా వ్యవహరింపబడుచున్నదని తెలియుచున్నది. కడప జిల్లా సిద్ధవటము కైఫీయతులో (కీ. శ. 1800 ప్రాంతము) ఈ ఆవులపరుపును గూర్చి సమగ్రముగా నున్నది.[100] కాటమరాజు నల్లసిద్ధితో చేసిన యుద్ధమున మరణించిన ఆవుల యాకృతులను శిలలపై జెక్కించి, ఒకప్రదేశమున నుంతురు. ఈ ప్రదేశమునకు 'ఆవుల మాలె" అనిపేరు. నిజముగా ఆనాడు మరణించిన ఆవుల పుట్టెలను శృంగ సహితముగా కాపాడుకొనుచు వచ్చిన కుటుంబములుకూడ కొన్ని కలవట. వీనిని "దేవరావులు" అందురు. ఈ పండుగనాడు ఆ పుట్టెలను కూడ దెచ్చి, కొమ్ములకు పసుపురాసి పూజింతురు. ఈ సంబరమును జరపు యాదవులలో 'కాటమరాజు పాంగెస్తులు" అనువారు కలరు. వీరికి 'తానకములు' అనునవి కలవి. వెల్లెద్దు తానకము, బొల్లెద్దు తానకము, బోడెద్దు తానకము, కట్టెద్దు తానకము, పైయెద్దు తానకము- మొదలగు రీతిని, పెక్కుతానకములు గలవు. వీరణములు వాయించుచు నొక్కొక్క తానకమును పాడునప్పుడు, ఆ తానకమునకు సంబంధించిన పాంగెస్తులకు శివమెత్తును. తానకమనగా పరాక్రమ వర్ణన. వెల్లెద్దు తానకమనగా వెల్లెద్దు పరాక్రమమును దలచి, అది మేయుట, నీరు త్రాగుట, గంతులు వేయుట, యుద్ధమున అదిచూపిన పరాక్రమము మొదలగు నవి వర్ణించుచు పాడగా, ఆ తానకము నాశ్రయించి యుండు పాంగెస్తులకు పూనకము వచ్చును.

ఈ తానకములు ఆవులకు ఎద్దులకు మాత్రమే కాక, యాదవ వీరులకును గలవు. అట్టివి నాలుగు తానకములున్నవి. (i) కాటమరాజు తానకము, (ii) భక్తిరన్న తానకము, (iii) బాలరాజుల తానకము, (iv) పల్లికొండ

---

100. చూ. కాటమరాజు కథ, మల్లంపల్లివారి పీఠిక, పుట xxxiv

తానకము. వీనిలో ఆయా వీరుల పరాక్రమము, వారు యుద్ధమున నొరగిన తీరు వర్ణింపబడును. ఆయా వీరగాథలలోని పంక్తులే తానకములుగా నుపయోగింప బడుచుండును. ఉదాహరణమునకు బాలరాజుల తానక మిట్లుండును:

"ఎత్తివచ్చిన బాణాలు బాలరాజులకు ఎదమందు నాటినాయి
జారివచ్చిన బాణాలు బాలరాజులకు జబ్బలను నాటినాయి
తుపాకి వేట్లకు తునక తునక లాయె"

ఈ నాలుగు తానకములును రెండు ప్రధాన భాగముల క్రిందికి వచ్చును. కాటమరాజు తానకము, భక్తిరన్న తానకము—ఈ రెండుచు 'వల్లపుల తానకములు' లేక 'రాజుల తానకములు'. బాలరాజుల తానకము, పల్లికొండ తానకము—ఈ రెండును 'స్థిరమందుల తానకములు' లేక 'ప్రధానుల తానకములు'. వీరణములు వాయించుచు రాజుల తానకములు పాడునప్పుడు రాజులకును (వల్లపులకును), ప్రధానుల తానకములు పాడునపుడు ప్రధానులకును (స్థిరమందులకును) శివమెత్తును. వారు పూనకముతో నూగుచు గంతులు వేయుదురు. ఇట్లు శివమెత్తిన వారి చెవికడ కొమ్ములు హోరున ఊదబడుచుండును. వీరణములు ఫెళ ఫెళ వాయింపబడును. ఈ భయంకర శబ్దముల నడుమ పొంగెస్తుడు శివమెత్తి నృత్యము చేయుచుండును. వీరభద్రాళ్ళతో నాతని కాలుసేతులపై కొట్టు చుందురు. దానిచే పూనకము మరింతహెచ్చును, ఈ పూనకము నాపుటకు యాద వుల హరిగురువైన పల్లికొండమీద, శివగురువైన భక్తిరన్నమీద, విష్ణుస్వరూ పిణియగు బొల్లావు మీద ఆనలు పెట్టుదురు.

"హరిగురువు పల్లికొండ పాదమాన
శివగురువు భక్తిరన్న పాదమాన
బొల్లావు పాదమాన : చిరంజీవి : చిరంజీవి : " అందురు.

అప్పుడు ఆ తానక మెక్కినవానికి పూనకము తగ్గును. తాండవ మాగిపోవును. ఈ తానకములు గంగ దొనకొండలో నేటికిని పాడబడుచున్నవి.

రాయలసీమలో కర్నూలు మండలమున కోవెలకుంట్ల తాలూకా పెదయమ్మ నూరు గ్రామమున జరగు గంగ తిరునాళ్ళలో గూడ తానకములు పాడబడును.

కానీ యిక్కడి తానకములలో నొక వింత పద్ధతి యున్నది. గంగతిరునాళ్ళ రాత్రి "గంగ-కాటమరాజు తరకవాదము" కథను పాడింతురు. ఆ కథలో గంగ వేషము వేయువాడు ముందుగా వేషముతో నూరంతయు దిరుగును. తానకము లున్న ఆయా గోత్రముల గొల్లలు గోవులవలె చేతులతోను కాళ్ళతోను నేలపై ప్రాకుచు గంగవేషమున కడ్డుగా వత్తురు. ఈ వింత గోవున కొక చెవిలో కొమ్ము నూదుచు, మరియొక చెవిలో గోత్రమును దెప్పుదురు. అప్పుడా 'యావు'నకు పూనకము వచ్చును. గోత్రము సరిగా జెప్పినచో నా 'యావు' గంగవేషము వెనుకనే పోవును. తప్పు చెప్పినచో దూరముగా పారిపోవును. ఈరకపుటావులకు ముందు ఎవ్వరును కాలిజోడు తొడగరాదు, అట్లు తొడిగినవారిని ఈ 'వింత గోవులు' క్రుమ్మివేయును. ఈ విధముగు తానకములు రాయలసీమలో మాత్రమే కలవని భావించుచున్నాను.

'ఆవుల పరుపు' శబ్దమునకు మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 'ఆవులకు సంబంధించిన వేడుకలు జరుగు ప్రదేశము' అనియర్థము చెప్పిరి. "పరుపు" శబ్దము తప్పనియు. అది "పరపు"గా నుండవలెననియు, అప్పుడు "పరపు"నకు "ప్రదేశము" అనునర్థము వచ్చుననియు వీరు తలంచిరి

"ఆవు పరుపు" అను పేరుతో నొక ప్రత్యేక వీరగాథ కలదని తెలియ వచ్చుచున్నది. దీనిని డా॥ బి. రామరాజుగారు, డా॥ నాయని కృష్ణకుమారిగారు సంపాదకత్వము వహించిన 'జానపదగేయాలు-సాంఘిక జీవనము' అను గ్రంథ మున చూడవచ్చును.

## 32. వీరబోనము :-

ఇది గంగతిరునాళ్ళలో జరగు మరియొక ఆచారము. కాటమరాజువారివృక్ష మున ఖడ్గతిక్కనతో పోరి మరణించిన "తంబళ్ళ బ్రహ్మరుద్రయ్య" అను శివ బ్రాహ్మణునకు యాదవులు చేయు గౌరవమే వీరబోనము. 'ఈర్ల మాను' (వీరుల మ్రానుం = జమ్మిచెట్టు) క్రింద బ్రహ్మరుద్రయ్య పేర యజ్ఞము చేసి, జంధ్యములు వేసికొని, వేటలుకోసి, ముద్దలెగురవేయుదురు. సోలెడుగిద్దెడు బియ్యము, దక్షిణ, తాంబూలము, కొబ్బరిగిన్నె, వేటలు కొమ్ములవాని కిత్తురు.

## 33. వీరులు-వీర భూములు :-

వీరగాథలలో ఎక్కువభాగము యథార్థసంఘటనలు కాబట్టి యీ చారిత్రక సంఘటనా సంబంధములగు అవశేషములు దేశమున అచ్చటచ్చట కానవచ్చు చున్నవి. ముఖ్యముగా పల్నాటి వీరకథలకును, కాటమరాజు కథలకును సంబంధించిన వీరుల విగ్రహములు, గుడులు, రణభూములు నేటికిని స్థలజ్ఞులు వర్ణించి చెప్పుచునే యున్నారు. వీనిలో కొన్ని గ్రామీణుల అభూత కల్పనగా భావించినను, వీరుల విగ్రహములు, గుడులు వంటి చారిత్రకావశేషములను సత్యములుగా నమ్మక తప్పదు. ఆయా వీరుల యొక్కయు, వీరభూముల యొక్కయు, వీర గాథలలో వచ్చు శక్తులయొక్కయు అవశేషములను నేను దర్శించి, వాని ఛాయా చిత్రములను దీసి భద్రపరచితిని. అందు కాటమరాజు కథలకు సంబంధించిన వీరులను, వీరభూములను కొంత పరిచయము చేయుదును.

(i) గంగ దొనకొండ ;

అమితమరాజాదులు పాలించిన దొనకొండ నేడు ప్రకాశంజిల్లా. దర్శి తాలూగాలో 'గంగ దొనకొండ' అను పేరుతో నున్నది. (రైల్వే స్టేషనున్న దొన కొండకు "రైల్వే దొనకొండ" అని పేరు. ఇది ఆధునికమైనది). గంగదొన కొండ పొట్లపాడు రైల్వేస్టేషనుకు ఆగ్నేయదిశగా మైలుదూరములో నున్నది. ఇట యాదవులు పూజించిన గంగగుడి. ఆందు పెద్ద విగ్రహము, పాపనూక ఒంటిస్తంభపు మేడ, అగుమంచిబావి, యాదవరాజుల శిలా విగ్రహములు, అమి తమరాజు కోట శిథిలములు మున్నగు చారిత్రక స్థలములు గలవు. గంగ గుడిలో యాదవరాజుల శిలాశాసనములు గలవు.

గంగదొనకొండ గ్రామము నేడు "ప్రాత దొనకొండ", "క్రొత్త దొన కొండ' అని రెండు భాగములుగా నున్నది. గంగగుడి ప్రాత దొనకొండకు దక్షిణముగా రెండు ఫర్లాంగులలో, క్రొత్త దొనకొండకు పడమరగా నున్నది. ఈ గంగగుడికి దక్షిణముగా ఆరు ఫర్లాంగుల దూరములో పాపనూక మేడ శిథిలములున్నవి. ఈ శిథిలములలో సుందరమైన పాపనూక విగ్రహమొకటి లభించినది. దీనిని గంగగుడిలో భద్రపరిచినారు.

పాపనూక మెడకు పశ్చిమముగా రెండువందల గజముల దూరములో నొక చిన్న కొండ యున్నది. దీనికి 'పెయ్యల తిప్ప, అనియు 'ధనముకొండ' అనియు పేళ్లు. ఈ పర్వతమునకు తూర్పు భాగమున అయితమరాజు పాలించిన దొనకొండ పట్టణము వ్యాపించి యుండెడిది. ఆ పట్టణ శిథిలములు నేటికిని గాన వచ్చుచున్నది.

పాపనూక మేడకును పెయ్యల తిప్పకును మధ్యలో యాదవరాజుల కూటము లున్నవి. అయితమరాజు కూటము, పుత్తమరాజు కూటము, పోచయ్య కూటము, ఎట్టయ్యకూటము, కఱియావుల రాజు కూటము, పోలినీడు కూటము— వరుసగా నున్నవి. ఈ కూటములన్నియు కాలిపోయి చిట్టెముకట్టిన రాళ్లగుట్టలుగా నేడు ప్రత్యక్షమగుచున్నవి.


పాపనూక మేడకు దక్షిణముగా నొక ఫర్లాంగు దూరములో నొక చిన్న కుంట యున్నది. దీనికి'పాలకుంట' యని పేరు. యాదవుల లేగ దూడలు పాలు త్రాగుచుండగా కాదిన నురుగు ఇట్లు కుంటగా పరిణమించెనని చెప్పుదురు.

ధనముకొండకు 'పెయ్యల తిప్ప" అని పేరు వచ్చుటకు కారణమున్నది.

ఈ కొండకు ఆవలవైపున ఆలమంద యుండెనట. లేగలన్నియు ఈవలి వైపున పాలకుంటదగ్గర నున్నవి. ఈ లేగలు అరువగా ఆలమందయంతయు ధనముకొండ పర్వతము మీదికి దాటివచ్చి, లేగలకు పాలిచ్చినవట. వాసి నడకతో ఆ పర్వతముమీద నొక "కురువ' (త్రోవ) యేర్పడినది. దానిని 'ఆవుల కురువ' యని వేటికిని పిలుతురు. ఆవు పెయ్యలు దాటిన కొండ కావున దీనికి "పెయ్యల తిప్ప" యని పేరు వచ్చినది.

ఈ పెయ్యల తిప్పలో నొక గుహ యున్నది. దీనిగుండా భక్తిరన్న కాశికి బోయెనని చెప్పుదురు. ఈ గుహకు "బత్తిరన్న గవి" అని పేరు.

ఈ పెయ్యల తిప్పపై దక్షిణమువైపున ఒక చిన్న గుట్టపై నొక నల్లని నున్నని రాయి కలదు. ఇది మూడు గజముల వెడల్పున గుండ్రముగా నున్నది. పంచలింగాలకొండ యుద్ధములో యాదవులు మరణించుటను ఇచ్చటనుండి గమ


పాలేరు
గుంటిగరగ
పాలేరు
పాలేరు
ప్రాతగంగగుడి
గడ్డి
చెరువు
చెరువు
వేటిగంగగుడి
చెరువు

నించిన గంగమ్మ దుఃఖించినదట. ఆమె కన్నీరు ఈ బండపై పడినదట. అందుచే ఈ బండకు "కన్నీరు బండ" యని పేరు వచ్చినది. ఈ బండ నేటికిని నిగనిగ మెరయుచు ఈగవ్రాలినచో జారిపోవునటులున్నది.

గంగగుడిలో యాదవరాజుల విగ్రహములు, శక్తుల విగ్రహములు గలవు. ఈ గుడికి పశ్చిమముగా నొక బొడ్డన బావియున్నది. దీనికి "అగుమంచి బావి" యనిపేరు. దీనిని అగుమంచి త్రవ్వించెనట. దీనియొడ్డున నొక పాలరాతి శివలింగ మున్నది. ఇది అగుమంచి పూజించిన శివలింగము.

ఈ అగుమంచి బావికి వాయవ్యముగా 'నందుల చెరువు' గలదు. భక్తి రన్న కాశినుండి మేఘరథముమీద వచ్చి, యీ నందుల చెరువు గట్టున దిగి శంఖము పూరించినాడని చెప్పుదురు.

గంగగుడికి దక్షిణముగా రెండు ఫర్లాంగుల దూరములో నొక శివాల యము గలదు. దీనికి 'ఓరుగంటి శంభుడు' అనిపేరు. పల్లికొండ, అయితమ రాజు, కటియావులరాజు మువ్వగువారు బేతాళుని జయించి ఓరుగల్లునుండి తిరిగి వచ్చుచుండగా ఈ శివలింగము వారి పల్లకీల వెంట దొరలుచు వచ్చెనట. ఇది తెల్లని పాలరాతి లింగముగా గన్పట్టుచున్నది.

గంగగుడిలో బేతాళుని విగ్రహము కూడ కలదు. యలమంచినుండి యీ గంగను దెచ్చి యాదవులిచ్చట ప్రతిష్ఠించిరని చెప్పుదురు. యాదవకాంతలు సహ గమనము చేసిన అగ్నికుండము ఈ గుడిలో నున్నది. దాని సమీపమున చంపుడు కట్టపై అగుమంచి పాద చిహ్నములున్నవి.

2. పంచలింగాల కొండ – ఎఱ్ఱగడ్డపాడు :-

కనిగిరి నుండి కందుకూరు పోవు మార్గములో పెద అలవల పాడు గ్రామము దాటిన తరువాత పంచలింగాల కొండ, ఎఱ్ఱగడ్డపాడు, పాలేరు వచ్చును. పంచలింగాల కొండకు తూర్పు భాగమునను, ఉత్తర భాగమునను

కాటమరాజు కోట వ్యాపించియున్నది. పశ్చిమ భాగమున నేరెళ్ళవాగు ఉత్తర ముఖముగా ప్రవహించుచు పాలేటిలో కలియుచున్నది. పంచంగాల కొండపై శివాలయమున్నది. కొండ చరియలో పోలురాజు విగ్రహమున్నది. కొండ దిగువను కోటలో కాటమరాజు సింహాసనమున్న 'తమకము చింత', అతడు గుడారము వేసికొనిన 'గుడారు గుట్ట' కలవు.

పంచలింగాల కొండకు ఉత్తరముగా రెండు ఫర్లాంగుల దూరములో పశ్చిమము నుండి తూర్పు దిశగా పాలేరు ప్రవహించుచున్నది. ఈ పాలేటి దక్షిణ తీరమంతయు ఎఱ్ఱగడ్డపాడు. కాటమరాజు గంగతో తర్కవాదము చేసిన ప్రదేశ మిచ్చటనే కలదు. ఈ పాలేటి మధ్యనగల పెద్ద పెద్ద గుండు రాళ్ళపై గంగ విగ్రహము, బిరినీని విగ్రహము చెక్కబడియున్నవి. గుండుపై చెక్కబడిన గంగకావునఈమెను 'గుంటి గంగ' యందురు. ఈ పాలేటి మధ్యలో రెండు చిన్న గుండు రాళ్ళున్నవి. వీనిని 'కల్లిగుండ్లు' అందురు. ఇచ్చట గంగతిరునాళ్ళలో 'భట్టు రాయబారము' కథను పాడుదురు.

ఈ పాలేటి యొడ్డున గంగగుడి కలదు. ఇది అర్వాచీనమైనది. ప్రాచీనమైన గుడి దీనికి ఉత్తరముగా నొక ఫర్లాంగు దూరములో నుండెడిదట. పాలేరు పొంగి అదినాశనమైనదట. ఈ క్రొత్తగుడికిని ప్రాతగుడికిని మధ్య ఒక పాలేటి పాయవచ్చి నేరెళ్ళ వాగుతో కలియుచున్నది. ఈ పాయ, యుద్ధమునమరణించిన యాదవుల రక్తముతో నేర్పడినదని చెప్పుదురు. అందుచే దీనిని 'రకత కాలవ' అని పిలుతురు.

'ఎఱ్ఱగడ్డపాడు' అనునది ఊరుపేరు కాదు. ఇక్కడ ఏపల్లెయు నేడు కానరాదు. పూర్వముండెడిదేమో తెలియదు. ఇది యాదవులు యుద్ధము చేసిన ప్రదేశము. 'యాదవులు చెల్లింది ఎఱ్ఱగడ్డపాడు' అనువాడుక కలదు. ఈ యెఱ్ఱగడ్డపాడు నేటి ప్రకాశం జిల్లా కనిగిరి తాలూకాలో పెద అలవల పాడు గ్రామమునకు తూర్పుగా రెండుమైళ్ళదూరమున పాలేటియొడ్డున గలదు. దీనికి ఉత్తరమున పాలేరు, దక్షిణమున నేరెళ్ళవాగు – పంచలింగాలకొండ, తూర్పున కాటమరాజు కోట ఖుర్దు, పడమర నేటి గంగగుడి – రకత కాలవ సరిహద్దులని చెప్పవచ్చును. ఈ స్థలమంతయు సుమారొక చదరపుమైలు వైశాల్యమున నుండును.

"యాదవులు జెల్లింది యెఱగడ్డ పాడు" అనియు, ''అల్లివాగు, నెల్లివాగు, నెరా నేరెళ్ళవాగు'ల మధ్యప్రదేశము ఎఱ్ఱగడ్డ పాడనియు యాదవగాథాకారులు చెప్పుచుందురు: ఇచట మట్టి యెఱ్ఱగా నుండుటచే ఈ పేరు వచ్చినదేమో. ఈ యెఱ్ఱగడ్డ పాడునకు దక్షిణముగా అరమైలు దూరమున 'వెంగళాపుర' మను గ్రామము కలదు. పశ్చిమముగా రెండుమైళ్ళ దూరమున 'పెద అలవలపాడు' గ్రామమున్నది.

8. కాటమరాజు విగ్రహములు :-

గంగగుడి యున్నచోట్ల సాధారణముగా కాటమరాజు విగ్రహము కూడ కనబడుచుండును. ఎఱ్ఱగడ్డపాడులోగల పాలేటి గంగగుడిలో కాటమరాజు, ముమ్మయ్య, పోచయ్య, భక్తిరన్న విగ్రములున్నవి. కనిగిరి సీమలో కాటమ రాజునకు ప్రత్యేకముగా గుళ్లు లేచినవి కూడ. అట మారెళ్ళ ప్రాంతమునందు కాటమరాజు శిలా విగ్రహమున్నదని తెలియుచున్నది.

4. ఏనూతల కాటమరాజు :—

కర్నూలు జిల్లా, కంభంతాలూకాలో రాజమలారణ్యమున కాటమరాజు దేవాలయమొకటి కలదు. ఇందు కాటమరాజు విగ్రహమును గంగవిగ్రహమును గలవు. ఈ రెండు విగ్రహములకు మధ్య ఒకరి ముఖమొకరికి కనబడకుండ ఒక ప్రాకారమున్నది. ఈ ప్రాకారమును 'ఒకగోగు మాను' అందురు. ఇక్కడి కాటమ రాజును 'ఏనూతల కాటమరాజు' అందురు. ఈ నిర్జనారణ్యమున గల కాటమ రాజు గుడిదగ్గర ప్రతి సంవత్సరమును ఉగాదికి గొప్పతిరునాళ్లు జరుగును.

5. గూబగుండం బావి :-

పై ఏనూతల కాటమరాజు గుడి సమీపమున ఒక బావి కలదు. దీనిని 'గూబగుండం బావి' అందురు. ఇది ఈశ్వరుడు తన గజాశ్వములను భూమిలో దిండి, గడ్డ పెల్లగించి త్రవ్విన బావి యని జన శ్రుతి. ఈ ప్రాంతమందు కాటమ రాజు తన ఆలమందను మేపుచుండగా, నొకప్పుడు ఆవులు నీళ్లులేక అల్లాడిన వట. ఆయావుల బాధచూడలేక కాటమరాజు తన గజాశ్వములను ఆకాశమునకు

వీసరి ఎదురొమ్ము నొడ్డినాడట. అప్పుడు ఈశ్వరుడు ప్రత్యక్షమై ఆకాశము నుండి పడుచున్న గజాశూలమును బట్టుకొని ఆపి, బావిని త్రవ్వినాడట. ఆ బావి కడ కాటమరాజు ఆలమంద తృప్తిగా నీళ్లు త్రాగి సుఖించినదట.

6. కాటమరాజు సమాధి :-

కనిగిరి సీమలోని పాలేటి తీరములో గొల్లపల్లెకడ కాటమరాజు సమాధి కలదు. అట ప్రతి సంవత్సరమును ఉగాది పండుగ వెడలిన మూడవనాడు 'కాజమరాజు తిరునాళ్లు' విశేషముగా జరుగును.

7. జన్నివాడ చదరంగము గుండు :—

నెల్లూరునకు పశ్చిమముగా పెన్న యొడ్డున ఏడుమైళ్ల దూరమున నొక పెద్ద గుండున్నది. దీనికి 'చదరంగము గుండు' అని పేరు. ఆలమందను మేపుచు కాటమరాజు – పద్మరాఘవుడు నిచట చదరంగ మాడిరట. ఇది నేటి జొన్న వాడ గ్రామములోనున్నది. హనుమంతుడు 'వారధి' నిర్మాణమునకై పర్వతము లను దెచ్చుచుండగా నొక పర్వతము జారి క్రింద పడినదట. అదియే యీ గుండని చెప్పుదురు,

8. సర్వేపల్లి మిట్టలు :-

నెల్లూరునకు దక్షిణముగా 'సర్వేపల్లి' యను గ్రామమున్నది. ఇచట సిద్ధి రాజునకు సహాయముగా వచ్చిన సైన్యము నిలిచిన విశాల ప్రదేశము కలదు. దీనిని 'సర్వేపల్లి మిట్టలు' అందురు.

నెల్లూరు మండలమున చాగలకొండ, సోమేశ్వరుని గుడి, తిక్కనపాడు మున్నగునవి ఖడ్గతిక్కనకు సంబంధించిన పీఠభూములు.

## 34. 'గొల్ల' - 'యాదవ' శబ్దములు ;

'గొల్ల' శబ్దము వృత్తి వాచకమనియు, 'యాదవ' శబ్దము కుల వాచక మనియు రాజవంశ ప్రపీపికలో నిరూపింపబడినది. యాదవులు చంద్రవంశ క్షత్రియులనుటలో సందేహములేదు. కాని వీరికి 'గొల్లవారు' అనుపేరుకూడ

చాల కాలము నుండి వ్యాప్తియందున్నది గొల్ల శబ్దము సచ్ఛూద్రకుల సూచకము. క్షత్రియునకు కాపు స్త్రీయందు జనించినవాడు గొల్లయని పరాశరస్మృతిలో గలదు. కాబట్టి గొల్లశబ్దమును యాదవ పరముగా వాడరాదని నేడాకులమువారు అభ్యంతరము చెప్పుచున్నారు.

గోవులను పాలించువారు 'గోపాలురు'. ఈ 'గోపాల' శబ్దమే 'గొల్లగా' మారియుండును: గోపాల > గో ఆల > గోల > గొల్ల. లేదా వీరికి గొఱ్ఱెలుమున్నగు జంతువులుండుటచే 'గొఱ్ఱెలవారు' అని పిలువబడి, ఆదే కాలక్రమమున గొర్లవాడు > గొల్లవారుగా మారియుండును. గోపాల శబ్దమునుండి పుట్టినదనుటయే ఎక్కువ సమంజసము. ఏలన తెలుగు భారత భాగవత కాలములనుండియు ఈ గొల్ల శబ్దము కనబడుచున్నది. యాదవులకు పూర్వకాలమున గోగణమే ప్రధానముగా నుండెడిది. ఆధునిక కాలమున వీరికి గోగణము లేదు. గొఱ్ఱెలు మేకలు నున్నవి. ఏది వ్యుత్పత్తిక్రమమైనను, యాదవులకు గొల్లశబ్దము వృత్తి వాచకమనుటలో సందేహము లేదు.

కాని నేడు యాదవులేకాక కొందరు నిమ్న కులములవారును గొల్ల శబ్దముచే పిలువబడుచున్నారు. వీరికి గొల్ల శబ్దము కులవాచకమనియే చెప్పవలసి యున్నది. నేడు పండ్రెండు రకముల గొల్లలున్నారని జానపద వ్యవహారమును బట్టి తెలియుచున్నది: 'పూజగొల్ల, ఎఱ్ఱగొల్ల, పూనాటిగొల్ల, గుజరాజుగొల్ల, వెయ్యగొల్ల, పెయ్యగొల్ల, కురపగొల్ల, ముష్టిగొల్ల, సజ్జనపుగొల్ల, పెద్దీటిగొల్ల, కర్ణగొల్ల, రాచగొల్ల,' రాజవంశ ప్రదీపికలో ఎనిమిది రకముల గొల్లలు మాత్రమే పేర్కొనబడినారు (పూరిగొల్ల, పూజగొల్ల, ఎఱ్ఱగొల్ల, పూనాటిగొల్ల, వృష్టిగొల్ల, కర్ణగొల్ల, మందగొల్ల, కురుపగొల్ల). ఈ వివిధ శాఖలలో ఎఱ్ఱగొల్లలందరి కన్నను గొప్పవారని చెప్పబడుదురు. (కాటమరాజు కథలలో వచ్చు వల్లవులును యదువంశక్షత్రియులును వీరే కావచ్చును. తక్కిన వారిలో చాలమంది నిమ్న కులముల వారుగనే కన్పట్టుదురు. ఉదాహరమునకు పెద్దీటి గొల్లలు పాములను పట్టుకొని జీవింతురు)

'గొల్ల' శబ్దము అచ్చమైన తెలుగు శబ్దమనియు, 'యాదవ' శబ్దము దానికి సంస్కృతీకరణమనియు నాయభిప్రాయము. వర్తమాన కాలమున మా

మాదిగల వంటి వెనుకబడిన కులములవారి వలెనే యాదవులందును, ఆత్మన్యూనతా భావము (Inferiority complex) ప్రబలినది. అందుచే 'గొల్ల' శబ్దమును తెలుగుభాష నుండి బహిష్కరింపవలెనని యత్నించుచున్నారు. ఇది విచారింపదగ్గ విషయము; ఒక విధముగా భాషకు అపచారము. శబ్ద ప్రయోగము జాతికి జన్మ హక్కు. 'బాపడు, రాచవాడు, కోమటి, గొల్ల, కంసాలి, ఈడిగ, చాకలి, మంగలి, మాల, మాదిగ'—మొదలగు శబ్దములు సిసలైన తెలుగు శబ్దములు. "వీనిని ప్రయోగింపరాదు, వీనికి బదులు మేము కృత్రిమముగా సృజించిన "బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య, యాదవ, విశ్వబ్రహ్మణ, సెట్టిబలిజ, రజక, నాయీ బ్రాహ్మణ, హరిజన, ఆదియాంధ్ర' ఇత్యాది సంస్కృత శబ్దములనే ప్రయోగింపవలెను" అని శాసించుట ఏపంథమునకును సమంజసము కాదు. పైన తెల్పిన అచ్చ తెలుగు శబ్ద ప్రయోగముతో ఆయా కులముల వారిని కించపరచినప్పుడే తప్పగునుకాని, అసలా శబ్ద ప్రయోగమునే చేయరాదనుట తెలుగు నుడికారమునకు అపకారము చేయుట తప్ప వేరుకాదు.

వెనుకబడిన యాదవులను సంఘటితముచేసి వారి అభ్యుదయమునకు తోడ్పడుచున్న ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘము వారి కృషి (శ్రీ ఆరాధ్యుల పిచ్చయ్య, శ్రీ జంగిట బాలయ్య యాదవ మున్నగువారి కృషి) మాత్రము ప్రశంసింపదగినది.

## 35. నాకు లభించిన తాళపత్ర గ్రంథముల వివరములు:-

1. ఆవుల వలురాజు కథ:

గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా, గామాలపాడు గ్రామములో 1968 ఆగస్టు 31వ తేదిని లభించిన తాళపత్ర గ్రంథము. మిత్రులు శ్రీచిటి ప్రోలు కృష్ణమూర్తిగారి సహాయముచే దమ్మాలపాటి లింగప్ప అను యాదవుని దగ్గర తీసికొంటిని. ఇంకు శైథిల్యము కలదు. వ్రాత తప్పులు హెచ్చు. ఆకు పొడవు 15 అంగుళములు, వెడల్పు 1.6". మొత్తము 45 ఆకులున్నవి. ఒక్కొక్క పుటలో 6 పంక్తులున్నవి. ద్విపదచ్ఛందము, సమగ్రము.

2. వేంపోద్రి కథ:

(a) కుచ్చికాయల పూడి ప్రతి :

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, కుచ్చికాయల పూడిలో 5-9-1964 న, కొడాలి సీతారామాంజనేయులు అను కొమ్మలవానికడ లభించిన తాళపత్ర గ్రంథము. ఇందు శైథిల్య గ్రంథ పాతములు లేవు. ఒక్కొక్క పత్రము పొడవు—14.2", వెడల్పు—1.2". మొత్తము 89 పత్రములున్నవి. ఒక్కొక్క పుటలో 6 పంక్తులున్నవి. సమగ్రము. కాని కవిపేరు లేదు. అందు 1 నుండి 31 వరకును గల ఆకులలో పంపాద్రికథయు, 32 నుండి 89 వరకును గల ఆకులలో పెద్దిరాజు కథయు వర్ణింపబడినవి.

(b) దొనకొండ ప్రతి :

ప్రకాశం జిల్లా, దర్శితాలూకా, గంగ దొనకొండ గ్రామమున 1966 సెప్టెంబరు 12వ తేదిని పూజారి సుబ్బయ్య (70 సం.లు) అను వృద్ధ యాదవ గాథాకారుని యొద్ద లభించిన తాళపత్ర గ్రంథము. శైథిల్యము లేదు. వ్రాత స్పష్టముగా నున్నది. కుచ్చికాయలపూడి ప్రతికంటె రచన భిన్నమైనది, అసమగ్రము. అయినను అవతారికలో కవిపేరు 'మల్లయ్య' అని స్పష్టముగా నున్నది. మొత్తము పత్రములు-48. కొలతలు=14.8" × 1.4" ఒక్కొక్క పుటలో ఆరు పంక్తులున్నవి.

8. పోలురాజు కథ :

ప్రకాశంజిల్లా, దర్శితాలూకా 'ఎట్టబాలెము' గ్రామములో 17-9-1966న మోడి మునయ్య అను పూజగొల్లని కడ లభించిన తాళపత్ర గ్రంథము. సమగ్రము. శైథిల్య గ్రంథ పాతములులేవు ఆకు పొడవు—12.3" వెడల్పు—1.1" మొత్తము ఆకులు 69. ఒక్కొక్క పుటలో 6,7 పంక్తులున్నవి. అవతారికలో కవిపేరు కనకబండి ఘట్టయ్య అని కలదు.

ఈ పోలురాజు కథకు మరి రెండు తాళపత్ర గ్రంథములు కూడ లభించినవి. ఒకటి కనిగిరి తాలూకాలోని కంకణంపాడులో తాళ్లూరి కోటయ్య అను కొమ్మలవాడు ఇచ్చిన ప్రతి (16-9-1966.) కొలతలు—13.6" × 1.5" పత్రములు—69. పుటలో పంక్తులు—7. ఇందు ఆద్యంతములు సరిగా లేవు.

అవతారిక లేదు. ప్రాత నిండుగా తప్పులున్నవి. చివరలో ఒకటి రెండు పాద ములు లోపించినట్లున్నది,సర్వసమగ్రము కాకపోయినను సమగ్రమే. పైన తెల్పిన ఎఱ్ఱబాలెముకన్నను భిన్నమైనదిగా కన్పట్టుచున్నది. ఇది వేరొక కవి రచన కావచ్చును. కాని దురదృష్టవశమున ఆకవి పేరు కానవచ్చుటలేదు. ఇది నాలుగు కాండలు (చాటువులు)గా నున్న పెద్దకథ.

పోలురాజు కథకు సంబంధించిన మరియొక తాళపత్ర గ్రంథము కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకా. కుచ్చికాయలపూడి గ్రామములో 5-9-1964న కొడాలి సీతారామాంజనేయులు అను కొమ్ములవానికడ లభించినది. ఇది బహుచుష్టముగా, దురవగాహముగా నున్నది. పత్ర సంఖ్య గుర్తింపబడలేదు. ఆద్యంతములులేవు.

(4) కటియావుల రాజు కథ :

గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా, గామాలపాడు గ్రామములో దమ్మాలపాటి వెంకన్న కుమారుడు లింగప్ప అను యాదవుని కడ 31-8-66న లభించిన తాళపత్ర గ్రంథము. శైథిల్యము కలదు. అయినను సమగ్రము. ఆకు కొలతలు—12.6" × 1.2". మొత్తము ఆకులు—34. పుటలో పంక్తులు 6. ఛందస్సు మంజరీ ద్విపద. అయినను అచ్చటచ్చటశిథిలమైఖండగతితోచుచున్నది. అందుచే మధ్య మధ్య హరి హరీ పదముల జంపె వరుసయాయను అనుమానము వచ్చుచున్నది. ఇందలి వృత్తము ప్రత్యేకమైనది. దీనిని "ముగ్గురు మాష్టీల కథ" యందురు. దీని కవి పినయెల్లన.

చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, పెడకంటి పల్లెలో కటియావులరాజు కథకు సంబంధించిన వేరొక తాళపత్ర గ్రంథము లభించినది. తోడేటి సుబ్ర హ్మణ్యమను కొమ్ములవాడు 1-3-1966న నాకిచ్చినాడు. ఇది పై కథకంటె కొంచెము భిన్నమైనది. దీనిని "ఒంటి మాష్టీని కథ' అందురు. ఇందలి ఛందస్సు ఖండగతిలో నున్నది. ఆ ఖండగతి కూడ లింకముగాలేదు, ఇందు అవతారికా భాగమును, కథాప్రారంభమున కొంత భాగమును లేవు. తక్కినదంతయును సమగ్రముగనే యున్నది. అందుచే దీని కవి యెవరో తెలియవచ్చుటలేదు.

(5) కాటమరాజుకు పట్నం కట్టిన కథ :

5-9-64న కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, కుచ్చికాయలపూడి గ్రామములో కొడాలి సీతారామాంజనేయులు అను కొమ్ములవాని కడ లభించిన తాళపత్ర గ్రంథము శైథిల్య గ్రంథపాతములు లేని చక్కని ప్రతి. కవి కట్టెబోయిన మారయ్య. 75 పత్రములు కలవు. పుటకు 6 పంక్తులు. ఆకు కొలతలు 18.7" × 1.1". సమగ్రము. వ్రాతలో తప్పులు హెచ్చుగానున్నవి. ఈ కథ జుజ్జవరపు రామయ్య కుమారుడు చింతయ్యచే — శోభకృతునామ సంవత్సరము ఫాల్గుణ బహుళ షష్ఠి సోమవారము వరకు వ్రాయబడినది.

(6) పాపనూక కథ :

(ఎ) పెడకంటిపల్లె ప్రతి :

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, పెడకంటిపల్లె 1968 జూలై 19వ తేదిని తోడేటి సుబ్రహ్మణ్యము అను కొమ్ములవానికడ లభించిన తాళ పత్ర గ్రంథము. పుటకు అయిదారు పంక్తుల చొప్పున 80 పత్రములున్నవి. ఆకు కొలత—15" × 1.3", కథ సమగ్రముగా కలదు. వ్రాత దుష్టము. అయినను స్పష్టము. ప్రారంభమున కొంత ప్రాసనియతి కలదు. తరువాతలేదు. కొన్ని తావుల మంజరి శిథిలమై ఖండగతిగా మారినది.

(బి) కుచ్చికాయలపూడి ప్రతులు :

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, కుచ్చికాయలపూడిలో 5-9-1964న కొడాలి సోమయ్య యను కొమ్ములవానికడ లభించిన తాళపత్ర గ్రంథము. ఒక్కొక్క పుటలో అయిదారు పంక్తుల చొప్పున 62 పత్రములున్నవి ఆకు కొలతలు—18.8" × 1.2". కథ సమగ్రముగానున్నది. వ్రాత మాత్రము దుష్టముగనున్నది. పైన తెల్పిన పెడకంటిపల్లె ప్రతికిని దీనికిని ఏమియును భేదములేదు.

ఇదే గ్రామమున వేరొక ప్రతికూడ లభించినది. అందు పుటలో అయిదు పంక్తుల చోప్పున 54 ఆకులున్నవి. ఆకు కొలతలు— 15.8" × 1.4". ఇందలి

రచన పైరెండింటిని పోలినదేకాని భిన్నమైనదికాదు. ప్రాత మిక్కిలి దుష్టమును అస్పష్టమును.

(7) అగుమంచికథ :

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా. పెడకంటిపల్లెలో తోడేటి సుబ్రహ్మణ్యము అను కొమ్మలవానికడ 1-8-1966న లభించిన తాళపత్ర గ్రంథము. ఒక్కొక్క పుటలో 7 పంక్తుల చొప్పున 68 ఆకులున్నవి. కొలతలు 18" × 1.4". ఇందు మొదటి 42 ఆకులలో అగుమంచికథ సంపూర్ణముగను, తరువాత 21 ఆకులలో 'బొల్లావు యుద్ధము' అసంపూర్ణముగను, దాని తరువాత 6 చిన్న ఆకులలో 'బొంగరాలకథ' అసంపూర్ణముగను నున్నవి. ఈ తాళపత్ర గ్రంథ లేఖకుడు తోడేటి పాపయ్య కుమారుడు కోటయ్యయని తెలియుచున్నది. ఇతడీ గ్రంథమును 1891వ సంవత్సరము — నందననామ సంవత్సరము, అవణి నెల 5వ తేదిన వ్రాసినాడట. కాబట్టి ఈతాళపత్ర గ్రంథము 84 సంవత్సరముల క్రిందట వ్రాయబడినదని నిస్సంశయముగా చెప్పవచ్చును.

నేను ఆంధ్రదేశమందలి వివిధ మండలములలో పర్యటించి కాటమరాజు కథలకు సంబంధించిన మొత్తము 86 లిఖిత ప్రతులను సంపాదించితిని. అందు 80 తాళపత్ర గ్రంథములు మిగిలిన ఆరును కాగితపు ప్రతులు. నాసేకరణ వివరములను తరువాతి అయిదు పుటలలో పట్టికారూపమున నిచ్చితిని పరిశీలింపుడు :

# నాకు లభించిన కాటమరాజు కథల తాళపత్ర గంథములు

| నెం. | వీరగాథపేరు | జిల్లా | తాలూక | గ్రామము | లభించిన తేది | ఇచ్చి నగాథాకారుడు | సహకరించిన మిత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కంసుడు కథ, లేక విష్ణు భాగవతము | చిత్తూరు | చంద్రగిరి | పెడకంటిపల్లె | 1-8-1966 | శ్రీతోడేటి సుబ్రహ్మణ్యము | శ్రీ M. ధర్మయ్య<br>శ్రీ D. శ్రీరాములురెడ్డి |
| 2. | ,, | ,, | ,, | ,, | ,, | ,, | ,, |
| 3. | ,, | ప్రకాశం | దర్శి | ఎఱ్ఱబాలెము | 17-9-1966 | శ్రీ మోడి ముసలయ్య | శ్రీ దొనకొండలక్ష్మీకాంత దాసు<br>శ్రీ ఎ. బాల కోటయ్య |
| 4. | ఆవుల పలురాజుకథ | గుంటూరు | పల్నాడు | గామాలపాడు | 31-8-1966 | శ్రీ దమ్మాలపాటి లింగప్ప | శ్రీ చిటిప్రోలుకృష్ణమూర్తి |
| 5. | పంపాద్రికథ | కృష్ణా | గుడివాడ | కుచ్చికాయలపూడి | 5-9-1964 | శ్రీ కొడాలి సీతారామాంజనేయులు | శ్రీటి.వి.కె.సోమయాజులు<br>శ్రీ బి. విశ్వేశ్వరరావు |
| 6. | పంపాద్రికథ | ప్రకాశం | దర్శి | గంగదొనకొండ | 12-9-1966 | శ్రీ పూజారి సుబ్బయ్య | శ్రీ దొనకొండ లక్ష్మీకాంత దాసు<br>శ్రీ ఎ. బాలకోటయ్య |

| సెం. | వీరగాథ పేరు | జిల్లా | తాలూకా | గ్రామము | లభించిన తేది | ఇచ్చిన గాథాకారుడు | సహకరించిన మిత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| 7. | పెద్దిరాజు కథ | కృష్ణా | గుడివాడ | కుచ్చికాయలపూడి | 5-9-1964 | శ్రీ కొడాలి సీతారామాంజనేయులు | శ్రీ టి.వి.కె.సోమయాజులు<br>శ్రీ విశ్వేశ్వరరావు |
| 8. | పెద్దిరాజు కథ | ప్రకాశం | కనిగిరి | కంకణంపాడు | 16-9-1966 | శ్రీ తాళ్ళూరు కోటయ్య | శ్రీ జోసెఫ్<br>శ్రీ యస్.వెంకటశివయ్య<br>శ్రీ ఆరాధ్యుల పిచ్చయ్య |
| 9. | పెద్దిరాజుకథ (కాగితపు ప్రతి) | గుంటూరు | తెనాలి | ఎడవూరు | 25-2-1967 | | |
| 10. | కాటమరాజు ఆర్లపెంట యుద్ధము(కాగితపుప్రతి) | కృష్ణా | కైకలూరు | పెరికగూడెము | 9-9-1964 | శ్రీ గుజ్జర్లపూడి మస్తాన్ | శ్రీ టి.వి.కె సోమయాజులు<br>శ్రీ బి. విశ్వేశ్వరరావు |
| 11. | పోలురాజుకథ | ప్రకాశం | దర్శి | ఎఱ్ఱబాలెము | 17-9-1966 | శ్రీ మోడి ముసలయ్య | శ్రీ ఎ. బాలకోటయ్య |
| 12. | పోలురాజుకథ | కృష్ణా | గుడివాడ | కుచ్చికాయలపూడి | 5-9-1964 | శ్రీ కొడాలి సీతారామాంజనేయులు | శ్రీ బి విశ్వేశ్వరరావు |
| 13. | పోలురాజుకథ | ప్రకాశం | కనిగిరి | కంకణంపాడు | 16-9-1966 | శ్రీ తాళ్ళూరు కోటయ్య | శ్రీ రాయల మాలకొండయ్య |
| 14. | బల్లికురవ పోట్లాట | ,, | దర్శి | గంగదొనకొండ | 12-9-1966 | శ్రీ పూజారి సుబ్బయ్య | శ్రీ దొనకొండ లక్ష్మీకాంతదాసు |

| నెం. | వీరగాథపేరు | జిల్లా | తాలూకా | గ్రామము | లభించినతేది | ఇచ్చిన గాథాకారుడు | సహకరించిన మిత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| 15. | కాటమరాజుకుపట్నంకట్టిన కథ | కృష్ణా గుంటూరు | గుడివాడ | కుచ్చికాయలపూడి | 5-9-1964 | శ్రీ కొడాలి సీతారామాంజ నేయులు | శ్రీ బి. విశ్వేశ్వరరావు |
| 16. | కటియావులరాజుకథ | | పల్నాడు | గామాలపాడు | 31-8-1966 | శ్రీదమ్మాలపాటిలింగప్ప | శ్రీచిదిప్రోలుకృష్ణమూ ర్తి |
| 17. | కటియావులరాజు-కథ | చిత్తూరు | చంద్రగిరి | పెడకంటిపల్లె | 1-8-1966 | శ్రీతోడేటిసుబ్రహ్మణ్యము | శ్రీ యం. ధర్మయ్య |
| 18. | పాపనూక కథ | ,, | ,, | ,, | 19-7-1966 | ,, | శ్రీ డి. శ్రీరాములురెడ్డి |
| 19. | పాపనూక కథ | కృష్ణా | గుడివాడ | కుచ్చికాయలపూడి | 5-9-1964 | శ్రీ కొడాలి సీతారామాంజ నేయులు | శ్రీ బి. విశ్వేశ్వరరావు |
| 20. | పాపనూక కథ | ,, | ,, | ,, | ,, | ,, | ,, |
| 21. | ఆవులమేపు (కాగితపు ప్రతి) | గుంటూరు | తెనాలి | ఎడవూరు | 16-8-1966 | — | శ్రీ ఆరాధ్యుల పిచ్చయ్య |
| 22. | ఆవులమేపు | ప్రకాశం | దర్శి | గంగదొనకొండ | 12-9-1966 | శ్రీ పూజారి సుబ్బయ్య | శ్రీదొనకొండలక్ష్మీకాంత దాసు |
| 23. | గంగతర్కము | కృష్ణా | కైకలూరు | పెరికగూడెము | 9-9-1964 | శ్రీ గుజ్జర్లపూడి చింతాలు | శ్రీటి.వి.కె.సోమయాజులు |

| నెం. | వీరగాథ పేరు | జిల్లా | తాలూకా | గ్రామము | లభించినతేది | ఇచ్చిన గాథాకారుడు | సహకరించిన మిత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| 24. | గంగతర్కము | చిత్తూరు | చంద్రగిరి | పెడకంటిపల్లె | 1-8-1966 | శ్రీతోడేటిసుబ్రహ్మణ్యము | శ్రీ యం. ధర్మయ్య |
| 25. | గంగతర్కము | ప్రకాశం | దర్శి | గంగదొనకొండ | 12-9-1966 | శ్రీ పూజారి సుబ్బయ్య | శ్రీ ఎ. బాల కోటయ్య |
| 26. | పాలేటికథ | గుంటూరు | పల్నాడు | గామాలపాడు | 31-8-1966 | శ్రీ దమ్మాలపాటి లింగప్ప | శ్రీచిటిప్రోలుకృష్ణమూర్తి |
| 27. | ఎఱ్ఱయ్య తర్కవాదము | కృష్ణా | కైకలూరు | పెరికగూడెము | 9-9-1964 | శ్రీ గుజ్జర్లపూడి చింతాలు | శ్రీటి.వి.కె.సోమయాజులు. |
| 28. | జన్నివాడ కథ | ,, | ,, | ,, | ,, | ,, | ,, |
| 29. | వేడుక బొంగరాల కథ (కాగితపు ప్రతి) | గుంటూరు | తెనాలి | ఎడవూరు | 16-9-1966 | — | శ్రీ ఆరాధ్యుల పిచ్చయ్య |
| 30. | ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట | చిత్తూరు | చంద్రగిరి | పెడకంటిపల్లె | 19-7-1966 | శ్రీతోడేటి సుబ్రహ్మణ్యము | శ్రీ డి. శ్రీరాములురెడ్డి |
| 31. | అగుమంచికథ | ,, | ,, | ,, | 1-8-1966 | ,, | శ్రీ యం. ధర్మయ్య |
| 32. | ముమ్మయ్య పోచయ్య బొంగరాలు | ,, | ,, | ,, | ,, | ,, | ,, |
| 33. | అలుగులపోలు (కాగితపు ప్రతి) | కడప | ప్రొద్దుటూరు | ప్రొద్దుటూరు | 30-4-1966 | శ్రీ శూలం నారాయణ | శ్రీ గంగయ్య |

| నెం. | వీరగాథపేరు | జిల్లా | తాలూకా | గ్రామము | లభించినతేది | ఇచ్చిన గాథాకారుడు | సహకరించిన మిత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| 34. | భక్తిరన్న కథ | ప్రకాశం | కనిగిరి | వెంగళాపురము | 15-9-1966 | శ్రీ బొడ్డెబోయినగంగయ్య | శ్రీ యం.వి. కృష్ణమూర్తి |
| 35. | భక్తిరయ్య కథ (కాగితపు ప్రతి) | గుంటూరు | తెనాలి | ఎడవూరు | 16-3-1966 | — | శ్రీ ఆరాధ్యుల పిచ్చయ్య |
| 36. | భక్తిరన్నకథ | కృష్ణా | గుడివాడ | కుచ్చికాయలపూడి | 5-9-1964 | శ్రీ కొడాలి సీతారామాంజనేయులు | శ్రీ బి. విశ్వేశ్వరరావు |

## 36. నేను పరిశీలించిన ఇతర అముద్రిత వీరగాథలు :—

(i) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్యపరిశోధనా సంస్థవారి లిఖితపుస్తక భాండాగారము, తిరుపతి :

1. వల్లురాజు యుద్ధము—కాగితపుప్రతి — R. No. 642
2. కటియావుల కాటమరాజు చరిత్రము—కాగితపుప్రతి — No. 6702
3. కాటమరాజు చరిత్ర (భట్టురాయబారము) — కాగితపుప్రతి — D. No. 1041
4. అగుమంచికథ - తాళపత్రప్రతి — R. No. 664
5. అగుమంచి చరిత్ర—కాగితపుప్రతి — No. 1599

(ii) మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము, మదరాసు :

1. కాటమరాజుచరిత్ర ఒ కాగితపుప్రతి - D. No. 1042
2. కాటమరాజు చరిత్ర - తాళపత్రప్రతి - D. No. 1044
3. కాటమరాజుచరిత్ర (భట్టురాయబారము) | కాగితపుప్రతి — D. No. 1048
4. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట — ,, - D. No. 1081
5. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట — ,, - D. No. 1082
6. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట - ,, - D. No. 1083
7. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట - ,, - D. No. 1084

## 37. నేను పరిశీలించిన ముద్రిత వీరగాథలు ;—

1. కటియావుల కాటమరాజు చరిత్రము (పద్యకావ్యము), గుఱ్ఱంకొండ భక్తవత్సలకవి, యాదవ సంఘము, తెనాలి, 1926.
2. కాటమరాజుకథ, (సం.) వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, మదరాసు ప్ర.ప్రా.లి.పు.భాం., 1953

| నెం. | వీరగాథ పేరు | జిల్లా | తాలూకా | గ్రామము | లఖించినతేది | ఇచ్చిన గాథాకారుడు | సహకరించిన మిత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| 34. | భక్తిరన్న కథ | ప్రకాశం | కనిగిరి | వెంగళాపురము | 15-9-1966. | శ్రీ బొడ్డేపోయిన గంగయ్య | శ్రీ యం.వి. కృష్ణమూర్తి |
| 35. | భక్తిరయ్య కథ (కాగితపు ప్రతి) | గుంటూరు | తెనాలి | ఎడవూరు | 16-3-1966 | — | శ్రీ ఆరాధ్యుల పిచ్చయ్య |
| 36. | భక్తిరన్నకథ | కృష్ణా | గుడివాడ | కుచ్చికాయలపూడి | 5-9-1964 | శ్రీ కొడాలి సీతారామాంజనేయులు | శ్రీ బి. విశ్వేశ్వరరావు |

లక్ష్మీకాంతంగారు (1962-65), ఆచార్య జి.యన్. రెడ్డిగారు (1965-68)—

మూడేండ్లపాటు (1964-67) నా వీరగాథల పరిశోధనకు ఆర్థిక సహాయము చేసిన ఉదారులు యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ వారు—

నా పరిశోధనాంశములను తమ "భారతి" లో ప్రకటించి, నన్ను పండిత లోకమునకు పరిచయము చేసిన పూజ్యులు కీ.శే. శివలెంక శంభుప్రసాద్‌గారు—

వీరగాథలను గూర్చి నేను చేసిన కృషిని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి దృష్టికి తీసికొనివచ్చిన మాన్యులు శ్రీ నోరి నరసింహశాస్త్రిగారు-

ఈ కాటమరాజు కథల సంపాదకత్వ బాధ్యతను నా కప్పగించిన దయామయులు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు—

సంపాదకత్వమున నాకు చేదోడు వాదోడుగానున్నవారు ప్రియమిత్రులు డా. చన్నాప్రగడ తిరుపతిరావుగారు—

అన్నిటికన్న మిన్నగా, నాకు మిక్కిలి ఓర్పుతో ఈ కాటమరాజు కథా విశేషములను వినిపించి, తమ అమూల్య సంపదయైన తాళపత్ర గ్రంథములను భక్తి విశ్వాసములతో నా కొసంగిన నిర్మల హృదయులు ఆంధ్రప్రదేశములోని వివిధ యాదవ గాథాకారులు—

ఈ కథలను సంతరించుటలో సహకరించి, ఆ మూరుమూల పల్లెలలో నాకు అన్నపానాదులు సమకూర్చినవారు అనేక అమృత హృదయులు—

అందరికిని నా కృతజ్ఞతాపూర్వక నమశ్శతములు.....


తెనుగుగడ్డ వీరగాథల పురిటిగడ్డ!
తెలుగుజాతి వీరరసప్రలుబ్ధ!
ఇక ఈ కాటమరాజు కథలు
నా జాతికి ఆమెతలగు ననుటలో సందియమేమున్నది!

ఇట్లు,
సుధీజన విధేయుడు,
తంగిరాల వెంకటసుబ్బారావు

"జ్ఞాన భారతి"
బెంగుళూరు 560056
ఋషస, భాద్రపద శుద్ధచవితి
-9-1975.




గంగమ్మ [తిరుపతి]



గంగజాతర చివరిరోజు
బంకమట్టితో
జేయఁబడు
పెద్ద గంగమ్మ
[తిరుపతి]




గంగజాతర [తిరుపతి]




యాదవరాజులు
పూజించిన
దొనకొండ
గంగగుడి
[గంగ దొనకొండ-
ప్రకాశం జిల్లా]



దొనకొండ గంగ గుడిలో నున్న శక్తులు,
యాదవ వీరులు



యాదవ వీరుడు
[గంగ దొనకొండ]




యాదవ వీరులు (గంగ దొనకొండ)



పంచలింగాల కొండపై భైరవుని రూపమున వెలసిన
పోలురాజు



ఓరుగంటి భేతాళుడు
[గంగ దొనకొండ]



'పెయ్యలతిప్ప' లేక 'ధనముకొండ' [గంగ దొనకొండ]




'తమకము చింత' – పంచలింగాలకొండ దిగువ
[కాటమరాజు సింహాసన ముండిన ప్రదేశము]




'గుడారు గుట్ట' – తమకము చింతప్రక్కన
[కాటమరాజు గుడారము వేసికొనిన ప్రదేశము]



గంగతర్కము జరిగిన పాలేటి ఒడ్డు [ఎఱ్ఱగడ్డపాడు]




పాలేటి మధ్య నున్న గుంటి గంగ [ఎఱ్ఱగడ్డ పాడు]



పంచలింగాల కొండ [కనిగిరి సీమ]




కొత్తమరాజు కోట
[పంచలింగాల కొండపై నుండి దృశ్యము]



పాపనూక ఒంటిస్తంభం మేడ శిథిలములు
[గంగ దొనకొండ]

పాపనూక విగ్రహం
[గంగ దొనకొండ]






దొనకొండ గంగగుడి ఎదురుగా నున్న
'కల్లి అరుగులు' లేక 'రాయబారపు అరుగులు



పాలేటి మధ్య నున్న
వీరినీడు విగ్రహము
చేతిలో-కొంగవాలుకత్తి
(ఎఱగడ్డపాడు)




దొనకొండ
గంగగుడిలోని
బొల్లావు
(కంచుతో చేసినది)




దొనకొండ
గంగగుడిలోని
బొల్లావు
(కొయ్యతో చేసినది)



'అగుమంచిబావి'
(గంగ దొనకొండ)




'అగుమంచి బావి'
[గంగ దొనకొండ]




అగుమంచిబావి యొద్దునఁగల 'అగుమంచిబొడ్డు'
(ఆగుమంచి పూజించిన శివలింగము?)



పెయ్యల తిప్పలోనున్న 'ఖత్తిరన్నగవి'



చంపుడుకట్టపై నున్న అగుమంచిపాదాలు
(దొనకొండ గంగగుడి)




అగుమంచి
సాగుమానముచేసిన
గుంతము
[దొనకొండ గంగగుడి]




కొమ్ములవారు [ప్రకాశం జిల్లా]



నుద్దుల గొల్లలు [ప్రకాశం జిల్లా-గంగదొనకొండ]



నుద్దులవారు ప్రదర్శించెడి తెరచీర [గంగ దొనకొండ]



నుద్దులవారు ప్రదర్శించెడి తెరచీర
[పంచలింగాలకొండ-వెంగళపురము]

# విషయ సూచిక


విషయము పుట

## 1. ఆవుల వలురాజు కథ

1. కృత్యాది 1
2. వలురాజు వంశవర్ణన 1
3. ఖండెమొండెముల కోట వర్ణన 3
4. కలభూత గంగురాజు కరణములను నిర్బంధించుట 4
5. కరణములు వలురాజు శరణు జొచ్చుట 8
6. శ్రీరాముని చాటువ – శిబి చక్రవర్తి చాటువ 13
7. కలభూత గంగురాజు కరణముల కొరకు గుఱ్ఱపు దళము నిచ్చి నర హరి అను వీరుని యలమంచికి పంపుట 18
8. వలురాజు నరహరిని పరాభవించి తరుముట 22
9. గంగురాజు తన తమ్ములగు రంగధామరాజు, రఘురామరాజు, చిన గంగురాజులను యుద్ధమునకు పంపుట 23
10. గంగురాజుతమ్ములు యలమంచిపై దండెత్తి వచ్చుట 24
11. గంగురాజుతమ్ముల నెదుర్కొనుటకై వలురాజు తన తమ్ములగు హరిపాలుడు, నందగోపాలుడు, గోవర్ధనుడు అనువారిని పంపుట 25
12. వలురాజుతమ్ములుశత్రు సైన్యములను ఎదుర్కొనుట 26
13. వలురాజుతమ్ములు శత్రు సైన్యములను చీల్చి చెండాడుట 29
14. (i)వలురాజుమంత్రి పులిముద్దు రామన్న, రంగధామరాజుమంత్రియగు రామలింగన్నతో పోరి, రణమున కూలుట. 30

(ii) వలురాజుమంత్రి దామసాని వెంగన్న రంగధామరాజు బావయగు రాజగోపాలుని చంపి వీరసస్వర్గము చేరుట 32

15. పలురాజుమంత్రి బండారు మల్లులు' గంగురాజు చెలికాడగు సరదారు పాపన్నతో పోరాడి కూలుట 33
16. హరిపాలుడు రంగధామరాజుతో యుద్ధము చేయుట 34
17. నందగోపాలుడు - రఘురామ రాజుతో పోరాడుట 35
18. గోవర్ధనుడు – చినగంగురాజుతో యుద్ధము చేయుట 36
19. యుద్ధమున మరణించిన వలురాజుతమ్ములను మంత్రులు యలమంచికి తీసికొని వచ్చుట 37
20. వలురాజు తన తమ్ములకై దుఃఖించుట 39
21. మంత్రి పల్లికొండ వలురాజును ఓదార్చుట 40
22. వలురాజు, కలభూత గంగురాజుతో యుద్ధము చేయ సమకట్టుట - పల్లికొండ వారించుట - వలురాజు నిశ్చయము మారకుండుట 41
23. పల్లికొండ సైన్యములను అయత్త పరచుట 43
24. వలురాజు తన కుమారుడగు పెద్దిరాజునకు పట్టము కట్టుట 45
25. వలురాజు ఖండెమొండెముల కోటపై దండెత్తుట 48
26. వలురాజు, కలభూత గంగురాజును యుద్ధమున కాహ్వానించుట 49
27. యాదవబలములు యుద్ధమునకు సిద్ధమగుట 51
28. ఖండెమొండెముల కోటయుద్ధము 53
29. వలురాజు- కలభూత గంగురాజుతో ద్వంద్వ యుద్ధము చేసి అతనిని వధించుట 56
30. వలురాజు గంగురాజుకొడుకునకు పట్టము కట్టుట 60
31. పల్లికొండ పూర్వ వృత్తాంతము 63
32. వలురాజు వైకుంఠమున కేగుట 66
33. వల్లమ్మ సాగుమానము 71
34. కొమరమ్మ వలపోత 74


## 2. పంపాద్రి కథ


1. ఇష్టదేవతా ప్రార్థన 77
2. కవి వంశాదికము 77

| | | |
|---|---|---|
| 3. | ఆవుల వలురాజుపుత్రులు సింహాద్రిరాజు, పెద్ది రాజు, యరనూక రాజు, నలనూకరాజు, పోలురాజు యలమంచి విడిచి పంపాద్రికి వచ్చుట. | 78 |
| 4. | పైడమ్మచింతపై గల పశువులు ఏష్యము పలుకుట | 80 |
| 5. | పల్లికొండ రాత్రివేళ పశువులకు ఆనపెట్టుట | 82 |
| 6. | మరునాటి ఉదయము పల్లికొండ పైడమ్మచింతను ప్రార్థించుట. | 83 |
| 7. | పల్లికొండ శకునపంతము చెప్పుడని పశువులను వేడుకొనుట. | 85 |
| 8. | పశువులు శకునపంతము తెలుపుట | 86 |
| 9. | పల్లికొండ, సింహాద్రి రాజాదులతో వారి భవిష్యత్తు చెప్పుట | 89 |
| 10. | శకునపంతము విని సింహాద్రిరాజు చిన్నబోవుట | 91 |
| 11. | పెద్దిరాజు అన్నకు ధైర్యము చెప్పుట | 92 |
| 12. | యాదవులు పంపాద్రి పట్టణమును నిర్మించుకొనుట | 93 |
| 13. | పంపాద్రి నగర వర్ణన | 95 |
| 14. | యాదవకాంతలు సంతానమును గోరి పంపాద్రి బసవన్నకు నోములు నోయ సమకట్టుట | 96 |
| 15. | కొమరక్క తన తల్లి వల్లమ్మ నోచిన నోములను వదినలకు వివరించుట. | 97 |
| 16. | పంపాద్రి బసవన్న నోములకు పల్లికొండ ఏర్పాట్లు కావించుట | 100 |
| 17. | వల్లవకాంతలు బసవన్న వ్రతమునకు సిద్ధమగుట | 101 |
| 18. | సింహాద్రి సీత బసవన్నను పూజించుట | 104 |
| 19. | యరనూక సీత బసవన్నను పూజించుట | 105 |
| 20. | నలనూకసీత బసవన్నను పూజించుట | 106 |
| 21. | పెద్దమ్మ వరుసక్రమమున బసవన్నను పూజించుటకు నిరాకరించుట | 107 |
| 22. | పోలురాజు సిరిదేవి బసవన్నను పూజించుట | 108 |
| 23. | చివరకు పెద్దమ్మ బసవన్నను పూజించుట | 109 |
| 24. | బసవన్న, పెద్దమ్మ పూజను తిరస్కరించుట. | 110 |
| 25. | పెద్దమ్మ బసవన్నను దూరుట | 111 |

| | | |
|---|---|---|
| 26. | పెద్దమ్మ జంగములను సంతర్పణకు పిలిపించుట | 116 |
| 27. | పెద్దమ్మ జంగములను భక్తితో పూజించుట | 117 |
| 28. | జంగములు పంక్తిభోజనమునకై పెద్దమ్మ కుమారుని కూర్చుండ బెట్టుమనుట | 119 |
| 29. | పెద్దమ్మ తనకు బిడ్డలు లేరని చెప్పుట | 120 |
| 30. | జంగములు సంతులేని పెద్దమ్మ అతిథ్యమును నిరాకరించుట | 121 |
| 31. | పెద్దమ్మ విచారము | 122 |
| 32. | కల్యాణ సోమేశ్వరుడు పెద్దమ్మ కలలో సాక్షాత్కరించుట | 122 |
| 33. | కల్యాణమునకు వచ్చినచో సంతానమిత్తునని సోమేశ్వరుడు పెద్దమ్మకు చెప్పుట | 123 |
| 34. | పెద్దమ్మ తన కలను భర్తకు చెప్పుట | 125 |
| 35. | పెద్దిరాజు కల్యాణమునకు పోవుటకు నిరాకరించుట | 127 |
| 36. | పెద్దమ్మ సంతానములేని సంపదలు వ్యర్థమని చెప్పుట | 128 |
| 37. | అన్నదమ్ముల బిడ్డలే తన బిడ్డలని పెద్దిరాజు పలుకుట | 129 |
| 38. | అన్నదమ్ముల బిడ్డలు తమ అక్కరకు రారని పెద్దమ్మ పలుకుట | 130 |
| 39. | పెద్దిరాజు సభచేసి బసవపురాణమును వినగోరుట | 131 |
| 40. | సంతానహీనులు బసవపురాణమును వినరాదని బ్రాహ్మణులు పెద్దిరాజునకు చెప్పుట | 132 |
| 41. | కల్యాణ కాంతసోమప్ప కామధేనువును పెద్దిరాజు కడకు పంపుట | 132 |
| 42. | కామధేనువు పెద్దిరాజు పంచలో దూడను పెట్టుట | 133 |
| 43. | సంతులేని పెద్దిరాజు ఇంటిపూరి దూసినందులకు తల్లిని లేగ ఆక్షేపించుట | 134 |
| 44. | పెద్దిరాజు సభచేసి పెద్దలతో తన కల చెప్పుట | 135 |
| 45. | దూరదేశముననున్న దేవుడు సంతాన మిచ్చునని పెద్దలు పెద్దిరాజుతో చెప్పుట | 136 |
| 46. | కల్యాణమున కేగుటకు పెద్దిరాజు పల్లికొండ అనుమతిని కోరుట | 136 |
| 47. | పల్లికొండ పెద్దిరాజును వారించుట | 137 |
| 48. | పెద్దిరాజు తన నిశ్చయమును విడనాడకుండుట | 138 |

49. పెద్దిరాజు పోలురాజునకు ఆవులపట్నము కట్టుట 139
50. పెద్దిరాజు పోలురాజునకు బుద్ధులు చెప్పుట 141

## 3. పెద్దిరాజు కథ

1. కథాప్రారంభము 144
2. సంతానము కొరకై పెద్దిరాజు కల్యాణమునకేగ కోరుట 145
3. పెద్దిరాజు ఆవులమందను సోదరులతో పంచుకొనుట 148
4. పెద్దిరాజు సోదరులు దిక్కున కొకరగుట 149
5. కొమరక్క పెద్దమ్మను దూరుట 153
6. పెద్దిరాజు కల్యాణ నగరమునకు బయలుదేరుట 154
7. పెద్దిరాజు కాటకోటీశ్వరుని పూజించుట 156
8. కాటమరాజు జననము 157
9. పెద్దమ్మ పాపసంహారినోము నోచి పాపనూకను కనుట 158
10. కల్యాణ సోమేశ్వరుడు పెద్దిరాజును జన్మభూమికి తిరిగి పొమ్మనుట 159
11. కల్యాణము గంగురాజు, పెద్దిరాజును చూడవచ్చుట 160
12. గోవర్ధనగిరి చాటువ 161
13. పెద్దిరాజు గండభేరుండములను అదుపులో పెట్టుట 163
14. పెద్దిరాజు కల్యాణనగరమున నిలచిపోవుట 164
15. పెద్దిరాజు కనకరేపల్లె కట్టించుట 165
16. పెద్దిరాజు గంగురాజువెంట విజయయాత్రలకు వెడలుట 167
17. కనకదుందుముల కోట గెలుపు 169
18. ఏడు కుంచిముల గెలుపు 172
19. పెద్దిరాజు సన్యాసుల కోటను ధ్వంసము చేయుట 174
20. సన్యాసులు పెద్దిరాజును శపించుట 174
21. వాలికేతువరాజు వంశచరిత్ర 175
22. వాలికేతువరాజు జంయెము, కాటమరాజు పేరున వచ్చుట 176
23. పెద్దిరాజు తనవారికి యుద్ధ ధర్మము లుపదేశించుట 179
24. ఆర్లపెంటయుద్ధము 180
25. పెద్దిరాజు శత్రుసైన్యమును నుగ్గుమాడుట 184

| | | |
|---|---|---|
| 26. | పెద్దిరాజు వాలికేతువరాజుల ద్వంద్వ యుద్ధము | 185 |
| 27. | యాదవసైన్యములు హతమగుట | 187 |
| 28. | పెద్దిరాజు గుఱ్ఱము కూలుట | 189 |
| 29. | పెద్దిరాజు యుద్ధరంగమున వరుగుట | 191 |
| 30. | గంగ, పోతురాజును రణరంగమునకు కావలి యుంచుట | 192 |
| 31. | పెద్దమ్మకు గంగ కల చెప్పుట | 194 |
| 32. | కల్యాణపు రాజకుమారెలు పెద్దమ్మకు కల విప్పిచెప్పుట | 202 |
| 33. | పెద్దిరాజు ఆడియారములు పెద్దమ్మకు చేరుట | 207 |
| 34. | గరిడిలోనున్న కాటమరాజు తండ్రి మరణవార్త వినుట | 211 |
| 35. | తండ్రిపగ తీర్చుటకై కాటమరాజు తల్లి అనుమతి కోరుట | 217 |
| 36. | పెద్దమ్మ బాలుని యుద్ధమున కంపుటకు భయపడుట | 218 |
| 37. | కాటమరాజు ధైర్యోక్తులు | 219 |
| 38. | పెద్దమ్మ కాటమరాజును దీవించుట | 221 |
| 39. | గురుభక్తుని చాటువ | 224 |
| 40. | కల్యాణసోమేశ్వరుడు కాటమరాజుకు అండగా నిలబడుట | 230 |
| 41. | కాటమరాజు తన తండ్రి కళేబరమునకై రణరంగములో వెదకుట | 232 |
| 42. | రణభూమి వర్ణన | 234 |
| 43. | కాటమరాజు తనతండ్రిని కనుగొనలేక విచారించుట | 237 |
| 44. | పోతురాజు-కాటమరాజుల వివాదము | 239 |
| 45. | గంగా-కాటమరాజుల తరకవాదము | 242 |
| 46. | గంగ, కాటమరాజును పెండ్లాడగోరుట | 246 |
| 47. | కాటమరాజు గంగకు కొలుపులు చేయింతుననుట | 246 |
| 48. | గంగ కాటమరాజుకు రణరంగమున హతులైన వీరులను చూపుట | 248 |
| 49. | గంగ; కాటమరాజుకు పెద్దిరాజు శవమును చూపుట | 250 |
| 50. | కాటమరాజు తండ్రి శవమును చూచి దుఃఖించుట | 251 |
| 51. | గంగ పెద్దిరాజును బ్రతికించుట | 254 |
| 52. | గంగ భట్టువేషమున వాలికేతువరాజు వద్దకేగి కాటమరాజు యుద్ధాహ్వానము నందించుట | 257 |
| 53. | వాలికేతువరాజు యుద్ధ సన్నాహములు | 258 |

54. కాటమరాజు శత్రుసైన్యమును హతముచేయుట 259
55. వాలికేతువరాజు వధోపాయమును గంగ కాటమరాజుకు తెలుపుట 262
56. కాటమరాజు వాలికేతువరాజును వధించుట 262
57. కాటమరాజు తన తండ్రిని వైకుంఠమున కంపుట 267
58. కాటమరాజు తన తండ్రి కళేబరముతో కనకరేపల్లెకు కదలుట 267
59. పెద్దమ్మ వలపోత 270
60. పెద్దమ్మ సాగుమానమునకు సంసిద్ధమగుట 273
61. గుండము నిర్మాణము 274
62. పెద్దమ్మ బిడ్డలను చూచుకొని దుఃఖించుట 276
63. పెద్దమ్మ తన బిడ్డలను పెందోటముద్దమ్మ కప్పగించుట 278
64. బిడ్డలను భక్తిరన్న కప్పగించుమని పెద్దమ్మ చెప్పుట 282
65. పెద్దమ్మ గుండమున దుమికుట 283
66. ఫలశ్రుతి 285


## 4. పోలురాజు కథ


1. ఇష్టదేవతా ప్రార్థన 286
2. కవిపేరు, నివాసము 287
3. పోలురాజు పంపాది నుండి శ్రీరంగమునకు బయలుదేరుట. 287
4. పోలురాజు రంగనాథుని దర్శనమునకు కానుకలు సమకూర్చు మనుట 289
5. దైవదర్శనమునకు పోలురాజు బయలుదేరుట 290
6. చోడాని కావేరి వెట్టిపని విషయమై తన మంత్రులను అడుగుట 292
7. మంత్రులు పోలురాజును గురించి చెప్పుట 293
8. పోలురాజును పట్టుకొని రమ్మని చోడాని మంత్రులతో చెప్పుట 293
9. మంత్రులు పోలురాజుతో చోడాని ఆజ్ఞ చెప్పుట 294
10. పోలురాజు కోపముతో తిరుమందుల మల్లును చూచుట 294
11. మంత్రులు బ్రాహ్మణులు గనుక అవమానపరచక కొలువు వెళ్ళ గొట్టించుమని పోలురాజు పల్లికొండతో చెప్పుట 298

12. పోలురాజు విభవశౌర్యాదులను గురించి చోడాని మంత్రులడుగుట 299
13. చంద్రగుప్తుని చాటువ-(పోలురాజు పుట్టుకను మంత్రులు చోడానితో చెప్పుట) 300
14. చంద్రగుప్తునితో గోపాలకులు కవిలావు పాలీయని విషయమును చెప్పుట. 301
15. చంద్రగుప్తుడు అడవిలో పుట్టను త్రవ్వించుట—అతడు సైన్య సమేతముగా మూర్ఛిల్లుట. 304
16. మల్లికాదేవి చాటువ—మల్లికాదేవి శివుని ప్రార్థించుట. 305
17. మల్లికాదేవికి శివుడు ప్రత్యక్షమై వరములొసంగుట. 306
18. మూర్ఛ తెలిసిన చంద్రగుప్తుడు శ్రీశైలమల్లికార్జునునకు దేవాలయాదులు కట్టించుట. 307
19. చోడాని పోలురాజు పశువుల మందను గోపాలకులను శపించుట 308
20. పోలురాజు చోడాని సైన్యమును రౌతులను శపించుట 310
21. చోడాని పోలురాజుతో స్నేహము చేయగోరి, దేవాలయపు గచ్చునకు పోలురాజును పాలు అడుగ మంత్రులను పంపుట 312
22. పశువుల మందవద్ద నుంచి దేవాలయము వరకును కాలువతీసి గచ్చు చేయించినచో ఆ కాలువ వెంట పాలు పంపుదునని పోలురాజు చెప్పుట 314
23. గచ్చుకాలువ వెంట పోలురాజు చోడానికి పాలు పంపుట 316
24. తిరుమందుల మల్లునిపోయి, కాలువవెంట పాలు పంపితిమని చోడానికి చెప్పుమనుట 317
25. శ్రీరంగమునుండి ఆలమంద సమేతముగా వెడలి చెరుకూరు వద్ద విడుదులేర్పాటు చేయుమని పోలురాజు తిరుమందుల మల్లుతో చెప్పుట 319
26. నెల్లూరు ప్రభువగు ముక్కంటిని కావేరి వెట్టికి తీసికొని రమ్మని చోడాని పట్టెమ మురహరుని పంపుట. 320
27. ముక్కంటి పట్టెమ మురహరుని శపించుట 322
28. ముక్కంటి శపించినాడని పట్టెమ మురహరుడు చోడానితో చెప్పుట 323

29. ముక్కంటి చాటువ లేక బ్రాహ్మణ చాటువ—— (ముక్కంటి జననమును గురించి మంత్రులు చోడానితో చెప్పుట) 324

29ఎ. విరూపాక్షభొట్లు భార్య అస్తికలను కాశిలో కలుప బయలుదేరుట 325

30. ఆడవిలో విరుపాక్షభొట్లు బ్రొద్దుగ్రుంకి బోయలవద్ద కేగుట 326

31. విరూపాక్షభొట్లు తన కుమార్తె పార్వతిని ఆడవిలో కాలయ్య విట్టయ్యల తల్లిదండ్రులకు అప్పగించి వెళ్లుట. 328

32. విరూపాక్షభొట్లు అమరావతి వద్ద కృష్ణానదిలో స్నానము చేయ బోవుట 329

33. అమరలింగేశ్వరుడు విరూపాక్షభొట్లును దానమడుగుట 329

34. అడవిలో విడవి వచ్చిన తనకుమార్తె పార్వతిని విరూపాక్షభొట్లు అమరలింగేశ్వరునకు దానమిచ్చుట 330

35. పార్వతికి యౌవనము ప్రవేశింపగా అమరలింగేశ్వరుడు అర్ధరాత్రి వేళ వచ్చి ఆమెను కౌగిలించుకొనుట 331

36. గర్భవతియైన పార్వతిని తల్లి గర్భమెటులయ్యెనని ప్రశ్నించుట 332

37. ఆడవిలో వేటాడివచ్చి నమస్కరించిన కొడుకులగు కాలయ్య విట్టయ్యలను తల్లి దీవింపకుండుట 333

38. పార్వతికి గర్భమెటులయ్యెనని తల్లి కుమారుల నడుగుట 333

39. కాలయ్య విట్టయ్యలు యుద్ధసన్నద్ధులగుట 334

40. అన్నలిద్దరు యుద్ధసన్నద్ధులు కాగా, పార్వతి యేడ్చుచు, దొంగను పట్టియిత్తుననుట 335

41. పార్వతి అమరలింగేశ్వరుని చెరగుబట్టుకొని "నీవెవర"వని అడుగుట 336

42. పార్వతికి పుట్టబోయెడి పిల్లవాని లక్షణములు అమరలింగేశ్వరుడు చెప్పుట 337

43. పార్వతి అన్నలతో అమరలింగేశ్వరుడు చెప్పిన మాటలు చెప్పుట 338

44 బాలుడగు ముక్కంటి తన మేనమామలతో వేటకు పోవుట 339

45, ముక్కంటి, దేవాలయమును నెల్లూరు పట్టణమును కట్టించుట. 341

| | | |
|---|---|---|
| 46. | చోడాని ముక్కంటిని మూడవకన్ను పోవునటుల త్రొక్కుట | 342 |
| 47. | ముక్కంటి భయపడి సైన్యసమేతముగా చోడానిని శరణువేడుట-చోడాని ముక్కంటికి సర్వాధిపత్యము నొసంగుట | 343 |
| 48. | జంగాల చాటువ | 344 |
| 49. | కావేరివెట్టికి చెరుకువాడ జంగాలను పట్టుకొని రమ్మని ముక్కంటి పట్టెమ మురహరునికి సెలవిచ్చుట | 344 |
| 50. | శీలామంతులు పట్టెమ మురహరునితో "ఈ రాత్రి భోజనము చేసి పరుండుడు, ఉదయము వెళ్లుదము" అని చెప్పుట. | 345 |
| 51. | పోలురాజును శరణు వేడుడని శీలాంబ తన కొడుకులకు చెప్పుట | 346 |
| 52. | జంగాలు పోలురాజు మరుగుజేర వెళ్లుట | 347 |
| 53. | పోలురాజు జంగాలకు అభయమిచ్చుట | 348 |
| 54. | మురహరుడు జంగాల కొంగులుబట్టి యీడ్చి 'పదు'డని అదలించుట | 349 |
| 55. | మురహరుడు మొదలగువారిని కొలువువెళ్ళగొట్టుమని పోలరాజు ఆజ్ఞాపించుట | 350 |
| 56. | జంగాల నీయకున్నచో కీడుమూడునని పల్లికొండ పోలురాజుతో చెప్పుట | 350 |
| 57. | కపోత చాటువ(ఎరుకలవానిని పక్షిరక్షించినకథనుపోలురాజుచెప్పుట) | 351 |
| 57ఎ. | గయుని చాటువ | 356 |
| 58. | శీలామంతులను జంగాల సహితముగా శ్రీశైలము పంపుమని పల్లికొండ పోలురాజుతో చెప్పుట | 357 |
| 59. | సైన్యమునుతోడిచ్చి పోలురాజు జంగాలను శ్రీశైలమునకు పంపుట | 359 |
| 60. | జంగాలు ''యుద్ధపరిణామమును ఎవ్వరిచే విందుము" అని అడుగగా పోలురాజు గుర్తులు చెప్పుట | 360 |
| 61. | జంగాలను పట్టుకొని వచ్చుచుండ పోలురాజు అడ్డగించెనని పట్టెమ మురహరుడు చోడానితో చెప్పుట | 361 |
| 62. | ఆగ్రహముచెందని చోడానితో ముక్కంటి పూర్వము సోదరులైన వారి విరోధములను గురించి చెప్పుట | 362 |

63. ముక్కంటి వెట్టికి వచ్చినప్పుడు చోడాని తనకు వాగ్దానమ చేసిన సర్వాధిపత్యమును గురించి హెచ్చరించుట 363

64. యుద్ధసన్నద్ధులై వచ్చిన సామంత ప్రభువుల సైన్యములను చోడాని సత్కరించుట 365

65. ముక్కంటి పోలురాజువద్దకు భట్టును పంపుట 366

66. పల్లికొండ సలహాతో పోలురాజు యాదవ సేనలకు ఆజ్ఞనిచ్చుట 367

67. పోలురాజు యుద్ధమునకు వెడలుట 369

68. ముక్కంటి తన సేనలకు యుద్ధము చేయుటకు సెలవొసంగుట 370

69. చోడాని మేనల్లుడు ఉండ్రవెల్లి వుద్దన్నతో పల్లికొండ సైన్యము తలపడుట 371

70, ముక్కంటి హతశేష సైన్యమును పురికొల్పుకొని యుద్ధమునకు వెడలుట 374

71. ముక్కంటి-పోలురాజుల ద్వంద్వ యుద్ధము 374

72. పోలురాజు ముక్కంటిని నరుకగా అతడు నేలకూలుట 375

73, పోలురాజు నేలకు ఒరగుట 375

74. పల్లికొండ మూర్ఛిల్లుట 376

75. పల్లికొండ మూర్ఛతెలిసి, పోలురాజును చేతితో నిమురుట 376

76. పోలురాజు మూర్ఛతెలిసి పల్లికొండతో మాటలాడుట 377

77. శ్రీశైలము చేరిన జంగాలు లింగపూజ చేయుచుండగా పోలురాజు చెప్పిన గుర్తులు కనిపించుట 379

78. శ్రీశైల మల్లికార్జునుడు జంగాలతో కలసి చెరుకూరుకు వచ్చి పోలురాజునకు మోక్షమొసంగుట 381


## 5. బల్లికురవ పోట్లాట


1. పల్లికొండాదులు అర్ధవీడుకువచ్చి సిరిదేవితో పోలురాజు మరణవార్త తెలుపుట 383

2. సిరిదేవి, కొమరక్క మొదలగు యాదవకాంతలు సాగుమానమునకు సిద్ధమగుట, 385

| | | |
|---|---|---|
| 3. | పోలురాజు మహిమచే అగ్నిగుండములు ఆరిపోవుట | 389 |
| 4. | పల్లికొండ బాలరాజులను యాదవ కాంతలను సంపదలను తీసికొని యలమంచికి పయనమగుట | 390 |
| 5. | బాలరాజులకు అపశకునములగుట | 392 |
| 6. | యాదవులు బల్లికురువను చేరుట | 395 |
| 7. | ఇమ్మడక్క-మరాజు బాలరాజులను చంపుటకు ప్రయత్నించుట. | 397 |
| 8. | పల్లికొండ బాలరాజులను యుద్ధమునకు ప్రోత్సహించుట | 399 |
| 9. | శ్రీశైలమునుండి బాలరాజుల సహాయమునకు కల్లందుల మారినేడు, గోసంగి వీరుడు మసిలినీడు, బొల్లావు, ఏడు ఎద్దులు బల్లికురువకు వచ్చుట. | 402 |
| 10. | యాదవులు బొల్లావును ప్రార్థించి పూజించుట | 403 |
| 11. | పల్లికొండ కల్లందుల మారినీని, గోసంగి మసిలినీని యుద్ధమునకు పురికొల్పుట | 405 |
| 12. | యుద్ధ ప్రారంభము - బాలరాజుల పరాక్రమము | 406 |
| 13. | మసిలినీడు, కల్లందుల మారినీడుల విక్రమము, | 408 |
| 14. | కల్లందుల మారినేడు ఇమ్మడక్క-మరాజును సంహరించుట | 411 |
| 14ఎ. | గోసంగి వీరుల యుద్ధము | 411 |
| 15. | మసిలినీడు పరాక్రమించి వీరభల్లాణుని కూల్చుట | 413 |
| 16. | బోడావులన్నెపాకు కంచర్ల గజకంఠకుని చంపుట | 414 |
| 17. | బొల్లావు జగడము | 415 |
| 18. | యుద్ధమున మరణించిన వీరులకై అయితమరాజు విలపించుట | 417 |
| 19. | కల్లందుల పోల్నేడు తండ్రి మరణమునకు దుఃఖించుట | 418 |
| 20. | పోల్నేని పల్లికొండ ఓదార్చుట | 420 |
| 21. | యుద్ధభూమి వర్ణన | 421 |
| 22. | మార్నేని మాకమ్మ సాగుమానము | 422 |
| 23. | మసిలినీని మారము, బోడావుల అన్నమ్మ తమ పుత్రులను సిరి దేవి కొమరక్కలకు అప్పగించుట | 424 |
| 24. | మాతంగ కాంతల సాగుమానము | 427 |

| | | |
|---|---|---|
| 25. | యాదవులు తిరిగి యలమంచికి ప్రయాణము సాగించుట | 429 |
| 26. | పల్లికొండాదులు పంప్రాచిని చేరి యలమంచిలోని చల్లవారికడకు దూతను పంపుట | 432 |
| 27. | చల్ల పిన్నమనీడు పోలురాజాదులమరణమునకు దుఃఖించుట | 434 |
| 28. | పల్లికొండాదులు యలమంచిని సమీపించుట | 435 |
| 29. | చల్ల పిన్నమనీడు తన తమ్ములతోగలసి అయితమ రాజాదులకు స్వాగతమిచ్చుట | 438 |
| 30. | అయితమరాజు నగర ప్రవేశము | 440 |
| 31. | పల్లికొండ, అయితమరాజును, చల్లపిన్నమనీని సింహాసనముపై కూర్చుండ బెట్టుట | 442 |


## 6. కాటమరాజుకు పట్నం కట్టిన కథ


| | | |
|---|---|---|
| 1. | కృత్యాది | 444 |
| 2. | పల్లికొండ పోలురాజుపుత్రులను తీసికొని పంపాద్రికి వచ్చుట | 447 |
| 3. | సిరిదేవికి గంగ కలలో కనిపించుట | 448 |
| 4. | పల్లికొండాదులు సర్వసిద్ధిలో నిలుచుట | 451 |
| 5. | చల్ల పిన్నమనీడు పరివారముతో పల్లికొండాదులకు స్వాగత మొసగుట | 453 |
| 6. | పల్లికొండ పిన్నమనేనికి పోలురాజు వృత్తాంతము చెప్పుట | 454 |
| 7. | పోలురాజు చోడరాజుకు కాలువద్వారా పాలుపంపుట | 455 |
| 8. | పోలురాజుకు ఆపశకునము లగుట | 455 |
| 9. | చోడరాజు జంగములను వెట్టికై నిర్బంధించుట | 456 |
| 10. | జంగాలు పోలురాజును శరణుజొచ్చుట | 457 |
| 11. | పోలురాజు జంగాలను శ్రీశైలమునకు పంపుట | 458 |
| 12. | నిలకలమర్రి పోట్లాట | 463 |
| 13. | పోలురాజు కాలవిట్టుని సంహరించుట | 469 |
| 14. | పోలురాజు రణరంగమున వరుగుట | 471 |

| | | |
|---|---|---|
| 15. | పల్లికొండ పిన్నమనేనికి బల్లికురువ వృత్తాంతము చెప్పుట | 472 |
| 16. | శ్రీశైలమునుండి గోసంగి వీరులు, బొల్లావు బల్లికురువకు వచ్చుట | 473 |
| 17, | యుద్ధవర్ణన | 476 |
| 18. | మళానపాగు, మార్నేడులు కూలుట | 477 |
| 19. | బొల్లావు యుద్ధము | 478 |
| 20. | యాదవ సతుల సాగుమానములు | 479 |
| 21. | పల్లికొండ పిన్నమనీనికి నలనూకరాజు వృత్తాంతము చెప్పుట | 480 |
| 22. | నలనూకరాజు పులులకు అభయమిచ్చుట | 481 |
| 23. | పులుల కారణముగ నలనూకరాజునకు నున్నభూపతికి యుద్ధమగుట | 482 |
| 24. | నలనూకరాజు వీరమరణ మందుట | 482 |
| 25. | నలనూకిరాజు కుమారుని వృత్తాంతము | 483 |
| 26. | బాలరాజులు యలమంచి ప్రవేశించుట | 484 |
| 27. | పల్లికొండ సూచనపై అచ్యుతమరాజు సింహాసనముపై కూర్చుండుట | 489 |
| 28. | కల్యాణముసుండి కాటమరాజును తీసికొని రావలెనని పల్లికొండ ప్రతిపాదించుట | 490 |
| 29. | సింహాద్రిరాజు కొడుకులను యలమంచిలో నిలిపి యాదవులు బయలు దేరుట | 491 |
| 30. | ఓరుగంటి సమీపమున మరి యొక యలమంచి నగర నిర్మాణము | 494 |
| 31. | యాదవరాజులు అవులమందలను చూడబోవుట | 495 |
| 32. | ఆవులు పడమటి ముఖమై నిలుచుట | 498 |
| 33, | కాటమరాజును తోడికొని రావలెనని పల్లికొండ తెలుపుట | 499 |
| 34. | పల్లికొండ భక్తిరన్నను కల్యాణము పంపుట | 500 |
| 35. | భక్తిరన్న జంగమ వేషమున కల్యాణ నగరమున సంచరించుట | 502 |
| 36. | గంగభూపతి భక్తిరన్నను పూజించుట | 503 |
| 37. | పాపనూక యాదవ గోత్రములు పాడుట | 505 |
| 38. | భక్తిరన్న పెద్దిరాజుబిడ్డలను తనవెంట పంపుమని గంగరాజు కడుగుట | 506 |
| 39. | భక్తిరన్న పెద్దమ్మగుండమువద్ద సాక్షి పలికించుట | 508 |

| | | |
|---|---|---|
| 40. | కాటమరాజు గంగురాజు బిరుదులను స్వీకరించుట | 509 |
| 41. | భక్తిరన్న కాటమరాజు పాపనూకలతో యలమంచి చేరుట | 512 |
| 42. | భక్తిరన్న కాటమరాజుకు బంధువుల పరిచయము చేయుట | 514 |
| 43. | గంగా కాటమరాజుల వివాహ ప్రయత్నము | 515 |
| 44. | గంగ అలంకరణ | 517 |
| 45. | కాటమరాజుకు గంగ పండ్రెండు హస్తములతో దర్శనమిచ్చుట | 518 |
| 46. | కాటమరాజు గంగను గుర్తించుట | 519 |
| 47. | కాటమరాజు పగవారిని గెలుచువరకు వీరకంకణము విప్పననుట | 519 |
| 48. | కాటమరాజును ఆవుల మందకు పట్టము కట్టవలెనని పల్లికొండ ప్రతిపాదించుట | 520 |
| 49. | పిన్నమనేడు మొదలగువారు పల్లికొండను అక్షేపించుట | 521 |
| 50. | పల్లికొండ బసవన్న ఇష్టమును అనుసరింతమనుట | 522 |
| 51. | బసవన్న కాటమరాజును ఆవుల రాజుగా ఎన్నిక చేయుట | 525 |
| 52. | కాటమరాజు శ్రీ కృష్ణుని తమకముపై కూర్చుండదగునని పిన్నమనీడు సూచించుట | 526 |
| 53. | తమకము చరిత్ర | 527 |
| 54. | కాటమరాజు శ్రీ కృష్ణుని తమకముపై కూర్చుండుట | 530 |
| 55. | ఫలశ్రుతి | 530 |


## 7. కరియావులరాజు కథ


| | | |
|---|---|---|
| 1. | కృత్యాది | 531 |
| 1ఎ. | ఓరుగంటి బాచయ్య యాదవుల యలమంచిని ధర్శించుట | 531 |
| 2. | బాచయ్య యాదవపీరులకు ఓరుగంటి ముగ్గురు మాష్టీల వృత్తాంతము చెప్పుట | 532 |
| 3. | యాదవ పీరులు ఓరుగంటి శంభుని తిరుణాలకు బయలుదేరుట | 534 |
| 4. | యాదవపీరులకు శుభశకునములగుట | 538 |
| 5. | ఆయితమరాజు ప్రతాపరుద్రుని వద్దకు భట్టును పంపుట | 541 |
| 6. | కరియావులరాజు ఓరుగంటి పట్నములోని కేగుట | 548 |

| | | |
|---|---|---|
| 7. | కలియుగ భేతాళుని బోడికలు తమ గురువు పరాక్రమమును పొగడుట | 544 |
| 8. | కరియావులరాజు భేతాళుని బిరుదుల తొలగింపుమని చెప్పంపుట | 546 |
| 9. | కరియావులరాజు భేతాళుని బిరుదులను తన్నుట | 551 |
| 10. | భేతాళుడు కరియావులరాజుతో యుద్ధమునకు సిద్ధమగుట | 552 |
| 11. | భేతాళుని భార్య చిటిగోపుకు అపశకునములగుట | 557 |
| 12. | భేతాళుడు యుద్ధమునకు ముస్తాబగుట | 560 |
| 13. | ప్రతాపరుద్రుడు భేతాళుని కరియావులరాజును తన సముఖమునకు పిలిపించుట | 564 |
| 14. | భేతాళునితో పోరనున్న కరియావులరాజును చూచి పౌరకాంతలు చింతించుట | 567 |
| 15. | ప్రతాపరుద్రుని సమక్షమున భేతాళుడు, కరియావుల రాజుల ద్వంద్వయుద్ధము | 569 |
| 16. | కరియావులరాజు కలియుగ భేతాళుని సంహరించుట | 570 |
| 17. | కన్నమాధీరుడు కరియావులరాజు నెదిరించుట | 570 |
| 18 | కరియావులరాజు కన్నమాధీరుని వధించుట | 572 |
| 19. | భట్టావుల వల్లభన్న రంపాల కేశవుని చంపుట | 573 |
| 20. | చిటిగోపు విలాపము | 574 |
| 21. | చిటిగోపు సాగుమానము | 576 |


## 8. పాపనూక కథ


| | | |
|---|---|---|
| 1. | కృత్యాది | 577 |
| 2. | పల్లికొండ దొనకొండలో కొలువుతీరుట | 577 |
| 3. | పల్లికొండ పాపనూక వివాహప్రస్తావన చేయుట | 579 |
| 4. | పాపనూకకు నాచకూళ్ళ నాయునికి పెండ్లిపొంతన కుదురునని బ్రాహ్మణులు చెప్పుట | 586 |
| 5. | పాపనూక ఇల్లు వెడలినచో పుట్టింటి సిరి పోవునని జ్యోతిష్కులు చెప్పుట | 587 |

| | | |
|---|---|---|
| 6. | నాచకూళ్ళ నాయని ఇల్లరిక ముంచుమని సిరిదేవి కొమరక్క నడుగుట | 589 |
| 7. | కొమరక్క నిష్ఠురోక్తులాడి నిరాకరించుట | 590 |
| 8. | కొమరక్క తన అన్నలను తలచుకొని వలపోవుట | 591 |
| 9. | పాపనూకను మేడలో నుంచుమని బ్రాహ్మణులు అయితన్నకు చెప్పుట | 594 |
| 10 | పాపనూకకై అయితన్న దుఃఖించుట | 595 |
| 11. | మేడ కట్టించుమని సిరిదేవి అయితన్నకు చెప్పుట | 597 |
| 12. | కాటమరాజు అనుమతి కావలెనని అయితన్న పలుకుట | 597 |
| 13. | సిరిదేవి కాటమరాజుకు కమ్మలు బ్రాయించుట | 598 |
| 14. | కమ్మలు గైకొని కాలారి ప్రయాణము | 599 |
| 15. | కాటమరాజుకు దుస్స్వప్నమగుట | 602 |
| 16. | పద్మరాఘవుడు కాటమరాజుకు కలవిప్పి చెప్పుట | 604 |
| 17. | కాలారి కాటమరాజుకు కమ్మలనొసగుట | 606 |
| 18. | కమ్మలు చదివి కాటమరాజు దుఃఖించుట | 607 |
| 19. | కాటమరాజు పద్మరాఘవునకు కల్యాణనగర వృత్తాంతము చెప్పుట | 608 |
| 20. | పద్మరాఘవుడు కాటమరాజును ఓదార్చుట | 624 |
| 21. | హరిశ్చంద్రుని చాటువ | 624 |
| 22. | శ్రీరాముని చాటువ | 625 |
| 23. | దుర్యోధనుని చాటువ | 630 |
| 24. | దేవతలు కాటమరాజుతో చెల్లెలిపై ఆశ విడువుమని చెప్పుట | 631 |
| 25. | పద్మరాఘవుడు కాటమరాజునకు తన వృత్తాంతము చెప్పుట | 632 |
| 26. | పద్మరాఘవుని చూచి ఆవులు బెదరిపోవుట | 632 |
| 27. | పద్మరాఘవుని తాత నానినాయుడు గోహత్యచేయుట | 633 |
| 28. | కాటమరాజు ఆవులమందను సేవించుమని పద్మరాఘవునకు గురువైన కమలనాభుడు చెప్పుట | 634 |

| | | |
|---|---|---|
| 29. | గొడ్డుటావుల పాలు పితుకుమని కాటమరాజు పద్మరాఘవు నాజ్ఞాపించుట | 636 |
| 30. | పద్మరాఘవుడు గొడ్డుటావుల పాలు పితుకుట | 636 |
| 31. | మారుజాబులు వ్రాసి పంపుమని పద్మరాఘవుడు కాటమరాజుకు చెప్పుట | 637 |
| 32. | కాటమరాజు సిరిదేవికి తిరుగుకమ్మలు వ్రాయించుట | 638 |
| 33. | కాటమరాజు కమ్మలను సిరిదేవి చదివించుకొనుట | 640 |
| 34. | మేడకట్టించుమని సిరిదేవి అయితన్న నాదేశించుట | 641 |
| 35. | మేడకట్టుడని సిరిదేవి కాపుల నాజ్ఞాపించుట | 643 |
| 36. | కలపకై అడవులకు బండ్లు బయలుదేరుట | 644 |
| 37. | బండ్ల ప్రయాణము | 645 |
| 38. | స్తంభపు వ్రాను కొరకై కాపులు వెదకుట | 650 |
| 39. | చెంచునాయుడు స్తంభపు వ్రాను చూపుట | 651 |
| 40. | వ్రాను నరుకగా రక్తము కారుట | 652 |
| 41. | ధనముకొండ నాశనమగునని ఎర్రయ్య కాపులతో చెప్పుట | 652 |
| 42. | బండ్ల తిరుగుప్రయాణము | 654 |
| 43. | ఊరిబయట ఒంటి స్తంభపు మేడ నిర్మాణము | 656 |
| 44. | వీరగంగ పాపనూకను నిద్రలేపుట | 660 |
| 45. | వీరగంగ పాపనూకకు మేడవృత్తాంతము చెప్పుట | 662 |
| 46. | పాపనూక దుఃఖము | 662 |
| 47. | సిరిదేవి పాపనూకకు ధైర్యము చెప్పుట | 663 |
| 48. | పాపనూక గోడు | 664 |
| 49. | పాపనూకకు శిరసంటుటకు సిరిదేవి కోడళ్ళు నిరాకరించుట | 665 |
| 50. | వీరగంగ పాపనూకకు శిరసంటుట | 667 |
| 51. | పాపనూకను అలంకరించుట | 669 |

52. పాపనూక గోడుగోడున ఏడ్చుట 670
53. పాపనూక బంధువర్గమును శపించుట 674
54. పాపనూకను మేడలో ప్రవేశపెట్టుట 675
55. పాపనూకను మేడలో విడచి యాదవకాంత లందరును దిరిగివచ్చుట 678

# అనుబంధము

## కరియాపులరాజు కథ - ప్రత్యంతరము

1. ఓరుగంటి రాయబారులు యాదవులకడకు వచ్చుట 679
2. శంఖుని తిరునాల చూచుటకు వచ్చితిమని యాదవులు ఓరుగంటి వారికి చెప్పుట 680
3. పట్టాభిరుద్రుడు యాదవులను మోసముచేసి చంపనెంచుట 683
4. పట్టాభిరుద్రుడు యాదవవీరులను ముగ్గురిని మాత్రమే కోటలోనికి రమ్మనుట 683
5. పల్లికొండ, అయితమరాజు, పుత్తమరాజులు కోటలోని కేగ నిశ్చయించుకొనుట 687
6 కరియావులరాజు, పుల్లావుల కేశవయ్యలను సంపదగుడార్లకు కావలియుంచుట 689
7. యాదవవీరులు ఓరుగంటి శంఖుని సేవింప బయలుదేరుట 693
8. పట్టాభిరుద్రుడు యాదవవీరుల కొరకు అలుగుల సింహాసనము నేర్పాటు చేయుట 694
9. పట్టాభిరుద్రుడు యాదవవీరులతో కపట ప్రీతితో మాటలాడుట 695
10. సింహాసనముపై కూర్చుండుడని పట్టాభిరుద్రుడు యాదవవీరులను ప్రార్థించుట 695
11. పల్లికొండ అలుగుల సింహాసనమును పూవుల సింహాసనముగా కూర్చుట 696

| | | |
|---|---|---|
| 12. | అయితమరాజు ఓరుగంటి సింహాసనమెక్కి ధర్మపరిపాలన చేయుట | 697 |
| 13. | ఓరుగంటివారు యాదవవీరులకు విషాన్నము పెట్టదలచుట | 698 |
| 14. | విషాన్నము తిని పట్టాభిరుద్రుని పట్టపుదేనుగు చచ్చుట | 698 |
| 15. | ఓరుగంటివారు దివాణము వాకిండ్లముందు కావుపాతర్లు త్రవ్వించుట | 699 |
| 16. | పల్లికొండ విషాన్నమును అమృతాన్నముగా మార్చుట | 700 |
| 17. | కావుపాతర్లకు కావలియున్న బోడికలు తామే అందు కూలుట | 701 |
| 18. | ఓరుగంటివారు యాదవవీరులను గరుడాగంధర్వ తేజీఅశ్వాన్ని ఎక్కుమనుట | 703 |
| 19 | అశ్వము నెక్కుటకు పురుషోత్తమరాజు సిద్ధమగుట | 704 |
| 20. | పురుషోత్తమరాజు అశ్వము నెక్కుట | 706 |
| 21. | అశ్వము పురుషోత్తమరాజును సప్త సముద్రాలు త్రిప్పుట | 706 |
| 22. | పురుషోత్తమరాజును మోయలేక ఉక్కురెక్కల అశ్వము చచ్చుట | 709 |
| 23. | పట్టాభిరుద్రుడు శంఖుని సేవకు యాదవవీరులకు సెలవొసంగుట | 710 |
| 24. | యాదవవీరులు శంఖుని సేవించుట | 711 |
| 25. | కరియావులరాజు తమవారిని వెదకికొనుచు బయలుదేరుట | 712 |
| 26. | శంఖుని సేవకు పువ్వుల నిమ్మని కరియావులరాజు బేతాళుని తోట కాపరుల నడుగుట | 714 |
| 27. | బేతాళుని బోడికలు కరియావులరాజుకు పువ్వులనీయ నిరాకరించుట | 715 |
| 28. | కరియావులరాజు బోడికలను పడగొట్టి పూలు కోయించుకొనుట | 716 |
| 29 | బేతాళుని పువ్వులతోటను కరియావులరాజు ధ్వంసము చేయుట | 717 |
| 30. | కరియావులరాజును పట్టితెమ్మని బేతాళుడు బోడికల నాజ్ఞాపించుట | 719 |
| 31 | బోడికలు కరియావులరాజుతో కయ్యమునకు సిద్ధమగుట | 721 |
| 32. | కరియావులరాజు బేతాళుని బోడికలను చంపుట | 725 |
| 33. | బేతాళుని బిరుదులవద్ద కరియావులరాజు అశ్వము ఆగిపోవుట | 727 |

| | | |
|---|---|---|
| 34. | బేతాళుని బిరుదులు తొలగించుడని కరియావులరాజు బోడికలతో చెప్పుట | 730 |
| 35. | బేతాళుడు కరియావులరాజును తిరిగి పొమ్మనుట | 732 |
| 36. | కరియావులరాజు బోడికలకు మహా మర్కటం చాటువ చెప్పుట | 734 |
| 37. | కరియావులరాజు బోడికలకు నక్క చాటువ చెప్పుట | 735 |
| 38. | కరియావులరాజు బోడికలకు ఈగ చాటువ చెప్పుట | 744 |
| 39. | కరియావులరాజు బోడికలకు బల్లిచాటువ చెప్పుట | 750 |
| 40. | కరియావులరాజు బేతాళుని బిరుదులను విరుగదన్నుట | 751 |
| 41. | బేతాళుడు కరియావులరాజుతో పోట్లాటకు సిద్ధమగుట | 753 |
| 42. | బేతాళుని తల్లి గొల్లవారితో విరోధము వద్దని కొడుకుకు చెప్పుట | 754 |
| 43. | భార్య అనుమతి గైకొని యుద్ధమునకు పొమ్మని బేతాళునికి తల్లి చెప్పుట | 755 |
| 44. | బేతాళుని భార్య చిటిగోపునకు అపశకునములగుట | 756 |
| 45. | చిటిగోపు హితవు వినక బేతాళుడు పోట్లాటకు బయలు దేరుట | 757 |
| 46. | బేతాళుడు-కరియావులరాజు ద్వంద్వ యుద్ధమునకు సిద్ధమగుట | 759 |
| 47. | పోట్లాట. | 761 |
| 48. | కరియావులరాజు బేతాళుని వధించుట | 768 |
| 49. | కరియావులరాజు బేతాళుని తమ్ములను చంపుట | 764 |
| 50. | కరియావులరాజు శంభుని సేవించుట | 765 |
| 51. | పట్టాభిరుద్రుడు కరియావుల రాజుపై అయితమరాజుకు పితూరీ చెప్పుట | 766 |
| 52. | ఆయితమరాజు కరియావులరాజును చంపుట కాజ్ఞమొసంగుట | 767 |
| 53. | పల్లికొండ కరియావులరాజును కావుపాతరలో దాచియుంచుట | 769 |
| 54. | పల్లికొండ అయితమరాజుకు కుందేలు రక్తముచూపి, కరియావుల రాజుమ చంపినట్లు నమ్మించుట | 769 |

| | | |
|---|---|---|
| 55. | యాదవులు గవిలికొండకు చేరుట | 770 |
| 56. | ఓరుగంటి సైన్యము యాదవులను ముట్టడించుట | 770 |
| 57. | యుద్ధము చేయుటకు తమ్ముడు లేడయ్యెనని అయితమరాజు విచారించుట | 771 |
| 58. | ప్రతిబంటు కరియావులరాజును మొలిపించి యుద్ధముచేయుంతునని పల్లికొండ అయితమరాజుతో చెప్పుట | 772 |
| 59. | కరియావులరాజు యుద్ధమునకు బయలుదేరుట | 774 |
| 60. | కరియావులరాజు శత్రు సైన్యమును చీల్చి చెండాడుట. | 775 |
| 62. | యాదవులు యలమంచికికి క్షేమముగా చేరుట | 776 |




# కాటమరాజు కథలు

# ఆవుల వలురాజు కథ

కృత్యాది :—

శ్రీ రమాధీశు నాశ్రిత పారిజాతు
పారిజాతోల్లాసు భక్త జన పోషు
రవికోటి సంకాశు రాధావిలాసు
భవరోగ సంహారు పన్నగ శయను
పదిలముగ మదినుంచి పశుపతినెంచి
మదన సంహారుని మగువ పార్వతిని
కొనియాడి వెన్నుని కొడుకు పరమేష్ఠి
ఘనభక్తి సేవించి కాంతభారతిని
నియమంబుతో మదినిలిపి తరువాత
విద్యలకు మొదలైన విఘ్నేశ్వరునకు
ప్రొద్దుప్రొద్దున భక్తి పూజించి వెనుక
ఇలవేల్పు యదువుల కిష్టదైవంబు
కలకంఠి ధనకొండ గంగభవగంగ
మంజుల మృదుపాణి మగువ పూబోణి

కంజాక్షి యలివేణి గంగాభవాని
విష్ణుపాదములందు విమల జన్మించి
కృష్ణునకు సాయమై కొమరప్పమింట
మామతో నెదిరించి మాటలాలించి
దీమసంబుడిగించి దీనుని జేసి
తద్దయుకోపించి తన్ను నూహించి
పద్దు చెల్లించిన భాగీరథి గంగ
హృదయ పద్మమునందు నునిచి
సేవించి
బుధులను కొనియాడి పూర్విక కవుల
నిరతంబు సేవించి యిటమీద జెపుదు
వరుసతో ఆవుల వలురాజు చరిత
ఘనశౌర్య ధనుని ఆ కార్య లక్షణము
వినరయ్య జనులార విన్నవించెదను.

## -: వలురాజు వంశ వర్ణన :-

ఘనుడు కవులావుల గంగురాజునకు
వనజాక్షి నిజరాణి వనిత గంగమ్మ
పుత్ర సంతానంబు పొందంగ దలచి
చిత్తమున భక్తితో శివుని పూజించి

వనములు బ్రాహ్మణ వడుగు పెండిండ్లు
అనువంద కోనేర్లు నల తటాకములు
ఫలములు కొనితెచ్చి పంచిపెట్టించి
వనరొప్ప కరులును [illegible]

గోవులు భూములు గొడుగులు కన్నె, దినమున సిద్ధిబొందె శ్రీహరి కృపను
లాదిగాగల దానధర్మము సేయ్తగాను త్రరువాత వలురాజు తండ్రిమార్గముల,
పురహరు దయచేత పుట్టిరి సుతులు, పరగంగ తమ్ములు బంధువర్గంబు
పర జ్యేష్ఠపుత్రుండు వలురాజు వకడు, హితులు మంత్రులు పురోహితులు
అందమైన సుతుండు హరిపాలు సహచరులు,
డొకడు, మతి మంతులును పెక్కు మన్నె
నంచగోపాలుండు నరనాథు డొకడు, నాయకులు
వీరు మువ్వురుగాక వీరశౌర్యుండు, సరదార్లు గురికాండ్లు సన్నిధి కొలువ,
కోటిమన్మథు దీటు గోవర్ధనుండు పరగంగ యలమంచి పాలింపుచుండె
నలుగురు కొమరుల నందచందంబు, ఇంతలో వలురాజు కీశ్వరు కృపను,
పలరాజు దీటు మన వలరాజు చూడ సంతాన మేవురు సాహసోత్తములు
మరి పెక్కు విధముల మమతలతోడ, సింహాద్రి, పెద్దన్న, చిన్నియరనూక,
పరిపరి గతులను బాలలందరిని తమ్ముడు నలనూక, ధన్యుండుగాక
పెంచి యీడేరిచి పెండ్లిండ్లు జేసి, పరగుణ సంపన్న వంశవర్ధనుడు,
మంచి ముహూర్తాన మండలేశ్వరుడు శరధి గంభీరుడు శత్రుసంహరుడు
పన్నె కెక్కిన తండ్రి వసుధేశు లెదుట, రాజధరుకృప వలురాజు కులసతికి
పన్నుగ యలమంచి పాలింపు మనుచు భోజుడు జన్మించె పోలు రాజేంద్రు
దీవన లిప్పించి స్థిర మందులందు, దేవురు తనయుల వెనుక కుమా రై
భవ్య గుణసంపన్ను బాహు విక్రముని బాగొప్ప కొమరమ్మ బాల జన్మించె
తరిముత్త భోజుండు తగునీకు మంత్రి, మనుజాధిపతి యలమంచి పురినుండె,
అరలేక యుండు మంచతని నొప్పించి వలురాజు దేవేంద్ర వైభవంబునను
తక్కిన మువ్వురు తనయుల బిలచి, యలమంచిలోనున్న యంతలోపలను,
పెక్కు మార్గంబుల ప్రేమలు దెలిపి ఆ పురికు త్తర మందున నొక్క
"అన్న వాక్యము మీరు అది యెంత భూపాల గుణమణి పుణ్యశీలుడు,
యనక, చలముకు పెరువవి సాహసోత్తముడు
మన్నుగ యలమంచి పాలింపుతోయి" ఇలకిర్తి చెన్నొందు వీరశౌర్యంబు,
అనుచు బుద్ధులు చెప్పి ఆలించి విన్నన, కలవాడు తల్లభూత గంగరాజేం

డెలమితో ఖండెమొండెము కోట యనెడు దిట్టముగ నాకోట తీరుదెల్పెదను.
పట్టణం బేలు భూపాల శేఖరుడు

## ఖండెమొండెముల కోట వర్ణన

కోటలు నాలుగు కొ త్తళంబులును
వాటమౌ నెనిమిది వాకిండ్లు దిడ్లు
వడిగల శత్రుల పశము కానట్టి
పుడమిలోనెంచగల పొడవై నకోట
యోజనంబు వెడల్పు నేపుదీపింప
తేజంబు గలయట్టి తెలివై నకోట
మోజైన వజ్రాల మొగసాల గలుగు
రాజుల కలవి గారాని యా కోట
చీకాకు పరపించు సేనాధిపతుల
భీకరంబై నట్టి బిరుదై నకోట
వంకవాడలు మంచి వడి సోర్నిగండ్లు
పొంకంబుగలయట్టి పొందై న కోట
కక్కసపు రాజులకు కంటిలో నలుసు
వెక్కసముగ రక్త మెరుపై న కోట
తట్టు తట్టామడ దరిదాపు లేదు
కట్టించినట్టి శృంగారంపుకోట
మేరువ సరియగు మెరుపుగలయట్టి
ధారుణిలో మెచ్చదగినట్టి కోట
దినకర సంకాశ దీప్తిగలయట్టి
కనకపు జలపోత గలిగిన కోట

డేవేళ జూచిన వేదఘోషములు
భావింపదగు విప్ర బాజారు లుండు
ఘదగజంబుల బట్టి మట్టి మల్లాడు
పదిలమౌ క్షత్రియ బాజారు లుండు
అల కుబేరునినై న ఔను కాదనెడి
బలవంతులౌ వైశ్య బాజారు లుండు
కలుములు బలములు గలిగి మదించు
ఫలములచే శూద్ర బాజారు లుండు
వనములు చెరువులు వరుసకోటలును
ఘనమైన నూతులు గలిగి యండుండు
కదళికా ఖర్జూర ఘనచూత వకుళ
బదరికా గోరంట పనస పలాశ
శారద భల్లాత చంపకా నింబ
పారిజాతస్వత ఫలదంత తాల
పాటాల హింతాల పాటీర వకుళ
ఘటమై వనము శృంగారమై యుండు
ఆ రీతి గల యట్టి యా పట్టణంబు
గౌరవ కలభూత గంగు రాజేలు
అనువంద నొకనాడు అవనీశ్వరుండు
ఘన పరివారము కడసి గొలువంగ

జితిని పఠాణి వజీరులు గొలువ పాయక యేవేళ బలసి కొలిపంగ
అతులితముగ మంత్రులచ్చట గొలువ పిన్నలు పెద్దలు ప్రియబంధు జనులు
నాయకులు మొనపతుల్ నరనాథు వన్నెగా కూర్చొండె వకనాటి పూట
పట్టి పరగ మంత్రుల వంక పాలించి చూచి

## కలభూతగంగురాజు కరణములను నిర్బంధించుట

ధరణీశుడిట్లనె : "తగు మంత్రులార ! ఖుద్దు యిచ్చిన భూమి గోడు కొలిపితిరి
చెలగుచు నొక మాట చెప్పెద వినుడి దేవమాన్యంబులు తెరువు గలిపితిరి
వలనొప్ప ఈ భూమి వంచన లేక పావనంబౌ గుళ్ళు పాడు జేసితిరి
పాలింపుడనుచు ఈ పరగణా యంత దాన ధర్మంబులు దహన జేసితిరి
ధారబోసితి మీకు తమరె దొరలైరి సూన పాస్పులమీద సొక్కి సోలితిరి
తమ తండ్రి చెల్లిన తర్వాత నుండి భోగము భూమల పొందు జేసితిరి
భ్రమ గప్పె రాజ్యంబు పాడు జేసితిరి యోగతత్వంబులు హెచ్చి పోయితిరి
మా తండ్రి యీ భూమి మన్నించువాడు కుల కరణాలని కూర్మి తోడుతను
తాతముత్తాతల దైవమాన్యములు పలు తెరంగుల మిమ్ము పాలించినాడ
విప్రమాన్యంబులు ఇచ్చుకట్నములు కాని మంచిది లెండు కవిలలు తెండు
సుప్రతంబుగ నుంచి సుఖముచే నుంచి మానంబుచెడి వెనుక మంచిదా
లక్షణంబుగ నాల్గు లక్ష సిబ్బంది బ్రతుకు
కక్షయంబుగ గడచి అటుమీద మూడు కలభూత గంగు భూకారతుని పలుకు
వీడు లక్షలపైడి వెళ్ళచునుండు పలుకు పలుకుకు గుండె భగ్గు భగ్గనుచు
కీడు సేయక క్షేమ కీర్తి రాదగ్గి కూర్చున్న మంత్రులార్గురు భీతిచేత
మా తండ్రికైవడి మాది మీ కొసగి మూర్ఛలు బొంది గ్రమ్మున కళ్లదిరిగి
ఆ కీరుగా మిమ్ము నఖిల భూములకు అంతలోపల ధైర్యిసి అయ్యలరాజు
పెద్దలగ్గ దంచి మీ పేర దొరతనము చింతచే నిల్లుచ్చుండె శివరామరాజు

భయముచే నటునిల్చె భాస్కరరాజు పరిచారకుల బిలిచి పలికె నాక్షణము
దయతప్పె యిట్లనె దత్తమరాజు "పరువడి భీమన్న పంతులను వార్ని
యిక బ్రతుకు లేదనె వీరమ రాజు సొరిది కవిలె తీసుకురమ్మంచు
కకబికలై బలికె కస్నమ రాజు సెలవిచ్చినంతనె చయ్యన నేగి
ప్రభువు కెదురుగ నిలిచి బాహ్మణోత్త తొలగక పొడగాంచి త్వరితంబుగాను
ములు : "రాజు రమ్మనెను తీవ్రమ్ముగా మిమ్ము
"విభుప దేవేంద్ర : మా విన్నపం రాజిత లెక్క కారణము జూచుటకు
బొకటి లెక్కకవిలెలు గొంచు లేచి ర"మ్మ
వినుు రాజశేఖర వీరప్రతాప నెను
కనలి కోపించిన కార్యంబు గాదు "అక్కర యేమొ మా కది యేమి
యించనుక మా మీద ఈరసం బేల యెఱుక"
పందిమేళము జేసి మరియు గొబ్బునను "మంచిది" యని లేచి మంత్రిశేఖరుడు
తెమ్మని మమ్ము లెక్క దేవర వారు కొంచక రాజున్న కొలువు కేతెంచి
సమ్మతింపగ వలయు స్వామి మా కరములు ముకుళించి కడసు గూర్చున్న
మనవి హరుషంబుతో బిలచి యవనిపాలకుడు
యేమి చోయెను మిగుల నెంత పలికెను భీమన్నపంతులు తోడ
లాభంబొ "కులకరణాల్ మీరు కూడి గుణించి
స్వామి మీకే తెలుసు చెప్ప నేమిటికి మన భూమి పరగణ మంది దావలయు
ధరణీశ తమ సొమ్ము తమ రాక్ర పరగంగ తమరు ఏల్బడి దేశమెల్ల
మించ చక్కగ పదిరెండు సంవత్సరములు
అరుగునా మీ సొమ్ము అవతల ఎపరు లెక్క సమ్మతి జెప్ప లేచిరమ్మ"నిన
తెలిసిన వార్నిందు తెప్పించమనుడు "మంచి"దని గంగ భూమండలేంద్రు
కలసి మాట్లాడించు కాదనిపించు నకు
తగును తగదనిపించు తరుణుల మమ్ము అంచితంబుగలేచి యంజలి చేసి
తెగటార్చు పనిజేయు దేవర వారు" వీడు వారలు లెక్క విడిచి శోధించు
అని పల్కగా విని యవనీశ్వరుండు సీరు మట్టుగ జూడ నెమకి భీమన్న

ప్రతి యేట నొకలక్ష పైకంబు బాకి
నతి వేగమున దీసి యంతయు గూడి
"పండ్రెండులక్షలపైకంబు పసిడి
నిండి ఆర్గురి క్రింద నిలచిన"దనెను
పలికిన భీమన్న పంతులు మాట
కలభూత గంగు భూకాంతుడు దెలిసి
భగ్గు భగ్గున మండి ప్రభువు కోపించి
బిగ్గున కనుబొమల్ బిగియ ముడిబెట్టి
పరిచారకుల జూచి బ్రాహ్మణోత్తముల
వెనుక రెట్టలు బట్టి వ్రేలాడ గట్టి
సురుకు సబుకుల చేత సొరగ కొట్టించి
ధర టంపిపై దీసి తాసీలు జేసి
పండు మిరియపు రసము పైకి బట్టించి
ఎండను కూర్చుండ వేగ నియమించి
అడిగించె సభ నున్న ఆర్యుల తోటి
అడిగిన వారితో అయ్యలరాజు
శివరామరాజును చిన్నవీరన్న
జవరాజసుతుడు భాస్కరుడు దత్తన్న
కన్నమరాజును గడగడ వణకి
తిన్నగా బలికిరి దీనత్వమునను :
"హర హర మహదేవ, అన్నయ్య లార!
కితముంచి మా చేతికట్లు విడుపించు
తుదవాత మడుగు డుత్తరము జెప్పె
దము
విని కట్లు మాట యివ్వకేమయ్య"

అనియిట్లు భూసురుల్ అడలుచుండగను
మనుజేశు సెలవొంది మన్నె సరదార్లు
కట్లు విడిపించి చక్కగను దెప్పించి
మాట్లాడు మనిరి యా మాన
వాధిపుతో
"ఏమందు మయ్య మా కెవ్వరు దిక్కు
నీమంబు చెడకుండ విడుపించు మమ్ము
ఆడువారల పిన్నలర్భకులనెల్ల
యీడ పురినుంచి మా కిప్పించు
సెలవో
యేడాది గడువు మా కేర్పాటు జేయు
మీడేర్తు మయ్య మీ కిచ్చు వరహాలు
కాకున్న మము బట్టి ఖండించరయ్య
మీకు చిత్తము జెప్ప మా చేతగాదు"
అడలుచు నిటువలె నయ్యలందరును
గుడి విరిగి తమ మీద కూలిన రీతి
నెలుగెత్తి కరణాలు నేడ్వగజూచి
బలవంతులగు మేటి పరివార హితులు
తమ్ములు నాయకుల్ దండి సరదార్లు
క్రమ్మర నేతెంచి గంగు భూపతికి
రాజిత తేజులై రాజు కిట్లనిరి :
"రాజ శేఖర : వినుము రాచకరణాల
ఆపదబెట్టుట యది నీతిగాదు
కోప మొచ్చిన వెళ్లకొట్టించు పురమ
సమ్మతింపగ వలె స్వామి మామనవి
బ్రహ్మత్వ మనకేల పట్టభద్రుండ

నిజము యేడాదికి నీ లెక్క-ముట్టి
రుజువు జేయంగలరు రూఢి కరణాలు
కొట్టించి తిట్టించి కొదువ జేసినను
పట్టభద్రుండ : మీ పాదంబు లాన
కాదు మీరింతకర్క-శము జూనినను
బీద బాపల మీద భీకరంబేల ?
పరగ పిచ్చుకమీద బ్రహ్మాస్త్రమేల ?
అరుదైన మా మనవి ఆలించు వినుడు
మదగజంబున కేల మశకంబుతోడ
కదసి కోపించుట కదనవిక్రముడ !"
అని యిట్లు తన వార లాడిన వినియు
మనుజాధిపతి పల్కె- "మా యన్న
లార :
తగున మీ కిట్టి యధర్మ లాభంబు
మిగుల కోపించిన మెచ్చరు మీరు
కరణాలు అని వీర్ని కరుణించి నేను
పురహరుహారుగా పూజింపు చుంటి
బాంధవుల్ మిత్రులు పరగ తమ్ములును
అందరు మాకు వీరనుకొని యుంటి
కవిలెలు దెమ్మన్న కదలరు వీరు
భువిలోన జొచ్చిన పోనివ్వ వీర్ని
కళ్ళు చీలిచి క్రొవ్వు కండలు తీసి
నలి నులిగా గొట్టి నరములు విడల
తెగగోసి వుప్పున తినిపించి మీద
నెగవేసి దిగనడ్చి విదళించి తుదను
కావుపాతర నూడ్చి కడజేతుగాని
పావనంబుగ వీర్ని ప్రాణాన విడువ"
ననియిట్లు ధరణీశు డాడిన మాట
వినిన బంధులు రాజు కిల సా
మ్రొక్కి-
"కొదువ లెంచకు రాజ : కోపించవద్దు
తుద మొదలెంచకు దూషించ వద్దు
మించిన పైకంబు మ్రింగుట నిజము
దంచిన రోకళ్ళ ద్రవ్యంబు రాదు
వారి తరుణుల పిన్నవాండ్ల నిందుంచి
ఆర్గుర కిప్పించు మతివేగ సెలవు
కష్టమో భిక్షమో కన్నమో లేక
శిష్టలో కాయలో చిగురులో కట్టు
మోపులో గోపులో దోపులో ద్రోసి
యేపుతో మ్మనస్తొమ్ము యెన్నటికైన
సిద్ధము తేగలరు సెలవిమ్ము దేవ
పద్దు మీ శ్రీరామవాక్య మిప్పించు"
అని పల్కవిని "మంచి దట్లనే కాని
మనమున భయముంచి మా పైకమెల్ల
దినము కష్టము నొంది తీసుకురండు"
అని చెప్పెకలభూత మండలాధిపుడు
వెలవెలబోవుచు వెఱచి పల్కుచును
నులుకుచు నేతెంచి నిలయంబు జేరి
శయ్యపై గూర్చుండి సర్వేశు దలచి
నెయ్యంబుతో మ్రొక్కి- నీలవర్ణనకు
కోరి ముప్పదిమూడు కోట్ల దేవతల
నారాయణ స్మరణామృతంబు గ్రోలి

ఆర్గురు మంత్రులు నర్ఘ్యాదిపూజ
భార్గవిపతి కిచ్చి బ్రహ్మకు మ్రొక్కి
చీకాకుపడి తడి చీరల తోడ
ఆకాశవాణికి హస్తంబు లెత్తి
"కడతేర్చుమమ్మ నాకాశవాణమ్మ
తడవేల మా కొక్క దరి జూపవమ్మ
నిన్ను నమ్మితి మమ్మ నీవారమమ్మ
కన్నడ జేయ కాకాశవాణమ్మ
పుట్టితిమి తల్లికడుపున నార్గురమును
పుట్టినప్పటినుండి పృథివి నేలితిమి
యేబది యరుపది యేండ్లు బ్రదికితిమి
కాబట్టి యెన్నడే కష్టపడలేదు
కట్టి కొట్టించె భూకాంతు డీవరకు
ఎట్టు బ్రదుకుదుము ఇకను మాతల్లి
కడతేర్చుమ"మ్మని కరములు యెత్తి
వడి రెప్పవేయక పర విప్రవరులు
దలపోయుచున్నంత దక్షిణదిశను
మలయుచు చిలుకలమ్రిపై నుండి
కలియ పల్కెను పైడికంటులు రెండు
వెలసి రొప్పెసు పత్తు లేకరంతులుగ
కొలది మీరగ పందుకొమ్మపై నుండి
అలుక పడ్డని పల్కె అటు వూరకుండె

## కరణములు వలురాజు సెలవు జొచ్చుట

వారిని గన్నట్టి వారిజనేత్రి
తరుణీలలామ చింతా నాగులమ్మ
వయ్యాన పతుల వచసలక్షణము
వయ్యాన నాలించి శకునంబు వినెను
విని పక్షిలక్షణము వీనులయందు తన
కుమారుల బిలచి తాల్మితో బల్కె :
"చెల్లంబో సుతులార ! చెప్పెద వినుడి
తల్లడపడి చాల తలపోయ వేల
అనుమాన పడక మీరన్నదమ్ములును
వనితలు బాలులెంబడి తీవ్రముగ
కోటకొమ్మల క్రాప్పు గొబ్బునగట్టి
దాటుడి అందరు తరుణులు సుతులు
గ్రామంబు వెడలి యిక్కడికి దక్షిణము
క్షేమము యలమంచి చేరితిరైన
వనధి గంభీరుండు వంశవర్ధనుడు
ఘనశత్రు సంహారు కాయజుమారు
యదుకుల విస్తారు వీకాంగివీరు
మదగజ సంహారు మన్నెమధీరు
నలకూబరుని వంటి నరుడు వలురాజు
యలమంచి పట్టణం బేలుచున్నాడు

అతని జేరిన మిమ్ము నాదరించు"నని
వెతకి చెప్పెను పశు లేకరంతులుగ
పోరయ్య మీ వెర్రి బుద్ధులు మాని
ధారుణిలో విప్రదయ గలవాడు
రక్షింప గలవాడు రాజు వలురాజు
ఈ క్షణమున లేచి వెళ్ళు"డటనిన
తల్లిని అట జూచి తనయు లార్గురును:
"చెల్లంబో యీ పక్షిశకునముల్ నమ్మి
మందగొల్లని కడకు మమ్ముంబొమ్మనుట
యిందుముఖి నీనోటి వింటిమిగాక
జతనము కలభూత జనపాలవరుని
కతడెంత వాడమ్మ యడ్డమై నిలువ
నలవిగాదమ్మ యీ యవనీశు కెదురు
నిలువగల రాజు ఈ నిఖిల లోకముల
తగ దోచదమ్మ చింతా నాగులమ్మ
మిగుల దోచిన బుద్ధి మీ మనసు కొద్ది"
అనుచు ముందెనుక తోచని విప్రవరులు
మనమున జింతించు మార్గంబు దెలసి
"మంతుకెక్కిన బుద్ధిమంత సుతు
లార:
యెంత లేదనకుమి యాదవరాజు
పంతంబుగల సింహ బల పరాక్ర
ముడు
అంత పుణ్యాత్ముండు అవనిలో గలడ
గొల్లడన బెల్లదు గోవర్ధనుండు
తల్లిదండ్రుల కన్న దయగలవాడు

సేనాధిపతులతో చలపీకరించు
ప్రాణంబులిచ్చు నా బడుగుల రాజు
మాటాడవలదు ముమ్మారును లేచి
బాట సాగించుడి పణతు లర్భకులు"
మాతవాక్యము విని మంత్రు లార్గురను
భీతిచే తరుణుల బిడ్డలు లేపి
సరి ప్రొద్దు రాతిరి చక్కట పడుచు
తరి తీపు కోట కొత్తళములు దాటి
మళ్ళి చూమము గస్తి మందిని దాటి
మెల్లన దగ్గుతుమ్ములు నావలింత
లన్నియు బిగబట్టి యసురురసురనుచు
పన్నుగ వెడలిరి బహు కుటుంబములు
పలపల తెలవార బ్రాహ్మణోత్తములు
యలమంచి పట్టణం బేతెంచి రంత
నా వేళ వలురాజు నన్నదమ్ములును
భావించి యలమంచి పట్టణంబునను
బంధువుల్ మొనపతుల్ పరగ
నల్లుండ్రు
పందుముల రఘుపతి పల్లెకొండయ్య
తగు మంత్రిశేఖరుడు తరిముత్తరాజు
చంగట మరి తరిశంకరుడు మంత్రి
మరి అచ్యుతుండను నాతడొక మంత్రి
వెరవొప్ప దామసాని వెంగళు మంత్రి
దండెబోయిన వారు తగు నొక వంక
బండెబోయిన వారి బల మొకవంక
గుండెబోయిన వారు, గుమ్మడి వారు,

చండ ప్రతాపులౌ శంకరివారు,
బలములు మరుదులు బావ నల్లుండ్రు
వలురాజు ఇరువంక వన్నెగా గొలువ
భూమాడి శంకరుడు భూరి విక్రముడు
దీమసంబున గొల్వ దిట్ట లేనూరు
పులుమద్దు చన్నయ పుణ్యచరిత్రు
కలసి తొమ్మిదినూర్లుకాల్బలము గొలువ
కార్యము హనుమంతు కదన విక్ర
ముడు

ఆర్వేల మూకతో నచ్చటి గొలువ
చల్ల భూపతి నేడు సమర ప్రతాపు
కొల్లలుగ నాల్గువేల్ కొలచి యుండంగ
పట్టభద్రుడు ముద్దు భండారు మల్లు
దిట్టమౌ నన్నూరు తిమురుచు గొలువ
కల్లందులయ్యన్న గంగుల రాజు
చల్లగ వలురాజు సరసన గొలువ
సగము దండుకు కర్త సరదారు దండి
భగులున గూర్చుండె ప్రభువుని గొలచి
వుల్ల మన్నను వాడు వురుమని పిడుగు
కొలువున కెదురుగా గూర్చుండి కొలువ
మాతంగకుల బంటు మదగజవైరి
భీతి గుండె నదురు పేగులు లేని
అశని పాకను పేర నమరిన ఘనుడు
ఘన బాల గోపంగి బలములతోను
కొలువంగ వలురాజు కొలువున నుండె
వండి మూగదు లిరువంక వెలుమండి

రండెకై వారంబు లార్భాటముగను
వేదోక్తముగ విప్రవర్యు లక్షతలు
మీద జల్లుచు శుభము మిగుల గోరుచును
పాత్ర కన్యలు నాట పాట పాడుచును
గాత్రము గాన శృంగార మింపార
తాళ మృదంగాది ధ్వనులు విలసిల్ల
తాళ మానంబులు తరుణులు బాడ
సాలువల్ భైరవుల్ సరసడేగలును
జిలుకలు కంజులు జననాథుముందు
కారు కోళ్ళకు కత్తి కాలిగోళ్ళకును
పోరు గావింపంగ భూనాయకుండు
ఏగురు తనయులు ఎదురుగా నుండ
బాగొప్పగా నాడి పాడి రమ్మనుచు
వారితో నటుమళ్లి వచనమాడుచును
వీరితో నుత్తరం బిచ్చి నవ్వుచును
యలమంచి మొగసాల యధికుడు
పరుడు
వలురాజు కొలువున్న వరుస నంతటను
ఆపదచే గాసి నయ్యలందరును
బాపనయ్యలు నాదభామ లర్భకులు
వలురాజు కొలువుకువచ్చి యార్చుచును
పొల పొల దుఃఖించి పొలతుల దాము
"రాజాధిరాజ! యదురాజ! వలురాజ!
భోజ వంశాంబుధి పూర్ణ చంద్రుండ!
చండ మార్తాండ! ప్రచండ రణవీర!
దండి రాహుత్తుల మిండ మగండ!

మండనోద్దండ: మద భంగ: శుభాంగ:
గండముల్ గడపు ప్రఖ్యాతిగల రాజ:
అపరాధులము బ్రోవుమయ్య: మామీద
కృప జూపు యదుకుల గుణమణి దీప
ఆపద నొందిన అతివలు మేము
దాపు జేరితి మింక దరి జేర్పుమయ్య
ఖండెమొండెము కోట కాణాచి మాది
గండీడు కలభూత గంగ భూధవుడు
భూపాలవరుడు మా పోషణకర్త
తాత ముత్తాత మా తండ్రి మా నాడు
చక్కగా రాజ్యంబు సాధించుకొనుచు
లెక్కలొప్పించి యా లోని లాభంబు
భోంచేసి సుఖముల పొలతులు మేము
లాంఛనంబుగ బ్రదికి లాభంబు లేక
అధికము కాసులపై నాశ లేక
బ్రదుకుచు నుంటిమి, పట్టభద్రుండు
ఒకనాడు మముబిల్చి వడ్డి మొదలాడి
నికరంబు దెమ్మనుచు నిల్పించి మమ్ము
లెక్క జూచియు కద్దు లేదనిపించు
ప్రక్కన భీమన్న పంతులను వాని
తెప్పించి లెక్కంత తేట పర్పించి
తప్పులు వొప్పించి దండన జేసి
కట్టించి కొట్టించి గంగ భూధవుడు
నెట్టన బంధించి నేలలో మాయ
చెరసాల వేయించి చర్మముల్ వొలువ
ధరదీరి కొలువున్న దండి సర్దార్లు

గురి చేసి యొక్కరీతి గొనమాడి
దొరతో
లావున పన్నెండు లక్షల పైడి
భూ వల్లభుని తోడ పూర్వపు మనసు
చెరబట్టి పణతుల చిన్ని బాలలను
కరుణించి యాడాది గడ్వు పైకముకు
వశకట్టు చేయించె వనితల మమ్ము
అసహాయ శూరులు నడ్డమై నిలువ
బాకి తీర్చుట మహాభారం బటంచు
చీకాకు బడుచుండ శ్రీ హరి కృపను
ధరణీశ: వినవయ్య దక్షిణంబునను
కరుణించి వర పైడికంటులు రెండు
శకునంబు మీదరి జేరు మని పలికె
కకబిక కోటలగడ్తలు దాటి
అచ్చటి బాలలు అతివలు మేము
వచ్చినారము భోజ వలురాజ: మమ్ము
కరుణించి రక్షించు కడతేర్చు మిగుల
పరిణామ మొనరించు బాలలందరిని
మున్ను శ్రీరాములు మొన కెదురువచ్చు
పన్నుగ రావణ బ్రహ్మానుజునకు
నభయ మిప్పించి లంకారాజ్య మొసగి
విభవ మెసగగ సేతు వెసకట్టి దాటి
అతికాయ మహకాయ నా యింద్రజిత్తు
నని గూల్చి కుంభకర్ణాదుల దునిమి
పంక్తికంధరు గూల్చి పణతిని గూడి
శాంతియై పతి విభీషణునికి లంక

పట్టంబు గట్టి యింపార భువికీర్తి
ఘట్టిగా నుంచిన కథ వినలేదె ?
ద్వాపర యుగమందు దేవకిసుతుడు
కాపాడి పాండవుల కౌరవులతోడ
కస్తిగా పోరించి, కౌరవుల ద్రుంచి
హస్తినాపురమిచ్చి, యల ధర్మజునకు
పట్ట మేర్పడ గట్టె పాలింపుమనుచు
గట్టిగా భారత కథ వినలేద ?
కృతయుగంబునను వైకుంఠంబునందు
ప్రతినతోప్రహ్లాదు భక్తికి మెచ్చి
ఉక్కు గంబమునందు సుదృఢం
బయ్యె
నక్కజంబుగ హిరణ్యకశిపు ద్రుంచి
ప్రహ్లాదు గాచుట భాగవతమున
మహిలోన జెప్పంగ మాట వినలేద ?
వలురాజ ! కృష్ణుని వంశంబు మీది
కలహంబులన కుడికాలు దువ్వుదురు
కరుణించి ద్రౌపది గాచిన యట్టి
హరిసంతతివి నీవు యాదవరాజ !"
అని యిట్లు దుఃఖించి అడలుచునుండ
విని విప్రవరులను వివరించి చూచి
తమ్ములు వలురాజు దండమని లేచి
వెమ్మది కూర్పించి నిలయంబు తోడ
"మీకేమి భయము మము మీరిన పనులు
మీకొని వడిచివచ్చిన చూడవలయు
కలలోన లేదు మీకెవ్వ భయంబు
తలపోసి చూడంగ తథ్య మీ మాట
రారాదు అయ్యలరాజు యీ పనులు
కారాదు మీకిపుడు కవులిచ్చినాడ
వలురాజు కొలువుకు వచ్చిన వార్ని
బలవంతుడెవ్వడు పట్టుక పోను
చూతాము కలభూత శూరునితో నాజి
చేతము, అని వారి సేనల మీద
వస్తాదుతో వాడు వచ్చి నట్లైతె
చేస్తాము కలభూత శేఖరునితో నాజి
మీకు భయ మేటికి మీ పాదమాన
మాకు సంతసము ముమ్మాటికి మిమ్ము
చేకొని రక్షింప చెల్లును మాకు
ఆకొని మీరు మమ్ము భయము నడుగ:"
ఈ తీరుగా పల్కవిని పల్లెకొండ
తాత వలురాజుతో తగనిట్టులనియె :
"తాతయ్య! వలురాజ! తగదు మీ మాట
నీతిగాదిప్పుడు నీవన్న ప్రతిన
అతి పరాక్రమశాలి యా గంగురాజు
మతిమంతు డతనికి మహిలోన నెదురె ?
పట్ట భద్రునితోడ పగ యేల మనకు
రట్టు చేయగనేల రాజ ! యీ పనికి
నయగణ సంపన్ను నల గంగురాజు
దయ గల్గియున్నాడు తమమీద నిపుడు
అటువంటి వానిపై నలుక మీకేల ?
కటకటా యతనితో కలహంబు ఏల ?
వగనొంది కరణాలు వచ్చిరటంగ

పగయేల వారితో బడుగుల రాజ ? మరణాలు నిజము సుమ్మా వలురాజ !
భూమి తెగదిను వారు భూసురుల్గారె ? నీవు నీ తమ్ములు నీ వంశ మెల్ల
ఆ మీద కట్టుబడ నయ్యలుగారె ? భావమున హతముగా ప్రతి దప్పరాదు
భక్షించుటకు వారె, భక్షకు వారె, కుటిల వాక్యముగాదు కులభూష
నిక్షేపముల నాడె నిజ మజునిప్రాత ణుండ !
పోరేల కరణాల పొమ్మనవయ్య ! అటు వెన్క నీవు మమ్మనజెల్లదయ్య"
మారాడ వద్దు భూమండలాధీశ ! అని యిట్లు పల్లెకొండాడిన మాట
కరణాలపై నింత కరుణ కల్గినను విని వేగ వలురాజు వికవిక నవ్వి
హరణ మౌట నిజము హరివంశ మెల్ల కొద్ది వాక్యము పల్లెకొండ కిట్లనియె

## శ్రీరాముని చాటువ - శిబిచక్రవర్తి చాటువ

"వద్దికతో నీవు వల్లవులకెల్ల కదిసి చిద్గునబొంచి కనికరమేది
బుద్ధి జెప్పితివిగ భువిలోన కీర్తి కానకుండ శరము ఘల్లున దొడిగి
నిలువగల ఫలము నీవానతిమ్ము పూనివేసిన దప్పిపోయెను బెదిరి
మొలవ వలసిన మొక్క మోపున్న క త్తికోతకు రెక్కక త్తిరించుకొని
నిలదు యె త్తిపోవద శరము ఎరుక తాజారి
భావంబుతో విను పల్లెకొండయ్య ! తప్పిపోయెను ఏటు తగలకపోయె
రావధానుజుడొచ్చి రఘురాముకడకు చెప్పనేటికి పక్షి చేసిన పూజ
అన్నకొల్వున నుండి అభయమని వచ్చి పోనిత్తునా దీన్ని పుట మా ర్తునను
పన్నగ శ్రీరామభద్రునితోడ దాని వెంబడి దగిలి తావులు లేపి
విన్నవింపుచునుండ విని భానుసుతుడు కకపికల్ చేయంగ ఘనకపోతంబు
పన్ని ఉపాయముల్ పడకుండజేయ ఒక వేటుబడి పక్షి వోర్వగలేక
రఘురాము డిట్లనె రవిసూనునకును : అధవు లెల్లను ద్రిప్పె నతని బేబడక
'తెగువ తోడుత విను తొల్లికాలమున బడిబడి నేతెంచె బ్రహ్మ కొల్వునకు
ఎరుక డొక్కడు నడవి వేటలునాడి 'కమలాసనుడ ! యెరుక గర్వించి నన్ను

అమర నేసెగదయ్య అంత బోనివక విల్లునెక్కిడి యతడు వెంటనే తగిలి
వెనుతగిలిటువచ్చె నిక నెవరు దిక్కు- అల్లడ్డొ వాడొచ్చె నసురారి కావు
వనజసంభవ! నాదు వలపోత మాన్పి కాచితే నీవు నిక్కము కావవలెను
ప్రాణంబు రక్షించు బ్రహ్మదేవుండ!" చేసితే నను శిక్ష చేయుము నీవు'
అని యిట్లు మొరపెట్టు ఆ పక్షి జూచి అని యిట్లు చింతించు నా పక్షి జూచి
వనజాసనుడు పల్కె- 'నో కపోతంబ! విని లక్ష్మిపతియైన విష్ణు విట్లనియె :
వినుము వినుము మా చేత నీ పనుల్ గావు 'ఎరుకను పొమ్మని యే నిన్ను గావ,
మనుజాధముడు ఎరుకు మా మాట కరకు మానవుడెఱ్ఱు-, కరుణించు
వినడు మనుచు
వినవలె మా మాట వీర ధర్మంబు బుద్ధి చెప్పిన వినడు, బుద్ధిహీనుండు
వినకున్న మాచేత వీరసంబేల ఎద్దు మొద్దువాడు ఎరుగడు ముందు
వేవేగ వైకుంఠ మేగి మొరపెట్టు వివర మెరుగనివాడు విధి చేతగాదు
భావజజనకుని ప్రార్థింపు'మనుచు ఈ వేళ కైలాస మేగుము వేగ
లేచి పొమ్మని నంత లేచి యా పక్షి పురహరుడే బుద్ధి పూని తెల్పెడిని
తోచక వైకుంఠ త్రోవ దాబట్టి పరతెంచు వేగంబె పనిగాదు ఇందు'
వెనువెంట నంటి యా యెరుక అన విని యా పక్షి అడలుచు లేచి
చండాలు చనియె కైలాసంబు, చేరి యా పక్షి
గనివేగ యా పక్షి కమలాక్షునకును పరిమేశ్వరున కిలబడి సాగిమ్రొక్కి-
కరములు ముకుళించి కటకట యడలి కరములు ముకుళించి 'కరకంఠ!
'తరలక నమగావు దాసుండ నీకు యీశ!
మురహర! నగధర! ముచికుందవరద తారకాసుర హర! దారవిభూష!
కరిరాజ రక్ష! మకరిప్రాణశిక్ష! నారాయణస్తుత్య! అఖిల లోకేశ!
బృందావన విహార! భుజగేంద్రశయన! అలనాడు పార్వతి కర్ధదేహంబు
వంద వందన! వందనంబు గోవింద! వల నొప్ప నొనగిన వామదేవుండ!
యెరుకవే భయమంటి వేటుబడి చిక్కి- పార్వతీశ్వర! యెర్కు- పాపాత్ము
శరణ నిన్నలేక వీరరి త్రోవ ప్ర్ధి డొకడు

ఓర్వలేకిటు వైచె నురగభూషణుడ : కొట్ట వచ్చినవాని క్రొవ్వు గరిగింతు
పావన మూర్తిరో పరతెంచె నెరుకు మంచి మాటల వచ్చి మాటలాడినను
నీ వైన దరిజేర్పు నీలకంఠేశ :' అంచితంబుగ నిన్ను హర్షమాడింతు
అని పక్షి దుఃఖింప హరుడిట్టులనియె ఇన్నిమాటలు ఏల ? ఇస్తి నభయంబు?
విను పక్షి : నామాట విశదంబుగాను చెన్నెందు ఏవార్త చెప్పు' మంచనిన
ఎరుకాధముడు నిన్ను వేసె భక్షింప అని యిట్లు శిబిరాజు ఆడిన పలుకు
తరువాత నిన్ను మాదరి జేర్పరాదు విని కపోతము పక్షి యిల సొగిమొక్కి
వారి మనసే మనసు వాదు మాకేల ? 'ఓ రాజ దేవేంద్ర ! ఓ శిబిరాజ !
కారణమేది నిను కావలేదనుచు ఘోరాటవులయందు కోమలి నేను
మీనిమిత్తము యెఱుక్కమీద కోవించి పండ్లు కాయలు గడ్డిపంట ధాన్యములు
కాని పోనిది వట్టి కారాడవలెను నిండువేడుక మేయ నెఱుకవాడొకడు
వేంచేయు మిందు నిన్నెవరు గాచెదరు కానకుండగ వచ్చి ఖడ్గంబు పేర్చ
మంచి పుణ్యాత్ముండు మానవాధిపుడు మానిని దిగనాడి మలలన్ని దిరిగి
ఎందు వుండునో పొమ్మి వేడుకోసుమ్మి అతడు వెంబడి రాగ నజుని కొల్వినకు
ఇందుండ జెల్లదు ఇపుడు వేంచేయు' గతియని వచ్చిన కావలే ననెను
మన విని యాపక్షి మనము బెగ్గిల్లి తరువాత వైకుంఠ దరి జేరవ స్తి
మనుజేంద్రుడగు శిబిమండలాధీశు హరి నన్ను కావలేనన నందు తరలి
కొలువుకు నేతెంచి గోడుగోడనుచు కైలాస మరిగితి కరకంఠు కొల్వి
వల వల దుఃఖించు పక్షిని జూచి తలపోయు ననుజూచి తరలి పొమ్మ
'దుఃఖించనేటికీ ? దుఃఖమేమిటికి ? నెను
తక్కక నిన్నెవరు దండించువారు ముందెనుక దోచక ముగురి మాటలకు
మృగములో నడవిలో మునివరులలో లేక ఇందు నేతెంచితి నింక నేలాగు'
తగవు తప్పక పల్కు తస్కరుల బాధా అని యడలుచు పక్షి యాడినందులకు
అది యేమి నీభయ మడిగితి తెలుపు ఘనుడు రాజేంద్రుండు కలకల నవ్వి
ఎదురెవరు నీవు నాయెదుట జొచ్చినను 'ఓ పక్షి నీకింత తలపోత యేల?
పట్టుపచ్చిన వాని ప్రజ్ఞవిడిపింతు ...యాపట్ట నిన్నివ్వ నెరుకవానికిని

రమ్ము ర'మ్మని శిబిరాజు చేపట్టి
నమ్ముమని సింహాసనము పైననుంచె
నంతలోపల ఎరుకు నరనాథు చేరి
పంతంబులాడి నాపక్షి నిమ్మనెను
శిబి యెఱుకు పలుకులకు చిరునవ్వు
నవ్వి
విభవమున లాలించి యిట్లని పల్కె :
'గర్వమో శౌర్యమో క్రౌర్యమో లేక
ధర్మమో మమునడుగ : ధారుణీ
విభుడను
బలవంతమున పక్షి పట్టిగొంపోవ
గలవొ నీయందున్న క్రమము
విన్పించు'
అని పల్క ఎరుకు భూనాథుకిట్లనియె:
'వినవయ్య శిబిరాజ : విన్నవించెదను
నిరతంబు మేమిట్లు నీయటవులను
తిరిగి వేటలనాడి దినభోజనముకు
పశువులో మృగములో పట్టుకపోయి
భక్షింతు మయ్య మీ పాదంబులాన :
పరమాత్మ దయతప్పె పాపవుదినము
కరువాయె జీవముల్ కండ్లబడవాయె
ఈ ప్రొద్దుటికి శివుడీ కపోతమును
చూపెనో యని విల్లు సూటిగా దొడగి
వేసిన కనుచెదరి వెనుకగా దగిలి
తీసి పోయెను భూమి ద్రిప్పెనీ పక్షి
కడతేర పక్షి నాగతియెట్లు మ్రుందు

తడవేల నొక బుద్ధి దయచేయు' మనిన
శిబి యెరుకపలుకులకు చిరునవ్వు నవ్వి
'అభయ మిచ్చితి పక్షి నాదరించితిని
కర్మమో నీనోట కడి తియ్య మాకు
ధర్మమా ఖగమెత్తు తన కండ కోసి
యిచ్చెద'ననె, నంత విని ఎరుకువాడు
ఆచ్చుగా సంతోషమంద, శిబిరాజు
ఆచార వృత్తిచే నచట గూర్చుండి
క్రాసు తెప్పించి యా ధారుణీశ్వరుడు
సాహస విక్రమ సరస పుంగవుడు
దేహమంతయు కండ దెగపొర గోసి
కండలు నొకయెత్తు ఖగ మొకయెత్తు
దండెన బట్టించి క్రాసున దూయ
హరి హరాదుల మాయ నతని పైకండ
వెరవొప్పు నాపక్షి యెత్తు లేదాయె
చర్మమంతయు వలచి శకలములతోడ
ధర్మంబు పోకుండ క్రాసుపైనుంచె
కలతూగె రెండు దిక్కులా క్రాసుసరిగ
ఇలమీద క్రాలె భూవిభుడు దిగ్గునను
వడి విష్ణు బ్రహ్మాది వామదేవతలు
తడయక నేతెంచి ధర్మంబుజూచి
'సత్యవ్రతుండ : ఓ శిబి చక్రవర్తి :
అత్యంత గుణశాలి: అతిబలశాలి:
కష్టముకోర్చి మైకండలు కోసి
యిష్టము ఎరుకున కిచ్చితివి మేలు
మేలు నీ సత్యంబు మెచ్చితిమి మేము

కోలాహలముగ నడుగు కోరినవరము
ఇచ్చెద'మనినంత విని శిబిరాజు
అచ్చుగ సంతోషమొంది యిట్లనియె :
'ఆదినారాయణ : అజుడ భూతేశ :
బోధింప ఎరుకకు కపోతముకు తనకు
ఇచ్చించు వైకుంత మిమ్ము శివపురము
వొప్పిత్రిమూర్తులు వారిని తోడుక
పోవ సాయుజ్యంబు బొందిరి తొల్లి
యీ విభీషణుని ఇనతనయ నేను
ఇంపార రక్షించి యిటుమీద లంక
సొంపుతో నేలింతు సుగ్రీవ నిజము'
అని యిట్లు శ్రీ రాములానతి యిచ్చె
కనికరంబున నేను కరణాల విడువ
ఎంత కష్టమొ లేక యెంత భయంబొ
కాంతలు బాలులు కాపురంబులతొ
వచ్చి కావుమటన్న వో పల్లెకొండ :
క్రుచ్చిలి దాగిన మొగతన మౌనె,
యాదవరాజుల కెచ్చు తగ్గులును
ఆదికాలము నుండి అన విన లేద
కరణాలకొరకు నా కవిలాల మంద
హరణమైనను గాక అయితే పరాక
చూతును గాక రణశూరుల మాక
చేతునుగాక నా సింహంబు దాక
తీతును గాక రివు తిత్తులదాక
కోతునుగాక అహితు గొంతులదాక
క్రోతునుగాక సరి క్రోలాడుదాక
దోతునుగాక తన దేశంబుదాక
పాతునుగాక రివు పట్టణముదాక
కాతునుగాక నను కొలన్నదాక"
అనుచు రోషావేశుడై వలురాజు
అనుజుల మరుదుల నల్లుండ్ర బిలచి :
"వినరయ్య నా మనవి విక్రములార :
ఘనమైన కలభూత గంగు రాజునతొ
కలహంబు కావలసె కరణాల గాచి
యిల కీర్తి రాషలసి యిటు మిమ్ము బిల్చి
మనవి చేసితి నాదు మనవి గైకొనుడి"
అని పల్క వినిలేచి అల్లుళ్లు సుతులు
ముగ్గురు తమ్ములు మూల బలంబు
దిగ్గున లేచి వందన మాచరించి
అన్న కెదురగ నిలిచి హస్తముల్
మొగిచి :
"పిన్నవారలటంచు భీతిల్ల వద్దు
ఎన్నటు జగడంబు ఎరుగనివారు
పగకెదురింతురొ పారిపోవుదురొ
దిగవిడ్చి పోదురొ తిన్నగా బిలిచి
అడిగితివిగాక మాయన్న వలురాజ :
కడ నిలచి ముందు మాకార్యంబు జూడు
తలపడగంగు భూధవుని తమ్ములతొ
కలహంబు రెట్టించి కన్నుల జూడు
ఇంతవారమటంచు ఇప్పుడు మీతొ

పంతంబు హెచ్చుగా బలుకనేమిటికి
రక్షించు కరణాల రాజ దేవేంద్ర :
కక్షగాయక బొదలు కదలించు నటుల
గడుతుము పొడుతుము అతని నెదిరించి
విడుచుము పృథివిలో నెంతకార్యంబు
చేపుంగచలయు మా చేతుల కొలది
మాయన్న యుద్ధమెన్నడు చేతుమింక"
యిటువలె పలుకగా వీర వాక్యములు
తటుకున విని రాజు తలయూచి విప్ర
పద్మాల బిలిపించి పరభూషణములు
ఆర్వుర కిప్పించె నన్నవస్త్రములు
సస్య బియ్యముతోటి సర్వ వస్తువులు
అన్నిరవల పెరుగు ఆవుల నెయ్యి
వొప్పైన విడియముల్ వన్నెచీరెలును
ఇప్పించి వారికి విడుదు లేర్పరచి
సంతోషములనున్న సమయంబు నందు
కాంతుడు కలభూత గంగురాజునకు
కరణాలు యలమంచి కడ జేరిరనుచు
ధరణీశునకు దెల్ప తల యూచి లేచి
"నరదారులార ! వో సాహసులార !
కరణముల్ బోయినక్రమము వినరన్న
మా మనస్సున వారి మగుచభర్భకుల
నామంబు లేకుండ నణతు ననియుంటి
అడకున గలిగి మీరందరు వార్ని
విడిపించితిరి వారు ఇందుండరైరి
వలురాజు పేరైన వాడు మహారాజు
బలవంతు చెంత మన బ్రాహ్మణోత్త
ములు
కన్నెలు బాలలు కడతేర్చు మనుచు
ఉన్నారు ముంగల పుపమేది యింక?
అని విచారము జేసి ఆగ్రుడై లేచి

## కలభూత గంగురాజు కరణములకొరకు గుఱ్ఱపు దళము నిచ్చి నరహరి అను వీరుని యలమంచికి పంపుట.

కనుగ్రుడ్లు నెరజేసి కడుపండ్లు ఒరసి
నరహరి యను వాని నందు వీక్షించి :
"పరుషడి యెలమంచి పట్టణము నీవు
వించేయు అచ్చాళి వేయు గుర్రములతొ
కొంచించ కెదురాజు కొలువున నిలచి
ఇంచు మాటల నడుగమన విప్రవరుల
వంచన చేయక వలురాజు ఘనుడు
రాజితో ఇచ్చిన రహితుల దెమ్ము"
నరనాథు పెళవొంది నరహరి లేచి
కరు లశ్వములను శృంగారంబు జేస్తి

వేయి గుర్రంబులు వెనువెంట గొల్వ
పాయక యలమంచి పట్టణంజేరి
కోపమున వలురాజు కొలువులో నిలచి
రౌతు అశ్వమ్ముల రవళించి పట్టె
హయముల పైనుండి అల్లున నవ్వి :
"దయదప్పె వలురాజ : దైచంటు మీకు
కరణాలపై నింత కరుణేల గల్గె
నిరుమూలమైతిరి ఇకమీద మీరు
కలభూత నృపతితో కరణాలు అలగి
మలయుచు వచ్చి నీ మరుగున జొచ్చి
చొప్పణచి యున్నారు చోరులు వీరు
తెప్పించు వొప్పించు దైవాధీనుల
రాపేల వొప్పించు రాజ : వలురాజ :
విహితంబు గాదు మా విప్రులందరిని
పొమ్మని సెలవిమ్ము పోయెద నేను
బ్రాహ్మణుల కొరకు ఈపగయేల
మనకు
కాలిముల్ల న నెంత గడ్డపారెంత
పాలించు నామనవి పట్టభద్రుండ :
ఇచ్చిన గొనిపోదు ఇవ్వక యున్న
పచ్చబద్దలపాల పడగొట్టుకొనుచు
కొనిపోదు చూడు నీకొలువులో నేడు"
అని యిట్లు నరహరి ఆడుచునుండ
కోపించి వలరాజు గుడ్లెర్రజేసి
దాపున గూర్చున్న తరి ముత్తవరుని

కనలుచు పీఠించి కనుసైగ జేయ
కినుకతో తరిముత్త కీర్తిప్రధాని
అటుయిటు చూడక నరహరి జూచి
హటముతో నటు బలికె నందరు వినగ :
"నరహరి : వినవన్న నా మాన సన్న
కరణాల నిమ్మన కారణం బేమి ?
శరణు జొచ్చిన వార్ని శౌర్య మెందైన
కరుణించుదురుగాని కడకు దోచుదురె
ఇది మీకు సహజంబె ? వీర ధర్మంబె ?
అది మాకు మంచిదని అందరు జనులు
నేరడు మీ రాజు నేర్పరి గాడు
బారు తప్పుట తమకు భావ్యంబు గాదు
వస్తిరి గాక నీవారును నీవు
బస్తితో గొంపోవగను కర్తవయ్య
నరహరి నీమాట న్యాయంబుగాదు
పరతెంచు వేవేగ పట్టణంబునకు"
అని యిట్లు పలికిన అతిరోషమునను
అట్టహాసము జేసి ఆగ్రుడై పలికె
"నేరడు మా రాజు నేర్తురా మీరు
కారుమాటలు వద్దు కరణాల విడువు
వట్టి కలహము ఏల వోర్వని నింక
కట్టింతు నెట్టింతు కరణమయ్యలను
అటుమీద నీవు నన్నరికట్టలేవు
హటవాది నాపేరు అంతపని యేల
నిను జూడు కరణాల నిల్వగా నీయ
నను జూడు చక్రాతి నారదీసెదను
హయములనెక్కి కట్టాయత్తముగను

దయగల్గి వస్తిమి తరిమి తరాజ : భూపతి కెదురుగా పూని వాదించి
మొర్రు మొర్రని వారు మొత్తుకొను యాపట్ల పల్కెద విందుండ తగదు.
చున్న నిన్ను నీబలముల విరిచి కట్టించి
ధర్మబద్ధ నీడ్పింతు తప్పక జూడు పన్నుగ నశ్వాల పారగొట్టింతు
యెలమించి పురిబైట వేయి గుర్రములు అధికారమెంతరా అశ్వముల మీద
కలహ మొందుచు బోదు కరణాల కుదురుగ గూర్చుండి కుట్రలుజేసి
విడువ కోతిగా నారాజు కొలువులో నిలచి
అయ్యాల విడచి నేనటు ఎందుబోదు కూత రానీసారి గ్రుడ్లు దీయింతు
కయ్యము నొనరించి ఖండించి పోదు పొర్లు సీపురి దారిపోగుతో సాగి
మచ్చరంబునను బ్రాహ్మల నివ్వకున్న తర్లు మాతోటి నుత్తరమివ్వ తగవు
చెచ్చెర నొచ్చెదరు చంపుదుము మిమ్ము కొరగావు మారాజు కొలువులో నిలువ
అచ్చాని నామంది హయములు నేను సరిగావు మాతోడ సాహసావడికి
పెచ్చమయ్యెను గాక వెరువనుగాక నీవిటు నిలువ నిన్నేనిన వాడు
వేయించుదును చూడు యలమంచి పావనంబైన భూపాలుండుగాడు
గములు వుల్లమన్నను వాడు వొచ్చిన యిందు
కోయించుదును దాయి గొర్లవలె మిమ్ము పల్లడవైచు నీబలములు నిన్ను
ఆడింతు జగడము నార్భాటముగను అతిశౌర్య సంపన్ను డశనిపాకన్న
నోడించుదును మిమ్ము నొక్క నిమిష మతిమంతుడున్నాడు మాతంగి బంటు
మున ఇతరు లేటికి నీకు ఇంతమాత్రముకు
మూడింతు నాచేతి చబుకుచే నిపుడు అతనికి చాలవు అధికారమేల
కేడింతు నీగద్ది కేల మిమ్మిద్ధుష" తరుచుగా నేటికి తర్లు నీపురికి."
అని యిట్లు నరహరి యనువాడు బలుక నరహరికి శూలాలు నాటిన విధము
ఎని తరిమి త్త రాజు వీరుడై కదసి ప్రక్కున బాకులు పరుపు చందమున
నరహరి : యిటువినుడు : న్యాయమే నిక్కించి కనుబొమల్ నిప్పులురాల్చ
పటుక : దాటించి ఆశ్వాల తరిమి హయాల
రక్త లాతుల్ని నింపంబోలు చుదర ఘోటకంబుల రాజుకొలువు తెక్కించి

పనుపడ వేగుద్ది పట్టు సంధించి
అసువంద పూర్వీడచి అమిత కోపించి
"గొల్లడ నీకింత కొక్కెరంబైతె
చెల్లదు తనది బహు చెడ్డకోపంబు
పెనుకటికి ఏలూరు వేణుగోపాలు
డనుపంద మందెమేలము లాడె నాతొ
సతని పాతాళము సంట్రదొక్కి స్తి
ఈతీరుగనెపల్కె వినుకొండనృపతి
మదమడచి నీళ్లున్న మట్టుకంపి స్తి
వుదయగిరి భీమరాజు వుదరించె వచ్చె
ఈపట్టతో గొట్టి యీడ్చి పారే స్తి
దావుపాలించు భద్రాచలరాజు
ఇటువలె మాతోడ ఈరిసమాడె
పుట మణగించితి భూపాలు దయను
ఇలలోన భూపతుల్ యీడెవరు మాకు
వలురాజ: నాతోడ వాదు నీకేల
మంకు మాటలు వద్దు మా రహతుల
నిమ్ము
శంకలే కున్నావు శౌర్యంబు మాను
కొక్కరము లాడిన కొరగావు నాకు
త్రొక్కింతు నీచదురు దొరవని చూడ
రంకు సేయగనేల రాజ వలురాజ:
ఒక రాజు ఒక మంత్రి ఒక
నాయకుండు
ఒక బంటు సరదారు ఒక మానవుండు
ఒక రౌతు మొనవాడు ఒక బల్సిపాయి

అడ్డ మెవ్వరు కరణ మయ్యేలకు మీరు
సొడ్డు బట్టెద రిందు రూరులెవరెవరొ
కులము గోత్రముగాని గుణహీన
మొకటి
బలవంతుడవుగావు బడుగులరాజ
నా రాజు మహరాజు అతి బలాఢ్యుండు
వీరాధివీరుండు విక్రమార్కుండు
ఘటము మత్తేభముల్ గలిగిన వాడు
అటువంటి శూరుండు అవనిలో గలడ
కలభూతగంగు భూకాంతుడు రాజు
వలు రాజ కరణాల వొప్పించు మాకు
ఎక్కువల్ నాతోడ వేసాలు వేసి
పెక్కులు నిక్కులు ప్రేల వచ్చెదవు
పిచ్చి కోపము నాది పీల్తు రక్తంబు
కచ్చి వచ్చినచోట గర్వమణగింతు
మంచి మాటలకు నే మంచి మానవుని
మించితే పగతుల త్రుంచు మానవుని
నా పదును నా బలిమి నా రాజు కెరుక
బాపనయ్యల కొరకు బడుగుల రాజ:
యీ ప్రొద్దు నా బలిమి ఇంక నీ కెరుక
దాపులో నున్న మీదళముల కెరుక"
అనుచు కోపము జేసి అయ్యలంచరిని
కనలుచు మెడబట్టి కదలుడి యనుచు
అవనీశునైన జూడక గర్వమునను
భువిమీద బడనీడ్చె భూసురోత్తముల
వెరచి గడ గడ వణకి విప్రులందరును

ధరణీశువదనంబు తప్పకజూచి మమ్ము బాధలుబెట్ట మర్యాదలెల్ల
''వలులాజ: మిము నమ్మి వనితలు సమ్మతమె వలురాజ: సహజమే నీకు''
మేము అని యిట్లు దుఃఖించు నగ్రవంశజుల
తలపులో భయమేమి తలచకుండితిమి

## వలురాజు నరహరిని పరాభవించి తరుముట

కనుగొని వలురాజు ఘనుడు కోపించి కోపించి నరహరి కొదువలాడుచును
మనుజేశు బండారు మల్లుని బిలచి ''బాపురే వలురాజ భళిర మెచ్చితిని
కనలుచు బలికెను గాఢ వాక్యములు ఇంతపని జేసితివి యిక జూడు ముందు
''వీనిముంజిని వీని బిరిచి కట్టించి చింతింప నీపని సిద్ధమయ్యెడిని
వీని ప్రల్లదములు అరుగ గొట్టించి నీ పట్టణంబెల్ల నిర్మూల పరచి
వార లెక్కినయట్టి వాహనంబులను నీ పటాటోపంబు నిలమీద గూల్చు''
బారుగా నశ్వాల పారగొట్టించి అనుచు చై చాపుచు నాగ్రుడై తర్లి
వెళ్ళగొట్టుడి కొల్వు వెళ్ళునందాక ఘన వేగమున జేరె ఖండెమొండెముకు
సల్లకుడి రాశీలు సాహసులార'' తేజముల్ హీనమై దెసపడుకొనుచు
అని రాజు సెలవిచ్చి సంతతోపసనె రాజు కెదురుగ నిలిచి రయమున
మనుజేశు బండారుమల్లు తాలేచి నపుడు
నరహరి మొదలైన పరివారాధ్యులను ''కరుణించు కలభూత గంగురాజేంద్ర:
పరగ నశ్వంబుల పైనుంచి యీడ్చి అరుదైన బలవంతు డా వలురాజు
ఆయుధంబుల వారి యశ్వములనెల్ల అతడె భీకరశాలి యతడె సాహసుడు
ఆయనకడ నుంచి యందరి బట్టి అతనికే భూపాలుడను పేరుగాక
కట్టించి కొట్టించి ఘన రాజు కొలువు యితర భూపతి తనకెవరు సరిరారు
నెట్టన వెళ్ళించి నిమిష మాత్రమున క్షితిలోన భూపతుల జెప్పగా వింటు
కరవాల మిడిపించ ఘనుడెవడనుచు ఇంత విక్రమశాలి నెందు బొడగాన
నరహరిని తోయించె నటుకొలువున వెళ్ల గొంతులు మన్నించు గోకులాధిపుడు

కడమలో తక్కువ కష్టపాటెల్ల యదురాజుపై దండు వెడలితివైన
పడితిమి రాజ నీపాదంబులాన అది నీకు శౌర్యంబు అది బంటు తనము
కలిసపు చిత్తంబుగల మానవులను
అటుపంటి పనులకు నంపుదుర మమ్ము రాజ! విను ఎన్నాళ్లు రాము రాజ్యముగ
మీ సంతు నెరసమ్మి మిక్కిలిపోరి ఈ జగం బేలుచు నిందుండగలము
చూచితి వక చెయ్యి చొరుపలు గాను తన మీద క్రౌర్యంబు తలచిన వాని
కరణాలు మీకు ఎక్కడికి పొమ్మనుదు పనరంగ నొప్పించ వలెనంద్రు బుధులు
దరబారు చొరకుండ దండించెనయ్య
అదళించి నను మీరి అశ్వములు నేను లేకున్న నిన్నేరు లెఖ్ఖ బెట్టుదురు
సదురు పై నెక్కించి సబుకులంటిస్తి శ్రీకరంబుగ పద్దుచెల్లించు" మనుచు
అటు మీద కోపించి ఆ వలురాజు చెరగొట్టి నరహర చెప్పినందులకు
ఇటువలె కొట్టించి విరిచి కోపించె దురుసువాక్యము విని దొరగంగురాజు
బహుచేయ నతనితో ప్రజ్ఞలాడితిని కోపించి దంష్ట్రిముల్ కొరికి తలయూచి
మహరాజ నా పంత మంత యీడేర్చు

## గంగురాజు తన తమ్ములగు రంగధామరాజు, రఘురామ రాజు, చిన గంగురాజులను యుద్ధమునకు బంపుట

"బాపనయ్య కొరకు బడుగుల రాజు ఎలమంచి కోటపై నెక్కింతు లగ్గ
నన్నైన చూడక నరనాథవరుడు చలపట్టి యాదవుల చంపింతు మొగ్గ
వీని కొట్టించెనా విరిచి కట్టించి ఖండారు మల్లును పట్టి చండాడి
నేరడుగా నన్ను నెరయోధవరుల ఖండింతు వలురాజు కంఠము వెనుక"
ధారుణి మూగిన తను నిల్వగలడ అని గంగు రాజేంద్రు డనుజుల బిలచి

"ఘనులార వినుడు చక్కగ పదిలముగ చెరగొంచు పట్టుకరమ్మి
పిన్నమనవి వలురాజు తమ్ములు వార్తమన్నీలు
యలమంచిలో నున్న యాదవరాజు సొలయక రణవీర శూరులున్నారు
బలవంత మెంత మన బ్రాహ్మ గోవర్ధనుడు నందగోపాలరాజు
ణోత్తముల పావనమూర్తి హరిపాలు డనువాడు
మరుగు జేర్చుక మగుపలర్భకుల చెప్ప చూపగరాని శౌర్యులటంచు
నరహరిని గోపించి అశ్వముల నెల్ల వొప్పగా విన్నార వో తమ్ములార :
చెరబట్టి నతడెంత శౌర్య సంపన్ను ఒక వేళ మీ కబురు వారు వినిరైన
డైనను మంచిది అతని దేశంబు ప్రాకటముగ మిమ్ము ప్రజ లణచెదరు
డాయంగ చెరబట్టి అతులితంబుగను ముందు విచారించి మొగ్గుట తగ్గు
కరణ మయ్యలకు దీయకైవార బట్టి అందముగ దండు పో"మ్మని
సరగున చెరగొంచు చయ్యన రమ్మి పంపెరాజు
యదురాజునకు, కబురు ఎరుక
లేకుండ

## గంగురాజు తమ్ములు యలమంచిపై దండెత్తి వచ్చుట

అన్న వాక్యము మువ్వురన్న దమ్ము తలకూడె జగడంబు తడవుండ వలదు
లును బలము నంతయు సాక సైనములైసి
మున్నించి దళము రమ్మని కూచి దార వారిధి మేర తెగి వచ్చెనో యనగ
పాయించి భేరీ హుచ్చాయిగా ముందు బారులు గరలె నార్భాటంబు మిగుల
చేయించె కబురు పరిచారులకెల్ల మంచి అశ్వంబులు మన్నెనాయకులు

ఎంచిచూడగరాని యేకాంగ వరులు
రాజాధిరాజులు రాజ మన్నీలు
రా జిత తేజులై రణరంగమునకు
నేల యీనిన రీతి నెర యోధవరులు
మూల బలంబు లిమ్ముగ నేగిరంత
పద్దు మ్రింగు నృపుల్ పౌజులేర్పరచి
ప్రొద్దు గ్రుంగుట రూము పోయిన
వెనుక
దండి వౌజులు, రాజు తమ్ములు
మురువు
ఖండె మొండెము కోట కదలిన క్రమము
రంగధామ రాజు, రఘురామరాజు

శృంగారవర్ణడౌ చిన గంగు రాజు
అన్నతో సెలవంది అశ్వాల నెక్కి
సన్నాహ మేర్పరచి, చనుదెంచి వేగ
యలమంచి పరగణ యంతయు చుట్టి
కొలది చెప్పగ రాని కొల్ల బట్టించి
పశువుల రైతుల పసి బిడ్డ లాది
వసుధ నంతయు చుట్టి వకరేయి పూట
ఖండెమొండెమునకు కదలవలె"
ననుచు
చండ మార్తాండు లై చలమార బట్టి
సాగి నడిపించెడి, సమయంబు నందు
వేగరుల్ ఏతెంచి యెల మంచిపురము

## గంగురాజుతమ్ముల నెదుర్కొనుటకై వలురాజు తన తమ్ములగు హరిపాలుడు, నందపాలుడు, గోవర్ధనుడు అను వారిని పంపుట

వలురాజు కొలువుకు వచ్చి యీ వార్త
తెలియచెప్పిన నంత దిగ్గునలేచి
మనుజేశు తమ్ముల మంత్రుల బిలచి
ఘన రోషమున ఘనుడు వలురాజు
ఖల్కె ;

"గోకులాధీశ్వర గోవర్ధనుండ !
ప్రాకటముగ హరిపాల రాజేంద్ర !
నందగోపాలక ! నాతమ్ములార !
మందితో కలభూత మండలాధిపుని
తమ్ములు మువ్వురు దళములతోడ

క్రమ్మించి మనభూమి ఘటఘటలెల్ల లెమ్ములె"మ్మనినంత లేచి యదు
ఎక్కించు లగ్గకు హేరాళముగను. రాజు
పెక్కుండ్రు మొనగాండ్ర పేరులేకుండ తమ్ములు మువ్వురు దండమర్పించి
హతముగావించి సాహసము చేయించి "పగగల్గె ఇన్నాళ్ళు బ్రతికినందులకు
సతుల బాలల పతుల సంపదలతోడ జగడంబు గలుగుట సహజములౌట
కలహంబు కావలసి కరణాలకొరకు ఓ పరాక్రమభోజ! వో వలరాజ!
బలవంతమున భూమిపై చెరబట్టి యీ ప్రొద్దుచూడు మా యుద్ధరంగంబు
పంతంబు తగ బలికె భటుల నదలించి మూకలపై దుమికి మొన రాజవరుల
యింతపని చేసిరట యీ రాత్రిపూట భీకరాకృతి జంపి బిరుదు విడిపించి
మాయన్నలార! తృటిమాత్రమున వారు హయముల గజముల ననిలోన ద్రుంచి
పోయిన తరువాత పోరెట్ల గలుగు? రయమున మన్నీల రణమందు దునిమి
ఎదిరించి వారితో యుద్ధంబు చేసి పశువుల రైతుల పణతు లిడిపించి
చెదరక భారులుచెంది సర్దార్లు కసిదీర మాచేత కయ్యంబు చేసి
కోటలు వెడలి గోవు విడిపించి కండెమొండెము దనుక గడిమి శత్రువుల
బాటకడ్డము నడచి పారిపోకుండ ఖండించి కలభూత ఘనుని తమ్ములను
పశువుల బాలల పణతుల నెల్ల అంతపనిచేయుడు చుస్సన్న మమ్ము
కుశలముగ విడిపించుకొని తరువాత సంతసమున వేగ సాగి పోనిమ్ము"
వారు మీరు గలసి వైరంబు గెలిచి అని పల్కి అన్నకు అడుగులకొగ్గి
పోరాట మొనరించి పోవలె వేగ అనికి కట్టాయ త్తమైరి వేగంబె

## వలురాజు తమ్ములు శత్రుసైన్యములను ఎదుర్కొనుట

ఇంతవుల మిత్రులు బలసి కొలువంగ పంచకల్యాణి పై పరగంగ నెక్కి
సంతగోపాలుండు అమితవిక్రముడు అంచితంబుగ నడిచె నతిబలాఢ్యుండు

హరిపాలు డనునట్టి అమిత సాహసుడు అనికి పైనము గాగ నావలి మూక
తురగంబుపైనెక్కి దుమికించు కొనుచు ఘన శౌర్యవంతుల కన్నుల జూచి
చనువరల్ యిరుమేర సరగ కొల్వంగ వలురాజు అని చేయ వచ్చెనటంచు
అనికి కేరుచు నడిచె నంతతోపలను కలవర పడువారు కడలెదువారు
గోవర్ధనుడు మంచి ఘోటకంబెక్కి యదుబలము మొనకు రా వెరచెడివారు
భావలు మరుదులు బలసి కొల్వంగ పద పదండని త్రోక్ష బట్టెడు వారు
శృంగరమైనట్టి శూరులు గొల్వ వలయక పొదరిండ్లు మాటున దూరి
రంగమధ్యము సేయ రాజు తానడిచె తలగెడు వారు తత్తర పడువారు
తిరుమందు లార్వేలు దివ్య వైఖరులు తెల్లవారెను మూక దిశలెల్ల గప్పె
గరిమతో నేగిరి కయ్యంబు చేయ ''కొల్ల బోనివ్వరు గొల్లరాజులును
వల్లవు వార్వేలు వలురాజు సెలవు కొల్లయేలను మన కొనప్రాణములతో
కొల్ల విడ్పింతుమని గొబ్బున నడువ మళ్ళిపోయిన చాలు మన పురంబునకు
ఆ సమయంబున నార్వేల తోడ ఆ కొల్లపై ఇంత అగ్ని బడెగాక
గోసంగి సేన ధీకొని నడిచె నంత చీకాకుపడి దండు చెల్లి రయ్యయ్యో
మువ్వురు తమ్ములు మూలబలంబు ఎంత సాహసఘనుడు యాదవరాజు
నవ్వుచు కేరుచు నాజి కేతేర పంతంబు చెల్లించె బాపనయ్యలకు
నొబోతు భేరిలు నాదు నగార ఎందుజూచిన పద్దు యాదవులెగాక
దివి భువి అదురంగ దిక్కు లాలింప కొందరికి చెల్లునా ఘోరయుద్ధంబు
కనక తప్పెటలును కంచు కొమ్ములును తెల్లవారకమున్నె తెరువు కడ్డముగ
ధణ ధణ యని భువి ధ్వనులు విలసిల్ల అల్లున తిరిగి కట్టినది బంటుతనము
చెరుకు టౌకుల మెట్ట చేరువ నిలచి ఐదారులక్షలు ఔను మన బలము
పరదళముల వంక పారంగ జూచి మైదానమున నిల్పె మర్యాదకాదు''
పలురాజు తమ్ములు వాహనుమ్ములును అని యిట్లు పలికి శ్రీహరి హరియించు
ఎలమి ధుమికించి హోయ్యాజిగాద్రిప్పి మనమున తల్లడ మల్లడ గొనగ
అరుణోదయంబున అవని పాలకులు రఘురామ రాజేంద్రు రంగధామన్న
మెరుగు కత్తులు తీగ మెరపుల బోల సుగుణుడు చినగంగు శూరు లెదిరించి

ఆపుల వలురాజు అనుజులతోడ కాగనే అన్న యెరుకయులేని మాట
భావజ్ఞులేమని పలికి రంతటను వేగ పల్కితిరి మాకేల యీమాట
''గోపర్ధనుడ : నంద గోపాలరాజ : కరణాల నివ్వను కర్తలము గాము
రావయ్య హరిపాల : రమ్యగుణశీల : తిరుగ అన్నకు దెల్ప ధీరులము గాము
వినరయ్య తెల్పెద విక్రములార : మా అన్న తెల్పిన మాట యింకొకటి
వనరంగ ఈ పట్టి వైరంబులేల ? న్యాయంబు దప్పితి నేరమి యనుచు
పశువులు రైతులు పసిబిడ్డలాది రహితుల వొప్పించి రాజ్యంబు విడచి
వసుధ గోవులు సొమ్ము వకరాశి విసుడి మహిలోన మాతప్పు మన్నింపుమనుచు
మా విప్రులార్గురు మగువ లర్భకులు పడ్డిన కొల్ల మా పాలను విడచి
యావత్తువారెల్ల పేరొక రాశి ఘట్టిగా మాతప్పు కావు మటంచు
విడిపించు కారణాల నిరిగొ మీ కొల్ల కలభూత గంగు భూకాంతుడు వచ్చి
విడువలే మంటిరా యిపుడె కార్యంబు వలులాజు కొలువులో వందన మొసర్చి
మా యన్న మీ యన్న మతి తెలియ రక్షించు మన వలురాజు మెచ్చెడిని
వద్దు వీక్షింపగా నొకటి వినుడు ఈ మాట
ఖాయ రంగము వద్దు బవరంబు వలదు దంతులు తురగముల్ దళములు మీరు
మనలోనె మనము ఈ మాట పల్కాడి రంతు చెసుకవచ్చి రాజిమా లేల
ఘనమయి పోవుట కడు మంచిమాట'' గడిచేసుకొనిరాగ కవులు పనిలేదు
అని రంగధామన్న అన్న దమ్ములును మదియ మాటలను మమ్మాటికి విడువు
ఎనసి పలుకగ విని యదుకులో త్తములు మాటలేటికి మీకు మాకు కార్యంబు
''విను రంగధామన్న : వీరసంపన్న : తేట పడలెమ్ము కొంతేమి లాభంబు''
అని సేయ ఉంపె మా యన్న వలు అనుచు దృఢస్తుడై హరిపాలకుండు
రాజు గొనకొని కార్యమని గోవర్ధనుండు
సంధి మాటలు అడి జరిగి రమ్మనుచు నాదించమని భేరి నందగోపాలుడు
అందనక సెలవు మాకన్నివ్వలేదు క్రోధించి రాజులు ఘాటకంబులను
మీరు సమర్థులు మీరు వీరులును వాగెలు సడలించి వైతట్టు డనుచు
వీరులు అన్నకు వెరువని వాగు గోత్రపావనులు హం గా వందయనుచు

ధాత్రీశ్వరుల రిపుల తలగు మనిరంత భంగమాయె నటంచు బలములు తాను.
సెలవంది తము భటుల్ చెలగు భేరీలు పట్టిన రహితుల పశువుల విడచి
కలయ నాదించిరి కంచు నగార్లు తొట్రుబడి నరదార్లు దొరలు నాయకులు
భోరు కొల్పిరి నవబోతు ధిమిళ్ళు కడనిల్చి భేరీలు కంచు నగార్లు
బారు దీరిరి పెద్దబాక పట్టించి తొడబడ నాదించి దోపుగా నంత
కైతప్పెనని చిన గంగురాజేంద్రు మొనచేసిపోయి గోములవారి నెల్ల
వైతట్టు కంభాణవంబున నిలచి వెనువెంట నిలిపి ఏతెంచెరాజు
రంగధామరాజు రఘురామరాజు

## వలురాజు తమ్ములు శత్రుసైన్యములను చీల్చిచెండాడుట

అంతట వలురాజు అనుజులు లేచి శ్రీరామ యని తలచి చివ్వున లేచి
పంత మేర్పడ బల్కి పగకు నెదిరించి బారు బారులు భువి పడ గూల్చిరంత
ఘోటకంబుల నెక్కి గోవిందు బలికి కేరుచు మీరుచు కేక లేయుచును
పోటు మళ్ళించి రిపుల పొట్టలు చించి పేరెము ల్వారుచు పెనగి కయ్యంబు
పట్టి చే నంధించి పగతుల ద్రుంచి ఒక్కొక్క మెట్టున వరసి తరుగుచును
పొట్టు పొట్టానరించి భూపతుల ద్రుంచి పక్క చాపలు రెండు పరపిన రీతి
నామధేయము నిల్పె నంధగోపాలుడు చెక్కిరి యాదవసేన వైరులను
సామజంబుల బట్టి చట్టలు చీల్చి మక్కెల తేజీలు పడ గెడమియును
హరిపాలుడు నా పేరు అని తగ బలికె డొక్కలు చించి కందొనలు గాలించి
కరితుండములు త్రిప్పి కంఠముల్ మంచి సిపాయిల మన్నెనాయకుల
త్రుంచి కొంచ కర్పించిరి గోపకుమార్లు
నాపేరు గోవర్ధ నని పేరు వాడి గున్న ఏనుగు వైరు గుంపుల మీద
భూపాలకుల నణచి పుట మొనరించి కన్నె సింహముపిల్ల గమకించునటుల
కోపాగ్నులై ధుమికి గోపాల విభులు దాటించె అశ్వాల తడిమి హయాళి
రూపంబు అదరిరి ఘోషమేతమున నాదించి ధని మొక నారసంబులుష

పోటు ధారలు పొట్ట పగుల గొట్టించి నిలిపిరి ప్రఖ్యాతి నిఖిల తోకముల
నూటికి నొక్కొక్కరు నొక్కించి కలిపిరి చెయ్యిచెయ్యి కయ్యంబు లందె
పొడిచి పొలిపిరి శిరములు పుచ్చకాయలుగ
ముందు ముందు రక్షమూకల గూల్చి తలిపిరి వలురాజు తమ్ముల మనుచు
వంది మాగధులచే వార్త చదివించి నలిపిరి శత్రుల నందరి బట్టి
శ్రీరామ ముప్పిళ్ళ చిన్నజముదాళ్ళ పులపుల చేసిరి భూతలాధిపులు
అరూఢి నైజాల అంప వర్షంబు కళిపెళ నాదించి కంచు కొమ్ములును
చేసిరి యాదవ సింహవిక్రముల కొలిపిరి అనినేయ గోసంగి వరులు
ఏసిరి యాదవు లనేక యేనుగుల కొట్టిరి మదగజ కుంభ స్థలాలు
కోసిరి చేతులు గొంతులు కాళ్ళు మెట్టిరి శత్రుల మెదడు వెళ్లరుక
త్రోసిరి కలభూత దొర బంధుజనుల తట్టిరి చేదంతి దంతులపైన
తరిగిరి కలభూత ధరణీశు బంట్ల పట్టిరి కడతొలుగు పొరుబంటులను
పరిగిరి వెన్నము పై విధము రిపుల పెట్టిరి సరదార్ల పేర్లు పదినూర్లు
పరిపిరి పగవారిపై బాణములమ కుట్టిరి శూలాలు గుండెలు నాట
నెరపిరి యాదవు లనేకంబులాను పుట్టిరో అద్భుతం భూమిలోపలను
పలికిరి యాదవుల్ పంతంబు చాల అటువలె నేతెంచి అణచిరి మూక

## వలురాజు మంత్రి పులిముద్దు రామన్న రంగధామరాజు మంత్రియగు రామలింగన్నతోపోరి రణమున కూలుట

సమర ధైర్యలు ధామసాని వెంగన్న తేజ మార్తాండు డేతెంచె సెలవొంది
రమణుడు పులిముద్దు రాము గుణధాము పైనూరు గ్రామముల్ పట్టపేనుగులు
ధీరులు సింగముల్ దీటు మానపులు మదగజంబులు నూరు మన్నె సరదార్లు
పోరు ఘోరము చేయ పొంగుచు లేచి ఐదు నొక్కటి వేయు అశ్వమూకలతో
హరిపాలుతో సెలవు నంది నవ్యుచును బయ లార్భటింపుచు పగకు నెదిరింప
అరుదేరగా చూచి అటు రంగధాము రాగానె పులిముద్దు రాము గుణధాము
రాజు తక్కని మంత్రి రామలింగన్న సాగి వేగమె ధామసాని వెంగన్న

హయములు పది నూర్లు అణచి పడ మతి మంతులని చాల మరి బుజ్జగించి
ద్రోచి అతని గూర్చించి తా నతనితో పోరె
ద్వయము మత్తేభముల్ దురములో పలురాజు తమ్ములు వంశపావనుఁ
గూల్చి నిలచి చూచిరి వారు నిలచి పోరగన్ను
అయ్యదు వొక్కటి వేయు అర్వ మూక రంగధామరాజు రఘురామరాజు
లను చెంగట ఇరువురి శౌర్యంబు జూడ
బయలుచేసిన చేను పడగోసినటుల పోరిరి యిద్దరు భూమి గంపింప
మన్నీల సరదార్ల మదమణచి రంత మీరిరి శౌర్యంబు మించి కోపించి
రంగధాముని మంత్రి రామలింగన్న విడబడి పెనగిరి యిద్ద రొక విడుత
ముంగల పొడగాంచి ముంచె శరవృష్టి అడుగునబడి మీదు నై రొక విడుత
నించిన యంతనె నిలిచి యాదవులు తకచక చెణుకులు చేసి రొక విడుత
పేర్చిరి శరములు పెనువాన రీతి వకరి గొంతులు వక రొడిసి రొక విడుత
అంచితంబుగ తన్ను అందరు జూడ చేతప్పు లేకుండ చెంది రొక విడుత
రామలింగేశ్వరుడు రణము చాలించి ఘాత చేసిరి దొడ్డగా నొక విడుత
నీమంబుతో బల్కె నిలచి అల్లంత రామలింగేశు నురంబు పులిముద్దు
"రావన్న పులిముద్దు రామన్న నాతో రామన్న నరికెఁ తా నసిధార మునుగ
కోవన్న యుద్ధము కొదువ లేకుండ నరికిన మూర్ఛిల్లి అంతలో దెలిసి
వకరికి ఇద్దరు వైరంబు జగతి కెరలి గోర్చెను కలని కెదురు రోషించి
తగదు నీకును నాకు తగును యుద్ధంబు యిరుగడ భూపతు లెంచుచుండంగ
చాలించు మను దామసాని వెంగనను పరవళ్ళు చేయుచు పట్టిస కొంచు
ఆలించు నొకగడియ అటు నిల్పరమ్ము" ఆలమున చెడుగుడు లాడిన వగిది
అనిన పులిముద్దు రామన్న తా లేచి పులిముద్దు రామన్న నద్భుతముగా నరికెఁ
నెరచి రమ్మనె తనతో నిలిచి పోరు బవరమున నిద్దరికి భారమై పోట్లు
టకును తివిరి యుద్ధము చేయ ధీరులై లేచి
ఘన దామసాని వెంగన నిలుచుండె పెనిగిరి యిద్దరు పిడిగుద్దులాట
అనుపేంథగా నిర్వురాజి వీక్షింప తనివి తీరగ పోట్లు దాకి శూరి దలచి

కత్తుల పాన్పుల కలవర మొంద సత్తుగల మొనభటుల్ సాహసపరులు.
మత్తేభములధీతి మడిసిరిద్ధరును

## వలురాజు మంత్రి దామసాని వెంగన్న, రంగధామరాజు బావయగు రాజగోపాలుని చంపి వీరస్వర్గము చేరుట

ఇత్తరి వారిద్దరిల గూలుబెరిగి
సాహసాంగుడు దామసాని వెంగన్న
బాహు బలంబు చూపదలంచి చేసి
ఖండించెవైరుల గజ తురంగముల
తుండించె నొక్కొక్క దుర్గాధిపతుల
దండించె మేలు నర్దార్ల వజీర్ల
పండించె ధరను భూపాల శేఖరుల
తప్పించె శిరములు దండి నాయకుల
నొప్పించె కబంధ నృవుచను వర్ల
కుప్పించె పాలెల గుంపులమీద
కప్పించె పెంధూళి కానరాకుండ
ఇటువలె యుద్ధంబు విపరీతము గను
కట పెట్టి సేయ వాక్రమ మెల్లజూచి
రంగధామని బావ రాజగోపాలు
పంగర స్థలి విల్చి సైంధవమెక్కి
"యెవ్వతో దామసాన్వెంగన్న టంచు
క్రొవ్వి నాపాని మెడగొనగ మేవింటి
వెప్పంగ నీ వీర్య ధైర్యంబు
ఇప్పుడు చూతు నీ విక్రమంబేది?"
అని రాజగోపాలు డాడిన దామ
సాని వెంగళు రణస్థలి నిట్టులనియె
"విను రాజగోపాల విక్రమశీల:
అని సేయ నెరయోధు వౌదువు నీవు
నారాజు హరిపాలు నందగోపాలు
కోరి నాయుద్ధము కొనియాడ వలయు
రఘురామ రాజు మీ రంగధామన్న
తగు వారి యుద్ధమని తలప
వలెనయ్య"
అని యూర్చి పేర్చి కరాళంబు పూని
మును రాజగోపాలు ముఖమున వైచె
వైచుకరాళము వైపు దప్పించి
సాచియు వెంగళ సాహస్రోత్తముని
గడిమి రొమ్ముచు పేర్చి కడు కరాళించి
పొడిచెరొమ్మున పురుషపుంగవోత్తముని
రుడియక అల దామసాని వెంగన్న
ఖార్మై రాజగోపాలుని జూచి
నోరుడిగి యదు బలోన్నతుతు తోషించి
నుక్కక యిరుమోర చారవలు చేసి

చక్కగ సతనెడమ చనుమొన బొడిచె వీరుడు డామసాని వెంగళుడవుడు
అమరక ఆ పోటు ఆయంబు దగిలి ధర నిల్వలేకను తలచె శ్రీహరిని
భ్రమధధ్ధి కన్నుల పరమాత్ముదలచి గరి దూరి బాణాలు గాయములచేత
రాజగోపాలుండు రాజులు ఊధ వొరిగె మత్తేభమువలె భూమిపైన
ఆజిలోపల గూలె హరహర యనుచు

## మురాజు మంత్రి బండారుమల్లు దుంగరాజు చెలికాడగు సరదారు పాపన్నతో పోరాడి కూలుట

అతడు గూలుటెరింగి హరిపాలుడపుడు బండారు మల్లన్న పైదాకె నపుడు
మతిమంతు బండారు మల్లుని జూచె నిండారు కన్నుల నిలచి ద్రిష్టించి
చూచినంతవె రణశూరుడై లేచి బండారు మల్లన్న పక పకనవ్వి
త్రాచుదు నని యిక తగు హయంబెక్కి చంద్రప్రతాప రణశౌర్యుడై పలికె;
ఏతెంచె వైరిసేనల మీద నంత "ఘనుడవు పాపన్న కయ్యము చేయ
ఘాతచే పగవారి కంఠముల్ దునిమె వనరంగ బహుశౌర్య వంతుడటంచు
పాటింప ఏనుగులపై వార్ని ద్రుంచె బహు మన్నె సరదార్లు పలుకగా వింటి
ఘోటకంబులు చెండి గుట్టలు వై చె వహికెక్కు బహు బుద్ధి మంతుడవు వేగ
పృథివిపై మత్తేభ పుట మణగించి రమ్ము తడవేటికి రంగంబు సేయ
అతిశౌర్యవంతుల హతము గావించి లె"మ్మవి నంత తాలేచి పాపన్న
అటు మీద దాటించి హయము హొయ్యాలి జముదాళి నేజాల జడి వానలీల
పటువలె నేతెంచు వీరుని జూచి నిమును కత్తులతోటి నిలువెల్లపోట్లు
కలభూపతికి చెలికాడు గుడికాడు బండారు మల్లుకు పైభారమాయె
బలుకారు సరుదారు పాపన్న పేరు కండ కండకు పోట్లు కత్తి నరుకులు
రంగధామునకు కరమ్ములు మొగిచి తగిలి కోపించె నుద్ధతి కతారమున
పొంగుచు భట్లచే పొగడించు కొనుచు తగిలించె ఎదురొమ్ము దాటి పరుజాన

అదిగాడి పాపన్న కతి భారమయ్యే హరిపాలుజూత శ్రీహరిని ప్రార్థించె
మదిసుంచి పరమేశ మహిమీదవ్రాలె. మేలు మేలని సురల్ మెచ్చు చుండంగ
మరి వెనుక బండారు మల్లు గాయములు నాలమున గూలె బండారు మల్లన్న

## హరిపాలుడు రంగధామరాజుతో యుద్ధము చేయుట

హరిపాలుడా పంచ కల్యాణిపై నెక్కి షకొ వక నవ్వి హరిపాల భూవిభుడు
మురియుచు తరంగధామునిం ద్రాకి బల్కెనే "వక దివ్య శరము పావకుడను పేరు
"కంభూత మీయన్న గంగ భూపాలు తగుల నేసెను రంగధాముని యురము
పలురాజు మాయన్న వరగుణసాంద్రు తగిలిన దేహంబు తహతహ పడును
దెలుపుంచి కండెమొండెముల పట్నముల పరిపరి విధాల బాణఘట్టాల
నెరకొని మిము మమ్ము నెరయోధు హరిపాలకుని తేజి నవనిపై గూల్చె
లనుచు హయము కూలుట తెలిసి హరిపాల
కోరి పంపిరి పేరు కొనియాడి మనల కుండు
ఇద్దరికి జోడవును యుద్ధంబు వార్త నయగుణ ధ్వని చేసి నారసంబులను
పెద్ద అస్నల వరకు పేరు గావలయు ధరగూల్చె నటు రంగధాముని హయము
రంగాధాముడ ధుద్ధరంగ మీ వేళ ఇరువురు విరథులై విడిబడి ఘోర
శూరగార వర్ణమై చూడవలె జనులు" శర పరంపరల విచ్చలవిడి చేసి
అనుచు ఘోషించి కరాళించి మించి వరబాహు శక్తిచే వక్ర బాణమున
ధనువు ఎక్కిడి రంగధాముని మీద రంగధాముని శిరము రంపమున దరుగు
పంచ శరంబు లింపార మైనింద భంగి భువిగూల్చె హరిపాల శేఖరుడు
నించెను హరిపాల న్నపతీశ్వరుండు పొంగి యాదవసేన పొగడె హరి
రంగధామునకు శరబంధులు నాటి పాలుని
రంగైన దీప్త శరబంధులు దీసి రంగధాముని గూల్చి రాజు హరి
శర్మమ్ము పుత్తుర కీర్తాంతమ్మగను పాలుడు
హరిపాలుని నుదురంటగ వైచె, అంగాగములు కండలుగుళ్ళు నాట్టి

త్రిపురసంహారుని దీన రక్షకుని నీలకంఠేశుని నిల్పి హృదయమున
విపరీతముగ వరమిచ్చెడివాని హరి పాలకుండొరిగె నమరులు మెచ్చ
ఫాలాక్షు పార్వతి పతియైన వాని

## నందగోపాలుడు రఘురామరాజుతో పోరాడుట

హరిపాలకుం డొరుగు టదియెల్ల దెలిసి అవనీశ! మాచేత నందు కార్యంబు
నంద గోపాలుండు అమిత విక్రముడు ఆవల తొలగు నీపని చేయకుంచె"
అందె సింహతలాట మమదిన హయము రోషించి హయమును రూఢి నురికించి
క్రమమొప్ప సవరత్న కలికి తురాయి భాషించి రఘురాముపైకి లంఘించి
కొమరొప్ప ముత్యాల గొడుగుల నీడ మేరు సమానులు మెరుపులో యనగ
రంజిల్లు రఘురామరాజు రవితేజు వారిధి తొనుకులో వడియు సింగములొ
పంజుపై నందగోపాలు డెదెంచె భల్లూకములునొ సొంపైన వ్యాఘ్రములొ
రఘురామ రాజేంద్రు రథముపై డిగ్గి విల్లునంబుల నేజ ఈచె ముప్పిళ్ళ
తగు ఘోటకంబెక్కి ధాటిగా నిలచె బాకుల సొంగుల పట్టె చెణుకులను
నిలచిన కనుగొని నందగోపాలుడు ఏకాంగి వీరులై యెదురించి నిలచి
పలికెను అతనితో ప్రౌఢవాక్యములు: నందగోపాలుండు ఆర్చి కుప్పించి
"ఘనవయ్య రఘురామ: విమలగుణ అంది రఘురాముని ఆయంబు దగుల
ధామ: జముజాలమున గ్రుమ్మె సాహసో త్తముడు
ఘనుడవు నీవు భీకర శాలి వనుచు అమరనాటిన నొప్పినట్టి రఘురాముడు
భువిలోన సకల నేర్పరి వనుచు నిన్ను నందగోపాలుని నరికె ఖడ్గమున
అవనిలో నందరు ఆడుకొన విందు ఇందందు ఘోషించె ఇటునటు మెలగి
అక్కడక్కడ యుద్ధమవని లోపలను అది నందగోపాలుని కాయంబు తగిలి
చెక్కి చెండాడిన శౌర్యుండవనుచు పదును జముదాళ్ళను వరు జానపొడిచె
బలు మన్నెసరదార్లు పల్కగా వింటి కోపించి రఘురాముడు కోరి ఖడ్గమున
సులభ మెన్నగలాడు శూర్యుండవన్నిరి చేపిడి యాడవసింహ త్రుటు వైచె

పక పక నవ్వి యా పార్థివో త్తముడు నిగమాంతవేద్యుని నిల్పి హృద
ప్రకటించి నందగోపాలు రోషించి యమున
రఘురాము శిర మిల ధర వ్రాల తెగ నందగోపాలుండు అపనిపై నొరిగె

టార్చి

## గోవర్ధనుండు-చిన గంగురాజుతో యుద్ధము చేయుట

అన్న లిద్దరు గూలు టదియెల్ల దెలిసి కుద్దు మా యన్నలు కులగిరుల పోలి
వన్నె హాయమును గోవర్ధనుండెక్కి హద్దుగా పోరాడి హతమైరి చాల
వై రుల నురుమాడి వాజుల గూల్చి అన్నలిద్దర గొంచు నరుగు మెలమంచి
ధైర్య ప్రతాపు డుద్దండ కోపమున వన్నెగా మాయన్నలను గొంచు నేను
స్యందన వారణ శస్త్ర సంఘముల ఖండెమొండెమునకు కదలి పొయ్యె
ముందుగా సరికట్టి మూకసర్దార్ల దను"
పదిమో మేటి భూపాల శేఖరుల అని యాడు మాటకు అల్లున నవ్వి
పధించె నపుడు గోవర్ధనో త్తముడు అదలించి చినగంగు అసహాయ వరుని
అతని ప్రతాపంబు నంతయు చూచి వదనంబు చూచి గోవర్ధనుండనియె:
మతిమంతు చినగంగు మండలాధిపుడు "ఓ వీరశేఖర ! ఓ గంగురాజ !
తక్కిన బలములు తగిన భూవరులు ఈవార్త వీనుల వినరాదు నిలువు
మక్కువ ఇరుమేర మరి చేరి కొలువ మా యన్నలిద్దరు మడిసిరటంచు
గోవర్ధనుని దాకి కోయని యార్చి ఆ యన్న కడకు నేనరుగ ధర్మంబె
భావింప గంగభూపాలు డిట్లనియె వినరాని మాటలు ఈలాగు మాతొ
"వద్దు యుద్ధంబు గోవర్ధన నాతో అనరాదు రాజుల కపకీర్తి కలుగు
ఛద్దు శౌర్యము లేల బల్కుచున్నావు మాయన్న విన్న యేమను ననుజూచి
బుద్ధిశాలివి ఇట్టి బుద్ధులు మావి న్యాయంబు గాదు అన్యాయంబు ఇదియు
తద్దయు వేడ్కతో తర్లిపోవన్న పల్కులేటికి నాతో జవరంబు చేయ
కద్దు యుద్ధంబు ఎక్కడనైన భువిని నులికితే తొలగును నృపతున్నకడకు"
అడ్డరు మీయన్న లిడిబడి చనిరి గోవర్ధనుండిట్లు ఘోరాజి లోన్న

తీవరంబుగ పలికి ధీరుడై కదసె
కదసిన యపుడె చిసగంగు రాజేంద్రు
పడిలుడై ఆజి కేర్పడ నిల్చెనంత
బాలరాజులు ఏల్లు బాణమ్ములో తొడగి
పూలయడులపలె భూపాలమణులు
కాండంబు లైదు చిసగంగు భోజుండు
చెండెను యదుకుల శేఖరు మీద
అంత గోవర్ధనుం డాగ్రుడై నిలచి
మంత్రించి యొకబాణ మతనిపై వైచె
వైచిన గంగభూవరు నుదరంబె
సైచక నిరువది సాయకంబులను
వరశక్తి నేసె గోవర్ధను దగుల
ధర నిల్చి కాండములు దాకిన నతడు
అదళించి గోవర్ధ నవనిపాలకుడు
గదియించి తురంగంబు గంగేశుపైన
గొడుగు పడిగెలు గూల్చె గోవర్ధనుండు
యాదవుతేజీని అవనిపై గడపె
ఇరువురు ధరణిపై విడిబడిరంత
పరువిడి చేసి నేర్పరి వివిధగతుల
తీవరంబున పట్ట తీసిపోవైచె
గోవర్ధనుండతని గొంతు తెగవైచె
కరణాల కొరకుగా కలహంబు చేసి
వరిగె చిన గంగుభూవరుడు ధరమీద

అంత గోవర్ధనుం డమితవిక్రముడు
కొంత యుద్ధము కరి ఘోటకావళుల
క్షితిలోన కీర్తి సుస్థిరముగా నిలువ
పృథివీతలేంద్రు లచ్ఛతముగా జంపి
రాజుల సరదార్ల రంగమధ్యమున
రోజు పరిపించి విరోధుల గూల్చి
తేజీల రాహుతుల తెరవు లొటిపిటల
ఆజిలో పుట మణచి అవనిపై వరిగె
ఆ సమయంబున నా రణంబునకు
రాసాగె పులులు హేరాళంబుగాను
నక్కలు గుంపులై నడికల్లు జొచ్చి
డొక్కలుచించి మొండెము లొండుచేసె
ప్రేవులు దొబ్బలు పెరికి భక్షించి
గావులు బట్టి చక్కని రక్తమెల్ల
పీల్చి సంతోషించి పేరెముల్ బారు
ఆర్చుచు భూతములాడు బాములుసు
దొబ్బలు గుండెలు దొరకొని మెసగి
బెబ్బులుల్ కడుపుపై పెళ పెళనార్చు
భూత చేయుచు కన్ని కాపాడు కొనుచు
భేతాళు డేతెంచె పెడబొబ్బ లిడుచు
మరి యిట్లు విపరీత మార్గమై రణము
పరగంగ ఆజిలోపల నుండె నంత

## యుద్ధమున మరణించిన వలురాజు తమ్ములను మంత్రబు యలమంచికి తీసికొని వచ్చుట

ఖరము నందగోపాలు హరిపాలు
నవతేజ గోవర్ధనమిత విక్రముడు
అని చేసి పగతుల అవనిపై గూల్చి
ఘనమైన బాణముల్ గాడి మైనిండ

అలుగుల పాన్పుపై హరహరయనుచు వలురాజు కొలువు చావడియున్నకడకు
ఇల గూలుటయు చూచి యెలమి యాద కల కలార్భాటముల ఘాతచే వారి
వులు బిరుదులు పద్యముల్ భీకరాకృతిగ
తిరుమందు లచ్చన్న, తిరుగొండి రాము వరుసతో చదివిరి వందిమాగధులు
వురుదారు మాతన్న, వోచ రామన్న, రంతులు విని వలురాజు భూవిభుడు
వలురాజుతమ్ములు వరుగుట చూచి ఎంతయు భీతిల్లి యదురాజ బిరుదు
కలయ నేతెంచి అక్కడికిని వారు వినబడి తా లేచి వెతబడి నిలచి
భోజుల వీక్షించి పొక్కి తలయూచి తనలోన తాను తన తమ్ముల తలపు
"రాజధరు దయదప్పె వ్రాసె నా తలచుచున్నంతనే దగ్గరచేరి
బ్రహ్మ పలికిరి యదురాజ పదపద్మ సరళి
కాలము కూడెను ఘనపంతులార నిలిచి రణస్థలి నిలువెల్ల దెలుప
చాల మీపై నిండ శరములు గాడి "వలురాజ గోకుల వంశవిస్తార :
యీలాగు రణరంగ వీథు లేర్పరచి నవమన్మధాకార : నయగుణాచార :
సోలితిరె యదువీర శూరులై యిందు ధవళయశోపార : ధర్మశరీర :
ఆలములకెదురులేరని పించి మాతొ నీ చిన్నితమ్ములు నీతిపావనులు
వాలలాడితిరె కేవలముగ రిపుల రాచకుమారుల రణమందు గూల్చి
వలురాజు మీ యన్న వంశవిస్తారు దేశాధిపతుల దుర్దశలు పరిపించి
వలనొప్ప ఈ చెడ్డవార్త దావించె భాసిల్లు యదుకుల పంత మేర్పరచి
ఎంత చింతించునో యదుకులోత్తముడు మొనకొని వైరిసమూహము నెల్ల
కంతు సమాన భూకాంత సుతులార!" వెనుదగిలి శిరములు వెదకి ఖండించి
అనుచు దుఃఖించి పాలకి లోననుంచి గంగురాజాధీశు ఘనుని తమ్ములను
ఘనచిత్ర వస్త్రముల్ గప్పి మైనిండ పొంగి తలలు ద్రుంచి పొగిడించి బిరుదు
బంధువుల్ గుమిగూడి పల్లకీలెత్తి హతమైరి తమ్ములు అవనీశతిలక :
వంది మాగధులచే వార్త చదివించి మృతి చెందిరయ్య నీ ముద్దుల చిన్ని
కుల బంధువర్గంబు గడియ లోపలనె భోజులు రొమ్మున పోట్లును నాటి"
ఎలమంచిపురి చేర నేతెంచి రంత

## వలురాజు తన తమ్ములకై దుఃఖించుట

రాజు లిటువలె చెల్లిరని వినినంత దిటము చేసుక యుంచ్ఛ దేహమదేల?
పరికించి పలురాజు పడి మూర్ఛనొంది అనుజుల తరుణుల నగ్నికడ నిల్పి
ధరణీశ్వరుడు లేచి తమ్ముల జూచి ననబోణితో గూడి నాభోగమేల?
తానంత భువిమీద తడబడ లేచి నందగోపాల! నిన్ననిలోన జంపి
"వో నందగోపాల! వో హరిపాల! యిందు నా ప్రాణంబు లిల బొంద
గోవర్ధనుండ! నా గోముల ముద్దు గలదె?
కోవయ్య నేను మీ గోము చూచెదను హరిపాల! నీవంటి చనుజుని విడచి
మిముచూచి మది చాల మురియుచు నుంటి పరగ నా బొందిలో ప్రాణ ముండెడిన?
మము విడిపోతిరి మా యన్నలార గోపర్ధనుడ! నిను ఘోరాజి గూల్చి
నాణ్యము లైనట్టి నా తమ్ములార భావము శయ్యపై పండి యుండెడిన?
బాణాల పాలుగా పంపితి మిమ్ము యలమంచి నాకేల? వెలదియు నేల?
ఎన్నడు యుద్ధంబు ఎరుగని వార్ని కుల బంధువులు ఏల? గురువులు ఏల?
కన్నెకుమారుల కలని కంపితిని పరగ పుత్రులు ఏల? భాగ్యంబు లేల?
పంపినందుకు యదుపంత మీడేర్చి సరగ బ్రతుకులు ఏల? సంపద యేల?
సొంపుతో రణముకు సొరవులు చేసి కొడుకులు శివులు ఘోడు ఘోడ
యిలలోన మీకీర్తి వెలసి నటింప నుచు
వలురాజు తమ్ములను వార్తకెక్కితిరి అడలు చున్నారు అది ఏమి అనరు
నందగోపాలక! అవనీశతిలక! ప్రేమతో సింహాద్రి పెద్ది రాజేంద్రు
అందమెన్నడు జూతు నరుదెంచి రాగ సామజ భుజశాలి సరసు చెరనూక
హరిపాలు! చదరంగ మాడుచుండగ పొలు పొందు నలనూక పోలురాజేంద్రు
ఇరవుగా కన్నార ఎన్నడు చూతు? కలకంఠి కొమరమ్మ కన్న కుమారై
గోవర్ధనుడ! నీవు ఘోటకం బెక్కి దుఃఖవారాశిలో దుముకుచున్నారు
భావింప నాదృష్టి భారు దెన్నటికి? అక్కరతో లేచి అది యేమి అనరు
ఇటువంటి తమ్ముల వీరుల చేసి చింతచే మీ చదిన చీకాకు పడగ

అంతరంగమున మీ అలివేణులెల్ల
వార్త వినినంతనె వలపోతమాని
కీర్తిరాశులెమ మిక్కిలి సాగుమాన
మరుదెంతుమని లేచి ఆయత్తపడుచు
వడుగుచు నున్నారు ఓ తమ్ములార!
వగపెట్లు నిలుపుదు వో పల్లికొండ:

యిల నెట్లు తాళుదు వీరుల జూచి
వీరి పోట్లాటనే వింటిని కాని
శూరత్వ మాపట్ల చూడలేనైతి
ఏకగర్భమునందు పెడలిసందులకు
శ్రీకాంతు డిటుపలె చేసి యెడబాపె.
పృథివిలో తమ్ములు పుట్టెదరు చాల
మతిమంతు లిటువంటి మానవాధిపులు
ప్రతిమాట అన్నతో బలుకని వారు
సతత మాచారంబు సలిపెడి వారు
విసయంబు ఘనయందు విహిత
మార్గంబు

వినలేదు కనలేదు విను పల్లికొండ!
హరిమారు నీవు మా కానతి యేమి?
దరిచూపి రక్షించు దరియించలేను
తమ్ములు నేను ఏదారి నడచినను
క్రుమ్మింతు శత్రుల కుదులు
క్రొక్కింతు
తమ్ము లెన్నడు జూతు దాపట రాగ
నిమ్మళించదు మనసు నిలిపెదననిన"
అని రాజు దుఃఖము ననుజులవంక
కనుగొని బొగులుచు కడుశోకమొంది
వలురాజు దుఃఖించి చొరుగుట జూచి
యెలమంచి సభ యంత యేకరంతులుగ
కొలుకుల కన్నీరు గోళ్ళ జిమ్ముచును
తాలకరి వానలు దుమికినయట్లు
కులకోటి బాంధవులు కులము చుట్టాలు
వలపోయ సాగిరి పంకలు చేరి

## మంత్రి పల్లికొండ వలురాజును ఓదార్చుట

కోదండధర పల్లికొండ యిట్లనియె
యాదవభోజుని ఎత్తి లాలించి
"తాతయ్య వలురాజ! తగదు చింతింప
న్యాయి తెచ్చిన వారికేల యీ షగవు
మనజాసమని వ్రాత వదుపు వప్పింప
మన మెంతవారము మానవాధీశ!
చిన్నిరాజులు అని చెల్లిరన నేల?
వున్నవారము రేపు వుర్వీతలేంద్ర!
వారు చెల్లిన వెనుక వసుధపై నీళ
కోరు వారెవ్వరు గోపాలవంశ!

చాలు నీ తమ్ములు, సమరప్రతాప ! అని పల్లికొండ యిట్లాడగా విని యు
మేలు మేలనిరి భూమేలు భూపతులు ఘనుడు దిగ్గునలేచి ఘడియలోపలనె
వలురాజ ! నీ యంత వార్త పుణ్యునకు ప్రవ్వించె గుండముల్ తరుణులకు
వలపోత చెల్లదు వగపు చాలించు సెలవు
రాజువు దుఃఖించరాదు తమ్ములకు అవ్వెనుక సాగుమానములు గావించి
కాజేయు మీ పని కదలించు దండు తరువాత బంధువుల్ తాను తమ్ములకు
సభవారి దుఃఖము సఖుల దుఃఖంబు వరుస క్రతువులు చేసి వసుధలో
రభసంబు ఏటికి రాజ ! చాలించు గలుగు
పురిలోన కాలంబు పుణ్యంబు ఏమి తండిగ షోడశ దానములు చేసి
ధరణీశులకు చావు ధర్మమే యిటుల మండలాధీశు తిరుమందులు తాము
సంగద మరదండ్ల సాగుమానంబు సాపంక్తి గూర్చుండి షడ్రసాన్నములు
రంగుగా సెలవిమ్ము రాజిటు లెమ్ము" ఔపాసనములందీ అలతు జయించి

## వలురాజు కలభూత గంగురాజుతో యుద్ధముచేయ నమకట్టుట

## పల్లికొండ వారించుట - వలురాజు నిశ్చయము మారకుండుట

ఒకనాడు కొలువుండి వలురాజ విభుడు "వినవయ్య పందుముల విమల రవి
సకల మంత్రులు హితుల్ సన్నిధి తేజ !
గొలువ అవనిలో అనుజులు హతమైన వెనుక
ఎల్లవారును విన నెదుట గూర్చున్న ఎలమంచి పట్టణ మేలను మనకు ?
పల్లెకొండను చూచి పలికె యదురాజు కలభూత నృపతితో కలహంబు మనము
చేయగపలె మన సేనలకెల్ల

నీయుడి సెలవును ఇప్పుడే తీర"
అని పల్కగా విని హరి పల్లెకొండ
"మనుజేశ ! వలురాజ ! మనవి ఆలించు
అనుజులు చెల్లిరని అధిక రోషమ్ము
ఘనుడ నీకేటికి కడు వెర్రిబుద్ధి
ధరణీశ ! సారెకు తమ్ముల వార్త
నెరసు బారిన రీతి నేల బల్కెదవు
వీరు వారును మహా వీరసము చేసి
బారు దీరిరి ఘోర బవరంబునందు
పోరాడి యిరువురు బొలిసిరిగాక
వారిచే వీరును వొరుగుట లేదు
అల గంగురాజేంద్రు ననుజుల జంపి
వలురాజ ! నీతమ్ము లొరిగిరి గాక
మిగుల పోవుటలేదు మిక్కిలి వారు
తెగువతో వెనుకను చెల్లిరి భువిని
వారిపై కయ్యంబు వలదు సారెకును
వారు ముగ్గురు రాజ వరులును చెల్లె
వీరు ముగ్గురు చెల్లె విను వలురాజ !
బలము సమానంబు ప్రభువులు సమము
కలహంబు చాలిందు కడ ముట్టబోదు
రాబోరు తమ్ములు రాజ వలురాజ !
ఆభాస గాగలదొ అది తెలియబోదు
ఆజిలో పోరాట మందుమ్మాడిక్క
నే చెప్పినది నమ్ము నెగులు బోనిమ్ము
కలభూపతికి నీకు కలహంబు వద్దు
తిలకింప నా దృష్టి తిరుగనంటి

చాలు యుద్ధము నీకు చారుల కొరకు
యేలయ్య యుద్ధము యదుకుల చంద్ర ?"
అని పల్లెకొండ ఇట్లాడగా చాల
విని వలురాజేంద్రు డిట్లని పలికె :
"పందుముల గుణశాలి ! భాగ్యవంతుండ !
సుందరాంగుడ ! నీదు సుద్దిపోదాయె
మంత్రి శిఖామణి ! మౌక్తికాభరణ !
తండ్రులపరాధుల దైవము లాది
సుజన పాలనమూర్తి ! సురుచిరకీర్తి !
విజయ బలోద్దండ ! విను పల్లెకొండ !
బహు దినంబులు మని పట్టణం బేలి
మహికెక్కి యెన్నాళ్ళు మరియుండ గలము
అగ్గలముగ ఎల్లి ఆ రాజు కోట
లగ్గ కెక్కింతు కోలాహలము రిపుల
కొట్టింతు నామది కోరిక దీర
నెట్టింతు కోటలో నేడు సర్దార్ల
త్రొక్కింతు తురుముగ తురగ సంఘముల
చెక్కింతు ముక్కులు చెలగి శూలాల
మ్రగ్గింతు గిరులగు మదగజంబులను
బ్రుంగింతు రక్తాన ముంతు రక్తమున"
అని యిట్లు వలురాజు ఆడినందులకు
విని పల్లెకొండ తానిట్లని పలికె :

"యదుకుల రాజేంద్ర : అమిత గుణ కలభూతరాజుతో కాలు దువ్వుచును
సాంద్ర : కలహ మేమిటికి లేని కార్యమేమిటికి
కదన విక్రమమూర్తి : కలదు నీ నా బుద్ధి విను తాత : నయగుణాతీత :
కీర్తి : నీబుద్ధి గోకులము నిర్మూల మౌను"
ఎన్నశక్యంబె నీ నెర మొగతనము అన విని వలురాజు అల్లున నవ్వి
చిన్నవారము మేము చెప్పగా వినవు వినయమార్గంబున ఇట్లని పలికె :
కలభూతరాజుతో కలహంబు వలదు "శ్రీరామ: గోవింద: శౌరి: ముకుంద:
వలురాజ : పైబడి వచ్చు కార్యంబు నారాయణవతార: నవనీతచోర:
ధీరుడ నా దివ్యదృష్టి చూచినను నందకుమార: సుజనాపనశూర:
పారదు హెచ్చుగా పౌరుషంబై తె పందుముల ఉద్దండ పల్లెకొండయ్య:
సరసుడ : యిరువురు సరిబడగలరు బ్రతుకుటపై ఆశ ప్రాణిపై ఆశ
సొరిది విప్రులు ఏల చొచ్చిరి మరుగు : సతులపై ఆశ సంసారంబు ఆశ
కరుణించుమని వేడుకొననేల మిమ్ము : వప్పదు మానసం బో పల్లెకొండ
ధరణీశ : నీ కింత దయ యేల గల్గె: కుప్పింతు నొప్పింతు కుంభీనీపతుల
కలిగినందుకు బుద్ధి గల్గు తమ్ములను తప్పింతు శిరములు దండి రాసులుగ
కలనికి పంపించి కయ్యమిటు కొల్పి కప్పింతు పెంధూళి కానరాకుండ
తతికాల మరుదెంచి దైవాజ్ఞనుంచి ఇప్పించు సెలవు యదువీరవర్గమునకు"
మితి మీరి పోయిన మీదట నీవు

## పల్లికొండ సైన్యములను ఆయత్త పరుచుట

అను పల్కు విని లేచి హరి పల్లెకొండ పలుకుచు పేర్వారి పల్లెకొండయ్య
పనర తిరుమందుల వల్లపులకెల్ల కులబంధువుల నెల్ల గురువు తా బిలచె:
కొలువు లోపల నున్న గోపవీరులకు "జెట్టి బోయినవార: జడదారివార:
సెలవిచ్చె సైనము ల్సేనలకెల్ల ఘట్టిగా కోటలగ్గకు మీకు సెలవు:

పల్లెబోయినవార: బండారువార: చల్లవార: దామసానియువార:
పెల్లుగా లగ్గకు పైనముల్ గండి: మొల్లముగ కోటపై ముట్టడి లగ్గ:
కొండెబోయినవార: కొమనాలవార: రచ్చరావులవార: రాయంచవార:
ఖండితముకోట లగ్గకు మీకు సెలవు అచ్చాళి కోటపై కరుదెంచరయ్య:
ఆవపువ్వువార: అచ్యుతువార: బోరున కామనబోయినవార:
వేవేగ లగ్గకు వేగ పడరయ్య రారయ్య కోట పేరైన లగ్గకుకు
గుండె పోయినవార: గుమ్మడివార: మట్టెద్దువార: వో మానమువార:
దండి లగ్గకు సెలవు తర్లుడీవేళ పట్టి వత్తమురండి ప్రాకారలగ్గ
శంఖుదారవార: జడదేవివార: పాలబిందెలవార: పద్మాళువార:
శంకేల లగ్గకు సెలవు పదరయ్య వాలాయముగ లెండు వరుసైన లగ్గ:
కనక నందులవార: గంగావువార: పోరు కెరువని దండెబోయెనవార:
పనిబూని లగ్గకు పదరయ్య సెలవు: ఆరూఢిగా కోట కరుదెంచరయ్య:"
మద్దిరావులవార: మాధవువార: పైనముల్ గమ్మని పల్లెకొండయ్య
సద్వినోత్తములార: చాలపై లగ్గ ప్రైనాస కులబంధు వర్గము బిలచి
గుమ్మడి వార: ఓ గోవిందువార: దేశాధి పతులకు దిక్కు దిక్కులకు
సమ్మతి పదరయ్య సర్వలగ్గలకు వాసి పంపించె హవ్వాయిగా లేఖ
చామవువ్వునార: చింతమవార: కమ్మలు చూచుక ఘుడి ఘుడిలెల్ల
సంతోషలగ్గలకు సాగి పదరయ్య: సమ్మతించుక నడిచె సర్వదళాలు
చెన్నుబోయినవార: చెంగల్వవార: ఎలమంచి పురి బైట ఎత్తె డేరాలు
పన్నుగ లగ్గలకు పదరయ్య మీరు: ఎలమి భూపతులెల్ల వెలపట నిలచి
బృందావనమువార: పుల్లెద్దువార: వలురాజునకు కబురు వచ్చినా మనుచు
కందువ కోటలగ్గకు నేగరయ్య: మలయుచు తగు రాజమంత్రు లేర్పరచి
చామటావులవార: జడదేవివార: పంపిరి దేశాధిపతులు వేవేగ
క్షామరక కోటపై వెళ్ళుడి లగ్గ:

## వలురాజు తనకుమారుడగు పెద్దిరాజుకు పట్టముగట్టుట

పంపిన యదుకుల పట్టభద్రుండు భూపతి లక్షణంబులు దెల్పి చాల
పరికింప సంతోష భరితుడై రాజు ఏపుతో మనదండు వెడలించు"మనుచు
మరి మరి నుప్పొంగి మంత్రుల బిలచి అని యిట్లు వలురాజు ఆడినందులకు
పల్లెకొండను బిలచి పలికె వలురాజు: గొనకొని పందుముల గోవిందు బలికె:
"చల్లని మాపాలి స్వామి: నామనవి "తాత: నీ సుతులు ఇంతటి వారలనుచు
విన్నవించెద నీవు విని గారవించు నాతరమె వర్ణింప అవనిపాలకుల
చెన్నొందు భూపతు ల్సేనాధిపతులు వారలు నీకన్న వార్ధ కెక్కుదురు
వచ్చియు నెలమంచి వూరిబయళ్ళ ధారుణిలో కీర్తి తరుచు తేగలరు
నిశ్చయముగ డేరాలు నిలిచె అల్లవిగొ వరుస నావులవారి వంశంబు నిలువ
వహి కెక్కు మన బంధు వర్గము నిరత మాచారంబు నిలుప గలవారు
మనము తిరమంద కులపగల్ తీర్ప గలవారు
సహజంబుతో దండు సాగించవలెను అరుదైన మిక్కిలి అసహాయ నరులు
ఇదిగాక నొకమాట విను పల్లెకొండ: ఏగురు పుత్రులు ఏకాంగివరులు
కదనము కేర్పడి కదులు చున్నాము బాగైన శివభక్తి పరులగు వారు
ఇక జయాపజయంబు లెవ్వరి కొక్కొ నిత్యాన్నదానులు నీతికోవిదులు
నికరంబు యెవ్వరొ నిల్వని దెవరొ అత్యంత గుణవంతులగుదురు వారు
అది తెలియరాదయ్య హరిహరుల వలురాజ: నీ సుతుల్ వంశపావనులు
మాయ అలఘు బలోద్దండు లంబరికంటె
కొదువ విచారంబు కొనసాగవలయు ఘనుడు విక్రమ గజ కంఠీరవుండు
నా ముద్దుపుత్రులు నధిక విక్రములు మనుజేశ : యదుమీర మండలాధిపుడు:
కాముని మారుగా ఘనులు ఉన్నారు పావనతను భవు పరిపాటివాడు
బాల లేవ్వరిలోన బలవంతు లెవరొ రవితేజుడౌ పెద్దిరాజు భోజుండు
వాలాయముగ దెల్పు ఓ పల్లెకొండ: ధరణి పాలన చేసి ధర్మవర్తనను
ఘతిమంతు డెవ్వరొ మనకీర్తి నిలుప: అరలేక వడిపించు నని తోచుచుండె
మనుమనికి, బలమంచి అధికార మిచ్చి " క్షితినాథ : మీ అగ్రపట్టాభి సింహాధి

మతిమంతు డన్నిటికి మంచి సజ్జనుడె
భువి నెన్నగలవాడె భూరి విక్రముడె
అవుగాక యలమంచి అతనిచే గాదు
బుద్ధిమంతుడు రాజపోషణకర్త
పెద్దిరాజేశుని పేరనున్నాది
రమణతో ఎరనూక రాజశేఖరుడు
విమల చారిత్రు భూవిభుడు నలనూక
రాజు ఆవులుపోలురాజు నల్వురికి
రాజాంశలేదు వలురాజ శేఖరుడ :
తగిన పట్టపురాజు తను మెచ్చువాడు
మగటిమి గలవాడు మర్యాదకాదు
భట్టు నేలెడివాడు బలదృష్టివాడు
నిటలాక్షు మది నెపుడు నిలిపినవాడు
ప్రతి దానకర్ణుండు పరమ పావనుడు
నుతికెక్కు మీనందనుడు పెద్దిరాజు
కులమంచి పాలించి యేలుదుననుచు
ఎలపావనుం డతడు కోరి యున్నాడు
ఇది మంచి దినవార మిది శుభనక్షత్ర
మిది మంచి ముహూర్త మిది మంచివేళ
కావించి పట్టణకర్తవని యతని
భావించు రాజుని భక్తితో సుతుని"
పందుముల దిగ్గజము పలికినందులకు
నృందారకులు మెచ్చి పొగడిరి దివిని
ఎలమంచి పురజనుల్ యెలమి బాంధవులు
పలికిరి పెద్దిభూపతి రాజు అనుచు
భూరాజు భూసురవర్మము బిలచి
నలువంద సింహాసనము శుద్ధిచేసి
పిలిపించె యలమంచి పిన్న పెద్దలను
కులగుర్వు పందుముల గోవిందు తాను
రావించి సింహాద్రిరాజు కిట్లనిరి :
"నా వార్త వినవన్న నా ముద్దులన్న
యీ పట్ల నామాట ఎంతలేదనక
కాబట్టి నా మాట కాదనవద్దు
బలువైన సేనలు బంధువుల్ నేను
కలభూత నృపతిపై కదలుచున్నాము
వేడ్క-తో యలమంచి నేలుమని నిన్ను
తోడ్తోన నీకు నేదొరతన మిచ్చి
పోవలెనని మది పొంగుచునుంటి
భావజజనకుండు పల్లికొండయ్య
తిలకించి తన దివ్యదృష్టి నీపేర
వలదు వలదనియు పల్కె ముమ్మారు
రాజ్య భారము పెద్దిరాజు కిప్పించి
రాజ్యంబు నడుపుమనె సకలవిభవముల
దొరతనము కొరకు ననుదూరెద
వనుచు
వరుసతో నిను బిలిచి ఆడితి ముందు
ఇట నొక్క బుద్ధియు మాట శుద్ధియును
తటుకున వివరించు దారినడిపించి"
లాలించి జనకు డిట్లాడినందులకు
చాల సంతోష విశ్రాంతుడై నవ్వి
పందుముల బలభద్రు బంధువులు తండ్రి
అందరు వినగ సింహాద్రి యిట్లనియె :
"నాయన్న యెండుకు నన్నడుగ మీరు

న్యాయంబె, అతడెవ్వ రే నేవ్వరయ్యఁ ఖుద్దు వుంగర మిచ్చి కులబాంధవులతో
పట్టణంబతడేలి పట్టెడన్నంబు ముద్దుల సుతునకు ప్రొక్కువేయించ
పెట్టడా చాల సంప్రీతి, కొదువేమిఁ కొదమ పరివారంబు కొల్వు సరదార్లు
తమ్ములుగా కవతల నెవరైన ముచమున కరములు మొగిచి రవ్వేళ
మమ్ము కడ్తోచి యలమంచి వేలంగ తరువాత వలురాజు తనయులందరికి
కలహంబు లేర్పరిచి కద్దు లేదనుచు మర్యాదతో వారి మలినముల్ బాప
బలు నుపాయంబున ప్రజ్ఞలాడుదురు పుత్రుల నందర్ని పొత్తున నేక
నా చిన్నితమ్ములు నలుగురిలోన పాత్రంబులోపల పాలు అన్నంబు
యోచనవంతులై ఒకరైన భువిని భోజనము గావించి బుక్కాయి అగరు
వంతు కెక్కిన చాలు వలదు డొర రాజితంబుగ నేవురన్నదమ్ములును
తనము అలదుక దమ తండ్రి అనుమతిచేత
అంత మీదట మువ్వురనుజుల మాట ఎలమంచి పురమందు వెలయుచునుండ
ఎరనూక నలనూక ఎలమి పోల్రాజు వలురాజు పుత్రుల వైభవంబెల్ల
కరుణాసముద్రులుగాని నామీద తొలగక పీఠించి తొడలపై నుంచి
దయగల తమ్ములు ధర్మపుంగవులు విడియముల్ వేర్వేర నిప్పించి సెలవు
నయగుణవంతుల నడుగ బనిలేదు అడిగె యుద్ధముచేయ నరిగెద ననుచు
రమణ తోడుత పెద్దిరాజ శేఖరుని అడిగిన వారేవు రన్నదమ్ములును
కొమరొందు నవరత్న కొలువు కూట తడయ కెదురుగ నిల్చి దండమర్పించి
ముకు "కదిలి సేనలు నీవు కలభూతరాజు
తెప్పించు మార్యులు దీవన లొసగ పదునైన కోటపై పగలులగ్గలకు
నర్పించు యలమంచి అతని పేరిటను" పురికొల్పబోవుచు పురిలోన మమ్ము
అనిన సంతోషించి యా వలురాజు విరివి చేసుట కొరకు విడిచిపొయ్యెదవు
పనిబూని విప్రులు బంధు చనువర్ల అసహాయ శూరులు ఆయిన నీ సుతులు
అనువేగ పిలపించి యవనివల్లభుల పసి బాలకులమైన పారిపొయ్యెదమ
అనువొంద బిలిపించె నార్యుల నెల్ల మా బంటుతనమును మా ప్రతాపంబు
ఉద్యాపనము చేసి ఉల్లసిల్లుచును నీ బంధువులు నీవు నిలచి పీఠించు"
పెద్దిరాజుకు తమలాపిచ్చి కార్యములతో అని పెక్కు భంగుల నడిగెడి సుతుల

నెనరున వీక్షించి నెయ్యము బలికి ఖండింతు కలభూత గంగేశు శిరము
"బవరము మీకేల పసిబాలకులకు తెప్పింతు శిరమును ద్వేషిది మీకు
వివరించి నా వార్త వినుడి సుతులార ! వప్పించు నామాట వప్పు" మటంచు
కకపికల్ కావించి ఖండెమొండెములు సాఁతసాఁతకు చెయ్యి సాటి పుత్రులకు
నకనకల్ గావించి అరఘడియలోన ధారుణీశ్వరు దెల్పి తర్జించె దండు
భండనంబున వైరు బలములు గూల్చు

## వలురాజు ఖండెమొండెముల కోటపై దండెత్తుట

రాజులు మంత్రులు రౌతులు భటులు కాళ బిగించి డాకాల పెండెంబు
ఆజికి నేగ కట్టాయత్తపడిరి ధరియించియు ప్రయాణ తాత్పర్య బుద్ధి
కుల బంధువులు యదు గోప శేఖరులు
కలభూత నృపతిపై కదలి రవ్వేళ తలిరాకుబోణిని తగ నూరడించి
అంతట భూపాలు డంతఃపురమున విలసిత కర్పూర విడియంబు లంది
కంతుని సతి గౌరు కాంతను చేరి కూర్మిపుత్రుల బుజ్జగించె యందునిచె
అని కేగు వృత్తాంత మంతయు తెలిపి ధార్మికుం డటు లేచి తలశాల దాటి
మనుజేశ్వరుడు స్నానమాడి నామములు సరగున నిజ కొల్వుచావిట నిలచి
గావించి పరిమళ గంధ కస్తూరి నరనాథు పందుముల నందనందనుని
తీవరంబుగ నలది దేహమంతయును పిలిపించి రాజు సంప్రీతి మార్గమున
పచ్చి కస్తూరి నింపారగా ద్రిద్ది తిలకించి రవికోటి దివ్యమౌ కనక
అచ్చమౌ దివ్యాంబరములు ధరియించి పద్మ రేఖలు మించు పాలకినెక్కి
ముత్యాల పోగులు ముంగ మురుగులును పద్మారివదనుడై పరతెంచె రాజు
రత్నాల మకుటంబు రంగు వళుకొ త్త అంతట పందముల హరి పల్లెకొండ
మడమూలు కంఠపరి మేలుంగరములు చెంత నేతెంచెను సైంధవం బెక్కి
హొవలైన హారముల్ ప్రోదిగా దాల్చి తడయక బగుడు వత్తరి ముత్తరాజు
కైదోసి తనమేని కనకాంబరమున నడిచె హయమెక్కి వాయకంబుగను

సాహసాంకుని ముందు సర్దారుదండి తటకున నేగిరి తక్కిన బలము
వాహనంబెక్కి హవ్వాయిగా నడిచె వుల్లమన్నను వాడు ఉర్వీశు ముందు
వర బలాఢ్యుడు చల్లవారి భూపతియు రొల్లు చేయుచు అధిక రోషుడై నడిచె
చల్ల భూపతి నేడు సమర ప్రతాపు అవనిపాలు నెదుట అశనిపాకన్న
కరకు మించిన ఘోటకంబుపై నెక్కి రవళి తోడుత నడచె రాజు దాపటను
కదన సన్నద్ధుడై ఘనరాజు ముందు కంఠీర్వ బెక్కుమల్ ఘనరాజు ముందు
కదలెను వంది మాగధులు నుతింప వెంటనె హనుమంత వృషభ బెక్కు-
దనరుచు మేలు సైంధవముపై నెక్కి ములు
అనువంద కార్యము హనుమంతు గదిసె ఎల్లెడ సేనలు యదురాజు ముందు
దండనతేజి నుద్దండ దుమికించి పల్లకి ముందర పట్టి నడిపించ
బండారుమల్లు భూపతి చెంత నడిచె పెట పెట తప్పెటుల్ పెద్ద బాకలును
యెక్కి తురగము కరియావుల చన్న కట పెట నాదు శృంగార మింపార
మక్కువతో నడిచె మహరాజు ముందు గిడిబిడి నౌబోతు కెరలి ఘీంకార
కంకాణవంబుపై గంగుల పోలు బడి బడి నాదించ పంచ వాద్యములు
పొంకముగ నడిచె యదుభోజు వలపటను తండోపతండమై దళముల తోడ
తగు నాజిపైనెక్కి తరి శంకరుండు ఖండెమొండెము కోట గట్టున నిలచె
సొగసున నేతెంచె శూరుని ముందు ఆ రేయి దళములు అవ్వదిక్కులను
అటువలె బంధువులు అల్లుళ్లు శూర్లు బారు బారులు దీర్చి బంధించి కోట

## వలురాజు కలభూత గంగురాజును యుద్ధమున కాహ్వానించుట

మరునాడు వలురాజు మంత్రుల బిలచి చక్రవర్తికి కమ్మ చెప్పి ప్రాయించి
హరుషంబుతో చాల సతిగారవించి కోట లోపల కంపె గొబ్బున కబురు
ప్రగ్గున్న కలభూత గంగు రాజేంద్రు బాటగా యదురాజ భటులు నేతెంచి

దరవాజకడ నిల్చి ధారుణిపతికి
నెరి విన్నవించిన వెంటనే వార్ని
రప్పించి కమ్మను రాజకరణముకు
నిప్పించి చదివించె నిలకడగాను
ఏమని చదివిరి యదురాజు కమ్మ
"శ్రీయుత కలభూత: సింధు గంభీర:
పావన గుణశీల: భాగ్యసుశీల:
భావజురేఖ: శుభాకర: భీక
రాకారునకు యదురాజు వలురాజు
లేఖపంపిన చూచి లేచి మామీద
ప్రాకారమటు వెళ్ళి బలములు నీవు
సాకరముగ మాతో సమరంబు జేయు
మటు గాదటన్న మీ యాత్మలో దలపు
చిటుముటుల్ బడవలదు సేనలు
మేము
మొనగల మీ ఖండెమొండెము కోట
చనరుమ బలసమేతము తోప మేము
ఎక్కింతు లగ్గకు హేరాళవముగ
నుక్కణగింతు నా వుద్దండ శక్తి"
చదివె ఇటువలె మంత్రి సభలోన వినగ
చదువగ విని రాజు సాహసోత్తముడు
కమ్మలోపల రాచకార్యంబు దెలిసి
ముమ్మురంబుగ కోరమీసంబు దీటి
"వీను బుధ జనులార: విద్వాంసులార:
ఘనుల్లార: యదురాజు గర్వించి యిటుల
మొన చేసుకొని కోట ముట్టడి సేసి
అనికి రమ్మని లేఖ లంపించినాడు
అంపిన మేలాయె నైన కొదువేమి?
సొంపైన యదువీర శూరుని మీద
కార్యమందుదు గాని కడకేల బోదు
సర్వకాలము బ్రతుకు చాలును గాక
బ్రాయుడి కమ్మను వైనముగ నిపుడు
ఆయత్తముగ వ్రాసి అంపు" మటనిన
నృపతి వాక్యములకు నుపముగా కమ్మ
నపరిమితంబుగా నంతయు వ్రాసి
యింపుతో వలురాజు విభుని సన్నిధికి
పంపించె గంగ భూపాలుడు త్వరను
వలురాజు కొలువుకు పచ్చి యా భటులు
కలభూత రాజేంద్రు కమ్మలందివ్వ
ముదమున కమ్మలో ముచ్చటంతయును
చదివిరి వలురాజు సభయంత వినగ:
"శ్రీయుత యదుకుల సింధు గంభీరు
నీమము గల ధర్మ నీతి కోవిదుడు
కదన విక్రముడు భీకర బాహుబలుడు
కుమరైన సౌందర్య కోటిమన్మథుడు
మతిమంతు డరిక్షుభమ్మర్మ భేదితుడు
క్షితిపాలుడెన్నటి సోమవంశజుడు
రాజ మహారాజు రాజ రవితేజు:
భూజన స్తుతిపాత్రు, పుణ్యచరిత్రు
రాజకంఠీరవు వలురాజు భోజున్కు
సకల గుణ సంపన్నుఁ సరి గంగరాజు
లిఖియించి నటువంటి లేఖలు వినుడి

మమ్ము యుద్ధమునకు రమ్మని వ్రాసి పంపించితిరి చాలు భళిభళి మేలు
కమ్మలంపించిన క్రమ మెల్ల దెలిసె తెంపుతో మీరు మా తెలివై నకోట
రమ్మన లేదు మీరై వచ్చి మాతొ పగలు లగ్గలు కెక్కి పంతంబు చాలు
దొమ్మి ముట్టడి కోట దొరకొని వేచి మగతసంబులు పలికి మత్తులై మీరు
అనికి రమ్మని లేఖ లంపితి రిటుల పగలు చాటుచు నిల్వ భావ్యంబు గాదు
వెనుకతీయుట మాకు సౌఖ్యము కాదు తగవైన బలములు ధారుణీశ్వరులు
యుద్ధము గావలసె యుద్దండమగను కడమూట కోటపై కదలిర"మ్మనుచు
పద్దుతో నిటువంటి పత్రికలు వ్రాసి చదిలేఖ పలురాజు వరమంత్రి చదివె

## యాదవబలములు యుద్ధమునకు సిద్ధమగుట

కమ్మలు విని రాజు కలకల నవ్వి బాలచంద్రునివార : బడుగులవార :
బ్రహ్మాండముగ యదుబలముల బిలచి పాలబిందెలవార : పదరయ్య లగ్గ :
"కొమనాలవార : హరిగోవిందువార: పచ్చకస్తురివార : పద్మాక్షువార :
క్రమముతో కోటలగ్గల కేగరయ్య : మచ్చరంబున లగ్గ చూర్కొనరయ్య :
అమరేంద్రువార : శ్రీహరిదాసు వార: పెరుమాళ్ళవార : వో పెయ్యలవార :
ప్రమదముగ కోటకు పదరయ్యసెలవు: యిరువంద లగ్గకు విడిబడరయ్య :
ఓరుగంటివార : ఓ చల్లవార : లంకేళువార : కల్లందులవార :
హేరాళముగ లగ్గకేతెంచరయ్య : పంకజాక్షునివార : పడరయ్య లగ్గ
చెన్నుబోయినవార : చేమటివార : పోరుకెరువని జెట్టిబోయిననార :
పన్నీరువార : మరి పందువార : కొరుమేఘువార : కదలుడి లగ్గ :
రాచయావులవార : రాచూటివార : కమలబాంధవువార : గజపతివార :
లేచి రారయ్య పాతేటియువార : ఉమామహేశ్వరువార : వురుదారువార:
కలుగరేకులవార : కవిలావువార : సాకేతపురివార : సంపతివార :
కళ కళ లగ్గకు కడలి ప్రదరయ్య : భీకరాకృతి కోట బిరువై న లగ్గ

మధురాపురమువార : మహిపతివార : పదునైన బలములు పరగ వలురాజు
నిధి మీద రఘురాము నిశ్చయము లగ్గ: కదలిరి కోటపై కడులగ్గకనుచు
తారకావళివార : తగు చట్టవార: సెలవంది గోసంగి సేన లార్వేలు
కేరుచు కోట మార్కొనరయ్య లగ్గ: నలిగి మించిన కోట నాజికేర్పడియె
ద్వారకాపురివార : దొరమన్నెవార : మొనలైదు ఎక్కటి మూక లార్వేలు
మేరుశైలమువార : మేలైన లగ్గ : మనవి గైకొని వుల్లమన్న తా గదిలె
పరమేశ్వరునివార : బండారువార : సరదారుదండును సన్నిధి బిలచి
అరుదెంచరయ్య బ్రహ్మాండమౌ లగ్గ: ధరణీశు డంపించె తగు బహుమాన
శంభునివార : హరిశంకరువార : భుమితముగ పదివేలమంది తోడుతను
జృంభణంబుగ రండు సురతానిలగ్గ!" గమకించు మని పంపె ఘనుడు వలు
రాజు
అని ఇట్లు వలురాజు అల్లుడు కుమార్కు
గొనకొని పిలిపించి కోటపై లగ్గ తరువాత వలురాజు స్నానంబు చేసి
బిబిడి వాయించి పగలు లగ్గలకు బిరుదైన లాగు సంప్రీతితో తొడగి
విడిపించె కర్పూర విడియంబు లిచ్చి చొక్కమౌ ముత్యాల చౌకట్లు చెవుల
కొలది పెన్నిధి గంటు గోసంగి బంటు మక్కువతొ దాల్చి మరి భూషణములు
కలనైన మరువజాలని సాహసాంకు కుందన బంగారుగొలుసు మెడనూలు
పగలు లగ్గల కళని పాకన్న బిలిచి పొందైన పుత్తడి పొదిగుండ్ల పేర్లు
తగువైన చేలముల్ తాంబూల మొసగి గమకమ తుళకించు కంఠసరాలు
"తన కీర్తి నిలుపు నాతమ్ముడ" వనుచు అమరిన మెడనూలు అపరంజిశాలు
వెనువెంట వీడ్కొల్పె యదుకులాధీశు జవరైన పెడ్రత జర్ధ్యాల జోళ్ళు
డతనికి నరిసాటి యనదగు మేటి రవళు చెక్కిన కంజరబాకు మొలను
అతి భీకరాకారుడగు వుల్లమన్న కళలొప్ప హనుమంతుకాసెయు వేసి
నరపతితో పిలచి నృపతి వలురాజు తళతళ మెరిసేటి ధాటి వలెవాటు
కరుణించి మైపూత గంధంబు లిచ్చి వలయమౌ గొలుసులు వుంగరంబులును
కరమర్థితో హస్తకంకణాలొసగి మలయుమ రత్నాల మణిహారములును
ఉలవు సెలవిచ్చి ధరధీశుడంపె కలిత ధరించి శ్రీగంధ కస్తూరి

పొలుపొందమృగనాభి బుక్కాయి అగరు సరస హయములనెక్కి సన్నిధిపడువ
నలదిమై, షడ్రసాన్నములు భుజించి చల్ల భూపతిరాజు సమరప్రతాపు
వెలయంగ కర్పూర విడియంబు వేసి వెల్ల బిరుదుల లేజి నెక్కి తాసడిచె
పంచకల్యాణిపై బాలచంద్రుండు పగటున బిరుదుల పట్టించి వెంట
అంచున వింజామరములు వేయంగ పగమీర నడిచె గాలము హనుమంతు
నవపంజు గొడుగులు సమర బట్టించి పరురాజు ముందట వొడి తోపుఖాన
చవుకళింపుచు హయము సరసు డొలు విలుమూక చెంగట ఈటెలమూక
రాజు ప్రభుపు సరసమొంది బల్లెములమూక
ఆయత్తపడుచున్న అట్టి సమయమున వుభయ పార్శ్వముల రాజోత్తము మూక
రాయమన్నీలు వలురాజు ఇరుమేర ఇటువచె మొన నిలిచి విడిచె లగ్గలపు
తరిము త్తరాజు, పందుముల కులగురువు

## ఖండెమొండెముల కోట యుద్ధము

అటు ముందు నేతెంచి రమిత బంధువులు కట పెట యాదవుల్ కాలి
రక్తధారపు కోట రాయుడి కోట దేహములు
శక్తులు ఉండేటి శవముల కోట విరిగిరి చొరిగిరి విజ్ఞోడు గాను
పగవారిపై గుండ్లు బరిపెడి కోట సొరిగిరి యదువీర శూరు లావేశ
తగు హాజీరుల గుండెతల్లడము కోట కొందరు యాదవుల్ కోటపై కెక్కి
వేల్పుమంటల కోట వెరపించుకోట కందకంబులు దాటి కడు లగ్గకెక్కి
కాల్పుమంటల కోట కార్యంపుకోట
అటువంటి కోటపై నంటి యదుబలము వచ్చి నంతట శక్తి వక్త్రింబు తెరచి
చిట చిట కోటపై చిచ్చులు బుట్టి యిచ్చగా యదుశూర వీరుల క్రమింగె
మిట మిట మంటలు మిన్నంట మండె మరి మీరి వచ్చిన మన్నెనాయకుల
పట పట ఘని యదు బలముల మీద నురిపిరి కలభూతనృపతి మొనవరులు
పొట పొటా యనుచు నిప్పుల వృష్టి పక్కని రాజుల సాహసోత్తముల
గురిసె ప్రక్కణించిరి గంగనృపతి చనువరులు

లగ్గ దింపులు మించి రాళ్ళచే ముంచి
వుగ్రంబు గల యాదవుల బరిమార్చి
కోటపై కలభూతగంగు రాజేంద్రు
మేటి మేటుల నొక మాటున ద్రుంచి
చక్ర బారు తుపాకి జబురు జంగులును
మొర్రో మొర్రో ఫిరంగి మొన సమూ
హంబు
ప్రాకార మంతట పరిపించె వైరు
మూకపై నడిపించె మొన జారకుండ
కోటపై శక్తులు కోవరంబులును
ధాటుగా పెడబొబ్బ దారలు చేసి
అహితు లందరి బట్టి అవనిపై గొట్టి
తహ తహ చేసి యాదవుల పుట మణచి
అంతట వల్లవుల్ అమర తిరమందు
లంతయు రోషించి ఆక్రోశించకను
చుక్కపొడుగగు మంచి సురతాణి లగ్గ
కెక్కించి పెళ్లుగా కేకలువేసి
శక్తిపై ధుమికి భుజశక్తులతోడ
యుక్తితో సరిపడ యుద్ధంబు చేసి
సాంగుల శూలాల సరికఠారులను
సింగిజి అమ్ముల చిప్పకత్తులను
అనిచేసి శక్తితో అటు పోరలేక
వెనుకముందై బలము వెతపడి విరిగి
యిలబడి కొంత తానీగె నొక కొంత
కళవరబడ జూచి ఘను డొలురాజు
ధండణ యని భేరిధ్వనులు చేయించి
వంది మాగధులచే వార్త చదివించి
భీకరాకారుడై పెకళించె దృష్టి
మూకగా ఘోటకపుల పంజుముందు
గణనకు మిక్కిలి కాల్బలంబులతో
రణము కెదిరించె వలురాజ శేఖరుడు
కోటపై దుమికించి ఘోటకంబులను
నాటించె శక్తిపై నారసంబులను
వాడి శూలంబులు వలురాజుమీద
రూఢిగా బరపె కరాళించి శక్తి
వచ్చు శూలంబుల వలురాజ విభుడు
పచ్చళ్ళుగా తరిగె పట్టతోడుతను
తరిగి యంతట భోజధారుణీశ్వరుడు
తరువడి శక్తి పెడతలు రక్తమొరుగ
విడిచె కటారి భూవిభుడు వలురాజు
విడిచినంతట బోక వీర రణశక్తి
కరవాలమున రొప్పు ఘల్లుమనంగ
కరవాలు వలురాజు కనిపైచి తట్టి
అమరంగ శక్తి నొసలటుగ బొడిచె
అమర నాటిన శక్తి యటు నిల్వలేక
యదురాజు సమదృష్టి యెదుట నిల్వ
కను
తదనంతరమున అదృశ్యమై చనియె
అవనిపాలుడు శక్తి యరుగుట చూచి
నవ మన్మథాకారు డనిమొన నిలచి
పరువడి పందుముల పల్లెకొండయ్య
తరి ముత్తిమంత్రి నంతట చేరబిలచి

"ఉత్తర భాగంబు ఇరువుర మీకు
సొత్తు; మందితో కోట సురతానిలగ్గ
అంబుధు లేకమై అడ్డగించినను
శుంభున్మహారౌద్ర భూరుండ్డిసను
ఘన పరాక్రము మించి కదలక నిల్చి
వెనుదీయక లగ్గకెక్కు"డని బర్కె
మాతంగులురు మేటియైన సరదారు
ఖ్యాతితో అశన పాకస్సను బిలచి
మరి వేగమున పుల్లమస్సను బిలచి
ధరణీశ్వరుడు పల్కె "దక్షిణదిక్కు
బలములు మీరలు పగలు లగ్గలకు
తొలగక కోటకొత్తళముపై దుమికి
సేనలపై కెరళి చెండి చెండాడి
ప్రాణాలు త్రుంచు"మని బవరమున
కనిపె
ఒండారుమల్లను పరగ సరదారు
దండిని రప్పించి "తరి తీపరముగ
పటుతరంబుగ కోట పశ్చిమభాగ
మటు యిటు కదలక అనిచేసి లగ్గ
పైనెక్కి యెదిరించు పగతుల ద్రుంచి
త్వాకిక్షముగ కీర్తులందు నిల్వండి"
యిరువొంద సెలవీయ విడిబడి రంత
నరయంగ చల్లభూపతి నరవరుని
రమ్మనె తనవెంట రాజు వలురాజు
క్రమ్మించె తూర్పుదిక్కున కోటలగ్గ
కోట నల్దిక్కుల కూతలు చేసి
వాటమౌ ప్రాకారంబుపై లగ్గ
కెక్కించి రిపులను గణికెలు చేసి
స్రుక్కించి అహితుల సురతానిలగ్గ
పట్టించె యదుకులపట్టభద్రుండు
నెట్టించె కలభూతనృపు సైన్యములను
ధీరులై లగ్గల దీపు లొప్పించ
బారులన్నియు పటాపంచ గావించి
లీలతీరుగ సుందుతిత్తు లంటించి
మేరుధీరుల మీద మెదపి రిరుగడల
హేరాళపంబుగ యాదవులమీద
వీరాధివీరులు విడిబడి రంత
వడిరాళ్ళ దెబ్బలు వడిశాల వాట్లు
తొడిబడక మోదిరి తొట్రుపడంగ
కోట కొమ్మలపైన గుండుపెకలించి
విడిబడి శక్తి ఎప్పటివలె కదసి
కుడియెడ మంతయు గూల్చె యాదవుల
అల తుపాకీలు ఫిరంగీల మ్రోత
కలయమ్రోగిన చాపకట్టులై కొంత
పరగిరి యాదవుల్ వసుధపై చాల
ధర మేరలేకన్ను దండి స్థరదార్లు
మడిసిరి కోటపై మాటమాత్రమున
చెంగట పోరి గోసంగులు కొంత
రంగమధ్యమున శ్రీరామ రామనుచు
నుడిబడి కోటపై శూరుల మీద
మడిసిరి అని పుల్లమన్న బలంబు

శక్తి నాహుతి చేత శత్రుల చేత కలసిన గోరింద గచ్చగడి దాటి
రక్త వర్ణముచేత రాయుడి చేత పలు దెరంగుల నందు ప్రభువుల జంపి
చిట పట మను అగ్ని శిఖల చేత మొగి వాడి యెలుగుల మొగపాల దనుక
పట పట మనెడు తుపాకుల చేత రంగముగా యదురాజు పొడిపించి
పరిఘ గదప్రాస పట్టిసల్ చేత
నెరిచెడి యాదవుల్ ఇలమీద కొంత రణమున కెదురించు రక్షకుమూళ్ళ
వరుగుట గతిచూచి వలురాజ విభుడు గణన చేయక ద్రుంచె ఘనుడు వలు
పరమాత్ము మదినెంచి పగతు నెదిరించి రాజు
సరదార్లు బంధువుల్ సన్నిధి రాగ భద్రమౌ కంచుగుబ్బల మొగసాల
మరుదులు బావలు మామ లల్లుండ్రు రౌద్రుడై కదిసె వలురాజు కోపించి
వాజీల కొంత వాహ్యాళిగా ద్రిప్పి కదిసిన కలభూత గంగ భూపాలు
రాజవీథులు జొచ్చి యార్భాటముగను పదునైన సరదార్లు బంధుపర్గంబు
గురికాండ్ల సరదార్ల గుట్టలుగవైచి మేలిమౌ భూపతులు మెచ్చు మన్నీలు
తరిమి రాజులను ప్రధానుల గూల్చి మూలబలంబు రిమ్ముగ గొల్చిరాగ
గజముల తేజీల గలసి బరిమార్చి అష్టమంగళ మను అశ్వంబు నెక్కి
నిజ కాల్బలంబుల నిలకడగ నిల్పి శిష్టపాలుడు రాజు సింహగంభీరు
దంతపు మొగసాల దనుక గదిమించి మహిపాలు కలభూత మండలాధీశు
చెంతను ఉలడెడి సేనాధిపతుల డహితుల కనుగొని ఆగ్రుడై కెరలి
కలవర పరచి డొక్కలు చించివైచి మొన కంచుగుబ్బల మొగసాల ఘడిన
అలుగులు నాటించి లావులు వంచి నని కేర్పడగ నిల్చె నరనాథవరుడు

## వలురాజు, కలభూత గంగురాజుతో ద్వంద్వయుద్ధముచేసి ఆతనిని వధించుట

మనుజేశు కలభూత మండలాధిపుని "విను గంగ భూపాల: విక్రమశీల:
కినుగొని వలురాజు కంకీరవుండు మతిమంత: గుణవంత: మరి శాంతశంత:
తన ప్రతాప ప్రౌఢి తగనిట్లులనియె క్షితి సాటిలేని సుస్థిర కీర్తివంత:

కలరు భూపతులు లోకములోన చాల
ఇలలోన నీసాటి వీరుని గాన
తరచుగా కోటలు ధరణిలో గలవు
ఇరువంద పొడగాన నటువంటి కోట
సకల దేశంబుల సరదార్లు గలరు
ప్రకటమౌ ఇటువంటి బంటుల గాన
వీరుడ వీవు ప్రపీణుడ వీవు
రాజువు నీవు నిరాళంబు నీవు
భోజుడ వీవు, ఆంభోనిధి వీవు
గణనతో నెదిరించి గంగభూపాల
రణకేళి చేయు ధరాస్థలి నీవు
అదిగాక బలవంతుడనుచు భూపతులు
పదివేల విధముల ప్రణుతి చేయగను
విని చాల నా మది వేడ్క-రంజిల్లి
పనిబూని నీమొన ప్రౌఢి నే జూడ
వలసి ఇందనుక నే వచ్చితి మేలు
భళి భళి నాతోడ బవరంబుచేయు"
మన విని కలభూత మండలాధిపుడు
ఘనవేగ యదురాజ ఘనున కిట్లనియె
"హరివంశతిలక :సాహస విక్రమార్హ:
ధర భండనోద్దండ : దాన కర్ణుండ :
సుమద సద్గుణమూ ర్తి :చారు సత్కీర్తి :
విమల మన్మథరేఖ : విను విను పరాక
రాజ వలురాజ : యదురాజ: మహరాజ:
రాజపూజిత : వినుతరాజ : రవితేజ :
కదసంబుసంచు చక్క-గా నిలచి నాతొ

యెదురించి పోరాడ యెంతవాడషక
తగు మనకు పోరాడ తగు ఈడుజోడు
తగు సాహసము కులము తగు మనఃశుద్ధి
ధరజీశ : నీ బంబుతనము వేరొక్క-
టరుదాయె నా నోట నవవీల పరచి
పగలు లగ్గల కెక్కి- భటుల మర్దించి
తగ నగ డ్తలు దాటి దైతలోడించి
చిచ్చు మంటలు గెల్చి చీకాకుపరచు
గచ్చగోరిందళ గడితాటి శ క్తి
నురికించి కోటలు నూరు వాకిళ్ళు
తెరిపించి యందున్న దేశాధివతుల
నరకించి పేరైన నాయకుల ద్రుంచి
సరదార్ల గురికాండ్ల చక్క-బరిపించి
నొంచి రణరంగంబు నోలలాడించి
కంచుగుబ్బల మేలుకట్ల మొగసాల
కడనిల్చి, నాతోడ కయ్యంబు జేయు
కడసితి వొలురాజ : ఘనుడని ఱనులు
నూర్వురు భూపతుల్ నుడివిన జాలు
ఓ రాజ రాజేంద్ర : వలురాజ చంద్ర :
తగుపేరు కీర్తి యాదవ చక్రవర్తి
తగు నీవు పంతంబు తలచిన యంత
తడబడ కింతటి ధైర్యంబు చేసి
నడిపించుకొంటివి నను గెల్చిపొమ్ము"
వలురాజు గంగభూవరుని వాక్యములు
పలుకగ విని మెచ్చి భట్టు రావించి

భేరీ నగారీలు భోరు కొల్పించి
కరమొప్ప పందిమాగధులచే బిరుదు
పద పద్యములు రాజు పట్టిచదివించి
ఉదయాద్రిపై చంద్రు డుద్భవంబైన
తెరగున పలురాజు తేజపై నెక్కి
మెరుగు చాయలు మించు మేల్ పటా
టోపు
సుగుణుడు యదువంశ శూరవిక్రముడు
ఉగ్రుడై లేచి ఆయత్తమై నిలచె
తరువాత కలభూత ధరణిపాలకుడు
దురుసుగా భేరీలు తుడుము నగార్లు
నాదించి పంచవన్నెల రూపములను
ఆదరముగ నుత్తమాశ్వంబునెక్కి
ప్రతిలేని చాయల పట్ట చేబూని
జతనము భట్టతో చదివించి బిరుదు
మిక్కిలి రణశూరు మేరుసమాను
చక్కగా వలురాజు సమదృష్టి నిలిచి
వలురాజు కలభూత వరగంగరాజు
తలడి పోరిరి తగమహోన్నతులు
బాల సింగంబులో భద్ర గజములో
విలయగ్రహంబులో పిడుగులో సురలో
కులగిరులో రెండు కుల సముద్రములో
ఇలనాథు లిటువలె యుద్ధంబు చేయ
వలురాజు రోషించి వడుపు నశ్వంబు
కలభూత నృపతిపై కదియ దోలించి
తీగమెర్పుగ పటాతీసి చేకొద్ది
వాగెసడలించి తీవ్రంబుగా నరికె
నరికిన వక్షంబు నజ్జునజ్జులుగ
గరిబారి గాయంబు గంగభూపాలు,
భళిభళి నీ చెయ్యి పారలేదనుచు
కలపరబడి తురగంబును దోలి
వలురాజుపై ధుమికి వాజిని గెడపి
తలగక సాహసోత్తముడు సైరించి
కదన భీకరశక్తి గంగభూపాలు
"డెదురాజ : చూడు"మనియెదురొమ్ము
నరికె
నరికిన పక పక నవ్వి వలురాజు
పరదళంబుల చూడ పట్ట వడిత్రిప్పి
కుప్పించి కలభూత కుంభినీధవుని
నొప్పించి యశ్వంబు నుర్విపై గూల్చి
తన సాహస ప్రతి తరుచు చదివించి
ఘనరోషచిత్తు యదుకంఠీరవుండు
ట్టహాసముచేసి యటునిటు మెలగి
పట్టతో నొగి తట్టి బాకుచే గుద్దె
బాకుపోటుకు గంగ బాలచంద్రుండు
భీకరాకారుడై పేర్చి పెల్లార్చి
కన్నుల మిణుగురుల్ క్రమ్మి కోపించి
"అన్న : నీ చెయ్యి నా కంటలే"దనుచు
బిరుదు స్వరంబవు పిడిబాకు బూని
కరిపైని లంఘించు కంఠీర్వమనగ
చెలగుచు తా పేరు చెప్పి కుప్పించి
"వలురాజ : చూడు"మని వక్షంబు
దొడిచె

నాటిన పోటుకు నవ్వి వలురాజు ... తిరుగుచు సొరుగుచు తెరగున గంగ
సూటి జముదాళియన్ సురియ రుళి ధరణీశ డాత్మలో దలచి పురహరుని
పించి వలురాజు పైకెగసి వక్షంబుబొడిచి
ధాటిగా నతడు నుద్ధతి తలమీద యిల వ్రాలె గంగభూవిభుడు రణమందు
వాటముగ నడచె భూవరుని పీక్షించి గంగురాజాధీశ కల్లిలోపలను
కనురెప్ప వేయక కడు చోద్యముగను క్రుంగుట గని యదుకుల భూషణుండు
మనమున పురిగొని మరియు నిట్లనియె: పటురౌద్రగతి తా పట్ట చేబూని
''కడు బలశాలివి గంగభూవిభుడ : నిటలాక్షు మదిలోన నిల్పి కుప్పించి
తొడలి శత్రవులను ద్రుంచినవాడ ఖండెమొండెము కోట కలయ శోధించి
కనగి కయ్యము చేయగలవాడ వీవు భండనంబునను భూపతుల నిర్జించి
వినుతింప యదుబలశాలిని నాతో మేటి మేటిలను మెడలు ఖండించి
క్రమ్మర నాతోటి కయ్యంబు చేయ కోటపైగల మంచి గురికాండ్ల చంపి
పొమ్ము రాజేంద్ర : నీ పురి చేర వేగ'' పాశాల వారిని బడవేసి కలను
అన విని రోషించి యా గంగవిభుడు ధూళిగా నని చేసి తృణమాత్రమునను
కనలుచు బలికె నుత్కటము దీపింప దేశాధిపతుల నెందెందు పోనిచక
''కధనంబు చేయ చక్కగ నిల్చె నీతొ రాశిగుట్టలు చేసె రణవీథి యందు
పదిలుడై యున్నాడ ఖడుగుల రాజ : చక్కని సరదార్ల సామజంబులను
ఘన బాహుశక్తిచే కదలక నీవు చెక్క ముక్కలు చేసె సమర మధ్య
అనువంద నాతోను నని మొన జూపు'' మున
మన విని వలురాజు మనము రంజిల్ల సంతన లొటిపిటల్ స్వారిగుఱ్ఱములు
కనలుచు ఖడ్గాళి కరము చేబట్టి ఇంతలింతలు చేసి విజయుడొ వలరాజు
భద్ర గజంబుల పగిది పోరాడి ఆ వేళ బంధువు లమిత విక్రములు
రౌద్రుడై గంగశౌర్యుని రొమ్ముబొడిచె భూవరు నెడబాసి భూరియుద్ధంబు
పోటువెంటనె జొత్తు బొళబొళయనుచు చాలు చాలున చేసి సరిగడ్లు నాటి
నోట గ్రక్కుచు విలువ నోపంగలేక కోలాహలంబుగా గొరకలు నాటి
బిరుసు గాయముచేత బిమ్మర గొనుచు పగలు లగ్గలకెక్కి బలుల మర్దించి

తెగి ద్రోహమంతయు దేలి రక్తాన
కోట నల్దిశలందు గోవింద యనుచు
పోటు రంకెలు వేసి పొదిలించి మించి
కోటలో గుదికొండ్ల గొంతులు నరికి
ఘోటకంబులనెల్ల కుఱిని గూల్చి
పల్లికొండయ్యయు, భండారుమల్లు,
చల్ల భూపతిరాజు, సరదారు దండి,
తరిశంకరుడు మంత్రి, తరిముత్త
ఘనుడు,
వరబలాఢ్యుండు గార్యము హనుమన్న
అమితవిక్రమశాలి అళని పాకన్న
సమ ఘుల్లమన్న విస్తార బలాఢ్యు
వర తిరమందులు వల్లవులెల్ల
మునుకొని వలురాజు ఘుందర నిల్వ
బల్లెముల్ వాటి ఈటెలు బాణముల్ దగిలి
చిల్లరంబులు నాటి శ్రీహరి యనుచు
పందుముల రఘుమూర్తి పల్లికొండయ్య
వందనంబనె తాత వలురాజునకును
తక్కిన బంధువుల్ ధరణీశునకు

మొక్కిరి కరములు మొగిచి గోపకులు
రాజులందరు గూడి రాజమార్గమున
బాజా బంత్రీల పట్టించుకొనియు
వాయించి భేరీలు వలురాజుముందు
గాయకుల్ వంది మాగధులు కైవార
ఘోషముల్ చదువగా గోకులాధీశు
భాషింపు కొనుచు తా పల్లికొండయ్య
గాయముల్ భారమై కార్యంబు తెలిసి
ఆయాసపడక దేహము సొమ్మసిలక
శృంగారమగు కోట చొచ్చిరి చూడ
బంగారు గోడలు పదును గరిడీలు
మేడలు వాడలు మేలిమి గుండ్లు
చూడ చక్కని మంచి సోరణగండ్లు
తేరులు గోపురాల్ తెరమిద్దెటిండ్లు
కోరిన వస్తువుల్ కొల్వుచావళ్ళు
కన్నుల పండువుగాను వీక్షించి
అల గంగరాజు సింహాసనముమీద
వలురాజు బంధువుల్ వరుస గూర్చుంచి

## వలురాజు, గంగురాజు కొడుకునకు పట్టము కట్టుట

ఉన్న చులాబి గంగియిర్వితలెందు
మన్నన పట్టంపు మగుషలందరును
చనివేగ నడ్డతెర చాటున నిలచి
ఘన శోకార్తచే కాంత లిట్లనిరి:

" అన్న వొలురాజ! నీ యాడుబిడ్డలము
కన్నతండ్రివి మాకు కావలె నీవు
మా పాలిపురుషుని మండలాధిపుని
మాపాల రణమందు పోరి గెల్చితివి

పగదీరె మీకు మాపతి కూలిపోయె
మగువలము విధవలమైతిమి యింక
గంగురాజుకు కూర్మగల కుమారుండు
ఇంగితం బెరుగడు వినుఁ కన్నతండ్రి
దయయుంచి రక్షించు ధర్మగుణశీల
దయలేదనంటివా తరుగు ఖడ్గమున"
అనుచు ప్రతినిదెచ్చి యతివలందరును
పనిఁబడి వలురాజు పాదములమీద
కనికరంబున వేయ ఘనరాజు జూచి
నెనరు బాలుని నెత్తి లాలించి
"బాలుడ: నీరాజ్య పదవి నీవింక
యేలు మమ్మాటికి నేల యీ చింత
పగదీరె మీతండ్రి ప్రాణంబు విడిచె
తగవులన్నియు తీరె ధరపతివి గమ్ము
దాలపాపడ వీవు భామలు వారు
ఏలాగు పట్టిణ మేలు చుండెదరు:
అధికారములనిచ్చి అయ్యలరాజు
పాదుకొని యీభూమి పాలించిసాడు
వారికి మునుపటి వలెనె రాజ్యంబు
పారుపత్యము నాస్తి పట్టణంబేలు
మనుమటి బాకి నిమ్మల నడగవద్దు
ఘనతతోవేల భేదమంత్రము మాని
మీతండ్రివలె వారిమీద క్రోధంబు
ఘాతచేయక చాల కనికరముంచి
ఉపముగా వారిపై నుంచి మీప్రేమ
కృపచూపి రక్షించు గుణవిశాలముగ"

అనుచు విప్రులదెచ్చి అధికారమిచ్చి
అనుమతుల్ బడ చెప్పి అయ్యలొప్పించి
బాలున కా రాజ్యభార మర్పించి
నీలకంధరు సాక్షి నేలు మటంచు
బంగారు కడియముల్ పట్టు వస్త్రములు
ముంగార మురుగులు ముందు టుంగ
ములు
బాలున కిచ్చి భూపతివి గ"మ్మనుచు
మేలిమి బంధువుల్ మిత్రులు తాను
గమనించె యదుకుల కంఠీరవుండు
విమలమౌ రవి సోమ వీథులు గడచి
ఒకటి రెండగు పూరి వాకిళ్ళు గడచి
ప్రకటముగ కోట వెలుపటికి నేకెంచి
చంద్రకావి గుడారు చేరువ నిలచి
అందరు గుమికూడి అచటి గూర్చుండి
మరుదులు బావలు మామ లల్లుండ్రు
దొరకుమారులు వారితో సంగశీలు
పంచములవారు, ఖండారువారు,
బృందావనముమారు, బోయినవారు
తిపిడి దండెలవారు, దినకరువారు,
అపరూపములవారు, నచ్యుతువారు,
మట్టి యావులవారు, మానముమాడు,
జెట్టిబోయినవారు, శాంభవివారు,
పుల్లావులవారు, వురుదారువారు,
కొల్లెబోయినవారు, శోధనమువారు,

రామదాసునివారు, రంగేశువారు,
దామసానివారు, దంభోళివారు,
జడదేవివారు, శ్రీజానకివారు,
పడిగెకొండవారు. పద్మాక్షువారు,
చామటావులవారు, చెంగల్వవారు,
సోమకులమువారు, శోభనవారు,
చెన్నబోయినవారు, జడదారువారు,
పొన్నపువ్వులవారు, బోడావులవారు,
తగుదల్లవారు: చింతామణివారు,
భాగవతులవారు, బడుగులవారు,
సరదారువారు, నూరిసంతతివారు,
పరమేశ్వరునివారు, భాస్కరువారు,
దేవగణమువారు, దేశాంత్రివారు,
కావటివారు, నలకావురమువారు,
చింతామణివారు, చింతమువారు,
పచ్చపువ్వులవారు, బంగారువారు,
ముచ్చుపెయ్యలవారు, మునిమందవారు,
కస్తూరివారు, శ్రీగంధమువారు,
శిస్తువన్నెలవారు, సెలగోలవారు,
తిరుచూర్ణమువారు, తిలకమువారు,
గురునాథవారు, గుణగోప్యమువారు,
వకుళభరణమువారు, వైకుంతవారు,
మకరకేతునివారు, మాధవువారు,
మాధుమువారును, మంచికలవారు,
కులసముద్రమువారు, కుంతమువారు
తలకరాటమువారు, ధర్మజువారు

ఆల్లుళ్ళకుమాళ్ళు నాయముల్ దగిలి
చల్లని వలురాజు సరనగూర్చుండి
ధరణీశ్వరుని వంక తప్పకచూచి
మురియుచు కరములు మొగిచి యిట్ల
నిరి
"దేహంబు నిల్వదు దేవరవాతు
దాహంబులిప్పించు కాము తడవుండ
గాయముల్ యెదురొమ్ముగాడి
యున్నావి
సాయమైయున్నాడు సర్వేశ్వరుండు
ఇందనుక పెంచితి విందరి మమ్ము
సుందరాకార! మా శూరత్వమొకటి
చుక్క పొడుపుకోట సురతానిలగ్గ
ఎక్కితిమి, మాతోడ నెదురు శత్రులు
కొట్టితిమి, శత్రుల కోలాహలముగ
అట్టి మీపగ దీర్చి అడ్డితిమి సెలవు
ఇప్పించు యదురాజ! వీరరణశూర!
తెప్పరచు శ్రీతులసి తీర్థంబు మాకు"
అనుచు బంధువులెల్ల నడుగగ నంత
కనుగొని వలురాజు కలకల నవ్వి
అమిత బలశాలి తా నప్పు డిట్లనియె:
"కమనీయతనులార! గాంభీర్యులార!
ప్రతిలేని సాహస ప్రతిభ గలవార
మతిమంతులార! నామనవి వినరయ్య!
కాదని మమ్ముల కార్యంబు మీరు
లేదు పోట్లాడుట లేశమింతైన

అందర మేకమై పనిచేసినాము
పొందుగా భారంపు పోట్లు బడినాము
మము విడచి చన మీకు మర్యాదయౌనె
తమమీద నేరంబు తప్పులులేవు
తన దేహమున పోట్లు దరిదావు లేదు
చెనకులు గాయముల్ శంకము ల్గలవు
శ్రీహరిచెంతన-చేరుద మనుచు
ఊహ నామడియందు నున్నది చాల
నాపాల దయగల్గి నన్ను రక్షించు
దాపుప్రాపున నీతి దయగల మంత్రి
పావనాచారుండు పండుముల ఘనుడు
గోవిందుడగు పల్లికొండ యున్నాడు
హరుడన్న కైలాస మంపిన నతడె
యిరువంద వైకుంఠ మిచ్చిన నతడె
కరణాలు నా మరుగు కరుణించు
మనుచు
తరితీపు నేగు నీతని మాయగాచె
కలభూతరాజుతో కయ్యంబు చేయ
తలపెట్టుకొనుట నీతని మాయగాచె
శత్రుల నోడించి చెలగు యదువంశ
గోత్ర పావనమూర్తి గోవిందుగాడె
అన్ని మాయల బన్ని ఆవులవారి
చిన్న ప్రదానియై చిక్కి యున్నాడు"
మనుజాధిపతి చాల మరియాదతోడ
కొనియాడ విని పల్లికొండ ఇట్లనియె

## పల్లికొండ పూర్వ వృత్తాంతము

"జనపాల గోపాలఃచక్రభూపాలఃమాయందు ఏమైన మహిమలు ఉన్న
గుణజ్ఞాలఃయదుబాలఃకోమలలీలఃగాయముల్ మైనిండ గలుగునా దేవఃరాజఃమహారాజఃరవికళతేజఃనా పూర్వజన్మంబు నా పూర్వఫలము
భోజఃన్నా విన్నపం బొకటి వినవయ్యఃభూపాలఃవినుపింతు వొసగి యాలించు
నేనెంతవాడ నన్నేటికి ఇంతశ్రీవిష్ణు వైకుంఠ సింహాసనమున
లేని పెద్దరికంబు లేల తాతయ్యసేవ్యుడై యున్నట్టి సమయంబునందు
అవనీశతిలకఃమీయనుమతి చేతచెప్ప చూపగరాని సేవకులు కలిగి
కవగూడి కోటలగ్గలకు నెక్కితిమిశ్రియఃపతి నిత్యంబు నమితఃసద్భక్తి
కొలదీర నహితుల కొట్టి చైచితిమిబృందారకవరదు పూజ లొనర్చి
నిలువెల్ల గాయముల్ నిండి వచ్చితిమిఅంధరిలో భక్తి అధికమై యుంటి

శ్రీహరి ధ్యానంబు చిత్తంబునందు
సోహంబుగా నాత్మ సొక్కుచునుంటి
హరి సన్నిధానము నన్ని వస్తువులు
పరిపరి విధముల భ్రమయింపుచుండి
యీ సమయంబున హరిపాదపూజ
చేసితి నాకోర్కె చెలగి సిద్ధించ
సకల జీవుల రక్షు సద్భక్తి మోక్షు
నొకనాడు ననుబిల్చి ఒకవార్త తెలిపె:
'వినుము ముఖ్యుడగు శిష్య! వినుము నా
యాజ్ఞ
అనఘ వర్తనులు సదాచారపరులు
ఇలయందు యాదవ వీరపుంగవులు
ఎలమించి పంపాద్రి నేలుచున్నారు
వారిని తోడుక వైకుంఠమునకు
చేర వేగమె రమ్మి సెలవు పో మొమ్మి
అలనాడు మేము మధురా పురమునను
నలర జన్మించియు నందుని ఇంట
పెరిగి వెన్నలు పాలు పెరుగులు
మ్రింగి
తరయ పట్టపు దైత్యులందరి గూల్చి
మామ కంసునిజంపి మరి పగను దీర్చి
గోములు జూపించి గొల్లవాతలను
నామంబు దెల్పించి నందుండు తండ్రి
మ్మాములు బావలు మనతట్టు వారు
'మ్ములు తనయులు దాయాది వతుస
ముఖు పెనగొను కదనోత్థ వథకు

కర్దు లే దనటంత కయ్యమునిపించి
తద్దయు వైకుంఠ దరిచేర్చు నటుల
ధైర్యముగ నామారు తర్లి యాదవుల
కార్యముల్గలిగించి కలుపుక రమ్మి
సజ్జనుల్ యాదవుల్ సాహసోత్తములు
ముజ్జగంబుల యందు ముఖ్యమగువారు
వారికి మంత్రివై వారితోపాటు
దారి మోసిన వేళ తలుగక నాజి
ఎదురించి పోరాడి యేక చూపట్టి
మదినుంచి వారింటి మగువ పెండ్లాడి
తగిలి వెంబడి మూడు తరములనుండి
తగ తోడితెమ్ము సత్వరగ మాచెంత
వారివెంబడి మంత్రివైయుండి నీవు
కోరి మందకు నీడగొడుగు చందమున
కాపాడి ముంబల్లో కపులాపులీల
ఏపుతో జన్మింతు నిది నిక్కువంబు
కమలాసనుని రూపుగాను పుల్లెద్దు
ప్రమథాధిపుని తురగ జనవదేవుండు
పశుపతి రూపంబు భక్తుడనుపేరు
కుశలముగ దిక్పాలకులు గోపవరులు
వేదముల్ మందలో వృషభములుగను
ఆదిలో పుట్టుటకై వెడలె నిజము
సాగరంబుగ పెద్ద చల్ల గల్పించె
ఆ గురుడిటువంటి అవతారములను
కాగ భువి గావింప కట్టడున్నాది
లోకపావని గంగ తోలాయెతాక్ష్మి

శ్రీకరంబుగ వారి స్థిర యిలవేల్పు
కలుగ చేయుదు క్షీర కడలిలో నీవు
నళినీ దళంబులో నటు నుద్భవించి
తరువాత నేను అంతట చేరవచ్చి
దరిచేర్తు'నని పలికె తర్లి వచ్చితిని
కమలాక్షుడొక మాయ కల్పించి నన్ను
కమలమున బుట్టించె కలశాబ్ధియందు
అందు వెయ్యేండ్లు శ్రీహరి పాదపూజ
సందులోకుండ హరి స్మరణచేసితిని
సలిల మెల్వాడి సప్త సాగరంబులును
వలయ ప్రదక్షిణ వరుస ముమ్మారు
తిరిగితి నే సప్త ద్వీపాంతరములు
ఛాయగా నొకనాడు శౌరినిగంటి
పాయక తక్కిన బహు ఋషివరుల
నెడనెంచి నన్నుజూచి యిట్లనిపలికె:
"పదినూరు యేండ్లు ఈ పర్వంబు
నందు
పదలక నను మది వాంఛసుంచితివి
పొలుపొందు వైకుంఠ పురముకు నీకు
తలచినప్పుడె కోర్కె దయచేయగలను
అందుకు నొక కొంత అనుమానమొద్దు
ముందు సీతోతెల్పు ముచ్చట లెల్ల
మనసున ఉన్నవా? మరచి ఉన్నావా?"
పనితనివాసుని వాక్యమాలించి
దండ ప్రమాణంబు తగ సమర్పించి
ఖండింతంబుగ మంచి కవులు
అడిగితిని

"వైకుంఠ మెడబాసి వచ్చిననుంచి
మైకాంతి మిముగాన మాధవ యింక
పరమాత్మ: యింక మాపని ఏమి"టన్న
మురహరి నాపల్కు ముచ్చటాలించి
ముదమున ననుచూచి మురహరుడు
బలెక్
"యాదవుల్ జననముల్ ఎత్తి ఉన్నారు
అవతారములు ఇట్లయని యంటి మొదలు
అవి యెల్ల జన్మించె నా మందలోను
బొల్లావు మారూపు బోలి జన్మింతు
అల్లగ పుల్లెద్దు అజుని రూపాయె
శంకరు వాహనం సెలవందివచ్చి
పంకుజోద్భవ మంద బసవన్నపుట్టు
సర్వేశు డెదుకుల సాధ్వి గర్భమున
మర్యాద జనియించు మరి యుగంబులను
కాని నీ పరుదెంచు క్రమము దెల్పెదను
భువిలోన యదురాజు పుణ్యాత్ముడొకడు
ధవళ కీర్తి గలట్టి ధన్యు డొలురాజు
ఎలమంచి పంపాద్రి యేలుచున్నాడు
బలులైన కులకోటి బంధులున్నారు
ఆవులమందలు నధికంబు గలవు
చాల సంపదల విస్తారు డనదగును
వేటలాడుచు నిందు వేంచేయగలడు
పాటించి నిన్ను ఏర్పడ చూడగలడు
నీ వెపరుండని నెలవడుగ గలడు
నీ విధమంతయు నెఱిగింప గలవు
తుద మొదలు వినగ సంతోషింప గలడు

కదలి రమ్మని నిన్ను గణుతింపగలడు
పనజాత మిడనాడి వలురాజువెంట
పనివడి యలమంచి పంపాద్రిచేర
పోవయ్య నిన్నించి పోషింపగలడు
పావనంబగు పేరు పల్లి కొండయ్య
పందుము గోవిందు వణతియు దాను
అందుక వలురాజు అనుమతిచేత
పుత్రులు లేకను పుత్రసంతాన
దత్తంబు చేసుక తగపెంచగలడు
పందుము గోవిందు పణతి నాగమ్మ
కందువతో వలురాజు కన్న కుమారై
హారుగావలె అతని మనుమడ వీవు
ఆరాజు నుతునకు ఆడ శిశుబాల
లంగన గాగలదు అజుని నిజవ్రాత
కొంగుముడి యీ మాట గోకులాధిపుల
కాపాడి కొన్నాళ్ళు కార్యమూలమున
పూపాల బడవేయు'మని హరి బలికి
పోయెను వలురాజు : భూపాలతిలక :
ఆ యెడ సాగరమందు నేనున్న
ననుగాంచి తెచ్చితి నాటనుండయును
నిసుబాయకను గొల్చి నీ మంత్రినైతి
మరువక భోజన మజ్జనంబులకు
తిరమంద పోషించితివి భేదపడక
పోషించినందుకు పొరలక మనసు
వేసుక యుద్ధంబు వీడ్చి చేసితిని
పురుషోత్తముని మాయ భువిలోన
మమ్ము
వరమున పుట్టించె వకరాశి గూర్చి
మాయచే హరి మీకు మంత్రిగానున్న
'పాయకుండు' మటంచు పలికె
నాకమాట
'యేపనికి ముందర యోచన మనసు
లోపలి మర్మంబులో దివ్యదృష్టి
గత వీష్య లబ్ధముల్ కనుపడ గలవు'
అని లక్షణము తెల్సి హరి పురికేగె
తవిలి గాదీమాట తథ్యంబు తాత:
వివరించితిని నాదు వృత్తాంతమెల్ల
అందరికి పై భారమైనదిగాక
పంద మానవుల నేర్పడ జూపు మింక
పరగ శ్రీహరివేడి పనిడి వ్రతములను
త్వరితముగ రప్పింతు తొడరి మనమంత
పరగ వైకుంఠము పట్టణము చేర
తరలి పోదము లెమ్మి తాత
వలురాజ":

## వలురాజు వైకుంఠమున కేగుట

వలురాజు హరి గురువు వచన
మాలించి
చెలువుడై కలకల చిరునవ్వు నవ్వి
"విను పందుములవాస: విష్ణునిదాస:
మనసిజ గురుని సమానమౌ నీవు
కృపజూచి రక్షించు కుల ముద్ధరించి

ఉపకారివై కీర్తి ఉర్విపై నిలుపు
మమ్ము కదిలించు హరిమందిరంబునకు
నెమ్మది యలమంచి నీవు చేరబొమ్ము
ఇందు చెల్లినవారి ఇంతులందరిని
అందు వైశ్వానరు కాహుతి చేయు
కడపట మీ మామగారి ఏవురుని
నడిపింప భారమున్నాది నీ వలన

పెద్ది రాజును బిలచి ప్రియమును
దెలిపి
ముద్దు టుంగర మిమ్ము మురహర నీవు
పెద్ద వాడున్నాడు బేరజముకాడు
బుద్ధి విస్తారు డద్భుత భయంకరుడు
అతనిపై దయ యుంచుమని పెద్దిరాజు
క్షితితలాధిపునితో చేయు విన్నపము
ఎరనూక నలనూక యెలమి పోలాజు
పర భయంకర శక్తి ప్రబలిన ఘనులు
వార్త కెక్కిన రాజు చరశిఖామణులు
మూర్తి యంతులు వారు మువ్వురు
పితులు
పదివేల పదిలక్ష పశువు లున్నావి
కొదువలేని పదార్థ గోప్య మున్నాది
పంపుగల వీరకోటి బంధులున్నారు
రాజులకు మంత్రులకు రాకులమునకు
పూజితంబుగ మంత్రిపుంగవ నీవు
యేరీతి మామల నెత్తి పెంచెదవు
ఆ రీతి కడతేర్తునని పల్కినాతో
తెప్పించు రథములు, ధేహముల్ తోడ

నిప్పించు వైమంత నిలయమందరికి"
అనుచు దగ్గర నిల్చి హస్తముల్ బట్టి
"మనవిని విను ప్రతిమాట లాడవలదు
గత భవిషదర్థముల్ గని పల్లికొండ!"
పృథివీశ్వరుని మనవి పొసగ నాలించి
"తాతయ్య! వింటి నీదగు విన్నపంబు
సీతామనోహరు సెలవడ్గి మీకు

అతి శీఘ్రముగ విమానములు తెప్పించి
చేతోపరాధముల్ చెల్లింతు" ననుచు
కరము చలింపక కరములు మొగిచి
తిరుచూర్ణధరుని ప్రార్థింప దొడగె:
"భోగీశ వరద! ఆంభోనిధిశయన!
నాగారి వాహన! నగధరోద్ధార!
భువన వందిత! భక్తపుణ్యసంచార!
భవజనమందార! పద్మదళాక్ష!
ఇందిరా హృదయార వింద మిళింద!
చందిరోన్నత! కూర్మ మత్స్యావతార!
పీతాంబరధర! దైత్య సంహార!
పూతన భంజన! భువనైక వీర!
వర శకటా తృణావర్త సంహార!
గోప భామల నేలు కూర్మి విటకాడ!
లోపల పదునాల్గు లోకముల్ నోరు
తెరచి తల్లికి చూపి తరువాత రోట
విరచిన కట్టను మద్దు లిడ్చిన దేవ!
నగుచు మణిగ్రీవ నలకూబరులకు
పగటున శాపంబు బాపిన తండ్రి
పరగ వత్సాసుర బకుని సర్పకుని

ధర గడపి గాఢ్ధ దానవుల గూల్చి
కమలగర్భుని గని కాళింగు నొంచి
విమలమౌ కార్చిచ్చు వెరువక మ్రింగి
కన్నెల వలుపలు కనకుండ తెచ్చి
పొన్నమానెక్కి భోగశరీర!
ఆవుల రక్షించ అద్రి పైకెత్తి
దేవేంద్రు నోడించు దేవకితనయ!
రోషించి వృషభాసురుని సంహరించి
కేశి యను దైత్యుని కెరలి చెండాడె
వ్యోమకాసురు బట్టి వడి నేల గొట్టి
ఆ మీద కృపయుంచి అక్రూరునకును
విశ్వరూపము జూపి వీక్షించి నట్టి
విశ్వంభరుడ! నీకు నిదిగె వందనము!
మధురావురము చేరి
మడియాలు దునిమి
అధమురాలగు కుబ్జ కతిరూప మొసగి
స్పష్టముగ ధనుపు చెయిసంధించి
విరచి
అష్టమదములు దిగిన హస్తిని గూల్చి
మల్లరంగము గాంచి మడియ చాణూర
ముష్టజెట్టిని ధరణి మడియ బరిమార్చి
గండరగండని కంస భూవరుని
చెండి కైవల్యంబు చేర్చు శ్రీకృష్ణ!
గోవింద! గోవింద! కోదండరామ!
నీవాడ నను గావు నీలవర్ణుండ!
మొరులొమ్ము పోట్లతో యదురాజ
వరులు
మదగజంబులవలె క్రమ్మగి యున్నారు
రక్షించు యదువీర రాజ కుమార్ళ
వక్షమై వైకుంఠ పట్టణం బిమ్ము
మరుజనక! దివ్యవిమానము లిటకు
కరుణించి రక్షించు కరిరాజవరద!"
అని విన్నవించిన నబ్జలోచనుడు
ఘన విమానము లంపె కదలి
రమ్మనుచు
అక్రూరవరదుడు అంపిన హేమ
చక్రరథములు వేంచేయగ చూచి
పంచముల కులగుర్వు
పల్లికొండనియె:
"వందన మూవుల వలురాజ చంద్ర!
తడవేల నిక రథమ్ము లల్లవిగె
బడిబడి కులకోటి బంధువుల్ నీవు
గమనించి రథములు కడుమోదమలర
విమలమౌ వైకుంఠ విడిదికి జనుడు
భూవర! మీరథము పోనిమ్ము వేగ
పోవలె యలమంచి పురము నేచేర"
పల్లికొండనుమతి పైనమై లేచి
వల్లపు లార్వేలు వరుస తిరుమందు
లెల్లరు నేడ్వేలు ఆరథము లెక్కి
రాలాగు జఁధువు, లా వలురాజు
పల్లికొండను చూచి పలికె నవ్వేళ:
"చల్లని పందుముల సరస చారిత్ర!
నామారుగా జూడు నా ముద్దుసుతుల
పియము భాషించు నాబిడ్డ లంచరిని

అదిగాక మీ యవ్వ నగ్నిప్రవేశ
మొవలుగ కావించు మురహరు సేవు :
కొమరక్క : నాచెప్పకహతురున్నాది
తమకక అన్నల దయపుంపుమనుమి
అటుమీద మీదయ కంసరిమేప
పటుతరంబుగ నిల్పు బాలంచరికి
కుదురు చక్కని పెండ్లిహకుళ్ళ
చెచ్చి
అదునుగా పెంచిండ్లు సనుకూల పరచు
ఇన్ని చెప్పగనేల విను పల్లికొండ :
చెన్నుండ : నా కొక్క సెల
విమ్ము దేవ:"
సెలవు చుమ్మాటి కిచ్చెను పల్లికొండ
వలురాజు పీఠించి వర విష్ణుభటులు
పన్నుగ గనియు ఆపన్నులై లేచి
'అన్నయ్య : వేంచేయు హరికొల్వు
నకును'
ఆటపాటలు మంచి హరికీర్తనములు
గాటమౌ గంధర్వ గాన గీతములు
భోగరాగంబులు బొనకావళ్ళు
సాగి నడువగ రాజు సరసుని ముందు
యేలాగు యలమంచి వేట సన్నాహ
మాలాగు వైకుంత మరిగె వలురాజు
వరుస రాజుల నెల్ల వైకుంత మనిచి
పరమాత్మ పందుము పల్లికొండయ్య
విరివి గాయములతో వీరపుంగవుడు
తన చుట్టు మన్నీలు ధైర్యమానసులు
భేరీలు తుడుములు పెద్దన్నగార్లు
తీరైన సొబోతు తంత్రి నాదములు
పదుపు బిరుదులు చిలుకపట్టు గుదార్లు
యదురాజు బిరుదులు ఎందు
బోకుండ
వుర్వు హయములపైన వృషభముల
పైన
పరిపరి విధముల పట్టి నడిపించె
అంచు బంగారు పూత ఆణి
ముత్యములు
మంచినీలంబులు మణికాంతి ప్రభలు
పల్లకి తగనెక్కి పల్లికొండయ్య
చిల్లర బలములు చేరి వెనువెంట
కలయ నాదుచు భేరికాహళ ధ్వనులు
ఎలమి తోడుత వినుచు ఎలమంచి చేరె
వలురాజు పుత్రులు వలురాజువిధము
గలవారు సౌందర్య ఘనులు
నై దుగురు
సాదన గరిడిలో సాము చేయుచును
పాదముల నెగజిమ్మ పందుము రాళ్ళు
గోనె లద్భుతముగ గూర్చి తమ్ములును
పూని పెనగుచు పచ్చి పుటముగా
నెగయు
తండోప తండముగ దండేలు దీసి
గుండ్లు లోడీలు వేగిరపాటు ద్రిప్పి
పిల్ల పేరెంబు లొర్పిళ్ళు చేయుచును
ఉల్లాసమున రాజులున్న సమయమున

పందుము కులగురువు పల్లికొండయ్య
దండధణ భేరులు తముకు చేయించి
పంది మాగధులచే వలురాజు బిరుదు
పొందైన యలమంచి పురవీథులందు
బిరుదు నొందిన వీర భీకరాకృతుల
సరసలక్షణములు చదివించుకొనుచు
ప్రఖ్యాతి దెల్పుచు పాలకి ముందు
విఖ్యాతిగా రాజవీథిని రాగ
ఆలించి తమ్ములు నన్నలు సాము
చాలించి గరిడి ముఖసాలయు దాటి
చనువరుల తోడ భాషణము
లాడుచును
పనిబడి శౌర్య ప్రతాపు లేగురును
అల్లంత రాజూచి అవనీశ్వరులను
పల్లికొండయ్య తా పల్లకి డిగ్గి
వందనముచేసె పేర్వాడి రాజులకు
ముందుగా కరములు మొగిచి
యిట్లనియె :
"విను పెద్దిరాజు : నా విన్నపంబొకటి
మనుజేశ : వలురాజు మా తాతగారు
మగటి మిగల ఖండెమొండెముకోట
పగలు లగ్గలుకెక్కి పగతుల ద్రుంచి
కలభూత గంగ భూకాంతుని దునిమి
గెలిచి తన పంతంబు గెడపి శత్రువుల
మోధవు సెలవు విమానముకెక్కి
మోదమున వైకుంఠమునకు వేంచేసె
కనుగొను మీతండ్రి ఘనభూషణ
ములు"
అనవిని పెద్దిరా జన్నదమ్ములును
విని చాల సంతోష విభ్రాంతులగుచు
మొనబాకు సడియాలములు కేలబూని
సవ్వుచు నేగురు అన్నదమ్ములును
చివ్వున నొకరొకరు శిరములు వంచి
చఱుల సలిపి నిక్షేపంబు కరణి
లక్షణంబుగ మంగళ ప్రపదంబులతో
పల్లకీ సొమ్ములు బాకు వుంగ్రములు
పల్లికొండను చెంటపట్టుక తల్లి
వల్లమ్మ కొల్వు నివాసంబుసకును
అల్లన నేతెంచి అమ్మకు మ్రొక్కి
సింహాద్రి పెద్దన్న చెలువు డెరనూక
తమ్ముడు నలనూక తగ పోలురాజు
వందనం బొనరించి వరకుమారకులు
తండ్రి సొమ్ములు బాకు తగుటుంగ
రములు
అండజయానకు నందించి సుతులు
వల్లమ్మ వినగ భూవరులు ఇట్లనిరి :
"తల్లివి నీవు, మా తండ్రి వలురాజు
మొనగలదిల ఖండెమొండెము కోట
ఘనత లగ్గలకెక్కి ఘనుల మర్దించి
గణుతించి కలభూత గంగ భూవరుని
రణమందు పడగూల్చి రభసంబు
మెరసి
బారులన్నియు పటాపంచగావించి
హేరాళముగ తన హితులు పదమూడు
వేలతో వైకుంఠ మేగె నటమ్మ
ఆలంబుచేసి మా అల్లుడు యిటకు

పచ్చి గాయంబులతో భారంబులనక
వచ్చెను పదివేలు వోపికతోడ"
అనవిని చల్లమ్మ అపసంబునొంది
ఘనుడు పందుముల దిగ్గజము నీక్షించి
కొమరుల నిరువై పు గూర్చుండనించి

## వల్లమ్మ సొగుమాసము

కమలాక్షి తన విభుని కార్యలక్షణము
అతిగౌరవముతోడ నడుగంగ తొడిగె:
"గత రహస్య మెరుంగు ఘనపల్లి
కొండ:
బవరమున మీ తాత బంటుతనమ్ము
వివరించు నెటువలె యుద్ధముచేసె
కులకోటి బంధువుల్ గుమిగూడి వెంట
కానికి నడచిరో క్రైదప్పి పోయిరో?
కోటపై లగ్గలు కొల్పించినపుడు
మాట దక్కించిరో మన వంశమునకు
ఘటమో కలభూత గంగ భూపాలు
కోట బయలాయెనే కోర్కెలు మీర?
తగ గంగరాజు మీ తాతయ్యగారు
తెగబడి పోరుటందముగ చూచితివె?
వలురాజు ముందర వొరిగెనొ? గంగ
యిలనాథు డొరిగెనొ? యిధి
నిక్కువంబు
తెలుపు?" మని పలికె, నంతట
పల్లికొండ
నిలచియు పందులనిలయు డావేళ
కనకాంగి యడగిన కార్యలాభంబు
విని యక్షయంబుగ నింతి కిట్లనియె:
"రమణి! నీ విభుని పరాక్రమము
తమకక అనిచేసె సాహసోత్తముడు
మొనగల గోపకుమారు లందరును
అనికి పైనముచేసి అంపించె ముందు
సెలవొంది కోటపై చెలరేగి లగ్గ
మట్టలన్నియును తా మట్టి గావించి
జంపైన శక్తుల చదిమి పోదరిమి
ఎన్నగల భూపతుల వెంపరలాడి
కేరుచు నగరి వాకిళ్ళను దాటి
రారాజుసరి గంగురాజును గూల్చి
అతని సుతునికి పట్ట మధికార మిచ్చి
వీరులతో తమరున్న విడిది కేతెంచి
సెలవొంది నాతోడ శ్రీహరి దలచి
మలినములేని విమానము లెక్కి
బలములు గొలువంగ పదమూడు వేలు
వలురాజు చనినమ్ము వైకుంతమునకు"
విభుని పరాక్రమం విని వల్లమాంబ
హృదయ సమ్మతమొంది ఒగి
నిట్టులనియె
"ఎంటిని నావిభు వీరశౌర్యంబు

వెంటనే నాకొక్క వేడి గుండంబు
కావించు పందుముల ఘనపల్లికొండ:"
ఆవుల వల్లాంబ యనుమతిచేత
భావించి విని లేచి భళిభళి యనుచు
ఏవురు మామల నెలమి వీక్షించి
తావిన్నవించె వృత్తాంతము నొకటి:
"వినరయ్య: మీతల్లి వీరధర్మంబు:
వనజాక్షి యనుమతి వలచన రాదు
పురుషులపై మర్లు పొర్లిన స్త్రీల
ధర నిల్వమన మనకు ధర్మంబుగాదు
గ్రామంబు పూర్వదిగ్భాగంబునందు
భామకు గుండ మేర్పరచ నెమ్మదుగ
మరి తడయగ రాదు"అని వేగ తర్లి
కోరి రాజులు పల్లికొండ యొకరావు
పిన్నలు పెద్దలు ప్రియ బంధు జనులు
పన్ని ఫాల్గుణ శుద్ధ పక్ష ద్వాదశిని
బలువైన వడ్డె వుప్పర్ల బిలిపించి
సులువుగా నర్లిశల సూత్ర మేర్పరచి
అండజయానకు ఐక్యముగాను
గుండ మేర్పరచి యేగురు
ముద్దుసుతులు
వొట్టివేళ్ళ తడిక లొరుస పందిళ్ళు
పెట్టుగా సంపంగి బిందె లేర్పరచి
సకలమైన వన్ని సఖియ గుండమున
కొకటి కొదువలేక వనగూర్చి
సుతులు
తల్లి పున్నిధికేగి దండంబు బెట్టి:
వల్లమ్మ: మీకోర్కె వనగూడె లెమ్మి
పంచకల్యాణిపై పట్నముకేగి
యెంచంగ సురలు చివి కేగుదువు
లెమ్మి:
కొమరుల యెడబాసి కొమరమ్మ
విడచి
అమరలోకము బోపుమమ్మ లేపమ్మ:
గ్రక్కున బంధుపర్గము విడనాడి
మక్కువతో పైపంక మరుగుదువు
లెమ్మి"
అని యిట్లు పెద్దన్న, అన్నసింహాద్రి
వనజాక్షికిని దెల్పి పల్లమ్మ లేచి
ఘనవేగ యాచవాంగనల బిలిపించి:
"వినరమ్మ: ఒకవార్త విన్నవించెదను
చయ్యన శిరసంటి జలకములార్చి
వయ్యన గావించి వరభూషణములు
శృంగారమున పసుపు చీరగట్టించి
ముంగరములు కాళ్ళ ముప్పవుందెలుసు
సొంపుగా ధరియించి సొరిదిగుండముకు
పంపరో యమ్మ: నను పైనమ్ము
చేసి"
మగువ లందరు వల్లమాంబ మాటలకు
నొగి వేగ సంపంగి నూనెలు దెచ్చి
తరుణి శిరస్సంటి తగు జలక మార్చి
అరయ మిక్కిలి తల యార్చి,
తిలకంబు
దిద్ది, నేత్రంబులు తెలియ కాటుకయు
ముద్దియ నొనరించి ముదిత లందరును
పేరైన సొమ్ములు ప్రియముతోడుతను

హారముల్ మెయినిండ నాలంకరించి
పల్లవపాణికి పసుపు చేలంబు
మెల్లముగ ధరియించి మోహనాంగంగ
లేమ తగు పంచకల్యాణి నెక్కించి
భామలందరు రాగ పట్నమూరేగి
యింటింట వల్లమ్మవిందు భుజించి
వెంటనే గుండము కేతెంచె నప్పుడు
చేటల నోములు స్థిరముగ నోమి
నీటుగ మగుడ పుణ్యంపు నీరాడి
కొమ్మ కుంకమ పసుపు కొల్ల
లాపించి
సొమ్ములన్నియు విప్రసుదతుల కొసగి
దాన భూదాన గోదాన విధాన
పూని తానిప్పించె భూసురులకెల్ల
అటుమీద సింహాసనమున
గూర్చుండి
నిటలాక్షు పూజించి నెలత
తన సుతుల
రమ్మని చిన్ని కొమరమ్మను పిలచి
నెమ్మది సింహాసనము పైన నుంచి
పల్లికొండను బిలచి పణతి వల్లాంబ
పల్లవాధరి విన్నపము చేసుచొడగె:
"ఆదినారాయణ: అవుతారమూర్తి:
రాధావిలాస: శ్రీరామ చంద్రేశ:
వలురాజునకు మేటి వైకుంత మిచ్చి
యిల కీర్తి చెందితి విందుకులేశ:
పురుణింప విభునితో పొసగ వెకుంత
మరుగ నానతి యిమ్ము మదినుంచి
కరుణ
పరమాత్మ: గుంచముకు పైన మైనాను
ధర కీర్తి నిలుపు నా తనయు లున్నారు
వారిపై మీదయ పదల కేపొద్దు
పరాపురిక వుంచు పల్లికొండయ్య:
మామీద దయవుంచి మమ్ము
మన్నించు:
పాదుక యుంచుంచి పట్ట మేలించు
రాజులపు చెల్లెలు రమణి పూబోడి
రాజీవనేత్రి కొమరమ్మ వున్నాది,
బాలుర నొక కంట భామ నొకకంట
చాలగ వీక్షించు సాక్షాత్తు గరువ:
ఆలమందలు ధనము అరమర లేక
ఫాలాక్షు మాయచే పంపులవువేళ
తనయులతో టట్టు తరుణిభాగమును
పనగూర్చు పనిచేయు వో పల్లికొండ:
తనయులు నా చిన్నతనయ మీదటను
నెనరుంచి వెనుదగిలి ఎడబాయకుండ
యలమంచి పంపాద్రి యెల్లదేశములు
నెలకొని పెద్దన్న నృపతి నేలించు"
మని పల్లికొండకు మనవి వినచెప్పి
ఘన సీలవేణి దిగ్గనలేచి నిలచి
భ్రమలుడిగి తనయులపై నాశవిడిచి
కొమరులందర పల్లికొండ కాప్పించి
పెలది చంపుడుకట్ట ఎక్కి నవ్వుచును
నలిశల్ వీక్షించి సలినాయతాక్షి

తలవంచి సభకెల్ల దండమర్పించి
పలురాజు కులసతి పనిత వల్లమ్మ
గురువుతో నెంచంది, కులము
నెలవంది,
ఆరలేని నెలవంది, అరవిందనయన
తప్పు ఒప్పులకెల్ల దండమర్పించి
గుప్పున పడదుమికె గుండంబులోన
గుండము దరిన ఏగురు సుతులు
సుతయు

పెల్లుగ వల్లమ్మను పేర్కొని యడల
ఇమ్మారు ముమ్మారు ఇందీపరాక్షి
సమ్మతి యని పల్కె సభ యెల్ల వినగ
చమురు బిందెలు దుంప సమిధ
దూలములు
నిబిడికృతముగ నించి రా వేళ
నెలత గుండము నగ్ని నెగడు
మంటలును
కలగాలి అగ్గిలో కరిగె వల్లమ్మ

## కొమరమ్మ వలపోత

అలివేణి కొమరమ్మ అన్నలేవురును,
ఎలుగెత్తి హో యని యిందరు జూడ
తల్లి వల్లమ్మను తలచుక సుతులు
పల్లికొండను చూచి పలికి రావేళ :
''అల్లుడా : పరమపద మరిగె మాతల్లి,
వల్లమ్మ వలురాజు వకరాశియైరి
సతిపతు లేకమై స్వర్గస్థులైరి
గతి మిమ్ము మాకు దిక్కని జూపి చనిరి
సిరిబాల కొమరమ్మ చింత యే ప్రొద్దు
మరి మరి వలపోత మాన్పగాలేము
మా తండ్రి మీతో యేమని చెప్పినాడు?
ఏ తీరుగా మమ్ము ఎత్తి పెంచెదవు ?
నీవే మా తలిదండ్రి: నీవె దైవంబు :
నీవె మా భ్రాతవు : నీవె మా
గురువు :''

కొమరమ్మ పందుముల గోవిందు చూచి
అమితమౌ దుఃఖమున నవనిపై
నొరిగి
''అన్న : పందుముల శ్రీహరి :
పల్లికొండ :
కన్నీరు వుడుగదు, కాంత పల్లాంబ
గుండంబు చూచిన గుండె తల్లడము
చండ ప్రతాపమై చెదురుచున్నాది
అన్న : నాపై ప్రేమ నాల వల్లమ్మ
చిన్న ప్రాయంబున శివుడెడ్రావాసె
మాకు భాగ్యంబు నొమమ్మ హూయమ్మ
కాక యే భాగ్యంబు గలదు గోవిందు ?
గండు తేటుల కాంతి కలుగు నీకురులు
మండి యగ్నిలోబడి మాయమయె తల్లి:
నెలవంక యనవచ్చు నెలత నీనొసలు

కలగాలి మంటలో కరిగె మాతల్లి :
పశుపతిసూడిల్లు పణతి కనుబొమలు
మసియయి పోయెను మగుప పల్లమ్మ
కలుపరేకుల మించు కన్నులు రెండు
చిలువసామికి సాటి చెలి శిఖ జడయు
మాడి నిప్పుల కుమిలె మూట
మాత్రమున
గుండములో ధుమికితే కువలాయ
తాక్షి:
అమరంగ సీమోవి అమృతపుధార
కురియుచు నుండును కుమిలెనా
చిచ్చు:
పలువరస మొల్లల పంక్తి నోడించు
నిల గాలిపోతివి నిముషమాత్రమున:
అద్దంపు బిళ్లలా యమ్మ చెక్కిళ్ళు
దగ్ధమై పోయెను తల్లి వల్లమ్మ
వడి మీద సుడి సరివచ్చు నీగళము
చెడగాలి చిచ్చులో చెచరె నాతల్లి:
మమ్ముల సీడేర్చు మధుర పాలిండ్లు
కుమ్మరాముల రీతి కుమిలె నాతల్లి:
వనజతూండ్లకు సరివచ్చు
హస్తములు
ఘనమైన గుండములో కాలె నా చల్లి:
చివురుటాకుల బోలు చెలియ
పాదములు
ధగధగ యని మండి దాపకుండితివి:
కమనీయ నక్షత్ర కాంతినీగోళ్ళు
అమర గాలి భస్మ మాయె నాతల్లి:

కొదమసింహము బోలు కొమ్మ
మధ్యంబు
కదియ గాలి పరమ్ము కంటివటమ్మ:
యింతి నీ పిరుదులు యిసుకదిబ్బలును
పంత మాడగనవి పడివేలు తరుగు,
కాంత నీతొడలును కదళికంబములు
సొంతముగ గుండమున సమిసె
నాతల్లి:
పిక్కలా వరిపొట్ట బిగువుల గేరు
చెక్కిలలో కాలి చేరితివె హరుని:
కమఠంబు పైచిప్ప కాంత మీగాళ్ళు
తమకక తెగ కాలె తల్లి వల్లమ్మ:
తరణికరంబులు తరుణి నీగోళ్లు
విరియ కాలె నటమ్మ వెలది వల్లమ్మ:
స్ఫటికంబులను బోలు పణతి నీ వ్రేళ్లు
చిట పెట మాడె నీ చిచ్చులో తల్లి:"
అని అమ్మ పర్జించి అవనిపై పొర్లి
వనిత కొమరమ్మ తా వలపోయ జూచి,
పందుముల రఘుమూర్తి
పల్లికొండయ్య
కందు బాలల చూచి కన్నీరు నించి
యేవురు మామల అక్కున చేర్చి
ఆ వెనుక కొమరమ్మ నమిత లాలించి
చనిన క్రిందటి పూర్వ సామ్యముల్
దెలిపి
మన మెంతవార మని మరి దుఃఖ
మార్చి
సది చేరనేగి స్నానములు చేయించి

పిదప సూతవ వస్త్ర ప్రీయము లిప్పించి
మందిరము చేరి బ్రాహ్మణుల రప్పించి
అందు సమారాధసంబు లేర్పరచి
తరువాత గోవుల దానము లొసగి
ధరగల షోడశ దానము లిచ్చి
పణతి గుండంబులో వద్దు వీక్షించి
కను కార్పిపై మన్న కప్పించి సుతులు
దిన దినము క్రతువులు తీర్చి విభవముల
అల్లుడు పల్లికొండయ్య కృపచేత
వల్లపుల పెద్ద భూవల్లభు డంత
సొంపుగా సింహాద్రి సొరిది తమ్ములతో
పంపాద్రి యెలమంచి పాలింపుచుండె
అని మాధవుని పేర, నహితల్పు పేర
మునివిధేయుని పేర, సురవైరిపేర,
భక్తవత్సలు పేర. పరమాత్ము పేర,
కరిరక్షకుని పేర, కమలాక్షు పేర
వర మద్దులేటి నివాసుని పేర
అరుమతి వడ రుపాన్వయుడైన యట్టి
ఘనకీర్తిమూలయ్య కలిత పౌత్రుండు
పెద్దనార్యుని కూర్మి ప్రియనందనుండు
మద్దులేటను బుద్ధిమంతు డొలురాజు
చరితను పూర్ణంబు చేయంగ దలచి
యిరువొంద రచియించె వివర మంతయును.

# పంపాద్రి కథ

## -: ఇష్ట దేవతా ప్రార్థన :-

శ్రీ నీలకంఠుని చిత్తాన దలచి
నీనమందారుని-విష్ణు-దేవునకు
మ్రొక్కి-
వారిజగర్భునకు వందనముచేసి
శారదను కొనియాడి శివుని ప్రార్థించి
కూర్మితో పార్వతి-పెద్ద-కుమారుడైన
చేరి విఘ్నేశునకు సంతసమొనర్చి
ఎలమితో తన ఇలవేలుపు అయిన
కలకంఠి తంగిరాల గంగను వేడి
కాళిదాసు మొదలైన కవివరులకెల్ల
తాలిమి సాష్టాంగ దండంబుల నిడి
అఖిల దేవతలకు ఆదికవులకు
మ్రొక్కి- ప్రార్థన చేసి ముందుగాదలచి
దీపింప యాచవాధిపతుల చరిత
పరగంగ తెరచీర భక్తులకు మ్రొక్కి-
సరవితో వ్రాయ చెప్ప చదువగల యట్టి
అయ్యల కొనియాడి అతిభక్తితోను
రయమొప్ప యాచవ రాజుల చరిత
చెప్పేను వినరయ్య జనులార మీరు

## కవి వంశాదికము

వా కలిగి తనకీర్తి పహించి మించి
ప్రాకటముగ జెప్పి ప్రజల మెప్పించి
గ్రహము గొడుగులు గురుతైన
అరిగెలు
మెరువడి త్యాగములు మెండుగా నంది
ధనధాన్య వస్తువులు తనర
అమృతము
అనుదినము తన యింట అతి
తుష్టిగాను
వేమారు కీర్తుల వెలసిన ఘనుడు
జంగమయ్య సుతుండు జనులు
మెచ్చంగ
సంగతిగ కవిత్వ స్వారస్యమెరిగి
దిట్టముగ యాదవ ధీరుల చరిత

ఘట్టిగా జెప్పేను కణగి సభవార : సొంపుతో వినరయ్య చోద్యంబుగాను
ఆటంకారముగ నవరసాలంకారమున పంపాద్రికథ జెప్పె ప్రఖ్యాతిగాను.
గూర్చి రాణింప ఈ కథ లక్షణమెల్ల
మాటలు రత్నాలుగాను మల్లయ్యయను పోణిమిగ చెప్పెను పొందుగా వినుడి
వాడు

## ఆవుల వలురాజు పుత్రులు సింహాద్రిరాజు, పెద్దిరాజు, యరనూకరాజు, నలనూకరాజు, పోలురాజులు యలమంచి విడిచి పంపాద్రికి వచ్చుట

వలురాజు మొదలైన వరుస పెద్దలును
చెల్లిరి యలమంచిన స్థిరముగా వారు
వారు చెల్లిన వెనుక వారి కుమాళ్ళు
వేరి విచారము చేసి రందరును
"పెద్దలు ఇచ్చోట పేరు పేరుల చెల్లిరి
వద్దికతో యలమంచి వమ్మదు తమకు
ఏటికి యలమంచి : ఏమి నిత్య" మని
వాటముగ పంపాద్రికి వచ్చిరి వారు
తడబడు సంపదలు తామరతంపరై
పడమటి భూమిన పంపాద్రికి వచ్చిరి
పొందుగా సంపదలు పుడమి కంపింప
అందలాలు దిగెను అచ్చోటవేగ
ధన ధాన్య వస్తువులు మించిన భటుల్లు
శూలాలతోబండ్లు చాలుగా దిగెను
కందువతో యాదవ కంపటము మొదలు
నందుల గుడార్లు అంచముగదిగెను
వాటంపుటరిగెలు నీటుకేళములు
యూటలు పైడమ్మ-చింత-మురుమేల దిగెను
జల్లుబల్లేలు సాధన శెవిరీలు
గుడార్లు చందువ గోనెలు దిగెను
మొల్లముగ సంచలు ముచముతోవచ్చి
పల్లకీలు పంపాద్రి పడమట దిగెను.
పోకల కంట్లాలు బుక్కాయి పెట్టెలు
ఆకులు మావటీ అతి వేగ కదిలె
కెంపులు పచ్చలు గరిమ రత్నాలు
కొంకళ నీలాలు గోమేధికములు

రవి మించు వైడూర్య వుష్యరాగములు
సరవితో ముత్యాల చౌకట్లు మొదలు
కుంకుమ కురువేరు గోవజువ్వాజి
తీరు కలిగిన మంచి దివ్య భూషణాలు
కోరికతో కదిలెను కోకలపెట్టెలు
పల్లెబోయినవారు పందుములవారు
చల్లని నేరేళ్ల సరసను దిగిరి
దండెబోయినవారు దామసానివారు
పండిన మామిళ్ళ బయటను దిగిరి
కొల్లారు బండ్లును కొలువు గుడార్లు
వల్లవుల సరసన వైళంబ దిగిరి
ఆవవువ్వులవారు అచ్యుతునివారు
వేవేగ దిగిరి ఎల్లావులవారు

శంఖుదారవారు సరగమర్ణవారు
పొంకముగా దిగిరి భూపతివారు
జెట్టిబోయినవారు జడదారవారు
పట్టుగల సంపదలు పంపాద్రినిలిచి
కనకనందులవారు గంగావులవారు
గొనకొని జగజంపు గుడార్లు దిగెను
కల్లందులవారు కవ్వమువారు
చెలువైన సంపదలు చెలువార దిగెను
మగుటకోటవారు మరినేతివారు
దిగిరి సంపదలు తేరళ్ల బయట
సింహపరాక్రమున చెలగి నుతికెక్కి
గహ్వరమున సింహాద్రి ఘనుడు
తా కదిలె
ధామస్థానిఖార్థు తగు వేడ్క కదిలిరి

అమరంగ పెద్దిరాజు అటు వెనుక కదిలె
మరి వేగ ఆవపువుల మరుదులు
కొలిచి రాంగ
ఎరనూకరాజు తా నెమ్మితో కదిలె
వలనొప్ప జడదారువారు కొలిచి రాంగ
నలనూకరాజు తా నలివేడ్క కదిలె
తిరుమందులవారు ధీరత కొలిచి రాంగ
ఆరూఢి పోలురాజు అటువెనుక కదిలె
వల్లవుల రాజులు వరుసతో వెనుక
పల్లికొండ రఘుపతి బాగొప్ప కదిలె
బ్రాహ్మలు దీవించి భట్లు పొగడంగ
బ్రహ్మండముగ రాజులు పంపాద్రికి
వచ్చిరి

పడమటిజామున పంపాద్రికి వచ్చిరి
పదిగెలు గొడుగులు పంపాద్రిన నిలిచె
ఘనముతో వల్లవులు కరుణతోడుతను
వీరణంబులు డోళ్ళు ఎనమి
సవ్వాయులు
ధారలు భేరీలు తమ్మట ధ్వనులు
బోరుకొనగ ఇంద్రభోగములు
మెరయ
ధీరత వచ్చిరి దినకరతేజులై
గరిమతో పట్టుజముకాళముల మీద
కొలువుదీర్చి యుండిరి కోరికతోను
ఆలోన సూర్యుడు అస్తాద్రి కరిగె
దినకరుడు గ్రుంకెను చీకట్లుగ్రమ్మె
వినయమున రాజులు వేడ్కతోదిగిరి

# పైడమ్మ చింతపై గల పక్షులు ఏష్యము పలుకుట

ఇరువులు చేసుక-పద్దెనిమిది-
యుగములనుండి
కూర్మితో పొందువ గూళ్లలోనుండు
గూళ్లలో పక్షులు గుబగుబ నెగసె
గూళ్లు చుట్టుకవచ్చి గుబురు గలిగినట్టి
పైడమ్మ చింతనున్న పక్షులు ఎగసె
వైనాన కొమ్మల వాలె నాడాడ
ఎలమితో ఆ మాను ఎటు జూచినాను
చెలువైన కచ్చలిచేను ఎలుపున వుండు
బలువైన యా మాను పాదు జూచినను
ఆలర జలరాశి అంటి తా వుండు
పొలుపొంద ఆ మాను పొడువు
చూచినను
ఆలర కైలాసము అంట పెరిగుండు
పాటించి చూచితే పదివేలు లెఖ్ఖ
కోట్ల పర్యంతము కొమ్మల చింత
తీరైన ఆమాను తెలివి చూచినను
పరుషమునకు సాటి ప్రతి వచ్చునంత
కాయలు చూచితే గముకమై లెస్స
భైరవక త్తికి ప్రతి వచ్చునంత
మెండైన ఆ మాను పండిన పండ్లు
కండచక్కెర తేనె కలిపిన మధుర
జుంటి తేనెకు సాటి చేయంగవచ్చు
అటువంటి ఆ మాను ఆదికాలమునుండి
గాటముగ ఆశక్తి కావలై యుండు
త్రైతోక్య సుందరి దానవశక్తి
పైడమ్మ యను పేర ప్రబలిన శక్తి
ఈ రీతి యా శక్తి ఇరవు చేసికొని
వుండంగ
చిరకాలము పైడమ్మ చింతయన తగును
ఆ చింత పక్షులు అనేక విధముల
ముచ్చట లాడెను మాకలు గూడి
"కృతయుగము నాడు
హరిశ్చంద్రుండు
సత్యముతొ రాజ్యంబు సరగున నేల
చేకొని విఖ్యాతమని చెప్పితిమి నాడు
త్రేతాయుగము నాడు రామభద్రుండు
అధిక సంపదతోను అయ్యోధ్య నేల
చేకొని విఖ్యాతము చెప్పితిమి నాడు
హరిశ్చంద్రుండు సత్యంబు తప్పకను
కూర్మితో తన సతిని కుదువ బెట్టుకొనె
ఆతడు కులము చెడి అంత్యజు గొలిచె
రతిరాజు తండ్రి శ్రీ రామచంద్రుండు
అయ్యోధ్య విడిచి ఆ అస్మదమ్ములను
వయ్యన చేరిరి వనప్రయాసములు
ఆ రూఢి వారికి ఆట్లు చెప్పితిమి
చేరి పాండవులు కురుక్షేత్ర మేలగను
ద్వాపరయుగమందు దుర్యోధన
పాండవులు
ఏపున రాజ్యంబు ఏలుచుండగను
తప్పక వారికి తార్కాణగాను
ఎక్కువగ చెప్పితిమి ఏర్పాటుగాను
దిక్కులేక పాండవులు దుర్యోధనులు
ఎక్కువతొ పోయిరి మాయమై వారు

కలియుగ ప్రాంత్యాన ఘనుడు
వొలురాజు
ఎలమంచి పట్నము ఏలుచుండగను
విరివిగా చెప్పితిమి విఖ్యాతిగాను
చెప్పిన పలుకులకు చెలగి వలురాజు
కుప్పలుగ చెల్లిరి గోపాలవరులు
ఆక్కడ వారంత హతమైన వెనుక
ఇక్కడ పంపాద్రి ఏలెదమనుచు
వేగంబె వచ్చిరి ఇచ్చోట దిగిరి
తెగుపతో ముందరి యోగక్షేమంబు
దీకొని వారికి తెలిపెద" మనుచు
చేకొని పక్షులు చెప్పంగ సాగె
రెక్కలు చేయుచురెపరెపలాడుచు
కకపికలుగా బలికి కంఠములెత్తి
గుజగుజలాడుచు గూళ్ళ లోపలను
విజయులై యాదవ వీరసామంతులు
గూడారు లోపల కొలువు దీర్చుండి
ఆడనుండి పక్షులు ఆడు మాటల నెల్ల
విని పల్లికొండను వేగంబె అడిగిరి
"ఘనుడ పల్లికొండ : గతకాల
మేష్యము
ఎరుగుదువు ముందరి యోగక్షేమంబు
పరిపరి విధముల పక్షులు పలికె
ఏమనెను పక్షులు ఎలమితో రఘుపతి
ఆ వార్త మాతోను ఆనతి"మ్మనిరి.
మామల మాటలకు మదనవల్లభుడు
"రామకుల గోత్రము రయమున
మామలార :
ఈవేళ పక్షుల నేమి యనరాదు
జీవుల పోషించుక చేరేటి వేళ
ఇనుడు గూకే వేళ ఎక్కడెక్కడ
నుండి
వనములకు పక్షులు వచ్చేటి వేళ
కేరుచు నేడేడ గీములలోను
చేరేటి వేళను చెప్పంగ రాదు
దోషము ఈవేళ దేవతపక్షి
భాష పట్టగరాదు పాపంబు వినుడి
ఏమియు ననరాదు ఇమువంటి వేళ
మా మనవి వినరయ్య మా మామలార
తెల్లవారితె మీకు తెలియ జెప్పెదను
కల్లలాడించకుడి ఘనులార నన్ను"
అల్లుడు పల్లికొండ ఆడు మాటలువిని
వల్లవుల రాజులు వైళంబె లేచిరి
పల్లికొండను పిలిచి పంపె నా రాజు
వల్లవుల తిరుమందుల వరుసతో నంపె
పరివారము బంధువులు పరగ సెలవు
పుచ్చుకోని
వారి వారి జాగాలకు వరుసతో వచ్చిరి
తమ్ముల బిలిచెను తాను సింహాద్రి
సమ్మతితో వారి జాగాల కంపె
అప్పుడు పల్లికొండ అంపించుకోసి
ఒప్పుగ గుడార్లలో ఒయ్యన నిలిచి

# పల్లికొండ రాత్రివేళ పశులకు ఆన పెట్టుట

తన మనసులో నిట్లు తలచె నతండు
"వినయముతో మామలకు విన్నపము
గాను
పంతమాడియు సాక్షి పెట్టేను నేను
మేతలాడి ప్రొద్దున మేసి ఆడాడ
పొయ్యేని పశులు పోకుండ మరియు
చేకొని తన మనవి కల్లచేయకు
మనియు
పక్క ప్రొద్దులు చెప్పి వచ్చెద"
ననుచు
గ్రక్కున పశుల కడకు నేతెంచి
యెడగలుగ నిలుచుండి యాదవుల
గురువు
ఘడియలో వక్క ప్రొద్దు ఖగములకు
చెప్పె
"అస్తమానమువేళ అనుమానముగను
ముసిదు తోడుగను ముచ్చటాడితిరి
నదినీళ్లు త్రాగి నానాజీవులాను
మీరు పల్కిన పలుకు మేదిని జనులు
తార్కాణగా జేసి తలపోసి కొందురు
అటువెనుక మిమ్ములను అడుగ
వచ్చితిని
ఎటు పోకుడని వేగ చెప్పుచున్నాను
ప్రొద్దున మేతలకు పొయ్యేరు గనుక
సుద్దులాడగ వలెను చోద్య-వేద్యముగ
పోతిరైన మీకు భూకాంతయాన
ఘాతగా మీగురువు గరుత్మంతుడాన
సీతపతియాన పోతిరైన మీరు
మీతల్లిదండ్రులాన పోతిరైన మీరు"
ఆనబెట్టి పల్లికొండ అతివేగ మగిడె
జననాథుడు తానున్న జాగాకువచ్చె.
దినకరుడు నిద్రించె దిక్కులు సద్దణగె
మనుజేశు లంతంత మజ్జనమాడి
అన్నము భోంచేసిరి యాదవప్రజలు
పన్నుగా నిద్రలు పవళించి రంత
రాజులు ఐదుగురు రమణ నిద్రించిరి
భోజులు నిద్రలు పోయి రందరును
బ్రహ్మాండముగ పైడికుండ
గుడారులోను
సింహాద్రిరాజు తా చెలువుగ నిద్రించె
సిద్ధముగ పైడికుండ చిత్తరువు బాడు
దిద్దినారు మంచి దివ్యభూషణాలు
పేరుగల గుడారులో పెద్దిరాజు
నిద్రించె
కోరికతో మంచి గోడ సరాదు
ఎర్రపట్టు గుడారులో ఎరనూకరాజు
నిద్రించె
జతగూర్చిన మంచి జరధారు బాడు

నల్లపట్టు గుడారులో నలనూకరాజు
తెల్లముగ నిద్రించె దేవేంద్ర భోగమున
సందుసందుల మంచి నందులు వ్రాసిన
కుందనము చెక్కిన పైడికుండ
యామీద
పొగడపువ్వు గుడారులో పోలురాజు
నిద్రించె.
పొంకముగ నిద్రలు పోయి రందరును
సద్దణగి సభవారు తమరు ఆడాడ
నిద్రించసాగిరి నిశిరేత్రి యాయె
కలువరా ఉదయించె కైలాసపీఠి
నలువపు ప్రొద్దులు నడిపించ సాగిరి

నాలుగో ఝుమాయె నట చుక్క పొడిచె
తెలతెల్లవారెను ధేనువుల కదుపులు
క్రేపుల కరిచెను, కెందరువు పువ్వు
ఏపున వికిసించె ఎనసి కలువలు
ముకుళించె నలినములు మొనకప్పి
వెరచి
కొక్కొరొకో యని కోళ్లు ఎలుగెత్తె
గోపాంగనాశ్రీలు గొబ్బున లేచి
దీపింప బానలు తెలివితో పెరుగు
తరిచేరు కవ్వాల తాల్మితో నంత
అరుదెంచెను ఇనుడు ఆంబుధినుండి
రథమెక్కి చనుదెంచె రవితేజఘనుడు

## మరునాటి ఉదయము పల్లికొండ పైడమ్మచింతను ప్రార్థించుట

రతిరాజు గురుడైన రఘుపతి లేచి
స్నానంబు చేసెను జగదేకమౌళి
ఎనయంగ నీరుకావి వలువలు కట్టి
జారీచెంబుతో జలకంబు తెచ్చి
కురిజీపిటమీద కూర్చుండి వేగ
కృష్ణాజినము పొదిగి కెంపులు దాపి
విష్ణు కర్పితమైన ఎనయ మేర్కొట
తిరుమణి పెట్టెయు తెప్పించె వేగ
నీరజనాభుండు నిలువుబొట్టంబు

చూచెను వేమారు సొంపుతోడుతను
కేశవనామంబు కిణకతో దిద్ది
శ్రీచూర్ణ మామీద దృఢముగా దిద్ది
కలుగంటి సిగవేసి గేదంగులు ముడిచి
వలనొప్ప రామతులసి వనమాలపేర్చు
మేలొప్ప ధరియించె మెడనిండ వేగ
నీలవర్ణుని మదిలో నిష్ఠతో నుంచి
శకునానికి ముస్తిదు చేసె నంతయును
అలరంగ శ్రీగంధ అక్షింతలు ధూపము

బంగారు బిందెతో పట్టె ఉదకంబు
సంగీతలోలుండు శకున ముస్తిదు
ధగధగ బంగారు జలపోత దండె
వగమీర భుజమున వన్నెగా నిడెను
వైనాన పస్తువులు వేశంబె కొంచు
డాంబూళము గొంచు తా కదిలె
పల్లికొండ
శక్తిచింతను జేరి చేతులు మొగిడ్చి
ముక్తార్థప్రార్థనము ముద మొప్పచేసె
త్రైలోక్యసుందరి దనుజసంహారి
పైడమ్మయను పేరు ప్రబలిన తల్లి
మేటి వేలుపులెల్ల వేటల గోర
గోటముగ మెరైల కోరినావమ్మ
సాటి వేల్పులలోను చక్కని వేల్ప
నేటితో నీమూర్తి నే జూడవలెమ
చింతను నీకీర్తి చేకొని యుండ
ఏంతగా పతులు విపరీతముగను
పరిపరి విధముల పలికెను నిన్న
సరవి నీసత్యము శకున పంతంబు
ముందు పచ్చే మేలు ముదమొప్ప కీడు
అందముగ పతులను అడుగ వచ్చితిని
చేకొన్నిపతులు చెప్పవలె నాకు
వాక్కీయవమ్మ వో వనజాక్షి నీవు"
బలభద్రసేనుండు పైడమ్మను వేడె
చెలువైన పైడమ్మచింతను ప్రార్థించె
"ఓ కల్పతరువ ఓ మహామేరువ
నీ వయసు వేయేండ్లు నేరిమితోను
ఈయెడ నాలుగు యుగములనుండి
కైలాసపీఠిని కద్దు వక చింత
ఆ చింతకును సాటి అనవచ్చు నిన్ను
వాసించు-పారిజాతవాసన నీవు
వంతుకెక్కిన సాటి ప్రాకులలోను
భూదేవి తెలిపెను పొంగి లెస్సగను
పాచుకొనియుంది పంపాద్రిలో పుట్టి
మహిమీద పుట్టిన ప్రాకులలోను
వహి కీర్తి కెక్కితివి వాహినిగ నీవు
తక్కిన వృక్షములు ధరమీద నుండ
చక్కని పతుల తావు చేసికొని
నీ నీడలో నుండి నిష్ఠలు గలిగి
పనిబూని నిన్నొక ప్రార్థన జేతు
మాకు శకునము పక్షులు మరి
చెప్పవలెను
వాకీయవమ్మ ఓ పనదేవత నీవు"

## పల్లికొండ శకునపంతము చెప్పుడని పక్షులను వేడుకొనుట

అమరంగ పల్లికొండ అంచట నిలిచి
వేమారు పక్షులను వేడుగ సాగె
"అనంత యుగమునాటి ఆబ్బురపు
పక్షులార
పనిబూని మిమ్ము నే భాష కోరితిని
అర్బుద యుగమునాటి అభిలేశు
పక్షులార:
నిబద్ధిగా జెప్పరే నే నడిగినట్లు
తామంత యుగమునాటి తావు
పక్షులార:
అమరంగ చెప్పరే అడిగెద మిమ్ము
తారయుగమునాటి ధర్మపక్షులార:
సరిపోను చెప్పరే శకునపంతంబు
భిన్నయుగమునాటి పేరుగల పక్షులార
నిన్న పలికిన యట్లు నిజముగా
పలుకుడీ
అండజ యుగమునాటి అరుదైన
పక్షులార:
ఖండితముగ చెప్పరే గ్రక్కున తనకు
ఇత్యా యుగమునాటి వెంసిన
పక్షులార:
సత్యముగ చెప్పరే శకునపంతంబు
ఆదిత్య యుగమునాటి లక్షభోగులార:
వివరముగ చెప్పరే వేడుకున్నాను

అనియుగమునాటి అందమైన
పక్షులార:
ముంది చెప్పిరిచె నిన్న మాపటివేళ
అం కృతయుగమునాటి అమిత
పక్షులార:
పలుకరే సత్యంబు పక్షులార మీరు
విశ్వ యుగమునాటి విపరమంతులార:
ఈ శకునము పలుకుడీ ఎటువలె
నున్నదో
పరశ్రీ యుగమునాటి పక్షులార మీరు
ఉన్నట్లు చెప్పరే ఓ పక్షులార:
సకల శ్రీయుగమునాటి స్వాములార
మీరు
వాపున నున్నట్లు పరాకు సేయకుడి
ధర్మ శ్రీయుగమునాటి తల్లులార
మీరు
మర్మాల బొంకక మారోసు చెప్పరే
కృత యుగమునాటి గీరు పక్షులార:
నాతోసు చెప్పుడి నమ్మికగాను
త్రేతా యుగమునాటి తెలివైన
పక్షులార
భూచలనుగ నాతో బొంకక చెప్పుడి
దా పర యుగమునాటి దేవతా
పక్షులార:

చేపట్టి మాకును చెప్పరే మీరు
కలియుగమునాటి కబోది పక్షులార :
పలికి బొంకక నాతో పలుకరే మీరు
ఆడి పలుకకుంటె అధిక పాపంబు
పాడి దప్పితిరైన పాపము దగులు
ఎవరైన శకునము ఎరుగని వారికి
చిత్తజగురుడాన చెప్పకుంటేను
మావంటి వారికి మరుగు బెట్టితిరైన
గోవును జంపిన పాపము కొలచుట్టు
కొనును
చారణాసిలో బ్రాహ్మణి వధియించు
పాపము
తార్క్ష్యంగా మీకు తగులును
పక్షులార :
ముదముతో నే నడిగిన ముచ్చట
జెప్పరే:
కదలక యున్నారు ఓ ఖగములార :
బేజ్జపుతనమున బెదరితిరో లేక
నిర్జరులై యున్నారు నేడు బొంకకుడి
ముందరి మేలు కీడు మొనకట్టినట్లు
సంగతిగ చెప్పుడి శకునపంతంబు
నిన్న పలికినయట్లు నిర్ణయించి నేను
పన్నుగా మిమ్ముల భాష గోరితిని

భాషకు తప్పి మీరు పలుకకుంటిరైన
కసిబోని పలుకులు కాబోలునందు
చేపట్టి రెవరు మీ శకునపంతంబు
ఈపట్ల మామీద ఎరిక వుంచి మీరు
పరాకు చేయకుడి పక్షులార మీరు
బొంకితిరైన మీకు భూకాంత యాన
పంకజహితు డాన పణిరాజు ఆన
గరుత్మంతు డాన గగనంబు ఆన
ఊరికే ఉన్నారు ఓ పక్షులార :
పలుకకుంటిరైన పక్షులార వినుడి
చిల్లనమ్ముల కొలది చెండింతు మిమ్ము
అగణితమ్ముగ మీరు ఆడి తప్పితిరైన
జిగురు గండెలను బంధింతు మిమ్ము
నోరెత్తి పలుకక వూరకున్నారు
ఉరుగోలల బంధింతు ఓ పక్షులార :
కాళ్ళను రెక్కలు కదలకున్నారు
రాళ్ళను రువ్వింతు బొంకితిరైన
ఈరీతి మిమ్ముల అడిగితి ననుచు
కోరిక నామీద కోపము చేయక
మేలును కీడును మీ రెరిగినట్లు
వాలాయముగ చెప్పరే ఓ పక్షులార:"
అని యిట్లు పల్లికొండ ఆడు మాటలు
వినియు

## పక్షులు శకునపంతము తెలుపుట

పొన్నుమీదనుండి పక్షులు పలికె
కిలకిలమని నవ్వి కెరలి యా పక్షులు

కలకలలుగా నవ్వి కంఠంబు లెత్తి
ఏడేండ్లు పంపాద్రి ఏల చెప్పుటకు

నడుమను వక పక్షిని అటు వుంచి
వేగ
చేరి పరివారము కొలుపు చేసినయట్లు
ఉర్వీశు చూడంగ ఉండె నా పక్షులు
వీడు కోలలు విడిచి వెంటనే రొప్పె
వీడేండ్లు పంపాద్రి ఎచ్చరికతోను
వీలేటి బలమును ఎరుగంగ జెప్పె
బలువైన సంపదలు పాడిపంటలు
గలిగి
ఉన్నతముగ వర్ధిల్ల వార్తలు చెప్పె
వన్నెగా బంతుల అన్నము వడ్డించినట్లు
కొన్ని పక్షులు తమలో గూళ్ళనున్న
పిల్లలకు మేతలు పెట్టంగ సాగె
పల్లికొండ చూడంగ పక్షులన్నియును
వీడేండ్ల చేరువను ఐదుగురు తోడి
కోడండ్లు
పంపాద్రి బసవనకు వ్రతములు బట్టి
సొంపుతో నో మేటి సూక్ష్మము చెప్పె
ఇంపుతో పక్షులు ఎడబాసి కడకు
వచ్చి యా పక్షులు వైళంబె మంచి
పూచిన కొమ్మను పొలుపార జూచి
కొమ్మరెక్కల దుడిచి గొబ్బున పూలు
సమ్మతిగ పల్లికొండకు సరిపోవునట్లు
కుమ్మరామము మిణుగుర్లు గొబ్బున
ఎగసినట్లు
వాలాయముగ పువ్వులు రాలి ధరమీద

భావితముగ పుత్తులు రాలంగ జూచి
బసువన్న తననోము వొప్పకపోతె
ఉసురుమని పెద్దమ్మ పలపోసినట్లు
పల్లికొండకు తెలియ పలికెను పక్షులు
పుల్లసిలి యా పక్షి పోలేక ఎగసె
వొడి దప్పిపచ్చి వొంటికొమ్మన వ్రాలె
పొడవుగా మెడ యెత్తి పోటుకూతలు
గాను
కటకట దుఃఖించి కన్నుల వెంట
పొటపొట నీళ్లుదెచ్చి పొగిలి యా పక్షి
ఆ పక్షి అడలంగ ఆ గొబ్బుగాను
ఒప్పదప్పి పక్షులు వలపొయ్య సాగె
వక వక శకునంబు వైళంబె అడిగె
మక్కువతొ పల్లికొండ మరివక
శకునంబు
అర్చించి వారేగు రన్నదమ్ములును
ఉచితముగ హర్షాల నుండేటి విధము
మ్రొక్కి తా నడిగెను ముంగలి బుద్ధి
గ్రక్కున పల్లికొండకు కనిపించునట్లు
తెగుచ చేసుక పక్షులు దేశాలు విడిచి
ఎగసి పోసాగెను ఎక్కడెక్కడికొ
గగుబ ఎగసెను గూళ్లు విడదన్ని
బొబ్బరింతలు వేసి పోటుకూతలు
కూసి
చెదరి యా పైడమ్మచింతను విడిచి
పలి సతులు ఎడబాసి పాయతెరువులయి

చేకొని రెండు పక్షులు సతియు
పురుషుండు
శ్రీకూర్మము చాయ శీఘ్రంబె నడిచె
చేకొని రెండు పక్షులు సతియు
పురుషుండు
దుఃఖాన కల్యాణపు దూరదేశము
నడిచె
పూనికతో రెండు పోతు పెంటియును
ఏనుగవాఖుకొండ చాయ ఎడబాసి
పోయె
నిజముగా పోతు పెంటి రెండు
ఎడబాసి
బెజవాడ చాయకు పెంపుతో నడిచె
పతి సతి గూడుక పక్షులు రెండు
సత్యాన వక బిడ్డను చంక బెట్టుకొని
దక్షిణ శ్రీరంగము చాయ తర్లెను
పక్షులు
పంచ ఖండాలకు అన్నలు బడిబాసి
పోగ
మందనడుమ కొమరక్క మల్లడించ
చెప్పె
పొంతుగా పోతు పెంటి పొడవుగా
ఎగసి
గూటి లోపల వ్రాలి గోడుగోడున
అడిచె
తోటి వా రైదుగురు దొనయె త్తి
పోయిరి

ఆని చెప్పి అడలంగ అటు పోతుపక్షి
ఆ పక్షిని కలువుక దక్షిణ శ్రీరంగము
పొయ్యేటి
పక్షుల వెంటనే పాయక ఎగిసె
మచ్చికతో వల్లవులు మన్నె
తిరుమందులు
ఎడబాసి ఎవరెవరి వెంట బోదురొ
చెప్పె
కడమ పక్షులన్ని కకపిక లాయె
అయిదు నూర్లేర్పడి ఆ గొబ్బుగాను
పయనమై వాటెంట బోరుసాగి నడిచె
అన్నదమ్ములు వారు అయిదు
ఖండాలకు
వన్నెగా పక్షులు వయిలు బడ జెప్పె.
కంచి వంటి పంపాద్రి కాశి పారడజేసి
పంచపాండవుల వంటి బంధువుల
విడిచి
వల్లవుల రాజులు వయిలు బడజెప్పె:
ద్వారావతి కాపురాలు తర్లించు కోని
విరివిగా పంపాద్రి విడిచిపో జెప్పె
ఎలమంచి కాపురాలు ఎడబాపుకోని
పాలవెల్లి గోత్రము బడిబాయ జెప్పె
అల్లుదామర వంటి బలగము అండ
బావుకొని
వలురాజు కొమాళ్ళు వయిలుబడ జెప్పె
వియ్యాలు బంధువులు విఘాతము
చేసికొని

వహిలుబడి పోవుచు వలపొయ్య జెప్పె విధి కారణము వీరి కిటువలె నుండ
సోనవాన కురిసినట్లు చోద్యంబుగాను కాదని శకునంబు గర్వించరాదు
ఘనమైన పక్షులు కన్నీరు బెట్టె కీడైన మేలైన కించిత్తు జనులకు
వృక్షము విడిచి పక్షులు విమాతము ఆడుకొనగ బోదు ఆనుభవించకను
చేసికొని తలపోసి వల్లికొండ ధైర్యంబుచేత
పక్షులు పోతేను-వృక్షము- నెలకొని శకునంబు నిర్ణయించుకొని
పాడుబడసాగె. ఆనబెట్టిన చెట్టు ఆన తావిడిచి
చింతకింద పల్లికొండకు వెయ్యి మానవేశ్వరుండు మరి వేగ నవుడు
చింతలై తోచె పైడిపోగు వెండిపోగు పరగ వర్షించె
వంతుకెక్కిన గర్భశ్రీమంతు లందరికి వైరాలు వర్జించి ఉదకంబు చల్లె
అయ్యయ్యో అందరికి ఆవదలు చేసె చిటితాళము దండె తీసి పుస్తకము
పాయక దోషకారి పక్షులు నేడు పటవస్త్ర శయనుండు వచ్చెను మగిడి
ఏమి చేయుదు పక్షు లిటువలె చెప్పె గూడారులోనికి గొబ్బున వచ్చి
రామకులగోత్రము రఘువంశమంత కడు వగ శకునముకాశ తా విడిచి
చీమలపుట్టకు చిచ్చు పెట్టినయట్లు మదనవల్లభుండు మజ్జనమాడి
పాలవెల్లి గోత్రంబు ప్రలాపించ దిద్దెను నుదుటను తిరుమణి వేగ
కుండేర పేరుగల చౌకట్లు పెట్టెను వేగ
వల్లవులు తిరుమందులు వలపొయ్య తరుచైన బంగారుతగుటు తల జుట్టె
కుండేర పరగ వెన్నముద్ద పచ్చడము గప్పె
మరుగు బెట్టితినైన మందలించేరు బంగారు బొగడల పావాలు దొడిగె
శకునము మరుగుబెట్టి చెప్ప పాపంబు రంగు మీరగ వచ్చె రఘుపతి వేగ
పోకుమని చెప్పితే తనబుద్ధి వినరు

## పల్లికొండ సింహాద్రిరాజాదులతో వారి భవిష్యత్తు చెప్పుట

మాపుల సముఖానకు మరి వేగ పచ్చి గుల్లున లేచిరి సభవారు అంత
రమణతో పల్లికొండ రఘుపతి రాంగ అల్లుడు వచ్చెనని అతివేడ్క-తోను

కూర్చుండమని జూగ గొబ్బున నిచ్చిరి
కూర్చుండె పల్లికొండ కొలుపులోపలను
తబుకుతో కర్పూర తాంబూల
వీడ్యము
గొబ్బున నిచ్చిరి పల్లికొండకు నపుడు
అడిగిరి శకునంబు అల్లుని బిలిచి
"అడిదప్పని యట్టి హరిగురువ వినుము
పాళిలో రెండాడని బలభద్రళయన
శంఖచక్రావతార సర్వజ్ఞనిధివి :
పంకజనాభుండ పల్లికొండ రఘుపతి
నీకు సాటెవ్వరు నిఖిలంబులోను
మాకన్న ఘనుడవు మహనీయమూర్తి:
శకునపంతము మాతో చెప్పవయ్య
రఘుపతి:"
భూకాంత ఆకాశ పురహరుల మీద
ఆనబెట్టి అడిగిరి అల్లుని బిలిచి
మానవేశ్వరుడైన మదనగోపాలు
"అదేమి మామలార ఆనబెట్టేరు
భూదేవిపైనుండి బొంక నేలయ్య
మాకేల బొంకను మామలార వినుడు
శకునము వున్నట్లు చెప్పగలవారము
దేవతపశులకు తెలిసినట్లు గాక
ఆవుపాళి మాటలు ఆడ తమ కేమిటికి
వున్నట్లు చెప్పేము వో మామలార
కన్నడ చేయక ఘనులార వినుడు
చెప్పెద మికను శకునపంతంబు
వోప్పుగ వినరయ్య వో మామలార :
మదనుండ సింహాద్రి మామరో వినుమ:
కచనసంహరుండ ఘనుడ పెద్దన్న-
మతిశాలి యరనూక మామరో వినుమ :
సత్య గలయట్టి జననాథ వినుమ :
మరి వేగ నలనూక మామరో వినుమ :
మారట శంఖుడ మామ పోలురాజ :
అందరు శకునంబు ఆలించి వినుడి
ముందు వచ్చేమేలు ముదమొప్ప కీడు
అడిగితిని పశులను అర్చించి నేను
నుడి చుడిగి మొక్కి-తి నుత్తమపశు
లిట్టట్లు తర్కక ఏర్పాటుగాను
పట్టుగల పంపాద్రి ప్రజలును మీరు
ఏల చెప్పెనయ్య ఏడేండ్ల దనుక
పాలించి ఏలేరు ప్రజ్ఞాఘణముగాను
ధన ధాన్య వస్తువులు తగు
వేడ్క-తోను
కనకమేడలు చాల కట్టించుకోని
ఆచంద్ర తారార్క-ము-ఆయిదుగురు-
అన్నదమ్ములును
హెచ్చుగా ఏడేండ్లు ఏల జెప్పినవి
ఏలేటి యా బలము ఎవరి పేర నంటె
పలికెను సింహాద్రి పట్టభద్రుని పేర
ఆరేండ్లు వెళ్ళి ఏడేండ్లు చేరువను
వారైదుగురు జనప వ్రతములు పట్టి
ఆప్పలు చెల్లెండ్లు అతి నిష్ఠతోను

చెప్పెను పంపాద్రి శకునంబు చాల
ఉత్తమశ్రీలు నోమ చెప్పెను వినుడ
భక్తితో నలుగురికి ఫలమియ్య జెప్పె
మోక్షము ఆమె నోము వొల్లని
యందుకు
వచ్చి కూటాలలో వలపొయ్య జెప్పె
ఆమెనోముకు మీరు అన్నదమ్ములును
సీమభూములు విడిచి చెదిరిపో జెప్పె
మీరు పోగ తిరుమందులు మేటి
వల్లవులు
వరుసతో మీవెంట వైలుబడ జెప్పె
అందరునూ బోంగ ఆడబిడ్డ వచ్చి
మందనడుమ కొమరక్క మందలించ
జెప్పె
తావు దప్పించి దేవస్థానకు బోయేటి
దవ్వుదేశాలు మీకు తావుగా జెప్పెను
శ్రీకూర్మానకు సింహాద్రిమామ
ధర్మపత్నులు తాము తావుగా జెప్పె
ఏనుగనాథు కొండకు ఎరనూకమామ
పూనికతో పశులు పోజెప్పె మిమ్ము
నున్న బెజవాడకు నలనూకమామ
నిన్ను పోజెప్పెను నిఖిలంబు లెరుగ
పెద్దురాజ వో మామ పేరుగల పశులు
సిద్ధముగ కళ్యాణము చేరబో జెప్పె
పోలురాజ వో మామ భూములుగాని
భూములు
వాలాయముగ శ్రీరంగము పోజెప్పె
వినుమ
పంచఖండాలకు మీరు పరిణేన బోయి
అంచితముగ వుందురో అని అడిగితేను
అడిగిన యందుకు అనుమానముగను
తడబడి పలుకుచు ధరమీద నపుడు
క్రక్కెను నెత్తురు ఘనులార వినుడి
ఎక్కువ పశులు ఈలాగు జెప్పె
ఇక బొంకులేదయ్య ఈశ్వరుని ఆన:
కందర్పగురుడాన: కల్ల కాధయ్య:"

## శకునపంతము విని సింహాద్రిరాజు చిన్నబోవుట

శకునము పల్లికొండ చెప్పినందులకు
మక్కువతో సింహాద్రి మరి చిన్న
బోయె
"పల్లికొండ రఘుపతి: బలభద్ర
శయన:
చెల్లంబొ యెటువలె చెప్పితివి నీవు
మేలనుభవించియు కీడు ముందరికి
అలరంగ దూరాన అరికట్ట చేస్తివి
దనుజసంహార మునుపు తార్క్ష్యగాను

వెనకటికి చెప్పితివి ఎలమంచిలోను
తమ తండ్రి వొలుదాజు తామరతం
పరై
క్షేమాన వుండంగ చెప్పితివి నీవు
చెప్పిన శకునంబు శివునిశూలమై తాకె
వుపకారార్థము తమ అయ్య వొలు
రాజు
కరణాలకుగాను గంగురాజులతో
పోరి తన ప్రాణములు వొప్పగించి
నాతు
కన్నెమొగిలి వీరబయట గాజుకొండకు
తూర్పున

మిన్నువిరిగిన బయట రాయి విరిగిన
కనుమపడ్డ
వొప్పుగా బాహువులు వురపడి నాటి
దొప్పదొగి రక్తాన సోమవంశ మంత
చెల్లిరి నీవు చెప్పిన శకునపంతాన:
తమ తల్లి అగ్గిలో తాపమై పోయె
అయ్య చెల్లిన కాణాచి వూరుతము లేదని
పయ్యన పంపాద్రికి వస్తిమి మేము
పచ్చి యిక్కడ మేము వహిలుబడి పోగ
వుచితముగా బ్రహ్మ వ్రాసె కాబోలు
నిలక డిక్కడ లేక నెలవులు విడుస
ఈలాగు నుండెగా నీశ్వరు మహిమ:

## పెద్దిరాజు అన్నకు ధైర్యము చెప్పుట

అని యిట్లు సింహాద్రిఅన్న తలపోయ
మన్నీడు పెద్దన్న మరి యిట్టు లనియె
అలనాటి మాటలకు అవనివల్లభుడు
పిన్నపెద్దల పేరుపేరున బిలిచి
"తిరుమందుల మల్లుని, దినకరుని
కదిరి,
తరికోటి ధర్మన, దామసాని పోతన,
పులిమద్దుల రాఘవు, భూమాడి శంకరు
కలిగిన పెద్దలార ఘన శూరులార:
పండుముల పాపన: పల్లెబోయిన తాతన:

పొందుగా విరబోయి పుల్లావుల
భూపతి:
అన్నసింహాద్రి తానన్ని బుద్ధులు ఎరిగి
చిన్నమాటలు మాతో చెప్పెను వింటిర
పతులు పలికినట్లు పల్లికొండ రఘుపతి
నిశ్చయముగ వున్నట్లు చెప్పగలవాడు
వొచ్చేటి మేలును వొనరంగ కీడు
ఇచ్చట అనుకోంగ వచ్చునే యికను
ఆర్గురు చక్రవర్తులు పరహార్గురు
రాజులు

ఏరి భూమిలోన ? ఉన్నార చావక ?
వాలాయముగ బ్రహ్మ వ్రాసె కాబోలు
తెలివితో అనుభవించక తీర దెవ్వరికి
ఈ వార్త మీతోను ఎంచ పనిలేదు
చావుకు పగచేది సాహసము గాదు
ఏడేండ్లు పంపాద్రి ఏలితే చాలు
వీడు తరాలుగా ఏలిన ఫలము
మరి వేగ పెద్దస్న మాటలు మనసున
వుంచు
గరిమతో రఘుపతి కట్టించు
పట్నము."

## యాదవులు పంపాద్రి పట్నమును నిర్మించుకొనుట

పెద్దురాజుమాట విని పల్లికొండ
రఘుపతి
బుధులను పిలిపించి పేరుబల మడిగె
ఎలమంచి పురోహితులు అందుగురు
వచ్చి
బలువైన మూర్తమున పట్నంబు గట్ట
వేగంబె చెప్పిరి విప్రవరు లంత
రవితేజ ఘనులారా! రాజ శేఖరులారా!
సామ్రాజ్య పదవిలో సంపూర్ణముగను
స్తంభ ప్రతిష్ఠ చేయ ఘనులార నేడు
మూడో ఝాముకుండి మూర్తము
మంచిది
దండిగా పంపాద్రి తగు వేడ్క-తోను
ఏలేటి బలము మీ ఏగురిలోను
బలువుగ సింహాద్రిపేర బలము
వున్నాది
విప్రుని మాటలు విని వేగంబె రాజులు
కాశీల వడ్రంగుల ఘనత వుప్పర్ల
వేర్వేర అందరిని పిలిపించి రంత
ద్వారకాసూత్రము ధర జనులెల్ల
గౌరోజు కాళప్ప, కాళింగ శంభు,
దేవపూజ మల్లోజి, జున్నోజి శ్రీగిరి,
చివ్వోజ శరభయ్యను శీఘ్రంబె పిలిచి
థట్టిక భాయీలు తసిరీబు లిచ్చి
పరబ్రహ్మమైన పరగంగ లోకాలు
నిర్మించ కర్తలు నేడు పంపాద్రి
పాలించి కట్టరయ్య పంచాణమువారు!
తాల్మితో శేఖరుల డాయంగ బిలిచి
బొమ్మసెట్టి రాఘవు, పోలిసెట్టి యెల్లు,
తమ్మిసెట్టి మండలి, తగు పెద్దలారు!
గౌలిసెట్టి రాచయ్య, కంచిసెట్టి పోలు
వుప్పర్ల బిలిచెను వొప్పుగా సింహాద్రి
కప్పెను తసిరీబులు కనకాంబరములు
కడు వేడ్క- నిచ్చెను గరిమ తోడు
తను
మెండైన శేఖరులు మేటి బ్రాహ్మలును
అంపించుకొని వారు అతివేగ వచ్చి
రాజులు తామును రమణ భోంచేసి

భోజులు ఎప్పుడు బుధులు మూ ర్త
మున
స్సామ్రాజ్య పదవితో సకల భోగంబు
స్తంభ ప్రతిష్ఠ చేసిరి కడు ముహూ ర్త
మున
కాశీలు వడ్రంగులు ఘనత వుప్పర్లు
వాసిగా సూర్య సోమ వాడ లేర్పరచి
బలు సుముహూర్తమున పరగ చేపట్టి
వైనాన మేడలు వాడ లేర్పరచి
దీటుగా ద్వారకకు తీరు అనవచ్చు
వాటముగ గోపురాలు వన్నెగా వీథులు
పంపాద్రి కట్టేరు ప్రఖ్యాతిగాను
రంజిల్లు వజ్రాల రత్న కూటములు
వరుసతో గట్టేరు పల్లవుల యిండ్లు
తరుచైన మేడలు దంత్తనపు తలు
పులు
తీరుగా కట్టేరు తిరుమందుల వాడలు
కేళీ గృహంబులు తీరైన మిద్దెలు
పాలించి కట్టేరు పందుముల వాడ
ఉప్పరిగె మేడలు ఉరువని పందిళ్ళు
ఒప్పుగా చల్లవారి వాడ కట్టేరు
చెలువు మీరగ మంచి చిత్తరువు
మేడలు
కల్లందులవారి వాడ కడు వేగ గట్టేరు

చుట్టు కొల్లాలును చోద్య వేద్యముగ
మట్టుగ గట్టేరు మర్లవారి వాడలు
గోపురముల మీద పైడికుండ లెత్తించి
దాపున గట్టేరు దామసానివారి వాడలు
జెట్టిబోయినవారు, జడదారవారు
వోడు బిళ్ళల తలసాల వొప్పైన
మేడలు
అంతరువు అంతరువు దంతనపు
మేడలు
వంతుకెక్కిన కొమనాలవారికి గట్టేరు
మంచి శిలలును మెలి మ్రాకులు దెచ్చి
నాచకూళ్లవారికి నతివేగ గట్టేరు
భవంజి కూటాలు పంచలు విడిచి
ఆవపువ్వులవారికి అతివేగ గట్టిరి
కసకనందులవారు గంగావులవారు
కనకపు జలపోత కంబాల మేడలు
పులిమద్దులవారు భూమాడివారు
చెలువైన లక్కసిరి శృంగార మేడలు
ఎడలేక కట్టేరు ఏర్పాటుగాను
మేడలు వాడలు మేలి చావళ్ళు
శస్త్రశాలలు మంచి సాధనగరుళ్లు
చిత్తరువు చవికెలు శీఘ్ర వేగమున
ఆరువేల తిరుమందుల అంతఃపురాలు
వల్లవులవారికి వాడ లేర్పరచి

# పంపాద్రి నగర వర్ణన

మేలైన వాడలు ఏర్పరచి రంత.
అష్టాచశ పర్ణాలవారు ఆ పట్నమందు
అష్టభోగములతో అలరుచు నుండిరి
భావింప శివభక్తిపరులు వుండంగ
శివలోకమై యుండె చెలగి పంపాద్రి
ఆ తీరు చేతను అధిక సంపదలు
విరివిగా పంపాద్రి విష్ణుపుర మనవచ్చు
గహ్వార వేద శాస్త్రఘనులు వుండంగ
బ్రహ్మపురి యన వచ్చు పంపాద్రి
మిగుల
పద్ధెనిమిది ఫణాలవారు పట్నాన
మెరసి
నిదానముగ వుండిరి నిండు పంపాద్రిని
వర్ణాశ్రమ ధర్మాల వాడ లేర్పరచి
పేరుపేరుల గట్టిరి పెక్కు విధములను
సరగ రేపల్లెకు సాటి యనవచ్చు
పరగంగ పంపాద్రి పట్నము మిగుల
వయ్యన పంపాద్రి వాడలు జూడ
అయ్యోధ్యకు సాటి అనవచ్చు మిగుల
గొనకొని పంపాద్రి గోపురాలు జూడ
తిరుమల పర్వతాలకు దీటొచ్చు
మిగుల
వజ్రపు తలుపులు వాకిళ్లు దాటి
సజ్జనపు మేడలు సరఫిత్తోడుతను

హరినిర్మితమైన ఆరూఢి మేడలు
ఇమ్ముగా గట్టేరు ఎంతయు వేడ్క
బోనేశ్వరంబులు భోరు తలుపులును
సేనలుగ గట్టిరి చెలరి పంపాద్రి
ప్రజలును వర్తకులు బలుపు సంపదలు
నిజవాడ లేర్పరచి వసుధలోపలను
మేడలు గోపురాలు మేలుగ గట్టిరి
దివాణాలలోను దిష్టికుంభాలు
భావింవగా బోసి ప్రతిష్ఠ జేసిరి
తిరుమందులు వల్లవులు తేజంబు
మెరసి
నిండైన పట్నాన నిధానముగను
దండిగా పాలించిరి ధర్మపాళిగను
ఏలిరి పంపాద్రి హెచ్చుగా నంత
నెలకు మూడు వర్షాలు నేర్మితో కురిసె
పన్నెండు ధాన్యాలు బలువైన పంటలు
పాడిపంటలచేత ప్రబలి రంతంత
అన్నము అమృతము అనుదినము
గలిగి
వన్నెగా పంపాద్రి ప్రజలు వర్ధిల్లి
రంత
బావులు చెరువులు బలువైన వనములు
దేవళంబులు దొడ్డ తేరులు గలిగి
వుండెను పట్నంబు వుర్వి కంపింప

పండు ఫలములతోడ పరగతోటలును ప్రాకటముగ సింహాద్రి పట్టభద్రుండు
నిండు కోనేరులు నెరువైన పేటలు పెచ్చుగా ఏలెను ఏడు ఏండ్లూను
సకల సౌఖ్యము గలిగి సామ్రాజ్య
పదవి

## యాదవకాంతలు సంతానమును గోరి పంపాద్రి బసవన్నకు నోములు నోయ సమకట్టుట

ఏడేండ్ల చేరువను ఏగురు తోడికోడండ్లు తీరు గలిగిన మంచి దివ్య గోపికయు
పట్టిరి వ్రతములు బసువదేవునికి నుతికెక్కు పోలురాజు సూకాంబ
నోము ఫలములు బట్టి నోముదా యనగ
మనుచు భక్తితో పంపాద్రి బసువదేవునికి
కామినీమణు లెల్ల కడు వేడ్క తోను నోముఫలములు బట్టి నోముదా
తమలో విచారములు తలపోసి ఒపుడు మనుచు
అలనాడు పక్షులు ఆడిన వాక్యములు అమరంగ తలపోసి అప్పు డిట్లనిరి
పల్లికొండ చెప్పిన ప్రకారముగాను "ఆవుల వల్లమ్మ అరుధాంగలక్ష్మి
తప్పక శకునపంతము తార్కాణమాయె భావింప పంపాద్రి బసువనకు చాల
అప్పులు చెల్లెండ్రు అందరు వారు ఎక్కువైన నోములు ఎన్నికగ నోచి
పంపాద్రి బసువన్నవ్రతములు బట్ట అత్త నోచింది తొల్లి అని యేక
సొంపుతో వచ్చిరి శుభ ముహూర్తమున విధముల
రమణతో సింహాద్రిరాజు కులసతియు అత్త బట్టిన వ్రతము అరుషంబు గాను
శ్రీమహాలక్ష్మి బోలు సీతాంబ యనగ అక్కజముగ కొమరక్క నడుగవలె"
అరుంధతికి సాటి అనవచ్చు మిగుల ననుచు.
సాధుగుణముల మంచి సత్యవతి యనగ అమరంగ తలపోసి అప్పచెల్లెండ్లుర్వి
నలనూక రాజుకు ననుచు నిజరాణి కొమరగిరి నగరికి గొబ్బున వచ్చిరి
వలనుగా సీతాంబ వారిజనేత్రి ఆవేళ కొమరక్క అతి వేడ్కతోడ
పార్వతికిని సాటి వ్రతి యనవచ్చు గోవింద మంధపాన కొలువుతీర్చుండె

వల్లపుల కాంతలు వచ్చిరవి పోయి
వైళమే దాదులు విన్నపము చేసిరి
వదినలు వచ్చిరని వార్తవిని కొమరక్క
ఎఱురుగా వారికి వెళ్లి తా వచ్చెను
అంతదరు కొమరక్కకు హస్తమెత్తి
మ్రొక్కిరి
చందనగంధులు సంతోషముననను
కొమరక్క వున్న కొలుపుకూటము
చొచ్చి
జమకాళము పరిపించ సఖియ
కొమరక్క
ఆతి వేగ కూర్చుండ మని ఆనతిచ్చె
వుత్తమా పతివ్రతలు కొలువై
కూర్చుండిరి
పచ్చపి బాగాలు పండు తెల్లనాకులు
ఇచ్చెను కొమరక్క ఏర్పాటుగాను
"వచ్చిన పనియేమి వో వదినలారా
దాచక నాతోను తలపొయ్యరమ్మ"
వంచనార్థి గలిగిన వదినె లందరును
ఎంచగల కీర్తులు ఎంచిరి వేగ

"రమణి పుత్తడి బొమ్మ
రాచిలుకవమ్మ
హంననడకల వంటి అలినీలవేణి
అలరంగ వల్లమ్మ ఆతిముద్దుపట్టి
కొమరగిరి వో యక్క గొబ్బున
వినుమ
భామరో మేము వక ప్రయోజనము
గలిగి
ఈ వార్త మీతోను విన్నవించితిమి
చెప్పిన వార్తలు మీ చిత్తాన వుంచి
తప్పులెంచక మామీద దయవుంచి నీవు
కాదన అవునన కర్తవు గనుక
విధమెల్ల చెప్పేము వినవమ్మ నీవు
మా అత్త వల్లమ్మ మగువశిరోమణి
పాయక అనియేక పట్టిన వ్రతము
నోమగల నోములు నోచిన వార్తలు
కామినీమణి నీకు కనవచ్చు గనుక
అడుగ మచ్చినాము ఆక్క కొమరక్క
కడు వేగ జెప్పుమా కాంతరో నీవు"
వల్లవ వదినెల వార్త విని యంత
నలినాక్షి కొమరక్క నవ్వి యిట్లనియె

## కొమరక్క తవతల్లి వల్లమ్మ నోచిన నోములను వదినలకు వివరించుట

పేరుపేర వదినెల పిలిచె నావేళ
"అరుంధతీలక్ష్మి ఆణిముత్యపుబొమ్మ
గహ్వరమైనట్టి కాంతా శిరోమణి
సింహాద్రిసీత విరిగల కాంత

బుద్ధి కలిగిన మంచి పుణ్యాత్కురాలు
నిద్దంపు చెక్కిళ్ల పెద్దమ్మ వినుము
మరువంపు మొలకల మాటలదిట్ట
సిరికాంత ఎరనూక సీతరో వినుమ
తళుకు చెక్కుల మంచి తరుణి
యసగాను
నలనూక సీతరో నా మేనవదినె
సర్వజ్ఞురాలవు సజ్జన గుణముల
నర్రావుల సిరిదేవి నా మేనవదినె
నాడులార వినరమ్మ నన్నడిగినందుకు
మా తల్లి వల్లమ్మ మహానిష్ఠతోను
పట్టరాని వ్రతములు పట్టింది తల్లి
పుట్టుతా తమతల్లి భూమినోము నోమె
ఎడదీరు ప్రాయమున పెద్దలనోము
నోమె
కలిమి సంపదలతో కల్యాణము గలుగ
బాల ప్రాయంబున బ్రహ్మముళ్లు నోమె
శ్రీకూర్మము నోము నోమె చెలగి
మాతల్లి
ప్రాకటముగ సింహాద్రి పట్టభద్రుని
కనెను
అమరావతినోము నోమె అవుల
వల్లమ్మ
భీమబలాఢ్యుని పెద్దన్నను గనియె
దేవగిరినోము నోచె తెల్లివిత్తో వల్లమ్మ
భవితేజు యరనూక రాజును గనెను

భక్తితో నోమెను పణతి వల్లమ్మ
నిష్ఠతో నోచెను నీలకంఠుని చాల
వలురాజుకు సమాన ధీరుడై నట్టి
నలనూకరాజును నాతల్లి గనెను
నందులనోము నోమె నాతి వల్లమ్మ
పొందుగా మాయన్న పోలురాజును గనెను
కోటినోములు నోమి కొమరక్క యను
పేర
కొమరక్క యను పేరు కూతురిని
గనియె
ధన ధాన్య వస్తువులు తనయులు గలుగ
అనంత నోములునోచి అతి నిష్ఠ తోను
పున్నమ చంద్రుల వంటి వ్రతుల
గనియె
పన్నీరు దొంతులు బాగొప్ప నోమి
వనరంగ నోమెను వరలక్ష్మినోము
ధనలక్ష్మి గలుగంగ తరుణి వల్లమ్మ
ఎనయంగ కేదార ఈశ్వర నోము
సంపద లక్ష్మిగలుగ తరుణి వల్లమ్మ
కంపింప భూములు కలుగను నోమె
ఉభయలక్ష్మి గలుగ వల్లమ్మ వినుమ
నిబ్బరంబుగ నోమె నిరాళినోము
రాజ్యలక్ష్మి గలుగ రమణి వల్లమ్మ
పూజించె అనియేక భూమిదేవరల
పూజ లక్ష్మిని గలుగ పుణ్యంబు గలుగ
ప్రజలకు సాటిగా పగంతాలు నోచె

నామగిరి గూడార్లు నందిచెక్కేలు
సామంత రాగోల జమిలందలాలు
హనుమంత పడిగెలు ఆల వట్టములు
ఏనుగమీద చెక్కేలు ఏకశంఖులును
పంచమ వాయిద్యములు బసువ
శంకరబిరుదు
అంచితముగ తమకు అష్టభోగము
గలుగ
సకల సౌభాగ్యము సామ్రాజ్యవదవి
దక్కవలె ననుచును తరుణి వల్లమ్మ
వకరి శక్యముగాని వ్రతములు పట్టి
అక్కజముగా నోమె ఆవుల వల్లమ్మ
నన్నడిగి నందుకు నాతులార మీకు
నోమ గలిగితిరై న నోమమ్మ
మీరు :
ఆ మాటకు వారేగురు అప్పచెల్లెండ్లు
"కొమరక్క వో యక్క కోపము
చేయకు
మా మనవి వినవమ్మ మగువరో నీవు
మా యత్త వల్లమ్మ మారుగా నీవు
వో యక్క నిన్నడుగ వొస్తిమి
మేము
వొచ్చిన యందుకు వుచితముగాను
దాచక చెప్పితివి తోచినయట్లు
పంపాద్రి బసువన్న వ్రతములు బట్టి
ధూప దీప నైవేద్యము సూక్ష్మ
మంత్రంబు

అత్త బట్టిన వ్రతములో అర్ధభాగమైన
ధన ధాన్య వస్తువులు తనయులు
గలుగ
అక్కరో నోమేము అంపించు మమ్మ
అత్తమాఱుగ నీవు ఆడబిడ్డవు గాన
గ్రక్కున నడిపించు కరకంఠుకు
తమరు
దండి వక్కపొద్దులు తమరుండ
వలెను
నేడు మొదలుగాగ నిష్ఠలు బట్టి
వక్కపొద్దు లుండవలె వో యక్క
నేడు
అత్తపాల గలిగిన అన్ని దైవాలు
తమపాల లేకపొయ్యేనె ధన
ఋణాలకును
మేము కర్రలముగాని మరి వకరము
గాము
నిముషే మాత్రంబున నిలిచి
చూతురుగాని
రారమ్మ తిరుమందుల రమణులార
మీరు"
అని చెప్పి కొమరక్క-చేత
అంపించుకోని
శివలింగ మండపానికి శీఘ్రంబె వచ్చి
వేవేగ తమలోన విచారము చేసి
పల్లకండును పల్వమని పనివారి నంప,
సలలితముగ బలభద్ర సముఖానకొచ్చి

"ఆది విష్ణుమూ ర్తి ; అవతార ఘనుడు: దాచక చెప్పుడీ దాదులార మీరు"
వు త్తమా పతివ్రతలు వనరంగ మిమ్ము వంచన గలయట్టి వల్లవుల కాంతలు
అత్తుకొని పిలిచిరి అవతార ఘనుడ :" అడ్డతెరల చాటున అప్పు డిట్లనిరి
పల్లికొండ వచ్చేనుపనివారి వెంట "దొడ్డవారు మీరు దూరపు బుద్ధి
కొలది మీరినయట్టి గోవిందమూ ర్తి తెలిసిన ఘనుడవు దేవతామూ ర్తి
రాచనగరు చొచ్చె రఘుపతి వేగ పలికితివి పక్షుల పంతంబు నీవు
వచ్చిన వా ర్తలు వనితలు వినిరి నీవు చెప్పిన శకునము నిష్ఠతో మేము
బంగారు తబుకుతో బాగాలు వీడ్యము భావింప వ్రతములు పట్టితిమి మేము
అంగనా మణులంత అంపిరి వేగ సెలవు తము కిచ్చియు శీఘ్రంబె నీవు
వీడ్యమందుక పల్లికొండ వివర పాలవెల్లి పందిళ్లు బసువన్నముందు
మంతయును ము స్తీదు చేయించు ముఖమండపాన
కడు వేగ తమకును కలిగిన ముచ్చట వస్తువులు తెప్పించు వనర పాలవెల్లికి
దాదులతో చెప్పె తగ పల్లికొండ ఆదివారము చెప్పిరి అతివ లందరును
''మదిరాక్షు లేమైన మాట లుంటేను

## పంపాద్రి బసవన్న నోములకు పల్లికొండ ఏర్పాట్లు కావించుట

ఆవేళ పల్లికొండ అతివేగ వచ్చి మరి వెగ పోయి మీరు ప్రాకులు
పంపాద్రి కావులను పరగ పిలిపించె దెండి"
కావులందరు వచ్చి కినమె త్తి బాడిశలు గొడ్డండ్లు బండ్లవెంట కదిలె
మ్రొక్కిరి దొడ్డగా ఆ బండ్లు తురుతుగా పోయి
వేర్నేత కావుల పిలిచె పల్లికొండ నిలువురాతి బయట నిలిచెను బండ్లు
''మీరు ప్రాకొక్క భూమి షేరలేనట్టి చలపట్టి ప్రాకులు సాధించి నరికిరి
పంటలు పండును ప్రజలార వినుడ చేనులు పాలలు శనుపు వృక్షములు
కుండంత నక బడి ఏర్పాటుగాను జోరుతో ప్రాకులు జతచేసి రంత

చిందుగలు వందుగలు చిల్ల క్రమాకులున
చందసపు మాకులు సామగ్రిగాను
పూనించిరి బండ్లనిండ పోదాము
అనుచు
కొంచక వెదురుగుమ్ములు చొచ్చి
పండువెదుళ్లు సరికి బండ్ల బూనించి
దండిగ బండ్లను తర్లించి రపుడు
పడమటి ఝామున బండ్లును వేగ
కూడుక ముందర గొబ్బున వచ్చి
బసువన్నగుడి మెనక బండ్లు దిరచేరు
ఎసగంగ క్రమాకులు విస్తారముగను
ఎటు చూచినా చాలు ఏర్పరచి రంత
పట్టుగల కంబాలు పట్టించి రంత
పరిచేరు తెచ్చిన పండు వెదు రంత
విరివిగా యామీద వెదురు చాపలను
ముదముతో పరిపించి ముస్తీదు చేసి
మదిరాక్షులకు చాల మరుగులు కట్టిరి
పందిళ్లు ముస్తీదు ప్రజలు చేయించి
అందరు పచ్చిరి హరిగురువు కొలువుకు
ప్రజల సమ్మతించి పంపె పల్లికొండ
తేజముతో వల్లవ దివ్యగోపికలు
పాలవెల్లి గట్టను పందిళ్లు ఆయేనని
యలమితో చెప్పింపే యాదవ శ్రీలకు
బ్రాహ్మల బిలిపించి పరగ ముహూర్త
మడిగె
"బ్రహ్మండముగ మీరు బసువన్నను
వేడ
నేడుగురు వారమునుండి నిష్ఠతో మీరు
శివునిమీద ధ్యానాన సోమవారమునాడు
వనరంగ భోగాల వేడబోండి మీరు"
అని చెప్పి బ్రాహ్మలు అరిగే రందరును.

## వల్లవ కాంతలు బసవన్న వ్రతమునకు సిద్ధమగుట

ఘనమైన వల్లవుల కాంత లందరును
ఏనాళ్ళు వకప్రొద్దులు ఎలనాగ లుండిరి
చతుర్దశి నాడు శంభుని వేడ
అతివలు జలకంబు లాడి రంతంత
మగువలు తమురంత మజ్జన మాడి
వగపొదిన శుద్ధ వస్త్రాలు గట్టిరి
చిలుకవన్నె చీరె నిండు చిత్తరువు
నలువొప్ప సింహాద్రినాథి దా గట్టె
మన్నిని దేవులు మగువ పెట్టిరి
కరకంచు పట్టుచీరె కడు మెరసె
ఎరనూకసీతాంబ ఎలమితో కట్టె
వహిణి పట్టుచీరె బంగారు జరిది

వాసిగల నలనూకవనిత దా గట్టె
నందుల వన్నెచీరె నాతి దా గట్టె
కందువతో నూకాంబ కడు వేడ్క-
తోను
భవిరెలు కుంబెడ్లు పముజుల కమ్మలు
సరవితో ముత్యాల సరులు ధరియించి
బిళ్ళతీగెలు మంచి బిన్న సరులూను
కొల్లగా బంగారు గుండ్ల పేర్లూను
ముత్యాల కుచ్చులు ముఖమున నందరు
భక్తితో దిద్దిరి భస్మాంగములను
వారిజాక్షు లంతంత వైనవై నాన
పేరుపేరు వరుసల బసువన్న కపుడు
చక్కెరపానకం శనగల పందేరము
గ్రక్కున బంగారు కలశాల వుదకము
జగజ్యోతి చత్తులు సిద్దెల చమురు
గుగ్గిలం పుష్పాలు కోరతో పాలు
బంగారు పువ్వులు పాదకానుకలు
రంగుగా ముడుపులు రమణులు గట్టిరి
పాలబెల్లి వస్తువులు పట్టుచీరె దిండ్లు
నలినాక్షు లందరు నడిపించ సాగిరి
కస్తూరి గంధము గాజుగిన్నెలతో
వస్తువలు బట్టిరి వైనవై నాన
పంచవాద్యములు మించి మ్రోవంగ
మంచి ముహూర్తమున మగువలు
కదిలిరి
వల్లవులు తియమందుల వనిత లంద
చల్లని పడమటి ఝూము ప్రొద్దునను
పరగ నా వస్తువులు పట్టించుకోని
తేరు కదలినయట్లు దివ్య గోపికలు
బసువన్నను వేడ పయసమై వచ్చిరి
వసుధ కంపింప వైభవములాను
గోపకాంతలు బసువన్న గుడివద్ద
నిలిచిరి
శాపసమర్థులు జంగాలు వచ్చిరి
బ్రాహ్మలును భట్లు పదివేలు గూడిరి
గహ్వరమైనట్టి గానవిద్యల వారు
చుట్టుపట్టులవారు చూడవచ్చేరు
నట్టువభోగాల నాతు లాడేరు
గోపకాంతల నోము గొబ్బున జూత
మనుచ
సోపతులు గట్టుక చూడ వచ్చేరు
గరిమతో ఇరుగడల గ్రామాలవారు
తిరుమల పర్వతాలు పోదీర దనుచు
పర్వతాల మారని ప్రజలు వచ్చేరు
అంతట వల్లవుల అతివ లేవురును
సంతోషమున పాలవెల్లి చందువలు
కట్టిరి
గాంభీర్యమైనట్టి కామినీ మణులు
వరుసతో పాలవెల్లి వాడ లేర్పరచి
చెరుకులు చక్కెరాలు చెలగి గంగ
నురుగురులు
తరచుగా గట్టిరి తగ పనసపండ్లు
నిమ్మపండ్లును మంచి నిండు కురివేరు

ఎమ్మెగా గట్టేరు ఏర్పాటుగాను
కస్తూరిపిలెఖ గంగచాడ ఉల్లులు
పస్తువలు గట్టిరి వాడ లేర్పడగ
గేడగ పువ్వులు గన్నేరు బంతులు
పాదుకొని గట్టేరు పాలవెల్లి కంత
సంపెంగలును మంచి జాజి వూవులును
ఇంపైన మల్లెలు ఎలమి తామరలు
బొండుమల్లెలు మంచి పొగడపువ్వు
లును
దండలుగ గట్టిరి దట్టముగ
నంత
వాలాయముగ దెచ్చిన వస్తువలెల్ల
పాలవెల్లి కట్టిరి పట్టుకుచ్చులును
ముత్యాలు రత్నాలు ముదముతో
కెంపులు
హత్తుకొని పగడాలు అమరిన నీలాలు
గోమేధికంబులు గురుతైన పచ్చలు
రమణతో వైడూర్య పుష్యరాగాలు
మొగలు
ఎలమితో పాలవెల్లి నిండాను గట్టిరి
తెలివైన వస్తువలు దివ్యాంబరములు
అంత పాలవెల్లి ఆయత్తపరచి
వంతు కెక్కినచుట్టి వల్లమ్మ
కోడంట్లు
నిష్ఠతో పాఆవెల్లికి సెరి పట్టుబీరెలు
ద్రిష్టి దీయించిరి దివ్యసిరితోను

తెగువతో బోసిరి తెలివితో జగజ్యోతి
మగువలు జ్యోతియు మక్కువతోను
వైళంబె ముట్టించి వనజాక్షులంత
వేయిన్నేనూరు దివిటీలు వెలుగుచుండ
గను
నాగభూషణునకు నాల్గు దిక్కులను
మగ్గిలపు కణుకులు గొబ్బున వేసిరి
రాణింప వైరాలు రంపిల్లగాను
మతపతులు జంగాలు మరి దొడ్డ
యోగులు
కోటాన కోట్లుగా కూడి రచ్చటను
బ్రాహ్మలు భట్లును పదివేలు గూడి
గహ్వర విజయుండు కమలజహితుడు
గురిమీర జలరాశి గ్రుంకె నచ్చటను
హేరాళముగ దివిటీలు ఎక్కడెక్క
డను
పట్లపగలు పలెనె పట్టి రచ్చటను
నట్టువభోగాల నాతు లాడేరు
అప్పుడు ఖాణవిద్యలా గుబ్బుగాను
వొప్పుగా జేసిరి పుర్వి ంపింప
జబురు జంగులు మంచి
చంద్రజ్యోతులును
గుభగుభ తుపాకి గుంటిక్రోవులును
పెట్లు గోవులు మంచి పెద్దబాణాలు
అటు వేగ మ్రోవంగ యాదవశ్రీలు
ఆకాశబాణాలు అవని గంపింప

లీకతంబుగ చంద్రశేఖరు వద్ద వంతుగా పిన్న పెద్దలు వరుసతో నంత
వింత వై భోగముల హెచ్చుగా నపుడు పూజింప సాగిరి భూతేశు నపుడు

## సింహాద్రి సీత బసవన్నను పూజించుట

మదిరాక్షి సింహాద్రి మగువ సీతాంబ' పుప్పొడిబొట్టును పొందుగా దిద్ది
బసువన్న దగ్గరకు భక్తితో వచ్చి కనకపు కుప్పెలు కాలకంధరునికి
పూజింపసాగెను భూతేశు నపుడు గొనకొని కొమ్ముల గొబ్బున దొడిగి
బసువన్నపైనున్న పాతపూజంత బంగారు పక్కెర బసువదేవునికి
కుసుమగంధి యపుడు గొబ్బున దుడిచి పూనికతో దెచ్చి పుష్పాలపూజ
సంపంగినూనెతో సరగ బట్టించి దానవవై రికి తగ భక్తి చేసె
పంపాద్రి బసువన్న పై నిండ నలది ఆరగింపు నందికి అతి తుష్టిగాను
పొందుగా పట్టుచీరె పొలతియు వేగ పేరుపేర వస్తువులు పెట్టెను వేగ
నంచిపై తుడిచెను నాతి తానపుడు వారుబోసి సాంబ్రాణి వామాక్షి యిచ్చె
కుంకుమగంధము గోవజవ్యాజి తరళాక్షి సాష్టాంగ దండంబు బెట్టె
పొంకముగ బూసెను భూతేశ కపుడు బంగారుపళ్లెములో పంచవన్నెల ముగ్గు
అందముగా దెచ్చి అతినిష్ఠతోను రంగుగా తగ నిడి హస్తముల బూని
కదనాన మెత్తిరి కస్తూరి దండిగా అయిదు పళ్లెములలో హారతులు బట్టి
సొప్పుగా బసువన్నకు వొనరంగనుదుట వై నాన నివ్వాళి వరునతో బట్టెను

### మంగళహారతి

భక్తమందారునకు భావజుని రికిని భక్తితో పంపాద్రి బసువన్నకూ
శుక్తి హారునకు దిన్న భూతేశునకును జయమంగళం నిత్య శుభమంగళం ॥
భక్తితో నివ్వాళి ఇంతు లిచ్చేరు మంగళం త్రిపురారి మహనీయ
చాల మూర్తికిని

మంగళం ఖండేందుమౌళికిని
మంగళం కైలాస మహనీయమూర్తికిని
మంగళం పర్వతాల మల్లప్పకూ
జయమంగళ॥

గజచర్మధారునికి కాలకంధరునకు
సిరికీర్తివంతునకు శ్రీహరునకూ
సరవితో నివ్వాళి సభియ లిత్తురు గూడి
పరిపూర్తి పంపాద్రి బసువన్నకూ॥
జయమంగళం॥

దేవాదిదేవునికి దీనమందారునికి
శివలోకపతియైన శంకరునకూ॥
వేవేగనివ్వాళి వెలదులిత్తురుగూడి
భావింప వంపాద్రి బసువన్నకూ
జయమంగళం॥

కైలాస వాసునకు—ఖండేందుమౌళికిని
మహిలోన వీరమాహేశునకును॥
వైనాననివ్వాళి వామాంకులిచ్చేరు
బహుమేటి పంపాద్రి బసువన్నకూ
జయమంగళం॥

అనియిట్లు సింహాద్రి అరుధాంగలక్ష్మి
గొనకొని నివ్వాళి గొబ్బున నిచ్చె
పాలునెయ్యి పంచదార పానకం గరిపి
తాళ్మితో బసువన్నకు తగనిష్ఠ బట్టెను.
అరుధి తనునోము అర్పణము చేసెను.

## యరనూక సీత బసవన్నను పూజించుట

పేరుపేర చెల్లెండ్ల పిలిచిసెలవిచ్చె.
మరివేగ యరనూక మగువ తా నపుడు
చేరి బసువన్న పూజ చేయంగసాగె
తాదెచ్చిన వస్తువులు తగనిష్ఠతోను
ఆ దేవదేవునికి అర్పణము జేసి

బంగారు పువ్వులు పదివేల మాడలు
పొంగుచు పాదార్చన పట్టించి వేగ
నెలకొని వారు బోసి నివ్వాళియిచ్చె
బలువైన రత్నాలు పల్యాణ బోసి
పాలించి మంగళార్తులు పాడుమ వేగ

### మంగళహారతి

''గిరిభేది జనకునకు గిరిశృంగ
నిలయునకు
గిరిధరా పరమాత్మ ఖేచరునకు॥

అరయంగ నివ్వాళి అయిదుమంది
పాడెదరు
పరగంగ పంపాద్రి బసువన్నకు॥
జయమంగళం నిత్యశుభ మంగళం

కుటిలసంహరునకు ఘోరాజమౌళిని
మటుమాయ మైనట్టి మల్లప్పకూ॥
అటు వేగ నివ్వాళి అయిదువలు బట్టేరు
పటుతరం బైనట్టి బసువన్నకూ
॥జయమంగళం॥

త్రిపురసంహరునకు దీనమందారునికి
జపతప యోగైన శంకరునకూ॥
కృపతోను నివ్వాళి కొమ్మలిత్తురు చాల
పాపసంహరునకు బసువన్నకూ
॥జయమంగళం॥

సంగరాధారునకు సకలలోకేశునకు
ఉరగభూషణునకును ఉర్వీశుకూ॥
మెరుపడి నివ్వాళి మీనాళు లిచ్చేరు
పరమాత్ముడైనట్టి బసువన్నకూ
॥జయమంగళం॥

అని ముట్లు యరనూక హారతులు బట్టి
తననోము అర్పితము తగ నిష్ఠతోను
పాలు నెయ్యి బసువన్నకు పట్టి తా
వేగ
తాల్మితో సాష్టాంగ దండంబుల నిడి
కడువేగ వరిశించె కాంత యరనూక

## నలనూక సీత బసవన్నను పూజించుట

అటువెనుక నలనూక అతివేడ్కతోను
పటుతరముగ వచ్చె బసువనను వేడ
నీలకంఠుని పూజ నిష్ఠతో జేసి
వాలాయముగ దేవునికి వస్తువల నెల్ల
ఆరూఢి బసువనకు అర్పితము చేసి
పరగంగ క్రెంపులు ప్రళ్యాళ్ళు బోసి
అవనిపైనను నిలచి హారతులు పాడె
నివ్వాళి ఇచ్చెను నిలచి నలనూక

మంగళహారతి

"నీరజజూహనకు నిగమగోచరునకు
మారట శంభునకు మల్లప్పకూ॥
తిరముగా నివ్వాళి తెలివితో బట్టేరు
పరమాత్ముడైనట్టి బసువన్నకూ
॥జయమంగళం॥

కలకంఠి చంటిలో గ్రక్కున బలికిన
పులిశాలు గప్పిన భూతేశకూ॥
నెలకోని నివ్వాళి నేర్పుతో బట్టేరు
పాలతోచముడైన బసువన్నకూ
॥జయమంగళం॥

పుక్కిటి నీళ్లను పూజలు వడసిన
ముక్కంటి త్రిశూల మూర్తికిని
మక్కువతో నివ్వాళి మధిరాక్షు
లిచ్చేరు
పక్కారా తేజైన బసువన్నకూ॥
జయమంగళం॥"

నలనూక ఈ విధమున నందికి వేగ
అలరంగ తన నోము అర్పితము చేసి

దండంబు తగబెట్టి తన నోము ప్రతము చెల్లించెను పామాక్షి వేగ
అర్పించె నిండు వేడుకలతో నించె యిరుగడల.

## పెద్దమ్మ వరుస క్రమమున బసవన్నను పూజించుటకు నిరాకరించుట

అప్పుడు సింహాద్రి అతివ సీతమ్మ నేర్మితో నూకాంబ నిలచి యిటనియె
ఒప్పుగా పెద్దమ్మను ఒనరంగ పిలిచి "ఆక్కరో వో యక్క అప్ప
"గాంభీర్యము గలిగిన కాంతాశిరోమణి పెద్దమ్మ
శంభుని నోము" మని చెప్పినంతటను ఇప్పుడు నను బిలిచి యిస్తివి సెలవు
అప్పతో బలికెను అరుధాంగ లక్ష్మి వన్నెగా పిన్న పెద్ద వరుస ఎరుగకుంటె
"ఓయక్క వినవమ్మ! ఒక విన్నవారేమందురు వేర్రిబుద్ధిగాక
విన్నపంబు ఏదొక్క ప్రయోజనం ఎరుగకుండినను
పాయక నను బిలిచి బసవనను కాదని బుద్ధిచెప్ప కర్తలు మీరు
వేడుమని మీరు నోమి చాలించిన మీదట నేను
ఇయ్యెడ ఆనతి ఇస్తివి నీవు ఆరూఢి నోమేను ఆనతీయవమ్మ!"
పోణిమిగ నీవు చెప్పిన బుద్ధిప్రకారము అనుచు పోలురాజుదేవి ఆడు మాటలకు
ఆలాగె వేడేము అక్కరో వినుమ! వనజాక్షి పెద్దమ్మ వరుసతో బలికె
పోలురాజు నూకాంబ పొందుగా నిపుడు "చెల్లెల వినవమ్మ! చెప్పెద నీకు
బసువన్నను వేడ పరగ ఆనతిమ్ము ఎలమి సంతానము ఎవ్వరెవ్వరికి
అసురసంహారుని అడుగపలె మనము ఇచ్చినాడు సంతాసము ఈశ్వరుడు
ఈశ్వరుడు చెల్లెండ్లకు ఇచ్చిన వరము మీకు
వాసిగా జూడవలె ఓ యక్క వినుమ! నిశ్చలంబుగ నేడు నీలకంఠునికి
పెద్దమ్మ మాటలకు ప్రియముతో అడుగవలెను వరము ఆలస్యమైన
నపుడు కడుశీఘ్ర నీనోము గ్రక్కున చూపించి
మదినాక్షి పోలురాజుమగువ సిరిద్వేషికి కడకు పరిణించవే కాంతరో నీవు"
చెలగి బసువనను వేడ సెలవిచ్చె నంత

## పోలురాజు సిరిదేవి బసవన్నను పూజించుట

అలరంగ పెద్దమ్మ ఆడు మాటలకు
పోలురాజునూకాంబ పొలతి నిజరాణి
అతివేగ పాదార్చన చేసి
భక్తితో పూజించె ప్రమదాద్యురాలు
పేరుపేర వస్తుపులు ప్రియము
తోడుతను
సరగ బసువన్నకు సమర్పణము చేసి
వారుబోసి సాంబ్రాణి వామాక్షి యిచ్చె
మురియుచు పల్యాణ ముత్యాలు బోసి
ఇద్దరిద్దరు జోకతో ఎలమి నూకాంబ
పాడుచు నివ్వాళి బసువన్న కపుడు
ఆ మహేశ్వరునకు అటు మంగళార్తులు
బహువిధముల బాడె భామ నూకాంబ

### మంగళహారతి

"శంకరుడు ఎక్కేటి చెలగి నిత్యం
బుగా
రంకెవేసెడి బసవ రాయునికిని :
పొంకముగ నివ్వాళి భూతేశు కిచ్చేరు
పంకజాముఖు లెల్ల బసువన్నకూ
॥ జయమంగళం ॥
మేక పెంటికలోను మెచ్చి తన
రూపమును
చేకొని వెలసిన శంభునకును :
జోకతో నివ్వాళి సొంపుతో బట్టేరు
ప్రాకటం బైనట్టి బసువన్నకూ
॥ జయ మంగళం ॥
మెచ్చి ప్రమథులకును మేలుగా
వరములు
ఇచ్చి రక్షించిన ఈశ్వరునకూ :
పొచ్చుగా నివ్వాళి ఎలనాగ లిచ్చేరు
పక్షిగాచినయట్టి బసువన్నకూ
॥ జయమంగళం ॥
అసురసంహరునకు అంగజవైరునకు
ఎనయంగ మాపాలి ఈశ్వరునకు
పొసగంగ నివ్వాళి పూబోణు లిచ్చేరు
పశువులకు రాజైన బసువన్నకూ
॥ జయమంగళం ॥

పోలురాజునిజరాణి పొలతి నూకాంబ
ఈలాగు నోమెను ఇంత వేడుకతో
చాలించి తన వ్రతము సమర్పణము
చేసి
నిలిచె వావారిలో నెలతలు తాము
అప్పలా చెల్లెండ్లు అలరంగ నలుగురు
ఒప్పించి వ్రతములు ఒనర చెల్లించి
నిండు వేడుకతోను నిలిచె నిరుగడల.

## చివరకు పెద్దమ్మ బసవన్నను పూజించుట

చండతేజుని వేడ చెలగి పెద్దమ్మ
అటు వేగ వచ్చెను అష్టభోగముల
నిటలాక్షుని పూజ నేర్మితో జేసె
జగదేక మౌళికిని జలకంబు చేసి
శ్రీగంధ జవ్వాజి చెలగి కస్తూరి
నాగధరునికి పూజ నాతి పెద్దమ్మ
కుందన తొడుములు గుజ్జారి గంటలు
నందికి ధరియించె నాతి పెద్దమ్మ
నవరత్న భూషణాలు నందిదేవునికి
సవరించె పెద్దమ్మ సామాగ్రిగాను
జాజులు మల్లెలు సంపెంగ కలువలు
పూజ తా చేసెను పొలతి పెద్దమ్మ
బంగారు పువ్వులు పాదాల మీద
రంగుగా మాడలు రాశిగా పోసి
తెచ్చిన వస్తువలు తేనరిటిపండ్లు
పుచ్చుకొని వడ్డించె సంపూర్తిగాను
హస్తాలు మొగిడ్చి అతిభక్తి నిలిచి
ప్రస్తుతి చేసెను బసువన్న నపుడు
"శివ భక్తముందార : శ్రీశైలవాస :
గవిరీ మనోహర : గాంభీర్య ధీర :
కనక కుండలాభరణ : కాలప్రమాణ :
ఫణిరాజధర వర్ణ : బహురూపకర్ణ :
కమ్మవిల్తుని సంహార : గజ చర్మ
ధరుడ :
నిమ్మహత్వము మెచ్చితిని నీటు ప్రతాప :
గణనాథుని తండ్రి : గంగప్రాణేశ :
పుణుక చేతను బూని బొజ్జ పరమేశ :
ప్రమథుల బ్రోచితివి పన్నగ కైలాస :
కుముదమిత్ర ధర : గుణప్రకాశ :
కొండ విల్లుగ బట్టి కోటి రాక్షసుల
చెండివై చిన యట్టి చంద్రశేఖరుడ :
పురహరుడా నిన్ను పొందుగా నిత్యంబు
పరగంగ పంపాద్రి బసువన్న యనుచు
కలియుగము వారెల్ల కరకంఠకుండ :
పొలుపొంద వెయినోళ్ళ పొగిడేరు
నిన్ను
తిలకుండ : మాపాలి దేవదేవుండ :
కలమి సంపదలును గజతురంగములు
అలరంగ నిమ్ము నిన్నడిగిన వరము
గొడ్రాళ్ళు నీనోము కొంచక నోమితే
బిడ్డల నిత్తువని పేరు వడసితివి
పెద్దలు నీనోము పేర్కొని నోమితే
పొదుకొని ధనధాన్య భాగ్యంబు నిత్తువు
అటుగమక నీనోము అమ్ముటరపడి నేను
పట్టితి నివ్రతము బసువన్న వినుము :
పరమాత్మ : మామీద భక్తి వుంచు
నీవు"
అరయంగ తన నోము అర్పణయొనర్చు
ఈలాగు పెద్దమ్మ ఎంతయు నేర్మి
కాలరుద్రుని వేడె కరుణించ వలయు

పళ్ళెంబులోపల వగడాలు బోసి
ఎలయంగ బసువన్న ఎదట నిలుచుండి
మదనసంహరునికి మంగళా ర్తులును
బహువిధముల బాడిరి భామలందరును

## మంగళహారతి

"సిరితొండభక్తునికి చెలగి వరమిచ్చియు
గరిమతో మెచ్చిన కరకంఠుకూ
ఇరువంద నివ్వాళి ఎలమితో బట్టేరు
ప్రజలెల్ల మెచ్చంగ బసువన్నకూ
॥జయమంగళం॥॥
మెచ్చి ప్రమథులకును మేలుగా వరములు
ఇచ్చి బ్రోచిన యట్టి ఈశ్వరునకూ
రక్షించు మనుచును రమణులు పాడేరు
పక్షముగల యట్టి బసువన్నకూ
॥జయమంగళం॥
మెచ్చితివి రాళ్లను మేరగా నిత్యంబు
మెచ్చితివి నీళ్లను మెప్పుగానూ
నోచిన నోములకు ఉత్తమాశ్రీలను
కాచి రక్షించవే కరకంఠుడా
॥జయమంగళం॥
వింట పురములు ద్రుంచి విఖ్యాతికెక్కిన
కంటి పూజలు గొన్న కరకంఠుకూ
వంటెరిగి నివ్వాళి వామాంకు లిచ్చేరు
పటుతరంబైనట్టి బసువన్నకూ ॥
జయమంగళం ॥
అరుదైన ముగ్గురు అఖిల ప్రమథాదులు
ఇరువుగా నీయందు ఇముడుకొనిరి
తగమీర మామీద దయగలిగి రక్షించు
పరాకు సేయక బసువదేవా
॥జయమంగళం॥

## బసవన్న పెద్దమ్మ పూజను తిరస్కరించుట

[illegible]
ప్రియముతోడుతను
[illegible] బసువనకు హారతులు పాడి
సెగడి వాసంబుల నివ్వాళి పట్టంగ
పగవానివలెను పరముఖ మాయె
కువ్వారము చేసెను కూర్మితో స్వామి
వేవేగ బసువనకు వెలది పెద్దమ్మ
ధూప నైవేద్యములు తురుతుగా
బట్టంగ

పాపసంహారుండు పరముఖమాయె
పాళు నెయ్యి పెరుగు బసువన్నకు
పట్టగ
కాలకంధరుండు కన్నుల్లు మూసె ;
బసువన్న పంపక్షము పణతి పెద్దమ్మ

ఎసగంగ ఈరీతి అతివేగ చేయ
అవి చూచి పెద్దమ్మ అటు చిన్నబోయె
వేవేగ మనసులో విచారముచేత
చెరవక దేవుడవి వెనకముందు చూడక
దూరసాగెను తనకు తోచినరీతి

## పెద్దమ్మ బసవన్నను దూషిట

"అయ్యయ్యో బసువన్న ! ఆత్మందు
నిన్ను
శాయరాని భక్తి చేస్తిని నీకు
వయ్యన వావల్ల వోక్షమేమి వుండె ?
దయవుంచక నావతము తప్పు
పట్టితివి
వలపక్షము చేస్తివి వయ్యన నీవు
చలముకొని బస్తువన్న చెల్లంబొ
వినుమ
నమ్మితి బసువన్న నమ్మితి నిన్ను
నమ్మనందులకు శివుడ నట్టేట పుట్టి
ముంచివట్లాయెగదె మొక్కిన ఫలము
పంచాక్షరి నేను నీపాదములు నమ్మి
వోక్షపట్టి తన నోము వల్లనందుకును
రచ్చదోక్కి రెండాడి రాగాను వింటివే
బతితో చలపక్షము పంచిపెట్టగను
కంతుసంహారుడ కనికరంబె చెప్పవే ?
ఏ సామిదమ మరహరకరము చేస్తివి
పాళిల్లో పక్షము పలికితివె బసువన్న

ఇంతైన దయలేదు ఈశ మందార !
కొంతైన దయలేదు ఘోర రుద్రేశ
భావింప తన నోముఫలము
మెచ్చపైతివి
ఆవుపాళి మాటలు ఆడంగ వింటివో
కూడేటి పెండ్లిండ్లు కూడకుండ చేస్తినో
తోడికోడండ్ల బిడ్డల దొరియ జూచితినో
పరగ తా జేసిన పాప మేముండెను
ఏరాలి బిడ్డల ఎడమగా జూచితినో
పరగ తా జేసిన పాప మేముండెను
చేర బిలిచి బాలల చెక్కిళ్లు గొట్టితినో
వూరికే తనవల్ల వోక్షమేమి వుండె
ఆడేటి బాలల అదలించితినట్లైన
తోడబుట్టుకమిది ఆన తోస్తినపె
బసువన్న
ఏమి పాపము జేస్తి ఇందు శంకరుడ
నోరెర్రగని బాలలు నూతికట్టనుండ
పరగ తా తియ్యని పాపాన పోతినే
సంధెభిక్షము గడిపితినొ సంపదలచేత

బంధువరుస ఎరుగని పాపాత్మురాలనో
వృషభధ్వజ నావల్ల వ్రత మేమితప్పె
పశుపతివాహనా పార్వతిప్రియుడా
గోనెల వి తనాలు కూటికొలుచుకు దెచ్చి
అన్ని అంగట బెట్టి అమ్మంగ వింటివే
బసువన్న నీకు మేము పగవారమటవే
ఎసగంగ తననోము ఏల వప్పవై తివి
వరమడుగ వ స్తిని పలపక్షము చే స్తివి
గురువు దై వంబును గురుతెరుగనై తినే
నీకేమి తప్పుచే స్తి నీలకంఠుడ వినుమ
ప్రాకటంబుగ వినుమ ఫాలలోచనుడా
బసువన్న నామీద భ క్తి వుంచవై తివి
పశువులలో బాలల పలుకరించనై తినే
ఆడి రెండాడను ఆచారము తప్పము
తొడిబడ నావల్ల దోషమేమి చెప్పుమా
ఎవ్వరై నాగాని ఎండనుండిన వారిని
నీడకు బిలిచేది నీవెరుగవా బసువన్న
తనవల్ల వ్రతము ఏ తావున దప్పె
గొనకొని బసువన్న గొబ్బున జెపుమా
కర్మములు ఇంతై న కలియకుండాను
దానములుచే స్తి సంతానంబుకొరకు
చీమలకు చిమ్మిలి శ్రీపిప్పిలో బెట్టితి
పాములకును పాలు పగ బోయి స్తి
నండికి నానుబాలు నయమొప్ప బెట్టితి
పొందుగా నిట్టికి పుల్లఖండములు
బెట్టితి

ఎన్నియో దానాలు ఈశ్వరా చేస్తిని
నన్ను దయజూడవు నాపాలి తండ్రి
బాలల కొరకును పంపొద్రిదేవ
పాలపండ్ల గంపలు పరగ
చూరవిడిచితిని
చాల దానములు సంతానము కొరకు
కలుగనాడిన ఘనులకై చూరవిడిచితి
సమ్మతిగాను సంతానముకొరకు
కుమ్మరావంబులు కొని చూరవిడి స్తి
ఆమట ఆమటకు అన్నసత్రాలు
వేమారు బెట్టి స్తి ఈవరదనుక
పాలసత్రాలను బాలలకు బెట్టి స్తి
యనయంగ బెట్టిస్తి అన్నసత్రాలు
మిట్టను గుళ్లు కట్టి స్తి మేలొప్ప
చెరువులు
ఘట్టిగా త్రవ్వి స్తి పల్లాలతాను
పెంటిరావుల పోతురావుల పెండ్లిండ్లు
చే స్తిని
కంటకపు దేవుడా కరుణ వుంచవై తివి
పెండ్లిండ్లు చే స్తిని పేదబ్రాహ్మలకు
వన్నెగా చేయిస్తి వడుగు లనేకము
సన్నుతిగా మరియు సర్వేశ్వరునకు
పుత్రులకొరకు నేను భూదానము చేస్తి
వస్త్రదానము చే స్తి వరుస తోడుతను
గోవుల దానము చే స్తి కొదువ లేకుండ
ధన కనక వస్తువులు దానము ఆనేక

వనములు వేయిస్తి వాడికె భావులు
ఘట్టిగా కట్టిస్తి కాలకంధర నీకు
పాటించి నామీద భక్తి లేదాయె
సరవితో చేయిస్తి సంతానముకు గాను
పరోపకారమును పరగ చేయిస్తిని
నోములన్ని నోమితి ఈశ్వరుడ నీకు
చెన్నుమీరగ దయ శివుడ లేదాయ
నోములు నోమితా ఉత్తమాగుణముల
వేములు వేస్తినచె వినవె బసువన్న:
నోమిన నోములు వేముల పాలాయె
వేముల ఫలమంది విరిగెను నేడు
ఫలములేని నోము పట్ట నేమిటి కని
నీలకంఠుడ: నేను నీనోము నోమితే
వొక దయ చూడవైతివి వో బసువన్న
ప్రకట మందారుడవు బసుపన్న నీవు
అందరి దయచూడు అయ్య బసువన్న:
చయ్యన బసువన్న చెలగియు నీవు
మయ్యన బసువన్న వలపక్షము చేస్తివి
కపటముంచితివి గారవించవైలివి
సొంపుతో అందర్ని చూస్తనే వుంటివి
ఇప్పుడు నామీద ఎరపరికము చేస్తివి
చెప్పవే ఏమైన చేసుంటినైన
దిప్పిడి ఉపవాసము ఉంటిగదె
బసువన్న
తనగుడువ పిన్నలు తనగుడువ
పెద్దలు

వనర వారు చేసిన వ్రతము మెచ్చితివి
నీకునేజేసిన నేరమేమి చెపుమ
చేకొని దుఃఖంబు చేస్తివి తనకు
తెగువతో ముక్కంటిదేవుడని చూడక
దీకొని పెద్దమ్మ తిట్టంగసాగె
కోపముచేతను గొబ్బున పెద్దమ్మ
దీవించి బసువన్నను తిట్టంగసాగె
గురుమీరగ జగతి గురువని నిన్ను
వరమడుగ వస్తిగదె వో బసవన్న
చూపులో రెండుచూపులు చూస్తివి నీవు
పాపాత్ముడవుగదే బసువన్న నీవు:
నా సాటివారెల్ల నిన్ను పూజించ
యాసాల బొర్లక వినవె బసువన్న
పోషించి నీకు నేను పూజసేయగను
రోషము వచ్చెనచే రుద్రుడా నీకు
బసువన్న నీకు చేసిన ప్రార్థన యిట్లు
దేశములో జగడపు తిట్లాయె నటవె
ఎంతచేసిన నీకు వినవె బసువన్న:
పంతమా నామీద భక్తి లేదాయె:
నీళ్ళజేసిన పూజ నీలకంఠుండ:
నిప్పుల పూజాయె నీకు బసువన్న
సమ్మతి జేసిన జంకంబు నీకు
అమ్మలై తాకెనే అన్యంపు దైవమ:
సత్తుగా పూసిన శ్రీగంధము జవాజి
జొత్తులై తోచెనే దోషపు దేవుడ:
తాల్మితో నీకు నే ధరియించిన సొమ్ములు

పాటించి పెంజరపాము లాయెనటవె :
అతిరసాలు నీకు ఆరగింపు పెట్టితేను
మతిదప్పిపొట్టలోన మంటలాయె
నటవె:
నిలచి నీకు నేను నివ్వాళు లీయ
మళ్ళితివి కంటికి మంటాయె నటవె :
తరచుగా ఇచ్చిన దూపదీపంబు లన్ని
పొరయంగ దుమ్ముల పొగలాయె
నటవె:
బసువన్న పాలు నెయ్యి పట్టితే నేను
పసనాభి నూనెగా వల్లక బోతివి :
నీవు పండ్లు వల్లనందుకు నేకు
బసువన్న
అరయంగ జైనరాయి అగుచెరుగనైతి
నీవు నిలిచినతావు నిధియని వుంటి
ఆవులు చేరనిదొడ్డి అవుత నేనెరుగ
నీ పాదాలు నాలుగు వేదాలని వుంటి
ముదముతో అరిటిమొద్దుల చందమగు
చెరుగ
దేవుడవయితేను తిరిగి బసువన్న
వేవేగ నాసేవ వేగ గైకొందువు
బసువన్నవు గావు పరగ ఎద్దువుగాని
వొడలెల్ల లింగాలు వో బసువన్న
గడుసైన రాళ్ళవుట కానలేనయితి
త్రిశూలము కన్నుగల దేవుడని వుంటి
పాషాణమేకాక బసువన్న వినవె

దవ్వులవారెల్ల ధాతవని నిన్ను
ఎవ్వరైన వచ్చినవారు వెర్రులుగాక
కువ్వారపు దేవుడై కొలువ పాపంబు
సర్వేశ్వరుఁనీకు ఎక్కడి సత్యంబువున్న
పుర్వీశుఁనానోము వొప్పకపోతివి
కసువు దింటివి గాంగ కరుణించ
వైతివి
బసువన్న నీవు నాపాల లేవైతివి
వద్దికతో నిన్ను నే వరమడుగ వస్తి
ఎద్దురూపము గాంగ ఎరుగలేనైతి
ఆముకొని పూజకు హరుడవు గావు
దిమ్మరి పశువువై తిరుగనేగాని
కొందరిని ఒకచూపు కొందరి
నొకచూపు
ఎందుకు చూస్తివి ఏమందు నిన్ను
ముదముతో నీకు నేను మ్రొక్కిన
మ్రొక్కులు
కొదువ చేస్తివిగదె కుచ్చితపు దేవుడ :
నీకు నే నోమిన నోము లెల్లాను
కాకులకుగాని నెమ్ముల కథలాయె
నటవె
పొసగంగ నేను చేసిన పూజెల్ల నేడు
బసువన్న బూరుగ ఫలమౌట ఎరుగ
సాటివారి లోపల సంతానముకొరకు
మాటికి దుఃఖాన మందలించ చేస్తివి
ఘట్టిగా నాసాటి ఫని పెంచే చారిలో

కట్టడిదై వమా ఖర్మము గట్టుకొంటివి
ఎత్తిపెంచే వారిలో యాకార జేస్తివి
గుత్తకొని నానోము కొదువచేస్తివి
నీవు
వాలాయముగ కాశియాత్ర పోయేది
లెస్స
బాలింతల జూచి భ్రాంతిపడ చేస్తివి
వన్నెగా నాసొటి వారి లోపలను
చిన్నబోతే నీకు సంతోష మటవె
ఎవ్వరెవ్వరికి తొల్లి ఇయ్యవా వరము
గువ్వను రక్షించిన గుణ మింతెగాక
చిన్నవాని సాగ సిరియాళుని మెచ్చవ :
కన్నప్పను మెచ్చవా రాళ్ళరువ్వినవాని:
పిడికెడు వంటకానకు ప్రధివెల్ల ఎరుగ
అడిగిన పరమియ్యవా అలనాడు
పొదిలెలో
చేకొని ఏపాటి చేస్తే మేలిస్తివి
రోకట గొట్టంగ రోషము లేదాయె
ఎక్కుపగ దోషము ఏల లేదాయె
పుక్కిట నీళ్ళు నీకు పూజసేయగను:
జాగుసేయక అన్నము సరగ భోం
చెయ్యగానూ
జాగిలాన్ని గొట్టి సమయింతు ననగ
ఇందుకని వస్తివి యిస్తివి వరము
కందువతొ ఇటువంటి కానిమాటలు
కన్నా

అయ్యయ్యో బసపన్న ఆడంగ వింటివె
వయ్యన నానోము వల్లనందుకును
దుఃఖాన అనియేక దూరితినిగాక
ఇక్కడ నీవు పరము ఇయ్యకపోతేను
దిక్కు ఎక్కడ వక దేవుడైనాను
లేకపోవునుగాన లెస్సాయె గనుక :"
ఈలాగు పెద్దమ్మ అనియేక దూరి
చాలించి అనియేక సంతోషము దప్పి
దూరెను బసువన్నను దివ్వలు
మలిపించి
వరుసతో తలుపులు వడి ముద్దరించి
అతివేగ పెద్దమ్మ అప్పుడు తర్లె
తప్పక శివుని దూరి తరుణి పెద్దమ్మ
అందరు చూడంగ అతినిష్ఠతోను
కొందరు చూడంగ గొబ్బున నపుడు
గుడివెళ్ళి వచ్చెను కోపంబుతోను
బెడిదంపు మాటలు పెద్దమ్మ అపుడు
చిన్నబోయి తనలోను చింతించుకొనుచు
"నాతులార చూస్తికదే నా
నోముఫలము
ఎంతలేదిటువంటి దేవుండ్లు వరమిస్తె
పాలుపడి తిరుమల పర్వతాలెల్ల
భూలోకమువాలెల్ల పోనేమి వుండె"
అనుచును పెద్దమ్మ అందరిగూడి
తన మనసులో యాకళం
తంపోసుకొనుచు

వచ్చి దివాణమువాకిట నిలిచి
మచ్చికతో వదినమరదండ్లు పిలిచి
ఇరువంశముల వారి యిండ్లకు బంపె
ఆరూఢిగా వారు అప్పచెల్లెండ్లు
మరి వేగ శివలింగ మండపాన నిలిచి
పల్లవ్ల కాంతలు పరుసతో నంత
చెలువొప్ప కదిలిరి సఖియలు వేగ
హంసనడుపుల సతులు అందరు
నపుడు
క్రమమొప్పనిలిచిరి కాంతలు వేగ
సేవలు చాలించిరి సతులు తమరూను
రోషమందారుని అప్పుడు కొలిచి
మలయజగంధులు మరి వేగ నంత
పొలతులు దండి వక్క-ప్రొద్దులు
తమరు
విడువవలె ననుచును వెలది పెద్దమ్మ
అడిగిన వారై దుగు రప్పచెల్లెండ్లు
అడిగిన వారితో నపుడు పెద్దమ్మ
ఆడెను వకమాట అందరినిగూడి
"వినరమ్మ చెప్పేను వివరంబుగాను
అనువుగా మీనోము శివునికి
అర్పితమాయె
ఒప్పుగా మీనోములు శివుడు ఒప్పినాడు
ఒప్పినందుకు మీరు ఒక్క-ప్రొద్దులు
చేయుడీ
సంతోషము చేసినాడు సర్వేశ్వరుండు
ఇంతులార మీరు ఇందరిలోను
పాపపు దేవుడు విచారము పాలుజేసి
ఈపట్ల చేసినాడు ఈశ్వరుడు తనకు
అటుగనక మీతోను ఆనతిచ్చెదను
నెట్టణముగా నేనున్న వక్క-ప్రొద్దు
వూరికే చేయరాదు వో యప్పల్లార
సరవితో జంగాల చాల పిలిపించి
చేయవలసి యున్నది చెలులార మీరు
చేయమ్మ వక్క-ప్రొద్దులు నే
చెప్పినట్లు"
మదిరాక్షి పెద్దమ్మ మాటలువిని యంత
వదలక శివునికున్న వక్క-ప్రొద్దులు
విడిచిరి

## పెద్దమ్మ జంగములను సంతర్పణకు పిలిపించుట

ఎలనాగ పెద్దమ్మ ఏర్పాటుగాను
పిలిపించె దాదుల ప్రియముతో నంత
కలకంఠి పిలిపించె గ్రక్కున వారి
"అంగనామణులార అతివేగ బోయి
జంగాల తోడుకొని చయ్యన రారె"
దాసులుళంతట తగు వేడ్క-బోయి

ప్రమథులు బిలిచిరి భక్తితోడుతను
అటువేగ పెద్దమ్మ ఆనతిని బోయి
మఠపతుల బిలుచుకొని చురి
వేగవచ్చిరి
పంకజాక్షుల బిలిచి పయనమై వచ్చిరి
శంఖులు పూరించుచు జంగాలు
వచ్చిరి
శంకరుని దలచుచు జంగాలు వచ్చిరి
ఓంకారనాదముల పడియలు వచ్చిరి
కరస్థలాన లింగాలు కాయమందు
రుద్రాక్షలు
పరమాత్ములైనట్టి భక్తులువచ్చేరు
జడజడన పదివేలు చంద్రకాంతి
లింగాలు
వడియలు వచ్చేరు వప్పు మీరగను
వురువున బంగారు వురుసజ్జ
లింగాలవారు
కరుణతో నందుల ఘంటలవారు
గరిమతో లాఘాపు కన్ను భూతాలవారు
ఘోరణ్యములవారు కూడి రనియేక
నీటుతో తమతమ నిష్ఠలతోను
పాటించి వచ్చిరి ప్రమథ గణములును
ఎంద సీడ కన్ను ఎరుగని భోగులు
కుండలాల జంగాలు కూడి రనియేక
జంగాలు గూడిరి సరగున నంత
యోగితమైనట్టి అనియేక జంగాలు
శివునికి గలిగిన శివభక్తిపరులు
గరిమతో పులిశాలు కప్పినవారు
మఠపతులు జంగాలు మరి
దొడ్డయోగులు
కోటానుకోటులు కూడి రనియేక
బహువిధములవారు పదివేలు గూడి
రహిమించు వల్లవుల రాచలోగిళ్లు
చొచ్చిరి
నలినాక్షి పెద్దమ్మనగరికి వచ్చిరి.
పలికిబొంకని యట్టి పరమాత్ములాను
తిలకించి పెద్దమ్మ తెగువతోడుతను
చెలియ తా వారుబోసి శివభక్తిపరులను
పదిలమైన పెండ్లిచవిక బయటను
నిలిపి
దాదులు పెద్దమ్మకు తగ విన్నవించిరి.

## పెద్దమ్మ జంగములను భక్తితో పూజించుట

ఆవేళ పెద్దమ్మ అతిభక్తితోను
శివలింగమండపానకు తాను సెలవిచ్చె
శాపానసమర్థులు జంగాలు వచ్చిరి
కృపతోను లక్కసిరి కూటాలనడుమ
భూరించిరి శంఖులు భూతేశు దలచి
ఆరూఢి పెద్దమ్మ అడ్డతెరమరుగున

వారుబోసి సాంబ్రాణి వరుస దా బట్టె
మగువ పెద్దమ్మ తన మందిరములోను
తెగువతో అందరు దేవండ్ల మారని
సాష్టాంగ దండంబు సరగ దా బెట్టె
నిష్ఠతో శివునికి నిజభక్తురాలు
శుభమున దీవించిరి సొంపు తోడుతను
విభూతిపండ్లు రెండు వెలది పెద్దమ్మకు
అడ్డతెర మరుగుకే అంపి రందరును
అడ్డతెర మరుగునుండి అందుకొనె
సపుడు

తానున్న కూటములోకి తా కొంచువచ్చి
పన్నుగా జంగాల భక్తితో నపుడు
వన్నెగా జంగాల పంచనార్థితోను
కూర్చుండమనె జంగాల కూటాల
నడుమ

కూర్చుండమనెను గురువులనపుడు
ఎంతయు భక్తితో అతివేగ పెద్దమ్మ
సంతత పుణ్యులు జంగాల కెల్ల
బంతిగా కూర్చున్న ప్రమథులకెల్ల
సంతోషమున ఇచ్చె జడమాడలూను
పొంగుచు పెద్దమ్మ భూమిసంచారులకు
లింగవస్త్రము లిచ్చె లీలతోడుతను
భావింప శివునికి ప్రమదాదురాలు
శివార్పనము లిచ్చె చెలగి దానములు

ఈరీతి దానములు ఎన్నియో చేసె
నారీమణి అరిటాకు నై తెలు తెప్పించి
అయ్యగారి ముంచర అరిటాకు లిడియు
పయ్యన అన్నము పడ్డించ సాగిరి
అతిరసావకులు ఆనవాల పాయసాలు
సుష్టుగా అన్నము పడ్డించి రపుడు
పప్పును నెయ్యియు పరిషించు
కూరలు

వప్పుగా అయ్యగారికి వడ్డించి రపుడు
బంతిగా కూర్చున్న ప్రమథులకు నెల్ల
సత్తుగా వారుబోసి సాంబ్రాణి యిచ్చి
నిష్ఠతో శివునికి నిజభక్తురాలు
సాష్టాంగదండంబు సమర్పితము చేసి
శివునికి మ్రొక్కెను చెలగి పెద్దమ్మ
వేవేగ మనసులో వేడుక పడియు
జంగాల ఎదుటను సఖియ తానిలిచె:
"సంగతిగా వినుడ స్వాములార మీరు
నేర్మితోడుత మీ లింగాల కెల్ల
సమ్మతిగ లింగాలకు సమర్పణము చేసి
వినరయ్య తనకు విభూతి ధరించి
చనువుతో మంత్రము సమర్పణము
చేసి
భోంచేయరయ్య వో భూతేశులార:"

## జంగములు పంక్తి భోజనమునకై పెద్దమ్మ కుమారుని కూర్చుండ బెట్టుమనుట

నిజముగా పెద్దమ్మ నిలిచి ఆడినందుకు
ప్రమథు లంచరు పలికి రిట్లనుచు:
"రమణిరో పెద్దమ్మ! రాచకొమా రైవు
గరిమతో వినవమ్మ కమలజనేత్రి!
అరయ బంగరుబొమ్మ! అతివ పెద్దమ్మ
విన్నపము జేసేము వినవమ్మ నీవు!
అన్నము శివునికి అర్పణముగాను
వొప్పుగా బెట్టితివి వో భక్తురాల!
తప్పక నీవు మహోదయ భక్తితోను
ఎపుడు వరచిత్తము ఎంతయులేక
ఇపుడు ఈశ్వరునకు ఇంత వేడుకతొ
పొలుపార అన్నము భోంచేయుమని
నీవు
ఎలనాగరో నీవు ఎంతయు వేడ్క
అన్నము బెట్టితి వొక్క ఆలోచన
వినుము
ఉత్తమముగా నీవు కన్నకొమారుని
కొమ్మరో సవుబంతిన కూర్చుండబెట్టు
ఎమ్మెగా నీ వుద్యోగము ఈడేరు
నమ్మ!
స్థిరకాలము వర్ధిల్లుదువు మా దీవెనల
చేత!
పరగంగ బాలల మా బంతిన బెట్టుకొని
భోంచెయ్య వలెనమ్మ పొలతి
పెద్దమ్మ!
కుసుమగంధిరో నీదు కొడుకును
దెమ్ము!
అని యేక బలికిన అపుడు జంగాలు
కనుగొని పెద్దమ్మ కరుణ రంజిల్ల
ఆ మాటకు పెద్దమ్మ అయగారితోను
భామినీమణి తాను పరగ నిట్లనియె!
"మహేశ్వరు లార! ఓ మతపతులార!
మహిలోన తన మనవి మహాత్ము
లార!
కొమారుని దెచ్చి కూర్చుండ బెట్టుమని
ప్రమథులార! ఇపుడు పలికితిరి మీరు
వెన్ను డిప్పుడు పాలు వెన్న లార
గించి
పన్నుగ భోంచెయ్య నేరడు బాలుడు
అతడు"
పణతి పెద్దమ్మ మాటలకు ప్రమథు
లిట్లనిరి!
పలికి రేర్పాటుగా ప్రమథు లందరును
చెలువైన జంగాలు సభియ కిట్లనిరి
పలికిరి జంగాలు భయభీతి లేక
"కలకంఠి పెద్దమ్మ! కరుణ రంజిల్ల
వినుతింప బాలుని వేగ పెద్దమ్మ!
ముందర అడ్డంబు ముదమొప్ప బెట్టుక
అంగనరో నీవు అడ్డతెర మరుగున
అన్నము భోంచేయు మమ్మ పెద్దమ్మ!"

## పెద్దమ్మ తనకు బిడ్డలు లేరని చెప్పుట

వన్నెగా జంగాల వార్తలు వినియు
ఘనమైన కోపాన కణగి యిట్లనియె :
"మనవిగా చెప్పితే మహాత్ములార :
వినరు
పనిబడి అనియేక భక్తితో మీకు
వసరంగ అన్నము వడ్డించగాను
వినరయ్య చెప్పేను విశ్వమందున్న
ఘనమైన గజచర్మధరులార : మీరు
బాలుని తెమ్మని పలికితిరి మీరు
బాలుడు తనకు లేడు భక్తులార వినుడి
బాలలు గలిగితే ప్రమథాదులార :
పెంపున మీకింత ప్రియము చెప్పు
కుందున
సత్తుగా మీరంత సర్వేశ్వరుని మారని
భక్తులార : తనకు బాలులు లేకుండ
భక్తులార తనకు బాలులు గలుగ
దీవించి మీ కష్టపాల క్షేత్రాలు నాకు
కాపలసి మీకు నే ఘనులార చెప్పితిని
ఎందాక చెప్పేను యతీశ్వరులార :
నా పంచనము మెచ్చరయ్య నా
అయ్యలార :
ఎందుకు ఆలసించ : పీల మీకింత :
పొందుగా అన్నము భోంచేయరయ్య :
చయ్యన శివునికి సావాద్యభక్తులు
అయ్యలార: మీకు వే ఆనతిచ్చెదను"
ఈలాగు పెద్దమ్మ ఎంత చెప్పినను
విలసితముగ జంగాలు వినక యిట్లనిరి

## జంగములు సంతులేని పెద్దమ్మ ఆతిథ్యమును నిరాకరించుట

"హరహరా: యని పలికి అయ్య
లిట్లనిరి :
"నారీమణి పెద్దమ్మ: నా తల్లి వినవె
నీతోను జెప్పేము నేడు వినవమ్మ:
లోకమువారెల్ల బూటకముగాను
వొక వార్త చెప్పేము వో యమ్మ
వినవె:
సంతానము లేనింట జపయోగులు వచ్చి
బంతులు భోంచెయ్య పాప మందురమ్మ
బాలలు లేనింట ప్రమథాదు లొచ్చి
వాలాయముగ భోంచేయ వద్దందు
రమ్మ:
పుత్రులు లేనింట భూమిసంచార్లు వచ్చి
వస్త్రదానము పట్ట వద్దందు రమ్మ:

సరవితో వినవమ్మ సంతులేని యిల్లు
గురుతైన శిలలేని గుడి అందురమ్మ:
పొంకమ్ముగ బాలలు పుట్టని యిల్లు
చీకట్లుకోన యని చెప్పంగ వినవ:
వనితరో: సంతులేని వారి యిండ్లూను
ప్రణుతింప వాడని భావి అందురమ్మ:
పుడమిలో బాలలు పుట్టని యిల్లు
అడివిలో బూరుగ అనుకుందు రమ్మ:
పరగంగ వినపమ్మ: బాలలు లేని
యిల్లు
దొరకొని నడువని దోషంబు రమ్మ:
చిట్టడుగు లేనిల్లు సృష్టిలోపలను
చెట్టుగొట్టిన మోడు చందమగు నమ్మ:"
ఈ రీతి జంగాలు ఎంతయు వప్పక
నేరము లెంచుచు లేవంగ సాగిరి.
"సంతు లేనింట అన్నము సర్వే
శ్వరునికి
సంతోషము కాదమ్మ సఖియ
పెద్దమ్మ :
నీ వెంత చెప్పినా నేడు పెద్దమ్మ :
అనేకుల మటపమ్మ అమ్మ పెద్దమ్మ :
సమ్మతము కా"దని జంగాలు లేచిరి.
గ్రక్కున లేచిరి కరుణయు లేక
మక్కువతో పోగాను మరియు పెద్దమ్మ
కమ్మక తమతమ కట్టుపర్గాలు
పుచ్చుకొని పోగాను భూతేశు లెల్ల
వచ్చేటి యప్పుడు వనిత పెద్దమ్మ
వారితో వకమూట వయ్యన బలికె:
గర్వమున పెద్దమ్మ కాంత తానపుడు
దొరకొని జంగాలతో తోయజముఖి
యిట్లనియె :
''రారయ్య స్వాములార : నా అయ్య
లార :
అప్పుడే అన్నము హరుషము కాచని
చెప్పరై తిరి ఎగ్గు చేస్తిరి మీరు
పెంపుతో పెద్దమ్మ పెట్టిన అన్నము
పంపాద్రిలో వల్లరని ప్రజ్ఞ నిలుపు
కుంటిరి
శాపాన సమర్థులని మీ సేవ చేస్తిని
అపకీర్తి నిలిపితిరి అయ్యలార మీరు:
అయ్యలార:నాయింటి అన్నము శిముడు
ఇయ్యడు గాబోలు ఎంతలేదు పోండి
భిక్షకులుగా తన ప్రియ మెరుగరై తిరి
వచ్చేనే మీనుండి ఏమి వరమైన :''
ఆ మాటకు జంగాలు అంగీకరించక
"ఏమైన అనుకొమ్మ : ఎంత
లే"దనుచు
కూటాలు వెలువడి గొబ్బున తమరు
మఠములకు బోయిరి మహాత్ము లపుడు

## పెద్దమ్మ విచారము

పణితిత్తో జంగాలు పట్టని అన్నచు
కణుజాన పెట్టించి కాపు దపించె
ఆమీద రుద్రజడ అరుగు వేయించె
వామూషి పెద్దమ్మ వచ్చి కూటాలలో
చిన్నబోయి పెద్దమ్మ చిలుకల గద్దెమీద
పన్నీరు చెంబుల పట్టిరి దాదులు
'అక్కరో కొ'మ్మని అందించి రపుడు
పుక్కిలించి అటు వుమిసె పొలతి
పెద్దమ్మ
వూరికే వుండను వుచితము గాదని
సిరిమించు బంగారు చిటిగిన్నెలోను
పాలు నెయ్యి పంచదార పానకము
గలిపి
అలరంగ పెద్దమ్మకు ఆరగించ
నిచ్చిరి
నెలత తా పాలు వెన్న నెయ్యారగించి
పులకడిగి వుదకంబు పుక్కిలించి
వుమిసె
అప్పుడు పెద్దమ్మకు అంగనామణులు
కర్పూర వీడ్యములు గ్రక్కున నిచ్చిరి
కూర్మితో ఎవరెవరి కూటాలలోను
పన్నుగా పల్లపుల పణతు లందరును
రాజులు అయిదుగురు రమణ
భుజియించి
భోజులు నిద్రలు పొయి రందరును
అలసి పెద్దమ్మయు ఆత్మదుఃఖాన
మలయుచు దోమతెర మంచము మీది
"అయ్యయో సర్వేశ అలసట చేస్తివి
దయలేక తనమీద సదాశివమూర్తి!"
తెలివి దప్పి పెద్దమ్మ దేహంబు మరచి
బలువైన చింతతో పవళించి యుండె

## కల్యాణ సోమేశ్వరుడు పెద్దమ్మ కలలో సాక్షాత్కరించుట

పంపాద్రిలోపల పట్టపురాజు దెవులు
సొంపుదప్పి ఆ రేయి శోకింపగాను
చోద్యాన కల్యాణపు సోమప్ప వినెను
అర్ధమరాత్రి పెద్దమ్మకు ఆత్మకల
చప్పెద ననుచు
గాటముగ నందిని కాంతసోముండు

కట్టాయితపడెను ఖండేందుమౌళి
గజచర్మము బిగువార కాశగా గట్టె
భుజమున శూలంబు భూతి పైనించ
ఘనమైన ఫణిరాజు కంకణములు పెట్టి
పూనిన రుద్రాక్షపూసల పేర్లు
పరగంగ నాగుబాము పాగ తలచుట్టి
గిరణములు గరళములు గిరివిల్లు బూని
నుదుటన పుండ్రంబు నొకచంక భార్య
పదిలముగ నడుముకు పామునడికట్టు
గండరపెండెరంబు కక్షపాలయును
తలపేర్లు గలయట్టి తపయోగి యపుడు
చెలువైన పులిచర్మ శాలు పైగప్పె
అటుకడ నిశారాత్రి అటు మధ్యవేళ
అటు వేగ నందిని రవాలు ద్రొక్కుచు
కదిలి వచ్చె శివుడు గజచర్మధరుడు
మదన సంహరుండు మురి వేగనపుడు
కల్యాణాననుంచి కాంతసోమలింగము
వైళమే పంపాద్రికి ఏతెంచె వేగ

హజారము బయట అశ్వాన్ని దిగెను
తేజముతొ పెద్దమ్మ దివాణము
చొచ్చెను
తెరగొప్ప ఎవరెవరి దివాణము లుండ
గురుతెరిగి పెద్దమ్మ దివాణము
గొబ్బున జొచ్చె
గొలుసుల దిమ్మెలు గొదకొని వెలుగ
మెలుకువ చూచుచు-కూటాలకు-
మెల్లనే వచ్చెను
సదాశివుడు చెలువొప్ప బూసిన
విభూతి వాసనకు వేగ దివ్యలును
దివ్యలు మలిగితేను నగురు చీకటి గ్రమ్మె
దేవదేవుండు ధీరత నిలిచె
అంత వేడుకతోను ఆ దేవదేవుడు
పంతంబుతో నిలిచె పార్వతీవిభుడు
పెద్దమ్మ స్వప్నమందు పెంపుతో
లెస్సగను
నిద్దరిసెనముగ చెప్పంగ సాగెను
నీలకంఠుండు

## కల్యాణమునకు వచ్చినచో సంతానమిత్తునని సోమేశ్వరుడు పెద్దమ్మకు చెప్పుట

'నారీమణి పెద్దమ్మ! నాతిరో వినవే! సంధ్యవేళ దూరితివి సరిప్రొద్దు
ఘూరనేల దూరితివి వేడనేల వేడితివి వేళకు

కందువతో వినుమ నీ గర్భము పండే
నిద్ర మేలుకొనవె నే నెవ్వరంచేసు
సుమతిరో కల్యాణపు సోమప్పచు చాసు
వచ్చినాను సంతానము ఇచ్చేటి కొరకు
విచారము పడ్డు లేవె ఇస్తి సంతానము
కల్యాణము వస్తేను కలిగేరు బాలలు
కల్లకాదు నా మాట కాంతరో వినుమ:
నా భూమికి వస్తేను నమ్మవే నీకు
భూమెల్ల శాయను పుత్రు నిచ్చేను:
నాలుగు మూడు తరాల పగలెల్ల
పాలించగలిగిన బాలు నిచ్చేను:
కుల వైన మెరిగి గోత్రాలు పాడ
కులము ఎంచగల కూతురు నిచ్చేను:
ఇద్దరికన్న సంతానము ఇక నీకు లేదు
సిద్ధము తన వరము చెప్పెద వినుమ:
ఇంతిరో ఈ భూమిన ఎన్నాళ్ళు
వుండినా
సంతానము నీకు లేదు సఖియరో
వినుమ:"
అని యట్లు కల్యాణపు దేవుండు
ఆత్మలో చెప్పంగ
తన మనసు లోపల తరుణి యిట్లనియె
"దేవదేవ శివుడ: దీనమందార:
వేవేగ నా మనవి నీ వధరించు
సదాశివమూర్తి: సాలగ్రామలింగ.
చతుర్భుజము కన్ను త్రిశూలము
వినుమ
పార్వతిసమేత: పరమేశ: ఈశ
సర్వదేవేంద్ర: సభనాయకుండ
నరలోకమందార: నాపాలి స్వామి:
కరకంఠ: సర్వేశ: గవిరీసమేత:
చచ్చు గలిగి నామీద దూరితే వస్తిరో
కాయజసంహార: కరుణ వుంచితివైన
ఆలాగె వచ్చేను అరమర లేక
అటుమీదట కీర్తి అపకీర్తి రాకుండ
నిటలాక్షుడ వచ్చేను నీ పాదము
నమ్మి:
వెనక ముందు చూడక నీవెంట వచ్చేను
నన్ను రక్షించు నిన్ను నమ్మినందులకు:
కల్యాణపుదేవు డింత కల్లలాడె ననుచు
కల్ల గాకుండను గాజూడు స్వామి:
ఇల్లాలి నడిగి వరము ఇచ్చితివి తొల్లి
కల్ల ఈవరదనుక కలిగింది లేదు
వాపుదేవుండ: వో స్వామినాథ:
నామీద దయ వుంచి నన్ను రక్షించు:
స్వామి నీ పాదములు చాల నమ్మితిని
సోమేశ వచ్చేను:" అని సొప్పమందు
అత్మలో పెద్దమ్మ అడిగినంతలోను
మహాత్ముడు సోమప్ప మరియు
నిట్లనియె:
"ఎంత మాటడిగితివి ఇంతిరో నీవు:
పంతము పౌరుషము ప్రజ్ఞావిశేషము
సత్యము శౌర్యము పరసతివిముఖుని
సత్యసంధుడైన తనయంత వాని-

ఇచ్చేను నమ్మవే! ఈఘడియ రావె!
వచ్చి చూచుచున్నగాని వనిత పెద్దమ్మ!
ఇలపురుగ్గ కులపరుని పరిగి గోత్రాలు
లీలలు చూడేచి నెలత నిచ్చేను
నమ్మవే ఈమాట! నా లింగమాన!"
నిమ్మళించుము కాగుక ఇచ్చేను వేగ
అభయస్త మని గురుతు ఆనవాలిచ్చె
విభూతి పూడ్చరెండు వెలది

పెద్దమ్మకు

నమ్మించి శివుడు నందివాహన మెక్కి
సమ్మతి కనిలెను సర్వేశ్వరుండు.
పెద్దమ్మకు చెప్పెను ప్రియముతో

శంభుడు

ఆ ప్రమథగణాదులు హరుడు

తానపుడు

గొబ్బున తా వున్న గృహముకు

వచ్చెను.

విబ్బరపు కలగని నెలత పెద్దమ్మ
కలగని పెద్దమ్మ గ్రక్కున మేలుకొని
పిలచెను దాదులను పేరు పేరునను
"కన్నవారిచ్చిన కంఠసరి దాదులార!
వన్నెగా రాగదరే చక వార్త చెప్పేను
సంతానము తనకు సర్వేశ్వరుండు
కాంతసోమందు కలుగ జెప్పె వేరె
తెలివితో కల్యాణపు ధీవుండు తానట
కలలోన వచ్చి తనకు తార్కాణగా

జెప్పె

నా భూమికి వస్తేను-పుత్రుని-

నయముగానిచ్చేను
నమ్మించెను శివుడు నాతులార వినుడి!
ఇప్పుడే ఈ వార్త రాజుకు వినిపించ

వలెను

వప్పుగా దివ్యలు వనర ముట్టించుడీ!"
మచ్చికతో పెద్దమ్మ మాట విని

దాదులు

ఆ క్షణములోపల అందరు మేలుకొని
దిగ్గుదిగ్గున లేచి దివ్వెలు ముట్టించిరి.

## పెద్దమ్మ తన కలను భర్తకు చెప్పుట

మగువ పెద్దమ్మ తన మందిరము

వెడలి

స్థిరిమించు ఘాధాల చీరె మెలగగను

అరయంగ సొమ్ములు ఆరుత

మెరయగను

జాజిపువ్వుల బంతి సఖియ పెద్దమ్మ

భోజుని సభియ తా భోరున కదిలె
నీటుతో పెద్దురాజు నిజరాణి పెద్దమ్మ
వాటముగ చిలకల వలనొప్ప చెక్కిన
బంగారు ముక్కాలి పీట తెప్పించుకొని
రంగుగ కైదండ రమణు లియ్యగను
పతి వున్న సముఖానకు పరువున వచ్చె
మతిమంతు డైనట్టి మన్నెదేవేంద్రుడు
వచనశుద్ధి గలిగిన వల్లవులరాజు
భోజుడు నిద్ర తాను భోగింపుచుండ
పట్టుచీరెతో తన విభుని పాదాలు వత్తె
పట్టెను హస్తాల పాదాలు బిసికె
నెలతయు తన విభుని నిద్రమేల్కొలిపె
మేలుకొనె నంతట మేదినీశ్వరుడు
మన్నిడు పెద్దురాజు మరి నిద్ర తెలిసి
పన్నుగా సతివంక పారంగ జూచె
మదిరాక్షి పెద్దమ్మ మరియు నిట్లనియె:
"రాజాధిరాజ : ఓ రాజశేఖరుడ :
భోజుండ : వినవయ్య : భుజబలభీమ :
వర్ధనతో వల్లవుల వ్రజసింహాసన :
వల్లవగోత్రుండ : వనధిగంభీర :
వసురాజుసుతుడ : నా ప్రాణవల్లభుడ :
జననాథ : వక మాట
చక్కగా వినుమ :
మనుజేశ : వినవయ్య మా
విన్నపంబు :
సంతోషవు వార్తలు స్వామిరో వినుమ :

వుడమిలో తాను చేసిన
పుణ్యము కాబోలు
పంపాద్రిదేవుడు ఫలము మెచ్చడాయె
ఇంపుగా తనచేతి అన్నము ఇంపు
కాదనిరి
వోక్షపట్టి జంగాలు అన్నము వొల్లక
పోయిరి
నిక్షేపము చేస్తిని నీ పాదమాన
వచ్చి కూటములోను వలపొయ్యగాను
పక్షము గలిగిన కల్యాణపు బనువ
దేవుండు
ఇచ్చెను సంతానము ఇప్పుడే తనకు
రక్షకుడు ఈ భూమి రాజ్యంబు విడిచి
కల్యాణము వస్తేను కలిగేను సంతు
కల్లకాదు వీభూతిపండ్లు కాసుకగ
ఇచ్చె :
వచ్చినపుడె సంతానము ఇచ్చెద ననుచు
కక్షపాల వీభూతి కల్యాణపు దేవుండు
అక్షయముగ బ్రతుకుమని అభయ స్త
మిచ్చె :
కులముద్ధరించగా కొమారుడు గలుగు
కులస్తాన మెరిగి గోత్రాలు పాడ
అడపడుచు కలిగేని అనెను నాతోను
కాణయాచులు విడువు మనెను
కల్యాణపుదేవుడు
బాలల ఇచ్చేనని ప్రజ్ఞ బలికినాడు

వాలాయము రమ్మని వరుసతో చెప్పె
అని యిట్లు శంభుడు ఆత్మలో చెప్పె
తనవెంట రమ్మని తాను నమ్మించె
ఇందుకు ఏమి ఆనతి స్తివో రాజ!
పొందుగా పోదాము భూపాలకుండ!

కందువతో నామీద కరుణ వుంచ
వయ్య!
అందున్న స్వామిని అక్కడ మనము
సత్తుగా దేవుని సత్యము చూచి
పత్తాము పదవయ్య వో ప్రాణనాథ!"

## పెద్దిరాజు కల్యాణమునకు పోవుటకు నిరాకరించుట

కులసతిమాటలకు గొబ్బున రాజు
కలకల నవ్వుచు ఘనుడు ఇట్లనియె
"పలికి బొంకనియట్టి భామరో వినవె!
కలగంటి నని వొచ్చి క్రమమున
చెప్పితివి
కలగన్న తావుకు గంపఎత్తుకొని
కలరబే పోయినవారు కలియుగమందు?
బిడ్డల కొరకుగాను పెద్దురాజు అందరిని
ఎడబాసి పోయెనని ఎన్నచే స్తివి గాక,
బాలలకొరకు బంధువుల ఎడబాసి
నలువొప్ప పోయెనని నవ్వచే స్తివి
గాక,
పుత్రులకొరకునై భూములు విడిచేది
శాస్త్రాలు గాదుగదె జనులు నవ్వేరు!
నీ వాడిన మాటలకు నెలతరో వినవె
మావంటి వారు మనసివ్వరాదు.
మగువల మాటలకు మావంటి వారు
విభూతమ్ము చేస్తేది ఏ మాటలోది!

తన అన్నదమ్ముల విడిచి తాను
పొయ్యేది
వన్నెయు గాదు గదె వనితరో
వినుమ!
కాదని పోతేను కమలదళనేత్రి!
గొడకొని బంధులలో కొదువ
గాదటవె!
ఎలనాగ యిప్పుడిగి యెంతమాత్రంబు
కలియుగమున అన్నదమ్ములు
కాంతరో వినుమ!
కారణముండె కాబోలు కారణార్థంబు
మరియును వకమాట మగువరో
వినుమ!
ఇన్నాళ్ళ దనుకను ఎడబాయ లేదు
చెన్నుమీరగ తాను చెలియరో వినుమ!
నారీమణి నీమాట న్యాయంబు కాదు
పరగ అన్నదమ్ముల ఎడబాసి
భామరో వినుమ!

మనవంటి వారు ఈ మండలంబునను
శానగా వున్నారు సంతతి లేక
వారికంటె హెచ్చైన వారమటె
తమరు ?
మరువవే యిటువంటి మాటలునీవు"

## పెద్దమ్మ సంతానములేని సంపదలు వ్యర్థమని చెప్పుట

ఆవేళ పెద్దురా జాడు మాటలకు
మదిరాక్షి పెద్దమ్మ మరియు
నిట్టనియె :
"బుద్ధి చాలని యట్టి భూపాలవరుడ !
నే నాడినమాటలు నీతి గాదంటివి
జననాథ ! వినవయ్య ! సకలదేశముల
సంతానములు లేని జన్మ మేమిటికి ?
పంతమున తన మాట పరాకుశాయకు
కొమాళ్ళు లేనివారిని కొలువ పాపంబు
గుమానపు మాటలు గొబ్బున మాని
పోదామ పదవయ్య పుడమీశ నీవు !
ముదమొప్పగా నీవు ముందరిబుద్ధి
తెలియక వున్నావు దీనమందార !
కలిమి సంపద లెన్ని కలుగంగ నేమి
ధనబుజాలకు కర్త తనయుడు లేక
గడియించిన వస్తువులు గాథా నగలకు
కూడిన ధనమెల్ల కొమాళ్ళు లేకుంటె
భూమిపాలై పోవు భూపాలకుండ !
భూమికి తగినట్టి పుత్రులు లేకుంటె
జగమందు నెగడదని జను లను
కొందురు
భాగ్యశోభను నీవు తెలియకునావ !
కాన్పులు గల యిల్లు కందవిత్తు
లందురు :
కాన్పులు లేనిల్లు కలియుగమందు
కరి క్రమింగిన వెలగపండు క్రమము
సుమి బ్రతుకు :
సిరి గలిగిన వేళ చిట్టడుగు లేకుంటె
సొంపు దప్పిన తాటాకు సొద సుమి
బ్రతుకు :
సంపదకు తగినట్టి సంతు లేకుంటె
సిరిదప్పిన కుమ్మరావము చిచ్చు సుమి
బ్రతుకు :
పరుల బిడ్డల జూచితే బ్రతత
అవుచున్నది
రాజ్యము లేలేటి రాజుల కెల్ల
పూజకు తగినట్టి పుత్రులు లేకుంటె
ఇలలోన దివ్యలేని ఇల్లు సుమి
బ్రతుకు :
కోటికి పడగెత్తి కొమాళ్ళు లేకుంటె
ఏటికి ఆ బ్రతుకు ? ఎరగవు రాజ !
దయగల శివుడు వచ్చి తనయు
నిచ్చేనంటె

దాయాదుల ఎడబాయ నంటివి ధర్మమా నీకు ?
ఇంటికి వచ్చి వర మిచ్చేననంగ
వెంటనే పోకుంటె వెర్రి అవునయ్య !
దాయాదులు నీకేల ? ధనము నీకేల ?
ఇంటికి దిక్కులేని రాజ్యంబు ఏల ?
శిశువులు లేని యిల్లు శిష్టిలోపలను
పసువులలొ బసువన్న లేని పాప మందురయ్య !
ఏమో అని చూడక ఎంత లేదనక
నా మనవి వినవయ్య నా ప్రాణనాథ !
మరి వక విన్నపము మన్నింప వినవయ్య!
తిరుమల పర్వతాలు తీర్థాలు నిధులు
వరుసతో పొయ్యేటి వారిని చూడవా ?
వారికన్న హెచ్చైన వారమా మనము ?
పోదురు వత్తురు భూమివార్లెల్ల
కాదనక వినవయ్య ! కాక విజోడు కాయకు !
పోదాము పదవయ్య భూమీశ నీవు !"

## అన్నదమ్ముల బిడ్డలే తన బిడ్డలని పెద్దిరాజు పలుకుట

ముదమొప్ప పెద్దమ్మ ముచ్చట వినెను
మదసుండు పెద్దన్న మరియు నిట్లనియె!
"ఆడచా రిటువంటి మాట ఆడవచ్చునని
ఆడుచున్నాపదే అతివరో నీవు?
నా యన్నదమ్ములకు నాతిరో వినుము!
పాయక్క సంతానప్రాప్తి గలిగితేను
వారే తన కొమాళ్లు వారే తనకు దిక్కు
పిన్నయ్య పెద్దయ్యయని పిలిచేటి యెడను
అన్నదమ్ములవారిని అందరిని కాదని
పొయ్యేది యిటువంటి బుద్ధి కాదు వినవే!
వియ్యాల బంధువుల విఖ్యాతము చేసుక
విడిచి పొయ్యేది ఏ వివేకములోది?
నుడుగవచ్చునటవె నోటివాక్యమున?
కులసతిమాటలకు కులకోటి బంధువుల
ఫలములు చేసెనని ప్రజలు నవ్వుదురు.
మగుపల మాటలకు మరియు ఎడబాసిపోను
తగున అన్నాయని నా తమ్ము లాడేరు!
మొగవారి మనసు వెడచేసుక తగున పోనని నన్ను దూషించు లాడేరు!
నీ అప్పచెల్లెండ్లు నిన్నాడగాను
న్యాయము గా దిటువంటి నవ్వుమాట లాడేరు!
నాసాటి వారెల్ల నన్నాడగాను

నీసాటి వారెల్ల నిన్నాడగాను
ఎనయంగ ఎడబాయ ఏటికి వినవె?
మనవంటి వారు భూమండలములోన
శానగా వున్నారు సంతానము లేక
ఇంతిరో! ఇటువంటి మాటలు విచారము
నీకేల?
మరువవె యిటువంటి మాటలు నీవు!
వావారికి బోవె వామాక్షి నీవు!''
ఆవేళ పెద్దరాజు ఆడిన మాటలకు
వామాక్షి పెద్దమ్మ వరుస నిట్లనియె!
''మావంటివారి మాటలు మనసున
వుంచి
భావింప వింటేను మహాపాపంబు వచ్చు
(నీకు) బుద్ధి గలిగిన నాటికి
పోదాముగాని''

(అని) గద్దెపై లేచెను కాంత పెద్దమ్మ.
కోపాన లేవంగ కులసతిని జూచి
''ఏపాటి మాటగాగ ఇంతి కోపంబు
నీపాలగల దేవుడు నాపాల వస్తేను
ఆలాగె పోదాము అతివరో పోవె!''
వనిత పెద్దమ్మ తన వావారికి వచ్చె.
తెరగొప్పగా తూర్పు తెలవారె నంత
నెరియ భానుడు పొడిచె లేచిరి రాజులు
ముఖమార్జనము చేసి ముదముతో నంత
సకల వై భోగముల చదురుపై
కూర్చుండె
అన్నలు తమ్ములు అందరు వుండగ
మన్నలును దొరలు మరి వేగనుండగ
అవనీశు మాటలకు అమ్మ పెద్దమ్మ

## అన్నదమ్ముల బిడ్డలు తమ అక్కరకు రారని పెద్దమ్మ పలుకుట

రావయ్య వో రాజ! నాప్రాణనాథ!
తమ్ములకు అన్నలకు తనయులు
గలిగితేను
వకమాని చెక్కడీసి వకమాన
పెట్టితేను
వక్కటై వుండునా జగతి లోపలను?

కుందనం వెలిగారం కూడితే లెస్స
బంధన బెట్టితేను పైడి అతికేన?
కంచుకు కంచుకు కలిగితే అతుకును
కంచుకు పెంచుకు కరుగునా లోన?
వక యింటివారము వై రము లేచంటివి
వక చంట గుర్తిసిన వనర అమ్మతము

పాలబుట్టిన నెయ్యి ఎరపరిక మైతోచు
పాలు తూమెడై న పందుము నీళ్లైన
ఎరపరికము పుట్టదు ఎరుగవా రాజ!
అన్నలు దమ్ములు హరుషమై వుంటే
వారు వీరును వకరు మేలు దప్పితేను
వారివారి బిడ్డలు వారివెంట బోదురు.
తముగన్న బిడ్డలై తే తమదగ్గర
వుందురు
లోగుదురు వెరతురు ధనబుణాల
కవుదురు
తోడికోడండ్లు గనక దొడ్డ హరుషమై
వుంటేను
బిడ్డల ఇత్తురు పెంచుకొమ్మందురు
పొల్లచిల్ల మాటలు వుట్టిన యపుడు
చెయి బట్టుకొందురు చేరంగనియరు
నేరుపుమాటలు నీకేవి రాజ!
మారు మాటాడక నామనవి
వినవయ్య!"

## పెద్దిరాజు సభచేసి ఐసవ పురాణమును వినగోరుట

ధొరలు మరుదులు వల్లవులు
తిరుమందులు
చరుసతో నందరు పై నవై నాన
పల్లికొంచ పెరుచూళ్లు పరగి కొలువుండి
వుండిరి ఆవేళ వొనరంగ రాజులు
పొంచవ దుర్యోధన ప్రౌఢిని మీరి
ఆవేళ పెద్దురాజు అతిసంభ్రమనను
భావింప పిలిపించె బ్రాహ్మణోత్తముల
"విప్రపుంగవులార! వినరయ్య మీరు!
సంప్రియముతోడుత చదువుడి
వేదశాస్త్రములు"
హరిచంద్ర కుళలవ యను రామకథలు
భక్తుసతో చదివించ వల్లవుల రాజులు
విని సంతసించిరి వేడ్కను పొంగి.
జననాథు పెద్దురాజు చెలగి యిట్లనియె:
"రసికులార వినరయ్య! రామాయ
ణము వింటిమి.
కుళలపకథ వింటిమి, గురుతైన
హరిచంద్రు
సత్యంబు వింటిమి సంతోషమునను,
పృథివిలో బసువపురాణము వించెను
పాపపరిహార మని ప్రజలు ఎంచుదురు
ఈప్రొద్దు ఈకథ వినవలె తాను
చదువుడా ఈకథ సభవారు వినగ"
యాదవకులజుండు అడిగి నంతటనె
వేదమూర్తు లందరు ఇట్లని పలికిరి:

## సంతానహీనులు బసవ పురాణమును వినరాదని బ్రాహ్మణులు పెద్దిరాజునకు చెప్పుట

"పెద్దురాజ! వినవయ్య భీకుబలశాలి!
నిద్దంపు కీర్తుల నెగడిన ఘనుడ!
సాహసవిక్రమ! చెలగి వినవయ్య
అసహాయశూరుడ! యాదవఘనుడ!
బసువశంకర బిరుదు పాలగల రాజ!
వృషభశాస్త్రంబులు విన్న వారలకు
విరహతాపంబు విరక్తి పుట్టును
తిరుగ మూలికెమాట తెలిపేము వినుము
శివులు లేనివారు శివలింగవాక్యము
దోషము వినరాదు తొల్లి అనుకుందురు
సంతులేనివారు సామిత వింటేను
ఎంతో పాపమని ఎంచిరి తొల్లి
బాలలు లేనినారు ప్రబంధ మింటేను
పాలలో విషము గలిపిన పాపమందు
రయ్య! (మీ) చిత్త మెట్లుండునో కాని
చెప్పరాచయ్య!
పక్షిజంపిన యంత బ్రాహ్మణు లందురు
ఇంత వివరము మీకు విన్నవించితిమి
ఎంతయు వింటిమి యదువంశతిలక!
వినరాదు ఈవార్త వినవయ్య రాజ."
మానవేశ్వరుండు మాటలు వినెను.
సరిపోయె తనకు సతి ఆడిన మాటలు
సరసాథు డప్పుడు నతిఖన్ను డాయె.
చదురుపై లేచి సభనారి నంపె.
వేదము విన్నసుండి విచారముచేతను
కొలువు చాలించి కూటాలకు వచ్చిరి!
జలజమిత్రుడు గ్రుంకె ఆర్క-సమానులు
జంకంబు లాడి సరగున భోంచేసి
పాలుపొంద నిద్రలు పోయి రంతంత

## కల్యాణ కాంతనోమప్ప కామధేనువును పెద్దిరాజుకడకు పంపుట

పతిసతి యిద్దరు పట్టాడిన మాటలు
అతిమేగ కల్యాణపు అయ్య
కాంతనోమ్ముండు
తెరగొప్ప మహాత్మునికి తెలిసి
అన్నియును
ధరణీశ్వ భ్రాంకించి తా దెతుననుచు

సారెకు తాబోయె చౌకయ్యె ననుచు
కరుణతో తనపద్ది కాపుధేనువను
"పిలిచి నీపు పంపాద్రికి గొనివేగ
పోము
భావంప చాకి భ్రమలు పుట్టించి
ఇక్కడికి రావలెను ఈ క్షణము
రోసు"
ముక్కంటిదేవుడు మూర్తి పంతమిచ్చె
గ్రక్కున పంపెను (మాయ)
కామధేనువను
కామధేనువ పచ్చి కరుణ రంజిల్ల
ఆముకొని ధేనువ అటు శీఘ్రగతిని
శిరసులు రెండు చెవులును నాలుగు
సొరది నాలుగు కొమ్ములు చూచేటి
కన్నులు నాల్గు
ఎనిమిది పాదాలు ఏనుగపొడువు
వాలములు రెండు వదనములు రెండు
ఎనిమిది రుచములు ఈశ్వరు కృపను
ధానగ లింగాలు శరీర మంత
పటు యంత నలువు పక్కలు ఎరువు
అటుపు పన్నెల రూపు ఆశ్చర్యముగను
ముఖమెల్ల తెలుపు మూపురాన జడలు
పిక్కలు పొడవన్నె పిరుదులు గలిగి
ఎక్కువై న ధేనువ వింతరూపముతో
చక్కదనముతోను సరగ ఆ మొదవు
మానవుల రూపున మరి వేగ నపుడు
కైలాసవాసుని కరుణ పంపునను
పుంత్రించి వీభూతి మరి వేగవై చ
మంత్ర వీభూతి చేత మరి గర్భిణాయె
మంత్రములచేతను మాయ కామధేనువ
అంత్రవేగమున వచ్చె అర్ధరాత్రివేళ.

## కామధేనువు పెద్దిరాజు పంచలో దూడను పెట్టుట

రవితేజమానుండు రాజు పెద్దురాజు
తివాచి పరిచిన తిరుగుడు పంచాది
చవికెలోపల నిద్రబోవుచుండంగ
నిర్వేగరాజు నిద్రమెళకువ ఎరిగి
పన్నుండి చూచుచు పశువుచందమున
అరఘడియలోపల అబ్బురపు క్రేపును
మాటమాత్రమున ఈనె
మాయకామధేనువ
"బోటుమాట కాకుండ పురహరుని
పంపు
మాటలాడించవలె అతని మనసు
పండవలె ననుచు

## దూరదేశమున నున్న దేవుడు సంతానమిచ్చునని పెద్దలు పెద్దిరాజుతో చెప్పుట

"విధమెల్ల చెప్పేము వినవయ్య రాజ!
సర్వేశ్వరుని మహిమె స్వామిరో
వినుము :
పర్వతాల మల్లప్ప ఫలమియ్య జెప్పె
ఈశ్వరుని మహిమ యిది వినవయ్య
రాజ !
శాశ్వతముగాను సర్వేశ వినుము :
కామధేనువ ఈసింది కలిగేరు బాలలు :
ధ్యానంతుడ వినవయ్య దేవతాసురభులు
వాటికి తెలుసు గనుక వోక్షపట్టెనయ్య!
నేటికి సంతానము లేదు గనక నీకు
అటుగనుక వోక్షపట్టి ఆక్రేపు నవ్వె :
నవ్వితే నవ్వెగాని నరనాథ వినుమ!
చవ్వుగా దూరపు దేశాన నుండి
పరభూమిదేవర ఫలమియ్య జెప్పెను.
వూరపశువుల గొల్వ ప్రదాసీన మాయె
సర్వేశ్వరుని మహిమ సత్య మీమాట
వుర్వీశ : మనసులో వుంచుకో రాజ"
పెద్దలాడిన మాటలు పెద్దన్న వినెను
పద్దుపద్దు లన్ని ప్రతివచ్చె సనుచు
పరివారము ధీరల బాంధవుల ప్రజల
పేరుపేరున బిలిచి పంపె నందరిని.
రఘుపతి పల్లికొండతో
రాస్యమాడసాగె :
దిగ్గుదిగ్గున లేచి దివాణము చొచ్చెను
అంతఃకరణ వార్త లల్లునితోను
అంతయు చెప్పెను ఆత్మలో బుద్ధి :

## కల్యాణమున కేగుటకు పెద్దిరాజు పల్లికొండ అనుమతిని కోరుట

"పిన్న పెద్దల పెంచి ఈడేర్చినావు
విన్నపము జేసేను వినవయ్య నీవు
కాదన అవునన కర్తవు నీవు
కాంచిన పనులెల్ల షద్దంచే నేను
వేదశాస్త్రాలు చాల విన పాపమనిరి
బుద్ధియెరుగని దేవుడు పూజ
వొల్లడాయే
భిక్షకులు చాలగను వోక్ష పట్టి పోయిరి
పశువులు చాలగను పలికెనని చెప్పితివి
క్రేపాడిన మాటలు కల్ల కాదు వింటివి

శ్రీపతి వినయ్య : మీచిత్త మేలాగొ
చవ్వుల దేశానగాని సంతానము
లేదనిరి
నవ్వుమాటలుగాని నమ్మికెలు గాని
ఆనతీయవయ్య హరిగురువ నీవు :
ఎనయంగ తన బ్రతుకు ఎన్నికలాయె
నిత్యములు గావు శరీరాలు
అనిత్యాలుగాని
పుత్రసంతానాసకు తాను కల్యాణ
మిపుడు
పోయిపచ్చేను బుద్ధి అనతి ఇమ్ము
మహిలోన ఆ దేవుని మాటలు నిబద్ధి
కని మగిడి వచ్చేను ఘనుడ
పల్లికొండ :
జననాథ : నీవును సెలవు
దయచేయు :
నాకు తోచినయట్లు నరనాథ వినుమ :
తమ్ముని పోలురాజును తమతండ్రి
పున్ననాడె
నిమ్మళముగ పట్నము నీపు
గట్టవై తివి :
తమ్ముని పట్నము గట్టక తనకు
పోరాదు
సమ్మలించి అందరు సర్వసమ్మతిగాను
అందరితో చెప్పి అంపవే మమ్ము :"
కందువ పెద్దన్న కనకలిగిన బుద్ధులెల్ల
వేవేగ పల్లికొండ విని అప్పుడనియె :

## పల్లికొండ పెద్దిరాజును వారించుట

"జననాథ : నీకెవరు చెప్పి రీబుద్ధి :
కొంచగాడవు గావు కుటిలబుద్ధులు
మాను :
మంచి గుణాఢ్యుడవు ఈమాట నీవు
ఆడుకో చెల్లదు అవనీశ వినుమ :
తా చెప్పిన మాటలు తొణుకక
జనులు
లోకప్రభూరులు లోకు లాడేరు
వాకున మనసున వుంతురా రాజ :
పురాణాలు సామెతలు పుట్టినవిగాక
నేరములున్నవారు లేరటవయ్య
ఆర్గురు చక్రవర్తులు మదమార్గురు
రాజులు
నేరము లున్నవారె నీ వెరుగవా రాజ :
చెప్పబోతే అన్ని సామెతలు గాని
ఆడవారి మాట వినకు, చేవట్ట
రెవ్వరు :
రహస్యము చెప్పుదును నామాట
వినుము :
వసుధేశ ఈ బుద్ధి వద్దయ్య నీకు :"
ఆల్లుడు పల్లికొండ ఆడు మాటలకు
వలురాజుసుతుడు తా వరుస నిట్టనియె :

# పెద్దరాజు తన నిశ్చయమును విడనాడకుండుట

"ఇన్నాళ్లదనుక నీ వేమిచెప్పినను
నీమాట మేము అతిక్రమించాము;
అప్పకొచుకుపుగాంగ అంతరంగముతో
చెప్పదగిన మాటలు చెప్పితివిగాక
హరిహరుల చూరు (నీవు) అడ్డగింపు
మాటలు
అరికట్టు గట్టకు; అధికఫలము లేదు;
నీవు ఆడిన మాటలు వేదవాక్యములు
అటుమీదట ఏమి ఆనతిచ్చినను
దుడుకుగా పోరాదు దుర్బుద్ధిచేత;
చిత్తానకు వస్తేను సెలవిత్తువుగాని
నీతికాదంటేను మేమెంతవారము;
రాస్యము చాలించు రాజ పల్లికొండ;"
అసమానఘనుడైన ఆ పెద్దరాజు
పల్లికొండను గూడి బ్రాహ్మల పిలిచె:
"వల్లవ పోలురాజుకు వర్ధిల్ల
ముహూర్తము
పట్నము గట్టను బలువైన ముహూర్తము
ఘట్టిగా చూడు" మనెను ఘనుడు
పెద్దరాజు.
"పట్నాన ఫలమౌనొ? పసులలో
ఫలమొ?
విష్ణుబలము గలవాడొ? ఈశ్వరబలము
గలవాడొ?
రెండు ముహూర్తములు చెప్పుడా
రేపటి మూర్తమున?"
దండిగా బ్రాహ్మలు తగ చూచిరంత
"రేపు త్రయోదశి గురువారము
సకలపనులు లెస్స
చేపట్టిన పనుతెల్ల సమకూడు మీకు
పుట్టకను పోలురాజు పురహరుని మారు
చంద్రకళలు గలవాడు సూర్యకళలు
గలవాడు
ఇంద్రభోగము గలిగి ఈశ్వరద్రిష్టి
గలవాడు
దివ్యజ్ఞానము గలవాడు ధేన్వాల
కచ్చివచ్చు
శవ్యవ్రతము గలవాడు శౌర్యము
గలవాడు
హరిహరు లిద్దరు అరమర లేక
సిరులు మించిన పూజ చేయగలవాడు
(మీ) నలుగురికి సమస్తము
నడుపగలవాడు
పోలురాజు అనగాను పూజగలవాడు
నగరపట్నము గట్టి రాజ్యము ఏలి
సంతోషమున ప్రతిజనుల కెల్లాను
ధేన్వాల పట్నము దేవేంద్ర పదవితో
ఆనంద భరితుడై అవనిలోపలను

విభీషణపట్టమై విలసిల్ల గలదు ఆవులలో పట్టము హరువుల మున్నాది.
ప్రబలి ఆచంద్ర తారార్కమై ప్రౌఢిని దివాణములో పద్ద''ని చెప్పిరిబ్రాహ్మలు.
మీరి

## పెద్దిరాజు పోలురాజునకు ఆవుల పట్టము కట్టుట

మంచిదని పెద్దన్న ఆ మరునాడు ముందర మువి యన్ని ముదముతో నంపిరి
పంచ మూవాయిద్యములు బలువడి మ్రోగ ఆవవువ్వు అచ్యుతుని ఆవులకు నంపిరి
అన్నలు దమ్ములు ఆత్మపర్గంబు ఆవుల మంచలోకి అతివేగ పోయి
పిన్నలు పెద్దలు పేరుకల వర్తకులు ఎలుగులు ఎదలు వేయించి రంత
ఎలమితో అందరు ఏకమై కూడి కంపటానకు పెద్ద కవులావు లయ్యన
పనిబడి ప్రజలు భక్తితో నంత సంపతి వోబయ్య, జన్నావుల ఎర్ర,
భట్లు బ్రాహ్మలు పరివారము ప్రజలు గాలము కోనేరు, గంగాపుల బచ్చన
జెట్లు భోగశ్రీలు చెలువంబుగాను పాలవెల్లి గోవిందు, పడ్డలావుల కదిరి
బాణవిద్యలు చాల బారు చేయించి ప్రొద్దుగూము కద్దనగ పొలము మళ్లించుక
మూడోరూము కద్దనగ ముహూర్తము పెట్టుకొని ఎద్దుల నావులను ఇక మీరుపోయి
ముస్తీదు చేయుమని ముందర పంపిరి పొర్లదోలుక రమ్మన్న పొమ్మన్న కంపటీలు
పరువడి రాజులు పరగంగ నపుడు తర్లిపోయి కంపటీలు తలమళ్లించిరి ధేన్వల
కరుణతో పచ్చిరి ఘను లంచరూను మందలో ముస్తీదు మరి చేసిరంత
విస్తీర్ణమైనట్టి ఎర్రపట్టుగుడారు కందువతో పన్నెండు స్తంభాల గుడారు
కొలువుగూడార్ల వెంట కొంచక నపుడు ఎర్రపట్టుగుడారు ఎత్తించె వేగ
నలువొప్ప పాలవెల్లికి నవరత్న భూషణాలు జరుదారుచీరెలు చందువలు కట్టిరి
కోకల పెట్టెలు కురిజి పీటలును స్తంభాలు ఎత్తించి చాలేరుపరచి
పోకలాకులు చాల భూతి కస్తూరి

కంబాల గట్టితి కావి గవిసెనలు
అప్పుడు గుదానులోను అరుగు
చేయుంచి
కర్పూరసమాసు గ్రాసము చేసిరి
ముత్యాలు కెంపులు ముగ్గులు పెట్టిరి
ఉత్తర దక్షిణ తూరుపు పడమట
నాలుగు మూలం అరిటి స్తంభాలు
నిలిపి
యాదవు లందరు ఏకముగ గూడి
ముదముతో కంపటీలు మురియుచు
వచ్చి
సాహసవిక్రములు సరగున అపుడు
రహిమించు రాజులు రమణతో
మరియు
పరువడి రాజులకు బాగు మీరగను
అంతయు ముస్తీదు ఆయెనని వేగ
ఆవపువ్వు అచ్యుతు అతివేగ వచ్చి
అక్కడ ముస్తీదు ఆయెనని చెప్పె
గ్రక్కున ముహూర్తము కదలుమని
నంత
అంగరంగ వైభోగము లందరు
కదలిరి.
బంగారుపల్లకీలు పడివాగె తేజీలు
అరిగెలు గొడుగులు అందలంబులును
సొరిటీలు పట్టంగ సొంపుతో కదిలెను
గురువారమునాడు గోకులములోకి
తిరుమందులు వల్లపులు తేజీల నెక్కి
అందలా లెక్కిరి ఆస్థానమ్ములును
పంచుముల రఘుపతి పల్లకి ఎక్కెను
వచ్చిరి అందరు వై భోగములను
ప్రజలూను వచ్చేరు బ్రామితపడుచు
అసహాయ శూరులు యాదవవరులు
చూడవచ్చిరి చాల చోద్యపడుకొనుచు
పుడమిలో యాదవ పుణ్యులు చూడ
మచ్చికతా గోకులము ముందుకు మళ్లె
ఎద్దులు ఆవులు ఎక్కడెక్కడను
దొడ్డలోపల చాల తుల్లమై యుండె
దొడ్డివాకిళ్ళు గమ్మి దూడలపొది
దోలిరి
అడ్డగల కంపటము ఆ లక్ష
యాదవులు
గుడారు వద్దికి గొల్లలు కంపటీలు
కూడిరి రేపల్లె గోపాంగనశ్రీలు
ముహూర్తము వచ్చెనని ముదముతో
రాజును
వార్త కెక్కిన యట్టి వలురాజుసుతుని
మెరుపైన జమిలి మెడనూళ్ళు వేసిరి
వుంగరంబులు బెట్టిరి వుర్వి గంపింప
రంగుగ పోలురాజు రమణతో మురియు
తమతండ్రి వోలురాజు ధరియించినట్టి
చేమపువ్వుకడియాలు చిలుకలతాళి
అందమైన ముత్యాల పెద్ద చవుకట్లు

పదివేలు దీరింది పడిదెల గట్టిరి
సొమ్ములు శృంగారించి సురిటీలు
విసిరిరి
కమ్మిక సేనలు కస్తూరి చల్లిరి
బ్రాహ్మలు దీవించ భట్లు పొగడంగ
సింహాసనస్థుని బ్రదిష్టి తీయించి
ప్రధానిపట్నము పరగ ఏర్పరచి
మతిమంతుడు కల్లందుల మారినేని
బిలిచి
సరసన గూర్చుండ సెలవిచ్చి రపుడు.
అన్నదమ్ములు అప్పు డందరు గూడి
వింతగ రాజులు వేడుక మీరి
పేరుగల సొమ్ము లు పెట్టిరి అతనికి
నాల్బగలు కోకలు ఇచ్చె రాజు
పెద్దరాజు
కల్లందుల మారినేని మనత ప్రధాని
తీర్పరిని చేసిరి తిరుమందుల మల్లును
గారవించి అతనికి కనకాంబరములు
ఇచ్చిరి తసిరీబులు హెచ్చుగా నపుడు
లక్షణమ్రుంతుడు రాజు పెద్దన్న
అన్నలు తమ్ములు హస్తమె త్తి
మ్రొక్కిరి
చనువరులు ధారలు చాల ముఖళించిరి:
తమ్ముని సముఖాన సమదృష్టి నిలచి
తమ్ముని కిట్లని తగ బుద్ధి చెప్పె :

## పెద్దిరాజు పోలురాజునకు బుద్ధులు చెప్పుట

''తమ్ముడా: పోలురాజ : తన మనవి
వినుమ
వినవోయి తమ్ముడా : వివరముస నీవు
పనివడి చెప్పేను ప్రఖ్యాతిగాను
నలుగురికి తమతల్లి నాతి వల్లమ్మ
పాలు నెయ్యి వుగ్గు పరగ బోసింది
పరిపరి విధముల పణతి వల్లమ్మ
బుద్ధులు నీకు వుగ్గు బోసింది తమ్ముడా
అన్నసింహాద్రి తా అతిభోగి యనుచు.
పన్నుగ యరనూకరాజు ప్రజాభణం
గలవాడు
సచివుడు నలనూకరాజు సాకలేడు
ధేనువుల
పశువులకు నీపేర బలము చెప్పినారు
మహదొడ్డ వాడవని మన్నీలు
కొనియాడ
సాహసమునుడ వని చెప్పిరి బ్రాహ్మలు
నీ యంతటి వాడు నిఖిలమున గలడె
చయ్యన యాదవులు సరగ కొలువంగ
అటుగనుక నిన్ను ఆవులమంద
పట్టము గట్టినాను బాగొప్ప నిన్ను
ధర్మరాజుకు తమ్ముడు తగ అర్జునుండు

ధర్మజ్ఞుడవు అతనికి సాటైన
తమ్ముడవు
రామభద్రునకు తమ్ముడు
లక్ష్మణుండనగ
తనకు అతనివంటి సాటైన తమ్ముడవు
బలభద్రునకు తమ్ముగు పరగ
కృష్ణుండు
తనకు అతనివంటి సాటైన తమ్ముడవు
సత్యంబు ధర్మంబు సకలజనులందు
ఉత్తమగుణములు ఉంచుమా
తమ్ముడ!
ఎవ్వరెవ్వరి పట్ల ఎరిగి నడుచుకొమ్ము
బావలు మరుదులు బంధువుల పట్ల
దయగలిగి నడుచుకో తమ్ముడ నీవు!
ఆవుల ఎద్దుల యాదవుల ప్రజల
నవపముజు గొడుగులు నందికెక్కులు
సామంత రాగోల జమిలందలాలు
నాగిరి గుడార్లు నవపంజు గొడుగులు
పడిపాగె తేజీలు పట్టు పతావళ్ళు
కడలేని వస్తువులు కనకాంబరములు
వల్లపులు తిరుమందులు వారు వీరనక
గొల్లలు కంపటిలు గోసంగులు మసిలి
నేడు
తలగోం వురుదాళ్ల బసువశంకర
బిరుదు
మాదుగుత్తి కప్పము ఆత్మబాంధవులు
అర్ధాంగి పెద్దిలు అవుల మందలు

కర్తవై అన్నింటి కాపాడుకొమ్ము?
ఎండనున్న వారిని ఎవరైన గాని
నీడకు రమ్మని నిలుపు సత్యంబు!
గోకుల మంతయు గోపకుమాళ్లు
యాకకంపటము అందరిని నీవు
చేకొని యాదవుల శ్రీకరంబుగను
ఎక్కువై యాదవుల అందరిని నీపు
వుపకారార్థము వుంచుమా తమ్ముడ!
ఏపట్ల కోపము ఎంతైన లేక
పరోపకారము పాటించు తమ్ముడ!
దూరమెరిగి నడుచుకో దొడ్డబుద్ధి
వుంచుకో
అల్లుడు పల్లికొండ హరిగురువు మారు
తల్లిదండ్రుల మారు తా ఎరిగి
నడుచుకో!
మేనల్లుడని మందమేళము చేయకు!
వనజనాభుండైన వాసుదేవుమారు!
అన్నదమ్ము లందరిని ఆదరించవోయి!
నిన్ను నమ్మినవార్ని
నిర్వహించవోయి!
వికనొక విన్నపము వినవోయి
తమ్ముడ!
(మీకు) ఎవరెవరికి సంతాన
మిచ్చినాడు శివుడు
అంతే చాలునని అబ్బురపడి వుంటి"
అని యిట్లు సమ్మతించి ఆతిగారవించె
వినయము తోడుత ఎవరెవరికి

కనకాంబరంబులు కట్నాలు ఇచ్చెను
పంచనపరత్నాలు మణిభూషణములు
సంతోషమున వారు సేసలు చల్లి
శుభమని దీవించి సొంపుతో బ్రాహ్మలు
విభీషణపట్నమై ఇంద్రభోగము గలిగి
వర్ధిల్లుమని దీవించిరి వారిజగర్భులంత
ఎనయంగ మరియును ఎంతవేడుకతో
ఆలవట్నములు విసుర ఆవుల
పోలురాజుకు
శలవిచ్చి అందరు శాయగల వంచనము
చేసిరి
వల్లవులు తిరుమంయలు వంచనార్థి
చేసిరి
పల్లికొంక ఆనియేక భయభక్తితోను
ఆలింగనము చేసి అమిత
విక్రమశాలులు
తాల్మితో ప్రజలకు తశిరీబు లిచ్చిరి
పేరుగల వర్తకులకు పెంపుతో నిచ్చిరి
భూదానములు చాల భూసురుల కిచ్చిరి
భట్లకు జెట్లకు పరగ తశిరీబులు
ఆటపాటలవారికి అర్థములు పంచిపెట్టిరి
బాణవిద్యలు చాల బహుమేళములకు
పోబిమిగ గప్పిరి పులివర్తిశాలువలు
వేయిన్నేనూరు దివిటిలు పిణెభోగాలు
ఖైవారము చుట్టు గానపాటలవారు
గిడిగిళ్ల భేరీలు పెద్ద ధమామీలు
ఆరూఢి ప్రమోవంగ అష్టభోగముల
తిరుమందులు వల్లవులు తేజీల నెక్కిరి
బరాబరులు చేయుచు బారులముందర
క్షేమాన పంపాద్రి చేరిరి వారు.

——:o:——

# పెద్దిరాజు కథ

శ్రీగిరి నాథునకు చెయ్యెత్తి మ్రొక్కి
సొంపుతో కల్యాణ సోమప్పను దలచి
వినిపింతు యాదవ వృత్తాంత మెల్ల
పెద్దభూపతి కథయు పెంపొంద వినుడి

## కథా ప్రారంభము

పంపాద్రి నేలుచు పరగ పెద్దన్న
సంతుకొరకును తాను సతియు పెద్దమ్మ
కల్యాణ సోమప్పను సేవింప కడు నిశ్చయించి
అన్నల తమ్ముల అందరిని బిలిచి
కులకోటి బాంధవుల గొబ్బున పిలిచి
ఆవేళ పెద్దిరాజు అతి వేడ్క-తోను
కొలువున కూర్చుండి పల్లికొండను చూచి
"పందుముల రఘుపతి : పల్లికొండ :
వినుమ యలమంచిలో తమ తండ్రి తనకు పట్నము గట్టి
యెన్ని యేట్లు అయెనో యెరిగించు"
మనిన
అ మాటకు పల్లికొండ అపుడిట్లగనియె
"మామరో! వో మామ! మా పెద్దిరాజ!
పరగంగ యలమంచిలో నిన్ను పట్నము కట్టిన వెనుక
పరిణాన పదకొండు ఏండ్లు ఏలితివి
అంతట వొకనాడు అవల వొలురాజు
కరణాల కొరకునై కాపు కండెలలోను
పోరాడి చెరలు పోకుండ విడిపించె
సారికల్లుగ వలురాజు చెల్లిన వెనుక
పదిఏండ్లు వెనుకను పంపాద్రికి వాస్తిమి
ఏడేండ్లు పంపాద్రి ఏలితిరి మీరు"
ఆవేళ పెద్దిరాజు అతి వేడ్క-తోను
అందరను కనుగొని అపుడిట్లగనియె :

## సంతానము కొరకై పెద్దిరాజు కల్యాణమునకేగ గోరుట

"అల్లుడ పల్లికొండ : అన్న సింహాద్రి :
వన్నెగల తమ్ములార : వసుధేశులార :
ఎన్నడు నామాట కెదురాడలేదు మీరు
సోమప్ప కళ్యాణము చూడ రమ్మనెను
వచ్చిన సంతాన మిత్తునని పలికె
పన్నుగా పశువుల పాళ్లను పంచి
అన్నలార : కల్యాణము అంపరే నన్ను :"
తమ్ములు, సింహాద్రిరాజు తలలొంచుకొనిరి
కన్నుల కన్నీరు కాల్వలై పారె
అన్నలు దమ్ములు ఆత్మవర్గంబు
చిన్నబోయి తమలోన చింతింపసాగిరి
తగనొప్ప సింహాద్రి తమ్ముని బిలచి,
"తగని మాటాడితివి తమ్ముడా : నీవు
అలనాడు మనతండ్రి అపల పలరాజు
కాపుల కరనాల వెడుకపేసుకొని
కనకము గంగురాజు మీదికి కదలి పోవగను
కనకసింహాసనానికి కర్తను జేసి
అన్నదమ్ములలో నిన్ను అధిపతిని జేసి
కంపబీలు మొపలు గలిగిన బలముకు
ధనముకు ధాన్యముకు దండనజేసి
సరస సంపద వీవులు సర్వంబు నీకు
అందరిని మమ్ముల అన్నదమ్ములను
ఇల యెల్ల యెరుగంగ ఇల్లడజేసి
ఆలంబు చేయంగ అరుదెంచినాడు
చలమున బ్రాహ్మణ చెరలు విడిపించి
పశువుల దోపు పట్టిన కొల్ల
సాహసమున బోరి అంత విడిపించె
కొసరక మన్నీల కుమ్మి పడద్రోసి
వలరాజు కలుబోడి గంగరాజును జంపె
జలపడ బోడిశివసదపై గూల్చి
అరులను నరుమాడి ఆ కల్లిలోను
తలి మృత్యునాయుడు మనతండ్రి వలరాజు
వలరాజు ఎదురొమ్మున వజ్రాయుధంబు నాటి
కల్లిలో వారిగెను కాంత చిచ్చురికె
అల్లంతట కొందరు చెల్లిరి ఆలంబులోను
నాకు దుఃఖము లేదు తమ్ముడా నాకు
అయ్య చనిపొయిన అందరిని విడిచి
పొయ్యేది నీతియటోయి తమ్ముడా నీకు"
అన్న సింహాద్రిరాజు ఆంధ్రోపడగ
ఎన్నరాని దుఃఖమున ఎరనూకరాజు
అన్నముఖము చూచి హరహరా యనుచు

అన్నమాటకు తాను విన్నతిగ బలికె
"మన్నించి మామాట మనవి చేకొనుమి
కారణ మేమి మావల్ల కల్లతన మేమి
నేరమేమి చేస్తిమి అన్నరో మేము
అనుమానము పాపక అన్న పెద్దన్న
మనసులో కోపము మరి వుండపలదు
చేకొని నీచేతి చంద్రాయుధాన
చక్కు-చక్కుగ తలలు తరుగవో
యన్న
ఆడవారి మాటలు విని అన్న పెద్దన్న
ఎడబాసి కల్యాణము ఏల బోయెదవు"
ఎరనూకరాజంత ఎలుగెత్తి ఏడ్చె
దరిలేని దుఃఖాన ధరమీద వొరిగె
అతని దయ తమ్ముడు అతి
బాలచంద్రుడు
దినకర చారిత్ర దివ్య సుమిత్ర
కొలుకుల కన్నీరు గోళ్ల జిమ్ముచును
నలనూకరాజు నప్పు డేతెంచె
"అలరంగ ఏడేండ్లు అన్నదమ్ములము
ఎంమితో పుపాద్రి ఏలుచుండితిమి
అయ్య చనిపోయిన అది తెలియకుండ
అయ్యమారు అని నిన్ను ఆశించి
వుంటిమి
సదాశివు డీరీతి సమకట్టి నేమొ
ఏది తెరువో మాకు ఎరిగింప మన్న
బాష్పమాటలు మాకు వేర్వుగా చెప్పదుగ

పెద్దన్న మామీద నీ ప్రేమెందు బోయె
ఇందర మమ్ముల వెతలను గూర్చి
అందముగ కల్యాణ మరుగవో
యన్న"
అలమట పడుచును అవనిపై వొరిగె
నలనూకరాజు నటు మూర్ఛపోయె
వొద్దికతా పోలురాజు పెద్దన్నను జూచి
"కద్దుచే యిటువంటి కపట మార్గంబు
పాదాలు పట్టుమా పలవరించుచును
గొడ్డుతన మీలాగు కలదచే అన్న
వాసి మీరగ మము పోషింపగాను
ఆశించి వుంటిమి అన్న పెద్దన్న
ఇప్పుడు కడచేసి యిందరి మమ్ము
ఏకచి త్తంబున ఏల బోయెదవు
అక్కడున్న సోమప్ప అంతట గలడు
కల్యాణ సోమప్పకు కడువేగ మనము
గుళ్ల శిఖరంబులు గోపురంబులును
వేగమె కట్టించి వేడ్క-తో మనము
వనములు కోనేర్లు వనరగా దీర్చి
తేరులు రథములు తేజంబుగాను
ఇక్కడ కొలిచెదము ఇందరము గూడి
అక్కడున్న సోమప్ప అంతట గలడు
ఇక్కడే సంతాన మియ్యంగ గలడు
పొందుగా కల్యాణము పోవద్దు అన్న
(అని) పోలురాజు ధరణిపై
పొర్లాడుచును

నీ ప్రోవను అన్న నీవు పోగానె
తల వొక ప్రోవను తాము
పోయెదము"
(ఆని) పెద్దన్నను కొగిలించి పైకొని
అడిలె
అన్నదమ్ము లీరీతి అడలంగ జూచి
బావమరుదులూను బంధు వర్గంబు
తామర కొల్లు వంటి బలగము
తల్లడిల్లగను
నిండు వాలుగన్నులకు-పెద్దన్నకు-
నీళ్లు రావాయె
అన్నలు తమ్ములు అడలంగ జూచి
బావలు మరుదులు ప్రలాపింపగాను
చెల్లెలు కొమరక్క చేరి ఏతెంచె
అన్న మొకము చూచి ఆవుర్న అడిలె
గోడుగోడున అడులుచు కొమరగిరి
అక్క
అన్నమీదను బడి అలమరుగుచూను
"అలసట పెట్టి మము అన్నదమ్ములను
కల్యాణము పోగానె కలిగేర సుతులు
తమ్ములందరు నీకు తగ సుతుల మారు
అయ్యమారు సింహాద్రి అన్న వున్నాడు
భూమిఎల్లను విడిచి పుత్రుల కొరకు
తమ్ముల విడిచిపోను ధర్మంబు గాదు
తామరకొల్లు వంటి బంధువుల బాసి
భామమాటలు విని పోను బాగదే అన్న

కూడిన కాపురాలు కూడకుండాను
ఎడబాసి కల్యాణము ఏల పోయెదవు
కట్టిన యిళ్లను కడచేసి నీవు
పట్టపగలో యన్న పొరబుచ్చి పోయేవ
వృక్షము మారని వుంటి మిన్నాళ్ళు
పక్షులకు ఏదారి వృక్షంబు లేక
పాలునీళ్ళ వంటి బాంధవుల బాసి
బలిమి విడనాడిపోను బాగదె
వో యన్నా
కాకులు కల్యాణము కదలి పోయినాను
కాకులు మళ్లవు కానాతులాకు
అని యిట్లు పురజనులు అనుకొనంగాను
వినకుంటివో యన్న వివరంబుగాను
చెప్పిన మాటలను చెవినుంచు అన్న"
అప్పుడు కొమరక్క అతిశోక మంది
ఇందుముఖి మూర్ఛిల్లి యిలమీద
వొరిగె
ఆ పణతి మూర్ఛిల్ల అందరు జూచి
కుమ్మరాము చిచ్చువలె కుమారిల
సాగిరి
యరవలు దగిలి మంట వెలిగిన రీతి
గుళ్లలో పైడికంటె గుబగుబ
లాడినట్లు
ఆరీతి అడిలిరి అంగనామణులు
మగువలు శోకాన మల్లడించగను
కంటి తడి లేదాయె ఘనుడు పెద్దన్నకు

అందరును అప్పుడు అన్నదమ్ములును తనయులు నీకు నీతమ్ములు గార
బంధు సహోదరులు బావమరుదులును పుట్టబోయేర యిక పెరగబోయేర
బలభద్ర చెన్నుండు పల్లికొండ పలికె వట్టి భ్రమత నీకు వచ్చింది మామ
"కరవాలుతో మమ్ము ఖండించి నీవు ఏమి నిమిత్యముకు ఎట్లు వున్నాదొ
కదలుమా కల్యాణము కటకట మామ! కాదసక పోయినా కానవచ్చునె మామ"
బంధుల నందరిని పారిగొర్ల చేసి అల్లునివంక చూచి ఆ రాజశేఖరుడు
ఎడబాసి కల్యాణము ఏగెదవ మామ! పల్లికొండ ఈరీతి పట్టిచెప్పంగ
తీర్థయాత్ర బోయి మీరు "మనసొచ్చిన దేవుని మరి వేగమునను
తిరుగొచ్చుదాక కలవొచ్చిన శంభుని కనులార
దిక్కు మాకెవ్వరు ఎట్లు ధరియింతుము సేవింతు
పికతో మాకింత విషమైన బెట్టి కాదన్నా కల్యాణము గ్రక్కున బోదు
చనుదెంచుట మంచిది-మీకు-సహజమై వద్దన్నా కల్యాణము వైళమె పోదు
యుండు ఇంత విచారంబు ఏమిటికి మీకు
నీతియటే మామ నీతమ్ముల ఎడబాసి వుండ"మని అందరిని పురలించి చెప్పె
పోను గౌరవించి అందరిని కౌగిటచేర్చి

## పెద్దిరాజు ఆవులమందను సోదరులతో పంచుకొనుట

మూడ పద్దని మానములు చెప్పె ఆంబోతు మొకము చూడని అన్యకారి
పంచిపెట్టు మనెను పశువుల నెల్ల సురభులు
మామ మాటలకును మరి పల్లికొండ మందముచ్చులుమ మాచకమ్ములును
"ఏమని నీతోను వివరింతు మామ సన్నాసి ఆవులు సలుగుదెద్దులును
ఏడు తరాలనుండి ఎడబాయ లేదు ఈనని కట్టని ఇనప నంగలును
తాడు కోల ఎరుగని ధర్మసురభులును చూడ చక్కని మంచి సురదేవతలును
కుండకొల ఎరుగని కుచ్చితపు అందమై వుండును ఆ మంద ధేనువులు
నల్రావులు దేవతలు ఆ మంద ద్రిష్టించ రాదు
పెద్దవంక చూడని భోగసిరి కన్నెలు శివుడు ఆ మందను భూమినే రాదు

విష్ణు ఆ మందను వివరించ లేడు
బ్రహ్మ ఆ మందును భావించ లేడు
పంచకన్య లా మంచలో పాటించి
వుంచరు
నను రెప్ప వదలు బంచ న్యాయంబు
లేదు"
కూటాల లోనికి కూర్మి ఎత్తించి
సీకాయను స్నానమాచి బుద్ధి చలువలు
గట్టి
తెరగొప్ప భూషణాలు తేజముగ దీర్చి
మెచ్చుగా గంధము మేనున నలది
వచ్చి యామందకు వాంపూరి దిరిగిరి
వేడ్క-తో నిలిచిరి ఏగు రన్నదమ్ములు
అలరంగ గంధంబు ఆక్షింతలూను
సాంబ్రాణి వేయించి సాష్టాంగ మెరగి
సొరిది దేవతలారా: శూర దేవతలారా:
కరుణతో మాపాల గలిగితిరై న
పరగంగ పాళ్లకు పంపులు గాండి
అని యేగు రన్నదమ్ములు అర్పించి
మ్రొక్కిరి
పిసిన ఆ రాత్రి సమయంబు నందు
ఆవులు లేగలు అలమరుగుచూను
ఆవేళ అరెబో యని అరవంగ సాగె
తల్లులు బిడ్డలు తల్లడించుచును
పెప్పరికి ఆవులు పేరెము వారుచు
ఆపులుమీదను ఆర్లు వేసుకొని
వక కొన్ని కన్నీరు కంఠములు దడియ
వక్కటొక్కటి కూడి వర్లంగ సాగె
కూరిమితో మనము కూడి పెరిగితిమి
కారణ జాతకము ఇటు వుండె నేడు
చేటుదోచి ఆవులు చెవులు వెలవేసె
పొటపొట కన్నీరు భువిమీద ప్రవాల
చుట్టు మెట్టాడుచు సురభు లన్నియును
కొట్టు మిట్టాడుచు గుంపులు గూడి
తమతమ క్రేపుల దరియంగ బిలుచుచు
భ్రమవిడిచి ఆవులు పంపు లేర్పడెను.

## పెద్దిరాజు సోదరులు దిక్కున కొకరగుట

పంచపన్నె కామధేనువులు పరభూము
లాయెను
పంచఖండంబులకు పయనంబు లాయెను
సిరిగల ధేనువులు సింహాద్రిరాజువెంట
శ్రీకూర్మ మేలేటి సింధుభల్లాణి రాజు
సింధుభల్లాణిరాజుమీదికి శీఘ్రమే
కదిలెను
పేరుగల ధేనువులు పెద్దిరాజుపాలు
వాలి కేతువరాజు మీదికి వైఖాడి కదిలె
ఎన్నగల ధేనువులు ఎరనూకరాజుపాలు

ఏనుగనాథు దుర్గానికి ఎరుపాడె నంత
ఎ్రభూపతిరాజు మీదికి వేగంబె కదిలె
నయముగల ధేనువులు నలనూకరాజు
పాలు
బెజవాడ నున్న భూపతిరాజు మీది
అతివేగంగ కదిలె ఆ రాజు వెంట
పోజిమిగల ధేనువులు పోలురాజు పాలు
శ్రీరంగపట్నము చూడ శీఘ్రమే కడిలె
కలియుగ చోడాని మీదికి కదిలె
వేగముగ
ఏడుపోతు లెడ్లు ఏనూరావులు
నడిమందలో ధేనువులు నట
వుండజూచి
ఆసహాయశూరులు అప్పుడు వచ్చి
"అల్లుడా పల్లికొండ హరిగురువ
వినుమ
ఈ ధేనువు లెవరివి ఎరిగింపు మనిస"
అనిన నా పల్లికొండ అపు డిట్లగనియెఃి
"వల్లవుల మామఃి వంశాబ్ధిచంద్రఃి
తఃి ధేనువులు మీ చెల్లెలు కొమరక్క-
పాలు"
"తమకు తెలియకుండ తరుణి
కొమరక్క-కు
ఎవ్వరిచ్చినారు ఎరిగింపు మాకుఃి"
ఆ మాటకు పల్లికొండ హర్షంబు నొంది
"వో మనుమి వివవే వో నహనందుల
మామఃి

అలనాడు మీతండ్రి అవల వలరాజు
ఆవుల అరణ మిచ్చెను
అతివేడ్క-తోను
కలుబోతు గంగరాజు మీదికి కదలి
పోవుచును
చేతిలో చెయివేసి చెప్పి వప్పగించె
అరణ మిచ్చిన ధేనువులు దొడ్డిని
అతివేగ నిలిచె"
అనిన నా పెద్దిరాజు అతి సంతోష
మందె
అంతటతెల్లవారె అర్కు- డుదయించె
అర్కు- డుదయించెను అమృత సిద్ధ
యోగమందు
ముదమొప్ప పెద్దిరాజు ము స్తీదు
లాయె
కల్లిలో గోపాలకుల గ్రక్కు-న బిలిచెఃి
"సాటిలేని యట్టి సంగ్రామ శూరులు
పెయ్యావుల పాపన్న పద్మాలకొండు
కుంకుమ నారాయణ, గుమ్మ
గోయిందు
పంకజనాభుండు పద్మవుకసాన
చెవుల గోపాలుడు, కండె శత్రుఘ్నుడు
శీలం గోపాలక శ్రీవల్లభుండు
తల్లిం గోపాలుడు, పద్మనాభుండు
అరంత కేశవుడు, ఆది కూర్ముండు
వినయము గలవాడు విశ్వేశ్వరుండు
సంద గోపాలకుడు నారాయణుండు

ముందర విడియ, మురహర తిమ్మ
తరికోట వెంకటి, దాసం శంకరుడు
ధర్మము గలయట్టి మంత్రి కొండయ్య
ఆ మాటి మాధవు, ఆంబోతుల బొమ్మన
మకరం గంగన్న, నేతివారి వీరన్న
వేల్పుల పాపన్న, వేడు గోసరుడు
కవులావుల గంగన్న, కార్ముడు మొదలు
విజయ నామధేయుండు విశ్వలోరయ్య
వీరకేతుండు విమలనాథుండు
రాయకేతుండు రాత్నగల గంగన్న
కనకం కేతాళుడు కదిరి గాసిన
ఘనుడు
దేవుని ఆవుల గాచేటి కరేటి కదిరి
పేరుగల కంపచీడు జెట్టిబోయిన ఎల్లు
బుద్ధావుల భూమన్న పుల్లావుల
పుట్టన్న
ఎల్లావుల గంగన్న, ఎల్లమందన్న
తెల్ల గోవిందుడు, దినపురంతకుడు
జక్కము చింతన్న జన్నావుల కేశవు
వేదము నారాయుడు, వెన్నుడు
మొదలు,
గోవుల కొండయ్య, గొడ్డటి చెన్న
శంఖుధార లక్ష్మయ్య, జావాది చెన్న
చెక్కము రామయ్య, తెల్లావుల
రాఘవు
కాకర్ల పాపన్న, కల్లందుల బాలలు
పాలిగిరి వేమన్న, బనభోటులు
అంబరి అచ్యుతు మొదలు ఆనవాలు
ఎల్లు
అర్ధవీటి మదన వాలము చెన్న
నిత్య సత్యవ్రతుండు నీలము కొండు
కవులావుల గంగన్న, గాలము సింతు
ద్వారావతి పాపన్న, దాసరి తల్లయ్య,
బీరావతి సుబ్బన్న, అమృతపు
తల్లయ్య
అష్టాక్షర మనియేటి అంగిరేకుల
తెలగన్న
అచ్యుత గోత్రుండు హరిబృందకుండు
పాలసముద్ర గోత్రుండు
భక్తవత్సలుడు
సర్వ రణములలోను సాదర్ల బిలచి
ఎన్నగల కంపటమును వేగముగ
బిలచి
రుయికుళ్ళ గోత్రుండు చెన్నబోయిన
ఎ.క
లక్కబోయిన పాపన్న రాంపుల
మందడి
కవులావుల పద్మయ్య, కనకము సింగ
విత్తము గోవిందు, విన్వరాము దేశు
నేతికొప్పు రాగన, నెమ్మలి ముసలి
పాలము ఈశ్వరుడు, నారెబోయిన
పాపన్న

సారంగు రామయ్య, సమిడిబోయిన
బాలు
బలిజెల పాపన్న, పట్టర్ల పిన్నయ్య
కల్యాణానకు పయనము గ్రక్కున
గమ్మనెను
మనుజేశుడు పెద్దిరాజు మగువ
పెద్దమ్మ
మనసు వక్కటిగాక మరి వేగమునను
అనువేగము పల్లకీలు ఆయత్త
పరుచుమనిరి
తోయజనేత్రుల తోడికోడండ్లు
ఉయపచ్చి అప్పకు దండంబు బెట్టిరి
ఎరనూక సీతమ్మ నలనూక సీత
పోలురాజునూక భక్తి రన్నను దెచ్చి
వసుధేశు చేతి కిచ్చిరి వనిత లందరును
ఇచ్చిన అందుకొని ఇలనాథు డనియె
"అన్నదమ్ములార! అతివేగ వినుడ!
అల్లుడ పల్లికొండ! అన్న సింహాద్రి!
పిన్న పెద్దలార ప్రియముతో వినుడ
మనసు వచ్చిన వేళ పెద్దయ్య
అందురు
మనసు రానివేళ మహాకోపమునను
పెద్దలు తాను వయిన బలుతురు
వకరి కుమార్తల మాకు వద్దుపొమ్మనెను"

అప్పుడు సింహాద్రిసీత అతివేగమునను
భక్తుని ఎత్తుక భామ రావచ్చె
"వినవమ్మ చెల్లెలా! నా మనవి
విపరంబుగాను
పరభూములకు పోవద్దు భక్తుని
పెంచుకో
ఏగురము కూడి చుంచుము ఇంపు
సొంపుగను
రాజులు అయిదుగురు రాజ్య మేలంగ
ఎదటివారు చూచిన ఎక్కువ బలము
కదా
వెన్ను బలిమి తప్పించి ఏల
బోయెదవు?"
అనుచు భక్తుని తెచ్చి అతివపై నుంచె
ఆవుర్న ఆ బాల అడలంగ సాగె
"పోరమ్మ మీకేల ప్రొద్దేల పోదు
కన్నది కడుపు కట్టింది చీరె
పెట్టింది సొమ్ము పెంపుమీరంగ"
గొడ్డుమాట లాడె కోమలి యపుడు
"కననివి కడుపులు కావు కట్టనివి
చీరెలు కావు
పెట్టనివి సొమ్ములు కావుపెద్దప్ప
వినుమ!
ఒడ్డవారి బిడ్డలు వద్దు పోవమ్మ"

# కొమరక్క- పెద్దమ్మను దూరుట

ఆడబిడ్డ కొమరక్క ఆమాట వినెను
''కాపరాలు చెరిచిలివి గార గలిపితివి
దాపురమైతివి మాయింటి చయ్యమై నీవు
భూమీశు నెడబాపితివి భూతమై నీవు
యమురాలవై పెద్దన్నను ఎడబాపినావు
దయ్యపు పుట్టుక రకుణితో నీది
రేయును పగలును రేపిళ్లు పెట్ట
పాయదెరువులు చేసి పోవుచున్నావు
కంటికి నిద్రలేక కాంతరో నీవు
వేగమె రాజును వెళ్లడీసితివి
కాపురాలు చెరిచేది కానలే మైతిమి
రాగతనమున నీవు రాజు నెడబాపితివి
ఆడగూతురువు గావు అసురవు గాని
కాపురాలను నేల కలిపితివి వదినె
అగ్గి కరిగించుకొని అతివ నీ విభుని
పరభూములు చూపితివి భామరో నీవు
అన్నదమ్ముల ఎడబాపితివి అతిపరో నీవు
తల్లుం బిడ్డల ఎడబాపి తల్లి పొయ్యేప
కుడిచి కూర్చుండితము రూపు కాలదస్సుక
పాడు బుద్ధులు బోను బాగబే నీకు
చెవిబెట్టి నేనెంత చెప్పినా వినవు
పోయిన తావున నీకు పొందు దుఃఖంబు
వలదనంగను పోవ వద్దు వో సఖియ
తంపోత లాయెను తరుణిరో నీకు
చూడవు తలయెత్తి సుచరి నాపంక
తోడికోడండ్లు చేసిన దోషంబు లేమి
చలపట్టి చెప్పిన చెముడ నీకేమి
పొలతిరో ఇంచుకు పోలర వీరు
పాపపు దైవము చలపట్టె నేమొ''
రోషమున తొలిగెను కొమరగిరి అక్క
పెద్దప్పచెల్లెండ్లు పెద్ద పెట్టుగని
ఎలుగెత్తి డీ యని వీడ్వంగ సాగిరి
వదనములు పంచుకొని కలవరపడుచు
తగదని కన్నీరు తుడిచె తరుణి పెద్దమ్మ
పొగులుచు నుండిరి పొలతు లందరును
రాజశేఖరుండు రాజు పెద్దన్న
తేజముతో అన్నదమ్ముల తెరగొప్ప పిలచి
''అన్నలార ! రొక్కము తార్పుతెచ్చి
సొమ్ములు ధనము పంపు చేయరే
యనుచు'' అనిన సింహాద్రిరాజు అనుమానపడుచు
వీడు ఈరీతిగా చేసెనో యనుచు
కానిమ్ము లెమ్మని కలిగిన సొమ్ములు
ధనము పెట్టెలు దెచ్చి దాయ నిలుచున్న

సమముగా పెట్టెలు సోల్పుగా నిల్పిరి
కొమరక్క నా వేళ గొబ్బున పిలచి
పేర్చిన పెట్టెలు ఎత్తుకొమ్మనిరి
ఇచ్చవచ్చిన సొమ్ము లెత్తుకొమ్మనిరి
కావలసిన చీరలు కట్టుకొమ్మనిరి
అన్నల మాటలు ఆలించి అనియె
ఎన్నంగ పెట్టెలు ఎత్తెత్తి చూచి
పెట్టె లెత్తిన గొప్ప పెద్దదైన పెట్టె
అయిదు పెట్టెల తరువాత ఆరో పెట్టె
అయిదు పెట్టెల బరువు అణగి
వున్నాది
అది ఎత్తి కొమరగిరి ఆశపాశమున
మదిరాక్షి ఎత్తుక మగిడె కూటాలకు
కూటాల నడుముకు ఉరికెను చవికె
నాటకశాలలో నప్పుడు దించి
పెట్టె మూకుడు బీగములు దీసి
అష్టమూర్తిని చూచి ఆశ్చర్యపడెను

అక్కపాలను వచ్చిన ఆదిమా శక్తి
అన్నలపాలు ధనము పెట్టెలు వచ్చెను
అష్టకంకణాల సుర్గను అప్పుడు చూచి
అతివేగ కొమరక్క అన్నల
సముఖానకు వచ్చెను
''అన్నలార: నాపాలు ఆదిమాశక్తి
వచ్చెను''
అన్నలు అయిదుగురు అక్కున
నవ్వుచును
చెల్లెలి మాటలు విని చేకొని పెద్దన్న
''అలివేణి: నీపాలు ఆదిశక్తి వచ్చెను
వచ్చినందులకు వణితరో వినుమ
పూజించ కర్రలు పొందుగా మీరు
చెయ రాజ్యకర్రలము చెల్లెల మేము''
అయిదు పెట్టెల ధనము అప్పుడు తీసి
ఆరోపెట్టె నిండా అమరకముచేసి
ఆరో పెట్టె చెల్లెలికి అందించినారు

## పెద్దిరాజు కల్యాణ నగరమునకు బయలుదేరుట

పంపులు ఎరుపాడి పెద్దన్న కదిలె
సకల బలగము కదిలె చయ్యన నపుడు
దళములు కదిలెను ధరణీశు వెంట
నెట్టుకొని కదిలెను నేర్పున వలస
తార్పులు సొమ్ములు ధనముపెట్టెలును
నేర్పుగా బండ్లపై నిలిపి రావేళ
కోకలు బొక్కసాలు గొడుగులు
తర్లెను

బియ్యపు పెరికెలు పెద్ద తేజీలు
చయ్యన పంపాద్రి సాగె నా వేళ
గొడుగులు అరిగెలు గొప్ప
పెక్కములు
పడిగెలు చతురంగ బలములు కదిలె
పల్లకీలు కదిలె పంపాద్రి విడిచి
కొల్లారు బండ్లును తూడ నేతెంచెను
సుందర కదిలెను మూక లన్నియు

మూకలవెంట పడిగలు సోల్పుగా
నడిచె
శిస్తుగా నెత్తిరి సింహ తలాటకములు
గగనంబు ముట్టుకొని కన్నులు చెదర
వీర హనుమంతుని విఖ్యాతి మించి
పరగంగ హనుమంతుని పడగలు
గదిలెను
నందిబెక్కములు నరపముజు
గొడుగులు
చందువలును గోడ స్వారములు
కదిలెను
అప్పుడు పెద్దిరాజు పెద్దమాదేవులు
నిండు వేడుకతోను ప్రజలు చూడంగ
అన్నదమ్ములు అలర బంధుజనులూను
వధుగా వచ్చిన వారి కిట్లనియె
''పట్నంబు వున్నది బంధువులార
బాహుబలంబున భద్రముగ నుండుడు
కల్యాణముకు మేము కదలి పోతేను''
నెగడి దెబ్బదిరెండు నియోగములును
అగణితంబుగ కదిలె అరాజుగ నుండు
అన్నదమ్ములు చుట్టు కొని అతివేగ
రాంగ
పెద్దిరాజు కదిలెను భేరి వేయించి
సంపదలు తనువెంట సాగి రాంగాను
పంపాద్రి వెతలెను పసుపతిరాజు
భేరిలు భమీలు పెద్ద బూరలును
దారలు సన్నాయిలు తమ్మటంబులును
మేళైన నాగస్వరములు మించి
మ్రోవంగ
రుంజలు కేరళ్లు గూటికొమ్ములును
ఝూంఝుణి ఝూంఝుణి యని
మ్రోవ ధర క్రక్కటిల్ల
వీరణంబులు కంచు వీరమద్దెళ్లు
గొడుగుచింతల బయట గొబ్బున
నిలచె
జడియకుడని తమ్ముల స్థిరముగా
నంపె
మల్లెవువ్వవాగున పరగంగ నిలిచె
పల్లవాది రాజుల బంధువుల నంపె
వీరగొట్టంబున వెలయగ నిలిచె
అచ్చట మునుల గాంచి అతివేగమునను
సంతోషమున గాంచి సన్యాసుల
నపుడు
చేకొని పెద్దన్న ఏకచిత్తమున
రేపల్లెలో నిలచె రేమంతు డెలమి
గాసి వావిరుల జూచి కదిలెను రాజు
భద్రాచలంబున పరగంగ నిలిచె
అంత రఘురాముని అలర సేవించె
ధర్మపురమున నిలిచె తగ పెద్దిరాజు
నరసింహు నతిభక్తి నర్చన చేసె
నిర్మల మతితోడ కొలచె పెద్దిరాజు
మేయుగా దుప్పులగుంట మెరయంగనిలిచె

కోటిలింగాలను కోర్కె సేవించె
నిమ్మనాధుని గొలిచె నప్పుడు తాను
ప్రజ్వరి పట్టిన పెద్ద భూపతి నిలిచె
ప్రజారిల్లుచు నుండె పరగ విష్ణుండు
ధన్యయుభక్తిని పరగ సేవించె
మాహేశ్వరము చేరె మానవేశ్వరుడు
రహిమించు కొల్లాపురమ్మును గొలిచె
కాటగుళ్ళరాడ కరుణతో నిలిచె
గుడార్లు ఎత్తించె గొబ్బున రాజు
వొచ్చెయు పలసలు వుండి రచ్చటను

## పెద్దిరాజు కాటకోటేశ్వరుని పూజించుట

కామధేనువుల మేపేటి కడు
చిన్నపాపలు
కాటకోటేశునకు కనక పొంగళ్లు
చెలగి బాలలందరును చెల్లించగాను
కనుగొని పెద్దిరాజు గర్వంబునాను
ఆ చిన్నవాళ్లను అటకు బిలిపించె
మంచి కొబ్బరి బెల్లము మామిడిపండ్లు
పప్పు చక్కెర ఖర్జూరపండ్లు తెప్పించి
ఆ చిన్నవాండ్లకు ఆప్పు డిప్పించె
అప్పుడు పెద్దిరాజు అతివేడ్క తోను
చిన్నవాళ్లను దగ్గర చేరంగ పిలిచి
"ఇది యేమి దేముడో ఓ పాపలార!
ఈలాగున మీరు ఏలాగు వచ్చెదరు"
అని యిట్లు అడిగెను ఆ బాలల నెల్ల
కలకల నవ్వుచు కడు వేడ్క తోను
"వినవయ్య వో రాజ విన్నవించెదము
తాము మేపేటి కామధేనువులు
పదమందవలెనని పరగ సంచరము
పరమేశ్వరుని కొలుతుము
పట్టభద్రుండ"
"ఈ దేమును పేరేమి ఎరిగింపు డో
బాలలార!"
అడిగిన బాలలు ఆసతిచ్చినారు
"కొంచరు జనులు కాటకోటేశ్వరు
డందురు
గోపుల కాచేటి గోపాలవరులు
కాట్రాయు డందురు ఘనుడ
పెద్దయ్య!"
అనిన పెద్దిరాజు అతివేడ్క తోను
"ఈ కాట్రాయుని మేము పూజిస్తె
సంతాన మిచ్చునా సర్వేశ్వరుండు"
అనిన నా బాలలు అందరు నవ్విరి
చక్కగా వినవయ్య చెప్పేము మేము
"కాటకోటేశ్వరుని కని పూజ
చేయుడా
కొడుకును ఇచ్చేను కోర్కె తో మీకు"
అమృత వాక్యంబులు ఆ బాలలు పలికిరి
అనిన నా పెద్దరాజు అతిసంభ్రమముసను
ఆడబోయిన తీర్థ మెదురుగా వచ్చెను

అరవయ్యారు మూళ్ల పట్టుచీర
అతివకు తెప్పించె
సతిపతి యిద్దరు వక్కచీరకట్టుకొని
పాతాళ జలనిధిని స్నానంబు చేసిరి
పరమ భక్తితోను పరమేశు దలచి
ప్రాణాచారము పడి ప్రార్థన చేసిరి
ఓ కాట్రాయుడా కాటకోటేశ్వరా !
కాంతిసోమప్ప తమ గర్భంబునందు
పరగంగ బాలలు జన్మించితేను
నీపేరు పెట్టుదుము నిఖలంబు ఎరుగ
(అని) భక్తితో ప్రాణాచారము పడి
యుండగాను
కాటకోటేశ్వరుడు అపుడు తా మెచ్చి

కాయను పండును దోసిట రాల్చెను
కాయ పండేమి యని కలలోన అడిగితే
కాయే కాటమరాజు పండే పాపనూక
అని
శలవిచ్చెనప్పుడు శంకరుడు దయతో
ఇచ్చితినని వరము ఇచ్చె శంకరుడు
అచ్చుగా వరములు ఆ రాజు గాంచి
గుడార్ల కేతెంచె కులదీపకుండు
జంగమార్చన చేసె సద్భక్తితోను
జంగాల కన్నంబు లింగాలకు వస్త్రంబు
గోవుదానము లిచ్చె కొదువ లేకుండ
తాను శివపూజ చేసి భూపతి మ్రొక్కె
దేవపూజ చేసి దేమునికి మ్రొక్కె

## కాటమరాజు జననము

ఆరగించి సొభక్తిని అయ్యగారు తాను
పరుపైన మల్లెలా పాన్పుమీదాను
కేళిగృహములోను కదిసి రిద్దరును
మరియును సంసార మార్గంబులోను
కాంతకు తొలిచూలు గర్భంబు నిలిచె
తొమ్మిది గడియలకు తొల్చూరు చూలు
నెమ్మది గర్భంబు నెలసె నటువలెను
వళ్లు పలుచనాయె వాకర్లు తరచు
తెల్లనాయెను మొకము
ధేహంబు చిక్కె

వదనంబు వాడెను వాచవులు కోరె
చేడె చిక్కినమొదలు నీటివుమ్ములు
తరుచు
కోరె వేడుక పులుసు కోరెను రుచులు
చద్దికూడడుగుచు సఖియ కొల్పుచును
మందమాయెను కడుపు మన్నురుచి
కోరె
పాఱురువై పట్టుపెట నిల్వనందున
పైచెమటలు పుట్టె ప్రబలె గర్భంబు
రొమ్ము సరుదాయెను రోజు అధికంబు

సఖియ కుచములు పొదిలె
చనుమొనలు సలుపు
ఇంతిగర్భము పెరిగె వికసించె నాభి
కాళ్లు విలవిలదీసె కాంత నడిచినను
నీరజాక్షికి మత్తునిద్ర తరుచాయె
కదిలించ లేకుండ కాళ్లు వుర్లుజూపె
కోమలికుక్షిలో కొడుకు మెదిలాడె
వెడదయైన కడుపు వింతయై తోచె
నెలకొని తొమ్మిది నెలలు వెళ్ళినను
కాంతకు కాటమరాజు గ్రక్కున
జన్మించె
జాతకము వ్రాసిరి జనులెల్ల వినగ

"కోటానుకోటుల కూల్చ నున్నాడు
తాతతండ్రులనాటి తరమైన పగలు
భూతలంబున నితడు
పొరిమార్చగలడు"
ఆప్పుడు పెద్దిరాజు అధిక
సంతోషమున
పాపలకు చక్కెర పంచిపెట్టించె
పురణింప పదినాళ్లు పోయిన వెనుక
పురుడు పుణ్యము తీర్చి పొందుగ
నపుడు
కాటమరాజని కాంతలు పిలువ
అంతట ఏడేండ్లు అచ్చటుండగను

## పెద్దమ్మ పాపసంహారి నోమునోచి పాపనూకను కనుట

(అంతట) కల్యాణపు సోమప్ప
కలలోన వచ్చి
పాపసంహారి వ్రతము పరగ
చేయుమనెను
పెద్దమాదేవులు
పాపసంహారి దేవళానికి పరువున వచ్చి
జలనిధిలో జొచ్చి స్నానంబు చేసి
తడివస్త్రాలు విడిచి పొడివస్త్రాలు కట్టి
తడిదేయిలోనుగా వలయంబు దిరిగి
ఆదేవి నిన్మిది అతిభక్తితోను
ప్రార్థన జేసిరి భక్తితో నిద్దరు
"ఈశ్వరి! పరమేశ్వరి!
అన్నపూర్ణేశ్వరి!
ఓ యమ్మ! ఓ తల్లి! పాపసంహారి
పాపసంహారి! ఓ పరమేశ్వరి! నీవు
తన గర్భమందున తనయవై పుట్టు"
(అనిన) పాపసంహారి అపుడు
పక్కునవ్వి
"నీ గర్భమందున నేను జన్మిస్తే
నీ వంశము పెద్దిరాజు విరూపమగును

"అయితే మేలయెగాని ఆడబిడుచు
పుడితే చాలు"
ఇచ్చెదనని వరము ఇచ్చె అమ్మవారు
కాంతకు రెండవ గర్భంబు నిలిచె
కాంతకు పాపనూక గ్రక్కున జన్మించె
కల్యాణ పురోహితుడు గాంగవర్ణనుడు
జాతకంబు వ్రాసెను జనులెల్ల నెరుగ

## కల్యాణ సోమేశ్వరుడు పెద్దిరాజును జన్మభూమికి తిరిగి పొమ్మనుట

(అంతట) కల్యాణ మందున్న
కాంతసోమప్ప
పెద్దమ్మకలలోను ప్రేమతో చెప్పెను
"అమ్మరో పెద్దమ్మ అతివరో వినవె
నేర్పుగా కలజెప్పి ఈ నెలవకు దెస్తిని
సంతానముకొరకు జన్మభూములు
బాసిరి
పుత్రులకొరకు భూము లెడబాసిరి
సంతానము గలిగెను మళ్ళి పోరమ్మ
పుత్రులు గలిగిరి భూములకు
మళ్ళిపోరమ్మ"
కలగని పెద్దమ్మ తన ఘనునితో
చెప్పెను:
"సంతాన మిచ్చిన దేముడు సరివార్ని
కలియ బొమ్మనెను
కలజెప్పి దేముడు కదలి పొమ్మనెను"
అనిన నా పెద్దిరాజు అధిక
సంతోషమున
కల్యాణము చూడవలెనని గ్రక్కున
రాజు
పడసీసి గుడార్లు బరకాల పూరించి
వెల్లవేముల బయట వేగంబె నిలిచె
వెల్లవేముల బయట ఎత్తించె గుడార్లు
కావి గుడార్లు చంద్రకావి గుడార్లు
భూచక్రముగ సూర్యపుటము గుడార్లు
పచ్చపట్టు గుడార్లు వెన్నముద్దపట్టు
తెల్లగుడార్లు
పొద్దులకు ఎత్తించె పొగడపట్టు
గుడార్లు
నీడలకు ఎత్తించె నీలిపట్టు గుడార్లు
హేమాద్రిగా ఎత్తించె ఎర్రపట్టు
గుడార్లు
మహిమీద ఎత్తించె మైనపుజిడ్డు
గుడార్లు
దామసానివారు ఎత్తించిరి తడిపట్టు
గుడార్లు
కొమజాలవారు ఎత్తించిరి
కొల్వుగుడార్లు
నందుల గుడార్లు నవనందుల గుడార్లు
నందుల గుడార్లకింద ముత్యాల పందిరి

ముత్యాల పందిరికింద దేవేంద్రఅరుగు
దేవేంద్రఅరుగుక్రింద దివ్యరత్నాల
తముకము
దివ్యరత్నాల తముకమీద కొలువాయె
నారాజఘనుడు
పరమేశ్వరునికి పట్టేటి పంచవన్నెల
బిరుదులు
పంచవన్నెల బిరుదులు పాటించినాడు
కృష్ణమ్మకు పట్టేటి డెబ్బెయేడు
బిరుదులు పట్టించినాడు
దాపట తిరుమందులు వలవట వల్లవులు
భట్లు పొగడంగ బ్రాహ్మలు దీవింప
ఒొట్టీలు తమలోను సాములు
సేయంగ
రంభయు నాట్యంబు లాడుచుండగను
అంకెపదేవారి ఆటలు చూచుచు
మారాచ గంగురాజు మరివేగ వచ్చెను

## కల్యాణము గంగురాజు పెద్దిరాజును చూడవచ్చుట

వాడుగో గంగురాజు వచ్చెనంటేను
ఎదురుగా పెద్దురాజు వేంచేసినాడు
చెట్టపట్టాల్ పట్టుక చేరి యిద్దరును
కొలువుసభారులోను కొలువు దీర్చినారు
ముచ్చటలు హా ర్తలు ముదమొప్ప
నాడిరి
అప్పుడు మారాచ గంగన్న మరి వేగ
పలికె
మాధవుడు పెద్దురాజుతో మరియు
నిట్టనియె:
"వల్లవులరాజు మీరు వచ్చిన నాటనుండి
కల్యాణం దేవగిరిపట్నం ఆక్యంతాన
జనులు
కన్నులార నిదబోయిరి ఘనుడ
పెద్దరాజు"
ఆమాటకు పెద్దురాజు ఆశ్చర్యమంది
"ఎట్టువకె నిద్రబోయిరి ఎరిగింపుమన్న
మారాచ గంగన్న మరి వేగ పలికె:
''గండభేరుండాలు సారాభిసార
సారాభిసారాలు శార్దూలపక్షులు
మాయరాత్రుళ్లలో మరి కేసరులు వచ్చి
కల్యాణం దేవగిరి పట్నాల యందున్న
పేనుగుల మాష్టిల ఎత్తుకపోవు
పిల్లమేతల కెత్తుక పోవుచు నుండె
మీరు వచ్చిన నాటి నుండియు పశువులు
పట్నానికి రాలేదు పట్టభద్రుండ"
అనుచు భాషించెను ఆ గంగురాజు
కదలి పెద్దిరాజు కల్యాణము వచ్చెను
అంతట గండభేరుండ శార్దూల పక్షులు
ఆకాశవీథిని అవి నిలిచి చూచె

పెద్దరాజు కట్టిన బిరుదులు చూచి
వీరెవ్వరో ఇపుడు ఎరుగవలె ననును
వారి కులగోత్రము వారి నామావళి
తెలియవలెనని వేగ దిగి వచ్చెనపుడు
అంబోధి పెంబోధి అనియేటి పశువులు
పెద్దరాజు పెంచిన పెంపుడు చిలుకలు
గోముగా పెంచిన గోరువంకలును
పావురాళ్లతో పశువులు భాషింపదొడగెఁ
"మీ రాజుల గోత్రావళి మీ రాజుల
వంశావళి
మీ రాజుల నామావళి మిగులంగ
మాతో
చెప్పు"మని పశువులు చెంగి అడుగంగ
ఆ మాటలను విని అప్పుడు చిలుకలు
గోరువంకలు పావురాలు గొబ్బున
పలికెఁ

"హరినారాయణ వంశము
ఆదినారాయణ బిరుదులు
పాలవెల్లి గోత్రము బసువశంకర
బిరుదు
శరణంటె కాచును శరణార్థులాను
ఎదురుతిరిగిన వారి వెనుదగిలి
నరుకును
శరణాగత బిరుదు మారాజు
చెల్లించుచున్నాడు"
ఆ మాటలు విని అబ్బురపడుచు
గండభేరుండాలు గ్రక్కున పలికె
"(మీ రాజు) శరణాగత బిరుదెప్పుడు
చెల్లించుకొనెను
ఏ విధముగ గలిగెనో ఎరిగించు"మనిన
అనిన రామచిలుకలు అతివేగ పలికెఁ

## గోవర్ధనగిరి చాటువ

"ద్వాపరమున కృష్ణునితల్లి యశోద
వేగమే దేవేంద్రునికి యజ్ఞము గావించె
దేవేంద్రునికి పాలవెల్లి కట్టించినాది
నారదబ్రహ్మ వచ్చి సయముగా
నపుడు
తూరిమి తోడుత కృష్ణుతో పలికె
మీ తల్లి ఇంద్రునకు మేలిమిగాను
ప్రీతితో పాలవెల్లి పెంపుగా కట్టించె
ఓ స్వామి లోకాలకు కర్తవు నీవనిన
ఆ మాట విని కృష్ణుడు
ఆ మ్మసముఖానకు
వేవేగముగ వచ్చి ఇట్లని పలికె

ఏమి విచిత్రము గావించితివి నీవు
పశువులను ఇంద్రుడు పాలించి
దయతో
కోడెలను పెయ్యలను కూర్మి కాపాడునని
పాలవెల్లి గట్టి స్తి పరమాత్మ యనిన
ఇలవేల్పునై నేను ఇంట వుండగను
తక్కిన వేల్పుల గొలువ ధర్మమె
తల్లి
పాలవెల్లిని గోప బాలకులచేత
కొల్లలాడించెను కృష్ణమ్మ తాను
నారదబ్రహ్మ యిది నాణెముగ జూచి
దేవేంద్రునితో నపుడు తెతియ
నిట్లనియె
నీపేరు జెప్పియు నిఖిలంబులోను
యశోద ఒక పాలవెల్లి గావించె
కొల్లలాడించెను కృష్ణుడు కినిసి
అని నారదుడు చెప్ప అలిగి
ఇంద్రుండు
ఆవేళ కురిపించె ఆపులమీద
రాగిడించి ఘోరముగ రాళసిడుగుల
వాన
ఆ వానకు ఓర్వలేక అఖిల జనులంత
పరమాత్ముని మరుగున పరగ
పోదామనుచు

ఎనభై నాలుగు లక్షల జీవరాసులు
వేగంబె వచ్చి
కావవే గరుడవాహన : కావవే
గజేంద్రవరద
కావవే వైకుంఠవాస : కపటనాటక
సూత్రధారి :
కావవే కౌసల్యగర్భ రత్నాంకుర :
కావవే దేవకీనందన : కావవే
పద్మనాభ :
కావవే వటపత్రశయన : కావవే
క్షీరాబ్ధిశయన :
శరణు శరణు వో స్వామి : మీ
శరణు జొచ్చితిమి
శరణంటె కాచేవు శ్రీకృష్ణస్వామి :
కినుకతో తన వేళ్ళ పెళ్ళగించెను
కొండ
గోపర్ధనగిరి కొండ గొడుగుగా పట్టెను
ఎనభై నాలుగు లక్షల జీవరాసులును
ఆ కొండక్రింద దాగె ఓ పశులార :
పరమేశ్వరునికి చెల్లేటి పంచవన్నెల
బిరుదులు
ద్వాపరయుగమున మా రాజు
చెల్లించుకున్నాడు
ఓ గండభేరుండ పశులార : ''

## పెద్దిరాజు గండభేరుండములను అదుపులో పెట్టుట

ఆ వార్తలకు పశు లిట్టని పలికె :
"వినరె రామచిలుకలార వివరంబు గాను
(మేము) ఒక్కొక్క ఈకెకు కుప్పెడు రక్తము ఇస్తాము
అలరంగ మీరాజును గండభేరుండాల యోగశాల
గాజుకంబాలు వేసి కట్టించు మనుడి
గండభేరుండాల యోగశాలలోను
కొలుపు దీర్చి మీరాజును కూర్చుండమనుడి
ఎన్నాళ్ళు మీ రాజు ఈభూమి నున్న
అన్నాళ్ళు మేమిందు చరించేది లేదు"
అని చెప్పి శరభ శార్దూల పశులు
అంబర వీథులకు అవి ఎగసిపోయె
రామచిలుక లా వార్తలు రాజుకు చెప్పెను
కలకల నవ్వుచు ఘనుడు పెద్దిరాజు
గాజుకంబాలు తెప్పించి గండభేరుండ
యోగశాల సపుడు కట్టించినాడు
కృష్ణసంతలి రాజు తెల్లవారంగ
ప్రొద్దుగూకగ మమ్ము తలుస్తున్నాడు
అంబరవీథుల పశులు అధిక సంతోషమున

పాలసముద్రమున కొచ్చె పశు లప్పుడును
అప్పుడు పెద్దరాజు అతి వేడ్కతోను
గండభేరుండాల యోగశాలలోను
చక్కగ నేలను చదురు చేయుమనెను
రాజులు మంత్రులు రమణ తోడుతను
నడివీథి నిలిచిరి నాయకులు భటులు
ఘనుడు పెద్దరాజు గాంభీర్యమునను
కొమరవాగంబుతో కొలువు కూర్చుండె
మారాచవారి పరిచారకు లంత
పెద్దరాజు కొలువుకు ఏతెంచి చూచిరి
గంగురాజు కొలువుకు పోయి గ్రక్కున విన్నవించిరి :
"రాజాధిరాజ ! ఓ రాజదేవేంద్ర !
రాజ పరమేశ్వర ! రాజశేఖరుడ !
రాజ కంఠీరవ ! రాజ మార్తాండ
రాజ తేజోనిధి ! రాజాధిరాజ !
మారాచ గంగురాజ ! మా మనవి వినుము
వంరాజసుతుడు వంశవర్ధనుడు
పెద్దరాజు అను పేరి భీమబలుండు
నిత్యసత్యకీర్తి నిలిచియున్నాడు"
అని విన్నవించిన మారాచ గంగన్న
ఏరువ రాజును చూడ ఏతెంచె నపుడు

ఆతని బంధువులుసు ఆత్మవర్గముతో
చతురంగ బలములు చేరి కొలవంగ
హెచ్చుగా పరాకులు హెచ్చరిక సేయ
పచ్చబద్దలవారు బరాబరులు సేయ
భేరీమృదంగములు బిరుదు
వాయిద్యములు
ఆరూఢిగా క్రోప అవని కంపింప
భూరివిక్రమశాలి భుజబల భీము
పొగడగా పట్నము భోరున వెడలె
పెద్దభూపతి కొలువుకు పెంపుగా వచ్చె
ఆలింగనము చేసి అంత కొలువాయె
కనకవస్త్రాలును కట్నాలు ఇచ్చె
గంధము కస్తూరి కలిపి గిన్నెలను
పెద్దన్న వురమున పెంపుగా నపుడు
అగరు శ్రీగంధము అలదిరి పైని
తబుకులు తాంబూలములు తశీరీబు
లిచ్చి

"విను పెద్దురాజ ! ఓ విభవదేవేంద్ర !
మా మనవి వినవయ్య మండలాధీశ !
నేనేలు రాజ్యము నీ వేలుమనెను
అన్నదమ్ములము మన పులర
ఇద్దరము
భ్రమతగా ఇద్దరము కూర్మి నుందాము
దెస బల్మిగా చాల తేజరిల్లెదము
అన్నదమ్ముల మారుగా
అనుభవింతాము
ఫలమేమి గలిగిన పంచుక భోంచేసి
పగవారిని సాధించి పట్నమేలుదాము
కల్యాణపురము నీది కవులావులు నావి
కోటయున్నవి ఏలు గొబ్బున నీవు
గొబ్బున కల్యాణముకు
కదలిరమ్మ"నెను

## పెద్దిరాజు కల్యాణ నగరమున నిలచి పోవుట

వెడ్కతో కల్యాణముకు వేంచేసినారు
వకవాడ జనులను వరుస రప్పించి
కవిజనుల పురోహితుల కాపుకరణాల
పెదబీచల ఇండ్లు వెళ్ళిపొమ్మనెను
అప్పుడు మొరలకిరి అందరు జనులు
వొచ్చిరందరు ఓం లింగ నమశ్శివాయ
యనుచు
తాతతండ్రుల తరము తర్లక వుంటిమి
భూతలమున తమ తరము పొలుపుగా
వచ్చె

కట్టిన గ్రామములు కాంతసోమప్ప
విడువ లేమని ప్రజలు విలపింప
సాగిరి
అంచరు జనులును అలమట పడగ
ప్రజలను జూచెను పశుపతిరాజు
"ఇది ఏమి చోద్యము ఏమి గంగన్న!
మాకు గృహములు కావలెనని మరి
వేగమునను
వీరిని పొమ్మంటివి పసుధేశ్వరుండ!
తీర్థయాత్ర వచ్చినవారికి స్థిరమైన
గృహములు వలదు
వారి యిండ్లకు వారిని వెళ్ళనంపించు."
గంగన్న పెద్దురాజు కదలి నగరునకు
మాధవుడు పెద్దురాజు మారాచవారి
నగర
పాలును నేతులు పరగ షణ్ణములు
మేలైన పెరుగును మీగడలు జున్ను
చారు బచ్చలికూర గోవుల చల్ల
ప్రియమైన పేరుగల పిండివంటలును
నయముతో మంచి రాజనాల
అన్నములు
పచ్చళ్ళు పప్పును పానకంబులును
అచ్చావుల వెన్న కజ్జములు మొదలు
మారాచ ముద్దమ్మ మరియు వడ్డించె
పరమాన్న మెలమితో బంతి భోంచేసి
కల్యాణము తర్లి గుడారాలకు వచ్చె
గరుడదెక్కెములు గండభేరుండ
బిరుదులు
చరుసగా బట్టిరి వన్నెదెక్కెములు
హనుమంతు బిరుదులు
జగజంపు ఝల్లు దెక్కెములు
గంగన్న ఇరుగడల గ్రక్కునపట్టించె
ఈ విధమున పెద్దన్న వేంచేసి రాగ
మంగళం బలికె శుభమంగళం బనుచు
అంగసలు ముత్యాల హారతులు ఇవ్వ
గండభేరుండ యోగశాలకు గ్రక్కున
వచ్చి
కొలువు గూర్చుండిరి గొబ్బున నంత
ఆప్పుడు పెద్దురాజు అతివేడ్కతోను
మారాచ గంగురాజుతో మరియు
నిట్టనియె:

## పెద్దిరాజు కనకదేపల్లె కట్టించుట

"మించిన ఎలమంచి మిగుల దక్షిణాన పెద్దలు ఏలినారు పెద్దగవిళి పట్నము
అంచితముగ ఏలినారు పిన్నలు ఏలినారు పినగవిళి పట్నము
అసురావతిపట్నము తాతలు ఏలినారు ద్వారకాపురి పట్నము.

మతి మంతు లెంచంగ మంచి సజ్జనులు గరిడి సాధనబంటు గంగు రాఘవన్న
దిక్కు-ల తన కీ ర్తి జనులు ఎంచంగ గంగు రాఘవునితోడి సంగడీడు
కల్యాణానకు తూర్పున కనక రేపల్లె ముద్దమ్మ రాఘవుడు
దినకరుని పేరిట దివ్యరేపల్లె ముద్దమ్మ రాఘవునితో సంగడీడు :
కట్టించు''మని పెద్దిరాజు ఘనుడు తా కల్యాణ యోగధీరుడు కాటమరాజు
బలికె శంభుని వరమున పుట్టిన చెన్న
కట్టించె గంగన్న ఘనత మీరంగ సోమలింగము
తూర్పున వక మేడ సూర్యుని కెదురు వినుతి కెక్కి-న కాటమ విక్రమశీలి
పడమట వక మేడ బాంచంద్రుని గరిడి సాధన చేయుచు ఘనుడు
కెదురు తావుండె
దక్షిణాన వక మేడ ధనకోట కెదురు కల్యాణపు గంగన్న ఘనుగు
ఉత్తరాస వక మేడ కాశివిశ్వనాథున పెద్దురాజు
కెదురు మందన కుంభిళ్ళకు దండు మరి వేగ
నాలుగు మేడల నడుమ నందుల తరలె
దివాణము గంగరావుల బయట గంగన్న
మరవని పందిళ్లు మరి గజ్జమేడలు అందలము దిగెను
వంటింటి కూటాలు వరస మిద్దెటిండ్లు ''ద్వారావతీపుర దక్షిణ కేళిరాయ :
వంటించి కట్టినారు మద్దికాయల చవికె జంగభూపతివై రి : సంగ్రామలింగమా :
మద్దికాయల చవికెలో మన్నీడు గండభేరుండాల గజ వేటగాడ :
కొలువాయె మన్నెసింహాల వై రి : మన్నీడ
కల్యాణ పురిలోను ఆ గరిడిలోను పెద్దురాజ :
మన్నీల గెలిచిన మహా బిరుదురాజు సంతానముకొరకు సరివారి నెడబాసి
పందాన గుండె త్తి పల్లదామడేడి వ స్తివి
ఉగ్గత్తపాపుని బట్టి జయభేరి సంతానము కలిగెను సరివారి
మ్రోయించి గలియబోవన్న
వీరకేతుని బట్టి వీపు రాలించి బాలల కొరకునై బంధువుల నెడబాసి
మే-ని వీరయలు చెల్లించుకొన్నాడు వొ స్తివి

బాలలు గలిగిరి బంధువుల కలియ పోవన్న
పుత్రులు గలిగిరి భూములకు మళ్ళిపోవన్న
పుత్రుల కొరకునై భూమి లెడబాసి వొస్తివి
ఆమాటంపు పెద్దురాజు అళ్ళున సవ్వి

## పెద్దిరాజు గంగురాజువెంటు విజయ యాత్రలకు వెడలుట

''వినవోయి గంగన్న ! విశదంబుగాను
సరియైన రాజుతో జగడంబు గలుగ
కదలి పోకుండగ ఘనుడైన రాజు
పట్నాస వుండేది పంతంబు గాదు
నీ కార్యశూర్యము నే చూడవలెను
నీ వడిగలతనము నీ పరాక్రమము
నే చూడవలె గాన నేను నీవెంట
మదనకుంభిళ్ళకు కదలి వచ్చేను''
ఆ మాటకు గంగురాజు అపు
డిట్లగనియె :
కల్యాణ పురమున గట్టించినారు
కట్టించినారు శంఖచక్రాల గరిడి
ముగ్గురు (మతిదేవిరాజులు)
కట్టించినారు ముత్యాల గరిడి
ఘనుడు కాటమరాజు గరిడిలో
సాధనము చేయుచున్నాడు
ఏనూరు కటారి కోలలు ఏనూరు
మున్నూరు కటారికోలలు మున్నూరు
కోరణ్ణ
కోరణ్ణ ధట్టిరాజు కటారి
బలియిస్తున్నాను
కటార్న ధట్టిరాజు కోరుడుకు
బలియిస్తున్నాడు
వురువడి వచ్చి వుక్కు స్తంభం
అక్కున గుద్దుచున్నాడు
వురువడి వచ్చి రాజు బంగారు స్తంభం
నలియ బెనుగుచున్నాడు
రాగి స్తంభాన రాజు రాగడిల్లుచున్నాడు
వినప స్తంభాన పెనిగి రాజు వెనకకు
లమువువేయుచు
వుక్కు స్తంభాన రాజు వురవడి
పెనుగు
ఏదుము రాళ్ళ గోతము ఎత్తి
యాడుచును
ముత్తాము రాళ్ళ గోత్రము ముంచేత
జిమ్ము
పందూము రాళ్ళ గోతము పట్టి
యాడుచును

పన్నిద్దరు రాజుల గూడి భారతము చదువును
పన్నిద్దరు జెట్టీల గూడి పడితాఁ జట్టు
వీరులు శూరులు విరాటపట్నం రాజులు
కనుము గంగురాజు కల భీమరాజు
కోటి గోపాలకులు కూర్మి పట్నాల రాజులు
గురువుపట్నాల రాజులు లింగపట్నాల రాజులు
చోడపట్నాల రాజులు వీర గంగన్నశూరులు
మొదలై వఁరాజులు ముదము తోడుతను
గంగువారి గరిడిలో ఘనుడు కాటమరాజు
సంగ్రాఘ విజయుండు సాము చేయుచునుండె
(అపుడు) పెద్దురాజు కొమారుణ్ణి పేర్కొని పిలిచె
గంగువారి గరిడిలోని కాటమరాజు
తండ్రికొలువుకు వచ్చి దండంబు పెట్టెను
ఎదురువచ్చి కొమారుణ్ణి ఎత్తుకొని దించెను
దెక్కిలి ముద్దాడి చేరి చల్లాడి
తొడలపై కొమారుణ్ణి కూర్చుండ నుంచుక

"విసవోయి కొమారా :
విన్నవించెదను
కల్యాణపు గంగురాజు
కదలిపోతున్నాడు
మదనకుంభిళ్ళమీదికి
కదలిపోతున్నాడు
నేను గంగన్నశూరి దండు
పోతున్నాను
మదనకుంభిళ్ళ మీదికి దండు
పోతున్నాను
మదనకుంభిళ్ళ మీద యుద్ధము చేసి
చెలువుగా యుద్ధము చేసి చెల్లితినై స
రేయెల్ల కొమార పగులు గావలెను
పగులెల్ల కొమార రెయ్య గావలెను
పట్టపగులె కొమార నక్షత్ర మండలము
కానరావలెను
నెలతప్పి పొడవ వలెను నేలతిమురు
పుట్టవలెను
కాంతిగల చంద్రుండు కళలు
తప్పవలెను
నీ నగర్వున వుండేది వుత్తర
జంఝుము
పెనుబాముల వలె నీ అ త్రను
పెనుగాడవలెను
నీచేత నుండేటి
పిల్లల కొరుడు కటారికోల
ముదమొప్ప మూడు చేతులు దరి
తప్పవలెను

గంగువారి గరిడి ఎర్ర కాపురు
కప్పపడెను
సీవు పూజ చేసేటి గరిడి బేతాళుడి
పక కంటి పుపకంబు పక కంట
రక్తము కారపడెను
సీకు చేయించిన కొరకుట్లు చేదై
వుండెనా
పుదనకుంభిళ్ళమీద మా అయ్యా
చెల్లెననుకో
చక్కని కొమక :కోటిసంపద
గోకుళము పుర్నది
బాలబుద్ధుల మాని బంధువుల పోషించు
పుని వేగ పంపాద్రి చుళ్ళిపో
కూర :''
అని చెప్పి గరిడికి వెళ్ళ నంపించినాడు

## కనకదుందుముల కోట గెలుపు

గంగన్న పెద్దురాజు కదలిరి వేగ
మదనకుంభిళ్ళ మీదికి మరి వేగ
తర్లిరి
కనకదుందుముల కోటకు కదలి
వచ్చినారు
మూడు నెలలు పదిహేను దినములు
ముట్టడి వేసినారు
అంతట ఆ కోట కోల్పోక వుండెను
రక్కసులు దానవులు ఆ కోటకు
కావిలి
కొమ్మ కొమ్మ కొ త్తళాన కోటివేల
దానవులు కావిలి
ఎందునా ఆ కోట స్వాధీనము
కాకుండాను
యాదవులు కొలిచేటి అష్టమా చుర్గ
తిరుమందులు కొలిచేటి తిన్నెవేల్పు
గంగ
ఆవుల వల్లమ్మ కొలిచిన ఆదిమాశ క్తి
ఆరాత్రి పెద్దురాజు కలయందు వచ్చి
"ద్వారావతి సింహరాయ :
దక్షకేరాయ :
జంబూపతుల వై రి : సంగ్రామ
లింగమా :
గండభేరుండాల గబవేటగాడ :
ఇట్ల నీకీకోట సాధ్యంబు కాదు
కోట చుట్టూవున్న కొరివి దయ్యాలు
మంకు భూతాలు గర్భరాక్షసులు
దుష్టభుతాలు కొరివిదయ్యాలు
ఈ కోటకు కావిలి వల్లవులరాజ
భూతాలతో కోట భూతళించున్నది
గచ్చ కోరిందలు కలబెరిగి యున్నవి
ఇంచుకు వుపాయము యాదవరాజ :
కుంభాలు పోయించు కులదీపమునుడ
వాలారుగోళ్ల కిన్నెర వాయించి నేను

దానవుల కుంభాలకు దెత్తు
ధనుము కొండ రాజ :
కుంభాలు ఆరగించి దానవులు కూటి
సొమ్మ బట్టును
మత్తులై దానవులు మరిచి నిద్రపోగ
బంటుకు వకజంయెము పరగ
కాల్చుకొని
దానవు లన్నించిని పుడియ
కాల్పించు"
కలజెప్పి ఆ గంగ కడకు వైదొలిగె
కుగని పెద్దురాజు గ్రక్కున లెగచె
పనులవారిని బిలిచి పంపె నా రాజు
"ఓ పనులవార : వేగమే మీరు
వరికూటి కుంభాలు వాముల పొడుగున
కొరికూటి కుంభాలు కొండల
పొడుగున
జొన్నకూటి కుంభాలు చొప్పవాముల
పొడుగున
నంజుడు వండించి నడిరాసులమీద
పెయ్యండి"
కుంభాలు వండించె కులదీపమనుడు
పదహారు మెట్ల కిన్నెర వాయించె గంగ
కలకల నవ్వుచు కిలకిల వచ్చెను
దానవుల కుంభాంతు దెచ్చె దైత్య
సంహారి
ఆరగించి దానవులు కూటిపొక్కు బట్టి
మత్తులేక దానవులు మరచి నిద్రపోగ
బంటుకు పక జంయెము పెట్టించె
రాజు
దానవుల సన్నిటిని పండి కాల్చు
మనెను
దక్షిణ కొత్తళాన దామసాని వాదెక్కిరి
పడమటి కొత్తళాన మారాచగంగన్న
ఎక్కెను
ఊరుపు కొత్తళాన కోటి గోపాలకు
లెక్కిరి
వుత్తరా కొత్తళాన వుర్వీశుడు పెద్దు
రాజు ఎక్కెను
కొరివి పొట్టిభూతాలు కొండలు పట్టెను
దివిటీలు కాల్చిన దిక్కులు తెలియక
అరుచుచు భూతాలు అడవులు పట్టెను
కోట లగ్గలకెక్కి కొల్లబుచ్చినారు
కోటలో రాజుల గొంతుకలు కోసిరి
చితచితగా శిరస్సులు నరికిరి
ముక్కులు చెక్కులుగాను ముఖాల
కోసిరి
బారిగొర్ర రీతిని బలముల నరికిరి
కనకదుందుముల కోట కాలి ధూళి
బుచ్చినారు
గొడుగులకింది రాజుల గొంతుకలు
కోసిరి
చలపట్టి రాజుల తలలు ఖండించిరి
ఎదరించిన రాజుల ఇలమీద కూల్చిరి
పోరాడిన రాజుల పొట్టలు చించిరి

రాయగుడార్లు చొచ్చి రాజుల
తెగటార్చిరి
పున్నెగుదార్లు చొచ్చి పున్నీల నరికిరి
గుర్రాల నరికిరి గుట్టలుగాను
ఏనుగుల నరికిరి యుద్ధరంగమున
తనంతేసి రాజుల శిరస్సులు ఖండించి
మారాచగంగన్న గొడుగుకొమ్మల
కట్టించినాడు
తనంతేసి రాజుల శిరస్సులు ఖండించి
వల్లవుల పెద్దన్న గుర్రపు అంతెల
కట్టించినాడు
కలుభూత గంగురాజును బట్టి కల్లు
గానుగ లాడించినారు
కనకదుందుముల కోటలో కాలభైరవుని
కావలి వుంచినాడు
కల్యాణము దేవగిరి రాజులు
కదలివచ్చినారు
కల్యాణపు రాకొమార్తె లు కడు
వేడ్కతోను
ఉప్పలిగె మేడలెక్కి రాజులు పచ్చే
ఉన్నతములు చూస్తూ వున్నారు
పగరాజుల శిరస్సులు మీదుగా వచ్చెను
మారాచ గంగన్న కిందుగా వచ్చెను
పగరాజుల శిరస్సులు కిందుగా వచ్చెను
వల్లవుల పెద్దురాజు మీదుగా వచ్చెను
కల్యాణాన వున్న గంధర్వశ్రీలు
తెచ్చిరి నివాళి తేజముగ రాజులకు

పట్టవచ్చి నివ్వాళి భామలు చూచిరి
గొడుగుకొమ్మల శిరస్సులు గురుతులు
చూచి
గుర్రపు అంతెల శిరస్సులు కొమ్మ
లందరు చూచి
తలలు వంచుకొనిరి తరుణ లందరును
కీర్తి అపకీర్తి ఎరుగని రాజుకు
వీలపట్టవలెను :
అరపయ్యారు పళ్ళాల నివ్వాళి
పెద్దన్నకు తెచ్చిరి
అప్పుడు పెద్దురాజు అంపరిని చూచి
''మాకన్న పెద్దవాడు మారాచ
గంగన్న
అక్కడ పట్టుడీ అందరు పోయి''
పట్టుమన్న మాటలకు భామలు నవ్విరి
''మాకు సంతానము లిచ్చినాడు
కాంతసోమప్ప
సోమప్పకు నివ్వాళి సొంపుతోపట్టు''
మనెను
మారాచ గంగురాజు ఆ మాటలు వినెను
చిన్నబోయెను రాజు చిత్తంబులోను
మాట్లాడక గంగురాజు తన మందిరము
కరిగె
వల్లవుల పెద్దురాజు వడి నవ్వి పలికె
వేగితెల్లవార తెలియ గుడారు
లెత్తించినాడు
డమడమా రణభేరి తముకు చాటించె

కంచు రెణభేరి వేయించి కదిలె
పెద్దరాజు
వుస్నతముగా కదిలె పుర్వేశ్వరుండు
పన్నె లక్షగు రాలు పరుస
అందలాలవారు
దాపట కొలిచేటి చండనాయకులు
పలపల గొలిచేటి చాలు మన్నీలు
సామంతవర్గము రాజును చేరె
కొలుపంగ

అందరు రాజులు అశ్వాల నెక్కిరి
కొందరు రాజులు గోడిగల నెక్కిరి
పల్లకీ లెక్కిరి బలువు మన్నీలు
తురగాల నెక్కిరి దుష్ట గోపకులు
మేలిమి ప్రజాలు కెళ్లించినట్లు
కులముపగ కాదు గోత్రముపగ కాదు
దాయాదిపగ కాదు తనపగ కాదు
మూరాచ పగలకు మరి దండు కదిలె

## ఏడు కుంభిణుల గెలుపు

వీరకుంభిణికి దండు ఎత్తించె నపుడు
వీరకుంభిణి మీద యుద్ధంబు చేసె
వీరకుంభిణి ఏలేటి కృతాంగవీరుని
బట్టి
వీపుచర్మము వొలిపించె రాజు
వీరతమ్మటములు మూయించిరారు
గోపకుమాళ్ళచేత ఆ కోట
కొల్లబెట్టించినాడు
విరమహాంకాళి అనే దేవతకు కావిలి
వుంచినాడు
వీరకుంభిణినుంచి రాజు విజయకుంభిణి
వచ్చినాడు
వీరతమటము తమకు వేయించినాడు
విజయకుంభిణి పొడిపించి వీపు
లేత్పరచె

విజయకుంభిణి ఏలేటి వీరకేతువుని
వీపుచర్మము వొలిపించినాడు
కంచుభేరి మూయించినాడు ఘనుడు
పెద్దురాజు
కనివేన రణభేరి తమకు వేయించి
కంచుకుంభిణికి రాజు గ్రక్కున
వచ్చెను
కంచుకుంభిణి బొడిపించి గోరలాడించె
కంచుకుంభిణి ఏలేటి కాలకేతుపరాజును
బట్టి
కదలకుండ కత్తుల బోనులో
వేయించినాడు
కనకము గోపకుమాళ్లచేత
కొల్లబెట్టించినాడు
కనకదుర్గ సక్కుడ కావిలి వుంచినాడు

కంచుకుంభిణి రాజు గజకుంభిణికి
వచ్చె
గజకుంభిణి ఏలేటి గాయ
గోపాలరాజును బట్టి
కదలకుండ కావుపాతళ్ల వేయించినాడు
గజదేవతను అచ్చట కావలి
వుంచినాడు
గజకుంభిణి రాజు రాయకుంభిణికి
వచ్చె
రాయకుంభిణి ఏలేటి రాజశేఖరుని
బట్టి
రవ్వగాలల వేయించె రాజు పెద్దన్న
రాయకుంభిణివాడు రత్నకుంభిణికి
వచ్చె
రత్నకుంభిణి ఏలేటి ఏగురు రాజుల
బట్టి
విసురుగాలాల వేయించె
వుగ్రకోపముస
రత్నములు కొల్లబెట్టించినాడు రాజు
పెద్దన్న
కొల్లాపురిదేవతను కావిలి వుంచినాడు
రత్నకుంభిణివాడు కుంతలం వచ్చెను
కుంతలం బొడిచి సామంతుల
మేల్కొల్పినాడు
సామంతలం బొడిచి వేయించినాడు

కొర్లమీద పీనుగుల దించుక పోకుండ
ఎగసి పోకుండ
కొర్లపెంట ఆనే దేవతను కావలి
వుంచినాడు
సామంతలమువాడు వేగ దాంతవాళి
ధిగు దాంతవాళి
ఏడు త్రిపురపురములు ఏడు
శివ నాటకములు
ఏడు వల్లకాపురములు ఏడు
గుజ్జనాటకములు
జంగప్రతావుని కోట లింగప్రతాపుని
కోట
నారధుళి బిరాధుళి బెండు
బెండపురిపట్నము
కోడిముక్కురాజ్యము కకభూర్లక
మత్స్యలోక సర్పలోక సప్త ఏడు
కాండాలమీచను మన్నీడు పెద్దురాజు
సూర్య సోమ వీథులు ఏర్పరచినాడు
పీర శూరుంతోడ వాదించినాడు
కల్లుభోతు గంగురాజుమీద కదిసి
యుద్ధము చేసెను
కలుబోధి గంగురాజు కల్లుగానుగ
లాడించినాడు
కోటలు గోపకుమాళ్ళచేత
కొల్లలాడించినాడు

## పెద్దిరాజు సన్యాసుల కోటను ధ్వంసము చేయుట

చెలగి సన్నాసులకోటకు చయ్యన
కదిలెను
చతురంగ బలములు సేనల జూసి
కోటలు విడిచి గోడు గుడుచుచును
పట్నము విడిచి పారిపోయిరి
ప్రాణాలకొరకు
కారుణ్యమున పెద్దన్న కాల్చె బాణాలు
కాల్చిన బాణాలు కారణార్థమున
సన్నాసుల మఠములో చయ్యన బడెను
కార్చిచ్చు అనే బాణము గ్రక్కునవచ్చి
మఠములోపల బడి మండెను మంట
శిశువులు బాలలు శ్రీకాంత లంత
కటకటా సన్నాసులు కాలుచు బలికిరి

## సన్యాసులు పెద్దిరాజును శపించుట

"హరహరా ! పెద్దన్న !
హత్యకట్టుకొంటివి
(నీకు) సరియైన రాజుతో జగడము
చేయవలెను
ఈ డైన రాజుతో యుద్ధము
చేయవలెను
(నీకు) జోడైన రాజుతో
జుమ్ముమూకవలెను
దిసదినము తిరుగుడుము దిగంచలము
మేము
దూరూరి భిక్షము గుళ్లోది నిద్ర
యోగులము భోగులము
యతీశ్వరులము మేము
మఠము సొదబెట్టితివి మన్నీడ నీవు
మఠము సొదబెట్టిన మాత్మ్ము లెవరోయి
మఠము సొదబెట్టిన మన్నీడు గర్భాన
అబ్బరపు కొడుకైన ఆకబడుచైన
(మాకుమల్లె) సన్నాసు
లవుచు"రని శపియించిరాదు
ఆ శాపమే పెద్దన్నకు అంబులై
తాకెను.
అప్పుడు పురజనులు అంచరువచ్చి
సన్నాసుల మఠమని చెప్పిరి రాజుకు
ఆది విని పెద్దురాజు ఆ తావు తల్లెను
భదిరి విదర్భరాజు మీదికి
దండెత్తినాడు
విదర్భరాజుమీద విద్ధము
చేస్తూవున్నాడు

కుంభిణి రాజులను కూలంగ నరికి
కోటలో రాజుల గొంతులు కోసి
కరివేము నరికించి స్తంభ మెత్తించి
స్తంభాన మీసరగండమే తూము
తవ్వించి
తూమున తూమెడు జంఝూలు తూల
పోట్లాడెను
తూమున జంఝూలు కొలబట్టించినాడు
భట్టు జంఝుము కాకుండ బ్రాహ్మని
జంఝుము కాకుండ
తాను తెచ్చిన రాజుల జంఝూలు
కొలబట్టించినాడు
కోటి యని జంఝూల కొలవంగ
బోతే
కోటికి వక జంఝుము కొదువై
యుండెను
జంఝుము కొదువై నప్పుడే
స్వర్గలోకము కొదువన్నాడు
స్వర్గలోకము కొదువై నప్పుడే
పౌరుషమందు కొదువన్నాడు

స్తంభాన నిలిచిన గోపకుమాళ్ళు
కదలి పొమ్మనెను
"గోవుల కొండయ్య, గోవుదార మల్లు
బత్తుల పీరన్న, భగీరథుని వెంగళు
పెయ్యాల రామన్న, భాండారు
రాగన్న
జన్నాల మాధవుడు,జంప లక్ష్మన్న
భట్టులు బ్రాహ్మలు పయనమై
పొమ్మ"నెను
స్తంభాన గోపికొమాళ్ళు కదలి
వచ్చినారు
ధూపదీప నైవేద్యములు తుష్టిగా
బెట్టి
అర్చించి స్తంభమును అవనిపై నిలిపి
పూజించిరి స్తంభమును పురోహితు
లంత
కుడిచెయ్యి లోనుగా వలయంబు తిరిగి
దారబోసి అందరూ వందనం చేయగా
భళభళ వురిమి దక్షిణ కాంబోధి
దక్షిణ కాంబోధి ధరణిమీద వారిగె

## వాలి కేతువరాజు వంశచరిత్ర

దక్షిణకాంబోధి ఏలినవాడు వాలి
వాలికొమారుడు అంగదుడు
అంగదుని కొమారుడు నిశ్శంకరుడు
నిశ్శంకరుని కొమారుడు
ఉమామహేశుడు

ఉమామహేశుని కొమారుడు
హస్తపతిరాజు
ఆరు శిరస్సులు పన్నెండు హస్తాలు
గలవాడు

హస్తపతిరాజు కొమారుడు
బాలి కేతువరాజు
మూడు శిరసులు ఆరు హస్తములు
గలవాడు వాలి కేతువరాజు
వాలి కేతుపరాజు జంఝుము కోసము
వారుగా వున్నది
కాలయముని వలె జంఝుము కట్టడై
యున్నది
శనేశ్వరుడనే జంఝుము చాలక
యున్నది
ఆ వార్తలు పెద్దలు అందరు చెప్పగా
అక్షున నవ్వెను ఆప్పు డిట్లనియె
తన రెండు భుజములు తలమించి
పెరిగె

కుడిమీసం ఎగవేసి గుడ్లెర్రజేసి
"పిన్నలార ! పెద్దలార !
పురోహితులార :
నాకన్న పెద్దలార ! నా యన్నలార!
నాకన్న పిన్నలార ! నా తమ్ములార !
వకరి పోటు వకరు మెచ్చనివారు
సూ మన్నీలు
అన్నపోటు తమ్ములు మెచ్చని
మహనీయ సురలార !
తమ్మునిపోటు అన్నలు మెచ్చని
దండి నాయకులార !
నా ప్రతిజ్ఞ చూడుడు
బావమరుదులార !
దిగ్గధీరుల వంటి తిరుమందులార !"

## వాలి కేతువరాజు జంఝుము కాటమరాజు పేరున వచ్చుట

అని పేరుపేరున అందరిని పిలిచి
"ఈ జంఝుము ఎవరిపాల వచ్చెనో
వివరించు మీనెను
ఏ అన్నపాల వచ్చెనో ఏ
తమ్మునిపాల వచ్చెనో
ఏ బావపాల వచ్చెనో ఏ మరిదిపాల
వచ్చెనో
ఏ బాలునిపాల వచ్చెనో ఏ బంటుపాల
వచ్చెనో

గంగన్నపాల వచ్చెనో భుజుడు
పెద్దురాజు పాల వచ్చెనో
ఎవరిపాల వచ్చెనో ఎరిగింపు"మనెను
అనిన ఆ పెద్దలు అవ్వటిక్కుల
అర్చించి
ప్రస్తులు చూచి పరగ నిట్లనిరి :
"ద్వారావతి సింహమా ! దక్షిణ
కేళిరాయ !

కుంభిణి మానపర్ధన : కులదీప
ఘనుడ :
గండభేరుండాల గజవేటకాడ :
వార్తగల మన్నీడ : వల్లమ్మసుతుడ :
ఏ అన్నపాల రాలేదు ఏ తమ్మునిపాల
రాలేదు
ఏ బావపాల రాలేదు ఏ బంధునిపాల
రాలేదు
ఏ పాశెగానిపాల రాలేదు ఏ బంటుపాల
రాలేదు
గంగన్నపాల రాలేదు ఘనుడ
నీపాల రాలేదు
ఈ జంఝుమువార్త ఇల ఎల్ల
ఎరుగంగ
ఎంచంగ పెంచంగ ఏడేళ్ళ రాజు
కాటమరాజు పాలపచ్చె ఘనుడ
పెద్దురాజ :"
ఆ వార్త విని రాజు అక్కున నవ్వె
"పిన్నలార : పెద్దలార :
పురోహితులార :
నాకన్న ఘనులార : నా అన్నలార :
ఎన్నంగ నా కొమారుడు ఏడేండ్ల
రాజు
నొసలు మీటితే వస గారును
చెక్కిలి మీటితే పాలు గారెను
కాటమారాజు పాల వచ్చెనని
ఘనులార పల్కితిరి

ఏడేండ్ల రాజుకు జగడాన కంపి
ఎల దూదిపాన్పున ఎటువలె పవళింతు
మల్లెల పాన్పున మరసెట్లు పొందు
ఏడేండ్ల కొమారుని జగడాన కంపి
ధరమీద బాంధవులార వీలాగున
ధరించి వుందు
ఏడేండ్ల కొమారుని పాల రణ
జంఝుము ఎటుపలె వచ్చెను"
కుడిమీసము దిద్ది గుడ్లెర్ర జేసి
"ఎట్లైనా లెస్స యుద్ధానకు కనులు"
మనెను
అని యిట్లు పెద్దురాజు ఆడుమాటలకు
విని చెవులవారు జెట్టిబోయినవారు
పెయ్యావులవారు పశుపతివారు
దండిబోయినవారు దామసానివారు
పుల్లావులవారు భూమడివారు
ఇంద్రునివారు కుభేంద్రునివారు
లక్షకంపటము వచ్చి రాజుకు
మ్రొక్కిరి
"మా మనవి వినవయ్య మండలాధీశ :
ఎవరి పాల వచ్చిన జంఝుము
వారిపాలనే కాని
మరి వకరికి సాధ్యముకాదు మా
మనవి వినుమ
మనము కనకరేపల్లెకు పోయి
ధావన పూదోటకాడ దాడి
గుడార్లెత్తించి

రక్షకుండు కాటమారాజు నంపుదాము
నీ కొమారుని అండలం
వెనుకపట్టించుకోని
మేము ముందర యుద్ధానకు కదలి
పొయ్యేము
నీ కొమారునిది గెల్పు మాది వోడు
అనిపింతుము
గట్టిగా కనకరేపల్లెకు కదలి
పోద"మనిరి
అ వార్తలకు పెద్దురాజు అళ్లున
నవ్వెను
దావమరుదుల చూచి పల్కెను రాజు
"ఎఱరోయి చెపుల గోపాలుడా :
జెట్టిబోయిన పెరుమాళ్ళు :
రాజి రాఘవుడా : రంతు గంగన్న"
అని యిట్లు పేరుపేరున అందరిని
పిలిచి
ధరపుమీది "కాంక్ష ధాన్యంమీది కాంక్ష
చట్టాలమీది కాంక్ష సుతులమీది
కాంక్ష
సతులమీద కాంక్ష గలవారు
ప్రాణాన కనకరేపల్లెకు పారి
పొమ్మ"నెను

"చావంబె సంతోష మనియేటి వారు
పోటంబె కోటిలాభ మనియేటి వారు
తనవెంట యుద్ధానికి తరలి
రమ్మ"నెను
చిటిచాపలు పరిపించి శిఖాముద్ర
మాడలు పోయించి
గ్రాసాలు తీర్పించి ఘనుడు పెద్దురాజు
"కట్టరోయి అన్నలార :
శిఖాముద్రమాడలు
బంటును పొడిచినా బంటు
బ్రతుకవలెను
పెట్టరోయి బావలార : కేశవ
తిరుమణి
పుయ్యరోయి తమ్ములార :
గంధకస్తురి పరిమళాలు
అల్లరోయి తమ్ము లార : ఘన
వీరజడలు
పెట్టరోయి అన్నలార : నవరత్న
భూషణములు
పూసిన గంధంబు పురి చింట్లకుడ
అల్లిన వీరజడముడి విచ్చకుండ
పెట్టిన తిరుమణి పేచె త్తకుండ"
అన్నదమ్ములకు ఆనతిచ్చె నపుడు

## పెద్దిరాజు తనవారికి యుద్ధధర్మము లుపదేశించుట

"హత్యలు నాలుగు ధర్మాలు ఎనిమిది
హత్యలు నాలుగు ఏమిటని అడిగితేను
బ్రాహ్మణి చంపితే బ్రహ్మత్య కలదు
గోవును చంపితే గోహత్య కలదు
శిశువు చంపితే శిశుహత్య కలదు
స్త్రీలను చంపితే స్త్రీహత్య గలదు
ధర్మాలు ఎనిమిది ఏమని అడిగితే
రెణాన చెట్టులెక్కిన వాని పొడువంగ
రాదు
రెణాన పుట్టలెక్కిన వాని
పొడువంగరాదు
రెణాన పూరిగొరికిన వాని పొడువంగ
రాదు
రెణాన ముటవేసినవాని పొడువంగ
రాదు
రెణాన చేతులెత్తిన వాని పొడువంగ
రాదు
రెణాన జలధిజొచ్చిన వాని పొడువంగ
రాదు
రెణాన పారిపొయ్యేవాని పొడువంగ
రాదు
రెణాన చచ్చినవానికింద చొచ్చినవాని
పొడువంగ రాదు

ఇటువంటి వారిమీద యుద్ధము చేసి
ఇటువంటి వారిని చంపిన వారికి
ఇలలోను వారికి స్వర్గంబు లేదు
చక్కని తమ్ములార ! సరగున
వినుండ
వైకుంఠపదవి వారికి లేదు వో
యన్నలార !
ఇటువంటి ధర్మాలు మన్నిస్తిరైన
వైకుంఠ నిధులలో వోలాడుదురు
మీతోడ ఎదిరించి రాకుపోకు మని
పరిగడ వేసినవానిని పట్టి విడువకను
చంపుడు త్రుంపుడ సమరంబులోను
పొడవుడ గెలువుడ పోనీక యితని"
అని తమ్ములకు మరుదులకు
అందరికి చెప్పెను
రతిరాజు గూడుక రంభతోడుతను
సరిమించు బంగారు ప్రతిమల వలెను
పల్లకీ లెక్కిరి బలువు మన్నీలు
తురగాల నెక్కిరి ధృష్ట గోపాల్కులు
జగడానకు పెద్దురాజు సంతోష
మంది
అగళముగ వాయిద్యాలు వాయించు
మనెను

# ఆర్లపెంట యుద్ధము

పెక్కసమైన బిరుదులు ఎత్తించినారు
పెక్కాలు పడిగెలు దేవేంద్ర
బిరుదులు
ఆరవయ్యారు భూచక్ర గొడుగులు
అందలాలమీద
మీసరగండ బిరుదులు మీను
పెకెక్కములు
నందుల పెక్కెములు నవపముజు
గొడుగులు
కైలాసనాథు డిచ్చిన కనక కుండలాలు
హనుమంతు పడిగెలు ఆలవట్టములు
శార్దూల గండభేరుండాల సింహ
పెక్కెములు
చక్కర పెక్కెములును మన్నీలపెంట
లొమ్మిది గొడుగులు దొరయ
శంఖులును
పట్టుగొడుగులమీద బసుపశంకర
బిరుదులు
గండరగండర కత్తుల చోను
వీరసంపత్తి గొడుగులు
వింజామరములు
తమ్మటంబులు రుంజులు
దారశంఖులును
బూరలు కొమ్ములు కంచువీరణాలు
సఫిరీలు వాయించి నాగస్వరములును
రుంజులు వాయించి గరుడ
వాయిద్యములు
ధమ ధమామీలును తమటములు
మరియు
మద్దెళ్ళ వీరణాలు మంచి సన్నాయిలు
ఝుంఝుణ ఝుంఝుణి యని
భ్రమోయ జగతి కంపింప
తుడుములు సఫిరీలు తూది
పాదముగాను
ధిమిడి ధిమిడని ధరణి
దిగులుకొనంగను
అరువయ్యారు తమ్మటంబులు
అగూచ్ఛలాయెను
ముప్పై ఏమూడు కంచుభేరీలు ముందర
భ్రమోవంగ
రెణము రెణము అని రెణభేరి
వేయించె
జయము జయము అని జయభేరి
వేయించె
రమతండ్రి ఆపుల వంరాజునాటి
రెణభేరి అగాధు చేయించె
శివపూజ గుడారు శిముడు పెద్దురాజు
శివపూజలు చేసి శిమునికి భ్రమొక్కను
భూతిపుండ్రన పూసి
ధరియించుకొనెను

చేతిలో లింగాన్ని సజ్జలో నిదెను
ప్రాణలింగాన్ని పెద్దరాజు
పూజించినాడు
కట్టాయితపడెను కడు పేద్ద-తోసు
లగవుగా చల్వచల్లవసు చెయిదొప్ప
తొడిగె
దిండుమీదను దిండు దిద్దిన పూవెంచు
కాశిమీదను కాశి అనుచుండు కాశి
హనుమంతుని కాశిమీద రేమంతుముళ్లు
రేమంతుముళ్ళమీద పింజముల
దండ
పింజముల దండమీద పించుకురువేళ్ళు
దాపట పైటిళుపై జుయుదాళికట్టె
పెలపట కట్టెను వెంచిపిడి బాకు
ముత్యాల చౌకట్లు ముప్పల వడ్డాణము
గట్టెను
గండపెండెము పెట్టె గంటల
వడ్డాణము కట్టెను
చాయగల బంగారు చవుకట్టు పోగులు
వరసిన నీలాలవంటి వంటిముత్యాల
జోడు
రాజు వొళ్లున దొడిగె వజ్రాంగి జోడు
శిరసున ధరియించె ముత్యాల
కిరీటము
చేత కటారు చేరి తా నందె
ఉగడానకు పెద్దరాజు సంతోష
మంది

పుత్తమ గుణములు గల సత్యమైన
తేజి
సత్యమైన తేజి లెప్పించు మనెను
సూచనా కర్ణెము సురువాగెలాడు
అరటూరు పల్లము అనుచాగె రాడు
భావింప అశ్వానికి పిల్లిచ బిగివాళ్ళు
ముచ్చాల చుటుకుల ముమ్మరముగా
నట్టె
ఉల్లుల తరకాసులు చాల
శృంగారించిరి
శిరసున అశ్వానికి పలుకు చిలకలు
అశ్వానికి ధరించిరి అతివేగ తెచ్చి
అశ్వాన్ని చూచి రాజు అధికసంతోష
మందె
రాజుపంక అశ్వము తప్పక చూచి
మరణాలము జక్కి-దేవత మరి వేగ
తలచె
కొలకుల కన్నీరు గొబ్బున జారె
ముత్యంపు కన్నీరు ముఖమున వ్రాల
అశ్వాన్ని చూచి రాజు అప్పు
డిట్లనియె
"అటియేమి జక్కి-దేవతా అడల
నీకేల ?
మరణాలము వచ్చేది మంచిది కాచ?
ఎన్నాళ్ళు బ్రతికినను రెండే కాదా ?
అలుగుల మరణము అయితేను
ఇప్పుడు

సాయుజ్య పదవియు స్వర్గంబు కలదు
వై కుంఠ పీఠుల వాల లాడుదుము''
అని కు స్తరించెను అశ్వాన్ని రాజు
కావిచంద్ర రుమాల కన్నీరు తుడిచె
అంకెములో పాదము వేసి అశ్వం
మీద నిలచి
తేజిని ఎక్కెను తేజంబుగాను
భూచక్ర గొడుగులు పువ్వులు
తూలాడ
గహ్వరమైనట్టి గరుడ పడిగెలును
జగజంపు గొడుగుల నీడను చయ్యన
కదిలె
పెనక వింజామరములు బేటు
రుమాళ్లు వెయ్యగా
ఆవేశ బ్రాహ్మలు ఆశీర్వదింప
ఆ రాజుభట్టు అపురూప సరస్వతి
చెంగి కై వారము చేయుచు రాగా
బిరుదులు చదువుచు పెట్లు ముట్టించిరి
అరవయ్యారు తమటములు ఆగుబ్బి
లాయె
కంచుభేరి వేయించి కదిలెను దండు
వున్నతమైనట్టి వీర రవుతులును
పన్నె లక్షగుర్రాలవారు తా గదిలిరి
దాపట గొలిచేటి దండనాయకులు
వలపట గొలిచేటి వాలుమన్నీలు
సామంత వర్గము చేరి కొలుచంగ
అందరు రాజులు అశ్వాల నెక్కిరి
కొందరు రాజులు గోడిగల నెక్కిరి
తురగముల నెక్కిరి ధృష్ట
గోపాల్కులు
మేలిమి వజ్రాలు కేళించి నట్లు
జగడానకు పెద్దురాజు చనుదెంచె
నపుడు
"వినరోయి అన్నలార ! వీర
ధర్మంబు
పరదళము హెచ్చు మన దళము
కొంచమని చూడక మీరు
కొంచించక శత్రుల ఘోరకంపు
లాడుడి
వెనక అడుగు ముందర బెట్టి
పోట్లాడితిరై న
సాయుజ్య పదవికి దోవలు గలుగు
ముందర అడుగు తమ్ములార !
వెనకబెట్టి పోట్లాడితిరై న
వెనకటివారికి మోక్షపదవులు లేవు
వెన్నుపోటు పిక్కపోటు దారిన బిరుదు
చాలిబంటు
చదిరీక ఎదురొమ్మున నాటిన గాని
చెదరక జగడంబు చేయుడీ మీరు''
అని తమ్ములకు మరుదులకు
ఆనతిచ్చె నపుడు
పచ్చల కిరీటాలు పషిణి వుంగరాలు
వీర పరివారముకు ఇచ్చి సెలవాయె
కంచుభేరి వేయించి కదిసెను మూకలు

ఇరుబలములు యుద్ధము చేయగను
మునుపటి జగడముకన్న
ముమ్మరముగను
ఘనమైన బాణాలు కాల్చిరి వక విడత
కాలరి సేనలు కదలిరి చేగ
ముందుగా ఎలగోల మూకలు నడిచె
తరుడైన బాణాలు ధరమీద నెక్కించి
బాణాల కెదురెక్కి బవరంబులోను
చెండాడి పగతుల చాలగా నరికిరి
ఎరుజాలు పరుగున ఎదురెక్కి
మన్నెమూకలు
దండి బారులు గదిసె ధరణి
గ్రక్కటిల్ల
పృథివిపై బెమ్మెలులు పోరాడినట్లు
ఆజిలో తేజీల అటు వేగ తోలి
బాహుపుటములు ఉరికించి చక్కగా
నరికిరి
నగళించి పెగళించి నంతయు జొచ్చి
జబురు జంగులు ఫిరంగులు తరుచు
బాణాలు
జడిగొని గాల్చిరి పాలించి భూమి
వడగండ్లు తొలకరివాన గురిసిన
యట్లు
పెటపెట తుపాకులు పేలె నొక
జాము
ఉరికెను మూకలు విరిగినయట్లు
తరుచైన తుపాకిగుండ్లు తాకెను
రిపులకు
దండిగా కూలిరి ధరణిపై నంత
అట్టహాసము చేసి ఆలమున పోరి
దట్టపుటలుగులు తరుచుగా నట్టి
ఆయుధములు పోరిరి వురువడి
పగతులు
పమునుకర్రులు పొడిచి పగవార్ని
నరికిరి
వీరులు కూలిరి ఇలమీద నంత
వానకాలంబున వరుషించి నట్లు
చెలరేగి వేట్లాడి చెల్లి రొకకొంత
క్రమ్మిన మేఘమున కడువేగ
మెరపులు
మత్తుకొని మెరసినట్లు అయుధాలు
పెరికి
ఝుళిపించి రవుతుల తలలు ఖండించి
తఖకులు మెరుపులు తగ
గుణధ్వనులు
దొరకొని రక్తాన పొర్లాడువారు
ఈటెలతో కదిసి యుద్ధరంగమున
వాలాయముగ రణమున వరిగేటివారు
పొన్నపూ ఈటెల పొడిచినగాని
అల్లన బాయక అటు నవ్వువారు
పారి గడలవార్ని పడబొడుచువారు
కొమ్ము దేనుగులతో గోపాల్కులు
గదిసి
కుంభస్థలములు కూలగా ద్రోసిరి
గీపెట్టి ఏనుగులు కూలె రణమందు
భద్రగజముల ద్రుంచి బారులు నరికి

ముప్పిడిగా గోపాల్కులు ముందర
నడిచిరి
గుర్రపు రవుతుల కూలంగ నరికిరి
చందగిరి బల్లాలు శిరసున నాటి
చేతి ఆయుధములు విడిచి చెల్లేటివారు
మోకాళ్లు కీళ్ళును మొత్తముగ నరికిన
మొండెముల భూమిపై మూర్ఛిల్లువారు
బాకులతో పొడిచి పడద్రోసినపుడె
పయ్యన భూమిపై పరిగేటివారు
చెలరేగి పొడిచిరి చలగొని యాచవులు
గద్దరి శత్రులను కలబడి నరికిన
కంఠలు తెగిపడి కల్లతో పరిగిన
చదరక నటబూని శక్రాల వేసిన

తలతెగి రవుతులు ధర గూలువారు
సానకత్తుల బూని సవకళించి నరికిన
సేనలు మడిసెను చెలగి రణమందు
ఆజిలో వురికించి అశ్వాల నరికిన
కుప్పలై తేజీలు కూలె రణమందు
గంద్రగొడ్డళ్ల బూని గజముల నరికిరి
మందలై ఏనుగులు మడిసె రణమందు
పేరాలు బారుచు తల తెగనరికిన
పెదిమలు కొరుకుచు పడివుండు తలలు
కుమ్మరగుంటికి కుండలు చేర్చినట్లు
కుంభిణిపై శిరసులు నరికి కుప్పలు
పెట్టిరి

## పెద్దిరాజు శత్రుసైన్యమును నురుమాడుట

చిప్పకత్తులతో శిరసులు నరికిన
గిటగిటమని పండ్లు గీటేటి తలలు
వసుధపై చెరుకులు నరికి వోదెలు
పెట్టినయట్లు
ఘటించి వేసిన కాష్ఠ చేతులును
మోపు గట్టినట్లుండె మొససి
రెణమందు
కటార్ల పొడిచిన కంచప్పి కొందరు
పొదల లోపల దూరి పొర్లాడుచారు

శిరసున పోట్లు నాటి జీవులు స్రుక్కి
సొరిదిగా చెట్లలో సొరిగేటివారు
పరువులు బారుచు ధాళ్ల పడరువ్వువారు
రాతిపెట్లు దాకి నజ్జునజ్జులై కొంత
వూపిరి వెళ్ళగా వొరిగేటి వారు
వరిమడికి కాలువవాగు దిద్దినయట్లు
రక్తము కాల్వలై రాసాగె నపుడు
దొబ్బలు కండలు దొరసి రక్తాన
దుమికి పారసాగె దొడ్డ రెణములోన

కాళ్లను వేళ్ళను కరములు శిరములు
కొట్టితే పడియుండు కొవ్వుదొబ్బలును
నరికితే పడియుండు నల్లని శిరసులు
ఆడాడ పడియుండు అల ఆయుధాలు
క్రిక్కిరిసి పడియుండు
సొక్కశివగెడాలు
పరుగులై పడియుండు బొందిదీల
జోళ్ళు
కకవికలై యుండు కత్తులు గెడలు
ఈటెలు నేజాలు ఛనుప శూలాలు
అరిగెలు రుల్లులు ఆ కల్లిలోను
మెండుగా పడియుండు మేదినిమీద
పండిన జొన్నచేను పడగోసినట్లు
నేరనివాడు చొప్పవామి నెరిపినయట్లు
అవిసెలు నరికి అడ్డాలు వేసినట్లు
ఈరీతి అతిఘోర యుద్ధంబు చేయ
పడమట మునుముపెట్టి తూర్పుకు
బాట లేర్పరచిరి

ఉత్తరాన మునుముపెట్టి దక్షిణానకు
బాట లేర్పరచిరి
తూర్పు పడమర ఉత్తరా దక్షిణం
నడిచి పొడిపించె పెద్దురాజు
రాచమొనల మీద
వాలికేతువ రాజు గూడాడుదాక
పైబడి యుద్ధంబు పరగంగ జేసె
వాలికేతురాజు వనర కొలువున్న
గూడారుత్రాళ్ళను కోయించినాడు
దక్షిణమొఖముగా గుడారు ధరమీద
పరిగెను
అంతట వాలికేతువరాజు ఆగ్రుడై
లెగిచెను
మచ్చల పులివలె మసులుకుంటాను
పొడ దుప్పిపిల్లవలె భూపెట్టుకుంటా
గాండీవము దీసికొని గ్రక్కున లెగచె

## పెద్దిరాజు వాలికేతువరాజుల ద్వంద్వ యుద్ధము

వాలికేతురాజు పచ్చె చండెత్తి
వురుపడి పరువాడి ప్రగ్రకోపమున
నిలిచె
వారి యుద్ధము చూడ దేవతలు
చక్క నక్క నెక్కెను శనేశ్వరుండు
సుహోషము నెక్కెను యమధర్మరాజు
కుబేరుడు ఎక్కెను గ్రహము నపుడు
దేవేంద్రుడు వెల్లచేసుగు నెక్కెను
విష్ణుండు గరుడవాహన మెక్కెను
వేగమే వచ్చెను ఈశ్వరుండు తాను

కాళ్లను వేళ్ళను కరములు శిరములు
కొట్టితే పడియుండు కొవ్వుదొబ్బలును
నరికితే పడియుండు నల్లని శిరసులు
ఆడాడ పడియుండు అల ఆయుధాలు
క్రిక్కిరిసి పడియుండు
సొక్కశివగెడాలు
పరుగులై పడియుండు బొందిదీల
జోళ్ళు
కకవికలై యుండు కత్తులు గెడలు
ఈటెలు నేజాలు ఛనుప శూలాలు
అరిగెలు రుల్లులు ఆ కల్లిలోను
మెండుగా పడియుండు మేదినిమీద
పండిన జొన్నచేను పడగోసినట్లు
నేరనివాడు చొప్పవామి నెరిపినయట్లు
అవిసెలు నరికి అడ్డాలు వేసినట్లు
ఈరీతి అతిఘోర యుద్ధంబు చేయ
పడమట మునుముపెట్టి తూర్పుకు
బాట లేర్పరచిరి

ఉత్తరాన మునుముపెట్టి దక్షిణానకు
బాట లేర్పరచిరి
తూర్పు పడమర ఉత్తరా దక్షిణం
నడిచి పొడిపించె పెద్దురాజు
రాచమొనల మీద
వాలికేతువ రాజు గూడాడుదాక
పైబడి యుద్ధంబు పరగంగ జేసె
వాలికేతురాజు వనర కొలువున్న
గూడారుత్రాళ్ళను కోయించినాడు
దక్షిణమొఖముగా గుడారు ధరమీద
పరిగెను
అంతట వాలికేతువరాజు ఆగ్రుడై
లెగిచెను
మచ్చల పులివలె మసులుకుంటాను
పొడ దుప్పిపిల్లవలె భూపెట్టుకుంటా
గాండీవము దీసికొని గ్రక్కున లెగచె

## పెద్దిరాజు వాలికేతువరాజుల ద్వంద్వ యుద్ధము

వాలికేతురాజు పచ్చె చండెత్తి
వురుపడి పరువాడి ప్రగ్రకోపమున
నిలిచె
వారి యుద్ధము చూడ దేవతలు
చక్క నక్క నెక్కెను శనేశ్వరుండు
సుహోషము నెక్కెను యమధర్మరాజు
కుబేరుడు ఎక్కెను గ్రహము నపుడు
దేవేంద్రుడు వెల్లచేసుగు నెక్కెను
విష్ణుండు గరుడవాహన మెక్కెను
వేగమే వచ్చెను ఈశ్వరుండు తాను

నందివాహన మెక్కి నాగభూషణుడు
పార్వతితో గూడ పరగ నేతెంచె
అంతలోనే బ్రహ్మ హంసవాహన
మెక్కి
తేజమున వచ్చెను దివినుండి అపుడు
కొమారస్వామి వచ్చె కోరి
నవిలునెక్కి
విరూపాక్షయోగి వచ్చె ఇరివాహన
మెక్కి
తేలునెక్కి వచ్చెను జటాంగియోగి
మండ్రగబ్బ నెక్కి వచ్చెను
మచ్చీంద్రయోగి
దేవేంద్ర దేవతలు దివిజ పాలకులు
వ్రతులు మునులు సన్నాసులు
ఏకాంగు లంత
ఆంతరమధ్యాన రథాలు వేసుక
అతివేగ నిలిచిరి
వల్లవుల పెద్దురాజు వాలి కేతువ
రాజు
యుద్ధము చూస్తూను వున్నారు
దేవతలు
ఏకాంగి వీరులై యాదవులు కదిసిరి
విమల సంగర వీథిని విరసంబుతోను
సమరంబు చేసేటి చందంబు వినుడ
చటులాగ్ర భీకర చటుల ఖడ్గముల
భూతాలు భీతిల్ల పృథివి కంపింప
దానవులు వెరగంద ధరణి
గ్రక్కటిల్ల
సేనాధిపతు లెల్ల చెర్లాడుకొనుచు
తామసమున పోరిరి సమరంబులోను
నక్షత్రములు రాలె నంతరిక్షమున
జగన్నాథుడు కదలంగ త్రిజగములు
వొణుక
కులగిరులు కదలంగ కుంభిణి అదర
ఎడలేని రథములు ఇనుప శూలాలు
పిడుగులను పోలేటి ఫిరంగిగుండ్లు
వెక్కసపు బాణాలు వెలబిరుసులూను
చుక్కల పొడుగున చక్రబాణాలు
అమిధ పోగబాణాలు ఆకాశం
పొడుగున
గుబగుబ మనియేటి గుంటిగోవులును
చిరమర మనియేటి చక్రబాణాలు
సకిలించి గుర్రాలు సమరంబులోను
గీపెట్టి ఏనుగులు క్రిక్కిరిసి నడువ
ముఖమున కోపంబు ముసిని
బడుచునపుడు
మాయసరదార్లను వురికించి పొడువ
గయ్యాళి రిపులతో కయ్యంబు సేయ
ఏనుగుల మీదినుండి ఈటెలతో
పొడువ
గడలతో ఎదనెంచి గమకించి పొడువ
అచిరపడి బాబోయని అటు దుముకువారు

డాబాకత్తుల తతిగొని నరికినను
మొద్దులవలె పీనుగలు మడిసి
రాకల్లిలోను
నేల పరువడిగాను నిలిచి పొడిచినను
మేలు భళాయని మెచ్చేటివారు
అడ్డకత్తుల బూని అట నరికినాను
చయ్యన రణమున చచ్చేటివారు
పరివిడి ఎదిరించి పటాలని నరికినను
కోపాన పెదుములు కొరికేటివారు
శూలాల నెదిరించి సూటిగా పొడిచిన
ఓం లింగ:నమశ్శివాయ : అని
వొరిగేటివారు
చదరక నట పూని చక్రాల వేసిన
పూని చక్రాల వేసి పడి మర్చువారు
ఆయుధాలు దాకి అయ్యో : సుభ్రనే
అనుచు
ఇంద్రపురము గలిగె ఇదిగో అనువారు
శిరమున శరములు నాటి
జజ్జితముగాను

పరవాదము గలిగెను భళిరే యను
వారు
వారి చావులు చూచి వణికేటివారు
కోపించి బల్లేల కూల బొడిచినను
ఏలాగు నగుచును ఎలుగెత్తువారు
చుట్టాల బంధువుల సుతుల నెడబాసి
గట్టిగా అడవుల కలిసి మనువారు
తల్లిదండ్రుల బాసి తనవార్ని బాసి
బల్లేల నేజాల పాలైతి మనుచు
అస్నదమ్ముల విడిచి అటవసి
మనువారు
వొక్కొక్క దిక్కు వొరిగేటివారు
ఆలిబిడ్డల విడిచి అట వసి మనుచు
పొదల లోపల దూరి పొంచున్నవారు
తొక్కుకనని చాయ తొలగి పోలేక
రొమ్ముస రక్తము చిమ్మించి పార
గాయాల చూచుక కల్వరించువారు

## యాదవ సైన్యము హతమగుట

అడ్డగల కంపటిలు ఆ ంక్ష
యాదవులు
కోటి గోపాయ్కులు కొర వీరవర్గము
ఆలముస పోట్లాసి అటు వొరిగినారు

(చూచవ దళములు) ఆర్లపెంట
రణములో హతముగా చెల్లిరి
బావమరుదులు తాను పట్టభద్రుండు
యుద్ధరంగము చేయ విడబడిరంత

బాణాలు నలిచేసి బపరంబులోను
మదపుటేనుగులను మట్టుమలాడి
ధరమీద దండెత్తోయిన మాధవుడు
వొరిగె

భూమిపై బాణాలు బోరున రాంగ
బాణాల కెమురెక్కి బపరంబులోను
ఇచ్చగా గుర్రాం విడబడి నరికి
వాది సూర్యబాణాలు కటార్లు నాటి
చాపసాని పోరన్న ధరమీద వరిగెను
హెచ్చుగా బలములు ఏతెంచి రాగ
వచ్చిన బలముల ఇచ్చగా నరికె
జముదాళి పోట్లు ఎదురొమ్మున పెడలి
పుహిమీద జెట్టిబోయిన మాధవుడు
వరిగె

ఆంమున తేజీలు అధిగొని రాగ
తేజీల రవుతులను కుమ్మి తెగటార్చి
బహుపరాక్రమశీలి బండారు రాగన్న
ఆలమున చెల్లెను అవనీశుపద్ద
సమరమున విమతుల సమయించి
మించి

సందులేక గాయాలు సానకత్తులు
నాటి
సంగమేశుని మల్లయ్య సమిసె నా
కల్లిని
బావమరుదులు బంధు సహోదరులు
ఆలమున పోట్లుబడి అటు వరిగినారు
పల్లపుల పెద్దురాజు పక్కడే నిలిచె

గొడుగుల బట్టించుక రాజులు గొబ్బున
రాగ
గొడుగులమీదికి అశ్వాన్ని గొబ్బున
దుమికించినాడు

గొడుగులు పడిగెలు కూలంగ నరికెను
గొడుగులకించ పచ్చేటి రాజుల
రాజుల శిరస్సులు ఖండించివైచె
ఏనుగ హవుదాల ఏతెంచిరాగ
హవుదాల మీదికి అశ్వాన్ని దుమికించె
కుంభస్థలములు నరికి కూల్చె
హవుదాలు

తొండాలు చాచుక ఏనుగలు తురుతుగా
రాగ
తొండాలు రెండేసి తునియలుగ
నరికె

గుర్రాలు రవుతులు గోడించి రాగ
గుర్రాల రవుతుల కూలంగ నరికె
మత్తగజముల నరికి మట్టుమల్లాడి
త్రొక్కి నూర్పిడిచేసి తొలగక
ఆజిలో

ఎత్తివచ్చిన బాణాలు-జక్కిదేవతకు-
ఎదయందు నాటెను
నాటిన వెరవక నరపతుల ద్రుంచె
జలధీరుల నరికి సేనల ద్రుంచె
గుమ్మడిగింజ బాణాలు అశ్వానికి
గుండెల నాటె

గన్నేరాకుల అలుగుల అశ్వానికి
గాయాలునాటె
చిప్పకత్తుల నరుకులు శిరసున
తాకెను
మప్పిళ్ళపోట్లు ఝుమ్మురముగా
నాటెను

## పెద్దిరాజు గుఱ్ఱము కూలుట

పోట్లునాటి జక్కిదేవత పోలేక
వుడిగెను
పాదుకాళ్ళతో అశ్వము పాలించి
నించె
కొలుకల కస్సిరు గొబ్బున చెచ్చెను
అశ్వాన్ని జూచి రాజు హరహరా
యనుచు
"అదియేమి జక్కిదేవతా ! ఆదోళన
పడియేవు ?
నీవు పోయిన వీడుఘడియలకు నీతో
కలియవొస్తున్నాను
నీకూ నాకు ఆనవాలు కైలాసబంట
కైలాసబండ కాడికి కలియ
వస్తున్నాను"
మొకం మీద చెయ్యివేసి
ముద్దుపెట్టుకొనెను
కరాళించి అశ్వము కైలాస మేగెను
వాలికేతువరాజు వచ్చె దండెత్తి
వాలికేతువరాజుమీదికి పెద్దరాజు
పైబడి కదిసెను
ఈరు లిద్దరు కదిసి విద్ధరంగమున
కొండలు కొండలు తారసిలినట్లు
మత్తేభము వారధి మడిచినయట్లు
వీనుగ వీనుగ ఎదిరించినట్లు
సింహము సింహము చెల్లించినట్లు
అనుమంతు లఘువుగ అట్టటు జుణిగి
కేడించి వానిచెయ్యి కెదమున
చప్పుక
కదిసి వాలికేతువుని శిరస్సులు
గరిగరిల్లున నరికెను
ఎగసి వాని శిరస్సులు యోజనము
పొడువు
కిలకిలార్చి ఆ శిరస్సులు కిటకిలా
నవ్వుచును
మళ్ళి వచ్చి వాని శిరస్సులు దొందిని
వ్రాలెను
కుడిభుజమున వానికి కుమ్మరివాడు
ఎడమ భుజమున వానికి కమ్మరివాడు
కుమ్మరివాడు అతుకను కమ్మరివాడు
శీలబిగించను

ఎప్పటివలె చాలికేతువు ఏతెంచి రాగ
ఈసారి తనచేయి దరితప్పెనేమొ
అన్నున నవ్వి పెద్దురాజు ఆగ్రహించెను
అల్లడి చేసి పల్లడి దుమికెను
హనుమంతు లఘువున ఆ రాజు
లెగిచెను
గాండీవమున వాని శిరస్సులు ఘరిల్లున
నరికెను
ఎగసి వానిశిరస్సులు మూడు
యోజనాల పొడువున
కిలార్చుచు వాని శిరస్సులు కిలకిల
నవ్వుచును
మళ్ళి వచ్చి వాలికేతువు బొందిని
వ్రాలెను
వాలంగా జూచి పల్లవుల రాజు
అప్పుడు పెద్దురాజు ఏమని పల్కెను :
"తాను సత్యముగల సాహసు
డై తేను
శిరసులు మొండెమున మొలచి
రావలెను
ఎంగిలి ప్రాణానికి ఆశించితివి
వాలికేతువురాజ :
ఈడైన రాజువని యుద్ధాని కొస్తిని
సరియైన రాజువని జగడాన కొస్తిని
ఎన్నాళ్ళు బ్రతికినను రెండే కద
అంతకన్నా కలద ఆ బ్రహ్మవాలు"
అని యిట్లు పెద్దురాజు ఎగ్గు లెన్నగను
వాలికేతువురాజు కడ నున్నవారు

ఈసారి తనచెయ్యి దరితప్పె ననుచు
వల్లవుల పెద్దురాజు వుగ్ర కోపమున
సారథిని నరికెను సమరంబులోన
రథముల గుర్రాల రెణుములో నరికె
(కొండవలె) వాలికేతువురాజు రథము
పరిగె ధరమీద
అవనిపై వాలికేతువురాజు అప్పుడు
నిలిచె
వాలికేతువురాజు వుగ్రకోపమున
కదిసి
కరితురగములు రెండు కదిసిన
యట్లు
అసుమంతు లఘువున ఆ రాజు కదిసి
ఈసారి వక్కసారి విశంగి చుట్టి
గాండీవమున వాని శిరసులు ఘరిల్లున
నరికెను
ఎగిసి వాని శిరస్సులు రెండు
యోజనాల పొడవు
కిలార్చుచు వానిశిరస్సులు కిలకిల
నవ్వుచును
మళ్ళివచ్చి వాలికేతువురాజు బొందిని
వ్రాలెను
కుమ్మరివాడు అతుకను కమ్మరివాడు
శీలబిగించను
ఎప్పటివలె వాలికేతువురాజు ఏతెంచి
రాగ

వీరులు శూరులు విక్రమార్కులును
వాడీలు తోరణాలు రాజుమీద వంచిరి
బాణాలు
సూరీడు అనేబాణం పెద్దన్నను
చుట్టుకొని మండెను
యముడు అనే బాణం పెద్దన్న
ఎదయందు నాటె
శనేశ్వరుడనే బాణం పెద్దన్నకు
సరికట్టి వెడలెను
తూమంటి బొందికి తూరె బాణాలు
కంచువంటి బొందికి కదిసె బాణాలు
ఏనుగతొండాల వంటి ఎగుభుజంబులను
ఎగుభుజంబులను ఏట్లు పోట్లాయెను
అరిటి స్తంభాలవంటి పెద్దన్న తొడలను
అలుగులు నాటెను
రాజు శిరసున ధయించిన ముత్యాల
కిరీటము
తుపాకీవేట్లకు తునియలై పోయెను
రాజు రొమ్మున తొడిగిన వజ్రాంగి
జోడు
బాణాల వేట్లకు భగ్గున మండెను
చంద్రమండలం గట్టె వ్రాలె
నక్షత్రాలు
సూర్యమండలం గట్టె చుక్కలు
వ్రాలెను
కాలము చేరువాయె గంగ వై దొలిగె
పల్లవుల గోపికొమాళ్ళకు వజ్రాయు
ధాలు నాటె
దండిగా రాజుల తలలు ఖండించి
అల్లరి మూకల హతముగా నరికి
పుల్లావుల వెంగళుడు భూమిపై
వరిగెను
దోవనాధులు చేసి దొరల ఖండించి
మాహకొని జెట్టిబోయిన మాధవుడు
వరిగెను
వలపట వల్లవులు దాపట
తిరుమందులు
విరసముగా పోట్లాడి రాజు ఇరుగడల
వరిగిరి

## పెద్దిరాజు యుద్ధరంగమున వరుగుట

వలరాజు పుత్రుండు పోట్లబడి వరిగె
ధరమీద
వరుగుచు పెద్దరాజు భట్టను బిలిచి
చిన్ని వేలివుంగరము చిలుకల ఖాళి
పనివేళ్ళ వుండేటి పషిణి వుంగరాలు
దక్షిణాది రాజుల గెలిచి తెచ్చిన
చాయల జముదాళి

కాకిత రాజుల గెలిచి తెచ్చిన కంచు
రెణభేరి
తమ్ములగూడి పంచుకొన్న తరమునాటి
పతకము
వంకిణి మొలత్రాడు వాలారిగోరు
కోదండ పోగులు గొడుగు పావాలు
యాపకాయంతేసి ఏడు సన్నలింగాలు
వరసిన నీలాలవంటి ముత్యాల జోడు
అతి వేగమున తన కులాంగికి
అడియారములు పంపె
లూర్పున ఆ రాజుకు తుమ్మవృక్షము
నీడ
ఉత్తరమున ఆ రాజుకు ఊడిగవృక్షము
నీడ

దక్షిణాన ఆ రాజుకు దానిమ్మ
వృక్షము నీడ
పాదాలకాడను పక్షిణి తంగేడు
నరులకు సమ్మతిగా దాదిరి వృక్షము
తులసి బృందావనము తోలగక చేర్చి
మఠము సన్నాసుల మొగమండపమున
తలకింద డాచెయ్యి తగ వొప్ప నుంచి
పలచెయ్యి రాజు తన వొళ్ళుమీద
చేర్చుకొని
నిద్రబోయిన చందాన రాజు వుర్విపై
వరిగెను
చాపునిద్ర బోయె సంతోషపరుడు
మరచి నిద్రబోయె మహాఘనుండు

## గంగ పోతురాజును రణరంగమునకు కావలి యుండుట

ఆ రణము కాచేటి ఆదిమాశక్తి
పట్టుపుట్టము గట్టి పడతి తురగము
నెక్కి
తన తమ్ముడు పోతురాజును డాయంగ
బిలిచి
"కనక రేఫల్లెకు కదిలి నే బోయి
ఆవుల పెద్దమ్మకు అనివార్త జెప్పి
సుధతి పెదమ్మకు శుభవార్త జెప్పి
కలజెప్పి వచ్చేదాక కల్లి కాయవోయి"
అని యిట్లు ఆ గంగ ఆడు మాటలకు
"అక్కరో వో యక్క ఆదిమాశక్తి
ఏ పల్లె పట్నాలు కాస్తేను తనకు
పూజలు పుష్పాలు భుక్తిముక్తి కలదు
ఈ పాడు బొందులు కాచిన ఫలమేమి
కలుగును"
అని యిట్లు పోతురాజు ఆడు మాటలకు

"వినవోయి తమ్ముడా : విపరంబుగాను ధరబైపై బొందులు తరిపట్టకుండ
యాదవ కులములో ఎన్నికగాను భూమిపై బొందులు బూరటిలకుంత
ఉప్పు నీరు పారుచు ఉన్నంతలోను కల్లి గాయవోయి ఘనుడ పోతన్న
గావులకు కొలుపులకు కనకజాతర్లకు అని యిట్లు పోతురాజుకు కల్లి
తాడంత పోతు మేటంత ముద్ద వప్పగించి
ఇలలోన తమ్ముడా ఇల్లడజేతును" పదిలమని చెప్పి గంగ పయనంబు
అని యిట్లు పోతురాజుకు కట్టడిజేసి లాయె
ఆ రాజులమీద లక్షణాలు వుంచెను సేసగిన్నె వక చేత శేము డొక
వేగ చేత
ప్రధానులమీద ముద్దర్లు వుంచెను వేగ ధూర్తుల మర్దించ దుడ్డు వక చేత
సిరిగల వీరగంధము చిట్లిపోకుండ హంసల మర్దించ అంబు వక చేత
పెట్టిన తిరుమణి పేడెత్తకుండ డక్కి వక చేతను డమరుకము వక
అల్లిన వీరజడ ముడి విచ్చకుండ చేత
కారిన రక్తము కరుడు కట్టకుండ త్రిశూలము వక చేత సింగిణి వక
కసువున నక్కలు కారాడకుండ చేత
పల్లాన రక్తము పారాడకుండ పరువైన దానిమ్మ పండు వక చేత
గండుచీమలు బొందులు కరచి ఖడ్గము వక చేత కురటి వక చేత
పెరగకుండ బద్ది వక చేత పట్టుకొని పయనంబు
కసువెయ్యకుండ దేహము లాయె
గాజుపారకుండ పన్నెండు చేతులా పట్టి ఆయుధాలు
మూకలై భూతాలు ముసురారకుండ రట్టడి భాగాన మెట్లు తా నెక్కెను
ఆకాశమున కాకులు అర్రు వంచకుండ ఏడుకట్ల చేటు గంగ ఎలమి రా
మేదినిపై మృగములు మెడ బట్టెను
వాల్చకుండ 'పొలో యని పెద్దయ్య రణముకు
ఈగ వాలకుండ లీపట్టకుండ పోతుకాలు చుట్టెను
వుట్టలోని చీమలు పట్టి కరవకుండ కదిలెను రణముచుండి గంగాభవాని

పెద్దన్న పగలు తీర్చగ పెనుమెట్టలు పట్టెను
పెద్దన వీరబయళ్ళు చిన్నబోయి వుండ చింతించె గంగ
గుభగుభ యని గంగ గుబ్బటిల్లంగ
ఆరుదార్ల గంగ ఆదుకొని వచ్చెను
కనకరేపల్లెకు కదలి తా వచ్చెను
గండభేరుండాల మొగసాలకాడ గంగాభవాని నిలిచెను
గంధపట్టెల బోరుతలుపు కదిలించి మూచెను
కదిపిన కదులవు కంచు బిగువులును
ఊపిన ఊగవు ఉక్కు బిగువులును
సొంపైన తన చేవి శూలంబుచేత
గంధపట్టెల బోరుతలుపు గ్రమ్మున పొడిచెను
తలుపుతాళములు వూడి కడకు వైదొలగె
మూలాల కట్టిన దుప్పి కొదమలును
కంఠాలకు కట్టిన కణుజు కొదమలును
కస్తూరిపిల్లులు ఘన మృగములును
విడుపులకు కట్టిన ఇర్రి కొదమలును
శాంభవిని కనుగొని ఝుళ్ళున బెదిరె
"త్రుళ్లకుడి త్రుళ్లకుడి దుప్పికొదమలార
పెంపుచేసి మిమ్ము పెంచిన తండ్రి ఆర్లపెంట రెణములో అలిసి వరిగినాడు
అతివేగ రేపల్లెకు ఆపద వచ్చేను"
శార్దూలమండపము దాటి గంగ తానపుడు
సజ్జనాల మేడపు చయ్యన వచ్చె
ఉక్కుటలుగు మేడమీద వణిత పెద్దమ్మ
పగడంపు తరికోళ్ళ పట్టెమంచము మీద
హంసతూలిక పాన్పు నామీద పరిచి
పరువైన మల్లెలు పాన్పున బోసి
మల్లెల పాన్పుపై మదిరాక్షి తాను
ఏనాళ్ల పాపను ఎదను తా జేర్చి
నీరజాక్షి పెద్దమ్మ నిదురింపగాను
గొలుసుల దివ్వెలు గొదకొని వెలుగ
గోడకు శూలంబు గొబ్బున జేర్చి

## పెద్దమ్మకు గంగ కల చెప్పుట

తలగడ దిక్కున నిలిచి దైత్యసంహారి
పచ్చని విరసేస పైబారి చల్లెను
దానిమ్మపండు పెద్దమ్మ తలగడచేర్చెను
భుజము చరిచి మేల్కొల్పె భూలోకశక్తి
తోయజాక్షి పెద్దమ్మతోడ మాట్లాడెను

"ఆవులవారి కోదలా అర్ధాంగలక్ష్మి :
పంతము గలవారి కోదలా : పణతి
పెద్దమ్మ :
చక్కని దివ్యగోపికా : సభియ
పెద్దమ్మ :
ఏమినిద్ర బోయేవు ఎలమంచి
పెద్దమ్మ :
నీరుమొగ్గల వంటి కన్నులకు నిద్ర
ఎట్లు వచ్చెను
వాలారి కన్నులకు వచ్చెనా నిద్ర
నీ చామంచి కన్నులకు చేటునిద్ర
వచ్చెనా
కాలయముడు నిద్ర కప్పెనా నీకు
సంతోషపు నిద్రబే చక్కని తల్లి
పరిణపు నిద్రబే పణతి పెద్దమ్మ
నీ విభవంబు తప్పెను నీ విభుడు
కోల్పోయె
పూచిన బూరుగ భూమికి వరిగెను
కాయలతో గజనిమ్మ కల్లిలో వరిగెను
నట్టింట వుక్కు స్తంభం నడిమికి
విరిగెను
విత్తులగాది చెదరి ఇల్లెల్ల నిండెను
గానకొని వెలిగేటి గొలుసుల దివ్వెలు
మలిగి చీకట్లు గమ్మె మగువరో లేవె
సోమప్ప కెత్తిన సొంపైన దివ్వెలు
భగ్గుభగ్గున మండినట్లాయె భామరో
లేవె
కొమ్మరో నీవున్న కొలువు కూటములు
సిరిగల స్తంభములు చిట్లి పై వరిగెను
కంచు స్తంభంబులు క్రైవాలి వరిగెను
వీరముప్పిడి స్తంభము విరిగె
లేవమ్మ
సపరక్కాల మకుటము నడికల్లిలో
పరిగె
అమ్మరో : నీవు కట్టిన అంచు
పలిపెంబు
పొగచూరి మంటలో పొర్లె లేవమ్మ
కాంతరో నీ చెవుల కాంతిగల
సొమ్ములు
అగ్నిదేవునకు ప్రియమాయె లేవమ్మ
మగువరో : నీమెడ నున్న
మంగళసూత్రంబు
నిప్పురోపల మండి నీరాయె లేవమ్మ
సఖియరో : నీచేతి సన్న నీలాలు
పెటపెట మంటలో పేలె లేవమ్మ
ఇందుముఖి : నీకు ఇన్నాళ్ళదనుక
కంటికి నిద్ర కానకున్నావు
తరుణిరో : నీవిభుడు దండు
బోతేను
నెరయగ కనులకు నిద్రెట్లు వచ్చె
మత్తేభము విడబడి మడిసె
పెద్దమ్మ :
కొమ్మచేనుగ ధరమీద కూలె
లేవమ్మ :

లేగంబె కరిరాజు శిపపురి కేగెను
రాజు కొల్వుదీర్చిన రత్నాల తమకము
వనరంగ ధరమీద వరిగె పెద్దమ్మ :
రాజు పోట్లుబడి రణవీధి లోను
కైవాలి వరిగెను కాంత పెద్దమ్మ :
నీ పురుషునకు బట్టేటి భూచక్ర
గొడుగులు
భూమిపై వరిగెను పణతి పెద్దమ్మ :
రాజు పెట్టుకొనేటి రత్న
భూషణములు
రక్తాన తడిసెను రాజీవనేత్రి :
కూర్చిన ముత్యాలు గుట్ల నేవళాలు
కుంభిని మీద పెద్దమ్మ : కుప్పలు
పడెను
చేరు తెగి ముత్యాలు చెదరె లేవమ్మ:
గుడి విరిగి పెద్దమ్మ : కూలె ధరమీద
గుడిమీద పసిడికుండలు గుభాలున
పగిలెను
సంతానముకొరకు రాజుని తమ్ముల
వెడబాపితివి
సంతానము కలగంగానే తమ్ముల
మరచితిరి
పుత్రులకొరకు రాజుని భూము
లెడబాపితివి
పుత్రులు గలుగగానె భూములకు
తిరగరె తిరి

కాస్పులకొరకు కానాతులు ఎడబాపి
వస్తివి
కాస్పులు గలిగిననాడె కన్నవారిలో
కలవచ్చేవైతివి
సంతాసము గలిగె నీకు చావు
నిత్యమయ్యె
పండెను గర్భము పాడాయె బొంది
ఇట్టి ఫలములు గలిగె విరిగె వృక్షంబు
పండుఫలములు గలిగె పాడాయె
వృక్షము
పంపాది వీరబయట పంచఖండాలకు
వైబడి కళ్యాణము వచ్చేటి నాడు
అడబిడ్డ కొమరమ్మ అడిన మాటలు
తార్కాణ మాయెను తరుణిరో : నీకు
కొమరగిరి ఆడిన మాటలు
కొంగుముళ్ళాయె
కల్యాణ మేనాడు కాస్పులేనాడు
కల్యాణము పోయిన కాకులు
ముళ్ళవన్నారు
అయివచ్చినవారికి కల్యాణము
అయివొచ్చే ననిది
అయిరానివాతికి పైమచ్చ్యా ననిరి
వద్దన్న కల్యాణము వలదని వస్తివి
సంతానము గలిగితే చాలునంటివి
నీవు

చావు ఏమి లక్షణ మంటివి సఖియ
పెద్దమ్మ :
ఎలనాగ : ఈనిద్ర ఏమి లేవమ్మ
సుఖమైన నిద్రటే సఖియరో : నీకు
పణతిరో : నీ నగరున వున్న
షస్నీరుదొంతులు
దొరకొని కూటాలలో దొర్లె లేవమ్మ
రమణిరో నీ నగరున వున్న
రాచకొమా రైలకు
ముత్యాల పాపటల మురు వైన చేర్లు
తెగి
జలజల ముత్యాలు జారె లేవమ్మ
మానవతి : నీదగ్గర వున్న మగువల
కెల్ల
చెంపల తూలాడు చెంగల్వ కొప్పులు
కొప్పులూడి గొజ్జంగులు కుప్పలు
పడెను
తమ్ములగూడి పంచుకున్న తరుచై న
పతకము
చీల వూడి రణమందు చిందె లేవమ్మ
ఎర్రంగ సూర్యుడు వీతెంచు వేళకు
రాజుచేత నున్నది రత్నాలు
చెక్కినది
నందుల ముప్పిడి నాగపతికంకణము
జననాథు ముడిచిన జాజుల సరము
పసుధేళు చిన్నిప్రేలి వాలారిగోరు
రాజు గట్టిన ధట్టి రక్తాన తడిసెను
దిట్టముగ నీ నగరుకు తెత్తురు
అడియారములు
ఆలివేగ తెత్తురు అమ్మరో లేవె
కొంచక లోకళ్ళ కొట్టిన పసుపు
కుంకుమ నీ మీద గుప్పేరు లేవె
ఆలసించకలేవె అమ్మ పెద్దమ్మ
మారాచ రుద్రభూమి మనకై న వద్దు
పూబోణి : నీకేల పుణ్యభూములును
నాగప్ప గట్టించిన నందులచెరువు
వెనుక
కోటి అర్థముపెట్టి కొనవమ్మ భూమి
నాగలోకాలు గుణ్ణాలు నదు లేరుపరచి
శోభనాల గుణ్ణాలు సొదు లేరుపరచి
ముదముతో గండభేరుండాల
మొగసాల విప్పించు
బారువట్టెలన్ని పగల గొట్టించు
పొంకముగ గుణ్ణాన పొదిగించవమ్మ
గుగ్గిలపు ధ్రూకులు కురుచందనాలు
కుదురుగా గుణ్ణాన గుప్పించ వమ్మ
మంచి గంధపుచెక్కల ధ్రూకుల
నడుమ
మస్నీడు నీ విభుని మన్నించవమ్మ
సుచతిరో గుణ్ణాన సొంపు మీరగను
నాలుగు మూలల నందుల నిల్పరే
అయిదుపలు సీవును ఆయత్తపడుడి

అదవిని ఇల్లుగట్టి ఆలసించవద్దు
మల్లెల మహదేవి మామిడివనములో
శృంగారతోటలో చిగురుమామిళ్ళ
కింద
శ్రీమహాలక్ష్మి అనే తమకంబు
పన్నించవమ్మ
కాంతరో ఆ తమకముమీద గ్రక్కున
ఎక్కువె
రత్నాలు ముత్యాలు రాసులు పోసి
బ్రాహ్మణశ్రీలకు పంచిపెట్టవమ్మ
అంగరంగ వైభోగముతో ఆటలు
పాటలు
ఆ తమకము మీద నుండి
ఆడించవమ్మ
చెంగి పుణ్యపు నీరాడి చేడెరో నీవు
పనజాక్షి : కుంకము పంచిపెట్టవమ్మ
పూచిన బూరుగుక్రింద పొండుగా
నిలిచి
పొంకము నీ వంటి పోలెములు తీసి
పరగంగ అందరకు పంచిపెట్టవమ్మ
చంపుడు కట్టనెక్కి సఖియరో నీవు
పరగంగ నిచేతి పషిణి నిమ్మపండ్లు
మూరాచ అప్పల చేతికి
అందియ్యవమ్మ"
కలచెప్పి గంగ తా కడపు పై దొలగె
పక్కనున్న పాపను పారంగ జూచి
కంకణాల చేత గారవించి దువ్వె
అదిరిపడి ఆ పాప ఆవుర్న అడిలె
అడలకు అడలకు అబ్బురపు పట్టి
అజుడు నీకు పాపన్న అడల
వ్రాసినాడు
తల్లిదండ్రుల కరువు చేసె తాకట్ట
బ్రహ్మ
అని పాప నూరడించె భాగీరథి గంగ
గొలుసుల దివ్వెలు గొబ్బున మలిపె
కంఖాల దివ్వెలు గ్రక్కున మలిపె
కూటాలు మళ్ళిపోత (గంగ) కూతలు
వేసె
అంత్రపురము మళ్ళిపోత (గంగ)
ఆర్భాటము చేసె
ఆర్ల పెంట రణమునకు అరుదెంచె
గంగ
కలగని పెద్దమ్మ గ్రక్కున లేచె
పక్కనున్న పాప పామై పొర్లెను
తలగడ దిండ్లన్ని వ్రాచులై తోచెను
కొప్పులో గొజ్జంగులు కుటిలకుంతలకు
పక్కనున్న మల్లెలు పాములై
పొర్లెను
నడుము నక్కున విరిగె
సలినాయలాక్షికి
ఎడమనున్న నల్లగుండె ఏడు
చప్పులాయె

వొళ్ళు చాలు పుట్టె వొణిత
కప్పుడును
మేనెల్ల పులకించి మెంతలను లేపెను
"అమ్మలార లేరమ్మ అంచెం
దాదులార :
కాని కల గంటిని కాంతలార
లేరమ్మ
చిన్నబోయి వున్నది సిరిగల
దివాణము
సిద్ధముగా కలగంటి శివుడు
దయతప్పె నేమొ
చేటుకూటాలు తెలియదప్పెను
చూడరమ్మ
చేరదు నా మనసు వో యక్కలార :
చెదరిపోయె తనువు

గడగడ వణికి తల్లడించెను గుండె
బాలలు గలిగిరి బ్రతికే మనుకొంటిని
వోర్వలేక దైవము వై దొలిగె నేమొ
కొండెవారి కొండు, గోవుల గంగు
ఎండెండి దాదులార : ఓ వెలదులార :
ఒప్పని గల గంటిని ఓ వెలదులార :
కాని కల గంటిని ఓ కాంతలార !"
అలివేణి మాటలకు అదిరిపడి లేచిరి
ఏమి కల గంటివి ఎలమంచి పెద్దమ్మ
''వల్లవులు కొలిచేటి వజ్రమాణిక్యాల
గంగ

ఓరుమంటలు కొలిచేటి లేనెదేల్పు
గంగ
అమ్మగుం వచ్చి నా ఆర్భంపు నిలిచి
చేరి నాకు చేటుదార్త చెప్పెను వినుడి
నిలువ కాయించదు నెంతులార : నాకు
కన్నతల్లి పలె వచ్చి నాకు కానికల
చెప్పెను
దొప్పని కల గంటి వొళ్ళు చాలు
పుట్టె వో యమ్మలార :
నెంతులార : నా గుండె నేడు
తల్లడిల్ల
కన్నట్టి కల జెప్పెద కాంతలార
లాను
విన్నట్టె నాకు విపన్నము చాయెనె"
పణతి గోపుల గంగు పద్మాక్షి
పలికెను :
"అమ్మరో నే జెల్ల అతివ పెదమ్మ
ఏమి కల గంటివో ఎలనాగ నీవు
పంపొద్రిలో నీవు కన్న కలయి మాకు
ప్రథమాన వుండును
ఎలమంచిలో నీవు కన్నకలలు మా
ఎదయందు వుండును
కల్యాణములో నీవు కానికల గంటివి
కల్యాణము కలలు కనిపించవమ్మ
రమణిరో కల్యాణపు రాచ
కొమా రైలు

కలలు విప్పర్థము చేయకలరమ్మ
వారు"
ఆమాటకు పెద్దమ్మ అతి శీఘ్రమునను
పన్నిద్దరు దాదుల పయనంబు చేసె
పుడమె త్తి పరుగున మగువలార
వేగ
కల్యాణముకు కదలిపొండి మీరు
కల్యాణపు తలారి మాటెన్నకు తగ
నొప్పజెప్పిరి
గంట పొరాదిరుగు మీరగంట
సామునకు వినబడ జెప్పిరి
మగువ పెందోట ముద్దమ్మ నగరు
వేగమే జొచ్చిరి పెలదు లావేళ
పెందోట ముద్దమ్మను పేరొక్కని
పిలచి
"పంకజ నేత్రి : పెద్ద గంధావతి :
పుష్ప గంధావతి : భూలోక చింత :
అలుగుల సురదేవి : అక్క
మాదేవులు :
వనజాక్షి చెంపుల పల్లాంబిరాలు :
పిచ్చుకుళ్ల మాదేవి : పికుళ
లక్షువమ్మ :
తూర్మి లక్షువమ్మ : కొమ్మలార
వినుడి
రేపల్లెలోపల నెలతి పెద్దమ్మ
కానికల కని నేడు కడు వేగమాన

చేరి కల చెప్పను చెల్లెండ్లు లేరు
దాసి కల చెప్పను దాదులు లేరు
పరభూములకు వస్తిమి బంధువులు
లేరు
పెరగుబడి మాయమ్మ వేగంబె మిమ్ము
రమ్మని పంపెను రారమ్మ మీరు"
ఆ మాటకు కల్యాణపు అప్ప
లేమనిరి
"రాజులు పట్నాస లేని వేళలను
నారీమణులార నగరువెళ్ళ న్యాయంబు
కాదు
ఏమి పని కలిగెను ఎలమంచి
పెద్దమ్మకు
పదరమ్మ పోదాము పద్మాక్షులార :"
పట్టు పటావళ్ళు గట్టి పయనంబు
లైరి
ఉడుతవన్నె పట్టు ఉదయ రాగములు
పులిపట్టు వలిపట్టు పసి నిమ్మపట్టు
కరకంచు మట్టెలు కాల పిల్లేళ్ళు
పీర బొబ్బిలికాయలు ప్రేలి
పుంగరములు
వేగంబె ధరియించిరి పెలదు లందరును
పన్నెగల వస్త్రాలు వలనొప్ప గట్టిరి
అప్పలు చెల్లెండ్లు అతి వేగమాన
తొడవులు పెనుగాడ తోడి కోడండ్లు
కస్తూరి బొట్టులు కాంత లందరును

చెంగల్వ ముడిచిరి చేడె లందరును
కట్టిరి చల్వలు కాళ్ళ పెనుగాద
వేగమే పయనమైరి వెలదు లందరును
ఆడబె స్తలు పల్లకీలు అడ్డుపట్టించి
పల్లకీ లెక్కి-రి పడతు లందరును
పదిలమని తలపర్ల పట్నాన వుంచి
కనకరేపల్లెకు కదిలి రందరును
బంగారు స్తంభాల మద్దికాయల
చవికెలో
పట్టుతివాచీలు పరపించె పణరి
పెద్దమ్మ
అప్పలు చెల్లెండ్లు అతి గారవమున
కు స్తరించి అప్పలను కూర్చుండ
బెట్టె
జాలవల్లికలోన జననాథు దేవి
గంధము కస్తూరి కలువగిన్నెలును
మంచిగంధము పరిమళాదులు మన్నీని
దేవులు
ఉప్పొంగి అప్పలకు ఉరువున పూసి
శంభుని మదిరాక్షి చెల్లెండ్ల కెల్ల
కనుగొని గంధము కంఠముల పూసి
వప్పుగా అప్పలకు వయన వయనాన
కర్పూర బాగాలు కాంతలకు ఇచ్చి
బంగారు గద్దెమీద భామ కూర్చుండె
ముచ్చట వా ర్తలు ముదమొప్ప నాడి
అప్పుడు కల్యాణపు అప్ప లేమనిరి :

"రమణిరో : పెద్దమ్మ మమ్మ
రమ్మనుట ఏమి :
అప్పరో చెప్పవే అలినీలవేణి
చెప్పు"మని ఆడిగిన చెల్లెండ్ల తోను
కడువేగ పెద్దమ్మ కల చెప్పసాగె
"వినరమ్మ అప్పలార నా
విన్నపంబు
ఏడుతరముల కాణాచి ఎంమంచి
తుమ్మపూడి
పదితరముల కాణాచి పంపాద్రి
పట్నం
ఎలమంచి పట్నము ఎడమాయె
మాకు
పంపాద్రిపట్నము పాడు చేసితిని
కలిగిన కన్నవారు కడు దూరమైరి
జన్మభూములు విడి స్తిమి
సంతానము కొరకు
చలము చేసి నా విభుని సరివారిని
బాపితిని
కంటసమున విభుని కన్నవారిని
బాపితిని
మనసు చెదరనాడి మగువ ముద్దప్ప
సంతానములేని యిండ్లు చావిడికొట్ట
మరిచిని
తనయులు లేని యిల్లు తూములేని
చెరువు

చిట్టడుగు లేని యిండ్లు క్షితిమీద గుళ్లు
శిలలేని గుడి చీకటి కొట్ట్న మంటిని
సుతులు లేని యిల్లు చూడ దోష మంటిని
బాలలు లేని యిండ్లు బసవన్న ఆరగించడు
కొడుకులు లేని యింట కుడవరు జంగా లంటిని
ధనమెంత యున్నను దాయాదుల పాలంటిని
సంతానము లేని సంపదలు ఏలంటిని
పుత్రులు లేనిచో భూములేల తనకు
తనయులు లేనిచో తనువులు ఏలంటిని

రట్టుకు లోనైన రాజును ఎడబాపితిని
కల్యాణపు భూమి కాణాచి ఆయె తనకు
ఆత్మబంధువులైనా మీరే అప్పలైనా మీరే
నా తోడబుట్టిన నా యక్క-లార :
కన్నకల చెప్పేను కాంతలార వినరమ్మ"
అ వార్తకు కల్యాణపు అప్ప లేమనిరి
"ఇంత చింతపడేవు ఎలమంచి పెద్దమ్మ
నారీమణి నీవు కన్నకల నాతో చెప్పవమ్మ"
అని కల్యాణపు అప్ప లడిగినను

## కల్యాణపు రాజకుమార్తెలు పెద్దమ్మకు కల విప్పిచెప్పుట

"కన్నకల చెప్పేను కాంతలార వినరమ్మ
పూచిన బూరుగ భూమిపై వరగ కలగంటిని
ఈ కల ఎవరికి పడునో మీరు వివరించరమ్మ"
"పూచిన బూరుగైతే పెద్దమ్మ నీ భూపతికే పడును"

"మరియొక కలగంటి మగువలార తాను"
"ఏమి కలగంటివే ఎలమంచి పెద్దమ్మ"
"కాయలతో గజనిమ్మ కల్లిలో వరగ కలగంటి"
"కాయలతో గజనిమ్మ అయితేను
ఘనుడు పెద్దిరాజు కల్లిలో వరిగెనమ్మ"

"ఇక నొక కల గంటిని ఇంతులార తాను
విత్తులగాది నడుమ విరుగ కలగంటిని
ఈ కల ఎవరికి బడునో ఎరిగించరమ్మ"
"విత్తులగాదె అయితేను నీ విభుడు ఏగ కల గంటివి"
"మరియొక కల గంటిని మగువ ముద్దమ్మ :
శివునకు బట్టేచి శ్రీతాళ దిబ్బెము
చింద కల గంటిని ఓ చేడెలార
ఈ కన్నకల ఎవరికి పడునో ఇవరించరమ్మ"
"శ్రీతాళ దిబ్బెమయితే నీయింట శ్రీలక్ష్మి వై దొలిగెను"
"ఇక నొక కల గంటిని ఇంతులాత తాను
మదపు దేనుగ మడియ కలగంటిని"
"ఏనుగయితే వీ విభుడు ఏగ కలగంటివి"
"ఇక నొక కలగంటిని ఇంతులార తాను
పారాళదిబ్బెము పగల కలగంటిని"
"పాతాళదిబ్బెము పగిలినందులకు
భూమరో నీయింటి భాగ్యలక్ష్మి వై దొలిగెను"

"ఇక నొక కల గంటిని ఇంతులార తాను
కాంతసోమప్పకు ఎత్తిన కంబాల దివ్వెలు
మలిగి చీకట్లు గ్రమ్మ కలగంటి మగువ ముద్దమ్మ
ఈ కన్నకల ఎవరికి పడునో వివరించరమ్మ"
"కంబాల దివ్వెలు మలిగి నందులకు మగువ పెద్దమ్మ
భూమరో నీ యింటి భాగ్యలక్ష్మి తొలగెను
"ఇక నొక కల గంటి ఇంతి ముద్దమ్మ
విడబడి కొమ్ము దేనుగ ఏగ కలగంటి"
"కొమ్ము దేను గయితేను కోమలి వినుమ
ఎదిరించిన రవుతులను అందరను గూల్చి
ముదస కుంభిళ్ళమీద నీవిభుగు చెల్లెను"
"ఇక నొక కలగంటిని ఇంతులార తాను
తలదాటి దూలాలు ధరమీద వరిగెను

ఈ కల ఎవరికి పడునో ఇంతులార
చెప్పుడి''
''తలదాకి దూలాలు ధరమీద
వరిగినందులకు
చామసాని పోతన్న దళము నెదిరించి
గద్దరి శత్రువుల కలబడి నరికి
దొరకొని ఏనుగుల తొండాలు నరికి
శరీరమున ఈచెలు జర్జితముగ నాటి
మహిమీద మీ అస్న మడిసె
పెద్దమ్మ :''
''ఇక నొక కలగంటి ఇంతులార
వినుడి
నట్టింట వుక్కు స్తంభము నడిమికి
విరగ కలగంటి''
'' స్తంభము విరిగినందులకు కాంత
పెద్దమ్మ
కొమ్మరో నీ విభుడు కూల కల
గంటివి''
ఆ కల విని పెద్దమ్మ హాళ్లున నవ్వెను
''ఇక నొక కలగంటిని ఇంతులార
వినరమ్మ
రత్నాల తమకము రణములో వరగ
కల గంటిని''
''రత్నాల తమకమయితే రాజు
పెద్దురాజుకు పడునమ్మ''
''మరి యొక కలగంటి మగువలార
తాను
పణతులార గుడి విరిగి పడను కల
గంటిని''
''గుడి అయితే పెద్దమ్మ నీవు గుణ్ణాన
బడుదువు''
''మరియొక కలగంటి మగువ
ముద్దమ్మ :
పషిణి కుండలు భూమిమీద పడను
కలగంటి''
''నారీమణి ఈ కల నాతికి పడును
ఆ కల విని పెద్దమ్మ హాళ్లున నవ్వెను
పకపక నవ్వుచు పణతి పెద్దమ్మ
''ఇక నొక కలగంటి ఇంతులార
వినరమ్మ
పన్నీరు దొంతులు పగల కల గంటి
దొంతుల కడవలు దొర్ల కల గంటి
ఈ కల ఎవరికి పడునో వెలదులార
చెప్పరే''
''పన్నీరు దొంతులై తేను నీ దగ్గర
పణతులకు పడును
దొంతుల కడవలు దొర్లినందులకు
రాజుకన్న ఘనులు రాజులు
ముందరను
మేనున బల్లేలు నాటి మేదినిపై
వరిగితేను
చిత్తరువు ప్రతిమల వంటి సిరిగలశ్రీలు
ఆరూఢిగ గుండమున అందరు
పడుదురు''

ఆ కల విని పెద్దమ్మ అనుమానపడెను
"ఇక నొక కల గంటిని ఇంతి ముద్దప్ప :
పద్మాక్షి : నా దగ్గరనున్న పణతుల కెల్ల
ముత్యాల చేర్లు తెగె ముదితరో వినవె
రంగైన ముత్యాలు రాల కల గంటిని
చేరు తెగి ముత్యాలు చెదర కల గంటిని
ఈ కన్నకల ఎవరికి పడునో వివరించ రమ్మ"
"పణతిరో నీవు గుణ్ణానకు పయనమై పోగ
అక్కరో నీ దగ్గరనున్న అతివలకు నెల్ల
ముత్యపు కన్నీరు ముఖమెంట జారు
చేరు తెగి ముత్యాలు చెదరి నందులకు
అక్కరో నీవు గుణ్ణానకు ఆదుకొని పోగ
చుట్టుమళ్ళవారు చూడవచ్చేరు నిన్ను
కొలుకుల కన్నీరు గోళ్ళ జిమ్మేరు
మగువలు శోకాన మల్లడించేరు
జలజల కన్నీరు జారునో యమ్మ"
ఆ కల విని పెద్దమ్మ హరహర యనుచు
"ఇక నొక కల గంటిని ఇంతి ముద్దమ్మ

కమ్ముకొని నామీద కొమ్మ లందరు రాగ
కొప్పులూడి గొజ్జంగులు కుప్పలు బడెను
ఈ కల ఎవరికి పడునో వివరించరమ్మ"
"అమ్మరో నీవు గుణ్ణానకు ఆదుకొని పోగ
పరువులు బెట్టేటి పణతులకునెల్ల
కొప్పులూడి గొజ్జంగులు కుప్పలు పడును"
"పక్షిణిగుండ్ల పేరు బన్నసరములును
కఱుగులోపల బడ కలగంటినమ్మ
కాలంగ జూచి కాంత లందరును
కస్తిబడి ఏడ్వగ కలగంటి నమ్మ
ఈ కల ఎవరికి బడునో ఇవరించ రమ్మ"
"పద్మాక్షి నీవు గుణ్ణానకు పయనమై పోగ
చుట్టుమళ్ళవారు చూడవచ్చి నిన్ను
హరహరా అనుచు అడల కల గంటివి"
"ఇక నొక కల గంటిని ఇంతి ముద్దమ్మ
చేరు తెగి ముత్యాలు చెదర కలగంటి"
"వినవమ్మ ఈ కల వెలచి పెద్దమ్మ
దండు భోయిస పరివారము ధరణీశుచుట్టు

చెదరి చీకాకుపడ కల గంటివమ్మ''
"మరియొక కలగంటి మగువలార
తాను
కూర్చిన ముర్యాలు గుండ్లు నేవళాలు
కుంభిణి మీద ముద్దకుప్పలు బడెను
వినవమ్మ ఈకల వివరంబుగాను''
"పేరుగల దొరలు పెద్దగు తేజీలు
గద్దరి తేజీలు కలబడి నరికి
ఖర సూర్యబాణాలు కంఠములు నాటి
శరీరమున ఈటెలు జర్జితముగ నాటి
వలపట వల్లువులు దాపట
తిరుమందులు
కల్లిలో పోట్లుబడి క్రైవారి
వరిగిరమ్మ''
ఆ కల విని పెద్దమ్మ హరహరా
యనుచు
కల్లిలో యాదవులు క్రై వారి
వరిగినందులకు
అమ్మలార తన విభునకు అతిభార
మాయెనేమొ
''మరియొక కలగంటి మగువ
ముద్దప్ప
నాగప్ప కట్టించిన నవనందుల చెరువు
వెనుక
తరుణిరో గుణ్ణము క్రవ్వించ కలగంటి
పేరుగల ధూలాలు గుణ్ణమున పేర్చ
కలగంటి
పరగంగ క్రొకులమీద నా విభుని
పన్నించ కలగంటి
పట్టుచీర విడిచి పసుపుచీర కట్టి
పుణ్యంపు నీరాడ కలగంటి పొన్నల
నీడను
ఇసుకను ఇల్లు కట్టి పసుపున గౌరిని
నిలిపి
పట్టి చేటలనోము పదిలముగ నోమి
పొందుగా నావంటి పోలెములు తీసి
పరగంగ బ్రాహ్మణస్త్రీలకు పంచిబెట్ట
కలగంటి
పషిణియూ పసినిమ్మపండ్లు అప్పలార
మీ చేతికి అందింప కలగంటి
ఈకల ఎవరికి పడునో
వివరించరమ్మ''
"ఏడేండ్ల బాలరాజును ఏన్నాళ్ళ
పాపను
అలరంగ మా చేతికి అందించ కల
గంటివి''
''చేకొంది కుంకుమ చేటలతోను
కుంకుమ వసంతము నామీద గుప్ప
కలగంటి
పసుపు చేటలతోను పదిలముగాను
ఆకులు పోకలు అందరు చెలరేగి
చెలరేగి నామీద చల్ల కలగంటి ఓ
చేడెలార:

అరుణోదయ వేళకు అప్పలార
తనకు
నెత్తురు అడియారాలు రక్తాన తడిసి
రక్తాన తడిసి రాను కలగంటి
కడసుండి కడదాక కాని కలలాయె
పాపపు సోమప్ప నాపాల లేడాయె
విషము కుతికను వుంచి నా విభుని
ఎడబాపె
కడలేని భక్తిని ఘనుని పూజిస్తిని
తప్పేది చేస్తిని దైవమా నీకు
తప్పు నావల్ల తా వోర్వవలదె
మాకు కుదురు లేదు మాపాల స్వామి
అజుడు మా కిట్లనీ అడల వ్రాసినాడు
దామసాని పోతన్న తమ తోడబుట్టి
వల్లపుల మహరాజు వరచెట్టబట్టి
వగవ పాలైతినే వణిత ముద్దప్ప"
అప్పుడు కల్యాణపు అవ్వ లేమనిరి

"శీతాకాలము చండుబోయిన రాజులు
చిత్తమున వత్తురు
శీతాకాలము కలదు నీ చిత్తాన
పుంచకమ్మ
మొగిలుకాలమున రాజులు
మదియందు వత్తురు
మొగిలుకాలపు కలలు నీ మదియందు
వుంచకమ్మ"
"మొగిలుకాలపు కలలు కావు ముద్దప్ప
మన్నీడు కలవచ్చినాడు మరి
పొల్లుకాదు
శీతాకాలపు కలలు కాపు ముద్దప్ప నా
శివుడు కలవచ్చినాడు
ఏగితి చిచ్చున బడ కలగంటి నేను
కలగంటి నేను ఓ వెలదులార!"
కలజెప్ప కలవిప్ప కడు తెల్లవారె
ఎఱడాలు కప్పిన సూర్యుడు ఏతెంచె
నపుడు

## పెద్దిరాజు అడియారములు పెద్దమ్మకు చేరుట

ఆర్లపెంట రణమునుండి అడియారాలు
తెచ్చిరి
అంచలంచెల దాదులు అమ్మ సముఖ
మైరి
"శీతాకాలము కలలంటివి ముద్దప్ప
అతివలారా! నా శివుని అడియారాలు
వచ్చెను

ఇక ఆలస్యము చేయరా''దని అతివలు
తాను
అరవయ్యారు అపరంజి పళ్ళేల నివాళి
చేయించెను
సొంపుతో బ్రాహ్మణకన్యలు శోభనం
పాడ
బంగారు చెంబుల తీర్థంబు గొంచుక
సాంబ్రాణి ధూపాలు సౌభక్తి గొంచుక
ఏనుగ పొడవున అడ్డతెర పట్టించె
దాదులమీద కైదండ లుంచుకొని
ఏకాంతపు మిద్దె దాటి ఏనుగ
ఝగసాల కాడికి
ఏనుగ మొగసాలకాడికి ఎదురుగా
వచ్చెను
పట్టుచీరెలు చించి ప్రాణేశు
అడియారాలకు
ప్రాణేశు అడియారాలకు పైదృష్టి
తీసెను
ఏదుము సొంబ్రాణి వేగముగ
వేయించెను
వారబోసి పెద్దమ్మ వాలి మొక్కెను
అడియారాలు వైనవైనాన అందుకొనె
తల్లి
కన్నులకు నద్దుకొనె కాంత తానపుడు
రాజు కట్టించిన వుక్కుటురుగు
మేడలోపలను
మధ్యకాయ చవిచెలో మరి వేగమున

రఘువీర తమకము పన్నించినాది
రఘువీర తమకముమీద దేవేంద్రుని
అరుగు
దేవేంద్రుని అరుగుమీద తివాసి
పరిపించెను
అడియారాలు వైనవైనాన వుంచెను
పెద్దమ్మ
రాజుకట్టిన ధట్టి రక్తమున తడిసె
దిట్టముగ వుండెను తెచ్చిన
అడియారాలు
జల్లులు తరకాసులు దానిమ్మపండ్లు
నడిమిప్రేలి వుంగరము నాగపతి
కంకణము
నాగపతికంకణము నందుల
సురటియు
బంగారు కిరీటము పచిణి జంఝుంబు
రుద్రాక్ష తావళము భద్రాక్షసరులు
ఏపకాయలంతేసి ఏడు సన్నలింగాలు
వలపట చెక్కిన వెండి తిరువంకిణి
దాపట కట్టిన పైడికుప్పె జముదాళి
కోదండ పోగులు గొడుగు పావాలు
మోహనమాల ముద్దుటుంగరాలు
అడియారాలు వైనవైనాన వుంచె
పెద్దమ్మ
కుడిచెయ్యి లోగాను వలమురి తిరిగి
సాంబ్రాణి వెలిగించె సౌభక్తితోను
గొబ్బున రాజును కొనియాడ సాగెను

హస్తములు ముకుళించి
అపుడిట్లగనియె :
"నా తియ్యమామిడిపండు : గొజ్జంగి
తరువ :
నా పున్నపు వెన్నెల : నా పూర్ణ
బలము :
నా మోక్షముగల రాజ : నా
జోడుకాడ :
అన్నదమ్ముల విడచి అందరను బాసి
పద్దన్న కల్యాణము పలదని వస్తిని
కాచన్న కల్యాణము కద్దని వస్తిని
కల్యాణము వచ్చినందుకు కలిగెను
సంతు
సంతు కలిగిననాడె జన్మభూములకు
మళ్ళిపోద మంచిని నామాట వినవైతివి
నామాట వినవైతివి నా ప్రాణనాథ
సంతు కలిగితే చాలు స్వామిలోకాలకు
త్రోవలు గలిగేనంటివి
పుత్రులు గలిగితే చాలు పుణ్యలోకాలకు
త్రోవలు గలిగేనంటివి
నీవు చెప్పిన మాట మనకు నిజమాయె
విభుడ
ఆర్జవెంటరణము నీకు అస్తమాన
మాయెను
నెత్తురడియారాలు నేర్పుగా బంపితివి
నీ బాలల నెవ్వరికి అప్పగించవైతివి
ఇటువలె సుండునా తేశ్వర మహిమ"
అడిగినారాలు చెప్పినవార్ని అందరిని
పిలిచి
"అంగిరేకుల మారన్న అడప ఎల్లారి
కత్తి బట్టినవాడు కాలారిమారు
గొడుగు బట్టిన వాడు గొడుగు పోలన్న
సురిచి చేసినవాడు కుంచె గోవిందు
భట్టుదేవ రాజులార : బ్రాహ్మణోత్తము
లార :
ఆత్మ బంధులార : ఆలోచ గాంచి"
బంటురు చేరెడేసి చిలకముద్ర మాడలు
చిలకముద్ర మాడలు ఈనాము
లిప్పించె
తాళి చపుకట్లు ఇప్పించి సంతోషపరచె
అంగిరేకుల మారన్నను అమ్మ
తా పిలిచి
"మా రాజు పరాక్రమము మాతోను
చెప్పుమ
ఎన్ని కుంభిళ్ళ సాధించె ఎందరు
పగరాజుల గెలిచె
ఎచ్చోట వరిగెనో యదుకుల దీపకుడు
రాజుకన్నా ఘనులు రాజువెంబడి
వచ్చిరి
దాసిన వియ్యము దామసానివారు
భట్లు ఏమైరో బ్రాహ్మణులు ఏమైరో
మా రాజువద్దను ఏ రాజు వరిగెను ?"

ఆ వార్తకు అంగిరేకుల మారన్న హస్తములు మొగిచి
"అమ్మరో పెద్దమ్మ! అతివేగ వినుమ
రాజు చేసిన యుద్ధము ఘోర యుద్ధమమ్మ
ఏడేడు కుంభిళ్ళు ఏర్పరచినాడు
కుంభిళ్ళ రాజుల కూలంగ నరికి
కడ కుంభినిమీద గరుడ స్తంభ మెత్తించి
స్తంభాన వీసరిగండ మనే తాము మెలిపించి
తూమున తూమెడు జంధ్యాలు కొల బట్టించినాడు
తూముకు పక జంధ్యము కొదవయ్యె నమ్మ
జంధ్యము, కొదవయినపుడే తన సాహసము తక్కువన్నాడు
వాలికేతువురాజు మీదికి వైబడి నడిచెను
పక జంధ్యముకు వైబడి పోరి లక్ష వెయ్యి జంధ్యాల రాజుల కూల్చెను
వాలికేతువునిమీద వైజడి పోరాడి
ఆరు శిరస్సులు పండ్రెండు హస్తాలు గల
అస్తపతి రాజుకొమారుడు వాలికేతువు రాజు
రావణ బ్రహ్మంత రాజట వాడు
ఎంగిలి బ్రాహ్మనకు ఆశించినాడు
కుడి భుజమున వానికి కుమ్మరివాడు
ఎడమ భుజమున వానికి కమ్మరివాడు
శిరస్సులు నరికినా మళ్ళీ అతికిస్తున్నారు
వాలికేతువు రాజు మీద వైరంబు పూని
ఉదయాస్తమంబున వొక్క వైవడి పోరి
వాలికేతువురాజు బాణము వక్షస్థలమున నాటి
అలసి పరగినాడు అమ్మ పెద్దమ్మ
బంగారు రేకుల పరగంగ చదివె
ఆక్కుంధువులార నా అన్నలార
ఎంచగా నా కొడుకు ఏడేండ్లవాడు
కాంత సోమలింగము కాటమరాజు
గంగువారు కట్టించిన పోతుగరిడి లోపలను
పన్నిద్దరు రాజులతో పట్టి తాళము పట్టుచున్నాడు
ఈ వార్త తన సుతునకు విన్నవించు మనెను"

## గరిడిలోనున్న కాటమరాజు తండ్రి మరణవార్త వినుట

అమ్మచేత శలపంది ఆ భట్టురాజులు
కాటమరాజు సముఖానికి బ్రహ్మన
కదిలిరి
అయ్యవసరాన కాటమరాజుకు
కై వారము చేసిరి
"కల్యాణ మహీపతే : కాట భూపాల :
శంభుడా : యాదవాళి చిన్న
సోమలింగము :
వినుల కెక్కిన కాటమ :
విక్రమధాలి :"
అని భట్టురాజులు ఆర్భటించి చదువ
గంగవారి పోతుగరిడి లోపలను
సంతలి శుభకరుడు : సాము
చేయుచును
మహిమం పన్నిద్దరు మాష్టీలతోను
పట్టి తాళము పట్టి పల్లడి వేయుచు
చుట్టు పేరంబారు బెట్టుగా రాజు
ధాత్రి సంతోషమున దండెములు
దీయ
పందుమురాళ్ళ గోతము రాజు పట్టి
యాడుచును
వీదుమురాళ్ళ గోతము ఎత్తి
యాడుచును
ముత్తాము రాళ్ళ గోతము మునుగాళ్ళ
జిమ్మెను
పంచిన గుండెత్తి పల్లటి వేయుచు
పొలిదాన బెరగుచు కొమరు దీపింప
రాగి స్తంభము పట్టి రాగిల్లి పెనగు
పెండి స్తంభము పట్టి పెనుకడుగువేయు
ఉక్కు స్తంభముపట్టి బిరబడి పెనగు
పదరి బిధముల పటుగరి పెనగు
గరిడిని సాము చేయు ఘనుడు
కాటమరాజు
అల్లపెట్ట రణముగుంచి అతిశూరాలు
పచ్చెను
అంగిరేపుల మారన్న అచవ యల్లారి
చెంచుల వీరమల్ల కుంచె గోవిందు
రణభూపతి యని భట్టురాజుల
పొగడ
పొసగంగ బిరుదులు చదివెను రాజు
పోతురాజు
"ఎనిమిది గొడుగులు దొరయ
శంఖులును
వీరణములమీద వీరనాదాలు
కంచుకొమ్ముల రణభేరి కలిగిన
రాజ :
శరణన్న గాతువు కరుణా విధేయ :
గండ భేరుండాలకు గురువు పెద్దయ్య
నందిపెక్కేములును నరపముజు
గొడుగులు

గంట గాలములును గజలంక బిరుదులు
జల్లిమీద నిలిపిన జగజంపు గొడుగులు
కనకకంపు రణభేరి కలిదిన రాజ :
పలరాజుపుత్రుండు వంశవర్ధనుడు
అరులను నురుమాడి ఆ కల్లిలో చెల్లె"
అని ఆర్భాటము చేసి ఆదిగొని చదువ
కాటమరాజు విని కడు వేడ్కతోను
పల్లవుల మా అయ్య దండుబోయి వచ్చెనేమొ యనుచు
సోరగళ్ళ గుండా చూసెను భట్లవంక
చిన్నబోయి రాగాను చేరవచ్చి చూచెను
దుర్గ దయ తప్పెనేమొ మా తండ్రి రాడాయె
సంగడీలతో రాజు చయ్య నేతెంచె
కొమరై న ముఖశాల కూటమున నిలిచె
అప్పుడు భట్లులు ఆ రాజును గాంచి
పసి పట్టుభద్రుని ప్రస్తుతి చేసిరి
"సకల సౌభాగ్య చతుర పుణ్యాత్ముడ :
నిజలోక పుణ్యాత్మ నీలవర్ణుండ :
యదుకుల నందన : యశోద తనయ :
కాంతిగల చంద్రుడా : కాటమేశ్వరుడ :
కాటు భూపాలక : ఘనుడు మీ అయ్య
పనుపడి రణమున పగతుల ద్రుంచి
కుంభిళ్ళ రాజుల కూలంగ నరికి
ఆర్లపెంట రణమున హతమాయె నయ్య
అడియారములు చెప్పిమి మీ అయ్యవద్ద నుండి"
ఆ వార్త విని రాజు ఆళ్ళున నవ్వెను
చెక్కిట బాగాలు చెదరంగ నవ్వెను
పుక్కిట తాంబూళము భూమిపై వుమిసె
రాచకుమాళ్ళు చూచి రాజుతో ననిరి
"వల్లవుల వో రాజ : పంశాబ్ధిచంద్ర :
మీ ఆయ్య కూర్చుండే ధర్మ సింహాసనము
నాకు దక్కెనని నవ్వితివా నా యన్న నీవు :
మీ అయ్యకు బట్టేటి భూచక్రాల గొడుగు
నాకు బట్టేరని నవ్వితివా నరనాథ చంద్ర :
మీ అయ్యను కొలిచేటి ఆరువేల వల్లవులు
ఏడు వేల మన్నె తిరుమందులు
నన్ను గొలిచేరని నవ్వితివా వల్లవుల రాజ :
తండ్రి చెల్లినాడంటే ధైర్యంబుశోధ

నవ్వేది విహితమా నలనన్న సీవు?"
ఆ మాట కిట్లనెను ఆ రాజకుమారుడు
"ఆర్లపెంట రణమున మా అయ్య
చెల్లితేను
సూర్యుని తేజస్సు వేరయి వుండు
నెల తప్పి పొడవవలెను నేలతిమురు
పుట్టవలెను
పగలు నక్షత్రమండలాలు
కానరావలెను
గంగువారి పోతుగరిడి ఎర్రడాలు
కప్పవలెను
నా చేతి కొరుడు కటారి కోల
వక చెయ్యి రెండు చేతులు ధర
తప్పవలెను
నా మెడనున్న వెండి పుత్తడి జందెము
పెనుబాములై మెడను పెనగొన వలెను
మద్దులు మారేళ్ళు పురి సాక్షి పలుక
వలెను
కట్టమీద వున్న రాబసవన్న
కాలుదువ్వి ఖణేలు మని రంకె
వెయ్యవలెను
కాకులు మూకలై కలవర పడితే
అప్పుడు మా తండ్రి హతమోట
నిజము
సాక్షులు పలకలేదు మా అయ్య
చెల్లలేదు"
పట్టుమని పడు తాళములు పట్టెను
రాజు
సూర్యుని లేజస్సు వేరయి రోచె
నెల తప్పి పొడిచెను నేలతిమురు
పుట్టెను
పగలు నక్షత్రమండలాలు కానంగ
వచ్చెను
గంగువారి పోతుగరిడి ఎర్రడాలు
కప్పెను
చెయితప్పి గజ్జెల కటారి కోల
ధరమీద వ్రాలెను
రాజుమెడ నున్న వెండి పుత్తడి
జందెము
పెనుబాములై మెడను పెనగొన సాగె
మద్దులు మారేళ్ళు మరి సాక్షిపలికె
కట్టమీదనున్న రాతిబసవన్న
కాలుదువ్వి ఖణేలుమని రంకె వేసెను
కాకులు మూకలై కలవరపడెను
సాక్షులు పలికెను చక్కని
బాలరాజుకు
అప్పుడు చిన్నబోయెను ఆ
రాజకుమారుడు
చంద్రకాంతి దప్పెను చక్కని
రాజుకు
"సంగడి బాలవార! నా యన్నవార!

ఆర్లపెంట రణమున మా
అయ్యచెల్లితేను
కంట నీరుపెట్టి కడు దుఃఖపడిన
వగచిన మా తండ్రి వచ్చునా యిటకు
వీర శూరులార ! వినుడొకమాట
పోట్లాట అంటేను కోటిలాభ మందురు
కల్లి అంటేను కాల యముడందురు
చావు అంటేను పెండ్లియని
సంతోషపడుదురు
చావని వారెవరు జగతిలోపలను
పుట్టినప్పుడె బ్రహ్మ గిట్ట వ్రాసినాడు
ఎంత నిట్టరికైన బ్రహ్మదేవునికైన
ఆయువు క్రుంగితే హరుడికైన
వశమ ?
ఎంతవారికైనను నూరేండ్లు కాద ?
అంతకన్న కలద ఆ బ్రహ్మవ్రాలు
దుఃఖపడితే పత్తురా ధీరాగ్రులార !''
అని సమ్మతించెను ఆ రాఘవుడు
గంగురాజు కొమారుడు, తమ్ముడు
రాఘవన్నను పిలిచి
పురువార ఎత్తుకొని ధరణిపై దించెను
ముద్దుపేరున పిలుపంగ ముద్దు
రాఘవన్నను
''శీఘ్రాన చెలువిచ్చి పంపుమా
తమ్ముడా !
అయ్య చెల్లిన కుంభిళ్ళకు కదలి నే
పోయి
అయ్యను సంహరించిన పగరాజును
హతమార్చి
వాని శిరస్సులు తెచ్చి వైనవైనాన
అయ్యపాదాలకాడ కానుక బెట్టి
స్వామిలోకాల నున్న చక్కని మా
అయ్యను
తెచ్చేను నన్నంపు తమ్ముడా
రంఘవన్న !''
ఆ మాట విని రాఘవుడు అక్కున
నవ్వెను
''యదువంశపు రాజ ! నీ పెంట నే
పత్తును
ఈడైన రాజు యుద్ధమునకు
పోంగాను
జోడైన రాజు పట్నాన పుండేది
చుంకనొనర్చు
రణమునకు నీపెంట నేను అరుగుట
తెస్స
ఎంతైన నేను నీకు అనుబలిమి కాద''
ఆ మాట విని రాజు అవు
డిట్టగనియె :
''ఇద్దరము కదిలిలేను ఏలాగు
తమ్ముడా
మొదటాడు గట్టిన మొగవాడు పట్నాన
లింగమందాయెను
ఎనిమిదెయ్యి జంఝూలు మారాచ
రాజులు

లక్షవెయ్యి జంఝూలు యాదవ
రాచకొమాళ్లు
కుంభిళ్ళమీదను కూలిరి తమ్ముడా
ఇందరు మరణముకు విడివడి పోతేను
కల్యాణ దేవగిరిపట్నము కనకరేపల్లె
పాడవును తమ్ముడా పట్న
మంతయును
నీవు రణమునకు పోతేను
నే నుండవలెను
నేను రణమునకు పోతేను నీవుండ
వలెను
ఇద్దరము రణమునకు వేంచెయ్యరాదు"
అని యిట్లు తమ్ముని పట్నాన పుంచి
ఘనమైన చక్రాల గరిడిలోపలను
సాధన కొరుళ్ల రాజు చక్కన
చేర్చెను
ధరణి సాగి భేతాళునకు దండము
పెట్టెను
"ఏమని చూరుదు భేతాళ ఏమందు
నిన్ను
కాపాడి వకసారి గడప లేవై తివి
వలపట్టపు దైవమా : మా తండ్రిని
వప్పగించి వస్తివి
ధైర్యంబు చాలక పముబుబంటువై
పారిపోయి వస్తివి"
చూషించి భేతాళుని చూచెను మిగుల
మట్టిదట్టలతోను మరి దేగ రాగ
వుక్కుఒరుగుల మేడమీదనుండి
పండిత పెద్దమ్మ
తనయుని రాకడ తల్లి తా జూచెను
చందనగంధుల చయ్యన బిలిచి
"నలినాక్షులార చూడరే నా తనయుని
రాకడ
ఇన్నాళ్లు నా సుతుడు ఏతెంచిరాగ
పల్లకీ లందలాలు పడువారి తేజీలు
గొడుగులు పడిగెలు ఘోషించు భేరీలు
ముందర అలికీలు ముస్తీదు రాగ
వెనుక వింజామరలు వేటు రుమాళ్లు
వేయి విధంబుల వేగంబె వచ్చును
ఇప్పుడు వచ్చేరాకడ ఇంతులార
చూడరే
సేనలు వెంట రాలేదు తేజీలు
ఎక్కలేదు
వంటరిగా నా సుతుడు వక్కడే
వస్తున్నాడు
తండ్రిగల రాజుకు తగును
గారాబములు
మురిపెముతో తండ్రిముందర ముద్దు
చూపుదురు
మురహరుడు దయ తప్పె కొడుకు
మురిపెంబు దప్పెను"

తరుణి పెద్దమ్మ యిట్లు తలపోత పోయగా
తల్లిదివాణముకు తనయుడు వచ్చెను
అరవయ్యారుగురు దాదులు అతివేగ నంత
వీనుగు మొగసాలకాడికి ఎదురుగా వచ్చిరి
పదార్థన చేసిరి బాలరాజు కపుడు
పట్టువస్త్రము దెచ్చి పైద్రిష్టి తీసిరి
తల్లిదివాణముకు వచ్చెను తనయుడు నలనన్న
తల్లికి సాష్టాంగ దండంబు పెట్టెను
పుక్కుటరుగుల మేడమీదనుండి తల్లి కుమారుని చూడగానే గుప్పున మమికెసు
ఏడేండ్ల బాలరాజును ఎత్తుకొనె తల్లి
పురువార ఎత్తుకొని ధరణిపై దించెసు
చెక్కిలి ముద్దాడి చక్కని తండ్రిని
"మొక్కకు మొక్కకు కొమార మొగధీర మనుడవు నీవు
నీయంత రాజులు నీకు మొక్కగసు
వసుధేశపుత్ర నాకు వాలి మొక్కితివి
నీవు నిలచి మొక్కిన నిమ్మళము తనకు
ధరణి సాగిలి మొక్క ధర్మంబు గాదు
దుర్గాల మన్నెవారు విన్న దూతేరు నిన్ను
పట్నాల రాజులు పలచంగ చూతురు
చావిళ్ల మన్నెవారు చౌకదనము చేతురు
ఆడవారికి మొక్కితే అపకీర్తి కొడుక
హస్తము లెత్తి మొక్కితే మీ ఆచార్యులకు మొక్కవలెను
ఆర్లపెంటనున్న మీ అయ్యకు మొక్కవలెను
నాకేల మొక్కితివి ననుగన్న తండ్రి"
ఆ మాటలకు రాజు అట్లన నవ్వెను
"ఎంత మాటాడితివి ఎర్రి నా తల్లి
నీకన్న గురువెవరు తనకు ఓ ఎర్రితల్లి
తల్లికి మొక్కని స్తనమ్ముండు ఏల
తల్లిదండ్రుల బోలిన గురువు దైవంబు లేదు
పెల్లునంబును బోలిన ఆయుధము విలలోన లేదు
జటాంగును బోలిన తపస్సు లేదు
ఈ లోకంబు బోలినది ఏ లోకంబు లేదు"
అ మాటకు తల్లి హాశ్చర్యపడెను
"పుట్టపు పెరగవు భూమిమీద లేవు
ఎంచంగ పెంచంగ ఏడేండ్ల రాజువు
ఎవరు చెప్పిరి కొడుక ఇంతలేసి ముద్దులు

రాజశేఖరా! మొక్కితే రాజులకు
మొక్కి-
పడిసాగిల మొక్కకు పట్నపురాజు
వన్నా!
రావోయి కొమారా! రాజ నలనన్నా!
మీతండ్రి వ్రాలు వచ్చేను కొడుక
వుండరాదు ఇచ్చట, స్వామి
లోకాననుండి చక్కని మీ తండ్రి
నెత్తురడియారాలు నేర్పుగా పంపెను
పోరాడి రాజును తెచ్చినందులకు
నా పుణ్యఫలమున నే గోరినట్లు
నా గర్భమున నీయంత కొడుకు
కలిగిన ఫలము
శీఘ్రాన సెలవిచ్చి పంపుమా కొడుక
మూడ్నాళ్లు వెళ్లితేను ముండకూడందురు
వుండరాదు భూమిమీద వుచితంబు
గాదు
ఏనాళ్లు వెళ్లితే ఎదవకూడందురు
అన్నమారగించితే అమరులు మెచ్చరు
దాహా మారగించరాము తాంబూళం
చేయరాదు
ఏగి లెగచి చూడరాదు ఎవరి ముఖము
కొడుకా!"

## తండ్రిపగ తీర్చుటై కాటమరాజు తల్లి అనుమతి కోరుట

ఆ మాట విని రాజు అక్కననవ్వెను
"ఎంత మాటాడితివి ఎర్రి నా తల్లి
ఆర్లపెంట రెణమున మా అయ్య
చెల్లితేను
వంటకట్టెలకు ప్రాణ మిచ్చేవటే నో
కన్నతల్లి!
వూరక ప్రాణ మియ్య వుచితము కాదు
వూబోణి వినుము నీ పురుషునికొరకు
ప్రాణము నెడబాయ భావ్యంబు కాదు
నావంటి సూనుడు నీకును గలిగి
నిప్పులలో ద్రోయ హితమటే తల్లి
శిలిని లోకము రెల్ల సిరిచాపగను చుట్టి
చతురమధ్యములు ఖాణభూములు పెదకి
దేవేంద్ర లోకము తెగువతో పోయి
ధీరత నీపాలి దేవాధిదేవుని
కామినీ నీవున్న కనకరేపల్లెకు
తెచ్చెద నేనిపుడు తల్లి పెద్దమ్మ!
అమ్మరో సెలనిచ్చి అంపవే నన్ను
నాతండ్రి చెల్లిన కుంభిళ్లకు కదలి నే
పోయి
మా అయ్యను సంహరించిన
పగరాజును హతమార్చి
వాని శిరస్సులు దెచ్చి మా
తండ్రిపాచముల కాడ
పాచకాసుక పెట్టేను వో కన్నతల్లి!

ధీరాత్మ నీపాలి దేవాధిదేవుని దీవించి భూతిని ధరియించవమ్మ"
తెచ్చేను నన్నంపు తల్లి పెద్దమ్మ

## పెద్దమ్మ బాలుని యుద్ధమున కంపుటకు భయపడుట

ఆ మాటకు తల్లి విలవిలబోయె మిక్కిలి నెత్తురుముద్దవు నేకన్న కొమార!
నాగుబామువంటి నడుము నక్కున బాలరాజు లేనాడు? పగరాజు లేనాడు?
విరిగెను మీ తండ్రి చేసిన యుద్ధము
ఎడమన వున్న నల్లగుండె ఏడు చెప్పేటప్పటికి
వప్పులాయె ఎడమనున్న నల్లగుండె ఏడు
నడవ కాళ్లాడక నాతి యిట్టనియె వప్పులాయెను
కరకంఠుని దలిచెను కలికి పెద్దమ్మ కదన రంగము రీతి తుదముట్ట
గంగను దూరెను కాంత పెద్దమ్మ వినుము
"పాపపు సోమప్ప ఫలము చెరచితివి పోడు నరికివై చిన పోలిక నుండు
ఏమి జేతును ఈశ్వరా! ఏమందు ఏనుగలు పీనుగలు ఏకమై రణమున
విధిని!" ఏర్పడి వున్నాయి కొడుక ఎట్లు
హా పుత్రా! యని రాజును అక్కున పంపుదును
జేర్చె అటువంటిరణమున అఖిల భూతములు
కొమారుని జూచి కోమలి యిట్టనియె: కోటానుకోటులు కొరివి భూతములు
"ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక బహుభూత గణములు బ్రహ్మ రాక్షసులు
నిన్నంప ధైర్యంబు నిలుపదు తండ్రి: ప్రేత పిశాచములు రెణములో గల వు
రాజ తేజోనిధి! రత్నాల కుప్ప! మరివిను మృగములు మందలై
డువ కాళ్లు లేవు నా ముద్దుచిలుక! యుండు
నోసలు మీటితేను కొమార వస తోడేళ్ళు కణుజులు దొడ్డ
గారేను మృగములును
నచెక్కిళ్లు మీటితే కొమార పాలు
గారేను

మారేడు కణుతులు మందలై యుండు
చూడ శక్యము కాదు చొచ్చి యా
రణము
కల్లి చూచి నీవు కలవరపడేవు
ఏనుగుల చూచి కొడుకా ఏడ్వబోయేవు
పీనుగుల చూచి కొడుకా పిరికిబారేవు
గుర్రాల చూచి కొడుకా గుండెలగిలేవు
భూతముల చూచి కొడుకా భీతిరిల్లేవు
నక్కలు తోడేళ్ళ సరమాంసము
మెసవి
పూళలు పెట్టుచు వుకో వుకోయనుచు
కొల్లగా భూతాలు గుంపులై యుండును
కండ లారగించి భూతాలు కావరించి
వున్నాయి
మాంస మారగించి భూతాలు మత్తులై
వున్నాయి
తన్ను తా నెరుగక దండి భూతాలు
కొవ్వు లారగించి భూతాలు కుట్టుబడి
యుండు
కాళ్ళ ఎముకలు పిల్లనగ్రోవుల జేసుక
వేణునాదములు నాదించు
వెర్రిభూతాలు
చొక్కలు చంకలకు తగిలించుకొని
జమిలికలు వాయించు జంతుభూతములు
తలకాయ పుర్రెలు హస్తాల బుచ్చుకొని
అయ్యగారి శివశక్తులమని ఆడును
భూతాలు
చాలినన్ని పీనుగుల చంక
నిముచ్చుకొని
తిరుగాడుచుండెను త్రిభూతాలు
ఏనుగుల పీనుగు రాసుల జేసుక
చాలదని వెళ్లేటి జంకుభూతాలు
అటువంటి కల్లికి అయ్యా! నిన్నంపి
నిమ్మళించి నా బొంది నివిచేన కొడుక
పగవాని రణముకు బాలరాజ నిన్నంపి
మల్లెల పాన్పుమీద మనసెట్లు పొందును
చేకొంది నీచేతి చంద్రాయుధాన
ఏటారు తునియలుగ ఏసిపో కొడుక"!

## కాటమరాజు ధైర్యోక్తులు

ఆ మాటకు రాజు అక్కున నవ్వె
"ఆర్లపెంట రణమున మా అయ్య
పుంటగాడు
శంకభయములు నాకు చెప్పకే తల్లి
రాక్షసిభూతాలు నాకు ఎదురడే తల్లి
బాలుడనని నీవు భ్రమత పడియేవు
బాలుడు గాదా కొల్లి దాంక్రిష్ణమ్మ!
పూలన చనుద్రావి పొలియించలేవ

మూడవ నెలలోనె ముద్దుకృష్ణుండు
బండి విరగదన్నె బాలుడుగాడ ?
ఏడాది బాలుడై ఎగసి తృణావర్తు
మెడపట్టి కూల్చెను మేదినరుదంచ
చిన్నిబాలుడు గాడె సిరియాళుడు తొల్లి
కంచి వాడలు ఏడు కదలించె
ఎరుగవా ?
పణతి నీ నోముఫలమును గూర్చ
కొమరుడ నైతిని కువలాయతాక్షి !
ఎదురెవరె నా కత్తికి మదిరాక్షి తల్లి
కన్న మోహమున నీవు కానకున్నావు
తొల్లి లంకాపురి పట్నములోను
రాక్షసుల సంహరించిన రాజును నేను
రామలక్ష్మణ కుమారులు బాలలు గారా
రావణసేన లెల్ల మూర్ఛపో జేసిరి
చిన్నది కాదటే తల్లి సింహపు కొదమ
భద్ర గజముల మీద పడదుముకుట
ఎరుగవా ?
చిన్నది కాదటే సాలవపక్షి, ఎరుగవా
తల్లి,
స్వాతికొంగల మీద సాల్పుగా నడిచేదిా
చిన్నవాడన్నమాట నీ చిత్తమున
వుంచకు
దేవేంద్ర లోకమున తెగువతో వెదకి

ధీరాత్మ నీపాలి దేవాధిదేవుని
తెచ్చేను నన్నంపు తల్లి పెద్దమ్మ
పురుషూట లాడక మంచి వాక్యమున
అమ్మరో దీవించి అంపవే నన్ను !
ఏనాళ్ల దాకను ఎదురు చూడవమ్మ
ఆనలు బెట్టేను అమ్మరో నీకు
తముకము దిగితివై న త్రయిమూర్తు
లాన
అమ్మరో దీవించి అంపకుంటివై న
మీ మామ వలరాజు పాదంబు లాన
మీ అత్త వల్లాంబ పాదంబు లాన
మా అయ్య చెల్లిన కుంఖిళ్లకు
అంపకుంటివై న
మా పెదతండ్రి సింహాద్రిరాజు
పాదంబు లాన
ఆర్లపెంట రణములో చెల్లిన మా తండ్రి
పాదంబు లాన
మా పినతండ్రులు యరనూకరాజు
నలనూకరాజు పాదంబు లాన
ఆవుల పోలురాజు పాదంబు ఆన
జంగమాన లింగమాన సదాశివుని ఆన
నీలకంఠుని ఆన నీ పాదంబు లాన
పణతిరో నీపట్టి పాపన్న యాన
నమగన్న తల్లిరో నామీద ఆన

## పెద్దమ్మ కాటమరాజును దీవించుట

అమ్మరో దీవించి అంపవే నన్ను"
అమ్మకు దీవించ ఆడదాయె నోరు
"ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక
ఆకాశవాణి భూకాంతను బోలి
హరివంశపు రాజు మీ తండ్రిని
గలుసుక
తలపువ్వు వాడక తలికే మీ తల్లిని
కలియ రావన్నఁ:"
''ఆకాశవాణి భూకాంత దొడ్డవారే కాని
వారికి వోఁషమున్నది వో కన్నతల్లి"
"వారికేమి వోఁషమున్నది వో
కన్నకొడుకఁ:''
''అన్న తమ్ము డొక చేను పాళ్ళు
పంచుకొని
దున్ని పైరులు పెట్టుచు రమ్మ
అన్నచేను వెండును తమ్ముని చేను
పండును
భూదేవి వలపఁషము కాదటే వో
కన్నతల్లిఁ
ఆకాశవాణి అనగ వినవే వో కన్నతల్లి
వక భూమిని వర్షములు కురియును
వకభూమిని శాంబరము దొర్లును
ఆకాశవాణిది వలపఁషము కాదటే వో
కన్నతల్లిఁ
వోఁషము లేని రాజు కొమారుడను
తాను
వోఁషములేని దీవెన దీవించవమ్మ"
''ఏమని దీవింతు ఏడేఁళ్ల కొడుక
సత్యమునకు దొడ్డవాడు ధర్మరాజును
బోలి
హరివంశపు రాజు మీ అయ్యను
కలుసుక
తలపువ్వు వాడక తలకే మీ తల్లిని
కలియ రావన్నఁ:''
"వాని దీవెన నేను వల్లనే వో కన్నతల్లి
ధర్మరాజనగా దొడ్డవాడే కాని
గురువును జంపిన కులద్రోహి వాడు''
"ఇక ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక
సత్యానికి దొడ్డవాడు హరిశ్చంద్రుని
బోలి
హరివంశపు రాజు మీ అయ్యను
గలుసుక
తలపువ్వు వాడక తలికే మీ తల్లిని
కలియ రావన్నఁ:''
''హరిశ్చంద్ర మహారాజు దొడ్డవాడే
కాని
అలిబిడ్డల ఇల్లడచేసి అన్యాయము
చేసినాడమ్మ.
కులహీనుని గొలిచి తాను
కులభ్రష్టుడాయె నమ్మ.
మాలవాని ఇంటికి మధుమాంసంబుల
కావిడి బెట్టుక గ్రక్కున పోసెను

వాని దీవెన నేను వొల్లనే వో
కన్నతల్లి!''
''ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక?
సత్యమునకు దొడ్డవాడు బలిచక్రవర్తిని
బోలి
హరివంశపు రాజు మీ అయ్యను గొంచుక
తలపువ్వు వాడక తలికే మీతల్లిని
కలియ రావన్న!''
''అమ్మా! బలిచక్రవర్తి దొడ్డవాడే కాని
వానికి వోక్షముస్నది వో కన్నతల్లి!
హరి మూడు అడుగులు అడిగె దానంబు
ఇస్తుసని దానంబు ఇస్తు నన్నాడు
ఆకాశమును వక అడుగుగా జేసెను
ధరణిని రెండవ అడుగుగా జేసెను
మూడవ అడుగున చక్రవర్తిని
క్రుంగ ద్రొక్కినాడు
వానికి వోక్షము కాదా వో కన్నతల్లి?''
''ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక
పరాక్రమమునకు దొడ్డవాడు
కార్తవీర్యుండు
ఆ చక్రవర్తిని బోలి నాయన్న
హరివంశపు రాజు మీ అయ్యను
గొంచుక
తలపువ్వు వాడక తలికే మీతల్లిని
కలియ రావన్న!''
''వాని దీవెన నేను వొల్లనే వో కన్న
తల్లి
గోపుని బ్రాహ్మణుని చెనికిన వాడు''
''ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక?
శౌర్యంబు గలవాడు జమదగ్నిరాముడు
ఆతనిని బోలి నాయన్న
హరివంశపు రాజు మీ అయ్యను
గొంచుక
తలపువ్వు వాడక తలికే మీ తల్లిని
కలియ రావన్న!''
ఆది విని కాటమరాజు అన్నున నవ్వెను
''అమ్మరో ఈ దీవెన హరుషంబు
గాదు
పరశురాము డయితె పరాక్రమశాలియే
కాని
అతనికి వోక్షమున్నదే వో కన్నతల్లి
అది యెట్టిదని నీవు అడిగితివైన
తన తండ్రి జమదగ్నికి సమ్మతిగాను
తల్లి రేణుకను తెగటార్చి నట్టి
ఆత్మద్రోహమును అణంచంగలేక
హస్తములు ఖండించుకొన్నాడు
అమ్మరో నాడు
అటువంటి దీవెన అమ్మరో వొల్లను.''
''ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక?
రామ లక్ష్మణుల బోల్తు రాజకుమార?''
''రామలక్ష్మణులును రమణి పెద్దమ్మ
సీతను గోల్పోయిరి క్షితియెల్ల ఎరుగ
వారిబోలు దీవెనలు వల్లను తల్లి''

"హనుమంతు చోల్తునా అయ్యా
సుపుత్ర ?"
"హనుమంతుడు వినుమ అ లంకలోన
కంనిలో ఇంద్రజిత్తుకు కట్టుబడినాడు
వానిబోలు దీవెన పల్లను తల్లి"
రాజుమాటలు విని రమణి యిట్లనియె :
"ఆ దీవెన వద్దంటివి బాల నాతండ్రి
పొందుగా కుశలవుల బోలి నాయన్న
హరివంశపు రాజు మీ అయ్యను
గొంచుక
తలపువ్వు వాడక తలికే మీతల్లిని
కలియ రావన్న :"
తల్లి దీవించిన తనయు డిట్లనియె:
'అమ్మరో నీ మాటకు అన వెరతుగాని
ఏల పోలిస్తివే ఎలనాగ నన్ను ?
రాముని సుతులై తే నాకన్న ఘను
లౌదురమ్మ
అలనాడు ఎరుగక ఆ రామబలములతో
తెగువతో పోరిరి సామంతమునను
వారి తండ్రిని కానగాలేక వసుధేశు
రాము
తండ్రిని ఎదిరించిన తనయులట వారు
తగదు ఈ దీవెన ధర్మంబు తప్పకు"
"ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక ?
కృష్ణుని పోల్తునా కులపావనుండ?"

అన విని తనయుండు అమ్మ కిట్టనియె
"ద్రౌపదిల్లె లోపల చేయిపగలనక
స్త్రీలలో క్రీపించి చెలగుచు నుండు
రోటను గట్టెదు లాము యశోద
అంతముగ చెయకచే ద్రౌటుపడ్డాపు
వానిబోలు దీవెన పల్లను తల్లి"
"పాండవుల బోల్తునా పరగ
నా కొడుక?"
"కౌరవులకు పాండవులకు కలహంబు
పుట్టె
జూదమాడి పాండవులు వోడిరి భూమి
ద్రుపదపుత్రిని తమ వెంటబెట్టుకొని
వనవాస మేగిరి పణతి పెద్దమ్మ
వారిని బోలు దీవెన పల్లను తల్లి."
"ఏమని దీవింతు ఏడేండ్ల కొడుక?
సత్యమునకు దొడ్డవాడు గురుభక్తుని
బోలి నాయన్న నీవు
హరివంశపు రాజు మీ అయ్యను
గొంచుక
తలపువ్వు వాడక తలికే మీతల్లిని
కలియ రావన్న:"
"వానికి వోషము వున్నదే వో
కన్నతల్లి"
"వానికేమి వోషము వో కన్నకొడుక"

# గురుభక్తుని చాటువ

"అమ్మా గురుభక్తుడు దొడ్డవాడేకాని
వాని తలిదండ్రులు వుభయ
మానవతమ్మ ధరణికేతపురాజు
సంతానము లేక చాల కొన్నాళ్లు
పట్టరాని వ్రతములు పట్టిరి వారు
నోమరాని నోములు నోచిరి వారు
ఆకుగాని ఆకెల్ల పత్రిగా నోమిరి
రాయిగాని రాయెల్ల శిలగాను నోమిరి
పన్నెండు ఏండ్లకు పరమేశ్వరుండు
మెచ్చి సంతానము ఇచ్చెను శివుడు
నెమ్మదిగా గర్భంబు నిలచి ఇటువలెను
మల్లికార్జును గుడికి మళ్లి రాగాను
గండభేరుండ పక్షులు పిల్లలు జేసుక
పిల్లమేతలకు పక్షులు పోయె దూరంబు
ధరణికేతవ రాజుతో
వుభయమానవతమ్మ
ఆ పక్షుల జూచి అధిక సంతోషమయ్యె
ముద్దాడవలెను నా మోహంబు దీర
ధరణికేతవురాజు వృక్షంబు నెక్కి
పక్షులను దెచ్చి పణతికందించెను
పక్షులను ముద్దాడి పణతియు తాను
ఎప్పటివలె వృక్షముమీద వుంచి
పోయినారు
సప్త సముద్రముల యందు పక్షులు
వేటలాడి
ఏనుగులను తన్నుక వేగంబె వచ్చెను
అంటు దగిలి పిల్లలు అటు
వూరకుండెను
గూళ్లలో పిల్లలు గుభగుభలాడెను
ఏమి కారణంబొ ఇన్నాళ్లు ఎదురుగా
వచ్చెను
నరుని యంటు దగిలి నలిగి వున్నాయి
వృక్షముమీద పక్షులు వెతపడ సాగెను
పిల్లలు మేతలంటక పికపిక లాయె
బ్రాణముమీద పక్షులు మల్లడించ సాగెను
చేపట్టి మమ్మంటి చెరచిన వారు
కళ్లు కాళ్ళు లేని కబోదులై పోదురు
అని శాపంబు పెట్టెను పక్షులు నాడు
మల్లికార్జునుగుడికి చేరి చేరక ముందె
కన్నుకాళ్ళు లేని కబోదులై పోయిరి
తొమ్మిదినెలలు వెళ్ళి
వుభయమానవతమ్మకు
కొమ్మకు దొడ్డవాడు కొడుకు జన్మించె
మల్లికార్జునుని పూజకు తంబళ్ళ
బ్రహ్మయ్య వచ్చెను
మల్లికార్జునునకు నైవేద్యము మరి వేగ
పెట్టెను
ధరణికేతవురాజు వుభయమానవతమ్మ
తంబళ్ళతో నపుడు తగ విన్నవించిరి

చాలినంత ధనము ఇచ్చేను గాని
ఈ బాలుని రక్షించుకొమ్మని పలికి
పెద్దరసు
అనిన నా బ్రహ్మయ్య లధిక సంతోష
మంది
ఈడేర్చి పెంచుము ఇమ్మని పలికె
పట్టుమని పొర్తుల దాం గంచించినాడు
ఎత్తుకొని పచ్చి బ్రహ్మయ్య కన
ఇంతిచేతి కిచ్చెను
పాలను పక వూట వప్పుగా పెంచిరి
వుగ్గుపాలు నేతులతో వొప్పుగా
పెంచిరి
చదువు శాస్త్రములు సమముగా నేర్పిరి
పన్నెండేండ్లకు బాలుని దేవళము
ఇల్లడి జేసిరి
శంభుని దేవళముకు నీవు శీఘ్రానపోయి
శంభునికి పులికావు చేసి వేగంబె
నై వేద్యం పెట్టుము నాయన్న నీవు
ఆక్కడ కన్నుకాళ్ళులేని కబోదు
లున్నారు
వారికి అన్నపానాదులు సవరించి
రావోయి
నేను శృంగారపు తోటలోనికి శీఘ్రాన
పోయి
పాతుజాతంబులు కోసుక వచ్చేను
గాని
అని చెప్పి బ్రహ్మయ్య ఆ వనమునకు
పచ్చెను
బ్రొద్దన్నే మేవాలయమునకు పోయె
గురుభక్తుడు
బెమ్మముతో కబోదులు చందాలము
చేసి యుండగాను
కప్పుల రోషాగ్ని కడిది కురియంగ
ముసలివాండ్లకు జూచి ముయియు
కోపాన
కాలవన్నెను వేగ కడు కోవమునను
శంభునకు ఆరగింపు పెట్టెదు చాను
తన మేరకు వచ్చెను వేగ
గురుభక్తుడు
పారుజాతంబులు గోసుక బ్రహ్మయ్య
వచ్చెను
తనయుడు గురుభక్తుని దగ్గరకు
పిలిచి
అన్నా : దేవళముతో కబోదు
లున్నారు
అన్నము వుదకాలు పెట్టి వచ్చినావా ?
లేదా ?
నీవు ఇన్నాళ్లూ ఎట్లు పెట్టివచ్చినావో
ఎరుగను నేను
కాళ్ళచేత నేను పెట్టివచ్చినాను
శివా శివా యని బ్రహ్మయ చెవులు
మూసుకొనెను

అన్నా : మీ తలిదండ్రాజులు వారు
అని చెప్పి బ్రహ్మయ్య అందోళ
పడగాను
కుమ్మరాము చిచ్చువలె కుమారిలగాను
వేద బ్రాహ్మణుల పిలిచి చేగంబె
పలికెను
తల్లిదండ్రుల కాళ్లచేతుల తన్నిన
పాపము
ఎటువలె పరిహారమవునో ఎరిగించు
మనెను
వేదశాస్త్రంబులు వెదకి శోధించిరి
అయ్యలు గురుభక్తునకు అతివేగ
జెప్పిరి
కాశీనుంచి రామేశ్వరానికి
రామేశ్వరంనుండి కాశీకి
కావిడిబెట్టి మోసిన కద్దు స్వర్గంబు
అని యిట్లు బ్రాహ్మణులు అటు
చెప్పగాను
గంపల కావిడి కావించుకొనెను
కాశీయాత్ర దర్లెను ఘనుడు
గురుభక్తుడు
కాశీశ్వనాథుని కానుక సేవించి
గయలోన స్నానంబు గ్రక్కున
జేసెను
రామేశ్వరానికి తల్లి రాగాను
జనకుని వనమును చేరంగ వచ్చె
జనకుని వనమున చెంగల్వ కొలను
ఆ కొలనుకు కుంభిణేనుగ నీళ్ళకు
వస్తూ
నీళ్ళు కలకలు చేసి పోతూ
వుండగాను
దశరథరాజు ధనస్సు వెక్కి పెట్టెను
ధనుర్బాణము తొడగి తాను
వుండగాను
వనముకు గురుభక్తుడు వచ్చె
నంతలోను
బ్రాహంబు లడిగిరి తల్లిదండ్రులును
భుజమున నున్న కావిడి
బ్రాహ్మణుకొమ్మకు చేర్చి
కమండలము అంది గ్రక్కున నపుడు
వాలుమండేసుక వైళంబె కొలనుకు
వచ్చి
కొలనులో కమండలము గ్రక్కున
ముంచె
బుడబుడా కమండలము బుడగొట్ట
సాగె
ఏనుగ వచ్చెనని వేసె బాణంబు
వేసిన బాణము ఎదయందు నాటె
శివశివా యని గురుభక్తుడు
తలిదండ్రుల దలుచుక
క్షితిమీద వరగి చింతింప సాగెను
మునిషి అలికిడి విని దశరథుం డపుడు

భక్తవ్రాణము అప్పుడు గురుభక్తుని పై
విసిచెను.
ఏమి పాపము చేసితిని ఈశ్వరా
యనుచు
గురుభక్తుని కడకు గొయ్యున వచ్చెను
అప్పుడు గురుభక్తుడు ఆ రాజును
చూచి
ముదుసళ్ళ వూతకోల ముంచు
బుచ్చుకొంటివి
కన్నుకాళ్లు లేని కబోదు లున్నారు
అన్నరో : నీవు హత్య గట్టుకొంటివి
విని దశరథరాజు విలవిల బోయెను
ప్రాణంబు ఇచ్చేను భక్తుడా నీకు
ఎంగిలి ప్రాణంబు ఏంచ్యా తనకు
వినవయ్య దశరథా : విచరంబుగాను
కమండలము నీళ్లు గ్రక్కున దీసుక
వాలుమండ వెంబడే వైశంబు పోయి
కమండలము ఆందించు గ్రక్కున నీవు
దాహము ఈయవయ్య దశరథరాజ :
బాణంబు తియ్యవయ్య ప్రాణంబు
నిలువదు
బాణంబు తియ్యగావె పరలోకమేగెను
కమండలము దీసుక దశరథుడు
గ్రక్కున వచ్చెను
సైగను కమండలము గ్రక్కున
ఇచ్చెను

గురుభక్తుడు స్వప్నంబు
చూసుచెయ్యగాను
గురుభక్తుడా : యని చూచు
పియుచగాను
పల్కక దశరథుడు పలవరించగాను
వీర్థము చెచ్చిన ధీరుడు ఎటుపో :
నా కొరూరుచు వచ్చె అరదేమి
యిపుడు
అను మాటలు లేదు అతిభయ
మంది
నీ సుతుడు కొలనిలో నీళ్ళ ముంచగను
బుడబుడమను ధ్వని బుద్ధి నూహించి
కడువేగ ఏ సితిని కరియని నేను
పట్టరా నరుడా : శాపంబు
[illegible] పట్టుమనగాను
పుత్రశోకము నీకు పుట్టి వేగంచె
పుత్రశోకముచేత పోవు ప్రాణంబు
అని ప్రలాపించి వృద్ధులు ప్రాణాలు
విడిచిరి
ఆ శాపంబు దశరథునకు అంబులై
తాకెను
వనముకు దర్లెను వైశంబె రాముడు
పుత్రశోకముచేత పోయె దశరథుడు
ఆమ్మా : గురుభక్తుడు అటువంటి
వాడు

అన్నా ! మీ తలిదండ్రాజులు వారు
ఆని చెప్పి బ్రహ్మయ్య ఆందోళ
పడగాను
కుమ్మరాము చిచ్చువలె కుమారిలగాను
వేద బ్రాహ్మణుల పిలిచి వేగంబె
పలికెను
తల్లిదండ్రుల కాళ్లచేతుల తన్నిన
పాపము
ఎటువలె పరిహారమవునో ఎరిగించు
మనెను
వేదశాస్త్రంబులు వెదకి శోధించిరి
అయ్యలు గురుభక్తునకు అతివేగ
జెప్పిరి
కాశీనుంచి రామేశ్వరానికి
రామేశ్వరంనుండి కాశికి
కావిడిబెట్టి మోసిన కద్దు స్వర్గంబు
ఆని యిట్లు బ్రాహ్మణులు అటు
చెప్పగాను
గంపల కావిడి తావించుకొనెను
కాశీయాత్ర దల్లెను ఘుఁడు
గురుభక్తుడు
కాశీశ్వనాథుని కొనుక సేవించి
గయలోన స్నానంబు గ్రక్కున
జేసెను
రామేశ్వరానికి తల్లి రాగాను
జనకుని వనమున చెంగల్వ కొలను
ఆ కొలనుకు కుంభిచేనుగ నీళ్ళకు
వస్తూ
నీళ్ళు కలకలు చేసి పోతూ
వుండగాను
దశరథరాజు ధనస్సు వెక్కుపెట్టెను
ధనుర్బాణము తొడగి తాను
వుండగాను
వనముకు గురుభక్తుడు వచ్చె
నంతలోను
బ్రాహంబు లడిగిరి తల్లిదండ్రులును
భుజమున నున్న కావిడి
భ్రమానుకొమ్మకు చేర్చి
కమండలము అంది గ్రక్కున నపుడు
వాలుమండేనుక వైళంబె కొలనుకు
వచ్చి
కొలనులో కమండలము గ్రక్కున
ముంచె
బుడబుడా కమండలము బుత్తగొట్ట
సాగె
ఏనుగ వచ్చెనని వేసె బాణంబు
వేసిన బాణము ఎదయందు నాటె
నిచశిచా యని గురుభక్తుడు
తలిదండ్రుల దలుచుక
క్షితిమీద వరగి చింతింప సాగెను
మనిషి అలికిడి విని దశరథుం డపుడు

ధనుర్బాణము చక్రము గరణిపై
విసిరెను.
ఏమి పాపము చేసితిని ఈశ్వరా
యనుచు
గురుభక్తుని కడకు గొబ్బున వచ్చెను
అప్పుడు గురుభక్తుడు ఆ రాజును
చూచి
ముదుసళ్ళ వూతకోల ముందు
బిచ్చుకొంటివి
కన్నుకాళ్లు లేని కబోదు లున్నారు
అన్నరో : నీవు హత్య గట్టుకొంటివి
విని దశరథరాజు విలవిల బోయెను
ప్రాణంబు ఇచ్చేను భక్తుడా నీకు
ఎంగిలి ప్రాణంబు ఏలయ్య తనకు
వినవయ్య దశరథా : విచారంబుగాను
కమండలము నీళ్లు గ్రక్కున దీసుక
వాలుమండ వెంబడే వైశంబు పోయి
కమండలము ఆందించు గ్రక్కున నీవు
దాహము ఈయవయ్య దశరథరాజ :
బాణంబు తియ్యవయ్య ప్రాణంబు
నిలువదు
బాణంబు తియ్యగావె పరలోకమేగెను
కమండలము దీసుక దశరథుడు
గ్రక్కున వచ్చెను
సైగను కమండలము గ్రక్కున
ఇచ్చెను

కమండలము పుచ్చుకొని
కౌసుదెయ్యగాను
గురుభక్తుడా : యని చారు
పిలువగాను
పల్లకి దశరథుడు పలచరించగాను
తీర్థము తెచ్చిన చిరుదు ఎరుప :
నా కొమారుడు పచ్చె అకడేది
యిపుడు
అను మాటలకు రేడు అలిభయ
మంది
నీ సుతుడు కొలనిలో నీళ్ళు ముంచగను
బుచబుడపను ధ్వని బుద్ధి నూహించి
కడువేగ వేసిని కరియని నేను
పట్టరా సరుడా : పాపంబు
[illegible] పట్టుమనగాను
పుత్రశోకము నీకు పుట్టు మేగంబె
పుత్రశోకముచేత పోవు ప్రాణంబు
అని ప్రలాపించి వృద్ధులు ప్రాణాలు
విడిచిరి
ఆ శాపంబు దశరథునకు ఖంబులై
తాకెను
వనమునకు దర్లెను వైశంపాయనుడు
పుత్రశోకముచేత పోయె దశరథుడు
అమ్మా : గురుభక్తుడు అటువంటి
వాడు

సంతానమ్ము ఇచ్చెనంటివి
జన్మభూములు విడిచి వస్తేను
పుత్రుల నిచ్చే నంటివి పుణ్యభూములు
విడిచి వస్తేను
సంతానము ఇచ్చినపుడే
జన్మభూములకు మమ్మంపవైతివి
పుత్రుల ఇచ్చిననాడే భూములకు
మరియు పంపవైతివి
మాకు సంతానము గల్గిన సావు
నిత్యమాయెను

ఆర్లపెంట రణము అ స్తమాన
మాయెను
స్వామి నీ వరపుత్రుడు కాటమరాజు
వక్కడే కుంభిళ్ళకు పైనమైనాడు
తాను కల్యాణము వచ్చిందో కల్ల
నీవు సంతానము ఇచ్చిందే కల్ల
నమ్మితి సోమేశ్వర ! నమ్మితిని నిన్ను
నమ్మినందులకు నీవు నట్టేట పుట్టి
ముంచితివి''

## కల్యాణ సోమేశ్వరుడు కాటమరాజుకు అండగా నిలబడుట

అనగానే సోమేశ్వరుడు అమ్మకు
ప్రత్యక్షమాయె
వెన్నుజరచి తల్లిని వెరువకు మనెను
పెద్దమ్మతో పలికె సోమేశ్వరుండు
''తాను బావరాజువెంట పడలి
పొయ్యేను
శంక భయము ఏమి చెప్పకు తల్లి
ఏనాళ్లకు నీకుమారుని నీకు
అప్పగించేను''
''నమ్ముడున శంకరా ? నమ్ముడునా
లోకనాయక !
నమ్ముడున గంగాధర ? నమ్ముడున
త్రిపురాంతక ?
గౌరీమనోహర నమ్ముడున నిన్ను ?''
అనుచు ప్రార్థించిన ఆ సాంబమూర్తి
"నమ్మవే పెద్దమ్మ నమ్మవే తల్లి"
నమ్మించె పెద్దమ్మను నందివాహనుడు
సంతోష మాయెను సఖియ పెద్దమ్మకు
సోమప్ప సెలవంది శూరుండు కదిలె
రణవిజయ తేజీని రాజు తా ఎక్కె
రాజుకు కుడిబుజమున పరమేశ్వరుండు
రాజుముందర కదిలె రమణ తోడుతను
తమతండ్రి వేయించిన దవనంపుతోట
కడనుంచి తల్లిని పట్నానక్కు పంపెను
కాటమరాజు తమ తండ్రి చెల్లిన
కుంభిళ్ళకు కదిలె

కాంతి గలిగిన గంగరావులు దాటి
దేవుని గుళ్ళను తెట్టిరావులుదాటి
గంగరావులు దాటి కదిలెను రాజు
అదిగని రాగన్న సాహస ఘనుడు
సంగడీలతో ఎదురాయె తమ్ముడు
రాజువన్న

అల్లంతట నించి అంజలి చేసి
వురువున ఎత్తుకొని పుర్విపై దించె
"అన్నరో నీవు వక్కడివె కల్లికి
ఆరుగుట లెస్సచూ ?"
ఆమాటకు రాజు ఆపుడిట్లగనియె
"అది యేమి తమ్ముడా అందువీమాట
శంక భయములు నాకు చెప్పకు
తమ్ముడా
చావంటె తమ్ముడా సంతోషపడుము
రణమంటె తమ్ముడా కల్యాణమందు
సప్త సముద్రములు నాకు
మోకాటిబంటి
పరమేశ్వరు డిచ్చినాడు పంచవన్నెల
దేగ
సోమప్ప ఇచ్చినాడు సొంపైన దేగ
కైలాసపతి ఇచ్చినాడు కనకపుప్వుల
దగ
ఈశ్వరు డిచ్చినాడు ఇంపైన దేగ
దేవతలు పొగడగా నా దేగకు లెల్లని
పన్నె

నాగపతులు పొగడగా నా దేగకు
సల్లనివన్నె
ఇంద్రు డిచ్చినాడు నా దేగకు ఎఱని
పన్నె
రెక్కలు గంధర్వులు నాలుక
నక్షత్రాలు
కన్నులు సూర్యచంద్రాదులు కోపము
అగ్నిదేవుడు
వూపిరి నా దేగకు వాయుదేవు
డందురు
గుప్పున నా దేగ గుభాలున లెగిస్తే
జడిసి లోకము అన్ని జంనిధులు
ఇంకును
గుప్పున నా డేగ కుంభిణి లెగచిన
పక్షిజాతు లన్ని భస్మమై పోవును
కరుచును పొడుచును కన్నెసిరి డేగ
పిలుపుకు వచ్చును భీకరంబునను
రాజుల జంపు రక్త మూరగించును
కోటి రాజుల బంపి కొవ్వారగించు
నేటి రాజుల బంపి మెద డారగించు
వెల్లి రాముడు వట్టింది యిది రణగబ్బి
డేగ
పరశురాముడు పట్టింది రణగబ్బి డేగ
కాటమరాజు చేతను కనకపువ్వులడేగ
ఎడమచేతను రాజుకు చంపుడు కోల
కుడిచేతను రాచు కుచ్చుల డేగ

కాటమరాజు రణముకు కదిలి పోగాను
వచ్చేను తన వెంట సోమేశ్వరుండు
రాజశేఖర : తమ్ముడ రాఘవన్న
వినుమ
కల్యాణ పట్టణము కళదప్పి వున్నది
అడ్డమూకల్లె వున్నది అన్నరో వినుమ
మూకచింతమీద మునుకొని కాకులు
పేరేల బారుచు పట్నంబుమీద
ప్రేలుచు నున్నవి భీకరంబుగను
మొగపురుషుడు పట్నాన
లింగమందయ్యె
నేను రణముకు పోతేను నీవుండ
వలెను
నీవు రణముకు పోతేను నేనుండ
వలెను
మారు.మాటాడకు మంచి వాక్యమున
భయభీతులు నాకు పుట్టవు తమ్ముడ'
పడిగలు గొడుగులు పట్టుమని యిచ్చె
ధీరుండు పట్నానకు తిరుగ నంపించె
వీరశూరుడు కదిలె విజయ కుంభిణీకి
విడబడ్డ ఏనుగవలె వక్క-విధమున
కదిలె
తియ్యమామిడి తోపు తిప్పలు గడిచి
అవనీశుడు వింధ్యాద్రి అడవులు దాటి
ఘనపర్వత మనియేటి గట్టు తా
నెక్కి-
ఏడేడు కుంభిళ్లు ఏర్పాటుగా చూచి
శిలలేని దేవళమువలె చిన్నబోయి
వున్న
కుంభిళ్ళ దాపున పన్నెగుడార్లు
కంఠీరవము కైవడి కాటమరాజు
పర్వతము దిగ వురికె ప్రళయ
రుద్రుని బోలి
నీలకంధరుడు కదిలె వుర్వి మిన్నంది

## కాటమరాజు తన తండ్రి కళేబరమునకై రణరంగములలో వెదకుట

వీర కుంభిణి రణము విధమెల్ల జూచి
చెప్ప ఘోరమైన శల్యములు పెంట
ధరణికి వొరిగెను తలల పుర్రెలును
మేధమీది మిగుల మెరయు
ఆయుధములు
వచ్చినకి [illegible] నలినలి జేసి
పోడు నతికేసిన పోలిక నుండె
ఆ రణము చూచి రాజు
ఆశ్చర్యపడెను
మరియొక రణముకు మరియు నేతెంచె
విజయ కుంభిణి చూచి వెదకెను రాజు
పసుధేశు డా రణము వర్ణింపసాగె

కూలిన భద్రగజములు గుర్రపు తలలు దూరమున పడియున్న తలలు
దిట్టమై మూకలు ధర గప్పి వుండె మొండెములు
భగ్నమై పడియున్న బహు పుడమి మొండెము లన్ని పోగులై
రథంబులును యున్న
వేగమే ఆ రణము విధమెల్ల జూచి అటువంటి ఆ కల్లి అంతయు జూచి
తన మనసందున తలచె ఈశ్వరుని కదిలె కాటమరాజు కుంతలం
కంచు కుంభిణికి కదిలె కాటమరాజు సామంతలం కోటకు
చొరబడి ఆ రణము చూచెను రాజు అచ్చోట రణములు ఆటు వెదక కదిలె
నజ్జునజ్జులై యున్నవి నల్లని శిరసులు జననాథుడు జజ్జువకుం కోట కేతెంచె
చెండిన కండలు శిరసుహస్తాలును కోటపర్చము జూచి కోయిలను జూచి
చీకాకుగ పడియున్న శిరములు పీనుగులు కోట పొడుగున పడియుండ
సరములు గాను
తొలగ సందు లేదు దొక్కలవెంట అది జూచి కాటమరాజు అక్కున
రాజశేఖరుడు వెదకె రణరంగ మంత నవ్వెను
ఆ రణము వెడలి తా గజకుంభిణి కేతెంచె కనకదుందుభుల కోటకు కదిలెను
గజకుంభిణి కేతెంచె ఘనుడు సంనస్న రాజు
మడిసిన గజములు మంచి తేజీలు వినుతుడై ఆ కల్లి వెదమెల్ల జూచి
భూమిపై పడియుండె బోరుకొండల కదిలె సాహస ఘనుడు కనకదుర్గ
రీతి కోటకు
మానవేశ్వరుడు జూచె మడిసిన ఆ కోట వైనంబు అంతయు జూచి
వారిని పేరుగల రాజు దొక్కలపెంట
ఆ కల్లి ఆంతయు అతివేగ జూచె కేతెంచె
రాజు తా గదిలెను రాయకుంభిణికి చూచెను ఆ రాజు చోద్యంబుగాను
పనుధపై ఆ రణము వర్ణింపరాదు

# రణభూమి వర్ణన

మురిగిన మాంసంబు మెదడు రక్తంబు
అఘోర ఘోరంబుగా ఆ కల్లి
వుండెను
కవుసుకు బొబ్బరీతి కదుపులు గూడి
తొక్కులాడుచున్న డొక్కల పెంటను
నక్కలు తోడేళ్ళు నరమాంసము
మెసవి
వూళలు పెట్టుచు వుక్కో వుక్కో
యనుచు
హేరాళ మైనటి ఎలుగులు పులుగులు
చరియించుచుండెను సమరంబులోను
కారిన రక్తంబు కదుపార ద్రాగి
గద్దలు గూబలు కాకిబలగంబు
మాంసంబులు తినుచు బుస
పెట్టుచూను
నంజుళ్ళారగించి నడుములు బిగించి
సుఖమున దిరుగుచు సొక్కు
భూతములు
ఆ కల్లిని జూచి రాజు హళ్ళున నవ్వె
భోరున గదిలెను భూనాయకుండు
ఆ రాజు కార్ణపెంట కోట కేతెంచె
ఆవేళ సూర్యుడు అస్తాద్రి కరిగె
ప్రళయ రుద్రుని బోలె పట్టభద్రుండు
కన్నుల పండువుగ ఆ కల్లి జూచె
పచ్చి నంజుళ్ళు తిని బారులు దీర్చి
భారతము చదివేటి బ్రహ్మరాక్షసులు
కండలు మాంసము కదుపార దినియు
ప్రేలుచు భూతాలు పెనుగాడుచుండు
మూలుగులు వీకుచును మురియుచు
రణమున
హాంకరింపుచు నుండు కొన్ని
భూతములు
కదుపార దిని మెదడు
క్రొవ్వారగించి
కుట్టుబట్టి రణమున గసుసు భూతాలు
రక్తమారగించి రణము లోపలను
గుంపులు గూడుచు గంతు లేయుచును
మోకాలి ఎముకలు మెచ్చు తమకనుచు
శాకినీ భూతములు చరియించుచుండు
ప్రేగులు దొబ్బలు ప్రియ మారగించి
విర్రవీగుచుండె వెర్రి భూతాలు
ఈ రీతి దయ్యాలు ఎన్నైన గలవు
తన్ను తా నెరుగక తడబాటు పడుచు
చాలినంత మాంసము చంక
నిముడ్చుకొని
శక్తులు పారాడి చెలగు నా కల్లిని
మదముతో పీనుగల మోపుల గట్టుక
తిరిపెమున తిరుగాడు తిర్రి భూతాలు
పొట్ట బట్టినంత పొంకముగ దినియు
గాలి పిశాచులు గద్దరింపుచుండును

పెంపుడు దయ్యాలు పీడ పిశాచులు
మేలిమిగ దయ్యాలు వేదములు
చదువుచు
బవరంబులో నుండు బిర్ర
బిగియుచును
దాసీభూతాలు తట్టలు బట్టుక
కావరించి తిరుగు కల్లిమధ్యమున
భేతాళపతు లెల్ల భారతము వినుచు
పాలించి ఏపొద్దు శివపురాణములు
వినుచు
పిష్టకీర్తనలు చదువుచు
విభవంబుతోను
హోంకార శబ్దమై వుండె నవేళ
కామినీ భూతములు కనుగ్రుడ్లు
తెనెయు
పిడికాండ్ల పెదుపును పిశ్వంబుతోను
వాటి చిన్నెలు చూచి పనుదేర్చుకుండు
కుంభిని అదరంగ గొబ్బున నార్చె
కాలాగ్నిరుద్రుడై కత్తి రుళిపించె
కత్తిమెరుపులు చూచి కనిలె భూతాలు
ఇది యేమి ప్రళయమో
ఇంతకాలముకు
కారుచిచ్చువంటి కల్లి ఏతెంచె
ఏది దోప యనుచు వెతుకులాడ హగె
చిల్లరి పిశాచులు చెట్ట పాలాయె
పొంపర్తి నే భేతాళ ముక్తినాయకుడు
పూని విచారంబు పొందుగా చేసి
"మనుజనాయకు డైతె మన భూమికి
రాడు
హరిహరుడైతే గాని ఈ కల్లికి రాడు
ఎవరైనను గాని ఎదురు గావలెను"
తమలోన తమరిట్లు తలపోత చేసి
పరుగున నేతెంచి పడి సాగి మ్రొక్కిరి
కరములు మొగిచిరి కాటమరాజుకు
"నీలవర్ణుడ : మాకు నిను జూడగలిగె
జన్మ పావనమాయె జననాథ : మాకు
కాటమరాజ : మీ తండ్రి మా
కరువెల్ల తీర్చె
భుక్తిముక్తులు రెండు పుట్టెను మాకు
భక్తవత్సల : నీవు భవర మధ్యమున
నిలిచిన కారణార్థ మేమి నీలవర్ణుండ :
మీ అయ్య ఆర్డ్ల పెంట రణములో
చెంచాడి పగతుల
భూపాల : మీతండ్రి మాకు భూతబలి
పెట్టెను
రణబలి పెట్టెను రణ గంగలాకు
అలసి వరగినాడయ్య ఆర్డ్లపెంటలోను
పోతుటిగ ఆ కల్లి వ్రాలంగ రాదు
విజయశేఖర : మేము నీ వెంట
వత్తుము"
"ఆ కల్లికి మిరెల : ఇచ్చటే
పుండుడి

భూతకోట్లను వుంచె
భుజగేంద్రసుతుడు
కొర్లపెంట రణమునకు వచ్చెను
కులదీప ఘనుడు
కొర్లపెంట రణములో తండ్రిని
వర్ణింప లేక
పట్టిపట్టి చూచెను పడిన పీనుగుల
పీనుగులు మొండెములు రణమున
పిక్కటిల్లగను
దాసి యాబొండుల దగ్గరకు వచ్చెను
వయ్యన తమ తండ్రిని
వర్ణించుచుండెను
ఈ రూపుగాదు తండ్రి ఇచ్చోట లేదు
ధరమీద వరగిన దళముల నెల్ల
విప్పి విప్పి తమ తండ్రిని వివరించి
చూచెను
చీకాకుగా పడియున్న పీనుగుల
చిక్కులు తీసి
వెరువక తమ తండ్రి పోలికలు
ఎత్తెత్తి చూచెను
సొరిది పీనుగుల జూచి చోద్యంబు
పడుచు
హళ్లున నవ్వి రాజు హరహరా
యనుచు
తామసంబున వెదకి తర్లె నంతంత
సొరిదిలో పడివున్న బొందులు తెచ్చి
పొక్షించి తమతండ్రి పోలికలు చూచె

వురువున కదిలెసు వుర్వీశ్వరుండు
పొర్లబడి వున్న పీనుగుల పొర్లించి
చూచి
ఈ రూపు అవునేమొ ఈ బొండి కాదు
అవనిపై బడివున్న బొందులు అన్నియు
చూచె
ఎర్రని శిరస్సులు ఏరి తా తెచ్చి
ఈ శిరస్సు అవునేమొ ఈ తేజంబు
గాదు
అమరించి మొండెములు అతికించి చూచె
చూరములో పడివున్న తునియలు తెచ్చి
కాంత దేహంబున కదించి పట్టి
అవునేమొ కాదేమొ మా తండ్రి
హరిహరు లెరుగుదురు
కమగొని పీనుగుల కదిలించి చూచె
ఖండించి నరికిన కాళ్ళు చేతులును
కీలుకీలు పొసగించి తమ తండ్రిని
పొసగంగ జూచె
తిరిగి తిరిగి తమతండ్రి తీరెల్ల జూచె
అక్కడక్కడ పడివున్న హస్తములు
తెచ్చి
అమరించి తమతండ్రి అందంబు చూచె
శిరసు పెంకులు తెచ్చి చేకూడ బెట్టి
తమతండ్రి తేజంబు తప్పక చూచె
తల్లడపడి రాజు తమతండ్రి నెతుకంగ
అర్ధరాత్రి ఆయెను అయ్య కనరాడు
విక్రమార్కుడు వీరితి విచారపడుచు

## కాటమరాజు తన తండ్రిని కనుగొనలేక విచారించుట

"తరళాక్షి మా తల్లిని తమకాన పెట్టి
ఎదురుచూడ మంటిని ఏనాళ్ళ దాక
ఎలనాగ మా తండ్రిని ఏనాళ్ళ నాటికి
పెద్దిరాజును దెస్తునని పనిబూని వస్తిని
ఏనాళ్ళు ప్రొద్దోయె ఏమి చేయుదును
తల్లిముఖము చూడ మా తండ్రిని
కానలేనైతి"
అల్ల నేరేడువృక్షము క్రింద అలసి
శోకాబ్ధిచేసెను సురల ప్రార్థించె
"అఖిల లోకేశ్వరా! ఆదిదేవుండ
కానరా మా తండ్రిని కల్లిలోపలను
హరిసతి వో తల్లి! ఆదిలక్ష్మమ్మ!
మనుజేశు పెద్దిరాజు మడిసె
కుంభిళ్ళమీద
ఘనుడు మా తండ్రిని కానరా మీరు!
ఈశ్వరా పరమేశ! ఈ కల్లిలోను
పోరాడి మా తండ్రి పుడమిపై వరిగెను
నీవైన చూపయ్య ఈ కల్లిలోను
శివుని కులసతి ఓ పార్వతమ్మ!
మరణించిన మా తండ్రిని మరి
చూపవమ్మ
పర బ్రహ్మమైనట్టి బ్రహ్మ దేవుండ!
సులలారా! మా తండ్రిని చూపరె
యనుచు
త్రైలోక్య సుందరీ! సరస్వతి దేవి!
మన్నె విరోధుల మట్టు మల్లాడి
చెల్లిన మా తండ్రిని చూపవో యమ్మ!
సురలారా! మునులారా! సురకన్యలారా!
తరతరము మా తండ్రిని మీరైన
చూపరే
మింటమీద చుక్కలారా! గుంటమీద
లింగమా!
చెలగుచు నున్నట్టి సంపెంగలారా!
పగలేని పగ మా తండ్రి తనపాల
బెట్టుకొని
పరుల పగలై తాను వరిగె నాకల్లి
అలిసివున్న మా అయ్యను కానలేనైతి
చుక్కలారా! మా తండ్రిని చూపరె మీరు
తరులారా! గిరులారా! దైవంబులారా!
గరుడ కిన్నెర యక్ష గంధర్వులారా!
పీడుగో యని మా తండ్రిని వేగమే
చూపరే
గండభేరుండ పక్షులారా! మన
మృగములారా!
ప్రేమతో దయ వుంచి మా తండ్రిని
చూపరే
పరిపరి విధముల ప్రళయ కాలుండు
కదిసి రాజుల చంపె కల్లి మదమునను
ఆర్లపెంటలోన హత మయ్యినాడు
కంటిరా మా తండ్రిని కన్నుల జూపరే.

అని చేపతల నెల్ల దూషించి పలికె
పంతమూ నాతోను పల్కరే మీరు
తాపులు చిడిచి మాతండ్రిని గలిస్తిరా
మీరు
దేవకోటుల్లారా! చగ్గమై పోతిరా"
ఆంకరించి రాజు హరిహరుల దలపగా
అంబరట దివినుండి అమరులు జూచిరి
అంతరిక్షమున నిలిచి ఆడి రొకమాట:
"దూషింప నీకేల ధీరుడ వన్న
ధీరుని కడుపున పుట్టిన రణశూరుడ
వన్న
సురపతి ధీరుడా! సుజన మందార
సురలు దేవతలెల్ల చూడంగ నీవు
సోమప్ప పరమున సోమకులమున బుట్టి
మమ్ములను దూరెదవు మాధవ చంద్ర
మూడు జేనలుగల ముప్పిరి సురియ
వరదూసి యా కత్తి ధరపైన నిలుపు
వెరచి చీకట్లన్ని వీడి పగలగును"
అని యిట్లు దేవతలు ఆడంగ వినియు
సురలు దేవతలును స్తుతి చేయగాను
ఆ మాట విని రాజు అతి సంతసమున
పర్వతము దిగ వురికి ప్రళయ కాలుని
దోలి
వొరపైరికి కటారి వురువడి జడిపించె
తళతళ మెరిసి కటారి తెలతెల్లనాయె
తెల్లవారిన తెరువున వుండె నంతటను
దురము దొచ్చి రాజు దొడి వెరుకంగ
రవులుల పొర్లించి రాజుల జూచె
రాజుల పొర్లించి రవుతుల జూచె
ఎసయందు చెయ్యివేసి ఎత్తె త్తి
చూసె
తలక్రింద చెయివేసి తలఎ త్తి చూసె
పొర్లుచు అడలుచు పొర్లె దుఃఖాన
తనయుడు వెదకుచు తండ్రిని
రణములో
ఆర్లపెంటకు రాగ అస్తమాన మాయె
ఆర్లపెంట కాచింది అమ్మ భవాని
సోలియు సోలదు శోభనకారి
తమవారు కొల్చిన తరమునాటి వేల్పు
ఆవుల వల్లమ్మ కొలిచిన ఆది
మాశక్తి
పెద్దిరాజు రణము కాచింది పేరుగల
గంగ
పొట్టవన్నె చీర పొంకమైన రవిక
అంతులేని సొమ్ము లమరించి గంగ
జడలు తూలనాడంగ జనవీర గంగ
గగనము మాయచే గజము గావించి
కుదురుగా రణభూమి కుందెన జేసి
వినయంబుతో గంగ వేడుక మీర
దేవగాంధారివలె తేజంబు తోను
పగరాజు శిరస్సుల పాడుచు దంచె

ముందర రాజుల శిరస్సులు
ముక్కలుగ దంచె
కనకపీర సువ్వల్లో యని గంగ తా
బాడె
అమ్మవారి తమ్ముడు ఆ పోతురాజు
ముప్పైమూళ్ల ముద్రగద ముదమొప్ప
బట్టెను
పన్నెండుమెట్ల భైరవకిన్నెర వక
చేత బట్టె
ఏబండ్ల మీద కొంగవాలు కత్తి వక
చేత బట్టె
ఏడుకట్ల చేట వక చేత బట్టె
కోటి రాక్షసులను కోటి భూతములను
వెంట బెట్టుకొని

పారా దిరుగుచుండె పోతుల రాజు
ఆ రణము కాసేటి ఆదిమూలశక్తి
యాచవ చంద్రుడని ఆత్మలో దెలిసి
తమ్ముడు పోతన్నను దాయంగ బిలచి
"ఎనవయ్య సోదర విక్రమశాలి
ఎవ్వడో రణమును వెదుకుతున్నాడు
సొరిది పీనుంగుల సోపుడు పెట్టుక
వెరవక రణములో వెదుకుతున్నాడు
వురవడి నీ వేగి వుగ్రము చూపి
హరుడవో నరుడవో అది నాకు
చెపుము
అని పల్కి సంగతి కని
రమ్మ" టన్న
దలనికి పోతురాజు కదలె నా క్షణము

## పోతురాజు కాటమరాజుల వివాదము

చెలగి గణాదులు చేరి కొలువంగ
మూరలు పన్నెండు ముద్రగద పట్టి
భూత చేయుచు వచ్చి గగ్గోలు పరచి
పోతురాజాతని పోలిక జూచి
ధీరుడో వీరుడో దినకరుడో లేక
హరియో ముక్కంటియో ఆ
కాలరుద్రుడో
పుణ్యసాహసు డెంత భుజబలుడో కాని
వర్ణింప లేడయ్య వల్లవు రాజును

ఏచేంద్ల రాజుకు ఎదురుగా వచ్చి
నిబ్బరముతో పోరన నిలచి
యిట్లనియె :
"ఎవ్వడవురా నరుడ : ఈవేళ కాడ
ఈ రణముకు రాను ఏమి
కారణము ?"
అని పోతురాజు ఆంకారించి పలికె
హోంకారించి భూతాలు వొచ్చి
చుట్టుకొనెను

ఇమ్ముల నుండిన పరమేశ్వరుడు
ఇట్టగని పలికె
వెన్ను చరిచిరాజును వెరుపకు మనెను
''వాడే గంగకు తమ్ముడు కల్లి
పోతురాజు
బెచరక చెచరక భీతిలేక నీవు
నేర్పుగా మాట్లాడు నే నెఱుపోలేదు''
ఆ మాట విని రాజు ఆగ్రుడై కదిసె
''ఎవడను మాటకు ఏపణగింతు
ఎవడవుర నన్నడుగ ఎవడవురోరి :''
కాలాగ్ని రుద్రుడై కత్తి రుళిపించె
పోతురాజు శిరము తెగవెయ్య
బోయెను
బొబ్బలు పెట్టుచు పోతులరాజు
జడిసి భూతాలతో తబ్బిబ్బులాయె
కూతలు పెట్టుచు కొరివి దయ్యాలు
శంకిణీ భూతాలు చెట్ల పాలాయె
కామినీ భూతాలు కదిలె వేగంబె
అప్పకొలువుకు పోతురాజు ఆర్భుచూ
వచ్చె
ఎదురుగా బోయి గంగ ఎరవకు మనెను
ఎన్ను చరచి గంగ ఎరవకు మనెను
''భూతకోట్లకు నెల్ల పురుషుడవు నీవు
ఎవరోయి తమ్ముడా : నిన్ను
ఎదిరించిన వారు :''
ఆ మాటకు పోతురాజు అపుడిట్లగనియె

దివడలు వణకుచు తబ్బిబ్బు పడుచు
''వోయక్క వినవమ్మ వొక విన్నపం
వాడు ఎవడో గాని వివరంబు ఎరుగ
మహామేరుపు పలె మండుచున్నాడు
ప్రాయంబు ఏడేండ్ల బాలుండు వాడు
కుడిచేత వానికి కుచ్చుల డేగ
ఎడమచేతను వుండె చంపుడు కోల
పొర్లాడు బొండులు పొర్లించి చూచి
ఎక్కడెక్కడి బొందు లెత్తెత్తి చూచి
చొచ్చి యా రణమును శోధింపగాను
ఎవ్వడ వని వాని హెచ్చరించితిని
ఎవడన్న మాటకు ఎదురుకొనె వాడు
పలవరించి గణాదులు పారిపోయిరక్క
దిక్కులేక పోయె దేవు డాతండు
నిలువలేక నేను నీచాటు కొస్తి
గ్రక్కున నిటు రాగ కంటిని నిన్ను
అక్కరో వో యక్క ఆది మాశక్తి''
నీతి విడి పోతన భీతితో పలికె
ఖ్యాతిగా పోతన గంగకు తెలిపె
ఆ మాట విని గంగ అళ్ళున నవ్వె
విని గంగ తమ్మునికి వివరించి పలికె
''భువిబల రణశూర భుజ విక్రముండ
భూరి రాక్షస కోటి పొరిగొను మేటి
భేతాళకుని బట్టి బెదిరించినావు
నీకు సాటెవ్వరు నిఖిలంబులోన''
వెరువకు మని తమ్ము ననభూత్మ తెలిపె

"బెదిరించె వీడెంత దాసు చక్రమశాలి ఘూర్తుల మర్దించు చుడ్డు చకచేత
ఇంతగా శోధింప వీడెంత ఘనుడు" రాక్షసుల మర్దించు రాయి చకచేత
వింతగా మరియొక్క విధము పుట్టించె పగరాజుల మర్దించు పదును చరచేత
పట్టపగలు చీకట్లు బ్రహ్మాండమెల్ల పండ్రెండు చేతుల బట్టె ఆయుధాలు
గిరికొని చీకట్లు క్రిక్కిరిసి యుండె కుడిపాదమున కట్టింది పంచను
రాజవుట తెలిసెను రమణి గంగకును సన్నగజ్జెలు
మాయ గలిపించెను మాంకాళి శక్తి ఎడమపాదమున గట్టింది ఎలలేని
గాంధారి మాంధారి గంగాధర రాత్రి మువ్వలు
అమ్మవారు పెరిగెను ఆకాశము పొడవు కోరకోరకు కొరికె కోటి ఏనుగులు
అమ్మవారి శిరస్సు కొర్లుగా దోచెను నిప్పుల కుంపటి నెత్తిన పెట్టి
కొత్తికి పండ్రెండు ఏనుగులు వేసెను భూరి కిన్నెర చకటి భుజమున పెట్టి
ఏనుగుమీద పండ్రెండు పీనుగులు చొంజనము పొడుగున పెరగసాగింది
వేసెను పండ్రెండు కుచ్చెళ్ళ నేల బారలు
పీనుగుకు పండ్రెండు జగజ్యోతులు చాపుకుంటూ
ముట్టించెను ఘళ్ల ఘళ్లున వచ్చెను గంగాభవాని
పండ్రెండు చేతుల పట్టె ఆయుధాలు వురుములు పుట్టించి వురిమెను గంగ
సేసగిన్నె వకచేత శేషు డొకచేత మింట మంటలు పుట్టె మిన్నుగురులు
శంఖు వకచేతను చక్రంబు వకచేత రాలె
కరవాల మొకచేత ఖడ్గ మొకచేత అగ్నిరోషమున అసురుసురు మనుచు
విల్లంబు లొకచేత పీఠె వకచేత భగ్గుభగ్గున మండి భాగీరథి ఆరిచె
సింగిణి వకచేత శ్రీఖాణ మొకచేత గిటుగిట మని కోరలు గీటుచు నంత
డమరుకము వకచేత డక్కి వకచేత పెటపెట మని పండ్లు పెళ్లున కొరికె
త్రిశూలము వకచేత దివ్యాస్త్రము రాల్చెను నిప్పులు రాజు చూడంగ
వకచేత తాడివలె పెరిగి ధరణి మిన్నంటె
శూలంబు వకచేత సురటి వకచేత కదిసెను మిట్టిపడి గంగ తానంత
అసురుల మర్దించు అంబు వకచేత

# గంగా కాటమరాజుల తరకవాదము

కదిసినంతలోన కాటమరాజు
హనుమంతు లఘువున అతివుగ్ర
గతిని
కత్తిని వరబెరికె కరమొప్ప రాజు
ఏడేండ్ల బాలరాజుతో కాంతసోమప్ప
ఏమనుచున్నాడు ?
"వెన్ను జల్లున చరచి వెరువకు రాజ
అదియే మీ యిలవెల్పు గంగాభవాని
అపరక బెపరక రపుచూపు చెపరర
తొలగర బానితో మాట్లాడు రాజ :"
ఆ మాట విని రాజు అతివుగ్రు
డగుచు
కాలాగ్నిరుద్రుడై కత్తి ఝళిపించి
"రాకు రాకు దైత్య ! రాకువే దైత్య :
ఏతును ఏటారు తునియలుగ నిన్ను"
పుక్కిళ్ళు వుబ్బించె పూబోణి తాను
రాల్పెను నిప్పులు రాజు చూడంగ
అట్టట్టు సొక్కుచు ఆడుచు గంగ
కాటమరాజుతో గద్దించి పలికె:
"ఎవడవురా నరుడ ఈవేళ కాడ
ఈ రణముకు రాను ఏమి కారణము ?"
ఏమన్న మాటకు ఏమనుచున్నాడు ?
"ఎవతివే దైత్య ! నాతో
ఎదిరించెదావు"
ఆగ్రుడై పలికెను ఆ రాజు ఘనుడు
"జడలు తిప్పకే శక్తి నీ మెడలు
నొచ్చేను
తలనిండ జడలు నీవు తాటక వలెను
ఎదిరించి పలికేవు మేదినిమీద
పాము లల్లాడంగ పరువులెత్తేవు
శక్తులనగా నెంత ! నీవనగ నెంత
తలపడి ఈ రణము తాము వెతకంగ
తలచూప వెరతురు ధానవులెల్ల
బెళగోడులె అడ్డము పెరిగి వున్నావు
ఎవతెవే నాతోను ఎదిరించినావు ?
చేష్ట చేయక చెప్పు నీ పేరు ?"
"ఎవడోయి నీవు ? ఏ
రాజుపుత్రుడవు ?
సురలైన ఈ రణము చొచ్చి రాలేరు
హరుడైన వెరచును నా ఆగ్నలేక
దేవాధి దేవతలు దేవేంద్రుడు మొదలు
ద్రిష్టించి చూడలేరు ధీరులీ రణము
నడురాత్రి కాడను ఈ రణములోను
వెరువక తిరిగేవు ఎవరు నీపేరు ?
కొసరక నాతోను గొబ్బున చెపుమ !
తరిమి పుటికింతును చలము సాధింతును
నాయాగ్న చేతను నరుడరో విసుమ
వేలుపులైనను వెరుతురు నాకు"

ఆని ఫెళఫెళ నార్చి పలికెను శక్తి
విని కాటమరాజు వీరశేఖరుడు
శక్తితో ఎదిరించి చేరి యిట్లనియె
"గంగవో గౌరివో గద్దరించి పలికేపు
శక్తినని చెప్పేవు చేరి వచ్చేవు
తరచుమాటలు చెప్పకు తర్లి పోవలెను
కుంభిళ్లపై ఎగసి గుడ్లెర్రజేసేవు
వెలది నీ బింకాలకు జంకేది లేదు
హరిహర బ్రహ్మరుద్రులు అవతార
మెత్తిరి
వారిని బోలిన వల్లవుల రాజును
సురలు యాదవులెల్ల సుంచరి పోవె
ప్రమథులు లింగము అపటాసు శిరి
మందలో వున్నారు మాయలాడి ఓ వె
జడుపు వెరపు లేదు తర్లి పో నీవు
వంటరిగా ఈ రణము వక్కడనే
వెతుకంగ
తలమాప వెరవను దానవులైన
నీకు వెరతున నేను నిలచి వున్నావు
చేష్టలు చేయక చెప్పవే నీపేరు?"
"ఏమి నరుడ నన్ను ఎరగకున్నావ
నరనాథ నా పేరు నన్నడిగి నందుకు
నీపేరు చెప్పుమయ్యా నీలవర్ణుండ?"
"చెప్పవే నీపేరు చిన్నెలు మాని"
"నాపేరు నరుడ చిక్కుడు బీరకాయ
అందురు"
"ఏమేమి దైత్య! ఎరుగవా నన్ను?
చిక్కుడు బీరకాయ తరిగే కక్కుడు
కొడవలి నాపేరు"
"అది ఏమి నరుడ! అంటి వీమాట
కరుకు మేఘమున పుట్టిన మెరుపుతీగె
నాపేరు"
"అదియేమి దైత్య అంటి వీమాట
మెరుపుతీగన పుట్టిన పిల్ల పిఱుగు
నాపేరు"
"అది ఏమి నరుడ అంటి వీమాట
కాలమునాటి కాలవిధి నాపేరు"
"అది యేమి దైత్య అంటి వీమాట
నీపేరు విధియైతే నాపేరు విధినాథు
డందురే"
"అది యేమి నరుడ అంటి వీమాట
ఈ రణముకు రణకోమారై అందురు
నాపేరు"
"అది యెమి దైత్య అంటి వీమాట
నీపేరు రణపెండ్లికోమారై అయితేను
నీ కాలుతొక్కి కంకణం కట్టే
రణపెండ్లికొమారుడు నాపేరు"
"అదియేమి నరుడ అంటి వీమాట
పార్వతి అందురు పద్మభద్రుడ నన్ను"
"అది యేమి దైత్య అంటి వీమాట
పార్వతి నీ పేరయితే పరమేశ్వరుడందురు నన్ను

సరిచెప్పలేనని సారె సారెకును
ఇన్ని బొంకులు పలికి ఇట్టు లడిగేవు
చిన్నారి నీపేరు చెప్పవే దైత్య''
అన్నంతలో గంగ అప్పుడిట్లనియె
''మూడు కొండలు దెచ్చి
ముచ్చటాడెదను''
''మూడు కొండలు దెచ్చి
ముచ్చటాడినను
ఏడు కొండలు దెచ్చి
ఏకాంతమాడుదు''
''పేరు చెప్పుము రాజ ప్రగ్నలు
మాని''
''చేష్టలు మాని నీపేరు చెప్పవే
నెలత''
''అక్కజముగ నాపేరు అడిగి
నందులకు
చెన్నుమీరగ పేరు వినవయ్య రాజ
వల్లవులు గొలిచేటి వ్రజపు నిక్కను
తిరుమందులు గొలిచేటి తీనె
వేల్పురాలను
హరుని శిరసున వున్న ఆదిశక్తిని
నేను''
భాగీరథితో రాజు ప్రకటించి పలికె
''వినవమ్మ నాపేరు ఇలలోన చెపుదు
ఇలదువంతతియందు యదుకుల

ఇంద్ర సింహానన మెక్కిన వాడ
లంకాపురీ పట్నమున
రాక్షసుల సంహరించిన రాజు
నాపేరు
వలరాజు మనమడను వంశవర్ధనుడ
సింహాద్రిరాజు రాజుకొమారుడను
సింహపు పిల్లను
పెద్దిరాజు కొమారుడను పేరుగల
రాజును
యరనూకరాజు కొమారుడను
యాదవ చంద్రుణ్ణి
నలనూకరాజు కొమారుడను
నలనన్న నాపేరు
పోలురాజు కొమారుడను భోగ
దేవేంద్రుడను
కాంతసోమలింగము కాటమరాజు
నాపేరు''
కాటమరాజు అనగానే అమ్మవారు
కలకల నెవ్వె
ఆరూపు అపుడు మారె అలివేణి గంగ
పంద్రెండు ఏండ్ల బాలకొమార్తె
ఆయెను
''రావోయి కాటమా రాజశేఖరుడ :
ఇంతవాడవవుట ఎదిరించి నాతో
అదరక మాటాడితివి అవనీశ నీవు

కా స్తి కా స్తి సరుడ కా స్తిని నేను
గోల కా స్తిప నీవు గోవుల కా స్తిప
కా స్తికా స్తి సరుడ కా స్తిని రణము
పొడిచిన బొందులు పులు సెయ్యకుంద
పూసిన వీభూది పొంక మెడలకుంద
కారిన ర క్తము కరుడు గట్టకుంద
కట్టిన ధట్టీలు కడు పూయకుంద
మొల్లలు జాజులు ముడి విచ్చకుండ
శ్రీగంధ మెంతయు చిట్లి బోకుండ
భూమిపై బొందులు బ్రరటిల కుండ
ధరణిపై బొందులు తరసిల్లకుండ
కల్లిలో దేహము కసువేయకుండ
ఈగ వాలకుండ ఈపి పెట్టకుండ
రణముకు నక్కలు నటు చొచ్చకుండ
ఆకాశమున పక్షులు అర్రు చంచకుండ
మింటిమీది కాకి మెడ వాల్చకుండ
కమ్ముకొని భూతాలు కదిసి రాకుండ
పోతుటీగ రణము పొంచి చూడకుండ
రణము కాచితిని ఈ రణతలమెల్ల
కాటమరాజనంగానే కా స్తిని నిన్ను
హ స్తములెత్తి మ్రొక్కవోయి
యాదవరాజ !

పల్లమ్మ కొలిచిన పజ్రహూజిక్యమును
కొమరమ్మ కొలిచిన
కొంగుబంగారమును
పెద్దమ్మ కొలిచిన పేరుగల గంగను
సిరిదేవి కొలిచిన చి త్తరుపు ప్రతిమను
ఎప్పటి మీ ఇలవేల్పును
యదుకులాధీశ"
ఆ మాటలు విని రాజు ఆగ్రుడై
మండెను
"హ స్తములెత్తి మ్రొక్కమంటివి
అతివరో నన్ను
ఎంచంగ పెంచంగ ఏడేండ్ల రాజును
హ స్తమెత్తి మ్రొక్కేది ఎరుగను
నేను"
ఆ మాట విని గంగ అళ్ళున నవ్వెను
తన రెండు హ స్తములెత్తి తగ
నిట్టులనియె
"ఇటువలె మ్రొక్కు"మని ఆనవాలు
తెలిపె
అది చూచి ఆ రాజు అళ్ళున నవ్వె
"గంగమ్రొక్కు ముందాయె
నామ్రొక్కు వెనుకాయె"

## గంగ కాటమరాజును పెండ్లాడ గోరుట

ఆ మాట విని గంగ అవమానపడెను
"ఇంతవాడ పవుట నీపు ఎరుగరు
నేను మనమిద్దరము కల్యాణము అందపలె
నిపుడు"
ఆ మాట విని రాజు ఆగ్రుడై మండెను
"మా అయ్య చెల్లిన రణములోపలను
ఆయ్య కనుపింపక నేను ఆందోళన
పడుచు
సొరిదిగా దుఃఖాన పొగులుచున్నాను
న్యాయమటే శక్తి నన్ను
పెండ్లాడమనుట"
ఆ మాటలకు గంగ అపు డిట్లగనియె
"రణము గాచితిని రణకుతల మెల్ల
రణభుక్తి ఏమిటి నాకు పెట్టెదవు?"
"రణభుక్తి ఏమి కొదువ రమణిరో
నీకు అడుగుమీ గంగ ఆహార మిపుడు"
పుడమీశు పుత్రుండు పూని పల్కగను
కడువేగ గంగ తా ఘనున కిట్లనియె:
"యుగములు ఆగములు
వున్నంతవరకు
సూర్యుడు చంద్రుడు చుక్క-
లుండువరకు
తాటంత పోతును మేటంత ముద్ద
యుగయుగంబులు నాకు వుండులాగు
జేయుము"
పాటించి రాజునని పలికినందులకు
మేటి కాటమరాజు మెలత కిట్లనియె:

## కాటమరాజు గంగకు కొలుపులు చేయింతుననుట

"మా తండ్రిని చూపించి
మాట్లాడిస్తివైన
మా అయ్యను సంహరించిన
పగరాజును సాధించి నేను
క్షేమాన మా తండ్రిని కనకదేపల్లెకు
చేరిస్తివైన
తరమునాటి పగలు దక్షిణదేశాన
తావుకొని వున్నవి
తరమునాటి పగలు నే సాధిస్తినైన
పాకనాటి రాజుల బారిగొర్ల జేతును
గొడ్డుగొర్లకు సరిగాను గుర్రాల
పొడిపిస్తును

కొమ్మతగళ్ళకు కొమ్మదేనుగలు
కొమ్మతగళ్లుగా బలియిత్తు కోమలి
నీకు
నరబలి పెట్టుదు నరుల నురుమాడి
కండలు గుండెలు కానుక బెట్టింతు
కరికుట్లు చెల్లింతు కల్లిలో నీకు
రక్త మేరులు పారింతు రమణిరో నీకు
ఇటుపలె సాయమై ఈరీతి నున్న
వుర్లుకొండ యలమంచిలో వుండారు
బాంధవులు
మర్లవారి యింట నీవు అనరాదమె త్తి
మరివేగ జన్మము ఎత్తితివైన
అప్పుడు శ్రీకల్యాణము అందేనుగాని''
ఆ మాటలకు గంగ సంతోషుంది
''నమ్ముదునా రాజ నమ్ముదున నిన్ను''
నమ్ముమని గంగను నమ్మించె రాజు
బలబల తెల్లవారె భాను డుదయించె
చెటాపటీలు పట్టుకు చేరి రిద్దరును
ఆర్లపెంట రణముకు వచ్చిరి
అతివేగమునను
చూచె నారణమును చోద్యంబుగాను
ఆర్లపెంట రణము అపుడున్న
తీరు
పునుగున జవ్వాది ఖేదించినట్లు
మంచిగంధము వాసన మరివేగ వేయ
కుంకుమ కురువేళ్లు కోరు జవ్వాది
పైగోరు జవ్వాది పచ్చ కస్తూరి
మొగరి పూం వాసన మల్లెపువు వాసి
చొడ్డుమల్లెలు విరజాజి చేమంచిపూలు
వాడిపువ్వులు వాసు వాసన జేసుకు
పరిపరి విధముల పరిమళింపగను
పులకలు గప్పుకు కల్లిలో పుట్టంగ
రాయ
పూసిన గంధం పురి మాయ లేదు
కట్టిన దట్టీలు కడు మాయలేదు
ప్రాణాలు విడుచక పడిన ఏనుగులు
నిద్రపోయిన రీతి ఇలమీద వుండె
నరికిన శిరసులు నడి కల్లిలోను
కనిగుద్దు చెరివెళ్ళి కరచె నాలుకలు
తప్పక చూచేటి తలకాయ పుర్రెలు
తెగిపడ్డ తలలును తేజంబు తప్పక
ఈరీతి వుండెను నడి కల్లిలోను
పరువువడి నరికితే పడిన తలలన్ని
నోరు తెరుచుక నెరి రొప్పచుండు
పెదవులు కరచుక పడివున్న తలలు
పొర్లాడు బొందులు బుసవెట్టు తలలు
చిరిగిన పొట్టలు జిర్ర పేగులును
ఈవిధమున బొందులు విశ్వంబులోను
ప్రాణములు విడువక పడివున్న
పీనుగులు
పండ్లు కొరుకుచు వుండు
భవరంబులోను

రాప్పేటి చొండులు రోజు పీనుగలు
కొవ్వును దొబ్బలు కుప్పలై పుండె
గుర్రాలు సర్దార్లు కూలె రణమందు
వసుధపై చెల్లిన వుత్తమాశ్వాలు
పోట్లబడి రణమందు బుసగొట్టుచుండు
బాణాలు తాకిన భద్రగజాలు
తొండాలు తెగిపడి దొర్లాడుచుండు
అరిగెలు గొడుగులు ఆ కల్లిలోను
వీరెలు నేజాలు విద్ధ రంగమున
అలుగులు విరిగిన ఆ కల్లిలోను
బల్లేలు ఈటెలు పందిగొరకలును
మెండుగా నుండెను మేదినిమీద
అటుపంటి రణమున తమ అయ్యను
చెదకెను

సూర్య సోమ పీథులు చొచ్చి
శోధించెను
ఇందుశేఖరుండు ఈశ్వరుని బోలి
తనయుండు రణములో తమ తండ్రిని
పిలిచెను
కల్లిలో తమ తండ్రి కానరాడనుచు
వీడు రాజు వీడు బంటని
వివరించరాదు
పతకములు మెడనూళ్ళు పైబడి
సరిబొందులు
వజ్ర వైడూర్య పుష్యరాగాల హారాలు
మాణిక్యము గోమేధికము ధరించువారు
వసుధేశుడు తమ తండ్రిని వర్ణింపలేక
విక్రమార్కుడు తాను విచారపడెను

## గంగ కాటమరాజుకు రణరంగమున హతులైన వీరులను చూపుట

విచారపడగానె గంగ తా నపుడు
చెట్టబట్టుకొని రాజును సరగున నపుడు
రణములో చెల్లిన రాజుల నెల్ల
కడు వేగమున చూపె కాటమరాజుకు
"మెండుగా రాజుల మేదిని గూల్చె
బాణాలు దేహమున పరిపూర్తి నాటి
ధండిబోయిన ధర్మరాజు ధాత్రిపై
వారిగె"

దండిబోయిన ధర్మరాజును చూచి
రాజు తా కదిలె
"ఘోటకంబుల నెల్ల గొదకొని నరికె
ఖర సూర్య బాణాలు కంఠమున నాటె
జననాథుడు జగ్గన వరిగినాడు
చూడు"
వారివంక చూచి చాల వగచెను రాజు

''బ్రహ్మ్రవాలు చిరిగెనా బాలలార మీకు''
మరి రెండు అడుగులు మగిడి తా వచ్చెను
'కొమ్మ్మ చేనుగుల నెల్ల కూలంగ సరికి
కసిగండమున పోట్లు గాయాలు నాటి
ర ణవిజయు బోలేటి బండారు గోపన
వీడుగో రాజ వీక్షింపవయ్య''
''పగవారికి మా తండ్రి మిమ్ము పరిగొన జేసిన
భూమిమీద వుండుదీ మ్ల్లిపత్తు నేను''
''ఎదిరించిన మన్నీటి బంచుంతయు గూల్చి
అచ్యుత తిరుమణి వీడుగో రాజ:''
అచ్యుత తిరుమణిని చూచి రాజు ఆందోళనపడెను
అతుల ప్రతాపశాలి అచ్చోటు తరలెను
''అసహాయ శూరుల హతముగా సరికి
గొరకలు అంబులు నాటి ఘోరాజిలోను
అసహాయ శూరుండు ఆవపువ్వుల హనుమంతు
వీడుగో రాజ వీక్షింపవయ్య:
పరగిన చందంబు వో రాజ: చూడు''
అతనివంక చూచి అ ధైర్యపడుచు
''ఎవరితో భాషింతు ఎవరితో ఏకాంతమాడుదు
ఆవపువ్వుల హనుమంతూ అటువుండు నీవు''
అచ్చోట తరలెను ఆ రాజమనుడు
''గుర్రాల నెల్లను గుంపుగా జేసి
చక్కగా సరిచెను సంగరములోను
చెవుల కేశవన్న చెల్లినాడు చూడు''
చెవుల కేశవన్నను చూచి కెరలె మఱిఘాన
''వంటరివాడ నైతిని వో మామలార:''
అనుచు భాషింప రాజు,గంగ తా సపుడు
''పల్లవుల పుంగవుడు భూమాది పోలు
చయము సాధించి చంపె శత్రువుల
శరీరమున ఈటెలు జర్జితముగ నాటి
సాహస ఘనుడు పరిగిన చందంబు చూడు''
వారిని జూచెను వల్లపుల రాజు
''వంటరి వాడ నైతిని వో మామలార:''
అనుచు సమరానికి ఆ రాజు కదిలె

''ఎచ్చరించిన మూకల మచ్చరమున
గూల్చి
మట్టుా ఈదెలు చుగుటములు నాటి
మహిమీద చెల్లిరి మామలార మీరు''
ఆలోసనే గంగ ఆ రాజును బిలిచెను
''సేనాప సేనల చెరేగి చంపి
బాణాలు ద్రేహమున బలుగడి నాటి
దండి భుజశాలి దామసాని పోతన్న
ధర్మమీద వరిగెను మీ మామను
చూడు''
కటకట నడలుచు రాజు కడు
చేరవచ్చె
''ధర్మవర్తనుండ దామసాని మామ
అందరు మీరును ఆర్ల పెంటలోను
పాలిగాండ్లు మీరైతిరి పగవాడ
నేనైతిని
కరాళించి మీరందరు కల్లిలో
మూసిపోగా
ఎనక ముందు లేక నేను వక్కడ
నైతిని

ఎవ్వరూ పలుకరు ఏమనేవు మామ:
దళములు గూర్చుక మీవెంట దండు
రానైతి
పలకరు కాబోలు పగ దలచి మీరు
శిరసున పోట్లు నాటి ధారంబు
లాయేను
తప్పదు ఇది మనకు దామసాని
మామ
మీతోను భాషించ నే నెంతవాడను
మా తల్లి పెద్దమ్మ మా అన్న ఏడని
అడిగితేను
నీ పరీణము ఏమని చెప్పుదునె
మామ:
నేర్పు నేరములు నే నేమి చేసితిని:
నీ తోడబుట్టిన మా యమ్మను
చూడవే మామ:
చూడుము నావంక చుట్టమును నేను
పగవాడ గాను మామా: నీ
అల్లుడను నేను
పరిపరి విధమున పల్వరించుచును''

## గంగ కాటమరాజుకు పెద్దిరాజు శవమును చూపుట

అంతలోనే గంగ ఆ రాజును పిలిచె
''పిడుగో: మీ తండ్రి పీడుగో రాజ
పేంచేయ'' మన్న మాటలకు రాజు
విషాదమంది

చయ్యన తమ తండ్రికడకు చేరంగవచ్చె
చటువ కెక్కిన యట్టి జాహ్నవీగంగ
రక్తాన దొగచి యుండగాను
పీడుగో మీ తండ్రి యితడని చూపె

## కొటమరాజు తండ్రిశవమును చూచి దుఃఖించుట

తొణికి తమ తండ్రిని తొడపైని చేర్చుక
కలవర పడి తమ అయ్యను కన్నుల జూచి
పచ్చ పగడమువంటి పలుపరుస జూచి
బైరగడ్డము జూచి భావించె రాజు
చెరకు తుండెములవంటి చేకులుమూచి
ఏనుగు కుంభస్థలములవంటి ఎఱ్ఱుజ ములు జూచి
అరటి స్తంభములవంటి పెంగొదలు జూచి
పట్టిపట్టి చూచి ప్రలాపించుచును
తళుకుటద్దములవంటి తండ్రి చెక్కిళ్లు
తడిమి తడిమి తండ్రిని పేరొక్కొని పిలిచి
పట్టు ధట్టి కొంగు భస్మంబు తుడిచి
తమ తండ్రి రథధూళి తనయుండు తుడిచి
తండ్రి చెక్కిళ్లు నొక్కి తల్లడమంది
ఉడుగని దుఃఖాన వలపొయ్యసాగె
తనమోము రాజు తండ్రిపై జేర్చుక
దండి ధాయాదులు లేరు వో తండ్రి నాకు
పొగులుచు దుఃఖాన పలపొయ్యసాగె

"కట్టడి విధి ఇట్లు కల్లికి దెచ్చేను
నేర్పుగా విధిని నా నెలవకు దెచ్చి
కట్టుబడితిరి విధి కట్టడిచేత
ఏ భూమిని పుట్టి ఏ భూమిని పెరిగి తివో
పరభూమిని చెల్ల ప్రాప్తంయి వుండెనా"
తొల్లి రావణాయుద్ధములోను లక్ష్మ ణుడు వొరిగితేను
మూర్ఛగతుడైన తమ్ముని ముందుంచు కొని
దుఃఖపడుచున్న శ్రీరాము చందమున
పరి దుఃఖాన తండ్రిపై బడెను
"దానము చేసేటి తండ్రీ నీ హస్తములు
వున్నతముగా నేటితో వుడిగెనా తండ్రీ
తుమ్మెద రెక్కలవంటి తూలాడు కురులు
గపగప్పు తలనెరులు తండ్రీ గాలికి పొర్లేన
నిమ్మపండువంటి నీ చక్కని దేహంబు
కత్తులు నాటెనా ఘనుడ వో తండ్రీ
వస్తాదినీవు తొడిగి వజ్రాంగిజోడు
తుపాకి ఏట్లకు తుందునక లాయెనా
పగవాడిని కాను నీ పట్టినే తండ్రీ
నాతోను పల్కవే తండ్రి పెద్దయ్య !

కపటంబు మాని తండ్రి కనులెత్తి
చూడవు
ఇన్నాళ్లు వో తండ్రి వేగమే నన్ను
బాలుడని ఎత్తుక పైచెమట తుడుతువు
నాటి దయ వో తండ్రి! నేడెందు
బోయె
నీ చిత్తంబు ఎటు బోయె చెప్పవే
తండ్రి!
ఎంత పల్క-రించినా ఏమనవు నీవు
ఆరుంధతి మీ తల్లి ఆవుల పల్లమ్మ
నోమరాని నోములు నోచె మీ తల్లి
కత్తులపాలు జేసెనా వో కన్నతండ్రి!
ఆచరువు లివ్వరే అయ్యరో! తమకు
నట్టేట వుట్టి ముంచినావా నా తండ్రి
ఎవరితో భాషింతు ఎట్లు బ్రతుకుదును
పాపపు దైవము పగవారినే కూడె
ఏకాంగి నై తినే తండ్రి! ఎనక ఎవ్వరు
లేరు
పలుకు బంగార మాయెనటే వో
కన్నతండ్రి!
వింతవాడను కాను నీ సంతతి వాడను
పరోపకార్యమునకు ప్రాణముకు వుర్రు
పెట్టుకొంటివి
తండ్రులు కలవారు తనయులు పిలువ
ధైర్యంబు నిలువదు వో తండ్రి
తమకు

వొకసారి పల్క-వే వో తండ్రి నీవు!
పుడితిమి నీ గర్భాన పుణ్యా లిద్దరము
ఎనయంగ మా కింక వేడ్క- లేదాయె
అయ్యా నే వగవంగ వూరుకున్నావ!
ప్రియము చేకొనుము ప్రియము
నామీద
పాయక నామీద భక్తి నిలపవయ్యా!
నాతండ్రి పల్క-వె నాతోను నీవు
శివభక్తుల కొరకు సీమభూములు
విడిస్తివి
శివభక్తులు కలిగిరి ప్రిస్టిపై వరిగితివి
అయ్యా! అని పిలుతును ఆర్లపెంట
లోను
పని గలిగి నాతోను భాషింపవయ్యా!
ధీమంతుడా! నాకు దిక్కె-వరు లేరు
కడలేని దుఃఖంబు కలిగి వున్నాది
కట్టడి నాతండ్రి కరుణించవయ్యా!
అలిగి పల్క-వా తండ్రి! అలసి
వున్నావా
పంతమా నాతోను పల్క-వే తండ్రి
నీవున్న తేజంబు నాకేమి తెలుయదు
కాబోలు వూపిరి కమ్మి పారేను
తనువున ఏట్లు పోట్లు తాకెనటే తండ్రి
తరచు పోట్లు రక్తంబు చిమ్మించి
పారెనా
అంబులు నాపైనా అయ్యా పెద్దన్న!

వురువున ర క్తంబు వుబ్బి పారేనా
వుక్కుటలుగులు నాటెనటే చక్కని
తండ్రి
నీమేను ర క్తంబు మెరసి పారేనా
పగవారు నీమీద బాణాలు వెయ్యంగ
అరిగెలు తుపాకులు కలవారు హతమైర
తండ్రి
తుపాకీల గుండ్లు నీమీద దూసి
పారేనా
శాయిగచ్చు టలుగుల మూక
కాపాడరైరి
విల్లుసంబులు సీమీద విరిగి వున్నాయి
కాచేటి సూర్యుడు కాపాడడాయె
చొక్కు సింహగడలు చొచ్చి
పొడువగను
నీవు పట్టిన ఆయుధంబు పగవారికి
కూడెనా
హరుడు వ్రాసిన వ్రాలు అణగెనటే
తండ్రి
అయ్యా! నీవు చేసిన అన్యపున్యములు
తప్పక నేటితో తొలగెనటె తండ్రి
ఎక్కువ ధేనువులు గలిగె ఏల
భూములు కలిగె
రు రాళ్ళపై నుంత వేయుకటే తండ్రి
పట్టిమంచములు గద్దె పరుపులు గల్గె
పయ్యెదకొప్పు దిద్ది పోస్పాయ తండ్రి

ఆగరు శ్రీగంధము అలిదేటి మేను
మెదడు ర క్తపుపూత మేలాయెనటె
తండ్రి
వెలలేని భూషణాలు వెయివేలు గలిగి
గాయాలే భూషణాలు ఆయెనటె తండ్రి
హరుషంబు అయినట్టి అన్నదమ్ముల
బాసి
ఆరెమాను వీర బయళ్ళు అర్జమయనటే
తండ్రి
తమ్ములు నీకు గలిగె తనయుడను
గలిగితి
ధరణి పాలైతివి తండ్రి పెద్దయ్య
కోటి ధనములు గలిగి కొమాళ్ళు గలిగి
కుంభిణిపై కూలితివి వో కన్నతండ్రి!
బాంధవులు నీకు కలిగి బాలలు కలిగి
భద్రగజములపై చెల్ల బాగటే తండ్రి
నీవు నాతో పల్కవు నేర మేమయ్య
నీవు దండు రమ్మంటేను దాగి
పోయితినా
నీవు రమ్మనలేదు నేను రాలేదు
వచ్చి నీవెంటను వయ్యారి చేయక
వెన్నిచ్చి పోతినా వెనక ముందైతినా
పిరికినై పోతినా బిరుదు పోనాడి
భష్టము పారవేసి కలవర పడితినో
పయ్యారిలో బంబు పచ్చి ఎదిరించిన
ఎలయిసు మెరచి నే పిగిపోయినెనా

ప్రాణము దాచుకొని పారి పోయితినా
చేసిన నేరంబు చెప్పవే తండ్రి
తప్పేమి యున్నది తండ్రి నావల్ల
నిను జూచి ప్రాణంబు నిల్వంగ జేతు
ఆవులమంద పట్నముకు అర్హులు లేరు
మీ తండ్రి ఏడని మా తల్లి అడిగితే
క్షేమము ఏమని చెప్పుదును తండ్రి"
చేతులు పిసుకుచు దేహంబు మరచి
వో తండ్రి యని రాజు వుర్వీపై
వొరిగె

## గంగ పెద్దిరాజును బ్రతికించుట

బాలరాజు ఈ రీతి ప్రలాపింపగాను
వినుచి కెక్కసగంగ విశ్వనాథుండు
బ్రహ్మదేవుడు విష్ణు భాగీరథి గంగ
శంఖచక్రంబులు శరముల తోడ
అష్టమాదుర్గతో అపు డిట్లగనిరి:
"అసహాయ శూరుండు అడలుచున్నాడు
తమ తండ్రి పల్కడని అధైర్యపడుచు
నిద్ర లేపు రాజును నీరజనేత్రి
తండ్రిని కొడుకుతో తగ
మాట్లాడించు"
అని యిట్లు పలికిరి ఆకాశవీథిని
అష్టమాదుర్గ అపుడా మాట వినియు
తన తమ్ముడు పోతురాజును డాయంగ
బిలిచి
పోతురాజు ననియేక భూషించె గంగ
"గంగలకు తమ్ముడా: కల్లిపోతన్న:
కాలాగ్నిరుద్రుడు కాటమరాజు
ఇతడు మహిమయుడు ఇంద్రుశేఖరుడు
అధైర్యపడుచున్నాడు తండ్రి
పసుకడనుచు
ఘనుడ పోతురాజు: గాయాలు జొచ్చి
పోయిన ప్రాణంబు పొందుగా నిచ్చి
నిబ్బరముగా రాజును కూర్చుండబెట్టు
అబ్బరపు కొడుకుతో మాటలాడించు"
ఆ మాటకు పోతురాజు అడిగె
వివరంబు
"అక్కరో వో యక్క: అలివేణి
గంగ:
తాడంత పోతును మేటంత ముద్ద
గావు దిబ్బాలును కట్నాలు తనకు
పోతురాజుకుంభ మని పోయించు తనకు
యాదవవంశమున ఇల్లడి చేయవమ్మ"
అనిన పోతురాజుతో అప్ప ఏమనెను
"నాతోడ ఇల్లడ గావింతు నీకు"
గంగచేత కట్టడి చేయించుకోని

రాజుగాయాల' గుండా గ్రక్కున
జొచ్చెను
బొందిలోనికి చొచ్చి పొర్లించి లేపెను
కన్నులు నులుపుకొనుచు కన్నెత్తి
చూచెను
నిద్రబోయిన చందాన నిలిచి
కూర్చుండెను
తన కొడుకు ముఖమును తప్పక చూచె
హా పుత్రా! యని రాజు అక్కున
జేర్చె
"పాపిష్టి మీ తల్లి పంపెనా కొడుక
భీకరేక రణముకు ఏల పంపెనా కొడుకా
భూతభేతాళాల కూతలు వినియు
శాకినీ ఢాకినీ పిశాచుల జూచి
కాకులు నక్కలు కడు చిమ్మిపారేను
నిండుగా మాంసము మెరయుచు నుండె
అది జూచి నీ గుండె అదిరెనా కొడుకా
పోటుల గాయాలు పొలయుచు నుండె
ఘటంపు ఏనుగులు గజములు జూచి
నీ వెంత జడిసితివో నేడు ఓ కొడుకా
ఈవేళ ఇక్కడికి ఏమి వచ్చితివి?
బాల పాపడవు నీవు బాలరణ మెట్లు?
పెలుపొంద ఏడేండ్ల పుత్రుడవు నీవు
నెత్తురేరు కొడుక ఓడి పారేసు
భయపడిరా నిన్నెట్లు పంపెనా కొడుక
చయగలిగి నా యట్టి మీ తల్లి కాబోలు
కొడుకులు లేకను కొంతకాలంబు
కడు దుఃఖపడగాను కలిగితివి నీవు
కలిగిన యందుకు మీ తల్లి
కరుణించదాయె
నా పూణ్యవశమున నీవంటి కొడుకు
ఈ పరభూమిలో ఎంచంగ లేరు
నీయంతటి వసుదేశుడు నీవంటి
శూరుడు
ఎన్నంగ భూమిలో ఎవ్వరున్నారు?
ఇందుశేఖర నీవు ఈ కల్లికోసు
పొంచుగా బొందులు పొర్లంగ జూచి
ఎన్నంగ నా కొడుక యాకపోయినావో
వర ఆయుధముల జూచి ఎంత
జడిసినావో
శూరుండ ఈ కల్లి చూడ నీకేల
ఇంతలేసి పనులు ఏమిటికి నీకు
కాంతిగల నాతండ్రి కలపర పడితివో
కొండల పలె నున్నవి
కరియూధములును
గుండెలు జల్లుమని గుబులుకున్నావో
గొదకొని గుర్రాలు గూపెట్టగాను
దట్టించు రిపుల జూచి తల్లడిల్లేవో
ఇటువంటి కల్లికి ఏల వచ్చితివి"
తేజంబుగల సుతుని తొడలపై జేర్చుక
రాజీవముగ కాటిమరాజు జూచి

మరువంపు సిగముడి విప్పి దువ్వేను తండ్రి
సరిచేసి ముత్యాల సరులుండ జూచి
బొజ్జమీద చెయ్యివేసి బుజ్జగించె రాజు
చెక్కిలి ముద్దులాడె చక్కని కొడుకును
"ఎంచంగ పెంచంగ ఏడేండ్లరాజు
ఎవ్వరు చెప్పిరోయి కొడుకా ఇంతలేసి బుద్ధులు"
ఆ మాట విని రాజు అక్కున చప్పేను
"ఆర్లపెంట రణమున అయ్య నీ వుండగా
శంక భయములు నాకు చెప్పకే తండ్రి
బాలుడు గాడటే బాలకృష్ణమ్మ
దాసవిచ్చిన పాలు ద్రావి చంపుటెరగవా
బాలలు కార తొల్లి పరగ కుశలవులు
రామసేనల నెదిరి ధర గూల్చలేద
నీకు బాలను గాక పగవారికి బాలనటే:
నీయంతో తండ్రికి నాయంత కుమారుడు గలిగి
తండ్రిపగ తీర్చని తనయుండు ఏల
అయ్య నా పరాక్రమము అటు చూడు"మనుచు
తమ తండ్రిపాదాలు కనులద్దుకొనెను
గంగను పోతురాజుని కల్యాణపు శంభుని

సాయంబు గమ్మని శరణార్థి చేసెను
ఈశ్వరుండు రాజుకు ఈబూది ఇచ్చెను
గంగ నీవెంటనే కదలి వచ్చెదననెచు
పచ్చని పీరసేస రాజుపై చల్లెను
అపుడు కాటమరాజు గంగ కిట్లనెను
"కోటలు పదునాల్గు కొత్తళంబులును
మేటి గజములు వాని మించు బలములును
కొట్టి విదళించెద ఘోరాజిలోను
వాలికేతుప రాజును పసుపుపై గూల్చి
వాని తలలు నరికి వైనముగ దెచ్చి
కల్లిలో తండ్రికి కానుక వుంచి
పంతము నెరవేర్చి ప్రఖ్యాతిగాంచి
మా తండ్రి పగదీర్చి మరి పోదు పురికి
రమ్మను దండెత్తి రాజమార్గమున
ఇటు రాక పురివెడలి ఎందైన బోవ
బ్రహ్మలోకము జొచ్చిన పట్టి చంపుదును
హరిహరుల జొచ్చిన ఆవలీల ద్రుంతు
ఇంద్రలోకము జొచ్చిన హింసింతు వాని"
అని "వటవృక్ష క్రింద కూర్చుండుము నీవు
వానిని దోడ్కొని వచ్చెద నేను"

## గంగ భట్టువేషమున వాలికేతురాజు వద్దకేగి కాటమరాజు యుద్ధాహ్వానము నందించుట

అని రాజుతోజెప్పి ఆడుమాటక్తి
కామలక్ష్మియు వేగ కల్గిని దాజి
భాగీరథి తానొక భట్టువేషమున
వాలికేతువు పురికి వొచ్చెను భట్టు
ఆరసి కోటలు అతి చోద్యమంది
అంతఃపురము జొచ్చి ఆయు రాజును
గాంచి
వెలయ కాటమరాజు విఖ్యాతి పొగడి
''వసుధ యాదవకుల వర్ధనీయుండు
పసి పట్టభద్రుండు పరగ విక్రమ్ముడు
బసవశంకర విరుదు పట్టభద్రుండు
గద్దరి మన్నీల కాచినవాడు
పెద్దభూపతి సుతుడు పృథు
విచారుండు
కాంతిగల చంద్రుండు కాటమరాజు
వచ్చెను రణముకు నసుధ నిను గూల్చ
మచ్చరము నీమీద మనలుచున్నాది
కాలయముడు నీకు కాటమరాజు
ఫాలమున వ్రాసిన వ్రాలు చెడిరె నీకు
కోలాహలంబుగ కూల్చును నిన్ను
మూడు శిరసులు నరికి ముడి తొగర
దుస్సు
ఆరు హస్తములును అవనిపై గూల్చు
నీవు దండెత్తము నిరువేగ పొమ్ము

అని చెప్పి ఆ గంగ అమ్ము
మాయమయ్యె
అన వాలికేతుభూ దారభటుము చేయుచు
''ఎనయంగ ఆ భట్టు ఏ వారిట
వచ్చెను''
అని విచారించెను వాలికేతుభ రాజు
''కనుమాయగా వచ్చె కాన మెప్పరిని
రాను'' మని చెప్పిన రాచవారిని
కంసవాధలు పెట్టె కర్కోటకుండు
బలపంచమును వీరభటుంచును బిలిచి
వాలికేతుపురాజు వారి లిట్లనియె:
''వీర శూరులారా: విజయ వరులారా:
హతము చేయుడి వాని నాలంబులోన
ఘాతలు చేయుడీ ఘనులార యిపుడు
దండు కదులు'' డనుచు ధరణీశు డనియె
అనిన ఆ మంత్రులు ఆప్తు డిట్లనిరి:
''భుజబలపంతుడవు భుజసంబులోను
చలమున నీతో నెవరు సరిపోల గలరు
కల్యాణపు గంగురాజు ఘనమన్నెవారు
వడివడి విరుగునురు వార్త విన్నపుడె
ఇతరులవలె గాదు ఇత డీశ్వరుండు
భూతరాక్షసులను పొరిగొన్న శౌరి
హరియంశమున నిట్లు
అవతారపురుషుడు

త్వరపడి పోరంగ తగదయ్య నీకు" భూతేశ హరి ఇంద్ర భుజశక్తి మెండని
అని మంత్రులాడిన ఆగ్రహుడయ్యె మతి దప్పి ఆడిన మాటలు మానుడీ
మదాంధుడగు రాజు మంత్రుల కనియెఁ హతము జేయుడు వాని నాలంబులోన
"మంత్రి పుంగవులారఁ మానితులారఁ భూతలు చేయుచు దండు కదులు"
పంతములు దిగనాడి పలికితిరి మీరు మని పలికె.

## వాలికేతువరాజు యుద్ధ సన్నాహములు

భేరీమృదంగాలు పెద్ద డమామీలు వాలికేతుని దండు వచ్చెనో రాజ
ధారుణి మిన్నంటె తల్లడం బందె అల్లవిగొ ఏనుగులు అవిగొ రథములును
భేరి వాయించిరి భీకర ధ్వనుల చెలకొని పోడును చెండిన రీతి
బారులు ఏర్పడె ప్రబలె పంతములు బలముల పరిమార్చి భద్రగజముల కూల్చి
కరులును అశ్వములు కనక రథములును రథపతుల అశ్వాల రణమున గూల్చి
పురవడి వొంటెలు వొంటి రాహుతులు విడిబడి రాజుతో యుద్ధము చేసి
తులువల కోలుగల తురగ క్షత్రియులు సమరము సల్పేటి సమయంబునందు
కల్లారి మూకలు కన్నోజు బంబు అలసినప్పుడు నన్ను ఆత్మలో తల చుకో
చిల్లరి మూకలు చివ్వల దొరలు
అరుదైన వజ్రీలు ఆరె రాహుతులు గంగ చెప్పగ విని ఘనుడు నలనన్న
దొరమన్నె నాయకులు దొడ్డ పరదళముల నంత పొరంగ జూచి
రాహుతులు కట్టాయితపడెను కాటమరాజు
గడెమన్నె నాయకులు గసగండ్లగాక కుడిచేత రాజుకు కుచ్చుల డేగ
నడిమి కొల్లవాండ్లు నాల్గు ఎక్షలును ఎడమచేత రాజుకు చోపుడుగోల
విరివైన సంద్రము వెల్లి విరిసిన యట్లు ఏడు సానలు దీరిన చంద్రాయుధము
హేరాళమై దళము ఏతెంచె నపుడు చేత బూనుకొని
వాలికేతువుండు వైబడి కదిలెను వాలికేతువురాజు మీదికి వైబడి కదిలెను
బారులు ధాగాను భోగీరథి చూచి పగరాజు కొమారుడు వచ్చె నంటేను
కాటమరాజున్న కడ కేగుదెంచి రథమెక్కి వచ్చెను వాలికేతువ రాజు

## కాటమరాజు శత్రుసైన్యమును హతము చేయుట

పగరాజు సేనలను బాలరాజు చూచెను
కుడిమీసము దువ్వి గుడ్లెర్రజేసెను
సేనలపై వురికె రాజశేఖరుడు
రథముల నుగ్గాడె రాజుల తెగటార్చె
పగరాజులు వేసిన బాణంబు లన్నియు
బంగారు పువ్వుల బారులై వుండె
నరికె కాటమరాజు నరుల సుర్మాడె
నరికితే పడివుండు నల్లని శిరసులు
కొట్టితే పడివుండు కొవ్వు దొబ్బలును
కండలు గుండెలు తరిగిన రీతిని
పేగులు దొబ్బలు పెనగొని యుండును
కాలకంఠుని బోలె కాటమరాజు
ఎన్నంగ సూర్య సోమ వీథు లేర్పరచె
తన సేనలన్నియు ధర కూలి పోవ
రథముపై నున్నట్టి వాలికేతువరాజు
కుడిభుజమున వానికి కుమ్మరివాడు
ఎడమ భుజమున వానికి కమ్మరివాడు
శిరస్సులు నరికితే మళ్ళి శిరస్సులు
అతికిస్తూ వత్తురు
ఎంగిలి ప్రాణానికి ఆశించినాడు
ఆరు శిరస్సులు పన్నెండు హస్తములు
గలవాడు హస్తాపతిరాజు
హస్తాపతిరాజు కొమారుండు వాలికేతువు
రాజు
మూడు శిరస్సులు ఆరు హస్తములు
గలవాడు వాలికేతువరాజు

ముంబికె యోజనము పొడవున వున్నాడు
వాలికేతువరాజు
కాలాగ్నిరుద్రుడై కర్త రుుశిపించె
పుడమెగసె నప్పుడు పెద్దభూపతి
సుతుడు
చంపట్టి కర్తిని రుుశిపించె రాజు
ఘనతరముగ రాజు భద్రమంచించి
సింహము గజముపై చెలగిన రీతి
కాలాగ్నిరుద్రుడై కదిసి నంతటనె
కదిసె బలములు రాజకంఠీరవుజ్జి
మదపు చేనుగులను మట్టి మల్లాడి
అదలించి గజముల అవనిపై గూల్చె
తొండములు రెండేసి తునియలుగ నరికి
గుట్టలుగ నరికెను కుంజరంబులను
కండలు తెగనరికె కదన రంగమున
వండ తరిగిన రీతి వసుధపై గూల్చి
చెండేటి పగతుల క్షితిమీద గూల్చి
ఆరె రాహుతులను అవనిపై గూల్చి
మారుభాషల తురకల మడియంగ
బొడిచి
తులనరో రాహుతుల తుత్తుమురు జేసి
చెలగక పదివేల శిరసుల నరికె
మలయాళ రవుతుల మార్కొని
ద్రుంచి
కరవాలు రుుశిపించి కాటమరాజు
మేలైన రాజుల మేదిని గూల్చి

కోలాహలము జేసి ఘోరాజిలోను
వీరుల తెగటార్చి వీరత మెరసి
విజ్రవీగుచు వచ్చె వీరుల ద్రుంచి
విరివిగ రణభూమి వెదజల్లినటుల
మ్రికి ఇరుగడల మడిసె నాబలము
సాహసమును లంత సమసిరి కలన
రాహుతులు మన్నీలు రాజాధిరాజులు
దండి సంగరమున త త్తరపడిరి
వు త్తమాశ్వములను వురికించువారు
మ త్తేభముల నరుక మన మెంత వార
చుని
వెతకుడిచి పరువున వెళ్ళెడివారు
నెత్తురులను బడి నెరి గూలువారు
సమ్మతిగ రణములో సాగి పోలేక
మొ త్తముగ బడి నేల మొరపెట్టువారు
చచ్చిన వారిక్రింవ జొచ్చెడివారు
హె చ్చైన క్రూకుల కెగబ్రాకువారు
మచ్చరములు మాని మరుగు
జొచ్చువారు
పచ్చికసవు గరచి పలవరించువారు
వుట్టలోపల జొచ్చి బుసపెట్టువారు
వట్టి ఏడ్పులు ఏడ్చి వాపోవువారు
నీళ్ళలోనే పోతూ నీళ్ళడుగువారు
గుట్టి లెక్క-బోయి కూలేటివారు
చెట్లపాలుగ వురికి చెల్లేటివారు
ధాధి ధారి పొవల దాగేటివారు

ఎలుగె త్తి భీతిచే ఏడ్చేటివారు
బలయిలు ఈ తీరు పారుట చూచి
వాలికేతువుండు బాపురే యనుచు
చలమున రణభేరి చెలగ వాయించి
బలవంతుడై వచ్చె బలములతోడ
అంగబలముతోను ఆగుబ్బుగాను
వుప్పొంగి సంద్రము వెల్లిబారినట్లు
నిప్పుల వర్షంబు నిమిష మాత్రముగ
గుప్పిరి బాణాలు కుంభవర్షముగ
శరవృష్టి కురియగా సేనల కురికి
అరమర సేయక ఆలంబు లోన
జననాథుపై వొచ్చె చిన్ని
సోమలింగము
కరి తురగ బలములు ఖండించి వై చి
తుదిపార బలము తుత్తుమురు జేసె
ఇది యేమి చోద్యమని ఎదుట నిలువ
వెరచి
పొదల దూరువారు బొబ్బరించువారు
ఎదుటను రాహుతులు బెదరుట జూచి
పరువడి వాలికేతువుడు పంతంబు
మెరసి
రథమెక్కి రాగాను రాజు తా జూచి
కరిపైకి సింహము కదిసిన యట్లు
మెలగి లంఘించెను మేదినీశ్వరుడు
కదిసిన తానున్న గతి చూచి రాజును
పరిపరి విదముల పలికిగంగగునుఁ

"పరమేశ్వరుడో ఇతడు ప్రళయాంత
పుండో
వీరభద్రుడో గాని ఇతడుడు గాడు
పరువడి వకడింత బలముల జంపడు
నరుడై జన్మించి అపరిమేయుడో
తమ తండ్రి పగదీర్చ తా వచ్చినాడు
హయ గజములు సన్నిహితమార్చి
నాడు
పరుగున మనమింక ఎందుబోగలము
కారణము ఈ దినము కట్టడాయెను
గనుక"
దురముగ ఈ రణము దూల సాధించి
బిర బిర అడుగులు పెంచి చేయగను
కదన విక్రమశాలి కాలుడురాజు
చెదరక వెను వెంట సేనాధిపతుల
కదనమున మద మణచి గగ్గోలు
పరచి
చేరి వాలికేతువు శిరములు ద్రుంచి
కరములు ఖండించె ఘన బాహుశక్తి
ఎగసెను శిరసులు వినువీథి కపుడు
కేలార్చి శిరసులు కేక వేయుచును
మలయుచు వలలన్ని మాయవాదమున
శిరములు బొందిపై స్థిరముగా నిలిచె
వెరవక రణ వీరభద్రుడై రాజు
సరిఖించు శిరసులు చక్కగా నరికె
పంచాప్ప చరణము పడిపడి నెగసె
ఆక్షణ నవ్వి పదపది ఆరుకును తలలు
ధీరుడై చాలగన భరణిపై నిలిచి
పరికెను రాజుతో పంతంబు మెరసి:
"ఓలపట్టుము నాతో నెదిరించి నిలిచి
గెలువక పోరాము, గెలువు నీ"వనుచు
వాలికేతురాజు పడి నుగ్రుడగుచు
సాయగ బాణములు సంధించె నపుడు
చివ్వున బాణాలు చోపుడు పెట్టుక
రావుడవిడై కన్నుల రాంగ అగ్ని
త్రిపురాలు సాధించిన
త్రిపురాంతకుండు
భూపతుం హరహారు భుజశక్తి
మెరసి
సురలాది మునులెల్ల చూచి వెరగొంద
పరుస వాలికేతువు తలలు ఖండించ
మరిచుచు తల తెగసి మూడు
యోజనములు
మళ్ళి వచ్చి శిరసులు మాటున గుదిరె
చెలరేగి యుద్ధము చేసి అనియేక
తలచెను గంగను తన మానసమున
"నమ్మితిని దైవమా : నమ్మితిని
నిన్ను
నమ్మితి"నన గంగ నెమ్మది పొంగి
ఇమ్ముల నుండియు ఇట్లని పలికె :

## వాలికేతువరాజు వధోపాయమును గంగ కాటమరాజుకు తెలుపుట

"రాజకులాబ్ధి చంద్ర ! రాజశేఖరుడ ! ఎగసును శిరములు ఏడుయోజనముల
మరుపు మోసము లేక మనసున పొడవు
వుంచు మగిడి శిరసులు బొందిని మాటు
కుడిచంకలో నుండె కుమ్మరివాడు సమయమున
ఎడమ చంకలో నుండె కమ్మరివాడు చేత వుండే డేగను ఎగరెయ్యవయ్య
ఎనక వైపున నుండె జంగమువాడు కొమరొప్ప మూడు జుట్లు కూర్చి
కుమ్మరి కుదురుచెయ్య కమ్మరి తాబట్టు
కదకొట్ట కూలును వాలికేతువుడు కుచ్చెల
జంగము జాలిపొయ్య ఎప్పటివలె చేని మేర
రథమున అతడున్న తొలగక జందెము తొక్కిపట్టి కోసి
కమ్మరిని కుమ్మరిని జంగమును వనరంగ తూములో వేయుము రాజ !
కట్టుకోవయ్య వొరుగు దీరును తూము
నరుకు మీదను నరుకు వనరంగ వుర్వీశ్వరుండ"
నరుకు

## కాటమరాజు వాలికేతువరాజును వధించుట

భ్రమరాంబ చెప్పిన పద్ధతి విని ధిగధిగ లఘువున ధీరత నెగసి
రాజు పగవాని తలలు తన్ని పట్టెను డేగ
కరములు శిరములు ఖండించగానె వుదరము తెగ నరికి వుర్వీపై నిలిచి
ఎగసెను శిరములు ఏడు బొడ్డున వున్న అమృతకలశము
యోజనములు చెదిరి పోకుండ
ఎగసిన శిరసులు ఏర్పడ చూచి సోమకుల ధీరుండు చొప్పించి నరికె
ఎగవైచె తనచేతి డేగను చూపి ధారుణి అదరంగ దానవులు మూర్ఛిల్ల

పోరున కొందపరె భూమిపై వారిగె
జగములు పొగడంద జననాథు దేగ
పగవాపి తలలు రాజుపాదములం
బెట్టెను
అంతకుడై డేగ అమరంగ వ్రాలె
కాంతిగల చంద్రుండు రాపురాజు
తమతండ్రి పగవాని తలలక్రై చూచి
కొమరప్ప జుట్టులు కోసి పట్టుకొని
తలలు జుంచెము గొంచు రా వేగ వచ్చె
చెలువుడు తండ్రి వున్న షిటికి
వేవేగ
తూములో జుంచెము తొలగక వేయించి
కంబము వొరుగు దీర్చె ఘనుడు
నలనన్న
శృంగారపు కొనకు రాజు శీఘ్రాన
వచ్చెను
పండు తామరపువ్వులు రాజు తా దెచ్చె
తండ్రిపాదాల కాడను వుంచె వేగ
పగవాని శిరసులు దెచ్చి తండ్రిపాదాల
కాడను వుంచెను వేగ
కొడుకు నక్కున జేర్చుక పెద్దభూపతి
పలికెను :
"పోరాడ నా కొడుక నే
వచ్చినందులకు
నా పగ ఈడేర్చితివి నేగన్న కొడుక
నోమరాని నోములు నోస్తిమి మేము
పట్టరాని ప్రభుతు పట్టె మీ తల్లి
చినగంగ ప్రపకాలు పెరగంగకు రా
నోమె
పెరగంగ పుపకాలు చినగంగకు రా
నోమె
పేడేండ్ల నుండియు ఎండిన గజనిమ్మ
పృషములు చిగురెట్ట నోచె మీ తల్లి
పృషములు పూచి ఫలింప నోచె నో
కొడుక :
మూడు పండ్లు పండె ముడమొప్ప
నందు
సతి పురుషులము ఇద్దరము వుపవాస
ముండి
బంగారు చీరెలు పట్టె వస్త్రాలు గట్టి
పైకి పక్షెములోను ఫలము
లుంచుకొని
కోటానుకోటులు బ్రాహ్మణోత్తములు
పంచమా వాయిద్యములు బలువడి
మ్రోయ
సకల సంతోషమున శంభుని
మందిరము
కుడిచెయ్యి లోనుగా వలమూరి
తిరిగితిమి
గర్భగృహమును జొచ్చి గ్రక్కున
బోగ

గంట గణగణ మ్రోగె
గర్భగృహమందు
పైడిపళ్లెము స్వామినగరున
వుంచితిమి
ఇద్దరము భక్తితో పట్టితిమి కొడుక
మూడు గజనిమ్మపండ్లు తమ
హస్తమున మ్రాలెను
కాటకోచేశ్వరుడు గ్రక్కున పలికెను :
శ్రీరాముని వంటి వాడు కాటమరాజు
అర్జునునివంటి వాడు ప్రధాని వెలమ
పద్మనాయుడు
వింటికి అర్జనుడు విప్పర్ల సింహము
ఇస్తిని పొ'మ్మనెను వస్తిమి మేము
నీవు గాంగ ఈపగ ఈడేర్చినావు
మన పెద్దలు ఏలింది పెదగవిలి
పట్నము
పిన్నలు ఏలింది పిన్నగవిలి పట్నము
తాతలు ఏలింది ద్వారకా పట్నము
వీడు తరముల కాణాచి ఎలనుంచి
తుమ్మపూడి
పన్నెండు తరముల కాణాచి పంపాద్రి
పట్నము
మా అయ్యలు ఏలినారు ఆమరావతీ
పట్నము
దళానంద పురాలు వీడు వల్లకాపురాలు
మా తండ్రి ఆవుల వలరాజు ఏలెను
వంశము సూర్యవంశము గోత్రము
అచ్యుతానంద గోత్రము
సూర్యుని కళలుగల యాదవ కులము
నామావళి చెప్పేను నేగన్న కొడుక
ఆవుల వలరాజు కొమాళ్లు ఏవు రన్న
దమ్ములు
సింహాద్రిరాజు, పెద్దిరాజు, యరనూక
రాజు
నలనూకరాజు, వల్లవుల పోలురాజు
వీరివంశము రక్షింప ఘనుడవు నీవు
కాంత సోమప్ప: నీపేరు కాటమరాజు
నీనుండి నాకీర్తి ఇల వృద్ధి పొంద
వలెను
పశువుల నానాడు పంపు చేయలేదు
పశువుల నీనాడు పంపుచేసుకో కొడుక
సన్యాసి పట్నాలు సమకూడె నీకు
మగువల వర్జించి మందపట్నము
కట్టుకో కొడుక:
బసవన్న పాదముకు నీ శిరసుకు
ప్రతిలంకె కొడుక:
కుల ముద్ధరిచెది కొడుకువు నీవు
బలమును చేకూడె పంతంబు చెల్లె
నాతోడి వంశము నశియించె ననుకొంటి
నీనుండి ఘనమాయె నేడు నాయయ్య:
ధైర్యము పడనేల తనయుడ నీకు

ఎన్నంగ బంధువులు ఎలమించి నున్నారు
సంపూర్ణ చంద్రుని సంతతి నీకు
పంపొద్రి నున్నారు బలువైన బంధువులు
యాదవుల కెల్లను అధిపతివి నీవు
పదవిగా ఆవులపుండ పట్టణము నీది
లక్ష వేయి జుండెముల రాజు లెల్లరును
దక్షిణమున నీచేత హత మగుదురు చాల
భక్తుడు మీయన్న పల్లెకొండ నీబావ
దివ్యమై యున్నారు నిజరూపు బర్వి
వందనపరుడవై వారి కందరికి
సింధు గంభీరుడా చెల్లించు కొనుము
బంధు సహోదరులు బావలు మరుదులు
అందరు వోపికతో అరసి కొలిచేరు
నిండు వేవురు బాంధవులు నీకును గలరు
అడల నీకేటికి అరణకు పుత్ర!
నీ కన్నతల్లిని నిముషంబు నిలుపక
సాగుమానము చేసి సాగ నంపించు"
అనిన కాటమరాజుకు అయ్యకు ననెను:
"చెలగి విరోధుల చంపితివె తండ్రి
కాలమో లేక అపుకాలమో నీకు
ఏమియో నాతోడు ఎరిగింపు తండ్రి"
గత వీష్య మడిగిన ఘనుడు తా చెలిసి
మతిమంతునిరో తండ్రి మగిడి యిట్లనియె:
"కాలమయ్యెను పుత్ర ఆలస్యము వలదు
ప్రమథ రక్షకుడు వర మిచ్చిన ఫలమింతె
పర్వకాలమున శివుడు పుట్టించినాడు
దయనేర్పడ నేను తనయుడ నీకు
నిలువదు ప్రాణంబు నిలుపంగ రాదు
శంఖతీర్థము పోసి స్వర్గమున కనుపు
హరివత్రి చేయించి హరిపురి కంపు"
అంతలోనే అన్నదమ్ముల వార్త లు
పెద్దనకు అప్పుడే వచ్చును
అంచరికన్న పెద్దవాడు సింహాద్రిరాజు
సింధుబళ్లాని రాజుమీద శ్రీవైష్ణవుల
వెనకవేసుకొని
అన్న చెల్లినవార్త పెద్దన్నకు అప్పుడే వచ్చెను
వీసుగనాథుని దుర్గం ఏకవీర పెంటుసు
కనకనంది పెంటు కల్లి మధ్యమున
ఎర్రభూపతి రాజుమీద ఎరుకుల
ఏనాదుల వెనకవేసుకొని
యరనూకరాజు చెల్లిన వార్త పెద్దన్నకు వచ్చెను
నున్న బెజవాడమీద నూటొక్క-
రాచకొమాళ్లను వెనక వేసుకొని

కంచుకు పెంచుకు లక్క-గొజులకు
సుంకము వేసిన
సున్నభూపతి రాజును నురుమాడి చంపి
నలనూకరాజు చెల్లిన వార్త పెద్దన్నకు
వచ్చెను.
అన్నలకు తమ్ముడు ఆ పోలురాజు
జంగాలకొరకు చోడానిమీద యుద్ధము
చేసి
పోలురాజు చెల్లిన వార్త పెద్దన్నకు
వచ్చెను.
రివ్వు రివ్వున వచ్చి పావురాలు రివ్వున
వ్రాలెను.
పావురాలు రాంగానే పెద్దిరాజు
చూచెను
జాబులు తీసుక చదువంగ సాగెను
అన్నదమ్ముల తలుచుకొని ఆందోళన
పడెను
"వక్క- ముహూర్తమున పెండ్లిండ్లు
ఆయెను మనకు
వక్క- ముహూర్తమున సావు
వ్రాసెను బ్రహ్మ
కారణాలు వేరు కల్లి అంత వకటి
కాడాయె తమభూమి కాడాయె
తమకు తమకు సెంవియ్యావే తను
కన్నకొడుక :
చిత్రభాను సంవత్సరం చేరువాయె
తమకు"
తండ్రిమాటలు విని ధరణీశ్వరుండు
దరిలేని దుఃఖాన దొనకొని అడిలె
పొంకముగా తులసివత్రి తా దెచ్చి
పొగులుచు ప్రాణనీరు పోసె
కాటమరాజు
శివశివ యని పెద్దిరాజు శివుని
తలచుకొని
జీవచోరణ మాయె శివుని సన్నిధికి
తండ్రి జీవము విడువగా తనయుడు
దుఃఖించె
కరుణానిలయుండు కాటమరాజు
స్థిరముగా మళ్ళి శంఖుతీర్థము పోసె
జనపతి శివపురి కేగె చయ్యన
నపుడు
తనయుడు కాటమరాజు తండ్రిని
అపుడు
పనువడి బంగారు పల్లకిలోను
పొసగంగ తమతండ్రిని పొందుగా
వుంచె
ఇనుడంత గ్రుంకెను ఇర్లుకొనె మబ్బు

## కాటమరాజు తన తండ్రిని వైకుంఠమునకు పంపుట

అనందభరితుడై ఆదివిష్ణుండు
హరి కొలువై యున్న అట్టి
సమయమున
శ్రీహరిని ప్రార్థించె క్షితిపాలకుండు
"జయ లోకపాలక : పుండరీకాక్ష :
కినిసి గోవర్ధనగిరి పెల్లగించి
వూని చిటికెనవ్రేలిని కొండ గొడుగుగ
ఎత్తి
గోవులను రక్షించిన వో కృష్ణరాయ :
జీవులను రక్షించిన చిన్ని కృష్ణమ్మ :
జనపాల : పిలిపించ వేఖర : వారి :
వో పుండరీకాక్ష : భువన రక్షకుడ :
కరుణించు నీ బంటును
గరుడవాహనుడ :"
స్తుతియించి విష్ణుని తలచెను రాజు
అని వేడిన అపుడు ఆదివిష్ణుండు
పక్షిణి వాహనమును బంపెను శ్రీహరి
తన మేనమామల తగిన బాంధవుల
వారిని వైకుంఠ వాసులను జేసె
వినుతింప నందరు ఏగిరి దివికి

## కాటమరాజు తన తండ్రి కళేబరముతో కనకరేపల్లెకు కదలుట

ఘనుడు కాటమరాజు గంగతో
ననియె :
"నాపాల గలిగిన నలినాయతాక్షి :
వినవె ఈ పల్లకీలు ఈ క్షణమందు
అంపవే పట్నానికి అమ్మ భవాని"
మనుజేశు మాటలకు మంచిదని గంగ
"కరకంఠు నిలయమో కనకరేపల్లెకు
కరుణానిధీ : నీవు కదలుము వేగ
తానంతట తానే పల్లకీ కదలి
వచ్చేను"
అపుడు కాటమరాజు ఆ రణము వెడలె
వైవసహాయమున తరలె పెద్దన్న
భూమినున్న పెద్దన్న పల్లకీ పుడమిపై
నెగసె
త్వరపడి పెద్దన్న ముందర కదిలెను
ధరణి మిన్ను తిరిగె తన సుతుని
వెంట
తన మదిని సంతోషముగ తర్లి
రాగాను
అమరులు చూచిరి అటు చోద్యపడుచు

"ఏమని ఇతనిని ఎంచంగ వచ్చు
నరరూప మైనాడు నారాయణుండు
కరకంతు డీతండు కాటభూపాలుడు"
వాహినిగ పువ్వుల వానలు కురిసె
దైవకోట్లును గొల్వ దానవులు
చెదరిరి
ధీమంతుడు కనకరేపల్లెకు వచ్చెను
కలపొన్న చింతలు గంగురావులు
తాను
అన్నరావులకాడ వారి అందలాలు
దిగెను
వున్నతముగా తండ్రిని వుర్వైనుంచె
పగతుల చండాడి విక్రమార్కుండు
తేజముగ నిలచోయిన తెరువుగా
యుండె
రాజమన్మథ దేవి రమణి పెద్దమ్మ
తమకమున పెద్దమ్మ తా లేచి
యపుడు
రమ్మని పెద్దమ్మ రమణుల బిలిచె:
"మారాచ ముద్దమ్మ! కాంతలార
వినరమ్మ
పోకుమనగా సుతుడు పోయెనే అప్ప
ఏ వార్త తెలియదాయె ఏనాళ్ళు ఆయె
పొగలుచు నాసుతుడు పోయి
రాడాయె
వక్కలతో నాసుతుడు వంటరిగ పోయె
మక్కువతో రణము మరి చూసి
భ్రమసి
యాకపోవుచు నుండె ఏమి
చేయుదును
వేగమే తన సుతుని వెంబోనైతి
నమ్మించి తన సుతుడు పోయి
రాడాయె
కాంతలార తమ తండ్రిని
కానలేడాయె"
అని విచారపడుచు అపుడు పెద్దమ్మ
అప్పలు చెల్లెండ్లతో ఆందోళపడగ
తలపోయుచుండగా కాటమరాజు
వేగమే నగరుకు ఏతెంచెనపుడు
తల్లికి కాటమరాజు చెయ్యెత్తి
మ్రొక్కి
పుడమి సాగిలపడి మ్రొక్కిన
పుత్రుని జూచి
తడబడి యా తల్లి తనయుని జూచి
గుప్పున తమకము దుమికె పెద్దమ్మ
ధరణి సాగిలి మ్రొక్కిన తనయు
నెత్తుకొని
అయ్యా లెమ్మని తల్లి అక్కున
జేర్చె
చెక్కిలి ముద్దులాడి చిరునవ్వుతోను
ముఖము వాడిన సుతుని ముందర
యుంచుక

పైచెమట తుడిచెను పణతి పెద్దమ్మ
వొళ్ళుదుమ్ము తుడిచి వణిత యిట్లనెను:
రణద్రిష్టి తీయించె రాజీవనేత్రి
''తరుణులార తన సుతుడు దాహము
గొన్నాడు
దాహంబు తేరమ్మ వో తరుణులార''
తేట పన్నీరును తెప్పించె తల్లి
తన కుమారునికి తల్లి ద్రాహంబు
తీర్చె
చిడిముడి పడుచును చిరునవ్వు నవ్వె
''వస్తివా వో కొడుక : తెస్తివా
తండ్రిని
ఏడోయి నీతండ్రి ఏర్పడ జెపుమ''
అనిన కాటమరాజు అమ్మతో జెప్పె:
''వాడుగో మా తండ్రి
వయ్యాళిబయట
తెల్లెరావుల బయట దేవుని గుళ్ళవద్ద
విలసిల్లు తరువుల చల్లని నీడ
ఘనమైన పనసలు గంగరావులు తాను
సొంపైన తరువులు దానిమ్మ నీడను
భ్రమగల మామిళ్ళ పనసల నీడను
శుభమున మాతండ్రి సురరాజుబోలి
అతివేగ దండుబోయి అతివ
నీవిభుడు
పొలతిరో మాతండ్రి
నిద్రబోవుచున్నాడు''
రల్లి సంతోషపడె తనయుని
మాటలకు
''అవుదుపు నాతండ్రి
అసహాయశూర :
నిబ్బరపు నాపుత్ర నీవె దేవుడవు
తప్పదు నీమాట తగునోయి
కొడుక''
అనుచును పెద్దమ్మ అతి సంతసమున
చూపవోయి మీ తండ్రిని సురలోక
ఘనుని
చనుదెంచె కూటాలకు సఖియలతోడ
శీఘ్రమున-జలక మార్చిరి సఖియ
లందరును
కనకవర్ణపు చీరెలు కాంతలు గట్టిరి
మగువలు తలార్చి మంచిమల్లెలు
ముడిచిరి
చెంపకీలు కొప్పులు చెలియలు తీర్చిరి
కాటుక దిద్దిరి గంధంబు నలదిరి
నవరత్న భూషణములు నడుమ
వడ్డాణములు
అధికముగ ధరించిరి అతివ
పెద్దమ్మకు
పైనమై నిలిచిరి భామల బిలిచిరి
బంగారు చెంబుల పన్నీరు దెచ్చి
తన దాదుల చేతికి చయ్యన నిచ్చె
''నేను చోచిన నోములు నేడు వనగూడె

కల్యాణము రాగానె కలిగిరి సుతులు
ధనధాన్యము లేల తనయులు లేక
తనయులు గలిగితె చాలు తనువులు
స్థిరమా
బాలలు గలిగితె చాలు భాగ్యంబు లేల
మాకు-బ్రహ్మ వ్రాసిన వ్రాలు ఫల
మిట్టులుండె"
కల్యాణపువారు గంగురాజు ముద్దమ్మ
కాటమరాజు సంగడీడు ఘనుడు
రాఘవన్న
వున్నతముగా కదలిరి వుర్వీశుకడకు
ఇందువదన కదిలె తన విభుని సన్నిధికి
అష్టాదశ వర్ణాల అతివలు గొలువ
కడు వేగమున గోపికాంతలు తాను
వేమారు పంచ మహా వాద్యములతోను
బూరలు కొమ్ములు బోరుకొల్వగను
వేడ్క-తో పెండ్లికి ఏతెంచినట్లు
అవునని చూచి రాజుకు హస్తములు
మొగిచిరి

మురియుచు తన విభుని ముంచర
నిలిచి
అరయంగ పెద్దమ్మ ఆత్మ సంత
సమున
వలమురి దిరిగియు వాలి తా మ్రొక్కె-
అడ్డతెర పట్టించె అలివేణి యపుడు
రణద్రిష్టి తీయించె రాజీవగంధి
పట్టుచీరెలు దెచ్చి పైదిష్టి తీసె
తెరగొప్ప పచ్చడము తెరయె త్తి చూచె
వరదలై రక్తంబు వడియంగ చూచి
రమణి తన చెంగున రక్తంబు తుడిచి
భామ చెంబులతోడ పన్నీరు దెచ్చి
గాజుగోరులతోను గంధము కస్తూరి
రాజుమోమున నున్న రవధూళి తుడిచి
కసిగండమై యుండ గాయాలనిండ
తన విభుని గాయాలకు తగినట్లుగాను
పూ సెను గంధంబు పూ ర్ణేందువదన
మనుజేశుతోడను మగువ ఇట్లనియె:
భామ ఆ వేళను భాషింప దొడగె:

## పెద్దమ్మ వలపోత

"ఏమయ్యో నావిభుడ: ఏమయ్య రాజ:
ఏమి నా ప్రాణవిభుడ: ఇందుశేఖరుడ:
మనకు- బ్రహ్మ వ్రాసిన వ్రాలు ఫల
మిట్లు వుండె

ఎంతపని ఆయెనని ఏల చింతింప
వద్దన్న కల్యాణము వలదని వస్తిమి
కాదన్న కల్యాణము కద్దని వస్తిమి
బాలలు గలిగిరి భాగ్యంబు కలిగె

వొద్దనగ చింతిస్తివి వో ప్రాణనాథ: నిబ్బరముగా నీ యిరుపు పై వున్నాడు చూడు
నా మనవి వినవయ్య నా ప్రాణనాథ:
నాపాలి దేవుడ పని నమ్మితిని నిన్ను ఎవరికి ఏప్పగింతు ఏమయ్య రాజ ?
ఈవేళ నాతోను ఏమి పల్కకపుగ అవనిలో నిను జూచి అడిలె పుత్రుండు
అల్లన ప్రొద్దోయె అలగ నీకేల ? ఆ రూపము కొడుకును అది యేమి యసవు
అలిగితే ఎవరై న ఏమందురయ్య ఏమయ్య పల్కవు ? పూరికే వున్నాపు
నవ్వుచు వుందువు నరనాథ నీవు బ్రతుకుతెరువు కనవు తన బాలల కిపుడు
నీనవ్వు ఎందుబోయె నా ప్రాణనాథ కులదీపకారుడా: నీ కొడుకు నేమనపు
అలిగితివి నామీద నా ప్రాణవిభుడ: చెక్కిళ్లు తన రెండు చేతుల బట్టి
కులసతిని నేను నన్ను కోపంబు చేయకు తొణికి రాజుశిరస్సు తొడలపై చేర్చుక
స్త్రీల నేరంబులు చిత్తాన వుంతురా ? అడిలేను ఆ కొడుకు ఎరగవా రాజ:
వలదయ్య పలుకక వాడు నీకేల ? జడిసి వున్నాడు నీ కొడుకు ధై ర్యంము దెల్పు
కష్టపడనేల నిక కడతేరిన పనికి తన సుతునితో బల్కు దయతోను రాజ:
నిష్ఠూర మేలను నేటిపని యింతె అలిగి వున్నావని అఖిల దేవతలు
నీమాట నిజమాయె నేడు నావిభుడ: ఆరడి చేతురు అవనిలోపలను
నామాట లాలించు మమ్మేలు రాజ కన్నతండ్రివి నీవు కోరి పల్కకున్నావు
బంధువుల నెడబాపిన ఫలమేమి గలిగె విన్నవారేమందురు విశ్వంబులోను
అన్నదమ్ముల ఎడ బాపిన హత్య నాకు తన రెండు హస్త ముల తనయుని బట్టి
దగిలె ఘనమైన మోహమున కౌగిట జేర్చి
నీ కన్నవారిని బాపితి కలిగె భాగ్యంబు పురుషరత్న మోహమున పొలపొల పొక్కుచు
కల్యాణభూమి మనకు కాణాచి ఆయె మన్మథరూపుడు మడిసెగా నేడు
ఇది మనకు వేడ్కాయె నాప్రాణనాథ:
విధి కారణము చేత ఇట్లాయె మనకు
పంతపు కొడుకుతో పల్కవచె రాజ:
నీ గర్భాన బుట్టిన కాటమరాజు

మచ్చరించె విధి మనువు లెడబాపె
గ్రుచ్చి కవుగిట జేర్చి కూర్చుండబెట్టి
శివశివ యని పెద్దమ్మ చిరునవ్వుతోడ
వాసిగల మొగధీర! వల్లాంబ సుతుడ!
తనయులు గలిగినపుడే మీతమ్ముల
గలియ బోమైతిమి
తనయులు గలిగిరి తమకేల చింత
యనుకొంటిమి
పుత్రులు కలిగిననాడే భూములకు
మళ్లి పోమైతిమి
పుత్రులు గల్గిరి మనకు భూము
లెడమాయె
ప్రేమతో నవనందుల పెద్దమా దేవులు
భామకు తన విభుడు పల్కకుండగను
పెదిమలు వడి వత్తి ప్రేమతో
వుబ్బొంగె
మదిరాక్షి పెద్దమ్మ మరియు నిట్లనియె
నాతప్పు గాయవే నాప్రాణనాథ!
వార్త కెక్కినయట్టి వలురాజుసుతుడ!
కంటిని పాపను తింటిని నిన్ను
దిట్టతనమున మనము దాయాదుల బాసి
కల్మాణ బయిళ్ల కప్పితి నిన్ను
అలిగి పలకవేమొ అవనీశ నీవు
అలుక దీరె పలుకు అయిన కొదవేమి!
కులకోటి బాంధవులు కూర్మి చుట్టాలు
కంటియంత బలగము మీ కన్నవారు

కలమెలిగి ఈవేళ కలిసి వుంటిని
నీ చెల్లెలు కొమరమ్మ చేరి కలియుదాయె
కొల్లగా ఈ వేళ కొట్టించి పసువు
కుంకుమ వసంతము గుప్పు నామీద
సిరిగల మా యప్ప సింహాద్రిసీత
వుంటిను
చీరెలు నోమించి పయనంబు జేసును
ఈవేళ మా యప్ప ఏల రాదాయె
వాలాయముగ నా చెల్లెలు యరనూక
సీత
ఈ వేళ వుంటిను ఎంత వేడుక
వుండును!
ఇరవంద నా చెల్లెలు ఏల రాదాయె!
నారీమణి నా చెల్లెలు నలనూకసీత
వుంటిను
అందముగా సొమ్ములన్ని నాకు
అలంకరించెను
విందు భోంచేయ బెట్టి వేడుకతో నాకు
పయనంబు చేసి నా చెల్లెలు పంపించు
నన్ను
పొందుగా నాచెల్లెలు పోలురాజునూక
కడగొట్టు నా చెల్లెలు సిరిదేవి వుంటిను
సంతోషమున గుజ్జానకు సాగ
నంపించును
కులకోటి బాంధవులు కూర్మి చుట్టాలు
కన్నవారు నాకు కడు దూరమైరి

అప్పలు చెల్లెండ్లు లేక నేను వక్క
దాననై తిని
కల్యాణపు అప్పలారు కాంతామణి
లార
తలగూడి నాకల తార్కాణ మాయెను
పయనంబు చేసి అప్పలారు పంపరే
నన్ను
కోటి తేజంబుల కోటిలా మేటి
కాటమరాజు వినవయ్య ఘనుడు
మీ తండ్రి
తోరంపు పెదిమలు తొగరురంగు
పోయి
కళదప్పి దగగొట్టి కంది యున్నాయి
దివ్యతేజంబైన నీ తండ్రి దివ్య
దేహంబు
రవిదప్పి వచ్చెను రాజ వినవయ్య
చిన్నబోయి వున్నది సిరిగల
మొగము
వున్నతమైన దేహము వుడిగి యున్నాది
పసలేదు ఈ పొద్దు పయనంబు చేసి
వేగమే మీ తండ్రిగూడ అంపుమా
కొడుకా
పుణ్యధూములు పద్దు భూపాలకుంద
మానవేశ్వర పద్దు మాకు రుద్రభూమి
మారాచ రుద్రభూమి మనకైన పద్దు
నందుల చెరుపువెనుక నడిమధ్యమాన
ఇంపుచేశర కొను ఇది నీకు లెస్స
కొనుమన్న భూమిని గోత్రచింతామణి
కొనవయ్య భూమిని కోటి అర్థమిచ్చి"
గుణ్ణ మాయుతపరిచి గురుతులు చెప్పి
వినుతింప తన సుతుని పెంట బెట్టుకొని
గొనకొని యా భూమి కొని రంతటాను
పషిజి పల్లకిలో పెద్దభూపతిని
వుంచుకొనిరి
శృంగారంబుగాను సురటీలు విసర
గొడుగులు పడిగెలు ఆలవట్టములు
పల్లకీ చుట్టూను బాగుగా నపుడు
పరిపరి విధముల పటుగతితోను
భేరీ డమామీలు పెద్ద బూరలును
దారలు బూరలు తమ్మటంబులును
భోరున వాయించంగ భూమి వెరగందె

## "పెద్దమ్మ సాగుమానమునకు సంసిద్ధమగుట

ఇంపార పెద్దమ్మ తన విభుడును
తాను
పదమని తన విభుని పయనంబు
చేసి
సొంపుతో నందులచెరువు కేతెంచె

తెగువతోడుత భూమి తెరుగొప్ప కొనెను
కనుగొని భూదేవికి కరమెత్తి మ్రొక్కెను
భాషించె పెద్దమ్మ భూదేవి తల్లితో :
"శివశివ మహాదేవి చెలగి భూలక్ష్మి :
హరహర శరణార్థి : అమ్మ భూదేవి :
గిరులును తరులును సప్తసాగరములు
నిధులును నదులును గోగణంబులును
ఎనసి ఎనుబదినాల్గు లక్షల జీవులును
పొందుగా సీవిచ్చి పోషించినావు
ఆరీతి పోషించు అమ్మ భూదేవి
తల్లి నా గర్భంబు జగతి కర్పిస్తి"
ఆరూఢి భూదేవిని అమ్మ ప్రార్థించె
పొందుగా తాంబూళము భూమిపై నుంచె

## గుండము నిర్మాణము

అటువెనుక వుప్పర్ల నందరి బిలిచి
మగువ తా వేంచేసె తన మందిరముకు
బాగుమీరగ కోటభూపాల చంద్రుడు
నాగలోక గుణ్ణాలు నదులు త్రవ్వించి
నందుల నిలిపెను నాల్గు మూలలను
శోభనాలు గుణ్ణాలు సొంప లేరుపరచి
గండభేరుండ మొగసాల గ్రక్కున ఇప్పించె
ఘనమైన బారుపట్టెలు తీసిరి
అండెమ్మొండెములుగా ఖండించి రంత
పొందుగా గుణ్ణాన పరిపించె రాజు
గుగ్గిలపు తరువులు కురుచందనాలు
తగినట్టి గుణ్ణాన దాపించి రంత
సంపంగి నూనెల చమురు బిందెలును
చంపుడు కట్టమీద చాలగా దించిరి
వణిత గుణ్ణముతిరుగార వట్టివేళ్ళ తడికెల
ఎన్నంగ పన్నించె యదువంశజుండు
ఎలమి బ్రాహ్మణులును ఎలమి పురోహితులు
అగ్నిహోత్రము తెచ్చి అటు వుంచి రంత
గుణ్ణాన పనులన్ని గొబ్బునగా తీర్చిరి
శీఘ్రంబె శృంగార్పతోట కేతెంచిరి

గోదానములు బ్రాహ్మలకు గొబ్బున
యిచ్చిరి
కరుణతో తన విభుని బ్రాకుల
నడుమను
పరగంగ వల్లవుల పెద్దభూపతిని
స్థిరముగా గుణ్ణాన సంధించి రావేళ
పేరుగల బ్రాకులు పేర్చి రామీద
నిజరూపమున నిల్చి నీలవర్ణుండు
దాహాగ్ని తగిలించె తండ్రి
తలగడను
పెళపెళ గుణ్ణములో పేలె
కనుగులును
తళతళ మంటలు ధరగప్పె నపుడు
కనుగులలో పెద్దన్న కలగాలి సమిసె
కనులు బాష్పంబులు కనుగొని బ్రాల
తనయుడు ఆవులన్న తల్లికడకు
వచ్చెను
అతివశిరోమణి ఆతివ పెద్దమ్మ
అమ్మరో గుణ్ణమ్ము ఆయత్తపడెను
అంతట పెద్దమ్మ అరుషంబు నొంది
"సంతోష మాయెను చక్కని
తనయ"
అనుచు దాదుల బిలిచి అతివ తా
బలికె
పయనము చేసి అప్పలార పంపరే
నన్ను.
నలినాక్షులు సంపంగినూనె తా
దెచ్చిరి
కాంతకు శిరసంటి కడు జలక
మార్చిరి
దేహంబు తడిపి తిలకంబు తీర్చిరి
పసగల కస్తూరి పైనిండ జల్లిరి
పొసగ జాజులదండ పొందుగా
గట్టిరి
నిలువుటద్దము దెచ్చి నెలతకు పట్టిరి
సలలితంబై నట్టి రత్న హారములు
పేరుగల ముత్యాల పేరులు వేసిరి
నారీమణికి సొమ్ములు అలంకరించిరి
కాంతకు కన్నుల కాటుక. దిద్దిరి
పట్టుచీరెలు కట్టి పయనమై వచ్చిరి
చుట్టాల సురభియై సుందరి వచ్చెను
శ్రీ మహాలక్ష్మి అనే తేజీని ఎక్కెను
పచ్చబద్దలవారు పరగ వెయ్యిన్నూరు
దొరలును మంత్రులు తొలుగు
తొలుగు అనుచు
పంచమా వాయిద్యములు మించి
బ్రోవంగ
కల్యాణము దేవగిరి కనకరేపల్లె
ముయ్యేడు వీథులు మెరవణి తిరిగి
కడువేగ వచ్చెను కాంత పెద్దమ్మ
పూచిన సంపెంగ వృక్షములక్రింద
రఘువీర తమకము రమణి పనించె

ఆ పీర తమకమున అమ్మ కొలువాయె
తమకముపై ఎక్కెను తరుణి
పెద్దమ్మ
తన బంధువులచేత తరళాక్షి యపుడు
తరళాక్షి కుంకుమ తగ పంచిపెట్టె
కరుణతో వాయిద్యములవారిని పిలిచి
మేటి విద్యలవారు మెరువణితోను
కోటాను కోటులు కొలువు చేయంగ
వారడిగిన వస్తువులు వాహనము లిచ్చె
దివ్యరత్న తమకము దిగెను పెద్దమ్మ
పుణ్యపు నీరాడి పూచిన బూరుగక్రింద
ఇంపుగా పాపను ఎదయందు జేర్చి
వుదిరిపడి పాపన్న వుగో యని వీడ్చె
అదిరిపడి ఏడ్చేటి అబ్బరపు పట్టిని
వూపుచు పెద్దమ్మ వూరకుండు మనెను

## పెద్దమ్మ బిడ్డలను చూచుకొని దుఃఖించుట

"భూనాథ పుత్రికా! పాప నూకమ్మ!
కుచములు కావలెనా చక్కని తల్లి!"
చనుమొనలు కుడుపుచు "చక్కనితల్లి
పట్టి కుడువు పాలు పాపన్న నీవు
చయ్యన బుజ్జగించంగ కుచముల పాలు
ఆకలి కాదటే పాపన్న! అలసటచేత
చేదెరుగని కూతురా! చేదటే పాలు
పిరికి బారకే కూతురా! పిక్కటిల్లెను
పాలు
తనివిదీర కుడువు తల్లిరో నీవు
కన్నులు పొంగగా ఏడ్చేవు నీవు
కడసారి మాటే కూతురా! కన్నతల్లిని
నీకు
ఎడమాయెను కూతురా ఏల ఏడ్చెదవు
అలిగిచివచ్చే కూతురా నామీద నీవు
నాతల్లి ఏడ్వకే నా ముద్దుపట్టి
పాపపు బ్రహ్మ వ్రాసె పల్వరించ
కమ్మ
పషిణి కంకణాలు నీకు బాలపాపన్న
ఏనాళ్ల పాపన్న ఏం పొగిలేవు
రవిరేక కురులు రమణిరో నీకు
సారెకు తలయంటి జలక మార్చగను
పోరాడి పోషింప ఏ పొలతులున్నారు!
అమ్మ నీ ఆకల అది నీవు ఎరుగవు
రమ్మని చన్నియ్య ఏ రమణు
లున్నారు!
చక్కని నా తల్లి సఖియ పాపన్న
ఎర్రంగ కందేను నీ వళ్లు వీడ్వకో
యమ్మ

కటకటా ఏడ్వంగ వూరడింప ఏ
కాంత లున్నారు?
తల్లిలేని బిడ్డవని లక్ష్యపడకుండ
ఆదరించి ఎత్తుకొనే ఏ అతివ లున్నారు?
మారామున పోరుపెట్టి యల్లరించగను
మచ్చిక చేసి ఎత్తుకొనే ఏ మగువ
లున్నారు?
తండ్రిలేని బిడ్డవని దగ్గరకు తీసి
దయలోను పోషింప ఏ తరుణు
లున్నారు?
నీ చిన్నిముఖమును నా చిన్ని కూతురా
వాడకుండ పోషింప ఏ పనితలున్నారు?
ఎవ్వరకు వప్పగింతును? వీమందు
విధిని?
ఎవరు నిన్ను చేరదీసి ఎపరు పెంచేరు?
తగనొప్ప నా గర్భాన పుట్టినందులకు
తల్లి కరువాయెనే చక్కని కూతురా!
మిక్కిలి భోగంబున పుట్టి మిగుల
తేజంబు గలిగి
తరుణి నీకింతలోనే తండ్రి కరువాయె!
తల్లిలేని బిడ్డలై దైవమా యనుచు
అలర ముత్యములవంటి అమ్మ నీ
కన్నులు
కన్ను లంటకుండ కాటుక మీకు
సన్నముగ దిద్దేటి సఖియ లున్నార?
శిపుడింత చేసెను చింతింప వలదు
తరవాత చన్నిచ్చిరా గారవించె
కట్టుకి దైవంబు మీ గారవము చెరచి
పుట్టిపుట్టక రల్లి మీకు కరువాయె"
భ్రమరపది కూతురుకు చన్నీయగాను
ఏడేండ్ల బాలరాజు ఆలించి వినెను
కటకటా యని రాజు కన్నీరు బెట్టె
త్రాహిపాము హనవరె రాజు తల్లడ
పడెను
అడిలేటి సుతుని తన అక్కున జేర్చెను
ఏడ్చేటి సుతుని ఎత్తుకొనె తల్లి
చెక్కిలి ముద్దులాడె చక్కని తనయుని
తొడలపై నుంచుకొని సుదతి యిట్ల
నియె:
"వినవోయి కాటమరాజు! నలనన్న!
ఆడవారికి చెల్లు ఆందోళపడను
మొగరాజువు నీవు ముఖము వాడ్వనేల?
కంచంత బలగము కన్నవారుండగా
కొండంత బలగము అన్నదమ్ము
లుండగా
ఏల కోటలున్నవి ఎక్క అశ్వా
లున్నవి
ఏడేడు కోటలు ఏలి బ్రతికేవు
పట్నపురాజు కొమారుడవు భావ్యంబు
గాదు"
ఆ మాట విని రాజు ఆవుర్న అడిలెను
"అమ్మరో వినవమ్మ అతివ పెద్దమ్మ!

ఏనాళ్ళ పాపను వడి బాలగిన్నె
గాలించుకో వో వమ్మ కన్నతల్లి నీవు
ఏడేండ్ల బాలరాజును వెంటబెట్టు
కోవమ్మ
వర్ణపు డేగవలె గుణ్ణాన వరగవే మా
కన్నతల్లి ;
తల్లీ ముడు ప్రాణాలు తగులబడి
కాలగా
కల్యాణము వారు కన్నుల చూడగా
గుప్పున గుణ్ణాన వేయవే తల్లీ ;
అమ్మా నీగుణ్ణాన మేమడిగితే మంచిది
తండ్రి లేకుంటేను తల్లి వుండవలెను
తల్లి లేకుంటేను తండ్రి వుండవలెను
తల్లితండ్రులు లేని తనయు లిద్దరము
ఎట్లు బ్రతికేము మేము ఎవరు లేకుండ
ఏడేండ్ల బాలరాజును ఎట్లా గన్నా
బ్రతికేను గాని
ఏనాళ్ళ పాపను ఎవరు సాదేరు ?
అర్ధరాత్రికాడ నా చెల్లెలు కోరి లేచి
అమ్మా యని పిలిచిన ఏమనిపల్కుదును;

నిద్రపోయి లేచి పాలు అడిగితేను
తరుణిరో ఏ యింటి దాదిని పిల్తును
ఎవరిని పిల్తునే ఓ మంచితల్లి?"
ఆ మాట విని తల్లి అక్కున నవ్వె
"రావోయి కొమార రాజ నలనన్న
ఆకొని చెల్లెలు అమ్మా యని పిలిచిన
అరమర లేక పలుకు అబ్బరపు
కొడుక
అయ్యా అని పిల్చినా పల్కు నా
తండ్రి ;
అమ్మా పాలు అని అడిగినగాని
చన్నియ్య మారాచ సతియ లున్నారు
అమ్మవై నా నీవే అయ్యవై నా నీవే
అన్నవైనా నీవే అబ్బరపు కొడుక ;
అబ్బరముగా పెంచు అబ్బరపు
చెల్లెలను"
తల్లి మాటలు విని తాను దుఃఖించె
ఉయ్యాల తొట్టిలో వుంచెను పాపను
మారాచ మగువల పిలిచె మన్నినిదేవి

## పెద్దమ్మ తన బిడ్డలను పెందోట ముద్దమ్మ కప్పగించుట

మారాచ అప్పలారు మా యమ్మలారు పిచ్చుకుళ్ల మాదేవి పిసికిళ్ళ
పెందోట ముద్దమ్మ ; పెద్ద గంధావతి ; లక్షువమ్మ ;
చుక్కి సురదేవి ; అక్క కూర్మి లక్షువమ్మ ; కొమ్మలార
వల్లభురాల ; వినుడి;

నాసంపద లిచ్చెను ముద్దప్ప : సకల
భాగ్యము లిచ్చెను
అర్ధప్రాణము ఇచ్చేను అందుకోరమ్మ :
పట్టుపోగులు ఇచ్చేను పుచ్చుకోరమ్మ :
పెట్టెలు బంగారు పట్టుచీరెలును
పట్నపురాజు కొడుకును ఇచ్చేను
పుచ్చుకోరమ్మ :
రాచబాలల నిచ్చేను రక్షించుకోర
కుల ముద్ధరించను కొడుకు నిచ్చేను
గోత్రాలు పాడను కొమా రై నిచ్చేను
ఎవరులేని బాలలని ఎగ్గుసేయకుడీ
పోతపాలు పోస్తా పోరేరు మీరు
దూదిపాలు పోస్తా దూరేరు మీరు
ఈ బాలలు దొడ్డవారే వో పణతులారా :
శుక్రాచార్యునికి మునిమనుమలు వీరు
సూర్యవంశము గల యాదవ రాజులు
చుక్కబొట్టు పెట్టరు సూర్యునకు
మ్రొక్కరు
యయాతిసంతతి యాదవ రాజులు
వీరి అయ్యలు ఏలిందే అమరావతి
పట్నం
తాతలు ఏలిందే ద్వారావతి పట్నం
పెద్దలు ఏలిందే పెదగవిలి పట్నం
పిన్నలు ఏలిందే పినగవిలి పట్నం
ఏడు వల్లకాపురాలు మా మామ
బలరాజు ఏలెను
ఏడు తరములు కాదాచి ఎలమంచి
పట్నము
పన్నెండు తరములు కాదాచి
పంపాది పట్నము
బలరాజు కొమారులు వారు
ఏగురన్నదమ్ములు
అంచరికన్నా పెద్దవాడు మా బావ
సింహాద్రిరాజు
అతని దచుపమ్ముడు నా
ప్రాణేశ్వరుడమ్మ
వారికన్నా చక్కనివారు
ముగ్గురూను
యదునూకరాజు నలనూకరాజు
బొద్దుల కడియాల పోలు
రాజేంద్రుడు
నా చిన్నమరుదులు వారన్నదమ్ములు
ఆయిదుగురు తోడబుట్టింది అక్క
కొమరక్క
కొమరక్క ఆడిన మాటలు మాకు
కొంగుముళ్ళాయె
తన చెల్లెలు సిరిదేవి యాడిన
మాటలు
మాకు తారాణి మాయెనే వో
తరుణులారా :
అధిక దుఃఖాన మా బావ
సింహాద్రిరాజు

తమ్ముఁజ్ఞి కౌగిలించి మహా
తల్లడించెను
నా చిన్న మరుదులు నవ
నీలవర్ణులు
అన్నపాదములు పట్టుక అలమరిగి
రమ్మ
తన తోడుకోడండ్లు మహా
తల్లడిల్లిరమ్మ
పంపాద్రి పట్నమంతా కాకిళోక
మాయె
సంతానముకొరకు జన్మభూములు
విడిచి
నేను ఎవరిమాట వినక వస్తినే
వో యప్పలార
కల్యాణము వచ్చినదాకా కూడ
భ్రతికితిమి
కంటిని పాపలను కడుపార నేను
పుట్టెను పాప, భూపతిని కోలుపోతిని
కొంచకోల్పోతి తన కొమ్మ
చేనుగను
అన్నదమ్ములు గల రాజును తెచ్చి
హత్య కట్టుకొంటిని
బావమరుదులు గల రాజును తెచ్చి
పాపము కట్టుకొంటిని
దామసాని వారింట దైత్యనై
పుట్టితిని
ఆవులవారి యింట యమురాల
నైతిని

దామసాని పోతన్న తన
తోడపుట్టినవాడు
దూరమాయె పంపాద్రి దుఃఖమాయె
కల్యాణము
ఎవరిని దూరుదును ఏమందు
విధిని
బాలల పెంచరే వో భామలార :''
ఎనభై వేలమంది యాదవ స్త్రీలు
తన ఇరుప్రక్కల తమకము లెక్కిరి
ముద్దు కాటమరాజును రెట్ట పట్టుకొని
దాదుల చేతి పాపను తా నెత్తుకొని
ఏనాళ్ళ పాపను ఎదమున జేర్చుక
'నారీమణి నిచ్చేను నలినాక్షులార
బాలకు కర్తలెవరు పాప నిచ్చేను
వల్లవుల కొడుకు వలరాజుమనమని
కాటమరాజు నిచ్చేను వో కాంతలార :
పాయక నే కన్నపాప నూకమ్మను
రాచబాల నిచ్చేను రక్షించుకోరె
పట్టభద్రుడి కొడుకు బాలరాజు
నిచ్చేను
పుట్టుభోగుల నిచ్చేను పుచ్చుకోరమ్మ
చందమామవంటి చక్కని కొడుకును
ఇందుముఖులార : ఈడేర్చుకోరె :
కడముద్దు నాబాల కాటమరాజు
నడుపుకోరే తల్లి నామారుగాను
కాంతసోమేశ్వరుడు కాటమరాజు
వరపుత్రకుండు నా వల్లవులకొడుకు
సూర్యుని ఇచ్చేను ఓ సుదతులార :

కోటి అర్థము గోకులము ఇచ్చేను
పట్నపురాజు కొమార్తైను పాప
నిచ్చెదను
పెట్టెల బంగారు పట్టువస్త్రములు
అష్టైశ్వర్య సంపన్నుడైన బాలుని
కని పెంచరే రవితేజ రాజు నిచ్చెదను
భూతేశు నిచ్చేను పుచ్చుకోరమ్మ :
ధర్మ భూషణుడైన రాజేంద్ర
సుతుని
కొమ్మలార ఇచ్చేను కులదీప మునుని"
తమకముపైనుండి తల్లి యిట్లరగాను
అమరంగ వినిరి యాదవులంతా
వెన్నముద్దవారు వెన్ననివారు
పున్నపు వెన్నెలవారు పుల్లావులవారు
చెన్న కృష్ణనివారు చెన్ననివారు
పొన్న పువ్వులవారు బోయినవారు
జన్న ఆవులవారు జగ్గమువారు
పన్నగేంద్రునివారు పయ్యావులవారు
పొన్న బోయినవారు పూజారివారు
కన్ని బోయినవారు కపిలావులవారు
దామసానివారు ఈశ్వరవారు
రామభద్రునివారు రాచావులవారు
గంగి ఆవులవారు గాలమువారు
కొమణాలవారును గోవిందుని వారు
సంగమేశ్వరునివారు సర్వూవులవారు
గోవిందునివారు గొడ్డటివారు
రవితేజునివారు రాముబోయినవారు
దండిబోయినవారు గుండిబోయినవారు
గురుమూర్తివారు కొర్లపాకవారు
మచ్చనావులవారు అచ్యుతునివారు
పంబయిండ్లవారు భాగీర్తివారు
ఇంద్రునివారు కుబేంద్రునివారు
పంచయిండ్లవారు పశుపతివారు
లక్ష కంపటము వచ్చి ఆ రమణికి
మ్రొక్కిరి
"ఎలమంచి పెద్దమ్మ ఏల ఆడితివి :
కులముచారము గలిగి గోత్రము గలిగి
చాలినంత అర్థము సంపదలు గలిగి
ఆదరించను నీకు అన్నలు గలిగి
దాదులు గలిగి దాయాదులు గలిగి
నీపాల వారు నిండేగురము గలిగి
ఆవుల మందలు గలిగి మేమంచరము
గలిగి
సీమ భూములు గలిగి సేనలు గలిగి
అమ్మ మారాచవారికి బాలల
పప్పగించేవ :
వకరాజు కుంభిళ్ళమీద వరిగితే నేమి
కాటమరాజు పాపమ్మ అధిపతులు
మాకు
రాజును పెంచేము రమణిరో మేము
భుజబలభీముని భూము లేలింతుము

తండ్రిబలగమున కలుపుదుము
తరుణిరో మేము''
కొండంత బలగములో గోపాల్కు-
లనిరి
అందరి మాటలను ఆలించి వినెను
నందుల పెద్దమ్మ నాతి యిట్లనియె :
''దేవగిరి కల్యాణము తెస్తి నందరిని
గాంభీర్యశాలి కల్లిలో వారిగెను
అందరిని కోరుబెట్టె అవనీశ్వరుండు
అమ్మలార : బాలల ఎవ్వరు
ఆదరించేరు ?
గొబ్బున అడిలిరి గోపకాంతలంత
బాలలు మీరు గోపాలకులార
కల్యాణపువారు గంగురాజు ముద్దమ్మ
అనువేగమున ఈడేర్చి పెంచేరు మిమ్ము
చేడెలార : నామాట ఈ క్షణమున
వినరె''
ఎంతలేదనక యాదవ స్త్రీలకు
సంతోషముగ తల్లి మనవిగా చెప్పెను
అంతట కల్యాణపువారు అధిగొని
వచ్చిరి
తమకము తిరుగువారు తమరంత
వచ్చిరి
పెండోట ముద్దమ్మ పేర్కొ-ని పిలిచెను
''ఎలమంచి పెద్దమ్మా : బాలల
ఆదరించేము
భూదేవి సాక్షిగా పుత్రులను పెంచేము
భక్తితో కాటమరాజుని ఎత్తుకొని
యెదము
అమ్మా : బాలల నిమ్మని హస్తాలు
వొగ్గిలి
ఏమి అనుమానము ఎలమంచి
పెద్దమ్మ :
నీ గర్భము వకటి కాదు మా గర్భము
వకటి కాదు
ముద్దమ్మ కొమారుడు రాఘవన్న కల్ల
పెద్దమ్మా నా కొమారుడు కాటమరాజు
నిజము
బాలపెంచి కల్ల పాపన్న నిజము
ఏకచక్రముగా భూమి ఏలింతుమమ్మ:''
ఆ మాట విని పెద్దమ్మ అపు డిట్ల
గనెను

## బిడ్డలను భక్తిరన్న కప్పగించుమని పెద్దమ్మ చెప్పుట

''తండ్రివై పువారు జంగమై వత్తురు
తల్లివై పువారు దాసరై వత్తురు
తాను కల్యాణము కదళి వచ్చేటినాడు
తన మరిది కొమారుడు తగు భక్తి
రన్న
చిన్నవాడై వుండెనే వో చేడెలార :

భూములు చెల్లించు పుణ్యమూర్తి అతడు
రాజ్యము నేలించు దేవజంగ మతడు
తాను వచ్చి, వేడి, గుర్తెరిగి వకవేళ కాడ
వచ్చి బాలల యిమ్మని పట్టి అడిగితేను
వారి బాలల వారికి యివ్వరే వో యక్కలారు:"
ఆ మాటకు ముద్దమ్మ ఆడె నొక మాట
"ఏమి మాటాడితివి ఎలమంచి పెద్దమ్మ:
ఈ కళ్యాణపు పట్టణము లింగపీడమ్మ
ఎర్రబొంత జంగాలు దెయ్యిలక్ష వెయ్యివేలు
యోగులు భోగులు యతీశ్వరులును
మఠపు సన్యాసులు మహాత్ములున్నారు
అరికాళ్లకు నరాలు గల అయ్యలున్నారు
అందులో వక జంగము మాయవేషము దాల్చి
బాలల యిమ్మని పట్టి అడిగితేను
ఏలాగు యిత్తుము ఎట్లు చెప్పితివి"
ఆ మాట వింటూనే పెద్దమాదేవులు
"అటువలె గాదమ్మ వో యప్పలార:
అతడు నా మరిదికొమారు డయితేను
భక్తు డయితేను పలికించును సాక్షులు
ఏమని సాక్షులు పలికించేను ఎలమంచి పెద్దమ్మ
ఆరిపోయిన గుణ్ణము అగ్గి రవళించు
మద్దులు మారేళ్లు మరి సాక్షులు పలికించు
పొగలోను నిలిచి నేను పోలిక చూపేను
కలుపొన్న పూసి కలుకోడి కూసేను
కలునంది డాకాలు దువ్వి ఖణేల్న రంకె వేసేను
వారి బాలల వారికి యివ్వరే వో యప్పలార:
అనుచు ముద్దమ్మకు చెప్పి వప్పగించె
తనచేతి బాలల, తమకంపు మీదను

## పెద్దమ్మ గుండమున దుముకుట

కుంకుమ వసంతము కొల్లలుగాను
కుడిచెయ్యిలోనుగా గుణ్ణమ్ము చుట్టు
వలంపూరి తిరిగి వచ్చెను వేగ
చంపుడు కట్టనెక్కి సభవార్ని చూచె
చేరి చూచి ప్రజలకు చెయ్యెత్తి మొక్కి
అందముగా నిమ్మపండ్లు అగ్నికర్పించె

గుప్పున గుణ్ణాన దుమికె పెద్దమ్మ
వర్ణపు డేగవలె వాలె గుణ్ణాన
కణ కణ మండేటి కనుగులలోను
నిగ నిగ పెద్దమ్మ నిలువంగ చూచి
కన్నీరు తెచ్చెను కాటమరాజు
అమ్మా! అమ్మా! అని అడలంగసాగె
వోయమ్మా! అని రాజువల పొర్యసాగె
పెద్దమ్మా! యని తల్లిని పేరుపిలిచె
ముమ్మారు పలికెను ముద్దుల
కొడుకుతో
చమురు కుండలు చేయించె తల్లి
గుణ్ణాన
పడవేసినప్పుడే భగ్గున మండెను
తల్లి దండ్రులు చెల్లిరి తమదిక్కు
పోయె
కట కటా యని అడిలె కాటమరాజు
కుల కోటి బాంధవులు కూడిరి చుట్టాలు
తామరాకుల మీద నీళ్లవలె తల్ల
డించగను
కాటమరాజు అడలంగ గంగురాజు
చూచెను
వద్దు అని కాటమరాజును ఎత్తు
కొనెనపుడు
చెక్కిళ్లు నొక్కి చేరి ముద్దులాడెను
బుద్ధులు చెప్పి బుజ్జగించె రాజును
ముద్దమ్మ తా వచ్చి ముద్దాడె నపుడు
చక్కని కొడుకును చయ్యన ఎత్తు
కొనెను
మరి వేగ వచ్చెను మందిరమునకు
మరునాడు కాటభూమండలేశ్వరుడు
గంగమైలావుల పాలకడవలు తెప్పించె
తల్లిగుండముమీద పోయించి అగ్ని
చల్లార్చె
గుణ్ణములో వున్న గురుకోళ్లు చల్లార్చి
గోవులదానము భూసురాదుల కిచ్చెను
షోడశ దానములు సొరిది నిప్పించె
జంగానికి అన్నం లింగానికి వస్త్రం
యిప్పించె
కులకోటి బాంధవులు కూడి భోంచేసిరి
ప్రియముతో ముద్దుమ్మను పెంచు
కొమ్మనుచు
అప్పుడు బాలలను అప్పగించిరి వారు
నాలుగువేల వల్లవులు ఏడువేల
తిరుమందులు
పన్నెండువేల మాణాన భాంధవు లెల్ల
వప్పగించిరి మాచాచవారి ముద్దమ్మకు
తమకముపైనుండి తరుణి తా లేచె
బంగారు జలపూత పల్లకి ఎక్కి
పంచమా వాయిద్యములు బలువడి
మ్రోయంగ
నందుల చెరువుకు నాతియు కదిలె
పుణ్యపు నీరాడి పూబంతు లంది

పట్టుచీర విడిచి పనుపుచీర కట్టి
నాతికి సొంపైన నవరత్న
భూషణములు
పేరుగల ముత్యాల పేరులు వేసె
నవరత్న భూషణములు నడుమున
వడ్డాణము
అందముగా మేనున అలంకరించెను
కాంతకు కనులకు కాటుక తీర్చిరి
నిలువుటద్దము తెచ్చి నెలతకు పట్టిరి
నిలువుటద్దములోను
నెలతచక్కదనము
కరుకుమేఘమున పుట్టిన మెరుపువలె
నుండెను
ఆశ్చర్యపడి చూచె అద్దములో నపుడు
పనుపుచీరె గట్టి పయనమై పచ్చె
ఇనుకయిల్లు కట్టి పనుపుగౌరిని నిల్పి
చేటలు గౌరికి చెల్లుగా నోమెను

ఎర్రబద్ద చేటలు వెయ్యివేలు నోమెను
పచ్చబద్ద చేటలు పదివేలు నోమెను
నల్లబద్ద చేటలు నమ్మారు నోమెను
దామసాని పోతన్న యిచ్చిన
ఏడువాదల సొమ్ములు
బ్రాహ్మణస్త్రీలకు పంచిపెట్టి తల్లి
వరహాలు మూడలు వస్త్రాలు దెచ్చి
బ్రాహ్మలకు భట్లకు పరగ
వైష్ణవులకు
భూదానములు ఇచ్చెను భూనాథు దేవి
పనుపు కుంకుమలును పంచి
పెట్టించి
కుంకుమ వసంతము కొల్లలాడించె
వేగమే ఏడుదుంకు పేంచేసి రపుడు
అతి గారవంబున అన్నచెల్లెండ్లు
పెందోటి ముద్దమ్మ సగరును
పెరుగుచునుండిరి,

## ఫలశ్రుతి

ఎలమితో ఈ కథ విన్నవారలకు
బ్రాసి చదివిన యట్టి వారలకెల్ల
భాగీరథి యిచ్చును భాగ్య భోగ్యములు
ఈశ్వరుడు ఇచ్చును ఇహపరములాను
కొడుకులు కోడండ్లు కొమరొప్ప గలిగి
ధనము ధాన్యములును తగనొప్పగలుగు
వొప్పులు తప్పులు వొనరంగ దిద్దరే
బుద్ధిమంతులై న వో పెద్దలార !

—:o:—

# పోలురాజు కథ

## ఇష్టదేవతా ప్రార్థన

శ్రీలంబ ఉదర శ్రీశితికంఠ తనయ
ఫాలంబు జేర్తు మీ పాదంబులాన
శ్రీ భవానీసుతు చిత్తాన తలచి
దేశాదినుతు మహాదేవ సుతుండు
నాగజుండెమువాని నాగభూషణుని
నాగబంధము బొజ్జ నమరినవాని
శశిధరపుత్రుని శశివర్ణు దలచి
ప్రసన్ననికి మ్రొక్కి ప్రస్తుతి జేసి
వాసిగ మూషిక వాహను మదిని
బేసికన్నులవాని పెద్దసుతు దలచి,
మదన సంహారు సుత మదగజవదను
మదిని నెమ్మది దలతు

మూరుటమూర్తి

భక్తపయోనిధి భక్తి సేవింతు
వ్యక్తంబు యుక్తంబు అడిగెద వేడి
కర్ణామృతమైన కర్ణచామరున
నిర్ణయించియు వేడ నే నెంతవాడ
ఏకదంతుని మదిని వినయంగా వేడి
నాకు ఇమ్మయి వుండ నాకిన్వ వాక్కు

మూపు జంధ్యమువాని ప్రాపు దా
మనుచు
కాపాడు విద్యల గణపతి దలచి
చతురు వేదంబులు చతురుముఖముల
చతురత బలికిన చెలువుని సతివి
రమ్ము శారద ! వరమిమ్ము
మాకిపుడు !
బ్రహ్మపుక్కిట కొమ్మ ! పణతి
మాయమ్మ !
వినయమున శాంభవి ! విద్యావిశాంబ !
వొనరంగ శశిబింబ ! వో శారదాంబ !
నాకు గలిగిన కృతి నరుద ఈ
స్తుతియు
సఖియరో ! యీ కీర్తి ! సమకూర్చు
ఖ్యాతి !
అసురుల నణచిన హరు జటలింగ
వెస పాప మణచంగ వేడితి గంగ
వేద విద్వాంసుల ఆదిమ కవులు
పాద పద్మములకు భక్తితో మ్రొక్కి

## కవి పేరు, నివాసము

వింతగా చౌషష్టి విద్యల నెలవు
పంతమౌ యా కాంతపల్లె లోపలను
కొనసాగు కన్యసిరుల గోత్ర
పావనుడ
గొనకొని కనకబండి కొండప్ప
సుతుడు
నెట్టింప ఘట్టయ్య నేర్చిన కొలది
తేటతెల్లముగను తెలిపి చెప్పెదను
పాలింప ధర్మజుడు భక్తి రాఘవుడు
కళలందు మన్మథుడు కలిమి
కుబేరుడు
గోపాల కృష్ణుండు గోగణంబులకు
ఆ పోలురాజు కథ ఆలించి వినుడ :

## పోలురాజు పంపాద్రినుండి శ్రీరంగమునకు బయలుదేరుట

ఎలమంచి పంపాద్రి ఏలిన ఘనుడు
వలరాజు వల్లమ్మ వరకుమారుండు
అగ్రజన్ములమీద అతిభక్తి కలిగి
ఉగ్రంబు రిపులపై నుంచిన రాజు
జడముడి గలిగిన జంగాలమీద
వొడియలపై దయ వుంచిన రాజు
కోటి కవిలావుల గూడిన రాజు
పాటించి శివపూజ పరుడగు రాజు
అత్తిలవలె నుండు అన్నల రాజు
మత్తేభముల వంటి మరుదుల రాజు
వహిమీర పాళ్లను వనర పంచుకొని
రహి పంచఖండముల్ రాజు లేర్పడిరి
దక్షిణ శ్రీరంగము తర్లె పోలాజు
అక్షీణ పశువులు యాదవ ఘనులు
కాపురా లర్థపీటి కడ గట్టు నిలిపి
అర్థ పీట దొనకొండ అందరి నుంచి
రాజవై అయితమరాజ నీ వేలు'
ప్రధానునిగా ధర్మపాలన గలుగ
వుత్తమరాజును పోలురాజుంచి
గోపకాంతల రాచకూతుళ్ళ నపుడు
అర్థపీట దొనకొండ నమరంగ నుంచి
ఆరువేల వల్లవులు యాదవ వరులు
ఆరువేల తిరుమందులు అసహాయశూరులు
ఎన్నగల కంపటము వెంట పెట్టుకొని

భూమి ప్రదక్షిణము పోలురాజపుడు
అనువంద పశువులు అతిశూరులు వేగ
పల్లికొండ శ్రీరంగపట్నాని కొచ్చి
సకల సంపదలును సన్నాహములతో
ఒక్కరొక్కరు దిగి రుభయ సార్మ్వా
ములు
దండైన గుడహార్లు తరచుగా నెత్తె
వల్లపుల గుడార్లు వాడ లేర్చరచి
సరివారి గుడహార్లు సరస నెత్తించె
కావి గుడా ర్లిందుకాంతి గుడార్లు
దేవత గుడహార్లు తిరుమందు లెత్తె
భూచక్ర గుడహార్లు పొలుపు మీరగను
రాచగురువు పల్లికొండ రఘుపతి కెత్తె
నెన్నముద్దల పట్టు వెల్ల గుడార్లు
మన్నిడు రుద్రాక్షమల్లు వేత్తించె
గొడసరాదు గుడార్లు గోపుర గుడార్లు
వేడ్కతో భద్రాక్ష వెంగళెత్తించె
చిల్క వన్నె గుడార్లు చిత్ర గుడార్లు
పొలుపొంద కల్లందుల పోల్నేడు ఎత్తె
భద్రాక్ష గుడహార్లు పట్టు గుడార్లు
ముందర ఇంద్రుని మూర్తి ఎత్తించె
నామగిరి గుడార్లు నందిగుడార్లు
కోమల కొమనాల కోనేరు ఎత్తె
పగడపు చాయల పట్టు గుడార్లు
బాగుగా నెత్తె భూమాడి కోనేరు
రుద్రాక్ష గుడహార్లు రూఢి వేర్చరచి

అందముగ ఆవుల అచ్యుతు డెత్తె
శివపూజ గుడహార్లు శంఖు గుడార్లు
రాజితముగ నెత్తె రాజ గుడార్లు
ఎడలేని గుడహార్లు యాదవు లెత్తె
అసురముఖ గుడార్లు అక్షయముగను
పొసగంగ జడధార భూపతెత్తించె
సురిదిగా ఈశ్వరు శూరులు గొలువ
స్థిరముగా ఎత్తిరి చేర్చి గుడార్లు
పస గల్గిన నీలిపట్టు గుడార్లు
మసిలిసిడెత్తించె మహి విలసిల్ల
పైడికుండ గుడారు బారు లేర్పరచి
వెండికుండ గుడారు పీఠు లేర్పరచి
కులగిరులను బోలు గొనపు గుడార్లు
కళలు మించిన యట్టి కంచు గుడార్లు
సంగట నుండగ చంద్ర గుడార్లు
కంపటి లెత్తిరి కావేటి సాటి
పెక్కెము గుడహార్లు శీవిగా వెలుగ
గరుడ పడిగెలును కనక పడిగెలును
మిన్నంటి తూలెడు మీను పెక్కెములు
కొలువు గుడారులు కొలువు పడెగెలును
శ్రీరంగనాథుని శిఖరాల బోలు
పర్వతగూళ్ళకు ప్రతి యెంచవచ్చు
రవి సమీపము కెదురు రాచగుడార్లు
గుడహార్లు ఎత్తించె గోపుదారమల్లు
పోలాజు కొలువులో పొడగాంచి

నిలచి :

"రణవిజయు పోలాజు : రాజాధిరాజు :
గుణసముద్రుడ : ఓ యమ్మ :
పాహిపాహి :
నెలకొల్పిరి గుదార్థ నియోజ్ఞ తగ
పల్లవ తిరుమండపంబులం బైర బైరాడ
గుడహార్ధ ఎత్తి స్తి కొమ్మ లీకుండ"

[illegible] రాజు వుప్పొంగి మీమ్యంబు లిచ్చి
కనకపు మంఘా కట్నంబు లిచ్చి
పడిదాల సర్వాభా బలయులు గొలువ
కొలువుండె పొగడపుష్ప
మయూరుత్రైపు

## పోలురాజు రంగనాథుని దర్శనమునకు వానుపలు సమకూర్చుమనుట

అల్లుండు పల్లికొండ నతిభక్తి బిలచి
పల్లికొండను జూచి ప్రార్థింప దొడగె
"పందుమల రఘుపతి : బంధు
సోదరుడ :
వందనమలివె గోవింద వరమూర్తి :
రంగశాయిని జూడ రఘుపతి ఇపుడు
గంగమైలావుల కపిల యావులను
కానుక బట్టించు కడు వేడ్క తోను
దానములకు పదార్థము లొనగూర్చు"
మని వేడి యడిగిన మామకు నపుడు
గొనకొని యా పల్లికొండ యిట్లనియె
"మామరో : ఓ మామ : మా
యమ్మయన్న :
భూమీశ వలురాజ పుత్రుండ వినుము
రాజువు తలిదండ్రి రక్షకుడ వీవు
తేజమో శ్రీరంగదేవుని జూడ
అడిగిన వేళఫల మూనతిచ్చెదను

చెడుగు చుభము నమ్మ
సిద్ధయోగంబు
పరహారు గడియలు పారిక మీద
అంటు బృహస్పతి అమరియున్నాడు
అనుగుగా వైభవం యాచపుచే
మనము
రంగశాయిని జూడ రాజ లెస్సవును
స్వామిని వేడిన సంతసం బంది
స్వామి యిడు ఇహపర సౌఖ్యంబు
మనకు
ఇపుడు నేవడిగిన యిమ్ముహూర్తంబు
భూపతితో పోరు పుట్టనున్నదిగ
ఈ ప్రొద్దు రేపటి ఎదిరెడి పోరు
ఘనమున్న ధేనువుల చుభము
నొందెడిని
చుభము ధేనువులు రాజు చుడ్డుమో
తుదిను

చోడాని మనకు తా సూడి దలంపు
కడువేగ మనచేతి కట్నాలునందు
పక్షమునను ప్రాణ ప్రద మౌను
మనకు
ఇచ్చట లెస్సవును ఇటమీద మనకు
పరహిత జగడము పైవచ్చు పూని
కారణమున పోరు కలుగును మామ"
అల్లుడు పల్లికొండాడు మాటలకు
వల్లవ పోల్రాజు వడి నవ్వి పలికె:
"అల్లుడ సంతోష మైతేను లెస్స
కయ్యము గల్గితే కల్యాణ మగును
తాతతండ్రులు తొల్లి ధర్మమార్గమున
ఖ్యాతిగ పోట్లాడి కీర్తి కెక్కిరిగ
ఉపకారమున పోరు వుద్ధరించిరిగ
జపతపంబుల ఫలము సమకూరు
మనకు
అందుకు సందేహ మనుమాన మేల ?
విందు భోంచేయుట కేగుదే :"
యనిన
రఘుపతి యా పోలురాజు మాటలకు
"తెగువతో వల్లవ దేవేంద్రభోగ :
అసహాయ శూరుండ : అతిధర్మశాలి :
పౌసగ దయామూర్తి :
పుణ్యవర్తనుడ
ఎసగ నీ కీర్తియు వినువీథి బొందు
పసగల దాయాది పగవెరవు లేని
రసికుండ : చెల్లు నీకు రాజ ఓ మామ :
మరి తిరుమందుల మల్లును బిలచి

## దైవదర్శనమునకు పోలురాజు బయలుదేరుట

స్థిరముగ తమ్ముల చేరంగ బిలచి
రాజు ఆయత్తపడె రంగప్ప నేడ
'సజ్జ గోపాలరాజు సర్వ సేనలును
సకల ముస్తీదులై సర్వ సేనలతొ
చక్కనై రం'డని చాటించె రాము
చాటిన విని సేన సంతోషమంది
కోటాన కోటులు గొప్పైన లేచి
కట్టాయి తంబైరి కలిగిన బలము
పట్టభద్రుని వెంట బహుళమై కొల్వ
పున్నమచంద్రుని బోలిన ఘనుడు
కనకదండె పల్లకి గ్రక్కున నెక్కె
కుచ్చుల రత్నముల్ గూర్చిన యట్టి
పచ్చల పాలకి పల్లికొండెక్కె
కుందన బంగారు కొమరు దీపింప
అందలా లెక్కిరి తిరుమందు లెల్లరును
గోడిగ లెక్కిరి గోపాల బంధులు
కడలేని గుర్రాల కంపటి లెక్కె
రాజుకు ఇరుగడ రాగ సైన్యములు

ధాజాభిజ త్రీలు ప్ర్ర్ంప బిరుమ
నుంచర జయభేరి ప్రోగుము నడుప
పంచముఖ రథుపై బలములు కొలె
దెబ్బదేప్పించోగ ఎబ్బుగ దిరలు
గబులు గంబులు ధ్వ కూపి పేయించి
పేటురుమాళ్ళును వి జాపురములు
పాటించి నడపపుచు పట్టు
గొడుగులును
శంఖువన్నె గొడుగు చంకాల గొడుగు
పంకజనాభునికి పట్ట గొడుగులును
జిల్లుల గడలును జక్ర తేజీలు
చెలువొందు యాదవ శేఖరుడు కదిలె
తెప్ప దర్శనమట్టు పేవుని జూడ
కంపింప భూమెల్ల గ్రమ్ముక నడువ
మేఘంబు రంజిల్లి మెరసిన రీతి
వేగంబె వారిధి వెల్లి విరిసినటు
వల్లవ చంద్రుండు వయ్యన వచ్చి
కనుచూపు మేరను కాల్నడ నడచి
కని రంగనాథుని కనకగోపురము
వలచెయ్యి లోగాను వలపల దిరిగి
మాలిక కంబాల మండపమునను
జముకాణమును బరిచి చదురు ఏర్పరచి
ఇమ్ముగ రాజును నియ్యాల వారు
రాజు తిరుమండల రఘుపతి దాను
భోజుడు కొలువుండె భోరు కల్గంగ
సంబుల కిలిపించి నై వేద్యమునకు
సంబారు సామగ్రి సమకూర్చి రంత
కపిలా నేతుల గర్భగీసుంను
దీపము లొక లక్ష తెరగొప్ప వెలుగ
అర్చన జేయించి యరి ప్రియంబుగను
పీ రంగరము గట్టి ప్రియముతో నొసగి
ఘుమ ఘుమ వాసించు శ్రీగంధ
మలది
రత్న హారంబులు రత్న భూషలును
రత్నాల కిరీటము రయమొప్ప నిడియు
పద్మవాహనునికి ఫలహార మొసగి
పుష్ప జాతులతోను పూజింప సాగె
గంగిమైలావుల కపిల యావులను
రంగేశు కర్పించి రాజు పోలాజు
''జయ జయ శ్రీరంగ జయము
లుప్పొంగ
భయపాప మణచంగ పాదమున గంగ
పచ్చివెన్నలు క్రిందగ సణతి నోమంగ
పాంచాలికిని మానభంగము దొలుగ
ముంగల నిహపర ముక్తి కలుగంగ
కలికి చూపుల నంగ వేటి రంగ
ఆటవేటి కొక చింత అతిప్రాఅనాథ
దాసులకు నీ సేవ దయ రంగశాయి
శరణు శరణు కావు శ్రీరంగశాయి
నిశ్చలముల కొలువ నేర్తునా దేవ
పాపసంహార నిన్ను బ్రహ్మా
ఎరుగడు

అని కొనియాడిరి అల్లుడు మామ :
దినకరు మణి శంఖు తీర్థము లంది
శ్రీతులసి తీర్థము శిరమున నిమిడి
సద్భక్తి సాష్టాంగ దండంబు బెట్టి
వినయమున నంబులకు విడిమాడ లిచ్చి
దేవదేవున కారగింపులు చేసి
గోవుదానంబులు కోరినట్లుగను
బ్రాహ్మణులకును శ్రీవైష్ణవులకును
కామధేనువులను కట్నాలు ఇచ్చి
పల్లికొండయు రాజు పరగ
తిరుమందులు
కొలువుండిరి పొన్నపువు గుడహారుక్రింద
సకల వైభవముల సర్వేశు కృపను
సుకరము పోలాజు సురరాజు బోలి
హరిహర భక్తు డా యాదవ పతియు
యాదవుల్ కొలువంగ నచ్చట నుండ

## చోడాని కావేరి వెట్టిపని విషయమై తన మంత్రులను అడుగుట

అంత నా శ్రీరంగ మనుదినంబునను
ఎంతయు నొప్పుగా నేలెడి రాజు
మూడుకన్నులవాని మూర్తి గలట్టి
చోడాని రాజు తా ఖ్యాతుడై జగతి
ఈడు ఎవ్వరు లేని ఈశ్వరనుతుడు
వేడుక కొలువుండి వెక్కసముగను
"మరి నీతిమంతుడ : మంత్రి
సుమంత :
చేరి వినుము మాట చంద్రశేఖరుడ :
కావేరివెట్టికి కలిగినవారి
చేయించితిని మీరు చెప్పినయట్లు
తెరగొప్ప కప్పన్న బోయలవారు
వెరచియు కావేరివెట్టి చేసిరిగ
ఎరిగి నా కాపటము శంకయు లేక
వీకతో సురలచే వెట్టి గైకొనిన
సొరిదిని ప్రజనెల్ల శోధించి తెచ్చి
శ్రీరంగమున వెట్టి చేయించితిని
ఎదురు మీరిన రాజు లెవ్వరు లేరు
చెదురు గెక్కడ నున్న చెప్పంగ
వలయు
మీకు కానగవచ్చు మిగుల కార్యములు
నాకు కన్పింపరు నాకన్యు" లనుచు
చోడాని పల్కిన సూడు మాటలకు
వడి లేచియు ప్రధానివర్గ మిట్టనిరి :
"విను విను చోడాని : విక్ర
మార్కుండ :
విను విభవదేవేంద్ర : విన్నవించెదము
ఏ బదార్థాల ఏ రాజులైన

అభయార్థులై పెట్టి రరి అర్పణములు ఏనీతి భుసులు మీ యాజ్ఞకు రాంగి
చేరి వెట్టి యొనర్చి సేవకు లై రి గర్వంబు మిసిచియు కడతేరినారు

## మంత్రులు పోలురాజును గురించి చెప్పుట

రాజ ! వినుము పోలురాజు తా పచ్చె కలిమి బలిమి యెంత ! కంపట మెంత !
తేజమెక్కి-డి వాని ధేనువు లెన్ని
సంపద యెంత ! తా సైన్యం ఆలుగుల పాతరై అతడు వున్నాడు
బదెంత అచురు బెదురు లేక యాదవరాజు
కంపింప గుడహార్ల కడగుర్రు లేదు ! పదవితోడుత మన పట్నాని కొచ్చె"

## పోలురాజును పట్టుకొని రమ్మని చోడాని మంత్రులతో చెప్పుట

అన విని చోడాని ఆల్లున నవ్వి చెడ బ్రతికూలిన చెప్పిన వినక
జనపతి మంత్రులకు చెప్పంగ దొడగె తోడుక రండిటకు దొర బంటు
"విను చంద్రశేఖర ! విను అనక
సుమంతుండ ! విడువక కావేరివెట్టి చేయించ"
పోయి యాదవులను పోనిక పట్టి సెలవు విడియమిచ్చి చంద్రశేఖరుని
నాయెదుటకు దెండు నాపేరు చెప్పి వైళమ సుమంతుని వడి వేగ బంపె
ఎందరు ఉండిన ఎందు బోనిక ఆ రాజు పంపిన ఆ సమయమునను
గొదకొని అందర కొనితెండు ఇటకు తురంగముల నెక్కి- త్రుళ్ళుచు వారు
విడియము కాసించి విడువక మీరు పోలురాజు కొలువు పొడగాంచి నిలచి

## మంత్రులు పోలురాజుతో చోడాని ఆజ్ఞచెప్పుట

తేజీలపైనుండి దిగక యిట్లనిరి :
"రాజవు యాదవరాజ! ఇటు వి.ఏము
పుడమిని చోడాని పుత్తెంచె మమ్ము
చోడానివారము సుమంతు నేను
జనపతిమంత్రి నే చంద్రశేఖరుడ
పనిబూని చోడాని పంపెను మమ్ము
అఖిల దేశాధీశ లందరిని దెచ్చి
ఎక్కువ కావేరివెట్టి సేయించె
భూపాలకుని చూచి బూనియు నిపుడు
గోపాలకులు మీరు గొబ్బున లేచి
కత్తలమో దల గట్టిగా కట్టి
నెత్తికి చుట్టలు నేరితట్టలును
పషిణి వెండి చెలికపార గుద్దడ్లు
పట్టుక వేగమె వెట్టికి రండి !"

## పోలురాజు కోపముతో తిరుమందుల మల్లుని చూచుట

అనగను పోలురా జాగ్రుడై మండి
తనమరిది తిరుమందు తప్పక చూచె
తిరుమందుల మల్లు ధీరుడై లేచి
వురువగ్నిని చమురు పోసిన యట్లు
ధృతి సుమంతుని జూచి తెగడుచు
బలికె :
"నీవెరుంగని మాట నీవు ఇచ్చటను
అడిగితి, వివుడేమి అనవలె నిన్ను ?
చోడాని ఎవరు తా చూడకెట్లాడె
వెట్టి సేయుమని నీవెట్లు అడిగితివి
ఎట్టి గర్వము కలిగె వెట్టికి బిలువ
వెరువ కాడిన వారి నేమన వచ్చు
తర్లి పొండీ మీరు లప్పేమి లేదు"
పుల్లభూపతి అడు మాటలు వినియు
చెల్లునా యని పల్కె చంద్రశేఖరుడు
"గుణ మెరుంగని వారికి
గొల్లలుగాక
ఫణి నడుముకు చుట్టు పద్ధతివలెను
మీరియు వెట్టికి మీర రాకుంటె
సొదిరి భూమంతయు సోకు నీకార్య
చోడాని విను నెంతొ సూడును
గలుగు
ఓడక పిలిపించి యొత్తిడి బెట్టు
ఎరుగక మరి కొంత చట్టు ఆడితిరి
ఎరుగకాడిన వారి నేమన రాదు
ఓపిన మాత్రము నొక కొంతసేపు
చూపు కేపు కడతి మందిని జూపి
చేసిన మాత్రము చేసిన మేలు

వాసికి పోయిన వచ్చును బాధ
అపుడు దీర్చవలెను అరులు
బాధించ
ఇపుడు పుట్టిన పోరు ఇందరు
నెరుగ
చల్లార్తుమా మేము సందు లేకుండ
కల్లగాదని నమ్మి కావేరి వెట్టి
ప్రొద్దునొచ్చేమనుడి పోపరె మేము
వొద్దు నాబుద్ధి విను వో పోలురాజ :
మందగొల్లలు అట మరి వెట్టిచేయ
కాదంటె కొట్టును గనుక రండటకు
వొరుసుక కొలువులో వుక్కు-పొడి
రాలు"
మరి విని తిరుమందు మల్లు ఇట్లనియె :
"చెల్లంబొ సుమంత :
చంద్రశేఖరుడ :
వల్ల ఎరుగని మాట వచ్చె నిచ్చోట
పట్టభద్రుని కొల్వు పల్కి-తిరి మీరు
ఇట్టి వెట్టికి బిల్వ నెట్లాయె నోరు
ప్రల్లదా లిచ్చట పలుమరు ఆడ
అట్లనె వారిని అనవలెగాక
వెట్టి చేసే వారు వేరె వున్నారు
వెట్టిచేసే వార్ని వెరపింతుగాక
మానక వెట్టికి మమ్ము రమ్మంచు
అనగను మిమ్ముల నే రాజు పంపె
నీకు వెట్టిని చేయ నేర్తుమా మేము

కాక యిట్లాడంగ గలిగితి రిటుల
చుంత్రులుగను నీచిమార్గంబు లెన్ను
సంతరింపక యెల్ల సర్వజ్ఞతనము
దూరము చూపక దూరు మీకేల
పోరుగా మాట్లాడ పోరు మీకేల
నెంపని అడిగితిరి నేరక మీరు
కుళ్ళుమాటలు బుద్ధి గూడని మాట
చోడాని రాజని సొరిచి నాడితిరి
కడమ వారెంతని కలిమి చూచుకొని
మనుజుడు పరబలిమి మదిని దలపడు
కర మెరింగిన దుష్టకర్మకు వెరచు
రమ్మని పిలువుము రణరంగమునకు
రమ్మనకు వెట్టికి రాము మీకేల :
నేను చెప్పితి బుద్ధి నేర్వరు మీరు
రాననిరని చెప్పు రాజుకు మీరు"
సుమంతుడా మాటకు సురసుర
మండి
"ఏమేమి యంటివి యాదవరాజ
నే వచ్చి చెప్పితే నేర్వరు బుద్ధి
ప్రోవయాడితి రీరు ప్రొక్క-తావేది
కావేటి వెట్టికి కడతేరగలర
అవ్యక్త మాటలు ఆడితి రివుడు
రాజుకు చనువరి రా జంతవాడ
రాజువెనుక ప్రధాన రాజును నేను
పనివడి మారాజు పగ మీకు ఏల :
నిను సిబ్బిందిని ఐంపు మిపుడు రాకుండె

సాటి వారెవ్వరు సరగున రండి
నేటికి కొందరు రేపు కొందరును
చయ్యన సమకూర్చి సాగనంపండి
వెయ్యారు యాదవుల్ వెట్టి యొనర్ప
పంపక మాతోను పంత మాడినను
చంపును ఆవల సరసము చెడును
గంతులు వేసి మీకన్నను ఘనులు
వంతుకు మన్నును వరుస మోసిరిగ
పంతంబు లెంత మీ ప్రజ్ఞలు ఎంత ?
సుంతైన కడముట్ట వింతయు నిజము
తీర్థవాసులరై తిరిగి పోవుటకు
సాదృశ్య మెంతయు సరసులు

అగుట

వచ్చేము మాకేమి యిచ్చేరు అనరు
నొచ్చేరు యిచ్చట పొచ్చెము లేదు
ఎంతని చూతుము యాదవరాజ
బంతిని కట్టని మేషమురీతి
ఇందున దిక్కు మీ కెవ్వరున్నారు
మందెమేళము మాని మనుజుల నిమ్ము
ఇచ్చేవో ? ఇవ్వవో ? ఇవి రెండు

జెప్పు

వచ్చేము జూగేల వక మాట జెప్పు
కలయుగ చోదాని ఘనుడని యెంచ
పోలురాజనుచు పొగిడేవు సారె
పంచ రత్నములను ఎంచిన చోట
పర్వని గాజుపూస మొచ్చు చెప్పేవు
పండు ధాన్యము ఎంచబడునట్టి

చోట

ఎండిన తాలుకంకు నెంచబోయ్యేవు
చోడాని ఘాకన్న సొంది లోకమున
గాడపు రాజులకు కంటిలో నెరసు
అని జెప్పుకొందురు అవని దేశాల
మనుజులు తిరుమందు మల్లిటు

వినుము

గుట్టు చెరుచుకోక వెట్టికి రండి
ఎట్టలు సాగిపోనియ్యను మిమ్ము
కన దిక్కును మీకు కలగదు

ఇచట

గొనకొని మీరెల్ల గొబ్బున లెండి
పాలు దాగిన వెండి పనివేళ రండి
పోలాజ చదురు దిగి పోవలె నిపుడు
గబ్బితనము మాని గొబ్బున లేచి
దబ్బర లాడక తర్లిరండు డంత''
సురసుర ఆ మాట ఘాంతమై చాక
మరి తిరుమందుల మల్లు ఇట్లనియె
"ఓరి సుమంత ! నీ వోరు పదిలముర
పారుపట్టెరుగవు పాలెయకు నోరు
పంతంబు లాడేవు రంతు చేసేవు
రంతు పంతులకు పాలవు నిక

వినుము

భక్తి గల్గిన రాజు పంతంబు ఏల ?
త్తు బట్టిన మాట మానుసుమంత

దూరము చూడవు దొరకు వెరువవు
పొరుగ మాటలు పల్కితి విపుడు
లక్ష కడపటమును లక్ష యాదవులు
లక్ష్యపెట్టరు విను రారు వెట్టికిని
సంద్రము జొచ్చిన సలుగుచెద్దులును
మందిని ద్రొక్కును మరలొక దిక్కు
అశ్వాలు అన యెంత ఐశ్వర్య మెంత
ఈశ్వరు సాక్షిగ వెట్టికి రారు
గోపాలకులు వింటె కొట్టేరు బిమ్మ
చెప్పుము ఈ మాట చంద్రశేఖరుడ
అవులు పొడుచును అవనీశు నెదుట
కావరంబున కన్ను కానకున్నారు
గుఱ్ఱాల దిగకను గుండె బిగువున
వెర్రి మాటలు ఇట్టు లేల ఆడితిరి
వచ్చి చెప్పితిరి మే మొచ్చేది లేదు
వచ్చిన త్రోవను వడిగ వెళ్ళండి
పొమ్మిక సిగ్గును పోగొట్టుకొనక
నెమ్మది తోచినట్లెల్ల అడితిరి"
ఆ మాట తిరుమందు లాడంగ
వినియ
సూమంతు డశ్వాన్ని చురుకుముట్టేసి
చదురు దగ్గర తోలె చంద్రశేఖరుడు
వుదిరుదిరి పడుచును చదురు
దిగ్గనుచు
"చదరంగ మాడకు చరగున లేచి
మందిని తోడ్కొని మావెంట రంపి
వెడగు మాటాడుచు ఏమి ఉన్నావు
చోడాని మారు నే సూమంతు" డనుచు
"మెడబలిమిని జూప మెదల నిచ్చేమ
తొడబలి మెరుగవ దుండగాల్ మాను
అరుపు తెరుపు లెరుగ రడ్డమాటాడ
మరి లేచి నిలువదు మనుజు లెల్లరును
వింజామరల్ వేయకు విడియ
మందియకు
బంజితు గొడుగులు పట్టించుకోకు
ఆడుగు దాటగగనివ్వ నవనీశ్వరుండ
వెడగువు నా రాజు నెరుగవు ఎంత
చెల్లంబు నా మాట చెవిటి కుయ్యాయె
అల్లన నెరుగక అవనీశ్వరుండ
పరుగున రండిపుడు పనికిరా పీడ
కొరివి తోడుత తల గోకినయట్ల
ఎన్నని చెపుదు వివేకము లేదు
నిన్ను గడియసేపు నిలువంగనీయ
చోడాణి అన్నను సొరిది ఎక్కడను
గడి మన్నెరాజుల గర్వాలు కదులు
నా రాజు కెదురాడ నవనిలో లేరు
పారెడు పాములు పడగెత్త వెరచు
వెరచియు సూర్యుడు ఎండలు విడుచు
తరచు విసిరే గాలి తమకించ వెరచు
జపములయం దుగ్రతపముల యందు
శాపములందు ఉచ్చాటనయందు
ప్రళయకాలుని భోలు పగ నీకు ఏల ?

చల ముడిగి వెట్టికి సాగి రాకున్న
నీ ప్రజ్ఞ సడలించి ఈ ప్రొద్దు
మిమ్ము
రప్పించి వెట్టికి రాత్రి పగలనక
మందిచే చేయింతు మన్ను
మోయింతు
కొందరిచే కత్తవరాలు దీపింతు
చద్ది కుడువనివ్వ సంబార మివ్వ
రద్దిచేయగ నీక రాళ్లు మోయింతు
వడ్డె గుద్దండ్లిచ్చి వడ్డారమునను
గడ్డిమోపులు గట్టి కడక మోయింతు
గచ్చుకు సున్నపు కావళ్లు ఇచ్చి
హెచ్చుగా గోపుల విడక మోయింతు
గుట్టరాయియు ఇసుక కుండ లెత్తించి
అట్లు ఏమరకను అగ్గి జేసెదను
లెమ్మన్న లేవరు లేచి నిలబడరు
దుర్మాన ముడుగరు దురుసు
జూపెదరు
నిలువుడు లేచియు నిలమీద నిపుడు
కలహము కావలెను కదలి వచ్చెదరు
కొని గుంపు సేయింతు గురితించి
చూడు''
అన విని పోలురా జాగ్రుడై మండి
పందుముల రఘుపతిని పరగంగ
బిలచి

## మంత్రులు బ్రాహ్మణులు గనుక అవమానపరచక కొలువు వెళ్లగొట్టించుమని పోలురాజు పల్లికొండతో చెప్పుట

అందరు వినగను ఆ రాజు పలికె:
"పంపిన తేజీలపై నెక్కి వచ్చి
చెప్పిరి తమ రాజు చెప్పినయట్లు
రారని వారేగి రాజుకు జెపుడు
పోరాడ నీ రేతి ప్రొద్దు పోదేమొ
ప్రజ్ఞ చూపగరాదు బ్రాహ్మలమీద
బ్రాహ్మలకై తండ్రి భక్తియు గలిగి
వెళయ వాదల చెర విడిపించినాడు
కలభూత గంగుతో కలహంబు చేసి
వలురాజు బ్రాహ్మల వసుధపై నిలిపె
ఇల భట్టుబ్రాహ్మల కిడవలె
అభయము
అటుగాన వారిమీద అలుకేల
మనకు ?
తటుకున సభనుండి తర్లించు వీరి
చోడాని బ్రహ్మంత చూతము మనము

తొడబడ వెనుకకు తోయుడు వీరి"
రఘుపతి పలికొండ రాజన వినియు
దిగుమని అశ్వాల దిగవిడిచి వారి
'రాజుకు చెప్పు'డని రచ్చ వెడలించె
తేజుడిగి సుమంతు తిరిగి చూచుచును
భగ్గుభగ్గున మాట బరప
జూచుచును
ఎగ్గులు పల్క "నీకింత కావరమ:
పోనిత్తునా నిన్ను పోలురా"జనుచు
"కాని ముండెరుగవు కండ్ల కాపరము
ఎంతకు వస్తివి చూపర రాజ :"
పంతంబు లాడుచు ప్రజ్ఞ బల్కుచును
కోకలు చింపుక కోపగించుకొని
కాకతో చోడాని కని, మ్రొక్కి,నిలచి
'పోలురాజును జూచి
భూమండలమును
పాలించు చోడాని మంత్రుల మనియు
కావేరివెట్టికి కలవారు ఎల్ల
పోవలె నెండని పూని పల్కగను
చోడాని రాజని చూస్తిమిగాని
ఏప రాజులు ఇటు లాడుట గలదా ?
ఎక్కడ వీవు నను వెట్టికి బిలువ
ఎవ్వరు చోడాని ? ఎదురెరుంగకనె
నిస్సారముగ జూచె నీళ్ళకు వలెను
లెస్సగ గర్వించి లేచి రాడాయె
పోతిమి వస్తిమి పులినాకి విడిచె
రాజిని చెదలంబిన రాననె నతడు
మమ్మెరుగరాదెను మిమ్మేమి జూచు ?
అమ్మమ్మ : పోలురా జాడిన మాట
అనరాదు ఇచ్చట అనలేము గాని
ప్రాణాన వస్తిమి బ్రతికి చుల్కనగ
భయ మయ్యెనుగ మా కభయ
మియవయ్య
కయ్య మియ్యక కాని కదలిరా
మనిరి"
చెప్పిన చోడాని చంద్రశేఖరుని

## పోలురాజు విభవశౌర్యాదులను గురించి చోడాని మంత్రుల నడుగుట

తప్పక వీక్షించి తహతహ పడుచు
కడలేని మిణుగురులు కన్నుల
గురియ
చోడాని బలికెను సుమంతు జూచి :
"రారనిరా వెట్టి రాజనవాడ ?
మరి మరి ఏమనె మందిని విడువ ?"
అనుచు రోషావేశుడై యిటు బలికె :
"తనవారిచే వెట్టి తగిలి చేయింతు

వాసికి బోయిన వారలచేత
కూసి గుంపులుచేతు గురుతు
నామాట :
ఇంత ప్రతాపంబు ఇంత బలిమియు
ఇంత కలిమి వాని కే దేవు డిచ్చె ?
అ ధేనువులు ఎన్ని ? ఆ సైన్య
మెంత ?
ఏ దేవు పూజించు ? నెవ్వరి గొలుచు ?
ఇతని పూర్వకథయు నితని
జన్మంబు
ఇతనికి గలిగిన విభవ మేలాగు ?

అనతి 'మ్మని రాజు అడిగిన నపుడె
భూనాథుని ప్రధాని బుద్ధిమంతుండు
''శరణార్థి'' యనుచును చేతులు
ముడిచి
''వెరచి చెప్పుదున ? నే వెరపక
చెపన ?''
అనిన చోడాని తా నప్పు డిట్లనియె :
''వినుము సుమంత : నీ వెరిగిన
యంత
వెరపేల చెప్పుము వివర
మంతయును''

## చంద్రగుప్తుని చాటువ
## (పోలురాజు పుట్టుకను మంత్రులు చోడానితో చెప్పుట)

''పరతలంపును లేక పరగంగ
వినుము
పూర్వము పోలాజు పుటుక
జెప్పెదను
పర్వతాని కుదీచ భాగంబునందు
ప్రథ చంద్రగిరియను పట్టణంబుండు
అ దుర్గ మేలెడి అవనీశ్వరుండు
చంద్రగుప్తుండను శౌర్యధనుండు
చంద్రగుప్తున కళ్వసతియందు గలిగె
మల్లికాదేవి యను మగువలలామ

కొల్లగా అవులు గుంపులు గలవు
మండలి బోయుండు, మల్లికార్జునుడు
గుండెబోయుండును గోముఖార్జునుడు
తరిమి త్తబోయుండు ధర్మ పెద్దలుగ
గిరిగహనాలలో క్రేపుల మేపు
బడిగావు బోయలు పరగ ఏనూరు
అడవుల వెంటను ఆవుల మేప
ఆతని శివపూజ కమ్మతము పితుకు
మత మెరింగిన గంగిమైలావు లైదు
నాలుగావుల పాలు నగరికి నడచు

పాలివ్వ దొక యావు పరతత్వ మెరిగి ప్రొద్దు పొడవ పాలు పొదుగును బట్టి
లేగకై అరువదు లేశమాత్రమును మండలి బోయుండు పిండి బోయినను
లేగ అరువదు తల్లిరాక నాశించి కుండ తడినిగాక గుండెబోయుండ :
నురుగు గుడిచినట్లు నున్నకై పెరుగు ఈ ధేనువది యేమి ఇవ్వము పాలు ?
మరి చేరదు లేగ తల్లి మరిచి యావేగ ఇది యేమియో కాని ఎరుగ
తల్లికి బిడ్డకు తాలూకు లేదు మెన్నడును
తల్లి పాలివ్వదు తా కుడువదుగ దాఢ వచ్చు సనుచు పరుగున వచ్చి
ప్రొద్దు గ్రుంకెడు దనుక పొదుగు
పాలుండు

## చంద్రగుప్తునితో గోపాలకులు కవిలావు పాలియ్యని విషయమును చెప్పుట

చంద్రగుప్తునితోడ జెప్పెను ఇటుల పాలు ప్రాగెడువాని బట్టి తేకుంటె
"అయ్య ! నీ దేవపూజ అల పాలించ మిమ్ముల పట్టి కొట్టింతు
గాచుదును తావు జేరు" చుటంచు తాంబూళ
అయిదావులలో నొక్క యావు మిచ్చి
అదేమొ పోవుమనగ వారు పోయి మందలకు
పాలు కురియుచుండు పగటింత మూపు ఆవులదొడ్డి మందలు చేర
దనుక కాపుగా పొడజాల కంపను నరికి
తెల్లవారుండదు తెల్లవారగను పొందుగా నడిదొడ్డి పొది యేర్పరంచి
చెప్పితి సుమి మీకు చంద్రగుప్తేంద్ర ! అందులో దేవపూజ ఆవుల తోలి
తప్పు ఎరుగ"మని దండంబు బెట్టె సందు కంపను బరచి చా
చంద్రగుప్తుడు విని "చెల్లంబో ! సందె చీకటి గాక సరె
పోయి ఆ యావు దొడ్డిని అట కథమొకి
చిందాయె శివపూజ చెప్ప రెన్నడును చాయగా చప్పుడు ద్ర

అప్పటప్పటి చప్పు డాలకింపుచును
చప్పున అడుగడుగు చాచి వేయుచును
ముల్లుముడకనక ముచ్చుమబ్బునను
అల్లన నది ఈది అరిగె నా సురభి
ఆవుల గాచేటి అ భోజులెల్ల
ఆవును గనిపెట్టు కంత టంతటను
తెరువును జూచుచు తెప్పలు ఎక్కి
చేరిరి ఆ వెంట చేరిక గాను

గురుతెరింగిన అయిదు కోసల పుట్ట
పరగ పుట్టదిరిగి భక్తిన అరిచె
గురుగురనుచు పుట్టకోనలో నుండి
కర మరుడుగ వచ్చె ఘనదివ్యమూ ర్తి
పంచజటలపాము పసిడి కప్పెరతా
పొంచి పొంచా యావుపొదుగు కై పట్టె
పంచబిల్లియు గోవు పరమేశునాకె
కొంచక పితుకంగ కురిసెను పాలు
మూడుగిన్నెలు త్రాగి మురిసి

పాడుచును

ఆడుచు పుట్టపై హరుడుండ జూచి
కట్టపొదల చాటు కాచిన వారు
పుట్టపైనున్న ఆ భూతేశు జూచి
వెరవక దొంగని వేగంచె వచ్చి
ఎరుగకుండను చేరి ఒదిగిలి చొచ్చి
నక్కి-నక్కియు వచ్చి స్రావుచాటు
పోకు పోకసుచును పొచ బయల్దెల్లి
'దొంగ దొరికె నిదె దొరికె' నటంచు

పొంగి గొడ్డట వేసి భూతేశు దగుల
మనిషి అలికిడికి మారుటమూ ర్తి
చనె పుట్టలోనికి చయ్యన దూరి
పంచజడలలోని పరుసము సోకి
పచ్చని కుంచనం బంగారమాయె
గండ్రగొడ్డలి పైడికర్రెల్ల వెండి
అరిచి బదియు బుచ్చు కావును

దొడుక

అ మల్లికార్జుని నట కాపలుంచి
గోముఖార్జుని డాది గొబ్బున వచ్చి
రాజును గనుగొని రాత్రిటి వార్త
భోజులు చెప్పంగ జూపి రిటువలెను:
''నీవు చెప్పినయట్లు నిద్రగాచియును
గోవును కనిపెట్టుకొని యుంటగాను
అవులు దొడ్డిలో నన్నియుందగను
ఏవిధి చప్పుడు వినరాక సురభి
కంప వురికి యావు కడు నది దాటి
తెంపుతో గొండలు దిగియు ఆ నడుమ
పుట్టకోల దిరిగి బొల్లున అరిచె
అట్టె పుట్టలో నుండి ఆ దొంగ వచ్చి
కప్పెరతో పాలు గమకించి పిండి
తప్పక పాలును త్రాగేటి దొంగ
పొంచియు గొడ్డటి వేస్తిని నేను
మించుబంగార మయ్యె నిది యేమొ
కాని''
చంద్రగుపుడు విని సంతోషమంగి

''అందరు జూస్తిరా ఆ దొంగవాని ?''
''చూస్తి మయ్యా : చేత శూల
మున్నాది :
చూస్తిమి నుదుటను నేత్ర మున్నాది''
''తాలర, ఎరుగవు : తా జూచినాను
మాలజడల చందమామ యున్నాది''
''ఇతనేమి ఎరుగును నే జూచినాను
కుతిక నలుపుగుండె గురుతు నా
మాట''
''తలగర : ఎరుగవు : రా జూచినాను
తలలోను తరుణియు డాగి
యున్నాది''
''అన్నిమాటలు కల్ల : అయ్యా : నే
జూస్తి :
చిన్నది వక లేడి చెంగటున్నాది :''
''ఇందర మాట కాదే జూచినాను
ముందర వక చిన్న నంది
యున్నాది:''
''వాడేమి ఎరుగును ? వాలుగ జూస్తి :
పొడుగాటి పాములు పొర్లాడుచుండె :''
''వాలాయముగ జూస్తి : వాని
మాచేల :
పులితోలు కాశగా పూని యున్నాడు:''
''నిలిచి ఎంతో సేపు నే జూచినాను
తలను పేర్లెన్నియో ధరియించి
యుండె,
పడలెల్ల విభూతి యోగచాగాలు
పల్లజడల పిన్న బాలుడై యుండె''
''మగవాని రూపంబు మగువరూపంబు
తగవొప్ప తనయందు తగిలి
యున్నాది''
''చేతులు నాలుగు చెప్ప మరచితిని
చేత మనిషిపుర్రె చెప్పవరోరి :''
గుమిగూడి చూదవులు గురుతులు
సెప్ప
స్వామి చూటను దెలిసి
చంద్రగుప్తుండు
గోపాలులకు ప్రొక్కి
కొనియాడసాగె :
''వేపల్లె కృష్ణుని పంశంబుమీది
ఆదిని యాదవు లమరులుగాన
ఎదుటను శివుడు తానటు గానవచ్చె
కన్నులు చెలగ ముక్కంటి మీరు
కన్నుల జూస్తిరి ఘనపుణ్యమతులు''
అందర కొనియాడి అంజలి జేసి
యాచవు లంపలాల్ ఎక్కించు
కొనియు
ముందర నడిపించె
ముహూర్తమునను
చంద్రగుప్తుడు మంత్రి చనువరుల్
గూడి

వసముకు పంచ మా
వాయిద్యములతో
చని పర్వతము ప్రక్క చాలుగ
నడిచె

పురహరు డున్నట్టి పుట్ట జూపినను
పరదక్షిణము తిరిగి పడి
సాగిమ్రొక్కి :

## చంద్రగుప్తుడు అడవిలో పుట్టను త్రవ్వించుట - అతడు సైన్యసమేతముగా మూర్ఛిల్లుట

"పాలించు ఇపుడు నా
పాలిదై వంబ :"
కాలాంతకుని నీలకంఠుని జూడ
తగ ధూప నై వేద్య తాంబూల
మిడియు
సగరులకు సెలవిచ్చె
చంద్రగుప్తుండు
నలుబది గజములు నలుచదురై న
చలపట్టి త్రవ్విరి సాధించి పుట్ట
జలము లుబ్బకయుండె జాడెరుకు
లేదు
నిలువులు ఏడును నెమకి త్రవ్వినను
పొడగాన లేరైరి పోకంత శిలను
కడు డస్సి సగరులు కళవళ
మంద
చంద్రగుప్తుడు దూరె
చంద్రశేఖరుని

"నందివాహన : పిన్ననాటి
నుండియును
క్రన్నన నతిభక్తి గలిగియు మదిని
అన్యదై వమెరుంగ నిన్నె పూజిస్తి
నను కృపజూడుము నాపాలి
స్వామి :"
అని పలురీతుల హరుని నిష్ఠురత ,
దూరగ, శివుడును దూరము పోక
చేరువ పొడగట్టు చందంబు
వినుడు :
బలువై న వక చట్టుబండ గన్పట్ట
అలసి వుప్పర్లు మాకలవి గాదనిన
"ఈ బండ క్రిందుండె నాపాలి
శివుడు
ఈ బండ ఖండించు డిందరు మీరు :"
కాశీలు ఆ బండ గాశికలుగు నరికి
తీసి ప్రోగులు వేసె తిరుగార నపుడు

పారలు నూరును పలుగు లేనూరు
పరగ తొమ్మ్మిన్నూరు వడ్డెగుద్దండ్లు
ఇనుము బంగారమాయె నిది యది
యనక

కని భ్రమసియు వారు కలవర
పడియు
కార్చిచ్చువలె మండు కనకపు జూచి
మూర్ఛగపుచై రి మొగి జనులంత

## మల్లికాదేవి చాటువ-మల్లికాదేవి శివుని ప్రార్థించుట

గొల్లలు మల్లికా కొలుపు కేతెంచి
"తల్లి : చంద్రగుప్తుడు ప్రవ్వించె
పుట్ట
దొంగ దొరకడేమి దోషంబొ కాని
బంగార మాయెను పార గుద్దండ్లు
చంద్రగుప్తుడు, మంత్రి
సర్వసేనలును
అందరు మూర్ఛిల్లి యచట నున్నారు
కదలరు మెదలరు కన్నులు
దెలిచి
చదలువట్టును బొండ్లు శీఘ్రమె రమ్ము"
ఆ వార్త విని సుత హరహర
యనుచు
శివశివ యని లేచి శీఘ్రంబుగాను
పణతులు మోసెడి పల్లకి యెక్కి-
పుణుక పేరులవాని పుట్ట కేతెంచి
దవ్వుల బొడగని దండంబు పెట్టి
శివుని సన్నిధినిల్చి శివదేవి పలికె
"పర్వతాధీశ్వర : పార్వతినాథ :

సర్వలోకేశ్వర : శంభు మహేశ :
గిరిజా మనోహర : గీర్వాణ వంద్య :
హరహర : భూతేశ : ఆనందభరిత :
త్రిపుర సంహరనాథ : దిక్కు-
దేవేశ :
త్రిపురాంతక : దేవ : దినకర తేజ :
నాగభూషణధర : నారీశ ఈశ :
వేగ బ్రోవుము ఈశ : వేదాంత
వేద్య :
కాలకూటాకంఠ : గంగా ధరుండ :
భస్మాంగరాగ : త్రిశూల ధరుండ :
కన్నులు మూడున్న కైలాసవాస :
పన్నెగ పులితోలు పలెవాటుశాలి :
మూడు వేలేండులు మూకాసురుండు
కూడి పూజించిన కృపజూపి తీవు
శరణ న్నించినవారి చేపట్టినావు
మరి దయ మామీద మరచితి స్వామి
కాళహస్తిలో బోయ కన్నప్ప
యొకడు

నీలకంఠా మదినిల్పి నిను జూడ
గండ్రక త్తెర పై చి కడు ఉగ్రతపము
మెండుగ జేయగ మెచ్చియు వాని
ప్రజ్ఞ గెల్పించిన భక్తెందు బోయె
వన్నె కోమటి కంచివాని బ్రోచితివి
గజవదనుని గన్న గజచర్మధరుడ :
గజాసురుని బట్టి గర్వము అణచి
సిరియాలు చంపంగ శిరితొండ
మెచ్చు
కరుణెందు బోయెను కై లాసవాస
భల్లాణరాజును భార్యను అడిగి
కై లాస మిచ్చియు కరుణించినావు
పదవిడితి కిన్నెర బ్రహ్మయను
మెచ్చి
వదలితివా దయ వో స్వామినాథ
నిమ్మవ్వ పొదలోన నిన్ను పూజింప
సన్మతి నొసగితి సద్గతి నీవు
భక్తితో దూడల మ్మల్లప్ప బ్రోచి
ముక్తి యొసగితివి ముదమున జేర్చి
ప్రమథు లెందరో నీకు భక్తులు
ఎవరో
అమితము నే నెఱుగ హర నీవె కాని
పుట్టవు పెరుగవు పుట్టలోపలను
కట్టింతు దేవళము కనపడు స్వామి
మితిమీర యేర్పరుతు మిన్ను
పూజింతు
సతతము భోగము సాగింతు మీకు"
మల్లి కాదేవి మాటలు మెచ్చి
మల్లిఖార్జునస్వామి మహిమీది కెగిసె
పుట్టలో గుగ్గిలము పొగ యెగిచినట్లు
చెట్లు మ్రొక్కలు పారుజాతముల్
కురిసె
మల్లికాంబికవద్ద మగువ లంచరును
మల్లికార్జున మహిమ మత్తును గొనిరి

## మల్లికాదేవికి శివుడు ప్రత్యక్షమై వరము లొసఁగుట

వేపకాయంత శిలగెగసి మ్మల్లప్ప
ప్రాపుగ ప్రత్యక్ష మాయె నీశ్వరుడు
మల్లిఖార్జుని శిరము మరి కౌగలించి
అలుముక మల్లిక యంజలి జేయ
శమనేత్రుడు మనుజు
డాడినయటుల
ఘనుమ్ము కోమలి అడుగు కోరిన
వరము
తల్లి నీవేమడుగ దయ తే తు న"నిన
మల్లికదేవిము మరి యటగె ఎటుల :
"పశువులవల్లను పశుపతి మూ ర్తి :
ప్రసన్నమైతివి ప్రజ యాదళలకు
వాని వరములివ్వు వసుధలోఁలను
అని యావు జ్ఞ్మము
హర నినుఁంపు"
మల్లికాదేవికి మారుటమూ రి

పలికె "ఆవై నాకు పాలొసంగుటను
కడసారి జన్మమై కలుగ బోదికను
పుడమిని రాజయి పుట్టును ఆవు"
అన మల్లికాదేవి అప్పు డిట్లనియె
"వినుధేనువై పూజ వెస
యొనర్చుటను
అవుల రాజాను అది పుట్టవలెను
ఆవుల రాజుకు నతివగా జేయు
భూతేశ నీవ్రసు పుత్రుడై పుట్టి
ఖ్యాతిగల్గగ మాకు ప్రీతి వరమిమ్ము
తల్లిని నీపును తనయుడ వీవు
మల్లప్ప భక్తుడ మాటిమ్ము నాకు
ముందర నీ నందిమూర్తి చూపుంద
అందమౌ బసవన్నయై పుట్టవలెను
మాయింట ఈశ్వరుడు మందబసవన్న
సాయమై యుండును స్వామి
యెప్పుడును
అల్ల చతుర్ముఖుడవని జనించి

చల్లని పుల్లెప్పగ సుకుమార్చు దేవ
ఆనుపిచ్చుపు చుంద నావయి పుట్టి
యాంచుంపు గర్గ ఆర్థము బయలు
ఎష్టనక్వాంకుట్ యాచవులుగను
ఇష్టర మాకిమ్ము విశ్వనాథుంద :
ఆసంధ్య భక్తుని అంతర పృషధములు
ఏసుకక నాకిమ్ము వేదవేద్యుంద :"
బసిత మల్లికదేవి వరముల నడుగ
బసి పర్వతము మల్లిఖార్జుండు నవ్వి
మన్నించి పర్వతమల్లప్ప మెచ్చి
"[illegible] పూజిస్తివి కరుణిస్తి నిను"
"తండ్రి మూర్ఛచెలుపు తండ్రివి
నివు"
చండంబు బెట్టిన బయతోడ బూచి
పొర్లిపొర్లి నిదురపోయిన రీతి
మెల్లన నిద్రలు మేలుకొనంగ
చంద్రగుప్తుడు సర్వసైన్యము లేచి
చంద్రశేఖరునకు సాగిలి మ్రొక్కి

## మూర్ఛదెలిసిన చంద్రగుప్తుడు శ్రీశైల మల్లిఖార్జునునకు దేవాలయాదులు గట్టించుట

వినుతించి పటురీతి విశ్వేశునకును
ఘనభక్తి గట్టించె మనమున దలచి
గుళ్ల గోపురములు కోనేర్లు నడలు
అల్లన గట్టించి అన్నిదిక్కులను
కనక కుంభములను కంభాల కెత్తి
ఘనముగా పాతాళ గంగను గూర్చి
కాళికేశ్వర ఘట్టకల మహిమొనర్చి
కరియుగ కైలాస కరకంకు నెలవు

పిడిషుంట నాదులు భేరి శంఖులును
పడిగెలు గొడుగులు పైడి నందులును
దవనపు మరువపు దంతి తోటలును
శివపురి తీరుగా జేసె పర్వతము
దేవళమున దేవదేవుని నిలిపి
సేవలు జేసెను చంద్రగుప్తుండు
కుందేలు తా వచ్చి గురుని పూజించి
కుందేలు కుమ్మరగుండయ్య అయ్యె
కరియయి పూజించి కరకంఠు
దయను
కరియె చోడాణివై గలిగితి వీవు
ఆవయి పూజించి అరువదియేండ్లు
ఆపుల పోలురాజై పుట్టె నతడు
ఆ మల్లికాదేవి అతివగ నయ్యె
అమరులు యాదవులై పుట్టినారు
గోపాలకుల జన్మ కొంచెము గాదు
భూపాల చోడాణి పూనియు వినుము
దేవ సీవత డొక్కదేవు పూజించి
భూవిభు లైనారు పురహరు దయను
అతడు నీసాటి అధికుడే గాని
క్షితినెన్న కొంచెపు జనుడు గాడతడు
పోలురాజుకు నీకు పోరు లేదయ్య
పోలాజు జననము పూర్వ మీలాగు"
మంత్రి చెప్పిన విని మండె చోడాణి
ఎంతయు కోపించి యేమని పలికె:
"వాని పూజలు ఎంత? వాడన నెంత?
కోనగోవుల నేలి క్రొవ్వినా డతడు
గోవుల నేలపై గూల్తును నేను
కావర ముడిగించు ఘడియలోపలను
జపతపమునను, ఉచ్చాటనమునను
శపియించు చెరుగవ
శివపూజమహిమ:"

## చోడాణి పోలురాజుపశువుల మందను గోపాలకులను శపించుట

అని లేచి స్నానము నాడి చోడాణి
తను ధ్యానమగ్నుడై తడివస్త్రములతో
అర్ఘ్యార్చనాదుల హరుని పూజించి
ఉగ్రసూక్తములతో హోమ మొనర్చి
తర్పణాదికము సమర్పణ చేసి
అప్పుడు పోలురాజావుల వ్రాసె
పసిలేగలను వ్రాసి పాడియాల్ వ్రాసి
పశుపతి దలచుచు పట్టి ఉదకమును
విశదముగా జల్లె యెద్దులాల్ మీద
చోడాణి శపియించ సొరిది నా మంద
వేడుక చెడి కీడు వెసవచ్చి చుట్టె
శాపంబు తగిలెను శలపెక్కు కును
పాపంబు చుట్టెను పాడి యాపలకు
మంద మురిజిడ్డాయె మంత్రాల చేత
క్రందుక చూడల కడుపుబ్బిపోయె

పొదులలో చూడలు పొర్లాడసాగె
మెదలక కొలాలు మేతలు ఉడిగె
నిట్టు ఉపసించె నీరుపూరికిని
కుట్టునొప్పులతోను గునిశాడసాగె
అంభో యటంచు అరచె చూబోతు
తెల్ల
శంభుని మండకు చేటు వుట్టె నిటు
సలుగుచెద్దలు తమ సమగము మాని
తూలి నడుచలేక తొడకాళ్ల బడియు
భల్లుభల్లున నర్చి బసన ముద్రెడ్లు
నేలను గఱుచుక నిలువక పడెను
యెడతర్పి దూడలు యెగిరిపడి పొర్లె
మెడలు క్రిందుగ వ్రై చె మెండాయె
వ్యాధి
పలపల గెట్టెలు పగిలె వ్రై శంబె
పోలాజు మందంత పుడమి పాలాయె
ముంచుక యీగెలు ముసిరె
ఝుమ్మనుచు
కాంచగ పసిగణం కన్నీరుపెట్టె
తిరుమందులవారి దేనువు లెల్ల
వురుకతో కొలాల వుండెలు తొలిగె
అడుగు కుంటులచేత అడుగె త్తలేక
బడలిక రక్తము పారంగసాగె
బొడ్డూడని లేగలు పొర్లాడసాగె
దొడ్డికి ఇరుగడ దోరావు లొరిగె
పుల్లెద్దు బసవన్న బొల్లావు తప్ప

గొల్లవాండ్లు మంద కుంభిని వడిగె
వ్రేలిమి మంత్రాలు వ్రేటురై రాగె
విలవిల చన్నుక యెద్దులు పడెను
మంచరువు తరువులు మతిచెడి కూరె
నియతాంత పశువులు నేలను వరిగె
గోవులు ఈరీతి కొట్టుకాడగము
గోవుల గాచేటి గోపాలవరులు
మందలు విగనాడి మంచలింపుకును
అందరు తమలోన ఆందోళపడుచు
కోలలు, సెలగోళ్ల గొప్పన అంది
పోలాజు కొల్వుకు పొగలుచు వచ్చి,
బలువిడి చందమున్ ప్రభువుకు బెట్టి
నిలబడి తెలిపిరి ఎల్లరు వినగ
"మనవులు వినరయ్య మందలో
స్థితులు
ధేనువుల్ చప్పన్నదేశాలు మేసి
కోయభూముల మేపి ఘోరడ్వి మేపి
మాయల మలకట్లు మంత్రభూములను
యంత్రభూముల నెల్ల ఎద్దుల మేపి
ఇంత భూమిని తిరిగి యీడ కొచ్చి
తిమి
పశువుల కెడలేని ప్రాణాని కొచ్చె
శిశులేగ లాదిగ శివుమంద బడెను
ఎందు తెలియని వ్యాధి ఎరుగంగరాదు
మందలు నేటితో మడిసెను రాజ
చోద్యమై యున్నది సాధ్యంబు గాదు

శోధించు" మని చెప్పె శోకిస్తు వారు
విపరీతమౌ వార్త విని విని పోలురాజు
అప్పుడు పలికొండ నడిగె నిట్టులను :
"అల్లుడా పల్లికొండావు లన్నిటికి
మూల మెరుగని వ్యాధి
ముంచెనంటిపుడు
ఇది యేమి చోద్యము ఎరిగించు"
వ.
మదిని విచారించి మామతో ననియె :

"ప్రోలాజ ఓ : మామ :
ప్రొద్దుటవేళ
కలియుగ చోడాణి కావరంబునను
రమ్మన్న వెట్టికి రాము పొమ్మనగ
దీమసమున మన ధేనువుల వ్రాసి
ఉపవాసమును ఉగ్రజపము నొనర్చి
శపియించి నీరు జల్లె పాపంబు
అనక"

## పోలురాజు చోడాని సైన్యమును రౌతులను శపించుట

రఘుపతి జెప్పిన రాజు తా లేచి
పగలు స్నానము చేసి పగ
దీర్చుకొఱకు
నీర్కావి ధోవతి నీరు కారగను
పోరుకు ముక్కంటిని పూజింపనాగె
ఎర్రని గంధము, ఎర్రని పువులు
ఎర్ర నక్షింతలు ఎర్రని నీళ్లు
కపట ఉచ్చాటనకై సమకూర్చి
జప మొనరించియు శంభునిగూర్చి
వారి యేనుగులను వ్రాసెను నేల
వారి అశ్వములను వారి రౌతులను
కుటిలంబుతో వారు కుంభిణి వరుగ
పటు కమండల జలం పైన ప్రోక్షించె
కబంధములు వగుల గజముల
కడుపు

ఉబికియు గజములు ఉర్విని వ్రాలె
వరిగెను అశ్వాలు వరిగె లొటిపిటలు
భేరీలవలె కడుపు బెరిగె రౌతులకు
కరి గజ శాలలు కార్చిచ్చు పడిన
వెరపున స్తంభాలు విరిగె పెళ్లనను
ఉయ్యాలశాలలు ఊరికె విరిగె
మాయచే రాజుండు మండపం కూలె
ఆట్లుపోట్లుతో వరిగి రద్భుతంబుగను
కోటలో సేనలు గుములుగ గూడి
తత్తరిపుచు ప్రజ తలుపులు వేసి
మ్రొగ్గి అంచరు మరచిరి పనులు
అన్మోదకము లేక ఆయె ముద్దిడ్డు
కన్నతల్లులు శిశులు గానక యుండె
దగ్గులు పడిశాలు తలకొని మిగుల
ఉగ్గుపాలొల్లక వుండె బాలకులు

చోడాణియును సుంద్రి సుసుంకు
డొండు
వాడు చందరశేఖర పరసుంద్రి
పక్క
కడపువారికి శిరోకంపంబు బుట్టె
ఆ పట్ను కొత్వాలు అందెల
మార్చేడు
అనను దిరిగెడి కోనముసీదు
పారిగంట పర్వతు పరగ నేతెంచి
కలియుగ చోడాని కని
మ్రొక్కిరంత
'పట్టభద్రుడ మన పట్ను
మంతయును
పటు బుట్టెను మీకు చెపుడు మిపుడు
పట్టపేనుగులును పరగ నశ్వములు
లొట్టిపిట్టలు పడి రోజాడసాగె''
చెప్పిన చోడాని చంద్రశేఖరుని
అప్పుడు బుద్ధిమంతు నడిగె చోడాని
బుద్ధిమంతుడు రాజు బొడగని పలెక్క
''యాదవు డెట్టికి ఎదురాడగాను
క్రోధమునను వారి గోవు లన్నిటిని
వాదించి శపియించ వారి మందకును
ఆపద వచ్చిన ఆ రాజు తెలిసి
శపియించ గజముల శాల లశ్వములు
అతని జపమంత్ర ములుగులై నాటి
వెతవచ్చి పట్నము వేగుచున్నదిక

అరకు సేయుంత వానాకు పోవాడి
యూచవునికి మీరు భేదము లేదు
చద్దని చెప్పిరిమ్ము, పసుధేళ ముండు''
అన విని చోడాని ఆశ్చర్య మంది
మనమున మోదించి సుంత్రుల
కనిడెం :
''ఆవుల పోలురాజరడును మనుడు
ఆవుల బ్రదికింప నతని చేదాడు
లన సురభులయి రన మహి
దిపుడు
మనమీద యతని సామర్థ్యము లూపె
వాని సురభులెల్ల పరుస రక్షింప
నున గజాశ్వములను మనజేయ గలడు
హరుషంబు గావరె యతనికి మనకు
పరమేశ్వరుని నిష్ఠపరులము మేము
కాలిముల్లనకుండ కొలావు లెల్ల
చల్లంగ జేతునని జపమొప్పబూని
గోవు లెల్లను వ్రాసి గొనకొన్న కరుణ
దివ్య మంత్రజలంబు దీవించి జల్లె
మునుపటికన్న అధిక మూర్తులు
కలిగి
కనక చాయల మెరిసె కొలాల మంద
గోవులు లెస్సయిన గోపాలవరులు
అవులలో పబ్బు మమరగ జేసి
జయమని పోలాజుతో జెప్పిరి వారు
రయమున పోలాజు రఘుపతి తాను

చేతిలో చేయి వైచి చెప్పక నవ్వి
''ఆతని భద్రకరు లతని గుట్టుముల
బ్రతికింతు'' నని వేగ పెట్టెను తపము
అతని గజము తేజు లతని రాహుతుల
ప్రత్యేకముగ వ్రాసి పరమేశు దలచి
సత్యవ్రతుం డపుడు జలమును బూని
మంచి పువ్వులు గంధం మారేడు పత్రి
అంచితముగ జల్లి అక్షయ మనెను
తుద నేనుగులకును తొండాలు నతికె
కదలెను గజములు కాళ్లను దట్టె
కరాళించశ్వముల్ గ్రక్కున లేచె
అరమడియ లోపల అనంద మాయె
వేసడంబులు బ్రదికె వెతలెల్ల బాసె
పసబిడ్డ తల్లుల భ్రమ లెక్కువాయె
నీలకంఠున కంపె నివ్వాళ లెల్ల

కోలహముగ పూజగూర్చె చోడాణి
మతివచ్చి పట్టము మబ్బులు విడిచె
క్షితి చోద్యమందెను చెలగి చోడాణి
''అతడు యాదవుడని యాతని బలము
ఎంత లక్ష్యముపెట్ట కింత చేసితిని
మంత్రి చెప్పినమాట మనసుకు దట్టె
మంత్రజపముకు సమర్థుం డతండు
దేవపూజ ఘనుండు దేవు భక్తుండు
ఆవుల పోలాజు అతడు నా సముడు
పోలురాజు స్నేహ బుద్ధెటులగును
పోలాజు చుట్టమౌ పూన్కి యే''
ట్లనుచు
నీతిమంతు నడుగ నిలచియు మంత్రిః
''నీతితో చోడాణి నిజము చెప్పెదను

## చోడాని పోలురాజుతో స్నేహము చేయగోరి దేవాలయపు గచ్చునకు పోలురాజును పాలడుగ మంత్రులను పంపుట

శ్రీరంగపతి గుడి శిఖరములకును
వారిని పాలడుగ వలెను చోడాణి
పాళస్సున్నము కని పనివడి మన
పోలురాజు నడుగ పుత్తెంచ వలెను
అందుకు పోలురాజమృతము బంపు
అందు కుపాయము అయ్య దెల్పెదను
గుడి మ్లూధి పుణ్యము గొల్లరాజులది

గుడి మాది పుణ్యపు గురుతు మీదనుచు
పనినడి మనదిగా పంపుము కమ్మ''
అన విని చోడాణి హర్షుడై తాను
మంత్రులు చెప్పిన మాటలు రాజు
సంతసమున కమ్మ చయ్యన వ్రాసి
తన వ్రాలు జేసియు తగువారి బిలచి
అనుపమ నుమంత్రున కాకు లిప్పించి

పేరెన్నికైనట్టి పెద్దలగు వార్ని
వారికి తోడిచ్చి పదిగా తా బంపె
పంపిన నుప్పొంగి బలియుతై వచ్చి
ఆ పోలురాజుసభన అశ్వాలు దిగిచేసు
చిరునవ్వుతో సుమంతు చేతులు పెనగిచి
శరణార్థి యని మ్రొక్కె చంద్ర
శేఖరులో
లక్కముద్రల కమ్మ రాజు యంపినది
గ్రక్కున పోలాజు కానుక పెట్టె
పోలాజు కమ్మలు పుచ్చుక వేగ
బాలసరస్వతి ప్రధాని కిచ్చె
రాజు పంపిన కమ్మ రద్దూడదీసి
రాజు వినగ చదివె రాచకరణము
"రాజాధిరాజు మార్తాండ తేజుండు
భుజబల భీముండు పోలురాజుకును
పన్నుగా చోడాని పంపిన (లేఖ)
మని
మన్నించు వందనము మహనీయ
మూర్తి
తమరు నే నొక్కటి దైవము ఒకటే
తమ భక్తి మెచ్చితి తమ్ముడ వీవు
శ్రీరంగమే మీది శివమంద నాది
ఆరమర లేకను అంపితి లేఖ
గుళ్ళ శిఖరములు గోపురంబులును
పాలసున్నము జేసి పంపితి లేఖ
దవ్వున గనవచ్చు ధర్మము మీది
దేవళం పుణ్యము తెరగొప్ప మాది
కనవచ్చు పుణ్యము కడపుట్ట మీది
కనరాని పుణ్యము కడమెల్ల మాది
అవునని గోరితి ఆలస్య మనక
అపుడు పాలంపు అరమర లేక"
ఆ మాటలు విని రాజు అల్లుని నవ్వి
కామజనకు పంక కన్నెత్తి జూచి
"వీను తిరుపుండులు వీరి నేర్పులును
వీరు చంద్రశేఖరుడీ సుమంతుండు
ఈ ప్రొద్దు మనలను వెట్టికి బిలిచి
ఈ ప్రొద్దు పాలడుగ నిటు వచ్చినారు
చంక దుడ్డును పెట్టి శరణార్థి యనుచు
జంకు లేక దిగెడి చంద మీమాట
బెదరించి పాలడుగ పెట్టంపె రాజు
ఇది యొక్కటి మాట యివ్వను
పాలు"
అటులన రఘుపతియో పల్లెకొండ
తటకున రాజుతో తా జెప్పబూనె
"దేవేంద్ర వై భోగ ధీరుడ వీవె
భావించు నామాట బంధుపోషకుడ
కోటి ఆర్థము పెట్టి గుళ్లు కట్టించి
పాటింప పుణ్యము పంచిపెట్టుదురు
చేయని పుణ్యము సిద్ధించు మనకు
చేయగపలె పొందు జనపతి మనము
కనరాని పుణ్యము కలుగును మనకు
ఎన్ని గావలసిన ఇవ్వుము పాలు

పాలకై పుణ్యము పంచిపెట్టుచురు
ఎలాగు అనకిప్ప డివ్వము పాలు''
పల్లెకొండిటు జెప్ప బాగుబాగనుచు
అల్లునితో రాజు అప్పుడిట్లనియె
''హరిగుర్వ మీమాట అతిమీరగలన?
హర్షమునొ మీరు ఆడిన మాట
పాలడిగి వెట్టికి పట్టుదు రేమొ

కుండలు ఇచ్చిన కూడును వెట్టి
మండలాధిపతుల మాట లీలాగు
కావళ్లు పాలంపు కాపులము గాము
కావేటి కడనుండి కాల్వలు దిద్ద
వ్రాసి పంపుడ యిప్పుడు రఘుపతి
మనము
వాసిగా చోడాని వారలచేత

## పశువులమంద వద్దనుంచి దేవాలయమువరకు కాలువ తీసి గచ్చు చేయించినచో ఆ కాలువ వెంట పాలు పంపుదుమని పోలురాజు చెప్పుట

తగువేళ్ల కాల్వలు త్రవ్విన వెనుక
వగలేక పాలవేర్చింపుదా'' మనిరి
''ఓ రాజ లెస్స''ని వొప్పె సుమంతు
చంద్రశేఖర రాజు చెప్పినట్లొప్పె
కడియముల్ దట్టీలు కనకాంబరములు
ఇడె చంద్రశేఖరునికి సుమంతునికి
కలియుగ చోడాణ్ణి కమ్మ
వ్రాయించి
పల్లెకొండయు రాజు పంపెను వార్ని
మారుజాబులు నంది మగిడిరి వారు
శ్రీరంగపట్టము చేరిరి దాము
మాపటి కొల్వున మండలేశ్వరుని
భూపాలు చోడాణి బొడగని మ్రొక్కి
''పార్థివేశ్వర మీరు బంపిన బోయి
అర్థించి పోలాజు నట పొడగాంచ

పోలాజు పలికొండ భూషించె మమ్ము
పాలు పంపెదమని పంపిరి లేఖ''
అవనీశ్వరుని యాజ్ఞ నా మంత్రి
చదివె
భువనాధిపతి సర్వభూపతుల్ వినగ:
''శ్రీమతు రాజ్యశిరోమణి యైన
భూమేంద్రు డరిరాజ పూజితుడైన
మహాదేవ భక్తుండు మండలేశ్వరుడు
మహనీయమూర్తి సన్మాన
భూసురుడు
శ్రీరంగపట్టము స్థిరమైన రాజు
శరణార్థి రక్షకుడు శరభవ మూర్తి
పోలాజు మీకిపుడు పుత్తెంచు లెఖ
పాలంపుకని మీరు పంపిన లేఖ
చదివించుకొంటిమి సంతోషమాయె

ముదముతో దెలుపు మా
ముచ్చటేమనగ
కాలువల్ వీయించు కావేటి దెంట
ఆలమందలవర కాయ త్తపరచు
అ కాలువలు గచ్చు నవుపుపించినగు
ఆ కాలువల పాలు అంపుదు మేము"
కలియుగ చోడాణి కమ్మను వినియు
పోలురాజును పెచ్చి పొగడియు వేగ
తన మంత్రులను విచ్చి రాంఛాల
మిచ్చి
"ఘనమగు కాల్వలు గచ్చుచేయుటకు
ఆయ త్త పఱచు"మనె అపుడు చోడాణి
ఆ యు త్తరువు నంది అపుడు
మంత్రులును
కాశీల వుప్పర్ల గడిలోన బిలచి
''వాసిగా కావేటి వద్దనుండియును
కౌలావుల దనుక కాల్వలు దీసి
కాల్వలతో నవుఱ్ఱాంనలు చేసి
ఆలస్యమును లేక అవి గచ్చుచేసి
తెలుపు'' డంచును నాజ్ఞ తీవ్రత నిచ్చి
వేవేగ త్రవ్వియు వెలిగచ్చు చేసి
''నీవు చెప్పినయట్లు ఇప్పుడు మేము
ఆయ త్త పఱచితి''మనిరి మంత్రులతో
చేయె త్తియు నమస్కృతు లొనరించి
చోడాని కెరిగింప చోద్యము నంది
పీడ్యంబు కాశీల కిడి వెనువెంట

''అయ్యా : నీకోరికట్లన్ని జేసితిని''
చయ్యన పోలురాజుకు జాటుల పంపె
పంపిన చటించి పరగ పోలురాజు
కంపటిం పెద్దగు ఘుమఘుమల్లు బిలచి
"సోపుదారము రేపు సొరిది
ముందరలో
ఆమని లేగం నటు మాపువేళ
దండిమలుపు లమర్చి దామెన గట్టి
యుంచగకరె" నంచు నుర్వీశు నాజ్ఞ
వేగ చాటింపగ వేగంబె పోయి
వేగుల చాటించె వేగవేగంబె
అపుడు జలకమాడి అనుష్టానమైన
కృప భూసురార్చన కోరికల్ దీర్చి
పై డి గుడారులో పరమేశు దలచి
పై డి భూషణములు పట్టు తివాచి
పరిపించి చి త్రము పరమేశు చేర్చి
సొరిది తివాచిపై సొంపుగా గూర్చి
భద్రాక్షలును యేడు బంతు లమర్చి
రుద్రాక్ష లామీద రూఢిగా నిల్పి
పొన్నకాయ శిరసు పోలురాజు మోపి
వెన్నున పులితోలు వీడక జుట్టి
పాదాలు మీదుగా పట్టెను తపము
హృదయమందున నీశు బదిల మొనర్చి
పరమేశు నుతియించ పలువిధంబులను
కోర్కెతో సిరాళ్ళ గొందులు మెరసె
మార్కొని పడమర మరి వాన బట్టె

ఉరిమి మబ్బులు గ్రమ్మె, సన సుమంత్రుడను నధిపుని జూచి
ఉత్తరదిక్కు- "వినుము మాధవవర్మ బెజవాడలోను
పడమర మెరసెను పలుమబ్బు వావిరి కుందనవాన గురిపించె
గ్రమ్మె ఆవులమందలో నా పోలురాజు
విడివిడి జలధార విడలక గురిసె వాసి కెక్కగ పాలవాన గురిపించె
ఘంచి కురువసాగె మొరబెట్టి వాన చేసిన పుణ్యంబు జెడదు యేనాడు"
మించియు గర్జిల్లె మేరుపు గదల పట్టు వురుదాటను పరగంగ బూని
ఉఱుములు మెరుపులు ఉరవడి సాగె గెట్టల సెలకోల నెత్తి యాదవులు
పరికించి చోడాణి ప్రధానిని జూచి తమకించి క్రేపుల తగవేగ విడచి
"వాగులు వంకలు వడి పొర్లసాగె క్రమమొప్ప పేరుల కౌలాల బిలిచె
తగ భయదమౌ వృష్టి ధరణి గంపించె"

## గచ్చుకాలువ వెంటు పోలురాజు చోడానికి పాలు పంపుట

'సురభిదేవత రమ్ము ! సుర కలికిచిలుక రావె కామేశ్వరమ్మ ?
ధేన్వ రమ్ము ! తొలకరిమెఱుపు రా ! దురితసంహారి !
గరుడుని తల్లి రా ! గంగ రావమ్మ ! రాచపీటి ఆవు రా ! రాహంస రమ్ము
పాలవెల్లి రమ్ము ! పాంచాలి రమ్ము ! పెయ్యలతల్లి రా ! పెరుమాళ్ళు రమ్ము !
చాలకొడుకుల తల్లి సాధువ రమ్ము ! అమరావతి రావె ! అంజనీదేవి !
శ్రీలక్ష్మి రమ్మిపుడు సిరిముద్దుబాల ! రాముదేవి రమ్ము ! రత్నమాణిక్య !
అల సరస్వతి రమ్ము ! ఆవుల రాణి ! ఆణిముత్యము రమ్ము ! అమరుల తల్లి!
శృంగార మల్లెరా చిత్తర్వుప్రతిమ ! పంచరత్నము రావె ! పరవుపకారి !
గంగా భవాని రా కావేరి రావె ! కంచి కామాక్షమ్మ ! గౌరి దేవమ్మ !
సురరాణి రావిటు సొగసుల తల్లి ! కల్పతరువు రావె ! కళ్యాణి రమ్ము !
మారాడ కిటురావె మదనుని తల్లి ! శ్రీరంగకన్య రా ! చిట్టిముత్యంబ .
పార్వతీదేవి రా ! భద్రకాళి రావె ! చిలుకలకొలికి రా ! చిగురబోడి రావె !
తోరన్న గోపిక్కడు గోపి రావమ్మ ! యలమంచిగంగ రా ! యశోద రమ్ము !

పాలబిందెల తల్లి : భాగీరథీ రా :
ఇంద్రునితల్లి రా : యెరుకుసాసమ్మ :
గజవరధుని తల్లి : కౌసల్య రావె :
సొనవాన రావె : ఓ శోభన రావె :
బొండుమల్లే రావె : పుష్పము రావె :"
హస్తమెత్తి మ్రొక్కి ఆవుల బిలచి
ఇచ్చగా లేగల విడిచి పితుకగా
దూడలు ఒకచన్ను తొణికి కుదు
వగను
కడమ చన్నుల పాలు కాల్వలై పార

పితికి పోసిన పాలు పెద్ద యేరుగను
ఉపకముతో కలిసి ఉప్పి పారగను
కాలువలో పాలు గంగతో కలిసి
వాగు వంకలు నిండి వచ్చె పాలేరు
పాలతెప్ప సురుగు పచ్చివెన్నలును
కావేటి తెగదట్టె కరకంట దయను
సరగ ధ్యానంబును చాలించి రాజు
మరి వేగ తిరుమందు మరుమల చిలచి
"బంధువులును మీరు పాలేరువెంట
మందితో తిరుమందు మల్లును బోయి

## తిరుమందుల మల్లుని పోయి కాలువ వెంట పాలు పంపితిమని చోడానికి చెప్పుమనుట

చోడాణి పొడగని సుద్దులాడియును
అడిగిన అమృతము అంపితి మనుచు
ఒప్పించి రావోయి ఓ మరిది"యనెను
పంపిన తిరుమండ్లు పల్లకీలెక్కి
మూడువేల గోవులు ముందు నడువగ
వేడుక పాలేరు వెంటను కదిలె
మ్రోతలు వినుచును కూతలాడుచును
ఖాతిగా పాలేరు పరుగులు జూచి
పొడుగుచెడ్డెక్కియు బొబ్బరింపుచును
వడివడి పాలేరు వచ్చె ననువారు
పాలసంద్రంబని పల్కిను ప్రజలు
పాల్వేరు కన్నులపండుగ జూ స్తిమి
అంతట పనులవా రలివేగ వచ్చి

రంతు చేయును వచ్చి రాజుకు చెప్పు
పట్టపేనుగ నెక్కి పరగ చోడాణి
అట్టె పాలేరు జూచి ఆశ్చర్యపడెను
బ్రాహ్మలు మంచుగా ప్రజల కా
వెనుక
అమృతము సెలవిచ్చె అనువేగ త్రాగ
పాలు గలిగెనిక ప్రతితి మనుచు
పాలను జూచి యు వాలువాలనుచు
స్నానము చేయుచు దండమనువారు
పానము జేసియు పలికెడివారు
యాదవుల పుణ్యాన నయెననువారు
ప్రతికితిమి పోలాజుభాగ్య మనువారు
వారిగోవుల పుణ్యము వారిపుణ్యమును

వారి సంపద చాల వర్ధిల్లు ననుచు
చేయెత్తి మొక్కుచు శరణనువారు
వెయ్యి నోళ్ళను నాడ వినియె చోడాణి
తిరుమందులు పల్లకీల్ దిగిరి వేవేగ
కరినుండి దిగియెను ఘనుడు చోడాణి
ఆవేళ తిరుమందు లపుడు చోడాణి
వేవేగ అంజలి వెస జేసికొనియు
కౌగలించుక యేటి కట్టపై కెక్కె
పొంగి పాలును కట్ట పొర్లగ జూచి
పొర్లిపోయెడి పాలు పోకుండ నపుడు
కలియుగ చోడాణి కట్టె ఇసుకతో
కరముల చోడాణి కట్టుట జూచి
తిరుమందుల మల్లు తెరగొప్ప ననియె :
"ఈవు మమ్ముల ముందు వెట్టికి బిలిచి
మీ వెట్టి ముందాయె మేము చూడంగ"
అన విని చోడాణి అల్లున నవ్వి
చనువున చెయిపట్టి సరసంబు లాడి
"తమ్ముడు పోలాజు తనయంతవాడు
అమ్మహీపతి మర్ది వనవచ్చు నీవు"
సల్లాపములతోడ సభ కరుదెంచి
ఉల్లాస మొప్పంగ ఉర్వీశు డపుడు
పట్టపుదేన్గులు రెండు పల్లకిల్ కొన్ని
పట్టు పడావళ్ళు పసిడి పల్లాలు
[illegible] తేజు వేను పందిళ్లు

చొక్కంపు వస్తువుల్ సూడిదె విడియ
చోడకాసుల ముద్ర చెల్లింపు డనుచు
విడియంబు లిప్పించి వెడలంపె రాజు
పదినూరు గుత్రాల పట్టెమ మురహరు
పదిలము చోడాణి పంపె వెంబడిని
చోడాని పంపిన సూడదెలన్ని
కడుచేగ పోలాజు గైకొని తాను
పల్లకీలను నవపంజు గొడుగులును
జల్లులు యిన్నారు జమిలి దెక్కెములు
ఏనూరు ఆవులు ఏనుపోతెడ్లు
సానటిరిన మణుల్ సల్లుదెద్దులును
బంగారు తబుకుతో పట్టువస్త్రములు
రంగుగా నందికాసులు రత్నభూషలును
ఆకుఁ పోకలు ఆగరు పన్నీరు
ప్రాకటముగ నిడి పట్టెమ మురహరుని
పట్నాన కంపెను పరగ పోలాజు
పట్టెం మురహరు ప్రభున కొసంగ
నవ్వుమ చోడాణి నరనాథు డంది
నివ్వెఱ నందికాసు లెల్లెడ చెల్ల
చోడా ని చాటించె సొరిది పట్నమున
చోడాణి కాసులు చోడముద్రలును

మరుక్షణములో చెల్ల మంచలో చాచె  తనవేగ పాలేరు విడిపట్టు పెట్టి
మరిదైన తిరుమంచ మల్లుడు వించె  గోపుచు చెరుకూరు కావు చేరగను

## శ్రీరంగమునుండి ఆలమంచ సమేతముగా వెడలి చెరుకూరువద్ద విడుదు లేర్పాటు చేయమని పోలురాజు తిరుమండుల మల్లుతో చెప్పుట

తల్లించ పోలాజు తన కాజ్ఞ యిడగ  చెరుకూరు ఇది మన జన్మపావనము
తర్లగ వేలాలు తన మంచలెల్ల  చెప్ప చూపగదచ్చు చెరుకూరు
నడి తముకు చేయించె నపికీలు బట్టి  మనకు''
పడదీసి గుడహార్లు బరుకాన పూని  అప్పుడు సంతోషమంది రంచణుడు
మక్కెన యెద్దుల మన్నె సంపదలు  అల్లుడు పల్లికొండ యాదవపరులు
క్రిక్కిరిసి గదిలెను బుక్కాయిపెల్లె  వల్లవ పోలాజు వసుధ కొల్వుండె
జవ్వాజి పిల్లలు జాలె డేగలును  పాలించి శ్రీరంగపట్ట మేలేదొ
అవ్వారిగా పోక లాకుమోదలును  కలియుగ చోడాణి గంభీరముగను
బియ్యపు గోనెలు పెద్దకావళ్ళు  మంత్రుల జూచియు మరియు
వచ్చిన గుడహార్లు వరుసన గదిలె  నిట్లనియె
అందలాల్ పల్లకీ లందముగాను  ''మంత్రులారా వినుడు మరియొక
పొంచుగా కదిలెను పోలాజుమంద  మాట
పందుముల రఘుపతి బలములు గలె  వైళమ పోలాజును వరశి జూచితిమి
సందు లేకుండను సన్నాహములతో  పోలాజుకు మనకు పొందొనగూడె
చెరుకూరి పడమర చిలకలమ్రి  పరగంగ మన వెట్టిపనికి రాకెవరు
మ్రికి పడమట మందలు దిగెను  ఏరెట నుండిదో యెరిగింపు డిపుడు
చిలకల మ్రిక్రింద శివుమంద నిలిచె  ఎవ్వరు ఎగిరించి యెచట నుండినను
కొలది చెప్పగరాని గుడహార్లు ఎత్తె  దవ్వుల నుండిన దాచకు'' డనుచు
''చెరుకూరు ఇది పుణ్యక్షేత్రము  అడుగ సుమంతుడు హస్తముల్
మనకు  మొగిచి

"తడవేల చెప్పెద ధరణీశ వినుము
మూడు లోకాలకు మూర్తుల రీతి
మూడు పట్టణములు మొదల
నెప్పుడును
వొరగల్లొక్కటి నొరసి చూచినను
పేరుక గల్గిన కంచి పెద్దపట్టంబు
వాటికి యెక్కువ వరిమిల్లుయంత
పాటించ నెల్లూరు పట్టమనంగ
మూడు పట్టణములును మొదటినుండియుఁ
తోడుగ పట్టాలు దొర లేలుచుండ్రు
కచ్చ కెర్వొండు ముక్కంటి కాలుండు
హెచ్చుగా నెల్లూరు నేలుచున్నాడు
వచ్చునో రాడేమొ వాడు ముక్కంటి
నిశ్చయం చోడాని నిజము నామాట"
చెప్పి చోడాన సెలవిప్పి పలికె
"ఇప్పుడే తెప్పించి వెట్టి చేయింతు"

## నెల్లూరుప్రభువగు ముక్కంటిని కావేరివెట్టికి తీసికొని రమ్మని చోడాణి పట్టెము మురహరుని పంపుట

పదినూరు గుర్రాల పట్టెము మురహరు
చదురుకు పిలిపించి చనువిచ్చి పలికె
"నెల్లూరికిని పోయి నే చెప్పినట్లు
కాలుడు ముక్కంటి కాలుని బట్టి
తలమీద బంగారు తట్ట లెత్తించి
చలికెపార భుజాన చేత గుద్దలిని
తన్ను గొల్చెడువారు తానును మరియు
మన్ను మోయంగను మానక బట్టి
తెర్ల నీయక వారిని తీసుక రమ్మ
తర్లుండు లె"మ్మని తాంబూల మిచ్చి
మురహరు బంపిన మొనయయి కదిలె
పరుగున గుర్రాల పల్లముల్ కట్టి
పరువడి నెల్లూరుపట్టము కొచ్చె
సొరిదిగా ముక్కంటి శూరులు గొలువ
కైలాసపతి రీతి కాలకంఠుండు
బలములు ఇరుగడ బలసి కొల్వంగ
ఛప్పన్నదేశాల చనువరుల్ దొరలు
అప్పుడు కొల్వగ అమరేశుసుతుని
కాలకంధరు బోల్లి కాలకంఠుండు
నెల్లూరు కొలువుండె నేర్పుతో నపుడు
పండ్లు గీటుచు వచ్చి పట్టెమురహరుడు
నిండిన కొల్వులో నిలచి యిట్లనియె :
"మురహరుడు నా పేరు ముక్కంటి
వినుము
శ్రీరంగమును రాజసింహుండు ఏలు
కలియంగ చోడాణి కత్తుల బోను
శూలాల పాతర శూరు డతండు
చోడాణి పంపె నిచ్చోటికి నన్ను

కడలేని వెట్టగు కావేరివెట్టి
ముక్కంటి నీమీద మొక్కిణ ముంచి
కక్కసు మాని నీ కలవారు నీవు
వెట్టికి వే రండు తట్టలు బట్టి
పట్టు చుట్ట లివిగో పారలు ఇవిగో
కొట్టును తిట్టును కొల్వు వెల్వాడుదు
ఇట్టనట్టును చూడ నిక నేమి కద్దు
తొలగిపో లేరిక దొరికితిరీరు
బలములు నీవును పదుడు వెట్టికిని
అన్నము కుడువ నివ్వాలశ్యమగును
నిన్ను తెమ్మన్నాడు నివ్వనే పెబతు
పదుడోయి ఆపద పతనేల మీకు
పదపద గొట్టున పనికందవలెను''
ముక్కంటు డప్పుడు ముక్కో-
పమునను
"ఎక్కడి మాటలు ఎరుగ కాడితివి
దిక్కు మీకెవ్వరు దిగుమంటి చదురు
మ్రొక్కిరాజులు గొల్చె ముక్కంటి నేను
చోడాణి యెవడురా: చూడ
మెన్నడును
ఏడవాడవు నీవు ఎఱుగ కాడితివి
వెట్టి యనగ నేమి: యెక్కడి వాడ:
ఎట్టు వస్తివి నీవు: ఎట్లంపె తాను
ఎక్కడి కావేరి ఎవరు చోడాని:
ముక్కంటి నెఱుగడా మూర్ఖుడు తాను
దొడ్డ కొంచె మెఱుగ తోడుగాడతడు

గడ్డు మించచడు గౌరవమునను
గురుతెఱుంగడు తం గురుపును నేను
బొరా నిబద్దిగా అంపెనా నిన్ను
ఇతడు మా తండ్రియో యీశ్వరు
గొలిచె
ఇతనికి వరములు ఇచ్చె మాతండ్రి
కంటిరా: మీరు ఏనక్కంటుడ నేను
వింటిరా చోడుని కెంత గర్వంబు
మా తండ్రి శిష్యుండు మాకు శిష్యుండు
మా తండ్రి భక్తుండు మాకు భక్తుండు
మూడుకన్నులవాని ముద్దుపుత్రుండ
మూడుకన్నులు గల మూర్తిని నేను
తనకన్న ఇనుబడి ధరణియు గలిగి
తనయంత దారలు డాసి కొల్వంగ
ఏనుగుల్ గుర్రాలు పెంచైన
కలిమి
కానక చోడాని కావరంబునను
కన్నులు మూడును గలిగినవాడ
కన్నులు రెండును గలవాడు సాటి
దళముల సరిరాడు తక్కువ తనకు
పాలింప యెందును ప్రాపుడు గాడు
ఇందుశేఖరు వర మిది యొకటిగాని
ఎందుకు సరిరాడు ఏడి చోడాణి
వెఱచి వానికి మేము పెట్టి చేసెదమ:
మురహరుడ మీరాజును మురియకు
మనుము

తిరిగి పో చెప్పుము దిక్కు నీకెవరో
మరియు పంపిన వారికి మాట లింకేల
దూతతనము బూని దుర్భాష లేల
కోతి గద్దింపులు కొరగావు పొమ్ము
సొరిది నీరాడిల్లు సొచ్చిన రీతి
ఎఱుగడు చోడాని యెరుగడేపట్ల
గుడ్డెద్దు జొన్నాట గు ర్తెరుగ నటుల
చోడాని మేలును చూచితి పొమ్ము
కొలు వెళ్ళిపో"మ్మని కోపంబు చేసె
చలమున మురహరుడు చదురెక్కి వచ్చి
"ముక్కంటి విను విను ముందెఱుగ లేవు
నక్కటక్కులు మాను నారాజు నెదుట
బలసి దుక్కింటి యెద్దు బసవన్నమీద

కలసి అంకెలు వేసి కాలు ద్రువ్వినట్లు
పొట్టకొవ్వున రాజు పోనాడితీవు
పట్టభద్రుండును పరువు లేకుండ
నీళ్ళకు చుల్కన నీవెంతనాక
కలియుగ చోడాని ఘనుడు మారాజు
శివుని పుత్రుడనని చిన్నెలు బోకు
అవు తెఅంగెరుగవు ఆమికతోను
బలము లేదని వేడబము బూనబోకు
వైళంబె వెట్టికి వేంచేయు మటకు
మూడు కన్నులు కల్గి మురియు చున్నావు
కడలిలో చేపలకు కనులెన్ని గలవు
కలియుగ చోడాని ఘనునికి ఈడ
మరియొక రైతేను మన పెట్టగలర ?"
పయినున్న రుద్రాక్ష పట్టు పచ్చడము
భయభీతి లేకను పట్టె మురహరుడు

## ముక్కంటి పట్టెమ మురహరుని శపించుట

కాలాంతకుండు ముక్కంటి కాలుండు
కాలకూట విషంబు కదలంగ బలికె :
"నీవన నేమిరా నీచుడా వోరి :
శివుని పుత్రుడ నేను చెంగు బట్టితివి
పట్టిన నీమేను పగల శపింతు
మిట్టిపడ్డుంటివి మిక్కిలి చెడుగ :
భర్మ మూడెసు మేను కాల్తుర వోరి,

అమరేశు పుత్రుడ నైతిన యేను
తన తల్లి పతివ్రతధర్మ మైతేని
వీని అశ్వబలంబు వీని మేస్వాఱుతు"
కొణిదెడు తీర్థము గోరెడు విభూతి
అగ్నిసూక్తము చదువు చతనిపై చల్లె
పుట్టుపాప లగుచు పోదు రటంచు

పట్టెమ మురహరుపై బారజల్ల
వేడి మంగలముతో వేచిన రీతి
పడిరి భయంబున బలుమూర్ఛ తోడ
తొల్లిటి రూపముల్ తొలగె వారికిని
తెల్లని మేనితో తెప్పరిలి రంత
ఆడకాడకు రూప మాగోచరముగ
చూడ ఘోరంబై న చురుకులు బుట్టె
కనుబొమ్మ వెంట్రుకలు
కన్నురెప్పలును
తనువెల్ల తెల్లనై తల్లడింపుచును
వెలవెల బోవుచు వేడి మంటలతొ
పిల్లికన్నులచేత బెగడి వారంత
అతడు తెల్పు అతని అశ్వాలు
తెలుపు

ఆతని గొల్చినవార లందరు తెలుపు
తెలుపు రూపులతోడ దెరలి
పచ్చియును
కరికాల చోడాని కడకు నేతెంచె
ఒకపాటి యెండల కోర్వగ లేక
మొక్కి చోడానికి మొర
పెట్టిరపుడు
చోడాని గని వార్ని చోద్య మందుచును
"ఏడవ్వారలు మీరు ఏ దేశమయ్య
తెల్లని మనుజు లే దేశాన గలరు
తలిదండ్రు లీలాగ తరుణు లీలాగ
మీరాజు ఈలాగ మీది యే భూమి ?
మీరు మొక్కగనేల మొరపెట్టనేల ?"

## ముక్కంటి శపించినాడని పట్టెమ మురహరుడు చోడానితో చెప్పుట

చోడాని యడిగిన శోకాన వారు
"ఏడవారము గాము ఇదియె
మాభూమి
నిన్ను గొల్చినవాడ నీబంట నేను
నిను నమ్మి తరతరాల్ నిల్చినవాడ
పట్టెమ మురహరుడ బంటును నేను
నెట్టన బలముతో నెల్లూరి కరిగి

కక్కసి ముక్కంటి కాలుని బట్టి
ఇక్కడికిని వాని నీడ్చి తెమ్మంట్రి
అయ్య నీ సెలవిచ్చి నానతి బోయి
గయ్యాళి ముక్కంటి కాలుని జూచి
పాలించి శ్రీరంగపట్ను మేజేటి
చెలుపుడు చోడాని సేనపుడంబి
పట్టెమ మురహరుడ పనిపడి తాను

వెట్టికి రమ్మని పెట్టంపెనంటి
అన్నపుడు ముక్కంట
హంకారమునను
తన్ను తా పొగుడుచు తమను
పోనాడె
అడ్డ మాజ్ఞయు లేక అతడు
గర్వమున
మూడుకన్నులవాడ ముక్కంటి నేను
కలియుగ చోడుని కన్నులు రెండు
వెఱుపక నన్నెట్లు వెట్టికి బిలిచె
అయ్య యీ దుర్భాష లాడిన కినిసి
పయినున్న చెఱగును పట్టి దిగనీడ్చి
నయమున బోధింప నాటదు నంత
పయిన భస్మోదకం పారంగ జల్లి
పుట్టుపాపలు నయి పొమ్మను
చతడు

కట్టడి యిటువంటి కార్యము జేసె
నీయంత వాన్గొల్చి నిజరూపు బోయి
అయ్యయో పుట్టుపాపల మైతి మేము''
చెప్పిన చోడాని చెవుల లోపలను
కుప్పెకోలలు నాటి కుమ్మినట్లయ్యె
వెల్లని కన్నులకు పెచ్చె కోపంబు
కల్లరి ముక్కంటి కాలు డిట్లనియె :
''వినుము సుమంతుండ వీడెవ్వడనుచు
మనమున నూహించి మనము బిల్వంగ
నంపిన మనుషుల నత డిటువలెను
శపియించి యిట్టుల చేయంగవలెన ?
ఎంత గుండగు ? వీని కెవ్వని బలిమి ?
దాత యెవ్వడు వీని దైవంబు
యెవరు ?
కోపంబు పెచ్చును గొబ్బున నాకు
ఇప్పుడె వాని వా రైతిగింపు'' మనిన

## ముక్కంటి చాటువ లేక బ్రాహ్మణ చాటువ (ముక్కంటి జననమును గురించి మంత్రులు చోడానితో చెప్పుట)

ప్రధానులు లేచి ప్రస్తుతి జెసి
చేతులు మొగిడిచి చెప్పచున్నారు :
''అడిగితి విపుడు నన్నతని జన్మంబు
తడవేల జెప్పెదంతయును నిపుడు
వినుము

పేద బ్రాహ్మణుడైన విరూపాక్షభోట్లు
తా దేశకఱువయి తావును దర్గి
నలుగురు బిడ్డలు నాతియు తాను
వలపోయు చాకట వలసలు పోయి
కొండొక రామాస్థకూటము చేరి

తండికి యాచించి తెచ్చువు గర్గానికి
యింతి బిడ్డలు తానువి స్తరాకులును
యెంతయు సమకూర్చు విధమున
దాము
అయ్య రేపును మాపు నాయ త్తపంచి
వేయు వి స్తరులును తీయు వి స్తరులు
ఆ విధి గుడుచుచు నాలు బిడ్డలను
అవధి లేకను మఠ మందున గడుప

అతని బిడ్డయు ముద్దు రతని
భార్యయును
హితముంచి పోయిరి అంత్యముగూడ
పుత్రికల శోకాన పొలతి శోకాన
వెతపడి బ్రాహ్మడు వెగంగరేక
పాటుబడి తిన్నాళ్లు పడతిబిడ్డలకు
కష్టపడు పెద్దరి కడుపుల కనుచు

## విరూపాక్షభొట్లు భార్య అస్తికలను కాశిలో కలుప బయలుదేరుట

సంసారము ఇకను చాలని యతడు
అస్తుల ఇక్షీచర్మమందున పొదివి
ఉత్తర కాశిలో నుంచెద ననుచు
పుత్రిక దీసుక భూసురుడు కదిలె
దినముల వెంబడి దేశాలు గడిచి
వనములలో నడిచి వారు రాగాను
బ్రాహ్మణు కూతురు పార్వతికన్య
తమ తండ్రి నడవిలో దాహంబు
నడిగె
"ఆడవిలో దాహము అమ్మెటదెత్తు"
పొడువు చెట్టెక్కె తా పొడగని
దిగియె
"ముందు ఊరో పల్లె ముందరున్నాది
ప్రొద్దుపొడ్వున దొడ్డ పొగ గంటి తల్లి

మనుజులు వుందురు మా యమ్మ
పదవె"
కానలో పల బడి కడుత్రోవ గనక
అడ్డము ద్రొక్కక అయ్యబిడ్డయును
దొడ్డ యెండిన వరుగు త్రొక్కుచు
రాగ
మన్నెశంకరు పుత్రు లన్నదమ్ములును
కానలో విట్టయ్య, కాలయ్య తాము
బలియులై వేటాడ పరిపరి గతుల
పెళపెళ త్రొక్కుచ బ్రాహ్మడు
రాగ
వీక వింట్లెక్కిడి వేయుదా మనుచు
మాకు లండగ నుండ మరి చేరవచ్చె

# అడవిలో విరూపాక్షభొట్లు ప్రొద్దుగ్రుంకి బోయలవద్ద కేగుట

పొంచి చూడగ సపుడు పొడగట్టె విప్రుడు
పంచిన విండ్లను వారటువై చి
పాపము వచ్చేని పాదాల కెరగి
చంపిన కటకటా సాగిలి మొక్కె
ఆశీర్వదించుచు నా బ్రాహ్మణుండు
"కాశికి బోవుచు కంటిమి మిమ్ము
పోలేము బాలతో ప్రొద్దు గ్రుంకినది
కలకాలమును కీర్తి గలుగును మీకు
ధర్మ మీ ప్రొద్దున దాచి మమ్ములను
నిర్మలమతులార నెనరుంచి మీరు
తెల్లవాఱిన వెనక తెరువు జూపియును
వెళ్ళనంపితె మీకు నభివృద్ధి యగును"
కానియ్యి మంచిది కాలవిట్టయలు
వానిని దోడుక వచ్చి రింటికిని
నట్టడవిలోపల నట్టుపమీద
ఆట్టుక పై వారి కర యేరుపఱచి
బియ్యము పప్పును పిండితేనెలును
నెయ్యము మీరంగ నిడె చాల పండ్లు
చమురుకల్పులు మంచి షడ్రుచు లెల్ల
బ్రాహ్మణు కిడె స్వయంపాకము జేయ
ఱుమీద సంధ్యనుష్ఠానముల్ దీర్చి

తటుకున కూతుతో తా వంటజేసి
భుజియించి నిదురించె భూసురు డటక
విజనాటవిని భీతి యెంతయు లేక
భల్లున తెలవార బ్రాహ్మణుడు లేచి
తర్లిపోదామని తనయను లేపె
భీతి కడుపు జొచ్చె బిడ్డేర్వసాగె
"ఓ తండ్రి నడువంగ నోపగ లేను
కాళ్ళు బొబ్బలు వోయె కదలంగ లేను
బిళ్లలు గట్టెను బిరుసుగజ్జలలొ
మీగాళ్ళు వాచియు మిసమిస మెరిసె
వంగవు నాకాళ్ళు వాచియుండుటను
సలపరించెను మేను సన్నపు వెచ్చ
అలసితి లేవలే నయ్యేమి సేతు
ముగ్గురు అప్పలు ముదమొప్ప తల్లి
అగ్గిపాలయి బోయి రచ్చట వారు
చావు లేదాయెను చంపు వో తండ్రి
తావు తర్లగ లేను తండ్రి యిచ్చోట"
"పాపపు మాటనకు పాపరో నీవు
ఓపినంత నడువు మొక కొంతసేపు
ఎత్తుక పోయెద విను" మట ననిన
చిత్తము ఝుల్లన చింతతో బలికె:
"దిగవిడ్చి పో తండ్రి దెస వచ్చె నాకు
పగవాడి వైతి వీ పట్లను నీవు

తగదనకు మని పల్కి తండ్రి
రోకించి
వగపుతో కూతురు వదన
మీక్షించి
"కులము గోత్రముగాదు కూతురా
వీరు
చెల్లంబో భూద్రులు చేరి వుండుటకు
మన్నెవారలు బుధుమాంసము
గుడుతురు
ఎన్న బ్రాహ్మణకుల మెక్కువ
మనది
పాప ముందలి మన బ్రాహ్మణ
యింట్ల
లోపెట్టి పోయెద నొక కొంత
నడుపు
ఇచ్చట ఉంచుట విహితము గాదు
అచ్చట వుంచెద అమ్మ పదమ్మ"
బ్రాహ్మణితో బిడ్డ ప్రతిమాట లాడె
"బ్రాహ్మణ యింట్లను పరగ
తానుంచె
కట్టెలు తెప్పించి గడ్డి మోయించి
వెట్టిచాకిరి చేయ వెఱపించి కొట్టి
తిట్టి పసులపేద తెయిందురయ్యో
గొట్టు మిట్టావిన కోపింతురయ్యో
తోటివారై రేసు దొడ్డ చూడరుగ
దొడ్డవారలు చెడి తుడివాండ్ల జేర
ఉంచేరు గౌరవ మొప్పగించిచట
ఉంచక ఉంటేసు ఉరిపెట్టి చంపు
తప్పదు నామాట తక్కంగ లేదు
అప్పగిం"చనుమాట కా విప్రు డదలి
"ఏలాగు వుంచిపోదీ యడవిలోను
కలకాలమును మోసి కనియెను తల్లి
కడుపెట్టు భరియింతు కాళ్ళు ఎట్లాడు
పడుచు బుద్ధులు మాను పడవె
పోదాము"
అప్పుడీ మాటలు ఆడగ తండ్రి
నొప్పితో నెలుగెత్తి నాగులుచు
జూచి
"బలిమి చేసితివైన ప్రాణాని కెఱువ
నాలికె పెరుక్కొందు నాన సీతోడు"
బిడ్డాడు మాటకు బెగడి బ్రాహ్మణుడు
"ఈడ యెవ్వరు లేరు ఇక నేమి
సేతు."

## విరూపాక్షభొట్లు తన కుమార్తె పార్వతిని అడవిలో కాలయ్యవిట్టయ్యల తల్లి దండ్రులకు అప్పగించి వెళ్లుట

కాలుని తలిదండ్రి కాలవిట్టయను
నలువురి నటు బిలచి నాతిని జూపి
"నలిబడి యీ బాల నడుపంగ లేదు
చెల్లంబో నడుమను చెల్లి పొయ్యేను
గోల సుమి మీరు కృప వుంచు" మనెను
"తల్లిదండ్రులు మీకె తన బిడ్డగాదు
కడుపున గనినావు కాలవిట్టయల
పుడమి గన్నులు గన్న పుత్రిక మీకు
కన్నది మీ తల్లి కాలవిట్టుండ
చిన్న బాలను మీకు చెల్లనుకొనుడు
ఆడతోడగు మీకు ఉరమర లేక
చేడె మీ చెల్లె"ని చెప్పి వప్పించ
కాలుని తలిదండ్రి కానని వృద్ధు
కాలుడు విట్టుడు గజగజ వణకి
ధరణీ సొగిలబడి తల్లిదండ్రులును
పరదేశ విప్రుని పదముల కెఱిగి
"పాప మొడిగట్టకు బ్రాహ్మణుల్ మీరు
ఈ పసిపాపను ఎటుల బెంచెదము
అంటగూడదు మిమ్ము అగ్రజు లగుట
వంచక మేలాగు వండి కుడ్తిడిని
కండ్లు కానని యట్టి కపోతులము మేము
కుండలు కడవలు గురుతెఱుగ లేము
ఒకనాటి పనిగాగ వుంతుమా మేము
అకట నా తనయులు అడవి మృగాల
వారు వేటాడుచు వత్తురో రారొ
అరణ్యముల నుందు రన్నదమ్ములును
మాకులం వారైతె మణగి యుండెదరు
ఈ కన్య బ్రోచుట నేరము గాన
అయ్య నీబిడ్డకు అలసట దీర
పొయ్యేరు గా నుండు భూసురో త్తముడ"
కాలుని బ్రాహ్మడు కని వేగ పలికె
"తల్లిదండ్రులు మీరు తమ్ముడ నేను
పేరు కీర్తులు మీవె పెంచుకొ"మ్మనెను
వేరు చేయకు మని అనియేక చెప్పె
ఆశించి ముదుసళ్లు ఆడబిడ్డనుచు
దోసి లొగ్గియు విప్రుతో నమ్మబలికె
కాలయ్య విట్టయ్య గ్రక్కున లేచి

చెల్లైని బ్రాహ్మణచరణముల్ ముద్దై ఘటి యెడబాయక గౌరవంబునను
పలుమారు బ్రాహ్మణు పాదాలు ముట్టి ముద్దు చెల్లెలనుచు మోహంబుతోను
తలమీద చెయిబట్టి తల్లిగొడ్కలును ఇద్దఱు చెల్లని యీడేర్చి పెంచె
కడ స్వయంపాకము ఘనముగా నిచ్చి కన్న చురులుకన్న కనని పుర్లెచ్చు
అడివెళ్ళ నంపిరి యన్నదమ్ములును అన్నట్లు పెంచిరి అందఱు గపుడు
తమ బిడ్డయే యని తల్లిదండ్రులును ఏకాంగియై విప్రు డేగుచెడనెడను
ప్రేమమీరగ బెంచె పెంపు తోడుతను పీకతోడుత కృష్ణవేణిని జేరి
ఆడతోడు గలిగె నన్నదమ్ములును కోరి యా ధరణాలకోట రేవునను

## విరూపాక్షభొట్లు అమరావతివద్ద కృష్ణానదిలో స్నానము చేయబోవుట

అరూఢిగా స్నానమాడ దలంచి అమరావతి వెలసిన అమరేశ్వరుండు
తనతోటి విప్రులు స్నాన మాడగను బ్రాహ్మణు కనుగాని పకపక నవ్వి
తనకేమి గతిలేదు ధర్మంబు చేయ అతివృద్ధ విప్రుడై యమరేశ్వరుండు
వారిలో గలియక వంపుకు నరిగి జతపట్టి పంచాంగ జపమాలపేరు
మరిచాటు నుండిన మడుగులోపలను శిరమున లింగము చేత విభూతి
తాను దొంగిలి కృష్ణస్నానము జేయు హరహర యని గంధ మక్షత లంది
మునిజన హృదయుండు ముక్కంటి దేవాలయమునుండి దేవదేవుండు
హరుడు

## అమరలింగేశ్వరుడు విరూపాక్షభొట్లును దానమడుగుట

తా వచ్చి బ్రాహ్మణు దరికి దీవించి తా బెట్టి గంధము దగిన యక్షతలు
విభూతిని యొసంగి విశ్వనాథుండు సంకల్పమును జెప్పి సంతోషపఱచి

కొంకక దానము గోరె బ్రాహ్మణుడు
"దొంగచాటుగ నున్న దొడ్డ
మడుగునను
వంగి సాన్నంబాడ వచ్చెను వీరు
గతియు మోక్షము లేదు కడుపేద నేను
ఇతనికి దానమే మిచ్చెద ననుచు
ఇయ్యక పుచ్చుట విహితము గాదు
అయ్య నాకునుగల ఆస్తి జెప్పెదను
బ్రహ్మకమ్మివి రెండు పాతధోవతులు
ఇమ్మంచె యొక్కటి యిచ్చెద మీకు
నీకు నాకొక్కటే నిజము నా మాట
ఒక రూక యియ్యలే నో యయ్య
నేను"
అప్పుడు ధరణి కోటమరేశ్వరుండు :
"వప్పజాలను పాతవల్లె నో యయ్య
దొడ్డవాడను నేను తోలెపు ఈవి
గుడ్డపాతను వల్ల గురుతెరుగ లేవు
కొంగులు మాసిన కునికుట్లబొంత
ఇంగమునకు వలె సమర్పించెదవ
సాటి గృహస్థును చప్పచేసెదవ
మేటి దానంబిడి మెలగుము కీర్తి
కన్నెదానం బివ్వు కల్గి యుండినను
నన్నుజూచి లేదనకు నమ్మ వచ్చితిని
కద్దు లేదనకుము గ్రక్కున నాకు
ప్రొద్దెక్కె గుడిజేర పోవలె నేను
ఆలస్యమౌ యీవి కూలితో సాటి
గలిగిన లేదంచె గలద పుణ్యంబు"
అడిగిన బ్రాహ్మణు డయ్యను జూచి
"కడు పేదవాడను గతిలేదు నాకు
అయ్య కన్నియదాన మడిగితి విపుడు
యియ్యవలెను గాని యిటు వినవయ్య
వనితలు బిడ్డలు ఒక నెలక్రిందఁ
చనిపోయె మీ పాదసాక్షిగా నపుడు
కడగొట్టు బిడ్డతో కాశికి వెడల
నడవలేకను చిక్కె నట్టడవిలోను
అల్ల కాలయవిట్టయల కొప్పగించి
చెల్లెని వాప్పించి చేరితి నిటకు
బ్రతికెనో హతమయనొ బ్రాహ్మణు
సాక్షి
ఇంతెగాకిక నాకు ఎవ్వరు లేరు"
అమాట కమరేశు డతిముద ముంది

## అడవిలో విడచివచ్చిన తన కుమార్తె పార్వతిని విరూపాక్ష భోట్లు అమరలింగేశ్వరునకు దానమిచ్చుట

"ఇమ్ము కన్నెను దాన మిహపరం
గలుగును
ఏమతి లేవ్వడు ఇచ్చితి ననుచు
తామసించక కన్నెధార బోయు"మనె
అమరేశు చేయి క్రిందు అయ్యచేయి
మీదు

క్రమముతో ధార్వోసె కన్నెదానముగ బాలకు యౌవ్వన ప్రాయంబు వచ్చె
"అతివె నిచ్చితి" నని అమరేశ్వరునికి కుచములు క్రిక్కిరిసె కురులు
ఆతని చేయుంగర మానవాలిచ్చె గూడుచును
ఈ మహి గలవఱకీ కీర్తి నిలుప విచికిలరదనకు విరపంటె పిరుదు
అమితము దీవించి అమరేశు డరిగె రూపురేఖ విలాస రూపంబు జూడ
నీళ్ళ ధార విడచి నిటలాక్షుకరకును పాపకు యౌవన ప్రాయంబు నిండె
అల్లన కాశికి నరిగె విప్రుండు ఆవేళ ధరణికోటమరేశ్వరుండు
కాలవిట్టయ ఇంట గడపెడు విప్ర

## పార్వతికి యౌవనము ప్రవేశింపగా అమరలింగేశ్వరుడు అర్ధరాత్రివేళ వచ్చి ఆమెను కౌగిలించుకొనుట

ఈవిధం బెఱిగియు నిశివేళ వెడలి ఆమె కౌగిలిగొనె నమరేశ్వరుండు
బ్రాహ్మణసుత తల్లిప్రక్క లోపలను చంద్రపూవును గల చంద్రశేఖరుడు
నిమ్మళంబుగ బాల నిద్ర బోవగను నందిపల్లన గట్టి నాతి చేబట్ట
ఆకాశమునుండి యమరేశ్వరుండు వనితకు తగు పిన్నవయసు రూపము
ఏకాంతమున జేరి యట్టడ్వి దిగెను కన్నెను మోహించి కదలి తా వచ్చి
కాంతకుచములపై గంధం బలంది అట్టడవిని దిగి ఏకాంతమునను
అంతమరేశ్వరు డదృశ్య మాయె పుట్టుభోగిని బొంది భూతేశు డరిగె
తల్లిప్రక్కలో బిడ్డ త్రుళ్ళిపడెగెసి అమ్మదవతికిని నటు చూలు నిలిచె
కలికి గంధర్వేళ కలవర పడెను నెమ్మది గర్భము నిలచె నెట్టనిన
దయ్యమో భూతమో దానవ మహిమొ ఒడలు పలుచబారె వళులు విప్పారె
అయ్యయ్యో యిదియేమి యపకీర్తి తెల్లనాయె ముఖము దేహంబు చిక్కె
యనుచు వడలు పీడగ సాగె వాంఛలు మీరె
కట్టిన చీర్విడ్చి గంధంబు దుడిచి చేడె చిక్కినదాది చిరుతిండి గోరె
అట్టడ్విలోపల నేమనకుండె కోరి వేడుక పులుసు కోరును తఱుచు
ఇమ్మారు ముమ్మారు ఈశ్వరు డొచ్చి కారము తిననోడు కాంత ప్రౌఢుటిని

చడ్డిని కుడువదు సఖియ వాకొల్పు చేడె నడ్చిన కాళు చేతులు తీపు
మందమాయెను నడమన్ను రుచాయె అడకాడకు నిదుర అగ్గలం బాయె
నెలతకు పైకొంగు నిలవక జారు వడవడలై కాళ్లు వచలించు చుండె
పలు చమటలు బుట్టె ప్రబలె గర్భంబు పిడచకట్టె నడుము పిండంబు మెదిలె
రొమ్మునందు గలిసి రోజెక్కువాయె సుకుమారి బిడ్డిట్లు స్రుక్కంగ జూచి
ఇమ్మయి కడుపును వికసించె నాభి

## గర్భవతియైన పార్వతిని తల్లి గర్భ మెటులయ్యెనని ప్రశ్నించుట

ఒకనాడు తల్లి తా వయ్యన బలికె డగ్గుత్తికను బొంది తలవంచి పాప
"నమ్మితి కూతురా! నాకు దాచకుమి మారుమాటాడక మరిమరి యేడ్చి
ఆమ్మరమరలేని ఆడబిడ్డనుచు పార్వతేమనకను పాప వూరుకొనె
దాచక చెప్పుము తల్లి యీ గుట్టు అదలుచు నోరెత్తి ఆబిడ్డ జూచి
దాచితివై నను తప్పు చేసితివి ఆడిక లని తల్లి అనుమానపడియు
నలుసముద్రము చట్టు నాసుతుల్ వార్త "పసిబిడ్డ వనుకొంటి బ్రాహ్మణపిల్ల
కాలయముడు వెఱ్ఱి కాలవిట్టులకు" ఒసుకంత సందివ్వ వికనేమి సేతు
పోతురాజాదిగ భూతసంఘములు తెలిపి జెప్పమనిన తెరువందదాయె
పోతుటీగై నను పొలయంగ వెఱచు కాలయ విట్టయ ఖర్ములా జెవుము"
తల్లి నీమేలుకు దాచకు మనుచు వనములకును బోయి వచ్చిన దనుక
కాలవిట్టులు వించె కాయరు నిన్ను" వనిత తెరువును జూచి వలపోయసాగె
తల్లి యడుగ బిడ్డ తల వొంచుకొనియు అంతట వేటాడి యన్నదమ్ములును
జలజల కన్నులజారగ నీళ్లు పంతముల్ పల్కుచు వచ్చియు వారు
సిగ్గున భయమున జిన్నబోవుచును తల్లికి కొడుకులు దండంబు పెట్ట

## అడవిలో వేటాడి వచ్చి నమస్కరించిన కొడుకులగు కాలయ్య విట్టయ్యలను తల్లి దీవించకుండుట

తల్లి దీవించక దరికొని మండె
"తల్లినటర నేను తనయులా మీరు?
కూళకర్ములు మీరు కొడుకులా
నాకు?
తగ పాపకర్ములు తల్లిదండ్రులున
తగవు దప్పినవారికి ధర్మ మెక్కడిది
చూచితి మీ గుణము చూడజాలనురా
చూచిన పాపము చుట్టును మెడను"
కన్నతల్లి పలుక కాలవిట్టయలు

మిన్ను విచిగి చచ్చి మీదబడ్డట్టు
"కటకట నీవు మా కన్నతల్లివిగ
ఇటువంటి మాటలు ఎట్లాడితీవు
ఏమి పాపము జేసి తేమి తప్పిదము
సామిద్రోహుల మని సారెకాడెదవు
అనుమాన మేమి? మా అవగుణ
మేమి?
అనుమాన మాటలు ఆడకు చెపుమ"
తల్లి కుమాళ్ళతో దరికొని బలికె:

## పార్వతికి గర్భ మెటులయ్యెనని తల్లి కుమారుల సడుగుట

"కాలవిట్టయ పాపకాలముగాక
బాల నొప్పించుచు బ్రాహ్మ డేమనెను?
చెల్లెలటంచును చెప్పడా మీకు
కల్లలాడియు మీరు చెల్లెలన్నారు
అన్నలు యెవ్వరు ఆడబిడ్డెవరు
కానలో మనుజుల కానమెన్నడును
ఈ గర్భము నిలిచె నింతికి నెటుల
తా గన్న చెల్లె గాదని తలంచితిరో?
కనకము జూచిన కన్నెను జూడ

మనసు నిల్పగరాదు మాట
లేమిటికి?
నీ తమ్ముడో గాక నీవు గావలెను
భూతకు నుదుటకన్నుగలవాడు రాడు"
తనతల్లి ఆడెడి తగని మాటలకు
గొనకొని నిప్పుల గుండమై మండె
"చెల్లెలు మాకగు చెడ్డమాటనకు
కల్లలే నీకల్ల కట్టకు తల్లి
ఆ కాంతకును నేను అన్నను అపుట

ఆకాశవాణి ఎరుగు అన్నెపుణ్యములు
ఇది నమ్మకుంచేను వినమమ్మ తల్లి
సొదబెట్టి అగ్గిలో చొరమన్న జొత్తు
మది కల్లలేదని మంట బట్టేను
ఏది ప్రమాణంబైన ఇచ్చేము తల్లి
అమ్మరో మామాట కనుమానపడకు
తమ్ముడు విట్టయ ధర్మాత్ము డౌను
ఈ కర్మ మతనిదో యేనెఱుగ తల్లి
కాకెట్లు పాపము గలిగెనో యేమొ
అనుమాన మొల"దని ఆయుధము
ముట్టె

తనయుడు ఇట్లన తల్లి విట్టయను
"బుద్ధి చాలని కొడుక పుట్టె నీవలన
పెద్దవాడిట్టు ప్రమాణము జేసె
పీడు దప్పెవ్వడు వింధ్యాద్రిలోను
గూడును బాలను? గుణహీను
డితడు"
ఆమాట విట్టయ్య కలుగులై తాకె

కుమ్మరావమువలె కుములుచు పలికె
"నాతోడు ఆ బాల నీతోడు తల్లి
నీతి యెరుగని మాట నీవాడెదేల?
నాతల్లి నీమారు నమ్ము నామాట
కాలుని వల్లను కలిగెనో యెఱుగ
చెల్లె"ని ప్రమాణము చేసె విట్టయ్య
తమ్ముని మాటకు తలవంచుకొనెను
క్రమ్మ కన్నుల నీళ్లు కటకటా
యనుచు

"తమ్ముడా వుండరా ధర్ముడ వీవు
నమ్మవు నన్ను నే నమ్మను నిన్ను
యీటె విండ్లు కటార్లు వెడలంగ
దూసి

వాటైన మనచేతి వజ్రాయుధాలు
వీపు ఆయుధాలు వెళ్ళినగాని
పాపంబు బాయదు పాపడా మనకు"
అవునన పోట్లాడుదా మనుచు
వారలును

## కాలయ్య విట్టయ్యలు యుద్ధ సన్నద్ధులగుట

ఆవేళ వీరజడ లల్లించుకొనిరి
అన్నదమ్ములు పొత్తునన్నము గుడిచి
అన్నకు విట్టయ్య అలిదె గంధంబు
తమ్మునికి కాలయ్య తగ గంధమలదె
తమ్ముడు-విట్టయ్య తానిచ్చె విడెము

విట్టయ్యకన్న దా పీడియ మొసగి
చెట్టపట్టక వారు చేరగ జనియు
యుద్ధరంగంబున నిద్దరు నిలచి
పెద్దకటార్లతో పేరెము జాలి
"అన్న పొడపర నా ఆయంబు జూచి"

"చిన్నపు పొడవర చేరి సన్నివుడు"
వారి పోట్లాటకు వారల తల్లి
"ఎరుగకాడితి మాట యెరుగక చేటు
ఎఱుగకనిన మాట యెగ్గటర కొడుక
వృద్ధుల మమ్ముల విడువగ నేల,
ముదుసళ్ళ చంపుడు ముందుగా మీరు
మమ్ము పోషించను మరియెవరుండె?
బ్రాహ్మణు డెటనుండి బాలసు దెచ్చె?
పల్లెపట్టము గాదు బ్రాహ్మడు రాను
వల్లగాదన నిట వడి దించి పోయె"
కొడుకుల పరిణామ గొబ్బున జూచి
"పడుదుము అగ్నిలో ప్రాణాలు
విడువ
వనితెను ఇచటపు వత్తుక వచ్చి
ప్రాణాలు గుత్తగ బ్రాహ్మడు
గొనియె
ఆడపడుచు దెచ్చి హతము చేయించె
ఊడె ఊతగు కొల ఓ కొడుకులార"
ముసలిది మొగునితో
మ్రొరొమ్రొరనుచు
దెసవచ్చె మసకిక దిక్కెవ్వరనుచు
వాపోప ముసలాడు వడివడి లేచి
ముప్పిరి కోపాన ముప్పిడి తూసి
"వలదు ముసలిదాన వలదన వినవు,
పులిపిరివలె బలిసి పుణ్యమటంచు
నాపుత్రి నా బిడ్డ నాతల్లి యనుచు
నీ పలుకెటులయ్యె?" నెత్తిన గొట్ట

## అన్నలిద్దఱు యుద్ధసన్నద్ధులు కాగా పార్వతి యేడ్చుచు దొంగను పట్టియిత్తుననుట

బ్రాహ్మణసుత వారి పలుకులు జూచి
అమ్మమ్మ వద్దను అన్నల విపుడు
గడ్డము బట్టుక కన్నీళ్ళు దుడిచి
గడగడ వణకుచు గారాబుబిడ్డ
"వద్దను అన్నల వచ్చేటివాని
ప్రొద్దున బట్టిత్తు పోట్లాట యేల
కాయుడు దొంగను కనుగల్గి మీరు
పాయక యుండుడు పట్టిత్తు"ననెను
పోరు వద్దని వారికి పూనిక జెప్పె
వారు మంచిదనుచు వీరస ముడిగి
పటుల కత్తుల వైచి వారి ఖడ్గముల
తరువుల జేర్చియు తాముండి రంత

విండ్లు ఎక్కి-డియును, ఏపెలు ఎక్కి-
కండ్ల నిద్దురలేక, కాకి గుర్రన్న
విండ్ల నేతామని పీరస ముండె
అర్ధరాతిరి వేళ నమరేశ్వరుండు
నందిపల్లన గట్టి నాతిని గూడ
విట్టయ కాలయ వింధ్యాద్రి కొచ్చి

నట్టడివిపై దిగె నట లింగమూర్తి
పరమేశ్వరుండును బ్రాహ్మణకన్నె
విరుల పానుపుమీద ఇద్దరు వుండి
మూడు ఝాములదాక ముచ్చటలాడి
ఆడ తరలిపోవ అమరేశు జూచి
విభుని కొంగును చేత విడువక బట్టి

## పార్వతి అమరలింగేశ్వరుని చెరగును బట్టుకొని నీవెవరవని అడుగుట

ఆ బాల ఆడలుచు అమరేశు కనియె
"నీకెట్లు గర్భము నిల్చెనటంచు
నాకొరకు తెగటార నాయన్నలుండె
యిక్క-డికిని స్వామి వేంచేయగాను
వుక్కు-టల్గుల మీద వొరుగనున్నారు
కొడుకులు పోట్లాడి కూలిన వెనుక
విడుతురు ప్రాణాలు వృద్ధులు వారు
అన్నలు ముదుసళ్ళు హతమైన వెనుక
తనప్రాణము నీకు ధారబోసెదను
ఇందర్ని చంపగ హింస మీకేల ?
ఎందుండి వచ్చితి వేల స్త్రీహత్య
నీపేరు ఏమిటి ? నీకులం బేమి ?
చెప్పక దాచిన చెల్లదు నేను'
అతివమాటలకును అమరేశ్వరుండు
కాంత కొగిట జేర్చి కలకల నవ్వి
కొమ్మరో ధరణాలకోట లోపలను

నెమ్మది నెలకొన్న నీలకంఠుండ
నెలతరో నీకును నింద బావుదును
వినుము మీ తండ్రియో
విరూపాక్షభొట్లు
ధరణాలకోట కృష్ణ స్నానమాడ
దేవ బ్రాహ్మణుడనై దేవళం వెడలి
దీవించితిని వాని దీర్ఘాయు వనుచు
సంకల్పమును జెప్పి సంతోషమంచి
సంకట పడక చేచాపి యర్థించి
ధర్మమెఱిగి కన్నెదాన మడిగితిని
అమ్మయు నల్గురు ఆడబిడ్డలతొ
పాటుకై రామాంజ కూటము నుండ
పెద్దామెతో గూడ బిడ్డలు మువురు
విధికాల మటు మూడి వే చనిషోగ
కడసారి బిడ్డతో కదలి దేశాలు
అడవి కాలయవిట్టయలు వున్నచోట

నాడుండ పుట్టినాడు గడుపులేదాయె ఇంటికాని రానిపు చెప్పరు లేరు
కూడి రాలేనని కూర్మి రోషమున పంజాను చుట్టించి పూట నిచ్చెపుడు
కాలవిట్టయ్యల కడ నొప్పగించి ధారబోసెడు తండ్రి రప్పక లాసు
చెల్లిని వొప్పించి చేరితి నిటకు వన్నెదాగుడు చేసె కడసారి గుటుకు
ప్రతికెనో హతమైనా బ్రాహ్మణసాని రంగ్రపిసి చుంగరం తరుణికి నిచ్చి

## పార్వతికి పుట్టబోయెడి పిల్లవాని లక్షణము అమరలింగేశ్వరుండు చెప్పుట

ఉన్నది మీ తండ్రియుంగరం బిదిగో దానుగ నెల్లాడుపట్టణం జేలు"
కడుపులో కొడుకుండె క్రమమెల్ల నాలచేరిని బట్టి గమ్మించి చెపుడు
విడుము భూతేడు తప్పుకొయ్యై పోయి నాచేత
పుడమిని వెలసియు పూజలు గొనెడి చెల్లెలు అన్నం చేరంగ బలచి
మూడులోకాలకు మూలదేవుండ "కాలయ్య విట్టయ్య కంటిరా వొంగ
కందువతో మూడుకన్నుల కొడుకు పోగాను రాగాను పొడగంటిరయ్య"
ప్రొద్దుపొడిచి ఘడులు మూడును అంగనమూట పెన్నర్పదమ్ములను
వెళ్ళ "ఎడెమ్మ చెల్లాలా
మూడు కన్నులవాడు ముద్దుపుత్రుండు యిరుపార్శ్వములను
కొడుకయి జన్మించి కొంత భూమేలు చూచము కంటను సుడిబడ వేయ
అతివ మీరలు బెంచు ఆడకూనకును మాయల మాటలు మానుము బాల"
పోతులేకను బుట్టు పులిచార కూన(లు) ఆయన్న లిటుపలె నాడు మాటలకు
నాగభూషణుడను ననుబోలు కొడుకు

# పార్వతి అన్నలతో అమరలింగేశ్వరుడు చెప్పిన మాటలు చెప్పుట

''అన్నలారా మీరలుగక వినుడు
ఎన్న ధరణికోట వెలసిన హరుడు
అమరేశ్వరుండు మా అయ్యట
తనకు
ధర్మాతుడై కన్నెదాన మిచ్చెనట
నాతండ్రి చేతిది నందులుంగరము
ఆతని గుఱుతు చెప్పి ఆనవాలిచ్చె
ఉడుగక తెల్లార మూడు ఘడియలకు
కడు చక్కనౌ మూడు కన్నుల
కొడుకు
పుడమి నేలంగను పుట్టనని చెప్పె
వెడవెడ జెప్పెను ఇక మీకు గుఱుతు
అన్నలారా మన ఆడకూనకును
కనునట పోతులేకను ఏడుకూర్ల
అని చెప్పి తనపేరు అమరేశు డనెను
చనె తన గృహముకు
సర్వేశ్వరుండు''
విట్టయ్య కాలయ్య వికవిక నవ్వి
కట్టా యికను మూడు ఘడియలు ఎంత
తటపటులై యుండి తరుణి మాటలకు
అటు మాటలు రెండు ఇట గుర్తుకానా
ఆనుకొన తూర్పున అటు తెల్లవాఱె
మొనసి సూర్యుడు బొడ్చె మూడు
ఘడియలకు
నొగులుచు యాకాంత నొప్పులు
బడెను
దగకుట్టు బొరసియు తరుణి పీళ్ళాడె
కన్నులు మూడును కంఠంబు నలుపు
కన్నెకు ముక్కంటి కాలుండు పుట్టె
అనుమానము లేక ఆడకూనకును
గునగున నడచెడి కూనలు బుట్టె
ఆశ్చర్యమందిరి అన్నదమ్ములును
భూషించి చెల్లెల్ని పొగడంగసాగె
పురుడు పుణ్యముదీర్చి పొలతి
వేడుకను
తరుణి తల్లిదండ్రులకు దండంబు
బెట్టె
కరము లెత్తియు మ్రొక్కి
కాలవిట్టులకు
అరుదుగా సోదరి నాశీర్వదించె
''అన్నలారా పెంచి నా ఋణము
బాయ
పిన్నకాలుని పేరు పెట్టుడు మీది''
''హరుని కుమారుడు అవుగద యితడు

పెఱతుము మా పేరు పెట్టిరి'' మునిరి అడిగారబంబుల లల్లని పెంచి
''హరుని పేరును ముంచు ఆపల మీది అరచేత పుప్పరె అమరేడు నుకుని
ఇఱువొంద పెట్టెడ వెను చన్నులార'' ముని తొమ్మిదేములు మామయు పెంచి
ముక్కంటి కాల్విట్టు ముగ్గురి పేరు పోరుచేకను పుట్టు పులి చార్ల కూన్లు
మక్కువ బెట్టియు మరి చిచ్చె లల్లి భూతలించి పెఱిగి పులులతో పోరు
అంత కాలయ విట్టయలు సంతసించి

## బాలుడగు ముక్కంటి తన మేనమామలతో వేటకు పోవుట

కడు మంచిమూర్తాన కాలవిట్టయలు మెకముల మసుబోతుల మేదిని గూల్చు
అడవి వేటలు నాద ఆయ త్తపడిరి కకవికలై పొదల గల జంతుపులను
మామల కనుగొని మరియు ముక్కంటి జాగిలంబులచేత చాల పట్టించు
''ఓ మామ మీ వెంట వచ్చెద నేను'' మృగముల జంపగ ముచ్చట జూచి
వచ్చెద నల్లుని వద్దు వద్దనిరి ఘనమైన యడవిని కానలలోన
''పచ్చి తేనెలు మంచి పండ్లు ఫలములు మునుకొని వేటాడ ముందఱ బోవ
తెచ్చేము మా తండ్రి దేవుడ వీవు నవుచు భళాయని నా తండ్రి యనుచు
మచ్చిక జేసిన మనవి వినకున్న సవరై న నెల్లివృక్షము కడ కేగ
అక్కడ కొండగుట్టలు యెక్కలేవు శిల పానువట్టము శివుడు రా వెలసి
ఉండుడు'' మన నుండకుఱికె కల మృగములు పక్షిగణము శంకరుని
ముక్కంటి ఇచ్చగా పూజించు నిది యది యనక
గండుకూనలు వెంట కదిసి రాగాను అచ్చట మూవస్న యనెవి కుందేలు
అటువెన్క మామలు అల్లుడు ముందు పూజింపుచుండెను పూర్వముసుండి
పుటమెగసి ముక్కంటి పులులను పొదుచు

రా జంసు పొచమి తడుపుక
పచ్చి
గడ్డిపోచలు పచ్చి గరిక
కొరుకుకొని
కూడ దెచ్చుచు వచ్చి కుండేలు
ఎపుడు
దడయక పూజించి దండంబు పెట్టు
పడి సాగి మ్రొక్కి-యు ప్రార్థన
జేయు
"నమ్మినాను శివుడ నందివాహనుడ
నమ్మితి కృప వుంచు నామీద"
నసుచు
కుండేలు అటుపోవ కొంతసేపటికి
మచగజం దొక్కటి
మసిలాడుకొనుచు
తొండాన నీళ్ళతో తూలాడుకొనుచు
కొండసుంచియు వచ్చు కోరి పూజించ
పత్రిపుష్పములను పదిలాన గొంచు
మ త్తేభ మొచ్చెను మరి శివుకడకు
కుడిచెయ్యి లోగాను గొబ్బున దిరిగి
పొడగనె కుంచేలు పూజలు తాను
ఎడమకాలను దుడ్చి యేనుగు
అపుడు
తొంచముచకము
కుంభద్రోణముగాను
భంగునిపై చల్లి జలకంబు జేసి
పంచిన భక్తిని మూడెడుపర్చి
కరివైచి మ్రొక్కి-యు రచలె
పనముకు
కరి యిటు పూజించ గని
యీసడించి
తటుకున కుండేలు తా వచ్చి
మ్రొక్కి-
కటాకటా శంభుడ కటకట యీశ !
కటకట శంకర ! కానక నిన్ను
ఇటుల పూజించితి నెఱుగక నిన్ను
గంగాధరా నిన్ను కని పూజ సేయ
ఎంగిలి గాకుండ యెద జేర్చి గరిక
పూజించితిని నిన్ను పూనిన భక్తి
కుంజరంబది నేను కుండేలు గనుక
గజము నాపూజను కాలను దన్ని
యెంగిలి నీళ్ళిడి యెగ్గొనరించె
తగ్గుజీవము నని తా దలచిటుల
నిస్సార మైతిని నిన్ను పూజించి
యిస్సిరో" యని దూర విని హరుడు
నవ్వి
నందివాహనుడనె నా చాటునుండి
"ఇందొచ్చు గజమును వెఱువక
నీవు
తోడనే కరువుము తొండంబు బట్టి
వీడక యా స్వామి వెనుకను నుండి
వేసరి కరి రాగ వెరక కుండేలు
సోమజతొండము చయ్యన గఱిచె
వెడి వెనుకగ నేగి వేయుచు ఘీక

పరుగిడె నేనుగు పించికి పాపదమును  అక్కడ నవుజేసి యపుపదమున
కోపాన కుండేలు కూడ వెళ్ళియుడు  పురహరు నిస్సును పూజిస్తి నమ్మి
ఏపున గజమును వెనుకని కరువ  ఏబుగక ప్రాణికి ఎసకిరుకొంటి
బెగ్గిలి యేనుగు బెదరి పాఱగను  తానెటు బో "దని తల్లడపడగ
తగ్గక యేనుగును తరిమె కుండేలు  పూనియు నవుడు చా పుట్టు కల్పించి
చెవులపోతుకు చెంచి చెడి పారిపోవ  పుట్టరో చారుసునె భూతేశ్వరుండు
కపకప ముక్కించికాలుడు నవ్వి  పుట్టరో చాచ్చియు పోమె కుండేలు
కాలయ్య విట్టయ్య కంటిరా మాము  వెనుతగిలి ముక్కించి వెంటనే పన్ని
అల్ల కుండేలెంత ఆ గజం బెంత  పోనిత్తురా చెవులపోరు నిస్సుడు
తగవేది దీనిని తరుముచు నుండె  తర్దయు నెల్లి నంచికి పడ్డనుము దీసి
జాగిలాల్ విడిచియు చంపింతు"  సిద్ధము పాస్టాటము శిలకడ బెట్టి
నుడుచు  పుట్టతడ్వెస రేకపోమె కుండేలు
వేగంబె గొలుసులు విడిపించ నపుడు  గొట్టి లక్ష్యగ యేడు కొప్పెర్ల
వేగ కుక్కలు గవిసి వెనుకొని  ధనము
తఱిమ  వింతగా కన్పించి చెలుగు రీసుడును
కుక్కల కికురపఱిచి కుండేలు పచ్చి  అంతట చాలించి అతిచేగమునను

## ముక్కంటి, దేవాలయమును నెల్లురు పట్టణమును గట్టించుట

మక్కువ ధనమును మామలు దీయ  కడువేగ ముక్కంటి కట్టించి గుడిని
మ్రొక్కియు శిలకును ముక్కంటి  ఏడు శివస్థలా లేర్పాటు జేసి
యపుడు  కోటలు పేటలు కొమరొప్ప గట్టి
శివ పానవట్టము చేతుల బట్టి  వాటమౌ వాకిళ్ళు చంకదారులును
మూలధన స్థానమున దేవుని నిలిపె  సత్రశ్శాలలు చాల గట్టించి

కొత్తళంబులు కొల్వుకూటముల్ ఇందుశేఖరు పూజ లెల్లపుడు జరుగు
మరియు ముక్కంటికాలుండు మునుచుండు
ఎన్నిక చెఱువులు వెలయ బావులును నుండి
క్రొన్నన చెంగల్వకొలనులు మరియు యిక్కరణి నెల్లూరు నేలుచు నుండు
సంపెంగ వనములు సరస కోనేర్లు అతని జనన మిది యమరేశుసుతుడు
సొంపు మీరిన సూర్యసోమ నీతికి ముక్కంటి నీయంతవాడు
పీఠులను అవు''నన చోడాణి యనెను నవ్వుచును
నెల్లివృక్షము పేర నెల్లూర గట్టి "భువనంబులో దొడ్డపుట్టుక తనది
పాలించు ముక్కంటి పరులు అమరేశుసుతుడు తానై తె నొగాక
బెగ్గిల్ల దోమ మాత్రము వాడు దొడ్డట నాకు
సురరాజు బోలిన శూరులు గలరు వెర్రి సుమంతుడ వెఱపు జెప్పితివి
కరిఘటరబులు అశ్వ కాల్బలముండె జెట్టికి త్రాచుకు జన్మించినాడు
లంకకు యీడైన లాగు నెల్లూరు ముక్కంటి అననెంత ముచ్చటదెంత
శంక గొల్వెడి యధ్ధి సాటగు పెన్న త్రొక్కెద కన్నులు తొబకలుగాను
అందున్న వస్తువ లవలెట లేవు

## చోడాని ముక్కంటిని మూడవకన్ను పోవునటుల త్రొక్కుట

భగ్గు భగ్గున మండి దిగ్గున లేచి వాని నుదుటికన్ను వ్రక్కలు గాను
అగ్గినాల్ భావి నీరాడి స్నానంబు పూని బొటనవ్రేల వురువడి ద్రొక్కె
భద్రాక్ష రుద్రాక్ష భస్మాంగ మలది ఇక్కడ ద్రొక్కిన ఈశ్వరు మహిమ
రుద్రుని పూజించె రుద్రుని బోలి ఫక్కున గుడ్డూడిపడెను ముక్కంటికి
కావేటి కట్టపై కన్నులు వ్రాసి కన్నుబో ముక్కంటి కాలుండు దడిసి
అవియన్ని ద్రొక్కితే అంధుడౌ తనమీద చోడాని దయగలవాడు
ననుచు ఎంత పుణ్యాత్ముండు ఎంతవాడతడు

ఇంత దయగలవాడు ఇలలోన లేడు
పోరుచే నొకకన్ను పోద్రొక్కె గాని
కారుడ్డమున మూడు కన్నులు ద్రొక్క
దిక్కెది ఇత డాదిదేవుడు గాక
చక్కగ నే బోయి శరణు వేడెదను
గుడ్డు బడినచోట గుట్టూరు గట్టి
గందము గతిపెడు కరకంపు తనుచు

## ముక్కంటి భయపడి సైన్యసమేతముగా చోడానిని శరణు వేడుట-చోడాని ముక్కంటికి సర్వాధిపత్య మొసంగుట

కొలుచువారును తాను కోటానకోట్లు
కలియుగ చోడాని కడకు నేలెంచె
అల్లడుగొ ముక్కంటి యన్నపుడు లేచి
వెళ్ళెను చోడాణి యెమరు వానికిని
కొగలించుక కొన్ని కట్నాలు యిచ్చి
తగురీతి మన్ననల్ దనుపుచు నంపియె
"వచ్చె ముక్కంటను వాసియె చాలు
ఇచ్చట దొడ్డగ ఈశ్వరతనయ
పట్టణమునకు పొరుపత్యము నీకు
గట్టితిచ్చట వెట్టి కడసాగ జూడు
ఆవునన కాదన అడ్డము లేక
సర్వాధిపత్యము స్వామి సాక్షిగను
తన శిఖావుంగరం తాళబీగాలు
నేనె నీ" వని తాను నేర్పులు బలికె
కలియుగ చోళుడు ముక్కంటి కాలుండు
చెలిమినుండియు వెట్టి చేయించుకొనుచు
ఒకనాడు చోడాని ఒనర కొల్వుండి
ముక్కంటి సుతుతోను ముచ్చటలాడ
"రావోయి ముక్కంటిరాజువు నీవు
కావేరు కట్టడ కడముట్టదాయె
కావేరు కట్టడ కడముట్టెనంచె
అవని ధన్యాత్ముడ" ననెను చోడాని
"వెఱచి పక్షులు పశ్వు వెట్టిజేసె మును
వెఱువ కెవ్వడు నీదు హృదయమునున్న
త్వరగ చెప్పుము దాని దాచగ నాకు
మరుగుబెట్టక చెప్పు"మని మరి యడిగె

## జంగాల చాటువ

అడిగిన ముక్కంటి అయ్య లెస్సనుచు
"చోడాని వారున్న చోటు చెప్పెదను
శివలింగయోగికి శీలాంబికకును
భువి నై దుగురు పుట్టె పుత్రులుగాను
గౌరినుమోహరుడు గంగాధరుండు
విరుపాక్ష శంకర విశ్వనాథుండు
చెరుకూరు యేలుచు క్షేమాన నుండె
మరువక శివపూజమంతులు వారు
యేగురు కొమారులు
వినయమార్చనులు
భోగనందులు వారు పుడమి లోపలను

'ఏనూరు కుటుంబాలు వెలయు
జంగములు
ఏను శీలామంతు లిచటికి వచ్చి
తట్టల చుట్టల్గు తమ జడల్ చుట్టి
గట్టిగా లింగాలు కదులాడ గాను
మొయ్యజాలక మన్ను మోయ
జంగాలు
అయ్య శీలామంతుల ఆపదచూచి
ఘడియలో కావేరి కట్టుపడేను"
చోడాని ముక్కంటి జూచి యిట్లనియె
పంపు శీలామంతుల పట్టి తెమ్మంచు
పంపుమటంచును పల్క చోడాని

## కావేరివెట్టికి చెరుకువాడ జంగాలను పట్టుకురమ్మని ముక్కంటి పట్టెమ మురహరునికి నెలవిచ్చుట

ముక్కంటి పట్టెమ మురహరు బిలచి
"చక్కంగ చెరుకూరు సక్రిపొద్దు
పోయి
ఏనూరు కుటుంబాలు వెలయు
జంగాలు
ఏను శీలామంతు లెవ్వని విడక
వెట్టికి రమ్మని వేగంబె జీరి

పట్టుక రాబోయి పారిపోకుండ"
చూపులవారి నంపె జూనిగి పోకుండ
నూపున మురహరుడు మందితో
వచ్చి
మఠముల వారిని మందిరము వార్ని
పట్టుగ బట్టుక బాధలు పెట్టి
కొంగులు ముడివేసి కొట్టి తిట్టుచును

మూగజంగాల్ జడల్ ముళ్ళు వేయించి
శివశివ యనగాను చేతులు గట్టి
తీవ్రమె పదుదన తెప్పరిలి వారు
జడలు పీడక యటు జరిగేదివారు
సడి చప్పుడు గాకుండ సర్దుకొన్నారు
దేవపూజ విడచి దెసపడువారు
కావిబొంతలు విడిచి కంతలు దూచి
అడలుచు శంఖులు నటునిటు వైచి
పిడిగంట లటువైచి బిమ్మరపోయి
వర సందుగొందులు వదిగేటివారు
వీరసంబడి లింగముల బారవైచి
కప్పెర లటువైచి కల్వరపడుచు
చప్పుడు గాకుండ చనెడి వారలును
పసిడికాలు మువ్వలు పారంగ వైచి
ముసిగొను దుఃఖమున మునిగెడివారు
రతనంపు కోలలు రజిత పొన్నులవి
వంతల చెంతల వదలెడివారు
చంద్రవంక పరశుచక్రాలు విడిచి
నందివాహను దలచి యడలేటివారు
పావుకోళ్లు విడిచి పారిపోలేక
శివు దలిని మొరపెట్టి చింతిల్లు వారు
గౌరిజెర్రాలును గజజూలములపు
అరల లోపంజెట్టి అవలేటివారు
కష్టపాలలు విడిచి కుచరపడుచు
ఆచట పుట్టుభోగు లరహర యనుచు
తావకా అటువైచి తల్లడ పడుచు
త్రోపలు గానక దొరికి రందరును
ఒకరిని బోనివ్వక ఉరిపట్టుకొని
అక్కడ నొక దొడ్డి నందల నుంచి
అందు శీలామంతు లైదుగు రచట
ముందల నుంచియు హరహరు డనియె
"అయ్యలారా ! మీర లాలశ్యమేల
ఇయ్యెడ వెట్టికి వేంచేయు"డనెను
''దెసవచ్చి చోడాని తెమ్మన్న యపుడు
ఇసుమంత సేపును యిందుంద నివ్వ"
పట్టెము మురహరుడు పదుడన్న యపుడు
అట్టి శీలామంతు లతనితోననిరి :
"అయ్య మా మనవిని ఆలకించియును
దయయుంచి యీ డేర్పు తగదనకంటె

## శీలామంతులు పట్టెమ మురహరునితో 'ఈరాత్రి భోజనము చేసి పరుండుడు. ఉదయము వెళ్లుద'మని చెప్పుట

రాజు రమ్మన్నపుడు రాకపోరాదు
భోజనం భోంచేసి పోదాముగాని
విను" మని చెప్పియు విడుదు లేర్పఁ
బచి

అన్నపు అమృతము అమితము జేసి గుండెలు దీసియు గురువు పూజింతుము
లక్షణ భోజన లంచంబు బెట్ట కొందఱము నీళ్లలో కూలియు మేము
అక్కడ భోంచేసి హరుషము నొంది అందఱము లింగపు లొదుము తల్లి"
అలసి నిద్రలుబోవ అయ్యా లందఱును తలపోసి యడలగ తల్లి కొడుకులును
తల్లి శీలాంబకు దండంబు బెట్టి వలనొప్పగా చెరుకువాడ లోపలను
"నీ కడుపున బుట్టి నేటి వరకును కలకలధ్వని పైడికంటులు రెండు
ఈ కరణి యాపద నెఱుగము తల్లి పలికి పరిణామము పఱులూరుకొనె.
ఎండకన్నులు జూచి యెఱుగని మేము ఆ పక్షిపలుకు శీలాంబిక వినియు
చోడాణి బాధలు చొఱలేము తల్లి ఆపదపడి సుతుల్ అడలినఁదులకు
ఏగురం చెరుకూరు ఏలితి మిటను "వలురాజు పుత్రుండు వర
భోగులం వెట్టికి పోలేము తల్లి గుణాఢ్యుండు
అరకాల వెంట్రుక లమరెను చూడ పోలాజు శివదేవు పూజాపరుండు
ఎఱువు తట్టలు మోయ నెఱుగము తల్లి ఎంత ఆపదనైన వెనుక వేసుకొని
చిగురు టాకుల వంటి చేతులు గలిగి పంతంబుచే బ్రోచు భక్తిగల రాజు
తగ గడ్డపాఱల త్రవ్వంగలేము భక్తుల వడియల భక్తి ని బ్రోచు
ఓ యమ్మ యీ ప్రాణమొల్లము ఇపుడు ముక్తి నర్థించి తా ముక్కంటి
పోయు విషము త్రాగి పొలయుద మమ్మ గొలుచు
చక్రాల కొంచపు శిరసులు దునిమి మఱుగు జూచ్చిన వారిని మళ్లి బట్టిడు
వుక్కు శూలములతో నుక్కణగించి శరణాగత త్రాణ సామర్థ్య డతడు
గండ్రగొడ్డట శిరసు ఖండించు శీలము చెడకుండ చెలగి రక్షించు
కొందుము ఆలస్య మేటికి అయ్యలార పదుడి

## పోలురాజును శరణు వేడుడని శీలాంబ తన కొడుకులకు చెప్పుట

నిండిన కాపురాల్ నిధనముల్ విడిచి ధనధాన్యముల్ విడిచి తావులు విడిచి
పండిన చేల్పాడి పశువుల వీడి పిన్నలు పెద్దలు బిడ్డ తల్లులును

దోవిడి చేతులు దోవలు పట్టి
శివునికి మొరచెప్పి చెది విరిగిపోండి
ఏనూరు కుటుంబాలు వెలయ
జంగములు
ఏను శీలామంతు లెలమి భార్యలతో
కనరాని చీకటి కానలు బట్టి
చన బసవన్న రంకె చయ్యన వైచె
బసవన్న రంకెకు భక్తు లందఱును
వెస చెరుకూరుకు నేగె తెల్లార
చెరుకూరు పడమట చిలకలమ్రి
మ్రొక్కించ గుడార్లు మరి యుండు
తెరిగి
పంచనందుల డేర పట్టభద్రుండు
నెంచంగ పోలాజు నిడురింపగాను
గుడహార్గ యిరుమేర
కూడిరయ్యలును
ఒటి పూదె శంఖులు వురిమిన యట్లు

## జంగాలు పోలురాజుమరుగు జేర వెళ్లుట

పిడిగంటనాదులు పిడుగులు బోలు
ఎడలేని నాదులకు చూచవుల్ లేచె
రంతులు విని పోలురాజు తా లేచి
'ఆల్లుడా! పల్లెకొండా! గత
మెఱుగు
కైలాసమున నుండి కరకంతు
డిపుడు
పర్వతాల మల్పప్ప పనిబడి చూడ
సర్వత్ర వచ్చెనో శంఖు మ్రోతేమిఁ
అల్లుడ శ్రీహరి వైపు ట్టినపుడు
పల్లెకొండా! మంద పర్వతం బాయె
ఉల్లమువ సంతోష ముబ్బుచు నుండె
చల్లనయ్యల నిట సభకు దెండ''న్న
మందలింపుకు తిరుమందులు లేచి
అందఱు అయగాండ్ల ఆపద జూచి
జడలు తూలాడంగ జంగాల దెచ్చి
పొడగాంచ దీవించె పోలాజు నపుడు
పోలురాజును జూచి పొగడి
యందఱును
శీలమంతు లడలి చెప్పుచున్నారు
''శివభక్త! పోలాజ! శరణు
జొచ్చితిమి
అవిధిపడి వస్తిమి యాదవరాజ
పాపపు చోడాని పట్టె వెట్టికిని
ఆపద బాపయ్య ఆదరించియును
మా మొర ఆలించు మమ్ము
మన్నించు
భూమి చెప్పంగల పుణ్యంబు నిలుపు
శీలమంతులు ముందు స్త్రీలు తెరచాటు
బాలలందఱ నడ్డపట్లు పట్టుకొని

పల్లవ పోలాజ వాహిని నిలుపు
తల్లుల బిడ్డల తమను ఈడేర్చు
గండము గడుపుము కడు మేలు రాజ
మండలపతి మీదు మఱుగు
జొచ్చితిమి"
శిశువులు బాలలు శీలమంతులును

పసిబిడ్డతల్లులు ప్రలపింపగాను
అయగాండ్లు ఇటువలె ఆపదపడగ
భయపడి చోడాణి బాధలు చెప్ప
బాలల ఆపద పణతు లాపదలు
శీలమంతుల బాధ చిత్తాన దెలసి

## పోలురాజు జంగాలకు అభయ మిచ్చుట

"వెఱవకు డయలార వెఱపుమీ కేల
స్థిరబుద్ధి నమ్ముడు చింతిల్ల వలదు
భారంబు లేదేమి బాధలు లేవు
శరణన్న గాచితి చేపట్టినాను"
తలమీద చెయిబెట్టి తలకకు డనుచు
పలుపలు రీతుల బాధలు మఱుప
జంగము నాపాలి సర్వేశ్వరుండు
జంగము నాపాలి సత్యంబటంచు
వడియలు నాపాలి పటువలింగనులు
వడియలు వెఱువంగ వలపడటంచు
శంకరు నానను శంకేమి లేదు
బొంకను నమ్ముడు పురహరునాన
అలసి వచ్చినయట్టి అయ్య లందరికి
వెలయ గుడార్లలో విడుదు లేర్పఱచి
బాలలకును వుగ్గుపాలు నేతులును
చాలగ తెప్పించి సమకూర్చి వారికి
రాజనపు బియ్యము రాగి చెర్వులను

భోజనపాత్రలు పొసగ నన్నియును
పప్పు కూరలు నెయ్యి పాలతాగులుమ
ఒప్పుగా రసవస్తువులు చాల యిచ్చి
గంధము కస్తూరి గాజుగిన్నెలతో
అందజి కిప్పించె నమితముగాను
వారలు శివపూజ వనరుగ జేసి
ఆరగించియు గంధ మలదిరి మేన
మరుగు జొచ్చిన వారు మఱచి
బాధలును
పరిణాన వుండిరి పణతులు దాము
బలబల తెలవార పట్టెమ
మురహరుడు
శీలమంతులు బోవ చేతులు బిసుకక
కలియుగ చోడాని ఖండించు మమ్ము
కాలిజాడలు బట్టి కంటిరా యనుచు
శీలమంతుల కొరకు చేరె నాజ్ఞాప
ఆలోన దెలుసుక వతివేగమునను

మాపసు మురహరుడు మంచిలో పచ్చి
చూపులవారి నుంచె చుట్టుక మంచ
మురహరుడు పోలాజు ముంచఱ
నిలిచి

శరణార్థి చేసియు చేయెత్తి మ్రొక్కి
"పలువురు జంగాల పట్టి తెమ్మంచు
సెలవిడె చోడాని శీలమంతులతో
పసిబిడ్డ పణతుల పట్టుకొనంగ
మసబెట్టి వారు నీమరుగున కొచ్చె
నీవె చోడానివి నీవె మాప్రభువు
నీవీడ జంగాల నిలువగ నియకు
పోలురాజా ! మేము పోవలె వేగ
శీలమంతులవారిని చేతికి నిమ్ము
వెట్టిచేయగ నిమ్ము వీలినవాడ
పట్టిచ్చి జంగాల పెట్టంపు మిపుడు
మీదరి కయగాండ్లు మీరి పచ్చిరిక
కైదు చేసియు వీరినిక ట్టంపు నాకు"
ఆమాట విని రాజు అల్లున నవ్వి
''ఈమాట నీకేల యివ్వ జంగాల
నమ్మి వచ్చియు వారు నా మఱుగు
జొచ్చి

సెమ్మెవె నుర్వాడు నేనేం ఛత్తు
అపచచేత వారాసించి పచ్చె
పాపము చుట్టురు పట్టిచ్చినపుడు
వాడు బంధువుగాని పగవాడుగాని

చోదానిగానివ్వ సుద్దులు ఏల
మఱుగు జొచ్చిన వారిని మరియేల ఇత్తు
శరణంటె కాచియు చేపట్టినాను
వీరిని నమ్మించి విడువ సత్యంబు
మురహర పట్టివ్వ ముమ్మాచ్చి-
నిజము"
''ఇటులన పోలాజ ! ఇష్టతి చెడుసు
మేటియౌ పోలాజ మేలు చేసితివి
పోరేల చోడాని పొందు చేసితివి
తిరిపెపు జంగాల తీసుకపోడు
కలియుగ చోడానికి కాపలె చెలిమి
పులిచాటు ముర్రిచ్చుల పొండేలు నీకు
పలుగూటి జంగాలు పథ్యమా నీకు
అలుగవలదు నిన్ను అడిగితి నయ్య
పడియల కడ్డము వుండకుడయ్య
మాట దక్కించుము మంచితనాన"

## మురహరుడు జంగాల కొంగులు బట్టి యీడ్చి 'పదు' డని యదలించుట

సుదతుల జంగాల చుట్టుగా జుట్టి
పడుడని ముందర పలుక మురహరుడు

కుయ్యో మొర్రో యంచు కూది
అయ్యలును

అయ్య నమ్మితిమంచు నడలి రందఱును "చెల్లంబొ నను నమ్మి చేరి రయ్యలును
జంగాల పోలాజు సాదృష్టి నుంచి వచ్చె వీరిని బట్టి వోర్తునా నేను
కొంగులు పట్టీడ్వ కోపంబు హెచ్చి ఇచ్చట అయ్యల యీడ్వంగ దగున
మల్లభూపతి బిల్చి మండి పోలాజు

## మురహరుడు మొదలగువారిని కొలువు వెళ్లగొట్టుమని పోలురాజు ఆజ్ఞాపించుట

మురహరువారల మూకలనెల్ల మిన్ను ధరణి యదరె మిఱుగుర్లు రాలె
వెఱువక బట్టీడ్చి వెళ్లదోలు మిక" పిల్లలపఱులు పికపిక లేచె
అన కోటమల్లు తా నాగ్రుడై వచ్చి తూలాడె పఱులు దురితంబుగాను
అనె మురహరునితో నదలించి పలికి ఎర్రని కన్నీరు ఏష్యంబు గురిసె
"వడియల విడిపించు ఒకరి పోనివ్వ" తురుతుగ నెత్తురు తుంపురువాన
విడిపించె కొలువులో వెఱవకు డనుచు అదిరిపాటుగ గురిసె నా మందమీద
పట్టెమ మురహరు బలముల జెఱచి అది జూచి పల్లెకొండ హరహర
అట్టె తోలెను సభ నటు వెళ్లనపుడు యనుచు
పన్నుగ వారి నంప పగ చేరువాయె

## జంగాల నీయకున్నచో కీడు మూడునని పల్లికొండ పోలురాజుతో చెప్పుట

"రాజ ! వో మా మామ ! రక్షక ! కాస్తిమి జంగాల కడముట్ట లేము
వినుమ చూస్తుము హతముగా సురభులతోడ
రాజమందలమీద రక్తపు వాన మడియంగ జూతువో మామరో మామ!

వడియలకై మంద వరగనున్న దిట కలియుగ చోఘనితో కలహంబు ఏల
మనకు చోడానికి మంచితనంబు పోలాజ ! వో మామ ! పోరేల మనకు
వెనుక పగగొనుట వెర్రితనంబు తరువు నరుక్కొన తనమీద బడును
పొందుచేసిన తావు పోరేల మామ ఎరిగి తీసికొనుట యేలయ్య మామ
విందుచేసిన చోట వెకిలితనంబ పట్టెమురహరు పట్టి తెప్పించి
శీలమంతులు వారి సీమవారె గద ఇట్టిద్దు జంగాల పెట్టంపవలెను"
ఏలయ్య జంగాలు ఏల యీ పోరు మామకు పల్లకొండ మనవిగా జెప్పె
వారికిగాను ఈ వాదేల మనకు ఇనయముతో రాజు యిట్లని పలికె :
వారినుండి మనకు వచ్చేది లేదు "విను పల్లెకొండ నా విజ్ఞాపనంబు
వడియలు మనకేల వరుగంగ నేల వినియును దెలుపుము వివర
పుడమివారిది వారి పోరేల మనకు మంతయను
పరజగడం బేల పగ గొనుటేల కాదన అవునన కర్తవు నీవు
వరుగుట నిజమౌను ఓ మామ వినుము కాదనక జెప్పెద కథ వినవయ్య

## కపోత చాటువ (ఎఱుకలవానిని పక్షిరక్షించిన కథను పోలాజు చెప్పుట)

ఎన్నెన్నొ విద్యలు ఎఱుకల పెద్ద మదగజంబువు లుండు మలలు
అన్ని నేర్చియు వేటలాడంగ బూని శోధించి
ఉచ్చుగుదులు చంక ఉరిగోల చేత పుట్టలు పాలించి చెట్లెక్కి వెదకి
చిచ్చురులు మొలను జిగురు గుట్టలు పాలించి గుబురులు వెదకి
కొమ్ములును చెట్టు చెట్టు తిరిగి చెడి వేటలాడ
వలలు గుమిడికలు వద్ద సంధించి వేటేమి సాగక వెతపడుకొనుచు
పొలము వేటాడంగ బోయె దూరంబు పట్టపగటి దనుక పనిబడి తిరిగి
పొదకట్టు శోధించి పొదలను వెదకి మిట్టమధ్యాహ్నము మీర బొగులుచును

మల్లటింపుచు నొక్క మర్రిక్రింద జేరి
''చెల్లంబొ యిక నేమి చేయుదు ననుచు
పిట్టబొట్టె దొరుక దెట్టెబొట్టిలకు
ఎట్టిల్లు చేరుదు యింతిచే బాధ
కలుగ కాళ్లు బిసుకు గచ్యాళిదుంది
కలుగకుంటే గొంతు గట్టిగా నొక్క''
చింతించు యెరుకు తా చెట్టుపై

జూస్తు

అంతట కలయ జూడం దొకచోట
తరువుమీద కపోతి తావు జేసుకొని
తరుణి గ్రుడ్లను పెట్టి తా పొదగంగ
ఎఱుకువాడును జూచి యెక్కె

వృక్షంబు

ఉరులు బారుగ దిద్ది వొదిగొకచోట
ఉరులలో బడగను నూపె యా కొమ్మ
ఉరులు తగులుకొని వొరిగి కపోతి
రెక్కలు తగులక రెపరెప గొట్ట
ప్రక్కకు గూడొరిగె పక్షి చిక్కుకొనె
గ్రుడ్లు నేలను బడె గూడెల్ల చెదరె
గ్రుడ్లను కన్నీరు గ్రుక్క వ్రేలాడ
ఉరికి యా కొమ్మకు ఉరులు దప్పించి
పెరికి లగువు దీసి పెద్దదని పొంగి
చిక్కెగదా యని చిక్కెములో వేసి
మిక్కిలి కుతుకమున మేదినికి దిగె
పక్షి చిక్కినపుడు బ్రహ్మాండ మెల్ల
గచ్చపొద వలెను కదలెను మిన్ను

గిరులును తరువులు గిరగిర తిరిగె
వారధి మొరపెట్టి వచ్చినట్లాయె
జీవజంతువు లడలె చీకట్లు క్రమ్మె
చావిరి మబ్బులు వరలెను మింట
కావిరిగొనె భూమి కనపడదాయె
ఉఱుములు మెఱుపులు నొక తెంపులేక
కాఱువానలు కుంభధారగా గురియ
వలిబట్టి యా యెఱుకు వాసచే జిక్కె
చలిగొట్టి వానికి చావు ఘటించె
విలవిల దన్నుకొని యిలమీద బడియు
గ్రుక్కి కొంగపడె చేతులు కాళ్లు
నక్కిళ్లు కదపడి నట్టడవి చిక్కె
కట్టువస్త్రము లేక గజగజ వణికె
గుట్టగ మొద్దునా కూలె నా యెఱుకు
మానురోలన వరిగె మర్రిక్రిందటను
కాన వర్షము చిక్కి కదలాడకుండె
వర్షముచే తడిసి వడి పోతుపక్షి
తరువుపై నిలుచుండి తరుణి లేదనుచు
రాలిన యీకెలు రాసులు జూచి
కూలిన గూడును కొమ్మలు చూచి
గ్రుడ్ల నీరును గ్రమ్మ గొనకొని జూచి
దొడ్డుగా చింతించి దొరకొని అడలె
''పరమ పతివ్రత ప్రాణేశ్వరీవు
తరుణెందు బోతివి తను విడనాడి
పతిలేని సతికేల ప్రాణములనుచు
నాతి దుంచేగితే నను విడనాడి

ఓ భామఃఓ సతిఃఓ ప్రాణవల్లభుఁ
ఓ భానురాంగి నా కొరులు దిక్కెవరు
ఎన్ని బాధలు పడి యేడ కేగిరిపో
అన్నులమిన్న నీవని" పోతు అనల
చిక్కి రెక్కలు విరిగి చిక్కాన పక్షి
అక్కడ విభు జూచి ఆ పక్షి బలికెఁ
"ఓ ప్రాణనాథ! ఈ చలపోత యేల
నీ పాదములు నమ్మి నే నీడనున్న
నిను నెడబాయంగ నేర్తునా నేను
తాను చిక్కములోన తగులుఁబడున్న
నియమ పరిప్రత నేనైనేన
పాయను నను నమ్ము ప్రాణేశ!
వినుము
ఇది 'విను' ప్రాణేశ!విన్నపం
బొకటి
సదయుడ అతివను సంతోషపెట్టు
కపోతరాజపు కారుణ్యవార్ధి
భూపదమున జెడని పుణ్యంబు
నిలుపు
మన నిమిత్తము ఎఱుకు మలలకు
వచ్చె
చనిపోవ జూచిన సత్య మెక్కడిది
సర్వధా ఎఱుకు తా చనిపోవుచుండె
నిర్వహించుము స్వామి నీకీర్తి
వెలయ
ఎగ్గుబట్టక నీవు ఎక్కడనైన
లగ్గిని గాపరిచ్చి చనుము
బ్రతికింతు"
అని పల్క పతి విని అతిప
కిట్లనియె:
"ఎనయె ముప్పులంగప్పు ఈతరు
జూప
నీకు శత్రుపుగద నీచపు దెఱుకు
నాకెంత చుట్టము నమ్మినవాడు
పడతి నిస్పృహిన పగవాడు వీని
నేడు గాదున నేను ఇంత చుట్టమును
పాపపుత్ముని గాపు పనిలేదు
మనకు"
ఈపగిదిని పల్క నింతి ఇట్లనియె:
పర ఉపకారముకు పట్టి పట్టించు
"పర ఉపకారముకు పశువు కష్టించు
పర ఉపకారముకు పండు
ధాన్యములు
పర ఉపకారముకు పండు
వృక్షములు
పర ఉపకారముకు పగవారినైన
దరిచేర్చి కీర్తిని దగిలిరి విభులు
అట్టి శత్రువు వీని కాపద యేల
పట్టి రక్షించిన ప్రధ్వాతికలుగు
స్థిర" మన సలిపల్క చిత్తాన దంచి
మది మంచిదని ధ్యానమంచలం
బెగసె

అగ్నిదేవుడు పున్న అంబర్షుకొండ
అగ్ని రాజగ జూచి అటు బోయి
పక్షి
కాలిన పుల్లను కఱచి పట్టుకొని
వలిబట్టిన యెఱుకువాని కడుంచి
తనగూడు బడదన్ని దరికొల్పె
నగ్ని
తన రెండురెక్కల దరికొని విసిరి
గూడు తగులుకొని గుభగుభ మండె
వేడిమంటను కాగె ఎఱుకు ఆవేళ
చప్పగ చలివిడిచి క్షణములో బ్రదికి
ఈ పక్షి కడుపున నేను పుట్టితిని
ఆరుమంటవలన నాకట నొచ్చి
నోరు కడుపు జూపి నొచ్చెను
ఎఱుకు
వినెను కపోతము వృక్షమునుండి
"అన్న మమ్మత మిడ నర్హులము
గాము
విను వింధ్యభూముల వెస గడ్డిగింజ
తిని బ్రతుకుద మిక తెలుపుదు
వినుము
నిను తృప్తి చేయగా నేరను వేర
తను నారగించ"ని దబ్బున పడెను
రెపరెప కొట్టుక రెక్కలు కమిలె
నిప్పులలో కాల నెలర తా జూచి
చిక్కి రెక్కలు విఱిగి చిక్కములో
పక్షి

అక్కడ దుఃఖించె నా యాడ పక్షి
"అన్న నా విభునితో నగ్ని చొర
వలెను
గ్రగ్గన విడిపించు కడు పుణ్య
మగును
తానును విభుడైన తమ కొరత దీరు
వదిలించు చిక్కము" వామాక్షి
బలికె
వెతవెత పడియును ఎఱుక
ఏమనెను
"ఏను జంపిన పక్షులు ఎన్నియో
గలవు
తనవంటి పక్షుల తల్లి యే నెరుగ
విడిచి పెద్దెద బోయి వింధ్యాద్రి
బ్రతుకు"
"ఏటి మాటాడెవు ఎఱుకల అన్న
పతి బాసి యుండెడి బ్రతుకు నాకేల
పతితోడ చెల్లిన పరలోక మబ్బు"
నిశ్చయ మెడలక నెలత తా బలుక
'అచ్చట చెల్లుదు' ననెను ఆ పక్షి
'అమ్మ చెల్లో'ద్దని ఆ పక్షి దిగిచి
'పో'మ్మని విడిచిన పోక యా పక్షి
పుణ్య కపోతి తా బురుషుని జూచి
కణకణ నిప్పులకడ వచ్చి నిలచి
"దేవకన్యకలారఃదేవతలారా!
నీవును, భూదేవి! నిజమాడరమ్మ!
పతిపట్ట మారాడి పలికెన బోము

ఇతరుల చెడనాప ఇష్టులి రాము
బ్రతుకు నాకేటికి ప్రాణంబు
ఒకటి"
అతివేగ విభుపైకి ఆ పక్షి పురికె
విభుని రెక్కలమీ రా విలవిల లాడ్లె
విభునితో హతమాయె విహగి
యుప్పటను
ఎఱుకవాదది చూచి విజ్ఞానబుద్ధి
ఎఱుగక మునుమున్ను నెన్నిటినో
నేడు
ఈ పక్షులను జంపి తెచ్చినప్పుమునుమ
ఈ ప్రాణమేలని యీశ్వ రుడలచి
వడి వచ్చి మంటలో వాడును బదెను
జడివానగా పారుజాతము గురిసె
మూకలై వచ్చిరి మువ్వురు మూర్తులును
ఖగవాహనుకి మ్రొక్కి గత
ప్రాణుడయ్యె
పక్షుల నెఱుకును పశిని రథాల
మెచ్చి కొంపోయిరి మేలు మేలనుచు
పరమ పతివ్రత పక్షి పాపాత్ము
డెఱుకని యరికట్టి యమునివారంత
పక్షుల్ దేవతల్ పాదాల కెఱగి
ఈ క్షణ మివ్వుడు ఎఱుకకు పరము

మరి మెనక తమరను మనవుచు చెప్ప
విష్ణుమూర్తు వచ్చి యమువార్చి దోలి
విష్ణువురము చేర్చి దిను పర్లికొంచు:
మనుచూని నాక పక్షి మహి నిటు
ద్రోచె
మనము గాచే దెంతమాత్రము వీర్ని
పల్లికొండిక నొక్క పలుకును వినుము
చెంగి శ్రీరాముండు శ్రీవిష్ణుమూర్తి
అవతరించ్మియె సీత అమ్మవారి నటు
క్రోధించి రావణుడు కొంపోయె దెనుప
జగదీ ద్రోహని వాని చంపెద ననుచు
తగ నగచరులచేతను వార్ధి కట్టి
శ్రీరామచంద్రుండు సేనల గూర్చి
గురిచేసి బాణాలు గుప్పిన నాడు
పీరరాఘవు మరుగు విభీషణుండు
వెఱచి శరణటంచు వేడ తా కాచె
పగవాని తమ్ముని భక్తు చేబట్టి
రఘుపతి మది మెచ్చిలంక యిత్తుననె
సాధించి రావణు చంపి యా లంక
పాదుగ విభీషణునకు పట్టంబు గట్టె
వెనుక శ్రీరాములు నేలె రాజ్యంబు
మనము గాచే దెంతమాత్రము వీరిని

# గయుని చాటువ

అల్లుడ యిక నొక యానతి వినుము
జలధర దేహుండు జపము చేయంగ
గగనభాగమునుండి గయుడు
పోవుచును

తెగి తమ్ములంచొంగ తెప్పగా వచ్చి
భగవాను దోసిట పడ్డపుడె విడచి
పగదల్చి ''వానిని పట్టి సాధింతు
తగ వసుదేవుడ తనయుడ నై తె''

విష్ణుతో పగదెలిసి వెఱచి ఆ గయుడు
అష్టదిక్కుల కేగి యందఱి వేడ
వెనుకవేసుకొన వెఱచి రందనును
వెనుక నారదు ప్రేరణను బొగులిచేగి
మనమున చింతించి మానవు డనక
మరి వచ్చి యర్జును మరుగు
జొచ్చియును

శరణని వేడగా చెంతకు జేర్చి
నమ్మించెను కిరీటి నాడు ఆ గయుని
ఇమ్మన్న కృష్ణున కివ్వకపోయె
భావ దేవుడు ప్రాణబంధువు గురుడు
భావింప పాండవ పక్షపాతిగద
అంతవారితో ఇవ్వనని పల్కె తాను
పార్థుడు గయుని తా పట్టివ్వడాయె
అర్థించె పల్లికొండ అయగాండ్లు నన్ను
వాదుకు వెఱచియు వారి బట్టివ్వ

ఇయ్యను జంగాల యిత్తు ప్రాణాలు
అయ్యగాండ్లకుగాను అర్థము బోనీ
భక్తుల కొఱకుగా బలమెల్ల బోయిన
కత్తుల నామేను గాడిన లెస్స

ఆ లక్ష యాదవుల్ హతమైన మేలు
శీలమంతులకుగా శిర సప్పగింతు
ఆరువేలు వల్లవులు హతమైన మేలె
వీరుల మౌదుము ఇవ్వ జంగాల

ఏడువేల్ తిరుమందు లెదురొమ్ము
గాడనీ
ఒడియల నియ్యను ఒరుగుచుముగాని
శివలింగవీడుగా చెల్లుదు మిచట
ఇవ్వను జంగాల వెఱువ బలిమికి
బల్లేల పోట్లకు భక్తుల నియ్య
ఈట్లె పోటులకును ఇవ్వ జంగాల
ఈ శీలమంతుల నిచ్చితినై న
వాసియో వలురాజు వరసుతుడు
గాను''

ఆవుల పోలాజు అల్లునితోడ
ఈ విధిని ప్రతిజ్ఞ నెలమిని బలుక
మామమాటలు విని మరి పల్లికొండ
''మామరో ! ఓ మామ మనవి జేసెదను

## శీలామంతులను జంగాల సహితముగా శ్రీశైలము పంపుమని పల్లికొండ పోలురాజుతో జెప్పుట

పొసగంగ యెల్లుండి
ప్రొద్దుపొడుపుసకు
వెడగండు చోడాణి వెచలిటువచ్చు
శీలమంతుల గాము సెలచేమి మాము
ఆలములో చెల్ల హత్య చుట్టెడిని
వడియలు మందలో వొరిగినయెడల
కడసారి స్వర్గము కలుగదు మాము
శీలమంతుల నెత్తురు చిందిన యిచట
కలియుగమున మన మనత
నిల్వదుగ
వడియలు మనతోడ వొరిగినయెడల
పుడమిని గాచిన పుణ్యంబు లేదు
జంగాలు వొజిగితే లింగహత్యగును
అంగన లయగాండ్ల కరుసము లేదు
కూడేటి దండులు కూడక మునుపె
తోడిచ్చి అయగాండ్ల దొడ్డెళ్ళనంపు
శరణు జొచ్చినవారు చెదరి పోకుండ
పరువడి భక్తుల పర్వత మంపు"
ఆ వార్త పల్లికొండానతిచ్చినను
ఆవునని పోలాజు అల్లుని మెచ్చి
"ఎవ్వరి నంపవలె నెవరు పొయ్యేదరు
ఎవ్వరు అయగాండ్ల నీడేర్చగలరు
క్షేమాన అయగాండ్ల చేర్చ పర్వతము
సామర్థ్యాలను దెల్పు సరగున" ననిన
'తిరుమందు వల్లవుల దిక్కు బొల్లావు
గరుడబొల్లావు తా కడలపలయ్య
అయగాండ్ల నిప్పుడు ఆదివిష్ణుండు
భయమెంత లేకుంచ పర్వతం జేప్పు
త్రిపురముల్ గెల్చిన
త్రిపురాంతకుండు
అపర పరమశివుండను యెద్దునంపు
దక్షుని చూగాన తల ద్రుంచివట్టి
హెచ్చగు వీరభద్రెద్దును బంపు
లంక సాధించిన రఘుపతిపేరి
జంకెరుగని యెర్రచామ పెద్దంపు
కేసరిపుత్రుడన్ కీర్తిగలట్టి
అసురుల పై రెద్దు హనుమంతు నంపు
భీతి యెరుగని లావు భీముడనెద్దు
భక్తుల తోడిచ్చి పంపుము మామ
అర్జును పేరిటి అచ్చకత్తెర్రిద్దు
బొజ్జగణేశుడన్ పోతుబెడ్లంపు
వల్లవ తిరుమందుల వాసిగలట్టి
కల్లంద్లు పోల్నేడు ఘనుడు మశిలన్న
సరిబలం గాగను జంగాల వెంట
పర్వతానకు తోడు పంపుము మామ:
అల్లు డిట్లాడగ నా పోలురాజు

కొలువు దిగ్గున లేచి గుడహారు వెడలి
వల్లవుల్ తిరుమందులు వైనవైనాన
ఆల్లుడు పోలాజు బొల్లావుకడకు
పంచవాద్యములతో పట్టభద్రుండు
కొంచక సురముఖ గుడహారు చొచ్చి
పలికొండ పోలాజు ప్రదక్షిణముగ
వలగొని పన్నీట పాదముల్ గడిగి
మామయు నల్లుడు మహి సాక్షిబట్టి
ప్రేమతో గంధము మెత్తించి రాజు
నాల్గు పాదాలను నాదుటందెలును
గళపేరును బొడ్డుగంట గొలుసులును
రత్నాలపేరులు రావిరేళులును
సత్యమౌ సురభికి జల్లులమర్చి
అటువెనక బెట్టించె అందెపెండెంబు
చిటిమోత లీనుచు చెవి కింపొనర్ప
పశిడిజోడు తొడిగి పట్టి నివాళి
ఆసచే వేడిరి అల్లుడు మామ :
"పంతము ఈడేర్చు పంతాల సురభి
భక్తు లాపద నీదు పాల బెట్టితిని
వెట్టి చేయగలేక వెఱచి ఆయ్యలును
ఇట్టు మరుగు జొచ్చి రిందు నిల్పితివి
వేడి రయ్యలు నన్ను వేడితి నిన్ను
పీడ భయము వీర్ని వెస గిరి జేర్చు
నమ్మినా రయ్యలు నమ్మితి నిన్ను
సమ్మద మొనగూర్చు" సాగిలి
మ్రొక్కె-

పల్లికొండయు మ్రొక్కె- "ఫాలము
ముట్టి
కల్లందుల మార్నేని కొగిట జేర్చి
కలిపిన గంధము కస్తూరి బూసి
"కల్లందుల సింహమ: కరకంఠ
భక్తి
చిత్తావ దయవుంచి శీలమంతులను
ఇత్తఱి కుటుంబాలు ఎడము గాకుండ
కంటిని రెప్ప తా కాపాడినట్లు
వెంటాడి పర్వతం వేగంబె జేర్చు
పోవలె" నని చెప్పి భూషించి రాజు
వావిరి నందఱి వార్నొప్పగించి
తమ్ముడు మశిలన్న దగ్గఱ కేగి
కమ్మని కస్తూరి గంధంబు ఇచ్చి
పండుటాకులు మంచి బాగాలు ఇచ్చి
"నిండుమనసు గల నీవు నాతోడు
ఆ వనజాసను అవుతార ఘనుడ
నీవును కీర్తిని నిలుపగ వలయు
మా యన్నదమ్ముల మరి యేడొ
యెఱుగ
పాయక కుడిభుజం పగిదిని నాకు
కుడుచుట ముడుచుట కూడనె జరుగు
ఎడపకగ నెప్పుడు వేఱు గాకుండ
తోడుగ అయ్యల కు తోడయి నీవు
ఈడేర్చి ర"మ్మని వీడుకొల్పినను
అన్నకు మశిలినే ధతి వేగ మ్రొక్కి-

జననాథ లెస్సాయె శరణార్థి ననెను ఆఁకుదెంచె పల్లపుల్ వీనూరు మంది
ఎడ్ల శృంగాతించి మొరమంగ తేరైన మేనూరు దిరుమఁము రాఁజె
మ్రొక్కె- అయిదునూర్ గోసంగు లంచలు రాగ
పుడమి గ్రక్కదరగ పోలాజునాజ్ఞ అయ్యాల పెంటను అండఁబు పొండు

## సైన్యమును తోడిచ్చి పోలురాజు జంగాలను శ్రీశైలమునకు పంపుట

వీనూరు కుటుంబాలు వెలయు జంగాలు హనుమంతు మోరెడ్లు ఆవులేగలును
వీను శీలామంతుల కెసగిన భక్తి ఇన్నియు జచ్చిన హింస మాకేల ?
తాను పల్లికొండ దండంబు బెట్టి బసవోమ్రొద్దుల ప్రాణాలు బోవ
"విను డయ్యాలార మీరేగుడు గిరికి" పశుహత్య యెన్నట్కి పాపుకోగలము ?
పూనిక స్త్రీలకు భూషణాంబరముల్ పోయి చోడాణిని పొడగని మేము
పచ్చడాల్ ధోవతుల్ పట్టువస్త్రములు చేయుమనిన వెట్టి చేతుముగాని
ఇచ్చగ అయ్యాల కిచ్చి పోలాజు కాకుండె మిముగూడి కయ్యముజేసి
సాగిలి మ్రొక్కియు చరణముల్ ముట్టి వీక గండ్రగొడ్డ టేటులాడేము
వేగమె పర్వతము వేంచేయు డనెను చక్రాల కొందఱు శిరసులు తరిగి
పోలురాజును జూచి పోక అయ్యాలును ఉక్కుశూలాలతో నుక్కణగించి
శీలమంతు లడలి శివశివ యనుచు భద్రేశ ఆయుధాల్ భక్తులందఱుము
"మా యాపదలు దెచ్చి చిత్తవత్తుగ పోరు చేతుముగాని
మీయందు బెట్టి దమ్ముడు చోడాని తాము శరభులము
మీ యాదవులు నెల్ల మీరును గూల ఇచ్చలు వీరంగమేతుము గాని
సత్యముగల సురభిచయములు గూల చంపుటో చచ్చుటో సర్వధా మేము
భక్తుడా యెన్నాళ్లు బ్రతికేము మేము ఒప్పగించియు పోము ఓ పోలురాజ!
గంగిమైలావులు లింగమ్ములెడ్లు పోలేము రణములో పొలిసెద" మనుచు
సంగరమున జావ చనలేము మేము శీలమంతులు పలుక చిరునవ్వు నవ్వి

"ఏలయ్య కోపంబు ఏము ండండంగ
మీమూర్తి పంపున మీ దయచేత
స్వామి పోరుదు మేము శరణయ్యా
మీకు
మీరు క్షేమమునున్న మేలు మా
ప్రతిన
శరణ"ని అయలకు చేయెత్తి మ్రొక్కి

తర్లగ పోల్రాజు దండంబు బెట్టి
ఫాలము మోపియు భక్తులకు మ్రొక్కి
"ప్రత్యుత్తరం బిస్తె పరమేశునాన
సతినాధునా" నని చరణాల కొలిగె
"అవు పోలురాజ మమ్మంపు
చున్నావు
ఎవ్వరిచే విందు మీవార్త మేము

## జంగాలు యుద్ధపరిణామము నెవ్వరిచే విందుమని అడుగగా పోల్నరాజు గుర్తులు చెప్పుట

మీ జయాపజయంబు మీ మేలుకీడు
మీ జయవార్త మేమెఱుగుదెట్లు"
''శరణు శరణు మీకు జెప్పెద
గుఱుతు
పరిణాన మీరంత పర్వతం చేరి
మీరు పూజలు సేయ మెలిగెడి వేళ
అరచేతి లింగము అవనిపై వరుగ
ఆవుల పోల్రాజు కపజయ మనుడు
కవుమండలము నీళ్లు కౌచువేసినను
గోవులు హతమని గుర్తె ఱుగుడయ్య
గవురి బెత్తము విఱిగి కణిక లైతేను
పృథివిలో యాదవుల్ పొలిసిర
నెఱుగు
రుద్రాక్ష తావళాల్ రుత్త లైతేను

యాదవుల్ రక్తము ఏరులనెఱుగు
భద్రాక్ష దండలు పగిలినయెడల
సిద్ధము యాదవుల్ చెల్లిరనెఱుగు
పూసిన విభూతి పులుసు వేసినను
వెస పోలురాజు పడెనిల ననుకొనుడు
శివపూజ పుష్పాలు చిందుబిందైన
శివభక్త పోల్రాజు చెల్లె ననుకొనుడు
ముందు మీ పిడిగంట మ్రోగక
యుంచె
సందు లేకను పోట్లు జరిగె
పలికొండకు
వినుడు త్రిశూలముల్ విఱిగిన
గుఱుతు

అని యాచవులు మంచ హిత
మనుకొనుడు
స్వామి మీ బిరుదూజ
సంతోషమైన
క్షేమము మా''కని చెప్పి పోలాజు
''సెలవు వేంచేయుడ''ని చెప్పి
పోలాజు
కల్లంద్లు మార్నేని గరుడబొల్లావు
మసిలినేని చిలచి మందకు బలిమి
వెన యేడు యెద్దులు ఎన్నగ బలము
పేని నంచకు బిలిచి పీడ్యాంబు లిచ్చి
పనివినుడని చెప్పి పర్వత మంపె
ఆపద బాయగ అచ్చులందరికి
ప్రాపుగ భక్తుల పర్వత మంపె
పట్టుగ కోపాన పట్టెమురహరుడు

## జంగాలను పట్టుకొని వచ్చుచుండ పోలురాజు అడ్డగించెనని పట్టెమ మురహరుడు చోడానితో చెప్పుట

పట్టి తెచ్చినవార్ని బలిమి విడిపించె
శీలమంతులు నాకు చిక్కినవార్ని
చలమున విడిపించె సైతునా
యనుచు
కోపాన చోడాణి కొలువున కేగి
మాపటి కొలువున మండి
మూర్ఖుడు
''పాలించు చోడాని పట్టభద్రుండ :
పాలించు నేను నీ పాదసేవకుడ
వాలాయము చెరుకువాడ జంగాల
శీలమంతుల తేగ సెలవిచ్చినారు
స్వామి మీచెప్పిన సరి బ్రొద్దు
బోయి
ఏమారకను వారి వెలదుల సుతుల
పట్టుక రాగాను పశుపతిరాజు
అట్టె అడ్డమువచ్చి యాదవుల్
తాను
ఇమ్ముగ విడిపించి వెనుకవేసుకొని
పొమ్మని మముబట్టి పొడిచి నూకించె
వశుధీశ చోడాని వార మన్నాము
పశుపతిరాజు తా ఫక్కున నవ్వి
'చోడాని వారల చూడమా వోరి :
వాడైతె భయమురా వసుధ
మాకనుచు
వారికి వెఱచెడి వార లున్నార :
అరికట్టి మమ్ముల నాపదబెట్టె'
దెప్పరి పస్తిమి దేవర'' యనుచు
చెప్పిన చోడాని చెవిజేర్పడాయె

ఎవరు జెప్పిన విని యేమనకుండె
మరిమరి జెప్పిన మంత్రులతోను
విని విచారముజేసె వీరస ముడిగి
"మనము తా జేసిన మంచితనంబు
అన్నదమ్ముల మన్న హరుషంబు
వొకటి
పన్నుగ నందికాను పట్టణము నందు
అందఱిం చెల్లిస్తి మరమర లేక
పొందుగ మన కాసుముద్రను తాను
పోలాజు చెల్లించె పొగడి యంతటను

శ్రీరంగ మతనిది శివమంద నాది
మేరలు బలికితి మేమును నతడు
చెలిమి చేసిన తావు చేచేల తలప
చలము బూనగరాదు చేవిడ రాదు
ఈశ్వరు భక్తుల మిరువుర మేము
పశుపతి సాక్షిగా ప్రతిన వినండి
అతడు శీలమతుల కడ్డమొచ్చినను
అతనిపై నలుగ"నని అల్లున నవ్వె
పగ యెంచకను రాజు పకపక నవ్వ
నగవు ముక్కంటికి నారసమాయె

## ఆగ్రహము చెందని చోడానితో ముక్కంటి పూర్వము సోదరులైనవారి విరోధములను గురించి చెప్పుట

ముక్కంటి చోడాని ముంచఱ
నిలచి
పుక్కిట విషముంచి పూని తాబలికె :
"కని కానవైతివి ఘనుడ చోడాని :
విని వినవైతివి వివరము లేదు
పగవాని పొందేల పైవచ్చినపుడు
తగ నీకు వాడును తమ్ముడా రాజ :
వారెవ్వరీ వెరుగవా రాజ వినుమ
వారన్న దమ్ములు వాలి సుగ్రీవులు
వాలాయముగ తాను వాల్ని జంపించ
చెలపట్టి రాఘవు చెంతను జేరి
వాల్ని జంపించిన వార్తలు వినవొ

అల రావణు విభీష ణన్నదమ్ములుగ
రాము దేవిని చెర రావణుడు దెచ్చి
క్షేమమొ లంకకు చేటు దెచ్చి తన
సోదరు పలుకును సూడుగా దలచి
క్రోధించి తమ్ముని కొలువెళ్ళగొట్టె
మచ్చరంబున రాము మరుగు తా
జొచ్చి
అచ్చటి మర్మము లన్నియు దెలిపి
ఆ రావణుని జంప నా లంక యేలె
వారన్నదమ్ములె వసుధెల్ల యెరుగు
వినుమిక నొక కథ వివరంబుగాను
ఫణులకు పక్షులకు పగగద రాజ

అక్క చెర్లెలు కద్రువా విసత
సుతులె
గ్రక్కున నసురులు క్రతుభుక్కు
లెల్ల
అన్నదమ్ములు కౌరవులును
పాండవులు
గ్రన్నన కురుక్షేత్ర కలహమున
గూలె

నేరుపుల్ నేర్చిన నీకు చెప్పంగ
నేరను ఓ రాజ! నేనెంతవాడ
గొల్లరాజులు ఎంత గోవులు ఎంత
శీలమంతు లెవరి సీమలవారు
ఈ భూమి యెవ్వరి దిది చూటకమేగ
ఓ భూవరా చూడు మూహించి మదిని
మందబోయిల కింత మత్సరమైతె
ఎందుకు కొఱగాము ఏలయ్య మనము
పశుల భోజులు ఇంత పలుచగా జూడ
వసుమతి రాజులు వారెల్ల వినర
గొల్లరాజుకు వెఱచి గుట్టున వుంటె
మల్లబాటౌదురు మన్నీలు దొరలు

చోర్చుక పూరికె వుంచిన యపుడె
లక్ష్య పెట్టరు నిన్నురాచకుమార్లు
వెట్టి చేసేవారు చెక్కిరించేరు
ఏటికి గుఱ్ఱాలు ఏల యీ కరులు
పీగని యీ దండు ఏలయ్య మనము
సగరముల్ దోచంగ నాచుళ్లు పొంచు
రాజ ముభముగుద్ద రాని కోపంబు
భోజ పీపున గుద్ద పొడమునా
వినుము"

ముక్కంటి యిట్లాడ ముసిముసి నవ్వి
ఆక్కడ చోడాని అప్పు డిట్లనియెఁ
"రాదు కోపము గొల్లరాజులమీద
వాదేల ధర్మము చదలను నేను
సమ్మించి చెఱుచుట న్యాయము గాదు
తమ్ముడు పోలాజు దండెత్తనేను
ఆడితప్పిన లోక ఆరడి నాకు
కూడదు ఈమాట కూర్చుండు"
మనెను
కరుణించి చోడాని గట్టిగా బలుక
మరియు ముక్కంటికి మంటలై మండె

## ముక్కంటి వెట్టికి వచ్చినప్పుడు చోడాని తనకు వాగ్దానము జేసిన సర్వాధిపత్యమును గురించి హెచ్చరించుట

"తప్పవు బొంకవు తగవు తప్పవును
ఇప్పుడు దప్పకు ఈశ్వరునాన
నెల్లూరు నేలుచు నేనుండగాను
వెళ్ళిరమ్మని నన్ను వెట్టికి బిలువ

పిలిచిన నే దాక బింకము పోగ
కలకన్ను బో ద్రొక్క కలవర మొంది
సర్వసన్నాహముతొ స్వామి నే వస్తి
నిర్వహించితి నన్ను నీవె నేననుచూ
నీ శిఖాముద్రయు నీ రాజ్యమునకు
నా సమ్మతంబని నమ్మించినావు
పారుపత్యము గల పనులకు నన్ను
కరకంఠునానని కవులిచ్చినావు
అమరేశుపుత్రుడ నధికుడ నంచు
గురుకుమారుడనని కృపయించినావు
మాతండ్రి భక్తుడ మాట దప్పకుమి,
ప్రీతితో వినుమాట పెడచెవి నిడక
అయ్య పారుపత్య మంతయు నాదె
అయ్య జంగాలకై నంపింది నేను
పోలురాజుకు నాకు పోరంతె కాని
నీలకంఠుని యాన నీపని లేదు
అల్లట్లు నేనేగి ఆలము జేసి
గొల్లల పోలాజు గోకులమంత
పట్టించి దెత్తు నీపాదాల కడకు
ఇట్టిద్దు సెలవిమ్ము యీశ్వరునాన
పట్టి విడిచిన నీకు బహుగౌరవంబ
ఇట్టె సెలవి" మ్మన్న నేమనలేక
సెలవిచ్చె చోడాని సేనల కెల్ల
కొలువులో చోడాని కోటానకోట్లు
కోరల కస్తూరి గోవ జువ్వాజి
కర్పూర విడియముల్ గ్రక్కున నిచ్చి
కదలగ చాటించె కాలుని వెంట
పదిలమైన ముహూర్త బలమును బట్టి
పరగంగ శ్రీరంగపట్టణ మంతయును
సర్వసేనలు జన చాటింప బంచె
"వీర పరిజనులు వీరు వారనక
వీరతనము గల వీరులారిపుడు
సామంతులార యో సాహసులార
సామజ ఘట యుద్ధ శౌండులారిపుడు
రాజిత తేజీల రౌతు లెల్లరును
ఆజికి సన్నద్ధులై చనుడిపుడు
తూపాకి విలుమూక తులువ లండఱును
ఈ ప్రొద్దు కలనికి నేగుడు మీరు
పోలాజుమందలు పోటని చెపుడు"
కాలుడు తనపేర కమ్మలు వ్రాసి
వేగులకు నొసంగి వెస రాత్రి బంపె
దుర్గాలవారికి తురుతుగ బంపె
అరవ రాజ్యపు దండుకాకులు వ్రాసి
మొరస రాజ్యము దండు మొనల రమ్మనుచు
తెంపు కార్యము జేసి దేశాల కంపె
అంపె లేఖలు వేగ నపుడె ముక్కంటి

కరపట్టణముల వారిని కదిలి
రమ్మనుచు
పేరైన మన్నీలుకు పెట్టంపె లేఖ
పట్టిన పశువుల పాలువ (భాగం)
ల్లనుచు
మాట దప్పక యిత్తుమని వ్రాసి
బంపె
పట్టినకొల్ల యా బంటుకె కాని
ముట్టిన యమరేశుపుత్రుడ గాను
శ్రీరంగమున నుండి చీట్లు వ్రాయించి
పేరైన మన్నీలకు పెట్టంపె లేఖ
పరికించి లేఖలు పయనమైవారు
దూర దేశమువారు దుర్గాలవారు
వారు వీరు కదిలి వారధి వలెను
చేరిరి వారును శ్రీరంగమునకు
సేనలు నాయకుల్ చెలగుచు కదిలి
ఆనువుగ తమతమ అశ్వాల నెక్కి

బిరుదులు చదువంగ బింకాలతోను
మొరసలు కరవాల మొత్తుదా మనుచు
పేరుగా కదిలిరి పృథివి గంపింప
బెరుకు అఱుకు లేని బిరుదు
రాహుతులు
వెనుకొను కన్నోజి వీర రాహుతులు
మునుమును కదిలిరి మొనలతోడుతను
తక్కిన రాహుతుల్ తఱుచు గుఱ్ఱాలు
ఉక్కుపొడియు రాల ఉరవడి కదిలె
కాటార్లు తునియలుగా వేతు మనుచు
పఠానులును వీరభటులతో కదిలె
గడిమన్నె దండులు గమిగూడి గదిలె
కూడి కోయల దండు కోటానకోట్లు
గుఱ్ఱాలు యేనుగుల్ కుంభిణి యదుర
అరైత్తి ఫీపెట్టుచిల యీనినట్లు
ధారుణి వణకంగ దండెత్తి వచ్చి
శ్రీరంగ పట్టణము చేరిరుగదల

## యుద్ధ సన్నద్ధులై వచ్చిన సామంత ప్రభువుల సైన్యములను చోడాని సత్కరించుట

పటు పటావళ్లను పట్టు ధట్టీలు
పట్టభద్రుడు ఇచ్చె పరిపూర్తిగాను
నవరత్న తాప్యమౌ నవ్య భూషలును
ఇవ్వ రాజన బంటన వేరు గాకుండ

కనక సంతతులు ముక్కంటి
తా నిచ్చి
రణభేరి వేయించి రణముకు కదిలె
దారిద్ర్యహతిముగా ధనములు గొన్న

వీరులు కలనికి వేగమ కదిలె చెరుకూరు చుట్టును సేనలు దిగెను
ఇది నేల యిది మిన్ను ఇదియ డేరాలు గుడహార్లు దీపించుచుండ
ఈ దండు మందకామడ రణమండప మెత్తి
ఇది యని కనుగొన పీలు లేకుండ మంచపమున రాజు మరి కొల్వుదీరె

## ముక్కంటి పోలురాజువద్దకు భట్టును బంపుట

తగువేగ ముక్కంటి తన భట్టు బిలచి యాదవ రాజేంద్ర ! యదుకుల
"తగ చంద్రచంశజు దగ్గఱ కేగి సాంద్ర !
పొడగని నను జెప్పు పూనికతోడ అర్థిజనావన ! అబ్ధి గంభీర
వడియ శీలామంతు లొకరి బోనివక వసుధ వైరులక్షత్ర !
పట్టి యిమ్మను తన పంతము మాని వలురాజుపుత్ర !
పట్టివ్వ మంచిది అట్టివ్వకుంటె అసహాయ రణశూర ! యాదవరాజ !
రమ్మను రాజును రణరంగమునకు బ్రహ్మాయువగు రాజ ! భట్టును నేను
పొ"మ్మని భట్టును పోలాజు సభకు సింహపురంబు నా స్థిర నివాసంబు
ఆంపిన నా భట్టు అమిత వేగమునను ఇటు విను వో రాజ ! యినసమతేజ !
తెంపుతో కొల్వు కేతెంచెను అపుడు కటకటా నా రాజు కావేరికట్ట
కొదలేక శివనంద్లు గుడహారుక్రింద పట్టి తెచ్చినవార్ని బలిమి విడిపించి
చెదరక యాదవ సేనలతోను పట్టెమ మురహరు (తొ) ప్రజ్ఞలు ఆడి
పోలాజు కొలువున్న పొడగాంచి తిట్టి కొట్టియు వారిని తిరుగ దోలితివి
భట్టు ఇట్టు చేయుట ధర్మమేనయ్య రాజ !
ఆర్భాటమునుగాను హస్తము లెత్తి ఎదిరి బల్మిబల్మి నెఱుగ కాడితివి
"వినుత సాహసఘన వీర హంకార ! కొదువ జేస్తివి మంద కొల్లబుచ్చితివి
ఘనరిపు మార్తాండ గండబిరుదాంక ఎదురెవ్వరిప్పుడు యాదవరాజ
మార్కొన్న రిపులకు మానినీవిటుడ కదిలొచ్చె ముక్కంటి కాలుని దళము
చక్కని మన్మథ సారగంభీర ! తెమ్ము జంగాల చేతికి నిమ్ము ఇపుడు

నమ్ము భయములేదు నామాట మీద భక్తుల నిపకున్న బపరంబు కోరె
జంగాల నిచ్చిన జరిగి పొయ్యెదము చొచ్చి వచ్చిన తన సొంపెల్ల విడిచి
జంగాల నివకున్న సమరంబు నిజము అచ్చట తా మేకలఱు పఱచెడిని
వెనుక వేసుక మీరు ఇవకుంటిరైన జంగాల నివ్వను సమరంబుగాక
ఱణములో జగడంబు సలిపి మీమంద భంగము జూడక వడియల నివ్వ
పశువుల చెఱబట్టి పట్టభద్రుండు చోడాని నిట నేను చూడగవలెను
పశువుల శ్రీరంగ పట్టణము దోలు" రాడాయె పట్టపురాజు చోడాని
ప్రల్లదములు బలుకు భట్టు మాటలకు అంపుడు చోడాని నతనికి ఇత్తు
పల్లెకొండను జూచె పకపక నవ్వి రంపెలేటి కతని రమ్మను భట్ట
మరదైన తిరుమందు మల్లుని జూచి యాదవ సేనల కెదుఱు గమ్మనుము"
"సరవిని వింటిరా చారువాక్యములు భూదైతు డిట్లాడి పూని భట్టునకు
పల్లెకొండింటివా భట్టు మాటలను రాకట్టు వుంగ్రాలు రత్నహారములు
అల్ల వడియలకు నఖిల సేనలును చేకట్ల కడియముల్ చిత్రభూషలును
ముక్కంటి కాలుండు మూకలు గూర్చి మెడనూళ్లు తావళాల్ మేలురత్నములు
వెక్కసంబులు ఆడి వెఱపించుచుండె మాడలు తగనిచ్చి మళ్ళి బెట్టంపె
భక్తుల నిమ్మని భట్టును బంపె

## పల్లికొండసలహాతో పోలురాజు యాదవసేనలకు ఆజ్ఞ నిచ్చుట

హరిగుర్వు పల్లికొండా సమయమున "భట్టు తిరిగిపోయె పగ నిజంబాయె
వల్లవ పోత్రాజును వనర పీఠించి వొట్టిగ మన మూరకుండంగ రాదు
తిరుగువాట కొలువున్న తిరుమందుల కొలచిన పరివార గోపాలకులకు
జూచి కలనికి సెలవును కై సేయు" మనిన
వీరభూరుల జూచి యిట్లని బలికె: అల్లు డిట్లాడంగ ఆ పోలురాజు

వల్లవ వీరుల వరుసతో బిలచి
కొదువ తిరుమందుల గొబ్బున
బిలచి
పందుములు వారిని భక్తితో పిలచి
మర్లవారిని చాల మన్నించి బిలచి
సర్వసేనల కర్త జడదారివారి
ఆజానుబాహులౌ యాదవవరుల
తా జూచి సెలవిడె దళముతో వెడల
"నూటికి సెలగను నురుమగలారా!
కోటాన కోటులౌ గోపకులారా!
వీరులౌ పంతపు విలుమూకలారా!
దురముకు కదులుడు తుపాకిమూక
కాలారి నేజాల గడవతులారా!
వీలతో కలనికి లెండు పేరిమిని
అండగ లౌ కంపటా లక్షగోవులు
లెండు కలనికిపుడు నిండు మనసుల
మలల సింహము వంటి మరిది
తిరుమందులు
శీలమంతులు మరుగు చేరిరి కాచి
వారిగిన మనకీర్తి వుర్వియై నిలుచు
పరవుపకారముకు ప్రాణ మిచ్చినను
సురలోక మబ్బును శూరు లందజికి
జంగాల కొఱకునై సమిసితిమైన
లింగాల మోడుము లిఖితము గలదు
చెరుకూరు ఇది పుణ్యక్షేత్రము
మనకు
చెరుకూరి వీరులై జగతిని బరగు

చిత్రభానాబ్దము చిత్రముగాను
చిత్తవత్తుగ మీరు చెలగి పోరుడిక
మారు ముఖము గాక మడిమ తిరుగక
పరులకు వెన్నిక పగ కెదిరించి
వీపున పోటులు ఎదరున నాటి
వీపున వెళ్ళిన వెఱువక మనము
గడలను బొడిచిన గండ్లను తూరి
కడుపులో బాణాలు కళపెళ మనిన
తెగిన కండలు కడా తీసివేయుచును
పేగులు వెళ్ళిన పెరికి వేయుచును
ఆయువు నిజమని ఆత్మలో దలచి
చేయుడు యుద్ధము సెలవు మీ"
కనెను
మూడుకోట్ల ధనంబు ముందర బోసి
ఎడపక దానము ఇచ్చె నా రాజు
గంధము కస్తూరి కలయ పూయించి
అందఱికి భూషలు నమితముగా నిచ్చె
వారపు సొమ్ములు వన్నెదట్టీలు
కోరిన కట్నాలు కొసరక ఇచ్చె
వివరింప కర్పూర విడియము లిచ్చి
కవుగిట జేర్చెను ఘనుడు తా నపుడు
మరి తిరుమందుల మఱుదు లెల్లఱును
అరుదెంచి గూడుక ఆ సమయమున
ఉదయ స్నానముచేసి ఉగ్రు పూజించి
పదపడి మాందూళి పట్టు వస్త్రములు
శ్రీరామ మాడలు శివకొల్లగాను
బ్రాహ్మలు భట్లకు బలువుగ నిచ్చి

వాసించు పేఘాతి పల్లపుర్ రాసి పల్లవ పోత్రాజు వారలు జూచి
ఈశ్వరు పూజించి వేసె చ్యుద్రాక్ష పులకిత దేహుడై పూసి గంధమును
ధరియించి చందము కాపకార్ వేసి రత్న భూషణములు రాజు ధరించి
తిరుమణి తిరుచూర్ణం తిరుమంచులు యత్నించిన రుపాకి యెము చొరకుండ
చద్ది పల్లవ పోత్రాజు పుష్పాజిర దాపిగె
హరి శివ నారాయణనుచు సంపయిను అల్లిక తపారము ఇవైన జుట్టి
పీరగంధము పూసి విరజాజి సరులు బిల్ల పద్మానము ఓగించి పెట్టె
ధరియించి చందము దర్పీలు గట్టి పలపు యూ రాజు పంకిజి దాల్చి
అందలంబులు కొంద బాశ్వాల నెక్కి దాపరు తా జనుదాకి ధరించె
కొండలు కాల్బలం కొలిచి రాగాను ప్రాపుగా సురియపు ప్రక్కను దాల్చి
పల్లవుల్ పోయని పత్రాయుధాలు యుద్ధగ మెనుగంగ ముఖ్యమైనట్టి
పెళపెళ నార్చుచు పెరికిరి పరలు గద్దం కకారి ఘనుడు లా నండె
హరి గోవిందని యార్భాటముగను పచ్చం పల్లకి పల్లికొండెక్కి
తిరుమందులు పరనుండి తీసె హెచ్చుబల్లేం వారిరుగడ గొలువ
కత్తులును ఆచువేల్ వల్లపు లార్చుచు రాగ
పోత్రాజు కొలువులో పుట మెగసినటు తిరుమందు లేడు వేల్ తిరుగువార్రాగ
వల్లవుల్ తిరుమందులు వచ్చినిల్చినను

## పోలురాజు యుద్ధమునకు వెడలుట

పల్లకి యెక్కెను పౌజులు గొలువ తప్పెట్లు తుడుములు ధర
వల్లవుల్ హరహర వరశంభో మిన్నుమ్రోయ
యనుచు గొప్పగు బూరలు ఘూర్ణిల్లుచుండ
మహాదేవ యని వీర మన్నీలు గోసంగి బలములు గొచకొనినడువ
సడిచె వేసరక రణభేరి వే మొరయుచుండ
సహగూడి కదిలిరి సంగరమునకు బిరుదు భట్లు పొగడ పిదుగుం రీ

పరగగ పంచమ వాయిద్యములతో మలకు చేర్చిన రీతి మందిరుమేర
తుపాకుల ధ్వని తుదిమేర లేక ఆలుగుల బడబాగ్ని యాదవు మంద
యేపుగా కాల్బలం హెచ్చరిక మ్రోయ శూరులై యుండగ చూపులవారు
కంచు కొమ్మల ధ్వని గ్రక్కటిలంగ చేరి ముక్కంటికి చెప్పిరా వేళ
మించి మహాఘోష మిన్ను ముట్టంగ బారులకు సెలవు పట్టించె ధార
కలనికి పయనమై కాల్బల మెల్ల

## ముక్కంటి తన సేనలకు యుద్ధము చేయుటకు సెలవొసంగుట

కొదవక బాయలు కదలు మటంచు చతురంగ బలములు సేనలు గూడి
గొడకొని సెలవిచ్చె గోవుల చంప హతమార్చ దొరకొనె యాదవసేన
రణములోపల వీర రౌతుల కపుడు మావటిల్ ధీకొల్ప మదపు టేనుగులు
పుణుకక మందను పొడువగ ఖీ పెట్టి యేనుగుల్ గిర్రున కదిసె
సెలవు మోరె త్తి ఖరాలించి మొనసి తేజీలు
చేల పర్యంతము వీర శూరులును బారుగ 'బాహి' యస్వలముల మీద
ఆలసింపక కొల్ల కూడుడు మంద దళముల కెదురెక్కె దండి
ముక్కంటి సెలవివ్వ ముంచెను యాదవుల
దండు పెళపెళ నార్చుచు పేరాలు బారి
ఎక్కిడి విండ్లను ఎంచగ మూక పొగబాణములు వేయ
మంచుబట్టిన చాయ మందను జుట్టె బొబ్బరింపుచును
మించిన కైదువుల్ మెఱుపుల రీతి పగలు చీకటి గ్రమ్మె బాణాల మబ్బు
ఏడు ఘడియల ప్రొద్దు ఎక్కిన మండెడి తుపాకి మందుగుండులును
వెనుక పడగండ్లు తొలకరి వానలను బోలె

[illegible] గుబాలు దొడ్డిపై కొచ్చె

మబ్బు మెఱ్ఱనబోలు చురి యాయుధములు
టబ్బుగ రణభేరి ఉరుము లురుమంగ
వత్తుగ పోలాజు చాహాగంతకును
చిత్తవానై కురిసె జొర్తు చిన్నుయిను

మన్నీలు చిరుముందు మురుములండఱును
''జననాథ పోలాజ! సెంచిమ్మ్ మాకు
మ క్షరులమంచి మఱచు మమ్ము
నిత్యము పోషిస్తి నేచిపనుకను

## చోడాని మేనల్లుడు వుండ్రవెల్లి వుద్దన్నతో పల్లికొండ సైన్యము తలపడుట

మచగజములమీద మాకు సెంచిమ్మ్" గట్టపు రౌతు కూంగ నరికె
మేదిని చోడాని మేనల్లు డొకడు బాహబాహీ వీర భటులను బొడిచి
వుండ్రవెలి వుద్దన్న వుదయ దేహము గాడియు దెరలక నించి
భూపతితో పొంగుచు పగవారి పొట్టలు చించి
పందుముల రఘుపతి బలములు సింగిణి విండ్లను చేతికత్తులను
ఎదిరె అరిగెల నేఁతల అదళించి పొడిచి
బలువైన ముక్కంటి బలములతోను తూరి యీవల వల తూపాకి గుండ్లు
పోలాజుసేనలు పోరాడ సాగె కారేటి రక్తము కాల్వలై పార
రవుతులు గోపాలురు రాజుకు రాజు వరుస తోటల నీళ్లు వడి పారినట్లు
సవతయి పోట్లాడె సమర రంగమున ఆ లక్ష గోపాలుకు లందిఱు నపుడు
కొలిచిన పనివార గోసంగి బలము కాలు ద్రువ్వుచు సూర్యకఠార్ల బొడిచి
కలసి పోట్లాడిరి కత్తినరుకులతో బాణకత్తులు నరుకు పదులు ఇర్వదులు
మదగజంబుల వెల్ల మన్నె తిరుమందు పోణిమి చెడి నేల పోర్లాడువారు
తుది పదముగ నరికె తూరి తొండాలు సురియలతో పొడిచి స్రుక్కుచువారు
కుంభస్థలము బొడిచి కూలంగ ద్రోచి కురుకురు యనుచును కూలెడి వారు
కుంభిని మావటీల గూల్చిరి వారు నజ్జుగ కత్తులు నరికిన యపుడె
వైరుల నొక్కొక్క పాటున ద్రుంచి బొజ్జ లీడ్చుచు నేల పొర్లేటివారు

జబ్బలు దెగపొడిచి జంఘలు నరికి
వుబ్బుచు నేలపై వొరిగెడివారు.
బాకులతో బొడువ భళిభళి యనుచు
వీక విండ్లమ్ముల కెదురెక్కువారు
గన్నెరా కలుగులు గ్రక్కున నాటి
వెన్ను తూరిపార వెఱవక నిలచి
పొన్నపూ బల్లెలు పొడిచి వడద్రోచి
తన్నుదా నెరుగక ధర గూలువారు
గుమ్మడి గింజలుగ గుప్పిన యపుడె
వమ్ముగ ధరమీద వరిగేటివారు
తిరిగి చుట్టుగడల తిరిగి పొడిచినను
అరిచేత ప్రేగులు నదిమి పట్టుకొని
విల్లునంబుల పోట్ల కీచెపోట్లకును
అల్ల ధరణి బడి హతమగువారు
అరిగెలు తాటించి ఆయుధాల్ నరికి
హరహర యని భూమి నటు బడు
వారు
కొంకక ఆటు నరికి కొంగవాల్ కత్తి
జంకక భువిమీద సమసెడివారు
రౌతులు పల్లాలు రణము లోపలను
వేతునియలు గాగ వేయు గోసంగ్లు
సరవిని రౌతుల చాచి నరికినను
వరిగిరి గోసంగులు వరుస కలనిలో
బిరుసులు తగిలిన బెదరక నిలచి
మీరి భళాయని మెచ్చెడివారు
రొమ్మున శరకాండ మిమిడించి పార
దొమ్మి మూకల నెల్ల దొడి గూల్చు
వారు
జంతి కూడినవారి పంక్తులు నరికి
కుంతాల పడనెట్టి గోపకుమాళ్లు
సెలగోల లందుక చేకొని నరికి
కలనిలో శత్రుల గాసిల్లజేసి
వడిగల గోపాలుకు లొరిగి రక్కడను
పడెవాగె తేజీలు పడి రణమందు
వడి వుడిగి రణములో వాలెను చాల
విడిబడి రణములో విజ్జోడుగాను
గుడిచుట్టు గళ్వాలు కూలె నచ్చోట
రౌతుల బడబొడిచి రభసంబుతోను
వై తప్పి రణములో వరిగిరు గడల
పొడిచి క్రొవ్వున నార్చి పొడ్డేలు
బారి
పడి యొట్ల పోట్లచే వరిగెడివారు
గాయాల రక్తము కాల్వలై పాఱ
బాయక కలనిలో బడి పొర్లువారు
చొక్కచివ్వలు నాటి చుర్రున క్రుక్కి
పక్కరొక్కరి దాపు వరిగెడివారు
చక్రాలు వేసిన చెదరక నించి
ఉక్కుటల్లులమీద వొరిగెడి వారు
దూరాన వేసిన తుపాకిగుండ్లు
వారి కడ్డులొ చిక్కి వడచెడి వచ్చి
ఉండంగ ప్రాణాలు వుండుబోవుచును
దండి శూరుల పొడిచి ధర గూలువారు

తల్లి కడుపుకొ తిరిగి-చాగేసు
యనుచు
మల్లి తిరిగి శత్రు మసులుచు దొడుచు
కొలువు గడల వారి కొంకులు నరికి
ఊలాల పోట్లకు చుర్రున క్రుక్కి
ఆలుబిడ్డల యిండ్ల ఆస యేలుచు
పల్లకీల్ రాజుల పడ పొడుచువారు
అందలంబుల వారి నండెల గడల
అందంది పొడిచెది యపుడు
యాదవులు
చచ్చెడివారికి సంద్రము ఎంత
వచ్చు మోకాలి లోతొగి వడి తెలియ
అని పల్కి రణములో నశ్వాలువారి
గణికెలుగా నరికి గడలతో జిమ్మి
చెండు బెండాడిరి చక్రాలచేత
పడితెగి శిరసులు పక్రలై పగిలి
యుద్ధరంగమునందు ఇరు బలములును
యుద్ధము చేయంగ నుర్విని బడిరి
తెగిబడ్డ జబ్బలు తేలు మొండెములు
తెగబడి పగిలి రణములో తేలాడసాగె
నొసలు పగిలి తలల్ నొగిలిన తలలు
మీసాల చరసులు మీదుచలెసు
పదటున లేచుచు పారెది తలలు
మెడకు వెల్లిన తలల్ మెలిలెది తలలు
పుక్రలై వక్రులై పోయెది తలలు
కురులు వీడిన తలల్ గుడ్డాడిన
తలలు
వీరజడలు వీడి వ్రేలాడు తలలు
కీళ్లు దప్పిన మెడల్ కిందుగా బడియు
కాళ్లను వ్రేళ్లను కరచరణములు
తొడలును కొంకులు దొబ్బగుండెలును
మడిమల్లు కూడిన మరి యెముకలుసు,
బొజ్జలు గజ్జలు భుజము సంధిళ్లు
అజ్జైన వ్రేగులు నలుగు పిక్కలును
నరములు ఉరములు నడుములు విరిగి
చిద్రుపలై కలను చెల్లిరివారు
గుర్రాలు లొటిపిటల్ కూలె నేనుగులు
అరిగెలు విఱిగిన ఆయుధంబులును
తునుకలై బల్లేలు తుమురు కావిండ్లు
అని రక్తములొ దేలి ఆటు రాగ
జూచి

## ముక్కంటి హతశేష సైన్యమును బురికొల్పుకొని యుద్ధమునకు వెడలుట

కాల విట్టుడు ప్రళయ కాలుడై మండి
కలియుగ చోడానికి కలిగినవారు
వెలుపు మఱుపు లేని వీరవిక్రములు
మఱచితిరో చేయ మన్నీలు మీరు
గొల్లరాజు వలన కోల్పోయె దండు
చల్లంబొ నేనుండి చందంబు గాదు
యెల్ల సేనలు మీరు విడిబడి పొడు
వుడు,
ముక్కంటి కాలుండు మొన యయి
నిలచె

అక్కడ యాదవు లార్చుచు కదిసి
అల్లుడు పల్లికొండా పోలురాజు
వల్లవ తిరుమందులు వైన వైనాన
బల్లిదు చోడాణి బలముల నెదిరి
అల్లున కో యని యార్చి రందఱుమ
ఎదవిండ్లు నెక్కిడి యాదవులంత
కొదలేక అంపవాన కురియించసాగె
అంతట ముక్కంటి యా రాజు జూచి
అతిరత్న మనియెడి యశ్వంబు నెక్కి
కడు వేగ ముక్కంటి కాలుండు ఎదిరె

## ముక్కంటి పోలురాజుల ద్వంద్వ యుద్ధము

పిడుగుపేరనబడు బిరుసు గుఱమును
పోలురాజెక్కియు పోరుకు ఎదిరె
కలగి సింగిణి విండ్ల కదిబి రిద్దరును
బాణాలు వేయంగ భారంబు లాయె
బాణముల్ నాటియు పడులు
ఇర్వురులు
ఎదముల తేజీలు యెద్దురూపమున
కదలక నిలచెను గజగజ వణకి

ముక్కంటి యశ్వము మూర్ఛిల్లి
వొరిగె
అక్కడ పోలురాశ్వము మేను
నిప్పు మంటలుగులు నిలువెల్ల నాటి
గప్పున వొరిగెను కల్లిమధ్యమున
ఆవుల పోలాజు నపుడు ముక్కంటి
భువికి లంఘించియు పోరాడసాగె
వజ్రాయుధములతో వరుస పోట్లాడి

నేణాల బాకుల నేర్పున పోరి పాటుగ పరుబుతో భాకంబు గాగ
ఆవుల పోల్రాజు ఆయుధంబునను రక్షక ముక్కంటి చా నిల్చి వేగ
చేవిడి ముక్కంటి యెదురొమ్ము పోల్రాజుగాసలంట పొడిచె నేణాతో
పొడిచె ఆవుల పోల్రాజుకు అతిధార మాయె
పోటువెంటనే చూలి పొడిచె ముక్కంటి

## పోల్రాజు ముక్కంటిని సరుకగా అతడు నేలకూలుట

కాటని తెగసరికె కల్లిలో వొరుగ ఎదురు రొమ్మున నాటి యెనిమిదిపోట్లు
చెరుకువాడేలేటి జంగాల వుసురు మది శివు దలచుచు మరియు నేమురక
చెరుకూర ముక్కంటికి శాపమట్లాయె శిరసు పోటులచేత శివశివ యనుచు
అయ్యగాండ్ల వుసురు అలుగులై నాటి పరిపరి అలుగులు పాన్పులు గాగ
వయ్యన కల్లిలో వొరిగె ముక్కంటి. గాయాల ఇటు అటు కానరాగాను

## పోలురాజు నేలకు ఒరగుట

కయివాలె పోల్రాజు కరకంతు వరి ముల్లెడములేక వరుసను నాటె
దలచి మరి తిరుమందుల మన్నెసింహాముల
పోలురాజు నొసటి పోటు గాయాన తెరలుచు గాయాల తిరుమణి గురిసె
పొలపొల వీభూతి పొరలంగ సాగె గురువు పల్లికొండ గుప్పుగుప్పనను
బల్లేల పోటులు భారముగ నాటి అరుదైన గాయాల నతిభారములుగ
వల్లవులకు విభూతి వరషంబు కురిసె గోపి చందనమును గురిసె గాయాలు
పల్లెకొండకు నాటె బలువు గాయాలు ఏపుడిగి గోవులు అంతట పడగ
అలుగులు నాటియు ఆవల వెడలె తల్లడించెను మందతల రాజు వరుగ
తిరుమందులకు నాటె తీవ్ర భాణాలు అలుగుల పాన్పున ఆ పోలురాజు

చెరుకూరి శివపూజ చెల్లె వేగంబె
సిరివీడి మందలు చెదిరటు ఇటుల
చెదిరెను గుడహార్లు చేరులు దెగియు
నందుల గుడహార్లు మందలో వారిగె
పోలాజు గుడహారు పొర్లె రక్తాన
వల్లవుల గుడార్లు వరదన గలిసె
కూలెను తిరుమందుల కొలువుగుడార్లు
తెల్లని గుడహార్లు తేలె రక్తమున
ఆవుల పోలాజు హస్తములోను

## పల్లికొండ మూర్ఛిల్లుట

కైవాలె తల మోపి ఘనుడు పలికొండ
అగులు ఖుగులు నాయె హరిగుర్వు వరుగ
పగలు చీకటి గ్రమ్మె పల్లికొండొరుగ
నందుల పోలాజు నడుమ నుంచుకొని
బంధువర్గం.బంత బడె తిరుగువార
యదువులకు చిత్రభా నెదురొచ్చె ననగ
పందుముల రఘుపతి ప్రక్కన వారిగె
కాలుకాల్ పెనుసుక కల్లందులవారు
చల్లవాఠారిగిరి చాపకట్టుగను
మర్రిపొడుగునను మన్నిలు చెల్లె
మర్రిక్రిందను రక్తమడుగులు కట్టి
ప్రదక్షిణము తిరిగి పారంగ సాగె
మందలంభా యని మరి యడలసాగె
తెప్పరిలి పలికొండ తెలివి తప్పకను

## పల్లికొండ మూర్ఛ దెలిసి పోలురాజును చేతితో నిమురుచు దుఃఖించుట

అప్పుడు పోలాజును హస్తాన చమిరె
"మామరో! పోలాజ! మాట్లాడు నాతొ
ఏమి ముచ్చట లాడవేమి జెప్పవును
అన్నుల బాపితి నలిగితి వేమొ
నన్నును జూడవు నా మేనమామ!

పైడమ్మ చింతను పటిశకునము
చెడుగని నీకు నే చెప్పిని మాట
పెద్దిరాజు సింహాద్రి ప్రియుడు
నీమీద
అది విడిచి పగవారి తలుగులకు
దెస్తి
పెంపొంద మీయన్న పెద్దభూపతికి
ఇంపు కూర్చెడి భక్తి యిటు చెల్లె
మామ
ఎలవోక మీయన్న యెఱనూకరాజు
నలుగురికి తమ్ముడని నలనూకరాజు
దయయుంచ నీకు నే దాపయి మాము
మాయగ చిలకల మ్రింగి పాల్చేస్తి
ఎన్నగ కొమరమ్మ యన్న యేడంచె
నిన్నుగూర్చి తేను మేమని జెపుడు
చెల్లంబొ వలురాజు చెల్లిన వెనుక
వల్లమ్మ గుణపతి వచ్చి ననుబిలిచి

'ర్లిపండ్రులు రేని రనయులేగురికి
ర్లిపండ్రివి నీవె పల్లికొంచయ్య
కడగొట్టు పోరాజు గారాబు కొడుకు
ఒడుగక మాపుడు వుండుము అయ్య'
నమ్మక పుచ్చుక నాకొప్పగించె
నమ్మించి చెచ్చియు నరబలి జేస్తి
హరిగురుపని నన్ను ఆడినంచులకు
పరుల బల్లెంబుల పాలు చేసితిని
అల్లుడు మామను హరునంబు నేడు
చెల్లంబొ నేటితో సమిసెనో మామ
తనయులు మిమ్ముదిగి తల్లడించేరు
విన జెప్పుడుపు వారి కెటులు ఓ
మాపు"
ఆరీతి పల్లికొందదలుచు తాను
కారేటి రక్తాన కొగిట జేర్చి
పల్లికొండిట్టుల పలవరింపగను

## పోలురాజు మూర్ఛదెలిసి పల్లికొంచతో మాటలాడుట

తలయెత్తి అల్లుని తప్పక జూచె
"అల్లుడా పోట్లు నీకంతింత గాదు
తలకొన యినుబడి దండి గాయాలు
కడలేని రక్తము కారుచు నుండె
ఉడుగుము నీవు నాకు వగవ
న్యాయంబె

పర్వత మయ్యల పంపించినాము
చేరిరో మధ్యను చెడిపోయి రేమొ
వగవవలెను శీలవంతుల కొఱకు
తగ విను చెల్పెద తగు నొక మాట
శివునికి మ్రొక్కెడి శిరసు వేటుపడె
శివునికి మ్రొక్కని శిరసది యేల

భస్మము ధరియించ బహు విఘ్న
మాయె
భస్మము నలదక బ్రబుకుట యేల
బ్రహ్మరంధ్రము గాడిపడె భారమాయె
దేహం బదేలను దేవుమొక్కకను
పంచలింగాల కొండ పానువట్టుగ
నుంచి నా బిడ్డల నీ వాదరించు
చల్లవారలు చేవస్థంబాల రీతి
పల్లికొండెలమంచి పట్టమేలుచును
ఉన్నారు వారి నే యుపమున నైన
గ్రన్నన తొలగించి కట్టు పట్టమును
ఊరు వుయ్యాల జేసి వడి గద్దెజేసి
పరగ నీప్రక్కను పానుపు జేసి
పాలు నెయ్యియు బెట్టి బాలల బెంచు
బాలల బెంచెడి భావము వుంచు
యెండ నీడను కన్ను లెఱుగకున్నారు
కండ్లను రెప్పలు కాపాడినట్లు
అయ్యన్న బలుకుము అమ్మన్న బలుకు
నెయ్యము బిడ్డల కీవె తలితండ్రి
ఈడేర్చు బాలల నింతలంతలుగ
పెండ్లిండ్లు చేయుము పెంచి బాలలను
మరుదుల నీడేర్చి మా యిండ్లు నిలుపు
గురి పంచలింగాల కొండ నుండెదను
నిరవుగా నెప్పుడు నిచ్చోట నేను
వల్లవుల దిక్కన్న వాహిని నిలుపు"
పల్లెకొండిట్లాడు పలుకులు వినియు

పల్లికొండకు గుండె భగ్గుమనపుడు
పల్లికొండాడెసు పలుకు గద్గదిక:
"ఇప్పుడు యీ మాట లెట్లాడితీపు
నొప్పెరుగ వైతి వి నోరెట్లు ఆడె
భారపు గాయాల ప్రాణంబు నిలదు
తరముపెద్దను మీదు తండ్రి నాటివాడ
పాటిగ నెరిసెను పై వెంట్రుకలును
వాటిల్లె వార్ధకము వాలె కనుబొమలు
మిగుల కానగ లేను ఈనాటి వాడనా
ఈ గోల బాలల నెటుల సాకుదును
తరతరమును మీదు తనయుల తరము
తరములు మూడు మీ తనయుల బెంచ
సొదకు వోర్వగ లేను సొద యేలనాకు
వృద్ధును బిడ్డల నెటు బెంచగలను
తల్లినై వుండాలి తల్లి గుండవలె
చెల్లంబొ నే బెంచ చేతనెట్లౌను
పండిన పండును బరువు నాకేల
నడుప పెంచగ జాల నా చేతగాదు
మామ నీతో చెల్ల మంచిది నాకు
నా మనవినుము ప్రాణము నిలున
బోదు"
పల్లికొండనగను పకపక నవ్వి
పోలాజు కొగిట బూన్చిటు లనియె:
"అల్లుడ శతవృద్ధు వవుదువు నీవు
ఎల్ల పాపములను ఎడబాపు దీవు
అరుపదేండ్లు వరకు ఆయుషు వుండె

అరువదేండ్లకు గాని అంత్యము లేదు
కైలాసమున కేగ కారణం బేదు
ఇల వెలసియుండును ఇచ్చట నేను
ఇంచలింగాలొక్కండ పొమువట్టు మయి
అంచిత గంగరేగా తాపరముగ
చిత్రభానాబ్దము చెల్లితి నిపుడు
చిత్రభాను వజకు శిశుపుల బెంచు
అల్లుడ నీవొచ్చి అరువదేండ్లకును
పిలిచిన బలుకుచు ప్రియముతో సీతో
వడివు మో యనుచును వల్లపు శిలలు
కూడి తిరుమందులు గోవించ యనుచు
నిన్ను విడిచిపోను నిజము నామాట
విను బాలలును మీరు ఏను బంధువులు
శివపురి కేగుచము చిత్తాన నమ్ము
చెవికమ్మ గాజులు చెపుటక నిలుపు
అత్త నూకాంబిక కరువదేడులును
అర్ధ నల్లలపూస అయిదపతనము
ఇద్దరు మీరుంది యీడేర్చు సురుల
చద్దయు చెయిబట్టి తనయుల బెంచు
అల్లుడ నామాట అంగదున వద్దు
అల్లుడ నమ్మించు"మని చేయిబట్టి
"అపవ బంధువ పల్లుడ నీవు,
చేపట్టు బాలల చెప్పి నమ్మించు"
"చెప్పితి దొప్పితి చెయిడుపు మామ
ఎప్పుడు బాంల నే బెంతు నిజము
ఉడుగను నీమాట వోర్తు సీదేర్తు
చెంచ్లిండ్లు చేయుచు పెంచి యీడేర్చి"
అనుచు నమ్మిక చేయగా సమయమున
చనిన శీలామంతులు శ్రీశైలము జేరి
మల్లిఖార్జున ముఖమంటపమందు
తా లింగపూజ లందఱు జేయుచుండ

## శ్రీశైలము చేరిన జంగాలు లింగపూజ చేయుచుండ పోలురాజు చెప్పిన గుర్తులు కన్పించుట

కమండలము నీళ్ల కడు రక్తమాయె
క్రమముడిగి దొబ్బులై కొచువాసనగ
శిలప్పు డొజిగియు చిటచిట నవిసె
మేలిమి బెత్తాలు మెలికలై విఱిగె
పడి వొరిగె శూలాలు పగిలె
భద్రాక్ష
పిడిగంట లప్పుడు బీటలు వాజె
శంఖులు చెదిరెను చిక్లె విభూతి
శంకరపూజలు చిందు బిందాయె
శీలమంతు లడలె శివశివ యనుచు
ఇలబడి యెలుగెత్తి యేడ్చి రందఱును
గుఱుతులు దెలిసెను కూలె
యాదవులు
చేరి పోలాజుకు చేటు దెచ్చితిమి

మనము పోలాజును మడియ జేసితిమి
మనవల్ల రాజు తా మరణము నొందె
హింస గట్టుకొంటి మిపు డొడియలార
నమిసిన మేలు ఈ స్వామి
ముందఱను
మల్లప్ప ముండఱ మడియుద''
మనుచు
తల గండకత్తెరల్ తగిలించు
కొనియె
వుహో వుహో యని వుత్తరించుటకు
వుహో యని యఱచె వడియ
లందఱును
గర్భగృహము తలుపు గడగడ
వణికె
గుభగుభ మ్మల్లప్పగుడి తల్లడించె
పర్వతమల్లప్ప ప్రత్యక్ష మాయె
''వారుగ మీకేటికి వుగ్రంబు యేల
శీలమంతులార చెల్ల మీకేల
ఏల మీ సాహసం బెందుకొఱిగెదరు
నడలింగమూర్తులు నామారు మీరు
వడియలు మీకేల వారుగ నిచ్చటను
నేనె మీరై వున్న నేరంబు ఏమి
మారుట ఈశ్వర మహితు'' లనంగ
శీలమంతులు బ్రమొక్కి- శిరసు వాంచి
ఫాలంబు చెయిజేర్చి పల్కి- రిట్టులనుఁ:
''చెఱుకువాడేలుచు క్షేమాన నున్న
శ్రీరంగమేలెడి క్షితినాథకుండు
కలియుగ చోడాని కావేరిపనికి
తలగక రమ్మని తరితీపు చేసె
పోలురాజును దేవపుణ్యచరితుడు
నెలవయి దాపున నిలిచె చెరుకూర
కాపురములతోడ కష్టముకు వెఱచి
మాపట పోలాజు మరుగు జొచ్చితిమి
చెదరక కాచెను చేపట్టె మమ్ము
ఏది భయము లేదని ఇటులంపె
నిటకు
మా నిమిత్తము రాజు మందతో
మడిసె
పూని జంగములను పూజించు వాడు
వీభూతి రుద్రాక్ష వీరులై నారు
ఆ భూపతి యదువు లతని మందలును
పుడమిని చెల్లిరి పోలాజుమంద
బడుగులపతి రుణము బాపుకోలేము
హతమాయె మమ్ముండి ఆ పోలురాజు
అతనికిగా లింగ మొదుము మేము
ఇంపుశేఖర ! మేము ఇత్తు ప్రాణాలు''
అందరయ్యల మాట కానంద మొంది
కరుణతోడుత మల్లికార్జును డనియె
''పర ఉపకారులు భక్తులందరును
కలియుగమందును కలరు పుణ్యులును
ఆల శివభక్తుని హర్షించుదాము
పదరయ్య పోదాము భక్తులార''నుచు
మదనుసంహరమూర్తి మనుజరూపముతో

## శ్రీశైల మల్లికార్జునుడు జంగాలతో కలసి చెరుకూరుకు వచ్చి పోలురాజునకు మోక్ష మొసంగుట

మరి వేగమున శీలమంతుల గూడి
చెరుకూరి కేతెంచె చంద్రశేఖరుడు
అల శీలవంతుల నావల నుంచి
చిలకలమ్మరికి శివుడు ఏతెంచె
పౌరలుచు నటు జూచి పౌలికలసందు
శరణని పోలాజు చేయెత్తి మ్రొక్కె
"ఎక్కడి శరణయ్య! యాదవరాజ!
ఎక్కడెక్కడి పోట్లు ఎంత భారంబు
అమ్మమ్మొ నీకెంత ఆయుషు వుండె
సొమ్మసిలక యేమి స్రుక్కకున్నావు
బాగుగా నుదుటను భారపు పోటు
వీగక ప్రాణము లెట్టు వుంటివొకొ
ప్రాణము బిగబట్టి పరము నొందకను
ప్రాణని కాశించి బ్రతుకనున్నాను
సతిసుతు లాశను సంసార మాశ
బ్రతుకు ఆశించి నీ ప్రాణము నిలుప
ధనధాన్య కాంక్షనా ధరమీది కాంక్ష
అన్నదమ్ముల మీద ఆవుల మీద
బాలల మీదాశ ప్రాణ ముంచితివి
ఆవులరాజ! నా కానతిమ్మిపుడు"
పలికిన శివునితో ప్రాణము నిలిపి
పోలాజు పలికెను పొలనవ్వుతోడ
"ఆలుబిడ్డల వొల్ల అర్థంబు వొల్ల
వొల్లను సంసార మొల్ల భాగ్యంబు
అన్నదమ్ముల వొల్ల ఆవుల నొల్ల
ఇన్నిటి మీదాశ యింతైన లేదు
యేనూరు కుటుంబాల ఏవురుపతులు
విను చోకుబాధల కిట జొచ్చె మరుగు
పర్వత మంపితి భక్తు లందఱిని
సర్వధా వారల సైన్యముతోడ
శ్రీశైల మయ్యలు చేరిరో లేదొ
పసిబిడ్డ బాంధవుల్ పరిణాములసు
ఎవరిచే వినుటని యెదురు జూచెదను.
ఎవరెఱిగింతురొ యెటు తోచకుండె
భక్తులమీద నా భక్తి యున్నాది
భక్తులను వినక ప్రాణాలు విడువ
శీలమంతుల వార్త చేరినదనుక
నిపితిపితి ప్రాణాలు నీ పాదమాన:"
మల్లప్పభక్తుల మరి చేర బిలిచె
అల్లంత మకపతు లాగొబ్బుగాను
చాటున వున్నట్టి జంగాలు వచ్చి
పట్టిరి శంఖాలు బ్రహ్మాండ మదుర
శరణనె అయ్యలకు శంఖనాదులకు
కర్ణపూరిత మాయె ఘంటనాదులకు
ముంచడు నిలిచెను నంతివాహనుడు
పొందుగ దండము పోలాజు బెట్టె

"ఇయ్యేడు జగముల నీడేరె కీర్తి
అయ్యల క్షేమము హరమూర్తి గంటి"
పొర్లి దండము బెట్టె పోలరాజపుడు
మల్లప్ప రాజును మరిమరి మెచ్చి
"అంతటి భక్తి నీదయ్యంమీద
యెంత పుణ్యుండపు యాచవరాజ
పరమోపకారముకు ప్రాణ మిచ్చితివి
పరమోపకారివి భళభళా" యనుచు
మెచ్చియు పోలరాజు మేన చేవైచి
పెచ్చుగ నిమిరియు నిటు బల్కె—
హరుడు ;

"కలియుగమున నీరు కలిగినన్నాళ్లు
ఇల యాదవకథలు వెలయుసుగాక."
అని భస్మమును బెట్టి హరుడు వేంచేసె
చనగ శీలామంతుడు చాల చింతించి
శంఖుతీర్థంబు ప్రసాద మివ్వగను
పొంకము నీరును బోసె పలికొండ
జీవ మెడలి రాజు శివుని కొల్వునకు
ప్రావేశ మాయెను పరగ పోలరాజు
చన మందలను శేష జనము దోడు
కొని
అనువేగ పలికొండ అర్థపీడేగె

—+—

# బల్లికురవ పోట్లాట

శ్రీకరంబైనట్టి శ్రీరాము దలచి
ప్రాకటముగ గంగ ప్రార్థన జేసి
గణనాథు నుతియించి గజచర్మధరుని
వనజనాభుని భక్తి వాంఛతో గొలిచి
భాసిల్లు శ్రీచాంబను మది నెంచి,
ఆచంద్రతారార్కమై విలసిల్ల
బల్లికుర్వ పోట్లాట ప్రజలార పినుడు

## పల్లికొండాదులు అర్థవీడుకు వచ్చి సిరిదేవితో పోలురాజు మరణవార్త తెలుపుట

వల్లవగోత్రంబు వసుధపై వెలసి
యుల్లంబులో కీర్తి యుంచుట కొఱకు
గొల్లలు కంపటిల్ గోసంగి బలము
మరియు పోలాజు తిరుమందుల మల్లు
పరగ పుక్కంటితో బారులు దీర్చి
చెరుకూరు రణరంగ క్షేత్రమనిపించి
హరిహరాదులు పొగడ అమరులు
మెచ్చ
అరుదైన బాణముల్ ఆయమున్ దగిలి
చెలుగుల పాన్పుపై ఆ పోలురాజు
ధరణీల అమరేశు తనయుని జంపి
చెలగుచు శ్రీశైల శివుని మెప్పించి
అల్లుడు మృతులకు హరిపురిప్పించ
పల్లికొండతో ఆత్మభావంబు దెలిపి
జంగము ల్వెంటను సాహసోత్తముల
ముంగలంపించిన ముచ్చట దెలిసి
అర్ధవీటికి బోయి అందర్ని దోడుక
పద్దుతో యుచమంచి పట్టము జేర
బొమ్మని సెలవిచ్చి పోయె శివపురికి
అమ్మనుజేశుని అనుమతిచేత
ఘనుడు అర్ధవీటికడకు నేతెంచి
వనితలతో చేటువార్తలు దెలిపి
ఘనవేగ బంధువర్గముల నందఱిని
అనుపంద బిలుపించి అప్పుడిట్లనియె

"సంగడావుల చెన్నుఁ చట్టి మూరయ్య
అంగిరేకుల బాలుఁ అమృత ముసిలుఁ
కొలావు లక్ష్మయ్యఁ గొరి
హసుమంతుఁ
మైలావు రామన్నఁ మూధవు శింగనఁ
రామనవోయిన వేంకటఁ రంగు
మాదయ్యఁ
కాపుసబోయిన గోపనఁ కనకము
చెన్నుఁ
పద్మాల తిరుమలఁ బహుగు మల్లుఁ
భద్రాక్ష నరసింహఁబండారు పనముఁ
లక్కము ఓబయ్యఁరాచూటి పాపనఁ
జక్కము పోలయ్యఁ సాక్షి మూరయ్యఁ
వేకర్ల ఓబన్నఁ వేల్పుల సాధుఁ
మాకము వేంకటాద్రిఁ మంద కోనేరుఁ
పెదవీర్ల పెమ్మయఁపేరము అబ్బుఁ
అదనూరి సుబ్బయఁ అచ్యుత పరాశుఁ
సింగినాదము సిద్దనఁ చింత వీరయ్యఁ
సంగనబోయిన రాఘవుఁ
సత్యమంతులార!"
అని యిట్లు పేర్వేర అందర్ని బిలచి
ఘన సుగంధము మేన కస్తూరి బూసి
"వినరయ్య చెరుకూరు వీరపోట్లూట
ఘన పరాక్రముల వుక్కణచి
మా మామ
వాజుల ఏనుగుల వసుధపై గూల్చి

రాజు ప్రధానుల రాయమన్నీల
కదసి యాదవులెల్ల కదనమున దిపుల
మదమణచి చిలుకలమ్రి యిరుగడల
తరిగిరి ముక్కంటి దళముల నెల్ల
వొరిగిరి కొండలపలెను యాదవులు
శ్రీరామ గోసంగిసేన యుద్ధంబు
ఘోరాసి వైరుల గుట్టలుగ వైచి
చైబాకు ముప్పిళ్ళ చెండు చెండాడి
పై భారమై మామ పాదాల ముందు
పరిగిరి గోసంగి వరసమూహంబు
అరిసైన్యము గూల్చి అసురులు మెచ్చ
చేసిరి యుద్ధంబు చెల్లిరిటువలెను
బాసిపోయిరి మనల బంధువర్గంబు
రాజు యుద్ధంబు శ్రీరాముల కెఱుక
రాజమార్తాండుల రణములో ద్రుంచి
హతమాయె మామయ్య హరుడు దయ
దప్పె
మతిమంతు తిరుమందు మల్లు
యుద్ధంబు
నాతరమె వర్ణింప నా యన్నలార!
ఖ్యాతి యుద్ధము జేసి వైవాలె భువిని
తమితోడ మీరినంతకును యుద్ధంబు
రమణతో జేసితి రాజు ముంగలను
భారంపు పోటు లుత్పాత మయ్యెడిని
భూరుభీశ్వరుతోడ తాళ లేనంటి
ఆయాసపడగ నా యాపద జూచి

గాయాం పీభూతి గప్పె మామయ్య
తెలివొంది నానొప్పి తీరిన వెనుక
ఇల నొప్పుగా అర్ధపీటికి చోయి
యెలమంచి పట్నమకు వెలదుల
తోడుక
చెలగుచు వేంచేసి చల్లవారలను
పట్టణము వెళ్ళించి బాలరాజులకు
నెట్టన రాజ్యంబు నేకచ్ఛత్రముగ
ఏలించుమని చెప్పి యేగె శివపురికి
బాలరాజుల గన్న భామినీమణుల
చిచ్చురక వంచని సిరిదేవితోడ
మచ్చికతో దెల్పి మన బంధువులను
వెనువెంట తోడ్కొని యెలమంచి చేరి
పనికొని అయితభూపాల భోజునకు
పట్టణము గట్టించి పాలింప మనుచు

ఘట్టిగ శిరిచేవి కాంత కొమరక్క
గోపవర్గము వార్త గొబ్బున వినియు
సీపట్ల నగ్గిలో నిడుకొండమనుచు
పైనమై యున్నాచు పణతు లంపరుగు
వై నముస మనమేగి వనితల తోడ
మామ జెప్పిన యట్టి మనువు
లన్నియును
సామదండోపాయ సకల మర్మములు
తెలుపుదా" మనియు పందుముల
దిగ్గజము
కులబంధు జనులను గురుపు
తోడ్కొనియు
సిరిదేవి కొలువుకు శీఘ్రవేగమున
పరువడి నేతెంచె పల్లికొండయ్య

## సిరిదేవి, కొమరక్క మొదలగు యాదవకాంతలు సాగుమానమునకు సిద్ధమగుట

ఆ సమయంబున అతివ సిరిదేవి
భాసిల్లి తనచుట్టు పణతులు గొలువ
సుజ్ఞాన ధర్మముల్ సుదతులు
వినుచు
అగ్నిగుండాలకు ఆయత్తపడుచు
ఈ విధంబుల నున్న యింతుల జూచి

భావించి యిట్టనె పల్లికొండయ్య
"చిచ్చు సమాధుల సెలవు మీకెవరు
ఇచ్చినారోయమ్మ యింతి సిరిదేవి ?
రక్షకుడు మా భూమ రాజదేవేంద్రు
నిశ్చయంబుగ మిమ్ము నిలువుమనె
సుమ్ము !

పుత్రులకొఱకు ఆ పుణ్యాత్మవరుడు
పత్ర మంపించ నింపార తనచేత
ఈడేర్చి పెండిండ్లు విరివిగా జేసి
తోడుగా యలమంచి దొరలనిపించి
కీర్తి నిల్పుమటంచు కేవలము నాతొ
పార్థివోత్తముడు సంప్రీతితో దెల్పె
మీకు సెలవియలేదు మీనాతులార
మాకు సెలవియవమ్మ మగువ
సిరిదేవి :"
బలభద్ర రఘుపతి పలికినందులకు
సలినాతు లంచరు సవ్వి యిట్లనిరి :
''అన్నచ : యీ పొట్టి ఆశలు
ఏల ?
పిన్నలున్నారని ప్రియము మాకేల ?
బ్రతుకుట యెన్నాళ్లు ? భాగ్య
మెన్నాళ్ళు ?
పతిలేక అరఘడియ బ్రతుకు మాకేల ?
కలువల దొర గలడు
కాంతి చంద్రుండు
ఆల చందురుడు బోతే ఆ కాంతి
యేది ?
వెలయ తామరలకు ఇనుడు పతి
యయ్యె
తనకు గూతితె యేమి తామరల
కాంతి ?
తమ పతిపతి న్యాయ తగవు డప్పితే
గన
కొమరొప్ప పరమేశ కొలువు
దూరంబు
శృంగారపు వనమున చెడుచెట్టునట్లు
రంగు దప్పియు నుండు రాత్తిరి
బగలు
పతిలేని సుతులేల పల్లికొండయ్య ?
హితవు మాలిన మాట లిందు సరిరావు
వృక్షము గల్గితే వుర్వీలోపలమ
పత్తులకు దిక్కు గద పల్లికొండయ్య
పరగంగ పతిని ఎడబాసిన సతికి
సరగ మోక్షము లేదు
సర్వసిద్ధముగ"
అనుచు దిగ్గున లేచి అతివ సిరిదేవి
కనలుచు వల్లవ కాంతలందరికి
సెలవు ముమ్మాటిచ్చె చిచ్చులకురుక
అలివేణి కొమరగిరి అంతలోపలనె
మంటలకు సెలవు తిరుమందు
లందరికి
జంటన సెలవియ్య చయ్యన వెడలి
తరుణులు నూనెల తలలంటుకొనిరి
అరయంగ సీకాయ అటకలి బెట్టి
తల గడగి స్త్రీలంత తగ నొక్కచోట
నెలకొని చేటల నోములు నోమి
పెట్టెల సొమ్ములు ప్రేమతో దాల్చి
పట్టుచీరెలు గట్టి పైనమై వచ్చి
సఖియలు గుండము చాలున నిలువ
సకల బాలలు ధుఃఖ సాగరముగాను

జాలిమాలిమిగ తల్లి చరణములు
కొరగి
బాలరాజులు దుఃఖపడిరి హో
యనుచు
పల్లికొండటు జూచి బాలలంచనిసి
చెల్లంబొ నేనేమి సేతునని పగచి
తలవంచి మామను తలచుక మదిని
పలవరింపగ సాగె బలభద్రమూర్తి
''బాలల బెంచుమని పంపితివి నన్ను
చాల దెల్పితి నేను సఖియ లందరికి
నలినాక్షు లిప్పుడు నా మాట వినక
యెలమితో గుండమున కేగుచున్నారు
తరుణుల దండించ తన చేతగాదు
మరుదుల దుఃఖంబు మాన్పంగ లేను''
అనుచు పూబోణుల కడ్డ మెదురేగి
కనుగవ నశ్రువుల్ గ్రమ్మ నిట్లనియె
''వినవమ్మ సిరిదేవి : యింతి
కొమరక్క :
నను వెర్రిచేసిపో న్యాయమా మీకు :
బత్తు డై తమరాజు పరగ నుమ్మన్న
యెత్తుకొని మిగుల నేడ్చుచున్నారు
కొమనాల సింహము
కొమరమ్మసుతుడు
అమిత విక్రమశాలి అడలుచున్నాడు
పసిడి ముద్దుల బొమ్మ, పగడంపు
కొమ్మ
కనిగండు అనుమించి కవ్వ కొమారై
పడలు మరచున్నది పాపోవుకొనుచు
నడుమ కాలాచక అబం యున్నాది
పండు చిచ్చురక ధాప్యంబు గావుమ్ :
యెలమించి నీ సుతుల నేలించుమమ్మ"
అని పల్కగా విని అతిప సిరిదేవి
"ఏను పల్లికొండ : నా విన్నపం
బొకటి,
బాలల దుఃఖంబు పణతి దుఃఖంబు
వీల గల్పించెదవు వీమైన గాని
యీ వింత మాచెంత వినజెప్పరాదు
గోవింద:మా విభుని గూడి
పొయ్యెదము
తమరు చిచ్చురకను తలచిన పనికి
భ్రమలు గల్పించితే పల్లికొండయ్య :
నీ విచారము వొట్టి నేర్పు చాలించు
మా చిచారము యున్న మాట
సాగించు"
మని తెంపు వాక్యముల్ మగువ
సిరిదేవి
విన బలికి చిచ్చురక విడిబడచూడ
అటమీద కొమరగిరి అలివేణులంత
తటుకున గుండముల చరి జేరిరపుడు
బలుపు గుండము వొకటి బలభద్ర
మూర్తి
నెళపుగా ప్రవ్వించె నిమిష మాత్రమున

పట్టుధట్టి బిగించి బత్తునెత్తుకొని
ఘట్టిగా ఐతభూకాంతు నొకభుజము
దరి లేని వుత్తమధన్య ముమ్మయను
అరయంగ నొడిబెట్టి అగు మంచిరెట్ట
పట్టుక వేంచేసె పల్లికొండయ్య
చుట్టు స్త్రీలందరు చూడవలె ననుచు
వేగ చంపుడు కట్టయెక్కి కూర్చుండి
బాగుగా శ్రీహరిని ప్రార్థింపుచుండె
వల్లవుల సిరిదేవి ఘనిత కొమరమ్మ
పల్లికొండను జూచి పకపక నవ్వి
అలివేణి సిరిదేవి హరిగురువు కనియె :
"కొలచి ముప్పదిమూడు గుండముల్ తమకు
అదిగాక అరువది ఆరుగుండములు
కదసి తిరుమండుల కాంతలకాయె
తళతళ మంట లుద్ధతి మించి పొడవు
బళువు గుండము ఎవరిపాల గలదయ్య?"
అన విని పల్లికొండాడె నొక మాట
"వినవమ్మ సిరిదేవి! వృత్తాంత మెల్ల,
బలువు గుండము తమకు బాలరాజులకు
నెలవు గల్పించితి నెలత సిరిదేవి
పోలాజు శివపురికి పొయ్యేటి యపుడు
బాలగ నాతో బాసలు జేసిపోయె
కుల ముద్ధరించ నా కొడుకుల బెంచి
యెలమించి పట్టము ఏలించు మనెను
ఈ మాట నాతోను విపరించినెపుక
మామతో నే నొక మనవి జేసితిని
తల్లులు లేనట్టి తనయుల బెంచ
వల్లగాదని చాల వాపోతి నపుడె
"మీరు చెల్లితిరంచె మీనలోచనలు!
బారిగుండాల నొప్పార దుముకుదురు
తరువాత బాలుల దరి జెప్పు'మంటి
హరిహరాదులు వినగ అపు డిట్టులనియె
'చెప్పవలసిన రీతి చెప్పు పణతులకు
నొప్పక అగ్నిలో నిడుకొను వరకు
తన ప్రజ్ఞ చూడు' మని తర్లె శివపురికి
తన మీద నేరమింతయును లేకుండ
చాల దెల్పితి వినక సరిపోదు మీకు
బాలల అగ్నిలో పడవేతు ముందు
ముమ్మయను గుండమున మును
కొని వేతు
సమ్మతిగ ఐతమ సాహసుని వేతు
బత్తినయ్యను అగ్గిపాలుగ జేతు
పుత్తన్న నగ్నికి పొసగ నర్పింతు
అందరు చూడంగ అగుమంచి బాల
నిండు చిచ్చులొ వేతు నిందుముఖులార!
తరువాత దుముకుడు తాను గుండమున
కరుణ యింతయు లేక కన్నసుతు
విడిచి
మెచ్చక నా మాట మెలత లందరును
చిచ్చులోపల దుముక చెల్లునా మీకు?
బాల లందరిని నాపెన బడవేసి

తాలిమింతయు లేక తనమాట వినక
కొడి దెలియక మీరంత గుజగుజలాడి
బడిబడి చిచ్చురుక పైపడ్డారు
కాని మము బంపించు కర్తయున్నాడు
మానిని మురిపాల మాపాలి బ్రహ్మ
యెటు లిచించున్నాడొ యెరుగముగాక
మటుమాయ జేసె మా మామ
నాతోడ."

## పోలురాజు మహిమచే అగ్నిగుండములు ఆరిపోవుట

అంతట పోలరాజు హరుని సముఖాన
"పంతంబు దప్పెను పల్లికొండయకు
ఇచ్చిన వరమునకు వినక శ్రీలంత
చిచ్చుల కురుకగా చింతనున్నారు
నిర్దయ యించక నీవు మాపాల
అర్థపీటిలొ చిచ్చులార్చి పణతులకు
అపద వారించు అల్లుని కుమార్ల
పాపల రక్షించి పల్లికొండయ్య
కోరిక చెల్లించు గోరాజగమన:"
హరుడు యాదవరాజు ఆసతి మెచ్చి
పురుహూతు బిలిపించి పురహరుడు
బలికె :
"ఇరవొంద మేఘముల్ విడుకొల్పి
వృష్టి
కురియించి నాతుల గుండముల్ ఆర్ప
నరుదెంచు" మనినంత నవమేఘ
ములకు
సెలవిచ్చి శ్రీలకు చెరబాపు కొరకు
పలువిప్పి దేవేంద్రు పలికినంతటను
అంచు ముందనక మేఘంబు రంజిల్లి
పొందుగ వీభూతి పుష్పవర్షంబు
కొతకక గురియించె గుండమూర్
నిండ
ఆతప లాపవహి అగ్నిచల్లార్చె
అతి వేడ్క-తోడుత హరు మాయచేత
సుతులపై భ్రాంతులు సుడులకు
గప్పె
కడతేరమని మామ కనికరముతోడ
బడబాగ్ని గుండముల్ పరగ చల్లార్చి
సఖియలు పలికొండ సన్నిధికేగి
ముకుళించి కరములు ముదిత లిట్లనిరి
"అన్నయ్యఃకానలేమైతి మీ మహిమ
చెన్నలరి నీ కోర్కె- చెల్లె సిద్ధముగ
తరువాత దెల్పు ముందరి
కాలమహిమ
హరిగురువ: విధవలమై యుండలేము"
అనుచు సిరిదేవి కొమరమ్మ పల్కగను
విని పల్లికొండ తా విచరించి పలికె:

"సిరిదేవిఁవిను సర్వసిద్ధి నా మాట
చెరుకూర మా మామ చెప్పిన పలుకు
'తరుణుల ముత్తైదుతనము బోకుండ
వరుసతో నరువది వత్సరంబులును
బాలుల యలమంచి పట్నమేలించు
ఈలాగు వారికి (యుద్ధ)మేర్పరచి
క్రమమున పంచలింగాల దాపటను
నమరంగ వొప్పించు నా కుమారకుల'
అని చెప్పి కైలాస మత డేగుదెంచె
విని వచ్చి తెల్పగా వినక మీరంత
నామీద కోపించి అగ్ని చొరబోవ
మా మామ యిటు తన మహిమ
గన్పించె
మామ సత్యము నిజమాయె యిది
వరకు

గ్రామంబు జేరుడి కాంతలందరును"
హరిగురువు వాక్యముల కానంద మంది
తరుణు లందరు జనిరి తమ గృహంబు
లకు
అగ్ని కెదురుగ నడిచినట్టి పాపంబు
విఘ్నంబు జేతుమని యింతు
లందరును
తరుణులు షోడశ దానముల్ విప్ర
వరులకు నర్పించి వజ్ర వైడూర్య
గోమేధి పుష్యరాగములు ముత్యములు
నేమముల్ బోకుండ నిడిరి గోదాన
పప్పు బెల్లంబులు పంచదారయును
కొబ్బెర చెరుకులు ఖర్జూరపండ్లు
కొంచక భూసుర కోటుల కెల్ల
పంచిపెట్టించెను పల్లికొండయ్య

## పల్లికొండ బాలరాజులను యాదవకాంతలను సంపదలను తీసికొని యలమంచికి పయనమగుట

'మరునాటి తొల్నాటి పుంచి
ముహూర్తంబు
కరుణతో చేపట్టి కదలవలె'ననుచు
ప్రజలు సామంతులు బంధువర్గములు
నిజముగ తమనంటి నిండి రమ్మనెను
"(యిఱు)మాకు తలితండ్రి నీవె బల
భద్ర!

యెవరు నీతో మాట కెదురాడబోరు
కవగూడి నీవెంట కదులుదు" మనిరి
వొప్పి తిరుమందుల పంప విస్తారు
గప్పున సంపదలు కదలుమని 'పలికె
నిండిరి అర్థవీడు నేలతలు దాము
అండ బాసిరి మామ లల్లు కుమార్కు
నలినాక్షు లందరు నరదంబు లెక్కి

యెలమితో కదలిరి యేకుచాముచను
వల్లవుల సిరిదేవి వనిత కామరమ్మ
పల్లికొండనుమతి పైనమై వేగ
ముత్యాల పాలకుల్ ముందుగా నెక్కి-
నిత్యాన్నదాన వినోదులై నడువ
అంతట పల్లికొండయితభూపాలు
పంతంబు గల యదు బాహు
విక్రములు
ఘన పరాక్రములు యదు కంఠీరవ
ములు
మనుకొని అశ్వసమూహ మెనువెంట
వల్లవు ఐత భూచర కులాధిపుడు
పల్లికొండతో గూడి భట సమేతముగ
సకల వైభవములు సకల విద్యలును
అకలంక చిత్తులై అయితన్నముందు
దండణ యని భేరితముకు వేయించి
అందముగ నడిచిరి ఐతన్నముందు
బల్లెముల్ ఈటెలు బిడితోపుఖాను
వల్లవు లయిత భూవరు ముందు నడువ
డాలు ధమామీలు దండి నాయకులు
మేలుగ అయితన్న మేరువ నడుప
భూచక్ర గొడుగు లద్భుతముగ బట్టి
రాచన్న ముందు హేరాళమై నడువ
హనుమ ధ్వజంబులు ఆలవట్టములు
ఘనమైన గరుడ పతిగెలు బట్టిరంత
నవపంజు గొడుగులు నందికోలులు

అవిరళంబుగ బట్టి రంతస్సముంచు
ఆర్థముల పెట్టెలు ఆలుంచలుసు
ఆర్థపీడు వెతలి అరిగెను ముందు
'ఇక్కడ నుండుట యిది నీతి గాదు
గ్రుప్పున సంపదల్ కదలు'మని
చాటి
అర్లుకొట్టుచు చుంచ లాపులు గదలె
తర్లెరు సంపదల్ ధరణి గంపిల్ల
గ్రామముల్ వంసలు కదిలె ధోడుగను
భూమీనినట్లు అంధో యని కదలె
దండైన తుడిమిళ్ళదాపు గ్రామములు
మెండైన చలన క్రమ్ముక సాగినడువ
కంభము కాకర్ల కలిగిన ప్రజలు
అంబరము పెంధూళి అంటుకొని
నడుప
కలపొన్న కందుకూరు ఘన
బొల్లుపల్లె
నిలువక వలస నెరి మూక గదిలె
మోక్షగుండము చుట్టు మూక వెళ్ళిరిసి
ఆ క్షణంబున వెడలె అంతకు ముందె
ఎడ వెళ్ళి గుడిమిట్టి యిరుగడల వారు
కడవేగ సంపదల్ కదలిరి వేగ
తర్లుబాడు బొడ్డుచర్ల తడియ
కిడిబడియు
వుర్లుబడి నడిచెను వరుస మూకలును
గోపకుమారుల గుణబుద్ధిచేత

కాపురంబులు కదిలె కడగుర్తు లేక
కోకల పెట్టెలు కురుజు పెట్టెలును
రాకుమారుల వెంట రహుతు లేతేర
పోకల కంట్లాలు బుక్కాలు పెట్టెలు
ఆకులు గుజ్జళ్ళు హంస తూలికలు
బంగాడు పట్టెల పట్టెమంచాలు
శృంగారముగ కధలె శూరుల వెంట
బండ్లును పైబడి బారులు సాగి
దండ్లరాయిడి కెరచి తర్లె వేవేగ
కురుచజాలె దేగలు గోరువంకలును
మురువైన ఖైరపుల్ ముందుగా బట్టి
కస్తూరి పిల్లులు కన్నె చిలుకలును
దిస్తుగా బట్టిరి ధీరుని ముందు
కంచు వీరణ జోళ్ళు కాని కొమ్ములును
అంచితంబుగ రాజు అంచున గదలె
తమటముల్ గిడుగిళ్ళు దండి వీణెలును
క్రమముగా నడిచెను మునుని
ముందరను
తంబురపాట మృదంగ నాదములు
గంభీరముగ నాడు కదలె నారాజు
జముద్దాళ గడలు నెరి చిక్కు కటార్లు
గముకమో బాణాలు కంజుర బాకు
లరుదైన చేగుద్దుల సుర బాకులును
కరవాల సింగిణీల్ గదలు సొంగులును
పట్టలు డాలులు పట్టెకత్తులును
పట్టిరి ఐతభూపాలుని ముందు
మంత్రులు హితులు సామంతులు
దొరలు
మంతుకెక్కిన రాయమన్నె కుమాళ్ళు
వన్నెవన్నెలు గల్గు వాజీల నెక్కి
సన్నహంబుల తోడ సమకూర్చి నడువ
పంచవన్నెల తేజి పల్లన గట్టి
అంచితంబుగ గదిలె అమిత భూవరుడు
ముత్యముల పల్లన ముందుగా గట్టి
బత్తినయ్య గదిలె బారులలోను
చొక్కమో ముమ్మయ్య చిలుక
తురగమును
గ్రక్కున 'గమకించి' కదిలె నావేళ
అమరిన పంచకల్యాణి పైనెక్కి
కొమనాల పుత్తన్న గొబ్బున గదలె
ఎపరెవరి తేజీల నెక్కి వేడుకల
భువన రక్షకు చెంత భూరిగ నడువ

## బొబ్బిలిరాజులకు అపశకునము లగుట

పల్లకి మొక్కగా పల్లికొండయ్య
పిల్లలు రాదనేసి బెదరి పోసాగె
మహిపాలు డమిత భూమండలు
ముందు

గ్రహము మీద వనిత క్రక్కున
చుమ్మె
తటతట ఒక్కతె తల విరబోసి
మెటికలు విరుచుచు మిగుల కోపాన
ఇంతి యింగల పెంచు ఎదురేగి రాగ
అంతట కనుగొని ఆ పల్లికొండ
నీలకడవ నొక్క నెలతెదురేగి
పాలకి ముందర భగ్గున అవిశె
బడుగు బ్రాహ్మ డెదురుపడె నంతలోన
పడిగెత్తి ఒక పాము పడి నేలమొత్తె
వరుడు పెద్దపులుగు వసుధ గంపింప
మరువక రొదచేసె మరిమరి మీద
నల్ల పశువులు వచ్చి నడి త్రోవలోను
పల్లకి ముందర పడి పొర్లె పొర్లె
పాలలు మిక్కిలి పరివారములుగ
వాలు దిర్గుచు రొప్ప వడి గూబ బెదిరె
పొళ్ళకాయలు ద్రుంచి భువి నేసినట్లు
చా ల పాములు వచ్చి సరితట్టె ముందు
పీచె పశువులు నంత విపరీతముగను
చూచిరి పెద్దలు చోద్యంబుగాను
పశుల శకునంబు పలికొండ జూచి
"అచ్యుతు గోత్రులు యాదవులారా:
పోసియ్యదు చెరుకూరి పోరిదివరకు
కానిండు ముంగల కాగలవార్త
తురుచైన ఉగడము తూర్పున మనకు
అతికట్టగలరు మీ యాత్మ కెరుకైన

త్రోవలో పశువులు దొర్లినందులకు
వుర్విలో మనవారు వొచ్చుగగలరయ్యా
దాట్లు దూపై పోరు ధారుణీశ్వరులు
పోట్లచే రణములో పొర్లాడగలరు
పాలలు మిక్కిలి పలికినందులకు
వాలాయముగ జొత్తు పరుదలై పాఱు
పాములు అడ్డాలు పారినందులకు
శ్రీమించు పగతుల శిరములు తెగును
అని ముందర గూబ లరికట్టుటకును
ననువంద మూకల నరికట్టగలరు
పణతి యొక్కతి కడ్వ
పడవేసినందుక్
ముణుగుదుర్ జలములో ముదితలంద
రును
వరుడు బల్కిన వల్లవులు
తిరమందులు
వీరులై నాడాడ విరుగ నున్నారు
పిల్లులు రొదచేసి బెదరి నందులకు
కొల్లలుగ పగవారు కుమ్ములాడేరు
పశువులు బడిబడి పలికినందులకు
చచ్చేరు మొనవరుల్ సత్య మీమాట"
అని విచారింపుచు నా పల్లికొండ
ఘనమైన చింతచే కదలె నర్ధపీఠు
కంభము కాకర్ల ఘనతగా నిలచి
కంభము నృసింహుని కని వినుతించె:
"హరి: శంఖచక్ర ధరావతారుండ

కరిరాజ పరదుండ! గాన లోలుండ!
కలడన్న ప్రహ్లాదు గాచి రక్షించి
మలయుచు వైకుంఠ మరిగిన దేవ!
వెలదుల తోడ్కొని యెలమించి చేర
పొలుపొందగా సాగి పోవుచున్నాడ
మామీద కృపవుంచు మమ్ము నీడేర్చు
క్షేమాన నెలమించి జేర్చు నృసింహ!"
కరములు ముకుళించి కదలె సంపదలు
తరితీపుతో నద్దె తర్లుబాటికిని
కడచి మాపటివేళ కదిలె సంపదలు
బొడ్డుచర్ల నిలచె పొలుపు మీరగను
నాతులు పలికొండ నతిభక్తి తోడ
పోతురాజుకు వేటబోన మర్పించి
మేరగా సంపదల్ మీరి మర్నాడు
మారకపురి జేరె మందలావులతో
నారాయణుని జూచి నాతులు దాను
చేరి దర్శించిరి చెన్నరాయులను
"పాలవారిధి మీద పవళించు దేవ!
బాల గోపాలక! పదివేలు శరణు!
పారిజాతము దెచ్చి భామకు నిచ్చి
పోరు గావించిన భూలోక తండ్రి!"
గోపాల కృష్ణుని కొనియాడి మిగుల
కాపురంబుల తోడ కదిలె మర్నాడు
చక్కగా ఇక్కపురం జమ్మిగుంపు
లకు!
భక్తుల తోడ వచ్చి మాపటి వేళ

భోరున సంపదల్ పొతకమూర్ జేరె
చారు సత్య వ్రతు చెన్న కేశవుల!
భాసురంబుగ వేడి భక్తితో మ్రొక్కి,
"కేశవ!మాధవ!గోపాల!శౌరి!
ఇక్ష్వాకు వంశ లక్ష్మీశ! బుధవంద్య!
పక్షివాహన!మమ్ము బాలరాజులను
దయవుంచి యెలమించి దాపు జేరించు,
నయభక్తితో పూజ నాచేత గొనుట
తగును కేశవ!శౌరి! దండ"మని
మ్రొక్కి
రఘుపతి మరునాడు రమణులతోడ
పొల్వరమ్మటు దాటి పొలుపొంద సాగి
తాళ్ళూర నిరిచెను తగ పల్లికొండ
భీకర యాదవ భీమ బల శాలి
నూకలాంబికె జూచి నుతి జేసెనంత
"కృపజూడు మా తల్లి! కోకిలవాణి!
కపట రాక్షసకోటి గణముల నెల్ల
చండిన భూలోక శర్వాణి! మమ్ము
నిండు వేడుక కావు నీరజనేత్రి!
సోమరవి నేత్రి!పరంజ్యోతి!చాముండి!
మా మొర యాలించు! మమ్ము
రక్షించు!
అయ్యల వెనువెంట అరిగిన మూక
చయ్యన మము గలయ
చనుదెంచి రైన
దామెన వేటలు తగుపారి గొర్లు

నిమంబుతో మీకు నే సమర్పింతు" "నీలకంధరః యీశః నిఖిల లోకేశః
అని ప్రొక్కి వేటబోనంబు గావించి త్రిపురాసురాంతకః త్రిజగ మందారః
పనివడి ధర్మవర పట్టణము జేరె కృప వుంచి మనుచు"మని గురువు
ఫాలలోచను గని ।పణమిల్లి ప్రొక్కి-, అటు లేచి

## యాదవులు బల్లికురువను చేరుట

చల్లప్రొద్దున బండ్లు సాగ నడిపించి చెయితప్పు లేనట్టి ఝుట్టీలు పెనగ
బల్లికురువను నిలిచె పల్లికొండయ్య. తగరుల ఢీకొల్పి తాకులాడించి
బల్లికురువకు పూర్వ భాగంబునందు పిగిలికాండ్లతొ మంచి పీకులాడించి
గొల్లలు నొక పెద్ద గుండు దాపునను కుక్కుటంబుల దెచ్చి గుద్దులాడించి
పల్లకీలు దిగిరి పణతు లందరును కక్కెర లిడుకొల్పి కయ్య మాడించి
పల్లవాధర లంత పరుపు గావించి సంతసంబుననున్న సమయంబునం దు
చమరుగా గూర్చుండి సఖియ పంతంబు గల యట్టి బాలరాజులకు
లందరును చాల యుద్ధము ముందు సరితట్టు
ముదముతో గుమిగూడి ముచ్చటాడు ననుచు
చును పాలలు పేరెలు పారంగసాగె
నలువైన మొనభటుల నాయకుల నిల్పి వరదక్షిణము దిక్కువన గాకి బలికె
కలకంఠి సిరిదేవి కాంత కొమరమ్మ పరమటి మూలల బల్లులు బలికె
పందుముల యరణప్ప పణతి తల్లప్ప వుత్తర మూలను వూరబిల్లులును
యిందుముఖి అగుమంచి యింతు నెత్తురు గ్రక్కెను నేరులుగాను
లందరును అవి జూచి పోలరాజుతివ సిరిదేవి
బలవంతులైనట్టి బాలరాజులను వివరించినటు బలికె వెలది నూకాంబ :
కొలువుగా ముందర కూర్చుండ నుంచి "వనజాక్షులారఃయీ వార్త
తోయజాక్షులు చిన్నిదొరల యిరుమేర జెప్పెదను
పాయక కూర్చుండి పల్కులాడుచును మనమార వినరమ్మ మగువ లందరును
ఐతన్న ముందర ఆటపాటలును బల్లులు పల్కిన పల్కు పంతాన

బల్లిదు లైనట్టి బంధువర్గంబు
సర్వేశ్వరుని కొల్చి జంగాల విడచి
పర్వతము దిగివచ్చు పంతమున్నాది
యిందుముఖి కొమరమ్మ! యీ శఖున
మునకు
కొందరు యాదవుల్ కూలేరు ఇందు
పశుల శఖునంబు పర్వతమునుంచి
వొచ్చి కలిసినవారు వొరిగెదరు ఇందు
గూబల శఖునాన గోపశేఖరులు
బీభత్సు గాగలరు పిన్న భూపతులు
హద్దుగా పాలలు అటు పారుటకును
ఇద్ధర చిచ్చులో విడిబడగలరు
గద్దరివైరుల కణికెలు జేసి
యెద్దులు ఈగుంటి వెలయ నున్నావి
కద్దు లేదీమాట కల్ల గాదనకు
పద్దులు పన్పు నిబద్ధి కొమరమ్మ"
సిరిదేవి యిటువలె చెప్పగా వినియు
దరిలేక స్త్రీలంత తల్లడగొనుచు
ఆరటి ఫలముల వంటి అర్భకుల జూచి
పురపుర బొక్కుచు పూబోణి లంత
సిరిదేవి దుఃఖించ శిశువుల జూచి
ఆరుద్రైన కన్నీరు అణచుక మదిన
"అన్నబత్తుండవో యన్న ఇతన్న!
చిన్ని ముమ్మన్న! వో సిరిముద్దుబాల!
చెరుకూర మీతండ్రి చెల్లిన దినము
పరగ మాసము లేదు పక్షంబు లేదు
చిచ్చుల ఒడితె నా చింతలు మాను
వెచ్చబుగాక యీ వెతజేసె శివుడు
పందుముల మీ బావ పల్లికొండయ్య
అందు మాయలు బన్ని అణచె
దుఃఖంబు."
దుఃఖించి దుఃఖించి ధూర్జటిని దూరి
అక్కడ నిద్రించి రారేయి స్త్రీలు
వెంబడి దగిలిన ఎలమి సంపదలు
అంభోయటంచును ఆలమందలును
దాపు జేసుక యూళ్ళు తమ నెడబాసి
పోపోను జాలక భూములు దిగియు
కాగల కార్యముల్ కనిపోద మనుచు
వాగొరుస మేరగ వలసలు దిగెను
ముందలి వలసలు మూకలై పోయి
నందెడ్ల యిరుమేర నపరితంబుగను
పదునుగా ఆడాడ ప్రజలు నిలిచియును
అదురు ఇంతయు లేక అటువలె నున్న
అంతెకాలమందు అరికట్టె గనుక
పంతమున పోరాడ పగ వెంటబడెను

## ఇమ్మడిక్కమరాజు బాలరాజులను చంపుటకు ప్రయత్నించుట

సంతత శుభకరుడు సార్వభౌముండు
వంతుకెక్కిన యట్టి వంశపావనుడు
చౌలుక్య గుర్రాలు చాల గలవాడు
చోళభూపతి సుతుడు చోద్యంబుగాను
సమ్మతి శైవ ప్రసాద సేవకుడు
యిమ్మడిక్కమరాజ వీరశౌర్యుండు
కమ్ముక నరువది ఘటము నేనుగులు
ముమ్మరంబై నట్టి మూక యిరులఱ
అశ్వముల్ లొటిపిటల్ అగు లెక్కలేక
విశ్వంబు యీనిన విధము రాహుతులు
ధారుణీశ్వరుడు తన దళములతోడ
శ్రీరంగ పట్నాన సేవ్యుడై యుండి
కొలువున గూర్చుండి కోరి
మంత్రులతో
తలపోయె సాగెను తగు చక్రవర్తి
మంత్రులు బుధజనమణు లొకవంక
వంతుకెక్కిన శౌర్యవంతు లొకవంక
రవితేజు లైనట్టి రాజు లొకవంక
కవి గాయకాచార ఘను లొకవంక
భారతాదుల ఋదువు పారు లొకవంక
పురజను లొకవంక పుణ్యు లొకవంక
సన్మంత్రు లొకవంక సభ్యు లొకవంక
మన్మథాకారులౌ మాండలికు లొకవంక
క్షత్రియు లొకవంక సరసు లొకవంక
మూర్తులౌ పురహరు ముఖ్యు లొకవంక
ఝుట్టిలు వకవంక సైన్య మొకవంక
భట్టాజు లొకవంక భటు లొకవంక
వేడుకతో గొలువ వినుతుడై యున్న
''కడువేగ యాదవుల్ కదలి
పొయ్యెదరు
ఎలనాగ లందర్ని వెంట బెట్టుకను
ఎలమంచి పట్నము కేగుచున్నారు
పల్లికొండనువాడు బాల లందరిని
వెళ్ళించుకొని ధాటి నేగుచున్నాడు
చలపట్టి ముక్కంటి చంపినవాని
కుల ముండనివరాదు గుణమణులారా!
పోకుండ వారిని పోయి అరికట్టి
చీకాకు పరపించి శిబువుల జంపి
తృణమాత్రమున వార్ని దురములో
ద్రుంచి
పణతు లందరి చెర పట్టగావలెను
ఎలమంచి సీమకు ఎత్తిపోకుండ
బలములతో మీరు పైనముల్ గండి!
ధరణీశు లా కృష్ణ దాటి పోకుండ
పరివార మందరు పైనాలు గండి''

అనుచు ముందుకు మున్నె ఆ పక్కెరతేజీల పైనమై వచ్చె,
రాజునకును చింతలచెరువేలు శ్రీరామచంద్రు
తనకు చనువరియైన ధారుణీశ్వరుడు పంతమున నేతెంచె బలములు గొలువ,
వుండ్రవెళ్ళియు నేలు వీరగోపాలు అయినవోల్ నూజర్ల అందున్నవారు
మండలాధిపునకు మనవిగా వ్రాసి, పైనమై ఆర్వేల బలములతో గదలె,
''సంపదల్ బాలలు సఖియలు ఆల ఈదర భీమవర మిలనార్జునుండు
కంపటీల్ గోపకుల్ ఘన పల్లికొండ ఆదికొని కదలెను అశ్వములతోడ,
యెలమంచి పంపాద్రి కేగుదా మనుచు కుందురు ధర్మవర కులశేఖరుండు
బలము చేసుక సాగి బల్లికురువందు ముందు తొమ్మిదివేల మూకతో గదలె,
ఈ రేయి నిలిచెను ఇది నిజవార్త కంచర్ల యేలేటి గజకంఠకుండు
వారి నంతటినుంచి వదలి పోకుండ అచ్చాళి మూకతో అతడేగుదెంచె
తరితోపుతో మీరు దళములతొ వచ్చి కొణిదెల వేలెడు గణపతిరాజు
అరికట్టు "మని వ్రాసి అంపినందులకు కొణిదెల కొమరప్ప కోటి బెట్టించె,
వ్రాలాకు చూచుక వడి రాజవిభుడు క్రమ్ముక నేతెంచె గజము తేజీలు
కోలాహలము బలము కూర్చి యా రేయి యిమ్మధక్కమరాజు విడిబడి క్షణము
వన్నెగా దిక్కులకు వ్రాయించె కమ్మ, కొలువు కేతెంచెను కోటి భూధవుడు
మన్నెసరదార్ల ఒక్క మాటున గూర్చె, ఇల మిన్ను యీనిన విధమున గదిలె
వినుకొండ యేలేటి వీరభల్లాణి హితవరుల్ దొరలును ఇష్టబాంధవులు
ఘనమైన గుర్రాలు ఘటము నేనుగులు చతురదిక్కులు బలసి సేనలు దిగెను
దండు బల్లికురువ దాపున నుండె, ఫిరంగులును బాణపెట్లు గ్రోవులును
అండజేసుక వుత్తమాశ్వ మార్వేలు గురుతైన తుపాకి గుంటి క్రోవులును
పఠాణివర్గ ముత్సాతంబుగాను జిబురు జింగులు మంచి జిర్రబాణములు
కుటిలంబుతో బల్లికురువ దాపైరి ; నిబ్బరంబైనట్టి నేజాల గడెలు
చుట్టు పట్టుల మూక చురుకుగా వచ్చి విలుమూక యిలుమూక యీచెల
తట్టు నాల్దిక్కుల తట్టి దాపైరి, బారు
చక్కగ చనువరుల్ సాహసోత్తములు కోలాహలంబుగ కూడి రనియేక

పోణిమి యాదవ భూపతుల్ మీద దండు చుట్టుక నిలచె ధర గ్రక్కటిల్ల
రాణించనట్టి యుద్ధరంగము జేయ బల్లికుర్వీరు మేర బలములు, వుండ్ర
పట్టుపేనుగ నెక్కి బారులతోడ వెళ్ళి గోపాల భూవిభు డార్భటించి
ఘట్టిగా యిమ్మధక్కమ రాజు నిలచె. చుట్టుక యదుపీర శూరుల ముందు
కొండతో కొండ మారొక్కన్న అట్టిట్టు బోకుండ అరికట్టి రంత.
విధమునను

## పల్లికొండ బాలరాజులను యుద్ధమునకు ప్రోత్సహించుట

ఆ రేయి బాలలు ఆ పల్లికొండ అని మది దృఢమంది అవుతారమూ రి
నారీమణి సిరిదేవి నాతి కొమరమ్మ ఘన శౌర్య గుణ శాలి కలకల నవ్వి
శకునఫలము దలచి చాల చింతించి తన మరదుల బిలచి తగ హెచ్చరించి,
అకడ నిద్రించి వారంత మేల్కొనిరి: "కనుగొంటిరే చిన్ని గాంభీర్యులార:
పందుముల సింహము పల్లికొండయ్య నన్ను మీరిన యట్టి నా తమ్ములార:
సంధ్యవందన క్రియన్ చక్కగ దీర్చి. పిన్న మరుదులార:పిరికి పారకుడి:
చెలగుచు కూర్చున్న చారు లేతెంచి ఎన్నడు యుద్ధము ఎరుగనివారు
బలభద్రునకు విన్నపము జేసిరంత చెన్నొంద మనపద్దు చెల్లించరయ్య:
"పరదళమ లేతెంచి పల్లికొండయ్య ధారుణిలో కీర్తి తడవుండవలెను
అరికట్టి యున్నవి అవని గంపింప కేరుచు వైరుల కెరలించరయ్య :
దరిలేక చిక్కితిమి తరుణులు మనము బలికురువను యుద్ధప్రాప్తు లై మీరు
పరమాత్మ: డీవరకు పగబట్టె"ననిన తల్లడమంచిక దళముల జూచి
విని పలికొండ తా వికలంబు నొంది కాయంబు జల్లెడ గండ్లయిన గాని
కనుగొని దళముల కలవరం బంది సేయుడు యుద్ధము శరపరంపరల
"నాతుల బాలల సఖుల సంపదల మసిలన్న యుంటేను మన్నిల నెల్ల
ఏతీరు గడపుదు: ఏమౌను ముందు:" కసిదీర నరికింతు కల్లిమధ్యమున

శ్రీహరి బొల్లావు చేకూడదాయె
మోహర మణగింతు మొన వీరవరుల
దయెదప్పె హరిమూర్తి దగ్గరలేక
పయనఁబు తాబోయె పర్వతంబునకు
మత్స్య కూర్మావతారఃమమ్ముల
గలయ
వచ్చి రక్షించుఃనీవారము మేము,
అలనాడు ప్రహ్లాదు ఆపద గాచి,
అల హిరణ్యకశిపు హతము గావించి,
యిలలోన సత్కీర్తి యింపొందినావు
యిలువేల్పుఃమమ్ముల నీడేర్చు మిందుఃఁ
చల్లని మాపాల చక్రధరులైతె
బొల్లావుఃఁ ఈ పగల్ భోరున ద్రుంచుఃఁ
సేనల్ఁ రక్షించి చిక్కు బాపించుఃఁ
దానవాంతకఃఁ శౌరిఃఁ దాపించు మమ్ముఃఁ''
అనుచు ప్రార్థన జేసి ఆ పల్లికొండ
''చనువరి బలు శౌర్య సాహసోత్త
ముడు
మా తండ్రి కల్లందుల మారినేయుండు
నీతిమంతుడు ఇందు నెలకొనడాయె
గుర్రము లొటిపిటల్ కుంజరంబులను
వోర్రెలుగ జేయుంతు వొక్క
నిముసమున
వల్లవు పోర్లాజు వంశవిస్తారు
చెల్లుచు నన్ను తన తన చెంతకు
బిలచి
'బాలలు వున్నారు పల్లికొండయ్య
చాల దయ వుంచు'మని చనె శివపురికి.
బాసలు చేసితి బాలలందరిని
కాచి రక్షింతునని కౌలిచ్చి వస్తి
అంశ నిటువలె నాయె అన్నయ్యలారఃఁ
వంశంబు నేటితో వనకూడదాయెఃఁ
తతికాల మేతెంచె తన తండ్రులార
మితిగూడి వచ్చుట ముందెరుగనైతి
పోలురాజును గూడి పోయె వంశంబు
ఈలాగు జగములో విని వాడగలరు
వలసలు ఆసించి వచ్చె నెంబడిగ
కలవరపడి చెడి కానల గలసె
పరగ శ్రీరాము నా పాల లేడాయె
కరుణ యింతయు లేక
కపటంబు జేసె
పనివడి జేసిన పాప దోషంబు
జనులకు తప్పు నా చేసినంతయును
మతిమంతులారఃఁ యో
మామనుతులారఃఁ
చతురంగ బలముల సేనల మీద
బడిబడి పగమన్నె బారుల మీద
పిడుగులు మోదిన భీకరంబుగను
కాలము చేకూడ్చి ఖగముల మీద
సాళువ రౌద శేయు చాయగ మిగుల
ముంగల వదగజ మూకల మీద
సింగపు పిల్లల చందాన ధుమికి

మీ కీర్తి ధరణిలో మిక్కిలిగాను
నా కీర్తి నిలుపుడీ నా యన్నలారా!
గోసంగి మాక ముంగోలుగా వస్తే
పీచంబుగల వైరిబిరుదు విడుపింతు
దైవంబు దయవుంచె తప్పు చుర్దళయు
దైవమాఁమమ్మొక దరి జేర్చు"మనుచు
దివ్యదృష్టిని జూచి ధీరత్వమునను
నవ్వెను పందుముల నరసింహమూర్తి
ఇరువంశముల గురువు ఇటుల
బక్కగను
పరిపరి విధముల పలికినందులకు
తలయూచి ఐతన్న ధైర్యపుంగవుడు
కలకలమని నవ్వి కని రంకె వైచి
కనులందు రోషాగ్ని కణములు రాల
తన యీడు రాజులు తాను యిట్లనిరి :
"ఔవ మమ్ముల నెంత పలుచన
జూస్తిరి
యీ విచారము పల్కఁ లేల నాడెదవు!
చిన్నవాండ్లని మమ్ము చులుకగ జూచి
తిన్నగ పల్కెదరు దేవరవారు
వారు లేరన నేమిఁవలపోత లేమి!
ఊరులము మేముండి గ్రుక్కసీకేల!
సిరిదేవి కొమ్ముమ్మ చెంలపడేట్లు
వెరపు వాక్యంబులు ఏల పల్కెదవు!
సిరిమించు నవరత్న సింహాసనము,
మరివేగ కూర్చుండి మమ్ము పరికించి
చూడుము మా వీర శూరత్వ మెల్ల,
పోడిమి నా మాట బుద్ధిలో వుంచు,
పులికి బుట్టిన కూన పూరేల మేయు
ఆలంబు సేయను అంపవే బాపఁ"
అనుచు కట్టాయత్త మైరి బాలులను
ఘనమైన నవరత్న ఘన
భూషణములు
తెల్లని వస్త్రముల్ తెరగొప్ప కట్టి
జల్లులు యిరుమేర సమకూర్చి రంత
వళ్ళను శ్రీగంధ మొప్పుగా జూసి
కల్లి కెదురు నడిచె గాంభీర్యవరులు
శ్రీరామ ముప్పిట్ల చేతికత్తులును
గారాబు జముదాట్ల గముక కటార్లు
కొమరప్ప రామకుఁ గోత్రజుల్
గొల్వ
అమరంగ బాలలు ఆయత్త పడిరి.

## శ్రీశైలమునుండి బాలరాజుల సహాయమునకు కల్లండుల మారినేడు, గోసంగివీరుడు మసిలినీడు, బొల్లావు, ఏడుఎద్దులు బల్లికురువకు వచ్చుట

ఆంతట పర్వత మయ్య లందరును
చింతలెంతయు లేక శివుని కర్పించి
భోజనం భోంచేసి పోదాము అనుచు
వాజితో కూర్చున్న వారికి కబురు
"వల్లవు పోలాజు వొరిగిన వార్త
పల్లవాధరలును బాలరాజులును
సంపదల్ మందలు సర్వమంతయును
పంపాద్రి మార్గమై పల్లికొండయ్య
సాగి పోవగ వారి సకల సంపదలు
భోగేశు వరపుత్రు భూమీశ్వరుండు
శ్రీరంగ మేలేటి చోళభూసుతుడు
ధారుణిపతి యిమ్మఢక్కమ రాజు
కూడి దళము బల్లికురువ ముట్టడిని
దాడి నిన్నటి దినము తగిలిరి చాల
రఘుపతి, చిన బాలరాజుల శిరము
తెగవైచి చెరబట్ట తెరవల దలచు
కున్నాడు ఇమ్మఢక్కమ రాజవరుడు
పిన్నరాజులు తమ బిరుదు చదివించి
కయ్యాన కెమరించి కాలు ద్రువ్వుచును
వొయ్యాళి తోలుచు వుత్తమాశ్వముల
తల్లుల కందరు ధైర్యముల్ దెలిపి
కల్లి చేసెటికొరకు కదసి యున్నారు"
అన విని బొల్లావు అతి మహారథులు
ఘనులు హుటాహుటుల్ ఘడియైన రావు
విడిపించ వలెనని విక్రమోన్నతులు
వడి వేగమున నడిచి వక రెండు ఝాములు
కేకలు వేయుచు ఖేచరంబులును
ఆకాశ పిడుగులై అది వస్తిమనుచు
కలయ నేతెంచిరి ఘన పరాక్రములు
బలవంతులకు ముందు వరగ బొల్లేవు
కనుచూపు నేల పొడకట్టె నంతరికి
వెనువెంటనే తగిలె ఏడు వృషభములు
పుల్లది మట్టిది పొడజాల నర
అల్ల చామటి కోడె అంగ బట్టని
కోరతం కర్రిది గుజ్జరి బూద
ఏర్పరచి పంపిన యేడు ఎద్దులను
మరియు కల్లండుల మానేయడు
నెరి బలాఢ్యుడు మసిలి నేయుడు
మొదలు
గోసంగు లేనూరు గోపాల మణులు

అసహాయు లేనూరు అమిత విక్రములు తనకు చేకూడెను తా గోరినట్లు
వారి నందరి జూచి వనిత సిరిదేవి మనసులోపలి చింత మరి కడకు
కోరిక చెల్లెనని కొమరమ్మ చూచె బోయె
తమవారు వచ్చిరని తగ పల్లికొంచ మనసు చొక్కముపాడు
విమల సంతోషులై వీక్షించి చూచి మారినేచుండు
బాలరాజులు తాను పరగ నెదురేగి బలములతో గూడి పైనమై వచ్చె
వేళము తో డ్రెచ్చి విడుదల నుంచి చలముకు వెరువము సాహసులారు:
నెమ్మదిగ గూర్చుండి నెంతయు దాము బొల్లేపు వొచ్చెపు పొలుపు మీరంగ
తమ్ముల మరుమల తగ జేర బిలచి కొల్లగా యుద్ధము కోరాడగలము
కమ్మని కస్తూరి గంధంబు లలది అదిగాక మసిలన్న అదుదెంచి చచ్చె
సమ్మతిగ పందుముల సరసు మదగజంబులకైన మనము వెరమింక
డిట్టనియె : వచ్చిరి గోసంగి వర సమూహంబు
"వినుసహోదరులారు: చొచ్చి పొడిపింతుము చొరవలుగాను."
వినుమరుదులార :

## యాదవులు బొల్లావును ప్రార్థించి పూజించుట

అనుచు సంతోషమున ఆ పల్లికొండ ప్రార్థన చేసిరి పణతులు చాము,
వినయమార్గంబున నిరువురు గూడి "అక్షయ వలువలు అతివ కొసగితివి
బొల్లేపు కడకేగి పొర్లు దండనులు పక్షీంద్ర వాహన: పరమ పుణ్యుండ :
వల్లవుల్ తిరుమందు లొరుస నర్పించి అభిమానముగ రావణానుజు గాచి
అంగన లందరు అతి వేడ్క-తోను కపిసేన పతి నేలి కాచిన దేవ:
బంగారు చెంబుల పన్నీరు దెచ్చి మా మనవి గైకొని మమ్ము నీడేర్చి
మూర్తివంతము గల మురహరుని యేమరక సంపదలు యెలమించి
కెదురు జేర్చు :

మిమ్ము నమ్మితి మయ్యఃమీ పాదమాన
మమ్ము రక్షించుమి మా పాలి స్వామిః
కరుణించు మమ్ముల గరుడవాహనుడ ః
దరిజేర్చు మిందుః యాదవుల రక్షించుః"
అసురముఖము అందె హనుమంతు బిరుదు
దశావతారునకు ధరియించి రంత
పుండరీకాక్షునకు పూని నవరత్న
పెండెంబు డాకాల పెట్టి రఘుపతియు
మూపున శంఖంబు ముద్రచక్రంబు
పీపుని పికిలికుంచ వింజామరములు
హరినాటి బిరుదులు ఆవుకు నొసగి
చెరగు పట్టుచీరె తెరగొప్ప దెచ్చి
పరుసతో సొమ్ములు వనర ధరియించి
కోరికల్ దీరగా గోపభామినులు
మలయుచు వైకుంఠ మందిరోన్నతుని
విలసితంబుగ గొలిచి వీర భామినులు
సిరిదేవి కొమరక్క శరణని వేడె
గరిమతో యాదవ కామసీమణులు
వున్నతంబుగ చెంబు లుదకముల్ తోడ
పన్నగ శయనునకు భక్తి తోడుతను
వారిడి ధూపంబు వరుసతో నొసగి
ఆరోధిగా మంగళారతులు బాడి
అలివేణు లందరు హారతుల్ బట్టి
తలమోపి సాష్టాంగ దండముల్ బెట్టి
దరిదాపు నీవని తరుణులు బల్కి-
సరగున నిల్చున్న స్వామి బొల్లేవు
కుడిపాద మభయ మని గురుతు చూపెట్టె
మెడ యెత్తి ముందుగా మేల్కొనుమనెను
అభయంబు లిచ్చెను అవుతారమూర్తి
విభవంబుతో స్త్రీలు విడిదికి జనిరి
రచ్చరావు చిలుక రఘుపతి నిలచి
హెచ్చరించెను మేటి యాదవోత్తములు
రమ్మని పేర్చేర రాజులందరిని
సమ్మతి బిలచెను సకల యాదవుల,
పరివారముల బిలచి బాంధవుల బిలచి,
సరస కొలువై యున్న సేనల బిలచి,
"వీర నాయకులారఃవిరణు గారఃతీరైన మా యన్న తిరుమందు కారఃవల్లవ వరులారఃవో మగధులారఃబల్లికురువందు మీ పద్దు చూచెదను
తొలుగక వొకరొకరు ధీరమన్నవార్ని కలనులో చంపుడి గగ్గోలుపరచి.
మేలైన రాజుల మెడలు ఖండించి కాలుకాల్ వొరుసుక కార్యమ మండి
కట్టుడి రణముకు కంకణాల్ మీరు
పెట్టుడి మెడగుండ్ల పేర్లు సొమ్ములును

పట్టుడి హస్తముల పట్ట కత్తులను
కొట్టుడి శత్రుల కొంకులు తెగను,
ఎక్కుడి తేజీల వేగిరంబునను,
చెక్కుడి మొన వైరిశిరముల నెల్ల
కొరుకుడి పండ్లు బల్‌కోపంబుతోను,
పెరుకుడి శాత్రవుల ప్రేవుల నెల్ల,
పరుపుడి బాణముల్ పగవారి మీద
నెరుపుడి బాబాలా నెత్తురు లొలక
పెరుకుడి మదగజ పిల్లల మీద
తరుగుడి గుండెలు దండిభూపతుల
పెరుగుడి ఝట్టవలె పేరెముల్ వారి
తురుముడి వైరుల దురము లోపలను
పుట్టిన కొన్నాళ్ళు భూమిలోపలను
గిట్టుట నిజమిల కీర్తి నిలచలెను."

లాంబూల వస్తువుల్ తగ వేట్కి నిచ్చి
గాంభీర్యపంతుల గౌరవము జేసి
కస్తూరి జవ్వాది కలపి గిన్నెలతో
కుస్తరించవి యేక గుణములు దెలిపి
వక్కటొక్కటి జోడు పత్రముల్ దెచ్చి
వొక్కరొక్కరి కిచ్చె వొప్పు దీపింప
మక్కువ వరహాలు మంచి తోలెలుగ
లెక్కకు మిక్కిలి లేహంబు జేసి
సుత్యముల్ సొమ్ములు ముట్టు
టుంగ్రములు
పుత్తడి బంగారు భూషణంబులును
పచ్చల కడియాలు పతక మెడనూళ్ళు
హెచ్చెన బంధువుల కిచ్చె రఘుపతియు.

## పల్లికొండ కల్లందుల మారినీని, గోసంగి మసిలినీని యుద్ధమునకు పురికొల్పుట

మరియు కల్లందుల మార్నేని బిలచి
"పేరు కలవాడవు భీమ బలశాలి
శిశువుల స్త్రీల నా చేతి కొప్పించి
రసికుండు మా మామ రమణతో
జనియె,
వొప్పించినందుకు వొచ్చి పగవారు
కప్పుక వచ్చిరి కార్యంబు జేయ,
బంధువు లుండగా పర్వతమునుంచి
అందు కలయగ వచ్చి ఆపదల్ బాపి
ముందు సాగించిరని మొనరాయవరులు
పొందుగ మీకీర్తి పొగడుకోవలయు
ఈ పగ నీది సుమి, యింతు లందరికి
ఆపద బావుము మా అయ్య నీవు:"
మారినేనికి దెల్పి మసిలన్నతోడ,
"పేరు కల మాతంగ: బిరుదు
సాహసుడ:
వరశౌర్య గుణధీర: వార్త మన్నిడ:
ఫరుస కెక్కిన బుద్ధివంతుడవు నీవు.

కాశిలో గంగ నిక్కముగ బల్కించు
వాశయిన యిరాబత్తు వంశంబు మీది
అటుగనుక మీకు మా కాదివిష్ణుండు
కట్టడి చేసిట్లు కావించినాడు
మాకు మీకును ఇట్లు మరియాద గలదు
ఈ కార్యములు నీతో నీడేరవలయు
సార్వభౌముడు మిమ్ము జంగాల వెంట
పర్వతానికి తోడు పంపేటి యపుడు
జయమంది యే వార్త చెప్పిచనినాడె
దయచేసి యీపట్ల సాగించు ముందు
కార్యమొచ్చిన వేళ కని పిల్చి నిన్ను
శౌర్యవంతుం డనుచు చెప్పెను మామ
మంచిదని వొప్పితి మామతో మొదట
అంచితంబుగ నిపుడు అటువలె నొప్ప
బాలల పగ సీవు పాలించితైన
పాలింతు నేను నీ బాలలందరిని

యుగములు జగములు ఉన్న
యన్నాళ్ళు
తగ మీకు మాకును దాయాదులముగ
లక్షణంబుగ ఏమి లాభంబులైన
పక్షపాతము లేక పంపు గావింతు
బల్లికురువ రణము నీపాల నున్నది
బల్లిదుడ! గోసంగి బలములతోడ
అరుదెంచు మసిలన్న!"అన విని వొప్పి
పరగంగ రణము కేర్పాటుగా నడిచె.
బొల్లేవు మార్నేడు పొంగుచు లేచి
కల్లి కెదురుగను భీకరముగ నడువ
బత్తుడు అయితన్న పరగ ముమ్మన్న
పుత్తన్న నేతివారి ముద్దన్న ఘనుడు
కువలయాధిపు నాచకూళ్ళ నాయుండు
అవిరళంబుగ మంచి అశ్వాల నెక్కి
వరశేఖరులు మెచ్చ వయ్యన నడిచి
సరగున నిలిచిరి సమరంబు చేయ.

## యుద్ధ ప్రారంభము - బాలరాజుల పరాక్రమము

ముమ్మరంబైనట్టి మూక నేర్పరచి
యిమ్మధక్కమ రాజు విడిసె
నాషణమె.
భేరీ మృదంగాలు భీకరంబుగను
హేరాళవంబుగ విడువక నాద
నభిరావముగ కంచునాదు నగార
నబరితంబుగ నవబోతు గిడుగిళ్ళు
తప్పెట్ల కొమ్ములు తగిన బూరాలు

ఏర్పాటుగా నాద బాకు నైజాలు
కేరుచు బిరుదు ప్రఖ్యాతి గలవార్ని
బారులుగా దీర్చి బలముల నెల్ల
తేజీల తేజీల తెచ్చి యెదురించి
రాజాధిరాజుల రణ మణచువారు
భద్రగజంబుల పాలనొన్నతుల
రౌద్రులై యదుబాల రాచకుమాళ్ళు
అపలీలగా ద్రుంచి అనిలోన నొంచి

భువన విక్రములను పుటమణిచి చొచ్చి కదలక మీ బాణ కటార్ల చేత
మట్టి మల్లాచిన మన్నెనాయకుల ఎదురించి నాతోను యుద్ధ మండుండి:"
పట్టి కంఠముల నప్పాటుగా తరిగి అని పేరు వాడుచు ఐతభూపాలుడు
పోటుధారలు బెట్టి భూమి గంపింప ఘన రోష చిత్తుడై ఖండించె రిపుల
గీటణించిరి సూర్యకోటి సంకాశ బత్తుడు ముమ్మన్న పటురౌద్ర గతిని
బాలరాజులు వీక బలసమేతముగ కత్తుల నేజాల కణిగి సింగిముల
యాలలు బాడుచు ఆర్చుచు రిపుల విల్లుశమ్ముల బేర్చి విమతులమీద
మానక త్రుంచుచు మన్నె నాయకుల జల్లు గురియించిరి సమర రంగమున
సేనలు గూల్చుచు చెలగి నప్పుచును రాజుల తేజీల రథ గజంబులను
ధుమికించి అశ్వముల దుర్గాధిపతుల పూజ్యంబు చేసె రిపు పుంగవోత్తముల
గమకించి రెండేసి ఖండముల్ చేసి ఆ సమయమున కొమనాల పుత్తన్న
చక్కని రాజుల సమరంబులోన కేసరివలె ధుమికి కేకలు వేసి
వుక్కణించిరి రాచవర కుమారులు విక్రమం బటు జూపి వీరపుంగవుల
ఐత భూపాలుండు అశ్వ మురికించి చక్రముల శిరసులు చలమున త్రుంచి
భూతలాధీశ్వరుల పృథివిపై గూల్చి దంతులపై ధుమికి ధారుణీశ్వరుల
ఆర్చుచు పేర్చుచు అధిక యుద్ధంబు గొంతు మట్టుకు తరిగి కో యని యార్చె
గోర్చుచు శ్రీరామ గోవింద యనుచు వార్త కెక్కిన నేతివారి ముద్దయ్య
మానవాధీశ్వరుల మార్కొని మేటి కీర్తివంతుడు నాచకూళ్ళ నాయుండు
భూనాయకుల పట్టి పొట్టలు చించి, రణవీధి కెదురించి రాజుల త్రుంచి
''చలముతో ముక్కంటిని చంపిన కణికెలు జేయుచు కంఠాణవముల
యట్టి దుర్గాధిపతులపై ధుమికించి తేజి
వొలురాజు పుత్రుని వరకుమారుండ స్వర్గాన కంపిరి సొరిది భూపతుల
ఐతన్న నా పేరు అన విన లేదు: రంగమధ్యంబున రాజ పుంగవుల
ఖ్యాతి కెక్కిన యట్టి కీర్తిమణులారు: భంగంబు జేసిరి బాల కుమార్ళు.

# మసిలినీడు కల్లందుల మారినీడుల విక్రమము

మసిలన్న, కల్లందుల మారినేయుండు
కసిబిసి జేయుచు కఠినముల్ ద్రుంచి
ధారుణి ఆ మిన్ను తారసిలినట్లు
కారు మేఘంబులు కప్పినట్లాయె
కులగిరు లటు విరిగి కూలినట్లాయె
ఫలవృక్షములు విరిగి పడినట్టులాయె
చిత్రవానగ జొత్తు చిమ్మినట్లాయె
చతురత యుద్ధంబు చేసి రిటువలెను
కణగి నెత్తులమీద కత్తిచే మొత్త
పుణుకలు తెగి మెదడు భూమి
పడువారు
అత్తుకొని బాణాల అంపవర్షమున
తుత్తుమురులై కూలు ధారమన్నెవారు
చిల్వనమ్ముల కొద్ది చేరి వైచినను
వొళ్లెల్ల దుసిపారి వొరిగేటి వారు
కండలు తెగనరికి కల్లి కెదురించి
చెండి పగతుల పొట్ట చించిరావేళ;
చమటలు మై దిగజారగా గదిమి
తముకొని శత్రువుల తరిగి రిరుగడల,
పైనిండ రక్తంబు పారినగాని
నైనాల చూడక నవ్వేటివారు,
చంద్రగిరి బాణాల చెండినగాని
తందర నొందక ధీర గూల్చువారు,
వారి ఘాతలు విని పైరివర్గంబు
పారిరి కొండలపాలు శత్రువులు,
వడి బాణములు దగిలి వొట్టికాళ్ళిరిగి
పుడమిపై బడి చాల బొబ్బలిడువారు,
గుంటి క్రోవులు తగిలి గుండెలు బగిలి
పెంటలై పడి భువి బెగ్గడిలువారు,
జబురు జంగులు దాకి సడుగులు విరిగి
తబుకులై వడిచెడి ధర గూలువారు,
నేజాల బొడిచిన నవ్వి లేదనుచు
తేజీల వయ్యాళి తోలేటివారు,
అరికట్టి పోసిక ఆయుధము వైచి
విరుగక పోరేటి వీరశూరులును,
వెరచి నెత్తురు జూచి విపరీతముగను
పిరికి దాగిరి కొంత పీనుగుల క్రింద
జడియుచు కొందరు సాగిపోలేక
పడియుండి రొకకొంత పణుకులక్రింద
పారేటి రక్తంబు పైనిండ చమిరి
శ్రీరామ చస్తిమని చింతించువారు,
ముచ్చిలి రక్తమున మునుగుచు కొంత
చచ్చినవారి క్రింద చొచ్చేటివారు,
కాళ్ళు ధర నిలుపక గడగడ వణకి
వ్రేళ్ళు కొంగర్లు బోయి వెతపడువారు,
గాయముల్ చూచుక కన్నీరు నించి
ఆయంబు దగిలెను హా యనువారు,
సేయుచు యుద్ధంబు చెదరి మానసము

ఆయుధమును విడచి ఆటు పడువారు,
వొందిగి మాట్లాడక వొకరితో వొకరు
కదలక మెదలక గాసిల్లువారు,
పోట్లబడి కొందరు పొట్టలు జినిగి
చాట్లోని తాలువలె చెరకొట్టువారు,
ప్రేగులు వెళ్ళిన పెడచేత బట్టి
యీగెలవలె కొంత యిల గూలువారు,
దాపు మోపటు లేక ధర నిల్వలేక
చాపకట్టుగ బడి సమిసేటివారు,
నడువబోయిన కాళ్ళు నరములు దెగియ
వడగండ్లు బడినట్లు ప్రాలి రక్కడను,
తల్లడపడి నెరుల్ తడిసి రక్తాన
అల్లకల్లోలమై ఆటు కూలువారు,
తడబడ గుండెలు తగిలి యిరువంక
చెడవిరిగి మన్నీలు చెల్లి రక్కడను,
వానచే నేతెంచు వరద క్రైవడిని
పీనుగుల్ తేలాడె పృథివి రక్తమున,
తెల్లని జల్లులు తెప్పవలె జొత్తు
బల్లికురువ బయళ్ళ పారంగ సాగె,
రాలి తేలిన యట్లు రాసు లేడేడ
తేలెను పీనుగుల్ తేజీలు కరులు.
పడిగెలు కత్తులు పాలకుల్ రథాలు
గొడుగులు చామరాల్ కూలె
రణమందు,
తెగి తటాకము వరద తీసిన రీతి
పగవారి రక్తము పారంగ సాగె,
పరుపలై వాగులు పడి గోసినట్లు
నెరసుక రక్తంబు నిండియు పారె,
మెదడు రక్తంబుపై మెట్టుగా దేలి
కదలంగ సాగెను కాల్వలయందు,
పాఱె రక్తము కృష్ణ బాలినయట్లు
ధారుణి మిక్కుంటి తాఁగతి గొనెను,
చుక్కలు ఝుల్లున సృష్టిపై గురిసె
గ్రక్కున రవిసోములు గనుపించరైరి,
వారి ఘోషములకు వారిధు లినికె,
సురలెల్ల చోద్యము చూచి వెరగంద
తల్లడంబును బొంది దళములు విరిగి
ఝల్లడసి చెల్లిరి సమర రంగమున,
నతులితముగ పోడు నరికిన రీతి
తతిదినము కారాకు ధర రాలినట్లు
కడువ గుమ్మడిపిందె కాయ పువ్వులును
తడయక వడగాలి తగిలి చెడినట్టు,
వ్రడంగి పనిజేయు వరుసనే ప్రొద్దు
పడ్డ చెక్కలు నేల పరచిన రీతి,
పండిన చేనులు పడగోసినట్లు,
కండలు రణముపై గముకమై యుండి,
వొరిగడ్డి వాములు వైచిన రీతి,
ఆరటి ప్రాకులు విరిగి అడ్డపడినట్లు,
పక్కలు పిక్కలు బాహువుల్ మెడలు
చెక్కలు డొక్కలు చరణ పద్మములు
గజ్జలు బొజ్జలు కండగుండెలును
నజ్జులై పడివుండు నందునిందనక,

కత్తులు నైజాలు గండ్రగొడ్డండ్లు
చెత్తరాలిన రీతి క్షితిమీద నుండు,
పుచ్చకాయల రీతి పుణుకలు తెగియు
అచ్చటపడియుండు అఖిలభూపతులు,
తిరమందులందరికి తీవ్రబాణాలు
ఇరవొంద మైనిండ ఈటెపోటులును
బల్లెముల పోటులు భారములయ్యె
కల్లిలో వారిగిరి కల్లందులవారు,
వల్లవులవారికి వజ్రములు నాటి
చెల్లిరి నొకవేయి శౌర్యసంపన్నులు,
కొవనాలవారికి గొరకలునాటి
గమికూడి చెల్లిరి కాలుకాలొరసి,
అబ్బురం బైనట్టి అలుగులు నాటి
గొబ్బున రక్తంబు గుబ్బటిల్లగను
ముప్పిళ్ళపోట్లకు మురహరుదలచి
కుప్పలై చెల్లిరి గుమ్మడివారు,
వుక్కుటలుగులు బల్లె మురవులునాటి
చిక్కిరి కొందరు శిరములు గాడి,
గొరక'వాటులు నాటి గోపకుమాళ్ళు
చురుకుపోటుల నాటి స్రుక్కిరొక
విడుత,
బాలల పోట్లాట పల్లికొండయ్య
మేలు మేలని పొగడి మెచ్చులు బలుక
ఆరీతి పగవారి నాజిలో చంపి
కేరుచు గుమిగూడి కేక లేయుచును
దట్టమౌ అశ్వముల తగ నెక్కి రాగ

పట్టభద్రులు చిన్ని బాలకుమాళ్ల
కనుబొమల్ ముడిబడుచు గద్దింపు
కొనుచు
అనికి నెదురించుచు హరహరా యనుచు
"అన్నబత్తుండ! మా యన్న! యీసారి
చెన్నొంద లంఘించు సేనలమీద,
ముద్దుల తమ్ముడా! ముమ్మయ్య బాల!
పద్దు చూచెద ధుముకు బలముల మీద,
తమ బావమరిది పుత్తమ రాజవొరుడ!
నీ మహా పటుశౌర్య మిటు జూపు
తనకు,
ముద్దన్న నా మెచ్చు ముద్దుల మరిది
హద్దుగ నీ శౌర్య మటు జూపు తనకు,
బావ కల్లందుల పోలినేయుండ!
పావన మూర్తి! నీ పద్దు జూచెదను"
అని పేరు వాడుచు ఐతభూపాల
ఘనుడు ధుమికించె నుగ్రత
తురంగమును
భూపతి ఐతమ పుంగవుని ముందు
కోపించి నడిచిరి ఘోరయుద్ధముకు,
మండలాధీశ్వరుల మన్నెనాయకుల
చెండిరి బేర్వేర చెల్లింపు కొనుచు,
హనుమంత లఘువులు అంతర్వు
మెరయ
గొనుచు పగతుల బట్టి గుట్టలు వైవ
బాలల కలుగులు పైనిండ నాటి

పాలధారల వలె పారె రక్తంబు, బహ్మాండ భాండ భూ భాగంబు లదర
పశువుల కాడాడ బాణాల వాట్లు యిమ్మడిక్కమ రాజవీరుండు గదిసె,
కసిబిసిగా తగిలె కల్లిలోపలను,

## కల్లందుల మారినేడు ఇమ్మడిక్కమరాజును సంహరించుట

మళ్ళి కల్లందుల మారినేయుండు పొంగుచు భట్లును పొగడగ బిరుదు
బల్లెంబు వడి ద్రిప్పి పటురౌద్ర గతిని పైవాడి బల్లెంబు పరుజాన గ్రుమ్మె,
'రమ్ము నాతో యుద్ధరంగంబు' కనుచు కైవాలె ఇమ్మడిక్కమ రాజు ధరణి.
యిమ్మడిక్కమ రాజు యెదురొమ్ము ఇమ్మడిక్కమరాజు ఇరుమేర నృపుల
నాటి గుమ్మిరి యాపెల గోపకుమాళ్ళు.
గదిమి బల్లెము రవి గానరా బొడిచె, మరియు నెదురించిన మన్నెసరుదార్ల
అది లెక్క చేయక నా రాజవరుడు నరికిరి యావుల నాగభీకరులు.
పట్టతో ధట్టించి పరవళ్ళు జేసి యిమ్మడిక్కమరాజు నిలమీద గూల్చి
నెట్టన మార్నేని నెత్తిపై నరికె, అమ్ములు జర్జరితమ్ముగా గాడి
నరికిన పకపక నవ్వి మారన్న నిర్వహింపగ లేక నృపబలాఢ్యుండు
కరి సమూహములపై కంఠీరవంబు వుర్విపై హరిదలచి వొరిగె మారన్న.
లంఘించు గతిని బల్లెంబు చేనూది

## గోసంగి వీరుల యుద్ధము

గొబ్బున మసిలన్న గోసంగి వరులు "ఖ్యాతి నిల్పుడి అని గోసంగులార!
బెబ్బులు వలె పెడ బొబ్బ లిడు వారి పేర్వాడియు వైరముకు బంపె
కొనుచు వురుదాడి శేఖరుఁ వురుగల్లు నాగఁ
నేతేర గని మసిలినేయు డిట్లనియె : గానుగపెంటి గంగఁ గజ్జల రంగఁ

హనుమంత లింగనఁ అలుగుట బసువ ;
పోలపాకు సింగనఁ బొందడి సిద్దుఁ
కాళింగ రుద్రప్పఁ గడికోటి భద్రఁ
ఇప్పపువుల తాటిఁ ఇసపాకు బొండుఁ
కుప్పెల కోనేరుఁ కొనికపాకు మ్రిఁ
తాబేటి దాదిన్నేడఁ తామెర మ్రయఁ
ఆబోతు లక్క-నఁ అరిగెల కనకనఁ
గుమ్మడి గోవిందుఁ కోవెలల చందుఁ
దొమ్మిమూకల వైరుఁ దుగ్గిపాకు పరశుఁ
వలపూస వన్నయ్యఁ వావిలి జంగయఁ
చిలక ముక్కు- శకముఁ చిప్పెపాకు
అంకయఁ
చేతుడుము సింగనఁ చేకత్తి మంగుఁ
పాతుర పాపయ్యఁ పాలకి తాతిఁ
చొరువకత్తి చాలయఁ సొంపు బాఁయ్యఁ
కురుచ ముప్పిటి జక్క-నఁ కుందేటి
దండిఁ
అరుపల్లి అచ్చనఁ అలుగు బాచన్నఁ
తరువడి ధర్మన్నఁ దళము కంబన్నఁ
బోడావు లన్నె పాకుఁ బూరుగల సాకిఁ
వాడిగల గోసంగు లొయినా రండిఁ"
అనికి ముస్తిదులై అల్లు కుమాళ్ళు
ననువంద మసిలినేయుని వెంట గదుల
నీరుకావి ధోవతుల్ నిలువు
తిరుమణియు
చారుతరంబైన శాలువల్ మైని

చంద్ర రావుర భట్టి సింహ బెక్కె-ములు
చంద్రగిరి బల్లెముల్ చేకురువ గడెలు
పరంగు కత్తు లొప్పయిన కటార్లు
చిరుతపులి బొందలాల్ చెలగు
ఝల్లులును
పెద్దపులి బొందలాల్ పికిలిచండ్ల
గడెలు
హద్దైన కచ్చుటరిగెలు నిశానులును
ఎలుగుతోల్ బొందలాల్ ఎర్ర
నిశానులును
వలనొప్ప హనుమంత వన్నె
బెక్కె-ములు
నపీరు కొమ్ములు నల్లరిగె మూక
తుపాకి బాణముల్ తుదిపదంబుగను
పిల్లగోవి తప్పెట్లు పికివి తాంబ్రర
నల్లపట్టు గొడుగుఁ నల్ల సురిటీలు
ఆయుధంబులు బట్టి అశ్వాలమీద
వాయించి తుడుము లిటువలె
సొచ్చిరంత.
వొకచంప గంధాలు వొరుగు
శిఖరు
రకమగా నిటువలె రణముకు నడువ,
అరిగె తాటించి వస్తాదుగా మించి
కరి ఘోటకములపై కదలిరా వేళ.

## మసిలినీడు పరాక్రమించి వీరభళ్లాణుని కూల్చుట

"సరగ నేతెంచిన సాహసోత్తములు
విరుగక రణరంగ వీరులై పోర
పసిబిడ్డ బాలాది బంధువులార!
మిసిమైన రావుతుల మీద నెదిరించి
కసిబిసి నాచేతి ఖడ్గ దీప్యంబు
మసిలన్న పోట్లాట మరి చూడరయ్య!"
అనుచు విక్రమశాలి అరులపై ధుమికి
ఘన రోషచిత్తుడై ఖండించి రిపుల
మాట మాత్రంబున మన్నీల ధారల
నేటుగ గూల్చుచు నేతెంచె ముందు;
చీకాకు పరపించి సేనల నెల్ల
ఏకాంగ వీరుడై యేనుగుల బొడిచె;
ఘీపెట్టి మదగజ గున్నల బారు
చోపెట్టి తోలిన చారవలై పోయె;
భీకరాకారుడై పృథివి తేజీల
మూకల నెల్ల నిర్మూలంబు చేసి,
కత్తి ఝుళిపించుచు గద్దింపుకొనుచు,
కుత్తుకలు కోయుచు గుండె
తరుగుచుచు,
చెక్కులు పక్కలు చెక్కుచు చెక్కలు,
ముక్కలు గోయుచు ముంగల సాగి,
రథములపై ధుమికి రాజపుంగవుడు
వాతికెల బడ బొడిచి వరశక్తి జూపి,
వొక్కరొక్కరి పొట్ట వ్రక్కలు చేసి,
వొక్కరొక్కరి పండ్లు వొయ్యన
బెరికి,
వొక్కరొక్కరి బట్టి వడి నేలగొట్టి,
వొక్కరొక్కరి చర్మ మొలచి
పోవైచి,
ఆకారవంతుడు అమిత విక్రముడు
చేకొద్ది వైచుచు చొకళింపుచును
అకాశ పుతములు ఆర్చుచు లెగసి,
చేకొని వైరుల చెండి మసిలన్న
ఎదురించి గోసంగు లేనూరు మూక
గొదకొని శత్రువుల గుదులుగా జేసి,
వైరివర్గంబుపై వొరుస గోసంగు
వీరులు భైరవ విదితంబుగాను
చిందర వందర చేసి యార్చుచును,
కొందరు పగతుల కొట్టి చెండాడి,
పక్కెర తేజీల పడగెడుపువారు,
డొక్కల వ్రయ్యలై దొల్లెడువారు,
తొండములు రెండేసి తునియలు జేసి
మెండైన యేనుగుల మెడవిరుచువారు,
పశువులు ఆడాడ పచ్చిమాంసంబు
భక్షింప సాగెను భవరమధ్యమున;
గోసంగు లనియేక ఘోరయుద్ధంబు
చేసి, పేరులు జెప్పి, శలగగా నరికి,

అని కెదుర్పడి మసిలినాయుండు రాగ,
వినుకొండ యేలేటి వీరభల్లాణి
వేయు తురంగముల్ వేదండములును
పాయక మసిలన్నపై నడిచి కదిశె;
పదినూరు గ్రమల పట్టి చెండాడి
మదగజంబుల గొట్టి మసిలినాయుండు
వీరభల్లాణుపై విడిబడె నంత;
వీర విక్రమశాలి వీరభల్లాణు
కొసగక పట్టి చేకత్తి ఝళిపించి
మసిలన్నపై పైచె మానవేశ్వరుడు;
ఆహా హా యని కటాహారి చేకొద్ది
ఎపిపతిపై విడిచె మలిసినాయుండు;
అది నాటి వీరభల్లాణు కోపించి
పదపడి యెదురొమ్ము పాటుగా బొడిచె;

అత్తరి మసిలన్న అధిక రోషమున
కత్తి చెయి ఝళిపించి కటహార్ని బొడిచె;
అయంబు దగిలి భల్లాణు రోషించి,
కాయంబు చిల్లర గాయముల్ జేసి,
మసిలన్న యెదురొమ్ము మార్కొని నరికె;
మలసిన్న రోషించి మానవేశ్వరుని
విశదము నట్టిటు విడిబడి పెనగి,
కసిదీర భల్లాణు కంఠంబు దునిమె;
వీరభల్లాణుని వెస శిరము ద్రుంచి,
భారమై పైనిండ పట్టవాటులకు
పురహరు మదినుంచి, పోలాజుదలచి,
ధర గూలె మసిలన్న తరువాత నచట.

## బోడావు లన్నెపాకు కంచర్ల గజకంఠకుని చంపుట

అతనికి ప్రధాని అతిమహారథుడు
అతిబలాఢ్యుడు బోడావులన్నెపాకు
కంచర్ల యేలేటి గజకంఠకునితొ
అంచితంబుగ నెపెరి అచ్చోట నిలచె.
అత్తరి వేయు గ్రంబుల బారు
మత్తకరి ఘటములతో మార్కొనె నంత;
అరుదేర కనుగొని అన్నెపాకన్న
పరువడి హయముల బారుపై ధుమికి,
తన బాహుశక్తిచే తరిమి నుగ్గాడి,
ఘన భద్రగజముల కంఖాణవముల

ఆదలించి, భువి నణచె అన్నెపాకన్న;
గొదకొని గజకంఠకుండు నవ్వేళ
తురగంబు పైనెక్కి
ధుమికించుకొనుచు,
అరుదెంచి నై జచే అతనిపై వైచె;
అన్నెపాకంతలో ఆ చెయ్యి దప్పి
పన్నుగ హయమును పడగెడిపె
భువిని;
తద్దయు నన్నెపాకు తేజిని నరికి
యిద్దరు ధరణిపై విడిబడి పెనగ,
సింహపు కొదములు చెరకొట్టురీతి,
బ్రహ్మాండ మదర నిర్భయ శంకలేక
అంబుధుల్ రెండు పెనుగాడు
చందమున
అంబరం బదర ధ్వనులంటి రొప్పుచును
చెయిబాకు ముప్పిళ్ళు చేతికత్తులును
కయిర్వాలిద్దరు. ఘడియ లోపలను;
పీచంబు లణపించి బిరుదు బొగిడించి
గోసంగు లచ్చోట గోర్చి అని జేసి
వెసగాడి ఆయముల్ వెడలిన యట్టి
మసిబున్న యిరుమేర
మడసిరందరును.

## బొల్లావు జగడము

ఆంతట బొల్లేవు ఆదివిష్ణుండు
దంతి ఘటంబుల తరిమి నుగ్గాడి
నరసింహ కోపాన నని కెదురించి
అరులను పొలియింప అటు మిర్రిచూచి
కాలు ధట్టింపుచు కని రంకె వైచె;
జోళ్ల గుర్రాల విజ్జోడుగా బొడిచె
మదము యేగ్గుల బొడిచి మస్నీల
బొడిచి,
గొదకొని శత్రువుల కొమ్మున జిక్కి,
రాజుల రౌతుల రణమందు నణచె;
తేజంబు గల మొన దేశాధిపతుల
కత్తుల నీచెల ఘన బలాధిపుల
చిత్తవిత్తిగ బొడిచి చీరాకు పరచి,
ఎలమి రథంబులు ఎక్కిన నృపుల
చలవట్టి బొల్లేవు చంపంగ సాగె.
కళవలపడువారు కపిలావుచేత
అలుకుచు ఇట్లని ఆడి రొకకొంత,
"బోయకత్తుల రాజ! బొల్లేవు వచ్చు
తోయిడి గుర్రమును దురము
వెళ్ళురుకు;
శూలము బసవయ్య! చూడక ముందు
కాలి యురువడిగను కదలు వేవేగ;
కోట భేతరాజ! గోవు వేంచేసె

దూటుగ నొక కొంత దూర
గదవయ్య;
గుజ్జుల మాదన్న:గుర్రములో విడచి
బొజ్జ పిసుకుకొనుచు పోవ గదవయ్య:
చయ్యన జముదాళి చముడ భూపాల:
వొయ్యన నొక దిక్కు వొదుగ
గదవయ్య:
తమ్మెట్ల రామన్న: తగ వచ్చె అపు
దొమ్మిమూకల క్రింద
దూరగదవయ్య:"
ఆవు బొడుచు నటంచు అందుండ
వెరచి
త్రోవలు దప్పించి తొలిగిరొక కొంత;
బాణముల మారన్న బలు మొనవారు;
జాణతనంబున జరిగెను పురికి;
చింతలపురి యేలు శ్రీరామచంద్రు
కొంత బలము తోలుకొని పోవుచుండె;
తెలిసి యా బొల్లేవు తెరువు కడ్డంబు
కలసి పోనియ్యక కల్లుబడ జంపె;
అయినవోల్ నూజర్ల అశ్వపురారి
వయితట్టుగా ఆవు వచ్చె నటంచు
తరితీపు తోడుత దారి బట్టించి
జరుగగా నది దెలిసి చంపె బొల్లేవు;
ఆటు చూచి కొందరు హాయనువారు,
దిటము చెడి కొందరు దిగులు
పడువారు,

సతుల సుతుల మనసందున దలచి
వెత కుడిచి ధరణిపై వేలబడువారు,
'వో తల్లి వో చెమ్మ వొడుపు దప్పిస్తే
జాతర సేతు'మని సక వెళ్ళువారు,
'ప్రాణముల్ కడతేరి బ్రతికితిమైన
బోనముల్ యేటలు పొలుపొంద మీకు
భావమౌ సొమ్ములు పట్టుచీరెలును
కావింతు' మనుచు చక్కగ
నురుకువారు,
'కత్తి సరుకులు బోయి గడచితిమైన
బత్తులకు బెడుదు'మని పడి మొక్కు
వారు,
ఇల్లు జేరితిమైన ఎప్పటివలెను
తల్లి యెల్లమ్మ నిన్ తప్పక కొల్తుము.
గురునాథ వో స్వామి:గురుతుగా నీకు
పేరులు చీరెలు పెంపుతో లెస్స
సమ్మతిగ పొంగలి సాగింతు మనుచు
ఎమ్మె లన్నియు మాని వెతకుడుచు
వారు,
బొల్లేవు దయచేసి పోనిచ్చెనై న
ఇల్లు తీర్థ మొచ్చెదము వేడుకతోను,
క్షేమాన పణతుల చేరితిమైన
తమటాల యెద్దులు దండెదాసర్లు
తిరుమలనాథ: యిలు తీర్థంబు మీకు
అరిగెద మనుచు మరియాదగా కొంత
ఆపద మ్రొక్కులు అట మ్రొక్కువారు,

ఈ పగిది బల్కుచు విరిగెను మూక; కల్లందుల మార్నేడు ఘనత యేడెడ్లు
పగరాజు లందరిని భస్మంబు జేసి గొల్లలు నాకకొంత గోసంగివరులు
తగవేడ్క బొల్లేపు వైత్యసంహారు బోడావు లన్నెహాకు పుడమిపై బండె;
ఈ రీతి పగవారి నిమీల గూల్చి మేడెం బొరిగిన మేటి పుంగవులు
ధారుణీపతుల సుత్తమ తురంగముల వారి వారికి బ్రహ్మ వ్రాసిన రీతి
చలపడి అచ్చోట క్షయము గావించి రాయబంబుతో వాసు కైవ్రాలి రచట;
తలకక బొల్లేపు తరుణుల చెంత వారెల్ల బల్లికురుచుండు ఆడాడ
నిలచి యుండగ జూచి నెలత సిరిదేవి పేరురై వెలసిరి పిత్రమొన్నతులు
కలకంఠి కొమరమ్మ కరములు మొగిచె; అవేళ బాలలు అశ్వములో తాము
పందుముల రఘుపతి ప్రణమిల్లి కావి బూసిన రీతి గాయముల జొత్తు
మొక్క వొళ్లెల్ల దుసిపారి ఒకరితో వొకరు
నందిపాటుగ అవు నమర శయనించె; అల్లిబిల్లిగ మాట లాడుచు వైరు
పర్వతము పోలాజు పంపించినట్టి లంబరన్వెస ద్రుంచి హతమైన వారి
సర్వమైనదళము సమిసె నావేళ; ముందర గూర్చుండి ముచ్చటాడుచును

## యుద్ధమున మరణించిన వీరులకై అయితమరాజు విలపించుట

బావను పిలిపించి, పణతు లందరిని శివుడు సహాయమై శీలమంతులను
రావించి, ఐతమ రాజపుంగవుడు మాతండ్రి పోలాజు మరుగున వేసె;
"వివరించి చూడుడి యీ రణము ఖ్యాతి కెక్కిన యట్టి కైదసాహసులు
మహిమ సింహాల మునిమంచ దెంగి యాదవులు

దూటుగ నొక కొంత దూర
గదవయ్య;
గుజ్జుల మాదన్న:గుర్రముల్ విడచి
బొజ్జ పిసుకుకొనుచు పోవ గదవయ్య:
చయ్యన జముదాళి చముడ భూపాల:
వొయ్యన నొక దిక్కు వొదుగ
గదవయ్య:
తమ్మెట్ల రామన్న: తగ వచ్చె అపు
దొమ్మిమూకల క్రింద
దూరగదవయ్య:"
ఆవు బొడుచు నటంచు అందుండ
వెరచి
క్రోవలు దప్పించి తొలిగిరొక కొంత;
బాణముల మారన్న బలు మొనవారు;
జాణతనంబున జరిగెను పురికి;
చింతలపురి యేలు శ్రీరామచంద్రు
కొంత బలము తోలుకొని పోవుచుండె;
తెలిసి యా బొల్లేవు తెరువు కడ్డంబు
కలసి పోనియ్యక కల్లుబడ జంపె;
అయినవోల్ నూజర్ల అశ్వమురారి
వయితట్టుగా' ఆవు వచ్చె నటంచు
తరితీపు తోడుత దారి బట్టించి
జరుగగా నది దెలిసి చంపె బొల్లేవు;
అటు చూచి కొందరు హాయనువారు,
దిటము చెడి కొందరు దిగులు
పడువారు,

సతుల సుతుల మనసందున దలచి
వెత కుడిచి ధరణిపై వేలబడువారు,
'వో తల్లి వో చెమ్మ వొడుపు దప్పిస్తే
జాతర సేతు'మని సక వెళ్ళువారు,
'ప్రాణముల్ కడతేరి బ్రతికితిమైన
బోనముల్ యేటలు పొలుపొంద మీకు
భావమౌ సొమ్ములు పట్టుచీరెలును
కావింతు' మనుచు చక్కగ
నురుకువారు,
'కత్తి సరుకులు బోయి గడచితిమైన
బత్తులకు బెడుదు'మని పడి మొక్కు
వారు,
ఇల్లు జేరితిమైన ఎప్పటివలెను
తల్లి యెల్లమ్మ నిన్ తప్పక కొల్తుము.
గురునాథ వో స్వామి:గురుతుగా నీకు
పేరులు చీరెలు పెంపుతో లెస్స
సమ్మతిగ పొంగలి సాగింతు మనుచు
ఎమ్మె లన్నియు మాని వెతకుడుచు
వారు,
బొల్లేవు దయచేసి పోనిచ్చెనై న
ఇల్లు తీర్థ మొచ్చెదము వేడుకతోను,
క్షేమాన పణతుల చేరితిమైన
తమటాల యెద్దులు దండెదాసర్లు
తిరుమలనాథ: యిలు తీర్థంబు మీకు
అరిగెద మనుచు మరియాదగా కొంత
ఆపద మ్రొక్కులు అట మ్రొక్కువారు,

కీలు వదలిన దొమ్మ క్రియఁదోడ బాలు
పోల్నేడు తండ్రిపై పొరలంగ సాగెఁ:
"సంపంగి నూనె శిరసంటి సీకాయ
ఇంపు జలకములాడు విభవ మెటు
బోయెఁ:
శక్తి నేటికి దొలుగ శౌర్య సంపన్ను
రక్తమున జలకంబు వ్రాసినా
బ్రహ్మఁ:
బంగారు దుప్పట్లు పైనిండ గప్పు
శృంగారమగు మేటి స్రుక్కితివె
తండ్రిఁ:
వొప్పయిన బాణాలు వడి గాడి పారి
తప్పక బల్లికురువ తావాయె నీకుఁ:
కురువేరు పువ్వులు కొమరప్ప మిగుల
పరిమళించెటి మొల్ల పరగ జాజులును
ముడిచెడి నీ శిరము ముణిగె రక్తానఁ:
మెడనూలు కంఠసరి మేలైన మణులు
ధరియించు నీ రొమ్ము తాకెనా పోట్లుఁ:
విరిగినా దేహంబుఁ వొరిగితివె తండ్రిఁ:
పుత్తడి బంగారు బోలు నీ నొసలు
నెత్తురు చిందినది నేడు నా తండ్రిఁ:
మొత్తము నీ చేతి మొనయ ఫిరంగి
కత్తి రెండు మూడు కణికలై యుండె.
పందుముల మా యన్న
పల్లికొండయకు
కందువతో నను వప్పగించె
మా తండ్రి.
కస్తూరి శ్రీచూర్ణ కర్పూర సాదు
హస్తాన గాయముల్ అమరెనా తండ్రిఁ:
పుష్పముల చేకులు భూచక్ర గొడుగు
తెప్పలుగ రక్తాన తేలెనా తండ్రిఁ:
ప్రమదము అపరంజి పల్లంపు తేజి
కొమరొప్ప నీ చెంత కూలెనా తండ్రిఁ:
నను పూరడింతు వెన్నాళ్ళు వో
తండ్రిఁ:
కను యెత్తి చూచవు కనికరము లేదఁ:
సవరించు నీ రొమ్ము జముదాళి పోట్లు,
నవుమొఖము యెటు బోయె నాతండ్రి
నీకుఁ:
మానసము నామీది మరు లెందు
బోయెఁ:
తానెంత వగచిన దయ లేదు నీకుఁ:
వొరుసతో పూరకే వున్నావు తండ్రిఁ:
పరివారమా యెంత భ్రమ లేదు
నీకుఁ:
మంచి శరములు వేసి మామీది ప్రేమ
త్రుంచెనా విధి నిన్ను దురములో
తండ్రిఁ:
చక్కని దేహంబు సరిదొలిగి నెరులు
చిక్కుబడి యున్నవి శిరమున
తండ్రిఁ:
పచ్చల కడియాలు పచ్చి రక్తమున
గ్రుచ్చి నట్లున్నవి గొరక వాటులకు;
మెత్తని పాన్పుపై మెలిగేటి మేను
కత్తులు పాన్పుగా కలిగెను తండ్రిఁ:"
దొరకొని శోకించ దుఃఖంబుచేత
పరగంగ పోల్నేడు పడి మూర్ఛ
నొందె.

# పోల్నేని పల్లికొండ ఉదార్చుట

అక్కరతో పల్లికొండ అతని
పిఱిఁచి
మక్కువతో గూర్చించి మనసు
జెడకుండ
తప్పించ నతనికి తండ్రిపై మరులు
చెప్పెను బహులోక చరిత లన్నియును:
"గాయముల్ యెదురొమ్ము గాడితే
గాని
సాయుజ్య పదమొట స్వర్గంబు గనుట
అది గాక రంభాది అనుభవం బగుచు'
ఇది పురాణములందు వినగ జెప్పుదురు;
ఎన్నాళ్ళు తల్లిదండ్రు లెవ్వరికైన
వున్నార. పోల్నేడ వుర్వి లోపలను?
గట్టును కులగిరుల్ కదలక యుండు
చెట్లును పక్షులు చెలగు మృగములును
పుట్టిన వస్తువుల్ భూమిలో నిలక
గిట్టుటో, మీ తండ్రి కీర్తి నిలిపించె;
జనులకు నూరేండ్లు జయ ప్రమాణంబు
అనుట శాస్త్రములందు అంటజెప్పుదురు,
అన్ని దినములు బ్రతుకుటా ఫలంబేమి?
కన్నతండ్రికి నీకు కారణము లేదు
చింతచే పడనేల? శివుని అననేల?
అంత దుఃఖము వద్దు అటు
మానవన్న!
వినవోయి మీ తండ్రి యుద్ధంబు జూడ
మును దేవతా యుద్ధమునకు దీటౌను,
వలనొప్ప భువిలోన వొక తెర బట్టి
నలరుచు బొమ్మల నాట్య మాడించి
అవి చోద్యపరుపించి అఖిల మనుపించి
జవదప్పి బొమ్మల సరగ కీళ్ళూడి
వొరిగిన బొమ్మలు వుర్విలో జనులు.
మారినేని సుపుత్ర! మహనీయ గాత్ర
చేకొను నా మాట శౌర్యప్రతాప!
ఏ కార్యమైన నీ వెరుగనివి లేవు,
మీకు తండ్రియు లేడు, మీ తల్లి లేదు,
శోకింప పనిలేదు, శోకంబు మాను."
చాల దుఃఖము లార్పి సరసు
లందరును
పోలినేని కటుల బుద్ధి పోషించి
పల్లికొండ పెద్దలు బల్లికురువందు
కల్లంద్లు మార్నేని ఘనత తోడుతను
పల్లకిలో నుంచి పల్లికొండయ్య!
వల్లవుల సిగిదేవి వనిత కొమరమ్మ
మసిలినాయుని జూచి మగువ
లందరును,
పసిబాలుడగు అన్నెపాకును జ చి
పల్లవులు తిరుమందు లొరుసుతో జూచి
పల్లికొండ మాతంగ బలులను జూచి

"పీరు మన తోటట్టు యున్నంటు చేసు అమరులు మెచ్చగా అన్నెపాకు నా
కారణ ముండె నా కల్లిలో జెల్ల తమ్ము
పెరపరిక ముంచక యే వస్తు వైర దనుచు భేదము లేక అనుకొందు
అరలేక నడిపింతు అమరులు మెచ్చ మెప్పుడు
ఆన్నపానాదులు అనుభవంబేరె ఘనులు మా పెద్దలు కార్యసంగడిన
పన్నెగ కులగోత్ర మేర్పడెగాక సరసను పోట్లాడి సాహసము జూపి
ముందు మా తండ్రికి ముత్తాతలకును వొరుస దప్పక చెల్లి వార్త కెక్కితిరి"
పందుముల చారికి బావలు మీరు ఆని పల్లికొండ యిట్లాంచోక పగ
మసిలినాయుడ మేనమామపు తనకు మనుజేశు బతమ మండలేశ్వరుడు
పనియించు బోడావులవారు వివరింప మారన్న సరసన మాతంగ వొరులు
తము రన్నదమ్ములము తాతముత్తరము దారిగ నడిపించె తమ విడిదికడకు
బల్లికుర్వను జేరె బంధువుల్ దాము

## యుద్ధభూమి వర్ణన

కల్లికి మృగములు కలయ నేతెంచె చిక్కని రక్తంబు చెదురు కండలును
చేరెను చిరుతపులి చెలికె తోడేండ్లు ఎక్కడ జూచిన ఎనసి నట్లుండు
పారెను భేతాళ పతులు విస్తీర్ణ జర్జరితంబుగ శవముల శిరము
వంతులు గ్రద్దలు బవర మధ్యమున ఖర్జూర మధురమై కలసి భక్షించు
రంతులు జేసెను రణపీథియందు తావులు గైకొని తవిలి భూతములు
కొల్ల గలిగెనంచు కొరివి భూతములు గావులు గాబట్టి కారాడసాగె
త్రుళ్ళుచు నేతెంచె దురము లోపలికి కొవ్వుదబ్బలు గుండె కొలదిగా మెసవి
నక్కలు తోడేండ్లు నడికల్లు జొచ్చి నవ్వుచు భూతముల్ నాట్యంబులాడు
త్రొక్కుచు శవముల దొరకొని మెసగి పరుపైన రక్తమున పడి యీదులాడె
భూతముల్ చెలరేగి పుణుకుల మెదడు కొరివి భూతములెల్ల కూత లిడుచుండె
మేతగా భక్షించి మీసముల్ దీసి కాకులు ఆదాత కంఠమూరగంబు

మూకలై కల్లిలో పుసిరి భక్షించె
మీరిన సంపదల్ మిగుల గోపకులు
చేరిరి బల్లికుర్వు క్షేత్రంబునందు.
రణమందు పోరి నిరయమైనవారి
పణతుల బిలుపించి పల్లికొండయ్య
సాగుమాన మటంచు సఖియ లందరికి
వేగంబె సెలవిచ్చె వేడ్కతో నపుడు
బాలల రప్పించి బలువు గాయాలు
మేలిమిగ భద్రించి మేరగా నుంచి

## మార్నేని మారమ్మ సాగుమానము

అంతట మార్నేని అతివ మారమ్మ
కాంత శిరోమణి కనకంపు ప్రతిమ
తరళాక్షి వేంచేసి తన విభుని జూచి
చరణములపై వ్రాలి చిరునవ్వు నవ్వి
పురుషునికి తా మ్రొక్కి భూమి గొను
క్రొనెను
ఇరుగడ బంధువుల్ యిష్టమై కొలువ
వుప్పర్ల బిలుపించి వొప్పగానపుడు
కర్పూర వీడ్యముల్ కట్నాలు యిచ్చి
గుండంబు త్రవ్వించె గురువు
పలికొండ
అండన మాతంగ అతివ సమాధి
పరగ బోడాలన్నెపాకుల సతికి
సరగున త్రవ్విరి సరస గుండంబు
చందనపు తరువులు చాల వేయించి
పొందించి రప్పుడు పొసగ గుండములు
తెగువతో నేతెంచె తెరవ నవ్వుచును
అగ్నికి మారమ్మ ఆయత్తపడెను
కీలు కడియంబులు కీలు కంకణాలు
చాల చొక్కము బన్నసరములు మెడను
ముత్యముల కమ్ములు ముంగా
మురములు
హత్తుకొని రత్నాల హారములు నేసి
బవిరెలు రత్నాలు పమ్ముకమ్ములును
సవరించె సొమ్ములు సఖియ మారమ్మ
ముత్తైదు లైనట్టి ముదితలు అపుడు
వుత్తమాంగనలైన వొనర బాంధవులు
ఆగరు కుంకుమ గంధ మైదువుల్
జల్ల
మగువలు వీడ్యముల్ మడిచి యందింప
గుభగుభ వాద్యముల్ గుభులుగ
మ్రోయ
సొబగుగా పసుపుచేలము ధరియించి

గరిమ పుత్రుని తురంగమువైన తనయు డున్నాడని తన బంధువులకు
నెక్కి- గొనకొన పందుముల గురువుతో
తిరమందు లేచేసి దీవనలంది దెల్పి
అందరి మంచిర మన్నంబు గుడిచి దంత మొప్పగ బెట్టి ధర్మసభ కెళ్లి
పందుముల రఘుపతి పదములకు గుంపంబున ధుమికె గురువు సెలంది
మ్రొక్కి- పకపక నవ్వుచు పలికె ముమ్మారు
తరువాత వేంచేసి తమకంబు మీర్కి- ప్రకటమౌ విధుగూడి పరమపద
గరిమ వైభవంబు కన్నుల జూచి మరిగె.
కవి గాయకుల కర్థిగణముల కెల్ల దాయాది బలగము తమ యింటివారు
దివ్యాంబరంబులు తెరగొప్ప నిచ్చి హాయని దుఃఖించి రాగుబ్బుగాను
చెలగి కాంతల గూడి చేటల నోమి పొలపొల దొక్కుచు పొలతు లందరును
బలువైన సొమ్ములు బ్రాహ్మణుల కిచ్చి తలపట్లు బట్టుక ధైర్యపాటిరి
ఆభరణములు అన్నియు దీసి పాలవారిధిభవు పల్లికొండయ్య
కాబట్టి ధర్మంబు కాంతల కిచ్చి పోలినేయుని చెట్ట పొసగంగ బట్టి
పన్నగ శయనుని భక్తితో దలచి కలబంధువులు తాను కన్నీరు దుడిచి
పుణ్యపు నీరాడి పొలతి మారమ్మ జలధిలో స్నానంబు చేయించి తోటి
సొంపుతో సభ యెల్ల జూచుచుండగను మరియాదతో వచ్చె మగువలు దాను
చంపుడు కట్టెక్కి- సఖియ తా నపుడు

## మసిలినీని మారమ్మ, బోడావుల అన్నమ్మ తమ పుత్రులను సిరిదేవి కొమరక్కలకు అప్పగించుట

కాంత చిచ్చురికిన ఘడియ లోపలను
మాతంగ యింతులు మరి పైనమైరి
తమ పురుషులకు పొర్లు దండముల్ బెట్టి
అమరంగ ముస్తీదులైరి ఐదువులు
కడియముల్ ముంజేతి కంకణం బులును
నడుము వడ్డాణముల్ నడిగుండ్ల పేర్లు
బవిరెలు కమ్మలు బళువు పులిగోర్లు
నవురైన ముక్కరల్ నానుగ్రో వులును
పతకముల్ మెదనూళ్ల భటువుంగ రములు
ముదమ్ముతో గజ్జెలు మువ్వలందెలును
పసుపుచీరెలు జాతిపట్టు రవికలును
మసిలి నాయని తరుణి మారమ్మ జోడు
బోడావు లన్నమ్మ పొలతి పుణ్యాం గన

కొడుకుల చంక గైకొనియు నేతెంచి
కాటుక కన్నుల కలికి మారమ్మ
బోటి తిరుమణి పెట్టె పొలతి అన్నమ్మ
వంతు కెక్కినయట్టి వరసుతుల దెచ్చి
యింతు లిద్దరు వొచ్చి వినయంబు తోడ
కొమరొప్ప సిరిదేవి కులగురువున్న
తమకంబు చెంతను తనయుల నిల్పి
"యుద్ధరంగము చెల్లు ఇద్దరి కుమాళ్ళ
వొద్దిక నిచ్చెదము వొప్పుకోరమ్మ
మసలినేని కుమారు మరి బీరినేని
శిశువు బెంచగదమ్మ సిరిదేవి నీవు
సంగట బోడావుల చెన్నమనేని
అంగన కొమరమ్మ అంచుకోవమ్మ
శృంగారముగ మమ్ము చూచు యాదవులు

పొంగుచు బాలల పుచ్చుకోరమ్మ
స్తన్యపానము గల సఖియలు ఎవరో
చిన్నబాలల అంది చేరదీయరమ్మ
సత్యవంతులు మీరు సఖియ సిరిదేవి
నిత్యము మా సుతు సీక్షించరమ్మ
మా యమ్మ సిరిదేవి మా
కుమారకుల
న్యాయంబుతో ఎవరంది పెంచెదరు"
అని యిట్లు మారమ్మ అన్నమ్మ
సుతుల
కనుగొని హా యని కన్నీరు నించి:
"కడతేర్చి మిమ్ముల ఘనులను జేసి
నడుపు వారెవ్వరో నా యన్నలార!
ఆవుల వల్లమ్మ అతి పుణ్యశాలి
కావలసి మీ తండ్రిగార్లను బెంచె
ఇందు మిమ్మెవ్వరు ఈడేర్చి పెంచి
అందముగ రమ్ము పొమ్మను వారు
యెవరు?
తల్లిదండ్రు లుండవలె తనయుల
బెంచ
ఎలమితో మరియొకరు ఏల పెంచెదరు:
మమ్ముల గన్నట్టి మా తండ్రులారా!
బ్రహ్మ యిటువలె చిన్న ప్రాయమున
వ్రాసె
కొమరుల గంటిమి కోటికి పడగ
అమరంగ ఎత్తుదామని వుంటిమన్న
చతుల వెంబడి మేము పైనమై పోవ
మతి యుండి యీ గతి మిము
సాకుచెవరు?
పిన్న ప్రాయంబున బీరన్న నిన్ను
కన్నుల జూడను కారణము లేదు
చెన్నయ్య మిము బెంచి చెలగి ముద్దాడ
పన్నుగ మాకేల ప్రాప్తి లేదాయె
వారివారల చిన్నవారి లోపలను
పేర్వేర మిమ్ముల పిలుచు వారెవరు?
చెన్నయ్య బీరన్న చేపట్టి మిమ్ము
తిన్నగ చెయిబట్టి తీనువారెవరు?
తండ్రులు లేకుండ దైవంబు మీకు
అండ దప్పించె శివు డన్నయ్యలార!
ఘనులార! మీ తండ్రిగారి కైవడిని
ఎనయ లోకములందు విఖ్యాతి జెంది
ఈశ్వరు కృపచేత ఈడేరి పెరిగి
శాశ్వత కీర్తిచే చెలువగ మీరు
ప్రఖ్యాతి గలిపించి పగతుల ద్రుంచి
విఖ్యాతి జెందుడు విక్రములార!
వల్లపు వారింటి వాహిని నిల్పు
చల్లని హరుని ప్రసాద సేవితుడు
వర పెద్దిరాజేశు వనిత గర్భమున
ధర కీర్తివంతు డుద్భవమయి రిపుల
కల్లి నణచుట కొరకు ఘన
పరాక్రముడు
కల్యాణ పట్నమున గలిగి యున్నాడు

రక్షించు మిమ్ముల రాజతడుగాగ
దక్షతు లెవరు ఇందరిలోన లేరు
ఈరేడు జగముల యెన్నికగాను
బీరన్న మీ తండ్రిపేరు చెల్లించు
తోడుగా చెన్నయ్య ధారల సన్నిధిని
బోడావుల వారిలు పోకుండ నిల్పు
ధరను మీ తండ్రులు దాటిపోవగను
ఉర్విలో తమరుండ నుచితంబు గాదు
పరమ పతివ్రత పద్మినులార?
బీరన్న చెన్నయను పెంచుకోరమ్మ!
పాలకాయ గోత్ర భామినులార!
బాలల బెంచి చేపట్టరో యమ్మ!
వరలేని సురియలు వాడని బంట్లు
విరుగు తలకుట లేని విక్రమోన్నతులు
వీరభద్రుం డితడు వేడ్క నా సుతుడు
బీరనాయుని మీరు పెంచరో యమ్మ
కంజముఖులార! విక్రముడు
చెన్నయ్య
అంజనీసుతు రూపు యని పెంచరమ్మ
గోపిక మణులార! కోమలులార!
ఆపద గడుపుడ అయిదువలార!
అతివ శిరోమణి అమ్మ సిరిదేవి!
మతిమంతురాల వో మగువ కొమరమ్మ
తనయుల బెంచుడి తమకు
సెలవియుడి''
అనగ సిరిదేవి కొమరమ్మ యిట్టనిరి:

"చక్కని మారమ్మ! సఖి శిరోమణివి
అక్కరో మా యమ్మ అన్నమ్మ!
వినుడ
మేలంద కైలాస మేగెడువారు
బాలులపై నింత భ్రాంతులు వీల?
యాపదల్ గోసంగు లే కాలమైన
పాదుగ దాయాగి బంధులై నారు
తరతరంబుల నుంచి తమ వంశమందు
ఇరవొంద మిము బెంచి యీడేర్చినారు
పెంచినందుకు తమకు పేరు దెప్పించి
వంచన లేకుండ వొరిగినారమ్మ
యీపట్ల మిమ్ముల విడనాడితేను
కాపట్టి మము హరుడు కడతేర్చగలడ?
కారమ్మ మీ సుతులు, కాంత మారమ్మ
నారిమణి మా సుతులు, సన్నింట
దాది,
మాటలు నేర్పుట మరి ఒక దాది,
పట్టెమంచము వంచి పరపులు బరచి
నెట్టిన సుఖియింప నెరి ఒక దాది,
పిన్నప్రాయము గడిపి పెద్దవారైతె
చెన్నొంద చదు వభ్యసించ సాధనలు
నేర్పించి తేజీల నెక్కి యాడింతు,
తీర్పురులను జేసి తివిరి పెండ్లిండ్లు
కావింతు నా సుతుల గారవంబులను,
పావనము జేయింతు పద్మాక్షులార:
సమ్మతి నా మాట చక్కగా మీరు

నమ్ము మారమ్మ: వో అన్నమ్మ
మమ్మ"
అనుచు సిరిదేవి బీరన్నను తనకు
పనిత తెమ్మని చాచె వనర
హ స్తములు
నవ్వుచు మారమ్మ నాతి కందించి

అవ్వల నేతెంచె అగ్ని కెదురుగను;
నన్నమ్ము నట జూచి నాతి కొమరమ్మ
'చెన్నయ్య' నిమ్ము 'నా చేతికి' ననెను
కలకల నవ్వుచు కాంత అన్నమ్మ
కలకంఠి కొమరగిరి కందించె నపుడు

## మాతంగ కాంతల సాగుమానము

బాలల నందించి పణతు లిద్దరును
మేలిమి చేటల నోములు నోమి
పుణ్యపు నీరాడి పోలెముల్ దీసి
పుణ్యాంగనలైన భూసుర స్త్రీల
కిచ్చిరి దానముల్ యావలావలను
సొచ్చెను మారమ్మ సొరిది సమాధి
పురుషుని తన కుడిభుజము సందిళ్ల
పరగంగ తానిల్పి పణతి మారమ్మ
తరుణి అందరి బిల్చి దండమర్పించి
సరగున చిచ్చురికె సఖియ మారమ్మ
మంచెపై నటు యెక్కి మగువ
అన్నమ్మ
అంచితంబుగ నిలచి అగ్నికి మ్రొక్కి
దండమని సభకు నంతటను
గుండంబు
నిండు వేడుక జొచ్చె నెలత
అన్నమ్మ

పూబోణు లిద్దరు పురుషుల గూడి
వైభవంబున చనిరి వైకుంఠమునకు
అనువంద యాదవ అంగన లెల్ల
చనిరి బాలల గొంచు సదనంబులకును
మరునాడు వీతెంచి మరియాదలెల్ల
మరియు గుండంబు సమాధి శోధించి
అందు గల్గిన మేలు అనవాల్ జూచి
కందువ తోడ పైకప్పిరి మన్ను
సారమగు తమరున్న సదనంబు కరిగి
బీరన్న చెన్నయ్య పేరుబలంబు
అడిగిన విప్రు లిట్లని పల్కిరపుడు
"కడువేగ వినుడి భీకరశాలురీరు;
ఈ ధర యాదవుల యుద్ధరంగనులు
సాధించ గలిగిన సాహసులు వీరు;
శివరూపు బీకన్న, చెన్నయ్య విష్ణు,
నవనీతులై పుట్టినారు వీరిందు,
కారణము తల్లిదండ్రి కన్నట్టివారు

వీరి ముచ్చట చూడ విభవంబు లేదు.
తగ వీరికిని మీకు దైవంబు ఇటుల
తగవు దప్పక చేసె ధనరుణంబులకు
మీరు పెంచుడ వీర్ని మిగుల సంపదలు
పేరు బలంబుతో పెరుగుచున్నారు
పెంచుడీ బాలల పెంపుతో మీరు
మించును ప్రఖ్యాతి మీ వంశమందు"
వప్పిరి యా విప్రవరుల వాక్యములు
చొప్పున వీనాళ్ల సూతకము దీర్చి
పంచభక్ష్యాజ్యముల్ బంధువర్గముకు
కొంచక నర్పించి కోలాహలముగ
భూసురార్పితముగ పుణ్యముల్ కలుగ
చేసిరి షోడశ చెలగు దానములు
భోరున కల్లందుల పోలినేయుండు
ధారుణిపై చొర్లి తల్లిని దలచి
కొలుకుల కన్నీళ్ళు గోళ్ళ జిమ్ముచును
పలవించి పలవించి బంధువుల జూచి
"నను బెంచి ముద్దాడి నయము
గావించు
నెన రెటు బోయెను నెలత మారమ్మ?
చక్కని నీ మేను సమిసె నేడిందు
చెక్కిల పాలాయె చెల్లంబో తల్లి!
పగడంపు పలువరుస బాగైన మోవి,
నిగుడు మంటలలోన నిమిటెనా తల్లి?
తుమ్మెద రెక్కవలె తూలెడు కురులు
అమ్మయ్య మంటపాలాయెనా యిందు?
శిస్తున మెడగుండ్ల చేరులు దెగియు
హస్త కంకణములు అగ్నిపాలాయె!
తల్లిదండ్రులు తనకు దరిదాపులేక
బల్లికుర్వు పట్టణము పాలైతి రిచట
పొలుపొంద ఎలమంచి పోవుచున్నాము
తెలియజెప్పుడ బుద్ధి తెరవ మారమ్మ"
అని యిట్లు పోల్చేడు అడలుచుండంగ
అనువంద సిరిదేవి అతివ కొమరమ్మ
దుఃఖించి మది కొంత దృఢముగా జేసి
అక్కున పోల్చేని అలమి లాలించి
తోడుకు నిరుమేర తోయజాక్షులును
చేడుక తామున్న విడిదికి జనిరి
కలబంధువులు తాము కల
వంటకములు
నలరు పంక్తి భుజించి నంటు బాపించి

## యాదవులు తిరిగి యలమంచికి ప్రయాణము సాగించుట

అనువంద సంపదల్ అచ్చోటు తర్లి ఎన్నగల కంపటిల్ వెలదు లందరును
ఎనుముల మందకు మగంబె జనిరి సాపం క్తి సాగించి సకల వస్తువులు
అమితమౌ దాసళ్ళ కన్న మొడ్డించి వైపు అరువది పిండివంటలు మరియు
ప్రమదముతొ మసిలమ్మ పేరు కూరగాయలు తమరు గోరినటువంటి
జెప్పించి పేరిన నెయ్యి సొంపలరిన చారు
మార్నేనిపేర బ్రాహ్మలకు దానములు షడ్రసాన్నంబులు సాపం క్తిలోను
పౌర్ణమి దినమందు పదివేల కిచ్చి వడ్డింప తృప్తిగా వనర భుజించి
వస్త్రదానంబులు వైష్ణవుల కిచ్చి ముద్దుగ పోట్లాడి మొననిల్పినట్టి
పశువుల దానముల్ పరగ నర్పించి ఎద్దులకు వైకుంఠ మేర్పాటుజేసి
పాటలగంధులు బాలరాజులుసు మన్నీల మార్నేని మసిలినాయినికి
కోటిలింగముల గ్రక్కున జూచి అన్నెపాకు గోసంగు లతిబలాఢ్యులకు
పొగడి కోటిలింగములందు కోరి కైలాస
కువలయాక్షు లన్నమిడి కొల్పి బాట సాగించెను పల్లికొండయ్య
వడియలకు తర్లించె నెలమంచిదారి సంపదలు
శివరాత్రి జాగరము చేసి రారేయి వుర్లించ మందలావుల కంపటంబు
పదివేల దివ్యలు పరమేశ్వరునకు ఆవేళ నాదెండ్ల యను పురము జేరి,
కొదువ లేకుండ మక్కువ సమర్పించి గోవర్ధనుని పల్లికొండ తా వేడి
అందు పందుముల శ్రీహరి పల్లికొండ "పక్షివాహనః రామః బలభద్ర రామః
నందివాహనుని ఆనందమున గొలిచి మచ్చ కూర్మావతార మాపాలి స్వామిః
భూసురుల కర్పించి భూరి దానము ప్రేల కొండెత్తిన వెన్నుడ వీవు
దాసులకు వస్త్ర గోదానముల నొస తాల్మితో బలిని భూదాన మడిగితివి
పిన్నరాజులు తాను ప్రియ చక్రధరః మధురకు చెలగి అలనాడు
బంధువరు అక్రూరు వెంబడి అరిగి చాణూర

మల్ల ముష్టికులతో మహిమీద బోరి
పల్లడవైచు బలభద్రాచతారఁ''
కానుక లర్పించి కదలి మరునాడు
ధేనువుల తర్పించి తెరవలు దాము
వాకు వాగెపురము వల్లూరు దాటి
కాకుమానూరు నిల్కడ జేసె గురువు.
ముంగల సడుపించ మొనసి సంపదలు
మంగళగిరికి జేరె మరునాడు వొచ్చి
నరసింహులను జూచి అతిభక్తితోడ
కరములు ముకుళించి ఘనతతో వేడె
"నారాయణఁ మురాంతకఁ
సంచకుమారఁ
శ్రీరామఁ జలజాక్షఁ శ్రీరమానాథఁ
గజరాజ వరద సుకౌసల్య పుత్రఁ
విజయంబుతో శరణు విలువిద్య రామఁ
శుభమస్తు నీకు భాస్కర వంశతిలక
అభయ మియ్యవె నాకు అక్రూర
వరదఁ''
అనుచు ప్రార్థన జేసె ఆ పల్లికొండ
వనర భూపుత్రిని వనజ దళాక్షి
సీతాంబికను జూచి సిరిదేవి పొగడి
నాతులు కృష్ణస్నానము జేసి రచట
అంబను ప్రార్థించె నా పల్లికొండఁ
''శాంభవిఁ పదివేల శరణమ్మ నీకుఁ
లంకలోపల బుట్టి లక్షణంబుగను
శ్లోకముగ దశముఖుని పోరి గెల్చితివి
శ్రీరఘు శక్తివి సీత మా యమ్మఁ
కోరి వేడెద తమకు కోర్కె లీడేర్చు
చేసెద నీసేవ జనకుని పుత్రిఁ
దాసుడ నేను నీ దయ వుంచవమ్మఁ''
సీతాంబికను వేడి చెలగ మరునాడు
ఖ్యాతియౌ సంపదల్ కదిలె బెజవాడ
మల్లప్పకును ప్రణమిల్లి యాదవులు
పల్లికొండయ అతి భక్తితో వేడి
"భల్లాణు భూపతి పణతిని అడిగి
కొల్లగా కైలాస కొండ యిచ్చితివి,
శరణార్థి శరణార్థి శరణు మల్లేశ
కరుణించి మమ్ముల కరకంత యీశ"
అనుచు ప్రార్థనజేసి అచ్చోటు కదలి
ఘనమైన బాలల కన్న సిరిదేవి
బెజవాడయు తర్లె భేరి వేయించి
సుజనులందరు వినుచు శ్రీరాముకథలు
ఏలూరు నిలచిరి యదుకులోత్తములు
జాలానాథుని సేవించి పొగడి
తేజమౌ యేలూరు తర్లె మరునాడు
రాజమహేంద్రము రఘుపతి నిలచి
పణతులు యాదవుల్ పల్లికొండయ్య
పుణుకకంచమువాని పూజించి మ్రొక్కి
గౌతమీ స్నానంబు ఘనతతో జేసి
బహు దానములు జేసి బ్రాహ్మలందరికి
మార్కండ రాయుని మరి వేడిరంత

''మార్కండ యీశ్వర : మరి
సోమశేఖర :
అష్టమూర్తివి నీవు: ఆది రుద్రుడవు:
దృష్టముగ ముక్కన్ను త్రిపుర
సంహారి:''
యంచు నంతట వేడి యెలమి
సంపదలు
అంచితంబుగ తర్లె ఆ మరునాడు
పాటలగంధులు పరమేశ మేగి
కోటి లింగాలను కొనియాడె గురువు
''కప్పిన పులితోలు గండపెండెంబు
అప్పు శిరమున నిల్పు అమరేశ
శరణు :''
రాములు తా ద్రాక్షారామము జేరి
భీమలింగము జూచి ప్రియముతో నాడి,
''కందర్ప సంహార: కామపాలుండ :
నందివాహన: శరణు అఖిల లోకేశ :
బిరుదైన శూలంబు భీమలింగేశ :
నరమాంస మడిగిన నాగ లింగేశ: '
మట్టుతో పూజించి మదనారి గొలిచి
నట్టువ భోగాల నాతుల కెల్ల
పట్టు చేలంబులు బంగారుమాళ్ళు
దిట్టముగ యిప్పించి తివిరి మరునాడు
పిట్టపురంబున ప్రియముతో నిల్చి
అట్టహాసము సూకలాంబను వేడి
''భ్రమరాంబికవు : లోక పావన
మూర్తి :
అమరుల గన్నట్టి అమిత గీర్వాణి :
అమ్మ నీ మేను సాహస మోహనంబు :
సొమ్ము గావించెను సోమరవినేత్రు''
సీతాంబికను వేడి చెలగి మరునాడు
జాతర చేయించి చయ్యన వెడలి
సింహాద్రి పోట్లూర చేరి రందరును
సింహాద్రి అప్పని చెలగి ప్రార్థించి
''పరమాత్మ: పాండవుల పక్ష మురారి:
ఉరమున శ్రీలక్ష్మి నుంచిన భోజ:
ఖగము నెక్కిన రౌత : గజరాజవరద:
సకలవిద్య ప్రవీణ: సఖుల నెరజాణ:
కృష్ణమాచార్యులకు కీర్తి బుట్టించి
దృష్టముగ నీ రూపు తెలిపిన దేవ :
పటుతరంబుగ మమ్ము పాలింపు''
మనుచు
అటువేగమున తర్లె ఆ మరునాడు
శ్రీకాకుళము జేరె చెలగు సంపదలు
శ్రీకాకుళము నున్న శ్రీకాంతు వేడి
''మాధవ: గోవింద: మందరోద్ధార:
నాదవినోద: హరి: నారాయణుండ:
పతివ్రతలగు త్రిపుర భామల మనము
కాతకక చెరిచిన కోదండరామ:
కరుణ దేవకిదేవి గర్భమున బుట్టి
తరుణి యశోదకు తనయుడైనావు:''
ఇంపుగా ప్రార్థించి యింతలు గదలి
పంపాద్రి చేరిరి పణతులు దాము

## - : పల్లికొండాదులు పంపాద్రిని చేరి యలమంచిలోని చల్ల వారికడకు దూతను పంపుట : -

బసవదేవుని జూచి పల్లికొండయ్య
వెస నేరములు చాల నెంచె నావేళ
"నమ్మితి బసవన్న! నాడు నీపట్ల
మమ్ము కృపజూడకీ మరియాద జేసి
కాపాడవై తివి కడకంట జూచి
పాపకర్ముండవో బసవన్న నీవు!
అన్ని నోములు వక్కటన లేక నీవు
పన్నుగ మమ్ము నెడబాపితి విందు
మొదట మిము నమ్మితిమి
మోసపోయితిమి
కదలి పోయితిమిడిచి కాణాచు లెల్ల
మామ లందరిని రణమందు పేరార్చి
మేము వేంచేసితిమి మీరున్నకడకు
తిలకించు మికనైన దేవతామూర్తి!
యెలమంచి పట్టణము కేగుచున్నాము
కృపయుంచు" మని మ్రొక్కి కూర్మి
చుట్టాలు
నిపుణత్వమున గదలి నెలత
లందరును
మార్గస్థులై యొక్క మాటున నిలిచి
శీఘ్రమున రప్పించి చారులతోడ
పల్లికొండిటు బల్కె "పనిబడి మీరు

చల్లభూపతి సుతుల్ సాహసోత్తములు
ఎలమంచి పట్టణము ఏలుచున్నారు
నిలువక మీరేగి నృపవరులతోడ
అన్నలు తమ్ములు అందరునున్న
పిన్నయకు దెల్పుడి ప్రియవాక్య
మొకటి
ఆవుల పోలాజు హతమైన వార్త
మా వంశ తిరుచుందుల మల్లు చెల్లినది
చెరుకూరు యుద్ధమున చెల్లినందరిని
తరుచైన గాయముల్ తనకు నాటినది
అందరిని శివపురికి అంపించి నేను
పొందైన అర్థపీడు పురము జేరినది
పణతుల బాలల బంధువర్గమును
క్షణమాత్రమున లేచి సాగించి బాట
పైనమై యెనిమిది పదియు గడిచినది
వైనమున బల్లికురువను జేరు వార్త
అచ్చట గలిగిన అనిమొన వార్త
యిచ్చట బాలలు విడిబడి ఘోర
బత్తుడు అయితన్న పరగ ముప్పున్న
పుత్తన ముద్దన్న పోలినేయుండు
నాచకూళ్ళనాయుడు నర్భకులెల్ల
చేసిన అనిపేరు జెప్పి తమ బిరుదు

చదివించి భూపతుల జంపిన వార్త
కదన భీకరశక్తి కల్లందులవారు
మారినేయుండును మడిసిన వార్త
పేరుగల మాతంగబిరుదు మసిలన్న
గతమైరి యిరువురి కాంతలు అండ
పతుల వెంబడి చిచ్చుబడిరని దెల్పు
బాలరాజుల కెల్ల పైనిండి పోట్లు
ఈలాగు నడిచిన దిదిగాక ఒకటి
పందుముల మీదాప పణతి సిరెదేవి
యిందుముఖి కొమరమ్మ యింతు
లందరును
ఆర్థముతోడుక ఆలమందలతొ
గొబ్బున వచ్చి" రని లకోటలు వాసి
యింపైన యెలమంచి నేలు
పిన్నయకు
పంపించ పందుముల పల్లికొండయ్య
వారిమణి సిరిదేవి "నా కుమారులకు
కోరి దీవించెనని కొడుకుల కనుమి,"
అలివేణి కొమరగిరి "అల్లురందరకు
వలనొప్ప దీవెనల్ వాడితి ననుమి"
చెలగుచు యీరీతి చెప్పివారంత
సెలవిచ్చినంతనే శీఘ్రమె వారు
చల్లభూపతి పుత్రు సరసు లేగురును
మొల్లముగ కొలువుండి
ముచ్చటాడుచును
ఉన్న సమయంబున ఈవలావలను
మన్నె నాయకవరుల్ మరి
కొలువగాను
మొట్టిలతో సాము సేయింపుకొనుచు
దిట్టముగ పొట్టేలి తాకులాటలను
వకచెంత తేజీల హొయ్యారితోల
నొకచెంత పక్షుల నోటికాట్లాట
ప్రకటితంబుగ విప్రబల సమూహంబు
సకల పురాణాది శాస్త్రముల్ నాడువ
కైవారమొంది మాగధులు చేయంగ
దైవాంశ పుత్రు లుద్ధతి నున్నవేళ
చారులు నరుదెంచి చల్లపిన్నయ్య
చేరువ నిలుచుండి శరణార్థులనిరి
పందుముల రఘుపతి పంపిన లకోట
అందివ్వ చదివెను అన్నపిన్నయ్య

## :- చల్ల పిన్నమనీడు పోలురాజాదుల మరణమునకు దుఃఖించుట :-

తలయూచి దుఃఖించి తమ్ములందరికి
కల బంధువులకు నక్కడనున్న
సభకు
వినిపింప నాశ్చర్య విస్మితు లైరి
కనలికన్నుల నీళ్ళు కాల్వలైపార
చల్లపిన్నమ నేడు సభవంక జూచి
యెల్ల విధంబుల నెలుగెత్తి అడిలె
"వీను సహోదరులారా:విక్రములారా:
మన మెలమంచి నెమ్మది నేలుచుండ
తండ్రి చెల్లెనటంచు తనయులేగురును
పుండక యెలమంచి వొదలి పోనేల:
ఇంపుగాదని మమ్ము విడనాడి పోయి
పంపాద్రి యేలక పాళ్ళు బోనేల:
పోయిన నేగురొక భూములకు బోక
పాయదెరువుగ సీమపాలుగానేల:
అటుగాన నైన తమ అతివల గూడి
నిటలాక్షుడు దయచేసి యిచ్చిన
సుతుల
అతిగారవంబుల అనుదినంబులను
హితవుగా బెంచి పోషించుట లేక
యెక్కడెక్కడ వార్ని వెనక వేసుకొని మెచ్చు తమ భాగంబు మేలు
అక్కడక్కడ చెల్ల అజు డేలవాసె: పక్షపాతము లేక పంచి మాకి:
అదిగాక తమపాల అని గలుగువేళ
కదనమకు మము బిల్వ కలదియ్యలేక
పిలచిన తలచిన పినతండ్రి వారుల
కలసి తమ పాదముల కడ పేరువాడి
చేతుమో యుద్ధంబు చెల్లుదుమొ
యందు
ఖ్యాతిని పోలాజు కైవ్రాలి వెసుక
బాలుడు ఐతన్న బల్లికురువందు
కోలాహలము రిపుల కొట్టి చెండాడె
ఎంత విక్రమశాలి యెన్నంగ రిపుల
పంతంబు గల్గు భూపతుల నిర్జించి
దాపున యుద్ధంబు తమరు జేయంగ
ఈ పట్లనైన మము విన బిల్వగాదా:
ఇన్నిటికి మాభాగ్య మెంచుకోవచ్చినా:
అన్నయు తమ్ములు అమ్మ సిరిడేవి
కొమరగిరి మాయత్త క్రొదువ
మరుదులును
రమణియ్య మాబావ రఘుపతి
మొదలు
వచ్చినది పదివేలు వారి భూమ:కు

అక్షయంబుగ నేలుమనుడి తమ పాలు తల్లికి పదివేలు దండ మనరన్న :
తమకు లేదనుమాట ధర్మమా తమకు చల్లని మాయత్త సఖియ కొమరమ్మకు
విమలముగ సరిభాలు నేలుమను శరణార్థుని యేము శంక లేకుండ"
భూమి" అరలేక పిన్నయ్య అంపె చారులను.

అనుచు లేఖలు వ్రాసి అంపె పిన్నయ్య పంపగ నటువారు పైనమై వచ్చి
" పనిబడి మా బావ పల్లికొండయకు యింపలర రఘుపతికి నిచ్చి రా లేఖ.
జాగిలి పదివేలు చేసె ననరన్న : వివరింపగను చూచి విని తలచూచి
శ్రీగిరి వరపుత్రి సిరిదేవి కిపుడు కవగూడి సంపదలు కదలుమని పలికె

## పల్లికొండాదులు యలమంచిని సమీపించుట

సెలవిచ్చినంతనే సేన లన్నియును స్పష్టముగ పల్లన సవరించి కలిత
యలమంచిపురి బయిలు విడిదిగా నిల్వ మూహూర్త నక్షత్రమును విచారించి
మరుదులందరి బిలిచి మర్మముల్ విహితము నశ్వంబు వేడ్క నెక్కించి
దెల్పి తడయక సెలవిచ్చి దళముల తోడ
సరగున ఐతమ సాహసోత్తముని నడుపించ ఐత భూనాథ శేఖరుని
వప్పుగా శృంగారవంతుని జేసి వరుస బంధువు లిరువంకలయందు
చెప్పవలసిన బుద్ధి చెవిలోన నొసగి తురగము ల్లంఘించి ధుమికించు
దళముల మన్నెసరుదారు లందరిని కొనుచు
వైళమె అయితన్న వెంట నడుమనెను మల్లేశ వరపుత్రు మహిత చారిత్రు
బావల మరుదుల పటుసహోదరుల అల్లన బత్తినన్నశ్వంబు నెక్కి
వేవేగ అయితన్న వెంట నడుమనెను క్రమ్మిక నడిపించె కంభాణవంబు
రాయమన్నీల హేరాళముగ బిలచి ముమ్మన్న సిరిబాల మొగి
ఆయడ నయితన్న నంటి నడుమనెను హచుంబెక్కి
అక్షమంగళి యనెడి అశ్వంబు దెచ్చి

అన్న వెంబడి నడిచె అమిత
సాహసుడు
యన్నంగ మొనవీరు డమిత
విక్రముడు
తగు భావమరిది పు త్తమ రాజబలుడు
వొగి హయంబెక్కి కడు వొయ్యాళి
తోలి
కళ్లెంబు సళ్ళించి కమ్మి వుర్కించి
మళ్ళించి భావ సమానమున గదిలె
వాజిపై నెక్కి నేతివారి ముద్దన్న
రాజితంబుగ నడిచె రాజు దాపటను
పొంగి కల్లందుల పోలినేయుండు
ముంగల నడుపించె మొన ఘోటకంబు
తక్కిన బంధువుల్ తగిన తేజీల
ఎక్కి నడిచిరి రాజు ఇరుపార్శ్వ
ములను
కటపెట పెద్ద నగార మ్రోతలును
తొటిపిటలపై కల్లోలమైన నాద
పరపైన కొమ్ము తప్పెట్లు గిడుగిళ్ళు
పరగ ధక్కలు పెద్ద బాకలు నాద
తంబూర తాళ మృదంగ నాదములు
రంభాంశ వరసతుల్ రాగముల్ పాడ
ఆటలు పాటలు అంగరంగముల
దాటుగ అయితమ ధరపాలు ముందు
ప్రక్రమముతో వంది మాగధులు
నుతియింప

రమణీయ్య వింజామరంబులు వై ప
బ్రాహ్మ లాశీర్వాద పారాయణంబు
సౌమ్య శ్లోకార్థముల్ చదువుచు రాగ
ఆటమీద కులగురు వయితన్నతోడ
''ఇట చూడు అట వొద్దు ఈ
లక్షణములు'
తెల్పుచు దొరముందు తేటగా బయిలు
కొల్పుచు చిరుత కోల్కతార్లు బట్టి
పట్టుగ మరిదితో పల్కులాడుచును
చట్టముగ తను పాదచారియై నడువ
వెనువెంట సిరిదేవి వై భవంబలర
చనుదేర యలమంచి సామీప్యమందు
మనమార యున్న సమాధులు చూచి
మునుపు తమ తాతలు ముత్తాతవారి
స్థాపనము జేసిన స్థళము గోరీలు
గోప్యముగ చూపెను గోవిందమూ ర్తి
తిలకించి ఐతమ ధీరపుంగవుడు
వలనొప్ప అశ్వాన్ని వొయ్యన డిగ్గె
అందలాల్ వాహనము లందరు డిగ్గి
వందనము జేసిరి వైనవైనమున
వొలురాజు వేయించు వసంత
తటాకములు
బలభద్రు డయిత భూపాలునికి జూపె
వొలనొప్ప ఐతమ వసుధేశుడు జూచి:
''అలనాటివారు పుణ్యాత్ములు బావ!
తరి ముత్తరాజు మీ తాత గావలెను

కరకంఠు దేవళము గట్టించినాడు
క్షితిలోన కీర్తి నిక్షేపముగల్గె
అతడు పుణ్యాత్ముండు అనదగు
భావ:''
అనిచూచి పొగడుచు అటు దాటిరాగ
''ఘనమైన యలమంచి కందకము
కోట
కోటపై కొమ్మలు కొత్తళంబులును
మేలైన భవనముల్ మేడవాడలును
కనుపించె కంటివే ఘనుడ
అయితన్న!''
''కనుపించె భావ నే కంటి
కన్నులతో''
అని రాగ, ''వల్లమ్మ అగ్ని
గుండంబు
అనువంద చూడు వో అయిత
భూపాల!''
చూచి హయము డిగ్గి సొరిది
బంధువులు
ఆచారవృత్తిచే అమ్మగుండముకు
ప్రదక్షిణము తిరిగె బల సమేతముగ

ముదమున జాగిలి మ్రొక్కి కడ
నిలచి
అలివేణి సిరిదేవి అత్తగుండంబు
తిలకించి''నీ సుతుడు తీరెనో యత్త:
నాగతి యిటులుండె నాపాలి బ్రహ్మ
యీగతి వ్రాసె"నని యిలమీద వరల,
కొమరగిరి తమతల్లి గుండంబు జూచి,
అమితమౌ దు:ఖమున "అమ్మమ్మ"
యనుచు,
''అన్నలు యేగురు హతమైరి తల్లి:
కన్న భూములు విడిచి కడభూము
లకును
అని చేసి అన్నలు హతమైరిగదవె
కనుగొనవమ్మ నను కాంత వల్లమ్మ!"
అని చాల చింతించి అచ్చోటు బాసి
ఘనవేణులును తాను కలసి యేతేర
ధన్యు డయితమరాజు తగు బంధు
వరులు
చెన్నొంద వచ్చిరని చల్ల పిన్నయకు
వినుపింప సంతోష వివశాత్ములగుచు

## చల్ల పిన్నమనీడు తన తమ్ములతో గలసి అయితము రాజాదులకు స్వాగత మిచ్చుట

అనుజులు తాను కట్టాయత్తపడుచు
మనవారు వచ్చిరని మాటిమాటికిని
మనమున సంతోషమంది పిన్నయ్య
భేరీలు కోటపై భోరు కల్పించ
భారు సేయించిరి బహుపిరంగులును
చొక్కమౌ నగరంత శుద్ధిజేయించి
గ్రక్కున కుంకును కలియాపి జల్లి
వొలురాజు కొల్వు చావిడిని కస్తూరి
కలయ బూయించె నరఘడియ

లోపలను

ఎలమంచి పట్టము ఎల్ల పీఠులును
నలరు పచ్చని తోరణములు గట్టించి
తమ్ములు మంత్రులు తాను

బంధువులు

సమ్మతి తనవెంట సాహసుల్ రాగ
పూలహారంబులు బుక్కాయి అగరు
పూల చేలంబులు పునుగు జవ్వాజి
దివ్యమౌ భూషణాల్ దివ్యవస్త్రములు
భవ్యమౌ భువిగల్గు ఫలము

వస్తువులు

పట్టించుకొని తాను పల్లకి నెక్కి
నెట్టన పిన్నమనేయుండు గదలె

పందుముల బావకు పల్లకి యొకటి
అందమౌ పల్లకి అయితన్న కొకటి
బత్తినయ్యకు వాజి పంచెవన్నెలది
ముత్యముల పల్లనిది ముమ్మన్న కొకటి
అమ్మకు అత్తకు అందలాల్ రెండు
ఇమ్మైన యెలమంచి వీథిన గదిలె
కంచు నగారలు కావికొమ్ములును
మించుక నాదు భూమీనిన విధము
చల్ల పిన్నమరాజు సరసుండు గదలె

వుల్లసంబుగ మంచి వీణె పాటలును
ప్రకటితముగ భోగ పాటకత్తెలును
సకల విద్యలవారు సందడి గొనగ
అట్టహాసంబుగ అన్నదమ్ములును
పట్టభద్రులు నిత్య పావనోత్తములు
బావను గనుగొని పల్లకీల్ డిగ్గి
భావంబుతో చచ్చి పదములకు

మ్రొక్కి

తమ్ములు తాను ఐతన్నను జూచి
క్రమ్మిక దుఃఖ సాగరమున నేడ్చి
"బాలప్రాయంబున బ్రహ్మదేవుండు
ఈలాగు తండ్రి మిము విడనాడ

వ్రాసె

తండ్రిగా రటువలె తమ్మును విడచి
వుండక మరణముకు వూరెళ్ళి పోయిరి
పోయి మము బిల్వక పోట్లాడి రాము
ఆయెడ కైలాస ముందె నైతన్న
మూడు తరముల బావ మూల
బ్రహ్మంబు
గాడి బల్లెపు పోట్లు కడితేరి వొచ్చి
మిమ్ము తోడ్కొని రాగ మీకర్థమొచ్చె
యిమ్మధక్కమరాజు వీరభల్లాణు
పిన్న బాలలుటంచు ప్రియమింత లేక
వెన్నంటి మీమీద విడుకొనినపుడు
మము బిల్వ కటుయేల మరచితో
యన్న ?
మిము చేయనిత్తుమా మిగుల కార్యంబు
బాలరాజులు మీరు పగ కెదురించి
చాల శాత్రవులను చంపి మీకీర్తి
ఆవుల వారింటి కపకీర్తి లేక
నీవు నిల్పిన కీర్తి నిండె లోకములు
అయితన్న:మాకెందు కని లేక చిక్కె
కయితప్పు చేసితి కల బిల్వలేక
చాలు ఐతన్న నీ సాహసము వింటి
మేలు మన వంశమును మించితి ప్రజ్ఞ
మామలందరిని సీమల పాలు జంపి
క్షేమమున బావ మము జేర వచ్చితివి
మార్నేడు చెల్లెనా మరి పోలినేడ :
నిర్ణయంబుండెనా నీవు పోట్లాడ
మా మామ చెల్లెనా మరిది పుత్తన్న :
ఆమారు బల్లికురువందుల నిలచి: ,,

అటు సాగి తల్లికి అత్తకు మ్రొక్కి
కటకటా దుఃఖంబు కన్నీరుదుడిచి
అందలాల్ దెప్పించి అతివ లందరిని.
ముందుగ నెక్కించి మ్రొక్కి
వస్తువులు
అత్తకు తల్లికి అర్పణము జేసి
వుత్తముల కిప్పించె వుచిత వస్తువులు
బావకు పచ్చల పల్లకిప్పించె
పావనమైనట్టి పదకంబు లిచ్చె
ముందర పల్లకి మోతాదు జేసి
అందులో నెక్కించె అమిత
భూవరుని,
పంచవన్నెల తేజి బత్తినన్నయకు
కొంచక ఎక్కించి గొడుగు బట్టించె,
ముత్యాల తేజిపై ముమ్మయ్యను నిల్పి
ముత్యాల గొడుగు లిమ్ముగను
బట్టించె,
తగువైన మరుదులకు తగు
వాహనములు
తగవొప్ప నిప్పించె తమ్ములు దాను,
మదినుబ్బి సంతోష మార్గంబుగాను
పదిలముగ దళముల బారు సాగించి
యాదవ సింహులు యలమంచి
బయలు
సాదనల్ సేయుచు సంతోషపడుచు
తురగముల్ హూయ్యాళి ధుమికించు
కొనుచు
తరుచుగా కత్తులు తాటించు కొనుచు

బంధువర్గము రాజు పల్లకిచుట్టు చనుదేర ముందర చల్ల పిన్నయ్య
అందంబుగా వారు అశ్వాల నెక్కి- చనువరుల్ తాను రాచన్నతో మాట
అష్టదశవర్ణాల అసహాయ పరులు లాడుచు ముందర ఆటపాటలును
నిష్ఠతో ఐతమ నృపతి గొల్చుచును

## అయితమరాజు నగర ప్రవేశము

పాడంగ యలమంచి పట్టద్వారంబు భోజునకు సరిరారు బోటి ముమ్మాటికి
చేరి పిన్నమరాజు చారుల బిలచి ఈ చూపు ఈ తోపు ఈ రూపురేఖ
కారుపోతుల జోళ్ల ఘనుని ముందరను ఈ శాలు ఈ మేలు ఈ కాలువాలు
నరికించె పిన్నయ్య నయద్వారమందు ఈ మోము ఈ గోము ఈ జోము ప్రేము
పరువడి నడిపించె పాలకీల్ ముందు
ఐలసమేతము నరపాలుండు రాగ సీమాధిపతులలో చూడలేదమ్మ ;
ఎలమంచి పురవీథి వెలదులందరును ఈ ముక్కు- ఈ చెక్కు- లీ నొక్కు- లదరి
అడుగడుగు నివ్వాళి హారతులివ్వ
పడుపు చెలులు నాటపాటలు బాడ మేమెక్కడను జూడ మెలత నేజెల్ల ;
మేడలెక్కుక చూచు మెలతలు కొంత ఈ తళుకు వగగుల్కు- ఈ మెఱుకు గళము
గోడలెక్కుక చూచు కోమలుల్ కొంత
కలికి చక్కని రాచకన్నె భామినులు వో తరుణి నే గాన వర భూపతులలో
చిలుక పల్కులు గుల్కు స్త్రీలును ఈ బాహు లీ గేహు ఈ లాహు నడుము
గూడి
కనువిప్పి అయితన్న కంతీరు జూచి వో బాల నేనెరుగ నొక పురుషుడైన ;
వనితలు నిలుచుండి వర్ణించువారు ఈ పిరుదు ఈ బిరుదు ఈ ఆరుదు నరుని
"రాజులెందరు లేరు రాష్ట్రమున అయిత వో పద్మగంధి ! యెవ్వరు లేరు జగతి

ఈ తొడల్ ఈ నడల్ ఏ రాజులందు
నాతోడు సీడ: యెన్నగనైన వినము:
ఈ పిక్క లీ పెక్కు ఈ సొక్కు
మనుజు
నే పట్ల పరికించ నేణాతులార :
ఈ పాద మోపాద మేపాదునైన
చూడలేదమ్మ నరభూరు లెవరైన:
ఈ వ్రేళ్ళు ఈ గోళ్ళు ఈ మోము
కాంతి
భావాంతరమునైన పరికించమమ్మ:
వొలిరాజు పౌత్రుడట వో సఖులార:
వలరాజు దీటు సరివాడమ్మ యితడు:
పోలురాజుకు మధ్య పుత్రుడట
యితడు
చాల సోముని దీటు చాయ గలవాడు:
పరమేష్ఠి యెన్నాళ్ళు పనిబూని తీర్చె
సిరిదేవి గర్భమున శిశువు అనిపించె:
ద్వాపారమందు వసుదేవ దేవకికి
గోపాలకృష్ణుండు కొడుకయి పుట్టి
వ్రేపల్లిలో పెరుగు వెన్నయు మ్రింగి
గోపకాంతల నేలుకొన్న విధమును
ఆలాగె యీ పురుషుడది చేయగలడు:
కాలకంఠుడు నిక్కముగ సివరకు
కావలసి బ్రహ్మకీ క్రమము వినుపింప
తీవరంబుగ నితని తీర్చుటగాక

యెలమంచిలో నున్న వెలదుల చెరుప
తలపెట్టి వచ్చె ఐతమ రాజవరుడు:
వన్నెగల తేజిపైవాడు బత్తుండు
అన్న గావలెనట అలివేణులార :
ఎడమ భాగమందు నేగు ముమ్మన్న
తడయక యీ రాజు తమ్ముడు
సఖియ:
పచ్చల పల్లకి పరతెంచువాడు
మెచ్చు లయితమరాజు మేనబావటను:
సరసన నేతెంచు సాహసుల్ యెవరొ
మరియు ఐతమరాజు మరిది
యటకొమ్మ
మద గజంబుల దీటు మనుజ
వర్గంబు
కొదువ వారలు మెచ్చు కులబంధు
జనులు"
కలకంఠు లిటువలె కని మిగుల పొగడ
చెలరేగి సేసలు చల్లి దీవించి
శుభ జయమంగళ శోభనాల్ బాడ
విభవము రవి సోమ వీథులయందు
సకల మార్గంబుల చల్లపిన్నయ్య
ప్రకటమౌ యలమంచి పట్టంబు జొచ్చి
ఆస్థాన మంటపమందు సింహాస
నస్థలము దోడ్తె చ్చె నన్నదమ్ములను

## పల్లికొండ అయితమరాజును చల్ల పిన్నమనీని సింహాసనముపై కూర్చుండ బెట్టుట

అరఘడియ కూర్చుండి అటువెనుక లేచి
సొరిది దివాణముకు చొచ్చి పోదలచి
గహ్వరంబు ననుచు కడువేడ్క వచ్చి
సింహాసనము నుంచి క్షితిపాలు డనుచు
కరములు ముకుళించి కనుగీటె గురువు
తక్కిన రాజులు తమ బంధువరులు
మొక్కిరి సభయంత మోదంబుతోడ
నాదించి భేరులు నరనాథు ముందు
బోధించి భటజనుల్ పొగడి రవ్వేళ
రంతులు చాలించి రఘుపతి నిలచి
పంతమున ఐత భూపాలునితో బల్కె
"వల్లవుల ఐతన్న! వంశ విస్తార!
బల్లికురువ రణశూర! భద్ర ప్రతాప!
సోమకుల గోత్ర! విస్తార ప్రతాప!
నా మనవి వినవోయి నరనాథచంద్ర!
పరగంగ యలమంచి పట్టంబు నీవు
కరుణతో పాలించ కారణముంది.
చల్ల పిన్నమరాజు, చల్ల గోవిందు,
చల్ల అచ్యుతుండు, చల్ల కోనేరు,
అటు చిన్న తమ్ముండు అలవేంకటాద్రి
యిటువంటి బలవంతు లిట నేటినుండి
పట్టము పాలించ పనిలేదు, నీవె
పట్టభద్రుండవు బాల రాజేంద్ర!
దిటముగా" నని బల్క ధీరపుంగవులు
అటు విని పిన్నయ్య అన్నదమ్ములును
భావంబుతో తన బంటుతన మిడిచి
చావ కెదురుగ నిలిచి పలికె

పిన్నయ్య!

"బావ! నీ మనసులోపల వున్న
మహిమ
అవేళ కాసలేనయితి నా మదికి
మోస మాయెను బావ ముందెరుగనైతి
ఈ సాహసోత్తముల్ యీ రాజవరులు
ఈ బంధువులు గోప వీర కుమాళ్ళు
నీ బలాబలములు నీవు మొదలుగను
చొక్కమౌ యలమంచి చొచ్చి

రాగలర!

అక్కరతో మనవారు అనుచు
తెలియకను
తమ్ములు నేను మీ తావు కెదురేగి
నమ్మి తోడ్కొని తెచ్చినంతుల కింత

పని చేయతలచితివి పల్లికొండయ్య ;
మనమున సంతోషమందెనా నీకు ?
నృపతి హరిశ్చంద్రునునకు కొశికుడు
విపరితము గల్పించి వెలది సుతునమ్మి
మహిపాలుడును చెడ్డ మానవుఁ గొలిచి
వహికెక్కి తా కీర్తివంతు డయ్యతడు ;
దశకంఠు కొలువులో తమ్ముని ఁదన్ని
రసికుండు ఎన్నాళ్ళు రాజ్యంబు నేలెఁ
ద్వాపర యుగమందు ధృతరాష్ట్ర
సుతుడు
ఆ పాండవుల జెఱచి అతడు
యేమాయెఁ
పాపపుణ్యంబులు బావయ్య నీవెఁ
కోపంబు మాకేలఁ గొడ్డగానేలఁ
మాపాలి జయపాలఁ మదన గోపాలఁ
భూపాలకులు మీరెఁ భూములు మీవెఁ

బాల లందరిని విభాగంబు చేయ
చాలగా పెంచితివి సర్వేశు కృపను
ఎత్తితివి పెంచితివి యేగురిని మమ్ము
పొత్తున పాలుగ్గు పోసి పెంచితివి
కాబట్టి మిమ్ము వెక్కసము లాడితిమి
రాబట్ట పోగొట్ట రాజవు నీవుఁ"
అనుచు నేగురు వచ్చి అడుగుల కెరగి
వినతులై నిలుచున్న నిటు జేరబిలచి
మరియాదతో వారి మందిరంబులును
దరిజూపి వారికి తగిన గ్రామములు
ఏగురికి నొకటొకటి యేర్పాటు చేసి
భాగించి అయిత భూపాలునికి జెప్పి
పటికించి యలమంచి పట్టణము గట్టి
హరిగురువు తమ మామ ఆనతి నిల్పి
మరి వేగ నుండె యలమంచి పట్టమున

——:o:——

# కాటమరాజుకు పట్నం కట్టిన కథ

## [కాటమరాజు పట్టాభిషేకము]

—: కృత్యాది :—

శ్రీమహాదేవుండు శ్రీమాధవుండు
కామిత వరదుండు కమల సంభవుడు
శంకరుడు నుహలక్ష్మి శారదాదేవి
పంకజహితుడు కుముదబాంధవుడు
తాను
పవనజు డష్టదిక్పాలురు మరియు
నవగ్రహములు కథానాయకుండైన
వానిని జంగమనువానిని బ్రోవ
మానితంబుగ నతని మహిమ
గొనియాడ
అతడున్న పట్టణం బతని వంశంబు
చతురత వర్ణింతు జగమెల్ల నెరుగ---
నెలకొని కృష్ణవేణి సాగరములు
కలసిన యచ్చోట గల దొక్క-
పురము'

బాంధవులు సకల సంపదలగూడి
చంద్రకరాధీశు పురవరం బనగ
కొడిలేని వాడలు కోడిగూడెములు
కడలేని శృంగారక వనములూను
పొడవు దేరినయట్టి బోర తలుపులును
ఎందు జూచినగాని అందె పట్నంబు
సందడింపుచు వేదశాస్త్రముల యందు
అందరు అంచరే ఆది భూసురులు
నగ ధైర్యముల ననేక శస్త్రముల
నెగడిన వారచటి నృప కులోత్తములు
విల[1] నెంచ గలిగిన కుబేర వల్లభులు
వలమి కోటికి పడగెత్తిన చారు
పాడిపంటలచేత బలిమి కలుములను
పుడమిపై వైశ్య యాదవ
భూదుర్గిలూను

---

1. 'ఇల'కు జానపదుల ఉచ్చారణ

మరియు తక్కిన జాతి
మానవులు గాగ
గురుమీర సకల దిక్కుల వారనంగ
బంగాళి యవనులు పల్లె పఠాన్లు
ఇంగిలీసులు పరంగు లొళంగులును
దినమార్కులను నొక్క
దేశవాసులును
ఖాను పఠాణీలు కలువ దేహరులు
చాల గలిగినయట్టి జనపాలకుండు
ఆ పట్టణములోన యాదవోత్తముడు
శ్రీపతి దాసుండు చెలువైనవాడు
కోరి గంగాళపు కులపావనుండు
రామకృష్ణమ దాన రాధేయు డతని
కోమలి పెద్దమ్మ గురు దయాపూర్ణ
ఆ దంపతులకును అధిక పుణ్యుండు
యాదవాన్వయ మణి యెనయ
జన్మించి
రాగయ్య మిగుల అనురాగంబుతోడ
భోగ దేవేంద్రుండు బుధ సన్నుతుండు
అతని సతులిద్దరు అంత్రెమ్మ ఎర్రమ్మ
పతిమెచ్చు సుదతులు భాగ్యలక్ష్మీవను
ఆ సతులలోపల అంత్రెమ్మ కనియె
వసుమతిలో వన్నె వాసిగల సుతుల
అయ్యన మరి జంగమయ్య అనువరి
అంతట యర్రమ్మ అతిమర్లవారి
కాంత గంగాశివాలయము వెలయించి
సొరిది మన్మథుపంటి సుందరాకారు
నిరవుగా గురవయ్య నాయమ్మ
గనియె
సరసమై ముగ్గురు జగమెల్ల మెచ్చ
ఆతని సత్కీర్తి అరుషమై వెలయ
ఆ ముగ్గురిలోపల అర్థార్థులకును
కామిత ఫలదాన కల్పవృక్షంబు
రమణ యాదవులతో రాజపూజితుడు
గుణమణి కోమనాల గోత్రవల్లభుడు
జంగము సుజన ప్రసంగ విభవుండు
ఆ జంగమయ్యకు అర్ధాంగలక్ష్మి
భూజనులు పొగిడేటి పుణ్యనిధియైన
పుసులూరి వంశాబ్ధి పూర్ణచంద్రుండు
నిజరాజు అక్కులు నెర సుజనుండు
అతని కాంత గురమ్మ అన్నపూర్ణకును
ప్రతిసేయ దగును ఈ పణతులలోన
ఘనత నా యిద్దరికి కరుణ గల గంగ
తనయురా లై పుట్టె తగ కీర్తి చేత
అత్త వారింటికిని అలర పుట్టింటికి
దిట్టతనమున వన్నె తెచ్చిన కాంత
చుట్టాల సురభి యని సుజనులు మెచ్చ
భట్టు బ్రాహ్మణులకు బంధు లర్థులకు
పిన్నచెయ్యెరుగని ప్రియము
కృపగలది
తనను భూజనులు చుట్టాలు పొగడంగ
ఆ కాంత గంగమ్మ కా జంగమయకు

చేకొని బ్రహ్మగూర్చె చేర్పు మీరంగ
ఆ యిద్దరెలమితో అధిక సంతోష
కాంతులై యుండి గంగాళ పురవరము
జలరాజు చంద్రుండు జంగ మొకనాడు
అలర తనయింటి మొగసాల
యందున్న
తమ్ములు బ్రాహ్మలు తన కులస్థులును
ఇమ్ముల గూర్చున్న ఎలమితో నడుమ
సరిగ చుక్కలలోన చంద్రునివంటి
ప్రియముగ తగిన కుర్చీపీటమీద
కూర్చుండి
తొల్లిటి యాదవుల వినుతించి
చతురుడై పలికె
తన భావమరిదిని - మారయ్యను -
తప్పక చూచి:
"ఎనయంగ కష్టబోయిన వారియింట
మతిగల వాడవు మరి చెప్ప చదువ
అతి నేర్పుగలవాడ వమర మారయ్యా
సకల యాదవ కథలు చదివి చెప్పితివి
వకటి నిన్నడిగెద వనర గావించు
ఆవులన్నను కల్యాణమలదుండి
ఏ విధంబున దెచ్చి రెవరింట పెండ్లి
ఏ విధంబున జేసి రెల్ల యాదవులు
సుముఖుడై, తొల్లి కృష్ణుడు దెచ్చినట్టి
తమ్మక మెక్కించి రే తగవున నతని
పట్టంబు గట్టి రేపగిది చేపట్టి
ఆ కథ నాపేర అంకితముగాను
చేకొని చక్కంగ చెప్పింపు" మనుచు
పొలుపొందు గంధ కర్పూర
తాంబూలాది
వలయు వస్తువు లతని వశమున నిచ్చి
మరి చాల నతని బహుమానంబు సేయ
అరుషించి మదిలోన నమరయ్య వచ్చి
బుధసన్నుతుడు పెదపూడి శాసనుడు
అధికుడు సింహాద్రి అప్పని పేర
అలరు యోగివరులు అందరు మెచ్చ
ఇల కవిత్వమంత ఎరిగినవాడు
ఆని తలచి గంగాళపు జంగమయ్య
వనర నిచ్చిన వస్తువులు వై నవైనాన
వారివారికి కొన్ని వరుస తానిచ్చె
యాదవుల కథ వివరమంత యెఱిగించె
అసమాన వరగుణ అంబుధి పేర
ఎసగ నా గంగప్రాణేశుని పేర
వరుస గంగాళపు వంశజుని పేర
గురుతైన కొమనాల గోత్రుని పేర
ధర నెంచ రాగయ్యతనయుని పేర
ఛప్పన్న దేశాది జంగము పేర
చెప్పె నిట్టి భువి ప్రసిద్ధంబుగాను
కాటమరాజుకు పట్టము కట్టిన
కథయు

వేమారు నాత్మలో విసుతి గావించి
కాశీపురాధీశు కాలకంధరుని
వినుత విశ్వేశ్వరుని ఏప్రొద్దు దలచి
నారద సన్నుతు నింద్రాది పూజితుని
అతిమేర లేని కామిత బలప్రదుని
అతి భక్తి తో వినాయకుని పూజించి
శిరులిచ్చు యాదవ శ్రేష్ఠు గొనియాడి
ధరమీద వెలసిన తరుణు లందరను
శృంగారవతియైన చెరుకూరి కట్ట
గంగాభవానికి కడువేగ మ్రొక్కి-
అరసి కాటమరాజు ఆలమందలకు
గరిమతో పట్నంబు గట్టిన యట్టి
కథ వినిపించెడ కడు వేడ్క-తోను
బుధులైన పెద్దలు పుణ్యవర్తనులు
మదిలోన ధర్మంబు మరువని ఘనులు
చెదరక వినరయ్య చిత్తంబు లలర

## పల్లికొండ పోలురాజు పుత్రులను తీసికొని పంపాద్రికి వచ్చుట

చెరుకూర పోలాజు చెల్లినవెనుక
అలజడి గాకుండ ఆ వల్లికొండ
గోపాలకులు దాను గోవుల మందలు
కాపాడుకొని చాల గర్వంబునాను
జాగుసేయక రాచ సంపదలతోను
పగభూమిలో నుండ పాడి గాదనుచు
ముదితలను తరలించి మొదట
యలమంచి
పుడమున కొత్తుమని భూరిసంపదలు
తరలించుకొని వచ్చి తగ బల్లికుర
జగడ మెచ్చుగ జేసి చేరి బెజవాడ
తెరువున గౌతమీతీరంబు జేరి
ఆ మహానది దాటి అరుషంబుతోడ
బలుసంవదలు తాను పంపాద్రి చేరి
పంపాద్రి దుర్గకు ప్రస్తుతి జేసి
పంపాద్రిలో వారు పగలు రేయుండి
ఆ రాత్రి ఆడస్త్రీలు అంద రొకచోట
కూర్మతో నుండిరి కొమ్మలు తాను
అరలించి పంపాద్రి నందరు తమరు
పుడమి ఏడేండ్లు కాపుర మున్నలాగు
ముగుద లేవురు బసవ దేవరనోము
నూరాకు వెచ్చపడి నోచినలాగు
కారణము గూడి చికాకులయి తమరు
వొనరంగ వోయిరి మొకము
గానకయు

అనువుగా కయిదుగురు అయిదు వేల్పును దలచి పదివేల విధములను
తెరువులను దూరుచు "మము నిన్ని తెరువులు చేయ
పోయిన లాగెల్ల పొగులుచు దలచి తలపోసి కదిసితే తరుణి శ్రీగంగ:
కొమరగిరి మొదలయిన గోపకాంతలును వల్లవుల వారిల్లు ఎడబాసి పోతివి
తరుణిమణు లందరును తరచుగ నీపట్ల ధర్మంబు నీవె తప్పితివి
వగచి కోరి నాపట్లను కొరవ జేసితివి."
అడలుచు చిత్తములు ఆట్టట్టు బాయ అని చాల సిరిదేవి ఆత్మలో వగచి
కడలుకొని దుఃఖసాగరమున మునిగి అంతట నిద్రించి రతివలు తాము
తిరుగ నిట్టనియె సిరిదేవి తన యింటి

## సిరిదేవికి గంగ కలలో కనిపించుట

వనిత సిరిదేవి తెలవారు జామునను ఆనాడె నలుగురు అతనివర్గంబు
కలగని మేలుకొని గరిత వెరగంది వొక్క మూర్తమున వొరిగిరి వరుస'
కొమరగిరి మొదలైన కులబంధువులకు ననిచెప్పె
కలకంఠి తాగన్న కల జెప్పదొడగె: చెప్పిన విని గుండె చెదర కిట్లంటి
"కలగంటి వినరమ్మ కమలాక్షులార 'తప్పకపోర్లాజు ధర నొరుగుటయును
నిద్రబోవగ వచ్చి నిజముగా నొక్క- నీవు చెప్పగ వలదు నేనె ఎరుగుదును.
ముదిత వక్కరితి నా ముందల నిలచె మిగిలిన నలుగొరు తెగిన చందంబు
ఎవరమ్మ నీవు: నీ వెచ్చటనుండి ఎరిగింపు' మన్న నా యింతి యిట్ల
ఏమి వచ్చితి'వన్న ఇంతి యిట్లనియె: నియె;
'అరుదుగా నేను కల్యాణమ్మునుంచి 'హరిపరాక్రముడు సింహాద్రి
వచ్చితి మీకొక్క వార్త నెరిగించ వల్లభుడు
[illegible] పోలాజు ఇలమీద నొరిగె జనులెల్ల మెచ్చంగ సింధుభల్లాణి

రాజుతో నెదిరించి రావుగా నతని
తోటి రాజుల నెల్ల ద్రుంచి చెండాడి
ఓడించి రూడించి ఉదుటున మించి
కాలిమూకల మదగజ గుర్రములను
మేలైన రవుతుల మెదడూడదన్ని
ప్రాకటంబుగ సింధు భల్లాణితోను.
ఏకాంగ వీరుడై ఇల గూలె ననియె
ఇలమీద ఎన్నగల ఎరనూక రాజు
కొలది వీనుగనాథుని కొండ దాపునను
పుడమీశుడగు ఎర్రభూపతిసు ఎదిరి
బడలుపడి చతురంగ బలములు
దునిమి
ఆ రాజు అతిఘోర యుద్ధంబు జేసె
భోరున రిపులతో పోట్లాడి వారిగె.
నున్న భూపతితోడ నలనూక రాజు
ఎన్నికతో పోట్లాడె ఇల పన్నుకొరకు
ఆరీతి పోట్లాడి హతముగా గూలె
రమణిరో విను పెద్దిరాజుల మహిమ
సంగరములోపల సాహసంబునను
ధర వాలికేతవ రాజుమీద దండెత్తి
పోయి
గురుతరముగ వీడు కుంభినీపతుల
అరిమి రాజులనెల్ల నని భారసీక
తరిమి రాజులనెల్ల తా చుట్టిపట్టి
వీరగల్లుగ బొడిచి విటతటము చేసి
ఆరీతి నందరికి అన్ని రూపముల
మెరసి తూమెడు జంజ్యాలకు పోట్లాడి
సొరిది నని పెద్దిరాజు సొరగూలె'
ననియె.
'పరాక్రమశాలి పరులు ప్రాణాలకొరకు
ఈరీతి గూలరి ఏగు'రని చెప్పె
'బలిమిగల యాదవుల పాలిటి వేల్పు
నలినాక్షి వినవమ్మ నాపేరు గంగ
ఈ వార్త మీకు నే నెరిగించుకొరకు
నే వొచ్చి యిచ్చటనే వుంటి నమ్మ'
అని చెప్పిన పన్నెండు హస్తములతోడ
అనువొంద నాగేంద్ర హారములతోడ
జడిగొని తలమీద జడలు తూగాడ
సరిచిన్ని వేలుపు జగమేలు మాత
తన నిజరూపెల్ల ధరియించి నాళ
కనపడి యిట్లనె కమలాక్షి గంగ :
'పలరాజు తనయులు వరుస నేవురును
ఇల తండ్రికన్నను ఎక్కువవారు
తమ తండ్రి చేసిన ధర్మకీర్తులకు
విమలంబుగా పన్నె బెట్టినవారు
పరోపకార సంపదలకు నెల్ల
మెరయ లోకము తెరుగు మీ యింటి
వరుస
వారికినై యేల వగచెదవమ్మ
పనిత మీ యిల్లెడబాసితి ననుచు
మనసున విచారించి మరుగంగ నేల.
మరి విను'మని పలికె'పుర్ల అమ్మన్న

గర్భాన జనియించి ఘనముగా నీకు
కోడిలి నగుచును కూడి తిరుగుదును
ఇక వగవకుము నీ యింట నే యుందు
నీవు తలచిన తలపు నీకు చేకూరె
చింతపడ వలదని' చెప్పి యిట్లనియె
'పతిలేని గర్భంబు పాడిగాదనుచు
మతిలోన అమ్మన్నను మరుగకు
మనుము
దైపమ్ము విధియని తరుణికి జెప్పి
తలపోయ వలదని బుజ్జగించు' మని
అచ్చట్యమాయెను మరి మేలుకొంటి"
అని విని సతు లందరపు డిట్లుగనిరి
"కలగంటివి చక్కని కలగంటివమ్మ
కలలోన మనపాల గల వేల్పు గంగ
కంవార్త లెల్ల నిక్కము చెప్పె
మనకు
సొలపక వలరాజు సుతులు ఏగురును
పంతపు రహుతులై పగవార్ని గూల్చి
ఇంటిలో సురలోక మేగుట నిజము
కాకుంటె బొంకునా గంగాభవాని
మా కెల్ల మనసులో మరి చకటి తోచె
మర్ల అమ్మన్న గర్భమునందు తాను
పుట్టెదనని చెప్పె పొలతి నీ కలను
తడవేల యీ వొచ్చు ధవళపున్నమికి
తప్పిన తప్పదు దైవంబు నిజము
ఇప్పుడు ఈమాట లిక యేల" యనుచు
అని నిశ్చయము జేసి రతివ
లందరును
హరిగురువు కెరిగించి రా రాత్రివేళ
హరిగురువు సుజ్ఞాని యవుట తా దెలిసి
మదిలోన చింతించి మగువల కనియె :
"విధి కల్ల గారాదు ఈ కల నిజము
గరిమతో బోరి మన కండ్లముందరను
పుడమీశు డటు చెప్పి పొలిసె
నాక్షణమె
అతనికి తక్కువా అతని అగ్రజులు
ఎందు బట్టిన నందె ఎదురు చెప్పదురు.
కంపుప కొండవంటి కంచి లింగములు
అందరు నందరె అధిక విక్రములు
సుందరు వలరాజుసుతుని ఏగురును
చింతింప వలదని" చెప్పె హరిగురువు

## పల్లికొండాదులు సర్వసిద్ధిలో నిలుచుట

అంతట ఏగిరి ఆలమందలును చేరి యిప్పుడు సర్వసిద్ధిలో నిలిచి
అరుసాన యాదవులు ఆడస్త్రీలూను ఎలమి తమ రాక మీ కెరిగించు మనుచు
సిరులతో జని సర్వసిద్ధిలో నిలిచి పంపితే వస్తి నాపగిది చెప్పితిని'
కాలరి నొక్కణ్ణి గ్రక్కున బలిచి అనిన పిన్నమనాయు డాత్మలో వగచి
"వరస మనమందరము వచ్చినలాగు ''అన్నలు ఏ త్రోవ నరిగి రా త్రోవ
ఎలమంచికిని బోయి ఎరిగించు మన్న'' అరిగెనో పోలాజు'' అని చాల వగచి
గ్రక్కున కాలారి ఘనత యలమంచి తన వంశ పెద్దలకు తానిట్లు బలికె:
పురములోపల చల్ల భూపతిసుతుడు "బాలామణులతోడ బాలలతోడ
పిన్నమనాయుండు పెద్ద కొలువున్న ఆలమందలతోడ ఆ పల్లికొండ
ఆ కొలువులోపలకు అరిగె కాలారి తనరాక చెప్పంపె భయతోడ మనకు
కరము లెత్తి మ్రొక్కిన గ్రక్కున మరియు పన్నిద్దరు మల్లులు కూడి
నిట్లనియె : వరుసతో పోలాజు వారిగిన మాట
"ఎచ్చోటనుండి నీ వేగుదెంచితివి ఘనవేగ చెప్పంపిన కారణంబునను
వచ్చితి వంపిన వారెవరు నిన్ను'' మనసు మనసునగుండి మట్టుపడదింక
అని యడుగ కాలారి అపుడిట్లగనియె విడువక ఈ మాట విన్నది మొదలు
చల్ల పిన్నమనాయుని సముఖాన కడుపులో చెయిబెట్టి కలిపి నట్లాయె
నిలిచి : తడబాటుగా జేసి భయ యింత లేక
"వినవయ్య యదువంశ విమల చరిత్ర: ఎడబాపి దైవంబు వెలితిగా జూచె
భూరివిక్రములైన పోలాజుసుతులు రారాజు సింహాద్రిరాజు మొదలైన
భక్తు డయితమరాజు బాల ముమ్మయ్య ఏగురు స్వర్గాని కేగిన మాట
ఎత్తులెరిగిన మంత్రి యిల పల్లికొండ ఇక విందుననగ నా కెంత దిగులుట్టె"
తక్కిన యాదవ తనయు లందరును

అంతగా నడలుచు నాత్మ లోపలను
అనుచు విచారించి రందరు నపుడు
కరియావుల రాజు భట్టావుల రాజు
పరగ నా పిన్నభూపతి కిట్టులనిరి:
''అన్నలు ఏ త్రోవ నరిగిరో వారు
తమ్ములు నాత్రోవ తప్ప రాదనిరి
కాకున్న నీలాగు కర్ములు గలరె?'
అని అడలగ విని అచటి పెద్దలును
అందరిట్లాగనిరి ''అడలుట తగదు
రాజులకు విచారంబు రాగను తగునె
తగదు విచారింప తగ విను డొకటి
మగువలతో ఆలమందల తోడ
మడిగి వచ్చితిమన్న మాట
సందియము
మరివేరె రలపోయ మాకొకటి తోచె
వినుడు పురుషులకు వెలదులకు నెల్ల
సతిపతి న్యాయంబు సకలధర్మంబు
ఎరిగిన సిరిదేవి ఎలమి పతివెంట
ఆరుగక వచ్చునే అతివలు మరియు
కోమలీమణియైన కొమరగిరి మరియు
మరియు పన్నిద్దరు మల్లుల సతులు
అగుమంచి మొదలైన ఆడస్త్రీలెల్ల
పతులు చనిపోయిన ప్రాణాలు నమ్మి
బ్రతికి వత్తురె వీరు భామ లిందరును
తెగువతో పచ్చిరి తెలియంగ వలయు'
అతిన పిన్నమనాయు డనుజులు తాను
కాలరి కావార్త కడు విన్నవించిన
''వారు చెప్పంపిన వర్తమానంబు
మీ కెరిగించితి మిగుల కార్యములు
హరిగురువు చెప్పంగ అపుడు
వినియెదరు
నన్నడుగ నేమిటికి నాకు బోవలయు
నే బోయి వారితో నేమి చెప్పుదును?''
అనిన పిన్నమనాయు డా మాట
కపుడు
''ఇదె కదలి వచ్చితిమి ఎరిగింపు"
మనుచు
ఇరవుగా కట్నంబు లిచ్చి యంపినను
హరిగురువు కా వార్త ఆనతిచ్చినను
విని పల్లికొండ తా వివరంబు తెలియ
అయితమరాజుతో అపు డిట్టులనియె:
''వినవయ్య మును అర్ధపేట మీ తండ్రి
నిను ప్రేమ పట్నంబు నిలిపె
పోయిరాజు
మరియు నదిగాక యలమంచి
పట్నంబు
అరయంగ మీదౌట అందరెరుగుదురు
అది గనక యలమంచి కరిగి
యచ్చోట
పెద్దలున్నారని ప్రియము వేకనక
గద్దెపై కూర్చొనుము ఘనత మీ రంగ"
అని తెలుపుకొనసాగె అట్టున్న రంత

# చల్ల పిన్నమనీడు పరివారముతో పల్లికొండాదులకు స్వాగత మొసగుట

మమత మీరగ యలమంచి
నుండియును
సరవరుడు పిన్నమనాయు డెదురేగు
తలపుతో నలుగురు తమ్ములు దాను
కదలిరి ఎదురుగా కరియూవుల రాజు
వదలక భట్టావుల వల్లభన్న మొదలు
వీరనాయకుల కెదురు వీరనాయకులు
మంత్రి పురోహిత సామంత వర్గములు
చెలరేగుచును సర్వసిద్ధిలో నిలచి
తెలిసి కలుసుకొనిరి రెండు తెగల
వారపుచు
హరిగురువుకు భక్తిరన్నకు హస్త
ములు మొగిచి
తనకు మ్రొక్కినయట్టి తమ్ములలెల్ల
గారవంబున వారిని కౌగిట జేర్చె
ఈరీతి వరుసలు ఎరిగి అందరును
తమలోన ప్రియములు తగిన విధ
ములను
మన్ననలు చేసి బహుమానములచేత
సొరిదిగా నచట గూర్చుండి రందరును

పిన్నమనాయుడు ప్రియ భాషణముల
హరిగురువును జూచి అపు డిట్టు లనియె ;
"మా పూర్వపుణ్యంబు మహిమ
గాబోలు
పొసగ సందర మిమ్ము పొడగాన
గలిగె
కలిగినందుకు వకటి కడమయ్యె మాకు
అరిభయంకరుడైన ఆ పోలురాజు
పొలుపొందు కల్లందుల పోతినేడనగ
అనమల్లు పినమల్లు అధిక
యాదవవరులు
ముమ్మడ మల్లులు మొదలై నవారు
అడ్డగల కంపటము లాది యగువారు.
ఘనముగ కనరాని కారణంబునను
ఆడియునుగాక ఈ అతివలకెల్ల
అయిదువ లక్షణా లమరి నందులకు
సంతోషకరము విచారంబు నగుచు
ఎంతయు నున్నది ఏమి కారణము
తెలియ జెప్పగదయ్య ధీరాత్మ" యనిన
అతని మాటలు విని హరిగురువు బలికెఁ

## పల్లికొండ పిన్నమనేనికి పోలురాజువృత్తాంతము చెప్పుట

"మరి విను పోలురాజు మల్లులాదిగను
వరుస మీరడిగిన వారి విధమెల్ల
పంపాద్రినుంచి సంపదలతో గడిలి
పెంపుతో పోలురాజు భుజబలో త్తములు
భువన విఖ్యాతిగల పుణ్యనదులైన
గురుతెరిగి గౌతమీ కృష్ణలను దాటి
తగుభ క్తి పర్వతాల మల్లేశ్వరుని
కపుడు
జగదీశునకు మ్రొక్కి సకల వస్తువులు
కానుక మాడలు కావించి రపుడు
మగిడి యా పర్వతము మరి
సమీపమున
విడచి మీరగ నర్థవీటిలో నించి
ఆ యర్థవీటిలో అయితమ రాజుకు
బాయని కడకతో పట్నంబుగట్టి
శ్రీరంగనాయకుల సేవింప దలచి
కోరిన భ క్తితో చెరుకూరు నడచి
ఆవుల మందల నడుమ అడ్డగల
కంపటము
గోవుల వెంటను గొదగొని మేప
మేలైన వనములు మేలైన నదులు
మేలుగల పట్నాలు మేదిని గడచి
కనుగొని పోలురాజు కావేరి నడుమ
తనరంగ బింబ పద్మమ్మును దాటి
మేలైన ఫణిరాజుమీద పవళించి
ఇల జగములకెల్ల ఏలికయైన
శ్రీరంగ నాయకుని చెలువార గాంచి
అరయంగ బ్రాహ్మలకు అడుగడుగు
మ్రొక్కి
రాగమున కానుకలు రమణతో బెట్టి
ఆ పుణ్యభూమికి అతి దూరమునను
మేపు క్రేపుల కెరిగి మెల్లన తెలిసి
నయగుణశాలి నవనంది లింగంబు
కల్లలాడిన గోవుల గనుగొని తాము
పసిరికలు మేపుచు పసుల మందలకు
ఎసగ గోగణములు ఎంమి నుండగను

## పోలురాజు చోడరాజుకు కాలువద్వారా పాలుపంపుట

ఆలోన చోడాని అను రాజు వకడు కంచి పర్వతమున కదుపులు మేపి
పాలించు ఆ రాజు ప్రజలను బట్టి అంచిత మహిమతో అచ్చోటు గడచి
పట్టి అందరిచేత పాలకొవేరి ఓరుగ జనుదెంచి యా తిరుపతి గాంచి
కట్ట వెట్టికి బట్టి కావింపుచుండె తిరుపతి వెంకటాద్రికి తిరుగ ప్రొక్కి
పట్టి మమ్మును బెట్టిపనికి రమ్మన్న పాక్షిపంట లొసగి ప్రస్తుతి జేసి
నెట్టన పోలురాజు నిలిచి యూపనికి వాచిగల భూవన వల్లభు లెంచ
రామని పలికిన పోలురాజు కతనికిని చిరకీర్తి సేవించి చెరుకూరు వచ్చి
వరుస నిద్దరిలోన వాడు బుట్టినను. చెలువైన శాఖలు గలుగు వృక్షంబు
మదిలో సదాశివుని మరువని భక్తి పాతాళమున దాక బారి వూడలును
వదలక పోలురాజు వాడించి గెలిచె భేతాళ నిలయమై భీకరంబైన
గెలిచిన ఆ రాజు క్రిందపడి అడుగ చిలుకల మ్రి కడ చేరువైనంత
కాలువ ప్రవ్వించి కావేరిదాక బలువైన చక్కని పంచలింగాల
పాలు కాలువలెంట పది యోజనములు కొండకు నడుమన గోకులము దించి
పారించి పారించి ప్రస్తుతి గాంచి ఉండంగ మేలని ఉండేటి వేళ
పగదళములను మించి ఎదురు లేకచట

## పోలురాజుకు అపశకుదము లగుట

పశు లంతటిలోన బహుళమై మ్రి నిలిచె మేఘుంబులు నెత్తురు చినికి
వృక్షంబుపై నుండ విషమముగ బలికె అంతట భర నిమి త్తంబు లిట్లయిన
భూమి కంపించె వాపోయెను వరడు చి త్తంబు జల్లని చేరి నవనంది
మోములపై ధూళి మొ త్తె సురగాలి లింగంబు జూచి : "మేలిచ్చోట లేదు

అపశకున మాయె మన కవసీశ వినుము
రంగుగా నిచ్చోట రాజులకు మనకు
సంగరం బయ్యెడు జయమింత లేక
భంగపడియెద రంచు పక్షులు పలికె.
మనరక్త మిచ్చోట మడుగు లవుననుచు
లెరవయిన మేఘములు నెత్తురు చినికె
కడుమేను ఈ మంట గలిపెద రనుచు
సుడిగొని ఱాడిద సురగాలి చల్లె
తెరలి మీ శవము లిట తిన గలిగె ననుచు
వరున మనవెంటనే వరడు వాపోయె
ఈడుండకుండాను ఇల కంపటంత
వెడలవలె మన మర్థపీఠి కందరము
కదలిపోదము ఈడ కాదు మన"కనుచు
మరిమరి చెప్పంగ మాము పోలురాజు

ఇరవంద నాతోడ నిట్లని పలికె :
"ఎన్నగల ముందలి ఎత్తు నీవెరిగి
నన్నెరిగి యుండుమా నామది నెరిగి
కలహ మిచ్చట నింక కలిగెడు ననుచు
పిరికిపారెదవేల బీద చందమున
కాగల పనులెల్ల కాకేలపోవు
రాగల మేలుకీడు రాకేల పోవు
ధరణి దూరిననైన తప్పునా గ్రహము
ఇల్లుర మ్రక్రింద విధిమాట వినవ
ఎల్లగా చెరుకూరి ఈ మ్రక్రింద
చెల్ల ప్రాప్తంబుండ చింతింప వలదు
అల్లుడా ఇచ్చోట అనువు గాదనక
గొల్లెండ్లు ఎత్తించు గొబ్బున నివ్వుడు"
మామ అను మాటలకు మరి ఫల్లి కొండ
వీమనక గొల్లెండ్లు ఎత్తించె నపుడు
ధీరులై యిటు కొన్ని దినములుండగను

## చోడరాజు జంగాలకు వెట్టిగై నిర్బంధించుట

అంతట నొకనాడు అచ్చోడభూమి
కాంతుడు కావేరి కట్ట వెట్టికని
ఎట్టివారినైన పట్టి తెమ్మన్న
ఆపద వచ్చెను హరహరా యనుచు
చెదబాధి జోగులు సీమదాసరులు

వెడలి యా గడిభూమి వెళ్లబారగను
తరమి యా రాజదూతలు తమ్ము బట్టి
అరుగుదేరగ భయమంది యచ్చోట

## జంగాలు పోలురాజును శరణు జొచ్చుట

పడిగల కొందరు వారగ జడలు
ముడివిడి జార మొకములు చెమటగార
పడుచులతో మహా పరువున వచ్చి
జడిసి పోలురాజు శరణు జొచ్చుటయు
చొచ్చినవారిని చూచి పోలురాజు
అచ్చుగా కృపగాచె ఆ బాహుశాలి
ఆ జాడమీదనే అపుడు ఏతెంచి
రాజదూతలు పోలురాజు కిట్లనిరి:
"మీ బిడారములోకి –మా– మింద
జంగములు
రాబోలుదురుగాని వారు నీకేల
చెప్పరాదనకుండ చెప్పితిమి వేగ
వొప్పగింపగదయ్య వో పోలురాజ"
అనిన మారాడక అపు డిట్టులనియె:
"భయపడి జంగాలు పారి వచ్చినను
భయముడిపి వారి చేపట్టి కాచితిని
కాచిన వారిని కరుణ వుంచితిని
ఆశ్రితులగు వారి నగునె వొప్పింప"
అనిన నా దూత లిట్లనిరి యాతనికి:
"ఎరిగి మా రాజుకొలదెరిగుండు మయ్య
కొరవితోడను తల గోకికొన్నట్లు
నీకేల జంగాలు నీతులు విడిచి
మా కప్పగించు నీ మాటలు మాని
అప్పగించక చిక్కులాడితివైన
తప్పదు కలహము ధర్మంబు గాదు
జంగాలకై పూని చచ్చి ఈ పంచ
లింగాలలో నొక్క లింగమయ్యెదవో"
అని పెక్కుభంగుల నాడి "చని
యెదము
నీవద్ద జంగాలు నిలిచి యున్నారు
ఉన్నారు ఇందుకు ఉర్వి సాక్షిగను
ఎన్నాళ్ళకైన మమ్మేలిన రాజు
తెమ్మన్న హదురుకు తెచ్చి యిచ్చెదవు
దొమ్మి మాటలకు మీతోటి మాకేల"
అని దూత లరిగిన అపుడు నేనంటి
మనవిగా పోలురాజు మామంక జూచి:
"మరియును చోడాని మండలేశ్వరుడు
మురసి నీవు నతడు మిత్రులై యుండి
విరసంబు గానేల విడువు జంగాల
వెట్టి మాత్రంబై తె వెరపేల నీకు
పట్టుక పోయిన ప్రాణభయ మెంతభేదు
చంపడు కాదంటె-యీ- జంగాల
బట్టి
పంపినా శివభక్తిపరుడు ఆ రాజు
మన్నించు వీరిని మన మాటమీద
మన్నించకుండెనా మన్నోగరుండు

గంపలు మోయ్యించి కడకు తోలెదరు మనవెల్ల చెప్పి ననుమానంబు లేక
కొంపోవ నిమ్ము ఈ గోల యేమిటికిఁ వెరచి యీ వొడియలు వేగాన వచ్చి
కొడిలేక గోవుల కొడిదిరుగు మనకు మరుగు కేతెంచ పొమ్మన నోరు రాదు
కుడిచి కూర్చుండి ఈ గొట్టజంగాల ఏమైన కానిమ్ము ఇలమీద ముందు
తొడు చాలు వారితో తొడు ఏల విడువు భూమెల్ల నెరుగగా భూసురుల కోరకు
విడిచిన మడిబోదు వెలివెయ్యి రెవరు రణపీఠి నెదిరించి రాజుల వంచి
విను పరాక్రమ మేల వెలితియై పోదు ప్రాణంబులను తృణప్రాయంబు చేసి
విను నీదు కీర్తికి వెలితి కాబోదు తలపోయ నేల ఎంతైన మా తండ్రి
మనవి చేకొనుము ఈ మాటల" వలురాజు చేసిన వార్త కీర్తికిని
ననిన పన్నుగా చేపట్టి భక్తుల గాచె
ఘనుడు నవనంది నావంటిలింగము వన్నెగా వినిపింతు వసుధ లోపలను
నన్నుఁ జూచి : ఇంతమాత్రానకు ఏల చింతింప
'విను హరిగురుపఁ నీ విన్నియు పంతంబు విడుచుట పాడియా మనకు"
నెరిగి అని నన్ను బోధింప అపుడు ఇట్లంటి;

## పోలురాజు జంగాలను శ్రీశైలమునకు పంపుట

'విను మామ నీలోని విధము పర్వతానకు బెట్టి పంపంగ జీలయు
తెలియుటకు సర్వదా ఈ ప్రొద్దె జంగమయ్యలను"
తగదని చెప్పి ధర్మంబు కాదంటి అని యొత్తు చెప్పిన అర్థించి నన్ను
నీ దండి మదిలో నిశ్చయం బగుచు కనుగొని యీ పని గావించు మనిన
తండ్రి కెక్కువయైన ధైర్యంబు నీది కావించి వారికి కడు తోడుగాను
మరి విను నీకొక్క మనవి చెప్పెదను భావించి మదిలోన బహుబలంబులను
రంతు కానున్నది రాజులకు మనకు మురువెరిగి ముగ్గురు ముమ్ములకును
పంతు గాదిచ్చోట భక్తుల వునికి పురణి కల్లందుల పోలినేనికిని

అరసి వడిగల కోడె లైదిజి నేర్చి
భరవసంబున మసిలినేనితో గూడ
ఏగురు జంగాల ఎలమి జతగూర్చి
బాగుగా జంగాల పర్వతంబంపి
గొబ్బున మము గలసుకొమ్మని
యనిన
నిబ్బరంబుగ వారు నెరి సాగి నడువ
పొరబడి తన్నెవరు పొమ్మనక ముందె
మురవుతో ఉనుదెంచి ముంద రె తెరిగి
బోరున వాడితో బొల్లావు గూడి
వారు వీరట్టదరూ పడి నేగి రంత
ఆలోన అంతలో ఆ చోడ భూపతి
దూతలు రోజుతో తురుతుగా జెపిరి :
''దేవతా!నీ ఆజ్ఞ తెరవు చొప్పనేను
భావించి జంగాల పట్టితెమ్మన్న
పట్టి తేబోతిమి బడుగు జంగాల
వెట్టికి రమ్మన్నా ఇట్లు యదువంశ
రాజైన యా పోలురాజు కడకేగి
మరుగు జొచ్చిన నతడు మన్నించి
కాచె
కాచి యతడు మమ్ము కడకు
తోలినను
వెరచి వచ్చితి" మన్న విని చోడ
భూపతి
అగ్గిలో నెయ్యి బోసినట్లు కోపమున
భగ్గున మండి యపుడు వద్దనున్న
ఘనుడైన ముక్కంటి కాలవిట్టునిని
కనుగొని ''యాదవ కులయాధిపుని
కొదమణచి జంగాల గొంచురమ్మ'న్న
కదలి వచ్చెను భూమి కదలినట్లుగను
వాలు తోమర భిండివాలు చక్రములు
మేలైన ఖడ్గాలు మెరుగుటా
యుధములు
శరములు విండ్లు వింజామరంబులును
కాలమృత్యువునైన కదిసి పోట్లాడ
జాలిన వంటర్లు సామంతవరులు
కడు నేవళంబైన కాల్బలంబులును
గొడుగులు పడిగెలు కోటానకోట్లు
శూలాలు నేజాలు జూలుపక్కెరలు
తేజీలు పెద్ద మత్తేభములు నడువ
ఎచట జూచిన నేల ఈనిన యట్లు
అచలులై వారరుదెంచు నంతటను
రణభేరి ఝుమఝుమ రణ వాద్య
ములును
విని పోలురాజు ఆ విధమెల్ల గాంచి
'పగ నిజంబాయెను పసుల మందలను
ఎడగలగ దోలు"మని కంపటీలకు
జెప్పి
కదమ యాదవుల వంకను జూచి
పలికె:
''మన్నించి వినుడు నామాట
వకటింక

ఎన్న కీర్తుల నిల్పి నిదె వేళ మనకు
తరుణీమణుల మీద తనయులమీద
సురభుల మీదను సోదరులమీద
ధనములమీద బాంధవజనులమీద
మాణిక్యములమీద మమతలు విడిచి
ప్రాణములు మూర్ఛిల్ల బడిన వీరులకు
నెరవుగా నూరేండ్లు నిండిన వేళ
కాక ప్రాణములు తీపుగలిగిన వారు
గోకులము వెంటనే గొబ్బున జనుడు"
అనిన విని యాదవులు ఆ మాట
లకును
ఘనుడు పోలురాజుతో కనక ఇట్లనిరి:
"నీవు ఈరణములో నిలిచి ఎదిరించి
భావించి కైలాసపదము గోరితివి
ఇంతకాలము నిన్ను ఏమరక కొలచి
వంతు కెక్కుదురె ఏమరి నిన్ను విడచి
ఇంత వచ్చినయపుడు ఎడబాసినాను
ఇంతలు నగుదురు యముడు
పోనివడు
తరిమి పలికితిరి మాతగవు చూచుటకు
పరులైన పోదురే పగ డాసినపుడు
మావిధము వినవయ్య మరి నీవుచూడ
దేవతలు చూడంగ తెగ రణము చేసి
నీకన్న ముందుగా నిన్ను మెప్పించి
చేకొందు మందరము శివ విష్ణుపురము
అని యిట్లు పలికిన యాదవుల కెల్ల
వినయంబు లాడుచు వేడుకనున్న
ఆ సమయంబున అధిక సాహసులు
గోసంగి వీరు లెక్కువ పరాక్రములు
భల్లూకపతి వంశ పావనోత్తములు
కల్లరి వైరిగజ కంఠీరవములు
కయ్యము కెంతయును కాలు
దువ్వుచును
చయ్యన దాటుచు సాము చేయుచును
కోరసిగలు పెద్ద కోర మీసములు
కాలినూళ్ళు పొట్టకాయ నామములు
ఎసగ భుజముల బారెదేసి కత్తులును
పసగల కయిజోర్లు పడిగె జమ
ధాళములు
కాటుక కొండ లాకార మైనట్లు
తేజైన నల్లని దీర్ఘ దేహములు
జాలువ బంగారు జమిలి మెడనూళ్లు
పాలైన బంగారు పరుజు బాకులును
పొసగ సండిళ్ల తామ్రపు కడియములు
మిసిమిగల గంధాలు మేని పైపూత
వింతలాగున మెరసి వివిధ మార్గముల
కెంపు లక్షణపాగు, కేతన పోగు,
రొంపిగందము జగ్గులు, రుద్రపాగు
ఎరుకు,
మెరుగుకత్తుల మల్లు, మేడ పాగెల్లు,
వైరిగంట సింగరి, వాలుగ త్తి చెన్ను

బొడ్డుగంట మాధవి, బోదెపాగ
అమ్మిలి,
అడ్డగత్తి రాఘవు, ఆడిదెల తిమ్మి,
గచ్చుటరిగెల భోగి, గందము మల్లు,
రుద్రపాగు అయ్యన రూపనపోగు
అమ్మన,
భద్రపాగు అవ్వన, పాప
హనుమంతు,
నిత్యకయ్యము భద్రి, నెలవారి పెద్దు
బచ్చతిరుమలి రాచ, బండిమాల పోగు,
పెద్దకత్తి చందన, బెబ్బులి సోము,
సదమందము లచ్చన, సంబయన
పాగు,
కదనమప్పన పాగు, కత్తికరి పోగు,
గండివిద్దెన పాగు, గజగంట సోము,
బండిచందన పాగు, బలభద్ర పోగు,
శిరిగంట సోములు, సిమ్మల పోతి,
విరులసింగరి పాగు, విద్యల రవంపు,
కలువల కత్తుల కాము, కరి
బొమ్మినీడు,
బొంబోతు సూరయ్య, బూపల సింగు,
చింబోతు వేమన, సెలగోల తెలగు,
బిల్లాల పావనుడు, బసువన పోగు
జల్లిగడల మాధవుడు, సమిడి
యాపాగు
వీరారి గంగన్న, విక్రమోన్నతులు

ధీరులు దారులు తెరువు గలవారు
గోసంగు లారువేలు గూడి వేడుకను
మెరవడి జనుచెంచి మెరసిన యట్లు
అరుగంగ ముందల అందరు నిలచి
మ్రొక్కిన సంతోషమున వారిని జూచి
చక్కని మాటల చమిరి పోలురాజు
మన్నించి వారిని మరియు నిట్టనియె
"ఎన్నిక నీసీమ నేలేటి రాజు
సరగున మనవెట్టి జంగమయ్యలను
మరి తిరుగనిమ్మన్న మన మివ్వకున్న
దండెత్తి మనమీద తగవు విడనాడి
దండుతో నెదిరె ఉద్దండవైరుల మీరు
అదలించి పోట్లాట కవసరం బయ్యె
చెదరక మదిలోన చేతుల తీట
తిరుగ బొడవక మనము తిరిగేది లేదు
తాకి రాజుల మాని దర్పించినారు
గురుతెరుగ కున్నారు క్రొవ్వి
భూపతులు
మరియాదచేకాని మరలడు
జననాథుడు
నిశ్చల శివపూజ నేర్మితో జేసి
వచ్చినదాక నా వసుధేశ దండు
నిలువరింపుడు మీరు నిజశక్తి మెరసి
బలువైన మశాన పాగిట లేడు
తలుపున నతడున్నతానెంతకు
నైన జాలు

అతడు లేడని వుండ అపకీర్తి గాద
అతిబలులు మీ రతనికన్న
సాహసుల్లు''
అన విని గోసంగు లపు డిట్లగనిరి :
''విను యాదవాధీశ వితరణధీర
వొగి మశానపాగు ఇట వున్న లేకున్న
తగు భక్తి వడిగలతనము వేబోయి
అరుల మర్దింతుము అహవలిగాను
సురలోకమెల్లను చూరఱచ్చెదము
పొలుపొంద మీరు శివపూజకు జనుడ
నిలువరించెదము ఈనృపుల సేనలను''
అనిన విని పొలురాజు
అపుడిట్లగనియె:
వినయంబుతో వారినిట్లని పలికె :
''గొనకొన్న కరుణతో గొదకొని
ఎదిర్చి
తాలిమిధైర్యంబు తలకొలిపె మదిని''
నిలచె శివపూజకై గొల్లెనలో నిఖిలం
బెరుంగ
నవనంది పద్మాసనమున గూర్చుండి
శివునికి శివపూజ చేయుచుండగను
సూటిగా గొల్లెన చట్టూర తిరిగి
కోటగా నుండిరి గోసంగు లపుడు
ఆలోన రవి పశ్చిమాంబోధి కరిగె
చాల కలువలు నిక్కె జలజములు
క్రుక్కె
చుక్కలు గనుపించె చంద్రు
డుదయించె
చక్కగ వెన్నెల సాగి వెలిగించె
అంతట కాలవిట్టుని దండు అదిగని
గదిసె
రంతుసేయక వచ్చి రాజుల జంప
ముచ్చపాటుగ బడి మొత్తుదా మనుచు
పెచ్చెన గుర్రాలు ఏనుగుల తోటి
మీరి యాదవరాజు మీదికి వ్రాగ
ధీరులై గోసంగులు తెగువరు లగుచు
కేరాలు బారుచు పెడబొబ్బ లిడుచు
శూరులై అవలిపల సురసుర నెదిరి :
పొడువు పొడువని అరిచి భ్రొంగులు
ఘాడి
వడి సముద్రరీతి వచ్చు సేనలకు
కడిమి చెలియలికట్ట కైవడి నిలిచి
ఎడక రాకుండ – సవనందుల –
గొల్లెనకు రాకుంద
వీగి పారక నిలిచిరి విక్రమోన్నతులు
ఆగిసి ఆగక ఆవీరు లంత :
''కదిసి ముందల యెత్తుగానక క్రోవ్వి
తిమిరేటి మూకల తెగువు మాచేత
చావక మీరు హూ జంగాల నిచ్చి
పోవలసిన దిక్కు పొండు మీ''రనిన
విని సవ్వి అంయకు వీర గోసంగులు :
''వినుడిట్లు మీరు గర్వించి తగదనక
ఆడితి రీమాట లాడినంయలకు
ఆడిన నోటిమీద అప్పుడు పొడుతు''
మనుచు

## చిలకలమర్రి పోట్లాట

అధిక సూరుని కొండ అవలివల నిల్చి
విదళించి కత్తుల విండ్లు తెగనరికి
గొడుగుకామలు ద్రుంచి గురుతైన
బిరుదు
పడిగలు తెగనరికి బలముష్టిపతుల
తలలు చదురుగ బొడిచి
తప్పదాటుచుమ
మొలల కైజారులు మోములమీద
గ్రుద్దినట్లురవడి గూడి పొడుచుచును
కొద్ది ఈటెల బొడిచి గ్రుచ్చి
యెత్తుచును
బల్లాల పొడుచుచు పార జిమ్ముచును
భల్లూకములవలె బట్టి చరచుచును
ఎక్కడ జూచిన ఎదిరి గోసంగు
ఆక్కడ ధీరులై అట్టిట్టు సేయ
కనుగొని ఎదిరించ కరిలేక రిపుల
మనసులో భీతిల్లి మగిడి రందరు
భీకరగతి వచ్చు బెబ్బులి జూచి
చీకాకుగా లేళ్ళు చెదరినయట్లు
వీగిపారిన కాలవిట్టుండు జూచి
'పగవారి జగడంబు బలమాయె నిఁక
పో'మ్మని తనవద్ద భూపతుల కనియె
'దండిమూకలు మీరు తరిమి ఈసారి
చెండాడి రమ్మ'ని సమరంబు కెదిరి
పమురులై పారుచు సాటివారి నెల్ల
మందలింపుచు బలికె మరియు
నిట్లనియె :
"తిరుగకండిక మీరు తీరుగా బోయి
మరి తల్లికడుపులో మనము
దూరెదమ
గోసంగులన నెంత గొల్లలన నెంత
వాసిగా మనసాటి వారెంత వారు
వారిచేతుల నెల్ల వాడికత్తులను
మీరు బట్టినవెల్ల మిండ కండలును
ఏల పారవేసెదరు.మీ కేల భీతిల్ల
కాలుడు విడుచునా కాలమొచ్చినము
జమదార్లు గొని చంపు చావుకు వెరచి
సమరంబు సేయక సందు లీగినచో''
విని వీరపతివార మందరు దిరుగ
ఘనమైన రణభేరి కలసి మ్రోవంగ
కరి తురంగములును కాలిబలములును
ఉరవడి అందలా లొనర పల్లకులు
వింజామరంబులు వేటరుమూళ్ళు
కుంజరంబుల మీద కొమరు దీపింప
మెండుగా మేఘ డంబరములతోడ
మెరసి రాగ జూచి గోసంగు
లనుకొనిరి :
"నవనంది మనలావు నమ్మిక జేసి

భవుని పూజయందు భక్తి నున్నాడు
కరకంఠ పూజ విఘ్నంబు గాకుండ
తరుమవలె గొల్లెన దరి జేరకుండ
ప్రాణాలు మనలను బాసిన దాక
పోరాడుదము చనిపోయిన వెనుక
రాజు లెరుగుదురు పోలురాజెరుగుగాక
ఆజిలో నెదిరి పోరని దేహమేల"
అని దీర్చి ఆర్చిరి గోసంగు లందరును
మొనచేసి రాజులు మొన చెదరకుండ
వెంటను మరికూడ దంట రణభేరి
బంధురంబుగ ప్రోవ పటుగతిని దాక
పెంధూళికిని చంద్రబింబంబు గప్ప
కప్పిన పెంధూళి గళిత రక్తమున
అప్పుడు తడసిన అది యెల్ల నణగె
అణగిన నప్పుడె ఆరుల గురుతెరిగి
కణగి రాజుల దండు కదిసి
గోసంగులు
చేరి బల్లెంబుల శిరములు దునిమి
తూరి యా దొరలను తోమరంబులను
మరియు గెడ్డలతోడ మోముల చెక్కి
తరిమి బాకుల నురస్థళములు బగుల
నిగిడి కడుపులమీద నేజాలు వేసి
పగిది భుజదండలు బరిచీల జిమ్మి
ఆయుధాలు పడిద్రిప్పి ఆయములు
పొడిచి
నడిచెడక ఎప్పటివలె చంకజేరి

ఎరిగించి కొందరిని ఏపణగించి
గుమలుగా కోలాల గ్రుచ్చి కొందరిని
చేరి కడాఅర్లు చేసి కొందరిని
తరుణతోడుత రక్తధార కొందరిని
ప్రక్కల ఈటెలు నాటి కొందరిని
గ్రక్కున శరణన్న గాచి కొందరిని
గ్రక్కున గోసంగు లొక కొంతసేపు
అక్కజంబుగ పోరి అపుడిట్టులనిరి :
"చిల్లరికాండ్లతో చెలగి పోట్లాడి
మానక చంపిన మనకు పేరేది
రణములో రాజాధిరాజుల మీద
ప్రణుతింప వారిపై బడి పోరి పోరి
చంపిన నది కీర్తి సాహసంబునను
చంపి చచ్చిననైన చంపంగ నెదిరి
చంపిననైనను జగతి మెచ్చంగ
చొచ్చి వీరందరు సురలోక మెల్ల
కల"దని తెలిసిరి ఘనులు గోసంగులు
పెళపెళ నారిచి పిడుగులరీతి
కరులపై వచ్చు భీకరమూర్తి నయిన
ధరణీశ్వరులమీద తలపడగలిగె
కరులతోనిక్కముగ కలవెంటనెక్కి
దొరలను మంత్రులను పొడిచి
పడద్రోచి
వింజామరంబులు వితతటము చేసి
కుంజరంబులమీది గొడుగులు దునిమి
ఉరవడి వారు వేటరుమాళ్ళు చించి

తరిమి రణభేర్లు బ్రద్దలుగాగ బొడిచి
జరజర బట్టి రాజుల నెత్తివేసి
వాటిపై తమరుండి వడి ద్రోలినట్లు
మేటి మూకలనెల్ల మెదగ ద్రొక్కించి
మేఘుడంబరములు మెరుపులు నుర్మాడి
రాఘవు డలనాడు రాక్షసుఁమీద
జాంబవంతులతో పోరిన చందంబు
మీరి
జాంబవ కులరత్న సముదయ మపుడు
రాజులతొ బోరిరి రాజులు తమరు
తేజంబు మాయక ధీరతతోను
ఘోటకంబులమీద గొదగొని పతుల
నోటపడ గొట్టిరి నురవడి మీర
పరిగెల కొట్లాడి బలువైనమేడ
సురియలతో బోరి స్రుక్కుచు వారు
గొల్లల బంట్లమని కోపించి తాకి
బల్లాలతో పోరి పడి కూలువారు
తూలిన మూకలతో పోరువారు
ఉల్లస మెడలించి ఒరిగేటివారు
పల్లకీ లందలాలు పైనమై వచ్చి
బలు భూపతులమీద బడి కూలువారు
తక్కిన యాదవులు ధాత్రిపై గూలి
ఒక్కరొక్కరిమీద వారిగేటివారు
ఈరీతి జంభావు లెంచి కీర్తులను

భూరివిక్రము లగుచు పోట్లాడి పడిరి
తామసంబున వచ్చి ధారుణీశ్వరులు
సమరంబులో జంపి సాహసులైరి
ఘనకీర్తి తెలియ వెనుకకు రాక నిలిచి
తమ్ములు గోసంగులు తమ ఉగ్రబలిమి
కల్లుగా పోరిరి కదిసి రెట్టించి
ప్రిథివిపై నొరిగిరి -చల్ల- పిన్నమనేడ:
కరికరి నాటిన గాయాలతోను
కొలది చిలకలమ్రి కొమ్మల పొదుగు
టూకుగ పూచినయట్లు భూమిపై
వొరిగిరి
వెరగంది జనులెల్ల వినుతింపుచూను
మండలాధిపు దండు మహిమీద
వొరిగె
పంచలింగాల కొండ పొటిదాపునను
వరదలై రక్తంబు వాపోవసాగె
పంచలింగాల కొండకు రక్తపు
మడుగులు కైదట్టె
ఎంతని చెప్పుదు ఎంత వర్ణింతు
ఇంతింత యని చెప్ప ఎవ్వరి వశము
చల్ల పిన్నమనేడ: జాంబవుల మహిమ
ఎల్ల లోకములకు హెచ్చాయెనయ్య"
అని యిట్లు చెప్పిన ఆ చల్లఘనుడు
విని వెరగంది "ఆ వెనుక పోలురాజు

ఖనసాథు లేమైరి సంగరంబునను"
ఖని యడుగ నిట్లనియె హరిగురువు
అపుడు:
'మరి వినుమా మామ మహిమ
యెరిగింతు
పరి పోరిరీ రిపులు జాంబవులతోను
కనుగొని ముక్కంటి కాలవిట్టుండు
తనమది గోపించి తనవద్ద నృపుల
జూచి యిట్లని పలికె: "శూరత మీర
భూచక్ర మేలేటి భూపతుల నెల్ల
గొల్లల గొలిచిన గోనంగు లిపుడు
పిల్లపిడుగుగ జంపి ప్రిథివిపై నొరిగిరి
గొల్లల జగడంబు కొంచమనరాదు
మళ్లించగా రాదు మళ్లంగరాదు
పచ్చ కాసులమీద బాలమీద
ఇచ్చగల వారెల్ల ఇండ్లకు జేరుడి
చచ్చుటకు సిద్ధమైన జగడంబులోన
మచ్చరంబులు మాని మావెంట రండి''
ఆమాట కిట్లనిరి అవనీశులెల్ల:
''మా మనసు తెలియ కీమాట లాడితిరి
పుడమిలో రాజులై పుట్టినందులకు
రణములో జచ్చుట రాజధర్మంబు
సరిచేయ పోదురా సమర మున్నవుడు
వసుధేశ మీతోటి వారము మేము
పదుడు యాదవులపైబడి కొట్టపలెసు
వృధయాళ్లకు బోయి వుట్టిపడ్డట్లు"

అనిన వానిని జూచి అరుషంబు నొంది
ఘనుడైన ముక్కంటి కాలవిట్టుండు
రథికులై కదిలిరి తురంగములతోను
కదిలె రణభేరీలు కాలిబలములును
ఉరవడి చనుదెంచె నుగ్రకోపమున
పురణింప పోలురాజు–శివ– పూజ
చాలించి
కదన సన్నాహంబు కావించువేళ
కదుపులు మేయంగ కడలి పొంగగను
అదురుపాటుగ వచ్చి ఆర్చె ముక్కంటి
కాలవిట్టుని దండు కదిసి బెట్టుగను
త్రుళ్లించి అంచకు –దండు– తుది
పదముగాను
తగిలి వేసిరి బాణతతి మీరి వచ్చి
నచనంది గొల్లెన నాటి యురవడిని
బలువుగా యాదవుల పైనిండ గాడి
గాడిన పోలురాజు కడిమి రెట్టించి
తోడేళ్ల సింహంబు తోలిన యట్లు
వాడి కోలల నేసి వైరిభూపతుల
పోరాడి విదళించె భూరివిక్రముడు
సుడివడి ఆలంబు చొచ్చినదాక
పొడిచి గగ్గోలుగా పొడిచి తానంత
మహిమీద తానిలిచె మల్లుదాపునను
నిలిచిన పగదండు నెరిశంక దీరి
తలకొని చనుదెంచి తలకింతలేక
బలవంతులైన తన బావలందరును

మంత్రి తిరుమందుల మల్లుభూపతియు లందరు ఏకమై హరులపై నిలిచి
ఆదిగా తిరుమందు లందరు వరుస కుంతాలతో బొడిచి గొడుగుల దునిమి
వల్లవుల రాజులు వీరవిక్రములు బంతులవలె దోలి పడనరికి తలలు
నెల్లను మొదలుగా నిఖిలయాదవులు ఏగురి తలలు త్రిప్పి ఏనుగుల మొత్తి
తన యిరువంకల దగిలి నడుపగను కొమ్ముల తెగనరికి కోటాను కోట్లు
ఎదిరించినప్పుడు ఎదిరి వైరులను దుమ్ము న నలినలిగ తురుతుగా మొత్తె
తూలించి శరములు తోమరంబులును మొత్తిన రవుతులు మొకములు బట్టి
చక్రాలు నాడిదెలు జమదాళములు నెత్తురు గారంగ నేలకు నొరిగిరి
విక్రములై తూరి వేయి విధములను ఒరిగిన బోసిక నూరార్లమీద
బల్లాల ఈటెల బంటుపంతముల ఉరుకుచు నరుకుచు నుగ్గు జేయుచును
చెల్లుపోరున పొడిచి చీకాపుచేయ బిరుదులు విడిపించి బిరుదు రాజులకు
అప్పుడు గోపాల్కు లాగ్రకోపమున బిరుదులై పోరిరి పిన్నమనేడఁ
చిప్పకత్తుల బొడిచి సిరుల చెండాడి ఎంతని చెప్పుదు నే కండ్లజూచి
ఆలంబులో చొచ్చి వెరపింతలేక అంతయు జెప్పంగ ఆవంత గాదు
శూలాల కొందరిని స్రుక్కి పొడిచినను మల్లుల పోట్లాట మహినెంచ దరమ
రోసాలు మిక్కిలై రూపులేకుండ చెల్లెను రణమింక చెప్పెద వినుము
ప్రాసాయుధంబుల బయలుగా బొడిచి చలరాజు వంశంబు వల్లవులంత
ఎదిరించి కంపటీ లేకమై నడిచి తాత తండ్రుల పగలు తరిమి
పొదపెట్టి వైరుల పోసిక కదిసి యాదవులు
ప్రబలి చేకత్తుల బద్దలుగ జీరి యములపలె నెగసిరి ఏకబలమెల్ల
రభసంబుతో మీరి రణరంగమందు తరిమి చంపగ జూచి తమదండు
ఉభయంబు లోపల ఎనయంగ బోరి దూరి
ఆర్పులు బొబ్బలు అధిక సవరాల ముడిచిన చక్కని దిండ్లు
హుంకృతులు పయివిండ్లు గూర్చిన పమ్ముజులవంటి
నేర్పు తప్పక పోరె నేడఁ ఆచ్చోట (కోలలు)
మరి వినవచ్చు తిరుమందుల మల్లు పయిగూర్చి చేయుచు పైనార్చుచూను

కరి తురగంబులు కాల్బలంబులును
రాజుల రవుతుల రణవీరభటుల
ఆజిలోపల దూరి అట్టిట్టు చేసి
మద గజ తురంగములు మడుగులో
జొచ్చి
పదపడి త్రొక్కెడు భంగి
నుప్పొంగి
చేతుల కెదిరించి చేతులు బట్టి
చేతులు ఖండించి శిరములు దునిమి
ప్రాణాలు తెగవేసి ప్రక్కలు చెండి
గొడుగులు దునుమాడి ఘోర
బాణముల
వింజామరంబులు విటతటము జేసి
కుంజరంబుల చెండి గుర్రాల బొడిచి
ఎదిరించు వైరుల నేక ముష్కడిని
పెళ్ళున రణములో భీతిల్లు రిపుల
గళ్లున తెగవేయ గ్రక్కున బొడువ
పొడిచిన మరి తీసిపోక ఎదిరించి
ధరణీశు బలము యాదవరాజు
బలము
తరుపళ్ళు మరి బాకు దారుకత్తులను
పోరి చికాకుగా బిరుదు పోనీక
సరిమీరగా జంపి చావుగాయాల
పోలేక నిలిచిన పోలురాజపుడు
నెలకొని రణములో నిలిచి తనవద్ద
మంత్రికిట్లని పలికె మల్లుభూపతికి:

"పంతంబు గొని ప్రతాపంబులు
మెరసి
మమతలు విడిచి తిరుమందుల దొరలు
అముతులై వల్లవు లందరు మరియు
వీరప్రతాపంబు విక్రమంబులను
వైరుల నురుమాడి వారిచెయి నొచ్చె
అలసిరి వారితో నరుగంగ వలయు
కలచి యా ముక్కంటి కాలవిట్టునిని
పొలిజేతు రణములో పోనీక పట్టి
సరి యతని మంత్రితో సరిజంపు"
మనిన
అనవిని యా మల్లు లతిమోదమునను
తల్లడింపగ వైరి ధాత్రీశు లెల్ల
కేసరిపై నడువ కినుక రెట్టించి
కేసరి ఎదిరించి కేరెడు కరణి
స్పర్ధించి మల్లుభూపతిపైన వేయ
సరగున గట్టిగా సరిదూరి పొడువ
అది వాడు పెడచేత అదలించి త్రోసి
పడకుండ మల్లుభూపతి రొమ్మంటి
పొడిచె
పొడిచి తానంతలో పోవ జూచినను
పొడిచి ఎక్కడికీవు పొయ్యేవు అనుచు
పొడిచి అడ్డము దూరి భుజశక్తి
మెరసి
పొడిచిన ఆ వొక్క పోటుతో నతడు
తూలెను సరి మత్తకుంజరము వలెను

మండిపడి లేచి ఆ మంత్రిమల్లంత
ఖండించి వైరుల గదిసె, ఎదురొమ్ము
గాయాల రక్తము కారె పోలురాజుకు
కనుగొని భుజశక్తి కలితులై మీరి
మరిమరి రాజుల మదము లణగించి
వేలాంబు దరమీరి వేలపై దరమి
కాలవిట్టుని గడచి కలహంబు పూని
ఏకాంగి వీరులై విభవంబు మెరసి
చేకొలది కత్తుల చిమ్ములాడుచును
డాయుచు వ్రేయుచు దంపు దాటుచును
కాయుచు చేయుచు కరము కరమునను
త్రోయుచు వ్రేయుచు తొలగి మీరుచును
పోరి రిద్దరును బెబ్బులుల చందమున
పోరుచు చెమిమించి పోలురాజు వేసి
వేసిన నా కాల విట్టు డంతటనె
వాసిగా కైజారు వడిదప్ప నూకె
తునకలై బల్లాల తూరి పొడిచినను
పొడిచిన బల్లాలు వీపున వెడలె
తరిమి రొమ్ముకు పరుజు తాకి ఎదురెక్కి

## పోలురాజు కాలవిట్టుని సంహరించుట

కరికరి పోలురాజు ఖడ్గ మంకించి
చలమున కర్ణ భూషణములతో
కొలదిచక్రని మేన కుళ్లాయి తొడిగి
నేలపై పడి దొర్లి నిగుడ ముక్కంటి
కాలవిట్టుని శిరము ఖండించి వేసె
వేసిన జూచి దేవేంద్రాది సురలు
భూషించి నప్పుడు పోలురాజు ఘనుడు
సమరంబు చాలించి సంతోషమునను
కరవాలు భుజమున కదియించి చూచె
చెదరక పోలేక చచ్చె తురగములు
తొండాలు పాదములు తునియలై పోవ
పండగిల బడియున్న భద్ర గజములును
కదిలించిన మెదలక కదలంగ లేక
చెమిదీసి కూలిరి-వీర-సామంత వరులు
గడుసులై ఎదిరించి ఖడ్గాలచేత
నడుములు తెగిపడ్డ నాయకోత్తములు
శరము లురమున నాటి చచ్చి చావకను

కొరప్రాణముల దన్నుకొనుచున్న
దొరలు
బెట్టుగా ఖడ్గాల పెనగి పోరాడి
కట్టలై కూచిన కాల్బలంబులును
తలలూడ నరికిన ధైర్యంబు లుడిగి
బలువుగా రణములో పడిన
మొండెములు
మొండెముల నెడబాసి మురిపెములు
దక్కి
పోలాడు మొండెములు పొర్లాడు తలలు
పిప్పిర్లు గట్టిన పీనుగులమీద
కుప్పలై పడియున్న
గుబ్బగొడుగులును
మెడలును నడుములు మీగాళ్ళు వ్రేళ్లు
తొడలును మడిమెలు తోరభుజములును
పిక్కలూ మోకాళ్ళు పిరుదు
నరములును
నక్కిళ్ల ముక్కులూ నరములును తెగి
పేగులు మాంసంబు పెనగొనియుండి
పోగులై రణమందు భూమిపై నుండె
కండలు రక్తము కాల్వలై పార
ఘన భీకరంబైన కాడె నేజాలు
వల్లువుల పోలురాజు వాలంబుతోను
మల్లులో తిరుమందులు మానవ దొరలు
మొదలైన గోపాల్క మూర్తు
లందరును

కడుపులు రొమ్ములు కంఠములు గాడి
వేగమె రక్తములు వెడలె కండలును
ఎదురు గాయాలతో ఏకాంగి వీరులు
పదపడి రణమందు భాగంబు వెడలి
పాలించి అచ్చోట పాలటి దండు
లీలతో ఆ పంచలింగాల కొండ
చీకాకుగా చేరి చిలకల మ్రొక్కి
పరిచి పెట్టినయట్లు బలు మ్రొక్కపొడవు
పూచిన మోదుగలు బూరుగులు నరికి
వేసినట్లెదువంక వీరు లందరును
మ్రోటు లాడిన మూర్తి వహించి
మ్రొక్కి రక్తము మడుగులై పార
పారేటి రక్తము పాలేట గలిసె
పారంగ యాదవ ప్రభువు లందరును
పడుగు పేకయుగాను పడియుండి
రపుడు
పడి పోలురాజు భూపతి కిట్టులంటి :
"బాణాలు నాటిన పంతంబుచాక
ప్రజలు నిలువరు ఆపదపడి యింక
గాయాలు రొమ్మున గాడ నోర్వజాల
వేవేగ ప్రాణములు విడిచెద" నంటి
మామ పోలురాజు నామాట కిట్లనియె :
'నీమేను గాయాలు నే మాన్పుతా
ననుచు
వివరించి తనచేతి వీభూది చల్లి
కలిసిపో జేసెను గాయంబులన్ని

మరియు నిట్లని పలికె మమత పుట్టించి: పయనమయ్యిన దాక పణతు
"గురువువు నీపు మా కులమున కెల్ల లందరును
ఎలమి అనుచది యేండ్లు ఈ అయిదుపలై యుందు రందాక మేము
భూమినుండి ఇక్కడ మీరాక కెదురు జూచుచును
తలచి మా యేగురి తనయుల నెల్ల లీలతో నీ పంచలింగాల కొండ
పిన్నలందరు వారి పెద్దల జేసి నుందుము విచారించ కుండు"మని
మన్నించి యిక్కడ మా కప్పగించు నాకు
అంతట నీవు మే మందరమూ గూడి పొందుగ మరికొన్ని బుద్ధులుజెప్పి
కంతువిరోధి శ్రీకాంతు పురములకు తన సతీసుతులను తగ మందలించు
పయనమై పోదాము భక్తి నంచరము

## పోలురాజు రణరంగమున వరుగుట

అని పలికి మీరు ఆ యలమంచి కరిగి సుదతు తామును చుట్టాల విడిచి
మేలైన ఈ వార్త మీకు నెరిగించి చెదరక ప్రాణాలు చెల్లించి రపుడు
అడలకుండని మీరు అందరి కిట్లు వారి నందర జూచి వగపులు మిగుల
తడయక నాకన్ని దయబుట్ట జెప్పి వగచుచు మిక్కిలి వాపోవుకొనుచు
మరువకావేళ శివ మంత్రము జదివి పొగులుచు నందర పోకడజెట్టి
తరచుగా శివు దలచి దైవమును గోవుల కావున్న గోపాలుకులు నేను
గలసె. గోవుల మళ్ళించుకొని క్షణమునను
వల్లవు లందరు వరుస నీరీతి వేగ నందర మర్థపీటి కేతెంచి
మల్లులు మొదలు తిరుమందు అయితమరాజుకు ఆడశ్రీలకును
లందరును ఈ తెరగంతయు నేర్పడ దెలుప
మొదలైన యాదవ ముఖ్యు లందరును సిరిదేవి మొదలైన చెలియ లందరును
పదపడి వీర గోపాల్ల పర్గములు చిత్తంబులోపల చింతించి చాల

అగ్నిప్రవేశమున కాయత్తపడగ
రమణులకు పోలురాజన్న మాటలను
చెప్పిన నమ్మరు చెప్పంగనేల
అప్పుడే కనపడునని యూరుకుంటి
ఎల్లగా గుండాలు ఏర్పాటుజేసి
వల్లవ శ్రీలకు వరసతో కొన్ని
కోరి తిరుమందుల కొమ్మలకు కొన్ని
ఆరూఢి ద్రవ్వించి ఆ నట్టనడుమ
భేరి గుండమొకటి పెద్ద గావించి
రవులించి రపుడు ఘోరాగ్ని
గుండాలు
వివరించి యాదవ వెలదు లందరును
వచ్చి తమ గుండాలు వరుసన మెచ్చి
'హెచ్చైన గుండము ఎవరి'దని పలుక
తరుణుల కిట్లంటి తార్కాణగాను:
'తల్లిదండ్రుల నెల్ల ధరణిలో గలియ
పసలేదు పీరితో పనిలేదు ఇకను
ఈ నసిగందుల బెంచ నెవ్వరి
తరము
నాచేత గాదని నాకు శిశువులకు
ఇచ్చోట గావించి తీ గుండ మొకటి
శిశువులనెల్ల నీ చిచ్చులో వేసి
శిశువుల పైబడి చెల్లుదు" నంటి
అన్నమాటలకు భూమ్యాకాశ మదలె
ఉన్నంత లోపల నుర్వి దద్దరిల్లె
గుబగుబా నీరుబ్బి గుండాలు నిండె
ఆ బాలలు చూడంగ అగ్ని చల్లారె
అప్పుడు జనులెల్ల ఆశ్చర్యపడగ
చెప్పితిమి ఆ మామ చెప్పినట్లెల్ల
ఆ మాట వినిరేమి అయిదువ లంత
ఏ మాట ఆడక హితవు గైకొనిరి
అంతట వారు మేమందరము గూడి

## పల్లికొండ పిన్నమనేనికి బల్లికురువ వృత్తాంతము చెప్పుట

హితమని అచ్చోట వీరులనెల్ల
తర్జించుకొని వచ్చి ఆ బల్లికురవ
ఊరిదాపున దిగియున్న వైవగతి
ఏపున నచ్చోట ఎడగొల్లకాళ్ళు
ఆడాడ వున్నట్టి అంత్రమన్నీలు
కూడి విచారించిరి 'గొల్లభూపతులు
తలచెడి పోలేరు తగిలి యందరును
బలువిడి చెరుకూర పసుల మందలను
నెట్టుకొని బాలకుల నెలతల సొమ్ము
పట్టిదోచగ చలపట్టి పదివేలు
తొట్టుకొని పోని త్రోవ లరికట్టి
ముట్టడిగా నేచి ముసురుకొని చేరి
చీమలు పట్టినట్టు చీకాకు చేసి
తామసులై పట్టి దట్టించి మరియు

పణతుల సొమ్ములు బాల తొడుగులును
మణులును పశువుల మందలతోటి
నిండిన సిరులెల్ల నివట దిగబెట్టి
పొండి ప్రాణాలతో పోవనిచ్చెదము
పోకున్న ప్రాణాలు పుచ్చుకొని యెదము
చేకొనియెదము మీసిరులెల్ల' ననుచు
వీరులై మామీద విండ్లెక్కుపెట్టి
మీరిన బాణములు మించి వెయ్యంగ
బెగడి బాలకులెల్ల భీతిల్లిరంత
మగువలు జడిసిరి మందలు చెదిరె
అంతటయితమరాజు అనిచేయ బూనె

పంతమీరగ నన్ను పలికె నొకమాట
"ఇంతుల గాచి నీ వేమరకుండు
కాలవిట్టుని మీద గడచి పోట్లాడి
ఆజిలో అరవై య్యారు గాయముల
చాల నొచ్చితివి నా జగడంబు చూడు"
అనుచు విల్లెక్కించి అస్త్రములు పూని
చెణికెను వీరుల చికాకుగాను
కొదమ సింహము రీతి కోపించి మిగుల
ఎదిరించి కేకార్చి ఎలగోలు సేయ
నిలిచె నయితమరాజు నిజకార్య మునను

## శ్రీశైలమునుండి గోసంగివీరులు, బొల్లావు బల్లికురువకు వచ్చుట

అంతలోపల మరియు నా శౌర్య మొకటి
వింతగా జెప్పెద వినరయ్య మీరు
చాల దయమీరంగ జంగాలవెంట
పొలుపొంద జంగాల-వెంట-పోయినవారు
పనివడి వైరుల పర్వతానకును
మనమందరము పోయి మల్లికార్జునుని

"ఓ పార్వతీశ్వరా ఉరగేంద్ర హారా
మా మనవి వినవయ్య మా పాలిదేవ
కరుణా కటాక్షకా గంగాధరుండా
గిరిజా మనోహరా గీర్వాణ నాథా"
అని విన్నపము చేయుచు అతిభక్తి మొక్కి
వినయాన గోసంగి వీరు లిట్లనిరి:
"జగదీశ మిముగూడి జంగమయ్యలకు

ముఖములో జంగాలకు మసు తోడు జేసి
నవనంది యంపించె-మీ-నగరికి"
ననుచు
ధవళ శంఖులు చిటితాళములు మ్రోయ
కణిగి యాగుడి బెదిరె గట్టి శంఖులకు
"ఫణి భూషణుండ! నీ భక్తులైనట్టి
జంగాల దెచ్చి మీ సముఖంబునందు
అంగజహరుడ మీ కప్పగించితిమి"
అని యిట్లు ముమ్మాటు అది దెల్పినాను
భవునకు జెప్పిన పలుకకుండినను
కోపించి యప్పుడు గోసంగులనిరి :
"ఔపురే మేము మీ భక్తుల దెచ్చి
అప్పగింప వస్తిమయ్య అరమర లేక
తప్పేమి మావల్ల దయవుంచు"
మనుచు
ఏగురు గోసంగులు ఎదురొమ్ములాను
వేవేగ కఠార్లు పిపున వెడల
పడి మూర్ఛజెందిన పార్వతీ విభుడు
ఆడ ప్రత్యక్షమై అపుడిట్లగనియె :
"పరగ పోలురాజు నా భక్తుండు
గనుక
అరయ నాతని జగడ మాలకింపుచును
ఎరుగని సాహసం బేల చేసితిరి
మర్యగ మీ ప్రాణాలు సేదదేర్చెదను
కోరుడు వర"మన్న గోసంగులనిరి:
'ఓ పార్వతీ నాథ! ఒక మనవి
వినుము
శ్రీపతిమిత్ర నిర్జిత పుర త్రినేత్ర
రాజశేఖర! రతిరాజ సంహార!
రాజిత గిరిచాప! రమణీయ రూప!
ఘోర దైత్యవిదార! కుధర సమధీర!
శరణు! కరుణ విలాస! శ్రీశైల వాస!
కరకంఠ మాకొక్క- కరుణానతిమ్ము
సగర మా పోలురాజు జగడంబు మీరు
ఆలించితి మంటిరి అచటి విషరంబు
ఏలాగు ఈడేరె ఎరిగించు దేవ"
అనిన వారితో మల్లికార్జు డిట్లనియె :
వినుడయ్య పోలురాజు విక్రమ మంత
సమరంబులో వైరి జనపతుల నెల్ల
క్రమమున పోరాడి కదిసి ముక్కంటి
కాలవిట్టుడు తాను కదిసి పోట్లాడి
తరిమి పోట్లాడి యిద్దరు ధర
గూలినారు
ఆరీతి యాదవులు అరుల మర్దించి
ఘోరాజిలో గూలిన కోపంబుతోను
గోపాలకుల తోటి గోవుల నెల్ల
చేపట్టుకొని వారిని చెదరి పోకుండ
హరిగురువు వచ్చె తా నర్థవీటికివి
సిరులతో మరి ఆడశ్రీ లందరూను
కొనిపోయెనా బల్లికురవ దాపునను

ఘనముగా నేడు గొల్లకాండ్లణగించి చనుదెంచి వచ్చి మీ జంగాల దెచ్చి
కలహించెదరు మీరు గ్రక్కున బోయి మీకప్పగించితిమి మేముందరమును
కలుసుకొను'' డనిన శ్రీకంఠుని కపుడుమగిడి పోదలచిన లోన మేము
గోసంగు లిట్లనిరి కోరిక మీర : సగమైతిమిక నెట్లు సాగి నడచెదము
"వాసిగలయట్టి యదువంశాధికుండు పరమేశ మేము మీ పాదసన్నిధిని
రణరంగమున వైరిరాజుల ద్రుంచి పరగ ప్రాణము లిచ్చి పటము
కనకతో పోలురాజు కైలాస మరుగ కేగెదము''
హరిగురువు కూడ బోనదియేల మాకు దంటలై యేగురి దండు తామెరసి
పరగ మీ పన్నిధిని ప్రాణాల జెట్టి వరలుదూసి కఠార్లు వురువున ననిన
గురుతుగా నవనంది కూడ బోయెదము కరుల చందమున ధిక్కరించగాను
మీరిచ్చినట్టి వరము లివ్వి మాకేల వారి సాహసములు వారి సద్భక్తి
ఆరూఢిగా నొక్క అవసరం" బనిన చారి నిజములు జూచి వామదేవుండు
తిరముగా నప్పుడు దేవదేవుండు వారి కిట్లని పలికె "వద్దు సాహసము
హరుటిగా వరమిచ్చి ఆలాగె ననిన మీ సాహసములకు మెచ్చితి నేను
వరముగొని గోసంగులు వాసిగల యదువంశ వల్లభులార :
వారన్నదమ్ములు చక్కంగ నిచట గోపంగుల కన్న
తరలి పొండని చెప్పితాము ఎక్కువ ప్రిథివి గావించెద మీకు
తెగిరపుడు నా దాసురాలైన నవనందిభార్య
తెగిన యా తెరువెల్ల తెలిసి మసిలినేడు పోదెరువు గానక పుత్రులు దాను
ముగ్గురు ముమ్ములూ మురిపెమున మీదిక్కు చూచుచు మీరాక గోరి
పోగ వేదిక్కు ఎరుగదు ఎదురు చూచెడిని
శూరునికి సాగిలి అతిభక్తి మ్రొక్క పొండింక మీరు గ్రక్కున
చరచి ఓదార్చెను శాశ్వతంబుగను గూడికొనుడు
"కందర్పహర విష్ణుకాంత పరమేశ పోకిలోపల మీరు పొలిసితిరైన
నందివాహన అనాథ భూతేశ కోరిక మీ బల్లికురవ కెప్పుడును

సత్యంబు చప్పక జనలోక మెరుగ చండ పరాక్రమము చేసెడ మనుచు
ప్రతిపక్ష వీరులై ప్రబలిన భక్తి వరములు గొని చాల వారిగర్వమున
విడువక యచ్చోట వెలసి యుండెదరు తెలిసి యాముమ్ములాదిగ నైదుగురిని
పుడమి జనపతులచే పూజ గొనియెదరు ఏడెడ్లు బొల్లావు అరిగె నాక్షణమె
పొం'డని చెప్పిన బుద్ధి లోదెలిసి

## యుద్ధ వర్ణన

వరునన పశువులు ప్రాలిన రీతి ''నరసింహామూర్తివి నాతల్లి నీవు
స్థిరముగా చుక్క-లు తెగిపడ్డయట్లు నీకెదురు ఎవ్వరు నిలిచి రిచ్చోట
పేర్చి వైరుల నెత్తి పిడుగులో యనగ చేకొని నా బాలశిశువుల గాచి
కార్చిచ్చు రిపులపై కదిసెనో యనగ పగవరుల ద్రోలి ఆపద గడుపు"
చేకొని వడివచ్చు సింహంబు లనగ మనుచు
మాకు జూడగ చందమామలో యనగ పొగడిన చెలరేగి బొల్లావు కణగి
రాత్రి పగలనకుండ రణబలాధికులు కదిసిన మార్నేడు ఘనులు
నేత్రోత్సవంబుగా నెలమి రెట్టింప ముమ్ములును
కడువడి నేడెడ్లు ఘన మశానపాగు వేనందిరూపుల వైరి వీరులను
కనుగొని బొల్లావు కల్లందుల కణగి రొమ్ములమీద కణగున నేసె
మారినీడు పరిమార్చి వైరి భూపతుల నెల్లరను
ముగ్గురు ముమ్ములు మొగసి చేతులు పాదాలు శిరములు దునిమి
యందరును వేసినంతట వీరుడై కణసి
వెగ్గలింపుచు వచ్చి కలసిరి మమ్ము ఫణిరాజువలె మశానపాగు కోపించి
కలసిన దనుగొని కాంత సిరిదేవి ఆడజొచ్చిన నందరా గొల్లకాండ్లు
పొలుపొందు వేడుక బొల్లావు జూచి కడుదడి గోసంగులు కత్తుల నరికిరి
కరములు ముకుళించి కదిసి పొడిచి వైరుల జంపి పోగులు వేసి
యిట్లనియె : పొడిచిన వైరుల పొట్టలు చిరిగి

చెదరక పోరాడి చేసిరందరును
వెరచిన ఆ మన్నెవీరు లందరిని
వెరవకు డని చేయి ఎత్తి మళ్ళించి
వెస ముందరికి మనము ఇందరము
గూడి
పసువుల కాపర్లు పరిణాన మనము
పుడవడి ఈపాలి ఏక మపుదాము
పొరిమార్చి శిరములు గొనిపోదు మని
తిరిగి
పేర్కొని రాజులు ప్రిథివి గంపింప
గొల్లరాజుల మీద కోపించి వేయ
వశము గాకుండగను వసుధేశవరులు

## మశానపాగు మార్నేడులు కూలుట

మశానపాగపుడు మళ్ళిన రిపుల
ఎదిరించి కొందరిని ఈటెల గుమ్మె
కదిసి కొందరి జంపి ఖడ్గంబు వూనె
తరిమి కొందరి – జమదాశముల బొడిచె
తరిమిన వైరులంతట ఎదురెక్కి
కరుకు ఈటెల మొనను కదిసి
పొడిచినను
ఎడలేని గాయాలు ఏనుగుల వలెను
నడికల్లిలో మీకు నమ్మిన బంటు
నిండిన ప్రాణాలు నెరి నప్పగించి
భండనమున మశానపాగు వడిగూలె
కూలిన మార్నేడు కోపించి అరిచె
మేలైన రాజుల మెడలు నడుములును
కుడి ఎడమగా దిరిగి కూలంగ వేసి
చేకొంది కత్తుల చెదరక దునిమి
భూలోక మందరిని భూమిపై గూల్చె
ఎదురొమ్ము గాయాల ఇలమీద వారిగి
ఈరీతి మార్నేడు ఇలమీద వారిగె.
కనుగొని కోపించె కడు
ముమ్ములపుడు
తూరి తుండెములుగా దొరలి కొందరిని
పుడమిపై ఎడిరిలచి పోక ముగ్గురును
ముగ్గురు మూర్తులు మొవకట్టినట్లు
కూడిన మన్నిల కుప్పలు పెట్టిరి
ఝాడించి రవుతుల సాగిపోసిక
సాహసులై చిలిరి సజ్జులతోటి
యాచవవీరుల నపుడు దునుమాడి
పేరాలు బారుచు బిరుదు బట్టించి
ధీరులై రణవిధి తెగి పోరి పోరిరి.
మొగములు వూరువులు భుజము
సందిళ్లు
పగతు లేసిన వీరబాణాలు నాటి
వారిగిరి ముమ్ములు వుర్విపై సుతులు.
వారిగిన ఎడ్లును వుగ్రకోపమున

చెరలించి మూకల డీకొని పొడిచి
పలికించి వైరుల పట్టి చెండాడి
మొరయుచు శత్రుల రొమ్ముల గూల మొడిచి
కరులను పొరిమార్చి కాలరిమూక
ఉరువడి కొమ్ముల నుక్కణగించి

పగతుల తెగనరికి పగవారి నెల్ల
తలపడి చంపంగ ధట్టించి రిపుల
హతముగా మిగిలిన అవనీశు లెల్ల
మదిలోన కోపంబు మంట లెగయంగ
పుడమి చలబడిన దుప్పుల గుమ్మినట్లు
ఎడలేక చంపిరి ఏడెడ్ల నపుడు

## బొల్లావు యుద్ధము

ఎడ్లు చెల్లిన కోపమెత్తి బొల్లావు
గుడ్లు నిప్పులు రాల గోపించి చూచి
పైగొన్న వీరుల పంతంబు లణచి
గడిమన్నె రాజుల గర్వంబు లణగ
చేరిన రవుతుల శిరములు పగుల
మీరిన కాల్బలము మెదడూడిపడగ
ఎదిరిన బలముల ఎముకలు విరుగ
కదిసిన బలముల కంతములు దునిమి
విరచించి మన్నీల వెన్నుల విరిచి
పొరిపొరి చెలరేగి భూపతుల నెల్ల
విరిగి పడగా దన్ని వెనక పాదముల
తూరి దొక్కుడుగ మట్టి తునకలు గాగ
వాలంబు శేషాహివలె నుండ ద్రిప్పి
మూలమూలకు ఇమ్ముల బారమోది
తూలించి కొందరిని త్రుళ్ళడగించి
భూతోక ప్రతులను పోసిక పట్ట
కొమ్మున గుద్ది కొందరిని జంపి

కమ్మిన నెత్తురు కాలువలు మీద
పుడమిపై ద్రొక్కిన బురద గాకుండ
ఏమరక వైరుల నెల్ల బడద్రొక్కి
కాలు తడికాకుండ కదనరంగమున
కాళంగి తలమీద కమలనాభుండు
మట్టి తాండవమాడు మహిమచే మీరి
నట్టు వైరులమీద నాట్యంబు ద్రొక్కి
మందుకు లేకుండ మానవేశ్వరుల
అందరను పడజంపి అపుడు రక్షించి
కదుపులకు మాకునే కడమ లేకుండ
పొదుపు చేసెను మమ్ము బొల్లావు వినుడ
ఆలోన అంతట సింహాద్రి భూమీశు
కూతురు చిటినూక కొడుకును గాంచి
తనపతి మార్నేని తమరనశేక
అనల ప్రవేశంబు కాయ త్తపడుము

వరసుతుని బెంచ నెవ్వరి కిత్తుననిన
అగుమంచి పెంచుదు ననుచు తావొచ్చె
సరగున చట్టవారి చాన తావొచ్చె
ముగ్గురు వాదించ ముదితల జూచి
అప్పుడు చిటినూక అపుడిట్లగనియె:
"తెల్లని అక్షింతలు తెచ్చి ముగ్గురికి
ఇచ్చి బాలునిమీద ఇవి చల్లినంత
తగనెవ్వరి చేతి అక్షింతలు పచ్చనైన
వారి పిన్నవాడు వాడ"ని పలికె
ఆలాగె ముగ్గురూ అక్షంతలెయ్య
అగుమంచి చేతిప్రాలవి పచ్చనాయె
అయిన పచ్చందుల పోచయ్య అని
పేరు పెట్టిరి
అగుమంచి కిచ్చిరి ఆ బాలకూని

ఇంతలో మశానపాగు ఇల్లాలు కడిమి
పంతుగా మారంబ బాలుఱ్ఱి గనియె
కని మశానపాగుతో కడు చావదలచి
సిరిదేవి కనుగొని చెలియ మారాంబ
"నా తనయుని బెంచు నాతిరో నీవు
నీ తనయులలోన నెమ్మది నొకని
గా జూడు వీనిని గరుణతో బెంచు
చూచి చూడక మనుచు చులకని పనుల
తప్పక మీకు ముందర పనికి వచ్చు
మీబిరుదు లెల్లను మేదినిమీద
ఘనముగా చెల్లించ గలవాడు వీడు
బీరనాయుని పేర పెంచుమా వీని"
అని యిట్లు సిరిదేవి కపు డప్పగించె

## యాదవసతుల సాగుమానములు

మగనితో పయనమై మారాంబ నిలిచె
రమణతో ఎరనూక రాజు కొమార్తె
ప్రేమతో ఆవుల పినముమ్మి భార్య
ఆనముమ్మి భార్యయు అపు డరుదెంచె
నలనూకరాజు కొమార్తె పొటినూక
ఆవుల ముమ్మయ కూతురా భీకరమ్మ
తగ పయనమై వచ్చె దాడిముమ్మి భార్య
ఈ రీతి యేగురు ఈ బలమునను

కొదవేమి లేమి కుండగుండాల కురికి
పతులతో నేగిరి బలములు బెదిరె
ఆరీతి వైరుల నట్లు చెల్లించి
చేరి మిగిలిన ఆడసిరులు కదుపులును
కదలి వొచ్చితిమి కన మంగళాగిరికి
వడి కృష్ణదాటి బెజవాడ తేతెంచి
పొడగంటి మచ్చోట భూమండనాథు
సాకిరి నరసయ్య, సార్నల కేశవ,

బోడావుల కనకాద్రి, దండెబోయిన ఎర్రు,
సాదము నరహరి, సంపత్తి మల్లు,
భూమాడి గంగులు, బొల్లావు మయిసు,
వుల్లాకుల రంగన, వుచేసు పోలయ్య,
మేడెబోయిన ఎంకయ్య, మేకల జగ్గు,
పండెబోయిన పాపయ్య, చట్ట నాగయ్య,
కావిటి లచ్చయ్య, కవ్వల జోగి,
సమిడబోయిన సింగు, తాడిపోయిన ఎర్రు,
గొడ్డటి రంగయ్య, గోపిదేవి చెన్ను,
మల్లెబోయిన శరభు, మంధాడి బసువు,
భండారు రఘుపతి, పల్లెబోయిన మొసలి,
వులిచి నారయ్య, వున్నతి మాధవు,
ఈరీతి యాదవులు వీరందరూను
తలిదండ్రు లందరు దైవమెందైన
కణిగి దుఃఖములతో కలసిరి మమ్ము
వారు మేమచట బెజవాడలో గూడి
వారిచే నలనూకరాజు వసుధేశు మాట
వింటిమి యామాట విను నీవు తెలియ

## పల్లికొండ పిన్నమనీనికి నలనూకరాజు వృత్తాంతము చెప్పుట

కంటక రిపురాజు కంతీరవుండు
నలనూకరాజు సంతతి కొమరుండు
కలుగుట కొరకునై కాలకంధరుని
మరువక బెజవాడ మల్లికార్జునుని
వరము వేడెదమనుచు వచ్చి బెజవాడ
మల్లేశు బూజించి మమత బుట్టించె
మల్లికార్జుడు మెచ్చి "మగవాడు నీకు
కలుగు"నని ఆ బాల కలలోన జెప్పె
అప్పుడు నలనూకరాజానంద మొంది
అంత నతని కూలాంగి నలనూకసీత
సంతోష కార్యముతో చట్టమారంబ
పంతుమీరగ వారు వరములు దాల్చి
నెలలు తొమ్మిదిమోసి నిజసుతుల గనిరి
కన్నప్పు డంతలో కానకముందె
ఆలోన వేగ దైవానుకూలంబు
చాలక కాటోలు జగడంబు బుట్టె

## నలనూకరాజు పులులకు అభయమిచ్చుట

కారణంబున పులులు గ్రక్కున రెంటు
వేలంబులో నతని వెనక బొచ్చినను
వెంట తమకమున వెనువెంటనె తగిలి
పరువున నున్న భూపతి వాటిజాడ
చనుదెంచి పులులను సరగ నిమ్మనిన
నలనూకరాజు భూనాథునితొ ననియె:
"పులులు ఎచ్చటికిని పోక నావెనుక
నిలిచిన గాచితి నే వాటి నిపుడు
ఇందరు గలిసి మీరేల వచ్చితిరి
పొందు గాదని చని పొండు మీ"రనిన
నున్న భూపతి నలనూకభూపతికి
తిన్నని పలుకుల తేర్చి యిట్లనియె:
"పులిమంచితనములు భూమిలో గలవె
పులుల ఎలుగులను పాములను
జూచినను
చలపట్టి పోనీక చంపుట నిజము
గోవులు గలవారు కోరి యాదవులు
గోవులకు వైరులు కొరగావు పులులు
విడువు" మన్న నలనూక విభుడిట్లు
పలికె:
పులులకై నీవింత పొసగింప వలెన

"అవుం పులిజంపునని ఎరుంగుమను
ఎరిగితే నేమాయె యీరెండు పులులు
మరుగుజొచ్చిన వాటి నెట్లు పట్టిత్తు
అడ్డమెంతయు లేక శరణు జొచ్చినవాటి
చెడ్డతన మెంతురే సీములోపలను
కాకాసురుడు తొల్లి కడు రఘుపతికి
చేకొని యెగ్గుసేసి శరణన్న కాచి
కాచి రక్షించిన కథ మనుపు వినవె
అదిగాక చెడ్డవాడైన శరణన్న
మదిలోన గాచిన మగపంత మవును
మరియును ఈ పులులు మనకేమి చేసె
పురణిలో వీటిని పుట్టించి బ్రహ్మ
అవనిపై పసుల నాహారంబు నేసె
కమలనాభుడు చేసిన కట్టడి గాక
నెరయంగ పులులకు నేరమెక్కడిది
హరునకు ప్రాణికోట్లన్నియు నొకటి
నామాట విని పొమ్ము నరనాథ నీవు
పులుల నిచ్చెడి మాట బొంకు
భూనాథ
భుజకంకణుడ నేను పులులను విడువ'

## పులుల కారణముగ నలనూకరాజునకు నున్న భూపతికి యుద్ధమగుట

అన వీని కోపించి ఆగ్రహము పూని
ఆ నున్న భూపతి అపు డిట్లగనియెఁ
'నీవు గొల్లవు ఏల నీకు పంతంబు
చెల్లును రాజులకు చెల్లు నా'కనిన
ఆ మాటలకు యాదవాధిపుం డపుడు
''తగ నున్న భూమికి రాజువు నీవు
జగతి కంతటికి రాజువు నీవు కావు
ఇరవుగా నన్ను గురుతెరుగవు గాక
ధరణి కంతటికి యాదవరాజు నేను
నీకుతోడుగ నింక నిఖిల భూపతుల
తెచ్చినా నీ కెదురు తీసిపోవుదున
ఏమిటికి కలహంబు-మీ కేల మాతోను
వద్దుపో'మ్మన్న భూవరుడు కోపించి
'నీమాత్రమునకునై నిఖిల
భూపతులు
రావలెనె నీ కావరంబు నణంప
నేను చాలుదు నీకు నిలువు' మటంచు
ఏనుగులు గుర్రాలు ఏకమై నడువ
-ఈర-పరివారములు చాల బలిమితో
నెదిరి
పరిఘలు ఈటెలు బాకు కత్తులును
బలువైన విండ్లతో బాణ జము
దాళములు
తలపడి పోట్లాడి తరిమె యాదవుల
ఈరీతి ఎదిరించి విటతటముగాను
సురియల అంబుల శూలాలచేత
చాపచట్టుగ పోరి సరిచావులు గాను
వారు వీరందరును వసుధపైబడిన
పగమీర నున్న భూపతి మంత్రితోను
జగతి మెచ్చగ పోరి యిట్లు మార్నేడు
అతడు తానిద్దరు అవని గూలినను

## నలనూకరాజు వీరమరణమందుట

మదిలోన నలనూక మానవేశ్వరును
నున్నభూపతిమీద నుగ్గునుగ్గుచేయ
చిందువెందుగ జేసి చీకాకుపరచి
పురణితో వొక జాము పోట్లాట జేసి
ధర గూలిడిద్దరు ధారుణీశ్వరులు
కూలిన అంతట గురుతరంబుగను
రమణీయ నలనూకరాజేంద్రు సీత
జతనమై యప్పుడు చట్టమారంబ
పతులతో నరుగంగ పయనమైరంత
తమకించి యెక్కిరి తమకంబు
లఘు డు

## నలనూకరాజు కుమారుని వృత్తాంతము

తమకంబుపై నున్న తరుణి సీతకును
బెజవాడ పూజారి ప్రియముతో వచ్చి
"నిజముగా బెంచెద ఇ"మ్మన్న
సుతుని
పూజారికిని ఇచ్చె పొలతి యా సీత
తేజమున మారంబ తెగువ నిద్దరును
వినుతింప అగ్నిప్రవేశము చేసి
కైలాస మరిగిరి కడమాట వినుము
అంతట పూజారి ఆ సుతుని గొంచు
సంతతికై చాల సంతోషపడుచు
పెంచుచు నొక రాత్రి ప్రేమతో
నడుమ

దంపతు లిద్దరు తగ నిద్రబోయి
సతిపతు లిద్దరు సమసిన శిశువు
బ్రతికియుండ వూరి ప్రజలెల్ల జూచి
''ఇదియేమి చిత్రమో ఈశిశువు తెరగు''
మహిమ మాటలు విని మదిలోన
ఆవూరి చాకిత ఆపుడిట్లగనియె
''వినరయ్య మొదలను వీని పుట్టుకను
జని కడవల బాసి సరిది వకనాడు
వీధికోకలు వుతుక వేసిన అగ్ని
వడి నేడు వాడలు వరుసతో గాలె
ఇరవుగా వీడు జన్మించిన వెనుక
పురిటికోకలు వుతుక పోగువేసినను

ఆ చక్రయుయంము అగ్ని సంధిల్లి
ఈ వీధివాడలు వీడునూ గాలె
పుట్టేడు వాడలు పుట్టక వీడు
వాడలు గాల్చె నీ వల్లవులరాజు
పేరుపెట్టక మునుపె పెద్దలను జంపె
పెంచిన పూజారి పెంట్లము తాను
అశ్వీరము పొందిరి ఆ పాపడు వీడు
వలదు వీడుండిన వాడలు వూళ్ళు
చెడిపోవు నీబాల చెడ్డవా'డనిన
ఆ చాకిత మాటలు అవునని ప్రజలు
'వానిచంపగరాదు శిశుహత్య యగును
పోరి పశువులకాళ్ళ పోవలె' ననుచు

గురుతుగా నా వూరి గుమ్మాన వేసిరి
పయిల కాళ్ళను బోక బాలబ్రతికినను
ఆ పయిలకాపరి ఆ బాలను జూచి
చేపట్టి ప్రియముతో శిశువు గొనిపోయె
వాడు మూనాళ్ళకు వసుధపై నీల్గె
నీల్గిన ఆ బాల నిలకడ జూచి
ప్రజలెల్ల జడిసి ఆ బాల గొనిపోయి
మందసములో బెట్టి మరుగుపడ
మూసి
మందసము గొని కృష్ణ మడుగులో
వేసిరి
కని చెప్పగ మేము ఈ మాటలెల్ల

విని కృష్ణ మడుగునకు వేగానబోయి
మడుగులో దిగి వెలికి మందసము
తెచ్చి
తెరచిన అందులో తేటగానున్న
పిన్నవాడిని తెచ్చితిని వాడు వీడె
విండాది గంగల వినుత యాదవుల
బాలల నందరిని పరగ నీడేర్చు
గరిమ వీరందరికి కర్తవాదివిగ
జనులకు చల్లని చంద్రునివంటి
చల్లని వారగుట చల్లవారనగా
మీపోరు భూమిలో మిగుల విఖ్యాతి
బ్రతికిన మీకును బాలయాదవుల
నెనరున కలియును నేటి నుండియును
భారంబు నీ"దని పల్లికొండనిన
ఆమాటకు పిన్నమనాయు డిట్లనియె :
"చీకాకు గాకుండ శిశువులను మాకు
అందరిని గలిపితివి హరిగురువ నీవు
నీవు చేపట్టి కంటికి రెప్పవలెను
కాపాడి మమ్ముల కలిపితివి మాకు"
అని చాల గొనియాడి హరిగురువు
బొగిడి
హరిగురువు చెప్పిన అన్ని వివరములు
వరుసతో విని తెల్లవారిన దాక
పోలురాజు నలనూక భూపాలకుండు
మొదలైన వీరులతో మొనసి
రణమునను
ఖ్యాతికి సచ్చిరి ఘనతకు మెచ్చి
వగచిరి యెంతైన వారు వీరపుడు

## బాలరాజులు యలమంచి ప్రవేశించుట

తెగువతో ధైర్యములు తెచ్చుకొని
తిరుగ
మగిడి రందరు ఎలమంచికి వేగ
పొలుపొందు వచ్చి యా పురసమీపమున
బలువైన ధనముతో బలము దిగిరంత
గురుతెరిగి వొలురాజు గుణ్ణాల కరిగి
కోడలు సిరిదేవి కొమరగిరిబిడ్డ
ఆదరు గుణ్ణాల కిరుగడల నిలిచి
కోడలిట్లని యేడ్చె కొమరగిరితోడ
''వల్లాంబ మీతల్లి వలరాజుతండ్రి
వెలది జన్మించితివి ఏగురి వెనుక
తనయులు పుట్టిన దయగల మీరు
ముద్దుగారంబున మురిపెమున బెంచి
పెరిగి అత్తవారింటికి పేరు తెచ్చితివి"
ఆని యిట్లు సిరిదేవి అడలుచుండగను
గొదకొని అప్పుడు కొమరగిరి అనియె

"మాటల తేటల ఆటపాటలను
నా ముద్దుగారవము నణగె మీతోటి
వొర్లుచు దుఃఖాన వొడిగట్టుకొంటి
తల్లిదండ్రులు మీరె దైవమిట్లైన
అన్నల జూచి నేనడలుచు వుంటి
ఆన్నలిట్లేగురు అడవి పాలైరి
ఈలాగు దుఃఖము ఎప్పటికైన
ఏరీతి నణిగేని ఎవ్వరున్నారు"
ఆని చాల అడలంగ అపుడు సిరిదేవి
చిచ్చుకడుపున చేట చెరిగినట్లైన
అడలుచు మామకు అత్తగారికిని
ఈవిధమున నప్పు డిట్లనిపలికె:
"ఓ అత్త ఓ మామ ఒనరంగ వినుడు
వినరయ్య విక్రమ వినుతప్రతాప
ఘనుడగు వల్లవుల కారణకర్త
సొరిది మీ కడగొట్టు సుతుడు
పోలురాజు
విజయుడై శ్రీశైల విభుని పొడగాంచి
చల్లంగ శ్రీరంగ శాయిని జూచి
కొల్లగా త్రవ్వించె కోరి కావేరి
గట్టు పర్యంతంబు కాలువ త్రవ్వించి
వట్టినేలను పాలు వరద పారించి
ఆవులను కంచిపర్యంతంబు మేపి
భూపతు లెల్లను పోయి చెరుకూరి
మ్రిదాపున దిగిరి మందలు తాము
విప్రపీగుచునున్న వీరి వంశంబు
జంగాల కొరకునై జగడంబు వుట్టి
కదిసిన ముక్కంటి కాలవిట్టునికి
ఎదిరించి అతడిని ఏపణగించి
పరజనులు మిత్రులు బంధువులు తాను
సరగ ప్రాణములిచ్చె జంగాల కొరకు
కెరలి శిబి కర్ణుల కీర్తి వహించె
శివుడెరుగు నామది చింత యంతయును
ఎవరితోజెప్పుచు ఈ దుఃఖమంత
ఎవరు గలిగేరు నా అడలు వివరింప"
అని అత్తమామలకు అనురాగమునను
మొలకు పయ్యెదకొంగు మొగమున జేర్చి
వొలికేటి కన్నీరు వొత్తుచు బలికె:
"ఆ మొదలు పుట్టింటి అత్తవారింట
గుత్తమైనా గంగ గురుతెరిగినాను
చూచిన వారెల్ల శుభలక్షణాల
సిరిగల యీకాంత సిరిదేవి యనగ
సిరులు చీకటి పాలుచేసె విధాత
హరుడైన ఏగురి అన్నదమ్ములకు
పాయ దెరువులు చేసె బ్రహ్మదేవుండు
సరగున యలమంచి సంపదలు విడిచి
పంపాద్రి కడ కేగి బసవదేవుండు
తెగువతో వొక నోము తెలియక నీవు
నోమని వక నోము నోచెద మనుచు
నోమితిమి మరి నీవు నోమని నోము
నోమినా కొడిలేక నోమిన ఫలము
వైములు ఫలించునవే అత్తమ్మ"

అని మదిలోపల అడలుచుండగను
వార్చుచు కన్నీరు వాలుకంగ నేడ్చు
సిరిదేవి దుఃఖంబు చింతగొల్పినను
వరస తిరుమందుల వల్లవుల సతులు
వల్లవుల వనితలు వక్కఁజెట్టునను
కన్నుల వుదకంబు కారంగ నేడ్చె
చన్నుల పైబడి జాలువారంగ
పేరెన్నికై నట్టి పెద్దగా జేసి
భూమి ఆకాశంబు పొగలంగ నేడ్చి
పొలతి తన గుండంబు పొగులుచు గాశె
రవిలి మండెను అన్ని రాశిగా నుండి
వల్లభూపతియును వల్లాంబికయును
తెలివిగా జూచిన దేహాలువేగ
నీళ్ళలో జూచిన నిండు వెన్నెలవలెను
కల్ల గాకుండగ కనపడి అచట
కుళ్ళుచు వలపోవు కూతురు జూచి
అప్పుడు ఇట్లనిరి అందరు వినగ:
"కూతురా నీమదిని కొదువ లేమిటికి
వనితరో రావమ్మ వల్లవుల చెల్లి
ఎండి పండంగను ఎవ్వరు నీకు
ఎత్తి రగక నీవు ఏడ్చెదవుగాక
వత్తురే చచ్చిన వారును నీకు
ధరణిపై అన్నలు తల్లిదండ్రులును
లేరని మరచి నీవు లేవమ్మ తల్లి
ఉన్నతంబైనట్టి ఒనర తల్లిదండ్రి
అన్నలేగురు వున్న అవునమ్మ నీకు
మము మరచిపోవమ్మ మామీది ప్రేమ
మగువ సిరిదేవిపై మానక చూపు
వావిరి సిరిదేవి వదినని యెంచకు
తనర నాసతి నీకు తల్లి నాతల్లి
అదిగాక నీకింక అడలేల మాను
మదిలోన సంతోషమై యుండవమ్మ"
అని కొమరగిరి దుఃఖ మపుడు
చల్లార్చి
ఘనమైన శోకాన కంగుచునున్న
కడగొట్టు కోడలిని కరుణతో జూచి
"పడతి నికేమిటికి పలుమారు నేడ్వ
వలదమ్మ సిరిదేవి వలదె నాతల్లి
వలదె నా వల్లవ వంశతిలకంబ
వినవమ్మ కోడల వినవమ్మ తెలియ
వాడలో నాయింట వన్నెవాసిగను
కోడలవై పుట్టి కొమ్మ నీనుండి
ఇరవుగా మాకెల్ల ఇహపరము గలిగె
నెలతరో—వినవమ్మ—తొమ్మిది నెలలును
మోసి
కలిమితో కొడుకుల గందురు గాని
నీవు ఈశ్వరుఁడైన నిజభక్తి నిలిపి
కొలది మీరగ పైటకొంగు లోపలను
కులముద్ధరించిన కొడుకును గంటివి
పతిపావనము ఇంక పడిన ఎందులకు
పతియనుచు లోచింత బాపిన యంత
పతినమ్మి మ్రొక్కిన పరమపతివ్రతవు

అతివ పతిబాసి నీవు ఆరవైయేండ్లు
బ్రతికి అయిదువననుచు భామవు నీవు
నీకెవరు సరిరారు నిఖిల భూమిలోన
అరయ తోడికోడండ్లు అయిదుగురు
మీరు
పరమభక్తిని నిన్ను పంపు చేయగను
భావించ ఏగురి బాలలకెల్ల
నీవె తల్లివని నిలిచి వుంటిమిగాని
నీసాటి వత్తురే నెలత లెవరైన
తనయుల నీనుండి తరుణి లెడబాపి
పరమపదముల ప్రోవ బయలాయె
తమకు
అచిగాక మది విను అడలేమి నీకు
బాలలకు మీకు నాపదలు లేకుండ
వదలక కనురెప్పవలె గాచుకొనగ
హరిగురువు వున్నాడు అన్నిటికి
అతడె"
అని చాల కోడలిని అపుడు భూషించి
హరిగురువును జూచి అప్పు డిట్లనియె:
"దైవిక మెల్లను తప్పిన వెనుక
నీ వుపాయముచేత నీ బుద్ధివలన
అరయుచు బాలల అతివలతోడ
వరసతోడను చల్లవారితో గలిపి
పోడిగా నొకచోట పొదుపు చేసితివి
మరియు వల్లవులు తిరుమందుల కెల్ల
కులముల కెల్లను కులగురువు నీవు
నీసాటి యెవ్వరు నిఖిలంబులోన"
అని యిట్లు పల్లికొండ కపుడిట్లు పలికె
నయముతో చల్లపిన్నపునేని జూచి
ప్రియవాక్యములచేత ప్రేమ నిట్లనిరి:
"మనమందరి జూడ మాకొక్క-
సరియె
ఘనముగా నందరిని కాపాడుకొనుమ
నీదాపున బాలలు నిలిచిరి వీరు
పొదపుట్టకు విరువుపొద దాపినట్లు
అది గనకను మీరు అందరు గూడి
బలిమినుండిన మంచి పని" యని చెప్పె
"మరి విను యింక నొకమాట
వినిపింతు
రాజైన మన పెద్దిరాజునుతుండు
భోజుడై కల్యాణపురము నున్నాడు
ఘన పరాక్రమశాలి కాటమరాజు
వానర మీతో గూర్చుకొని పనులన్ని
చక్కగ రిపులపై చక్కబెట్టెదరు
గ్రక్కున నతనిని గలుపు "కొమ్మనుచు
అని చెప్పి వగవకు డప్పుడు మరియు
మనమలందరినంత మమత దీవించి
ఉబ్బుచున్జనులెల్ల నొగి తన్ను జూడ
మబ్బుగప్పిన నీడ మాసిన యట్లు
చేకొని వలరాజు, చెలియ వల్లాంబ
ఆకారము లణగిరి ఆ మాటతోను
అంతట పల్లికొండ అంచరగసు జూచి

సంతోషములనూని చనుడు పురికనుచు
సిరిదేవి మొదలైన చెలియ లందరను
తర్లించె భక్తు డయితమరాజు తమరు
కడలి యలకుంచికి ఘనవేగమునను
పిన్నమనాయని ప్రియసతి లక్ష్మి
గోవిందు భార్యయగు కులసతి గంగ
నారాయణుని భార్య నయముతో సోము
వరసతో కృష్ణుని వరసతి బామ
వెంకటాద్రిభామ వెలది వీరమ్మ
భట్టావుల వల్లభుని భార్య సూరమ్మ
కరియావుల రాజుభార్య కనకనాగమ్మ
వీరు మొదలైనట్టి వెలదు లందరును
నగరు వెడలి వొచ్చిరి నెలతలు కోడండ్లు
వాడని పద్మాలవంటి మోములును
బేడిసలకు బొమ్మబెట్టు కన్నులును
వడవడ పణుకులు వారు నడుములును
అడరు జక్కవల కీడైన చనులును
తడబడుచు కదలెడి స్తంభాల తొడలు
లొడరి కరులకు లింగ దోలిన నడలు
తుంగి సింగిణివిల్లు తులదూగు
బొమలు
జోకుమ మకరాంకు సురటిలసంగ
అతివలు సిరిదేవి ఆడుగుల కొరగి
మ్రొక్కిన కోడండ్లు మోదంబుతోడ
గ్రక్కున నందర్ని కమిగిట జేర్చి
చుట్టాల నందర్ని చూచి మన్నించి
దట్టమై ప్రజలెల్ల తనుగాంచి పొగడ
ఎడలేక సందడి ఇంపొంది మొదలు
నగరు ప్రవేశించి రందరు తాము
పరుసతో తమవారి వారి జాగాల
వరుసతో నెంచి వారందరిని వుంచ
ఆ రాత్రి వేగిన అట తెల్లవారె
తాల్మితో నలువురు తమ్ములు తాను
ప్రియము తోడుత చల్ల పిన్నమనేడు
ఘనకీర్తి నిజరాజు కరియావులరాజు
అతనంతవాడు భట్టావుల రాజు
శూరులు పోలురాజుసుతులు
ముగ్గురును
అధికముగ గలిగిన యాదవరాజు
తనయులు హరిగురువు తగిన
పెద్దలును
తెరుగొప్పగా రెండు తెగల
యాదవులు
చేరి యిరుగడల నాశ్రిత
పురోహితులు
బాంధవులు భట్టును పరివారజనులు
గంధర్వ సములైన గాయకుల నటుల
ధీరత తమరంత దేవుని కృపను
సవరాలు ముడిచిన సందువ లెరిగి
చవుక నింపొందిన జముకాణముూలు
రాయ తివాచీలు రత్న కంబళ్ళు

## వల్లికొండసూచనపై అయితమరాజు సింహాసనముపై కూర్చుండుట

పరుపులు వొరుగులు పరచి వున్నట్టి
ఆ రాచకొలువు కూటములోని కరిగి
హరిగురువు చెప్పిన ఆవిధము మదిని
తెలిసి అయితమరాజు దిగ్గున లేచి
కడ ముందుగా కొలువుగద్దె కూర్చుండె
కూర్చున్న నందరు గుజగుజ బోయి
నేర్చునా యితడు వారు నేర్పని బుద్ధి
అని పల్లికొండతో అప్పుడు చల్ల
పిన్నమనాయుడు పిలిచి యిట్లనియె:
"పెద్దలున్నారని ప్రియము చేకొనక
గద్దెపై కూర్చున్న కారణంబేమిఁ"
అనిన నామాటలకు హరిగురువు అనియె
"వినరయ్య పోలురాజు వివరించి అర్థ
పీఠిలోపల నపుడు వివరంబు చేసి
పాటించి యితనికి పట్నంబుగట్టె
ఆతెరగున నిప్పు డయితమరాజు
మీతలంపెరుగక మెరసి కూర్చుండె''
అనవిని యందరు హవుగాక యనుచు
ఎలమి తమ మనసులో హితవు
గైకొనిరి
ఆలోన మరి మర్లచప్పున్న కాంత
నెలమీరి గర్భచిన్నెలు దిసదినమ్ము
అధికముగా దోచె అప్పుడందరికి
సిరిదేవి మొదలైన సతులతో ననిరి
అపురూపమని తలచి ఆశ్చర్యపడుచు
'కలలోన పలికినా గంగా భవాని
పలికిన పలుకు నిబద్ధియాయె ననుచు
రమణులు ఆ పెద్దిరాజుల మాట
క్రమమున నిజముగా గైకొన దలచి
పల్లికొండకు చెప్పి పంపిన అతడు
వల్లవాధీశుల వల్లను విన్న
ఘనమైన పంపాది కలవిధము చెప్పి
"రణములోపల పెద్దిరాజుల మాట
ఆదియు తార్కాణమాయె అమ్మన్న
వలన''
అని పెద్దిరాజులకు అందరు వగచి
చాలించి కొలువును చాలించిరంత
ఆరీతి కొన్నాళ్ళు అరిగిన పిదప
కోరి యాచవులు మరి కొన్ని
దినములకు
చదురున కూర్చున్న సమ
యంబునందు
ఆనాటి దినమున అరుషంబుతోడ
మానిని మరి మర్లమల్లుయిల్లాలు

అమ్మన్న గనె నొక్క ఆడశిశువును
సమ్మతి నామాట సభలోన వచ్చి
హరిగురువు కెరిగించె అతడు
వివరించె
ఆ దివస వారము లంతయు జూచి
"యథార్థమిది యర్థపీటి శ్రీగంగ
వంశాలు రెంటికి చరకీర్తి చేయ
ఘనముగా జన్మించె ఘనవేగమునను
ఎనయంగ గంగపేరిడు"డని చెప్పె
ఆమాట కందరు యాదవేశ్వరులు
పరమ సంతోషము పరము సిద్ధించు
పల్లికొండను బొగిడి బహు
విధంబులను
"ఇక మాకు ముందరి ఎ తెరిగి నీవు
సకలమ్ము నడిపించు జనులెల్ల నెరుగ"
అని యాదవాధిపులు అందరచ్చోట
ఏడేండ్లు నిలిచిరి యెలమంచియందు
అంతట నొకనాడు యాదవులకెల్ల
కొలువులో పల్లికొండ గొబ్బున
నిట్లనియె:

## కల్యాణమునుండి కాటమరాజును తీసికొని రావలెనని పల్లికొండ ప్రతిపాదించుట

"పొందుగా అన్నదమ్ములు మీరు
మేము
కలుసుకొంటిమి గాని కడమయ్యె
నొకటి
తెలియజెప్పెద మీకు తెగువ కల్యాణ
పురములోపల కాటకోపేశ్వరుండు
కరమర్థి నున్నాడు కాటమరాజు
గురుతుగా మీ ఏగుర్ని గురుతెరుగ
డతడు
ఎరగడని మీరు మేమందరము ఎరిగి
తగవెరిగి తేకున్న ధర్మంబు కాదు
తెగువ నందరమును తేబోవవలయు
ఇదిగాక మరియును ఇబ్బోట మనము
కదుపులతో నుండ కారణము లేదు
అదిగనక పడమటికి అందరము మనము
కదిలిన జయమవును కాటమరాజును
కలుపుకున్న లెస్సగా నుండు"ననిన
ఆమాట కందరు అరుషంబు నొంది
ధీరులై వొక మంచి దినమొకటి చూసి
కదలి పోదమనిరి కడుషేగ ధలచి

## సింహాద్రిరాజుకొడుకులను యలమంచిలో నిలిపి యాదవులు బయలుదేరుట

పదపడి యలమంచి పాడుగాకుండి
పరగ సింహాద్రిభూపతికి సీతకును
తనయులై పుట్టిన ధర్మవర్తనుల
వరసతో ఆవుం వొలురాజు మనమ
లైన కతమనాపుడు ఆవుల వారి
పూనిక యలమంచి పురములో నిలిపి
కోరికతో నాటి కొలువు చాలించి
అయిదు ప్రొద్దులు నిలిపి అ
మరునాడు
తాతతండ్రుల పేర ధరణీశ్వరులకు
శీతలంబులు చేసి క్షేమంబుతోడ
పరగ నంబోధి నెడబాసియు వచ్చి
తరలక నిలిచిన తరళాక్షి గంగ
అని పలికి మ్రొక్కుచు హస్తంబు లెత్తి
కొనియాడి పర్వతం గొబ్బున జేరి
శ్రీగంగకును భక్తి సేవ చేయుచును
గోగణముల తోడ గొనుచు పోచలచి
కోరికతో పైడికొండ గుడారులెత్తి
బండిపై నెక్కించి భద్రకాళికను
బలములతో గూడ బంధువులతోడ
వేల సంపదలతో విభవంబుతోడ
పెద్దలు గూడార్లు పెద్ద చండుపలు
పట్టాలక మిగుల భరవాసులగుచు
వెండి బంగారములు వెలలేని మణులు
బండ్లవెంటను నడిచె పచేలు గూడి
బండ్లపై ద్విద్దుల బాలలతోడ
కడలేని బలముతో కడు వేగమీర
సుందరీ జనములతో సోదరులతోను
మందల దర్శించె మంచి త్రోవలను
కాడు జీవంబుల కడకు త్రోలుచును
ఆరు ఆమడ వెడల్పు అరిటి
పొడువునను
గోకులముతో కదిలి కొమరు దీపింప
కనకాంబరములతో కంపటీబెల్లి
వెంపర లాడుచు వివిధమున వారు
ముంపినట్లుగ జాలి ముచ్చట దెలిసి
ముదముతో యాదవ ముదిత
లందరును
కదిలిరి యలమంచి కడచేసి విడచి
నడిచి రడవి పుడమి నలినలిగాగ
కడగొడి లేకుండ కడుదారి యనుచు
ఎదురెక్కడ లేకుండ వెలితింతగాక
గొదగొని మిన్నెల్ల కావిరి గప్పెను
క్రేళ్ళురికి దాటుచు కేరులాడుచును

కాళ్ళనందెలు మ్రోవ కడుమేర లేక
తాళాలు మిక్కి-లి తప్పెట్లు మ్రోవ
కొల్లకాళంబులు కొమ్ము లూదుచును
కలియుచు మెలియుచు గంతు
లేయుచును
తలకొని యాలపదాలు పాడుచును
సరవితో బోలేడు సాలెక్కి-ా భీమ
వర, సర్పవర, భావవరములు దాసి
మేయుచు కొండల మేలుశృంగాత
రాయన తిరుపతి రాజపాండియును
గట్లపుట్టిన చెమట గారంగ జొచ్చి
పట్టి మల్లటించి పడమటి మొకమాయెను
మార్కొ-ండపతి రాజమహేంద్ర
మాదిగను
కోర్కొ-ండ గిరిదాటి గోకులము దిగెను
పట్టిసము చని వీరభద్రుని జూచి
ఘట్టిగా నచ్చోట గౌతమి దాటి
అచ్చోట నొక పూట ఆంచరు నిలచిరి
మచ్చికతో ఆరాత్రి మరి వకబుద్ధి
తలపోసి "పసుల మందలకు
తరుణులకు
అలసటి పడి నడువ అడవుల వెంట
లేదీడ జాడ గొల్లెన బండ్లు నడువ
తోలుదాము అడవి్తోవ పశువులను
ఎలమి సతులను బండ్లు
ఎడమ్ముగై పునను
తెగువది బెజవాడ తేజస్తుపురము
మంచలను అడవిని మన్యాలమీద
జాడల వెంబడి జనమెతక గలదు
నీరును గలదు ఏపెనీడలు గలవు
పుడమి నాత్రోవ యంబడి పోద"
మనుచు
అని బుద్ధి తలపోయ అటు తెల్లవారె
కదుపుల నెల్లను గాయంగ, ముష్ణ
పెద్దవిండ్లాకర్ల పెద్దల జేసి
ఘనముగా వక లక్ష కంపటీలకును
పనిబూని వారంత పసుల మందలును
కదిలిరి జలజాకరము కావరము దాటి
గొదగొని యా పాపికొండలు మీరి
భరవాసులై పంచ పర్ణశాలయును
అరయుచు గౌతమి అద్దరిద్దరిని
భద్రాచలము రామభద్రుని జూచి
మరి తంతి బలువైన మన్నేలు గడచి
ఘనభూములను దాటి కదుపులు తమరు
చనుదెంచి కాంచి యా జలజాకరములు
వనముల చేతను వసతియై యున్న
రమణమై ఆరుట్ల రమ్యకోనకును
విమలమై యుండంగ వేడుక పడుచు
"పశువులకు మెయ్యంగ పచ్చని
కసువు
మసలి దప్పికి త్రాగ మంచి
వుదకములు

మనము పశువులు వుండ మంచి గరువులును
కలిగెను ఇచ్చోట కాదనరాదు''
అని గోకులము తమరు అచ్చోట నిలిచిరి.
ఎనసి వుండిరి వీరి కెదురు జూచుచును
అంత నిక్కడ వల్లవా భూమిపతులు
సంతోష చిత్తులై సంపద బండ్లు
తర్లించి నడిచిరి తా మెదురులేక
ఘురియుచు గోపాళ మోహములు వీరు
భటు లారులక్షలు భావముల గొలువ
పటు చిత్రజల్లికి భారజల్లికిని
ప్రజలు వీక్షింపగ బగులు జేకొనుచు
బెజవాడ చని కొండపల్లి దడగడచి
వలను దప్పక వొచ్చి వచ్చి యా యెదుర
చిలుకలు కోయిలలు చెలరేగి కూయ
తుమ్మెదా గుంపులు దొమ్మిపడగాను
ఝుమ్మన అరవంగ సొంపు మీరంగ
కలకల నవ్వు శృంగార వనములును
కలువలు పద్మాలు గల కొలంకులును
గలిగి యెప్పుడు ఓరుగంటి చేరువన
కొమరు మిగులగ వుర్లు కొండవీటికి దండు
ఎల్లమీరుచు చాల విరివి గలిగున్న
వల్లవాధీశుల వైపు గొనియాడి
ఎల్లగా నచ్చోట ఎత్తి గుడార్లు
పట్టు గుడార్లకు పదికోసుల పొడుగు
కొలదిగా నావేళ రెండు పరుగుల మేర
సలుగు బెడ్లును బండ్లు సకల సంపదలు
నిలిపిరి ఆయేటి నెలవు చేకొనుచు
విరివిగా నచ్చోట విడిమట్ట జేసిరి
మరునాడు లెగిచి శ్రీమంతులై కణిగి
హరిగురువు భక్తుండు ఆయితమరాజు
కరియావులరాజు ఘనుడు భట్టావుల వల్లభన్న
చల్ల పిన్నమనేడు సకల సామంతులు
అధికముగాగల పురోహితులతోను
యాదవాధిపులెల్ల అర్చించి యచట
వనగూడి హరిగురువు వకమాటపలికె

## ఓరుగంటి సమీపమున మరియొక యలమంచిలి నగరనిర్మాణము

'ఏర్పడ మనమీడ యెలమంచి పేర
పాలెంబు గావించ పంత మున్నాది'
అని జెప్పినా విని యాదవాధిపులు
పల్లికొండన్నట్లు బలవంతులై న
మంచిదిన మొకటి బ్రాహ్మల నడగ
వలెను
ఎంచి వేసిన భంగి నెలసూత్రపట్టి
మేడ్రైన వాడలు మేడలు ఇండ్లు
నాణెంబుగా పెద్ద నగరు లేర్పరచి
అరుగులు సావిళ్ళు అంగళ్లు మిగుల
సొగసైన యా సూర్య సోమ
పీఠులును
సొరది బంచైన రాజుల సొంపుమీర
విరివి గలిగిన మంచి విప్రుల యిండ్లు
తెరగొప్ప శివ విష్ణు దేవళంబులును
ప్రబలిన సంపదలు బలువు మీరంగ
సొగసైన యా మంచి శూద్రవాడలును
పాలెములు ప్రతిలేని బలువై నభటులు
ఇతరముగ జాతులనేకములు గలిగి
మిగుల కోటలు పొడుగు మిద్దె
గోడలును
తగు మంచి తలుపులు ద్వార
బంధములు
సొగుసైన వాకిళ్ళు సొరది పసులెల్ల
ఘనమైన సాదన గరిడి సాలలును
తనరెడు మేలు చిత్తరువు చవికెలును
జగతి పూజితమైన సరసమై మిగుల
యాల మగటము గలిగి యలమంచి
పేర
ధర్మమార్గంబున తగ విశ్వకర్మ
నిర్మించినట్టుగా నిలచె నా పురము
కనుగొని యాదవులు ఘనమైన మంచి
దినము చేకొని విప్రదీవెనల చేత
వరసతో తోరణాలు వనరంగ గట్టి
వల్లవాధీశులు వారివారిండ్లు
విరివిగా గృహప్రవేశము లయిరి
తరగని సంపదలు ధాన్యరాసులును
కలిగి మునుపటికన్న కలిమి రెట్టించి
వున్నపుడు ఆవూరి వుదకంబునాను
చెన్నుమీరగ మిగుల క్షేత్రంబు వాడ
నాడెంబుగా వీరనాయునిపేర
వోడక ఆయెదుట వుల్లవునివాడ
ఆ రెండు వాడలు ఆ పురంబునను
కోరికతో జూడ కోటలై యుండె
సొరిది రిపులకు తెలియ చూడంగరాదు
అనసలు పనసలు అరటి తోటలును
ననసిన మామిళ్ల నారికడియములు

పొంకముగ సురపొన్న పోక బోదెలును
తిన్నగా దగినట్టి తీగ తోటలును
గరిమతో మేలు శృంగార వన ములును
జువ్వులు మరుగిలు సోల్పురావులును
కలిగి యలమంచికి కడు రమ్య మనుచు
వెలయంగ లక్ష్మికి విడిదిపట్టనుచు
కనుపట్టి కర్నాల కటకంబు లెంద
బోరు కలుగుచు జనులు పొగడ నెన్నుచును

ఆ యలమంచిలో నపుడు యదువంశ
భూపతు లందరు పొసగంగ నుండిరి
ధీరులై వక కొన్ని దినములు ఏలి
అంతట నొకనాడు అరుషంబుతోడ
పంతుగా దిక్కుల ప్రజలు వీక్షించ
అయితమరాజు మొదలైన రాజులును
జయము చేకొని కొలువు చవికెలో నున్న
సమయంబు గని చెప్ప సమయమిది యనుచు
కొమరొప్ప ఆ పల్లికొండ యిట్లనియె

## యాదవరాజులు ఆవుల మందలను చూడబోవుట

''భూలోక మెరుగంగ-చెరుకూర-పోట్లూట చేసి
నవనంది చెల్లిన నాటినుండియును
మేలైన చెంగలి మేతలు లేక
ఆలమందలు క్రేపు లలసట బొంది
ఏమాయెనో మనము ఎరుగంగ వలయు
శ్రీమంతులై మంద క్షేమంబు తెలియ
పోకున్న పాపంబు పుణ్యంబు లేదు
వేగు ప్రొద్దునలేచి వేగాన గదిలి
పోవలె నన్నను పొంకంబుమీర''

ఆమాట కందరు హరిగురువు కనిరి
వీరనాయుని వారి వీరగోసంగులు
వూరికాపుగాను వుల్లవుని వుంచి
కదిలె అయితమరాజు కరియావుల రాజు
వరసతో భట్టావుల వల్లభన్న కదిలె
పేర్మితో తగ చట్లపిన్నమనేడు
తమ్ములు గొలువంగ తా కదలివచ్చె
వచ్చె హరిగురువు తన వంశంబు తాను
మచ్చికతో కొలువంగ మందలు చూడ

చనుదెంచి ఈలాగు సకల యాదవులు
సంతు మీరంగ లక్షల తరబడిగ
తాళాలు మేళాలు తప్పెట్లు మ్రోవ
గురుతుగాగ ననేక కొమ్ములు వాగ
అందమై మూడామడ లాప్రొద్దె కదిలి
సరగ నడిచిరి ప్రొద్దుజాముస దాక
మందకు జేరి భూమండలము కదల
వంది జనములు చదువ వాద్యములు
మ్రోగ
దారలు తప్పెట్లు తాళ శంఖములు
భేరినాదములు గంభీరంబుగాను
దిక్కులు పగులంగ తీవ్రమై మిగుల
వక్క బిగువుతో మ్రోవ వైనవై నాన
ఆమోత వినెను బస్వాదేవు డపుడు
స్థిరముగా విని చాల దివ్యచిత్తమున
తనుజూడ యాదవులు తమరరిగి
రనుచు
ఆకలి దప్పికలు అలిసి మేపంగ
కాటమరాజింక కదిలి రాడనుచు
ఎమ్మెతో నంతయు ఏష్యంబు తెలిసి
వనరంగ మందపట్టుకు వచ్చె బసవన్న
చెలరేగి అరుషంబు చెవులు రిక్కించి
ముందల నడువంగ మూ ప్రంబు కదలు
పాదాలుగల కొండ ప్రబలి చనుదెంచె
బసవదేవుని చుట్టు బలిసి యిరుగడల
రాణించి లక్షోపలక్ష మందలును
తరుణి కిరీటకంబులు దాచి కప్పంగ
వుప్పొంగి గోపాల్కు లురుపడితోను
గరిమతో ఆ ప్రమథ గణము లందరును
అరయంగ సలుగుపెద్దులు తన్ను
గొలువ
సొరదిగా నామంచి సరిసమానముల
అరయంగ గోపాల్కు లావెంట రాగ
చెలువైన ప్రియముతో చనుగెంచి రంత
వెలయంగ మల్లి కల్పవృక్ష సంతతులు
వెలలేని యాదవుల వెంటనే తిరుగ
కైలాసగిరి నుంచి కదలి వేగాన
బాలకుం డతనికి బసవరూపంబు
రాదలచి అయితమరాజు మొదలైన
పరగ యాదవులకు ప్రత్యక్షమై గంగ
ఈవిధము చనుదెంచె వినుత
మార్గమున
కొసర కెత్తిన పట్టుగొల్లెన క్రింద
పరిచిన రత్నకంబళముల మీద
వీర తమకముమీద అపుడు బసవన్న
నిలిచెను ఇరుగడల నిలిచెను చాల
చల్లవారి పుల్లెద్దు మర్లవారి మట్టెద్దు
వారు ఇద్దరు వచ్చి వరుసను నిలిచిరి
సలుగు పెద్దును బాల ఎడసందు లేవు
కనుగొని భయభక్తి కడమ గాకుండ
అయితమరాజు మొదలైన యాదవులు
బసవన్న పాదాల పన్నీట గడిగి

తగ గంధపుష్పాక్షతల పూజజేసె
దొరకొని మఱిసాక్షి ధూపంబు లిచ్చి
అలుక దీర విఁజామరములు అమరంగ
వినతి
ఒనర నీరీతి సకలోపచారములు
చేసి అమితమరాజు చేరి నుతించె
"శ్రీమహాదేవు డార్ద్రిత పాదిజాత
సోమ జటాజూటు సురసంచికూట
ఇంద్రాది సేవితుడ వినుత సాహసుడ
చంద్రార్క నలనేత్ర చారు శుభగాత్ర
కైలాస వైకుంఠ కరకంఠ రూప
ఫాలాక్ష శంకరా బ్రహ్మమునీంద్ర
నీవు మా మందలో నిజముగా బుట్టి
వావిజింగల బసప దేవుడవు నీవు
పొసగగా మాచేత పూజలు గొని నీవు
రసికత ముంగల రాజుపదవిచ్చి
మన్నించినీను మేము మరి
పొగడగలము
ఎన్నికచేసిన నీవు ఇంక మోక్షంబు
చలమున మాకిమ్ము సర్వేశ" యనుచు
మనవిగా జెప్పినను మన్నించి నంత
అని చాల వినుతించె అంతట మరియు
తిరుమండు లందరు తిరముగా నుండి
శంఖుచక్రాల గొల్లెన సరగ నెత్తించె
వొరుగు తివాచీలు పరచి వుండగను
కనినుంచి మందలు కనిపెట్టియుండె
ఇరపుగా కార్యంబు లిన్నియు నెరిగి
వెడలి బొల్లాపు ప్రవేశించె నపుడు
తిరుమండు లందరు ధేనువును చూచి
పాదాలు వుదకములపై బార గడిగి
పచ్చని అక్షింతలు పుష్పాల పూజచేసి
ధూపదీపంబులు తుదిమేర జేసి
రూపించి విష్ణుస్వరూపమై యున్న
బొల్లావు నప్పుడు పొగడంగ సాగె
శాల్మితో పల్లికొండ పుత్తమరాజు
అపుడు
ఇట్లని వినుతించిరి వినుతేజితోనుఁ
"సదమల శుభాకార సమరోగ్రవీర
కమలాక్ష వైకుంఠ కందర్పజనక
నీవు గోరూపమై నిలిచి మాయింట
భావించి సిరులకు పట్టుగమ్మయిమ
దుర్జనుఁ బట్టి ప్రాణములగించి
సజ్జనుల రక్షించి సౌఖ్యంబు లొసగి
కర్తవై న నీవు మాకు కడమ నుతిసేయ
మాకు దోపమగాని మమ్ము
దయజూడు"
అనుచు విష్ణుస్వరూపమై యున్న
బొల్లావు నప్పుడు పొగిడి నుతియించి

# ఆవులు పడమటి ముఖమై నిలచుట

వరస తిరుమందులు వల్లవులు ఇట్లు
పరగ బొల్లావుకు బసవదేవరకు
ఏగిన యందాక ఇలవేల్పు వనుచు
జాగరంబులు చేసి సన్నుతి చేయ
ఆ బసవేశ్వరుడు ఆ బొల్లియావు
సొరిదిగా గోపించి సొంపుననున్న
వెలగల సలుగుదెడ్లు విడి కోడెలూను
తరుపులు లేగలు తుత్తుపులతోను
మరి తెలియజూడని మందలారాత్రి
మసల కన్నియును పడమటి దిక్కు-
చూడ

ఆ లక్షణము చూచి అయితమరాజు
కొలది యెరుగక పల్లికొండ కిట్లనియె:
"తెలివితో శ్రీ బసువదేమునికి నేను
ఏగిన దాకను ఇలవేల్పు వనుచు
చాలవేడిన సరకు చేయనట్లుండె
నాభక్తి గైకొనక నడులింగమూర్తి
పడమర మొకమాయె భక్తవత్సలుడు
ఇదిగాక మరి వినుడి యిక నొకమాట
సలుగుదెడ్లును మంచి సంగడావులును
గంగిమైలావులు కపిలి ధేనువులు
జడదారు కోడెలు బసువముద్ర
ఎద్దులును
మరి పొల్లి ఈనని మట్టె ఆవులును
పోతుదెడ్లు అంకచూడని భోగపతి
నరాలు
పొసగ సతిపతులు మాసకమ్ములును
సన్యాసి ధేనువులు సమకూడి అన్ని
మస మొకముగాక పడమర చూడ
దొడగె
మావల్ల తప్పేమి మాతండ్రి
పోలురాజు

చెరుకూర పగరాజుల చాల జంపితివి
భక్తుల కొరకునై ప్రాణంబు లిచ్చి
ధరణి రాజులు మెచ్చ దనరి కైలాస
నగరంబు కరిగిన నాటినుండియును
నేటి పర్యంతంబు నేను బోనాడి
తమవెంట తిరుగక తమను విడిచియును
తమకుగల ఆకలి దప్పికలకును
అరయక ఎడజేసి నందుల నేమొ
కూడుకొని బసవన్న గోవు లన్నియును
కోపించె గాబోలు కొడి యెరగజెప్పు"
అని తనను బలికిన హరిగురువు పలికె

## కాటమరాజును తోడికొని రావలెనని పల్లికొండ తెలుపుట

"నన్ను అడుగగనేల నా ముద్దుమరది
అన్ని వివరంబు లతడెరిగి వున్నాడు
యతిరాజమూర్తి మీయన్న భక్తుండు
అతడెరుగు ఇన్నియు నే చెప్పెడిదేమి
అలనాడు ఆవుల వొలురాజు అతివ
వల్లాంబ పలికిన పలుకుల కొరకు
పాటించి ధేనువులు బసవేశ్వరుండు
కాటమరాజు రాకల కెదురు చూసేని
అతడు పడమటనుండె ఆ మొక మాయె
గోవులకు నీ మీద కోపంబు లేదు"
అని తెలియజెప్పి "మీ అందరిలోను
ఎరిగి కాటమరాజు నెవరు తేగలరు
పయనంబు గ"మ్మని పలికె నావేళ
సంతోషమందిరి సకల యాదవులు
ఆమాట కప్పుడు అయితమరాజు
తెగువ కాటమరాజును తెత్తునని పలికె
ధీరుడై శ్రీబసవదేవునికి మ్రొక్కె
మ్రొక్కిన బసవన్న మన
సుముఖుడగుచు
వురువడి ఖణెల్లున రంకెలు వేసె
ధేనువులును తూర్పుదిక్కు మొక
మాయె
చెంలేగి సంతోష చిత్తాన దలచి
అప్పు డయితమరాజు అన్నదమ్ములును
హరిగురువు మొదలై న యాదవాధిపులు
గోవుల గాచేటి గోపాల్కులాను
మలిమంతుడై న భూమడి పోల్నేని
కర్తగా జేసి రక్కడి పనులకెల్ల
వల్లవాధివు లెల్ల వచ్చి యలమంచి
పురములోపలకు ఆ ప్రొద్దు వేంచేసిరి
ఆ రాత్రి వేగిన అప్పుడు లెగిచి
వురువున కాలరిని వొప్పుగా దీర్చి
కొదవ లేమియు లేక కొలువుకూటమున
సకల జనులందరు సౌఖ్యంబుగాను
కొలువుండి యాదవ కులమెల్ల వినగ
రాజై న అయితమ రాజశేఖరుడు
కాటమరాజు నిక్కడికి గొనివచ్చి
వారివారము మనము వారితో ననుచు
తెలియక హరిగురువు దిక్కు జూచినను
తాను భక్తుని జూచి తగ నిట్లుబలికె :

# పల్లికొండ భక్తిరన్నను కల్యాణము పంపుట

''నీచేతి పని యిది నీకు దక్కంగ
వారుల చేతగాదు వో ప్రతాపరాయ
కర మర్థిగొని తెమ్ము కాటభూపతిని
వరుసతో బసువదేవర సముఖమందు
ఎరిగి నీ తమ్ముడాడిన మాట నిలుపు
నీవు సుజ్ఞానివి నీతిమంతుడవు''
అని కొనియాడిన హరిగురువుమాటకు
అడుగు దాటక భక్తుడపుగాక యనుచు
చిడిముడిపాటింత చిత్తమున లేక
తలపులోనను గూడి తగ బంధువుల
జెప్పి
ఎలమితో కొలువు చాలించి యింటికి
నరిగె
తానంత సిరిదేవి తల్లికి జెప్ప
మేనత్త కొమరగిరి మెలతకు జెప్పి
వీరులగు శిష్యులను వెంటబెట్టుకొని
పులితోలు చర్మములు భుజమున వేసి
తలమీద జదలును తాలు తూలాడ
సన్న వలిపెములు కాషాయ వస్త్రములు
వున్నతమైనట్టి యోగవాగ్ములు
తరుచైన రుద్రాక్ష దండలు మెడను
గరిమతో వీభూది కక్షపాలలును
వూర్ధ్వమున ప్రవేలాడుచున్న లింగాలు
సరవితో భుజముల చక్రాల గదులు
కప్పెర వకచేత కనక త్రిశూలము
కాలియందెలు ఘల్లుఘల్లున మ్రోవ
ముదముతో ధరియించె
ముద్రికలుదాల్చె
పురణితో మేనున బూదిని పూసె
బిరుదులై అన్నియు భిక్షాటనముల
పరువు లెత్తుచు మూదిపావల మీద
గండ్రగొడ్డండ్లు చేకత్తులు బూని
మిండ జంగములతో మేదినిమీద
జనములు తము జూచి సంతోష
పడగ
చనుదెంచి తటాక జలజాకరములు
వనములు నదులు కేవలముగా దాటి
కనుగొని రంతట కల్యాణ పురము
సలలితంబై నట్టి జంగమ రూపమున
వలనొప్ప శృంగార వనములమీద
కలకల బలుకుచు కనుగొని
చిలకలును
ఫలవృక్షములమీద పక్షులు బలికె
జలకూటముల నీదు చక్రవాకులును
కలికికాంతుల మీరు కలువ
పూవులును

జలపూర్ణమై యున్న జంఝాకరములు
చూపట్టి కొమ్మలు చుక్కల లోటి
రాపాడు కోటలు రమణ సగరులు
మేడలు వాడలు మేటి అంగళ్ళు
కూడి సూడిచ పసుల కొలువు
సాపిట్ల
తోరమగు చక్కని దొంతర ఇండ్లు
హేరాళమై యుండి వీడు వాకిలును
మెరసి తక్కువగాక మీరి వెయ్యారు
సొరిది కనపడు సూర్య సోమ
పీఠులును
కంచికి గోరంత కడమిగాకుండ
అంచితముగ శివుడు ఆగురించిపట్లు
భూదేవి మణిమయ భూషణంబగుచు
కాదనక చక్కనగు కల్యాణపురము
భూలోక కైలాస భుజశక్తయనగ
అపురూపముగ జూచె అపుడు
భక్తుండు
మరియును మదిలోన మాటమాటకును
హరహరా శివశివా యనుచుండువారు
జంగంబు లింగంబు సరియొక్క-
టనుచు
సంగతిగా జెప్పి చదివేటివారు
ఉరసజ్జు లోపల నున్న లింగాల
కరముల నిడి పూజ గావించువారు
తరుగని విభూతి రుద్రాక్షమాలికలు

ధరియించి శివభక్తి తరుగనివారు
క్షితిని ప్రపంచంబు శివమయంబనుచు
సతులును సుతులును సకలమగు
జనులు
ఈరీతి శివభక్తి వెలితయినవారు
వెదకినను లేక ఏ ఇంటిలోపలను
తరువున ఖండాలు తరిగి చిన్నముల
అరుచినను శంభునికి అర్పించువారు
నిరతమెరుగక గుండె నిలదీసిపెట్టి
పరమేశునకు సమర్పణ చేయువారు
చేకొని నాలుక చిగురులు గోసి
శ్రీకంఠునికి భక్తి చెల్లించువారు
కడిమితో చెలరేగి గండ్రకత్తెరల
తడబడక శిరములు తరుగుకొనువారు
తరిగిన మొండేల తలలు అతికించి
ఘనముగా వీభూది కట్టెడివారు
కట్టినను ప్రాణాలు గ్రక్కునరాక
అట్టిట్టుగా వివిధాంగములు దాల్చి
పిక్కలు ప్రక్కలు ప్రేగులు
వొడిసి
ఎక్కువ పావడ లెత్తేటివారు
వారువీరనక పరివారమందరును
తెగువతో వీరుల తెరవునంతంత
ఎక్కడ జూచినను ఎక్కడనున్న
అక్కడ లింగడై అవనిపైనున్న
ఎక్కడ జూచిగను ఛూషచకులము

మిక్కిలి సంతోష మితులై యచట
కనపడ భక్తితో కల్యాణ బసవ
గుడికేగి మిక్కిలి కోరి నుతించె:
"భక్తజన మందార, భవరోగహార
ముక్తికి గురుతైన మురవైరి మిత్ర,
భూమిధర విహార, భుజగేంద్ర హార,
అమరేంద్ర నగచాప, అతిదయారూప
శమిత సేచకపాప, చంద్రకలాప,
ఫాలాక్ష, శంకర, ప్రణుతి దేవేశ"
అని చాల కీర్తించి అచ్చోటనుంచి

## భక్తిరన్న జంగమవేషమున కల్యాణనగరమున సంచరించుట

వెడలి ముందర గంగవిభుని మందిరము
కనుగొని పోదమని కదలి యేతెంచి
తను జూచి పురుషులును తరుణీ జనములు
ఇతడు కేవలమైన ఈశ్వరుడు మనను
బ్రతికించ వచ్చిన పగిది నున్నాడు
పుడమిపై కొంచెడు పొట్టకొరకు
ఉండెదరు వారికీ ఒప్పు లేదనుచు
తమ చిత్తములయందు తాత్పర్య ముంచి
బ్రమసి కనుగొని వచ్చి పాదాల కొరుగ
ఒరిగినవారికి వరుసతో నాసల
తరిమి పాపనభూతి ధరియింపజేసి
తిరమైన తాళాలు తిపిర శంఖులును
గరిమతో మ్రోగెడు ఘంటారవములు
చెలగి పీకెలు పెద్ద శృంగనాదములు
కొలది తుడుములు కాలి కొమ్ములు మ్రోగ
పుడమిలో దగ నెమలిపురి చామరములు
బిరుదులు చాల గలిగి భీకరంబుగను
పట్టి చాలక రాజపథ మార్గమందు
నిండిన వారధి నీరు చందమున
ఆ రాచనగరి సింహద్వారమందు
భోరు కొనుచు నిలచి పుడమి మీరగను
నిలచి యంతట రాజు నెరి చూడగోరె
చొరబడి దర్వాజ చొచ్చి యా యెదుర
కడ ముందుభాలు బంగారు స్తంభాలు

చరమణి మంచుమగుచు చలనొప్పు కొలుపు
చావడి కరిగి నా సరుగుర గంగ
భూపరుచు కొఱవుండి పొసగ చూరాస
భక్తుని జూచి యా పరము పుణ్యించు
భక్తవత్సలుడైన పార్వపీపతుని
తట్టదేరగ ఇంపు తర్కించి రాత్రి
పెండ్లి మర్పించిన బిరుదు గలవాడొ?
కొడుకు నొక్కనిగోసి కూరగా పండి
వండిన బోనము వడ్డించి వెనుక
చంచలం బంచక శంకరాద్రికిని
క్రంచేడు చాడలు కపలించినతడొ?
వెండికొండదాలక విరూపాక్షు తడిమి
దండెత్తి తగిలిన ధరణీశ్వరుండొ?
శాంభవ వతికిని సరివచ్చు ననుచు
అంబలి పోయించిన అయ్య గాబోలు:
మోకాలు కుంచంబు ముదిత చనుగుబ్బ
మేకపెంటిక లింగ మిదియని గొలిచి
వాసికెక్కిన యట్టి వారిలో నొకడు:
పాసి చనుదెంచెనో భక్తుల భక్తి
చూచి తాసనుచు ఇచ్చోటికి ఘనుడు
పూచిన అల కల్పభూజముల రీతి
ఇచ్చటికి ఏతెంచె నీ వింతతపసి
ఎచ్చటి వారలో యెరుగవలె ననుచు

## గంగభూపతి భక్తిరన్నను పూజించుట

గంగభూపతి కొలువు గ్రక్కున లేచి
సంగతితో నెదురుగా జనుదెంచి
చేకొని భక్తితో చేరి భక్తునికి
డాకొని సాగిలి దండంబు బెట్టి
అతివలు తాను పాదార్చనలు చేసి
మతినుబ్బి పొగడుచు మాటిమాటికిని
అతని కూర్చుండు మని అతివలు తమరు
ప్రతిలేని రత్న కంబళములమీద
చతురుడై కూర్చుండి జననాథు డనియె
''యతిపతులు మీరు మిమ్మెరిగి నుతిసేయ
నేరము మీరు మా నేరమెన్నకుడి
నేరంబులెల్ల మీ నేర్పుతో గూడె
నీవు మా నగరికి నేడు వచ్చుటను
భావింప శంభుండు ప్రత్యక్షమగుట
శోభనకర మయ్యె చూడ నా గృహము

నా భాగ్య మీడేరె నాపూర్వపుణ్య
ఫలము సిద్ధించె నే పావనుడ నైతి
విలసిల్లి నా మదిని వెడలె పాపములు
అందమై మా వంశమది చాల సిద్ధి
పొందెను మీ కరుణ పొందె"నని
పలికి
మరియు భక్తునితోను మహిపతి
అనియె
"స్థిరముగా మీరు ఏ దేశాననుండి
వచ్చితి రిచటికి వాద్ర లేమేమి
"నిచ్చలంబుగ మాకు నెరిగింపు"మనిక
విని భక్తుడపుడు భూవిభుని కిట్లనియె
"వినవయ్య రాజ మా వృత్తాంతమెల్ల
ఒకదేశమని మాది, ఉనికికి కాదు.
సకల దేశంబులు సకల తీర్థములు
సకల పుణ్యక్షేత్ర సముదాయ మెల్ల
తికమకలు గొని చాల
తిరుగుచుండుదుము
ఏవార్త తెరుగము ఏము సీకిర్తి
భావించి విందుము ప్రజలు రాజులును
భాసురంబుగ యతులు
బ్రహ్మచారులును
కాశి గయా ప్రయాగల కేగువారు
తిరుపతి మొదలైన దివ్యదేశములు
తిరుగాడుచుండెడి తీర్థవాసులును
సదమలాకారులు జంగమయ్యలును
మొదలైన వారలు మూకలు గూడి
నీదు ప్రతాపంబు నీ సద్గుణములు
నీ దానమహిమల నీదు శివభక్తి
నీదు సద్భావంబు నీ సత్యవ్రతము
మేదినీనాయక మేర లేకుండ
మెండుగా బొగడంగ మిము
జూడదలచి
కొండంత ఆశతో కోరి వచ్చితిమి
నిండుమనంబుతో నిన్ను జూచితిమి
దండిగా మాకు నీ దయ చాల గలిగె
జోకతో విని వచ్చి చూచినందులకు
మాకు సరి యెవరు నీ మహిమ
కెదురెవరు?"
అని వీరు వారును హర్ష వాక్యముల
ఒనర సంతోషముగ నున్నసమయమున

## పాపనూక యాదవగోత్రములు పాడుట

అంతటగంగ భూకాంతుని తనయ
చెంచిత తోడుగా సిరిపాపనూక
ఎంచగ సతులొక్క ఈడుజోడసుచు
కూడి బంగరు పొన్ను కోలాటకాండ్లు
పాడుచు దంపంగ పాపనూకపుడు
తలపోసి కాటభూపాల నాయకుడు
అలరి శ్రీకృష్ణుని అంశావతరుట
తొల్లి ద్రేపల్లెలో తోడ కృష్ణునికి
చెల్లెలై పుట్టిన శ్రీయోగమాయ
దుర్గ కాటమరాజు లోకముట్టిగను
అగ్గళమై పుట్టిన అతిచ లాననుచు
తలచి మదిలోపల తా దుర్గ గనుక
ఎలమితో ముందరి వీష్యంటు లెరిగి
ఈ విధమున వచ్చిన యోగివల్లభుడు
భావింప తమ యన్న భక్తుడని తెలిసి
తమ ఉనికి తెలుపంగ తలపోత చేసి
వరుస భక్తునికి విజవచ్చునట్లుగను
సకియ చెంచిత తాను జంగాల చూచి
పాడినట్టుల పాడె బ్రాహ్మణుల కొరకు
పోడిమి వైరుల పొంకమణగించి
ఘనులు మెచ్చగ స్వర్గమునకేగె
ననుచు
వనజాక్షి తన లాత చరురాజును పాడె
అధమురలేక సింహాద్రి భూపతియు
పరగ వైరులనెల్ల పట్టి వదియించి
పురణితో వైకుంఠ పురమేగె ననుచు
తరుణి తన పెదతండ్రిని తలచుకొని
పాడె
ఈరీతి అంకణా లెత్తి పుట్టిల్లు
వారినెల్లను చాన వరుస పాడంగ
విని రాజు తలచె "నీవెలది
యెన్నడును
పనిపడి తనవారిని పాడదెన్నడును
ఇచ్చోటనే పుట్టి ఇచటనే పెరిగె
ఎచ్చోట ఎరుగదు ఇపుడేల పాడె
ఇది యేమి ముందరి ఏష్యమో"
యనుచు
మదిని తలపోయంగ మమత రెట్టించి
పాపనూకను జూచి భక్తు డిట్లనియె:
"వెలదిరో నీపాట విన వేడుకాయె
వనిత ఈ తూరి వినవలె పాడు"
మనిన
ఆ మాట కెంతయు అతివ సిగ్గుపడి
తనపాట మాని అంతఃపురము కరిగె
అరిగి కల్యాణము వారందరు గొలువ
మురిపెమున పెందోట ముద్దమ్మ దేవి
కొలువున్న కడకేగి కొమ్మ యిట్లనియె:
"చెలియరో వినవమ్మ చెలులతో గూడి

పలుమారు రోకంటి పాట పాడగను తలమీద పువ్వుల దండలు చుట్టి
అలరుచు నా జంగమయ్యల గురువు తిలకంబు నొసలిపై దిద్ది పైతుడిచి
పిలిచి నాతో చాల ప్రియములు పలికి పసిమి దేరెడి పట్టుపంచ మొలగట్టి
పాడినది మరలను పాడుమని అడుగ మిసిమిగల బంగారు మెరుగులు తొడిగి
పాడక నే సిగ్గుపడి వచ్చినాను" అంపిన చనుదెంచె ఆ పాపనూక
ఆమాటకేమనెను అపుడు ముద్దమ్మ: దంపుచు రోకలి తా చేతబట్టి
"పాపమ్మ వినుసిగ్గుపడగ నీకేల మగువలు వల్లవుల మరి తిరుమందుల
నీ ముద్దు పలుకులు నీ పాట వినగ తగిలి మునుపటి వరుస తరుణులు పాడ
అయ్యలకు సంతోష మాయె గాబోలు వినిభక్తుడావేళ వేడుకపడెను
ఏం వస్తివి పాడు మీతూరి" యనుచు జననాథు డెంతయు సంతోషపడెను.
చాల బుజ్జగించి సమ్మతము చేసి

## భక్తిరన్న పెద్దిరాజుబిడ్డలను తనవెంట పంపుమని గంగురాజు నడుగుట

తా బలికె భక్తు''డీ తరలాయతాక్షి అరయంగ మీ వారలంటి రిందులకు
ఈ బాల మాబాల విను"మని మరియు తిరముగా మాకు ప్రతిసాక్షి గావలయు
"ఈ బాలకొరకునై ఇట్లు వచ్చితిని కోరి పెద్దమాదేవి గుణ్ణముదాపు
వచ్చినందుకు భాగ్యవశము చేకూడె వరసాక్షి పలికించు వయిపెరిగితేను
ఇచ్చట గనుగొంటి నీ బాల నింక పలికించుకొని పొండు బాలలను మీరు
కనుగొనవలెను మా కాటమరాజును పలికించలేకున్న బాలలనీము''
జననాథ పిలువబంపు సరగున'' ననిన అన విని భక్తుండు అపు డిట్టులనియెఁ
ఆ మాట విని వారి కవనీశు డనియె: ''జననాథ వినవయ్య సత్యంబు తలప
''మీమాట కాదనగ మేము చాలుదుమ కాని పని కేమిటికి గడువ నాడెదము
పొంతియు ఈమె తోబుట్టిన యతడు రానిమ్ము కాటమరాజు నిచ్చటికి,''

అనిన నా భూపతి ఆ మాటలకును
తనవద్ద మంత్రుల తా జూచి పలికె:
"రణపీరుడగు పెద్దిరాజుల సుతుని
మీరెరిగి ఈ కార్యమింతయు జెప్పి
గారవంబున దెండు కాటభూపతిని,,
అని చెప్పి పంపిన ఆ మంత్రు లరిగి
కనుగొని సాదనగరిడి లోపలను
సాము చేయుచునున్న సాహసవంతు
మన్మథాకారుని మంత్రులు చూచి :
"ఓ కాటభూపాల ఓ రాజతిలక
మీకొరకు ఇప్పుడొక మిండజంగంబు
తలపోయ మిము జూడ
దలచియున్నాడు
పద"మన్న కాటభూపాలకు డపుడు
చెదరక రాజాజ్ఞ చేయంగ దలచి
వరుస నయ్యల జూడవలెనని తలచి
విరివిగా తనవారి యింటి కేతెంచి
వారికందరకును చరుసగ జెప్పి
వారితో గుమిగూడి వచ్చెను సభకు
వినయంబు నేర్పు వివేకంబు మెరసి
తలపడి ఈడు సాదనకాండ్లు తాను
వడివడి పరువళ్ళు ద్రొక్కుచు వారు
బెనికి యాడుచు పెద్ద బెడిసిన రీతి
కదయుచు నట్టిట్టు గమకంబు మీర
ఎదురు చూచుచు సభకి పుటమెగచి
దాటుచును
కుదురైన వీనుగు గున్న చందమున
పొదలుచు చనుదెంచె భూనాథసభకు
చనుదెంచు నప్పటికి సభవారలెల్ల
కనుగొని సంతోషకలితులై చెలగ
జనపతి కా గంగజనపతి యనియె:
"అయ్యలు మావాడవని నిన్ను వీరు
చయ్యన నడిగిన సాక్షిగా నిపుడు
ఇరవుగా జగమెల్ల నెరుగంగ వారు
చెలగి పెద్దమాదేవి చెప్పిన యట్లు
పలికించు మన్న నా పగిదికి నొప్పి
పలికింతుమనిరి ఈ ప్రజలెల్ల చూడ
నిన్ను రమ్మంటిమి నీవును మేము
ఎన్నంగ వీరు మన మేకమై కదలి
కోరి పెద్దమాదేవి గుండము కడకు
చేరంగ వలె"నని చెప్పి అందరును
పురజను లందరును భూమిగలవారు
వరసి ధరణియెల్ల వడలిపశినట్లు
ఆబాలగోపాల మంతయు జూడ
చనుదెంచి అందరు చేరి రచ్చటికి
పొన్నలు తిన్నని పోక్రమాకులును
గన్నేర్లు చక్కని గంగరావులును
రావులకడ మంచి రావి మర్రిలును
తావులై తులసి బృందావనంబులును
మల్లెలు, విరజాజి మల్లె పొదరిండ్లు
కలిగి గుండముకాడ కడువేడ్కనపుడు
నిలిచిరి ప్రజలెల్ల నిజరూపుగాను

## భక్తిరన్న పెద్దమ్మగుండముపద్ద సాక్షి పలికించుట

వావిరి తన శిష్యవర్గంబు గొలువ
బాలుడు చనుదెంచె భక్తుడు అపుడు
నిలిచి పెద్దమాదేవి నిజగుణ్ణమునకు
దండంబు పెట్టి ప్రదక్షిణము తిరిగి
బండారు కుంకుమబరిణ అక్షింతలు
పువ్వులు కర్పూరం పునుకవిభూతి
మవ్వపు గంబూర మరి ఫలంబులును
వన్నెగల నెమలిపురి విసనకర్రలును
పన్నీరు దొంతులు ప్రబలు దీపములు
అలరుచు ఇవి మొదలైన వస్తువుల
కొలతింతయును లేక గుండంబు మీద
కరుణతో భక్తుండు కానుకబెట్టె
పెద్దమాదేవుల పేరు వచియించి
తద్దయు పేరంటాళ్ళకు తా
పంచిపెట్టె
పిమ్మట భక్తు''డో పెద్దమాదేవి
ఈ కాటమరాజు ఈ పాపనూక
మావారలయిన నా మాటనిజమయిన
భూవరుండగు గంగభూనాయకునకు
కాటమరాజునకు కడమ రాజులకు
మేటియగు ప్రజలకు మిగుల
దొరలకును
ప్రత్యయంబగు విధము పాలించు''
మనుచు
సత్యంబు చెప్పుమని శంఖు నాదించె
ఆ శంఖనాదాల కవుడు చెలరేగి
వాసిగ నచ్చోట వారెల్ల జూడ
ప్రభగల గుణ్ణముపై నొప్పుమీర
గుభగుభ యెగసెను గుగ్గిలపు పొగలు
పొగ లెగసినంతలో పొంగి కలునంది
యుగ మెరుంగగ ఖణెల్మని రంకె
వైచె
మెరసి యాకాశమున మేఘాలు
ఉరిమె
వరుస తిన్నని మంచి వాయువులు
విసరె
పూసిన సంపెంగ పొన్న తరువులును
కాసిన మామిళ్ల కలసి పెనగూడె
పలుమారు వృక్షాల పైనుండి మరియు
కలకల పక్షులు కలియంగ బలికె
పలికిన విని జూచి ప్రజలెల్ల మెచ్చి
పలికిరి గంగభూపాలు డావేళ
మదలోన సంతోషమానసుం డగుచు
''చేరి పెద్దమాదేవి చెప్పినయట్లు

కలునంది పలికెను గగనంబు ఉరిమె
వలనొప్ప చల్లని వాయువులు విసరె
కూడెను వృక్షాల పక్షులు పలికె
ఈడేరె నిపుడు మాయిద్దరి సందు''
అని యందరు భక్తుని అపుడు గొనియాడి
తన నగరి కందరితో తాను యాదవుల
వినయాన గొనిపోయి విడిది గావించి

## కాటమరాజు గంగురాజుబిరుదులను స్వీకరించుట

జననాథు డప్పుడు జనులెల్ల మెచ్చ
తనవారి కంచరకు తగ బాంధవులకు
ఘనమైన రత్నాల కానుకల నిచ్చి
తన సత్యమెంతయు తప్పక రాజు
ధనధాన్యములును రత్నాల హారములు
మదగజములు తేజీలు మంచి అందలాలు
మొదలైన వస్తువులు మోదంబుతోను
బలువుగాని వొక్క భాగమిడేర్చి
చలమున తన యింటి సకల బిరుదులును
ఒప్పుగా గొనితెచ్చి ఒకపాలు చేసి
అప్పుడు వివరించె ఆ గంగరాజు
కాటమరాజుతో గ్రక్కున ననియె:
''మేటిరాజుల గొట్టి మెలకువగ బట్టి
బిరుదుశ్రీ తెచ్చిన బిరుదుల పోగు
వరుసతో నా యింటి వస్తువులెల్ల
ఇరవుగా నొక పోగు పోయించినాడ
ఈ రెంటిలోపల నీ కిష్టమైనది
ఎలమితో ఒకపోగు ఎంచుకొమ్మ''నిన
ఆపుడు కాటమరాజు హర్షంబుతోడ
హృదయమున బిరుదులకు ఉద్ది యేదనుచు
తన యన్న భక్తుని తప్పక చూచె
చూచిన భక్తుండు చూపులో తెలిసి
తమ్ముని మనసెరిగి తా నిట్లు పలికె
''ఎమ్మెతో ధనములు ఎవరికి లేవు
సరిగావు బిరుదులకు సకల వస్తువులు
వరుస బిరుదులు పెచ్చు వస్తువులకన్న
సాని గడియించదా సకల వస్తువులు
పూని ఈ బిరుదులు పుచ్చుకొమ్మ''నిన
''నా మదిని గలయట్లె నా యన్న పలికె''

అనుచు కాటమరాజు అగ్గలంబైన
బిరుదులు చేకొనియె భీకరంబుగను
చేకొన్న బిరుదులు చెల్లించగలడు
కాటమరాజని గంగభూవిభుడు
మాటమాత్రము లోన మరి బిరుదు
లొసగి

కాటమరాజును కౌగిట జేర్చి
వరుస పేరెన్నికగు వస్తువుల నిచ్చి
నవరత్న కలితమైనట్టి సొమ్ములును
పాపనూకకు చాల భక్తితో నొసగి
పల్లకీ ఎక్కించి పాపనూక నొగి
పనిచిన కనక వ్రేపల్లె కేతెంచి
పయనంబు గమ్మని బంధువుల కెల్ల
చెప్పించె అంతట చెవులగోపనకు
చెవుల పావడాలు చిన్నబోకుండ
పిలిపించి భక్తుండు ప్రియముతో
బలికె

"మనమిద్దరము గూడ మసల
తెలమంచి
కదలి పోవలెను ఇక్కడ నుండనేల
పైనంబు గండి మీ పడుచులు మీరు"
అని భక్తుడాడిన ఆ మాటలకును
విని వారు పలికిరి వివరించి తెలియ:
"చిను మొదల పెద్దభూవిభుని
కలహమున

సొరిది కైలాసము చూరగొనునాడు
ఎదిరిన అతని కండ్ల ఎదురున పడక
తెగువలన్నియు మాని తిరిగి
చనుదెంచి
కలహము మా వడిగలతనముకెల్ల
అపకీర్తి చేసితిమి హాని బొందితిమి
తలయెత్త జాలక తలిగున్న మమ్ము
దైవవశంబున తలవవలెననిన
పెద్దమాదేవులు ప్రియము పోనాడి
కూడనడకతొ మమ్ము కొదవ
పోనాడె
ఆడిన తలవంచి అపుడు బాసితిమి
పోసినవారము బంధువుల నడుమ
వాసివన్నెయు దరిగి వసుధ
లోపలను
మీలోన తలయెత్తి మెలగెద మెట్లు
మేము ఎక్కడనున్న మీవార మనుచు
మామీద దయయుంచి మమ్ము
రక్షించు
మాతప్పు లేమయిన మది తలపవలదు
భూతుకులము గాము కరుణించు"
మనుచు

అని తెగనాడిన ఆ చెవులవారి
మాటలకెల్లను మరి విచారించి
రాకుండ నిలిపి సరగున వారికిని
కరుణించి భక్తుండు కట్నంబు లిచ్చి

చెవులవారిని నుంచి జయ
ముహూర్తమన
పయనమై కనకరేపల్లె దిగనాడి
కదలిరి యాదవులు కాటమరాజు
మొదలైన వల్లపముగుద లందరును
గొడుగులు మొదలైన గొప్ప
పెక్కులు
తుడుములు తప్పెట్లు తోరమై చెలగ
ఎడలేక రణభేరి ఏకమై మ్రోవ
వడి నేడు భేరీలు వాద్యములతోను
ఉక్కుగోరును పెద్ద ఉసురు
గాంబు
వెక్కసంబుగ బండి వీర కొడపలిని
రట్టడి ఘనవీర రాయరంపంబు
గట్టిగా కానుక కత్తులబోను
గరిమనవి మొదలైన ఘనవీర
రాయ
బిరుదులు బట్టించి భీకరంబునను
బలిమితో దిక్కులు పగల
నార్చుచును
కోలాహలంబుగా కొమ్ము లూదుచును
చక్కని ఈటెలు సబరాల విండ్లు
ఒక్కమోపున ద్రిప్పుచు ఒగి
నేగుదెంచి
పట్టుచు గట్టుచు పంతమీడేరి

త్రుళ్లుచు నట్టువలు ద్రొక్కుచు
మరియు
వల్లవు లీభంగి వరుసతో గొలువ
కాటమరాజు శ్రీకరమూర్తి యగుచు
తేటతో కలియుగ దేవేంద్రు డనగ
చతురుడై నడువంగ సభయెల్ల జూచి
బల్లిదుడు గంగభూపతి ఎరుకలేక
కల్యాణపురమందు గల రాజులెల్ల
ఏకమైన బిరుదులన్నియు నితడు
చేకొని పోవంగ చెల్లునా యనుచు
తమ సత్తువెరుగక తామసంబునను
అమరిన మన బిరుదు లన్నియు
దొరలు
విడిపింతుమని కూడి వెయివేలు కదిసి
ఆయుధాలు త్రిప్పుచు అపుడు
రా జూచి
మేటి రాజులతోడి మేదినిమీద
కోటి మూకలనెల్ల గూల్చెద ననుచు
పంతాన కాటభూపాల నాయకుడు
పోటునకు నిలచిన పొగడి భక్తుండు
తమ్ముని గనుగొని తా నిట్లు బలికె:
''ఎమ్మెతో నీకెదు రెవ్వరున్నారు
వారు మనను చూడ వచ్చినవారు
కోరి పీరులమీద కోపంబు తగదు
పద''మని తన కక్షపాల వీభూది

కదలి పొండనివేసె గజిబిజి దగిలి
రాజులు తమ పరాక్రమములు విడచి
జేజేలు పెట్టుచు చెలగి పోట్లాడ
చేతులాడగ తిరిగి జేజేకులగుచు
భీతిని పొందిరి పృథివిపతులెల్ల

అపుడు యాచవులెల్ల అద్భుతంబంది
కృపచేత భక్తుని కొనియాడు
కొనుచు
గ్రామాలు నడవలు గండశైలములు

## భక్తిరన్న కొటమరాజు పాపనూకలతో యలమంచి చేరుట

శ్రీమంతులై గడచి సిరిగల ఊళ్ళు
కొనియాడి ఎలమంచి గొబ్బున వచ్చి
చండపరాక్రములు చదురు
మామిడులు
గల తోటలోపల కడు వేగ దిగిరి
ఎలమితోడ గుడార్లు ఎవరెవరి వరుస
ఎరిగి వల్లవులరాజు ఎత్తించసాగె
గొప్పయిన గూడార్ల-పసిడి- కుండ
లెత్తించి
అప్పుడు తనవారిని అందముగ నిలిపి
సరగున భక్తుండు సంతోషమునను
తన తమ్ముడైన ఐతమరాజునకును
ఒనర నెరిగించుమని ఒక దూతనంపె
అతడు పురమున కేగి అయిత
భూపతికి

హరిగురువు మొదలైన యాచవులకెల్ల
చేతులు మొగడుపు చేసి ఇట్లనియె
"మీ యన్న భక్తుండు మెరసి
కల్యాణ
పట్టణంబున కేగి ప్రజలు మెచ్చగను
పట్టుబడి కనక ప్రేపల్లెలో నున్న
వల్లవాధిపులకు వరుస నందరికి
వల్లపాధిప కాట వసుధేశ్వరునకు
పల్లవపాణియగు పాపనూకకును
గంగరాజులచేత కానుకలంది
అంపించుకొని వచ్చి అటు తోటలోన
వేడుకతో దిగి వేగాన ఇటకు
తమరు వచ్చిన వార్త దయతోడ మీకు
ఎరిగించుమన్న మీ కెరుగ జెప్పితిని"
అని విన్నపము జేయ అయితమరాజు

హరిగురువు యాదవులు అతి మోద
మునను
వచ్చిన దూతకు వాయువేగమున
సంతోషమున కట్నాలు చాల
దయచేసి
ఇంతి సిరిదేవికిని ఇల కొమరగిరికి
పంతుమీరగ నేర్పడ నన్ని చెప్పి
పురములోనికి కాట భూమీశ్వరుడిని
తోడి తెచ్చుటకునై తొడగిరందరును
పైనమై కాటభూపతి జూడగోరి
అన్నలు తమ్ములు హర్షంబుతోడ
తడవింతలేక యాదవ రాజసుతులు
గరిమతో మేన శ్రీగంధంబు పూసి
సరిపెద్ద ముత్యాల చౌకట్లు దాల్చి
బలువైన వజ్రాల పదకంబు బెట్టి
తళుకు పసిడి జిలుగు జమ
దాళములును
బెడిదపు వెలగల పెద్ద వజ్రాలు
కడియాలు ధరియించి- వీర-
కంకణంబులును
గరిమతో పచ్చల కట్టుంగరములు
మెరుగు బంగరు కుప్పె పెద్ద కటార్లు
కరముల ధరియించి కడకతో మించి

వరవుతో మిక్కిలి పురమత్తు తోను
సజ్జుతో మిక్కిలి సవరించిరంత
తులసిపూసల పేర్లు తోరణంబులును
కలికి తిరుమణి మంచి కావిదోవతులు
చేత బెత్తపుకోలలు- చెవుల తులిచెంట్లు
నీతిబుద్ధియు మంచి నిర్మల జ్ఞాన
మూరూధి రూపుగొన్నట్టి చందాన
హరుషించి ముందర హరిగురువు రాగ
చనుదెంచి రందరు షణములమీద
కొనసాగి మేల్బట్టు గొడుగుల నీడ
తెలివిగా కొందరు తేజీల నెక్కి-
మరిమరి బిరుదు సామంతు లిరుగతల
వీరనాయకు లిట్లు విరివి చేకొనియు
గొనకొని మిగుల గోసంగులు కొలువ
బలువైన మేఘ డంబరములతోడ
విరివిగా జనుదెంచి వీర నాయకులు
కొమ్ములు తప్పెట్లు కూడినడుచుచును
ఇమ్ముల మ్రోవంగ ఏకమై కదలి
పొదివికొని చనుదెంచ-కాట-భూపతి
చూచి
మదిలోన హర్షించి మరిభక్తుగాంచి
"ఈ వచ్చువారలు ఎవ్వ"రని యడిగె:

# భక్తిరన్న కొటమరాజుకు బంధువుల పరిచయము చేయుట

కరమర్థితో నపుడు కాటభూపతికి
గురుతుగా జూపి భక్తుండిట్లు తెలిపె
"వీరు మన యదువంశ వీరవిక్రములు
ఆర్యులు నెను జూడ హర్షంబుతోడ
వచ్చిరి కనుగొను వరుస చెప్పెదను.
ఎంచిన కడకతో యాదవులకెల్ల
గురువితడు మనకును గురుతైన మంత్రి
పల్లికొండరుఁడు పరమ సుజ్ఞాని
అతని సరసనె వచ్చు అమరేంద్ర భోగి
లకడు యాదవభర్త అయితమరాజు
కల్లరి వైరులకు కంటిలో నెరసు
చల్లభూపతి సుతుడు సమర విక్రముడు
తరచుగ నలుగురు తమ్ములు కొలువ
బిరుదు వడిగలవాడు పిన్నమనేడు
పరగ సింహాద్రి భూపాలుని సుతుడు
కరమర్థితో పసిడి వింజామరములు
కలిగిన యాతడు కరియావులరాజు
రమణతో యెరనూకరాజు సుతుండు
ప్రమతిందు గొడుగుల పడిగెలతోడ
అతడె భట్టావుల– వల్లభుండు అనుచుమ్మిరాజు
అతని దాపున వచ్చు అయితపడివాడు
కోరి మీ మేనత్త కొమరగిరిసుతుడు
భూరి విక్రమశాలి పుత్తమరాజు"
అని చెప్పి మరిచూపి అపుడిట్టు లనియె:
"పొసగ పువ్వులపిన్న బొడ్డు గంటలును
సొమ్ములు పట్టుగొడుగులు జుమ జుమలతోను
కొమ్మల బంగారు కుప్పెలతోను
ముత్యాల చేరులు ముదముతో దాల్చి
ఏడిక పొట్టేళ్ళ నెక్కి– వేగముగ వచ్చు
వారి జెప్పెద విను వల్లవులరాజ
ఘనమైన పోలురాజు కడగొట్టు సుతుడు
జననాథుడు ముమ్మయ్య చల్లమనేడు
తనయుడు ఎరర్రియ్య ధర్మవర్తనుడు

నలనూక భూపతి నందనుం డతడు కల్లండుల పోలినేని గారాబు సుతుడు
ఎలమితో పెయ్యల ఎర్రయ్య ఇతడు అతడు మీ ప్రియమైన మేనల్లుడతడు
సిరిగల సింహాద్రిభూపతి కూతురు చూచితివా" యని సొరిది నంతటను
కొనియాడు చిటినూక కొడుకు "రావర్కమున నధిరాజులు పొగడ
పోచయ్య గోసంగులై పుట్టి గొబ్బున విరుమ'

x x x x x

[ఇక్కడ కొంత గ్రంథము నష్టమైనది]

## గంగా కాటమరాజుల వివాహ ప్రయత్నము

''శీతాంశు వరమాల చెలియ గంగమ్మ వెలయంగ నారాత్రి వేకువజాము
కాటమరాజుకై కలిగిన కాంత మంచిది ఆవేళ మకర లగ్నంబు
పాటించి నాకులము భాగ్య మింతాయె శుభకరమైనది శోభనముచేయ
నేను చేసిన భాగ్య మెవరికి గలదు ఉభయంబునకు మంచి ఒనరంగ ననిన
పూని కల్యాణ మిప్పుడె చేయు"డనిన విని యాదవేంద్రులు విప్రుల బొగడి
చాల సంతోషించి సకల బంధువులు ఘనమైన వస్తువులు కట్నంబు లిచ్చి
తాలిమితొ విప్రుల తగవేగ బిలిచి భూసురుల నంపించె పురము లోపలికి
ప్రేమతో కాటభూపాలుని పేర వాసివన్నెయుగల వల్లవాధిపులు
కొమరొప్ప నా పెండ్లికూతురుపేర అందరు చెలగుచు అచ్చోట నుంచి
పొలుపొందుగా రాశి పొంతనముచూచి పొందుగా యాదవుల పురము
కలుషంబు లేకుండ గ్రహ చనుదెంచి
బలము చూచి సొరిది లగ్నము కెదురు చూచు
ఒక లగ్న మీడేర్చి ఒనరించు డనిన చుండగను
సకలంబు వివరించి శాస్త్రపద్ధతిని పురము లోపలనున్న పొలతు
ప్రకటించి విప్రులు బలు లందరును
ముహూర్తంబు కాటభూపతి జూడ కడువేగమునను
పొలుపొంచగా మాఘ పుస్నమనాడు నీటుగా సిరిదేవి నెలత అగుమంచి

కొమరగిరి మొదలైన గోపకాంతలును
అలరుచు పల్లకి లందలా లెక్కి-
కడిమితో పల్లకీలు కడువేగ రాగ
ఘనముగా చనుదెంచి కాంతలందరును
అందలాలు పల్లకీ లతివేగ దిగిరి
కనుగొని రందరు కాటభూపతిని
కాటభూపతి చూచి కరుణతో లేచి
మగువల నెల్లను మరియు మన్నించి
తగవెరిగి అత్త పినతల్లులకు మ్రొక్కె,
మ్రొక్కిన గనుగొని ముదిత సిరిదేవి
అక్క-కొడుకును ప్రియమున
అక్కున జేర్చి
గ్రక్కున దీవించి గరిత యిట్లనియె:
"చెన్ను మీరగ నీదు క్షేమంబు మాకు
తలపోత చేసి మీ తాతము త్తవలు
పల్లపుల వలురాజు వల్లాంబికయును
తెలిసికొమ్మని రాజును తెలివి మీరంగ
పొలుపొందు వ్రజాంగి పొందదు
నిజము
పుట్టిన పూర్వపు భూములు విడచి
ఎట్టడికి వస్తిమి ఏమి నీకొరకు
వచ్చిన మా పుణ్యవశమున నిన్ను
కన్నులు చల్లంగ కనుగొంటి మిపుడు
వంశంబు రక్షింప వలసి యా కృష్ణ
అంశగలవాడ" ని ఆపుడు సిరిదేవి
భాషించి యాపైన "పాపనూకెచట
ఉన్నది" యని దాది అన్నమ్మ నడుగ
తడయక ఆవేళ తోడుకొని వచ్చి
కోరి సిరిదేవితో గొబ్బున ననియె:
"చెలియ కాటమరాజు చెల్లెలీకొమ్మ
తరుణి పెందోట ముద్దమ్మ నగరునను
ఈడేర్చి పెంచితి వింతగానేను"
అని తెల్పి అందించె ఆ పాపనూకను
అప్పుడు సిరిదేవికి అత్త కొమరగిరికి
మ్రొక్కిన దీవించి ముచ్చట పడిరి
గ్రుచ్చి కౌగిట జేర్చికొని ముద్దులాడి
పాపనూకతో ఇట్లు పలికె సిరిదేవి:
'సుదతిరో తొల్లికృష్ణుడు దుర్గయున్ను
వదలక యాదవ వంశంబునందు
అలివేణి జన్మించినట్లు మీరిద్దరు
పొలుపొంప మా కులము పుట్టితిరి నేడు
అతిథరో నీనుండి మీ యన్ననుండి
కలిమి యాదవకులము కడతేరు నింక"
అని అనాగత మెరిగి అపుడు
భూషించె
అంతట కాంతలు ఆ రాజును చూచి
సంతోషచిత్తులై సతులును తాము
"చక్కదనమున పుష్యచంద్రునిబోలు
ఎక్కువకీర్తిచే ఇల చంద్రుడితడు
ఏరాజులైన ఇతని సాటిరారు
ఈ రాజు గంగకు ఈడు జోడవును
గారవంబున నితడు గంగకు సాటి

కాకుంటె కూర్చునా కమలసంభవుచు"
అన వివి అందరు ఆశ్చర్యపడిరి.
సతు లందలము లెక్కి సంతోషమునకు
అంతట నలసన్న ఆత్మనసుకొనియె
"పరులకై వైరుల పంతంబు లణచి
ధరణిపై పడియున్న తమ తండ్రిని
వెదుక
పోతిని రణరంగ భూమిమీదికిని
గాయాల నెత్తురు గారు పీనుగల
పొర్లించు ఢాకిణీ భూతాల చరిమి
కొరివి భూతాలను కొట్టి భయపెట్టి
భేతాళుల నదలించి బెదరు పుట్టించి
భీతిల్లక యేడు కుంభినులంత వెదకి
కలను గాచిన భద్రకాళితో గదచి
వాదించి గెల్చిన వాటి నన్నిటిని
సతమతమై చేసిరి సతులెల్లగూడి
ఇది కారణము లేక ఏల పలికెదరు!
అది జూత మిప్పుడు అన నేటి"కనుచు
మరుపక యా మాట మది నుంచు
కొనియె
మరి యంతలో మూఢ మాస
మరుదెంచ
అరుషించి పెండ్లికి ఆయత్త పడిరి
సరవితో వీథుల చక్కంగ
శృంగారించిరి
అరయ సంతట తోరణంబులు గట్టి
వీట సంతట పెద్దవీథుల నెల్ల
వెలయ కాటమరాజు వీథులదాక
ఘనమైన బిరుదులు వేగమున నెత్తించి
తరుచుగా పట్టుసంజ్యాలు కట్టించి

## గంగ అలంకరణ

వరుస నంతట మర్లవారి గంగకును
సరసిజాక్షులు వేగ సవరింప దలచి
రాజిత రత్నాభరణములు పెట్టి
కురులు నున్నగ దువ్వి కొప్పు
గదియించి
చేర్చుక్కనిడి పట్టుచీరెయు గట్టి
ధరణిపై బూసిన తంగేడు రీతి
ఇంపుగా కైసేసి రింతు లందరును.
కుసుమగంధికి పెండ్లికూతురు కపుడు
పొలుపొందు నవరత్న భూషణంబులను
అలివేణు లించిరి అరుషంబుతోడ
రమణికి పీతాంబరంబు గట్టించి
అమర శృంగారించి రతివ లందరును
కొసుగొప్ప ఆ పెండ్లికూతురు సపుడు

పల్లకి యెక్కించి పణతు లందరును పరువడి యాదవులు పల్లకీ లెక్కి-
గరిమతో సిరిదేవి కరియాళుల నాగ తెగువ కొందరు పెద్ద తేజీల నెక్కి-
నెరి వల్లభన్నసూర, నేతివారి పోత, దొరలెల్ల పెండ్లికూతురును తోడుకొని
చల్లవారి కోడండ్రు సరగ నేగురును తెచ్చి
ఆందముగ కొమరగిరి అతి భేరీలు మ్రోవంగ పెండ్లరుగుమీద
వేడ్క-తోను ఎలమితో దంపతుల నిద్దరిని ఉంచి
పందుముల యరణప్ప, పణతి అపుడు విప్రులు లగ్నహవనంబు చేయ
అగుమంచి మనముగా లగ్నాష్టకంబులు చదువ
మరియు పన్నిద్దరు మల్లుల సతులు మరువక శాస్త్ర క్రమంబులు నడిపి

## కాటమరాజుకు గంగ పండ్రెండు హస్తములతో దర్శనమిచ్చుట

పరువడి తలబ్రాలు పళ్ళెల నపుడు వెలది తనచేతి ప్రాలు విభుని
ఇరుగడల బట్టిన ఎలమి దంపతులు శిరసునను
తలబ్రాల దోసిళ్ళ తడబాటుగాక ఎత్తిన యప్పుడే విభ జెయమనగ
నలవంద నప్పుడు నలనన్న చేతి ఎత్తెను పన్నెండు హస్తాలతోడ
తలబ్రాలు దోసెడు తరుణితలమీద కనిపించె నందరి కండ్లకు జూడ
చెలువార బోసిన శ్రీకరంబుగను కనిపించి నప్పుడు కాటమరాజు
వెలదికి నడిజూడ వీరసేసాయె చూచి వెరగంది యచ్చోట దలపోసి

## కాటమరాజు గంగను గుర్తించుట

"అలనాడు రణభూమి వెదికేటివేళ తలబ్రాల నప్పుడు తరుణిపై పోయ
కలనిలో ఆ రాత్రి గదిసినను గూడి పొలుపొందు పన్నెండు భుజముల
వాదించినట్టి యా వనిత గాబోలు తోను
ఆ రణములో నప్పుడసుకొన్న మాట విరుత ముగతలమీద వీరజడతోను
నేడు నిజమాయెనని నిలచె నీ దుర్గ" కనపడి యందరి కనులకు జూపె
మదిలోన నీమె తన మాతయని తలచి కనపడగా వీరగంగ పేరిడిరి
"ఇప్పుడు గట్టిన చేతి ఈ కంకణంబు పేరిడి యంతట పెండ్లికట్నాలు
కడు విప్పనిక ప్రత్యూకాల మున్నాది" ఘనమైన విప్రులకు గాయకర్చులును
అని తన మనసులో నపుడు తెగనాడి కనక వసంతంబు గావించి మరియు
దొరకబట్టిన తలంబ్రాలు దోసిలివేళ్ళ సుదతీమణుల కిచ్చి చుట్టాల కిచ్చి
చెదరక మ్రొక్కుగా చేకొను మనుచు అడిగి అడుగని వారికందరకు నిచ్చి
పూజ పుష్పములుగా పోసె తలబ్రాలు అందరి దీవెనల నందిరి వేగ
గరిమ నంతట చేయగల పెండ్లిపనులు తగ పెండ్లి ఈ రీతి ధర్మమార్గమున
అన్నియు చేకూర్చె నట తేర్చి మరియు జగమెరుగ-కాటమరాజు-జయప్రద
పిన్నలు పెద్దలు పృథివీశ వరులు ము చేసి

## కాటమరాజు పగవారిని గెలుచువరకు వీరకంకణము విప్పననుట

మరువక ఒకనాడు మంచి దినమునను నెట్టున విడువంగ నిది వేళగాదు
విడివిగా కంకణము విడువ వచ్చినను ఇటు చూచిన బిరుదు విడుచుటగదవే
ఎరిగి కాటమరాజు ఇట్లని పలికె: సరసతో పెండ్లియన సంతోషమొంతో
"కట్టిన ఈ వీరకంకణంబును

ఎంత దూరమైనగాని సంతో
షము నాకు
కదసి వైరులబట్టి కడతేరగొట్ట
కట్టితి ఈ వీరకంకణంబిపుడు
పగతుల సాధించి ప్రత్యాకాలమున
జగమెరుగ విడచెద సరగ కంకణము'
అని యిట్లు పలికిన అతని
పలుకులకు
అలరచు యాదవులు అతి సంతోష
పడిరి
కొన్నాళ్ళు గడచెను కొంతకాలంబు

అంతట నొకనాడు హర్షంబుతోడ
మరియును యాదవ మంత్రి
వరులూను
ఎలమి పురోహితులు ఇతర
బంధువులు
బ్రాహ్మలు దీవింప భట్లు పొగడగను
నటులు గాయకులును నాయకో త్తములు
తనచుట్టు కొలువ నయితమ
రాజు నిండు
కొలువున కూర్చున్న గోపాలవరులు

## కాటమరాజును ఆవులమందకు పట్టము కట్టవలెనని పల్లికొండ ప్రతిపాదించుట

అందరు వినుడని ఆ పల్లికొండ
"విప్రులు తెలిపిన వివర మంతయును
పాటించి కాటభూపాలుని అపుడు
ఆలమందలకెల్ల అధిపతిని చేయ
మేల"ని పలికిన మెచ్చిరందరును
పట్టంబు గట్టి యాఘగిడి చేయగను

రట్టడి యదువంశ రాచకొమాళ్లు
ఘన పరాక్రముడైన కరియావులరాజు
బహుబలశాలి యగు భట్టావుల రాజు
నేతివారి పిన్నమనేడు మొదలైన
వరుసతో నందరు వారు చింతించి
పరిగురువును జూచి అప్పు డిట్లనిరి:

## పిన్నమనేడు మొదలగువారు పల్లికొండను ఆక్షేపించుట

''తాతముత్తాతల తరముల నుండి
మాకందరకు నీవు మంత్రివై యుండి
వన్నెగల మా యింద్లపరుస దప్పించి
చనవున మము నెందు సెలకట్టనీక
కాటమరాజు మన కందరకు పిన్న
వారిని రాజును చేయవలెనని తంచి
తగవు లేకాడితివి ధర్మంబు గాదు
మాట మీయందున దాటమని మేము
వడిగల తనయందు వాసిగల మాట
వరుస యెంతయు లేక వల్లవులు తమరు
వరలుచున్నారని ఉర్వి లోపలను
ఆవలీవలివారు అంచరు జూచి
నవ్వగా పెద్ద పిన్నంతరము లేక
పిన్నను చేపట్టి పెద్దను చేసి
పిన్న చేస్తివి మమ్ము ప్రియమించ లేక
కొసరక యాదవ కులములో నీవు
ఎరిగి ఎరుగని భంగి ఏ పనులైన
పరగంగ నీమాట పారెది ననుచు
చెల్లని పని చేయ చెల్లునా నీకు''
అని చాల దూషింప నా పల్లికొండ
విని కటకట యని వెత కుడువసాగె:
''పీరిట్లు పలికిరి వివరింపలేక
విధివశము గానక వెర్రివారలుగా
నేరంబు నామీద నిలిచె ఏలాగు
వివరింపగా లేక వీరాడినట్లు
త్రైలోకముల వారు తప్పియాడెదరు
నిండు లోకముల నేనెట్లు మెప్పింతు
కుండమూయ మాకుడు కుదురుగా గలదు
నోరుమూయ మాకుడు లోకాన లేదు
పాయని అపకీర్తి పాప మింతయును
తరతరంబున నాకు ధాత్రిపై తొల్లి
ప్రకటమౌ ఈ రట్టు బాయుట ఎట్లు?''
అనుచు శ్రీహరి దలచి హరిగురువు అపుడు
తననింద బాయగ తా జూచిపలికె:

## పల్లికొండ బసవన్న ఇష్టమును అనుసరింత మనుట

"ఓ రాజ మీకొక్క వార్త జెప్పెదను మీరు కాదన నేను మిము దాటి పోను కాటమరాజు మీకన్న కడు పిన్న సరిరాడు మీతోడ జగమెల్ల యెరుగు నేను ఎరుగన ఏమి నేడు నావలెనె మీరు నన్నెరుగుదురు మిమ్ము నేనెరుగుదు

వడిగలతనమున వన్నెవాసికిని పుడమిపై మీకన్న పోటరు లెవరు కులగోత్రములు కావు కోరి భాగ్యములు కలుగును తమ పూర్వకర్మవశంబు దాని నెవరెవరికి దైవంబు నొసల వ్రాసినంతేగాని వచ్చునా మిగుల ఏల మీరిన్నియు ఎరిగి యుండియును ఈలాగు అననేల ఇక నొకటి వినుడు పశువులతో మనపాలి దైవంబు బసవదేవుడు వచ్చి భాగ్యవశమున ఎరిగి మీలోపల నెవ్వరికైన పట్టము గట్ట సమ్మతమౌనె మీకు" అని యిట్లు హరిగురువు ఆడు మాటలకు

విని రాజతనయులు వేడుకపడుచు మరి సమ్మతించిరి మందకు పోవ సకల యాదవులంత సంతోషపడుచు ఇంపుతో కొలువు చాలించుకొని వేగ మరునాడు కాట భూమండలేంద్రుండు ఇన్ని వివరంబులు ఎరుకపడ జెప్పి మందల జూడ శ్రీమంతులై రాజు లందరు వ్రేపల్లె కరుగవలెననుచు కడకతో పయనంబు గమ్మని చెప్పి తెగువతో నా రాజు దేవియైనట్టి మర్ల వీరగంగ మగువ పాపనూక పసిడి యందలాల పణతులు గొలువ చెలువ మీరగ వచ్చి సిరిదేవి నగర తరుణులనిద్దరిని తగ నప్పగించి హర్షంబులాడుచు యాదవాధిపులు తమ నిజమంత్రులు ధరమీద గొలువ పుర మేలుబడి చేసి భూసురోత్తములు ముందు శుభవాక్యములు ముదమొప్ప చదువ

పెనగి భట్లును తమ బిరుదులు చదువ బలసి కొందరు బారుబారులు సేయ కలకల ధ్వనుల మూకలు చెలరేగ బిరుదులు చదుపుచు భీకరంబుగను గొప్పైన జగజంపు గొడుగునీడలను కడువేగ తప్పెట్లు కంచుకొమ్ములును ఈరీతి కొలువంగ వేగంబె కదిలిరి మరియు కాటమరాజు మరి చల్లభూపతి

ఘనుడు అచ్యుతమరాజు కరియావుల తరుముకొని వెనువెంట తరలి రాగాను
రాజు బలువైన మూకలు బలములు వచ్చి
బాలమున్మయ్య పోచయ్య భట్టావుల ఆవేళ యదువంశ భూపాలవరులు
రాజు మరి వేగ అందరిని మన్నించి వేగ
మొదలైన రాజులు మోదంబుతోను వారు పీరందరును వడి వేగ మంద
తేజీలు అందలాలు తేజమై మెరసి కడువేగ ఒకచోట కనుగొని నిలిచి
వల్లవులు తిరుమంయలు వారు పీరనక కూర్మితో నచ్చోట గొల్లెనె త్తించి
బహువిధంబుల పీర పరివార జనులు గొల్లెనమీద పసిడికుండ లె త్తించి
తెరగొప్ప యాదవులు తెరువై నయట్లు తివాసి జముఖాణాలు తెరగొప్ప పరచి
వెరగొంది భూజనులు వినుతి సేయంగ వేసిన తివాసీలమీద కూర్చుండి
లక్షణ మంత్రులు లక్షలు గొలువ పసులమందల జూచి ప్రబలిన భ క్తి
లక్ష భూపతులైన లక్ష్యంబుగాను జనవదేవుని పాదపద్మముల కొరగి
అక్షోహిణీశులై యాదవాధిపులు భూపతు లెల్లను భూరి విభవముల
దక్షులై గోకులదక్షులై మెరసి గొల్లెనలోపల కొలువు కూర్చుండి
మరి యేగ యెదురుగా మందకంపటీలు ఆ రాత్రి నిద్రించి అపుడు వేగైన
సొగసైన పన్నెల సురటీలు విసర సూర్యోదయంబునను సొంపుగా లేచి
తలచన్న విడితోపు తలసొతనాలు భానుబింబము జూచి బలము
వెండి కట్టమరిన విల్లంబులూను అందరును
ఖండించు చక్రాలు గండ్రగొడ్డండ్లు జలకంబులాడి-శుద్ధ-వస్త్రములు
చెక్కెములు పడిగల దేవేంద్రుని ధరియించి
కొలువున భూషణంబులు పెట్టిరి పుడమి
గ్రక్కున వడిగల గజ్జలు మ్రోవ నందరును
వల్లె తోళ్ళురవడి వంక రుమాళ్ళు గంధంబు కస్తూరి కలయంగ బూసిరి
విరజాజులుమ మేన పీరగంధాలు రాణింప యాదవ రాచకుమార్లు
మెలగిన వడిబట్టి మెడ విరిచివెచ్చ్యు భ క్తితో మ్రొక్కిరి బసవరాయనికి
గొధకొని వెండిగొలుసు జాగిలాలు

నుమ్మారు సాగిలి మ్రొక్కి-
వినుతించి
పశువుల కన్నిటికి భక్తితో మ్రొక్కి-
కొసరక నందరు గొల్లెనలోన
ఎలమితో కూర్చున్న ఎల్ల యాదవులు
బలములు నిరుగడల బారులు దీర
చూడవచ్చిన ప్రజలు చుట్టు
కొనియుండ
పసులమందలొ నిలచి బసవదేవరకు
చెయ్యెత్తి మ్రొక్కుచు చేరి హరి
గురువు
"శ్రీకంఠ: కరకంఠ: శివపార్వతీశ:
వారిజాసనవినుత: వాసవప్రణుత
చరణ: చంద్రకిరీట: జగమెల్లనెరుగ:
శ్రీకర: జయకర: శ్రీ బసవదేవ:
చేకొను నామనవి చిత్తాన నుంచు
మొదలనే పోలురాజు మనువై రగెలువ
నడిచేటి సమయమున నను బుజ్జగించి
అలసి తన సుతులను అన్నదమ్ములను
తగవెరుగ నందర నొక తావుకు చేర్చి
ఎలమి అరవయ్యేండ్ల కిటకు జనుదెంచి
మమ్ము గలువుమన్న మహిపాలకులను
తప్పకేగరు అన్నదమ్ముల సుతుల
ఓప్పుగా నందరను ఒక దరికి జేర్చి

ఇప్పుడు వారిలో నేనాని సురిబి
చెప్పిన పగిది నే చేయగా దలచి
కాటమరాజును కనక వశువులకు
మందల కెల్లను మరి రాజు చేయ
అందరకా మాట అరుషంబు గాక
రాజనందను లెల్ల రవ్వగా నన్ను
పోనాడ దొడగిన బొంకు గాకుండ
ఈ బాలరాజుల నిందరను గొని
నీ సన్నిధికి వస్తి నిజలింగమూర్తి:
వీరిలో నెవ్వరు యుద్ధంబులోన
పారేటి జలనిధులు పర్వతాలనక
దూరేటి పొదలనక దొడ్డ ముళ్ళనక
కరులనక పులులనక కారడవులనక
తిరిగి మీ వెనువెంట దేశదేశముల
ఎండనక వాననక వీర్చి తెచ్చితిని
జయము మీవల్లన జపతపం బెరిగి
దయయుంచి ఆకలి దప్పిక లెరిగి
పాలు నీరును వేరుపరచిన రీతి
నీవెరుగనిది లేదు నీలకంఠుండా:
వెరవుతో నొకరిని వీరిలోపలను
వరుస మీ చిత్తంబు వచ్చినవాని
ఒనర చేపట్టుమా ఓ బసవరాయ:
నానింద బాపుమా నాగభూషణుడ:"

## బసవన్న కొటమరాజును ఆవులరాజుగా ఎన్నిక చేయుట

ఆని వేడుకొనగను హరిగురువు వేగ కాటమరాజును కరుణతో జూచి
విని బసవరాయుడు వేగ కరుణించి చనపాద మాతని తలమీద నుంచి
పుడమిపై ఉప్పొంగి పురము గాచలచి నిలచున్న హరిగురువు నెరి నతని
కాలుదువ్వి ఉరిమినట్లు కణీలున శిరసు
రంకెవేసెను తాగట్టుకోగను ధరణీశు తలకు
ధరణిపై పాదంబు ధర గోరదువ్వి బాగొప్పగా నపుడు బసువపాదములు
అవనిపై పాదంబు అట్టిట్టు విడచి తగ లంకెగా జుట్టి త త్తరపడక
శివమూర్తి సురలోకము చిందు బాలరాజుల జూచి పలికె నొక మాట
బెండాయె "ఓ రాజసుతులార ! ఓ అయ్యలార!
చనుదెంచి జనులెల్ల సంభ్రమము పడగ పోరనాపలిరి సంపక్షపని నన్ను
బాలరాజుల నెల్ల పాలించి చూచి కంటిరా మీ మనసు కడమ గాకుండ
నలనన్ను గనుగొని నాగభూషణుడు వింటిరా నా మాట వినుబాలులార !
అతని గాంభీర్యము అరసి ధైర్యంబు మానుడికనైన మీ మనసులో కొదువ
ఆతని భుజబలము అతని సాహసము మీకు ఉండిన మీరు మరి యనకుండ
సూర్యకాంతి మోచమున సురలోక నేటికి కొచవలన్నిటి వెళ్ళనాడి
ఏంది కల కొచవలెల్లను కడతీర్చుకొనుడు
బసుమెవు డారని బలిమికి మెచ్చి పోరు మీలో లేక పులియైన యట్లు
మందల నడిపించి మర్యాదచేసెను చనుధలో నానంద వాసియుండియును"
మందవైరుల ద్రుంచి మద మణగించి అనుచు తెలియగనాడె హరిగురువు
కాచుకోగలవాడు గణమున నెల్ల అపుడు
ఇచ్చగా భువిమేప ఏదె లగుచనుచు చల్ల పిన్నమనేడు చతురుడై పలికె:
పాటించి చాటింపు మొప్పుచనుచు

# కొటమరాజు శ్రీకృష్ణుని తమకముపై కూర్చుండదగునని పిన్నమ నేడు సూచించుట

"బసవదేవుడు మనకు ప్రత్యక్షవేల్పు
తోడాయె మనకు భక్తుండు శివమూర్తి
మొదటనే శ్రీవిష్ణుమూర్తివి నీవు
తెలియరానివి మీకు తెలుసు ముగ్గురికి
తెలియును మీకన్ని తెలియవు మాకు
మాకు పతి తెలియదు మరియొకటి గలదు
కోపగించక పల్లికొండ గొబ్బున వినుమ
మనయింట గలదిపుడు మంచి తమకంబు
అది తొల్లి కృష్ణుండు అవనికి దెచ్చె
అతడొక్కడేగాని ఆ తమకమెక్క
ఎలమి నించెవ్వరు ఎక్కనది లేదు.
వినుడు కాటమరాజు విష్వంశవాడు
అని చెప్పితివి గాన అయిన నాతనికి
సొరిది తమకమెక్క చోద్యంబు గాదు
తమకముపైన నందరు జూడగాను
ఇచ్చట కాటమరాజు నెక్కించితేను
ప్రచరించు నాతడే ప్రభువని మాకు
పెద్దల మందరము పిన్నవాడనక
హద్దుగా నెలమితో నందరము మ్రొక్క
కొలచి యాతని మాటకొలది దిరిగెదము"
అనుచు నీరీతి పిన్నమనేడు పలుక
విని యాదవేంద్రులు విని సకలజనులు
సంతోషచిత్తులై సకల యాదవులు:
"ఇంత ముందరియెత్తు ఎఱిగినయట్టి
పందుముల యా రఘుపతి పల్లికొండ
ఇది యెంతపని తమక మెక్కించ గలడు
బలువైన వాడతడు పల్లికొండనగా"
అప్పుడు యాదవులు ఆ బాలరాజు
అందరు తెప్పించు మనిరి తమకంబు
పల్లికొండప్పుడు బలవంతులైన
సమరవిక్రముల గోసంగుల బిలచి
చెలువైన బోడావుల చెన్నయ్యను బిలచి :
"పయనమై నీవు మన పట్నానికరిగి
ఇచ్చట బుట్టిన ఇన్ని వివరములు
హెచ్చుగా సిరిదేవి కిన్నియు జెప్పి
తమకంబు గొనిరమ్ము తడవుచేయకను
పొ"మ్మని యంపిన బోడావుల దెన్ను

మూడువేల గోసంగులు ముదమొప్ప
నంత
కూడుకొని తనవెంట కొలచి రాగాను
ఆపొద్దు పట్నాని కరిగె చెన్నుండు
ఇన్ని మాటలు సిరిదేవి కెరిగించి
యపుడు
తా దిరిగి వెళ్ళెదను తమక మిమ్మనెను
దయచేయుమన్నను తరుణి సిరిదేవి
ఘనవీర తమకంబు కడువేగ దెచ్చి
గవిసెనలు విప్పించి కడు వేగమునను
పులికాపు చేయించి పూల బూజించి
దివ్యతరముగ ధూపదీపాల నిచ్చి
నైవేద్యములు బెట్టి నగరెల్ల నంపి
బాజా భజింత్రీలు బలుపడి మ్రోవ
గుబ్బటిల్లగ గొప్ప కుంభాలు పోసి
కోర్కెతో దామెర గొర్ల గోయించి
బలిజల్లి తమకంబు బంపియెక్కించి
సరవి పట్టుగొసెనలు పరగ
మూయించి
సిరిదేవి బోడావుల చెన్నుతో ననియె
"అరుషంబుతో తమక మప్పగించినను
ప్రాణభయంబుగా బండి యిరుగడల
రాణింపుగా నడిచి రాజుసన్నిధికి
చోరులకు తెలియగ చూడరాకుండ
వైరుల కనువైన వైపు గాకుండ
కనుకలిగి మార్గమున కదలి
పొ"మ్మనెను
గొనకొని తమకంబు గొబ్బున దెచ్చి
మరివేగ యాదవుల ముందర నిలిపె.
నిలిపిన యాదవులు నేర్పుతో పొగడి
గురుతైన యాదవ కులమువారెల్ల
ఉరవడి బండిపై నున్న తమకంబు
సరగున గవిసెనలు చయ్యన దీసి
ధరమీద కుదురుగా తమకంబు దించి
కూటమరాజుతో ప్రక్కున ననిరి:

## తమకము చరిత్ర

"మేటి యీ తమకంబు మించి
సురరాజు
పీటనుండగ తొల్లి వెలయ కృష్ణుండు
పారుజాతము సత్యభామ కెమ్మనెను.
వారిజనాభుడా వనితపై ప్రేమ
గలవాడు గనుక స్వర్గము చూరబట్టి
చలపట్టి దేవతా సార్వభౌముండు
పాకారి నోడించి పారుజాతకము

చేకొన వినతుడై చేరి సురరాజు
ఆదివేల్పు కృష్ణుడని సురలు తాను
పాదంబులకు మ్రొక్కి పరగ నీగద్దె
నూడిదగా నిచ్చె సురరాజు మొదలు
వాడించి ఈ గద్దె వసుదేవసుతుడు
ద్వాపరయుగమందు తా నెక్కినాడు
హేరాళముగ కృష్ణ డెక్కిన వెనుక
దీని భుజయంత్రము దేవరవలెను
ఎన్నడైన మరి మెవ్వరెక్కినది లేదు
ఎక్క నెవ్వరితరము ఇది నీకుదక్క
ఎక్కుమా శ్రీకృష్ణ డెక్కినరీతి
పాడియు పంతంబు పరాక్రమంబు
ఈడేరె మరి యేల ఎక్కు తమకంబు
తమక మెక్కిన ముహూర్తంబు తా
నిలుచు
తాతతండ్రుల పగలు తగ దీర్చగలవు
వైరుల తెగటార్చి వరద పుచ్చెదవు
పెంపుతో నీకీర్తి పృథివివై వెలయు''
అని యాదవోత్తములు ఆత్మవర్గంబు
అన పల్లికొండ నలనన్నకు చెప్పి
సరగున తమకంబు సజ్జు చేయించి
పరువడి తమకంబు పరపు గావించి
మునుకొని ముత్యాల ముగ్గులమరించి
నవరత్న ఖచితమైనట్టి తమకంబు
సవరించి తెచ్చి యా సమరుపై నిలిపి
హరిగురువు రాజుతో అపుడిట్లగనియె

''వినవయ్యా తమకంబు ఇది
మూర్ఖబలము
ఎడసేయక తమక మెక్కు''మని
పలికె
తడబడక కాటవసుధాధిపు డపుడు
గౌతమీ నదిలోన ఘనతీర్థమాడి
ఎసగ శుద్ధవస్త్రము లేర్పడగట్టి
ఒడలెల్ల భూషణము లొనర ధరియించి
చెలువుగ మేనున శ్రీగంధ మలది
తలదిరుగ పువ్వుల దండలు గట్టి
వరుసగా భూసురచరుల పూజించి
భూది దశదానములు సొరిది నిప్పించి
గురుతెరిగి పదివేల గోవులిప్పించి
వనితలకు భూసురులకు వారువీరనక
కనక వసంతంబుగను పంచిపెట్టి
ఫణిభూషణుండైన బసవదేవరను
ప్రణుతించి మరి చాల భక్తితో మ్రొక్కి
బంధువులు బ్రాహ్మలకు భక్తితో
మ్రొక్కి
సరగ హరిగురువునకు సాష్టాంగ
మ్రొక్కి
నయమున ప్రేమతో నందరకు
మ్రొక్కి
ఆవేళ నలనన్న అపుడిట్లగనియెః
'ప్రియమున మీకంటె పిన్నవాడను నేను
వయసున గుణమున వడిగలతనమున

బిగువుగా నాకన్న పెద్దలు మీరు
తగవుగా మీరెక్క- దగును తమకంబు
మిమ్ము గాదని తమక మెక్కంగరాదు
సమ్మతమా మీకు సత్యముగాను'
అన విని యందరా నలనన్నమాట
ఘనుడు పిన్నమనేడు కరియావులరాజు
అమితమరాజు మొదలైన ఆ బాల
రాజులు
భూతలంబున జనులు పొగడ
నిట్లనిరి:
"విను కాట భూపాల వీరప్రతాప
పెనుగాడ మాకు మీకు భేదంబు లేదు
పరువడి మా మనసు పట్ట నాడితివి
వరుస మాకును నీకు భేదంబు లేదు"
భూమాడి పొలినేడు బుద్ధిమంతుండు
గురుతుగా నాతని గొనియాడి తెచ్చి
సరది కాటమరాజు సమ్ముఖాన నిలిపి
హరిగురువు రాజుతో అపు డిట్లగనియె:
'ఎరుగుదువు సకలంబు ఎరుగుదువు
నీవు
ఘనుడ నీవెరుగని ఘనబుద్ధి లేదు
వినుమ నీకొక మాట విన్నవించెదను
జననాథునికి బుద్ధి చాల గలిగినను
ఒనరంగ నీకు మంత్రి ఒకడుండవలెను
చేరి రాజును మంద చనుదెంచిన వెనుక
ఈ రెండు మనసులు మళ్లించేటందుకు
పోలినేడనువాడు బుద్ధిమంతుండు
పనివడి ఇతని చేపట్టుకొని వ్రేలు'
అని అతని జూపిన ఆ కాటమరాజు
చూచిన యప్పుడా చూపుపై బారి
అచ్చోట కనుదృష్టి కానంగ లేక
కాము డీశ్వరదృష్టి కడతేరినట్లు
భూమడి పొలినేడు పొలిసె నా క్షణమె
అందుకు వెరగంది అలికి జనులెల్ల
సంతోష పడుచును సకల యాదవులు
అతని కార్యము లన్నియు దీర్చి
అధిక వివరముచేత హరిగురువు కనిరి:
'ఇక మంత్రితనమున కెవరు గలిగేరు?
ఇక నేను అడిగినను ఎట్లు నిల్చెదరు?
అనవిని పల్లికొండ అపుడిట్లగనియె:
'కనకధన మది అనగ కనక చింతించె
వినుడాతనికి మంత్రి వెదకేరు మీరు
ఘనుడొకడు ముంగల గలుగనున్నాడు
అతడితని దృష్టికి ఆగగలవాడు
ఇతరులు నిలువరు ఇతని ముందరను'
అని పల్లికొండ ఇట్లు పలికె నావేళ
వినిపించె నంత ఈ విధమున నపుడు
విని సకల యాదవులు వివరంబు
నొంది
ఒనర యాదవులంత ఒక్కటై యుండిరి

చేకొన వినతుడై చేరి సురరాజు
ఆదివేల్పు కృష్ణుడని సురలు తాను
పాదంబులకు మ్రొక్కి పరగ సీగద్దె
సూడిదగా నిచ్చె సురరాజు మొదలు
వాడించి ఈ గద్దె వసుదేవసుతుడు
ద్వాపరయుగమందు తా నెక్కినాడు
హేరాళముగ కృష్ణు డెక్కిన వెనుక
దీని భుజయంత్రము దేవరవలెను
ఎన్నడైన మరి మెవ్వరెక్కినది లేదు
ఎక్కి నెవ్వరితరము ఇది నీకుదక్క
ఎక్కుమా శ్రీకృష్ణు డెక్కినరీతి
పాడియు పంతంబు పరాక్రమంబు
ఈడేరె మరి యేల ఎక్కు తమకంబు
తమక మెక్కిన ముహూర్తంబు తా
నిలుచు
తాతతండ్రుల పగలు తగ దీర్చగలవు
వైరుల తెగటార్చి వరద పుచ్చెదవు
పెంపుతో నీకీర్తి పృథివివై వెలయు''
అని యాదవోత్తములు ఆత్మవర్గంబు
అన పల్లికొండ నలనన్నకు చెప్పి
సరగున తమకంబు సజ్జు చేయించి
పరువడి తమకంబు పరపు గావించి
మునుకొని ముత్యాల ముగ్గులమరించి
నవరత్న ఖచితమైనట్టి తమకంబు
సవరించి తెచ్చి యా సదురుపై నిలిపి
హరిగురువు రాజుతో అపుడిట్లగనియె

''వినవయ్యా తమకంబు ఇది
మూర్తబలము
ఎడసేయక తమక మెక్కు''మని
పలికె
తడబడక కాట వసుధాధిపు డపుడు
గౌతమీ నదిలోన ఘనతీర్థమాడి
ఎసగ శుద్ధవస్త్రము లేర్పడగట్టి
ఒడలెల్ల భూషణము లొనర ధరియించి
చెలువుగ మేనున శ్రీగంధ మలది
తలదిరుగ పువ్వుల దండలు గట్టి
వరుసగా భూసురచరుల పూజించి
భూది దశదానములు సౌరిది నిప్పించి
గురుతెరిగి పదివేల గోవులిప్పించి
వనితలకు భూసురులకు వారువీరనక
కనక వసంతంబుగను పంచిపెట్టి
ఫణిభూషణుండైన బసవదేవరను
ప్రణుతించి మరి చాల భక్తితో మ్రొక్కి
బంధువులు బ్రాహ్మలకు భక్తితో
మ్రొక్కి
సరగ హరిగురువునకు సాష్టాంగ
మ్రొక్కి
నయమున ప్రేమతో నందరకు
మ్రొక్కి
ఆవేళ నలనన్న అపుడిట్లగనియెః
'ప్రియమున మీకంటె పిన్నవాడను నేను
వయసున గుణమున వడిగలతనమున

# కరియావుల రాజు కథ

## -; కృత్యాది :-

శ్రీసతీ రమణాయ: ప్రణతపారిజాత: ధీరుడైన సరువధీమణి సవుమిత్ర
కేశవనాథునికి ఎంమితో ప్రొక్కి- ఆరూఢి పినయెల్లన అతి (ముదంబు)
వారిజగర్భునికి వందనము చేసి నను
శారదను గొనియాడి శంభుని దలచి కరియావులరాజును ఘనతతో దలచి
నరిమురి గణపతిని నయమొప్ప దలచి రంగుగ కరియావులరాజు చరిత్ర
గరిమతో ఎలమంచి గంగకు ప్రొక్కి- సంగతిగ చెప్పెను శ్రవణానందముగాను
కొమనాల గోత్రుండు గుణవిశాలుండు కలియుగ భేతాళుడు, కన్నమాధీరుడు
కొమరొప్ప యాదవ కుల భూషణుండు రంపాల కేశవుడు రణశూరులు
..... ముగ్గురు
అతనికి కులకాంతయగు చెన్నమాంబ ఏకాంగి జగడము ఎదిరించి చేసిన
అంగన చెన్నమాంబకు వరసుతుండైన ఆ కథ వృత్తాంతము ఆది యెట్టిదనిన

## ఓరుగంటి బాచయ్య యాదవుల యలమంచిని దర్శించుట

వున్నతంబైనట్టి వుర్లకొండ యలమంచి బాచయ్య యనువాడు బహు అశ్వగాడు
ఎన్నికతో అయితమరాజు వేదాద్రి నరసింహుల వేడుకతో
ఏలుచుండగను సేవించి
వోరుగల్లు ఏలేటి వీరప్రతాపుడు మరల వోరుగంటికి మరి సాగిపోత

పరగంగ యలమంచి పట్టణము చూచి
తటాకములు మంచి తరుచైన మేడలు
చూచి
గోపురములు ఆటకూటములు చూచి
కొల్లారు మిద్దెలు కొలువుకూటములు
చూచి
చల్లని చిత్తరువు చవికెలు చూచి
వింతగా శృంగారపు వీథులు చూచి
బహు బంతికూటములు భద్రశాలలు
చూచి
సొంపైన సూర్యసోమ వీథులు చూచి
సున్నపు మేడలు చుట్టుకొల్లాలు
ఘనమైన సాధనగరిడీలు చూచి
కరియావులరాజు గరిడీకి కంఠీరవము
సింహపడిగె
అయితమరాజు గరిడీకి హనుమంతుని
పడిగె
భట్టావుల వల్లభన్న భేతాళుని గరిడీకి

చల్లవారి గరిడీకి చంద్రకావిపడిగె
కొమనాలవారి గరిడీకి కీర్తి మొఖముల
పడిగె
మర్లవారి గరిడీకి పడిగె మువ్వన్నెడాలు
తక్కిన గరిడీలకెల్ల తెల్ల పతాకాలు
పెక్కెంపు పడిగెలు దేవేంద్రుని
కొలువున
అలుగుల బడబాగ్ని ఆబోతులము...
సింహాల మునిమంద చెల్లించుకొనుచు
వారిస్తేను పోనివ్వరు వరుస మన్నీలు
భుజభుజము వారిస్తేను బుక్కాయి
రాలును
కత్తికత్తి వారిస్తేను వుక్కుపొడి రాలు
అటువంటి అసహాయ శూరుల చూచి
బాచన ఏమని పలికె నావేళ :
బిరుదు పడిగెలతోను పెంపుమీరియున్న
ఆరీతి నున్నట్టి అన్నిదినుసు బిరుదులును
వారలపంక చూచి బాచన్న పలికె

## బాచయ్య యాదవవీరులకు ఓరుగంటి ముగ్గురు మాష్టిల వృత్తాంతము చెప్పుట

"ఈరీతి బిరుదులు యాదవులకు
చెల్లును
ఖీరికి లేదన నొకటి విశ్వాస గలద :
కలరు వోరుగంటిలో కర్కోటకులు
ముగ్గురు
మాష్టిలు ముగ్గురు మదోన్మత్తులై
వున్నారు

కలియుగ భేతాళుడు, కన్నమాధీరుడు
రంపాల కేశవుడు రణశూరులు
ముగ్గురు
కుంభిణిమీద సాధనకాండ్లకు గుండెలో
దిగులనగ
గజబిరుదు వేలాడ కట్టించినారు
బండిబొమ్మలంతేసి పరుజులు చేయించి
గానుగ గరిమెంత కత్తారికోల
నారికేడంపు కాయలంతేసి నలభై యారు
మువ్వలు
ఆ కత్తారికోలకు అమర గట్టించినారు
పట్టుతాళ్ల గట్టినారు బాగుమీరి
యున్నారు
తోలు మోకులతోను తూగ
వేయించినారు
మంచి మన్నీలకెల్ల వురవని పిడుగుల
మనుచు
కక్కసంబున వేలాడ కట్టించినారు
మనుజేశు జీవునకు వీర్లకు మరణంబు
లేదు
జన్మించురు నొక కొత్త జన్మాంతరము
తాల్లి
ఘనుడు చాణూరుండు కలియుగ
భేతాళుండు
కలియుగ భేతాళుండు కన్నమాధీరుడు
రంపాల కేశవుడు రణశూరులు ముగ్గురు
బలరాముడై నట్టి భట్టావుల వల్లభన్న
కమలనాభుడై నట్టి కరియావులరాజు
ఘనుడు చాణూరుండు కలియుగ
భేతాళుడు
కరియావులచేత మడియ కట్టడి గలదు
రణధీరుడై నట్టి రంపాల కేశవుడు
వల్లభన్నచేత వసుధపై వొరుగును
మరియు కరియావుల రాజుచే
కన్నమాధీరుని మరణంబు అగును
ఇపుడు నీవడిగిన ఈ మూర్తఫలము
జయమవును మన కార్యము జనులెల్ల
ఎరుగ"
ఆనిన అయితమరాజు అతిసంతసిల్లి
రాజులు పల్లికొండకు రయమున
మ్రొక్కిరి
ఫణిరాజ శయనుండు పల్లికొండ
రఘుపతి
"తీర్థము స్వార్థము తెరగొప్ప మనకు
శంభుని సేవింప సంతోష" మనిరి
"మాష్టిల చూచేంత మనసు యున్నాది
అనివేగమున అందరము మనము
తీర్థయాత్ర మనము తెరగొప్ప
పోవలెను
పోయి వారిని చూడవలెను పుండరీ
కాక్ష
అని విన్నపము చేసి ఆ మధునాడు

పయనమై వోరుగంటికి పట్నంబు చూడ
అపుడు సవుబంతి అన్నము భోంచేసి
కర్పూర విడియములు కడు వేడ్క- నంది
పట్టుధట్టీలు వేసి బాగుగా గట్టిరి
పన్నీరు గంధము పైనిండ అలదిరి
హస్త కడియాలును అమరిన చవుకట్లు
వేళ్ళ వుంగరాలు వేడ్క- ధరియించి
తాయితులు మెడనూళ్ళు తగు మంచి తములు
తుమ్మెద గొలుసులు తోరంపు ముళ్లు
చాయగల బంగారు సందిటి కడియాలు
పచ్చల వడ్డాణము పరగ ధరియించి
అన్నలు దమ్ములు ఆత్మవర్గము తాము
బాచలు మరుదులు బంధువర్గము తాము
పల్లికొండ రఘుపతి బంధువర్గంబు
ఆరీతి భూషణాలు పరగ ధరియించిరి
ఆరూఢి కదిలిరి అయితన్న కడకు
అడపవారి యల్లారి ఆకుచుట్టీయగా
సాహస ఘనులంత చాలుగా నిలచిరి
అప్పు డైతమరాజు అందరిని జూచి
మనసున వుప్పొంగి మరియు నిట్లనియె
మావకూళ్ళ మల్లరౌతును మరివేగ పిలిపించె

## యాదవవీరులు ఓరుగంటి శంభుని తిరుణాలకు బయలుదేరుట

''మనము వోరుగంటికి పోవలె మంచి మంచి అశ్వాలు
పట్టన కట్టించు''మని పలికె నా రాజు
మావకూళ్ళ మల్లరవుతు మరి వేగ మొనను
కరములు ముకుళించు గ్రక్కున బలికె
''ఓ రాజనంధనా! నీక విన్నపంబు వోరుగంటి పట్నమంటే వో రాజ వినుమ
ఎటువంటి తేజీల వీరుపరుచవలెను?'.
అని విన్నవించిన అయితమరాజు
'వినర మావకూళ్ళ మల్లు! వాటి వివరంబు చెప్పేను!

వేదావర్తము లేకున్న, వెన్నున సుడి
లేకుండ
శోకావర్తము గాకుండ, గళావర్తము
గాకుండ
పిండావర్తము గాకుండ, మస్తక
హీనము గాకుండ
వినదంతి గాకుండ, విషదంతి గాకుండ
తెగుబొల్లి గాకుండ, తీసికట్టు గాకుండ
అసునుకుట్టు గాకుండ, కూటావర్తము
గాకుండ
చినదంతి గాకుండ, ధనపల్ల గాకుండ
పింగళి గాకుండ, హీరాళి గాకుండ
శూలకుట్టు గాకుండ, సుంగిడి గాకుండ
పట్టెడసుడి లేకుండ, చొడ్డునను సుడి
లేకుండ
అధికదంతి కాకుండ, వర్జితముఖము
గాకుండ
కొంకిన సుడి లేకుండ, కొరలు
లేకుండ
బూడిద ముక్కు గాకుండ, బుర
ముక్కు గాకుండ
బాషికమునుడి లేకుండ, నెత్తిన సుడి
లేకుండ
కంఠాభరణము దేవమణిగల అశ్వాల
పల్లన గట్టించు ఘనవేగిరమున
శౌర్యముగల అశ్వాల చెప్పేను తెండి

ఇంద్రనీలము తెండి, హిమగిరిని తెండి
కుంభిసింహమును తెండి, కుంభిణి తెండి
చోడాణి పంపిన జోగిని తెండి
భేతాళు డంపిన బెబ్బులి తెండి
తేజీల కన్నిటికి తెరగొప్ప మరియు
జల్లులు చవుకట్లు చాల శృంగారించు''
మనెను
అశ్వాల పల్లన గట్టించు మనెను
అయితమరాజు ఆడిన మాటలకు
రయమున అతడు
తేజీల కన్నింటికి వైనవైనాన
వాగి వన్నెతాళు వన్నె చవుకట్లు
బాగైన కంఠాన బన్నసరములును
పిగిలి తలాటములు బిరుదైన జల్లులు
మేలిమి బంగారు మెరుగు తాయితులు
బాలార్క బింబమైన పషిణి నేవళములు
పాలశంఖుల పేర్లు పసుపు
రుమాలులును
ఎక్కువైన బిరుదులు ఎడమకాలందె
పసుపు పావడలు బాగైన హుమ్మాయి
పిట్టలు
వూరపిడుగులు వుక్కుజిరాలు
తలను బొమిడికెములు తగనొప్ప
ధరియించి
పుత్తమరాజు ఎక్కేటి పువ్వుల నీలనికిని
కళ్ళాలు పట్టెము కంచుపక్కెరయు

ముత్యాల మొఖమరుసు మూడు మొఖముల అందె
గొప్పైన జల్లులు గొలుసులు ఇరుపంక
అయితమరాజు ఎక్కేటి అపరూప రాయునికి
పైడిది పల్లము పచ్చలది వాగె
రావిరేకలు మంచి రత్నాల భాషికము
ఘనమైన బాలసిరి జల్లులు
ఆరు మొఖముల ఆ...ధి హనుమంత కాళ
రంగైన మంచి రావిరేఖలును
వరశక్తి భట్టావుల వల్లభన్న తేజీకి
మెరుగైన నీలాలు మేలువాగె త్రాళ్ళు
పషిణిది పల్లము పచ్చలది వాగె
అల్లుదాడెన్న అశ్వానికి అమరిన పులితోలు
పల్లము సిరివాగె పషిణి తలాటములు
కరియావుల రాజు ఎక్కేటి గండగత్తెర తేజీకి
కక్కుల కళ్లెము కంచు పక్కెరయు
బిరుదైన జల్లులు పిగిలి కుంచెలును
తక్కిన గుర్రాలకెల్ల తగిన జంజోక
పక్కెర తేజీలకెల్ల పల్లాలు గట్టి
మావకూళ్ల మల్లరవుతు మరివేగ వచ్చి
వేవేగ రాజుకు విన్నపము చేసె:

"అయ్యా! మీరు చెప్పిన ఆనతి విని పోయి
అశ్వాల నన్నిటి ఆయత్తపరచి
వొస్తి"నని రాజుకు విన్నపము చేసె
అనిన సంతోషించి అయితమరాజు
ఆ రవుతుకు బహుమానము అతివేగ నిప్పించి
అయితమరాజు పాలకి అమరంగ నెక్కెను.
చనువరు లైనవారు సరసను కదిలిరి
వుత్తమాశ్వాల కొందరు వొనరగ నెక్కిరి
భైరవుడనే తేజీని భట్టావుల రాజు ఎక్కెను
గండగత్తెరనే అశ్వాన్ని కరియావుల రాజు ఎక్కెను
గోడిగ నెక్కెను గోవిందు జగ్గన
సారంగు నెక్కెను చట్టమారయ్య
మించిన అశ్వాలమీద తెగనురికిన
పంచకల్యాణిని ఎక్కెను పయ్యావుల కోనేరు
చిలుకవన్నె తేజీని సింహంపు నడువు
పుల్లావుల వెంగళు బోరున ఎక్కెను
కడుమంచి అశ్వాల కంపటిలు ఎక్కిరి

అయితమరాజు పుత్తమరాజు ఎక్కేటి
అవి రెండు తేజీలు
పల్లకీల ముందర పడివాగె నడువ
నాచకూళ్ల నాయుడు నేతివారి
ముద్దయ్యను
ముమయ్యను పోచయ్యను ముదమొప్ప
పిలచి
''యాదవ బలముతో యలమంచి
పట్నమున
జతనమై వుండు''మని సమ్మతిగ
జెప్పి
వుంచి, సన్నాహముతో వున్నతము
మెరసి
మించిన పడిగెలు మీనుబెక్కేచులు
వన్నెగల నేజాలు చిన్ని సురియలును
చేకత్తి మొనలు చిక్కుకఠార్లు
పంది వాట్లు చాల బల్లేలు ఈటెలు
వంకక తోలు ఫిరంగులు వడియ
చక్రములు
బిన్ని సురకత్తులు బిరుసు చక్రములు'
బంగారు చాయల బాకు జంజాళములు
అమ్ములు తరకసాలు హంసల పంజులు
మమ్మరముగ కదిలెను మూకల బారు
పట్టుగల ఆయుధాలు పడిగెల గొరకులు
గండ్రగొడ్డండ్లు గచ్చుటరిగెలును
మేల్రైన సింగిళ్ల మెరుగుటమ్ములును

బాధాకత్తులు మంచి భద్రాయుధాలు
దండెత్తె అయితన్న ధర కక్కటిల్ల
వల్లవులు తిరిమందులు వరుసతో
కదిలిరి
వారికంటె ముందు వస్తువభూషణాలు
పేరుసాగి కదిలెను పెట్టెల సొమ్ములు
పెరికెల బియ్యాలు పెద రాగి
శరవలును
కావళ్లతో చమురు కాయకూరలును
కోకల దిండ్లును గుగ్గిలపు పెరికెలును
కోలకఠార్లు బోనకావళ్లు
కొం...తమ్ములు గుమ్మతి గుడార్లు
పాలకాయి గుడార్లు పట్టుగొడుగులును
కంచు దివిటీలు గచ్చుటరిగెలును
పషిణి జలతారు పట్టుతివాసీలు కదిలె
పసగల మంచి పండుటేకుల గుజ్జండ్లు
మంచి గంధము పన్నీరు విభూతి
గాజుగిన్నెల నిండ అగరు జవ్వాజి
కురువేరు ధవళము కుంకుమపువ్వు
పరిమెళము మంచి బాగుగా నడువ
నరగలు రుంజలు నపిరీలు గిడిగిళ్లు
వీరణాలు డోలులు విరివి కైవళ్లు
బలువడి క్రమోయంగ భట్లు పొగడంగ
కదిలిరి యాదవ పతులు కడు
వేడ్కతోను

## యాదవవీరులకు శుభశకునము లగుట

గ్రక్కున వారు కదిలి రాంగాను
చుక్కల రాజుమీద ఖుతమాయె
నపుడు
అందుకై తమరాజు అడిగె పల్లికొండను
పందుముల వోబావ పల్లికొండ
రఘుపతి
బలువైన వాయిద్యములు బంచులు
తాము
శుభమూర్తంబు కదలంగ ఖుతమాయె
నేమి
అడిగిన పల్లికొండ అష్టదిక్కులు
చూచి
జననాథునికి ఏమి తెలిపి చెప్పెను ?
చంద్రునిమీది శకునము సంతోషము
మనకు
అని మహా లెస్సాయె యని అటు
తర్లిపోగ
ఏడమనుండి కుడికి ఎగబార ధ్వజము
ఏగురు బ్రాహ్మలు ఎదురుగా వచ్చిరి
నల్లపశువులు రెండు నయమొప్ప దీర్చి
తెల్లంగ బూసిన తంగేటి వాలె
పాలమోపుగ దీర్చి పచ్చని మాణిక్యము
గరుడుండు వలపట గ్రక్కున ఏతెంచె

"ఈ శకునపంతంబు ఎటువలె
నుండునో
భాసురంబుగ చెప్పవే బావరోనీవు ?"
"బాలరాజు అయితన్న ప్రతాపుండు
మనకు
చాల మంచితన మవును జననాథ !
మనకు,,
అని వేడ్క తానొంది అటు కదిలిపోగా
చెలగి సివంగులు రెండు సాహస
మెరసి
గ్రక్కున ఆ లేటి కడుపులపై నెగసి
వుక్కళించి వొచ్చి వొక మూటి బట్టె
సివంగుల వంక జూచి అయితన్న
పలికె
"ఈ శకునపంతము బావ ! ఎటువలె
నుండును ?,,
"ధరణి ఈ శకునము తగ నొప్ప
వినుమ
ఆ లేళ్ల సివంగులు హతము చేయుటకు
కరిచూవుల రాజు ఘనుడు వల్లభన్న
సరగున మాష్టీల చంపనున్నారు.,,
అప్పుడు శకునమని తర్లిపోగాను
ఆ శకునము చూచి అటు తర్లిపోగాను

అపుడు వొక శకునము ఆయె నచ్చోట
ఘటముగా రెండు గండు తుమ్మెదలు
కొదమతుమ్మెద వెగసి గొఱ్ఱున
వొరసి
వాటమున ఈశె వ్రజమున వ్రాలె
వ్రాలిన విధము రఘుపతితో చెప్పెను:
''పూసిన వనములు పొంగుచుండంగ
తేనెలు గ్రోలేటి తేటి తానచ్చి
ఆయుధాన నిలిచె అది యేమొ బావ''?
అడిగెను పల్లికొండ అవుడిట్లనియె:
''జననాథ : తుమ్మెదశకున మడిగితిని
తేటుల శకునము తెలివిగా నీకు
వైనముగ జెప్పేను వల్లవుల రాజ :
ప్రతాపరుద్రుండు భూపాలుండు మెచ్చి
పిరి సాహసంబు పిరి సత్యంబు
చూతాము అని వారు చోద్యంబుగాను
ఘనమై వుక్కుటలుగుల గద్దె పన్నించి
గొనకొని గద్దెపై కూర్చుండు మనిన
ముక్కంటి ఈశ్వరుని మూర్తి
కటాక్షమున
వుక్కుటలుగుల గద్దెపైన ఎక్కుమా
మరిది :
పువ్వుల పానుపవును భూపాలకుండ :,,
అనిన సంతోషించి అటు తర్లిపోగా
నక్క ఎదురుగ వచ్చి సయము
తోడ్తను

"నిక్కిమన అశ్వాల వంక చూచిన
నేర్పు వినుబావ :
అంబుజనాభుని కృపను ఆది
నారాయణమూర్తి :
తప్పక నాతోను తగ విన్నవించు"
అనిన పల్లికొండ అమితమ
రాజుతోను
కనుగొని యప్పుడు క్రమమెల్ల
చెప్పెను;
''నరనాథ : ఎదురుగా నక్క
యేతెంచినందుకు
సరుగున నిక్కి చూచినందుకు
అలుగుల గద్దెపై నీవు అటువలె
వుండగాను
ప్రతాపరుద్రుండు భూపాలుండు మెచ్చి
అఖిల రవుతులకెల్ల అలవిగానట్టి
ఆ కంచర్లవారి అశ్వాలలోను
మంచైన వంటరి మావు దాటించి
కల్లరి అశ్వము కలిగేను నాడు
అశ్వము రూపు ఎటువంటి దంచేను
వొక చెవులో నలుపు వొక చెవులో
తెలుపు
మొకబొల్లి ఎకబొల్లి మూతి నలుపైన
కుడిచెక్కిట మంచి కుంచెత్తు వలెను
అటువంటి అశ్వము ఆ పురికోను
అసహాయ శూరులకు అలిని గాకున్న

వోరుగంటి ప్రతాపరుద్రునికి వయ్యన
ఇచ్చిని
సరువ ప్రతాపరుద్రునికి స్వాధీనము
గాలేదు
ప్రతాపుడు అశ్వాన్ని పొగాన కట్టించి
పైన గోలెముతోను పాలు బోయించి
ఇనుప రాగోలల ఇత్తురు మేత
ముంగలవస్తే కరుచు వెనకవస్తే తన్ను
పైన చెయ్ వెయ్యనివ్వదు పల్లన
కట్టనివ్వదు
చారనివ్వదు వాగెలో చెయ్
వెయ్యనివ్వదు
అటువంటి అశ్వము ఎవ్వరికి
అలవిగాకున్న
మెచ్చేను ప్రతాపుండు ఇచ్చేను మనకు
పుత్తమరాజపుడు పువ్వుల నీలాన్ని
స్వాధీనంబు చేసేను జననాథ! వినుము
అపుడు సంతోషించి అరుషంబు నొంచి
ఘనమైన వేడుకతో కదిలి పోగాను
బలువైన బిందెలు పాలకావళ్లు
బాగుగా ఎదురాయె బాలరాజులకు
పాలకావళ్లు వంక పారంగ జూచి
"పంకజనాభుండ! పల్లికొండ రఘుపతి!
ఎదురుగా పాలకావళ్లు ఏతెంచినందుకు
ఈ శకునపంతాన ఏమి మేలు గలుగు?
రాస్యమున జెప్పవే రఘుపతి నీవు?"
తన మనసు తెలిసి తగ నానతిచ్చె

"అమిత విక్రమశాలి! అయితన్న!
వినుమ
ప్రతాపరుద్రుండు భూపాలు మెచ్చి
బంగారు పల్లకీ ప్రజల కొందరిని
ముంగామురాలు ముదమొప్ప నిచ్చు
వారిని తోడ్కొని వైశంబె మన పురికి
ఈరీతి వొచ్చేము యదుకులాధీశ!"
అని యిట్లు యాడేడ ఆ శకునపంతంబు
తెలివిగా వానిని తెలుపుచు రాగ
వరుసతో పంచమా వాద్యములతోడ
కదిలి పరివారము తమకూడ
వేడుకతోను
కదిలిపోయి పట్నాన గ్రక్కున నిలచె
అవుడు అయితమరాజు
అన్నదమ్ములును
కపికులేశ్వరుని జూచి కడువేగ
మ్రొక్కి
వినయముతో వెయ్యారు విధమున వేడి
అంతట కదిలిరి ఆ మరునాడు
ఆచోట నిలిచిరి అతి సంభ్రమునను
చేరి యాపురి శంభుని సేవింప
సంగమదేవునికి ఆడ సమారాధన
చేయించి
బంగారు పువ్వుల పరగ పూజించి
వెయివేల విధముల వినతులు చేసి
గచిచెర్లకు పోయి కదిలి మరునాడు
బావలు మరుదులు బంధువర్గమెల్ల
ఆవేళ నందరు అచ్చోట నిలిచిరి

## అయితమరాజు ప్రతాపరుద్రునివద్దకు భట్టును పంపుట

అప్పుడైతమరాజు ఆ పల్లికొండ గిండి మాధవుండు, అడప కేశవుండు
అపురూప సరస్వతి అనే భట్టును బిలిచి ఇద్దరిని పిలిపించి ఇల నాథుడైన
"ప్రతాప రాజేంద్రభూపాలుని కడకు "యాదవులకడకు మీరు ఎదురుగా
అమిత విక్రమశాలి అయితమరాజు బోయి
యలమంచి ఏలేటి యాదవరాజులము వారిని తోడ్కొని వైశంబె వచ్చి
కులబాంధవులు పల్లికొండ గొబ్బున సూచితమైన జాగ చూపించి మీరు
మిరియు చయ్యన ర''మ్మని జననాథు డంపె
సంతోషవినుతులై శంఖుని వేడ పంపిన వారిద్దరు భట్టురాజు వెంట
ఎంతయు ప్రస్తున్నామని విన్నవించు" అనోవేగమున వచ్చిరి యాదవుల
మునిరి కడకు
ఆలస్యము శాయక అతివేగమున వచ్చిన అయితమరాజు వారి కందరికి
పో"మ్మనిరి తాంబూల కట్నాలు తగువేడ్క నిచ్చె
రాజు అనుమతి గొంచు రమ్మనిన భట్టు ఇచ్చిన గైకొని యాదవులతోటి
సకల జనులు బంధువులు గనుక వచ్చిరి సకల వైభవముతోను
పట్నంబు జొచ్చి భూపాలుని కడ నిలచి అందలాలు పాలకీలు అశ్వాలు
''కుంభర మండలాధీశ: కువలయాధీశ: పరివారము
కాకతి రాజేంద్ర: కరుణాసముద్ర: కంట్లాలు కోడెలు కావళ్లు బరువులు
ప్రతాప రాజేంద్ర: పరిపూర్ణచంద్ర: పాంచాలిచెరువు వద్ద వైశంబె జూచి
అమిత పరాక్రమశాలి: యాదవ రాజులు గుంటిచెరువుకాడ గొబ్బున జూచి
సంతోషమున దేవుని సేవింప వారు చాలురావుల కాడ చయ్యన దిగిరి
పస్తున్నామని వైశంబె చెప్పిరి'' బాలరాజు లచ్చోట పాలకీలు దిగిరి
అనిన ప్రతాపుండు అపురూప ప్రతాపుని మనుసుల పట్నాని కంపిరి
నరస్వతిని బిలచి గుడార్లు ఎత్తించిరి గొబ్బున వారు
వేవేగ కర్పూర విడియంబు లిచ్చి పట్టు శివాచీలు పరచిరి వేగ

తివాసీలమీద తిరుమందులు వల్లవులు
పల్లికొండ అయితరాజు పరగకూర్చుండి
ఆటపాటల వార్ని ఆడించుకొనుచు
భారత పురాణాలు బాగొప్ప వినుచు
సురరాజు భోగంబు సొంపు తోడుతను
పురాణ సద్గోష్ఠి పొసగ వినుచుండ
చంద్రుడు గ్రుంకెను చీకటి గృహము
చొచ్చెను
అంతట తెల్లవారె అర్కుడుదయించె
ఘన సూర్యుండు పొడిచెను కడు
తెల్లవారె
అంతట యాదవులు అందరు నెల్ల
నీతితో బాలరాజులు పల్లికొండ నిద్ర
మేల్కొనిరి
వరుసతో విభూతి వల్లవులు
ధరియించిరి
మేనున శ్రీగంధం మెత్తేటివారు
హరిచందనం మేన అలదేటివారు
పట్టుచీరెలు లెస్స కట్టేటివారు
ధవళవస్త్రములు మేన ధరియించివారు
నెరులు నున్నగ దువ్వి నేర్పుతో
శిఖలేసి
ధగధగ మవంగ తగుటు తలచుట్టువారు

ఆభరణంబులు మేన అలంకరించువారు
బుక్కాయి గంధము పూసేటివారు
సన్నంపు వలిపంబులు సవరించువారు
పషిణి పూల సెల్లాలు పైగప్పునారు
ఆయుధంబులు చల్లడాలు అమరించు
వారు
అటువలె నంతంత ఆయత్తపడగాను
కడు సాహస ఘనుడైన కరియావుల
రాజు
దొట్టి కిస్తీదు లాగు చెలువొప్ప
దొడిగి
పట్టుధట్టి కాసె బాగొప్ప గట్టెను
రంగుగా పచ్చల రత్నాలు దాపిన
బంగారు వడ్డాణము బాగొప్ప గట్టెను
పొందుగా నవరత్నాల భూషణాలు
ధరియించె
అందెపెండెము పాదాన అలంక
రించుకొని
గంధము కస్తూరి కలయంగ నలది
చంద్రకావి రుమాలు చెలువొప్ప
గట్టెను
పరగ భూచక్రాల పచ్చడము గప్పెను

# కరియావుల రాజు ఒరుగంబ పట్నములోని కేగుట

పైగప్పకొనెను పరగ యాదవరాజు
సురపతిఖడ్గ మనేది సూర్యకఠారి
దీసుకొని
కరిఘటముల వైరు కరియావుల రాజు
పందుముల రఘుపతితో పలికె
నా వేళ :
''పల్లికొండ ఓ బావ పట్నంబులోకి
బోయి
మాష్టీల బోడికెల మాటలనేర్పున
మరియు
కఠారికోల విడువుమని కని చెప్పి
రావలెను
కాక మనతో అతడు కక్కసాలాడేని
ఏకాంగి జగడాన పింసింతు నతని
వారి పోట్లాట వైయాళిలో చూడు
తీర్థవాసులై తెరగొప్ప మీరు"
అని చెప్పి పల్లికొండకు హస్తము
లెత్తి మ్రొక్కె
తమ్ములకు మరుదులకు తగు
వేడ్కతో చెప్పె
గండగత్తెరనే అశ్వాన్ని కరియావుల
రాజు గ్రక్కున నెక్కెను
పేటు రుమాలకుచ్చులు వింజామరలు
పీవ
కొమరొప్ప జగజంపు గొడుగుల నీడ
పసుపు పావడాలు ముందరపట్టించుకోని
తన బొడికెలు తాను తగు వెంటతర్లిరి
పరగంగ వోరుగంటి పట్నంబు
జొచ్చెను
అశ్వంబుపై డిగ్గి ఆ పట్నంబు చూచి
మేరువ ఘనమైన మేడలు చూచి
కోటకొమ్మలు చూచి కొత్తడంబులు
చూచి
వాటముగ కట్టిన వంకదారలు చూచి
కనకమేడలు చూచి కవాటములు చూచి
ఘనమైన తోరణ స్తంభాలు చూచి
ఆ సింగమ భేతాళుడు అమరంగ
గట్టించిన
హనుమంతుని చవికెకొడ అశ్వాన్ని
దిగెను
భీకరమనే తేజిని పిల్లబంటుకు చెప్పె
ఆకురుమాలవాడు అందించె విడియంబు
హనుమంతుని చవికెలోను అతిపరా
క్రమశాలి
కూర్చుండె కరియావులరాజు గుణ
విశాలుండు
గంటగాలంబు గజ అంకుశ బిరుదు
వొంటుపడ కఠారి వర్ణించినాడు

బండిబొమ్మలంతేసి పరుజు లున్నావి
తాటిగింజ లంతేసి తరుచైన మువ్వలు
గానుగ గరిమెంతేసి కఠారి
సింగమఘాత జేసె సింగమ భేతాళుడు
నాయొక్క హస్తానికి ఎదురుబంటు
లేడని
కలియుగ భేతాళుడు కట్టించినట్టు
కఠారి కోలచూచి కరియావులరాజు
భేతాళుని శిశువుల జూచి పేర్కొని
పలికె:
''ఓరి ఇచ్చోట వున్న బోడికలార
ఈ కఠారికోల యెవ్వరు కట్టించినారు
ప్రతాపుడు కట్టించెనో మంత్రి
కట్టించెనో
వర్జితుడు కట్టించెనో వర్తకుడు
కట్టించెనో
మస్నీడు కట్టించెనో మాష్టీడు
కట్టించెనో
లేక వోరుగల్లు యేలేటి వీరప్రతాప
భూపాలుడు గట్టించెనో
ఏమిటికి కట్టించిరి ఏమి దీనిపేరు
తలగడిమి పెండెమో తాటిపట్టలో లేక
బారగాడివలె బలుగాడితోడి
అమరంగ కొమరకొయ్య లందున్న
దేమో''
అమరంగ దానిపేరు అడుగంగ సాగె
అడిగిన భేతాళుని శిశువులు అప్పు
డిట్లనిరి:

## కలియుగ భేతాళుని బోడికలు తమగురువు పరాక్రమమును పొగడుట

'కఠారి కట్టించిన ఘనుని అడిగితివి
ఈ భూమిని యేలేటి వీరప్రతాప
భూపాలుని మాష్టీడు
సీమలో మాష్టీల చెల్లించి చంపితేను
కొందరు మాష్టీలు అతని కోలకింద
వత్తురు
కొందరు మాష్టీలు కోక లందిత్తురు
గరిడికి వుశకెకట్టు తెప్పింతురు
ప్రారిగోడలు బెట్టి అతని పనులు
చెల్లింతురు
కటారు వేటుకి ఒక శలగ ఈ భంగి
చెప్పె
నూటికి ఒక శలగ వాటముగ చెప్పి
పట్టిన కఠారికోల ప్రశ్నకు తెచ్చి

గట్టిగ సింగము భేతాళుడు గండికొమ్మ యినాను
అష్టాదశ వర్ణాలవారు అతనిఆజ్ఞకులోనై
కసరక ఆతని కథారికించుగ కదలి రాపలెను
వెరువక ఈ బిరుదులు విడిపించిన వాని
మరువక చంపుదు మా తండ్రి ఆన
బోడితెల కావలిబెట్టి పోయెను గరిడికి
కక్కస రిపులకు కంటిలో నెరసు
వెక్కస రిపులకు వెన్నుసంపెటియు
చలమున శత్రువుల సంహరింపగలడు
చెణికిన మాష్టీలకు శిరసురంప మవుతాడు
వొరసిన వైరులకు వురవని పిడుగు
కలియుగ భేతాళుడు కన్నమాధీరుడు
రంపాల కేశవుడు రణశూరులు ముగ్గురు
కుంబిణిమీద సాదనకాండ్లకు గుండెలో దిగులు
ఎంతవాడు కథారికోల చూచి ఏమని వర్ణించినాను
పంతాన గుండెలు పగలంగ పొడుతురు
ఎప్పటి వార్తలు యిటు మాకు చెప్పుమని
మమ్ముల వుంచినాడు మాపేర్లు వినుమ

ముద్దబాలుడు వొకడు మురిపెగా డొకడు
గద్దరికాడొకడు ఘనసింహ మొకడు
రంతులభేరి యొకడు, రణశూరుడొకడు
పంచెరి వొకడు బలుదంతి వొకడు
రెక్కలపులి వకడు, రేమంతు వకడు
చింతనిప్పు వకడు, శిరసురంపము వకడు
వింతగా మాష్టీలకు వెన్నుసంపెటవకడు
అసహాయ శూరుడు, వకడు హను మంతు డొకడు
కళినికోత వకడు, కాలయముడు వకడు
వుతకమంట వకడు, వురవని పిడుగు వకడు
గాదములో పెనుపాము గట్టినకక్క వకడు
వురులతాచు వకడు, గుండెదిగులు వకడు
చేరిన రిపులకు సింహఘాత వకడు
గుండెగాలము వకడు, దండి శూరుడు వకడు
పిలచి జగడము చేసు పిల్లబంటు వకడు
అలుసుల చేసేటి ఆటవాది వకడు
రాజేటి నిప్పు వకడు, రాతిమెరుపు వకడు

నీ పేరు యెవ్వరుఁ నీది యే భూమిఁ
ఈ పట్టణము వచ్చి యీ బిరుదులు
చూచి
నిలచి పిలచి అడిగితివి నీచేత నవునాఁ
ఇలమీద కొన్నాళ్ళు నిలవ దలిచేవాఁ
వొక పట్టు చూచికొమ్మ వొరిసి
ఆడితివి"
ఆనిన కరియావుల రాజు అళ్లన నవ్వె.
భేతాళుని శిష్యులలోను పలికె నా రాజుఁ

## కరియావుల రాజు భేతాళుని బిరుదుల తొలగింపుమని చెప్పంపుట

''వోరి బోడికలారఁ యీ వుర్వి
లోపలాను
భేతాళుడు మహాఘనుడని పెద్దగా
చెప్పేవు
తాడితన్నిన వాని తలతన్నువాడు
ఆటువంటి ఘనులు జగతిలో గలరు
వేషాలు ఏమైన గ్రాసాలకొరకు
దేశాలుగల యట్టి తెలిసి చూచినాను
మాష్టిల జోగులు మరి సేవకులు
వేషాలు పన్నుకొని బిరుదులు ఎన్నైన
పెడతట వీపున పెరకట దూలవలెను
పుడమి తిరిగి యిటువలె పొట్టపోసు
కొందురు
కలియుగ బేతాళుడు కట్టితే మేలాయె
యలమంచి నేలేటి యాచవులము మేము
పయనమై మా బావ పల్లికొండ
రఘుపతి
శంభుదేవుని మేము సేవింప వస్తు
న్నామని
అతడు దేవాదిభక్తుఁడు ఆది
నారాయణమూర్తి
తిరుమణి తిరుచూర్ణముగల దివ్య
తేజుండు
పుట్టుశంఖుచక్రాల పుట్టినాడతడు
పుండరీకాక్షుని పుటక యట్లవును
తొడిబడి కటారి కిందుగా దూరి
వచ్చేనైన

కటారి కట్టిన మాష్టీనికి ఆయుస్సు గ్రుంగు
పల్లికొండ పెరుమాళ్లు బంధువులు తమరు
దేవుని సేవించి తిరిగిపోయిన వెనుక
కటారికోల తిరుగ కట్టుకుండురుగాని
గ్రక్కున విడిచి కట్టుకుండురుగాని
గ్రక్కున విడచి కడబెట్టు"మనెను
"వొయ్యన మీ గురువుకు వొక్క మాటైన చెప్పుమనెను
యలమంచి ఏలేటి యాదపులము మేము
పుట్టుక యలమంచి పూర్వము ద్వారావతియు
వసలెడు నందవరము ఏలేటి వలురాజు మనమడ
సింహాద్రిరాజు కొమరుడ నాపేరు సింహపరాక్రముడు
పల్లికొండకు మరిదిని భర్తునికి సైదోడను
కరిఘటముల వైరి నాపేరు కరియావుల రాజు
గద్దరి మాష్టీల వైరిఘుడు నాపేరు
కట్టిన బిరుదు విడచి కడబెట్టుమనెను
కలియుగ బేతాళునికి కని చెప్పిరండి"
అని చెప్పి కరియావుల రాజు హనుమంతుని చవికెలో నుండె
అంతట బోడికెలు ఆవార్త గొంచు ఎంతయు గరిడికి ఏతెంచి వచ్చిరి
తమ్ములు బేతాళుడు తమ శిష్యులకు నెల్ల
నెమ్మదిగా సాధనాలు నేర్పుచుండగను
గురువు చెప్పిన యట్టి గుణబుద్ధిచేత
పరిపరి విధముల పట్టి చేసేటివారు
ఎగసి కుప్పిగంతుల వేసేటివారు
జగడై త్యులై జారేటివారు
వంటికత్తి సాధన వడి చేసువారు
మూట పరువడి చేసి మురిసేటివారు
లంకాణము సాధన లంఘించువారు.
కత్తెరడుగులు కట్టేటివారు
బొబ్బెకోలల ధట్టింపుట ఎగుసువారు
ఏదుమురాళ్ల గోతము ఎగవైచువారు
మేలిమి కంబాల మెలిగేటివారు
అంతట మేడెములో ఆటు చేయువారు
బాకు జంజాళముల పట్టి చేసేటివారు
కదసి జోడు గడలు చేసేటివారు
చెరిమెన కత్తులసాధన చేసేటివారు
పట్టాకత్తుల సాము పట్టేటివారు
ఆలాయుధము బాణా కోలలు పట్టి
ఆటుసేయువారు

దండి త్రోపులు త్రోయుచు దండములు ఆతడు ఆడిన మాటలు అంతయు
ద్రోయుచు మీకు
మత్యకాడిటు మరి పట్టువారు వినిపించ వస్తిమి ఈ వార్త మీకు"
ఆరతి మండంగ ఆర్పు బోడికెలు ఆ మాటకు భేతాళుడు ఆగ్రుడై
బలెర్ధించి గురువుకు పాదాలకు మండె :
మొర్రిక్కి "ఈ మాటలాడువాడు ఎంత వాడో
అప్పుడు కరియావుల రాజు ఆడు కాక
మాటలను వుదయాద్రికి పడమట వుత్తర
చెప్పిరి గురువుకు చేతులు ముకుళించిః దక్షిణాన
"వోయి మేదినికొమారః విశ్వ ఎచురు బంటులేడు ఏకడ తనకు
భుజంగ : శరీర మంతయు జ్వర చారకుండ
గజసింహ పరాక్రమఃకలియుగ భేతాళ ఇరవయ్యారు వేల మాష్టీల ఇలమీద
నీవు కతారికోలల కట్టించి మొదలు గూల్చి
ఎవ్వరు పాలించి అడుగంగ వెరతురు మేటి మేటిలెల్ల మనకు వోడిపోగాను
వకడు గురమునెక్కి వయ్యన వచ్చి ఎటువంటివాడు ఎదిరించినాడు తానుఃతనవంటివాడు నా ధాకకు
నీవు కట్టించిన కతారికోలవంకతా చూచి నిలువగలడ ?
నీ సాహసంబు నీ పరాక్రమము కులవర్ణముతో వెర్రి గొల్లలు గాక
ఎరుగంగలేక పలకనేరక వాడు పలికె గాబోలు
నిస్సారపు మాటలు పలికెను అతడు ఏనుగకు క్రొమ్ములు ఎంత వచ్చినాను
యలమంచి ఏలేటి యాదవులు పొమ్మన్న వెనుకకు పోవునా వెరచిఃపల్లికొండ వెయ్యవలసిన బిరుదు వేసినాము గాని
సహింప దేవుని సేవింప సామజమును నేను సకలజను
వస్తున్నామనిరి లెరుగుదురు
దేవుని చూచి తిరిగి పోయిన వెనుక దోమమాత్రము వాడు దొడ్డటర నాకు
కట్టుకుంపురుగాని విచిచి కడబెట్టు ఎరిగి ఆడినాడో ఎరగక ఆడినాడో
ఘన్నెను

పడుచువాని చంప పాపంబు గాదు
గుణము ఎరుగని గొల్లవాడు గాగ
పొమ్మనుడీ మళ్ళి మాటలు మాని
వోరి బోడికలారా! ఇక నొకవార్త
చెప్పరా పోయి
కుడిచేయి వానిది కుఃభిణి
పిల్లలపిడుగు
ఎడమచేయి వానిది యముడనుడి వేగ
బ్రహ్మదేవుడు ఇచ్చిన ఆయుస్సు
ఆయెనా!
చేపట్టి అరిచేత చెరచగలవాడు
పోట్లాట అంటేను కుడుముల ఏట్లాట
కాదు
జగడమంటే మడుగు చల్లులాట కాదు
కరుగు ముద్దలు తిన్న కావర
మంతయు
బలుసుకూరయు తిన్న బలిసిన
మదములు
పులుసు విరవక పోనియ్యడని
పల్లదాలు భేతాళుడు పలుకుచున్నాడు
వోరి బోడికలార వయ్యనే పోయి
అతనికి ఈ వార్త అంతయు చెప్పుడీ"
అనిన భేతాళుని శిష్యులు అతివేగమున
బోయి
ఆ కరియావుల రాజుతో అప్పుడిట్లనిరి:
"వోయి! సభలోనున్న బాహుబలశాలి

కలియుగ భేతాళుడు కలహముకు
అతడు
వేవేగ సిద్ధార్థ ఎరిగించినపుడే
ఆవును చూచిన పులివలె మహా
ఆగ్రుడై మండె
బంటు ఎదురు లేడు పాలించి
చూచినను
ఏనుగతో దోమ ఎదిరించినట్లు
తాను ఎంతటి వాడు నాధాకకు
నిలువ?
కులచర్మములో వెర్రి గొల్లలుగాక
తమ తల్లితండ్రులు తమ అన్నదమ్ముల
కలుసుక తన ప్రయాణము
కాచుకొమ్మనుడ
ఏనుగుకు కొమ్ములు ఎంతవచ్చినగాని
పొమ్మన్న వెనుకకు పోవున వెరచి
పల్లికొండ వచ్చేది పెరుమాళ్ల వచ్చేది
కట్టినకోల విడచి కడబెట్టనన్నాడు
అని యిట్లు బోడికలు ఆడిన మాటలు
వినియు
కరియావుల రాజు కవకవ నవ్వి
దిగ్గున తా లేచి ధీరుడై నించి
అక్కడ వున్నవారు అందరు వినగాను
పలికె కరియావుల రాజు పంతంబు
మెరసి
వోరి బోడికళ్ళార! వోరి మిగుగురువు

తల క్రొవ్వి యిటుపలె ఆడె కాబోలు
పుడమిని ఎటువలె పొట్ట పోసుకోక
బ్రతకనేరక వాడు విశ్వంబులోన
ఎదురులేని చోట ఏగు వ్రాయుధ
మన్నట్లు
కఠారి వేలాడ గట్టించినాడు
ఆడ కట్టితే మేలాయె అవనేలే రాజు
నే విడువుమని చెప్పితే తా
విడువనన్నాడు;
ఏనుగ తానెట్లు? నేను దోమనెట్ల
అయితాను?
ఏనుగకు కొమ్ములు ఎటువలె వచ్చునో
తన కొమ్ములు వెనుకకు తర్లిపోకుంటే
రాసి కోసివెయ్య నాచేత రంప
మున్నాది
నేనెంత చెప్పినా అతడు నేరడు బుద్ధి
తా నేలకూలకగాని తా విడువడు బుద్ధి
విడువకుంటే మేలాయె వకవిధమున
నేను
విడిపింతు చూడు"మని ఆదివిష్ణుకు
మ్రొక్కి

భుజముపైనున్న భూచక్రాల పచ్చడము
అడపవాని చేతికందిచ్చె నపుడు
చామపూకడియాలు చేతులకు
ఎక్కించె
వైడూర్య జంజములు బాగుగా వేసి
అందెపెండెము పాదమున అమర
ధరియించి
అంజలిచేసి అనుమంతుని అపుడు
ప్రార్థించి
"కపికులాధీశ్వర; కరుణా సముద్ర;
తబిసి మా యాదవ తలగడగుండ
నిలిచి మా కార్యార్థమున నిర్మల
గుణధర
పాతాళలంక పరిపూర్ణకార;
లంకిణి సంహార; లంక నిర్ధామ;
వారధి గట్టిన వాయునందనుడ;
కౌమార;
వాయువనందన; సకల వై భోగరాయ;
సాయము గమ్మ"ని అనుమంతుని
సన్నుతి చేసెను

## కరియూవుల భేతాళుని బిరుదులను తన్నుట

బొల్లావు బసవన్నను బుద్ధిలొ దలచి
హరిగురువు పల్లికొండను అప్పుడు తలచి
శివగురువును తలచి చివ్వున లేచి
రెక్కార్చి కరియూవుల రాజు రివ్వున ఎగసి
సాళువ మెలగిన చందాన మెలగి
తప్పక వాని బిరుదు తన్నె నా రాజు
కఠారి వూడదన్నె కరియూవుల రాజు
మొగసింహ బిరుదైన హొంకార పరాక్రుండు
ఎగసి తన్నిన కఠారి ఏడుతునియలాయె
కఠారి ఏడు తునియలు గజ్జలు వక తునియ
పరుజు రెండు తునియలై పడెను ఆడాడ
కోటికొమ్మున కొన్నికొత్తళములోకొన్ని
గజ్జెలు తునియలై పోయి ఆ గరిడిలో పడెను
తన్నిన అన్నెన్ని తావు బడెను
చివర తునియలై పోయి చిటిగోపు కూటములో పడెను
గజ్జెలు పట్టుతాళ్లు గలగలా మనుచు
సింగమ భేతాళుడు వుండేడి సింహాల గరిడి
ఘల్లు ఘల్లున బోయి గరిడిలో పడెను
ముంగల పడిన భేతాళుడు ముక్కరించి చూచెను
కఠారిపద్ద కావలవున్న బోడికలు
పరువున ఏతెంచి పరికి రాచేళ:
"వోయి కలియుగ భేతాళ! కన్నమా ధీరుండ!
రంపాల కేశవుండ! రెణ శూరులార!
కరియూవుల రాజు కడు క్రొవ్వినాడు
అపుడు మీరు చెప్పిన ఆనతిక్రమమున
చెప్పిన విని అతడు శీఘ్రమే లేచి
ఘనమైన బిరుదు గజ్జల కఠారికోల
తృణముగా తన్నెను తునియలుగాను
ఎగసి తన్నెను కఠారి ఏడు తునియలుగాను
తన్నిన అన్నెన్ని తావుల బడెను

గజ్జెలు పట్టుతాళ్ల మన గరిడిలో పడెను తన సేపకులు తాను
అంతట కరియావుల రాజు తగువెంటనున్నాడు"
హనుమంతుని భవికెలోను అని యిట్లు బొడికలు ఆడిన వినియు
తన తొడ చరచుక తానప్పుడనియె:

## భేతాళుడు కరియావుల రాజుతో యుద్ధమునకు సిద్ధమగుట

"కలిగెరా నాకెదురు కలిగెరా యనుచు మీసములు వెగవేసి మిక్కిలి దువ్వి
కయ్యంబు సేయను కలిగెరా నేడు క్రుక్కున శివువులు తన గరిడికి వెళ్లిరి
కలిగెరా నేడు నా కఠారికొంది తన కొలువుమొగసాల తగు వేడ్కతో
కదసి వాని గుండెలు కాడిపార నిలిచి
పొడుతును వుభయ సమ్మతమనే భట్టును వయ్యన
కలియుగ నా కఠారి పోతురాజుకూను బిలిచి
కదసి వాని రక్తము గావుపట్టగలిగె." అతనితో భేతాళుడు అపుడిట్లనియె
అనుచు కోపాగ్ని అటు పట్టలేక వోయీ! వుభయ సమ్మతమూ!
ఎదట వున్న వుక్కుస్తంభము వాయ్యనే పోయి
వురవడిగ తన్ని వాక్కడు నెక్కటి నా కఠారికోల
గాఱుస్తంభము గుద్దెగణికెలుగాను తృణము మాత్రమున తన్నె తునియలు గాను
బంగారు స్తంభము పడనైన విరచి వాడితోను పోట్లాడవశెను అతనికడకు వేగబోయి
అంతట కోపము అటు పట్టలేక అక్కడ బిరుదులు అనియేక
బాకుసాధన చేసి భైరువ తిరిగి మార్గములు గలవు
అంతట కోపము అటు పట్టలేక
మీగాళి దుమ్ము మింటికి జిమ్ముకొనెను

భేతాళునితోను పోట్లాడ పయనమైనాడు
వేగంబె మనపురి వెళ్లిపోకుండ
పచ్చటి బాగాలు పండు తెల్లనాకులు
పట్టుపచ్చడ మిచ్చి పంపె నావేళ
పంపిన కార్యముకు పయనమై భట్టు
అనుమంతుని చవికెకాడికి అతివేగ
వచ్చి
ఆవేళ కరియావుల రాజు అతి
పరాక్రమశాలి
అక్కడ వున్నవారి అందరిని చూచి
ఎక్కడనుంచి వచ్చెనోయి ఇంత
మహాఘనుడు
ఘనమైన గజ్జెల కఠారికోల
తృణమాత్రమున తన్నె తునియలుగాను
అనుమంతు డితడేమొ అనరాదుగాని
ఎన్ని నోములు నోమి ఇతని గన్నదో
తల్లి
ఎన్నడు ఎరుగము ఇంత మహాఘునుని
సభవారు అందరు సంతోషపడగ
వుభయ సమ్మతమనే భట్టు వొయ్యన
పలికె :

"వోయి! సభలోనున్న బాహుబలశాలి!
కలియుగ భేతాళుడు కట్టించినట్టి
కఠారికోల తన్నిన ఘనుని పేరేమి?
భేతాళుడు అతడు బిరుదు మాష్టీడు
చేతికి కన్నులు చెలువొప్ప గలవాడు
మదగర్వమున ఇంత మాత్రమున వచ్చి
ఎదిరించి రిపుల ఏపణగించువాడు
పొదులుచు ఎరుగని పొట్టకావరమున
కదసిన శత్రువుల ఖండించగలవాడు
ఎంత సాధనకాండ్లకు ఎక్కువైనవాడు
బల్లిదుండైన కలియుగ భేతాళుడు
ఎక్కడ తనకు బంటు ఎదురులేడనగ
కక్కసమున తన్నితివి కఠారికోల,
అ మాట వింటానె అతివుగ్రు డగుచు
సామాజముపై వచ్చు సింహముకైవడి
కలియుగ భేతాళుడు కఠారికట్టి
వైళంబ అతడు వచ్చుచున్నాడు
అతనితో చేటుకై యుద్ధంబు చేసేవొ
చయ్యన వకవంక జరిగేవొ లేక
ఈ రెండువార్తలు ఇటు మాతు
చెపుమ,
కలియుగ భేతాళునికి కని చెప్పవలెను"
అపుడు కరియావుల రాజు అక్కున నవ్వి
"చెండేసేర మీరు జగతి నందరిని
బంధువులమే గాని మేము పగవారము
గాము
అతడాడిన మాట ఆనతిచ్చితిరి
అతనికి మాతెరగు అంతయు తెలుపుడి
పుట్టుక యలమంచి పూర్వము
ద్వారావతి

వరలెడు నందాపురం ఏలేటి వలురాజు
మనమడను
సింహాద్రిరాజు కొమరుడ నాపేరు
సింహపరాక్రుండు
గద్దరి మాష్టిలవైరి నాపేరు కరియావుల
రాజు
వెనకటికి భేతాళుని సాధకు ఏమని
చెప్పగాను
వాలాయముగ తాను వరిసి చూడ
వచ్చినాను
అనువైన ఆయుధాలు ఆమరించుకోని
అనారవేగమున రమ్మనె ఆలస్యము
కాయక''
అని చెప్పి భట్టుకు అస్తకడియాలిచ్చి
పషిణి నేవళములు పట్టుపచ్చడము
గప్పి
కర్పూర విడెమిచ్చి గ్రక్కున బంపె
వచ్చి భేతాళునికి వరుసతో చెప్పెను:
"కలియుగ భేతాళకన్నమా ధీర:
రంపాల కేశవరణ శూరులార :
ఆపుడు మీరు నాతోను ఆనతిచ్చినట్లు
చెప్పిన విని యతడు సంతోషపడెను
తన వంశావళి తన పేరు చెప్పె
మననున వకయింత మరి శంకలేక
అనుమంతుని చవికెకాడ అతివేడుకతో
నున్నాడు
పోరి కరియావుల రాజుతో పోట్లాడుడి
మీరు"
అనిన ముగ్గురు లేచి అతివ్రగులగుచు
కట్టాయత్తపడిరాను కదిలిరి
గృహముకు
వచ్చిన భేతాళునికి వనిత చిటిగోపు
పైడిచెంబుతో వుదకాలు పరువున
తెచ్చి
తన విభుని పాదాలు తగనొప్ప గడిగి
పళ్లెములో నివ్వాళి పట్టించి చిటిగోపు
తన పురుషుని మోము తప్పక చూచి
ఘనమైన భక్తితో కాంత యిట్లనియె:
''ఎన్నడు లేదు ప్రాణేశయింత
కోపంపు :
కన్నులు ఎర్రనైన కడు కోపమునను
సన్నంపు చెమట జారుచున్నాది
నీతి కార్యధురంధరనిర్మల గుణనిధి:
ఆలాగె నాతోను ఆనతిమ్మనిన"
అని యిట్లు చిటిగోపు అడంగ నపుడు
తన సతితో భేతాళుడు తగ
నిట్టులనియె:
"వినవె చిటిగోపు వివరము చెప్పేను
ఎంతవాడు నాతోను ఎదిరించ
వెరచును
భీకరంబులు మాని ప్రియములు
పలుకుచు

తన కఠారి కిందుగా తగ దూరి
వత్తురు
కరియాపుల రాజుట తగ క్రొవ్వినాడు
ఎగసి తన కఠారిని వూడతన్నినాడు
వాని కావర మణచి వాని పొడిమార్చి
పూని వాని నా కఠారికి పొలిచేసి
వత్తును
తలగడిగి దీవించి తన్నంపు" మనెను.
ఆ మాట వింటనే అతివ చిటిగోపు
వేవేగ వదనము వెలవెలబోయి
కాళ్లచేతులు ఆడక కడుభీతి నొంది
మాటలు తడబడి మనసు చలించి
తన విభునితో తాను సతి
యిట్టులనియె :
''వినవయ్య ప్రాణేశ! విన్నవించెదను
చెనికిన మాష్టీల చెలగొ చ్చని
చంపితివి
పృథివి ఏనూరు కోట్ల భూమండలము
ఎరుగ
ఎదురుబంటు లేదు ఎక్కడనైన
బిరుదుమాష్టీల గొట్టి బిరుదు
విడుపించుకున్నావు
వెయ్యవలసిన బిరుదులు వేసినావుగాని
భుజమున వీరజంజములు భుజగ
తలాటములు
గజాంకుశము సురమాలి జల్లి
ఘంటగాలంబు ఘన పిగిలిజల్లి
పెద్ద జింజిడిగొలుసు పేరుగల
బిరుదులు
కాలికి వొరియంటి కంచుబొమ్మలును
ఇటువంటి బిరుదులు ఎన్నైన గలిగి
కఠారి వేలాడగట్టింది మొదలు
కఠారి కోలనుండి కయ్యంబు గలిగె
కఠారికోల కట్టింది కంటసమాయె
జనులకు
ఎంతవాడు నీ కఠారికిందుగా ఇటు
దూరి పోగాను
అతడు బిరుగ దన్నినాడంటే అనుమా
నమయ్య
ఆ కరియాపుల రాజు నీకన్న
అధికుడు కాబోలు
కాకుంటే తాను కయ్యానికి రాడు
హరియ రాజులు వారింట అవతార
మెత్తిరి
ఎంచి చూచినగాని పోరు ఎవ్వరికి
కొరగాదు
కొంచపు మాట లాడితినని కోపంబు
శాయకు
ఆ కరియాపుల రాజుకడకు భట్టును
పంపుము
ధరలోన భేతాళ ఘనుడను నేను

నరుడు ఎంతటివాడు నాతోను
ఎదిరించ
భట్టుదేవరచేత భయము పుట్ట జెప్పి
నామాట మీరకు నరనాథ నీవు
కాస్తిని కరియూవుల రాజును కన్న
వారిని కలియ బొమ్మసుమ
రాచగురువు వలెను రమణతో
నుండు.''
ఆ మాటకు భేతాళుడు అప్పు
డిట్లనియె:
"ఇందుముఖిచింత నీకు ఇందీవరాక్షి
వనజాక్షి ఈ మాట వారగాదు భట్టు
నంప
వెరుపన్న రూపులేని విక్రమశాలిని
వెరుపును భయమును విపరించి
చెప్పేవు
పిడుగుకు వారశూల పృధివిలో గలద?
మానవేశ్వరు లెరుగుదురు మనను
అంతయును
ఎక్కడైన బంటు ఎదురు లేడనగ
యాదవు లైతేమి? ఎవ్వరైతేమి?

ఆదిమూర్తులు వారికి అటు
సాయమైతేమి?
ఎరగక నా కఠారి విరగ దన్నినవాని
గురిచేసి గుండెలు గుదులుగా పొడుతు
తటుకున వాడంత తర్లిపోక తొల్లి
చిటిగోపు వేగంబె శిరసంటు తనకు"
అనిన చిటిగోపు అప్పు డిట్లనియె:
"మనవిగ సామెత మార్గంబు చెప్పేను
వో విభుడ! నా మనవి వొగి చిత్తగించు
రామణేశ్వరులకంటె రణశూరులు
గలరా?
అంతవారితోను అధికుడై పోరాడి
పంతాన రాఘవుడు పడవేసి చంపె
వేయి హస్తాలుగల కార్తవీర్యుల బట్టి
రయమున ఆ పరశురాముడు త్రుంపడా?
ఎదురుబంటు లేడని యా సింహబలుని
వొదిలించడా భీముడు వసుధలోపలను
ఎంతవారమైన అంతవార మనరాదు
పంతమాడ వలదు ప్రాణేశా వినుము
కాదనక తగ్గవయ్య కలియుగ భేతాళ!

## భేతాళునిభార్య చిటిగోపునకు అపశకునము లగుట

అదిగాక నా మనము అనుమానమాయె
ఎన్నడు కల ఎఱుగ ఇన్నాళ్లదాక
ఈ రాత్రి కలగంటి నీకు
విన్నవించెదను
వక మదగజంబు వచ్చి మన
పురి జొచ్చి
పొదులుము ముసిరి పురజనులు
చూడంగ
పన్నెండు కొమ్మల పటూవృక్షము తా
గదిసి
కొమ్మలతో తా గ్రుచ్చి కూల్చివేసినట్లు
మూకలై కాకులు చుసురుకొని
వాలినట్లు
మరి వొగ యేనుగ మసలుచు పోగా
ఆరుగ్లు కోరాడి అవనిపై కూల్చినట్లు
ఈ శకునపంతంబు ఎటువలె నుండునో
వొప్పదు జగడము వో ప్రాణనాథ"
"ఇందుకు చింత నీకేటికే ఇందీవరాక్షి
అపశకు కరియావుల రాజు
అన్నదమ్ములు వచ్చిన
కుప్పించి పడదోతు కుంభినిమీద
భయము నీకేటికి భామ చిటిగోపు
తడవు కాయక వేగ తల అంటు"మనిన
అనిన మారాడక అతివ చిటిగోపు
మనసునతగ వకమరి శంకలేక
వుట్టిమీది చమురు వొయ్యన దించె
చిట్టిగిన్నెలో బోసి శిరసంట రాగ
దారబంధము తాకి తలచమురు చిందె
"ఇలమీద వొలికింది ఇది కానిశకునము
తప్పదు జగడము వో ప్రాణనాథ"
ఆ మాట వింటానె అల్లన నవ్వి
"ఇంతకు భయమేల ఇంతిరో నీకు
అందరు చూడంగ అతనినే పొడిచి
నూనె చిలికించినట్లు వాని చిక్కని
రక్తంబు
బలియిత్తు ధరణికి భామరో: వినుమ:
అటుగనుక నీ మనసులో
అనుమానపడక
తటుకున ఇటు తెచ్చి తల
అంటు"మనెను
మారుమాటాడక మగువ తా లేచి
చిలుకల గద్దెపీట చెలువముగ దెచ్చి
వామాక్షి పట్టుచీర వనరంగ గట్టెను
జిలుగు వన్నెల రవికె చెలువొప్ప
తొడిగె

నెలత తన విభుని శిరసు
నేర్పుతో నంటె
కస్తూరితో నలుగులు కడువేగ బెట్టి
అస్తకంకణాల చేత ఆటుకలదీసి
తడి వస్త్రములు తెచ్చి తనవిభుని
కందిచ్చె
కడవలో వేణ్ణీళ్లు కాగులకు పోసి
చన్నీళ్ల కడవ సఖియ తా తేగ
పణతిచేత వూడి భగ్గున పగిలె
పడి వుదకము వరదలై వుర్విపై మీద
చేతికడవ జూచి చిన్నబోవుచును
నాతి యపుడు ప్రాణనాథ నాథునితో
ననియె:
"వినవయ్య ప్రాణేశ: విన్నపము వకటి
చన్నీళ్ల కడవ నే చయ్యన తేగ
వరదలాయె వుదకము వొప్పదు
జగడము
కరియావుల రాజుతోను కయ్యంబు
వొద్దు"
ఆ మాటకు భేతాళుడు అప్పు డిట్లనియె:
"భామరో: ఈ శకునపంతంబు వినవె
కరియావుల రాజు గుండెలు కాడిపార
పొడుతు
వరదలై వాని రక్తము పారసున్నాది
నీళ్లకడవల శకునము నిజమొ నామాట
అలిఖేణి వృతకము అందియ్య" మనెను

పగడంపు పలువరుస పలుగర్ర చేసి
జాలారి బండ ఎక్కి జలకంబు చేసి
బంగారు చొగడల పాచాలు తొడిగి
తల ఆర్చి వెనకశిఖ తగనొప్ప వేసి
తెలివైన అరిచేత తిరుమణి చాది
కొద్దిగా చిన్నెల కొమరొప్ప దిద్ది
అద్దములో నీడ అమరంగ చూచి
స్థిరముగ నెలవంక తిరుమణి తీర్చి
నారాయణుని తలచి సూర్యునికి
నయముతో మ్రొక్కి
భోరున అన్నము భోంచెయ్య
కూర్చుండె
పల్యాన అన్నము పణతి వడ్డించె
కాయకూరలు వడ్డించె కాంత తానపుడు
కంద చిక్కుడు పొట్లకాయ కాయ
కూరలును
చయ్యన వడ్డించి పప్పటికె తేగాను
చయ్యన చేజారె
తప్పున పప్పటికె ధరణిపై చిందె
అదిచూచి చిటిగోపు అప్పు డిట్లనియె:
"ఏది చూచినగాని అవుగాని శకునములు
కరియావులరాజుతో కయ్యంబు వద్దు"
అనిన భేతాళుండు అప్పు డిట్లనియె
"అందుకు అనుమానము అతివ నీకేల:
శౌర్యంబు మెరసి సూర్యకళాని కొద్ది

పేరుచెప్పి పొడుతు వాని పెడతట
వెళ్ల
పప్పువలె వానిమెదడు పడు భూమి
మీద
తప్పదు ఈ శకునము తరుణి
చిటిగోపు"
అనిన తన మనసులో అనుమానపడుచు
వనిత అతనికి నెయ్యి వడ్డించసాగె
ఆలాగె వడ్డించగా అతివ చిటిగోపు
తన శిశువులు భేతాళుడు తగ
వేడ్క-తోను
కూరగాయతో కొంత పెరుగుతో కొంత
పూరగాయతో కొంత వొప్పుగా
భోంచేసి
వేవేగ చెయిగడిగి విక్రమార్కాలి
బాగైన తివాసిమీద పరగ కూర్చుండి
వేవేగ కర్పూరవిడియము తెమ్మనిన
అనిన చిటిగోపు అతివేగవచ్చి
తాంబూలము కొంచు తన విభుని చేతికి
అంపించే సమయాన అవుశకునమాయె
వుమ్మ్రపులుగులు గుండ్రించె వుత్తరపు
దిక్కున
పులుగుకూతలు విని పూబోణి పలికె:
"కష్టము వద్దయ్య కలియుగ భేతాళ
వుత్తరపుకాడ వుమ్మపులుగు పలికె
"నెత్తురుపంతంబు నేడు నా విభుడ."
మదిరాక్షి శకునము పంతంబు వినవె
పరివారము ఎల్లను బలసి చూడంగ
కరియావుల రాజుతో కయ్యంబు వేళ
చిత్తవిత్తుగాను చిమ్మించి పొడిచినను
నెత్తురు గ్రక్కుచు అతడు నేలపై
వొరిగేను
తప్పదు శకునము తాంబూలము తేవె."
అందించె తాంబూలము అతివ చిటిగోపు
వాసించిన బాగాలు విడియము చేయుచు
కాళ కట్టుకోసు కడు వేగ లేచె
"కట్టువర్గము తేవె కట్టుకోవలెను
ధట్టి సుస్తీదు తేవె తరుణి చిటిగోపు"
కట్టువర్గములు కాంత అటుతేగ
నేలనుండి గవుళి చివ్వున నెగసె
గవుళి శకునము చూచి కాంత చిటిగోపు
వివరించి తన ప్రాణవిభునితో ననియె:
"కడనుండి కడదాక కాని శకునాలు
వాలాయముగ ఇది కీడు వద్దు పోకు"
మనెను
"చిటిగోపు ఈ శకునము చెప్పేను
వినుమ
తటుకున కరియావుల రాజును ధరమీద
కూల్చితే
ఆరువేల వాని బాంధవులు అందరు
కూడి
కటకటాయని వగవ కట్టడివున్నది"
మదిరాక్షి తెమ్మని మరివేగ నందుకొని

# భేతాళుడు యుద్ధమునకు ముస్తాబగుట

మైనపులాగు తొడుగుకొని మట్టకాళ వేసుకొని
సూర్యపుటము గొణము సురిమావి జల్లి
పర్మిశిలల పట్టు పడిదళ వేసి
పసుపు దండనూలు బాగుగా చుట్టి
కుసుమపు పూలరుమాలు కొమరొప్ప గట్టె
బాజుబందులు చేత బిగువార చుట్టె
గాజువేరువలె ఇనుప కడియాలు పెట్టె
వడలగంధము పూసె వాగెపట్టెడ వేసె
మెడన పూవులదండ మెచ్చుగా దాల్చి
కనుబొమల నడుమ కస్తూరి దిద్దె
అనియేక ఆయుధాలు అమరించుకోని
వంకతిరుమణికైజారు వలపట గట్టి
చేకత్తి ఎడమచాత చెలువొప్ప బట్టి
కాలికి వొరియెంటి కంచుబొమ్మలును
తగుటి పిగిలి జల్లులు పెట్టి జంజీరి గొలుసు
దాపట వంకిణి వలపట చిల్లాణము
కడురుమట్టు కత్తిగుత్తి చేతబట్టి
శంఖచక్రము వెన్నన ఆయుధము పేగుల రంపమనే పెనుగద్దగోరు
చీకాకు పరిచేటి మోకాటికత్తి
మడిమె తిరుగుడుకత్తి మరి శిలకత్తి
కొమరొప్ప గోరుకత్తి గొడువరికత్తి
అయిదు జానల కఠారి అమరించుకోని
పన్నెండు జానల పట్టాకత్తిపట్టి
మదగజమువలె భేతాళుడు మనలుచు నిలచె
అతని తమ్ములు ఇద్దరు అతిపరాక్రమ శాలులు
అతివేగ ఇద్దరు ఆయత్తపడిరి
శిశువు లందరు కావిచల్లాణములు తొడిగిరి
పట్టుసీలి పనుపు కాళలు వేసిరి
కొప్పున గొజ్జంకలు కుళ్లాయిలు పెట్టిరి
అపుడు ఆయుధాలు ఆమరించుకొనిరి
చేకత్తులు చక్రాలు చిన్నిసురియలును
బాకులు జంజాళములు బూరదారలును
మొనకత్తి నిమిషములు ముసిలి భిండివాళములు
బిన్ని సురకత్తులు పెద్ద నేజాలు
గద్దరి గొరకత్తులు కోరసురియలును

గుజ్జరికత్తులు కఠార్లు గుమ్మడి
ఈటెలును
చిప్పకత్తులు, నేజాలు, చిక్కుపఠాలు
ఆలాయుధములు బాణాకోలలు
అంకనములును
వంకకత్తులు చిరుతకోలలు వొంకిణి
వాలపుకత్తులు
వొంకిణి నేజాలు వాలపు కత్తులు
వొంకిణి నేజాలు వాటుబల్లేలు
బిరుదు కఠారికోలలు బాగైన
బాటికోలలును
అరుదైన ఆయుధాలు అమరించుకొనిరి
భేతాళుని వుభయపార్శ్వముల నిలిచిరి
భేతాళుడు అపుడు పెండ్లి
సన్నాహముతోను
ముంజేత కంకణము ముదమొప్ప
గట్టుక
సేసబొట్టు నుదుట చెలువొప్ప నిమిడి
వకరి యిద్దరిచేత వుల్లెడ పట్టించుకొని
వగనిచేత గరిగె వయ్యన పట్టించుకొని
గౌరికల్యాణము ఘనత పాడుచును
చేరి వుభయకడల సేసలు వేయగ
తన సతిచేతి దీవెన తానందుకోని
ఆ సన్నాహముతో కదిలిరి తన
అనుజులు తాను

ఇల్లు వెళ్లిపోగాను వీథిలోనుండి
భేతాళునికి ఇంగలపు పెంచు ఎదురాయె
పిల్లలు కాట్లాడి భేతాళుని కాళ్లకు
పెనిగె
కల్లగాదు ఈ శకునము కాకవచ్చింది
కరియావుల రాజుతో కయ్యంబు వద్దు
మళ్లి తిరిగి ర''మ్మని మనవిగా
చెప్పెను
అందుకు భేతాళుడు అప్పుడిట్లనియె :
''ఇందుముఖీ! ఈ శకునము పంతంబు
వినవె
మారుజాలపు పిల్లవలె మరుగు
చొచ్చినాను
తరిమి కరియావుల రాజును ధరమీద
కూల్చేను''
అని మొరతోవున్న అతివ మాటలు
వినక
తన శిశువులు తాను ఇరుమేల రాగ
పట్టపగలు దివిటీలు పట్టించుకోని
చేటలతో దుమ్ము చెరిగించుకొనుచు
''ఏడి బంటు తనకు ఎదురేడి',
యనుచు
''ఏడిరా నాతోను ఎదిరించిన వాడు ?
ఎడిరా! కఠారి విరగదన్నిన వాడు ?

ఏడిరా కరియావుల రాజు ? ఏడివా'' డనుచు
అనుచు మదగరువమున అటువలె రాగ
వోరుగంటి ప్రతాపరుద్రునికి వార్త జెప్పేటివాడు
బచ్చన ఎదురాయె బజారులోను
పట్టుధూళి బచ్చనపైబారె నపుడు
బచ్చన్న కోపించి పలికె నావేళ :
' పోతరమున మేకపోతు తుళ్ళినట్లు
తుళ్లుచున్నావు తుళ్లకు వోరి
కావరమున కన్ను కానకున్నావు
పగలు దివిటీలు ఏమిరా బహుచిన్నె ఏమి ?
చేటలతో చమ్మ్ము చెరిగించుట ఏమి ?
వుల్లెడ ఏమి ? నీ వొయ్యారమేమి ?
కలహముకు పోవుచు బాషికము కంకణము ఏమి ?
మగువల పెండ్లాడితే మరి భోగముకద్ద
మొగవాని పెండ్లియాడితే ఏమందురు జనులు ?
చిన్ననాటి పెండ్లి చిటిగోపు నీవు
తలంబ్రాల బియ్యం తగ పోసికాంటిరి
కొరివితో తల గోకికొనినట్లు ఎట్లు
వొదిగివూరికే వుండనివ్వదు పై వము
భూభుకులాధీశ్వరు శతడు యాదవరాజు
పిరికి మాష్టీల గొట్టి బిరుదు విడిపించు కున్నట్లు గాదు
ఆ కరియావుల రాజు నీకు జముకడు పొమ్మి''
బచ్చనమాటలు బాకులై తగిలె
అనిన భేతాళుడు అప్పుడిట్లనియె
"కానివ్వర బచ్చన్న నీవు కావరపు మాటలాడితివి
కదిసి కరియావులరాజును కాడిపార పొడుతుము
వాని కండలు రక్తము గావుపట్టి
మెదడు కతారిపోతురాజుకు మేతగా బెట్టింతు
అప్పటికి భేతాళుడని పిలుతువుగాసి"
అనుచు ప్రతిజ్ఞల బలికె అపుడు భేతాళుడు
తన కతారి పట్టుదారాన ఆయుధము కొలిచి
బోడికలచేతికి భోరున యిచ్చి
"కరియావుల రాజుకడకైన పోయి
నీవు పొడువు కొలుచుకొని దీపైన ఆయుధము
సాధించుమని చెప్పి చయ్యన రాండి"
అనిన భేతాళుని శిశువులు అతివేగ వచ్చి
యాదవరాజుతో అప్పుడిట్లనిరి :

"వోయి కరియావుల రాజ : కలియుగ భేతాళుడు
తన కఠారి పట్టుదారాన కొలుచుకొని
కురుచ ఆయుధమని నీవు కోసపోరేవు గాన
ఏడు జానల కఠారి ఇటు తెచ్చు కొ"మ్మనెను
"కలిగితే మేలాయె కలుగ కుంటేను
కలియుగ భేతాళునికదకు బోడిక నంపు
ఏడుజానలకన్న ఎక్కువైన కఠారి
ఇట్టివి మా గురువువద్ద ఎన్నైన గలవు"
అనిన కరియావుల రాజు అతి పరాక్రమశాలి
తన మనసున వెరువక ధీరుడై పలికె
"కమలనాభుని కృపను కలిగివుంటేను
మేరువు తృణము గావచ్చు, తృణము మేరువయవ్వచ్చు
ఏడు జానలుగాదు ఇక ఏడుజానలు
కఠారి యిటు తెచ్చుకొమ్మనుమీ :
అయిదు జానల కటారి ఆయుత్త తనకు
అవును భేతాళుడు తనకు అన్నగావలెను
తన తలదన్ని పుట్టిన తమ్ముడను నేను

తడవు శాయక తమ ఆయుధాలు తగను పన్నించుక
గ్రక్కున మీ గురువును కదలి రమ్మనుడు"
అనిన భేతాళుని శిశువులు అతివేగవచ్చి
తమ గురువుకు ఆ వార్త తగ జెప్పగాను
ఆవేళ గండె మాధవుడు అడప కేశవుడు
ఇద్దరు నట వచ్చి ఇల నాథుని కనిరి
వేవేగ ప్రతాపునికి విన్నపము చేసి
"సకల జననాథ : సంతత పుణ్యాత్మ :
సకల శాస్త్రపురాణ సంపూర్ణ చంద్ర
శంభుని తీర్థము సేవింత మనుచు
వచ్చిరి యాదవులు వసుధ కంపిం:ప
ఆ యాదవులలోను అతి పరాక్రమశాలి
కరియావుల రాజట మహకార్యావాదిట
కలియుగ భేతాళుడు కట్టించినట్టి
కఠారివంక చూచి కలకల నవ్వి
ఇలలోన మాష్టీనికి ఇది యెంత గర్వమనుచు
భూపతులు మంత్రులు బుధులు జనులెల్ల
ఈ బిరుదు కిందుగా వీగిపోచేసెను

హరివంశముచారము యాదవులము పోట్లాడ అతడు పోవుచున్నాడు"
మేము అనిన ప్రతాపరుద్రుండు హరుషంబు
చూడవచ్చి గవునిచూచి మెచ్చును నొంది
ఎగసి తన్నినాడట ఏడు తునియలుగాను తన మంత్రి వర్గముతో తలపొయ్యసాగె
అందుకు భేతాళుడు అతిరోష పుట్టి

## ప్రతాపరుద్రుడు భేతాళుని, కరియావుల రాజును తన సముఖమునకు పిలిపించుట

"ఏంటిరా: సభవారు వీరు వారనక ప్రతాపరుద్రుని బలిమిన పోయి
కంటసమున మాకు కలియుగభేతాళుడు యాదవుల చంపి వారని ఎన్నేరు జనులు
కట్టరాని బిరుదులు కట్టించినాడు పాళిబెట్టించి అవుపాళి గాకుండ
ఇతడు కట్టిన బిరుదులు అతడు కడకు పోట్లాడింతాము వారినని పోయి
పడదన్నినాడు తె"మ్మనెను
అది యాల కట్టితివని అతని ననరాదు అని ఆనతిచ్చిన ఆడప కేళవుండు
ఇది యాల తన్నితివని ఇతని ననరాదు ఘన వేగమున మాష్టీల కడకు నేతెంచి
కట్టించిన బిరుదులు కడకు పడదన్నిన "భేతాళుడు: మిమ్మున ప్రతాప
వాని రుద్రుండు
చూచి భేతాళుడు బిరుదు సూటిగా బట్టి తొలగక వేగమున తోడి తె"మ్మనెను
నాడు జగతిలో భేతాళుని సాధన యాదవుల మిమ్ము"
యెక్కువ అని చెప్పుదురు అని మాష్టీలకు చెప్పి ఆ రాజుకడకు
ముగ్గురు యాకమై అతని మొనసి అంపి తా కదిలెను అడప కేళవుడు
భంఫితేను కరియావుల రాజు కడకు తానొచ్చి,

"యాదవేశ్వరా! మిమ్ము నేను అడకు తోడితెమ్మని
మా మేదినీశ్వరుడు మమ్మంపినాడు"
అనిన కరియావుల రాజు అతిపరాక్ర మశాలి
పల్లికొండను అయితమరాజును వల్లభన్నను
వేగమె రమ్మని విన్నవించె నపుడు
వైళమె కరియావుల రాజు వారిని రప్పించి
ప్రతాపుని కడకు పంపె ముందుగాను
అంతట ప్రతాపుడు యాదవు లందరికి
పట్టు తివాసీలు పరిపించె నపుడు
కూర్మితో వారిని కూర్చుండ నుంచి
పల్లికొండను చూచి ప్రతాపరుద్రుడు
అప్పుడు ఈరీతి ఆడె నొకమాట:
"ఏ దేశమువారు యాదవులు మీరు?
తెరగొప్ప వస్తిరి తీర్థయాత్ర మీరు
వచ్చి మాష్టీలతో వాదు బెట్టుకొంటిరి
కలియుగ భేతాళుడు కన్నమా ధీరుడు
కలనైన పోరు కావలె నంటారు
కతారి తన్నిన కరియావుల రాజు
పోట్లాడకగాని పోనియ్యనంటాడు
యాదవుల గురువవు ఆదినారాయణు
డవు
ఏమి చేయవలెనో ఇపుడు ఎరిగించు"
మనెను
అతిధర్మ పరుడైన అ పల్లికొండ
ప్రభుని మనసుకు పల్లికొండ పలికె:
"శాంతిగుణములు గల సర్వజ్ఞ మూర్తివి
కార్యసాధన ఎరిగిన ఘనుడవు నీవు
కలియుగ భేతాళుడు కరియావుల రాజు
సరిసాయ ఇద్దరు వక్క సమానమే మాకు
ఇతడు వూరుకుంటె అతడు ఏమీ అనరాదు
కలియుగ భేతాళునితో చెలిమి యేమిటికంటె
తెలిపి కరియావుల రాజును తిరుగ నంపుదుము
కలియుగ భేతాళుడు పోరు కావలెనంటె
ఇలలోన కరియావుల రాజు ఇతనికి జంకడు
వద్దని చెప్పుడీ వసుధేశ్వరులు మీరు
బుద్ధిమార్గము తెల్ప పెద్దలు మీరు
అనిన ప్రతాపుండు అతిసంతసించి

తన ప్రధానులచేత భేతాళునికి
తగను చెప్పించె
ఎంతైన విడువనని పంతంబులాడె
ఆరీతి పల్లదాలు ఆడంగ వినియు
అపుడు పల్లికొండ ఆయితమరాజు
రప్పించిరి కరియావుల రాజశేఖరుని
కరియావుల రాజు గజకంఠీరవుండు
సరగున అనుమంతుని చవితెకొడనుండి
కానున్న ఆందె ఘల్లుఘల్లు అనగ
బాలపెద్దతోను బాలరంబులు వేవ
వెనక వింజామరలు వేటు రుమాలలు
వేయ
ఘాటమైన మంచి గచ్చుటరిగెలు నడిచి
కలిగె సందడి భట్టు కైవారములు
సేయ
విలసిల్లు శృంగారపు వీథుల మెరసి
కదిలి వచ్చెనపుడె కరియావుల రాజు
వచ్చిన మాష్టీడు వసుశధ్వేరునికి
చెప్పె
"మచ్చరమున వక మేడము మరియు
పన్నించు
మేడెము లో చొచ్చి మెరసి పోట్లాడు
తారని
చూడవచ్చేరు ప్రజలు చోద్యంబుగాను
మాపెవాడ, అనుముకొండ మన్నీలు
వొచ్చేరు
కట్టడి కరియావుల రాజు పోట్లాటచూడ
మనుకోటగిరి. ఏజిపేట మగువలు
వొచ్చేరు
అంచితముగ వొచ్చేరు అటు వార్ని
చూడ
గవిచెర్ల, కొంగివాక ఘనులు వొచ్చేరు
రవితేజ ఘనుడైన కరియావుల రాజు
పోట్లాటచూడను
చుట్టుపట్లవారు చూడ వొచ్చేరు"
పురిలోనుకరియావులరాజుపోట్లాడచూడ
మేడలకు నిచ్చెనలు మెచ్చుగా చేర్చి
ఆడశ్రీలు కొందరు ఆటు చూడగాను
మల్లెసాలలు ఎక్కి మరి మిద్దెలెక్కి
మదిరాక్షు లందరు మరి చూడగాను
ఆరీతి చూడంగ అపుడు భేతాళుడు
మదగజము రీతి వొచ్చి మేడెములో
చొచ్చి
చొచ్చి కరియావుల రాజును చూచి
యిట్లనియె :
మచ్చరంబున పిలిచి మరియు
రమ్మనెను
పిలిచిన అతడు మహాభీకరముగాను
కలియుగ భేతాళునితో కయ్యానకు
పోవుచు
అమిత విక్రమశాలి ఆ కరియావుల
రాజు

తమ భావకు దండప్రమాణము తగ
సమర్పించె.
కన్నుల మ్రొక్కిన కరియావుల
రాజును
మనసున దీవించి మరియు పల్లికొండ
పరమాత్ముడై నట్టి పల్లికొండ దీవెన
వరుసతో కరియావుల రాజుకు
వజ్రాంగిజోడాయె
అంతట కరియావుల రాజు ఆ
మేడెముమీదికి వొచ్చె

కరియావుల రాజు వొచ్చెనని కలియుగ
భేతాళుడు
కత్తుల తోరణము కట్టించె నవుడు
కత్తుల తోరణము కట్టించ చూచి
అటువకమేడెము అవతలపడ దుమికె
ఎంతైన భేతాళునికి ఎదిరించి నిలిచి
అటుపలె నిలిచిన అపుడు భేతాళుడు
పెటపెట పండ్లు పెదములు కొరికె
భేతాళుని గంతులు బెదరంగ నిపుడు
భేతాళుడు వొక బొబ్బ పెట్టున నార్చె

## భేతాళునితో పోరనున్న కరియావుల రాజును చూచి పౌరకాంతలు చింతించుట

అతని ఢాకలకు అతని ఆర్భటములకు
కాంతలు పురుషులు కరియావుల
రాజును చూచి
"అయ్యయ్యో! బాలకుడా! ఇపుడు
భేతాళుని
కయ్యంబు నీకెట్లు కలిగెరా తండ్రి!
ఎన్ని నోములు నోమి ఎలనాగ మీ
తల్లి
వోరుగంటి గండికి కోరుబెట్ట కనెను
పున్నమా చంద్రుని పోలికె వున్నాది
నోచిన నోములన్ని వేములి పాలాయె

చందమామవంటి చక్కని కొడుక!
వారిస్తే పోట్లాడుదురు వోరుగంటిలోన
ఎరగక మీతల్లి ఎట్లంపెనో కొడుక!
కన్నతల్లి నీకు కాదు కాబోలు
నిన్నంపి కంటికి నిదరెట్లు వచ్చును!
దయలేక మీతల్లి తమ బంధువులు
తాము
కై చేసి నిన్నెట్లు కయ్యానికి పంపిరి!
నీతల్లి చన్నిచ్చి నిన్ను ఈడేర్చి
కలియుగ భేతాళుని కతారిచేత
బ్రాలాచ్చుగ బ్రహ్మ వ్రాసె కాబోలు

కాకుంటె తోరణ స్తంభాలకు
కట్టించినట్లు
నిక్కమె తీర్థమనుచు నిన్నంపె
కాబోలు
ఇక్కడి కలహము ఎరుగదు కాబోలు
నీ చక్కదనమును నీ రూపురేఖ
చూచేనని మీతల్లి సంతోషపడునొ
కలియుగ భేతాళుని కడు పాపకర్ముడని
ఎరగక కరారి ఏటు కప్పగించె
ఎన్నెన్ని ప్రాణాలు గుత్తగొనెనో
భేతాళుడు
అన్యాయపు దైవము హతము చేయడు
కాబోలు"
అనుచు ఈ విధమున అడులుచూ
పొగులుచూ

పనితల కన్నీరు వరదలై పార
కూతుళ్ల కన్నట్టి కుసుమ సిరిగంధులు
చేతులు పిసుకుచు చింతింపసాగిరి
కొమాళ్ల కన్నట్టి కొమ్మ లందరును
కుమ్మరాము చిచ్చువలె కుమారిలసాగిరి
అన్నలు గలయట్టి అతివ లందరునూ
కన్నీరు పెట్టుచు కడు దైన్యపడుచు
తమలోన దుఃఖించుచు తల్లడిల్లసాగిరి

తమ్ములు గలయట్టి తరుణు లందరును
తగనొప్ప దుఃఖించి తల్లడించేరు
"ఓరుగంటి శంభుడా వుగ్రమూర్తి నీవు
కలియుగ భేతాళుని కరియావుల రాజు
కడగెలిచి పోతేను కంఠాన కోడెల
కట్టేము శంభుడ కడువేగ నీకు
కరియావుల రాజు భేతాళునితో కడు
గెలిచిపోతేను
పందుము సెనగలు పందారము
సేయింతుము
కరియావుల రాజు భేతాళునితో కడు
గెలిచిపోలేను
ఏటేట తీర్థము వచ్చేము శంభుడ
కరియావుల రాజు భేతాళుని కడు
గెలిచిపోతేను

గుడితిరుగ బంగారు గుందుతీగ
తీయింతుమయ్య
కరియావుల రాజు భేతాళునితో కడు
గెలిచిపోతేను
గండగత్తెరతో తలను కత్తిరించు
కునేము
పళ్ళెమున నివ్వాళి పట్టేము మేము"

## ప్రతాపరుద్రుని సమక్షమున భేతాళుడు, కరియాపులరాజుల ద్వంద్వయుద్ధము

అనుచు పురకాంతలు అడలంగ మనము
పటుగతి భేతాళుడు పన్నెను కఠారి
కఠారి పన్నుకొని కలియుగ భేతాళుడు
అటు నిటు పరువళ్ళు అంతయు చేసె
పెళపెళ నార్చు పేర్వాలు భారుచు
వడిచేసి కరియాపుల రాజుతో
వెరువక నిలచె
కఠారి పన్నుకొని కరియాపులరాజు
గ్రక్కున నిలచె
నిలచిన రణరంగ నిత్యకరుణ చూచి
పలికెనా భేతాళుడు పల్లదా లపుడు:
"వోరోరి నాపేరు వొగి చెప్పగాను
ధారుణిలో మాష్టీలు దద్దరిల్లేరు
పచ్చిపాలు తాగిన నొచ్చు నోటి
వాడవుగాక
మచ్చరంబున వచ్చి మాపురి చొచ్చితివి
కొరివితో తల గోకికొన్నట్లుండె
యెరగక కఠారికోల యెట్లు తన్నినావు
కలియుగ భేతాళుని కఠారి పాలుగాకు
ప్రాతఫల ముండంగ వస్తివి యిటకు
నీ శుభఫలాలు నీకు సిద్ధించు
కాచుకో యెటువలె నీ ప్రాణి కాచు
కొమ్మ"నుచు
కలియుగ భేతాళుడు హుంకరించి
పొడిచె
పొడిచిన కనుగొని చేక త్తిన తప్పుకొని
అప్పటప్పటికి వొడిచేసి అదరించి
పొడిచిన
తప్పించుక కలియుగ భేతాళుడు తన
క త్తిచేత
ఆరీతి కరియాపుల రాజు అపుడు
భేతాళుడు
పోరాడసాగిరి పృథివి కంపింప
హుంకారములు పెడబొబ్బలు
అంతింతకూను
ఘీంకారములు పెట్టుచు చేసిరి యుద్ధంబు
తొల్లి మరి దుర్యోధనునితో భీముడుపోరి
నయట్లు
కదసి భేతాళునితో పోరె కరియాపుల
రాజు
బిరబిర పొదుచుచు బెరదాటి
యెగుచుచు

ధరణి కంపింపగ డాకలు చేయుచు
పరిపరి విధముల పట్టి చేయుచును
శరీరమున భేతాళునికి చెమటలు కురిసె
కలియుగ భేతాళుడు కడు సొమ్మసిల్లి
అలిసి నానాదిక్కుల అటు చూడసాగె
అటువలె భేతాళుడు అలుష మొచ్చి
నొంది
దీటు తప్పినవాని వలె దిక్కులు
చూడంగ
అపుడు కరియావుల రాజు ఆ
భేతాళుని చూచి
తప్పక వాని చూచి తా బలికె రాజు:
"కంటి కంటి భేతాళుని కాలి
పరువడి గంటి
కంటి కంటి భేతాళుని కఠారిసాము గంటి
కంటి కంటి భేతాళుని కాలిమెరువడి
గంటి
భేతాళ! ఇందాక పవురుషాలు ఆడితివి
మాతోను ఆడిన మాట లెటుబోయె?
గొల్లవాడని నన్ను పల్లదాలు ఆడితివి
గొల్లవాడను గాను నీపాలిటి పిల్లల
పిడుగును
మధురలో చాణూర మల్లులబట్టి
మద మణచినవాడు మా గొల్లకాడ?
రట్టడి తృణావర్తు రయమున త్రొక్కి
మట్టగించిన– వాడు మా గొల్లకాడ?
ధట్టించి రాక్షసులనెల్ల ధరమీద గూల్చి
మరి కంసుని గూల్చినవాడు మా
గొల్లకాడ?
అతని వొంశము మాది అవని లోపలను
హతము గావింతును పల్లదా లాడిన
వార్ని
తప్పక పొడుతును తప్పించుకోర
చెప్పక పొడిచేటి చెయి నాదికాదు
చెప్పి పొడుతును వోరి శవిర్యంబు
మెరసి
చంపక విడువను చలపట్టి నిన్ను"

## కరియావులరాజు కలియుగ భేతాళుని సంహరించుట

అనుచు ప్రతిగ్నె పలికి అపుడు కరి యావుల రాజు
ఘనుడు తన కఠారి వరదూసి రుళిపించె
కాలనున్న అందె ఘల్లుమని ప్రమోగెను
వొడినార్చి కాళువాటున చూపె
భేతాలుని కఠారి తన చేక త్తిన ఎగజిమ్మె
పేరుచెప్పి పొడిచెను జానెడు కఠారి పెడతట వెళ్లెను
పోరున వెనుదియ్యక పోటు కొసపారక
కరియావుల రాజును తన కఠారిన పొడిచె
పొడిచిన కరియావులరాజు పొంకముగ ధట్టి
చూచి భేతాలుని ఎదురొమ్ము సూటిగా పొడిచె
రెండు పోట్లు తాకి రెణవీథిలోను
కొండవలె భేతాలుడు కూలె నచ్చోట
కాళంగి రుద్రుడై కరియావుల రాజు
అతని కూలంగ పొడిచె అతివేగమునను

## కన్నమాధీరుడు కరియావుల రాజు నెదిరించుట

కార్చిచ్చువంటి వాడు కన్నమాధీరుండు
అన్నను చంపి క్రోయని ఆర్చిన వాడనుచు
కన్నుల కోపంబు కణులుచు పలికె:
"వోరి ఎందు బోతావు వొరిగించి మాన్నను
ధరమీద కూల్చితినని ధర్జించి పలికివి
అతడు వొరిగితే మేలాయె అతని తమ్ముడ నేను
అతని చంపినయట్టి నిన్ను అవనితో విడువ
తనతోను పోట్లాడుమని తన పేరుచెప్పె
ఘనమైన సూర్యకఠార్లు దీసుక
వొచ్చి మేడెము చొచ్చి వైరుకు నిలిచె
ఎక్కుగా క ఠారి చెఱుకులు చేసె

# కరియావుల రాజు కన్నమాధీరుని వధించుట

చేసిన కరియావుల రాజు అతని
చెణుకులు తప్పి
చూచి కన్నమ ధీరుని రొమ్ము సూటిగా
పొడిచె
పొడిచిన కన్నమాధీరుండు పుడమిపై
ఎదురెక్కె-
వడియెక్కి- మాష్టిడు వచ్చుట జూచి
కేళించి శిరస్సు తన చేకత్తిన పొడిచె
కుంభిణిమీద అతని కూలంగ పొడిచె
కొండవలె కన్నమాధీరుడు కూలె
నచ్చోట
విలవిల తన్నుక విడిచె ప్రాణాలు
ఇద్దరిని పడపొడిచి ఇలమీద కూల్చి
పెద్దగా కరియావుల రాజు పెడబొబ్బ
నార్చె
కలియుగ భేతాళుడు కన్నమాధీరుడు
చలపోరి కరియావుల రాజుతో సమిసిరి
యిద్దరు
అతని తమ్ముడు రంపాల కేశవుండు
దండిగా కఠారి తీసుక తా కదిలివచ్చెను
ప్రతాపరుద్రుండు వల్లికొండ అయితమ
రాజు,

ప్రజలు చూడంగ పలుకుచు రాగ
గట్టిగా కరియావుల రాజుతో కయ్యానకు
రాగ
భట్టావుల వల్లభన్న చూచి పలికె
నావేళ :
"వోరీ! పల్లదములు పలుక
వొప్పిదము గాదు
భూవల్లభుని ఎదుట భుజశక్తి మెరసి
బంటు సరిపోయె మరిబంటు అధిక
మాయె
బంటుపంతములు గావు వకరితో పట్టి
పలువురు—పోరాడ భావ్యంబు గాదు
పోరితే మేలాయె పుడమిలోపలను
వారివంశము వారిని వద్దనరాదు
అతని తమ్ముడవు నీవు ఇతని
తమ్ముడను నేను
కయ్యము చేయము కదసి నాతోను"
అని వల్లభన్న అతివేగ లేచె
అపుడు మేడెము చొచ్చి అతడును
తాను
గజ్జెల కఠార్లు ఘల్లుఘల్లనగ
సజ్జముగ కఠార్లు ఝళిపించుకొన్నుచు

# భట్టావుల వల్లభన్న రంపాల కేశవుని చంపుట

కదిసిరి యిద్దరు కడుసాహసమున
బిరబిర పొడుచుచు బెరదాటి యెగుచుచు
చెలగి లంఘించుచు చేకత్తులు తప్పుచు
బలభద్ర రాముడు బలు ముష్టికునితో
చలమున మధురలో చలపోరినట్లు
పురజనులు మంత్రులు భూపాలు
చూడంగ
సరి పరాక్రములంత సాహసము మెరసి
అటువలె పోరాడి ఆ వల్లభన్న
తన కఠారితో అతని పుదరము
కాడిపార పొడిచె
పొడిచిన వడి నెగసి పుడమిపై నొరిగె
పడి ప్రాణములు విడిచె రంపాల
కేశవుండు
ప్రజలు చూడంగ భట్టావుల రాజు
రంపాల కేశవుని రణములో కూల్చి

వడినార్చ భట్టావుల వల్లభన్నయపుడు
అపుడు ఆ సభవారు అందరు చూడంగ
మాషీలు ముగ్గురు మడిసి రనియేరు
శంభుడు ఆటు వారి సాహసము మొచ్చి
కుంభిణిపై కురిపించె కుంభవర్షంబు
అపుడు ఆ సభవారు ఆశ్చర్యపడిరి
గుప్పుగుప్పున కొలుపు గొబ్బున లేచిరి
వీరప్రతాపుండు వచ్చె గృహమునకు
నపుడు
చేగంచె యాదవులు వేంచేసిరి తమ
విడిదికి
భేతాళుని శిశువులు బెగడి యాడుచును
ఆ తావున వుండిరి అతని మట్టువారు
బల్లిదుండైన భేతాళుని శిశువులు
అల్లకల్లోలముగా అడలుచు నుండిరి
అంతపురములోకి ఆ వార్తపోయి

# చిటిగోపు విలాపము

ఆవేళ చిటిగోపు అతివలు తాను
పరుగన నేతెంచి ప్రలాపించుచును
కలియుగ భేతాళుని కడకు తావచ్చి
సమర నిశ్శంకరుడు వున్న చందంబు
చూచి
తన విభునిపై నొరికి తా బడుకొనుచు
ఘనమైన ఎదురొమ్ము కరములుచూచి
కనుబొమ్మ చెక్కిళ్లు కనుక గళము
చూచి
వనజాక్షి ఇట్లని వలపొయ్యసాగె :
"ఏమి హోంకార: వో భానుతేజుండ :
వో విక్రమార్కుడ : వో
సాహసఘనుడ :
కరియావుల రాజుతో కయ్యంబు
వద్దని
పరిపరి విధముల భాషించి చెప్పితిని
నేనెంత చెప్పినా నామాట వినక
పూని కరియావుల రాజుతో పోట్లాడి
నావు
వధియించె నిన్నతడు పధియించగా
విభుడ
తారబుద్ధులు వినక తమ్మునితో వాలి
పోరాడి రాముచేత పొలిసెను తాలి
మండోదరి చెప్పిన మంచిమాటలు
వినక
కొండవలె రావణుడు కూలె రఘుపతి
చేత
కంసుడు సతిమాట కడు చిన్నబుచ్చి
చెల్లెలి శిశువుల చెనకి తా చచ్చె తొల్లి
ఆలాగె నామాట ఆలించి వినక
మడిస్తివి కరియావుల మాధవుని చేత
తమ్ములు ఇద్దరు నినుగూడి ఇక్కడ
మడిసిరి
ప్రాతఫలము ఇట్లు ప్రాసెను బ్రహ్మ
పుడమిన మించినట్లు పోరిన
భుజబలమెల్ల
తొణికి కరియావుల రాజుచేత
త్రుంగెగా విభుడ :
శిశువులకు సాధనలు చెప్పిన హస్తాలు
వసుధపై విరుగంగ వాలెగా విభుడ :
కంబాల మెలిగేటి కడు మంచి
బాహులు
కుంభినిమీదను కూలెనా విభుడ :
అందరు గుండలయిన అసహాయ
శూరుడవు

సరిపోరి కరియావుల రాజుచేత
సమిస్తివిగా విభుడ :
చుక్కలరాజువంటి చూడగల మోము
గ్రక్కున కళదప్పి కందెగా విభుడ :
మెరుగు టద్దముల వంటి మేలైన
చెక్కిళ్లు
ధరణి పాలయ్యేనా తగ నేడు
నావిభుడ ?
పుత్తడిబొమ్మను బోలు నీమోము
నెత్తురు జారెగా నేడు నావిభుడ :
నీ సాధన మెరువడి నీ భుజబలిమి
భూమి పాలయ్యేగా పొలిసి నావిభుడ :
భేతాళుడు ఇన్నాళ్ళు పక్షముగా నీకు
ఈవావున సాయము ఎట్లు
కూడదాయెను ?
కాని శకునాన వచ్చి కయ్యంబు చేసి
కరియావుల రాజుచేత మడిస్తివిగా
విభుడ :
నాకెదురు లేరని నిస్సారము చేసి
అ కరియావుల రాజుచేత
హతమైతివిగా విభుడ :
వొన్నెగల నిగనిగల నీవొళ్ళు జాలి
కుడిచె
అపుడు నీకోను అంతయును జెప్పితిని
నాకల నిత్యమాయె నా ప్రాణనాథ :
పోకుమనగా వొచ్చి పొలిస్తివి
నావిభుడ :
వుర్వి ప్రసిద్ధిగా నీపేరు వుండెగా
విభుడ:"
అని ఆని పలుమారు అతని పేర్కొని
వనజాక్షి మూర్ఛిల్లి వసుధపై నొరిగె,
చెల్లుగా మాష్టీల చంపి వైచినయట్టి
బలిమెల్ల భూదేవి పాలాయె భేతాళ :
అనుచు ఆవిధమున అతని శిశువులెల్ల
అనియేక విధముల అడులుచు
నుండంగ
అపుడు చిటిగోపు అనియేక తడువున
అగ్గళంబుగ అపుడు అతని
పేర్కొనుచు
ఘనతతో నప్పుడు కాంత యిట్లనియె:
"అతి పరాక్రమశాలిఆహవఘనుడ :
అందరివైనట్టి అయ్య భేతాళ:
రాజాధిరాజులు ఇట్లు రమ్మనగా
తేజముగ వెలసిన ధీరుడవు నీవు
నీరూపు నిరేఖ నీచక్కదనము
ధారుణి లోపల దాగెనో విభుండ :
చప్పన్న దేశాలలో సాహసఘనుడవని

చెప్పుదురు మాహాత్మ్యము జనులు వినుతింప సాహస విక్రమశాలి ;
ఎక్కువగాను వింతవానితో పోకున్న తనకు
కలియుగ భేతాళుడవు కదన వీర విహితంబు గాదు"
భద్రుడవు

## చిటిగోపు సాగుమానము

శిశువులచేత పట్టించె శ్రీఘ్రమే పతిని పొందుగా అగ్నిలో పురుషుని
మశానమునకు తన మరుదుల నంపించె దరికొల్పె
భూతలంబున చిటిగోపు భూమి పుణ్యపు నీరాడి భూసురుల సతులకు
తాగొనెను వస్త్రాలు మాడలు వయ్యన నిచ్చె
శకరుల బిలిపించి త్రవ్వించె గుండను జనులెల్ల చూడగ చంపుకు కట్టెక్కి
చందనపు మాకులతో చితిని పేర్పించి తన విభునిపై వొరిగె తరుణి చిటిగోపు

—: o :—

# పాపనూక కథ

## -: కృత్యాది :-

శ్రీ మించు గోపికా శ్రీహరికి మ్రొక్కి
భ్రమరాంబ శివులను ప్రార్థన చేసి
తామరసగర్భునకు దండంబు పెట్టి
అమరంగ శారదకు అంజలి చేసి
చింతలపాటి నూకలాంబను చిత్తాన
దలచి
సంతోషమున గణపతిస్వామిని దలచి
ఎలమంచి గంగను ఎదలోన దలచి
కలకంఠి దొనకొండగంగను వేడి
కవిరాజ చౌషష్టి ఘనులను దలచి

కదిరిమంగళము చినబసవయ్యసుతుడు
శేషవాల్మీకుడు చెలువొప్ప వెంకటాద్రి
చెలువొప్ప వెంకటాద్రి చెప్పిన కథయు
ప్రజలకు యింపుగా పాపనూక
కథయు
రాజితంబుగ ఈ కథ రచయమున
గూర్చి
చెప్పేను వినరయ్య చెపులపంటుగగ
విన్నవారికి సకల విభవములు గలుగు
ధనధాన్య ఆచంద్ర తారార్కముగను

## పల్లికొండ దొనకొండలో కొలువు తీరుట

భావించ దొనకొండ పట్నంబులోను
విద్వాంసుడు పల్లికొండ వెలయ
కొలువుండి
అబ్ధిగాంభీర్యుండు అతి సంభ్రమునను

పుండరీకాక్షుండు బుద్ధులకు పెద్ద
దండసున్న పనులవారిని దాయంగ
నిలిచి
"గోత్రాం పెద్దలను గొబ్బున బిలుపది

ధాత్రిలో తమసరి దాయాదుల నెల్ల
పనులవారిని బిలుచుక పరుగున రండి"
అని వేగ పల్లికొండ ఆనతి విని
పోయి
రాణివాసమునుండి రాజుల బిలిచేరు
పోణిమితో రేపల్లె బుద్ధిమంతులను
రామకులగోత్రమున రమ్మని పిలిచేరు
ప్రేమముతో అందరిని పేరుపేరుననుు
"మకటము మల్లయ్య! మల్లె మల్లయ్య!
నగధీరుడైనట్టి నాచకూళ్ల నన్నయ్య!
పల్లెబోయిన తల్లు! బండారు రాజుల!
పుల్లావుల భూపతి! భూమూడి పోలు!
దామసాని దాత్రి! దండెబోయిన
మంతలి!
చెమడావుల చెన్ను! చెవుల నారయ్య!
నేతివారి ముద్దయ్య! ఖ్యాతిగా రండి!
గోవుదార కోన్నయ్య గోదావరి
లచ్చుమయ్య!
శంఖుదార మల్లయ! జడదారి భూపతి!
కొంకక రాశయ్య! గోవుదారి తిరుమల!
జెట్టిబోయిన చెన్ను! చెవుల నారయ్య!
మట్టేవుల ఎగ్గెన! పెయ్యావుల
భాస్కరుడు
పెయ్యావుల పాపయ్య! బాగుగా రండి!
పిల్లలు లింగన! గౌరిదేవి సాక్షి
కరివరదు కనకన! గ్రక్కున రమ్మి
తరికోడి ధర్మజు! తమకము దత్తాత్రి!
కొమరాల గోవిందు! కొండెబోయిన
కదిరి!
రామనబోయిన రాగన! రాచూడి
లింగన!
రుద్రాక్ష మల్లయ్య! రుషికంటి
యాదన
భద్రాక్ష బసువయ్య! పల్లెబోయిన
సిద్దు!
మెడగోళ్ల పెద్దయ్య! మేకల నారయ్య!
పరువున రారయ్య! పల్లికొండ పిలిచేను
సాదము నరహరి! జక్కము పోతు!
బుద్ధులకు పెద్దవాడు! బూదావుల చెన్ను!
చల్లవారి నారాయుడు! చెవుల
గంగయ్య!
పుల్లాకుల గంగన! పుచ్చ కోనేరు!"
వల్లవులు తిరుమందులు పచ్చిరి వేగ
గొబ్బున రారయ్య గోత్రాల పెద్దలు
విభుడు పల్లికొండ వున్న సముఖానికి
పెద్దల జూచి పల్లికొండ పేరుపేరున
పిలిచి
వద్దకూర్చుండుమనెను వినయతో నపుడు
కర్పూర బాగాలు గ్రక్కున నిచ్చి
అప్పుడు పెద్దలతోను ఆ పల్లికొండ:

## పల్లికొండ పాపనూక వివాహ ప్రస్తావన చేయుట

"విన్నపము చెప్పేను వినరయ్య మీరు
నన్నము నాగినాయుని కొమారుడు
నాచకూళ్ల నాయినికి
నర్రావుల వారింటి నాతిని మనుపడిగి
అరుదార కల్యాణము అందించవలెను
పరగ నాయడు పెండ్లిప్రాయమైనాడు
చదువున సామున సామర్థ్యమునను
మదము ఏనుగరీతి మలయుచున్నాడు
ఈడేరి పాప వారియింట వున్నాది
వేడ్క-తో పెండ్లి చేయవలయును వేగ
పప్పువంటకములు బంధువర్గంబు
మెప్పుగా భోంచేయవలెను మనమంత
సిరిదేవి నగరికి శ్రీఘ్రమే మనమ-
కదలి పోవలెను కడు సుముమూ ర్త
మిపుడు
పల్లికొండబుద్ధి విని బంధువు లందరును
ఎల్లుండి మూ ర్తము ఇది మంచిదనుచు
సంతోషగొనిరి సకల యాదవులు
అంత సంతోషించిరి అతివేడ్క-తోడ
వుల్లాసమున పెద్దలు వుప్పొంగుచు
వేగమె
అందరు ఏమి విచారములు లేక అరిగి
భోగభాగ్యము గలిగిన భూనాథు
నగరికి

తలసాలవద్ద నిలిచి దాదుల బిలిచి
అమరంగ మీరు అంతఃపురమునకు
పోయి
పల్లికొండబుద్ధి విని బంధువు
లందరును
వల్లవుల నగరికి వచ్చినారనియు
కర్పూరబాగాలు కాంతలకు నిచ్చి
ఇప్పుడే సిరిదేవికి వివరము చేయు
మనిరి
వేడ్క-తో దాదులు వేగమే పోయి
దండిగా నగరికి తరుణు లేతెంచి
అమ్మకు అ త్తకు హ స్తములెత్తి
మ్రొక్కి-
కమ్మకొని దాదులు కడువేగ జెప్పిరి:
"ఓ యమ్మ! వినవమ్మ ఒక
విన్నపంబు
రయమున పల్లికొండ రాముకుల
గోత్రము
వేగమే వచ్చినారు వెలది సిరిదేవి!
పల్లికొండ వచ్చినాడు పణతి సిరిదేవి!"
"నగరు శృంగారించుడు నాతులార
మీరు"
వేగంబె దాదులు విస్మయము పొంది
సిరిదేవినగరంబు శృంగారించ సాగిరి

జలతారు చీరేలు చందువలు కట్టిరి
స్తంభాల కలకనూలు గవిసెనలు
వేసిరి
చెంబుల పన్నీరు జవ్వాది గలిపి
చల్లిరి లోగిళ్ళ చెంబులతోను
చల్లని వాసన జవ్వాజి పుణుగు
ఘుమ్మున వాసించు కూజాలలోను
కొమరక్క సిరిదేవి కూటాలనడుమ
కుందనము చెక్కిన కుర్చీలు చవికెలు
పట్టు జముకాణము పరిపించి వేగ
పెద్దల పల్లికొండను ప్రియముతో
రమ్మనుచు
అతి ప్రియముగ దాదులకు చెప్పె
సిరిదేవి
అమ్మసిరిదేవి మాటలకు దాదులు
అతివేగ పోయి
రమ్మని పిలిచిరి రఘుపతి నపుడు
తిరుమండలు వల్లవులు సిరిదేవి
నగరికి
దరవాజ జొచ్చిరి తగ వేడ్కతోను
దండిబలగము జూచి తల్లి సిరిదేవి
వుండిరి అడ్డతెరల చాటున వణిత
లందరును
అల్లుడు పల్లికొండ యాదవులందరిని
కొలువు కూర్చుండుమనెను గోత్రాల
పెద్దలను
మహిపాలుడై నట్టి మాధవు
దయితన్నను
పిలిపించుకొనిరి ఆ పెద్దలందరును
ఆటపాటల వారు అందరు కొలువ
రేపటి కొలువున రేమంతుని పీర
బయట
భూపాలుడై నట్టి భోగదేవేంద్రుడు
వుర్వీశ్వరుడు కొలువై వుండె నావేళ
బారులై చతురంగ బలములు కొలువ
సాటివకెక్కిన సానికూతుళ్ల
భరతశాస్త్రము నెరిగి పాత్రలాడేరు
ధాత్రిశ కొలువున తగ వేడ్కతోను
దండిగా వీడెలు తాంబూరలు
వాయించుచు
మెండుగా నట్టువ మేళములు మ్రోగ
పాతులు మంత్రులు పురోహితులు
సేవింప
సతిగూడి రాగముల్ సొరిది పాడగను
బలుమూక లొకవంక బలిసి
కొలువంగ
పటుభేరి మృదంగములు పరిపరి మ్రోగ
నటనతో కొలువున్న సన్నాహంబు
మెరసి
సంతోషచిత్తుడై సకల భోగముల
వింతగా కొలువున్న వేడ్క రంజిల్ల

అంత వేడుకతో నుండె అయితమ రాజు కొలువున
చింతగా ఆటపాటలవారు అవనీశు కొలువ
దొనకొండ మేళంబు దోలువారి బయ్యసాని
తూనాథు కొలువున భోరు కొలువంగ
సాధనకాళ్ళను బలుజెట్లు కొలువంగ
మేదినీపతులెల్ల మెండుగా గొలువ
భట్టులు చదువంగ బ్రాహ్మలు దీవించ
జెట్టును పెనగంగ చెలువంబు మిగుల
పిచ్చుక బిరుదుపోరు పిగుళ్ళ పోరు
మచ్చరంబున పోక మార్కొనువారు
వెలిచల పోరుపెట్టి వేడుక మించి
తలసాలవద్ద నిలచి తారసిలువారు
తగళ్ళ పోట్లాట తగ వేడ్కపెట్టి
తెగువతో ఇరువంక కొల్చేటివారు
అంగరంగ వైభవముతో అయితమ రాజు కొలువున
రంగుగా కరియావుల రాజను ఘనుడు
దాపల తను దాయతమ్ములు గొలువ
గోపాలవర్గంబు కొలువ ఇరుగడల
అన్నలు తమ్ములు ఆత్మవర్గంబు
వున్నతంబై నట్టి వూడిగంబులును
మన్నీలు దొరలును మంత్రివర్గంబు
ఇల యేలు వైభవము దేవేంద్రు బోలి
బలములు ఇరుగడల బలిసి కొలువంగ

సంతోష చిత్తుడై సకల వైభవమున
అంత వేడుకనుండు అయితమరాజు
ఆ సమయమున అమ్మనగరున నుండి
ఎనయంగ కోలవారి ఎలనాగినేడు
వచ్చి కరములు మొగిచి వక వార్త చెప్పె
"రాజాధిరాజ! రాజశేఖరుడ!
రాజిత గాంభీర్య! రాజ దేవేంద్ర!
కందర్ప జనకుండు పండుముల రఘుపతి
అందరు పెద్దలు అతిసంభ్రమునను
ఏమి ప్రయోజనమో గాని యదు కులాధీశ!
అలరంగ పిలువుమని అంపిరి నన్ను
వేవేగ యిప్పుడు వేంచేయు స్వామి!
బావ పల్లికొండ బంధువు లంపిరి."
కొలువు చాలించెను గోకులాధీశు
కవిగాయక భట్టులు మంత్రులు గొలువ
ఆటపాటలవారిని అందరిని బంపె
సాటువకెక్కిన జాణలు కొలువగా
మన్నీలు దొరలును మంత్రులు గొలువ
పున్నమా చంద్రుండు భూపాలకుండు
అతివేగమున వచ్చె అయితమరాజు
మితి మేరయును లేక మేళములు మ్రోవ
సొంపుతో తలసాల చొచ్చి రాగాను

కంపింప పెద్దలు గ్రక్కున లేచి
వందనము చేసిరి వయిన వయినాన
అందర్ని కూర్చుండమనెను అయిత
మారాజు
అరలేని భక్తితో ఆ పల్లికొండకు
కరములెత్తి మ్రొక్కె ఘనుడు
అయితన్న
హరిగురువు పల్లికొండ అతిభక్తితోను
కరుణతోడుత లేచి కమిగిట జేర్చి
చయ్యన కూర్చుండిరి జముకాణముమీద
అయితన్న కొలువున్న యాదవ
ఘనులు
ఆడాద కూర్చుండమనెను అయితమా
రాజు
కర్పూరబాగాలు కడు తెల్లనాకులు
అప్పుడు తాంబూలము అందరికినిచ్చి
గోకులపతియును గుణవిశాలుండు
తెగువతో గంధము తెప్పించె మరియు
జవ్వాజి కస్తూరి సంపూర్తిగాను
పల్లికొండ పెద్దలకు పశుపతిరాజు
అందరికి నిప్పించె అయితమారాజు
కుస్తరించి అందని కూర్చుండనుంచి
"బంధువులు మీరును బలభద్రశయన
అంచితంబుగ మీరు వచ్చిన పనులు
మాకు ఆనతిమ్మ"నెను
మకటకోట మల్లయ్య మర్ల మల్లయ్య

దిగ్గున తా లేచి చెయ్యెత్తి మ్రొక్కి
"మనవి వినవయ్య! వో మండలాధీశ
మేము వచ్చిన వార్త మీకు విన్న
వింతము
నచకూళ్ల నాయినికి నలినాక్షి పాపను
అంచితంబుగ మేము అడుగ
వచ్చితిమి"
ఆ మాటలకపుడు అయితమారాజు
"అమరంగ కొమరక్క మా(అ)త్త
వుండగను
శ్రీమించు మాతల్లి సిరిదేవి వుండగను
ఆఱూడి పనులకు హరిగురువు
వుండగను
సంతరించి యీడేర్చి సరసాళులు
బలికి
పంతమాడి తెచ్చి మా(అ)న్న భక్తుడు
లేడు
కుంతనాలమ్మవద్దను మందలున్నావి
అంత కాటమరాజు అన్న విరనన్న
వుండగాను
పాపను వియ్యను వుచితమా తనకు
కొమరగిరి వున్నాది అడగవలె మీరు"
ఆ మాటకు పనులవారు అందరు బోయి
పేరుపేరున కాంతల గ్రక్కున బిలిచిరి
ఎంతైన వేడుకతో యాదవశ్రీల

"ఈడైన వియ్యమా ఇంద్రాక్షి మల్లమ్మ!
జోడైన వియ్యమా సుందరమించు మల్లమ్మ!
మకటకోటి మల్లమ్మ! మర్ల ముళ్గారమ్మ!
ముక్క-పద్మ రవణమ్మ! ముత్యంపు బొమ్మ
నెరవైన వియ్యామా నేతి మూర్తమ్మ!
శ్రీమించు వియ్యమా! సీతకు సరివొచ్చు
పాయరాని వియ్యమా పందుముల పాప!
దయగల వియ్యమా దామసాని తల్లమ్మ!
సరివచ్చు వియ్యమా సట్టు మారమ్మ!
దండిగల వియ్యమా దండెబోయన రంభ!
పుల్లాకుల భూపతమ్మ! భూమాడి పోలు!
మల్లెబోయిన రామక్క! మాసతి లక్ష్మి!
ఆవపువ్వుల అమరమ్మ! ఆమృర్తపు చింత!
చెవుల శంకరమ్మ! జెట్టిబోయిన గంగ!
గోవుదార లక్ష్మమమ్మ! గొబ్బున రమ్మి

శివరాత్రి వెంగళమ్మ! చెప్పుదాల బుచ్చమ్మ!
నాచకూళ్ల నందమ్మ! నేతి ముద్దమ్మ!
దాసిన వియ్యమా దాయాదులార
రారమ్మ మీరంత రాముకుల గోత్రము
చేరువ వియ్యమా జెట్టిబోయిన కొండ!
కొమరగిరి వోయక్క! గొబ్బున రారమ్మ
తామసించక మీరు తర్లి రారమ్మ
పులిముద్దుల దేవమ్మ! భూపతి అక్షమ్మ
ఇలధరుని చెంగమ్మ! ఇంద్రుని పోత!
చంద్రుని చెన్నమ్మ! శంకరుని మల్లు!
కనకనందుల కనక! గాలము లింగ!
సంగమేశ్వరుని సంగ! సారంగ రాము!
పొలతిపువ్వుల బంతి పుల్లావుల పుల్లు!
చెన్నకృష్ణుని చెన్ను! చెవుల నారమ్మ!
పందుముల పద్మక్క! బండారు ఱంగ!
చెల్లాలా రావమ్మ శంకరుని కొమ్మ!
ఆత్మబంధువులు మీరు ఆవపువ్వుల పీరమ్మ!
అంగనలు రారమ్మ అచ్యుతుని పేరు!
గోవిందుని కోనమ్మ! గొడ్డటి సిద్ద!
కొండగొడుగు గొల్లమ్మ! గోవుదార గోప!
మాధవుని గవరమ్మ! మచ్చావుల కేశవమ్మ!

మల్లెబోయిన మాధవమ్మ! మజ్జేవుల కదిరి!
ధీమంతుని చెన్నుడు దినకరు శోభు!
జొత్తుల జోగమ్మ! దొంతుల పోలు!
చింతల నారమ్మ! శ్రీధరుని సింగు!
భాగీరథుని చెంగమ్మ! పెయ్యేవుల రంగ!
జమ్ముల సానెమ్మ! సఖియ రావమ్మ!
పతిపాల సూరమ్మ! పశుపతి పాప!
పురుషోత్తము కృష్ణమ్మ!బుద్ధుల బూశు!
ఎల్లావుల ఎల్లమ్మ! ఎన్నముద్ద చెన్ను!
జిడ్డిబోయిన రొల్లమ్మ! జడదారు కోలు!
అవపువ్వుల చంద్రమ్మ! చుక్కవుల సోము!
తరివారి తల్లమ్మ! జక్కము జన్న!
రుద్రాక్ష బసువమ్మ! రుద్రాక్ష చంద్ర!
పిన్నబోయిన చెన్ను! ప్రీతితో రమ్మ
తగనొప్ప బంధువులార! వో తరుణు లారా!
అంచితంబుగ రారె వో అక్కలార!
సిరిదేవి రమ్మవెను శీఘ్రమే రాండి''
సిరిదేవి కోడండ్లు చిత్తరువు ప్రతిమలు
కొమరగిరి కోడండ్లు కొమ్మలందరును
ఎరణపు తెల్లంపు యింతి అక్కన్న
భామ లందరు వచ్చి పాలకిలెక్కి
భూషలు లందరు వరుసతోడుతను

పన్నెండు పాలకీల నడుమ భామ యరణప్ప
నిండిరి సిరిదేవి నగరంతా నెలత లావేళ
కొమరగిరి మొదలైన గోపికా స్త్రీలు
రమణులు సిరిదేవినగరంత నిండిరి
ఆరునూరు పెద్దలు అందరు నపుడు
సిరిదేవి మొదలుగా శీఘ్రమే వచ్చి
"కొమరగిరి వో యక్కగోత్ర చింతామణి!
కమనీయ నవరత్న గద్దెపై కూర్చుండ మనిరి
పిన్నల పెద్దల పిలిపించుకొనిరి
వద్దనున్న పనులవారు వైళంబె పోయి
కల్యాణ పురోహితునికి కరములెత్తి మ్రొక్కి
బల్లిదులైనట్టి బ్రాహ్మణోత్తముల
వీరువ పురోహితుని ఎలమి రమ్మనిరి
పోలరాజునాటి పురోహితుని పొందుగా బిలచిరి
కదలిరి పనులవారి వెంట గ్రక్కున యపుడు
వడివడి తమ ఇండ్లకు వచ్చిరి వేగ
గడియలో బ్రాహ్మలు గంధమక్షింతలు
ధరియించి రందరు తగ వేడ్కతోను
పురోహితు లందరు పూని వేగంబె
పంచాంగములు చాత పట్టుకొని వేగ

మించిన వేడ్క-తో మెరసి ఏతెంచిరి
ఎండపల్లెయలు ఏగురు పురోహితులు
దండిగా నగురుద్వారంబు జొచ్చిరి.
వచ్చిరి బ్రాహ్మలు వసుధేశు కడకు
బ్రాహ్మలకు దండమని పలికి
రందరును
బ్రాహ్మలు ఆశీంతలు పల్లికొండకు
యిచ్చిరి.
ఆశీర్వదించిరి అయితమారాజును
భూసురోత్తము లయిన పురోహితులకు
నెల్ల
వాసిగా విడియంబు వారి కిప్పించిరి
"గాంభీర్యులైనట్టి ఘనులార వినుడ
పల్లికొండ పెద్దలు పాప నడుగవచ్చి
నారు
పల్లవపాణైన పశుపతి చెల్లెలికి
నాచకూళ్ళ నాయినికి నలినాక్షిపాపకు
మంచి మూర్తము చూడుడా మరి
వేగ మీరు
ఎంచగలిగినయట్టి అగ్రజనులార

వైరివర్గము లేకుండ వరుస నిద్దరికి
అయ్యలార చూడుడా అయిన
లగ్నంబు
పేరుబలము నక్షత్రము పెంపు
మీరగను
వారికి మనకును వరుసతోడుతను
ఇచ్చినవారికి యిలమీద యిపుడు
పుచ్చుకున్నవారికి భూసురులార
అక్షయంబుగ చూడుడా అతిసొంపు
గాను"
అని యిట్లు అయితమరాజు అడు
మాటలకు
ఘనవేగమున చదివిరి ఘన
అష్టకములు
గిరిజా కొమారుని కీర్తన చేసిరి
వారిజగర్భుని వాజి ప్రార్థించి
వేదమంత్రములు చదివి వేవేగమును
ఆదిలక్ష్మిని స్తుతియించి ఆగ్రహంబు
లిచ్చి

## పాపనూకకు నాచకూళ్ళ నాయునికి పెండ్లిపొంతన కుదురునని బ్రాహ్మణులు చెప్పుట

పంచాంగములు చూచి బ్రాహ్మణోత్త
ములు
"అంచితంబుగ మీరు అందరు వినుడ
కొమరగిరి సిరిదేవి గుణమణులార
అమరంగ పల్లికొండ అయితమారాజా
నాయినికి పాపకు మంచిగా క్షేత్రము
వియ్యాలు సిరిదేవి వినగాను యపుడు
ఆరునూరు పెద్దలు అందరు వినగాను
కరియావుల రాజు కంపటము వినగాను
భట్టావుల వల్లభన్న ప్రజలంత
వినగాను
తమ్ములు అయితన్న తామంత
వినగాను
సమ్మతంబుగ బలికిరి సభయంత
వినగాను
సరిబలము ఇద్దరికి జననాథ వినుమా
పేరుబలము బాగు బృహస్పతిబలము
లెస్స
చంద్రతారబలము చాలియున్నాది
చంద్రశేఖరుండు జయమిచ్చు మీకు
జన్మనక్షత్రము జాతకము పుటక
ఇల యేలు రాజేంద్ర యెరుగము మేము
వ్రాసింది లేదయ్య ఓ పల్లికొండ"
భాషించి బ్రాహ్మలు పలికినందులకు
పల్లికొండ రఘుపతి పలికె నా వేళ
వల్లవుల పురోహితుడు వంశాబ్ధి
చంద్రుడు
"మాకావర్ష్ణుల మల్లయ్యను మరి వేగ
పిలువుడి"
అతివేగ పిలిచిరి ఆ పనులవారు
జాతకము చదివెను జనులెల్ల యెరుగ

# పాపనూక ఇల్లు వెడలినచో పుట్టింటి సిరి పోవునని జ్యోతిష్కులు చెప్పుట

"కాటమరాజుపుటక కని వ్రాసినాను
నేటవును నామాట నిఖిలంబు లెరుగ
కల్యాణాన బుట్టెను కాటమరాజు
నల్లనివాడు నీలవర్ణము గలవాడు
కాటకోటి లింగముపేరు కాటమరాజు
కోటానకోట్లును కొలతురు అతని
తాతతండ్రులనాటి తరముగాని పగలు
భూతలంబున రిపుల పరిమార్చు నితడు
అప్పుడు వ్రాసినాను అవనెల్ల నెరుగ
పాపను గన్నతల్లి పణతి పెద్దమ్మ
ప్రేమతో సిరిదేవి పేరుబెట్టింది
పల్లవపాణి జన్మంబు ప్రజలార వినుడ
ఫాల్గుణమాసంబు బహుళ బుధ
వారమునాడు
నాలుగో గడియ జమిలి నక్షత్రమాన
పుట్టుక బుధవారమునాడు పట్టపగటివేళ
చెడ్డ నక్షత్రాన జన్మించె పాప
పుడుతానె పాపమ్మ భూమి దన్నింది
ధీరుత పెద్దరాజుకు భూమిగండ
మాయె
అటువెనుక విషపు నక్షత్రమాన
పుడుతానె పాపమ్మ ధరణి దన్నింది
ధరావతి పెద్దమ్మకు ధరణిగండమాయ
పొలతి నక్షత్రాన పులి అయి పుట్టెను
తల్లిగండాన తండ్రిగండాక
ధనముగండాన ధాన్యముగండాన
గోత్రముగండాన కులముగండాన
యిరవొరుల గండాన యింతి జన్మించె
ధాత్రీశ వకమాట తగనొప్ప వినుమ
ఆ పాప పుట్టిన అయిదు దినములకు
మీ అయిదుగురి తండ్రులకు
అమ్ములు నాటి
చిత్రభాను సంవత్సరమున కత్తులు
నాటి
చిత్తజల్లుగ పోరి చెల్లి రయిదుగురు
బుధవారంనాడు పుట్టెను భూపాల
వినుమ
లేదనరాదు కీడు లెస్సగాధయ్య
యిచ్చిన వారిండ్లు యిలమీద క్రుంగు
పుచ్చుకున్న వారిండ్లు భూమ్మీద
కలుసు
ఎదురిండ్లు మనవు యేక పుణికె
పాపకు

విధి యంశతో బుట్టెను వినపయ్య చెల్లెలు
మధ్యానాన పుట్టెను మగువ పాపన్న
కదయ్య నగరు వెళ్ళనీయంగరాదు
మంచిది గాదయ్య మనువిచ్చినప్పుడు
కొంచెపడుదురు మీరు గోకులాధీశ
ఆంటనే వుంచుకోండి యిలువెళ్లకుండ
మాటవాసి దక్కదు పెద్దరికము లేదు
రాజలక్ష్మి తొలుగు నగురెళ్ళినపుడె
పూజలక్ష్మి తొలుగు పుట్టిందివారికి
అత్తవారియిల్లు అభివృద్ధి అవును
చింతలు తోచును సిరి తొలగిపోవును
కడపదాటి పోతేను కన్నవారికి నమ్మిరాదు
పుడమీశ పాపను పుట్టింటనే వుంచి
ఇల్లటముగా వుంచి యింటనే పెండ్లి
చెల్లెలు పాపకు పెండ్లిచేయుడి మీరు
ఇల్లటము వుంచితేను యిచ్చినవారికి
పుచ్చుకున్నవారికి చల్లగా వుండును
చల్లగావుండును సరిగాను యిండ్లు
నారికేళములకు సీరు నడిచిన యట్లు
తిరుమందులు వల్లవులు చిరకాల ముందురు"
పౌరోహితుల మాటలకు భూపాలు డైతన్న
"సిరిదేవి ఓ యమ్మ మీ చిత్త మేమనుచు
ఏమి ముందరిబుద్ధి యెటువలె వుండునో
సోమశేఖరుండు ఈరీతి జేసెను పాపను
పాపపు బ్రహ్మదేముడు పాప నూకమ్మకు
శాపంబు బెట్టెను చెల్లెలికి తొల్లి
ఎలమితో నా నగుర యిల్లటముగాను
చెల్లెలికి పెండ్లి సేయదు తల్లి
కొమరగిరి వున్నాది అడుగవలె మీరు"

## నాచకూళ్ళనాయుని ఇల్లరికముంచుమని సిరిదేవి కొమరక్క నడుగుట

ఆ మాటలకు సిరిదేవి అడిగె కొమరక్కను
"నామాట వినవమ్మ నలినాయతాక్షి
వల్లవుల గర్భమున వరుష బుట్టితివి
వుల్లములో వక బుద్ధి వకవార్త వినుమ
పుట్టితివి వోయక్క నా పురుషునితోడ
చుట్టాలు సురభివి సుదతి కొమరక్క
చేకొని నామాట చేపట్టవమ్మ
అటువెనుక నీవు పుట్టి అత్త వారింటికి
మాటవాసి దెచ్చిన మగువ కొమరక్క
నోములు పంపాద్రిలో నోచిననాడు
అమితమగ నోమితిమి అప్పచెల్లెండ్లు
అడుగుదాటని యాజ్ఞ అక్క కొమరక్క
కడువేడ్కతో పెండ్లిగాజేయవమ్మ
భక్తవుంచు కొమరక్క పాపన్నమీద
నిమ్మళించి నామాట నీవు వినవమ్మ
గోత్రాలు పాడను కొమారైను యిచ్చెను
నడిపించు కొమరక్క న్యాయంబుగాను
పెంచినాము పల్లికొండ ప్రేమమీరంగ
తల్లిదండ్రుల మారు దైవంబు మారు
యెంచను పని లేదు యెవ్వరము మనము
రెండిండ్ల వారము లెస్సలై వుంటిను
నిండిన బలగము యెడబాయ లేదు
వుండవలె వో యక్క వుర్విలో మనము
మండలపతులకైన మంచిది గాద
ఇంటనే వుంచి యిల్లటముగాను
బలిమిగా కలకాలము బ్రతుకవలె మనము
నాయిని నానగుర నాతిపాపమ్మకు
వో అక్క యిల్లటము వుంచుమా నీవు
యిచ్చిన వారును పుచ్చుకున్నవారు
ఎచ్చుగా బ్రదుకవలె యెల్లకాలంబు
కులమును గోత్రములు గుణములు యెంచ
పరవారము గాము, పాపకు నాయినికి
వరుషతో యిద్దరికి యీడు జోడగును
యిల్లటము వుంచి యేలింతు భూమి
పదేడు క్రోళ్ళ పాయకట్ట మొదలు
అర్థిగా ధూపాడు అమర యిచ్చేను

ముప్పైమూడు నేలకోటలు మూడు గడిదుర్గాలు
యెచ్చుగా నాకొమాళ్ళు యేలుచున్నారు
పరగంగ దొనకొండ పారుపత్యమ్ము
సకల సంభారంబులిత్తు
అరమర లేదు వో అక్క- కొమరక్క
పరగంగ చెరుకున పండు పండిన యట్లు

వుంతును యిల్లటము వుంచు కొమరక్క-
అనుమానపడవద్దు అక్క-రో నీవు"
అని యిట్లు సిరిదేవి ఆడు మాటలకు
సిరిదేవి మాటలకు కొమరమ్మ-
శిరసెత్తి చూచి
చిచ్చువలె మండి చేసె కోపమ్ము

## కొమరక్క- నిష్ఠురోక్తులాడి నిరాకరించుట

"ఏమి మాటలాడేవు యీరీతి సిరిదేవి
నేరని మాటలాడేవు నీతియు మరచి
పడుచు నడగ వస్తేను పంతమాడేవు
ఎడపగా కస్తూర్తి మాటలాడేవు
కలిమిగల వారయితె కడు పేదవార్ని
పలుచగా జూతురు బహువిధంబులను
వుదాసీన మాడేవు వుండదగదనుచు
అదిరిపడి అగ్నిలో నెయ్యి జల్లినయట్లు
చేసె కోపంబు కొమరమ్మ యెంతయిన
ఏమి మాటలాడెదవు నాతి సిరిదేవి
కలవారు కలవారు వియ్యమందితేను
కలిమితో కాకర కరనల్లినట్లు
కలవారు కలవారు వియ్యమందితేను
[illegible]

కలవారు కలవారు వియ్యమందితేను
రేలబూసి తంగీడు వరిగినయట్లు
కలవారు కలవారు వియ్యమందితేను
పాలలో పంచదార కలిపినట్లుండు
కలవారు పేదవారు వియ్యమందితేను
నయముతో నల్లచెరుకుగడకు చిరుచేదు పుట్టును
కలవారు పేదవారు వియ్యమందితేను
అరిచేతి బెల్లము చిరుచేదులగును
కలవారు పేదవారు వియ్యమందితేను
పాలలో పచ్చివిషము కలిపినట్లుండు
న్యాయము గాదు నీకు సిరిదేవి
కలిమి బలిమి చేతకలిగినవారు
ఏలాగు నడిచిన యీడు జోడవునా ?

పంచదార పండిట పాలవాన కురిసిన యట్లు
కొంచవడక మీరు కూడుండరమ్మ.
పేదవారముగాన నీకు ప్రియము లేదాయె
కాదని నడువను కడవారమటవె
కాకుంచె నీవింత కాకపడనేల ?
నాకు నిష్ఠూరంబు వద్దు సిరిదేవి
మావంటి పేదవారు మాకు లేరయిర ?
మీవంటి కలిగినవారు మీకు కలరమ్మ.
చవుక చేస్తివి నన్ను యీ సభవారిలోన

అన్నమారు అని నేను అడుగవస్తేను
చిన్నమాట లాడితివి సిరిదేవి నీవు
అడిగితే యిప్పుడు అయిన కొదవేమి ?
పుడమిని పల్లికొండకు బుద్ధి లేదాయె .
ఏనుగమీది వార్ని సున్న మడిగినయట్లు
చనువులేని చంక యెక్కిన సామ్యమాయె నమ్మ
పంపాద్రిలో అన్నలకు పాయదెరువు లాయె
పంపు లెర్పడి పోయిరి పంచకాండాలకు

## కొమరక్క తన అన్నలను తలచుకొని వలపోవుట

శ్రీకూర్మము బోయెను సింహాద్రి అన్న
శ్రీకూర్మ మనియేటి పట్నము కద్దు
ఆ శ్రీకూర్మములోన పెరుమాళ్ళు అనే దేముడు గలడు
చోరులు దేముని సొమ్ము లెత్తుగపోగా
నంబుల వెనుకవేసుక పోట్లాడి చెల్లెను సింహాద్రి అన్న
నా సైదోడు అక్కడ సమసిపోగాను
సాగెను నీమాట సాగలేదు నామాట

పోకుమన్న కల్యాణము పోయె పెద్దన్న
కానుపులకొరకు కల్యాణమ్ము బోయిరి
కల్యాణము పోయిన వెనుక కలిగిరి బాలలు
బాలలు కలుగుతానె బంధువుల కలియడాయె
కులపగలు గావు అంశకు గోత్రపగలు కావు
మారాచవారికై మరి దండువెడలి

వాలి కేతవరాజు మీద వరిగె పెద్దన్న
నా సైదోడు అక్కడ సమిసిపోగాను
సాగెను నీమాట సాగదు నామాట
ఏనుగనాథు కొండకు పోయెను యర
నూకఅన్న
ఏనుగనాథు కొండపడమట
ఎర్రభూపతి బలముమీద
ఎరుకల యేనాదుల యెనక వేసుకొని
వెంటబడ్డ బెబ్బులిని వెనకవేసుక
మరియు
మంద జొచ్చిన బెబ్బులిని
మళ్లిపట్టియ్యక
రాజరాజు కదసి రాంగ మధ్యకలన
ఏనుగ ఏనుగను ఎదిరించినట్లు
సామజంబులు రెండు సరిపోరినట్లు
చెలగుచు చెండాడి చేకత్తి నపుడు
వుర్వీపై పుటమెగసి వురుకున వచ్చి
చిమ్మించి రొదచేసి చీకాకుపరచి
కేడించి యెర్రభూపతి చెయ్యి కళమున
దప్పక
కదిసి యెర్రభూపతి కదనవిక్రమశాలి
చేరి ఫిరంగిన నరికి చేకత్తి ని జాడించె
రెండుపోట్లు నాటి రొదబెట్టుచు ధర
మీద
కదిసి ఇముదాళమున పొడిచి త్రెవ్వాలె
వమ్మ

సైటోడు అక్కడ సాగిపోగాను
సాగెను నీమాట సాగదు నామాట
నున్నబెజవాడ కొండకు పోయెను నల
నూకఅన్న
నున్నబెజవాడ యేలేటి నూకరాజుల
మీద
కంచుకు పెంచుకు అంకల గాజుకు
సుంకము లేకుండ పోట్లాడి చెల్లె
మాయన్న
నా సైదోడు అక్కడ సాగిపోగాను
సాగెను నీమాట సాగదు నామాట
అన్నలకు తమ్ముడు ఆ పోలురాజు
శ్రీరంగము పోయెను శిముడు
పోలురాజు
అల శిలావంతుల అతివేగముతను
ఎరవొప్ప చోడాని వెట్టికి బట్టె
వెట్టి శాయగలేక యేగురు జంగాలు
పోలురాజు మరుగుకు పొందుగా
వచ్చిరి
మరుగు జొచ్చిన జంగాల మళ్ల
బట్టియ్యక
మందకు వెనుబలిమియైన మసిలి
నాయని బిలిచి
ఏడు ఎద్దుల మరియును కల్లందుల
మరినాయుని బిలిచి
ఆదివిష్ణు బొల్లావును తోడైన గూర్చి

భక్తితో జంగాల పర్వతం బంపె
చోడాని మూకలు తొడరి మీదికి పచ్చె
మంచుదండి బోయమూక మంద
మీదికి వచ్చె
అశ్వాలు ఏనుగులు ఆదికొని దండు
పశువుల మందమీదికి పయనమై
వచ్చిరి
మందమీదికి వచ్చిన బాణములు
మ్రిమీద బడెను
మ్రిమీదికి వచ్చిన బాణములు మంద
మీద బడెను
మందమీద బడిన చిచ్చు చిలకల
మ్రి మీద బడెను
మ్రిమీద బడ్డ చిచ్చు మందమీద
బడెను
గొరిసెలు కాలంగ ధేనువులు
కొమ్ములు వగ్గెను
కొమ్ములు కాలంగ ధేనువులు
గొరిసెలు వగ్గెను
దొడ్డి దేవళము సందున దొడ్డరాజు
యుద్ధము
మంద దేవళము సందున మన్నె
తిరుమందులు వరిగిరి
కొమ్మల పొడవున గోపాలకులు
చెల్లిరి
ఆకుల పర్యంతము యాదవులు
చెల్లిరి
మ్రిపొడవునా పీనుగలు మడియ
పోట్లాడిరి
జంగాలకొరకు మంద లింగపీడు జేసె
బత్తులకొరకై మంద ప్రాణధార పోసె
శిలామంతుల కొరకు మంద శివ
ధార పోసె
వడియబత్తుల కొరకు మంద వరుగ
పోట్లాడి
నా సైదోడు అన్నలు అందరు
చల్లగా వుండేను
సాగును నామాట సాగదు నీమాట
సరిపాలు యిచ్చిరి సమముగా నాడు
నాటి చనుమానము నేడేల వచ్చు
అన్నలు వుండేను నాకెవరు అడ్డ
మాడేరు
మా అన్నలుండె మిమ్మడగవలెనా ?
ఆయెను మీకింత అనుమాన మేల ?
ఇంటనే వుంచుకోండి యిలువెళ్ళకుండ

బంటుపంతము గాదు పాప నీయ
కుంటేను
చలిమిడి బలిమిడి చెల్లదెవ్వారికి
కలిమికొంది చిన్నెలు కాదటవె
భువిని"
అని కోపము జేసి కొమరక్క లేచి
గుణమాడుకోవమ్మ కొడుకు.....
పల్లికొండ పెద్దలార పదరయ్య
యనుచు
వైళమే కొమరక్క వారినగరు
వెళ్లిపోగ
మర్లవాని పిన్నయ్య మర్ల మల్లయ్య
కు స్తరించి కొమరక్కను కూర్చుండ
బెట్టిరి
సిరిదేవి అయితన్న చిన్నలోయిరంత
అరయంగ బ్రాహ్మణుల అడుగంగ
సాగిరి
"ఇల్లటమంటేను యిన్నినేరములు
చెల్లవో కొమరక్క చేసె కోపంబు
మేన త్తగాగాను మెచ్చక పోయె
తాను యిటువలె పోను ధర్మము
యెట్లు
కాదనరమ్మ మీరు కల్లగలవార్ని
మన రెండిండ్లవారము లెస్స వుంటేను
నిండిన బలగము యెడబాయలేరు
తల్లిదండ్రులమారు తామని వుంటిమి
పల్లికొండ పాదమూన పాపనిచ్చేను
కొమరక్క యిటువలె కోపంబు జేసె
సీమలో యిల్లటము వుండేది లేదు
ముందర బుద్ధియేమి యెరిగింపరయ్య
పొంగుచు చెప్పరయ్య భూసురులార!
మూతోడి బెరిగిన గుణరత్ననిధిని
పుడమిని యీరీతి లేదాయె
భూసురులార!
ఇందుకు బుద్ధియేమి యెరిగింపరయ్య"
పందుముల భావతో పరగ అయితన్న
సమ్మతముగా బలికె ధర్మసాక్షిగాను
అమ్మతో వకమాట అనుమానమేల
సమ్మతంబుగా బలికిరి ధర్మసాక్షి
యుగాను

## పాపనూకను మేడలోనుంచుమని బ్రాహ్మణులు అయితన్నకు చెప్పుట

"ఈడేరి పాప వారియింట వుండేను ఎడతెగదు దోషంబు యాదవరాజుకు

కన్నెముదిసి నగర వుంచేను కారాదు
మీకు
కన్నవారికి నమ్మిరాదు కడమేడ
వుంచుడు
నిమళమయ్యేరు సీతియు బోవును
ధర్మవర్తనగల తగ రాజుచెల్లెలు

వుసురుమనుచు నగర వుండగా రాదు
కసువుకుప్ప కాలిన కైవడినుండును
అప్పల చెల్లెండ్లకు అతిసొంపు లేదు
ఏప్రొద్దు యెడలేదు మగువ దుఃఖంబు
చెల్లెలిని మేడ బెట్ట"మని చెప్పిరి
బ్రాహ్మణులు

## పాపనూకకై అయితన్న దుఃఖించుట

వల్లవుల అయితన్నకు వచ్చె కన్నీరు
గోడుగోడున అడలి అయితన్న
కుంభిణిమీద వరిగె
వాపోవుచు అయితన్న వో చెల్లెలా:
యనుచు
పాపిష్టిదైవము పగవార్ని కలిసె
ఆపద బెట్టెను అయ్యయ్యో యనుచు
''ఇటువలె వ్రాసెనా ఈశ్వరుడు నీకు
కొమరక్క యిటుపలె కోపంబు జేసె
సీమలో యిల్లటము వుంచింది లేదా:
ఇటువలె జెప్పిన వినదాయె కొమరక్క
బావరో వో బావ: బలభద్రశయన:
అనాగతము యేష్యము అంతయు
తెలుసు
తేటతెల్లముగాగ తెలిసినవాడవు
వినిపించు వో బావ వృత్తాంతమెల్ల

రక్షించ పోషించ రఘుపతివి నీవు
దీవించ బ్రతికించ దేవుడవు నీవు
తల్లిదండ్రులమారు తమ్ముల యీడేర్చి
వల్లవుల తిరుమంతుల వరుషతో నీవు
బల్లిదుడ యీవరకు బ్రతికించినావు
ఇల్లట ముంచితే యెంత దోషంబు
రాబోదు వినవయ్య: రఘుపతి నీకు
అంబా: యని చెల్లెలు ఆడలంగ నేను
మేరువ చందనాలమేడ ఎట్ల పెడుదు
తొలగక తనకును దోషంబు వచ్చును''
అని కరకంఠుని దలచి అయితమురాజు
''ఎనయంగ సదాశివుని ఏమునవచ్చు:
ఎడజేసెను శిముడు ఇందరిలోన
పాపపు దైవంబు పాపనూకమ్మను
కాపాడక పోయెను కనకమేడ బెట్టెను

ఆవులన్న ఎరుకలేక అబ్బుడపు
చెల్లెలిని
భావించి మేడబెట్ట భావ్యంబుగాదు
కాటమరాజు ఎరుకలేక కవకమేడ
బెడితేను
మాట తనకు వచ్చీని మాధవునిచేత
తాలిమి గలయట్టి తన చెల్లెలిని
ఏలాగు మేడవుంతు ఎడబాసి చెల్లెలిని
అంత్రమేడ నెట్లవుంతును వో యమ్మ
సిరిదేవిఁ
కత్రిని ఎరుకలేక కల్యాణపు చెల్లెలిని
తనకు మేడబెట్టేది ధర్మంబు గాదు
దొసకొండ వారెల్ల దోషమనగాను
బందికాన ఎట్లు ద్రోతు పాపము గట్టుక
అందలాలు పాలకీలు అశ్వములు గలిగి
బాలపాయమ్ముగ పాపనూకమ్మకు
వాలాయముగ మేడనుండ వ్రాసెను
బమ్మ
అప్పలు చెల్లెండ్లు అందరు గలిగి
నిప్పుల బడ్రోయ విపాతమాయె తల్లిఁ
ఏమిమాట జెప్పవు వెలది సిరిదేవి
కటకటా యని పాప కన్నీరుబెట్టగాను
కూటాల దొంతులు కూలక వుండునే
మాతోడ బుట్టినందుకు మరి వేగ మేడ
సుదాశిముడు పాపకు సమకూర్చె నేడు

శివ శివ యని పాప శిపుని
దూరితేను
దండేల కోకలు తగలబడి కాలు
వుసురుమనగ మేడ వుంచిన యపుడె
వసుధలో వర్ధిల్లదు వో యమ్మ
సిరిదేవి
పాలించి తెచ్చిన బత్తుని ఎరుకలేక
తాలిమిగల చెల్లెలిని మేడబెట్ట ధర్మంబు
గాదు
వనర కాశి బోయెను వల్లవుల గురువు
పరిణాన వచ్చి పాప ఏదంటె
ఏమని చెప్పుము అమ్మ సిరిదేవి
క్షేమాన వుండగా తెచ్చెను గురువు
ఆతని ఎరికలేక అమ్మ నే వెరుతు
చేతిలో చెయ్యిబెట్టి చెప్పెను నీకు
అత్తకు నీకు అతడు చెప్పి వప్పగించి
పోయె
మతిగల చెల్లెలు మందలించగాను
మందసాన వేయను మంచిదటవమ్మ
శివశివ యని పాప శిపుని దూరితేను
ఆవులమందనున్న రాజు ఆందోళన
పడీని
ఆవులన్నకు జాబు లంపితే లెస్స
అందరి ఎరుకలేక అమ్మ నే వెరతు
బుద్ధిగల చెల్లెలు పొగలంగ నేను

మంటలో ద్రోయును మంచిదటవే తల్లి: హర్షంబు గాదు తనకు అమ్మ
కాటమ రాజుకు కమ్మలు గ్రక్కున సిరిదేవి"
వ్రాయించి ఆ మాటలకు తల్లి ఆ సుతునితో
మారు జాబులు రాక కాని మాయమ్మ సనెను
బి..వె

## మేడ కట్టించుమని సిరిదేవి అయితన్నకు చెప్పుట

"శ్రీమంతుడ: వినవయ్య చెప్పెద నీకు నిమ్మళించి చుండదు నేడు తన
వుత్తరకాళి బోయెను వుత్తుడు మనసు
గురువు పురోహితుల మాటకు భూమ్మీద
గురువు ఎప్పుడు వచ్చునో కాళ్ళు
ఎరుగంగరాదు నిలువవు కొమార : నేడు తనకనెను
తతికాలముకాక కాని తర్లిరాడయ్యె ఎరపుపుట్టించి గుండె ఎకుర్ల మచేత
అన్నాళ్ళు పాపను ఎట్లువుంతాము : కడుపులోపలి దిగులు కడతేరను
మన్నీడు ఆవులన్న మలమీద తనకు
వున్నాడు కడువేగ అయితన్న కట్టించు మేడ"
కమ్మలు పొయ్యేది ఎన్నడు : అమ్మాడు మాటలకు ఆ రాజసునుడు
కనకమేడ ఎన్నడు :

## కాటమరాజు అనుమతి కావలెనని అయితన్న పలుకుట

"నమ్మినవారి నిటుచేయన్యాయమాతల్లి: సబబుగా వ్రాసి సరసంబుగాను
అరయంగ మేడబెట్ట అరి నీతిగాదు మంతనాలమ్మ వద్దను మందలున్నావి
పేరుపేళ బట్టి పెంపాయె చేల్లెలు కాంతుసంతటివాడు కాటమారాజు
జాబు లంపితేగాని సరిపోదు తనకు అన్నపేరట జాబులు లంపేరు తల్లి"

## సిరిదేవి కాటమరాజుకు కమ్మలు వ్రాయించుట

పున్నమా చంద్రుని వంటి పుత్రుని మాటలకు
కరుణతో బిలిపించి కమ్మలు వ్రాయించె
"శ్రీ పార్వతీదేవి శ్రీగంగ బోలు
మల్లప్పగన్నతల్లి మగువ సిరిదేవి
చల్లని గోధనసంపన్నుడయిన
సతుల వర్జితుండు సత్యచంద్రుండు
భూనురాశీర్వాద పుణ్యవర్తనుడు
జనువన్న శ్రీపాద సేవకుండైన
గోత్రాబ్ధిచంద్రుండు గుణసముద్రుండు
పుత్రుని కాటమరాజును భూపాలవరుని
దీవించి వంపిన జయరేఖవార్త
రవితేజు పల్లికొండ రాముకులగోత్రము
కౌమరగిరి అక్కను గోత్రాలపెద్దలు
నాచకూళ్ళ నాయినికి నలనాఫిపాపను
ఆడుగంగ వచ్చిన ఆ బ్రాహ్మణు లందరును
కడప దాటరాదని కళ్యాణపు చెల్లిని
ఇల్లటముగాను ఇయ్యవచ్చు ననిరి
పల్లికొండ ధనకు భార్యలేక కొమరగిరి వున్నది అడుగుడని పలికె
రఘుపతిమాటలకు రాశ్యము అడిగితిమి
భగ్గుభగ్గున మంది పలికె కొమరక్క
మేనవారిని ఇల్లటము మేమించ మనుచు
వినదాయె కొమరక్క విన్నవించినను
వినకుంటె మేలాయె ఇల్లువెళ్ళనీయలేదు
ఆమెతో అంటేను అలిగిపోయినది
ఆ మాటకు నీతమ్ముడు అంపించె జాబులు
పురోహితులు పాపపుటక చెప్పగా నేను
పొరపొచ్చము లేదు భూసురులవద్ద
కన్నవారి గండాన కాంత పుట్టింది
అన్నలకు తమ్ములకు అభివృద్ధి సొంపు లేదు
ఆవులమందకు పురోహితులు అపజయ మనిరి
నీవు ఏమి బుద్ధి నీతి జెప్పుదువో

మారు జాబులు వ్రాసి
మళ్ళన-పించు"

కమ్మలు వ్రాయించి కాలార్ని బిలిచి
పోయి మంతనాలకు ప్రొద్దున నీవు
కాలారి మారన్న : గడియలో నీవు
మారుజాబులు తీసుక మళ్ళిరమ్మనిరి
పరువున రావోయి పయనమై నీవు
చేరివచ్చి కాలారి వందనము జేసి
కాలారి పయనమాయె గ్రక్కున
నపుడు

బావ పల్లికొండ బంధువులంత
"ఆవులన్నకు జాబు లంపితే మంచిది
కావలెనని వ్రాసునో కటమరాజు
మేడబెట్టు మనునో మేరగల చెల్లెలిని
ఇల్లటము వుంచుమనునో విపరమైన
చెల్లెలిని

ఈ రెండు విచరములు రేపు
విందాము"

అందరిని పొమ్మనెను అమ్మ సిరిదేవి
బంధువులనందరిని పంపె వారిండ్లకు
నందుల సిరిదేవి నగరువెళ్ళి వచ్చిరి
వామాతు లందరు వారిండ్ల కరిగిరి
కొమరగిరి తావున్న గోవింద
మండపముకు

యాదవులందరు వారిండ్లకు చనిరి
గ్రక్కున కమ్మలు కాలారికిచ్చిరి
కడిమాంచేత అయితన్న కమ్మలందిచ్చె
హస్తకంకణాలచేత అందెను కాలారి
ముత్యమంత చద్దిమూట అన్నము గట్టిరి
లెక్క-బత్యము తీర్చి రేపుమాపటికి
తిరిగి రమ్మనిరి మారన్నను
త్వరితముగాను

## కమ్మలు గైకొని కాలారి ప్రయాణము

గడియ ఆలస్యము కాయక గ్రక్కున
వెడలె

పడమట అరజాముపేళ పట్నము
విడిచి కదిలె

గంగదేవళానికి వచ్చెను ఘనుడు
కాలారి

సన్న సూచిగా గంగస్నముఖాన నిలిచి

"నమోశివాయ నారాయణాయ
ముదమొప్ప మాకును మొదటి
వేల్పువమ్మ

తొల్లి మా యాదవులకు తోడై వుంటివి
ఆవుల వల్లమ్మ కొలిచిన ఆదిమహాశక్తి
సిరిదేవి కొలిచిన చిత్తరువుప్రతిమ
కొమరమ్మ కొలిచిన కొంగుబంగారము

అగుమంచి కొలిచిన ఆణిముత్యము
గంగ
ఆవులమందకు నేను అరుదెంచి పోయి
ఆవులన్నకు కమ్మకు అందించి నేను
మారుజాబులు గొంచు నేను మరివేగ
వస్తేను
ఎల్లుండి వేళకు దొనకొండ చేరితినై న
భాగీరథీ! నీకు పారిగొర్ల జంపుదు
పొట్టేళ్లు బోనాలు పొందుగా జేతును"
అని యిట్లు కాలారి ఆ చోటు కదిలెను
అందుండి ఆ మరునాటి పొద్దున
అతిసంభ్రమునను
వోరుగంటి శంభుని దేవళానికి వొయ్యన
వచ్చెను
సవుసూటిగా శంభుని సవుద్రిష్టిన
నిలిచి
"వోరుగంటి శంభుడా! వో స్వామి నీకు
ఆవులమందకు కమ్మలు అందించి నేను
ఎల్లుండి వెలివేళకు దొనకొండ
పట్నము చేరితినై న
ముందర చుంటపమునకు మున్నూరు
దివ్వెలు
ఎనక మంటపమునకు ఏనూరు దివ్వెలు
ఏర్పొద్దు శివరాత్రి వేడ్క సేవింతు"
అని మ్రొక్కి కాలారి ఆ చోటు కదిలె
వుండే అగుమున గునుకుపరుగున్ను

తన పొడవు తంగేళ్లు తను దాటుకొనుచు
గునుగు పేరెమున కాలారి గుండ్లకమ్మ
దాటి
కొచ్చెర్లకోటకు గొబ్బున వచ్చె
శితవులు కూసేటి చినలంకలో వెళ్ళి
బెబ్బుళ్ళు కూసేటి పెదలంకలో వెళ్ళి
చంద్రమాకులలో వెళ్ళి సాగెను
కాలారి
చిలకచర్ల పాయ, సిద్దేశ్వరుని కనుమ
కుంతనాలమ్మ కనుమ, మరికొర్ర
పోలూరు
ఏనూతల పాయ, ఎలుగుల బయలు
చన్నీళ్ళ చెలమలకాడికి మారన్న
చయ్యనవచ్చె
అచ్చట కూర్చొనెను అపుడు కాలారి
దేవుని ఆవులు నీళ్ళకు వచ్చిన
జాడలు జూచెను అన్నకాలారి
మొఖమార్జనము జేసె కాలారి మారు
తిన్నగా తిలకము దిద్దెను నుడుట
చుత్యమంత సద్దిమూట అన్నము
విప్పెమ
మూట అన్నము మూడుపాయలై
వుండె
వకపాయ అన్నము యర్రంగ వుండె
వకపాయ అన్నము పచ్చంగ వుండె
వకపాయ అన్నము భాగాను వుండె

అన్నమువంక జూచి కాలారి
ఆశ్చర్యపడెను
చెల్లబో యీ అన్నము యేమిసేతు
ననుచు
వకపాయ అన్నము జలధిలో గలిపెను
వకపాయ అన్నము పశుల కిచ్చినాడు
వకపాయ అన్నము మత్స్యాల కిచ్చెను
వకపాయ అన్నము తానారగించెను
సద్దిదిన్న గుడ్డ జలధిలో గలిపె
తెల్లని నీళ్ళ చెలమ చేకుల పాయ
కూరపెంట రాచయముల వద్ద
రాజుమంద లుండగాను
ఆవుల జాడలు జూచె అతివేగ కాలారి
అతివేగమున వచ్చెను ఆవులమంచలోకి
తొంభైకోట్ల నక్రావుల తుల్లమిగ
జూచె
ఎనభైకోట్ల నక్రావుల వేగమె జూచెను
మూడుకోట్ల బోడావుల ముదమొప్ప
జూచి
ఆడాడ నిలచి వచ్చె అన్న కాలారి
బొల్లావు బసుఖన్నను భోరున జూచి
చల్లవారి పుల్లఎద్దును చయ్యన జూచి
మర్లవారి మట్టిపెయ్యను మరి వేగ
జూచె
ప్రొద్దువంక చూడని భోగావతి
కన్నెల
ఎడ్డువంక చూడని యాపారి కన్నెలు
ఆంబోతువంక చూడని అన్నెకారి
ఆవులు
అడుగుసన్నాలు అద్ది నక్రల జూచి
పిక్కలు సన్నాలు పిగిలిన నక్రలూను
కొమ్ములు సన్నాలు గోస నక్రలును
సన్నాసిఆవులు సలుగు చెన్దులును
మముచుల మాచకమ్మల మరి వేగ
జూచి
ఆవుల పెయ్యల అతివేగ జూచి
గోవుల గోపాలకుల గొబ్బున జూచి
నడిమందకు వచ్చే వేళకు నడిరాత్రి
యాయె
ఆవేళ కాలారి ఆలోచన జేసి
ఆవులన్నకు కమ్మలు ఈవేళ
అందీయరాదు
రేపు ప్రొద్దున కమ్మలు యిత్తాము
అనుచు
ఆరాత్రి కమ్మ చెన్నమనాయునివద్ద
గ్రక్కున నిద్రించె కాలారి మారన్న
ఆ రాత్రి ఆవులమందలోన
కాటమరాజు
నలభైనాలుగు స్తంభాల నామదీరు
గుడారు
ఇరువైన నాలుగు స్తంభాల
హిమకైతరువు

పదహారు స్తంభాల పందిరిగుడారు
పందిటి గుడారుక్రింద
ముప్పైమూడు స్తంభాల ముత్యాల
పందిరి
ముత్యాలపందిరి క్రీనీడ దేవేంద్ర
అరుగు
దేవేంద్ర అరుగుమీద కొలువుదీరి
వుండెను
కాటమరాజు మరది పద్మనాయుడు
భట్లు చదువంగ బ్రాహ్మలు దీవించ
జట్లు తమలోన సాదనలు చేయ
రంభనాట్యములాడుచు
రమణతోడుతను
ఆటపాటలవార్ని అందర్ని రమ్మని

అంతట రెండుజాములు అటు
ప్రొద్దుపోయె
కొలువు చాలించెను కులదీపకుడు
జలక మొప్పుగ నాడి శంభుని
పూజచేసి
విమర్శతో రాజు వియ్యాలు తాను
అమరంగ భోంచేసి అందరు లేచి
పరువమైన పువ్వుల పానుపుమీదను
వరుసతో కాటమరాజు వనర నిద్రించె
నీరుబుగ్గ కంటికొనలకు నిద్రయినవచ్చె
కలవలవంటి కన్నులకు కప్పెను నిద్ర
చేమంతిరేకుకన్నులకు చేటునెద్ర
నచ్చెను
వాలారికన్నులకు వచ్చెను నిద్ర

## కాటమరాజుకు దుస్స్వప్నమగుట

కలగని మేలుకొనె కాటమరాజు
నడుము నక్కున విరిగి నాయుని
బిలిచె
"నాయుడా వింటివా నా చిన్నిమరది
వో అయ్య వినవయ్య వొక
విన్నపంబు
కట్టార బల్లావరము: కాణాచి
కా... యప్ప :

గూడూరు భండ, అత్మకూరు
బంతులు :
ఆశేటి మరది పద్మనాయుడా :
కులమున యెలమనాయుడ, చెలిమిని
గొల్లి
చెలికాండ్లచిత్తమా : చెరుగునపైడి :
నాదిండ్ల పెండ్లికుమార నా చిన్నమరది
ప్రతికూలభైరవ, కమలనాధాయణా :

మంతనాలచిలుక,మరది పద్మరామువా: కన్నకల చెప్పసాగెను కాటమారాజు
ఎన్నడు కలగన్న వేగంబె మరతు "ఏమి చెప్పుదు నాయుడ యేమందు
ఈరాత్రి కలగంటి యేమి చేయుదు నేను
నాయుడా: మన మందచుట్టూర గుడార్లు పన్న
కలగన్నప్పటనుంచి కాలు నేల బొ॒దదు కలగంటి
గుండె పగిలి కడుపుకో మన మందలో కోడెలు యెద్దులు
గుబులుకుడిచీని గుంపులుగూడ కలగంటి
తలగడదిండ్లును త్రాచుపాములై ఆవులు పెయ్యలు అడల కలగంటి
పొర్లెను మన మందమీద సన్నని సోనవాన
పరచిన మల్లెలు పాములై పొర్లెను కురువ కలగంటి
ఎడమకన్నదిరెను వెక్కు జాలుపుట్టెను మన మందకు తూర్పున బిళ్ళలబోడు
కుడికన్ను అదిరెను గుండె జాలిపుట్టెను పుట్ట కలగంటిని నాయుడా నేను
జాముజాముకు వళ్ళు జాలుపుట్టింది మన మందలో వున్న ఆబోతుచెల్లెలు
తనకు అర్లచ్చ మట్టిపెయ్య
కలగన్నప్పటినుండి కాలు నేలబొందదు మందలోపల వెళ్ళి మళ్ళి మళ్ళి
తనకు కన్నీరు తరగదు నాయుడా" చూచుచూ
అని యిట్లు కాటమరాజు ఆడు ఎదురున్న బిళ్ళలబోడు ఎక్క
మాటలకు కలగంటి
విని యట్లు పద్మరాఘవుడు ఇట్లని అంతలోనె తాను ఆశ్చర్యముగాను
పలికె: కల్యాణపు చెల్లెలు కన్నీరుబెట్టు
"బావరో ఓ బావ కాటమారాజా: కలగంటి
ఏమి వార్త వింటివిా ఏమి కలగంటివి తల్లిగర్భమున తాను జనియించి
నీవు కన్న కలలు మాకు జెప్పినను ఎన్నడు నాచెల్లెలి గురుతెరుగను
తెలివిగా విప్పేను తెలిసినట్లుగాను" నాయుడా
అని యిట్లు పద్మనాయుడు ఆడు కన్నెపాయమున కటకట సురభి
మాటలకు

బోడెక్కి అంబోయని బోపెట్ట
కలగంటి
తోళపు కలగాదు నీకు తోచిన
మాతము
మన డేరాలచుట్టుక ధేనువులు
అడిలింది యేమో
నాయుడా ఆ కల నాతోను జెప్పుమా''
అని యిట్లు కాటమరాజు అడు
మాటలకు
నడుము నక్కున విరిగి నాయు
డిట్లనియె:

## పద్మరాఘవుడు కాటమరాజుకు కల విప్పి చెప్పుట

"ఏమి జెప్పుదు బావ యేమందు నేను
మనమందకు డేరాలు పన్నినందులకు
మన అమ్మ వున్న ధనముకొండకు
పడెగదె కలలు
మన మందలో ఎద్దులు కోడెలు
గుంపులు కూడినందులకు
గుత్తమైన ధనముకొండ గుండుమూక
లగును
ఆవులు పెయ్యలు అడిలి నందులకు
పాపమ్మ చెలిక త్తెలు భామలందరును
లేతమామిడి చిలక,రెడ్డివారి కొండ,
కమ్మవారి గౌరమ్మ కాంతలాదిగను
ఎంతైన కోమటివారి యెలనాగ
మొదలు
చేడెల కన్నీరు చెరువులై నిండును
కాంతల కన్నీరు కాల్వలై పారు
మగువల కన్నీరు మడుగులై నిండు
మనమందకు తూర్పున బిళ్ళలబోడు
పుట్టినందులకు
ఆ బోడు మేడకు పడును భూపాల
చం ద
మన మందన వున్న ఆబోతుచెల్లెలు
ఆర్ల చామటపెయ్య
మందలోపల వెళ్ళి మళ్ళి మళ్ళి
చూచుచు
ఎదురున్న బిళ్ళలబోడు యెక్కి
నందులకు
చెల్లెలు మేడయెక్క పంతమున్నాది".
కడువేగ నాయుడు కలవిప్పి నపుడె
తాగన్న కలలు చెల్లెలికి నాయుడా
కాణమాయె

నిప్పులలోన నాయుడా నెయ్యి జల్లి
నట్లాయె
తనలోన దుఃఖము తలపోయగాను
కలజెప్ప కలవిప్ప కడు తెల్లవారె
చంద్రుడు గూకెను చుక్కతాళి బొడిచె
కుక్కుటములు యెలుగెత్తి కూసె
నంతటను
కొండతూర్పున నిలచె కోరి
భాస్కరుడు
ఇనుడుదయాద్రి యెత్తిన యపుడు
యాదవకులపతి మొకమార్జనము జేసి
అతిచేగ సంధ్య అనుష్ఠానము దీర్చి
తివాసిమీద ధీరుడు కూర్చుండగాను
దొనకొండ కాలారి తురుతురాగాను
రాచమంద కంపటీలు కాలారిని చూచి
రాజుతో చెప్పిరి రాచకంపటీలు
కాలారి వచ్చెనంటేను కాటమరాజు
తమ్ముడు సంతోషపు జాబులు తనకు
అంపినాడనుచు
రమ్మని సెలవిచ్చె రాజునలనన్న
కాలారి మారన్న గ్రక్కున వచ్చె
ఆవులమందరాజుకు అస్తములెత్తి
మ్రొక్కెను
ముకుళిత హస్తుడై ముందర నిలచె
కాలారిని జూచి కాటమారాజు:

"దొనకొండనుండి తురుతుగా వస్తివి
ఘనవేగ జెప్పుమా కాలారి నీవు
క్షేమాన వున్నార ధనముకొండ
రాజులు
సోముకులగోత్రము శుభమై వున్నారా:
బంధువులు అయితన్న పల్లికొండ
రఘుపతి
నందులు సిరిదేవి నాతి కొమరమ్మ
లెస్సగా వున్నార వోయి కాలారి
పోచయ్య ముమ్మయ్య పుత్తమారాజు
అన్నలు తమ్ములు అతిసంభ్రమునను
వున్నార క్షేమాన వోయి కాలారి
ప్రజలు ధనముకొండ పట్నపు
వర్తకులు
విజయమున మంత్రులు వీరంత లెస్స
వున్నారా ?
చెల్లెలు పాపన్న క్షేమమా కాలారి
తల్లి నాచెల్లెలిమీద దయవున్నదో
లేదో ?"
ఆవులన్న అందరిని అడిగిన యపుడె
"దేవేంద్ర వైభోగ దినకరతేజ
వినవయ్య ధనముకొండ వీరు వారనక
జననాథ అందరుక్షేమాన వున్నారు
కడమవార్తలన్ని కమ్మలున్నావి"

## కాలారి కాటమరాజుకు కమ్మల నొసగుట

కడువేగ కమ్మల గ్రక్కున నందిచ్చె
లక్కముద్ర కమ్మలు దీసి రాజు
నలనన్న
చంద్రికవ్రాలాకు చయ్యన గీసి
చంద్రశేఖరు జూచి చదివె నావేళ
ధనముకొండ సమాచారపు కమ్మ
చయ్యన చదివె
పరువడి యాకమ్మ పారంగ చదివె
మనసున వుంచుకొని మాధవుడు రాజు
అమ్మవ్రాసిన కమ్మలకు ఆశ్చర్య
పడెను
పరకార్య మయితేను పల్లికొండ పేరు
నరనాథు అయితన్న నాపేరు వ్రాసు
వ్రాసింది సిరిదేవి వలపోతకమ్మ
తలపోసె నప్పుడు తన మదిలోన
మరివక కమ్మను మరివేగ నందుకొనె
బావ పల్లికొండ బలాధికులును
ఆరునూరు పెద్దలందరు నపుడు
గోత్రాల పశిజికుండ కొమరమ్మ
గనుక
వెండిది పోగునూలు వెయివేల వర
హాల ముడుపులు గాంచె
పైడిది పోగునూలు పదివేల వరహాల
ముడుపులు గాంచె
నూలుది పోగునూలు నూరువేల వర
హాల ముడుపులు గాంచె
పైడికడియాల చెల్లెలు పాపను
మనుమడగవచ్చిన జాబు మరివేగ
చదివె
కలకల నవ్వెను కాటమరాజు
పుక్కిట కర్పూరతాంబూరము
భూమిపై చెదరంగ నవ్వి
"నాయుడా వింటివా నా చిన్న
మరది
కన్నెపాయమున నా చెల్లెలికి కంక
ణము కలిగె
కాలిగోరు బోయె కల్యాణము కలిగె
బాసికము కలిగెను బ్రహ్మముడి కలిగె
వాలాయముగ చెల్లెలికి వ్రాసెను
బ్రహ్మ
సతిపతినాయము చక్కనాయె
నాయుడా
కాశికావడి మోసిన కలుగు సౌర్గంబు"
ఆత్మ సంతోషమున ఆ జాబు
చదివెను

సుడియవచ్చె మేలుకీడు కానంగలక
మరివక కమ్మను మరివేగ నంది
చిటికెనేల యాకమ్మ జిర్రున దీసి
పెనుబాము యాకమ్మ పేరు సాగదీసి
బంతివెంటను వ్రాలు పారంగ జడివె
పాపను మేడబెట్టమన్నిన కమ్మను మరి
వేగ జడివె

చదువలేక యాకమ్మ చదురుపై విడచె
కుమ్మరాము చిచ్చువలె కుమారిలసాగె
యరవలి తగిలించినట్లు యేడ్చెను రాజు
తాటేకు మంటవలె దరికొన సాగె.
మొగిలుమాని సొదవలె పొగలంగ
సాగె

## కమ్మలు చదివి కాటమరాజు దుఃఖించుట

"కమ్మలు అనుకుంటి నాయుడా నేను
కమ్మలు కావు నాయుడా: కడలేని
శోకము
మొవ్వాకు అనుకొంటి నాయుడా:నేను
మొవ్వాకులు కావు నాయుడా:మొగిలి
మాను సొదలాయె
తాటేకు అనుకొంటి నాయుడా:నేను
తాటేకులు కావు తాచుపాము కూనలు
చిట్టాకు అనుకొంటి నాయుడా: నేను
చిట్టాకులు కావు నాయుడా ? చీకిమాని
సొదలు

దొనకొండకమ్మలు చదివి చదురుపై
విడిచె
పెనగొని దుఃఖము పెళ్లగిలె
నాయుడా !
కలగన్నందుకు కమ్మలు వ్రాసినందుకు
తలపోత లాయెను తల్లి చేసిన మేలు
నాయుడా వింటివా నా చిన్నమరిది !
చయ్యన వినరయ్య వక విన్నపంబు
వన్నెగా సోమప్ప వరమున బుట్టితిమి
మేము
ఎడలేని శోకము ఇంతచేసెను బత్తుడు

## కాటమరాజు పద్మరాఘవునకు కల్యాణనగర వృత్తాంతము చెప్పుట

పరిణాన వుండగా తెచ్చి పాపము గట్టు
కొనెను
మా రాచవారితో మేము వుండితిమయ్య
పున్నెగురువు వచ్చి భూమి సంచరించి
కాణాచి సాక్ష్యము కల్యాణమున
వుంటిమి
కాశిబాటలు తప్పించి మాఅన్న
కల్యాణము వచ్చినాడు
కల్యాణపట్టణములోన ఘనుడు
జంగమయ్య
ఎర్రబొంత జంగాలు వెయ్యిలక్ష
వెయ్యి కోట్లు
పచ్చబొంత జంగాలు పదిలక్ష
పదికోట్లు
సూది దూరని బొంత సుంకు
మోయని జడలు
జడజడ కోటివేలు చంద్రకాంత
లింగాలు
జడజడ కోటివేలు సూర్యకాంత
లింగాలు
సూర్యకాంత లింగాలలో చూడగల
జంగము
జడజడ కోటివేలు భద్రకాంత లింగాలు
భద్రకాంత లింగాలలో బాలుడు
జంగము
కంచుగోచి పెట్టినాడు కాలాంత
పుణ్యుండు
చెవుల మద్దికాయలు గలిగిన చెన్న
సోమలింగము
వలచేత గంట డాచేత శంఖు
కల్యాణపట్నాన భిక్ష మడిగినాడు
అమ్మా! భిక్షమమ్మా! అక్కా
భిక్షమమ్మా!
తల్లీ!భిక్షమమ్మా! తాయీ భిక్షమమ్మా!
పిలిచి భిక్షముబెట్టిన తల్లి పిడికెడు
లింగాల బోలు
కోరి భిక్షము పెట్టిన తల్లి కోటిలింగాల
బోలు
ఇప్పటికి భిక్షము ముందరికి మోక్షము
ఏవేళ భిక్షము కాదనరమ్మ
అత్తమామకు వెరచిన అయిదువ
భిక్షము
సత్యంబు గలిగినట్టి సఖియలారా!
భిక్షము

ఇందుముఖులారా:ఇదరమ్మ భిక్షము
మర్మంబు లేనట్టి మగువలారా:భిక్షము
నందెభిక్షము సప్తకోటి లింగాల
ఫలము
దేశాంతికి భిక్షము తేరమ్మ తల్లి:
వల్లవుల వనితలారా:తిరుమందుల
కాంతలారా;
తేరమ్మ భిక్షము దేశాంతికిపుడు.
పట్టమని భిక్షము బెట్టిన పరమేశ్వరుని
కర్పితమవును
కొమ్మని భిక్షము పెట్టిన కోటియజ్ఞాల
ఫలమవును
భిక్ష మడిగిందేకాని భిక్షమందింది లేదు
అన్న మడిగిందేకాని అన్న మార
గించింది లేదు
వాడవాడలు తిరిగి వచ్చెను ఐత్తిరన్న
పెందోట ముద్దమ్మ నగరి ముందర
ప్రియముతో నిలిచి
అక్కడ భిక్ష మడగసాగె అన్న
జంగమన్న
తూరుపింటి తుంగభద్రమ్మ:
భిక్షమమ్మ:
పడమటింటి భాగ్యవతి అమ్మ:
భిక్షమమ్మ:
ఉత్తరపింటి ఉత్తమురాల అమ్మ:
భిక్షమమ్మ:

దక్షిణపింటి ధర్మదేవతా తాయీ:
భిక్షమమ్మ:
నడిచి భిక్షము పెట్టిన తల్లి నడలింగాల
బోలు
నారుభిక్షను పెట్టి నన్నంపరమ్మ:
ఈతీరుగా భిక్ష మడిగెను ఈశ్వరుడు
భక్తుడు
క్షేమాన మేముంటిమి నాయుడా :
ఇది సిద్ధించుకొరకు
వల్లవుల తిరుమందుల గోత్రాలు
పాప వైనవైనాస
పరిపరి విధముల పాడంగ వినెను
గోత్రాలు పాడంగ గురుతించె గురువు
పెందోట ముద్దమ్మనగరు జొచ్చి
ప్రేమతో బత్తుడు
వట్టివేళ్ళ చవికెలోన చల్లవుల గురువు
పులిచర్మము పరిపించె భూతేశ్వరుండు
తనచేతి గజాశూలము ధరణిపై దించి
ఆరచేతి కప్పెర అవనిపై దించెను
ఆక్కడ కొలువుదీరె అన్న జంగమన్న
పెందోట ముద్దమ్మ, పెద్ద గంధావతి,
పుష్పగంధావతి, భూలోకసిద్ధు,
అలుగుల సురాదేవి, అక్కవల్లభురాలు
పిచ్చుగుంట్ల మహాదేవి,పిగుళ్ళ
లక్షువమ్మ
భూలోక చెంచిత,భూపీరమల్లు

జలప్రావణ గంగు పద్మాల భాగీరథి
కమలాతు లెతెంచి గ్రక్కున నిలిచి
అల్లంతట నిలిచి అస్తములెత్తి
మ్రొక్కిరి
వార్ని చూచి బత్తిరన్న వైనవైనాన
దీవించి విభూతి ధరియించె గురువు
పెంటోలు ముద్దమ్మ ! పెద్ద గంధావతి !
ఇప్పుడు పాడిన పాటలు మళ్ళి
పాడించమనెను
పాడిన పాటలు మళ్లీ పాడుమన్నపుడే
నాగుబాముపంటి నడుము నక్కున
విరిగి
తనచేతి రోకలి ధరణిపై విడచి
వావారి లోపలికి వై దొలగి పోయె
వావారి లోపలికి పాపమ్మ
వై దొలగిపోయె
అప్పుడు మారాచ గంగన్న ఆడె
నొకమాట
రాచబాలల బట్టి పాటలు పాడుమనేవు
మాపాలి గురువా ! నిన్ను మారాడ
వెరతుము
పరదేశివి నీవు రాచబాలలు వారు
అన్నము వస్త్రము అడగవలె గాని
శిముడు సిరితొండ నడిగినట్ల
నరమాంస మడుగ
శేషము నీకు మేము శరణార్థి యనెను

అని యిట్లు మారాచ గంగన్న
ఆడుమాటలకు
పెందోట ముద్దమ్మ పేర్కొని బలికె
ఆడవారి తోడబుట్టు అన్న జంగమన్న
పాడవే పాపమ్మ నీకు భయమేమి
యనెను
పాడిన పాటలు మళ్ళీ పాడించె
సువ్విపాట
రఘుపతి పల్లికొండ రాజులకు గురువు
నా భాగ్యవశమున రాగానె జూతు
శంఖు చక్రాలుండి సేనాధిపతులైన
పంకజ వల్లభులు పనిబూనిరాను
పచ్చల పాలకీలు పై దందలాలు
విచ్చైన సహోదరుడు యర్రయ్యరాను
బవిరి గడ్డము మంచి పషిజి బల్లేలు
రఘువతి పెద్దబాపకు రాచబిరుదులును
సందిట రుద్రాక్ష శంఖుగంటలును
నందుల పుణ్యగురువుకు నాయింట
విందు
పూసిన విభూతి పులితోలుకాళ
పుణ్యగురువు భత్తిరన్న రాగనే జూతు
దాయాదుల మీదనే దయగలవాడు
మాయన్న పర్వతాల మల్లప్పరాజు
దేవపూజ గలయట్టి దేవశాంతి గురువు
శివపూజ బత్తిరన్నకు చెల్లెలననెను
వల్లవ గోత్రాల వంశతిలకుండు

వాలుజడల బత్తిరన్న వచ్చెనని విందు
ఎలమంచి ధరావతి ఏలు తాత
వలురాజు
వల్లవభూపతి వార్ని పాడుదును
వివరము గలిగిన వో యింతులార !
రవిచంద్రులను బోలు రాజులకు
ప్రేమ
ప్రేమతో సింహాద్రి పెదతండ్రి తనకు
అవ్వమాంగఁ వల్లమ్మ అతివ
మాయెడల
సిరిగలుగు సింహాద్రిసీత మరిది
కూతురను
భూమెల్ల తాల్మితో పుత్రులను గన్న
కొమరగిరి మేన త్త కోడలను నేను
నిండు బుద్ధి గలయట్టి నీరజానేత్రి
దయగలుగు కొమరగిరికి
తమ్మునికూతురను
నా తండ్రితమ్ముడు నలనూకరాజు
భక్తితో నలనూకసీత బావకూతురను
రాజైన యరనూకరాజు మా
పినతండ్రి
ఆరాజు యరనూకసీతకు
అప్పకూతురను
ఆ రాజుకు తమ్ముడు ఆవుల
పిన్నయ్య
స..... పెద్దలు సప్ప .....

ఆవుల పోలురాజు అన్నకూతురను
దేవతాపుత్రుల తెలివితో గన్న
నావాడ పినతల్లి నర్రావులనూక
తరివారి తిరమందుల దామసానివార్ని
మరువక పాడుదును మామలందరిని
చంద్రుని కళలను సింహబిరుదులూను
అందరిలో కరియావుల మాయన్న
బాడెను
నా తోడ బుట్టిన నలనన్న నీకు
నీతోడ సోమప్ప నీకు చెల్లెలను
మారొక్కన్న శత్రులకు మహీపతిరాజు
కరుకు శాత్రవులను ఖండించగలిగిన
వల్లవుల వారింట వజ్రాయుధమైన
కళల చంద్రునివంటి కాంతిగలరాజు
బెజవాడ పెట్టుదాడి పెయ్యలెరణయ్య
విజయుడు నాయింట విందారగించు
పుట్టుభోగావతి పట్టపురాజు
కట్టాణి ముత్యముల కమ్మలే పంపు
కనక అందలాలు కాలిబలములును
తన యింటికి అయితన్న ధరణీశు రాను
పచ్చల కంఠము ఆ బాలలు గొలువ
రాచవిందుకు ముమ్మన్న రాగా నేజూతు
ఆర్గురు మామలకు గార్వటల్లుండు
పోరుమామిడిపండు పోచయ్య రాను
వెన్నెల చీరెలు వెండిబొమ్మలును

అన్నకొమారై సిరిగిరమ్మ ఆడిరా జూతు
కలువపుప్పుల వంటి కాంతి గల అప్ప
ఆడతోడు అగుమంచి అనగ నే విందు
ఏడు తరాల వారిని ఎతకి పాడె పాపన్న
అయ్యవంకవారిని అందరిని పాడె
దయతోను బాడెను నా చెల్లెలు తల్లి దండ్రులను
అందలాలవారు అళ్వాలవారు
నందులచెరువువెనక మూకలెవ్వరివి ?
వల్లపుల పెద్దరాజు ఎనిత పెద్దమ్మ
చెలియరో కైలాసము చేరుచున్నారు
వృక్షాల పొడుగున మండేటిమంట
విచిత్రముగ పెద్దమ్మకు వింజామర ములును
తరువుల పొడుగునా మండేటిమంట
తరుణి మాపెద్దమ్మ తలమాలసేన
పన్నారు దొంతులు పట్టెమంచములు
యల్ల...డాలు యలమంచి పెద్దమ్మ
ఎ్రమంటలోన ఎగిసేటి మిణుగురులు
అవి యేమొ పెద్దమ్మకు అక్షింతలాయె
నిప్పులలోపల నిద్రించు తండికి
పుష్పాల బంతాయె పొలతి పెద్దమ్మ
పటుసతో గోత్రాలు వైనవైనాలుగా పాడెను నాయుడా:పాపన్న నాడు
కల్యాణాననుండి కానక చేటుకు
వల్లపుల గోత్రాలు వరద కలియ పాడింది చెల్లెలు
తిరుమందుల గోత్రాలు తీర్చి నెలగలచి
కురుక్షేత్రముగ నేలకూల పాడింది చెల్లెలు
పందుములవారి గోత్రాలు పందిటి పాలుగాను
అందరిని యాల పాడింది ముందెరుక లేక
భూమినలేని చేటు నాయుడా:పుట్టుట ఎరుగక
కొమనాలవారి గోత్రాలు కొల్లపాలుగాను
కల్లందులవారి గోత్రాలు కల్లుగా బాడె
పులిముద్దులవారి గోత్రాలు భూమి పాలుగా పాడెను చెల్లెలు
తరువు నరికి మీదికి తా వేసికొనెను
ఎరుగక పాడెను గోత్రాలు యాల పాటను నాయుడా :
ఎక్కిన కొమ్మ విరిగె ఏమందు నాయుడా:
పట్టిన కొమ్మ విరిగె వో పద్మనాయుడా :

అత్తవారికి పుట్టింటికి కాని అక్కపక్షి
ఆయెను చెల్లెలు
సంతోషమున బాడెనుఆసమయంబు వేళ
అంతట బత్తిరన్న అక్కడికి వచ్చెను
ముద్దమ్మ ఎదురుకొని ముదితలు తాను
పదివేల విధముల పాదములు గడిగి
మహిసాక్షి ధూపములిచి చుంచిమాట
లాడి
అయ్యను కూర్చుండబెట్టి ఆరగించు
మంచేను
అపురూప దేశాంతి అప్పుడన్నమాట
పాప నా చెల్లెలు బలగముగలవారు
తమ్ముడు కాటమరాజు తనవారు మీరు
అమ్మపరులు కారు తనకైన తోడమ్మ
దేశాంత్రి యని మీరు తలియక
పోనాడవద్దు
పోషించి వార్ని నేను తోడుకపో
వచ్చినాను
అనిన కల్యాణపువారు ఆగంబుగాను
విని విని విధియేమి విచిత్రమనుచు
పరదేశులు మీరు రాచబాలలు వారు
మరచి వచ్చి నీవు మావారు అనుట
మంచిపని కాదు
రాచకొమారుని రాచకొమార్తె ను
నీకు చెల్లెలు అనకు గురువా నీతి
గాదయ్య
పట్టువస్త్రము లడుగు పదార్థము లడుగు
రాచబాలల అడుగకు రమణతో నీవు
భాషించి పలికేది ప్రమథుడవుగాక
మాపాలి గురువవని మారాడ
వెరతుము
పాపము గడించు భక్తులము మేము
అడివస్తుచ మేము అర్పించవలెను
అడగరాని వస్తువలు అడగకుమయ్య
మాయా సిరితొండనివలెనే నరమాంస
మడుగు
చేయింతు మిప్పుడే శరణార్థి మీకు
ప్రాణమడిగినా యిత్తుము పరమేశ
మీకు మరి నీవు భూషణములు
మరువక అడుగు
వడలి చర్మము గనక వలచి
యిమ్మన్న
వోడక యిత్తుము వొప్పుకోవయ్య
వారు మీవారనుట వరుసగాదయ్య
వారును మేమును మీవారమే
కామ
అప్పుడు వారన్నమాటలకు అన్న
బత్తిరన్న ఏమనెను
అప్పు మీరు పుణ్యాత్ములు అవుగాక
యేమి
నాతి పెద్దమ్మ నాతల్లి సిద్ధంబుగాను
తండ్రి పెద్దభూపతి ధర్మసాక్షిగాను

కాదని మముబాసి కల్యాబము వచ్చెను మాతండ్రి
సంతానము గలిగిన వెనుక చని పోయినారు
అంతలంతలవారిని ఈడేర్చవలె ననుచు
సంతతివారము నాసైదోళ్లు వీరు
దాయాదిబలగము వీరు నాతమ్ముడు రాజు

పాయరాని నీళ్ల పాలకులు వీరు
పాప నాచెల్లెలు బలగమునారు
అమ్మ! పరులుగారు తనకు ఆయిన తోడమ్మ
ఎంతైనగాని ఈ బాలల విడిచిపోనమ్మ
కాంతసోముని తోడు గట్టిగా ననెను
అనెను భక్తిరన్న అతివేగమునను
కల్యాణపట్టణమంతా గగ్గోలుపడెను
పాలుపెట్టి తగువుగూర్చి భక్తిరన్నవార్ని పరగ రమ్మనెను

యాదవరాజు ఆ కాటమారాజు
విధము తొల్లి చెప్పిన వివరము
వినగదరయ్య మీరు
పీరితండ్రి పెద్దిరాజు వీరకుంభిణిమీద
చేరి పగవారితో చెల్లినవెనుక
తన ప్రాణపతినిమీద తల్లి పెద్దమ్మ
గొనకొని నిప్పులు గుండానకు బోవుచు.

ఏడేండ్ల కాటమరాజును ఏనాళ్ల పాపను
వడిబరచి యెత్తుక వప్పగిస్తాను
అయిదుగురు అన్నదమ్ములు యాదవ రాజులు
పెద్దవాడు సింహాద్రిరాజు ఆ పెద్దభూపతికి
యదుకుల్వేరుండు యరనూకరాజు
నలనూకరాజు పోలురాజు నామరుదులు వీరు

వల్లవగోత్రము వంశమువారు
వలరాజుసంతతి వారమని వచ్చి
బాలల నిమ్మని పట్టిరా మిమ్ము
తా మణిగిన గుండేన అగ్గి పుట్టించి
తాను సాక్షి పలికించి తగవు మెప్పించి
కలుపొన్న పూయించి కలుకోడి కూయించి
కలునంది రంకె గ్రక్కున వేయించె నైన
మద్దులు మారేళ్లు మరి సాక్షి ఇప్పించెనైన
వారికి ఇమ్మనె బాలల వో పుణ్యమూర్తి
అని గురికొంట్లు చెప్పి పెద్దమ్మ నాడు గుండాన బడెను
వీరు మావారన విచారమెట్లు?
అన్నదమ్మ లయితేను ఆనువాలేది?
చిన్నబాలల మేము నీచేతి కెట్లిత్తుము?

నీవెవరు వారెవరు నీలకంఠుండ
భావ్యమా ఇచ్చట బాలల నడుగ
పాలు గెలిపించు మరుపు బుట్టించు
అడిగిన గురికొంట్లు అవి మాకు
జెప్పిలేవు
ఇట్లైతె బాలలను ఇచ్చేము మేము
అని కల్యాణమువారు ఆడినందులకు
చనిపోయినవారిని సాక్షి పలికించు
మంటేను
పకపక నవ్వి భక్తిరన్న యిట్లు పలికె
చక్కని పెద్దమ్మను సాక్షి పలికించి
బ్రతుకున బాలలు తాను కదిలి
పొయ్యేదనుచు
చలమంచి పెద్దమ్మ యేకునెను
మీతోను
పలికింతు గురికొంట్లు ప్రజలార వినుడ
కరకంఠు పురమైన కల్యాణమందు
గురువారమునాడు గుండంబుకాడ
పులితోలు చర్మము భూమ్మీద పరచి
జపములు జేసెను భక్తిరన్న శంభుని
దలచి
శివపూజ జేయుచు శిశువులు దాను
అది విని కల్యాణమంత తీర్థమని
చూడ వచ్చిరి
మద్దులు వలగొని భక్తిరన్న మారేళ్లు
తిరిగెను
అంతయు భస్మాంగము తరువాతకు
అలిదె
కలకోడి కలపొన్న కలనంది కపుడు
తెల్లని విభూతి దీవించి పూసెను
ఆలింగనము జేసి అక్షింతలిచ్చె
కలంపూరి శంఖులు వాయించు
గంటలు
ఘుపా సాక్షిధూపములు
మంగళార్తులును
అయ్యగుండమువద్ద అక్షింతలు వేసె
పుణ్యపుగుండాన పూలు పరిపించి
తనయుడా తండ్రికి తద్దినం జేసె
దండి వక్కపొడ్డు తానుండె ఏనాళ్లు
మండల మెరుగ జంగమార్చన జేసె
తరువులు మద్దులు తావులు దర్భవు
పలుకవు మారేళ్లు పసలేదు సాక్షి
పలుకని కారణము పరగంగ
వినవయ్య
పలికితిమైన గురువు బాలల
దోడుకపోయి
జన్మదేశము బాలలు కడ
అయిరి అనుచు
బాలలు కల్యాణము బాసిపోయేరు
అనుచు
పలుకదాయెను మామీద పక్షంబు
గలిగి

కన్నవారిని కలుసుక బాలలు
కడతేరలేరనుచు
అన్నగూడి పలుకక అలిగి
పూరకుండెను తల్లి
యతి పట్టభద్రుండు మాఅన్న
భక్తిరన్నతో
గతాయేష్య మెరిగి కలపొన్న
పుయ్యదు
కూతురు పాపమ్మకుమారి వీని
యనుచు
గోపాంగణాశ్రీ అయిన మాతల్లి
పెద్దమ్మ
మాట్లాడదాయెను మాతల్లి పెద్దమ్మ
ఆకాశమే యిల్లు పాపకు అలమట
యనుచు
సకలబుద్ధులు తెలిసిన తరుణి పెద్దమ్మ
వల్లవుల భక్తిరన్న అందరు చూడంగ
సోమవారమునాడు చోద్యంబుగాను
కల్యాణపు ప్రజలు కమ్మక చూడగ
గంటలు శంఖులు కలసినమోత
మింటికి ధ్వజమెత్తి మిగుల వడినంట
ఆలాపన జేసెను అమ్మగుండమువద్ద
తమపంశపు పెద్దల తలిచెను
భక్తిరన్న
వలరాజు చనమలము వల్లవుల
తండ్రి

మీతమ్ముడు పోల్రాజుకు తనయుడ
నేను
మా తల్లి పెద్దమ్మకు మరిదిపుత్రుడ
నేను
భక్తుడు నాపేరు పలుకవే గురులు
తిరుమందులకు వల్లవులకు
దీక్షమోక్షములకు
గురుతులు పలకవే తల్లి గురువు నే
వస్తి
పచ్చనందుల కప్పెరలో
భస్మాంగమంది
కొంచక గంధమ మీదగుప్పె విభూతి
ఓంకారము చేసి అదలించి గురువు
దీంకార రజమెత్తి వటపోవగాను
కలకోడి కూయదు కలనంది
రంకెవెయ్యదు
కలపొన్న పూచెడు కదళీవ తరువులు
కల్యాణపు ప్రజలు గంగురాజు
మొదలైనవారు
ఆల్ల భక్తిరన్నను జూచి అప్పుడిట్లనిరి
నందుల పుణ్యగురువా నరసాక్షి
కాదు
నంది రంకెవెయ్యదు నచయము
లేదనుచు
కలకోడి కూయద గంటలు పలుకవు
కల్లలాయెను సాక్షి కరకంకునిలయ

పొగలదు గుండము పొన్న పూయలేదు
తగువేళ నవ్విరి తమలోన తమరు
పలికించి చూడుమనిరి భక్తుని
అపుడు
వారన్న మాటలకు భక్తిరన్న
ఆగుడై యపుడు
ఆలించి దేవతల నందరిని దలచి
గంగాధరుండు వీరకపేరచేత
విరివిగా బట్టి
రంగుగా లింగాలు రంతుగా మోవ
తనదు శూలము బూని తప్పక
గుండంబు
తప్పక గుండంబు తలగడ నిలచి
ఇందరితోడ పలికె ఈశ్వరుడు భక్తుడు
పెదతండ్రి పెద్దయ్య పెద్దమాదేవులు
అదేమొ పలుకరు అలుకేల మీకు
వహిబడి కల్యాణము మీరు
వచ్చేటినాడు
దయతోను మాతల్లి తననెత్తుకొనెను
భక్తుని ఇచ్చెను బ్రతికించుకొమ్మట్టి
వో తల్లి నాడు నన్ను వల్లక వస్తిరి
నాడే వల్లవచ్చినాము నేడేల
అనుచున్నావ ?
పాలు గెలిపించు తండ్రి పగవాడనా
నీకు
పరదేశి జంగమని ప్రజలు నవ్వేరు
పరిదేశినిగాను నీ బాలలమే తండ్రిః
అరిచేతి పుష్పమువలెను అపులన్నను
పోషింతు
నాచెల్లెలిని నాకప్పగించు నమ్ము
నామాట
వాంఛ వున్నది నాకొప్పగించు
ననుగన్న తల్లి
పలికితే పలికినట్లు పలుకకుంటిరై న
తల్లిగుండమువద్ద తనయుని ప్రాణము
తానొప్పగింతు
గండక త్తెరలోన శిరసు వుత్తరించి
తనగుండెలు ధూపంబు గప్పన
వేయింతుననుచు
అని తనచేతనున్న బంగారము గజా
శూలము
మింటికి ఎగవేసె భక్తుడు
చచ్చెడి శూలానికి తన వక్షస్థలము
వడ్డెను
చక్కగా శూలము ఎదమధ్యను
మొనను నిలచె
అక్కడ గురికోంట్లు అనన్నెల్ల ఎరుగ
కరియ బసవన్న రంకె ఘనతగా వేసె
అయమేరువలన్ని అట్టిట్టు కదిలె
కల్యాణమంతయు కలవలపడెను
ఖడబాగ్నిలో తామరలు పరగ
వాసించె

విరివైన కలపొన్న వికసించి పూచె
ధరా మిన్ను ఆకాశము తాళసంగతి
మ్రోగె
కోడి గుర్రోయని కూసె కలకోడి
అక్కడ కలభేరి అవును అవునని
మ్రోగె
సాక్షికి మద్దులు కదిలె చాపకట్టుగాను
వృక్షములు వేళ్ళతో విర్రవీగుచును
కల్యాణము బెదిరె కదిలెను తరులు
సాలుగా నిలచెను సాక్షులు బలికె
శోభనాల గుండము ఆగుబ్బుగాను
గుభగుభ యెగిసె గుగ్గిలపు పొగలు
మంచిగంధము మాకులనడుమ, అంచి
తముగాను
పక్షమున పెద్దన్న పణతి పెద్దమ్మ
నిలచి
హస్తకంకణాల చెయ్యి అంది
లేవనెత్తి
వో పుణ్యమూర్తి! మా పుణ్యగురువ!
మాపుణ్య మీదేరె మముగన్నతండ్రి
నీవు రాగానే కలిగె పుణ్యంబు మాకు
నీ చెల్లెలు పాపనూకమ్మకు నీ
తమ్ముడు కాటమరాజుకు
ఎలమి నీవే దిక్కు- వో ఈశ్వర
మూర్తి!

నయముతోడుత నీవు నడుపుము
తండ్రి
పల్లికొండను నమ్మి భర్తుడా నిను
నమ్మి
ఈలాగున నీకు ఇస్తిమి బాలల
ఈడేర్చుమీ నీవు ఇద్దరి బాలల
ఎడముగా చూడకుమను ఏరాలిబిడ్డలని
సంతానముకొరకు కాంతసోముడు
వున్న
కాంతసోముడు వున్న కల్యాణమునకు
రాగాను ఆ పోలురాజు నూకమ్మ
అంగనామణితోను హస్తములు
మొగచి
పొల పొల పొక్కి అడలి సిరిదేవి
చాల మనువులు చెప్పి సమ్మతబెట్టి
పుడమిలో తానుగన్న పుత్రుల నిచ్చి
కూడిరి చుట్టాలు కులకోటి బాంధవులు
నాకు ప్రియములు జెప్పె నర్రావుల
నూక
ప్రాకటముగ వినక పట్టక వస్తిమి
అరుళము బోయెను అన్న మీతల్లికి
పేరుబెట్టితి ఈ పాపకు ప్రియము
తోడుతను
నర్రావుల నూకపేరున పాపనూక
సిరిదేవికి ఈ మాటచెప్పి వప్పగించు.

పెద్దతండ్రియిల్లు నిలుపు పేరు
నీదనుచు
అదృశ్యమై పోయె ఆరెను గుండము
కల్యాణము దేవగిరి గంగురాజు
మొదలైనవారు
బాలలు మీరు వో పరమేశ్వరుండఃు
ఇతని సత్యము గంటిమి ఇతడే
ఈశ్వరుండు
ప్రత్యక్ష వేల్పితడె పరమేశ్వరుం
డితడె
అని చెప్పి ముద్దమ్మ మము
వప్పగించె
చరణములకు వరిగి చెప్పి వప్పగించె
నాడు మీపెద్దమ్మ నా కొప్పగించె
నేడు నీకొప్పగింప నేనెంతదానఃు
లక్ష కంపటము లక్ష గోకులము
లక్ష సిద్ధులలోన రక్షించు మనుచు
పాపన్న సంగటన వచ్చిన పణతులకు
నెల్ల
దాపు నీవే సుమ్ము ధర జేర్చవయ్య
దయతోడ గురువుకు తగ నొప్ప
గించిరి
నయముగా గురువునకు నమస్కరించి
రంత
కద్దువతోన ఆ కాటమరాజును
ఘన పాలకి ఎక్కించి కరుణ
తోడుతను
అందలము లోపల పాపను అతి
మోదమున నుంచి
భీకర ముద్రపెట్టెలు బిరుదు
వాయిద్యములు
మూకలై వారును ముందర నడువగ
సరికొండ పడమట తూరుపు దిక్కున
తూరుపు చింతల తురంగిల బైట
తురుపుగుర్రము అడ్డమాయెను
నాయుడాఃు
పరమేశ కెవ్వరు ఈ బాలల నిచ్చుట
బాలలు కల్యాణము ఎడబాసిరనుచు
మరపించి రప్పించి మమత బుట్టించి
కొంచుపోయెను బాలల ఎవ్వడో
జంగము
వన్నెలక్ష గుర్రాలతో వైబడి వచ్చి
అరునూరు గుర్రములవారు అప్పు
డెదిరించి
అల్లరిమూకలు ఆయుధాలవారు
ఏనుగబారులు ఎంతయు కదిసె
గీపెట్టి ఏనుగలు గిర్రుమని కదిసె
గుర్రపు పముజులు గుప్పించి దుమికె
పొడువు పొడువుమని పోట్లాడి నిలచిరి

ఏదిక్కు చూచినా దళములు ఎడ
యేమిలేక
భ త్తిరన్న మీదికి కదిసె బహుళమైన
దళము
చాల ద్రవ్యము మాకు సమకూడె
ననుచు
పశువుల కొల్లలాడ బాగాయె ననుచు
వడియల జంగాలతో పోరేము అనుచు
ఆంది జగడము చేయ అశ్వముల
నెక్కి
బంధు సహోదరు బలముల మీద
నలనన్న మొదలై నవారు నందుల
పుణ్యగురువు
శూలము రుళిపించె అన్నబ త్తిరన్న
అందరు యాదవులు ఆర్చుచు
ఎదురెక్కి
చంద్రవంక గొడ్డండ్ల చెండు
బెండాడి
భక్తుడు గోరంత భస్మాంగమేయ
చి త్తశానవలె చిత్రబాణాలు తగిలె
బొబ్బలు బెట్టుచు తల్లడబొంది
వకకొంత విరిగిరి వకకొంత వరిగిరి
విడిచిరి ప్రాణాలు విడిచిరశ్వాలు
పడివాగె తేజీలు పరువడి నడిపించి
ముదమొప్ప నాకాశ ముస్తిదుతోను
యాదవ వీరవరులు వేడ్కతో నపుడు

ఎలమితో కల్యాణము ఎడబాసి మేము
కల్లరివైరుల కడకు బోదరిమి
మదహస్తి రవుతుల మన్నించి
గురువు
కవులు ఇచ్చి తెచ్చెను కరకంఠ
మూర్తి
ఛత్ర చామరములు ఆలవట్టములు
గొడుగులు అందలాలు గుర్రముల
వారు
విడువక కొలువంగ ఈశ్వరమూర్తి
వరుసతో పంచమహా వాయిద్య
ములతోను
కరుణతో భ త్తిరన్న మమ్ము కాపాడు
కొరకు
విశ్వనాథుడు ఎలమంచిని విడిచె
సంపదలు
బసువవాహనుండు ప్రజలకు
నాయకుండు
పల్లికొండ అయితన్న బాలరాజులును
మాతల్లి సిరిదేవి యలమంచివారు
కొమరగిరి మొదలైన గోపికా శ్రీలు
తమరంత యెదురుకొని తగ వాద్య
ములతోను
నిండు వేగురు వచ్చి నివాళ్ళ యిచ్చిరి
కడలేని దుఃతోను కడు వేగమునను
కమిగిట జేర్చిరి కన్న బలగమును

అయ్యవంకవాన్ని గలిపె ఆత్మ చల్లనాయె
సైదోళ్ళ గలిసిమి సంతోషమాయె
గురువు తల్లిని బిలిచి కూర్మితో జెప్పెను
మరువకు నామాట వో తల్లినీవు
కారణజన్మమందె కాటమరాజు
హరుడె నిజము, అయితన్న కల్ల
అమ్మా: పాపనూక నిజము, అగుమంచి కల్ల
నమ్మించి తెచ్చినాను నామాట వినుము
పెద్దమ్మ కని పాపపేరు పెట్టింది
వద్దికై వుండమని వప్పగించె తల్లికి
మీరుట ఈశ్వరుని మాట విని తల్లి
చేరవచ్చిన తావు చేట్లాయెను నాడు
పరగ దొనకొండ అయితన్నకు పట్నంబు గట్టిరి
ఆరుట్లకోనను తనకు ఆవులమంద పట్నమాయె
నేను ఏమందును నిన్ను వో నాయుడా: అగుమంచిని మనువిచ్చిరి అయిన తావులకు
అంతమేడను చెల్లెలిని అడలంగ జేసిరి
గురికుంట్ల బలికించి గురువు తా దెచ్చి ప్రేమతో దెచ్చి మమ్ము భత్తుడు పేరాపన జేసె
దయలేక చెల్లెలిని తల్లి సిరిదేవి తాల్మితో మేడబెట్టుమని చెప్పె తల్లి సిరిదేవి
ఎలమంచిచెల్లెలు ఎతకుడుము నాయుడా ఘనముగా బుట్టి మేము గారమున బెరిగి
కనకమేడనుండ కట్టడి కాబోలు భోగాన బెరిగిన చెల్లెలు పొడుగు మేడమీద
అగ్నాత వాసమునుండ చెల్లెలికి వ్రాసె కాబోలు
తనతోడ బుట్టినందుకు ధ ము కొండలోన
కనకమేడనుండ కట్టడి కాబోలు కొండమీద వుండిన కోకిల చందాన
వుండజేసెను కొమరగిరి వో పద్మ నాయుడా:
వరసతో ధనకొండ వల్లవుల జూచి ఎరుగక సిరిదేవి యింతజేసెను నాయుడా
ఏరాలి బిడ్డలము గాన ఏరుబందము జేసె
పడవేసె మంటలో పాపపు తల్లి

కడవారుగారు కల్యాణము
వియ్యకపోను
తన కలిమి పొయ్యానని తలచి
మేడబెట్టె
చనవు లేక చెల్లెలు సమిసెను
నాయుడాఁ
ఇసకలో కురిసిన ముసురువాన
వలెను
వాసిగల చెల్లెలిని వగ్గాన దోసిరి
మేన త్త కొమరగిరి మెడబలి చూచుక
ఇల్లటము వుంచితే ఏమాయె తనకు
కొల్లారు మిద్దెలన్ని కొల్లబొయ్యానొ
చెల్లెలిని మేడబెట్ట చేపెరుగరై రి
కలకాలము పాప కన్నీరుబెట్టితేను
సిరి తొలగునుగాదె చిన్ని నామరది ఁ
సదాశివుడింత జేసెను నాయుడా
వొక్కఁతే చెల్లెలు వో పద్మనాయుడా ఁ
పెక్కు రేగులలోన వక్క జిల్లేడు
విరిగిన చందమాయె నా చెల్లెలిబ్రతుకు
అప్పల చెల్లెండ్ల అందరి నెడబాపి
వొప్పుగా మేడమీద వుంచెను సిరిదేవి
మునుకొని దుఃఖాన మునుగుచు
నుంచెను
తన సరివారెల్ల ధనముకొండలోన
నవ్యుచు వుండేటి నాతులజూచి
శివశివ యని పాప శివుని దూరిని
బావల మరుదుల బంధువుల దలచుక
కనకమేడమీద నుండి కన్నవార్ని
దలచుక
ఎన్నరాని దుఃఖాన ఎప్పుడు చెల్లెలు
అన్నల దలచుక అడలకుండీనఁ
మేలు గ్రహించి అయితన్న
మేడవద్దంటే
ఏమి జేసును తల్లి వెలది సిరిదేవిఁ
పల్లికొండ రఘుపతి పాపము వద్దంటే
పాపను మేడబెట్టునా పాపపు తల్లి ఁ
ఇల్లటము వుంచక వారు ఎర్రి
తలపెట్టిరి
ఆపద బెట్టిరి అయ్యయ్యో ఁ
నాయుడాఁ
పెందోట ముద్దమ్మ పెద్ద గంధావతి
అనుదినము బెంచెను అక్క-మాదేవులు
తల్లిదండ్రాజులు చనిపోయినవెనుక
మల్లెల మహాదేవి మగువ తా బెంచె
వారిని తలచుక చెల్లెలు
వలపోవకుండీన
కడు ఏడు మేడల కనకమేడ
మీదనుండి
వుడుగరాని దుఃఖాన వోర్వంగలేక
గార్వపు చెల్లెలు కన్నీరు బెట్టినాను
తగులును సిరిదేవికి తన చెల్లెతి
వసురు

ఎరిగివుండు నాయుడా ఏడాదికాడికి
మరువక నాయుడా! నేనాడిన మాటలు
సీతవుసురు లంకకు తగిలి సిద్ధముగ
చెడెను
ఆరీతి అవును అమ్మ వున్న
ధనముకొండ
పాపవుసురు తగిలి భస్మమై పోవును
ద్వాపరమందు దేవకివుసురు తగిలి
మధురంతా హతమై పోయెను
నాయుడా !
సతిపతు లిద్దర్ని సంకెళ్ళు వేసి
చెల్లెలిని యమబాధ బెట్టించె కంసుడు
మధురాయె ధనముకొండ మరి
కంసుడు అయితన్న
సిద్ధము దేవకి నా చెల్లెలు పావ
సత్యముగల చెల్లెలు సరగ
దొనకొండలోన
సతిపతు లిద్దరూ శపించినపుడె
సముద్రము ఎండినట్లు సిద్ధమగును
ధనముకొండ
ఏటిమీద ఆరునెలలకు యాదవులకు
చేటుబుట్టును
పోవును ధనముకొండ బొగ్గుల గలసి
చావు నిత్యమని ఎరగదు తల్లి
కటువుగా కట్టిన కనకమేడమీద
నుండి
సూటిమాటికి నాయుడా! మమ్ముల
దలచుక
అందరిని దలచుక అతలకుండిన ?
వల్లవగోత్రాలు వంశ యముగాను
చెల్లెలు పాపమ్మ శపించకుండిన ?
వింతవారిని చూచినట్లు తల్లి వేడుక
చూడదాయె
ఎంత జేసెను తల్లి ఈరీతి చెల్లెలిని ?
సిరిదేవి సృష్టిపై చిరకాలముండి
ఏరువలు చల్లంగ ఏలితే చాలు
ఆపద వచ్చెను చెల్లెలికి
అనుభవించకతీరదు"
అప్పుడు పద్మనాయినితోను ఆ
రాజమనుడు
తలపోత శాయంగ తా బలికె
నాయుడు :

## పద్మరాఘవుడు కొటమరాజును ఓదార్పుట

"కులపావనుండ ! యాదవ వల్లవులరాజ కమ్మలు వయ్యన వ్రాసి
గుణశేఖరుండ ! పంపించ వలెగాక పరితాపమేల ?
పలికి బొంకని యట్టి బసవశంకరుడ ! శివుడు వ్రాసిన వ్రాలు సిద్ధమగునుగాని
నలనన్న వినవయ్య నా విన్నపంబు తప్పించగలరట్టి ధరణీశ వినుము
ఎవరిని దూరిన యేమి చేయగలరు ? సతులవర్జితుండ: సంగ్రామ విజయ:
ఆవులన్న : పాపమ్మ అంశ యింతేను యతిపట్టభద్రుండ: ఏల దుఃఖింప
బ్రహ్మ వ్రాసివుండగా భత్తుడేమి చాటువకెక్కిన సత్యచంద్రుండ
జేసును ? రఘురామ చంద్రుండ: రాజ,
నీ తమ్ముడేమి జేసును, నీ తల్లేమి నలనన్న
జేసు ? పనిలేదు దుఃఖింప బాగుగాదయ్య
పల్లికొండ యేమిజేసును, దేవతల విడిముళ్ళు జెప్పెద నీకు
బంధువు లేమిజేతురు ? నామాట వినవయ్య నరనాథచంద్ర:

## హరిశ్చంద్రుని చాటువ

కృతాయుగమునాడు కులములో నతడు మాలని వెన వెంట మధుమాంస
హరిచంద్ర మహారాజు అందరిలోన ఘటము
కులసతి నొకచోట కొడుకు నొకచోట కావడిగ మోయంగ కరుణించి యంత
తాను పకచోటను ధరణిమీదటను కావడిగా మోసె గౌరీశ్వరుండు
వీరబాహువును కొలిచిన విధమెల్ల వారికి బ్రహ్మ యిటువలె వ్రాసె
వినుము పశుపతిరాజు

# శ్రీరాముని చూతువ

క్రితాయుగమునాడు దేవతలతోను
శ్రీరామచంద్రుండు సీతయు దాను
హరణ్యమందున ఆటు వుండగాను
మాయామృగంబును మరి వేగ బంపె
మోసము చేయించ ముదమొప్ప
రావణుడు
పరణశాలను లక్ష్మమన్నను పదిలాన
వుంచి
విల్లునంబులు బట్టి వేవేగ రాము
ధనుర్బాణము దొడిగె తా కదిలె
నపుడు
దవ్వున యా మృగమును తరుముక
పోయె
పోగాను శ్రీరామ భూపాలకుండు
ఎంత సేపాయెను ఇదియేమొ
లక్ష్మమన్న
వేగంబె బోయి మీయన్నను కలసి
రమ్మని
సెలవు యిచ్చెను వేగ శ్రీరాముసీత
ఆమాట విని పోయె ఆ లక్ష్మమన్న
తర్లెను అరణ్యముకు దాసి పోగాను
వచ్చి యా వనుకులు వనతంగ జూచి

మాయవేషము చాల్చి మరియు
రావణుడు
జటావల్క-లములు తెరగొప్ప
ధరియించి
వచ్చి పరణశాల వాకిట నిలచి
చెరబట్టి రావణుడు సీతను అపుడు
రథమ్మపై నిలిపెను రావణేశ్వరుడు
ఆకాశ వీథిన ఆ రథము దోలె
వచ్చెను లంకకు వాయువేగమున
నిలిచెను లంకలో నిమిషమాత్రమున
మాయామృగంబును మరి వేగ ఱంపి
రామలక్ష్ములు పరణశాలకు తర్లిరి
పరణశాల శ్రీరాము పారంగ జూచి
ఇదేమి సోద్యమో వినుము
లక్ష్మమన్న
ఇదేమి మీ వదిన యిచ్చట లేదు
అని పలికి రాముడు అటు మూర్ఛ
పోయె
తప్పక జూచి యా తమ్ముని బిలిచె
ఏయన్న మూర్ఛిల్లి వగవ నీకేల
ఎన్నాళ్ళు కాచెనో యెరుగము మనము
ఇట్టిదము లేకున్న యిచ్చటికి వచ్చి

కొంచుపోయెను యెవ్వడో క్రూరుడై వాడు
రాక్షసుల మాయలు నట్ట కానరాదు
ముదమొప్ప అపకీర్తి మూడు లోకములను
ఎరిగి యెరుగక జేసి యెవ్వడోగాని
మహాలక్ష్మి మహిమ యెరుగంగలేక
కావరంబున వాడు కానకపోయె
నీచేత వాడును నేడు హతమగును
శ్రీరాము వినవయ్య సీతను దెత్తు
అని పలికె లక్ష్మున్న ఆ వివరమంత
ఓ బావ నలనన్న వగవ పనిలేదు
ఎంతహరైన అ విధిని పడకిపుడు
కని నడచిన వారెవ్వరు కాటమరాజ :
లక్ష కొడుకుల గన్న రావణుడేడి ?
లక్ష కొడుకులు ఏరి ? రావణుండేమాయె?
లంకాయె ధనముకొండ రాజ వినవయ్య
మేడబెట్టితే కీడు పోదు ధనముకొండకు
కీడు దగిలి ధనముకొండ భూమి అయిపోవును.
ద్వారక ముణిగినట్లు దొనకొండ ముణుగు
అగ్గిచేత ధనముకొండ హతమై పోవును"
అని పలికె నాయుడు ఆ రాజుతోను.
మారుమాట జెప్పెను మాధవుడు
రాజు :
"ధైర్యము నిలుచదు తనకు ఓ నాయుడా :
రాతజేసిన గుండెచే రాక దుఃఖంబు
చెల్లెలిన తలుచుకుంచే చెదరు తన మనసు
తల్లడించెను గుండె తనకు వో నాయుడా :
నిలుపలేను దుక్కము నేనేమి సేతు
సావు పుట్టుక రెండు సకల జనులకును
అందరు ఎరుగుదురు అగును వో నాయుడా :
ధర్మశాస్త్రములు తగనొప్ప యిప్పుడు
చెప్పేవారేగాని తెలియ దెవ్వరికి
వినలేద నాయుడా వివరంబుగాను
భారత భాగవత రామాయణ ప్రబంధములు చదివి
తెలిసి తెలియనియట్టి తిక్కజీవులకు
ధర్మంబు తెలియక ధైర్యంబు నిలువదు
పట్టలేను దుఃఖము పాపను దలచితేను

ఇప్పుడు నాయుడా సీవు యెంత
జెప్పినను
తప్పదు దుఃఖంబు తనకని బలికె
పరవారి కెవ్వరికి పని లేదు
నాయుడా:
వద్దనవచ్చునా వో పద్మనాయుడా :
అన్నతమ్ముల కెవ్వరు నాయుడా
[illegible]
ఇద్దరము మేమును వినుమయ్య
నాయుడా :
ఎంత జేసెను తల్లి యేమి సేతును
నాయుడా :
వింటివా దుఃఖంబు వినవయ్య
నాయుడా :
ఇందరి నెడబాపి యెంత జేసెను
శివుడు
చలపట్టి యా బ్రహ్మ చంపకపోయె
ఒకనాడు రెన్నాళ్ళు వగతునా తాను
ఎంత జేసెను శివుడు యేమనవచ్చు:
తప్పదు దుఃఖంబు తలపోతజేసె :
బ్రహ్మ తా బ్రోసి పగవార్ని కూడె :
వర్ధచు వుండును వో పద్మనాయుడా:
ఎడలేని దుఃఖము ఎంత జేసెను
శివుడు
చెల్లెలి దుక్కము ఏమి జెప్పుదు
నాయుడు:

అన్నలని చేల్లెలు అడలకుండీనా:
యమపురిలో ద్రోసిరి యేమి సేతును
నాయుడా:
యేరుబంధమున బందిగములో వేసిరి
పాపనూకమ్మను
కడుపునింద బిడ్డలగన్న సిరిదేవి
పాపము గట్టుకొనెను పణతి సిరిదేవి
[illegible]
ఎంత పేరుజేసెరి యేమి జేతు
నాయుడా:
యేరుబంధమున గండపు పాప
నగరున వుండరాదనుచు
పంపింది సిరిదేవి పగదానివలెను
ఆ తల్లిమాటలు అతికిడువలేక
మాయజేసె చెల్లెలిని మరివేగ
అయితన్న
నేరప్పన తల్లికి జెప్పను న్యాయము
గాదనుచు
పగవారైరి వారు పాపకు నాయుడా:
గంగురాజునగర మేము గార్వమున
వుంటిమి
ఎగసీడకన్ను యెరుగక వుంటిమి
చలపట్టి బత్తుడు మమ్ము చంప
దెచ్చినాడు
తల్లికి వప్పగించి తా కదలిపోయె

ఎంత కీడు చేసెను ఏమి సేయుమ
నాయుడా:
పల్లికొండ రఘుపతి బంధువులు తాను
పట్టి చెరలో ద్రోసిరి పాపను
నాయుడా:
అన్నలు తమ్ములు అయితమారాజు
వగ్గాన దోసిరి వో పద్మనాయుడా:
పల్లికొండ బావై పాపనూకమ్మను
పులిబోన ద్రోసెను భూమెల్ల యెరుగ
ఈరీతి పెద్దలందరు విప్రులతో
జెప్పిన
విప్రులందరు గూడి వినవోయి
నాయుడా:
పరశురాముని నాడు భంగపరపించి
ఎంతజేసిరి నాయుడా యా బ్రాహ్మ
లందరును
కర్మానికి వెరువని కటిక
బ్రాహ్మలును
వేదశాస్త్రములు వారు ఎంత చదివినను
పాపహేతువు మాటలు బాగుగ
జెప్పిరి.
పాపానికి ఒడిగట్టిరి ఆ బ్రాహ్మ
లందరును
కలిమిలేములు జెప్ప వాడికి కారణ
మేమిః
బ్రహ్మహత్య జేసేటి బ్రాహ్మలు వారు
అన్నింటి కెరువని అగ్రజనులు వారు
వేద బ్రాహ్మలు వారు వేదములు
చదివి
అందరు గుమిగూడి అప్పుడిట్లనిరి
ఓ యమ్మ సిరిదేవి వమ్మదని
పలికిరి
మేడబెట్టక కాని కీడు బాయదనిరి.
గండపు పాప మీకు కారాదు యనిరి
అని యిట్లు బ్రహ్మలు అందరు
జెప్పినను
ఈ పాప పుట్టినేలఃయింట్లు చెడనేలఃయ
అందరిని పిలిపించి అపుడు
తలపోసి
తనకు వమ్మిరాదని తల్లి సిరిదేవి
కనకమేడ నుంచెను కాంత సిరిదేవి
ఎట్లు వోర్తును నాయుడా మాకెప్పుడు
దిక్కు?
యమురాలు కొమరక్క యెంత
మాయ పన్నెను:
బిడ్డలు లేనట్టి గొడ్రాలివలెను
ఈరీతి జేసెను వినవయ్య నాయుడా:
ఎంత దుఃఖపడ్డ మాకు యెవ్వరు
దిక్కు
దిక్కులేని చెల్లెలు దక్కపడితేను
ఉండదు ధైర్యంబు ఓ పద్మ
నాయుడా:"

అని పలువరించు హా చెల్లెలాయనుచు
ఓహో యని చెల్లెలికై వగవంగ
సాగెను
నెత్తి ధరణిపై గొట్టి నేలపై వరిగె
రొమ్ములు గుద్దుచు రోషంబుతోను
చేతులు పిసుకుచు దేహంబు మరచి
నేలలు పుణుకుచు నిట్టూర్పు
లూర్పుచు
బాలరాజు శోకాన ప్రలాపింపగాను
కడలేని దుక్కాన కన్నీరు పెట్టె
నడుమ నెక్కున విరిగె నాయన
కపుడు
ఎడమబరి నల్లగుండె ఏడు
వప్పులాయె
హాయని చెల్లెలికై అడలుచు రాజు
కొండలు ధ్వనులిచ్చి గుబ్బటిలినట్ల
సముద్రము గుబ్బటిల్లి తల్లడిల్లినట్ల
కావుకావున ప్రలాపించె కాటమారాజు
"కల్యాణము విడిచిననుండి కానను
చెల్లెలిని
పన్నెండు వేండ్లాయె దొనకొండ
పట్నంబు గట్టి
పదమూడో యేట మేడకు పైనంబు
గలిగె
ఏంటిమీద ఆరునెలలాయె యెడబాసి
చెల్లెలను
సన్నాసిచెల్లెలు నాయుడా శపించి
నపుడె
అదృశ్యమై ధనముకొండ అగ్గిబడి కాలు
ఇంత మాత్రానికి ఏమిటికి చింత
పంతము బలికెను పణతి సిరిదేవి
భాగ్యభోగ్యంబులు పట్నంబు గలిగి
అందశాలు పాలకీలు అశ్వములు
కలిగి
ధనధాన్య వస్తువలు దండిగా గలిగి
తామరతంపమై దండిగా మీరు
ఉండవలె సిరిదేవి వుర్విలో మీరు
సన్నాసులమై మేము ఉండంగ తాను
ఓర్వలేక
చేయను యింతపని చెల్లునా తనకు
సాంప్రాజ్యము గలిగిన తల్లి సిరిదేవి

# దుర్యోధనుని చాటువ

అన్నల తమ్ముల అందరిని యెడబాపి
ద్వాపార యుగమందు దురియోధ
నుండు
నూర్గురు తమ్ములు నూటొక్క-
తనయులు
ఇరవైయొక్క- లక్ష బంధువర్గంబు
ఇలమీద గూల్చి
ఆరుకోట్ల నియోగుల హతము
సేయించి
పద్దెనిమిది కోట్ల మటమర్దనుల
భగ్నంబు జేసి
పదకొండు అక్షోణిబలము భస్మంబు
జేసి
ధర్మరాజులకు తాను భూమి
పంచియ్యక
ఒక్క-యిండ్లు కట్టించి రాజులకు నెల్లి
ధర్మరాజుల నుంచి ఆ యిండ్లు
తగలబెట్టించె
కృష్ణసహాయముచేత గెలిచిరి వారు
దుష్టపనులు చేయించ దుర్యోధనుండు
ఏమి కొంచుపోయె నాయుడ యిల
మీద నతడు
ఎవ్వరు పాపంబు ఎంత జేసినను
కట్టి కుడుపకపోదు ఘనత వో
నాయుడా
మాతల్లి సిరిదేవి మమ్ము గేలిజేసి
ఏమి సేయ దలచిందో యెరుగము
నాయుడా
ఇంతకంటె తల్లి యిక యేమి జేసు?
కటకట మాపీద కరుణ యింతలేక
[illegible]
తల్లి ?
ఎన్నాళ్ళు బ్రతుకునో యెరుగము
నాయుడా''
ఆని యిట్లు శోకించి ఆ రాజఘనుడు
నాయినిముందర నటు ఆధైర్యపడెను
జలజల కన్నీరు జారంగసాగె
దేహంబు బడలెను తేజంబు దప్పె
ముచ్చమణిగి రాజు మూర్ఛ తా
బోయె
తరులు తూలాడంగ నేలపై వరిగె
పొర్లి పొర్లి యేడ్చుచు వో చెల్లెలా!
యనుచు
"తల్లిదండ్రి వుంటేను తనకేల యీ
దుఃఖము

వుండలేదు దుఃఖము వో పద్మ
నాయుడా:
చేకొని శివుడంత బ్రహ్మ.....
సకల విధముల మాకు సర్వేశ్వరుండు
మామీద దయలేక మమ్మింతజేసె
ఇకనేమి అనవచ్చు"నని విధిని మీద
దూరె

ఆకాశవాణి వో యమ్మ భూదేవి
కర్ముల కన్నుల కానరా మీరు
అని పలువరించుచు హా చెల్లెలా:
యనుచు
వరిగెను ధరమీద వల్లవులరాజు

## దేవతలు కాటమరాజుతో చెల్లెలిపై ఆశ విడువుమని చెప్పుట

వేయి శిరసులు రెండువేల
జిహ్వాలు గల
ఆదిశేషునిమీద అటు పవళించియున్న
వచ్చెను శ్రీహరియు వాసుదేవుండు
చతుర్ముఖములు గల శంఖుచక్రాల
స్వామి
ఇల వినోదంబున నిలచి తా జూచి
నాగకంకణుండు వచ్చె నంది
వాహనుడు
బాగుగా నచటకు బ్రమథులతోను
అంతలో బ్రహ్మ తా హంసవాహన
మెక్కి-
తేజంబున వచ్చెను దివినుండి యపుడు
"వినవోయి కాటమరాజు: వితరణశౌర
పిరుడవు శూరుడవు వినవోయి రాజు:

వగవద్దు వో రాజ చెల్లెలికి వాంఛలు
విడువు"
అని యిట్లు దేవతలు అంతయు జెప్పి
అమరలోకమునకు అటు పోయిరంత
తెప్పరిలి యా రాజు దిగ్గున లేచి
పద్మనాయునివంక పారంగ జూచి
మరిది మీదను చెయ్యి వేసి మరి
కమిగిలించి
"నీలవంటి ప్రధానివి నీవు వో
నాయుడా:
ఎన్ని జూచినగాని యెవ్వరు లేరు"
అని యిట్లు భూషించె ఆ రాజశునుడు
రాజును నాయుడు అటు గారవించి
"రాజ మహారాజ: రాజ మార్తాండ
రాజ వినవయ్య వో రఘురామచంద్ర

అయ్యోధ్య రాముడవు ఆదివిష్ణుడవు
వల్లవుల వో రాజ: వంశాబ్ధిచంద్ర
నిండి ఘనమాయెను నేడు నా అయ్య
చేసిన పాప: బు చెల్లె గో రాజ

కర్మదోషములు అంచితముగనైన
బోయె"
అని యిట్లు ప్రార్థించి ఆ పద్మనాయుడు

## పద్మరాఘవుడు కాటమరాజుకు తన వృత్తాంతము చెప్పుట

"వగవద్దు చెల్లెలికి వ్రాతఫల మింతే
నీ దుఃఖము రాజా నీవు చెప్పితివి
నా దుఃఖము చెప్పేను నలనన్న:
వినుమ:
ఏలూరు దొందలూరు ఏలితిమి మేము
ఐంతులూరు వింతలూరికాడ ఐంతు
లాడుదుము

కటార్ల బొల్లవ:ము కాణాచి మాకు
నాదిండ్లకాడ నా పెండ్లి అయిన
పిమ్మటను
నలభై నలుగురు సంగడీలు నన్ను
కొలిచి రాగాను
వెలయ డెబ్బదిరెండువేల గోత్రాల
గోత్రాలవారు నన్ను కొలిచి రాగాను

## పద్మరాఘవుని చూచి ఆవులు బెదరిపోవుట

నల్లచెరువున నేను స్నానంబు లాడి
సూర్యప్రార్థన: జేసే సమయంబునంద:
అన్న:ంద గోక:ళము అది కానవచ్చె
నిత్యమని ఆ చెరువు నీళ్లకు వచ్చెను
గుభగుభ బెదిరెను కుర్రనర్రావులు
సు:ఖులు నీళ్లవంక జూచి సుర్రున
స్రుక్కె

పెనుగుంపులై ధేనువులు బెదరి పోగాను
తొక్కులాడె పశువులలో తొంభన్నూరు
లేగలు చెల్లె
అరిచి యా పశువులు అడువుచు పట్టి
సురభులు నీళ్ళ చూడక స్రుక్కి
పశువులును
వుడిసెను నీళ్ళను వుచ్చుకోకపోయె

ఈ పశువులు నీళ్ళు తాగని పాప మేమనుచు
మాకు కలిగిన గురువును కమలనాభుని గ్రక్కున బిలిచి
"పశువులు నీళ్ళు తాగక పోయిన పాపము ఏమయ్య ?
మాకు తెలియజెప్పు మా పాలి గురువ?"
అనాగత ఏష్యము తెలిసిన ఆ కమల నాభుడు
మనసున తలపోసి మరియు నిట్లనియె

"వన్నెవన్నె తెల్లని వస్త్రములు చూచి
పెనుగుంపులై ధేనువులు బెదరె కాబోలు
అని మరుగుబెట్టి కమలనాభుడు మందలించగను
మరుగు లేకుండ చెప్పవయ్య మాస్వామి నీవు
ఏమి చెప్పుదు నాయుడా ! ఏమందు నిన్ను !

## పద్మరాఘవుని తాత నానినాయుడు గోహత్య చేయుట

అలనాడు మీతాత నానినాయుడు మీఅవ్వ నాగమ్మ
గ్రహణకాలమందు గంగానదిలోన సతిపతు లిద్దరూ వక్కపలువ గట్టి
సరిగంగ లాడేటి సమయంబునందు గంగిగోవు అక్కడికి నీళ్ళకు వచ్చెను
మీ తాతపైన వున్న పట్టుపచ్చడము అచ్చమైన గంగమైలావు ఆ పచ్చడము చెరుగు తా నమిరె
అంతట మీతాత చంద్రాయుధము తీసుక గంగిగోవును రెండు తునియలుగా నరికె

పట్టుశాల్యకు సురభి ప్రాణంబు లిచ్చె
ఆ హత్య మీయింట విడువక వుండె
ఆ హత్య బాపేటందుకు మీ తండ్రి విప్పర్ల పోతినాయుడు
విప్పర్ల గోత్రము వ్రిద్ధి పొందించే ననుచు
వేగంబె వెండిగోవుల వెయివేలు చేయించినాడు
పైడిగోవుల పదివేలు చేయించినాడు
వేయింటికి బ్రాహ్మల వేగమె పిలిపించె
వరహాలు మాడలు వందలకొలది
ధారబోసి గోవుదానంబు లిచ్చె
బ్రాహ్మణుల హస్తాలోన

పైడిగోవుల వెండిగోవులు బాగుగా నుంచిరి
వుంచిన గోవుల బ్రాహ్మలు వైనాన జూచిరి
పచ్చిరక్తము పశువుల మొండెములై పారాడ సాగె
దానములు బ్రాహ్మలు ధరపై విడిచిరి
హరహర యని బ్రాహ్మలు ఆందోళ పడుచు
శివశివ యని బ్రాహ్మలు చింతింప సాగిరి
ఆ హత్య మీనగర నిత్యమై వున్నది
మూడు తరములనాటి హత్య ముణుగుచు నున్నది
తాతనాటి గోహత్య తగిలెను మీకు
ఏనుగతొండములావు పాపము వేగుచు నున్నాది
ఆ పాపము ఎటువలె బాసును అయ్యా! తనకు?
అని యడిగిన కమలనాభుడు ఆతి వేగ బలికెఁ:

## కాటమరాజు అవుల మందను సేవించుమని పద్మరాఘవునకు గురువైన కమలనాభుడు చెప్పుట

''వినవయ్య నాయుడా! వివరంబుగాను
చాల గోవులుగల రాజుతోడ
కలియ నంగడంబు చేసివైనాను
ఆంబోతులనెల్ల తండ్రిగా భావించి
ఆవులనెల్లను తల్లిగా వర్ణించి
ఆవులలో వున్న కోడెలు అన్న తమ్ములమారు
ఆవులలో వున్న పెయ్యలు అప్ప చెల్లెండ్లమారు
పొరుగూరివారు నీకు సైదోడుమారు
సతుల వర్ణించి సన్నాసిపట్నము గట్టుకొని
పశువుల రక్తము రక్తపాలేరుకై తొట్టి పారిన నాటికి
సత్యము పాతాళము చదరంగ పాలేరు
నిత్యము ఎరగడ్డపాడు నిజము లింగాలకొండ
దాక్షలు ఎరగడ్డపాడు దండునిల్య లింగాలకొండ

మోక్ష మెరగడ్డపాడు మొగనిల్వ
లింగాలకొండ
కోమలేరు తూమలేరు కొప్పుకొండమేర
నీళ్ళవలె రక్తంబు నిండిపారేను
కలసి పారవలెను వో పద్మనాయుడా
చార్తుల గుడారు సంపెంగమానికింద
గుండెలు పేగులు గుదులు గుదులుగాను
సొంగలకొండ పిల్లాపేటికి రక్తము
పెళ్ళగించవలెను
రంగురా రక్త మ్ పొట్టి పార
వలెను
భాగీరథమ్మ గుంటికి రక్తము
ప్రదక్షిణమై పారి
అయ్య పోల్‌రాజు వుండేటి పంచ
లింగాలకొండకు రక్తము
దిన్నెలకు ఏడగారి తెప్పలుగట్టి
కన్నెకల గుండానికి రక్తము
త్రెవ్వాలినను
కొండమీద వుండిన శిలలు గోవింద
గోవింద యనుచు
ముణిగి రక్తములోన మొరబెట్ట
వలెను
వాగులు దప్పితే ఫరదలు బట్టి
ఆల్లివాగు నెల్లివాగు కూడలి నేరెళ్ళ
వాగు
పిల్లకాల్వలు నిండి పెరిగి ఈదులు
గాను
రక్తంబు ఏరులై పారిన నాటికి
ఆ పాపంబు నీకు పరిహారంబు
కలుగును
అని యిట్లు కమలనాభుడు
ఆనతిచ్చినను
ఏల భూములులేక ఎక్క- అశ్వములు
లేకపోయెనా తనకు?
ఆల్లితామరవంటి అన్నదమ్ముల విడిచి
బలభద్రసేనులవంటి బావమరుదుల
విడిచి
సీతోడి సంగానికి నేనేల వస్తిని బావ?
నీవు చూచి కొన్నాళ్ళు ఆవుల
మేపినాను
నీవు చూడక కొన్నాళ్ల ఆవుల మేపితి
యాడవాడో పొలపరివాడు నా మంద
లోకి వచ్చినాడనుచు
నెట్లు నెట్లుబడ నెట్టిస్తివి నన్ను
సంగడానికి నేను నిలబడి వుంటి

## గొడ్డుటావుల పాలు పితుకుమని కాటమరాజు పద్మరాఘవు నాజ్ఞాపించుట

వకనాటి దినమున వనరంగ నీవు
మందముచ్చుల మాచకమ్మల మరి
వేగ నీవు
ప్రొద్దువంక చూడని భోగావతి
కన్నెల
ఆబోతువంక చూడని అన్నెకారి
ఆవులను
తాడుకోల ఎరగని ధర్మసురభులను
గురుతు ఎరగనియట్టి కుచ్చితపు
నల్లావులను
అమవంటి ధేనువుల పాలు పితక
మంటివి నన్ను
మరుపుచు ధేనువుల మందలో నిలచి
పేరైన ఆవులను పేరుపేరున పిలచి

సురభిధేనువ రావె! సుదతిరో రావె!
గరుడునితల్లి రావె! గంగానది రావె!
పాలవెల్లి రావె! పాంచాలి రావె!
చాల కొడుకుల తల్లి ధర్మదేవత రావె
కంచికామాక్షమ్మ రావె! గవిరి
దేవమ్మ రావె!
తొలుచూలు కొడుకుతల్లి రావె! దొడ్డి
గంగ రావె!
రా! మందమారుతి రావె! రా!
ముద్దువెన్నెల!
రాజుల చెల్లెలా రావె! రాజహంస రావె
పేరు కల ఆవుల పేరుపేరున
పిలిచితి

## పద్మరాఘవుడు గొడ్డుటావుల పాలు పితుకుట.

ఆ లేగకు ఆతల్లి అలుముకున్నట్లు
గొడ్డుబోతులు గోవుక్రలు
మందముచ్చులు మాచకమ్మలు
ఆర్భకాని ధేనువలు పాలియసాగెను

ఆరుకాగుల పాలు అతివేగ పితికి
మూడుకాగులకు ఆ పాలు ఇగుర
కాపించి
పాలు అన్నము భోంచేయబెట్టి

పాయరాని సంగడం పట్టితి నేను. నాభార్య మీమేనత్త కొమరక్క-యింట
నీ తోటి సంగడానకు నేనేల వస్తి కోటరికము చేయనేల భావ కాటమరాజ :

## మారుజాబులు వ్రాసి పంపుమని పద్మరాఘవుడు కాటమరాజుకు చెప్పుట

శివుని వ్రాతకు మారు చింతింపరాదు భూనాథ వినవయ్య పుడమిలో జనులకు
బ్రహ్మవ్రాతకు మారు పలుకంగరాదు కీర్తి వచ్చినను అపకీర్తి వచ్చినను
ఎంత చింతించిన వెరితనము భావ అనుభవించక తీరదు అధికులకైన
మారుజాబులు వ్రాయించి మళ్ళనంపించు శ్రీలకు పురుషులకు చింతింపనేల
వారిమీద భారముంచి వో నలనన్న నీవు నీళ్లుమీదిటి బుగ్గనీరు చందమున ఎంచనేమి వుండాది ఇలమీద నెవరు :
సర్వకాలము సర్వేశ్వరుని దూరితేను కాటకోటేశ్వరుని వరము కొమారుడవు కాటమరాజ
పూర్వకృతము తనను పొందకపోదు సాటువకెక్కిన సత్యచంద్రుడవు
వెనక జేసిన ఫలము ముందుండగాను జగములో నీకీర్తి జను లెన్నగలరు
అందరిని దూరితే అవున వో భావ వగవద్దయ్య చెల్లికి వాంఛ పనిలేదు
భానుకులాధీశ పట్టాభిశేఖర : వుత్తర యెలమంచిని వుంటిమి కొన్నాళ్లు
దొడ్డకొండవారిని దూర పంతులేదు తమకాలము వచ్చె దక్షిణదేశానకు వస్తిమి
నొసట వ్రాసిన వ్రాలు నేడు పోదయ్య: వచ్చినామని భావ వగవ పనిలేదు
విచారపడవద్దు విధి గెలువరాదు ఆపద వచ్చిన హరిహరులకు తీరదు
గోకులరక్షకుండ : కులవర్ధనుండ చింతించ నీకేల శంభుడవు నీవు
లోకాన కొదువలు నోచిన వారికి ముదమొప్ప ఈరీతి ముందర ఎరిగి
అనుభవించక తీరదు హరిహరాదుల కైన

ఉదయాద్రి సాక్షిగా వుంచేది లెస్స
వేయిగర్భములందు వెడలి జన్మించి
దయగలిగి వుండగా తల్లికైతేను
పిన్నల పెద్దల నెరిగి పెంపొంద నీవు

మాధవుడ : కమ్మలు వ్రాయించి
మళ్ళిపంపించు
రాఘవుని మాటవిని రాజు నలనన్న
వేవేగ కమ్మలు వ్రాయించె నపుడు

## కూటమరాజు సిరిదేవికి తిరుగుకమ్మలు వ్రాయించుట

"శ్రీగంగ పార్వతి సీతకు సరియైన
శృంగారలక్ష్మికి చెలువంబు మిగుల
సత్యభామా చంద్ర సాటైన తల్లి
నిత్యము జంగమార్చన నెమ్మది
చేయించు
కొమరగిరి సిరిదేవి గుణామణుల
కపుడు
అతుల సత్యవ్రతులకు ఆ రాజఘనుడు
తల్లికి మేనత్తకు దండంబు బెట్టి
తల్లిరో ఈవరకు తాను క్షేమంబు
పల్లికొండకు సాష్టాంగము పదివేల
మనువులు
వల్లవగోత్రాల వసుధేశులాకు
అన్నలకు తమ్ములకు
అయితమారాజుకు
పన్నుగా దీవించి పంపిన కమ్మ
గట్టిగా ఈమాట గైకొని వినుడ
పట్టభద్రుడు అయితన్న పల్లికొండ
గాక

అయ్యలమారు మొయించ్చి వున్నాది
దయగల సిరిదేవి తల్లి తానెరుగు
చెల్లెలిమాట నన్నడుగ చెల్లునా మీకు :
తలపోసి నన్నడుగ ధర్మమా మీకు :
ఎక్కువ మీకన్న ఎరుగుదునా తాను :
తమను తీర్చినట్టి తల్లివి నివు
పుణ్యపాపంబులు భువిలోన గలవు
కడవారము కాము కలిసినవారము
ఏమి కార్యమైన ఎరుగరా మీరు :
సమముగా నందరిని సాకేటి భారము
తల్లి నీకే తెలుసు ఆ ధర్మాధర్మంబు
చెల్లెలిని మనువిచ్చినా మీరే మన్నించినా
మీరే
మేడబెట్టినా మీరే మేలు గ్రహించినా
మీరే
కల్లలాడిన మీరె కడమేడ బెట్టిన మీరె
అలుగుల పాకనాట ఆవుల మేపిననాడు
కరుణించినా మేలె ఖండించినా మేలె
కాయా కొడవలి మీచేతి కప్పగించాను

కరుణించి మీరందరు ఆ కాయ
కాచినా మేలె
తతికొని ఆ కాయ తరిగినా మేలె
కీర్తులు అపకీర్తులు అమ్మకయితన్నకు
ఆమీద పనులన్ని హరిగురువు ఎరుగు
తానేమి చెప్పదు తమరు వుండంగ
మాటవాసి కొమరక్క మా అయ్మల
మారు
కాటమరాజు ఈపట్ల కడజేసె ననుచు
నిండు ఏగురు నామీద నిష్ఠూరమేల?
గండపు పాప నగర వుండరాదనుచు
అందరు మీరు అనగాను అపుడు
అల సూర్యుడు చంద్రుడు అవనియు
మిన్ను
కలంతకాలము కలియుగములోన
చల్లగా మీరుంటిరైన చాలునే తల్లి:
ఎనయంగ వో తల్లి వివర మింతేను"
అని కమ్మలు వ్రాయించి కడు
వేగమునను
కాటమరాజు ఆ పద్మనాయుడును
ధరణియించి లేఖను ధరణిపై వరగిరి
మారుకమ్మలు వ్రాయించి మాధవు
డపుడు
గారవించి కాలారికి కట్నంబులిచ్చి
తశిరీబు లిప్పించి దయజేసి రాజు
బసువన్న ఆవులు పరిణాన వున్నాపి
క్షేమమని ఈవార్త చెప్పుమా కాలారి
తమ యోగక్షేమంబు తగ విన్నవించు
గొల్లలు కంపటీలు గోవులు లెస్స
వున్నావి
బొల్లావు ఎద్దులు క్షేమమని చెప్పుమా:
చల్లవారు క్షేమమని చెప్పుమా కాలారి
చాల విన్నపములు తల్లికి సమర్పణము
గాను
కాలారి నీవు చెప్పుమని కమ్మలందిచ్చె
కడువేగ కాలా? కదిలెను వేగ
ధనముకొండకు కాలారి గ్రక్కున
కదిలె
ఆవులమందనుండి అరుదెంచి కాలారి
మెండుగా ధనముకొండకు మెగసి
యేతెంచె
మండలపతియైన మాధవుడయితన్నకు
అతివేగ చెప్పిరి ఆరకార్లు వచ్చి
ఆవులమందనుండి కాలారి
అరుదెంచినంట
భయభక్తితో అయితన్న పరగంగ లేచి
జయరెక్క లందుకొనెను జగదీశు
డపుడు
కన్నుల అద్దుకొనెను ఘనుడు
అయితన్న
బాలసరస్వతి అనే కరణాన్ని
గ్రక్కున బిలిపించె

అందించె జాబులు అతిసంభ్రమునను
బంధువులందరిని పరగ బిలపించి
కొమరగిరి సిరిదేవి కొలువుదీరి
వుండగాను
అందరు వినగాను అప్పుడు చదివెను

## కాటుమరాజు కమ్మలను సిరిదేవి చదివించుకొనుట

''శ్రీగంగ పార్వతి సీతకు సరియైన
శృంగారలక్ష్మికి చెలువంబు మిగుల
అలర సత్యభామకు సాటైన తల్లి
నిత్య జంగమార్చన నెమ్మతిగ
జేయించు
కొమరగిరి సిరిదేవి గుణామణులకూను
అమర సత్యవ్రతులకు ఆ రాజమనుడు
తల్లికి అత్తకు దండంబు బెట్టితి
తల్లిరో ఈవరకు తాను క్షేమంబు
పల్లికొండకు సాష్టాంగములు పదివేల
మనువులు
వల్లవగోత్రాల వసుధేశులాకు
అన్నలు తమ్ములు ఆయితమారాజుకు
పన్నుగా దీవించి పంపిన కమ్మ
గట్టిగా ఈమాట గైకొని వినుడ
పట్టభద్రుడు అయితన్న పల్లికొండగాక
అయ్యలమారు కొమరక్క మాయత్త
వున్నాది
దయగల సిరిదేవి తల్లి తానెరుగు
చెల్లెలి మాట నన్నడుగ చెల్లున మీకుఁ
తలపోసి నన్నడుగ ధర్మమా మీకుఁ
ఎక్కువ మీకన్న ఎరుగుదున తానుఁ
తమకందరికి నీవు తల్లి వో యమ్మఁ
పుణ్యపాపంబులు భువిలోన గలవు
కడవారము గాము కలిసి వారము
ఏమి కార్యమైన ఎరుగరా మీరు ?
సమముగా అందరిని సాకేటి భారము
తల్లి నీకే తెలుసు ఆ ధర్మాధర్మంబు
చెల్లెలిని మనువిచ్చినా మీరెఁ మన్నించినా
మీరె ;
మేడబెట్టినా మీరెఁ మేలు గ్రహించినా
కల్లలాడిన మీరెఁ కడమేడ బెట్టినా
మీరె ;
అలుగుల పాకనాట ఆవుల మేపిననాడు
కాయా కొడవలి మీచేతి కప్పగించినాను
కరుణించినా మేలె ఖండించినా మేలె
కరుణించి మీరందరు ఆ కాయ
కాచినా మేలె
తతిగొని ఆ కాయ తరిగినా మేలె
కీర్తులు అపకీర్తులు అమ్మవి
అయితన్నవి

ఆమీద పనులన్ని హరిగురువు ఎరుగు చల్లగా మీరుంటి రైన చాలునే తల్లి!
తానేమి చెప్పుదు తమరు వుండంగ ఎనయంగ వో తల్లి! వివర మింతేను"
మాటవాసి కొమరక్క మాఅయ్యల అని యిట్లు కమ్మలు అప్పుడు
మారు చదివిరి
కాటమరాజు ఈపట్ల కడజేసె ననుచు మెచ్చిరి రాజును మేలు మేలనుచు
నిండు ఏగురు నామీద నిష్ఠూరమేల ? రక్షకుండు ఇంతటి రాజు లేడనిరి
గండపు పాప నగర వుండరాదనుచు సంతోషమందిరి సకల జనులెల్ల
అందరు మీరు అనగాను అపుడు ఇంతటి రాజు ఇలలోన లేడనుచు
అల సూర్యుడు చంద్రుడు అవనియు నక్షత్రావుల సిరిదేవి నతివేగమ్మనను
మిన్ను ఏరువలు చల్లంగ ఏలుమనిరంత
కలంత కాలము కలియుగములోన తన కొమారుని బిలిచె తల్లి సిరిదేవి

## మేడ కట్టించుమని సిరిదేవి అయితమరాజు నాదేశించుట

పున్నమాధిచంద్రుడు! భూమేలు రాజు! ఘనమైన వృక్షాలు గ్రక్కున తెప్పించి
విన్నపము జెప్పేను వినవయ్య రాజు! మేదినీశ్వరుని చెల్లెలికి మేడగట్టించు
మహిలోన పాపకు మంచిమూర్తమున మరి తల్లి మాటలకు మండలేశ్వరుడు
కట్టించు అయితన్న గ్రక్కున మేడ కృపనందుల సిరిదేవిని కోపమేల
వెట్టి ఏమనవద్దు వేడుక మేడ తనకు
పిలిపించు రెడ్డను ప్రియముగా జెప్పి శ్రీపతి పోలురాజు సిరిదేవి వినుమ!
అలరంగ భోంచాయ అన్నంబు పెట్టి బుద్ధిమంతులగన్న పొలతి సిరిదేవి
తశిరీబు లిప్పించి సంతోషపరచి కందుకూరి కాపులతో కన్నతల్లి!
శశిమించు చందనపు చావకూర్చాలు వరబరచి తెచ్చినాను వోరుగంటి
కనకమేడ గట్టించు అయితన్న కడు కాపుల
సొంపుగాను వారు ఏమందురో వో యమ్మ సిరిదేవి

నమ్మించి తెచ్చినాను నాతివాడ కాపుల
ఎంతయు నమ్మించినాను ఏరువరెడ్డల
గడిభూమి కాపులకు కవులిచ్చినాను
నడిభూమి కాపుల నమ్మించినాను
కోటదూపాటి కాపుల గుణమాడి
తెచ్చినాను
వెట్టి యేమిలేకుండ ఇచ్చినాను కవులు
ఆడిన మాట తప్పలేను అమ్మ సిరిదేవి
ఆడాడ కాపులు ఆడుకొనేరు
బదులుమాట నీకు ప్రతిజెప్ప వెరుతు
మాధవుని గన్నతల్లి మరివేగమునను
పేరుపేరున కాపుల పిలుపించు మని
పలికె
అనిన ఆరీతి పసులవారు అతివేగ
పోయి
ఏరువరెడ్డను ఎవ్వరెవ్వరిని
పిలిచిరి కాపుల పేరుపేరునను
కలనైన బొంకని ఘనశూరులార!
కంభము గంగిరెడ్డి, కాకర్ల పోతిరెడ్డి
కంభిరెడ్డి దాసరి, ఘనులార రమ్మ
పొట్టపాడి పొదిలె పొన్నారెడ్డి
కనిగిరిమాధిరెడ్డి, ఘనవేగ రండి!
వడ్నాల బసిరెడ్డి వోరుగంటి
నరసారెడ్డి
కడువేగ రారయ్య కాపులార మీరు!
నాతివాడ పెదకాపు, నల నాగిరెడ్డి

ఎంతైన ఏరువ ఎలమంచి పెదకాపు
అయిన
అక్కిరెడ్డి మాదిరెడ్డి అమ్మసిరిదేవి
పిలిచీని
గ్రక్కున రారయ్య కాపులారమీరు
అని యిట్లు పనులవారు ఆడు
మాటలకు
విని యపుడు కాపులు ఇట్లని పలికిరి
ఇంతకాలమాయి చాల మాయ
ఎన్నడు అయితమరాజు పిలువ
నంపలేదు
అన్ను లేకుండ పన్ను లేకుండ
కలుపుసమురు లేకుండ కాయకూరలు
లేకుండా
వెట్టిలేకుండ కొట్నము లేకుండా
ఏకచక్రముగా భూమి అయితన్న
ఏలుచునుండె
కవులిచ్చి తెచ్చె ఘనుడు అయితన్న
నేడేమి పని గలిగె తెస్సాయె పనులు!
అని యిట్లు కాపులు అతివేగమునను
ఏలికి వేయివరహాల జాలెలు
పాలికి పదినూర్లు వరహాల జాలెలు
పరకకు ఆరునూరు ముడుపులు
గొంచును
పనులవారి వెంట ప్రజలు అందరును
చనువున సిరిదేవి సమ్ముఖాన నిలచిరి

కాపుల నందరిని గ్రక్కున నపుడు
వొప్పుగా కూర్చుండ మనెను వల్లపుల సిరిదేవి
వయ్యన భోంచాయ మని చెప్పెను వామాక్షి యపుడు
వచ్చిరి అంతట వెనవైనాన
అరిటాకు నవితెలు ముందర నిడిరి
రసిరసాసావిళ్లు రాజాన్నములును
పరమాన్నములు కూరగాయలు బహు పిండివంటలు
అరిసెలు పెసరుబప్పు అల్లముమొదలు

పేరిన నేతులు బెల్లపుచారులు
వాసిగల సిరిదేవి వారికి అన్న మొడ్డించె
భోంచాయమని సెలవిచ్చె పొలతి సిరిదేవి
భోంచేసి కావులు పొంగుచు లేచిరి
విభూతి పూయించె పొలుపు మీరంగ
పట్టుపచ్చడములు కాపులకు పైబార గప్పించె
భ్రాంతిబడి విడియంబు ప్రజలకు నిప్పించె

## మేడకట్టుడని సిరిదేవి కాపుల నాజ్ఞాపించుట

ప్రజలారవినరయ్యపాపవృత్తాంతము
విన్నారుగద మీరు వివరమంతయును
మేనమామలు అందరూ ప్రజలార వినుడ
మీ మేనకోడలికి మేడ కావలెను
ఏమైన ఇది మీకు వెట్టికాదయ్య
బాంధవులు మీరంత ప్రజలు అందరును
కందువతో మేడ కట్టించరయ్య
అని యిట్లు సిరిదేవి ఆడుమాటలకు
వినయమున కాపులు ఇట్లని పలికిరి:

వెండి స్తంభాలు దెప్పింతుము వెలది మేడకును
పైడిపట్టెలు దేచ్చేము పాపమేడకూను
కెంపులు పచ్చలు మేపైన మాని క్కెములతోను
వెండిబంగారముతో మేడ వేరు పరచేము
వెలది సిరిదేవి
అని యిట్లు కాపులందరు ఆడు మాటలకు
మాకులు కావలెను మా యన్నలార

చేకొని తెప్పించరయ్య శావమాకులును
ఎలికొండ యేపెలు సలికొండ
సందనాలు
తెప్పించమని చెప్పె తల్లి సిరిదేవి
వప్పిరి ప్రజలందరు వుడగరుగప్పుక
బండ్లకు ముస్తీదు జేసి పయనమైరంత
ఇండ్లలోపలి కలప వెళ్లదీయించి
కాళల వడ్రంగుల గ్రక్కున బిలిపించి
తళిరీబు లిప్పించి తల్లి సిరిదేవి
కొపులు మీరు కలసి కలప
పట్టించుకోని
రేపట మాపట బండ్లు ధనముకొండకు
మళ్ల రమ్మనెను

## కలపకై అడవులకు బండ్లు బయలుదేరుట

గుర్రము గొడుగుగలవాడు గుండోజి
బ్రహ్మ
అందలము కానుదివ్వ గలవాడు అల
గోజిబ్రహ్మ
నందుల సిరిదేవి నగరు వెళివచ్చె
సోముల పెద్దబయట సొరది
కొలుములు బెట్టిరి
ఆమనిగా బండ్ల నమరించసాగిరి
ఇరుసులు పోయిన బండ్లకు ఇరుసు
లమరించిరి
దొమ్ములు పోయిన బండ్లకు దొమ్ము
లమరించి
కమ్ములు పోయిన బండ్లకు కమ్ము
లమరించినారు
బలువైన నాగలు బండ్ల కమరించి
పలకలు జెక్కించి పరపించి వేగ
మెండుగా శిలలు బండ్ల కమరించి
బలువైన గొడ్డండ్లు పదినూర్లు వెంట
కడు సన్నబియ్యము పట్టిరి గోనెల
ఆడాడ దినదినము భత్యము అమరించి
వేగ
బాడిశలు గొంచు వడ్లంగులు పయనమై
వచ్చిరి
పొడజాల బూదమబ్బెద్దుల బండ్ల
కేర్పరచి
ఎర్రవి పుల్లవి ఎరజాల మబ్బెద్దులు
కొమ్ములు సన్నాలు గొజ్జంగి నర్రలు
అడుగులు సన్నాలు ఆదినర్రెద్దులు
ఎరజాల బూదమబ్బెద్దుల బండ్ల
కేర్పరచి
అతిసొంపుగా ఎద్దులను
ఆభరణములును

వన్నెగా భూషణములు వైనవైనాన
ధరియించిరి కొమ్ములకు
బంగారుకుప్పె లమర్చి
రావిరేక గొలుసులు రత్నాల జోళ్లు
చిన్నవి గంటలు శిలమోరతాళ్లు
పక్కెర బొడ్డుగంట పైమెత్తజాలు
రావిరెక్కలకు రత్నాల కుచ్చులు
కేళబందు పట్టెళ్లు బిరుదు కాళలును
పురస్థలము తిరుగాడ పురిగజ్జపేర్లు
గంగడోలు తిరిగిరాను గంటలపేర్లు
మోపురము తిరుగార మువ్వలపేర్లు
నాలుగు పాదములకు నాగుటందెలును
శృంగారించి ఎద్దులకు సొంపు మీరంగ
వితరణచతురుడై వీడ్యంబు లిచ్చి
ఎనయంగ మనయింట ఎన్నగల
ఎద్దుల
కనుగొని తెప్పించి కాండ్లు గట్టించి
చయ్య బండ్లను సాగించు మనియె
అని వీడుకొల్పిన నంతలో వారు
పేరుపేరున ఎద్దుల పిలిచి రీరీతి
అందెల బసువన్న! ఆదినాథుండ!
నందుల పిడిగంట నాగవాసయ్య!
గోవుల విటకాడ గోగు బయ్యన్న!
వంటరి పులిజంకు వర పెరుమాళ్లు!
కట్టని కలకోట కలునంది వేగ!
ఆకళంక కగాత్రుడా! అంబుధిశయనా!

బిరుదు గరుత్మంత! భీముని గజము!
గోవర్ధనాచల! గోపాలదేవ!
కరినంది బసువన్న! కంచి వరదప్ప!
నెల బాలచంద్రుడ! నీలవర్ణుండ!
జల్లుల ధర్మజ! జయ కంఠనాథ!
వైకుంఠవాసుడ! వాసుదేవయ్య!
పుట్టల భూపతి! పులులకు పెద్ద!
ఇంద్రుని వజ్రమ! ఇప్పగిరీశ!
గోగు భైరవమూర్తి! గోవింద రాజ!
చెంచుల వోబయ్య! చెన్నమల్లయ్య!
కంచి యేకాంబర! కాళికానాథ!
మధురాపురీ ప్రియ! మహా నందినాథ!
కాముడ! సోముడ! కాయజవరద!
రాముడ! భీముడ! రంకెల సలుగ!
ఇటువలె బిబిచితే నేర్పు మీరంగ
వచ్చిన ఎద్దుల వరుసతో జూచి
వన్నెల గురుతులు వడి జెప్పికొనుచు
నెత్తురు కొమ్ముల నేర్పైన ఎద్దుల
గణుపతోక ఆమంచి గరుడ బొల్లెద్దుల
అచ్చుగా కరివన్నె లమరిన ఎద్దుల
మూపురంబులతోడ మొనసిన ఎద్దుల
నుదుట చుక్కలుగల నునుపైన ఎద్దుల
తెల్లని వన్నెల తెలివైన ఎద్దుల
పచ్చని వన్నెల ప్రబలిన ఎద్దుల
ఇటువంటి ఎద్దుల నేర్పడ బిలచి
గంటలు గజ్జెలు ఘల్ఘుఘల్లున మ్రోయ

గణగణ మ్రోవంగ గ్రక్కున దెచ్చిరి అన్నిదిక్కుల బండ్లు ఆధిగొని వచ్చె
కాండ్లును గట్టిరి ఎద్దుల వేగ ధనముకొండ బండ్లు తర్లెను వేగ
మోకులు బంధించి ముందుగా నపుడు మోయీను జేసిరి ముస్తీదుగాను
పంచవన్నెల మాడు పైబార తివిచె ఏయించి ఏనూరు దున్నలు ఎగ
కంఱము దర్శించె కమలనాభుండు దోలించిరి
మర్రివేములపాట మండలేశ్వరుడు ఏయించి ఏనూరు కొమ్ముతగుళ్లు
గునుగు మద్దనులతో గుమ్మడిపాట ఎయించి ఏనూరు గొడ్డుగోర్ల ఎగ
నుండి కదలి దోలించి
అంతట కొందరు కాపులు అతి బండ్లకు బారికరతను పరగంగ అపుడు
సంభ్రమునను దండెబోయిన ఎర్రును దాయంగ బిలచి
ఎడములేక బండ్లకు ఎద్దుల గట్టిరి మండలేశ్వరుండు మాధవుడయితన్న
పయనమై అందరు బండ్లు సాగదోలిరి పరగంగ వుదయరాగ పట్టుపచ్చడము
పొట్లపాటినుంచి మున్నూతు బండ్లు కప్పి
పొదిలెనుంచి తర్లెను నన్నూరు బండ్లు తెరగొప్ప వకమంచి తేజీని ఇచ్చి
పొతకము బండ్లు పొందుగా దర్లె బండ్లవెంటను సీవు పయనమై పొమ్మని
కందుకూరి బండ్లు కదిలె నావేళ చండ్ల ఈచెలవార్ని వెంటనే పొమ్మని
కాకర్లబండ్లు కదువేగ కదిలె వేగంబె పంపె

## బండ్ల ప్రయాణము

దండెబోయిన ఎర్రయ్య తా కదలివచ్చె పరమట ఆరజాము పొద్దున పయనమై
ఎడములేక బండ్లకు ఎద్దుల గట్టిరి బండ్లు
బారుసాగి నడిచిరి ప్రజలును బండ్లు చాకిచెర్లకు వెళ్లి సాగెను బండ్లు
తీరని చింతకాడ కూడిపారెను బండ్లు వేడుకతో బండ్లు ఇండ్లచెరువున నిలచె

విఘ్నేశ్వరుని జూచి వేడంగసాగెను
అగణిత శివపుత్రః అమరుల మిత్రః
గురువవు నీవు గుజ్జురూపమున
పార్వతి వరపుత్రః పశుపతి నేత్రః
ఎలికవాహన మెక్కి ఇలలోన నిక్కి
పలుకు విద్యల సార్థ ప్రత్యక్షమూర్తి
మలకుపోయిన బండ్లు రేపట మాపట
మళ్ళి వస్తేను
వుండ్రాళ్లు బోయింతు వో స్వామి నీకు
సెనగల పండేరము సేయింతు నీకు
అని మ్రొక్కిరి కాపులు అందరు
ఎర్రయ్య
బండ్లు అచ్చోట నుండి బహు వేగ తర్లి
మరునాడు ఆ బండ్లు మార్కా
పురమున నిలిచె
చేతి సన్నుతిచేసి చెన్నరాయలకు
కోదండ రఘురామ! గోపాలమూర్తి!
మాధవ శ్రీకృష్ణ! మాయా వినోద!
పర బ్రహ్మవు నీవు బ్రహ్మాండము
నీవు
నారాయణోద్ధార! నరసింహమూర్తి!
మలకు పోయిన బండ్లు ధనము
కొండకు మళ్ళి వస్తేను
చెలువంబుగా నీకు సేవ జేయింతు
అని మ్రొక్కిరి కాపులు అచ్చోటు
తర్లిది

బొడ్డుచెర్ల బూదనపాట నిలిచెను
బండ్లు
అంజలి జేసి మ్రొక్కిరి ఆంజ
నేయునికి
అంజనీదేవి పుత్ర! హనుమంత వీర!
సంజీవి దెచ్చిన సాహసఘనుడ!
భీతిల్లగా లంక భస్మంబు జేసిన
నీతిగల హనుమంత! నీవాడ నేను
మల పర్వతాలకు పోయిన బండ్లు
ధనముకొండకు వెళ్ళి వస్తేను
ఆకుపూజ గప్పింతు ఆంజనేయ నీకు
అని మ్రొక్కి బండ్లు అచ్చోట తర్లి
తర్లుబాటును నిలిచె ధర్మజుడు
ఎర్రన్న
నాగవారపమ్మను నరనాథు వేడె
జగమెరుగ నిజరాణి జమదగ్నిరాణి
భూకాంతపై కొంత భూలోక మాత!
ఏకముగ వెలసిన ఏకవీరాంబ!
కాకితరాజుల గర్వంబు లణచి
పూజచేసిన వారిన్న పోషింతువమ్మ!
ఆదిశక్తి నీవు అమ్మ శరణార్థి!
మలకు పోయిన బండ్లు మళ్ళి వస్తేను
కలకంఠి జాతర ఘనతతో జేతు
అని మ్రొక్కిరి బండ్లు అచ్చోట
తర్లించి
ముదమతో చవునేము ముందర నిలచి

నారసింహుల చూచి వేడె ఎర్రయ్య
పరగంగ ప్రహ్లాదుకు ప్రత్యక్షమైతివి
హిరణ్యాక్షుని చీరి ఇలమీద వెలసి
మకరిని ఖండించి మత్తేభము కాచిన
సకల జీవ పరమూర్తి : శరణయ్య
నీకు
మలకు పోయిన బండ్లు మళ్ళి వస్తేను
చెలువంబుగా నీకు సేవ జేయింతు
అని మ్రొక్కి వేగ అచ్చోట దర్శిరి
కంభాన నిలిచెను ఘనుడు ఎర్రయ్య
వీరభద్రుని జూచి వేడెను తాను
వీరభద్రావతార : విధి గర్వాపహార :
మలకు పోయిన బండ్లు మళ్ళి వస్తేను
విభూతి ధారణ సేయింతు నీకు
అని మ్రొక్కి బండ్లు అచ్చోట తర్లె
కలుపొన్న నందుకూర కలిసె
నంతటను
పోతురాజును జూచి పొగడంగ సాగె
భూతకోట్లకు వైరు : పోతుల రాజు :
అక్కలకు తమ్ముడా : మిక్కిలి
పోతన్న :
మలకు పోయిన బండ్లు మళ్ళి వస్తేను
పొలుపు మీరగ యాట బోనము
జేయింతు
అని మ్రొక్కి బండ్లు అచ్చోట దర్లె
ధూం ధూంమని ధర తల్లడిల్లంగ

గుమ గుమ ధ్వనులతో గుబ్బటిల్లంగ
వాగనక మిగ్రనక వచ్చెను బండ్లు
త్రోవల చెట్ల నరికి త్రోలిరా బండ్లు
పరమట ఆరజాము ప్రొద్దున అర్ధ
వీడును జేరిరి
కనుగొని గంగకు కళము లెత్తి
మ్రొక్కి
మంగళమూర్తిని మరిమరి వేడె
నపుడు
ఆదికాలమునాడు హరిహరులచేత
పూజలు గొంటివి పొలుపు మీరంగ
గొల్లలు కొలిచిన కోమలి వీరగంగ :
తొల్లి మా యాదవులకు తోడైన
తల్లివి
ఆవుల వల్లమ్మ కొలిచిన ఆది
మహాశక్తి :
సిరిదేవి కొలిచిన చిత్తరువు ప్రతిమ :
కొమరమ్మ కొలిచిన కొంగు
బంగారమ :
అగుమంచి కొలిచిన ఆణి ముత్యపు
గంగ
మలకు పోయిన బండ్లు మళ్ళి వస్తేను
బోనాలు పొంగళ్ళు పొందుగా
చేయింతు
బారిగొర్ల పొడిపింతు భాగీరథి నీకు

ఆని మ్రొక్కి బండ్లు ఆచ్చోట దర్లెను
తెలతెల్ల వారంగ తెరువుసాగి నడిచెను
చల్లని పయనాన సరసంబుగాను
ప్రొద్దున ఆ బండు బొల్లుపల్లె జేరె
నల్లకొండలకు వెళ్ళి నడిచెను బండ్లు
బంగారు కురువన బండ్లు వేవేగ
వాగనక మ్రానక వచ్చెను బండ్లు
శృంగారముగ గుండ్లమల చొచ్చిరావేళ
ఎల్లావుల చెలికెలోన విడిచిరి బండ్లు
మెల్లనే చేలవెంట మేపిరి ఎద్దుల
మాపటికి అందరు మట్టుపడి యుండిరి
మల్లమ్మకు కుంభాలు ఆ దుప్పటికి పోసిరి
బలిజల్లి మంకు బారిగొర్రెల కోసిరి
గుడార్లు ఎత్తించిరి పర్వతాల ఎత్తు కొదువ లేకుండ
కొలువుగుడారున కూర్చుండి యపుడు
కాపుల ఎర్రన్న గ్రక్కున పిలచి
రారయ్య కాపులారా నాతిమేడకును
తెగువతో నరుకుడీ చేకుమాకులును
ఎక్కువతో నరుకుడీ వేగిమాకులును
ఎర్రయ్య సెలవిచ్చినప్పుడే వేగమే కాపులు

గుండ్లమల ఎక్కిరి గొబ్బున కాపులు
వాటముగ జూచిరి వైనవైనాన
తేటపారుగ జూచిరి శలుగు వృక్షాలు
తెగువతో నరికిరి చేకుమాకులును
డీకొని వచ్చి కాపులు చేలలో జేర్చి
ఏపెలు పనసలు హేరాళముగ నరికిరి
కుదురైన మంచి కూచలదనములు
పెద్దమాకులు నరికిరి పెంపు మీరగను
వొత్తైన బీళ్ల తరువులు నరికి
వాగుల పరిణీన వేగిళ మాకులును
గంధపుమాకులు పొందుగా నరికిరి
మనసింహములు వున్న కోనలు జొచ్చి
కొండలమీది మాకులు గొబ్బున నరికి
వంతుమీరగ నరికిరి భారపట్టెలును
బొటకరి మాకులు పొందుగా నరికిరి
విరివిగా నరికిరి స్తంభాలు వెస దీసినట్లు
సరిగొండ చందనాలు చయ్యన నరికిరి
గుండ్లమల గుంపెనలు గురుడుగా నరికిరి
ఎక్కిపోయి నరికిరి వీగి స్తంభాలు
దిగివచ్చి నరికిరి దివ్వె స్తంభాలు

తిప్పల పొడువున వేసిరి తెప్పలుగాను మోయాను జేసిరి ముస్తీదుగాను
బండ్లకు సూటిగాను పారజెక్కించి అప్పుడు కాపుల అతివేగ బిలిచి
ఆరజెక్కి స్తంభాలు ఆయత్తపరచి కాపులతో ఎర్రన్న గ్రక్కున బలికె
బలువైన స్తంభాలు బండ్లపై జేర్చిరి

## స్తంభపు ప్రమానుకొరకై కాపులు వెదకుట

వినరోయి కాపులారా! మా యన్నలారా! ఏవూరు? ఏభూమి? మీరు ఇచ్చటికి రాను
వంటి స్తంభము మేడకు వనరంగమీరు
చక్కని స్తంభము చయ్యన వెతకి ఏమి పనికి వస్తిరి ఎరిగింపరయ్య?
వనరంగ నరుకుడీ వామాక్షి మేడకు అప్పుడు ఎర్రయ్య అతివేగ పలికె:
ఎర్రయ్య చెప్పిన మాటలు కాపులు వినవయ్య చెంచుపోతినాయుడా!
వేగంబె వినిరి వివరంబుగాను
భోంచేసి కాపులు పొంగుచు లేచి కల్యాణపురాజు చెల్లెలికి కాంత
వాసైన మాను వనరంగ వెతకిరి పాపమ్మకు
గట్లలోపలి కొండగవులెల్ల వెతకి వొంటి స్తంభముమేడకు వొయ్యనమీరు
చెట్లలోపలి కొండసెలలెల్ల వెతకి చక్కని స్తంభము చూపవలెను మాకు
ఎందు వెతకిన వృక్షము ఏర్పడక వినిచెంచునాయుడు అవెబార్లున ఆదలి
పోయె పాపపు బ్రహ్మదేవుడా పాప నూకమ్మను
చెంచులున్న కోనలు శీఘ్రాన జొచ్చిరి కాపాడకపోతివి కనకమేడ వాస్తివి
కాపులజూచి చెంచులు గభగభా చేరి ఆవులన్న చెల్లెలికి అంత్రమేడాయెనా!
విల్లునంబులు వెక్కుపెట్టి కాబోని చెల్లెలికి కనకమేడాయెనా!
వేయను గమకించి వేగంబె వచ్చిరి అని యిట్లు చెంచునాయుడు ఆడలంగ
వచ్చిన చెంచుల కాపులు వైనాన జూచి నపుడు
ఎర్రయ్యను జూచి ఏమని పలికిరి?

విని యపుడు ఎర్రన్న ఇట్లగని పలికె వగవకు చెంచునాయుడా ; వగవకు
దుఃఖము నీకేల చెంచునాయుడా; మని
దుగదాయ మేల; కర్పూర తాంబూళము ఇప్పించె
చింతింప నీకేల ; శివుని దూరనేల ; తగ వేడ్క-తోను
మసిబొట్టు కాగాను మాపితే పోవునా; దిట్టమైన మాను తేటబడ జూపుడీ మాకు
కాటికమక్క కాగ కడిగితే పోవునా ; ఆ మాటలకు చెంచుపోతినాయుడు
బ్రహ్మహత్యాతకు మారు పలుకంగ రాదు అతివేగమునను

## చెంచునాయుడు స్తంభపుమ్రానును చూపించుట

ఎర్రమలకు పంపెను ఏడువేల చెంచుల బిట్టు జీనువాయ పొట్టిపిట్ట
పచ్చమలకు పంపెను పదివేల చెంచుల నెట్టుకొని వుండేటి నెరవైన తరువు
నల్లమలకు పంపెను నాలుగువేల కబోదిపక్షులు కలిగున్న తరువు
చెంచుల గంధంగి పొన్నంగి గూబ గండంగి
ఆరూఢిగా వెతకిరి ఆ చెట్టు పెద్దమలను కల్లేడు లావుక కలిగున్న తరువు
ఆకుల సన్నాలు అందమైన వ్రిక్షము అప్పుడు కాపులు అర్చించి మాను
కొమ్మలు సన్నాలు గోబుణి తరువు ఎనభై ఎనిమది మూళ్ల కొలిచిరి
ఆకులు సన్నమైన ఆడవ్రిక్షంబు ఎక్కి-పోయి మాను
కొమ్మలు సన్నమైన కోడెవ్రిక్షంబు ఏగి నరుకంగాను ఎటుగాను వొరుగునో
కాపులు ఎర్రన్న కడువేగ చూచిరి అమ్మ యేలు ధనుముకొండలోన
ఆశ్చర్యపడిరి ఆ మాను చూచి వనదేవతని చాల వర్ణించవచ్చును
ఏగి యెక్కడ బెరిగె ; ఏమాన వచ్చు ; పోగువారి మాను పోతుకాలు జుట్టి
భూకాంత వాసిని పుట్టింది తరువు కుంభాలు పోసిరి కూర్మితో నపుడు
ఇంజాద్రి గిరులకు ఈడైన తరువు వరికూటి కుంభాలు వాముల పొడవు
పెంజెర గున్నలకు పెనుబాములకును జొన్నకూటి కుంభాలు చొప్పవాముల
చాపలకు నాగులకు తావైన తరువు సొడవున

ఆరికికూటి కుంభాలు అడ్డతిప్పల పొడవు
కొర్రకూటి కుంభాలు కొండల పొడవున
పోయించి రప్పుడు పొంరుగా వారు
వేయిన్ని ఏనూరు ధున్నల వేయించి రపుడు
వేయిన్ని ఏనూరు కొమ్ముతగుళ్లు
వేయిన్ని ఏనూరు గొడుగొర్ల వేగ సాధించి
బారిగొర్ల పొడిపించి బలి జల్లిరపుడు
నరికిరి కొమ్మలు సరసంబుగాను
నాలుగుదిక్కుల జేరి నరుకంగ సాగిరి

## మ్రానును నరుకగా రక్తము కారుట

మల్లడించి యా మాను మంటలై మండె
భోపెట్టి యా మాను భూమి దద్దరిల్లె
కాటుకాటున రక్తము కమ్మంగసాగె
చెట్టున నిప్పులు చెదరంగసాగె
కొడుకులు గలవారు మానివంక జూచి
గోడుగోడున అడలి కుమిలంగసాగిరి
కూతుళ్ల గలవారు కుమారిలసాగిరి
నరికేటి గొడుండు ధరణిపై విడచిరి
ఇదియేమి చోద్యము ఎరకొన్న మేము
ఎన్నడు ఎరుగము కనిపెంచేవారము
ఎర్రన్న ఈ కర్మము చూడలేము
అని యిట్లు కాపులు ఆడుమాటలను
చాపకట్టుగ నేల సరసముగా పడెను
భోపెట్టి యా మాను భూమిపై వరిగె
వుత్తరాన ఆ మాను వుర్విపై వరిగె
భీతిల్లి కాపులు ప్రియముతో నడిగిరి
కాటు కాటుకు రక్తము కమ్మిన వివరమేమొ ?
చెట్టున నిప్పులు చెదిరిన వివరమేమి ?
ఎర్రయ్య కాపులతోను ఇట్లని పలికెఁ:

## ధనముకొండ నాశనమగునని ఎర్రయ్య కాపులతో చెప్పుట

కాటుకాటుకు రక్తము కమ్మినందులకు
అన్నలు పోట్లుబడి అందలాలకు వొరుగుదురు
తమ్ములు పోట్లుబడి తమకాలకు వొరుగుదురు
అంభోయని మాను అరిచినఁదులకు

ప్రాణముగల పరియంతం పాపకు నేడు
కడలేని దుఃఖమున పాప కడతేరదనెను
భోపెట్టి యా మాను భూమిపై
వొరిగినందులకు
పాపకు దుఃఖము ప్రజలార ! వినుడు
వొంటిగా ఆ మాను వొరిగినందులకు
ఏటిమీద ఆరునెలలకు యాదవులకు
చేటు బుట్టును
చెట్టున నిప్పులు చెదరినందులకు
అదృశ్యమై ధనముకొండ అగ్గిబడి కాలు
సిరిదేవి చిత్రకూటాలు చిచ్చులుబడును
కొమరకక్కూటాలు కొల్లబోవునయ్య
అగుమంచికూటాలు అగ్గులై మండు
లక్కసిరికూటాలు రాచలోగిళ్లు
ధూళియై పోవును ధనముకొండ అంత
అగ్గిబడి ధనముకొండ హతమై పోవును
కల్యాణపు చెల్లెలి కనుకమేడ కాలి
హతమై పోవును
కల్యాణపు చెల్లెలి కనకమేడ కాలి
కటకటా యని పాప మేడ మీద
కాలీని వినుడ
బొగ్గుల గలసిపొయ్యోని ధనముకొండ
గుత్తమైన ధనముకొండ గుంపులు
గూడు

కంచెంత ధనము కొండ కాలిపోవునయ్య
పాలవెల్లిగోత్రము బసువళంకర
బిరుదు
పాలీట వరగవలసిన పంతు వున్నాది
అచ్యుతగోత్రము ఆదినారాయణ
వంశము
పాలేట వరగవలసిన పంతువున్నాది
అల్లివాగు నెల్లివాగు నెరానేరేళ్ళ వాగు
పాలేటి సంగాన రక్తం పారవలసిన
పంతు వున్నాది
ఏమి సేయుదు కాపులారా యేమందు
నేను
పుణ్యపాపములు సిరిదేవికెగాని
మనకు పనిలేదనెను అపుడు యెర్రన్న
అని యిట్లు యెర్రన్న ఆడుమాటలకు
కాపులందరు విని గ్రక్కున లేచి
బాడిసెలు గొంచు వడ్లంగులు
పయనమై వచ్చిరి
సవుపానముగ మాను చక్కగా దీర్చిరి
ఆరజెక్కి పనులవారు ఆయత్తపరచి
జారకుండ మాను బండ్లపై జేర్చిరి
వనర తొంభన్నూరు బండ్లమీద
స్తంభము వనరుగా
నిలపిరి

# బండ్ల తిరుగు ప్రయాణము

గుండ్లబ్రహ్మేశ్వరుని బోనాలు బోసిరి
ఎడములేక బండ్లకు ఎద్దుల గట్టిరి
బారుసాగి నడచిరి ప్రజలును
బండ్లు
కూతలు జేసిరి గుండ్లమల దిగిరి
త్రోవల చెట్లు నరికి తోలిరా బండ్లు
వాగనక మిట్రనక వచ్చెను బండ్లు
బంగారముకురువ దాటి బండ్లు వేవేగ
పడమట అరజాముప్రొద్దు అర్ధపీడు
ధనముకొండ పడమట నిలచె
కనుగొని గంగకు కరములెత్తి
మ్రొక్కిరి
పొంగుచు నందరు గంగకు బోనాలు
బెట్టిరి
కాపులు యెర్రన్న కడు వేడ్క-తోను
భోజనము చేసిరి పొందుగా నపుడు
ఎడము లేక బండ్లకు యెద్దుల గట్టిరి
బారు సాగి నడచిరి ప్రజలును బండ్లు
కలపోన్న కందుకూర కలసిరంతంత
పోతురాజుకు యేట బోనము చేసిరి
అచ్చోటు దర్లి బండ్లు ఆదికొని వచ్చె
కంభాన నిలచెను ఘనుడు ఎర్రన్న
కంభము వీరభద్రుని జూచి వేడె
యర్రయ్య
పీభూతి తారణ జేయించె నపుడు
పందుము సెనగలు పలారము
సేయించె
ఆడ నుంచిబండ్లు అచ్చోట దర్లె
ముదముతో నవునేరు ముందర నిలచె
నారసింహ్వుల జూచి నరనాథు వేడె
చెలువముతో నారసింహ్వులకు సేవ
జేయించి
ఆడ మ్రొక్కిరి బండ్లు అచ్చోట
దర్లెను
బోడుచర్ల భూపనపాట నిలచెను
బండ్లు
అంజలి చేసి మ్రొక్కిరి
ఆంజనేయునికి
ఆకుపూజ గట్టించె ఆంజనేయునికి
ఆడమ్రొక్కిరి బండ్లు అచ్చోటి దర్లిరి
తర్లుబాటను నిలచెను ధర్మజుడు
యెర్రన్న
నాగవారపమ్మను నరనాథు వేడె
కలకంఠి జాతర ఘనతతో జేసిరి
మదిని గంగ వచ్చు మరి గుండ్లకమ్మ
కాపులు యెర్రన్న గ్రక్కున
స్నానంబు జేసి
పొంగుచు నందరు భోజనము చేసిరి

ఆడనుంచి బండ్లు అచ్చోట దర్లెను
మరివేగ యా బండ్లు మారుక
పురమున నిలచె
చేరి సన్నుతి చేసిరి చెన్నరాయులకు
చెలువముతో చెన్నరాయులకు సేవ
జేయించి
అన్రొమొక్కి బండ్లు అచ్చోటు దర్లె
వేడుకతో బండ్లు విండ్లచెరువున నిలచె
విఘ్నేశ్వరుని జూచి వేడె యెర్రన్న
ఉండ్రాళ్ళు బోయించె
విఘ్నేశ్వరునికి
పందుము సెనగలు పలహారము
జేయించె
ఆడనుండి బండ్లు అచ్చోట దర్లె
సాకిచర్లకు వెళ్ళి సాగెను బండ్లు
ముందరి బండ్లు మునిముందున నిలచె
అందముగ కొన్నిబండ్లు
అతివేగమునను
కుబేరుని చింతకాడ కూడి పారెను
బండ్లు
పెయ్యలతిప్పముంచర పెద్దాదిబయట
ఆదిగొని నిలచెను ఆ బండ్లు వేగ

బండ్లు ధనముకొండ ప్రజలు చూడంగ
దండెబోయిన యెర్రయ్య తా కదలి
వచ్చె
మండలేశ్వరునితో మరి విన్నవించె
మాకులు దెస్తిమి మమ్మేలు రాజ
అన్నంత సంతోషపడె అయితమారాజు
మెచ్చెను యెర్రయ్యను మేదినీశ్వరుడు
ఇప్పించె సొమ్ములు వివరంబుగాను
చయ్యన ఇప్పించె వసుధేశ్వరుండు
వేడ్క-తో సిరిదేవి వివరించి పలికె
వినవయ్య కొమార అయితమారాజ:
మానులు వచ్చెను మరి వినవయ్య
కట్టించు అయితన్న గ్రక్కున మేడ
అని పసులవారిని అతివేగ బిలచి
కాళరి వుప్పర్ల గ్రక్కున బిలచి
వాసిగా విడియంబు వారికిప్పించి
కట్నాలు ఇప్పించె ఘనుడు
అయితన్న
పట్నానికి మించుగా పాపకు మేడ
కట్టించవలె మీరు కడువేగమునను
భూమండలమ్ముమీద భూజన్ను లెరుగ
వాడవాడలు చాటించి వారు వీరశక

## ఊరిబయట ఒంటి స్తంభపు మేడ నిర్మాణము

మేరువు పొడువున మేడ కట్టించవలెను దినశుద్ధి బరచిరి దైవంబు సాక్షిగను
పురోహితుల మంత్రుల పెద్దల శుక్రవారమునాటి దినము చేపట్టి
బాంధవుల బిలచె విక్రమాళులు వీరనాయకులు
ధారుణీశ్వరుండు తావు చూతమనుచు కాసెల పడ్లంగుల ఘనత వుప్పర్లకు
పయనమయిరవ్వుడు బాంధవులు వాసిగా విడియంబు వారికిప్పించె
తాము అష్టదిక్కులు చూచి అమరంగ
పంచ మహావాయిద్యములు పరిపరి మరియు
మ్రోవ కైవారము గట్టిరి గచ్చుబెందలితోను
కొంచక యాదవ గురుతయిన పెద్దలు సృష్టిగా మేడగట్టిరి శ్రీపతిచెల్లెలికి
అందరు వచ్చిరి అతిసంభ్రమునను అయిదు నిలువుల లోతు అడుగేరుపరచి
నల్లజెరువుకు దక్షిణాన నగరికి శనివారమునాడు సేనలు గూడి
పడమట ఘనరాజు చెల్లెలికి మేడ కట్టించసాగిరి
మెల్లనె చూచేరు మేడకు తావు ఆదివారమునాడు అంతరువు లమర
పెయ్యల తిప్పకు తూర్పున పెద్దాది మేదినీశు చెల్లెలికి మేడగట్టేరు
బయట సోమవారమునాడు సొబ్బనాలు దీర్చిరి
ఆ పణతిమేడకు అరువు చూచేరు సోమసూత్రము నల్లచెరువుకు చూపిరి
పాలగుంట నట్టబయట పాపన్న మేడ మంగళవారమునాడు పట్టుక
పాలించి స్తంభము ప్రతిష్ఠ జేసిరి ప్రమాణము డిగ్గిరి
వినయముతో నందరు వెలదిమేడకును

చుక్క-ల పొడువున నిలిపిరి మేడ
వి స్తీర్ణమైనట్టి వెలది మేడకును
సన్న విసుక సున్నము
సందుసందులాను
వన్నెల గూర్చిరి వరుస నంతంత
అరచెక్క-న స్తంభాలు అమరంగ
నంత
శార్దూలముల మంచి శరభసింహముల
మలచిరి
శరభ శార్దూల గండభేరుండముల
వ్రాసిరి
పొందుగా ఆట్లాడ చెల్లెలికి బోదెలు
తీర్చిరి
చక్క-ని కంబాలు సవుసూటిగాను
మిక్కి-లి తాపిరి మేలైన మఱులు
బార పట్టిల వెంట పావురాయిలు
వ్రాసిరి
తోరముగ కంబాల దుప్పులమర్పించిరి
దంతపు తలుపులు ద్వారబంధముల
వింతగా రత్నాలు వేడ్క-తో దాపిరి
చిత్తర్వు మేడకు విచిత్రముగాను
మత్తేభములు వ్రాసిరి పాపమేడచుట్టు
కలియుగమున నిలపిరి
వొంటి స్తంభముమేడ
లక్షణశుభముల రంగైన మేడ
తీక్షణంబుగ మంచి చిలుకల వ్రాసిరి
వకయంతర్వు గట్టిరి వారలు దీర్చిరి
ఆడాడ వ్రాసిరి అంచపక్షులను
రెండో యంతర్వు గట్టిరి రేఖలు దీర్చిరి
మెండైన యేనుగులమేడను వ్రాసిరి
ఆడాడ వ్రాసిరి యిర్రికొదమలను
వనరంగ గట్టిరి వాకిళ్ళు దీర్చిరి
మూడో యంతర్వు గట్టిరి ముత్యాలు
దాపిరి
దండైన వజ్రాలు తళుకులు జెక్కి-రి
మెండుగా జెక్కి-రి మెరియ వాకిళ్ళకు
నాలుగో యంతర్వు గట్టిరి
నాతిమేడకును
నల్లచెరువు యాడ, నడిమేడ యాడ
నల్లచెరువు నీళ్లు పైమేడకు రా
దీర్చినారు
అలివేణిమేడ గట్టిరి అంతస్థులు దీర్చిరి
ఐదో యంతర్వు గట్టిరి అవ్వదిక్కు-లు
కానరాగాను
కైవారము గట్టిరి గవాక్షులు దీర్చిరి
ఆరో యంతర్వు గట్టిరి ఆడప్రతిమలు
చకోరములు వ్రాసిరి
ఏడో యంతర్వు కట్టిరి ఇక
చాలునని రి
చేకొని చూచిరి చెల్లెలిమేడ
చూడ చోద్యమైన సొంపైన మేడ
పాప వుండే అంతరువ పక్షిజిజలపోత

గోపురములు గట్టిరి పషిణికుండ
లెత్తిరి
పూబోణి మేడకు పుత్తళ్ళి చెక్కిరి
తళుకు తళుకున మెరియ దంతపు
తలుపులమరించి
పగడపు గవాక్షులు బాగుగా దీర్చిరి
నిగనిగ మనియేటి నీల స్తంభాలు
దిగదిగ మనియేటి దివ్వె కంబాలు
పొందుగా గట్టిరి చెల్లెలికి భోజనపు
శాలలు
సందువ పరుదాలు సందుగా గట్టిరి
సంగతిగల రాజు చెల్లెలికి స్తంభాల
సొంపైన
రత్నాలు కెంపులు దాపిరి
రమ్యంబుగాను
చెలువముతో గట్టిరి చిత్తరువుమిద్దె
ఆవులన్న చెల్లెలికి అమరికగాను
భవంతి మిద్దె గట్టిరి పంచలు విడిచిరి
పచ్చలు దాపిరి పషిణి కంబాలకు
హెచ్చైన సున్నపు గచ్చు చేయించిరి
పన్నెగా బంగారు వున్నతముగాను
పన్నుగా ఎత్తిరి బంగారముకుండలు
పావమేడచుట్టు పగడాలు దాపిరి
ధాత్రిపై మేడకు ద్రిష్టికుంభాలు
అష్టదిక్కుల బోయించిరి అమరంగ
నంత

ద్రిష్టి తీసిన మేడ తేజంబు లసుర
హరిహరులకు సమము అనవచ్చు.
మేడ
దీపంప సాంబ్రాణి ధూపములు వేసిరి
కల్యాణపు చెల్లెలి మేడ కనకాద్రికి
సాటి
వేళమె పనులవారు వేగమే వచ్చిరి
చల్లని వట్టి వేళ్ళ చవికలో వామాక్షి
తాను
కొలువై వుండగాను గొబ్బున వచ్చి
వల్లపుల సిరిదేవికి పందనము చేసిరి
ఆరునూరు పెద్దలు అయితమరాజు
కురివెలు చవికెలోన కొలువై వుండ
గాను
మేలైన చెల్లెలికి మేడ గట్టితిమి
అందముగా అది యేడు అంతరువుల మేడ
బంధజనపోషణాపట్టాభిశేఖరః
అనిన పనులవారిని మెచ్చి అయితమా
రాజు
ఘనమైన భూషణములు కట్నాలు
ఇప్పించె
అయితన్న తమ తల్లితో
అప్పుడిట్లనియె
వో యమ్మ మేడ వుర్వి గంపింప
కమ్మిక పనులవారు కావించినారు

సీమలో అపకీర్తి సిద్ధముగ నీకు
వెలిసె
కొమారుని మాటలకు కృప నందుల
సిరిదేవి
పెద్దలతోడను అప్పు డిట్లనియె
చిత్తారుమేడలోన జననాథుచెల్లెలు
నిత్యముగ పాపన్న నిద్రపోగాను
పాపను నిద్రలేపను ఎవరిని పంపవలె
ననిరి
గోపకాంతల బంపితే కోపగించీని
దాదుల బంపితే దైన్యపడీని
ఆవులన్న వీరగంగను అంపవలెననిరి
దేవతాశీలకు తెలివైన వీరగంగ
పశుపట్టభద్రుని పణతి వీరగంగ
దశరాజు ఆవులన్న తరుణి వీరగంగ
మన్నెరాజు ఆవులన్న మర్లవారి గంగ
శ్రీరాముడావులన్న సీత వీరగంగ
రఘురాము డావులన్న రంభ
వీరగంగ
పరమాత్ము డావులన్న పణతి
వీరగంగ
కట్టమీద నల్లమొయిలు కాటమ
నలగంగ:

పనిబూని నీవు బోయి పాపను నిద్ర
లేపి
ఘనవేగమున తోడుక రావమ్మ
గంగరో నీవు
సిరిదేవి మాటలకు శీఘ్రాన లేచి
కట్టిన మాందూళి పట్టుశాలవ
కాళ్లకు పెనగొనగా
చెంగల్వలు కొప్పువూడి చెంప
తూలాడ
మల్లెల కొప్పు వూడి మంచి తామరలు
చిందఁ
అటునిటు ముత్యాల హారములు జార
అడుగులు తడబడి అందెలు మ్రోవ
కడు భీతినొంది గడగడ వణుకుచూను
వెలది కొప్పువీడి వీపుమీద జార
తులకింప వెంట్రుకలు తుళ్లాడగాను
పెదవులు తడిచెక భీతి కా నొంది
పాదముల వుండేటి బంగారము
అందెలు
ఘమ్మున మ్రోవంగ గ్రక్కున
వచ్చెను గంగ

# వీరగంగ పాపనూకను నిద్ర లేపుట

వావారిలోన వయ్యన నిలిచె గంగ
కురివెలు చనికెలోన గొబ్బున
అప్పుడు
నిత్యముతో పాపమ్మ నిద్రబోగాను
ముత్యాలు చెక్కిన ముక్కాలిమీద
అలర కొలువుదీరి కూర్చుండెను
మగువ వీరగంగ
కొలుకుల కన్నీరు గోళ్ల జిమ్ముచును
పురమున చెయివేసి వూచి వూచిలేపె
కడియాలచేతను కదిలించి లేపె
అంతట నిద్రమేలుకోదాయె అలివేణి
పాపన్న
భక్తిగల మరదలాపాపలేవమ్మ
ఉత్తముల చెల్లెలా పాప లేవమ్మ
మాధవుని చెల్లెలామగువ లేవమ్మ
అంటేను మేలుకోదాయె అలివేణి పాప
చెట్ట ఎరుగక నిద్ర ఏల పొయ్యేవు
పుట్టిన నీవింత భోంచేయ గలిగె
నీనిద్ర నీరాయె లేవె నీరజగంధి
మదిరాక్షి పాపమ్మమగువరో లేవె
సంతోషపు నిద్రబే సకియరో పాప
ఇంత నిద్ర నీకు ఏల లేవమ్మ
నీభోగము పొల్లాయె పొలతి పాపమ్మ
సంగ్రామవిజయుని చెల్లెలా చాలునిక
నిద్ర
ఎలనాగ నీనిద్ర ఏల లేవమ్మ
సుఖమైన నిద్రబే సకియరో నీకు
మేడ గట్టించినారు మేరుచందనాల
ఆమీద నిన్నువుంచ మీయమ్మ
సిరిదేవి పిలిచేని
అంటేను పాపమ్మ అదిరిపడి లేచె
గక్కున పాపమ్మ కనువిచ్చి చూచె
కన్నెత్తి మర్లవారి గంగవంక మరి
వేగ చూచె
వున్నతముగ వదినెను పద్ద కూర్చుండ
మనెను
కర్పూరవిడియంబు లిచ్చి మేన
కస్తూరి బూసె
ముచ్చటైన వార్తలు ముద్దుగ నడిగె
కలకంఠి పాపమ్మ గంగతో ననెను
ఎన్నడు పిలువరావు ఏమి వీరగంగ
అప్పుడు వదినెతోను ఆడె నొకమాట
మాయన్న కాటమరాజు
ఆవులమందలో నుండి

ఆరుదైన సొమ్ములు అంపితే తెస్తివా
ఏమి సొమ్ములంపెను పదినె వీరగంగ
బోయమలను ధేనువల మేపి
మాయన్న
బోయవారి సొమ్ములు తనకు
అంపినాడ ?
చెంచుమలను ధేనువల మేపి మాయన్న
చెంచువారు గద్దేటి పారుటాకు చీరెలు
మాకు అంపినాడ ?
పాలమలను మాయన్న ధేనువల మేపి
పాలపండ్లు పనసపండ్లు మాకు
అంపినాడ ?
కొమ్మ పనసపండ్లు గుండు నెమణాలు
వేరుపనసపండు వెలలేని సొమ్ములు
ముంగామురువుల తీగె, ముత్యాల
సరులు
చేతుల బంగారం గాజులు చిలకల తాళి
బంగారిగాజులు పాపటబొట్టు
అసియాడు నడుముకు అమిరిన
వడ్డాణం
బవిరెలు కంచెండ్లు బన్నసరులూను
ఏమి సొమ్ములు పంపె వదినె వీరగంగ
పచ్చల కడియములు బాంబూరి
దండలు
కూర్చిన ముత్యాలు గుండునెమణాలు
పెచ్చైన సొమ్ములు అంపితే తెస్తివా?
అమ్మను. కానకుండ తెస్తివచే. వదినె?

వున్నతముగా నీ నగర వుంచలేవైతివి
పనియేమి కలిగెనో పలుకరించ తల్లికి?
పన్నుగా నీవు వచ్చిన పనియేమి
జెప్పవమ్మ
మరదలి మాటలకు మర్లవారి గంగ
ఆష్టదిక్కులు జూచి అరుదైన
మాటాడె
నీ సొమ్ములు చూరబోయె పాపమ్మ
నీ సొంపు కొల్లబోయె పాపమ్మ
కమ్మకొని నీ సొమ్ములన్నీ కాలె
లేవమ్మ
మునుకొని నీ సొమ్ములన్నీ మునిగె
లేవమ్మ
మంటలో నీ సొమ్ములు మటుమాయ
మాయె
పొగలోన నీ సొమ్ములు పొలిసె
లేవమ్మ
పాప నీ సంతోషము పాడాయె పదవె
పాపానకు నోచినావు పావరో నీవు
చేపట్టి సిరిదేవి చిచ్చులో నిన్ను
దండిగ ద్రోయను తలచి పున్నాది
అంచేను పాపమ్మ ఆశ్చర్య పడెను
ఏమి చెప్పితివి వీరగంగ! ఎన్నడు
వినలేదు !
ఆ మాటలకు వీరగంగ అడులుచు
బలికె

## వీరగంగ పాపకు మేడవృత్తాంతము చెప్పుట

మేడ గట్టించినారు మేరువచందనాల పొడవున
ఆమీద నిన్నుంచ మీ అమ్మ పిలచీని
భామరో! యిప్పుడు పసుపమై రావె
ఆమూటల కప్పుడు పాప ఆందోళపడెను

ఎన్నడు ఈవార్త వినలేదు గంగ ఈపనులు వినలేదు వివరమంతయును
కన్నీళ్లు కురువంగ కామని వీరగంగ చిన్నమరదలితోను చెప్పంగసాగె
శిరసంటి నిన్ను సిరిదేవినూకాంబ వరగంగ మేడకు పంప బిలచీని

## పాపనూక దుఃఖము

అంచేను పాపమ్మ ఆందోళపడెను కంటకంట పుట్టెడు కన్నీరు నించె
ప్రలాపించుచు పాప తనభాగ్య మింతేను
పొలపొల పోవుచు పొగలి దుఃఖాన నేనేమి సేతును? నాకెవరు దిక్కు?
ఎవరిని దూరుదు? ఎవ్వరున్నారు?
తాను నోచిన నోము తనకు సిద్ధించె శిముడు ఈరీతి జేసెను తనకు
అమ్మలేక అయ్యలేక అడలంగసాగె బ్రెహ్మ వ్రాసిన వ్రాతకు పలుకంగ నేల?
పూర్వకాలము పుట్టినయప్పుడు తాము జేసిన పూజ తప్పునా తనకు?
పూజకు మిక్కిలి నడచునా తనకు? తప్పునా వీరగంగ? తానెంత వహించిన?
వొప్పుగా బ్రెహ్మదేవుడు వ్రాసిన వ్రాలు అతికీడు వచ్చును హరిహరులకైన
వెతపడి యిక్కడ ఎంత దూరినను తల్లిదండ్రి వుండంగ దయవచ్చు నటవె?
తల్లడించగ ఎవరు మాపేరు వదినె? పిన్నమ్మ ఏమి జేసినా పడక తీరదమ్మ!
మాధవుడు వుండంగ మందలించనేల? అయితన్న సిరిదేవి ఆలోచన జేసి

బయలుపుచ్చక పోయె పల్లికొండ రఘుపతి
ఎరగరజే మీరు ఎరణప్ప మొదలుగాను
అరుధాంగ లక్ష్మి ఆక్క- కొమరక్క-
విచారము గాబోలు వదినె వీరగంగ
వల్లభన్న,కరియావులరాజు,ఘుడు అయితన్న
పోచయ్య, ముమ్మయ్య,పుత్తూరాజు
ధనముకొండపెద్దలు,తల్లి సిరిదేవి
ఎడపక విచారము ఇంతచేసిరి వదినెఁ
అని యిట్లు పాపమ్మ అడలుచు దుఃఖాన
కన్నులనీళ్లు కాల్వలై పారె
చిన్నబోయి పాప సిరిదేవి సముఖమాయె

మదిరాక్షి పాపమ్మ, నుర్లవారిగంగ
కొదవలేని దుఃఖాన తల్లికొలువులో నిలిచిరి.
కులకోటి బాంధవులు కొలువై వుండగాను
వల్లవుల సిరిదేవికి వచ్చి యాపాప
ఆలివేణి తా్రమొక్కి- అపుడు కూర్చుండి
కొలకుల కన్నీరు గోళ్ల జిమ్ముచును
వెతపడి దుఃఖమున వేగమే తండ్రిని
మదిలోన దలచుక మల్లడించసాగె
తల్లిని దలచుక దరికొనసాగె
తలవంచి నప్పుడే తరుణి కన్నీరు
జాలువారిన రీతి ధరమీద కురిసె
కురువంగ చూచెను కృప నందుల తల్లి

## సిరిదేవి పాపనూకకు ధైర్యము చెప్పుట

నారీమణి పాపఃనాతల్లి నీకు వమ్మదని చెప్పంగ మేడ
పగవ నీకేలఃదుఃఖము వచ్చిన వుంచబడెగాక
కొదవేమిఃపాప నీవు మాకు పగదానివటవోఃపలుకఁంచ నీవద్దను పాటలు బాడను కోపము శాయకు కూతురా నీవు
బ్రెహ్మాణ సతుల పంపేను తోడు పావురాయలు పక్షులు పాప నీవెంట
సాంబ్రాజ్య పధవితో సకళ నేర్చులను కాపిలి వుంచేను కన్నీరు బెట్టకు

హంసల కోవిలల అంపేను తల్లి
క్షేమము నీవా ర్త చెప్పేటందుకును
అంపుచున్నాను మెడకు మాయమ్మ
దుఃఖింపకు
కమ్ముకొని మేడచుట్టు కావిళ్ల
వుంతును
సకియల నుంచేను సరసముగా నేను
పగలు రేయ నిన్ను పరమాచికె
తీసుకుందు
మరచి వుండను నాకు మనుసెట్లు
వుండుఁ
వెరవు కూతురాఁవెరపు నీకేలఁ
అమ్మరో నీకు అన్నప్రాణాములు
బ్రహ్మణ అతివలచేత అంపింతు నీకు
సిరిదేవి మాటలకు సిరసెత్తి చూచి

## పాపనూక గోడు

మారుమాట నీతోను మందలించ
వెరుతును
వంటిగా మింటను ఎవరమ్మతోడుఁ
అంటివి మాటలు అమ్మ సిరిదేవి
అంపుచున్నానంటివి అన్నము నీవు
ఇంపుతో అంపంగ ఇండినటవే
అన్నము
తనతోడి చెలిక త్తెలు ధనముకొండలో
వుండగాను
తనకు తోడెవ్వరు తల్లి సిరిదేవి ?
పురహరుని దయ తప్పె తనపూజ
ఇంతేగాక
మీరేమి జేతురు నా కర్మఫలము ?
తనకర్మ మీరీతి వుండగాను తమ
మేడ బెట్టితిరి
పూర్తిగా కాటమరాజుతోడ పుట్టినందు
లకు
వగవ కారణమేమి వో యమ్మ
సిరిదేవిఁ
పగవారమైతిమి నీకు బంధువులము
కాము
తల్లివెనక తల్లివని చాల నమ్మితినమ్మ
చెల్లబో ఈరీతి చేసేది యెరుగఁ
అక్కన్న మీది దయ అమ్మ నామీద
వక్కనాడైనను వుంచకపోతివిఁ
ఆడ ఎవరున్నారుఁఅడివిపుట్టుక నాదిఁ
చెడ్డవారముగాగ ఇంత జేస్తివే తల్లిఁ
పంతమాడి తెచ్చిన మాయన్న భక్తుడు
లేడు

పగవారి బిడ్డలమంటూ పాపము గట్టు కొంటిరి
ఇంతకు నోచుకుంటిమి వో యమ్మ సిరిదేవిః
కద్దటే యింత పాపము కాంత సిరిదేవి

బుద్ధులు జెప్పను పోషించను సీవు
వలపక్షపు తల్లివైతివి వో యమ్మ సీవుః
విని తల్లి మదిలోన విచారముతోచి
వున్నతముగా పాపను పూరడించసాగె
పలుపరింపుచు తల్లి పాపపైమీద వరిగె

## పాపనూకకు శిరసంటుటకు సిరిదేవికోడళ్ళు నిరాకరించుట

కొలువులలో తనకోడండ్ల గొబ్బున బిలచి
అరచేతి దేవపూజ ఆరువేల ప్రాణ లింగము
ముంజేత దేవపూజ మూడువేల ప్రాణ లింగము
శిరసెల్ల లింగాల శివభక్తురాలఁ
పచ్చకు బొట్టుపెట్టి భక్తుని నల్లమేడఁ
మెచ్చుగా మరదలికి శిరసంటవమ్మ
కొలువులో వున్న కోడలు గొబ్బున లేచి
అత్తరో వినవమ్మ ! ఆమెను అంట దోషంబు
వుత్తరకాశి బోయిన వుత్తముని తోడబుట్టు
కాశాత్ర బోయిన ఘనుడు తేబట్టి

చిత్తములో పాపకు చిచ్చులై మండగా
పాపకు శిరసంట భావ్యంబు గాదు
ఆ పణతి మాటలకు అమ్మ సిరిదేవి
మరివక కోడలిని మఱివేగ పిలిచెఁ
కమ్మలు కంకణములు కడునొప్ప ధరియించి
కరకంచు చీరెలు కట్టుదువ్వ కరియావులనాగ ఁ
తరుచైన సొమ్ములు బెట్టే తరుణి రావమ్మ ఁ
వురువున రావమ్మ పాపశిరసంట
కొలువులో వున్న కోడలు గొబ్బున లేచి
అత్తకు మ్రొక్కి అమరంగ జెప్పెనుఁ
ముత్యాల ఆ కురులు ముడివిప్పనేర
పగడంపు ఆ కురులు పట్టి అంటనేర

మతిగల చెల్లెలు మాధవుని మారు
అతివేగ శిరసంట అత్త నే వెరతు :
మరివక కోడలిని బిలిచె మగువ
సిరిదేవి
వైనవైన సొమ్ములు బెట్టుదువు
వల్లభన్నసూర :
రావమ్మ కోడలా రా చిలుకబొమ్మ :
సిరిగల పాపమ్మకు శిరసంటవమ్మ :
కొలువులో వున్న కోడలు గొబ్బునలేచె
అత్తకు మ్రొక్కి అప్పు డిట్లనియె :
పెదమామ కూతురిని అంట దోషము
అత్త
ఆమెకు శిరసంట అత్త నే వెరతు
ఆ పణతిమాటలకు అమ్మ సిరిదేవి
మరివక కోడలిని బిలిచె మగువ
సిరిదేవి
నెలతీరు బొట్టు పెట్టుదువు నేతివారి
పోత :
రావమ్మ కోడలా రా చిలుకబొమ్మ :
సిద్దెల నూనెలు చిట్టిగిన్నెల వొంచి
భక్తితో మరదలకి శిరసంటవమ్మ :
కొలువులో వున్న కోడలు గొబ్బున లేచి
తరుచైన ఆ కురులు తానంటలేను
పట్టపురాజు చెల్లెలు పాపనూకమ్మను
పట్టి శిరసంట పాపమే అత్త :

అని యా కోడలు కడకు వైదొలిగి
మరివక కోడలిని బిలిచె మగువ
సిరిదేవి
ఏరువ రామచిలక : ఎరనన్న భయ్యా :
మరిపేగ శిరసంట మాయమ్మ రావె :
కొలువులో వున్న కోడలు గొబ్బున లేచి
అత్తగారికి మ్రొక్కి అప్పు డిట్లనియె
సన్నాసి పట్టపురాజు సైదోడు పాపకు
వున్నతముగ శిరసంట అత్త
నే వెరతు :
మరివక కోడలిని మరి వేగ బిలచె
రంభ పుత్తళిబొమ్మ : రా చిలుక
కొమ్మ :
వరుసతో మమ్మన్న ఇల్లాల రమ్మి :
ముత్యాల సొమ్ముల బెట్టుదువు
మమ్మన్న చినమల్లు :
సిరజాక్షిపాపకు శిరసంటరమ్మ :
కొలువులో కోడలు గొబ్బున లేచి
అత్తరో : సీకు మ్రొక్కేను
అమ్మరో : వినవె :
కల్యాణపురాజుచెల్లెలు కాంత
పాపమ్మకు
హస్తాల శిరసంట అత్త నే వెరతు
మరివక కోడలిని మరివేగ బిలచె

మన్నెరాజశ్రీల మర్లవారి గంగ : అత్తాడుమాటలకు అతివేగ లేచి
వుచితముగ పాపకు శిరసంటవమ్మ : ఆవులన్న వీరగంగ అప్పుడిట్లనియె :

## వీరగంగ పాపనూకకు శిరసంటుట

దేవుని ప్రార్థించి దైవంబు వేడి బాసికము గలిగె బ్రహ్మముడి గలిగె
పాపనూకమ్మకు మీరు పనిలేనివారు బాలాయముగ నీకు వ్రాసెను బ్రహ్మ
నేను తప్పించుకుంచేను తనకు పోరాదు సతిపతి న్యాయము చక్కనాయెను
వదినె
పప్పుగా శిరసంట వచ్చెను వీరగంగ
బంగారముగిన్నెలో నడురు గొబ్బిని కాశికావిడి మోసినంత తలుగు
సంగతిగా దెచ్చెను సంపెంగనూనె సౌర్గంబు
తరుణివంక జూచి దైన్యపడి గంగ బాల పాయమున నీకు వ్రాసెను
ఆప్పుడు వీరగంగ ఆతివేగమునను బ్రహ్మ
తలనెరులు ముడివిప్పి దైన్యపడి గంగ నాకు నీకు సాటి అవునా వదినె ?
కొలుకుల కన్నీరు గోళ్లజిమ్ముచును అనిన వీరగంగ ఆందోళపడెను,
నీ నోము నా నోము నేడు వకటాయె బాసికము గట్టి బ్రహ్మముడి వేసింద
పనికిరాని బూరుగఫలమాయె కాని
గదవమ్మ : ఖాపించి మీ యన్నను చూడలేదమ్మ :
దిక్కు నీకు ఎవ్వరు ? దేవుడే తోడు : కాలుతొక్కి తన చేతి కత్తికి
ఎక్కడి తల్లితండ్రి ? ఎక్కడి తలంబ్రాలు పోసిందేకాని
అన్నలు ? కన్నెత్తి మీ యన్నను చూడలేదమ్మ :
మక్కువ వీరగంగ మగువ మాటలకు ఆప్పటి ఋణము ఆ విధమున నుండె
గ్రక్కున పాపమ్మ గంగతో ననెను ఇంకా వక ముచ్చట చెప్పేను
చక్కని ఆవులన్న సతి వీరగంగ : వినవమ్మ నీవు
కలిగెనే వీరగంగ కంకణము నీకు దక్షిణ ధేశానకు మందలు తర్లి
కాలిగోరు పోయె కంకణము గలిగె పోయేటి నాడు

ఆరవెల్లికాడ ఆతి రాచకుంభాలు
పోయించినాడు
కొ్రరకూటి కుంభాలు కొండల
పొడవు
వరికూటి కుంభాలు వాముల
పొడవు
జొన్నకూటి కుంభాలు చొప్పవాముల
పొడవు
ఆరికెకూటి కుంభాలు అడ్డ తిప్పల
పొడవు
కుంభాలు పోయించె కులదీపఘనుడు
అతివేగ ధనముకొండనున్న ఆండ
శ్రీలెల్ల
ఆవుల మందను చూడను అందరు
పోగాను
వారితో కూడాను తాను వయ్యన
బోతి
మీ యన్నను చూడవలెనని అతి
ప్రేమతో పోతినమ్మ ;
పాపపు బసువన్న నా పాలాటి
వాడాయెనమ్మ
రాజును రాఘవుని వర్ణించేటి వేళ
ఇద్దరి నడుమ బసువన్న అడ్డము
వచ్చెనమ్మ ;
గోపుతము మింటికి ఎగబెరిగె నమ్మ
గగగడోలు భూమికి దిగబడె నమ్మ

ఎటు మళ్ళి చూచినా ఆ బసవన్న
అడ్డమే వచ్చెనమ్మ ;
ఆడ మీ అన్నను చూడను రుణము
లేదాయె
అని యిట్లు పీరగంగ ఆందోళ
పడెను
శిరసంటు వో గంగ చింతించనేల ?
తలకురులు ముడివిప్పి తరుణి
పీరగంగ
తుమ్మెద రెక్క-లబోలు కొమ్మ
తలకురులు
కమ్మక శిరసంచె కదసి పీరగంగ
గజరాజు చెల్లెలికి కామని పీరగంగ
తెగువతో శిరసంచె దేమని పీరగంగ
నున్నంగ తలకురులు దువ్వి
నూనెముడి వేసి
సమురు చేతను ముఖము చయ్యన
దుడిచి
మగువ లందరు వచ్చి మరి గుంపులు
గూడి
శృంగారపు తోటలో రంగు మీరంగ
అంగనలు జాజికాయ అటికెల నలిచిరి
అతివేగ సీకాయ అందమైన వసుపు
వేడ్క-తో పాపకు పెట్టిరి నలుగు
చేకొని పన్నీరు చెంబులతో నిచ్చిరి
గ్రక్కున జలకమాడె కాంత
పావమ్మ ;

## పాపనూకను అలంకరించుట

తెల్లని వస్త్రమున దేహంబు తుడిచి
కలకంఠి వస్త్రము గ్రక్కున గట్టి
సంగతిగా వ్రాత పెన్నె చీర తా గట్టి
అంగనామణికి అతిసొంపుగాను
గంధ కస్తూరి ఘనత పరిమెళములు
అందముతో నలదిరి అతివేడ్కనపుడు
తిన్నని తిలకము దిద్దిరి నుదుట
పట్టు చీరయును బాగుగా గట్టిరి
మల్లెలు మొల్లలు మరి విరజాజులు
అందమైన మొగిలి రేకులు అమరిన
సంపెంగలు
తలనిండ ముడిచిరి తరుణి
పాపమ్మకు
ఆవులన్న వీరగంగయు అతివ
లందరును
కస్తూరి గంధము గ్రక్కున నలదిరి
విస్తీర్ణమైనట్టి వెలది కన్నులకు
కాటుక దీర్చిరి కాంతకు నపుడు
అతినేణి పాపమ్మకు అందమైన
సొమ్ములు
ఆభరణములు దెచ్చిరి అమ్మనగరు
నుంచి
అబ్బురపు చెల్లెలికి అమరంగ
ధరియించిరి

ముంగా మురువుల తీగె ముత్యాల
బొట్లు
శృంగారించి రంత పాప చెలిక త్తె
లందరు
చెక్కిన మాణిక్యాలు చేమంపు
కడియములు
ఎక్కువగా మంచి హేమంపు
మణులు
పచ్చల కడియములు బాగైన
సొమ్ములు
కూర్చిన ముత్యాలు గుండు
నెమణాలు
చేతుల బంగారి గాజులు, చిలుకలతాళి
అరుదె న బంగారు అందె లమరించిరి
సందిట జాజిబందులు సరసముగ
గట్టిరి
ఘనమైన ముత్యాల కమ్మలు బెట్టిరి
గొప్పైన సొమ్ములు గోమేధికములు
జమిడి ముత్యాల దండలు చయ్యన
వేసిరి
వైనవైనపు సొమ్ములు వనరంగ
ధరియించిరి
శృంగారించుక పాపచెలిక త్తె లందరు
పయనము జేసుక పణ్తు లందరును

అందముగ శిరిదేవి ముందర నిలిపిరి
అబ్బురపు కూతుర్ని అమ్మ తా జూచి
నిబ్బరముగ తల్లి నివ్వాళి దెప్పించి
గొబ్బున పట్టించె కూతురికి అపుడు
దృష్టి తీయించెను తెలివిమీరంగ
మిత్తి దీయించెను మిగుల సొంపుగను
అప్పుడు సంతోషించి అమ్మ సిరిదేవి
కొమరగిరి అక్కతో గొబ్బున పలికె
ఇదే సంబరము ఇదే శోభనమనుచు
ఇదే పెండ్లి పాపకు ఇంతి కొమరక్క:
ప్రేమతో పాపకు ఇదే పెండ్లియనుచు
ఆక్కరో నీ మనసు చక్కబైతేచాలు
భోంచాయ మని చెప్పె పొలతి
సిరిదేవి
వాసిగల తిరుమందులు వల్లవులకూను

అష్ట అవిశ్యర్యం గలిగిన
అయితన్నతల్లి
బుజ్జగించి పాపను భూషించె తల్లి
సజ్జన బుద్ధులు చెప్పె సఖియ
వీరగంగ
భక్తిగల మరదలిని భక్తితో నీవు
పొత్తుల బెట్టుక భోంచాయవమ్మ
ఆరగించను కూర్చుండిరి
అతివలందరును
అరుధాంగలమ్ములు అప్పలు చెల్లెండ్లు
యరణప్ప, తల్లప్ప యింతి ఆక్కన్న
సిరిదేవి కొమరక్కను శిరసెత్తి
జూచి
నీరాడు అవిసినట్లు నిండె కన్నీరు
గోడుగోడున అడలి పాప
కోపానపలికె:

## పాపనూక గోడుగోడున ఏడ్చుట

నన్ను గన్నతల్లి : నాతి సిరిదేవి :
కానక వస్తిని కల్యాణాననుంచి
మీలోకి వచ్చినందుకు మేలు
గ్రహించకపోతివి
తాలిమితో మేడబెట్ట తలిస్తివే తల్లి :
పురోహితుల మాటలకు పులిబోన
దోస్తివి

ఈరీతి చేయను విహితమటె తల్లి
తరమునాటి బంధువుల దాయాదుల
బాసి
వగలంగ మేడను వుంచేవు తల్లి :
బ్రాహ్మల మాటలకు బందిగాన
దోస్తివి

ప్రలాపించంగ మేడబెట్ట భావ్యమచె
తల్లి :
అన్నల తమ్ముల అందరి నెడబాసి
ఆపదబెట్టేవి మీకు న్యాయమచే అమ్మ
సిరిదేవి :
కరుణ యింతయు లేక కనకమేడ
నుంచేది
ఎంత దయ లేదు వో యమ్మ
సిరిదేవి :
ధనముకొండవారిని దాయాదుల బాపి
చిచ్చులో ద్రోయను సిరిదేవి నీకు
వప్పితమాయెనా వో యమ్మ నీకు
ఏరాలి బిడ్డలము గాగ ఏరుగా
జూస్తివి
పాలివారి బిడ్డలముగాగ
పాయదెరువులు జేస్తివి
చెరబండికమున యాల దోసెదవు
తల్లి :
దాయాదిబిడ్డలము గాగ దయ
యింతలేక
పాయదెరువులు చాయ పాపమే తల్లి
బావబిడ్డయని భక్తి ఇంతలేక
అడలంగ మేడబెట్ట ఆది నీకు
మంచిదా :
అక్కన్న మీది దయ అమ్మ నామీద
వక్కనాడైనను వగవవే తల్లి :

కడవారి మాటలకు కనకమేడ బెట్టేది
వరలంగ ఆకాశమున వుంచేది మేల :
ఆన్నకు అడివిల్లాయె తనకు
ఆకాశమాయె
చెట్టే చుట్టాలు మాకు ఈ గట్లు
బాంధవులు
ఆకాశమే తండ్రి: అవనియే తల్లి :
మానులే అయ్యలు మరి వేగమునను
కంబస్తంభాలన్ని కనకమేడతోడు
మేడనున్న దూలాలు మేన త్తలమారు
అన్నదమ్ములు లేక అప్పలు లేక
దాయాది బలగము దగ్గర లేరమ్మ
అడలు నీకు లేదాయె అమ్మ సిరిదేవి
మాకీడు మామేలు మరి వేగ నీవు
దాచలేనయితివి తల్లి సిరిదేవి
పేరుబెట్టినంమకు పెద్దమాదేవులు
బూరుగమాని చందమాయె తల్లి
సిరిదేవి
అని యిట్లు దుఃఖపడి అలివేణి పాప
తన దుఃఖము తానిట్లు పలికె
కొమరగిరి అ త్తను జూచి కొంతసేపు
అడిలె
కొమరగిరి వో యక్క గోత్ర
చింతామణి
తండ్రిలేడని నిన్ను తగ నమ్మివుంటి
మండువేసంగిలో మంటిలో ద్రోయ

వసితమాయెనా వో యమ్మ నీకు
మూలవున్న వారిని ముంగిళ్ళ వేస్తిరి
యేల కట్టుకుంటివి అత్తా యింత
దోషంబు
పల్లికొండకు యేమి పాపంబు జేస్తిమి
చెల్లంబో మా బావ యింత జేసేది
యెరుగ
పెండ్లి లేకుంచెమానె ప్రేమతో మిమ్ము
ఇందరిని చూపెట్టుక వుండలేనయితినా
ఆర్లపెంటరణములో మాఅయ్య
పెదయ్య
దురములో పగతుల తునియలుగ
నరికి
ఆరిమాని చీర వైయాలి బయట
సరసముగ చెల్లెను మాతండ్రి పెద్దయ్య
మాయన్న కాటమరాజు ఏడేండ్లవాడు
తండ్రి చెల్లెనంచేను ధైన్యపడక పోయె
పోయి రెణమెతికి తండ్రి పొందుగా
గనుగొనెను
అచ్చటనుండి తమతండ్రిని అతివేగ
దెచ్చెను
అచ్చుగా మాతండ్రిని ఆ తల్లి
వెదికిదెచ్చెను
వచ్చిన పురుషుని మా తల్లి వయ్యన
జూచి

కలకల నవ్వుచు కాంత యేతెంచె
కుంకుమ వసంతము కొల్లలాడుచూను
పొంకముగ తమకమెక్కి పొలతి
పెదమ్మ
చిచ్చుల కాయ త్తపడెను తల్లి పెద్దమ్మ
పున్నెపు నీరాడి పొలతిపెద్దమ్మ
పొందుగా తన వళ్ళు పోలెమంతయు
దీసి
బ్రాహ్మణసతులకు పంచిపెట్టెనమ్మ
పసుపురవికె తొడిగి పట్టుచీర గట్టి
యెసగంగ కాటమరాజును రెట్ట
బట్టుకొనెను
వడి బాలగిన్నెవలె నన్ను వడిజార
గట్టుక
మడెమెతో వుదువున వచ్చెను
మాయమ్మ పెద్దమ్మ
కుడిచెయ్యి లోగాను గుండంబు చుట్టి
ప్రదక్షిణము తిరిగె పణతిపెద్దమ్మ
దాయంగ బిలచెను తరుణిపెద్దమ్మ
మారాచ అప్పకు మమ్మవ్వగించె
నయమెరిగి గుండాన నన్ను
వెయ్యదాయె
పుట్టగానె నన్ను పుడిమి చంపదాయె
కర్ముడు బ్రహ్మదేవుడు కట్టడి జేసె
గాబోలు

గుప్పున గుండాన నన్నేల వెయ్య
దాయె
పట్లవాకికి నన్నేల వప్పగించిపోయె
కల్యాణాని మాపేరు హతమణిగి
పోతేను
ఎల్ల లోకములకు ఏలికగాను
తల్లిపుట్టిలు దనులేని తోడు
మల్లడ గొనగాను కల్యాణాన మమ్ము
వప్పగించె
అద్దము నిమ్మపండు అగ్గిలో వేసినట్లు
నయమెరిగి గుండాన నన్ను వెయ్యక
పోయె
నమ్మించి వారిచేతికి మమ్ముల యిచ్చి
సభవారికి మ్రొక్కి సకియ పెద్దమ్మ
నిప్పులగుండాన గుప్పున దుమికి
ఆగ్గులపాలయి నాడు హతమాయె తల్లి
తల్లిదండ్రిలేని బాలలని దయయుంచి
మమ్ము
కల్యాణపువారు మమ్ము కరుణతో
బెంచిరి
కానివారు మేలైరి కాంత కొమరక్క
తండ్రి చనిపోయిన మాకు తల్లయిన
వుండవలెను
తల్లి చనిపోయిన తండ్రయిన
వుండవలెను

తొల్లిటి దోషంబు మాకు తోడ సిద్ధించె
కులకోటి బాంధవులలో కూర్మిచుట్టా
లలోస
యేరుబందము చేస్తివి వెలది
కొమరక్క
యెండనీడకన్ను యెరగక వుంటిమి
పాపాత్ముడు భర్తుడు దెచ్చి మమ్ము
పలాములు జేసె
కుందెనలో వరిప్రాలు గుప్పించి పోసి
కలికిచందనమనే గజము చయ్యన
దీసుక
అందరి గోత్రాలు అతివేగ బాడితి
కాశినుండి వచ్చెను ఘనుడు భర్తిరన్న
పాడిన పాటలు బాగుగా వినెను
గురుతించి గరువు గొబ్బున నిలచి
సాతులు పలికించి సభను మెప్పించి
బ్రతికించేనని తెచ్చి పాపము గట్టు
కొనెను
వాదించి తెచ్చి పగవారికి వప్పగించె
యాలపోయెను తాను వుత్తరకాశి
వప్పగించినంచుకు మీరిందరు గూడి
నట్టేట పుట్టిముంచితివి నాతి సిరిదేవి
చుట్టాల బాంధవుల చూచినందులకు
ప్రాణంపదంబైన బంధువులు మీరు
చెదరినవారిని చేపట్టరైతిరి

ఇంగలాన దోస్తిరి మీరిందరు గూడి
మాయన్న కాటమరాజును మరివేగ
మీరు
ఆవులమందపట్నము గడితివి
అన్యాయపు తల్లి
నీవయిన వొకమాట జెప్పవయితివి
అత్త
కన్నవారు గారైరి కటికవారైతిరి
పాలుగెలిపించి తెచ్చి పగవారి
కప్పగించె
తెచ్చినవారికి తనకొలలు గుప్పున
దల్లిరి

## పాపనూక బంధువర్గమును శపించుట

వుత్తరకాశిలో మాయన్న వుడిగెనని
విందునా,
మాయన్న భత్తుచేతి కప్పెర
వప్పులై వరిగెనని విందునా
వో యత్త కొమరక్క మాయన్న
భత్తుడు
వుండేటి వియాతి మండువాలన్ని
పాడుబడ్డాయని యెన్నడు విందునే
వో యత్త కొమరక్క వనరంగ నేను
కవకొని మాయాన్న వుండే మహలు
ఎన్నడు కాలెనని విందునే అత్త
కొమరక్క
సారంగమతమంత సద్దణిగెనని
విందునకే నాతల్లి సిరిదేవి
సిరిదేవి నీనగరు చిచ్చుతగులుక
మండంగ జూతునా మహిమీద నేను
కొమరమ్మ కొలువుకూటాలు కొల్ల
బోయెనని విందునా
అగుమంచి వుండేటి ఆటకూటాలు
అగ్గులు తగిలి మండి
సిరిగిరమ్మ వుండే విశ్రకూటాలు
చిచ్చుల దగిలి
కులకోటి బంధువులు కూరిమిచుట్టాలు
యెన్నగ బంధువులు యేకమై వారు
కంచెంత ధనముకొండ కాలిపోగా
జూతునా వో కన్నవార
వుత్తమమైన ధనముకొండ రుత్తలయి
పోగాను
కన్నులార జూతునా వో కన్నవార
గుండపు ధనముకొండ గుంపులు కూడ
గాను
యెన్నడు జూతునే యరణప్ప నేను

అంతలో యరణప్ప ఆడె నొకమాట
తిట్టకు తిట్టకు చెల్లె అన్నల దీవించ
వమ్మ
అన్నల దూరితే అవునటే చెల్లెలా
అన్నల దీవించిన మనకు అభివృద్ధి
యవును
ఆ మాటలకు పాప ఆందోళనపడెను
అన్న లెవరున్నారు ఆకాశపక్షికి
మా యన్న గారికి అందరికి యెరగడ్డ
పాట
ముమ్మయ్య, పోచయ్య,
పుత్త మారాజుకు,
ఆయితన్న, కరియావులరాజుకు,
ఘనుడు వల్లభన్నకు,బాలరాజులకు
పోట్టుబడి పాలేట వరిగిరన్నవార్త
యెన్నడు వింటునే యరణప్ప నేను
మా పెదబావ పల్లికొండ యెక్కేటి
శంఖు
చక్రాల పాలకీ కుప్పలుగ విరిగి
తెప్పలుగ రక్తాన తేలెనన్న వార్త

యెన్నడు వింటునే యరణప్ప నేను
వదినగార్లందరు పట్టుచీరలమీద
పట్టుచీరలమీద పసుపుచీరలు గట్టుక
యెసగంగ గుండాలకు యేగంగ
జూతు నా
అని యిట్లు దుఃఖించి పాప అవనిపై
పరిగె.
బావ పల్లికొండ బాంధవు లందరును
అన్నలు తమ్ములు అందరు వేగ
అందరికి ఆంటోళము వచ్చి అప్పు
డిట్లనిరి:
శాపంబు బెట్టేరు చెల్లెలు అనుచు
భూపాలు డయితన్న పుత్తమారాజు
కరియావుల రాజు ఘనుడు
ముమ్మన్న
అందరికి దుఃఖము అవని కంపింప
తామరాకులోనీళ్ళపలె తల్లడించిరి వారు
కొమరక్క సిరిదేవి కొంతసేపు
అడిలిరి.
రాముకుల గోత్రము రమణు లందరును
వలపోవుచు దుఃఖాన వాపోవ సాగిరి.

## పాపనూకను మేడలో ప్రవేశపెట్టుట

ఇక ఆలసించగరాదు అమృత
గడియందు
పాలవెల్లిగోత్రము పాపనూకమ్మను
పయనమై మేడకు పదమనిరంత

వైనవైనాన వచ్చిరి వల్లపుల కాంతలు
ఆదివారము అమావాస్యనాడు
అప్పలు చెల్లెండ్లు అమ్మ సిరిదేవి
పదమని పాపను పయనము జేసిరి.
దండయిన సొమ్ములు దట్టమయిన
చీరలు
మెండుగా పెట్టెల నించిరంతటను
బచ్చెనపెట్టెలు పాపవెంట నడిచిరి.
పాలకిలోపల పాపనుంచుకొనిరి
మేదిని చెల్లెలిని మేడకు పంపను
మాధవుం డయితన్నను మరి పల్లి
కొండను,
సిరిదేవిని, కొమరక్కను,శీఘ్రమే
జూచి
చెల్లెలు అందరికి చెయ్యెత్తి మొక్కెను.
పాలకి యెక్కెను పాపనూకమ్మ.
పాపను చూడను ప్రజలంత వచ్చిరి
చుట్టువూళ్ళవారు చూడవచ్చినారు
పాపచెలిక త్తెలు బాగుగా వచ్చిరి.
బ్రాహ్మణవారి పద్మక్క,బలిమి
శివక్క,
రాచవారి రంగమ్మ,రమణి
యెలమక్క,
యెంతయిన కోమటివారి యెలనాగ
మొదలు
ఘనతలు పాపమ్మను అతివేగమునకు
పట్నము వెళ్ళిపచ్చె పాపనూకమ్మ
పండిన పనసలు,పాలమాని బయట
పల్లకి దిగెను పాపనూకమ్మ
కన్నవారందరిని కన్నుల జూచి
అందరు వుండండి అమ్మలార మీరు
బంధువులందరు పరిణాన వుండుడి
కీడు మేలు భోంచేసి కీర్తులు దెచ్చుక.
పిన్నల పెద్దల పిలచి తానంపె
చెలిక త్తెల నందరిని పాప చెట్టాపట్ట
పట్టుక
చెలికత్తెల తిరుగనంపె చెప్పినందరికి
పదివేలకు దీరిన పాలమాని నిచ్చెన
వెయివేలకు దీరిన వేగిమాని నిచ్చెన
నిచ్చెనలు జేర్చిరి వెలదిమేడకును.
పక్కయింతరువ యెక్కిరి
వామాక్షులు తాము
చేకొని దుఃఖాన చేడెలందరును
తలనెరులు వీడంగ నిలిచెను పాప
మర్లవారి మల్లమ్మను జూచి
మందలించసాగెను.
రెండో యంతరువు యెక్కిరి
రేమంతుని వీరబయలు జూచిరి.
నిండిన దుఃఖాన నెలత లందరును
తల్లడించసాగిరి దామసాని తల్లమ్మను
జూచి

మూడో యంతరువ యెక్కిరి
ముదితలందరును
వజ్రపు తళులు మెరుపులు జూచి
ఈకాలపు విశ్వబ్రహ్మ వీడెంతవాడో
గాని
సూత్రాన గట్టినాడు సుదతికిమేడ
పట్టించి కట్టినాడు వంటిస్తంభముమేడ
తమ తల్లిని తలచుక తలపోయసాగె.
నాలుగో యంతరువ యెక్కిరి నారీ
శిరోమణులు
నల్లచెరువునీళ్ళు అవుతుకాణ సూత్రము
జూచిరి.
ఇది చోద్యమనిరి యింతు లందరును
పులిముద్దుల దేశమ్మను జూచి
పోగలంగసాగె
అయిదో యంతర్వు యెక్కిరి
అతివలండరును
అష్టదిక్కులు చూచి అంసలజూచి
ఆయితన్న ధనము కొండ అంగళ్ళు
చూచి
మకటకోట మల్లమ్మను చూచి
చెల్లెలు మందలించసాగె
ఆరో యంతర్వు యెక్కిరి
అతివలందరును
ఆడప్రతిమల చూచిరి చకోరముల
చూచిరి.
ఆడాడ వ్రాసిన అంసల జూచిరి.
వైనాన వ్రాసివుండిన వల్లవుల తండ్రి
గారిని
సిరిగలవాడు సింహాద్రిరాజు
ఆడ పెదతండ్రిని జూచి ప్రేమతో
బలికె
యిలలోన తండ్రి మమ్ము యీరీతి
జేసి
పాపాత్మురాలి మేడన యాల
వెలస్తిరి ? మీరు ?
అని యిట్లు కొంతసేపు అడలంగసాగె.
పెట్టెల సొమ్ములు పెద్దలందరూను
ఆ యంతర్వున అతివెలు వుంచిరి.
ఆరో యంతర్వు ఆవులన్న కెదురు
ఏడో యంతర్వు యెక్కిరి
వెలదులందరును
పగడంపు చిత్తారు బాగుగా చూచిరి.
భవంతి మిద్దెపంచలు చూచిరి.
తండ్రి పెద్దయ్యను, తల్లి పెద్దమ్మను,
అచ్చట వ్రాసినారు అమరంగ
మేడను.
వారిని చూచి కొంతసేపు
వలపోవసాగె.
నిమ్మళించి అందరు నిలచి
కూర్చుండిరి.
పందముల యరణప్ప పైడివారితల్లి
ఆంచరు పెద్దలు అంత నిట్లనిరి;

## పాపనూకను మేడలో విడచి యాదవకాంత లందరును దిగివచ్చుట

"అమ్మరో! పాపమ్మ! అతివేగ నీవు
సెలవిచ్చి పంపవే చెల్లెలా నీవు"
అప్పుం మాటలకు పాపఱతివేగ బలికె:
"పోరమ్మా పెద్దఱార!
పొలతులందరును
అడివిపక్షిని గూడి అమ్మలార మీరు
యాల వున్నారమ్మ! వేగమే
పోరమ్మ!"

అతివలకు సెలవిచ్చె అరివేణి పాప.
పాప సెలవు ఇచ్చిన పఱతులదరు
వచ్చిరి.
అంగనలు మేడదిగి అతివలందరు
వచ్చిరి.
వారివారి యిండ్లకు వైనాన బోయిరి.

— o —

# కరియావుల రాజు కథ

## [ప్రత్యంతరము]

.....
.....
.....
.....

### ఓరుగంటి రాయబారులు యాదవులకడకు వచ్చుట

వినియపుడు వోరుగంటిరాయబారులు వక్క గెడియారమంపు మీరు
ఇట్లగని పలికిరి వాయించిసెందులకు
"వక పనికి మేమొచ్చి వకటడుగరాదు తమికెకు వోరుగల్లు తారుమారాయె
మేము వచ్చిన వార్త మీకు అదిరిపడి వోరుగల్లు అట్టట్టు కదిలె
విన్నవించేము వుక్కు కోటలు తర్లటించి వూగె
మేము వచ్చిన పనులు మీకు వోరుగల్లు
సమకూడినస్తే రాతి కోటలు తర్లటించె రాజులు
అటుతరువాత బహుమాణం బెమసినారు
అడిగేముగాని పుట్ట కోటలు తర్లటించె భూపాలకులు
మీరు వచ్చి నిన్నటి దినం వుదయ బెతరినారు
కాలంబునందు పట్టపగలు మిట్ట మధ్యాహ్నము వేళ
మీ సంపద గుడార్లలోను వాసులు వోరుగల్లు వలసలు దీసె
మీరు కదిలించిన కంచు రెణభేరీలు తామరాకులో నీళ్ళు తర్లటించినయట్టు
రాయరణభేరీలు ఈ రంగమధ్యమునను తర్తడంబొంది వోరుగల్లు దరికొని
మూడు వందల రెణభేరీలు వక్క సాగె
ముమ్మ్రరంబునను పగరాజు వచ్చెనని పౌరుషంబు మించి

కత్తులు ఝళిపించి ఖడ్గములు పట్టి
మీసములు వడిద్రిప్పి మిణుకుచున్నారు
మీరు ఏ సీమరాజులో? ఏ
భూమివారో?
ఏ రాయ కళింగాలవారో? ఏ రత్న
కళింగాలవారో?
కంచు కళింగాలవారో? గజా
కళింగాలవారో?
మీ కులావళి మీ గోత్రావళి మా రాజు
తెలిసి రమ్మనెను
మీరు యాల భూములు లేక ఎక్కడను
అశ్వాలులేక
మన్యభూములు లేక మన్యదళాలు లేక
మా మన్యభూములు మీరు యాల
వచ్చినారో?
సూత్రాన వోరుగల్లు చూత వచ్చినారో?
కవుకుకాస వోరుగల్లు కట్టుకో
వచ్చినారో?
పంతాన వోరుగల్లు హాడుకాయ
వచ్చినారో?
దోషాన వోరుగల్లు దోసకపో
వచ్చినారో?
శంభుని తిరణాల సెల్లింప
వచ్చినారో?"
అని యిట్లు వోరుగంటి రాయబారులు
ఆడు మాటలు విని
అపుడు గొల్లరాజులవారి భట్టు
విట్లగని పలికె

## శంభుని తిరుణాల చూచుటకు వచ్చితిమని యాదవులు ఓరుగంటివారికి చెప్పుట

"మా కులావళి మా గోత్రావళి
మా వంశావళి మా నామావళి
వినరయ్యమీరు
వీరి వింటివేరు ఆనులవారు
ఆసినారాయణ బిరుదుగలవారు
అచ్యుతగోత్రము అరిమని మనమలు
పూర్వాన క్రిష్ణమ్మకు పుట్టింటి ఘనులు
గోవర్ధనగిరి పర్వతం కొంత
గొడుగు చెల్లించుకొన్న గోపాలకులు
యయాతి కులసంతతి యదువంశము
మాది

నందిప్రతిష్ఠ గలిగిన నందవంశము
మాది
భుక్రాచార్యులకు మునిమనమలు
సూర్య చంద్ర వంశధారులు
సింహాద్రిరాజు కొమాళ్లు మొగసింహపు
రాజులు
పెద్దరాజు కొమాళ్లు పెట్టని కలుకోటలు
యరనూకరాజు కొమాళ్లు ఎంచగల
బలము
నలనూకరాజు కొమాళ్లు నయముగల
ధీరులు
పోలురాజు కొమాళ్లు భోగదేవేంద్రులు
పందుముల పల్లికొండకు ఈరంటా
భావమరుదులు
యలమంచి తుమ్మపూడి ఏరువ
కాణాచి
ధనముకొండ చేలేటి గొల్లరాజులు వీరు
వోరుగంటి శంభుని వారము
కొమారుడు
మాయన్న అయితమరాజు
శంభుని తిరణాల వేడ్క సేవించి
తీర్థవాసులై మా యలమంచిపట్నానికి
తిరిగి పొయ్యేము
మీ సీమభూములు సింహాసనములు
మేము ఏల రాలేదు
సూస్తన వోరుగల్లు చూడ రాలేపు
కవుతుకాన వోరుగల్లు కట్టుకో
రాలేదు
దోషాన వోరుగల్లు దోసుకపో రాలేదు
పంతాన వోరుగల్లు పాడుళాయ
రాలేదు"
నోరు నొక్కించి నోట్నిండా చక్రాంగి
రూకలు పోసి
దీవించి రాయబారుల వోరుగంటికి
తిరగ నంపించిరి
ఆడనుండి రాయబారులు ఆడకొనివచ్చిరి
నాయకులు దొరలు పతాభిరుద్రుడు
అతి వేడ్కతోను కొలువుండిరి
అతిసంభ్రమునను
ఆ సమయమున రాయబారు లదికొని
వచ్చిరి
ముకుళిత హస్తులై రాజుముందర
నిలచిరి
"సన్నజంబుల వీరబైటకి చయ్యన
బోతిమి"
అని యిట్లు రాయబారులు
ఆడుమాటలకు
ఆడ కాయాయనా ? పండు ఆయెనా?
ఘనరాజు వారి బంటు
ఆని యిట్లు వోరుగంటిరాజు
ఆడినందులకు
"విన్నవించెద వినుడి విర్తాంతమెల్ల

కాయ వారి మందలో కాచివున్నాది
పండు వారిమందలో పండివున్నాది
కాయపండు తరగను మనవద్ద
కర్తలున్నార ;
పప్పు అప్పాలకు పనికొచ్చే
బ్రాహ్మలున్నారు
తెగువతో వచ్చేటి తుపాకిగుండ్లు
విరజాజి మొగ్గలు వేట్లాడగాను
రారాజు కొమారుడు భోగదేవేంద్రుడు
కలిమెంత బలిమెంత ఆ రాజు
కపటమది యెంత
అదురు బెదురు లేక ఆ రాజఘనుడు
అలుగుల పారాలో అతడు వున్నాడు
వారి తండ్రిగారు పెంచినారట
వైరముగల బంటు
మతంగి బంటు వక్కడు మన్నీడు
బీరన్న
మడికాలికి సాలవు మన్నెదళాలు
యలమంచి తుమ్మపూడి ఏలేటివారు
గొల్లరాజులు వారు గోయింద
మూర్తులు"
ఆనిన వోరుగంటివారు అళ్ళున నవ్విరి
సప్పజేసుక నవ్విరి సప్పట్లు గొట్టిరి
గొల్లవారు ఆనగాను కొట్టినపిండి
అంటిది

గొల్లవారు ఆనగాను గోగుమీద బచ్చలి
అంటిది
వూరులోపల మాను వుండు
చందమాయె
అణకములో పోక వుండుచందమాయె
చిక్కములో పిట్టనలెను చిక్కిరి మనకు
వంటయింట్లో కుందేలు మనకు వుండు
చందమాయె
చిక్కిరి గొల్లరాజులు మనకు దక్కిరి
భూషణాలు
పెద్దలనాడు పోయిన బిరుదులు
బిరుదావళ్లు
చిన్నలనాడు మన దివాణమునాడు
కదలివచ్చి వున్నవి
మన దివాణము వచ్చిన బిరుదులు
మళ్లి పోనియ్యరాదు
వుదయాన బారులు వెయ్యేరుపరచి
కదసి గోసంగిబలము కల్లుగా జంపి
మరిపోయి గొల్లరాజుల మంద
చుట్టుకొని
చెరా చూరగా బట్టి ఎసగంగ
వోరుగల్లు
ఎసగంగ వోరుగల్లు ఏలనేవలయు
అని కోకలు గిరదాయించి వారిమీద
కోపంబు జేసిరి

## పట్టాభిరుద్రుడు యాదవులను మోసము చేసి చంపనెంచుట

అ తట పట్టాభిరుద్రుడు ఆడె నొక మాట
అంత వారు తామవుదురోయి అన్నలార మీరు
వార్ని వైరంబు చేసి మనము జయించలేము
నామాట వినరోయి నా యన్నలార :
వారి కులావళి వారి గోత్రావళి మనకు తెలిసింది
మన కులావళి గోత్రావళి వారికి తెలిసింది

కోటలోకి వొకరొకరిని రప్పింతు నేను
కోటలు పధ్నాలుగు కొత్తళంబులు వొకలక్ష
అరవయ్యారు గమిట్లు ముప్పైమూడు డిడ్డిగంతలు
తక్షణంబున తలుపులేయండి
కోటలోపల వార్ని పరిమార్చవలెను
అని ఎక్కడవారిని అక్కడ సద్దణిచినాడు
అంగిరేకుల మారన్న అడపకేళవుడు
రాయళ్ళంగావళి భట్టును రమ్మని పిలిచె

## పట్టాభిరుద్రుడు యాచవపీకులను ముగ్గురిని మాత్రము కోటలోనికి రమ్మనుట

"వినరోయి రాయబారులార :
వీరశూరులార :
సన్నజంబుల వీరభయలు మీరు
చయ్యన బోయి
శంభుని తిరణాల సేవించవలెనంచే

ముదమొప్ప ముగ్గురు రాయమాన్య కొమాళ్లను
మన పట్నానికి తర్లిరమ్మనుడ
రూకలు ఎచ్చుగా బోసి గుళ్లకట్టించి
నాము

గుడిమీద పుణ్యంబు గొల్లరాజులది
ఎచ్చైన పుణ్యంబు గొల్లరాజులది
కానవచ్చిన పుణ్యంబు గొల్లరాజులది
కానరాని పుణ్యంబు కడమంత మంది
మీకు మాకు వక వైరవర్గములేదు
వో పెద్దలార!
మీ యలమంచి పట్నంబు మాది
మా వోరుగంటిపట్నంబు మీది
వాదు భేదము లేదు వో యన్నలార!
ముదముతోడుత వచ్చి మీరు ముగ్గురే
వచ్చి
శంభుని తిరుణాల సేవించమనుడి
ఇంతకు మినహాగ మీదళాలకు
విడుదులు చాలవు మన పట్నంబులోన
ఆశ్వానికి రౌతు గరిడికి బంటు
చెదురు సింహాసనానికి పట్టపుదొర
కదిలి రమ్మనుడి వార్ని మీరు
గ్రక్కున బోయి"
అని యిట్లు పట్టాభిరుద్రుడు
ఆనతిచ్చినను
ఆ మాటలకు రాయబారులు
అతివేడ్కతోను
సన్నజంబుల వీర బైటకి చయ్యన
వచ్చిరి
ఆయితమరాజు గరిడికి అతివేగ
వచ్చిరి

పదివేల విధముల ప్రస్తుతి చేసిరి
"వినవయ్య మా మనవి వీరకోంకార!
మా పనవి చేకొని మమ్ము రక్షించు
పనిబడి చెప్పేను పాలింపవయ్య
నిన్న మీరు వేయించిన రాయరణ
భేరీల మోతలకు
తమికెను వోరుగల్లు తారుమారాయె
తామరాకులో నీళ్లు తళ్లడించినయట్లు
మీరు శంభుని తిరణాల సేవించినట్లు
అశ్వానికి రౌతు గరిడికి బంటు
సదురు సింహాసనానికి పట్టపుదొర
ముదమొప్ప ముగ్గురు వచ్చినట్లయితే
మీరున్ను మేమున్ను కలసి మెలసి
శంభుని తిరుణాల సేవించి మీరు
తీర్థవాసులై మీ యలమంచిపట్నానికి
తిరిగి పొయ్యేరుగాని
ఈ వార్త మా పట్టాభిరుద్రుడు మీతో
విన్నపము శాయమనెను
మీకు మాకు వక వైరవర్గము లేదు
వో రాజులార!
సంపద గుడార్లు మావి, వోరుగంటి
పట్నము మీది."
అని యిట్లు రాయబారులు ఆడు
మాటలకు
ఆ వార్తలకు పల్లికొండ అప్పు
డిట్లనెను

"ఆటువలెనే ముగ్గురు త్రయిమూర్తుల వలె
మీ పట్నానికి తర్లివచ్చేము గాని
వుండుగల ఎచ్చరికతో వారిని
వుండమని చెప్పుడా:"
ఆని నోరునొక్కించి నోట్నిండా
చక్రాంగిరూకలు పోసి
దీవించి రాయబారుల తిరుగ నంపించిరి
ఎర్రంగ పండిన కొర్రఎన్నువలె
అయితమ రాజు తల వాలవేసెను
తమలపాకువలె అయితమరాజు తల
వాలవేసెను
అది చూచి పల్లికొండ ఆడె నొక
మాట
"వల్లవుల నామరిదిఃవలురాచమరిది
చెవున ఇల్లుగట్టుక చెప్పితినోయి
మరిది
చిలుకవలె బుద్ధి నీకు చెప్పితినోయి
మరిది
వోరుగంటి ప్రచూణము మనకు వమ్మి
గాదంటి
నామాట కడ్రోసి నీవు కదిలి
వచ్చినావు
వచ్చినందుకు మనకు జయమేగాని
అపజయము లేదు

ఏనుగకు కొమ్మువస్తే ఎనక్కితోస్తే
పోవునా ?
మసిబొట్టు కాగాను మాపితే పోవునా ?
నొష్ట వ్రాసిన వ్రాత నేడు పోదయ్య
బ్రహ్మవ్రాతకు మారు పలుకంగరాదు
దూరంగ వుంచేను పిరికితనము
వుండవలెను
దగ్గిరికి వొచ్చినప్పుడు పొడిచిన
పొడవకున్న
బంట్రోతు మర్యాదగా బంటు
వుండవలెను
అని యిట్లు పల్లికొండ ఆడు మాటలకు
"వినవే వో బావఃనా విన్నపము నీవు
తరాతరము మా తాత తండ్రుల
తరము
భట్లకు బ్రాహ్మలకు
ప్రాణమియ్యవలెను
శరణం అంటే కాయవలెను
అభయం అంటే ఎనక ఏసుకోవలెను
సెరలు బట్టినవార్ని సెరలు విడిపించ
వలెను
నారు వుపకారమునకు పోరు వుద్ధరించి
నారు
జపములు తపములు సిద్ధించు మనకు
అందుకు సందేహము అనుమానమేల:

పోట్లాట అంటేను కోటిలాభమంచు
కలహానికి కాలమిత్రుడని అందు
చావు అంటే చావుకు సంతోషపడుదు
చావనివాడు ఎవ్వడు
ఈ జగతిలోపలను
పుట్టినపుడే బ్రహ్మ గిట్ట వ్రాసినాడు
వాడు పొడుస్తాడు గెలుస్తాడని
భయపడలేదు
వాడు బలవంతుడని నేను
భయపడలేదు
అస్తులు బాలలు ఆడస్త్రీలతోను
చిన్నవారు బాలలు శిశువులతోను
మూసిన గముట్ల ముంజేతులిచ్చి
పసిబిడ్డలకు సన్నబాలిచ్చుకొనుచు
విలుతీర్థము వస్తినే బావ పల్లికొండ!
ముదమొప్ప ముగ్గురు రాయమాన్య
కొమాళ్ల
వారిపట్నానికి తర్లరమ్మన్నారు
ఎవ్వరు పొయ్యేరు ఎరుగింపు బావ!
సంపద గుడార్లుకాడ ఎవ్వరు ?
వారి పట్నానికి ఎవ్వరు?"
అని యిట్లు అయితపురాజు అను
మాటలకు
విని యపుడు పల్లికొండ చిట్లగని పలికె
"అశ్వానికి రౌతు నా తమ్ముడు
పుత్తమరాజు
గెరిడికి జంటు సే తమ్ముడు
కరియావులరాజు
వుగ్రగిరి రాయసింహాసనమునకు
అధిపతివి నీవు
మీరు ముగ్గురు బోయి శంభుని
తిరణాల సేవించి రండి"
అని యిట్లు పల్లికొండ ఆడె నొక
మాట
విని యపుడు అయితమరాజు ఇట్లుగని
పలికె
"ముదమొప్ప మేము ముగ్గురు
తర్లిపోదుము బావ
శంభుని తిరుణాల సేవింపగలము
కావలసిన పనులెల్ల కాచుసనేము
నీవురాని కార్యాలు మాకు ఏక్కడైన
సమకూడివచ్చునా?
ఆ మాటలకు పల్లికొండ ఆడె
నొక మాట

## పల్లికొండ, అయితమరాజు, పుత్తమరాజులు కోటలోనికేగ నిశ్చయించుకొనుట

"నేను వొచ్చేను వోరుగంటికి
పదవయ్య మరిది
అధిక సంతోషమాయెను అయితమ
రాజుకు
"నీవు నేను వోరుగంటికి తర్లిపోతేను
సంపద గుడార్లుకాడ కాసి వుండేటి
బంటు ఎవరయ్యా?"
"ఎనవయ్య నా మరది నీకు
విన్నవించేను
బుద్ధిగల నా తమ్ముడు పుల్లావుల
కేశవయ్య
కాంతి గలిగిన నీ తమ్ముడు
కరియావులరాజు
ఈరిద్దరికీ గుడార్లు ఇల్లడిజేస్తేను
మన ఇద్దరూ గుడార్లుకాడ మరిదిః
వున్నట్లే
పదివేలు వొచ్చినా పర్వా శాయరయ్య
నూరువేలు వొచ్చినా వెనక
తియ్యరయ్య"
అనిన మాటలకు అయితమరాజు
అదె నొకమాట

"బుద్ధిగల నీ తమ్ముడు పుల్లావుల
కేశవయ్య
నీ మాట వినును నిదానముగల రాజు
నీ తమ్ముడు నీ ఆజ్ఞ మీరడు
నా తమ్ముడు కరియావులరాజు
మహా కర్కోటకుడు
నా మాట వినడు నా బుద్ధి వినడు
కచ్చకు కాలు దువ్వు నా కరియావుల
రాజు
పొద్దేడు కలహములు పొద్దేడు
జగడములు
పొద్దేడు కలహములు లేకుంటే
నా తమ్మునికి భోజనము అరగదు
అటువంటి కాలాంతకుడు
నా తమ్ముడు కరియావులరాజు
ఎదట నిలిచి మాట్లాడను వెరుతునే
బావ!"
అనిన మాటలకు పల్లికొండ అప్పు
డిట్లనియె
"నీ బుద్ధి నీ మాట వినకపోతే
నా బుద్ధి నా మాట వినకపొయ్యేనా?

పోదాము రావయ్యా కరియావులరాజు
కొలువుకు"
ఆకులు పోకలు అగరు జవ్వాజి
గంధము కస్తూరి గాజుగిన్నెలతోను
రంపాన తరిగిన రామగిరి వొప్పులు
వుల్లిపూ శాల్వాలు వుడగరుల
గప్పించుకొని
దుత్తెడంతేసి దూదిపావాలు తొడిగి
పషిణిబెత్తము వకచేత పట్టభద్రుడు
పల్లికొండ అయితమరాజు
పయనంబులైరి
కరియావులరాజు కొలువుకు కదలి
తా వచ్చిరి
కరకంచు గుడార్లలోను
కరియావులరాజు
పుల్లావుల కేశవయ్య బుద్ధిగల మరిది
బారాపగడసాల పందెముపట్టి
ఆడగాను
ఆడేటి పగడసాల పట్టి చాలించి
కాలినడల పట్టపుదొరలు కదలివచ్చేటి
రాకలు కన్నుల జూచెను కరియావుల
రాజు
తిమురుచు లేచెను ధీరత సింహంబురీతి
"పుల్లావుల కేశవయ్యా నా బుద్ధిగల
మరిది
ఏమి కార్యమొగాని ఎరుగంగ రాదు

గుడార్లకు పిట్టాకడాన మను గుడారు
వున్నది
ఏది సుద్ది ఏది వార్త మనకు
తెలియకపోయె
వరసి వక రాజు వాడుకు వచ్చెనో
కదిసి వక రాజు కయ్యానికి వచ్చెనో
కాలినడల పట్టపు దొరలు కదిలి
వొస్తూవున్నారు
మనకు సదురు సింహాసనము చెల్లదే
మరిదీ"
అని చదురు దిగ్గున లేచి చవుకగించె
రారాజు
"ఇప్పుడు నేబోయి ఇంద్రాదిశూరుడై
వోరుగల్లు నేజొచ్చి వానిమీద శోధింతు
గవిలికొండ నే జూచి వాని కావులు
శోధింతు"
అని యిట్లు కరియావులరాజు అడు
మాటలకు
దాదాసి పెద్దలు దగ్గిరికి వచ్చి
ఎదురేగి బాలలు ఏతెంచిరి వాసు
అల్లడజేసి వారు అయితమరాజుకు
మ్రొక్కిరి
పల్లడజేసి వారు భావ పల్లికొండకు
మ్రొక్కిరి
ముకుళిత హస్తులై రాజు ముందర
నిలిచిరి

వచ్చిన బాలరాజుల వనర దీవించిరి
వురువాన ఎత్తి దరిజాన దించి
చెక్కిళ్లు తా రెండు చేర్చి ముద్దాడి
కరియావులరాజు వుండేటి కరకంచు
గుడారు
కరకంచు గుడారుకు తగ దర్లి వచ్చిరి
అచ్చట కొలువు అయిరి అతిసంభ్రము
నను
పల్లికొండ పెనుతొడలు సదురు
గావించిరి

పల్లికొండ ఎదురొమ్ము బూరుగుదిండ్లు
గావించి
చయ్యన కరియావులరాజును చదురు
మీద వుంచి
పల్లికొండ అప్తాన పరిమళాములూను
కరియావులరాజుకు గంధంబు నలది
వులిపూశాల్వాలు వుడగరులు గప్పి
తాంబూలం యిచ్చెను తగు
వేడ్క-తోను

## కరియావులరాజు, పుల్లావుల కేశవయ్యలను సంపదగుడార్లకు కావలి యుంచుట

"సింహాద్రిరాజుకొమార, మొగసింహపు
రాజ,
పిన్నమామలకు అల్లుడ, బిరుదుగల
రాజ,
పెద్దమామలకు అల్లుడ, పేరుగల రాజ,
లేతమామిడి చిలుక, లేదోట మొలక,
వినవయ్య నా మాట సీకు
విన్నవించేను
ముదమొప్ప ముగ్గురు రాయమాన్య
కొమార్ల

వోరుగంటికి రమ్మని వచ్చి రాయ
బారులు
రాయబారులు వచ్చి చెప్పిపోయినారు
చెప్పి పోయిన వెనుక మనము
తామసింపరాదు
మీ యన్న అయితమరాజు,
నాటిమ్ముడు పుత్తమరాజు
నేను వోరుగంటికి తర్లిపొయ్యేము
పాలకీలు ఉన్నావి పశువు లున్నావి
ఆడవారు వున్నారు, అర్థమున్నాది.

ధనధాన్య వస్తువలు దండిభాగ్యం
వున్నాది.
పదిలాన కాపాడు నా చిన్నమరది."
అని యిట్లు పల్లికొండ ఆడు మాటలకు
విని యపుడు కరియావులరాజు
ఆగ్రుడై మండి
సొకళించి రాజు చదురు దిగ్గున లేచె
మండికాలిమిద మడిమలు తిరుగుకోని
తండ్రి సింహాద్రిరాజుపట్టిన
మూడుజానల ముప్పిరి సురియ
నడిమేలు వుంగరమునందున్న సురియ
ఆరాటమున తాను అందుకొని సురియ
పల్లికొండను జూచి పట్టెను అస్త్రంబు
కుస్తరించి మరిదిని కూర్చుండనుంచి
మరిదిమీదను చెయివేసి మరి కౌగిలించి
"అందరు వినగాను బావ
ఆడితివి మాట
మరివొక రైతేను మామాట వినవే
తలతెల్ల గుట్టలుగ తరుగుదునే బావ
చెల్లునా దేవేంద్ర దేవతల కైన
మందలాదేవితమ్ముడా మా మాట
వినవె
అలనాడు మాతండ్రి అతిపుణ్యశాలి
వారది చెరకూర వరగిననాడు
ఏడునూర్ల రెండు సింహతలాటాల
బిడరులు
గుడారు బోసకావిళ్ళు
సామిన గుర్రాలు సౌరాజ్యములు
పెట్టెల్లో సొమ్ములు పెద్దగుర్రాలు
అయిదునెలల బాలలు
ఆరునెలలు బాలల
పదినెలల బాలలు పట్టి యీడేర్చి
ఇంతలింతల వారిని యీడేర్చి
నీచేతికి అందించి నీకు వప్పగించి
అలనాడు మాతండ్రి అదృశ్యమాయె
గిన్నికూటి బాలకు గీము
ఏరుపరచినావు
వల్లపులవారి యింట వనితలు
జన్మించినాను
తిరుమందుల వారికిచ్చి శ్రీకల్యాణము
అందించినావు
తిరుమంపులవారి యింట దివ్యగోపికలు
జన్మించినాను
వల్లవుల వారికిచ్చి శుభశోభనములు
గావించినావు
పరస ప్రమాణం తప్పకుండ
వడుగులు పెండిండ్లు గావించినావు
నాటినుండి నేటిదాకాను
నాస్వామి నీవు
పెంచి యీడేర్చి పెండ్లిండ్లు జేసినావు
ఆ మందమేళము చాత యింతలేసి
మాటలాడితివి

మరి వక రైతేను మాట్లాడగలరా ?
ఇప్పుడు నేబోయి ఇంద్రాది శూరుడవై
నేను
వోరుగల్లు నే జొచ్చి వానివాడ
శోధించి
పొనగల్లు నే జొచ్చి వానిపట్నము
శోధింతు
గవిలికొండ నే జొచ్చి వాని గవులు
శోధింతు
వరసి భేతాళుని చంపి వాడు యిప్పుడు
తుడుస్తునే బావ !
బేతాళుని పొడిచిన పోటు
గుండె గుండా దూరి వెళ్ళివస్తునే బావ!
వోరుగంటిదళాలు తెచ్చి మీ వలసమీద
విడుతునే బావ!"
అని యిట్లు కరియావులరాజు
ఆగ్రుడై మండెను
నిప్పువంటి రాజువద్ద నీరువంటి ప్రధాని
పల్లికొండ
అగ్గివంటి రాజువద్ద అమృతమువాడు
పల్లికొండ
చదురు దిగ్గున లేచి చయ్యన వచ్చి
వురువార యొత్తి దరిజాన వించి
కుస్తరించి రాజును కూర్చుండ నుంచెను
పిన్నమాడులకు అల్లుడా! బిరుదుగల
రాజు!

పెద్దమామలకు అల్లుడా! పేరుగల
రాజు!
వినవయ్యనా మరిది నీకు విన్నవించేను
ఆకారమున వక రాజుకు ఆర్రునంచ
రాదు
సావిడిన వక రాజుకు సలాము
శాయరాదు
యలమంచిపట్నము యేలితిమి
యిదివరకు
వోరుగంటి శంభుని తిరుణాల మనము
సేవించ వస్తిమి
ఆడశర మొగశర శరానూరగా
కొల్లబెట్టి
పారిపోయి కొంచరు వలసగాడేరు
రచ్చను మనమాట యిచ్చనాడేరు
సభయందు మనమాట సొకజేసేరు
పాలకీలు కొల్లబోయినా పశువులు
కొల్లబోయినా
అందలాలు కొల్లబోయిన ఆర్థము
కొల్లబోయిన
మీవంటి రాచకొమాళ్ళకు అపకీర్తిగాక
మావంటి స్థిరమందులవారికి మరియేమి
కీదు
ఆ మాటలకు కరియావులరాజు తల
వాలవేసె

"ఎన్ని దినములు చూతు బావ ! ఎన్ని
గెడియలు చూతు బావ!"
"మూడు దినములు చూడు మరిది,
మూడు గెడియలు చూడు మరిది
అయిదు దినములు చూడు మరిది,
అయిదు గెడియలు చూడు మరిది"
"మూడుదినములు చూడనే బావ,
మూడు గెడియలు చూతుగాని
అయిదు గెడియలు చూతుగాని,
అయిదు దినములు చూడను బావ
ఏడు దినములు చూడను బావ, ఏడు
గెడియలు చూతునుగాని
ఎనిమిదో గెడియకు రాకపోతిరైన
తొమ్మిదో గెడియ సొరిది చొచ్చేటివరకు
వారలు బోయిన వాడన సురియవంటి
వాడు
సురియవంటివాడు శూరుడు వచ్చేని"
పుల్లావుల కేశవయ్యకు కరియాన్వల
రాజుకు
సన్నజంబుల వీరబయట గుడార్లకాడ

"సురియను గుడార్లకాడ వుంచి
వారలు వోరుగంటి తర్లిపోతేను
వారల మీదికి వక రాజు వాదుకు
వస్తేను
సురియలేని వారకు ఏపాటి కాంతి
వుండునే బావ"
"నీవు సురియవంటివాడవు కాగానే
మరది
గుడార్లకాడ వుంచగలిగించి
మేము వారలుకాగానే మరది
వోరుగంటికి తర్లిపోయేది"
"చంద్రుని గుడార్ల కాడ వుంచి
సుక్కలు వోరుగంటికి తర్లిపోతేను
చంద్రుడు లేని సుక్కలకు ఏపాటి
కాంతివుండునే బావ!"
"నీవు చంద్రుడంటి వాడవు కాగానే
మరిది
గుడార్లకాడ వుంచగలిగింది
మేము చుక్కలు కాగానే మరిది
వోరుగంటికి తర్లిపోయ్యేది

ఇల్లడజేసె బావ పల్లికొండ
పాలకీలు వున్నావి పశువులు వున్నావి
ధనధాన్య వస్తువులు దండి భాగ్యం
వున్నాది
నిండిన సంపదలు దండి భాగ్యములు
నన్నజంబుల వీరబై ట సంపద గుడార్లు
చాల వున్నావి
ఆడవారున్నారు, అర్థం వున్నాది
బాలబుద్ధులు విడచి బంధువు
పోషించు

కదసి వక రాజు కయ్యమునకు
వచ్చును
పెనగి వక రాజు పెనుపోరుకు
వచ్చును
వరసి పక రాజు వాదుకు వచ్చును
నన్ను కాదని వుండు నా చిన్నకురది
వయిగోపరాజులు పయికొని వచ్చిన
నన్ను కాదనివుండు నా చిన్నమరది"
అని పిలచి బుద్ధులు చెప్పి ప్రియములు
నాసగి

## యాదవవీరులు ఓరుగంటి శంభుని సేవింప బయలుదేరుట

ఆడనుండి అయితమరాజు తగదర్లి
వచ్చి
స్వామికి వస్తువాహణాలు తర్లించుకోని
మూడు లక్షల వరహాలు మూడు వేల
ఆవులు
మూడు పోతుదెద్దులు మున్నూరు
కోడెలు
పందుము బంగారి పువ్వులు స్వామి
పాదకానిక కదిలె
ఏడుకట్ల బిల్వపత్రి యేదుము
మహిసాశి

వదలక శివలింగ వస్త్రాలు మొదలు
గంగమైలావులు కోడెలు కదిలె
స్వామికి కానుకమాడలు తర్లించుకోని
పాలాభిషేకానికి పశువులు కదిలె
స్వామివస్తువాహణాలు తర్లించుకొని
అయితమరాజు యెక్కెను అంసలపల్లకి
పల్లికొండ యెక్కెను పచ్చలపల్లకి
పుత్తమరాజు యెక్కెను పూవల
నీలాన్ని

# పట్టాభిరుద్రుడు యాదవవీరులకొరకు అలుగుల సింహాసనము నేర్పాటుచేయుట

వోరుగంటి పట్నానికి వచ్చేచిపరకు
వోరుగంటివారు, పొనుగంటివారు
గవిలికొండ వారు, గవిచెర్లవారు
గబ్బివిరోధులు,
హజ్జారము కొలువుచావడి ముందర
మూడు నిల్వాలలోతు క్రుంగ తొవ్వించి
అలుగులు మీదుగాను, పరుజులు
కిందుగాను
అలుగుల వీరధర్మ సింహాసనము
మైదుగావించి
అలుగులమీద మంచి సన్నజముకాణము పరచి
మల్లెలు మొల్లలు మంచి విరజాజులు
చామంతి రేకులు చెండుమల్లెలూను
పువులతో ధర్మ సింహాసనము
మైదుకావించి
వీనుగుపొడువు అడ్డతెర పట్టించినారు
పదహారుమంది మంచి బోడికెల
కావిళ్ళు పెట్టించి
వోరుగంటివారు యెవ్వరైన పచ్చి
పువ్వాల ధర్మసింహాసనము యెక్కి
జావుసాతర్లోను దుముకపోతారని
కావిలవాటికి కని చెప్పినారు.
ఎర్రి గొల్లరాజులు యేరి యేరుచు
ఎర్రి గొల్లరాజులు యింకా రాకపోయిరి
శంభుని తిరుణాల చాలునని మళ్ళి
తిరిగి పోయినారేమో
పట్టాభిరుద్రుడు
పుట్టకోట బయటికి భూపతి ఎదురేగి
వచ్చెను
సాదండ పాలకిలు తగ్గించినారు
పట్టపేనిగెను దిగెను పట్టాభిరుద్రుడు
స్థిరమందులవారు దిగిరి పాలకీలు
జముకాణము పరపించి చదురు
వీరుపరచి
వారిచేతి తాంబూలం వీరందుకొనిరి
వీరిచేతి తాంబూలం వారందుకొనిరి
అంతట పట్టాభిరుద్రుడు ఆడె
నొకమాట
"మీరున్ను మేమున్ను
గోత్రదాయాదులము
ఆవులపోలురాజు మాకు అయ్య
గావలెను

అమితమరాజు మాకు అన్న గావలెను వోరిగంటి పట్నానికి వొచ్చిరి రాజులు
స్థిరమందుల పల్లికొండ మాకు బావ అజ్ఞారం సావిడికి అతివేగ వొచ్చిరి
గావలెను పువల సింహాసనముకాడ నిలిచిరి
పుత్రమరాజు మాకు మరది గావలెను" రాజులు
అని వరసక్రమాలు అటు తెలుపుకోని అంతట పట్టాభిరుద్రుడు ఆడె నొక
సౌదండ పాలకీలు తర్లించుకోని మాట

## పట్టాభిరుద్రుడు యాదవవీరులతో కపటప్రీతితో మాటలాడుట

"వినవోయి బావ! బావ పల్లికొండ! ఏడుగడియలు వోరుగంటి పట్నము
వినవోయి అన్న! అమితమరాజు! ఏలినాడు
శివనందులగలవాడు శిముడు పోలురాజు మగిడి వారిపట్నానికి పోయిన
దేవపూజలు గలవాడు దేముడు నాటినుండి
పోలురాజు అటువంటి పోలురాజు ఎక్కిన
మనతండ్రి పోలురాజు మనభూమికి సింహాసనము
వచ్చిననాడు మేము ఎక్కరాదనుచు
ఈ పూవుల పీరధర్మ సింహాసనము ఈతీరున పూవులతో పూజ
ఎక్కి చేస్తూవున్నాము

## సింహాసనముపై కూర్చుండుడని పట్టాభిరుద్రుడు యాదవవీరులను ప్రార్థించుట

వారిసంతతి మీరు తర్లి వచ్చినారు ఈ పూవుల పీరధర్మ సింహాసనం
ఎక్కి

వోరుగంటి పట్నం వీడు గడియలు
ప్రతిపాలన శాయవలె మీరు"
శిఖావుంగరము తీసి అమృతమరాజు
చటికినేల వుంచి
పట్టపుక త్తి తన చేతికి అందిచ్చినాడు
అంతట పువుల వీరధర్మ ఆలుగుల
సింహాసనం
కన్నుల జూచెను హరిగురువు పల్లికొండ
అలుగులయింది పల్లికొండకు తన
ఆత్మమందు తెలిసి

అస్తకాండ్యాల పరిగిస వారి అయ్యేల
దలచి
మేడెప వరిగిస వారి చూమల దలచి
తన మెడనున్న తొగసి వనమూల
ముమ్మారు చెంబులో అది ముంచినాడు
ముమ్మారు అందులోని జలము
ప్రోక్షించినాడు
బొల్లావు బసవన్నను బోరున దలచి

## పల్లికొండ అలుగుల సింహాసనమును పూవుల సింహాసనముగా మార్చుట

వినవోయి పగవారి వుక్కుటలుగులారా
మాలో ఎంత పదును వున్నదో
మీలో ఎంత తెగువ పరాక్రం వున్నదో
వాదించిన విశ్వకర్మ తానెరుగు
ఇతరులు నీ పదును ఎరుగవెవ్వరును
అని యిట్లు అలుగుల ఆడినాడు
హరిగురువు పల్లికొండ
అలుగులు తిరిగి చక్రవాణాలాయె
అలుగులు కిందాయె పరుగులు మీదాయె

శనేశ్వరుడు నేడిచట బడ్డవారికి పెరిగి
సాహాయమైవచ్చును
వలపట పుత్తమరాజు దాపట పల్లికొండ
నందిదేవుని వలెను నడమ అమృతము
రాజు
ముంటిమీద పువులు మొలచినరీతి
పుక్కుటలుగుల మేడెము వురువడిన
భూమికి క్రుగ్గ్రద్రొక్కినాడు

## అయితమరాజు ఓరుగంటి సింహాసనమెక్కి ధర్మ పరిపాలన చేయుట

పగవారి భూమంత ప్రతిపాలిస్తూ
వున్నారు
విప్ర మానేలు పురోహిత మానేలు
రెడ్డిమానేలు తలారిమానేలు
పగవారి భూమంత పట్టిస్తూ వున్నాడు
ధారాగ్రములుగా ధర్మజుడు అయితన్న
వూళ్ళు వూళ్ళుగానే పల్లెలు పల్లెలుగానే
పట్నాలు పట్నాలుగానే పట్టిస్తువున్నాడు
ధారాగ్రతములు పట్టిస్తువున్నాడు
ధర్మరాజు అయితన్న
కాయకూరలు లేక కలుపుసముర్లు లేక
కావిళి రుసుములేక కరిణీక వర్తనలేక
ఏట్టికొట్నంబు ఏమిలేకుండ
ఏకచక్రాధీశ్వరుడై ఏలెన భూమి
ఆ పట్నము ఏలేటి సవరణ జూచి
అంతట పట్టాభిద్రుడు ఆలోచన
చేస్తూవున్నాడు

ఇంతకూ గొల్లరాజుల హరిమొన
శయరాదు
ఇప్పుడు గొల్లరాజుల హరిమొన
చేస్తిమైన
మన పట్నానికి మోసమొచ్చునో
మనకు మోసమొచ్చునో
ఇంతకు గొల్లరాజుల గుట్టుగా
పోని స్తిమైన
మన పట్నానికి జయమౌను, మనకు
జయమౌను
అని యిట్లు పట్టాభిరుద్రుడు అనిన
మాటలకు
దాడికోరువాడు గతిలికొండ
నలసింగిరాజు తగ దర్శివచ్చి
పట్టాభిరుద్రునితో ఆడె నొకమాట

## ఓరుగంటివారు యాదవవీరులకు విషాన్నము పెట్టి దలచుట

"వుక్కుటలుగులు గాగ వారికి
సహాయమైవచ్చెను
వాడికి వికనొక్క సూత్రమున్నది
రూక రూకెత్తు విషాలు గొని
వీరావులవారి దిమాణమందు విందు
కావిస్తిమైన
విషాలు బోంచేసి గొల్లరాజులు
విడుతురు ప్రాణాలు
అని యిట్లు నలసింగిరాజు అడె
నొకమాట
రూక్కు రూకెత్తు పావుకు పావెత్తు
మాడకు మాడెత్తు వరాకు వరాఎత్తు
వరాహాలు ఎచ్చుపోసి విషాలు గొనిరి
మీగడ పెరుగులు మిరిపాంబరములు
కమ్మని కజ్జాయము పిండివంటలును
రసిరస సావిళ్ల రాజ అన్నమూలు
పరమాన్నములు కూరకాయలు బహు
పిండివంటలు
అరిసెలు పెనలపప్పు అల్లము
మొదులు
పేరిన నేతులు బెల్లపు చారులు
వీరావులవారి దిమాణమందు
కాలకోటి విషాలతో అన్నము
కావించినారు
కజ్జాయముతో అన్నము కావించినారు
కూరకాయల్లో విషాలు కుంచెరుగులో
విషాలు
కాలకోటి విషాలతో అన్నము
కావించినారు
విషాలకు ప్రాణం వున్నదో లేదో
అని
ఎలక్కాయంత అన్నము ముడి
గట్టించినారు

## విషాన్నము తిని పట్టాభిరుద్రుని పట్టపుదేనుగు చచ్చుట

వీడు తరాలసుండి పట్టాభిరుద్రుని
[illegible] వున్నది ఎల్లనేనుగ
ఏనుగతొండానికి అన్నము
అందించినారు

తొండాన దీసుక ఏనుగ
భుజియించగాను
ఎలికొండ పర్వతంవలె ఏనుగ కూలె
తన్నుక తన్నుక తాను పొర్లాడి
కన్నులప్రాణము గ్రక్కున విడిచె
అంతట వోరుగంటివారు గల్గున
నవ్విరి
సప్పట్ల గొట్టికంత జాతకము లాడిరి
ఎలకా్ యంత అన్నము తిని ఏనుగ
కూలె
విషాలు బోంచేసి గొల్లరాజులు
విడుతరు ప్రాణాలు
చిక్కిరి గొల్లరాజులు మన చేతులో
దక్కె భూషణాలు
అని యిట్లు పట్టాభిరుద్రుడు నలసింగి
రాజు ఆలోచన జేసిరి
వంటయింట్లో కుందేలు మనకు
వుండు చందంబాయె
అని యిట్లు వోరుగంటివారు
ఆడు మాటలకు

అజ్ఞారము కొలువు చావిడికొచ్చెను
పట్టాభిరుద్రుడు
"వినలె వో బావ:బావ పల్లికొండ:
వినవే వో యన్న: అయితమరాజా:
ముందు మీ పెద్దలూ మా పెద్దలూను
వీరావులవారి ధిమాణమందు
పుల్లకూర అన్నము బోంచేసినారు
ఇప్పుడు మీరున్ను మేమున్ను
నవదంతిగా అన్నము బోంచేయవలెను
అని యిట్లు పట్టాభిరుద్రుడు అనిన
మాటలకు
అంతట పల్లికొండ ఆలోచనచేసి
పగవాడు అన్నము పెట్టుతామంచేను
బోంచేయవలెను
అని చదురు గుప్పున దుమికిరి
ముగ్గురురాజులు
వీరావులవారి దిమాణానికి తగదర్లి
వచ్చిరి

## ఓరుగంటివారు దివాణము వాకిండ్లముందు కావుపాతర్లు త్రవ్వించుట

వీరాపులవారి దిమాణానికి ఏడు
దరవాజులు గలవు
ఏడు దరవాజులుకాడ ఏడు
కావుపాతర్లు తొవ్వించినారు

వొక్కొక్క దరవాజకాడ పదహారు మంది బోడికెలు కావిళ్లు పెట్టించినారు
ఇనపరోకళ్ళ వారిచేతికి అండిచ్చినారు
ఆక్కడ విషాలు బోంచేసి గొల్లరాజులు ప్రాణాలు పోయిపోక
మత్తున గొల్లరాజులు సొక్కుతూ వస్తువుండేను
ఇనప రోకళ్ళతో కొట్టి కాళ్ళు పాతళ్ళలో పడదోస్తి రణున
వారి వొళ్ళనున్న సొమ్ములు మీకు దక్కోలు అనిరి
ఆడనుండి గొల్లరాజులు జలకము కూటానికి తగ దర్లి వచ్చిరి
జలకము కూటమున జలకమాడినారు నామతీర్థము కూటాన నామతీర్థము లాడినారు
సంధ్యజపము కూటమున సంధ్య జపములు తీర్చిరి
బోజనపు శాలలకు పొందుగా వొచ్చిరి

అందముగా ఆరిటాకులు ముందర నిడిరి
పప్పుతో పదివేలు శాకపు కూరలు కావించినారు
నూనెతో నూరువేలు పిండివంటలు కావించినారు
అన్నము వడ్డించిరి అతివేడ్కతోను
వోరుగంటివారు ప్రత్తేకం వొక భంతి
యలమంచిరాజులు ప్రత్తేకం భంతి
విషాలు అన్నము గొల్లరాజులకు
అమృతాన అన్నము వోరుగంటివారికి
ఇక్కడ వడ్డించినవారు అక్కడ వడ్డించినట్టే వున్నది
అక్కడ వడ్డించినవారు ఇక్కడ వడ్డించినట్టే వున్నది
కలసి మెలసినట్లు అన్నము వడ్డించినారు
అన్నానికి సెలవు హరిగురువు పల్లికొండ

## పల్లికొండ విషాన్నమును అమృతాన్నముగా మార్చుట

అన్నమువంక చూచెను హరిగురువు పల్లికొండ
విషమయింది పల్లికొండతు తన అత్మయందు తెలిసి

అస్తకాండేల వరిగిన మేనమామల
దలచినాడు
కాండ్యాన వరిగిన కన్న తండ్రిని
తలచెను
దూర్వాసు మహాముని శాపముచాత
త్రుళ్ళితిరి మీరు
నీరు తుంగయు చాత మీరు
నిర్మూలమయితిరి
తొల్లి ద్వారకాపురము నేలిన
దోరసైన్యమిలార
పగవారి భూమిన మీరు మాపాల
రావలెను
అని బొల్లావు బసవన్నను భోరున
తలచెను
శ్రీకృష్ణరాయుణ్ణి ముందుగా వేడి
కంసబాధలు పడలేక కడు
వేడ్క తోను
రేపల్లెవాడలో దాగేటినాడు
బూతకి చనుమొనలను విషాలు గొంచు
కాలకోటి విషాలు చన్నులకు
కూర్చుకొని
వలవేసి రేపల్లెవాడ శోధించి
చన్నిచ్చి నిన్ను చంపవలెనని
వచ్చిననాడు
నీకు విషాలు విరిగి అమృతాన ఎట్లా
కలసివచ్చెనో
ఆపధాన మాకు విషమిరిగి అమృతాన
కలసిరావలెను
అని తనమెడనున్న తొలసి వనమాల
ముమ్మారు చెంబులో ముంచి ముమ్మారు
అన్నముమీదను ప్రోక్షించినాడు
విషాలు విరిగి అమృతాన కలసివచ్చెను
వారికి
అన్నము బోంచేసి అస్తములు కడిగిరి
వయ్యన ఎంగిళ్ళు వడిచిన వెనుక
తాంబూలం అందరికి తగవేడ్క తోను
అందిచ్చిరి
చదురు సింహాసనానికి వారు తర్లి
వొస్తూవున్నారు

## కావుపాతర్లకు కావలియున్న బోడితలు తామే అందుకూలుట

వారు వచ్చేటి సింహారాకడ చూచి
కావుపాతర్లకాడ కావుళ్ళ వున్న
బోడికెలు
వారివారి కావుపాతర్లో వారు
దుముకుతున్నారు
సందుగొందులు జరగబోయినను

తలుపులెక్కలు తగిలి తలలూడి
మొండెములు
వీటుపోటు లేక కత్తిసరుకు లేక
వొక్కొక్క ధరవాజాకాడ
పదహారుమంది బోడికెలువొరిగిరి
ఆడనుండి గొల్లరాజులు పువ్వుల
వీరధర్మ సింహాసనానికి
ధర్మ సింహాసనానికి తగదర్లి వచ్చిరి
సింహాసనమెక్కిరి ముగ్గురు రాజులు
అంతలో పట్టాభిరుద్రుడు
అలోచనపడెను
"పెద్దలనాటి వుక్కుటలుగులు వూరికే
పోయె
ఏడు తరాల నుంచి వున్న ఎల్లజేనుగ
వొరిగె
ఇంతకు గొల్లరాజుల హరిమోన
చేస్తిమైన
మనకు మోసమొచ్చునో మన
పట్నానికి మోస మొచ్చునో"
అని యిట్లు పట్టాభిరుద్రుడు అనిన
మాటలకు
గవిలికొండ నలసింగరాజు వగ
దర్లివచ్చి
"వినవోయి పట్టాభిరుద్రుడ! నా
విన్నపము నీవు
అమరుజే యాదవులై పుట్టినారు
సురులే గొల్లలు సురకాంతలే
గోపికాస్త్రీలు
పంచమహావేదములు కామధేనువులై
పుట్టెను
వేదాలే కామధేనువులు వేదసారము
లేగలు
ఆదివిష్ణువు వారి మందలో అవు
అయిపుట్టెను
మల్లికార్జుని కోడె మచ్చలబసవన్న
పుట్టి వున్నది
మంచిమంచి మలలు జొచ్చి
పదనమైన వేళ్లు
తెచ్చి నమిలి మింగిన గొల్లరాజులు
వారు
శీతాకాలం ఆర్నెల్లు వారిమందలు
కొండలు కులగిరి పర్వతాంతరుందు
పుండును
వేళకు వారికి భోజనము అందరక
చెట్టుకు బొక్కెడాకు చెలకకు
గుక్కెడు నీళ్లు
తాగి బతికిన గొల్లరాజులు వీరు
ఏ చెట్టాకుబలమో ఏ చెలమనీళ్ళ
బలమో
వారికి విషాలు విరిగి అవతాన
కలసి వచ్చింది
వారికి ఇక నొక్క సూత్ర మున్నది

వారు ముగ్గురున్నారు
వకడు అసాయశూరుడు ఆజానుబాహు
డొకడు
అలోచనపరు డొకడు
వాణ్ణి గనుక మన వుక్కు-రెక్క-ల
గరుడా గంధర్వ తేజీమీద
ఎక్కి స్తిమైన
వీడువీడు సముద్రాలకు ఎగిసి
ఎగిసి ఎక్కడనైనా ఎళ్ళి వస్తాది
వాటికి తలుపుదీసిన తెరవోను
సన్నజంబుల వీరబయలు"
అని యిట్లు నలసింగిరాజు ఆడు
మాటలకు

వోరుగంటినిగల మంగలకత్తులు
దెప్పించినారు
కొత్తసానలు బట్టించి కత్తులు పల్లడా
గావించినారు
ఈకె ఈకె సందునా రెక్క రెక్క
సందునా
మంగలకత్తులు దాపించినారు
జూతుమెత్త పల్లము చీకుది కళ్లేము
ఎక్కినపుడు పల్లము జారిపోవలెను
కళ్ళెము తెగిపోవలెను
కత్తికొక కండగాను కొండవతె
ఆ రాజు
మన కండ్ల ముందరనే కూలి
పోవలెను

## ఓరుగంటివారు యాదవవీరులను గరుడాగంధర్వ తేజీఅశ్వాన్ని ఎక్కుమనుట

అని అశ్వాన్ని శృంగారించినారు
వోరుగంటివారు
ఆశ్వానికి రౌతు ఏడి? హరిగురువు
పల్లికొండ?
అశ్వానికి కవుతు నా కొలువున
వున్నాడు
అశ్వాన్ని దెప్పించు అజారముసావిడికి

అని యిట్లు పల్లకొండ ఆడు
మాటలకు
పదహారుమంది బోడికలు
పట్టుతాళ్లతో అశ్వాన్ని పట్టించుకోని
మోకాళ్లతో అశ్వాన్ని నడిపించు
కొంటూ

అజారము కొలువుకు అశ్వాన్ని
దెచ్చిరి.
అశ్వాన్ని కన్నుల జూచెను
హరిగురువు పల్లికొండ
నలుగుర్లో కూర్చుండే నా చిన్న
తమ్ముణ్ణి

లేలెమ్మంచే ఏమి కోపమొచ్చనో గాని
మంచితనానికి లేలెమ్మన్న కోపమేను
చెడుతనానికి లెమ్మన్న కోపమేసు
అని తమ్ముని మొకారబించము[1]
తప్పక చూచెను

## అశ్వమునెక్కుటకు పుత్తమరాజు సిద్ధమగుట

అన్న చూచిన చూపులకు పుత్తమ
రాజుకు తన ఆత్మయందు తెలిసి
తిమురుచు లేచి పుత్తమరాజు ధీరత
సింహమూరితి
లగువు చల్లడము బిగుపుగా
దొడిగినాడు
కనక పూవల దట్టి కాశగా గట్టి
వలపట పైడికుప్పె వంకిమర జెక్కి-
దాపట పైడికుప్పె జముదాశము
తొడిగి
చంద్రకావి రుమాల చాతబట్టినాడు
అన్నకొలువుకు పుత్తమరాజు ఆధికొని
వచ్చె
మరి రెండు అస్తాల మనిమికి నిలచి
'వినవోఁవో యన్నఁఅన్న పల్లికొండఁ
పగవాడి తేజికడకు పాలుపడి పోతాను

ఏడుగెడియలకు వస్తునే అన్న
పల్లికొందఁ
ఏడుగెడియలకు నేను రాకుంటినైన
నాకు ఎత్తించివుండేటి కత్తుల గుడారి
మీద
కాకులు మూకలై వురులాడునన్న
చేకొని పుత్తమరాజు అశ్వముమీద
చెల్లెనని మన్నించవన్నఁ
అదిగాక నేను ఎక్కేటి ఇంద్రనీలము
వున్నది అన్నఁ
నేను ఎక్కేటి పువ్వులసీలము వున్నాది
పదిలముగా సీతావున భద్రము
శాయవన్నఁ
సీతావున తేజీని భద్రము
శాయలేకుంటే

1. ముఖారవిందము

సన్న జంబుల వీరబయిటికి
కరియావులరాజు కొలువుకు పట్టి
పంపించవన్న
ఆడకు పంపించను నీకు ఎఱుము
లేకుంచె

నీచాత వుండేటి మూడుజానల
ముప్పిరి సురియతోను
ఏటారు తునియలుగా అశ్వాన్ని
తెగటార్తు పుగాని
పగవాడిచాత అశ్వము పట్టుబడితేను
మన పంశానికి తక్కువ మన
సూరోత్మానికి[1] తక్కువ
మన ఐంబ్రోతు మర్యాదకు తక్కువ
చేతిలో చెయ్యిబెట్టి అశ్వాన్ని చెప్పి
వప్పగించె
చెంబులో వుతకంబు చాత ప్రోక్షించి
పగవాడి తేజీకడకు పాలుపడి వచ్చెను
కుడిచెయ్యి లోగాను వలంపూరి
తిరిగెను
వారి పోసి అశ్వానికి వందనము చేసి

"వుక్కు రెక్కల గరుడ
గంధర్వ తేజీ
వినవో పగవారి అశ్వమా
నీకో ఎంత సూరింత్రము[2]న్నదో
నీలో ఎంత పరాక్రమున్నదో
నీలో ఎంత కోపమున్నదో
అంత పరాక్రం నామీద వుండ
జూపుతువుగాక
ఇతరమైన పిలికిపట్టు పట్టకా"కనెను
అని అశ్వాన్ని ఎడెను పుత్తమరాజు:
అంకెము లో పాదము
కుదరదొక్కినాతను
కుడి అంకెములో పాదము కుదికి
కుదరక తలకె
పదారుమంది బోడికలు పట్టుతాళ్లు ఆడ
సళ్లు విడిచినారు
రెపరెపా అశ్వము రెక్కలు వార్చి
నాడి
సురగాలికి వొగురాకు ఎగురు
చందమున
ఎగిరెను అశ్వము సతాఏడు యోజనముల
పొడుగు
అంబరీదులకు[3] పోయిన తర్వాత

1. శూరత్వానికి 2. శూరత్వము 3. అంబరవీథులకు

## పుత్తమరాజు అశ్వమునెక్కుట

కుడి అంకెము పాదము కుదర దొక్కినాడు
ఎక్కినపుడు చూచినారు వోరుగంటి వారు
ఎగిరినప్పుడు చూడలేదు
వడివిడిచి తొలకరి మెరుపాయె అశ్వము
తనచాత కంసి దీసుకోని
చటీన చటీన చెటించగాను
గిరగిర తిరిగెను అశ్వము కిందు మీదుగాను
గతిని కుమ్మరిసారెవలె తిరిగెను అశ్వము

నటునాలుగు సముద్రాలు వక్కరివ్వున తిప్పుకొచ్చె
అందున వదలడు పుత్తమరాజు
ఐల్లివలె ఎన్నున పాకెను రాజు
తనచేతి కంసి దీసుకోని
చెట్టి చెటీన చెటించెను రాజు
అలసి సొలసి తేజి అపుణ్యడాయె
మొయిటలో సిక్లుతాగె మొక్కళపు తేజి
పంబగాళ్లతో అశ్వము పాతుకొని నిలచె
కొండవల ఈ రాజుకు ఇక్కడ కోలుపుచ్చలేము
అని అశోనచ చేసి రెక్కల తేజి

## అశ్వము పుత్తమరాజును సప్తసముద్రాలు త్రిప్పుట

తూర్పుసముద్రాలకు అవుతల పాల సముద్రము కద్దు
పాలసముద్రాల జివ్వెగెడ్డన గండభేరుండాల పషులు గలవు
గండు తుమ్మెదలు ఏనుగను ఏనుగ మీది మూట్టిజి
పిల్లమేతకు తన్నుకపోపుకు
అటువంటి గండభేరుండాలకు గండు తుమ్మెదలకు

పిల్లమేతలకు ఇచ్చివస్తును
ఈ పుత్త మరాజును
అని తూర్పుసముద్రాల బాటలు
పట్టెను రెక్కల అశ్వము
అశ్వము ఆలోచన పుత్త మారాజుకు
తన ఆత్మమందు తెలసి
తన పాలపూరి మెట్ల చెన్నురాయుని
భజన జేసినాడు
వో హో నిటనకూరి శ్రీచెన్న కేశవ
నమ్మినాను నీ నామము
నమ్మినాను నీ నామము పట్టినాను
నీ పాదము
పట్టినాను నీ పాదము పెట్టినాను
నీ తిరుమణి
నారాయణ నీ తోటి నామము చేసి
నియ్యము దివ్వెతిరుమణి
నీవు దయచ్చిన ప్రాణాలు నీకు
వప్పగించెదను
అని యిట్లు పుత్త మారాజు ఆత్మ
తలపోయగాను
తూర్పుసముద్రాన ప్రత్యక్షమై
వున్నాడు
పుత్త మారాజు ఆలాపన పూరిమెట్ల
చెన్నుడికి
సన్నప యేణునాదమై యీనుల
బడ్డాది

నా వరాన పుట్టిన వరపుణ్య చిలుక
నా కుమారుడు పుత్త మారాజుకు
ఏమి ఆపద వచ్చెనో:ఏమి ప్రాణానికి
వొచ్చెనో:
నన్ను భజన చేస్తూ వున్నాడు అని
పచ్చని చిలుక రూప మెత్తి రివ్వున
వచ్చి
రాజుకుడిభుజమున వ్రాలె
పూరిమెట్ల చెన్నరాయుని కులాంగి
పక్షిణి తుమ్మెదరూప మెత్తి
రివ్వున వచ్చి యెడనుభుజమున వ్రాలె
ఎత్తి ఏడు మణువులు అశ్వముమీద
ఏసినట్లాయె
ఏడుకొండలు దీసి అశ్వముమీద
ఏసినట్లాయె
తూర్పుసముద్రాలకు పోయేటి
రెక్కల అశ్వాన్ని
వాగములో చెయివేసి వోరుగంటి
బాటలు చూపెను
దాని కండలు గుండెలు కసిగండ
లాయెను
గుండెలు పేగులు పగిలి గుమ్మిడి
దబ్బలవలె కుదపలు
వోరుగంటి పట్నాన దుముకుతున్నవి
ముక్కున కండ్లను ముకినెత్తురుబ్బి
ఏనుగుతొండము లావున రక్తధారలు

భూమికి టోకిస్తు వున్నాది
టంగువారు బిగువ పటమోపున
వోరుగంటికి అశ్వము పస్తువున్నాది
వోరుగంటివారు పొనుగంటివారు
పట్టాభిరుద్రుడు గవికొండ
నలసింగిరాజు
అలోచన చేస్తువున్నారు
కొండవల యీ రాజును ఎక్కడనో
కోలుపుచ్చి వస్తు వున్నాది
ఏ వరకాన ఏసెనో, ఏ వాగున
ఏసెనోకాని
ఏ మానిమీద ఏసెనో,ఏ మండ మీద
ఏసెనో
ఆ రాజు కండలు గుండెలు దుముకు
తున్నావి
ఆ రాజు రక్తధారలు భూమిమీద
దుముకుతున్నావి
వాడు వక్కడే వుండింది అసహాయ
శూరుడు
ఆలోచన తెలిసినవాడు ఆజాన
బాహుడొక్కడు
ఆ వొక్కడు తేజిమీద చెల్లి
పోయినాడు
ఇక తలుపుతీసిన తెరపు సన్నజంబుల
వీరబయలు
ముగ్గుర్లో వకడు పోయె,యిద్దరు
ఇక్కడ చిక్కిరి
ఎదిరించే బంటు లేడు,సదరాన జెట్టి
లేడు
సన్నజంబుల వీరబయలు అని
చరాసూరగా
సన్నజంబుల వీరబయలు కొల్లబెట్ట
వలెనని
అయుధ ముస్తీబు అవుతు వున్నారు
వోరుగంటి వారు
అ సమయమున ఏడు గెడియలు మిత
వుంచి పుత్తపరాజు
ఆరో గెడియకు అశ్వాన్ని అజ్ఞారాన
చుపుకించె
అన్నకొయివుకు పుత్తపరాజు తొడికొని
వచ్చెను
అలస్తివో తమ్ముడాఃసొలస్తివో
యనుచు
తన చాతవున్న చంద్రకావి రుమాల
తొను చిరిచెమటలు తుడిచి
తుస్తరించి తమ్ముణ్ణి కూర్చుండనుంచి
పదహారుమంది బోడికెలు వచ్చి
అన్నాన్ని చుప్పేటివరకు

## పుత్తమరాజును మోయలేక ఉక్కు-రెక్కల అశ్వము చచ్చుట

తన్నుక తన్నుక తాను పొర్లాడి
కన్నులప్రాణము తేజి గ్రక్కున విడిచె
విలవిల తన్నుక అశ్వము విడిచె ప్రాణాలు
మక్కువతో పట్టాభిరుద్రుడు మం
ముసుకు పెట్టెను
తలుపు తీసిన తెరవాయె వోరుగంటి పట్నంబు
అప్పుడు పట్టాభిరుద్రుడు గోడుగోడున అడిలె
ఏడునెల్ల పిండాన్నితెచ్చి ఎత్తిపెంచితిని
పాలు తాగేనాడు పాలు పోసి సాకితిని
వుగ్గు తాగేనాడు వుగ్గు బోసి సాకితిని
కూడు తినేనాడు కూడు పెట్టి సాకితిని
సాధ్యానికి రాని కులపగలు నా రెక్కలతేజి సాధ్యానికి తెచ్చును
ఏ డెబ్భైయేడు దేవదుర్గాల వారు వచ్చిన
ఏ అరవై ఆరు కరపట్నాల వారు వచ్చిన
ఏ ముప్పైమూడు మున్నసావిళ్ళవారు వచ్చిన
ఏ కంచు కణింగాల [1]వారునచ్చిన
ఏ గణా కళింగాలవారు వచ్చిన
ఏ రాచకణింగాలవారు వచ్చిన
ఏ రత్నకణింగాలవారు వచ్చిన
ఆ తేజివార్త వింటేను
వడిగుడిగి వారి మందిరాన వుండంగ సాగిరి
వోరుగంటి మీద కత్తి వెత్తనే వెరుతురు
సాడికోరు చెప్పిన నలసింగి రాజుకున్ను
యలమంచి గొల్లరాజులకున్ను
బారిగొర్రె ఆయెను నా రెక్కలతేజి
వీడుతరాలనాటి ఎల్లటేనుగ వరిగె
వోరుగంట నగుర వున్న వుక్కు-సురియలు అన్ని పాడాయె

1. కళింగాల

సీమ భూములు ఆన్ని ధారాగ్రతాలకు
పాయెను
ధన కణిజాలు ధాన్య కణిజాలు
ధారాగ్రతాలకు హాయెను

అని గోడుగోడున పట్టాభిరుద్రుడు
గోడు కుడవసాగెను
కుచికంటి వుతకము కుంభద్వార
మాయెను
ఎడమకంటె వుతకము ఏరులై పారె

## పట్టాభిరుద్రుడు శంభుని సేవకు యాదవవీరులకు సెలవొసంగుట

వో వో యని పట్టాభిరుద్రుడు
వలపోవ సాగె
సచ్చిన తన సొద్దాగ మృతము గావలె
బ్రతికిన తన సొద్దాగ బ్రతకవలె
సొడికోరు మాట లినరాదు
వింతకు గొల్లరాజుల హడిమొన
శాయరాదు
యలమంచి గొల్లలకు శంభుని
తిరుణాలకు శలవు శలవు అని పలికె
శలవన్న తర్వాత కూలిసింహాసనం
మీద కూర్చుండ తగదని
పట్టాభిరుద్రుడు యిచ్చిన శీకాయ
వుంగరము, పట్టపు కత్తి
చాతి చదురుమింద పారవైచినారు
చతురు గుప్పున దుమికిరి ముగ్గురు
రాజులు

స్వామికి వస్తువాహనాలు తర్లించుకొని
సన్నుత వీధులగుండ రాజులు తర్లి
వస్తువుండగాను
అలనాడు మారొక్కండల మునేశ్వరుడు
శాపదత్తము చాత
గచ్చగోరింత కదనల్లి వున్నది
శివుని గాలిగోప్రాలు కానరాలేదు
పేముబెత్తము పెనగొని వున్నది
శివుని గాలి గోప్రాలు కానరాలేదు
మూడువేల కామాటాన్ని ముందర
విడిచినాడు
గచ్చగోరింత కడబడ శోకిస్తు
వున్నాడు
ఆయితమరాజు పోయినంతదూరము
మారుకొండల మునేశ్వరుడు శాపము
తొలగి పారిపోతు వున్నాది

## యాదవవీరులు శంభుని సేవించుట

శంభుని దేవళం ద్వారంబు జొచ్చిరి
పదివేల విధముల శివుని
అయితమరాజు ప్రార్థన శాయగాను
తొలగెను దోషములు వచ్చె పుణ్యములు
యాపకాయంత లింగమై పోరుగంటి
శంభుడు
అయితమరాజుకు ప్రత్యక్షమాయె
పానవట్టముతోను పరమేశ్వరుని యెత్తి
యేదంవు జముకాణము వెలయ
పరపించి
జముకాణముమీద శంభుని నుంచి
హోమ కలశములతోను అగ్నిములు
దెచ్చి
అమరేశ్వరునకు జలకంబు లార్చి
సాంబ్రాణి ధూపములు చయ్యన
వేసిరి
పాతపూజలు దించిరి పరమేశ్వరునకు
కొత్తపూజలు జేసిరి కొమరప్ప
శంభునికి
కట్టించిరి వస్త్రములు ఘనత తోడుతను
సాంబ్రాణి పొగలు సౌమండలాలు
గప్పెను

గుగ్గిలపు పొగలు గుళ్లకెగదట్టె
కర్పూరపు మంటలు గాలిగోపురాలు
దాటె
కానుకమాడలు పోయించినారు
స్తంభాన కోడెల కట్టించినారు
పాలాభిషేకానికి పళ్ళపుల తోలిరి
మూడు లక్షల వరహాలు ముడుపుకు
చెల్లించిరి
మూడు వేల ఆవుల దేవళానికి దోలిరి
మండర మండపమున మున్నూరు
దివ్వెలు ఎత్తించినారు
ఎనక మండపమున ఏనూరు దివ్వెలు
మట్టించినారు
నడిమి మండపాన నన్నూరు దివ్వెలు
ఏప్రొద్దు శివరాత్రి జాగారము
ఏడ్కతో సేవించి
నందుల నిలిపినారు సందుసందులాను
ఆలాటి వడబడికెలు అలనాటి
మొక్కుబళ్ళు అటుతీర్చినారు
తీర్థప్రసాదాలు అందిరి వల్లవుల
అయితమరాజు

సిరకుందుల పల్లికొండ, పుత్తఱరాజు ఆ రాత్రి శత్రుని దేవళాన
భోజనాలు జేసిరి పొందుగా నపుడు నిద్రించిరారు

## కరియావులరాజు తమవారిని వెదకికొనుచు బయలుదేరుట

తర్జన తెల్లవారి బాలసూర్యుడు ఆడవారు వున్నారు అర్థమున్నాడి
వుదయించేవరకు నిండిన సంపదలు సన్నజంబుల
సన్నజంబుల వీరబయళ్లకు తరలి వీరబయట వున్నావి
వచ్చేటివరకు పదిలాన కాచుకుండు నా చిన్నమరిదిః
సన్నజంబుల వీరబయట చుట్టు పగవారు నడమ వోరుగల్లు
కరియావులరాజుకు వోరుగంటి సరసన మన
ఇచ్చిన మితము అటు తప్పిపోయె వలసలున్నావి
తిమురుచు లేచెను ధీరత సింహంబురీతి వరసి వక రాజు వాదుకు వచ్చును
బుద్ధిగల నా మరిదిఃపుల్లావుల కదిసి వక రాజు కలహానికి వచ్చును
కేశవయ్యఃపెనగి వక రాజు పెనుపోరుకు
వోరుగంటు ఏమి కాగాక పనులు వచ్చును
ఆయనో యెరుగ నన్ను కాదని వుండు నా చిన్నమరదిః
ఏమి దుర్మార్గములు నడిచెనో యెరుగ అని పుల్లావుల కేశవయ్యకు
ఏమి కలహాలు పుట్టెనో తెలియలేదు సన్నజంబుల వీరబయలు ఖిల్లడ'జేసె
వారలు పోయి వోరుగంటు పట్టుబడ్డారు సెంబుతో[2] ప్రతకణబు శాత[3]
వారల శిక్షకొచ్చేను వో చిన్నమరదిః ధూపంబు
పాంతీలు వున్నావి పటువు లున్నావి పిల్లబంటును పిలచి భీకర తన తేజీని
తవదాత్య వసువులు దండిభాగ్యం తేతెమ్మని విన్నవించె

---

వున్నాడి 1. ఇర్లడ, 2. చెంబు, 3. చేత

పదహారుమంది బోడికెలు పరువున వచ్చి
పట్టుతాళ్లతో అశ్వాన్ని లెస్స బంధించుకోని
మోకాళ్ళతో అశ్వాన్ని నడిపించుకోని
కరియావులరాజు సముఖానికి అశ్వాన్ని దెచ్చిరి
కుడిచెయ్యి లోగాను వలంపూరి తిరిగి
వారు పోసి అశ్వానికి వందనము జేసి
అంకెములో పాదమేసి అశ్వాన్ని యెక్కెను
ధమ్మున కరియావులరాజు డాల్‌గడ యెత్తించినాడు
ఛెళ్లున కరియావులరాజు పెట్లు ముట్టించినాడు
వట్టిమందు బోసి పెట్లు కాల్పించె
గుబుల్ గుబుల్ మని మందు పొగ గుప్పించగాను
మందుపొగలో అశ్వాన్ని మరియు దుమికించె
దుమికించె అశ్వాన్ని దుమ్ములు యెగర
దుముకు జజొకు అశ్వాన్ని దుమికించు కొంటు
మచ్చరమున తేజీని మసిలించుకొంటు
ఘోడదుప్పి పిల్లవలె పొదిలించుకుంటు
మచ్చల మేకపోతువలె మసిలించు కుంటు
ఆడ ఆడకు తేజీని ఆడించుకొనుచు
కచ్చకు కాలుదువ్వుతు వస్తువున్నాడు కరియావులరాజు
ఏ పాలిగాడు కండ్లబడిన ఏ పాలికాపు కండ్లబడిన
ఏ పసలవాడు కండ్లబడిన కొట్టి పేనబోరు పెట్టవలెననుచు
అని కరియావులరాజు కదిలి రాగాను
పాలిగాడు కండ్ల పడలేదు, పసలగాడు కండ్ల పడలేదు
పాలికాపు కండ్ల పడలేదు
సీమకు దొడ్డవాడు సింగమ భేతాళుండు
సింగమభేతాళుండు వేయించిన చిన్న పువ్వుతోట
రాజు వచ్చేటి రాదారికి అడ్డముగా వుండెను
తోటకాడ ఏ విధాన వున్నదంచేను
గురువు బేతాళుడు తోటకు యేతాలు యెత్తివారు
గురువు బేతాళుడుకి పువులు కోసేటి వాడు

గురువు బేతాళునికి పువులు చెండ్లు కట్టేటివారు
ఆ పూల తోట జొచ్చి రాజు చళ్ళున సవ్వె
కలిగెరా కయ్యము పెనిగెరా పోరు
పెనిగెరా పెనుపోరు యీ పూపల తోటలోను
అని కంచెవార అశ్వాన్ని గ్రక్కున నిలిపినాడు.

## శంభుని సేవకు పువ్వుల నిమ్మని కరియావులరాజు బేతాళుని తోటకాపరుల సడుగుట

వోరి తోటబోడికెలారా! వోరన్నలార!
నా కన్న చిన్నలారా! నా తమ్ములార!
నాకన్న పెద్దలార! నా యన్నలార!
పువ్వలకు నేను మహ యేడుకకాణ్ణి వోరన్నలార!
అదిగాక శంభుని తిరుణాల సేవించపోతాను
శంభునికి వక చెండు నాకు వక చెండు
నాకు వక చెండు, నా అశ్వానికి వక చెండు
పూవుల చెండు కట్టి యిమ్మనెను
అని యిట్లు కరియావులరాజు ఆడినసంధులకు
ఆదిపడి బోడికెలు ఆకాశమందిరి
మిట్టిపడి బోడికెలు మిన్ను అందుకొనిరి
ఎవడోకాని వంటిగుర్రపు రవుతు వక్కడెవడయా వచ్చి
పువ్వుల తోటకాడ మహ కేరుచున్నాడు
మాటకుమాటకు రారా పోరా అనే వాక్యమే కాని
ఇతరమైన మాటలు లేవు ఆ రాజుకు
బేతాళుడు తోట వెళ్ళింది మొదలు
మనము కావిలి కాసింది మొదలు
మన తండ్రి బేతాళుని పరాక్రము చూచి

మనముల రారా పోరా అని పిలసించి
లేదు
అని యిట్లు కొందరు బోడికెలు
కంటసము లాడిరి
అందులో కొందరు బోడికలు
యిట్లగని పలికిరి
రారా పోరా అంచేను మన వాసి
తరగదు
రారా పోరా అంచేను అన్నతమ్ముని
మారు
రావోయి పోవోయి అంచేను
బావమరదుల మారు

దీనికి కొరత యేమి వోరన్నలారా!
చెప్పగ వినలేదేమో ఆ రాజుకు
చెవుల పండువుగాను
బేతాళుడు వేయించిన పూవల తోట
వైనము ఆ రాజుతో జెప్పి
బేతాళుని పరాక్రము[1] బేతాళుని
పటోతాపము[2]
ఆ రాజుతో చెప్పి, వచ్చిన దోవ
పట్టుక తర్లి పొమ్మనుడా!
దాదాసి బోడికెలు దగ్గిరికి వచ్చిరి

## బేతాళుని బోడికలు కరియావులరాజుకు పువ్వుల నియ్య నిరాకరించుట

వంటిగుర్రపు రపుతువు, వక్కడవు
రాజ!
పసిబిడ్డ బాలుడవు, బాలరాజువు నీవు
ఈ తోట పువ్వులు అడగ నీకేల?
వాదు నీకేల? వద్దు పోవయ్య!

చావు నీకేల? చాలు పోవయ్య!
వచ్చిన దోవ బట్టుక నీవు తర్లి
పోవయ్య!
తూర్పున వున్నాడు! తుమ్మి బళవి
రాజు

1. పరాక్రమము. 2. ప్రతాపము

శంభుని తిరుణాల సేవించ వచ్చును
తోట వరుసుక వచ్చును, తోట
వరుసుక పోవును
ఆ రోజు యీతోట పువులు
అడిగింది లేదు
ఇందమని యీ తోట పువులు
మేము యిచ్చింది లేదు
పడమట వున్నాడు బళ్ళాని రాజు
శంభుని తిరుణాల సేవించ వచ్చును
తోట వరుసుక వచ్చును, తోట
వరుసుక పోవును
ఆ రోజు యీతోట పువులు
అడిగింది లేదు
ఇందమని యీ తోట పువులు
మేము యిచ్చింది లేదు
వుత్తరాన వున్నాడు వురి బీమరాజు
శంభుని తిరుణాల సేవించవచ్చును.
తోట వరుసుక వచ్చును తోట
వరుసుక పోవును

ఆ రాజు యీతోట పువులు అడిగింది
లేదు
ఇందమని యీ తోట పువులు మేము
యిచ్చింది లేదు
దక్షిణాన వున్నాడు ధర్మచోడాని
శంభుని తిరుణాల సేవించ వచ్చును
తోట వరుసుక వచ్చును తోట
వరుసుక పోవును
ఆ రాజు యీతోట పువులు అడిగింది
లేదు
ఇందమని యీ తోట పువులు మేము
యిచ్చింది లేదు
బేతాలుని పరాక్రము బేతాలుని
పటోటాపము తెలిసి
వచ్చిన దోప బట్టుక వారు తర్లి
పోయినారు
పువులు చాలు నీ పుణ్యము చాలును
నీవు వచ్చిన పని చూచుక తర్లి
పొమ్మనిరి

## కరియావులరాజు బోడికలను పడగొట్టి పూలు కోయించుకొనుట

ఆ మాటలకు కరియావుల రాజు
ఆగ్రుడ్డై మండి
తెల్లని కన్నులకు తెచ్చె రక్తంబు
వెండి గాచి సెవల్లో* పోసినట్లాయె

---

*చెవులలో

గుప్పించి తూలాల గుమ్మినట్లాయె
తరమి శేషుని తోక త్రొక్కినట్లాయె
కాలు సయిగజేసి అశ్వాన్ని కంచె
దుమికించె
పదహారుమంది బోడికెల పట్టి
వక్క పెడచాత విసరె
నెత్తురు గ్రక్కుచు బోడికెలు నేలపై
వరిగిరి
కళదెలసి బోడికెలు గ్రక్కున లేచి
మరి రొంతు అస్తాల మనిమికి
నిలిచిరి
తన దగ్గిర వున్న పిల్లబోడిక చాత
నెటు నెట్లుమని మెడబట్టి నెట్టించినాడు
పోయి మీయబ్బ బేతాళునికి
చెప్పుకొమ్మనెను
అందరిని పువలతోట గమిని యెల్ల
నెట్టించినాడు
తన దగ్గిర వున్న పిల్లబోడికె చాత
కంటికి కోరిన పువులు కోయించినాడు

గుణము శాలలు మంచి గుజ్జుమాడి
కింద
రత్నకంబళి పరచి
రత్నకంబళి మీద పువులు రాసి
పోయించి
ముదమొప్ప అ రాజు మూడు
చెండ్లు తా గట్టె
తన అశ్వానికి చెండు తన
ఆయుధానికి చెండు
వోరుగంటి శంఖునికి వక చెండు
మూడు చెండ్లు గట్టి కడగ వర్జించి
చిక్క మిగిలిన పువులు పొన్నుగా
బోయించి
అశ్వాన్ని సవారి విడిచె నారాజు
వుప్పునీళ్ళ బావులు వుట్ల
త్రొక్కించినాడు
మంచినీళ్ళ బావులు త్రుగ్గ
త్రొక్కించినాడు

## బేతాళుని పువ్వులతోటను కరియూవులరాజు ధ్వంసము చేయుట

పొన్నలు, పొగడలు, పోకవృక్షాలు.
అరటి, కొమ్మపనస, అల్లనేరేడు
మోదుగ, కలజువ్వి. మొగలి' సంపంగి
నారికేళపు వృక్షాలు, దేవదారి, వారిజము
దేవకాంచనము

దానిమ్మ, గజనిమ్మ, ద్రాక్ష, రుద్రాక్ష' మందార, బూరుగ, మహిసాక్షి తరులు మారేడు, వెలగ, కణగి, చింతయు' మోము బొండు మల్లె, లన్నిట బొగ్గుల గలసెను గుజ్జుమావిళ్లు నేల కూల త్రొక్కించి మారేళ్లు నేరేళ్లు మట్టిపాలు జేసి శ్రీరామ సూల్యవనము చిందిందులాయె ఎలరేగి యేడు చాళ్లు దున్నిన దుక్కివతెను తోట నేలపాలు జేసె ఎనకటికి తొలకరించి వానలు గురిసి ఏర్లు విడిచి విగిరించి పూవులు పూసి పువులు జేతాళునికి తర్లిపోతాయని చిక్కి మిగిలిన మొక్కలు వేళ్లతో తీయించి పడమట గెడ్డపై వేయించె రాజు అశ్వాన్ని గుజ్జుమామిగికింద లాయాన కట్టించె వువ్వుల పాన్పుమీద పవళించె రాజు పదహారుమంది బోడికెలు వోరుగంటి పట్నానికి తర్లి పోయినారు బేతాళుడు సాముచేసేటి గరడి మొగసాల

గరడి మొగసాల గమిని ముందర నిలచి
అగ్గులు గురియించు బోడికెలు అడి రొకమాట
చదువేలా బేతాళుసాము నీకేలా
ఇద్దేలాబేతాళబుద్ధి నీకేలా
పంజబంటుకు నీకేల బవిరి గెడ్డంబు
కోనబంటుకు నీకేల కోరమీసంబు
రోతబంటుకు నీకేల రొమ్మున జంజంబు
పిరికి బంటుకు నీకేల లోడుపు జముజాలి
యవ్వడోకాని వంటిగుర్రపు రవుతు వక్క డే వడియ
వచ్చి నీ పూవల తోటకాడ కేరుచున్నాడు
బేతాళుని వాకమందే బెదరించినాడు
గొప్పమాటలు ఆడితే మమ్ముల కొట్ట పచ్చినాడు
అని యిట్లు బోడికెలు ఆడు మాటలకు
ఆదిరిపడి బేతాళుడు ఆకాశ మంటెను
మిట్టిపడి బేతాళుడు మిన్నందుకొనెను
కొలువులో కొందరిని కొట్టి దుమికించి
వురువున పందిళ్లు వూచి పడదోసె
జారుబండన జారి జీరుబండన నిలచి

జీరుబండన జారి జారుబండన ద్రొక్కి
తొమ్మిది మూళ్లది తోడుపు ఉముజాలి
కరువాలు వరదీసి కత్తి జళిపించె
కలిగెరా నా సురియకు నరామాంసంబు
నేడు
వాడు ఏ రూపు ఏ రేక
ఏ చక్కదనము
ఏ ప్రాయము గలవాడు ఎగిరింపు
మనిన
ఎంచంగ పెంచంగ ఏడేళ్ల బాలుడు
పక్కలు మీటితే వానికి పాలుగారీని

చెక్కిళ్లు మీటితే తేనె లొలికీని
నొసలు మీటితే బాలుడికి చిన్నప్పుడు
తాగిన వసలు గారీని
పసిబిడ్డ బాలుడు ఆ బాలరాజు
వడసి పట్టుకుంటే వక చేతిలోకి
చాలడయ్య
ఎనకటికి నీచేత ఏమి వుపద్రవం
వచ్చునో యనుచు
నీ తావుకు వచ్చి మనవి చేసినాము
అని యిట్లు బోడికెలు ఆనతీయగాను

## కరియావులరాజును పట్టి తెమ్మని బేతాళుడు బోడికల నాజ్ఞాపించుట

ఎత్తితే సరీసమానమైన వారిమీద
కత్తి యెత్తవలెను
పసివానిమీద కత్తి ఎత్తేది ధర్మంబు
గాదు
పసికాయ కొరికితే ఫలమేమి లేదు
ముదురుకాయ కొరకవలెను ముచ్చట
తీరవలెను
పండుకాయ కొరకవలెను దాని ఫలము
చూడవలెను
వానికి పంచయిదు ప్రాణాలు గలవు

నాలుగు ప్రాణాలు నా తోటకాడ
వప్పగించండి
వొంటి వూపిరితోను తలకాయ చిక్కి
వుండేటట్టుగా తాపము సేయుడా
వాడి శిరసుమీద నా పాదాలు వుంచి
శ్రీరామ మాల్యవనానికి నేను తర్లి
వచ్చేను
ఏడు సెలవులిచ్చి ఎర్రపోగులు ఇచ్చె
మూసు సెలవులిచ్చి తన వేలి ముద్దు
టుంగర మిచ్చె

తాంబూల మిచ్చి బోడికల తర్ని
పొమ్మనెను
ఆడనుండి బోడికలు అతివేగ వచ్చిరి
ఏదుల పోలిసెట్టి యింటికి ఏతెంచి
వచ్చిరి
శీకాయ వుంగరము లక్కడ
కుదవుంచినారు
తాంబూలమందిరి తగ వేడ్కతోను
ఆడకాడకు బోడికలకు మరో
ఆలోచన పుట్టెను
రాగాను రాగాను బోడికలకు మాటలె
మెండాయె
అందులో కొందరు బోడికలు
ఆడిరొకమాట
ఇనరోయి తమ్ములార! నా
యన్నలార!
బేతాళుని తోట వేసిందిమొదలు మనము
కాసిందిమొదలు
ఎన్నడు గజనిమ్మ వృక్షము పూత
పుయ్యలేదు
కాయ కాయలేదు పండు పండలేదు
పండు పండలేదు మన ఫలానికి
రాలేదు
నేటికి పూతపూసి, కాయ కాసి,పండు
పండింది

ఆ పండును వకరిని కాదని వకరు
చుచ్చలించకుండ
వకరిని కాదని వకరు దొంగిలించరాదు
వకరిని కాదని వకరు అటవరించరాదు
వకరిని కాదని వకరు ఆరగించకుండ
బ్రాహ్మడి పాదములు ముట్టి బలిపీట
గొట్టిరి
బాస ప్రమాణాలు చేసుకున్నాను
వాని శిరస్సునకున్న కిరీటము
మారి స్తిమయిన
వోరుగంటి ప్రతాపరుద్రుని తూర్పు
దోవన పంపించి
వోరుగంటి పట్నము దొరతనము
శాయగలము మనము
ఆ రాజు బుజమున వున్న భుజకీర్తులు
మారి స్తిమైన
పన్నెండువేల సిబ్బంది మనములు
పట్టి కొలిచేరు
ఆ రాజు ఎండుత్ర[1] పై డుత్ర[2]జంజాలు
మారి స్తిమైన
ఇరువయినాలుగు వేల శివ్వింటిలవారు
మనముల పట్టి కొలిచేరు
ఆ రాజు అయిదువేళ్ల వుంగరములు
అస్తకడియాలు మారి స్తిమైన

1. వెండి ఉత్తర. 2. పైడి ఉత్తర.

అరవై వేల గై జీతము అండబాయక
యందురు
ఆ రాజు చిటికినేల వున్న శీకాయ
వుంగరము మారి స్తిమైన
ఆలుబిడ్డలు గలవారికి అరవై అయిదు
వేలకు గ్రాసానకు చాల వున్నది
అని యిట్లు బోడికలు పూవుల తోట
కాడికి వచ్చిరి
పువ్వలతోలు బోడికలు కన్నుల జూచిరి
ఆల్లకల్లోలమై పూవలతోట అసి
కృంగింది
తరాలనాటి పూవలతోట ధరణి
పాలాయె
పెద్దలనాటి పూవలతోట పెనురవ
ధూళి యెగిరె
చిన్నలనాటి మాల్యవనము
చిందిందులాయె
పడమటగాలికి పూవల తోట రవధూళి
యెగురుతున్నది
కన్నులార చూచిరి పదహారుమంది
బోడికలు
ఎదానవున్న నల్లగుండెలు బోడికలకు
ఏడుదబ్బలై పగిలి
రాజు పవళించి వుండేటి గుజ్జుమామిడి
కాడికి తగ దర్లి వచ్చిరి
త్రుళ్లిపడి మేలుకొని రాజు తునియుడై
లేచి
చానాసేపు నిద్రబోతిమే యనుచు
అల్లంత ప్రొద్దున ఆరిజాము వేళ
కొండంత ప్రొద్దున గోత్రాది వేళ
మాయన్న సముఖానకు పోవలెననుచు

## బోడికలు కరియావులరాజుతో కయ్యమునకు సిద్ధమగుట

అంకెములో పాదమేసి అశ్వాన్ని
ఎక్కబోగాను
కళ్లెములో చెయివేసి బోడికలు
కదలకుండ బట్టిరి
"వచ్చినందుకు పోయినందుకు గురుతు
వుండవలెను"
అని యిట్లు బోడికలు ఆడుమాటలకు

"ఏమి గురుతు వుండవలెనోయి
వోరన్న బోడికలారా!"
"ఈడైన పందెము మాకు ఈడు
కట్టవలెను,
జోడైన పందెము మాకు జోడు
కట్టవలెను"
"ఏమి పందెము వొప్పమంటారోయి
వోరన్న బోడికలారా!"
అనిన మాటలకు బోడికలు
ఆప్పుడిట్లనిరి
"పిడుగుద్దులాటకు వచ్చేవా వో
బాలరాజా!
వంటరి జగడానికి వచ్చేవా వో
బాలరాజా!
దొమ్మిపోట్లుకు వచ్చేవా
కరియావులరాజా!
కత్తిసాధనకు వచ్చేవా
కరియావులరాజా!
గరిడి పరువడికి వచ్చేవా వో
బాలరాజా!
పిల్లపట్లుకు వచ్చేవా వో బాలరాజా!"
అని యిట్లు బోడికలు ఆడు మాటలకు
ఆ మాటలకు కరియావులరాజు
ఆప్పుడిట్లనియె.
"పిడుగుద్దులాట అనేది నేను చూడనే
లేదు
వంటరి జగడ మనేది మా వంశాన
లేదు
దొమ్మిపోట్లు అనేది ఆ దోవ నాకు
తెలియదు
కత్తిసాధన అనేది నాకు కలలోన
లేదు
గరిడి పరువడి అనేది ఆగాయకము
నాకు తెలియదు
పిల్లపట్లు అని వకటి చెప్పితిరి మీరు
మీరు చెప్పిన పంద్యములు నాకు
వక్కటి తెలియలేదు
పిల్లపట్లు అనేది కొంచెము తెలిసి
తెలియక వున్నాది
అది యెట్లాగు అంటేసు,మేము
కొలాన గొల్లవారము
శీతకాలము ఆరునెలలు మా మందలు
కొండలు కులగిరి పర్వాతాల యందు
వుండును
ఎండకాలము ఆరునెలలు మా మందలు
వూరిదాపున వుండును
ఇంటికాడ నుండి మందకాడికి
పోదును
వంగి జవురుకుంటె అయిదారు పిల్లలు
చిక్కును
మా మందకాడనుంచి మా యింటి
కాడికిన్ని

మా యింటికాడనుంచి మందకాడికిన్ని
వక సంకన ఆయిదుపిల్లలు వక
సంకన అయిదుపిల్లలు
రోషాన బట్టుమను రొమ్ము నారుపిల్లల
పదహారు పిల్లల పట్టి మోసుంటిగాని
ఇతరమైన పిల్లపట్టులు నే నెరగ" ననెను
'గొల్లడు గొల్లడు' అని బోడికలు
గల్లున నవ్విరి
సప్పట్లు గొట్టిరంత జాతకము లాడిరి
"వూరులో మాను మనకు వుండు
చందమాయె
అణకములో పోక ఆయె నీ రాజు
చిక్కములో పిట్టవలెను చిక్కును
గొల్లరాజు
చిక్కును గొల్లరాజు మన చేతులో
దక్కి భూషణాలు
వంటింట్లో కుందేలు వుండు
చందంబాయె
ఎమ్మెలకు బెట్టినాడు ఇన్ని
భూషణములు
కలిగి వుండంగ బెట్టినాడు ఇతడు
గంపెడు సొమ్ములు
తల్లిదండ్రికి యీడు వక్కడే
వసిగొయ్య
మందకాడ బెట్టినారో యే బందికాడ
బెట్టినారో
అంత రొక్కం ఖర్చుచేసి ఈ అశ్వాన్ని
కొన్నాడు
తల్లి దండ్రి మాటలినక భూమ్మీద
తర్లి వచ్చినాడు
పూవల తోటకాడ మన చేతులో
సచ్చుటకొరకు
బ్రహ్మ వ్రాసెనేమో
యీ బాలరాజుకు"
అని యిట్లు బోడికలు ఆలోచన చేసిరి
"ఆ పిల్లపట్టు పట్టు తావుమాకు సెలవు
ఇస్తావు" అనిరి
"చిన్నప్పుడు పట్టిన పట్టు నాకు తెలిసి
తెలియక వున్నాది
'తిరుగార మకరపట్టు 'పట్టు"మనె
రాజు
కాలుసయిగ కనుసయిగ జేసుకున్నారు
పట్టిన పట్టుతోనే యీ రాజు ప్రాణము
గడచి పోవలెను
ఈ రాజు వల్లనున్న సొమ్ములు మనకు
దక్కాలు కావలెను
అని 'తిరుగార మకరపట్టు' అనే
పిల్ల పట్టు పట్టిరి గొల్లరాజును
హరి అనలేదు, శివా అనలేదు
నారాయణ అనలేదు నరసింహా
అనలేదు
అమ్మా అనలేదు అబ్బా అనలేదు

తనపాలి కాగొర్ల తెలుగురాయుణ్ణి
మతిని దలచినాడు
వులి దాకిన గూటము వలెను వూగ
కుండాను
మలచి వేసిన రాయివలె మాట్లాడ
కుండ
కదలక మెదలక కాళ్లాడకుండ
వూరికే వుండెను ఆ బాలరాజు
వారు పట్టిన వక మకరపట్టు బిగువుకు
వారి వారి శరీర రోమాలగుండా
చిల్లుచిల్లున రక్తము చిమ్మించి పారె
వారి వారి చేతులు బిగువులు బిట్టినావి
వారి వారి పట్లు వారు సళ్లు బడచినారు
నరుడు గాడురా యీడు
నరపెరుమాళ్లు ఏమో
నరుడు గాడు యీడు
నరసింహమూర్తి
గొల్లడు గాడు యీడు
గోపాలకృష్ణుడేమో
గొల్ల గాడురా యీడు
గోయిందమూర్తి
ఈ రాజుచాతవక బాస
ప్రామాణికము
తీసుకోక యితని జోలికి పోరాదు
అనుచు
ఎదుడేగి ఏడు అడుగులు ఏతెంచి
వచ్చి
మరి రొండు అస్తాల మనివంకి నిలచి
బోడికలు ఆడి రొకమాట
"వినుమీ వో బాలరాజ! విక్రమశాలి!
మీకు ప్రాణానికి వస్తేను మీరు ఏమన
వలెను?
మాకు ప్రాణానికి వస్తేను మేము
ఏమనవలెను?"
అని యిట్లు బోడికలు ఆడు మాటలకు
"నాకు ప్రాణముమీదికి వస్తేను
మ్రేవుమ్రేవు అందును
నాపట్లు సల్లరోయి నాయన్నలార!
మీకు ప్రాణానికి వస్తేను మ్రేవుమ్రేవు
అనుడి
మీపట్లు సల్లువిడిచేను నిజముతా నేను"
అని తలమీద సెయ్యి వుంచె
ఆ బాలరాజు
సత్యంబు జేసెను ఇక తప్పడు రాజు
అని తిరుగార మకరపట్టు పట్టిరి
రాజును
ఎడమ అస్తము ఎడమ పాదము
ఎలిగడ వుంచినాడు
కుడి అస్తము కుడి పాదము లోగడ
వుంచినాడు

అస్తకాండ్యాల చెల్లిన వారి అయ్యల
దలచినాడు
మేడేన వరిగిన మేనమామల
దలచినాడు

బొల్లావు బసవన్నను బోరున దలచె
తనపాల కాగొర్ల తెలుగురాయుణ్ణి
భజన జేసినాడు

## కరియావులరాజు బేతాళుని బోడికలను చంపుట

కుడి సంకన అయిదుగుర్ని కుదరంగ
బట్టి
ఎడమ సంకన అయిదుగుర్ని
ఏడ్కతో జేర్చి
రోషాన జేర్చెను రొమ్ము నారుగుర్ని
తల్లిదండ్రి చేసిన ధర్మంబు వలన
ఆలుబిడ్డలు చేసిన అదృష్టంబు వలన
సందు సంకగుండ వక బోడికను
జారవిడచినాడు

పదియేను మందిని పట్టుబట్టేటివరకు
వారి యెముకలు విరిగెను, గుండెలు
పగిలెను
మ్రేవు మ్రేవు అనే కూత మరి
వెళ్లకుండ
ములక్కాయలు వలె గుడ్లు
వెళ్లనొక్కినాడు
పెరుగు బుడ్లువలె శిరసులు పగల
వ తినాడు

జల్లున బోడికల ధరణిపై విడిచె
పడమట తలవాలుగ బోడికల
పండబెట్టినాడు
వుంచి జోలలు పాడి వొచ్చి
జోగొట్టగాను
ఈ పూవలతోట ఏసింది మొదలు
మీరు కావిలి కాసింది మొదలు
మీరు కంటార నిద్ర ఎరుగరు మా
యన్నలార!
కరియావులరాజును చంపేటి వరకు
కంటికి నిద్ర మీకు పట్టక పోయెనా?
కరియావుల రాజును చంపితిరి మీరు
ఇకనైన కన్నులార నిద్రించండోయి
వో రన్న బోడికలార
అని వూచి జోలలు పాడి,వూచి
జోకొట్టగాను
పదియేను మందిని పూవల తోటలో
బోడికల గోరీలు పెట్టించినాడు

సందు సంకగుండ చక బోడికను
జారవిడిచినాడు
ముందర వున్న మెడపూస ఎనక్కు
తిప్పినాడు
మీ యబ్బ బేతాళునితో
జెప్పుకొమ్మనెను
స్నానమాడు జలధికోకి తాను
పోయినాడు
స్నానమాడి రాజు చెంగావి ధోవతులు
కట్టి
అంకెములో పాదమేసి అశ్వాన్ని
ఎక్కెను
కాలు సయిగజేసి అశ్వాన్ని కంచె
దుమికించె
వాగెతాళ్లు జవురించి వోరుగంటి బాటలు
చూపెను అశ్వానికి
వోరుగంటివారు పానుగంటివారు
గవిలి కొండవారు గవిచెర్లవారు
వైయాలు తోలేటి వైయాలు
వీరబయటికి
వీరబయటికి విడిచెను అశ్వాన్ని
మింటికి రవధూళి జంటగా గమ్మె
ముత్యాల అంగళ్లమీద ముంచె
రవధూళి
వజ్రాల అంగళ్లమీద వాలె రవధూళి
పగడాల అంగళ్లమీద పట్టె రవధూళి
రత్నాల అంగళ్లమీద వాలె రవధూళి
చేదెల జల్లిపాపట్లమీద చేరె రవధూళి
కాంతల కొప్పులమీన కమ్మె రవధూళి
వోరుగంటి సోమగుండ్లగుంట మొచ్చె
రవధూళి
బేతాళుడు సాము జేసేది కత్తుల
గెరిడికి కమ్మె రవధూళి
రవధూళి కాని రాజును కానరాలేదు
మహంధూళి కాని మన్మథుని
కానరాలేదు
వోరుగల్లు ఏలేటి పట్టాభిరుద్రుడు
వాన గాలి లేని వట్టి రవధూళి కప్పిన
కారణమేమో
వాయువేగమున బోడికను కోటబురుజు
ఎక్కి చూడమన్నాడు
"వాన గాలి లేదు శట్టి రవధూళికాని
రవధూళికాని రాజును కానరాలేదు
మహంధూళికాని మన్మథుని
కానరాలేదు"
అని యిట్లు బోడిక అతివేగ జెప్పెను
ఆడనుండి కరియాపులరాజు అతి
వేడ్క-తోను
శూరుల గమినికాడికి అశ్వాన్ని
సూత్రానపట్టి విడిచినాడు
చుక్కవలె విడిచెను చక్కని అశ్వాన్ని

## బేతాళుని బిరుదులవద్ద కరియావులరాజు అశ్వము ఆగిపోవుట

నీచుడ కట్టిన బిరుదులు అశ్వముమీద
నీడలు పారెను
పంబ కాళ్లతో అశ్వము పాతుకొని
నిలచె
కాలు సయిగ జేసె కరియావులరాజు
ఎనక లగువే కాని అశ్వానికి ముందర
లగువు లేదు
కమిచి సయిగ జేసె కరియావులరాజు
ఎనక లగువే కాని అశ్వానికి ముందర
లగువు లేదు
కాలు సయిగ జేస్తే అశ్వం కంచి వీడు
పట్నాలు
కంచి వీడు పట్నాలు కాల్చి ధ్వంసము
చేసి వచ్చును
వాగెతాళ్లు సళ్లు విడిస్తేను అశ్వం
వారధులు దాటును
అలనాడు వోరుగంటికి వచ్చేటినాడు
పారు లేదు
వోరుగల్లు పసలవాడు బంటు అని
చెప్పెను బావ పల్లికొండ
బావమాటలు ఈ తేజికి బాకులై
నాటెనేమోను

చేకట్టు వాకట్టు కలవారు వోరుగంటి
వారు అని చెప్పిరి
కీలుకీలు అశ్వాన్ని బంధించిరేమో
పగవాడు భూమిలో నన్ను పాతుశాయ
దలచాడు
అని కరియావులరాజుకు కోపంబువచ్చె
తెల్లని కన్నులకు తెచ్చె రక్తంబు
వెండి గాచి చెవుల్లో పోసినట్లాయె
ఇంతట అశ్వాన్ని వుంచనే తగదు
ఏటూరు తునియలుగా అశ్వాన్ని
తెగటార్తుననుచు
తనకు పట్టి వుండే భూచక్రగొడుగులు
కడకు వర్జించి అశ్వాన్ని ఖండించ
బోగాను
సన్నపు పైరగాలి ఆకాశపీఠిన రివ్వున
దోలెను
గంటలు మువ్వలు అందెలు ఘణఘణ
వాగెను
నాలుగు దిక్కులు చూచి రాజు నటు
మిక్రు చూచె
నీచుడు గట్టిన బిరుదుల నీడలుచూచెను
అశ్వాన్ని కడబడ దుమికె నా రాజు

చెక్కిళ్లు తా నొక్కి చేరి ముద్దాడె
కంఠంబు తా గొట్టి కడు మెచ్చుకొనెను
నాకు తెలియని ఏకాంతము నీకు
తెలిసెనే జక్కిదేవతా :
నాకు తెలియని మనోభావము నీకు
తెలిసెనే జక్కిదేవతా:
నాకు తెలియని ఆలోచన నీకు
తెలిసెనే జక్కిదేవతా:
శిరమున సింహకిరీటము గల రాజును
నేను
పగవాడి బిరుదుకింద దూరి పోతూ
వుంటిని
అని తనదగ్గర వున్న పిల్లబంటును
పిలిచి
అనుమంతుని జీవళాన అశ్వాన్ని
కట్టివేయించె రాజు
వోరుగంటివారు పానుగంటివారు
పగడసాలాడేటి పగడసాల సావిళ్లకు
వచ్చెను
వారితో పందెము వప్పె నారాజు
వొకటి రెండున పాదిని వోడనే దోతి
"వినరోయి అన్నలార: నా యన్నలార:
గమిడిని కట్టివున్న వాని పేరేమి ?
అలగాడి కాదు,పలగాడి కాదు
కొత్తగా గట్టిన మరిపేటి కోడెల
గాడి కాదు
తలుపు పలకలు గాదు,దారబంధాలు
కాదు
బోనగిరి కొయ్య కాదు బోనకావిడి కాదు
గొంకబెమరు కాదు కోళ్లదెమరు కాదు
కుక్కబెమరు కాదు నక్కబెదరు కాదు
గమిడిని కట్టివున్న వాని పేరు చెప్పమని
పలికె
దానితో పోరేలనయ్య: దానితో
పొందు నీకేలనయ్య:
దానితో మాట నీకేలనయ్య:
ఆడుమా పగడసాల ఆడుమని
పలికిరి
అదికాదు అన్నలార నామనవి వినుడ:
మాయన్న అమితమరాజు, మాబావ
పల్లికొండ
నామరది పురుషోత్తమరాజు
శంభుని తిరుణాల సేవించ
పోయినారు
వారి తావుకు నేను తర్లిపోవలెను
దానిపేరు నాకు చెప్పమని పలికె
దానిపేరు మేము చెప్ప వెరుతుమయ్య
దాని కట్టించినవాని పేరు చెప్ప
వెరుతుమయ్య
ఆ గమినికాడ వున్నారు
పదహారుమంది బోడికలు

వారి తావుకు పోయి అడుగుమని
పలికిరి
ఆడనుండి కరియావులరాజు
తగదర్లి వచ్చె
శూరుల గమినికాడ శూరుడై నిలచె
రారోయి నాకన్న చిన్నలారా!
నా తమ్ములారా!
నాకన్న పెద్దలారా! నా యన్నలార!
తాంబూలమిస్తాను తర్లిరమ్మనెను
గయ్యాళి కాడయ్యె కరియావులరాజు
వద్దికతో బోడికల దగ్గిరికి బిలిచి
దాదాసి బోడికలు దగ్గిరికి వచ్చిరి
కుస్తరించి బోడికల కూర్చుండమనెను
"తాంబూల మిచ్చెను తగవేడ్క-తోను
గమిడిన కట్టివున్న దానిపేరు
చెప్ప"మని పలికె
"దాని పేరు అటువెనుక చెప్పేము
కాని
మాపేరులు ముందర అడగక పోతివి
రాజా!"
"అయితే మరియేమాయె మీపేరులు
చెప్ప"మన్నాడు
"మా తల్లిదండ్రులు పెట్టిన
నామములు చెప్పమంటారా!
మా బేతాళుడు పెట్టిన నామములు
చెప్పుదుమా మేము"
"మీ తల్లిదండ్రి పెట్టిన నామములు
కడగ వర్ణించి
మీ సింగమబేతాళుడు పెట్టిన
నామములు చెప్ప"మన్నాడు
"దాలికాడ మొద్దు వక్క-డు,
దయ్యాల గంప వక్క-డు,
చలికికాడ చేట వక్క-డు, వల్లకాడు
వక్క-డు,
కాలికాలని కట్టికొరవి కరిమొద్దు
వక్క-డు,
రేమంతుని నెత్తిపిడుగు రేచుకుక్క-
వక్క-డు
మదురు గోడమీద బోలె వక్క-డు,
మంగలపు పెంకు వక్క-డు,
వోరుగంటి కోటచుట్టు మేటివంటి
నక్క- వకడు,
వీగుచుక్క- వకడు, పగులుచుక్క-
వకడు,
నీళ్ళలో ముల్లు వకడు, నిబ్బరపు
తునక వకడు
పందిరిమీద గుండు వకడు, పైబడ్డ
పిడుగు వకడు
కలిగింది కలిగినట్లు చెప్పేటందుకు
నాపేరు కన్యబోడికను"
అనియిట్లు బోడికలు అనిన మాటలకు

"మీ బేతాళుడు మహా దొడ్డవాడు గనక
విహితమైన పేళ్ళు వహించినాడు
గమిడిన కట్టివున్న దాని పేరేమి?"
"గానిగ కలమాను చెక్కించి గజ్జెల
కటారి చేయించినాడు
బండిబొమ్మలు చెక్కించి పతుజులు
అమర్చించినాడు
తాటికాయలకైన తరుచైన మువ్వలు
ఏనుగతలలంతేసి యేకాంద్ర మువ్వలు
నారికేళపు కాయలంతేసి
నలభైనాలుగు మువ్వలు
గంగగాలము గజ్జె అంకించె బిరుదు
సాధనకాండ్లకు మంచి సరిపెన
గొలుసు సరిపెన గొలుసులు సమిడి
బొమ్మలూను
వాదించి కటారుకు వాలు బెట్టించినాడు
పూజించి కటారుకు పువ్వులు
వేయించినాడు
తన యింటి మొగసాల కాదు తన
యింటి తరుసాల కాదు
అష్టాది వర్ణాల రాజులు వచ్చేటి
ఆదిమార్గాన
తోరణ స్తంభాన బిరుదులు తూలాడ
వేయించినాడు
కరణ కఠోరమైన బిరుదు తూలాడ
వేయించినాడు
వున్నాడు బేతాళ వుచితంబుగాను"
అని యిట్లు బోడికలు ఆడు మాటలకు

## బేతాళుని బిరుదులు తొలగించుడని కరియావులరాజు బోడికలతో చెప్పుట

"గడియసేపు ఆ బిరుదులు కడగ
వర్జించుడాఁ
నేను పోయిన తర్వాత మీరు తిరుగ
కట్టుకుందురుగాని
శిరస్సున సింహకిరీటము కలిగిన
రాజును నేను నీచుడు కట్టిన బిరుదుల కింద దూరి
పోరాదు"
అని యిట్లు కరియావులరాజు ఆడు
మాటలకు

"అబ్బబ్బా, ఏమాటన్న
చెప్పుదువుగాని ఆమాట
చెప్పవద్దు" అనిరి.
"మాతండ్రి బేతాళుడు సెబవులేక
బిరుదులు యిప్ప వెరుతుము, తిరుగ
కట్టా వెరుతు" మనిరి
"సింగమ బేతాళుడికి చిన్నతమ్ముడిని
ముచ్చుగా శూరుడికి ముద్దతమ్ముడిని
కన్నమా ధీరుడికి చిన్నతమ్ముడిని
రంపాల కేశవయ్యకు రాయతమ్ముడిని
మీ తమ్ముడు కరియాపులరాజు
వచ్చి వున్నాడు
శూరుల గమినికాడ నిలచి వున్నాడు
మీరు కట్టిన బిరుదులకింద దూరి
పోరాదని
గడియసేపు ఆ బిరుదులు కడగ
వర్జించుమన్నాడు
నేను పోయిన తర్వాత తిరుగ
మారుకట్టుకుందురుగాని
ఈ వార్త గురువు బేతాళునితో
విన్నపము సేయు"మని పలికె
బేతాళుని తావుకు బోడికల అంపించె
రాజు
ఆడకాడకు బోడికలకు మహా
ఆలోచన పుట్టెను
బేతాళుని బిరుదులు కట్టించి మొదలు
మనముల ఇక్కడ కావిలి పెట్టింది
మొదలు
అన్యము చూడలేదు వక పుణ్యము
చూడలేదు
తేరులు చూడలేదు, తిరుణాల
చూడలేదు
బేతాళుడు ఇందమని చెప్పటమేగాక
ఇక్కడ మనముల కావిళ్ళు
పెట్టింది మొదలు
మనము కన్నులార చూడలేదు
ఇపుడు ఈ రాజుకున్నూ బేతాళుడికిన్నీ
విరుద్ధాలు పొందించి గొప్ప గుడి
గోపాలు యెక్కి
వీరి యుద్ధము మనము కన్నులార
చూడవలెను"
అని బేతాళుడు సాము చేసేటి గెరిడి
గమిని మొగసాల నిలచి
"చాలించు, చాలించు బేతాళనీ
చదువులు మాను
సాములేల బేతాళ!నీ సాహసంబేల?
విద్యలేల బేతాళ!బుద్ధి నీకేల?
పంజబంటుకు నేకేల బవిరిగడ్డంబు?
కోనబంటుకు నీకేల కోరమీసంబు?
రోతబంటుకు నీకేల రొమ్మున
జంజ్యము?

పిరికిఖంటుకు నీకేల తొడుపు జముజాలి ?
ఎవ్వడోకాని వంటిగుర్రపు రవుతు వక్కడే వడియ
పసిబిడ్డ బాలుడు ఆ బాలరాజు వచ్చి
ఊరుల గమినికాడ నిలచి వున్నాడు
విడువు, కడగావించు అనే వార్తలే గాని
ఇతరమైన మాటలు లేవు ఆ రాజుకుగాని
అచేమయ్యా అంచేను మమ్ముల అదిలించినాడు
గొప్పమాట లాడితే మమ్ముల కొట్ట వచ్చినాడు"
అని యిట్లు బోడికలు అనిన మాటలకు

## బేతాళుడు కరియావులరాజును తిరిగి పొమ్మనుట

"పువ్వులతోటలో కేరిన గొల్లడు వీడు
వాడు గొల్ల మెండేమెండు గుణములు రొండు
ముర్రుపాలు తాగిన మూర్ఖపు గొల్ల
మూర్ఖన వక మాట అడె కాబోలు
పచ్చిపాలు తాగిన పౌరుషపు గొల్ల
పవురుషాన వక మాట ఆడె కాబోలు
కాంగుబాలు తాగిన కావరపు గొల్ల
కక్కసాన వక మాట ఆడె కాబోలు
మహామర్కటము భుజంగముచెత్త నాకు పర్వకాదు
ఉగ్రసింహముకోర ఊప తన వశమా?
బెబ్బులిమాసాలు పెరక తన వశమా?
కొండమీద పిడుగు పడి గోత్రించి నట్లు
చెండాడి యాదవుల పట్టేది యెరుగడేమో
తిరుణాల చాలును ఆ రాజును తిరిగి పొమ్మనుడా
వాడు తనకేలను వద్దు పొమ్మనుడా
పుణ్యము చాలును ఆ రాజును మళ్ళి పొమ్మనుడ
గట్టిగ తిరుణాల కావలెనంచేను
తీరుల గెమినిగుండ తిరిగి రమ్మనుడ
తీరులగెమినిగుండ తిరిగి రాలేకపోతె
నక్కవలె నాబిరుదుకింద నక్కి రమ్మనుడ
నక్క ఏమైన నారసములాడినా
కక్కింతు రక్తము గమినిముందరను

ఈగవలె నా బిరుదుకింద యీగి
రమ్మనుడా
ఈగ యేమైన యీరసము లాడిన
ఱలలోన చంపుదు కదలకుండాను
ఱల్లివలె నా బిరుదుకింద బాగి
రమ్మనుడీ
దోమవలె నా బిరుదుకింద దోగి
రమ్మనుడీ
లేకుంటె ఆ రాజును వచ్చిన దోవ
పట్టుక తిరిగి పొమ్మనుడా"
అని యిట్లు బేతాళుడు ఆనతియ్యగామ
ఆడనుంచి బోడికలు శూరుల గమిని
కాడికి తరలి వచ్చినారు
కరియావుల రాజు కొలువున గ్రక్కున
నిలచిరి
"వినవయ్య కరియావులరాజు మా
విన్నపము నీవు
నీవు ఎంతమాట సెలవిచ్చినావో
అంతమాట
మా తండ్రి బేతాళునితో మనవి
చేసినాము
పువ్వులతోటకాడ కేరిన గొల్లవు
నీవన్నాడు
నీవు గొల్ల, నీకు మెండేమెండు
గుణములు రెండన్నాడు
మూర్ఖపాలుతాగిన మూర్ఖపు
గొల్లవన్నాడు
మూర్ఖాన వక మాట ఆడితివన్నాడు
పచ్చిపాలు తాగిన పౌరుషమన్నాడు
పవురుషాన వక మాట అడితివన్నాడు
పొంగుపాలు తాగిన పోసరమన్నాడు
పోసరమున వకి మాట ఆడితివన్నాడు
కాంగుపాలు తాగిన కక్కసమన్నాడు
కక్కసాన వక మాట ఆడితివన్నాడు
వేండిపాలు తాగిన వేగ్రమన్నాడు
వేగ్రాన వక మాట ఆడితివన్నాడు
మహామర్కటము,భుజంగము,చెత్త,
తనకు పర్వకాదన్నాడు
వుగసింహపు కోర వూప నీవశము
కాదన్నాడు
బెబ్బులి మీసాలు పెరకి నీవశము
కాదన్నాడు
కొండమీద పిడుగుపడి గోత్రించినట్లు
చెండాడి యాదవుల పట్టేది
యెరుగవన్నాడు
తిరుణాల చాలును నిన్ను తిరిగి
పొమ్మన్నాడు
వాదు నీకేలను వద్దు పొమ్మన్నాడు
పుణ్యము చాలును నిన్ను మళ్ళి
పొమ్మన్నాడు

గట్టిగా తిరుణాల కావలెనంచేను
తీరుల గెమినిగుండా తిరిగి
రమ్మన్నాడు
తీరుల గెమిసికుండా తిరిగి రాలేకపోతే
నక్కవలె వాని బిరుదుకింద నక్కి
రమ్మన్నాడు
నక్క యేమన్నా నారసము లాడిన
కక్కింతు రక్తము గమినిముంద
రన్నాడు
ఈగవలె వాని బిరుదుకింద యీగి
రమ్మన్నాడు
ఈగ యేమన్నా యీరసము లాడిన
ఇలలోన చంపుదు కదలకుండ
నన్నాడు
ఎల్లివలె వాని బిరుదుకింద దాగి
రమ్మన్నాడు
దోమవలె వాని బిరుదుకింద దోగి
రమ్మన్నాడు
లేకుంటె నిన్ను వచ్చినదోవ పట్టుక
తిరిగి పొమ్మన్నాడు"

ఆ మాటలకు కరియాపులరాజు
అమ్ముసి సవ్వె
"వినరోయి వోరుగంటి
వీరపరివారమా
తానెంత నేనెంత, తగమ
పొమ్మనరాదా
ఇంతేసి పల్లదాలు ఆడ తనకేలా
వాడు గొల్ల మెండేమెండు గుణములు
రొండు అన్నాదా
మాకులమెరిగి తిట్టిన కోపంబు లేదు
పచ్చిపాలు తాగిన పౌరుష మున్నాదా
మా తల్లిగర్భమందు జన్మించిన
నాటనుండి
పచ్చిపాలు, కాంగుపాలు, వేడికాలు
తాగి బ్రతికినవారము
వాడితల్లి గర్భమందు జన్మించిన
నాటనుండి
జంతువుపాలు తాగి బ్రజికినాడేమో

## కరియావులరాజు బోడికలకు మహామర్కటుం చాటువ చెప్పుట

మహామర్కటం, భుజంగము చెత్త
వాడు నాకు పర్వకాదన్నాడా
మహామర్కట మంచేను కోతికి
బడును

కోతి అనగాను అనుమంతుడు గాడా
చూచి రమ్మన్న లంకాపురిపట్నము
కాల్చి మూటగట్టి
వనమెల్ల పెకలించి వనపాలకుల జంపి
అక్షయకుమారుని హతము గావించి
సీతమ్మవారికి ఆనవాలు చూపి
రామలక్ష్మణులకు వర్తమానము
చెప్పిన అనుమంతుడు గాడా?
అంతవానిని నేను కావేనురన్నా
అంతకు ప్రతిబంటు అవుదు నాపేరు
భుజంగం అంచేను పామకు బడును
ధరణెల్ల మోసెను ధర కక్కటిల్ల
విష్ణుకు పాన్పాయె, ఈశ్వరునికి
భూషణమాయె
అంతవానిని నేను కాలేనురన్నా

అంతకు ప్రతిబంటు అవుదు నాపేరు
చెత్త అంచేను పూరికి బడును
ఆ పూరి ఆ గోవు ఆరగించలేదా?
అంతట ఆ యావు పాలివ్వలేదా?
అలర దేవేంద్ర దేవతలకు అర్పితం
కాలేదా?
అంతవానిని నేను కాలేనురన్నా
అంతకు ప్రతిబంటు అవుదు నాపేరు
వుగ్రసింహము కోర వూప నావశము
కాదన్నాడా?
రాచి కొయ్యను నాచేత రంపమున్నాది
బెబ్బులి మీసాలు పెరక నా వశము
కాదన్నాడా?
కాల్చి కమిలించ నాచేత కట్టికొరివి
వున్నాది

## కరియావులరాజు బోడికలకు నక్కచాటువ చెప్పుట

వక్కవలె వాని బిరుదుకింద నక్కి
పొమ్మన్నాడా?
నక్క యేమైనా నారసములాడిన
కక్కించే మన్నాడ రక్తంబు
గమిడిముందరను?

నక్క-కు వచ్చిన వృత్తాంతము
వినరోయి నాయన్నలార
నక్క-నారాయణుడు హరిభ క్తి
శివభ క్తి ఆచారభ క్తి
కోరి బాగుగా వచ్చెను
బ్రహ్మపట్నానికి
వో హో బ్రహ్మదేవుడా!
వో స్వామినాథా!
చతురుముఖములు గల శారదాపతిని
అంసవాహనము నెక్కిన అయ్య
శరణార్థి
నా మనవి చేకొని నన్ను రక్షించు
అని యిట్లు నక్క-నారాయుడు
అటు వేడగాను
నక్క నారాయణతో బ్రహ్మ ఆడె
నొకమాట
ఏమి పనికి వ స్తివి ఎరిగింపుమనిన
వినవయ్య వో స్వామి నీకు
విన్నవించేను
హరిభ క్తి శివభక్తి ఆచారభ క్తి
గోరంత తిరుమణి మాడంత రుద్రాక్ష
యాపకాయంత లింగము కోరి వ స్తిని
విని యపుడు ఆ బ్రహ్మ యిట్లగని
పలికె
హరిహరాదులకు అలివిగాని పదవి
సురులకు ముక్కోటి దేవతలకు
సూక్ష్మమైన పదవి
సూర్య చంద్రాదులకు సూత్రమైన
పదవి
యతులకు యేకాంగులకు
యోగ్యమైన పదవి
గరుడ గంధర్వాదులకు ఘనమైన
పదవి
పొట్టపట్టా నట్రకాయలు బఱించే
నక్క-నారాయుడికి
యోగ్యత మవునే నక్క-నారాయణా
కల్లమాటలు నీవు కానకాడితివి
గోరంత తిరుమణి మాడంత
రుద్రాక్ష
యాపకాయంత లింగము
నక్క-నారాయణా నీకు అందరాని
పదవి

అలివికాదు పో పొమ్మనెను
ఆ మాటకు నక్క పొలపొల పొక్కి
పొగిలి దుఃఖాన ధోరున పలికె
మర్కటమునకు కొంత మరి
మోక్షంబు గలిగె
కబోది పశువుకు కలిగెను పదవి
ఏనుగ యెలుకలకు యేక సొగణం
బాయె
పుష్పజాతులు వేరు, పూజంత వక్కటి
జాతినీతులు వేరు, జన్మంతా వక్కటి
కుండలంతా వేరు,మృత్తికంతా వకటి
ఆవులంతా వేరు,పాలంతా వకటి
సొమ్ములంతా వేరు,సొర్ణమంతా వకటి
అని జ్ఞానమును పలికె
నక్కనారాయణుడు
ఇంత జ్ఞానము యింత వివేకము
గలిగిన నక్కనారాయణునికి
ఏ వరంబడిగిన దయసేతు యిప్పుడు
గోరంత తిరుమణి మాడంత రుద్రాక్ష
యాపకాయంత లింగము కోరిన వరము
కొంగున బంగారమిచ్చెను కొదవ
లేకుండ
దీవించి గంధము ధరియించె బ్రహ్మ
నక్కనారాయుడిక్కి చాల
సంతోషమాయె

వుక్కో వుక్కో యని వక్క పూళ
తా వేసె
వో వో బ్రహ్మదేవుడా నా పాలిటి
దైవమా!
దీవించి తిరుమణి ధరియించినావు
గుల్లలు నట్రకాయలు పొట్టపట్టా
బోంచేయ వచ్చునా సెలవు యివ్వండి
అనిన మాటలకు బ్రహ్మ ఆడె
నొకమాట
ఇంత మాత్రమునకు నీ గుణములు
తెలిసె
నీ నిలకడ తెలిసె నీ నియోగము
తెలిసె
నీ సాంఖ్యము తెలిసె నీ నీతియు
తెలిసె
హరిభక్తి శివభక్తి ఆచారభక్తి తెలిసె
గోరంత తిరుమణి మాడంత రుద్రాక్ష
యాపకాయంత లింగము యిట్ల
నీచపుజాతికి నీకేల నక్కనారాయణా!
నా వరములు నాకు యిట్ల యియ్యమని
పలుకగాను
"వో గురుస్వామీ! మీవద్ద బోధపడక
పోతే
ఇక యెవ్వరిచేత బోధ తెలియబోతుంది

అని మనవి చేస్తిగాని యిప్పు డే
మాయెనుఁ"
"నీ నిచపు మాటలు నాకు తెలుసును
నేను యిచ్చిన శివపూజలు నాకు
యి"మ్మని పల్కగాను
"నీవు ఏమి సెలవులు యిస్తువో అని
ఆ వస్తువులు మనవి చేస్తిగాని
యిపుడేమాయెనుఁ
నీ సెలవు ప్రకారం జరుపుకోగల
వాడిని"
ఆ మాటలకు బ్రహ్మ యోచన చేసి
వీని భక్తి కనవలెనని మనసులో
వుంచి
"పండ్లు ఫలాదులు కాయకసురులు
చక్కగా భోంచేసి సంతసం సిలిపి
చిరకాలజీవిగా చక్కగా వర్ధిల్లు
చక్కగా వర్ధిల్లు నక్కనారాయణాఁ"
సంతోషమునను భక్తిచేత
నక్కనారాయుడు
బ్రహ్మలోకమునుండి బయలుదేరాడు
బ్రహ్మ వరము తీసె పండ్లుఫలాదులు
కాయకసురులు కందమూల
ఫలాదులు
తన కర్మవశమున యెక్కడా యేమీ
దొరకవాయె
కొండలు కులగిరి పర్వతములు తిరిగి
మలలు మాల్యవంతములు తిరిగి
నల్లమల ఎర్రమల పచ్చమల
తిరిగి తిరిగి
అలసి సొలసిపోయె నక్కనారాయణ
"వుండి వుండి నాప్రాణానికి యెసరు
పెట్టుకొంటిని
హరిభక్తి కోరినందుకు ఆహారం
లేకనేపోయె
శివభక్తి కోరినందుకు శివుడు
చింత కలగజేసె
ఆచారము కోరినందుకు అనాచారం
కలిగెను"
అని మనసున తలపోసి మరి
దుఃఖమునను
పక్క పూపిరితోను నక్కన
మానికింద పడెను
అంతట ఆ బ్రహ్మ మాయవేషమున
చచ్చిపోయిన గంగగోవు రూపమున
పడి వుండెనంత
అకలిచేత నక్కనారాయుడు
అసురుసురు అనుచు
సొక్కుతు సోలుతు లేచి
నక్కనారాయణ
తూర్పు దక్షిణం వుత్తరం చూచె
ఏమీ కానరాదాయె నక్కనారాయుడికి

పడమటి దిక్కు-చూచె పడివున్నాది ఆవు
నక్క-నారాయుడు చాల సంతోషపడెను
దేవపూజ చూసి దేవుడు మెచ్చె
శివపూజ చూసి శివుడు మెచ్చె
హరిపూజ చూసి హరిహరుడు మెచ్చినాడు
ఆచారము చూసి అమరులు మెచ్చినారు
అంచున మనకు ఆహారం కలిగె
అని నక్క-నారాయుడు ఆవుదగ్గిరికి వచ్చె
వాలుగు ప్రక్కలు చూచి తోక మూచూచె
చాల సంతోషపడెను నక్క-నారాయుడు
గోరంతతిరుమణి గరుకులరాతికి రుద్దెను
మాడంత రుద్రాక్ష వృక్షమునకు గట్టి
యాపకాయంత లింగందీసి నీళ్ళలో వేసె
చచ్చిపోయిన ఆవు తలగడల నిలచి ఆడె నొకమాట
"సొర్గలోకము చేరిన ఆవుగనకై తే వకచెవు తాటిస్తుంది
సొర్గలోకము చేరని ఆవుగనకై తే రెండుచెవు లాడిస్తుంది."
నక్కజి త్తున పలికె నా చూవుతోను
మాయకు లోబడి ఆవు వకచెవి తాటించెను
తాటించినప్పుడు అల్ల పుట్టుదుమికి ఆడె నొకమాట
"నాడు తెలియక మోసపోయి వుంటి
నేడు తెలిసి మోసపోతు వుంటి"
అని నక్క-నారాయణ గొప్పగొప్ప అడవుల దోవలు బట్టెను.
అప్పుడు బ్రహ్మ ఆవురూపము విడచి తనరూపు గై కొని
నీచపు జాతి సాంగత్యము నీరుగట్టిన మూట
పామరుల మాటలుఫలము బూరుగ జూచి బ్రమసినట్లు
గుణహీనుల పొందు గొడ్డుగోవుల పాలు కోరినట్లు
గోరంత తిరుమణి మాడంత రుద్రాక్ష యాపకాయంత లింగము
యిట్ల యిమ్మనె బ్రహ్మ

ఆ వాక్యములకు నక్క మలల
మాల్యవంతములను
లగువులు యేస్తూ ముందర పోతూ
పున్నాది
చీమలు దూరని చిట్టడవి దాటెను
కాకులు దూరని కారడవి దాటెను
ఏమీ దూరని యెంపక్కు దాటెను
చందన, ఖర్జూర, జంబు, జంబీర
మందార, బూరుగ, మహిసాక్షి తరులు
మద్ది, పాలయు, గొట్టి, మారేడు,
వెలగ
వద్ది, పాపట, జమ్మి, చిలింత,
పూదగ,
వుండ్ర, చండ్ర, కొండగోగు,
వాకలియు,
రోరింద, పుష్టియు, పేరుబెత్తము
వుండే
అరణ్యములో నక్క పోతూ
వుండగాను
కొరిందములు తగిలి కొనగుడ్డు
చొనకారి పోయె
గిర్రున తిరిగి నక్క గుడ్డికన్ను
మూసుకొని
మంచికన్ను చూపున
మందలించసాగెను
"ఏవూరు నీవూరు యింత దూరంబు
కాలముకాక,పిట్ట మనిషి రానిచోట
ఏమి తప్పు చేస్తివి
యెరిగింపవయ్యా?"
అందుకు బ్రహ్మ అక్కున నవ్వి
"నాలుగుకాళ్ళ జీవాలలోకి నక్క
మహా టక్కరి
రెండుకాళ్ళ జీవాలలోకి కాకి మహా
కల్లరి
దీనితో పోరు పౌరుషము మనకేల?"
ననుచు
మనసును పుంచెను ఆ బ్రహ్మదేవుడు
అంతట నక్కనాగాయుడు
గోడుగోడున పొగిలె దుఃఖాన
నక్కదుఃఖము చూచి బ్రహ్మ
నంపమున పలికె
"దుఃఖము నీకేల మహదాయ మేల?
గోరంత తిరుమణి, కొడంత రుద్రాక్ష,
యాపకాయంత లింగము యిస్తే
మేము పోతాము"
అందుకు నక్కనాగాయుడు బోరున
పలికె
"తరాతరము మా తాతతండ్రుల
తరము
వక్కకంటి చూపేగాని రెండుకన్నుల
చూపు లేదు

నా తరము మరియును ఏడు
దినములనుండి
నా నయనము చెడి ఈ పొదలోను
వున్నాను
గోరంత తిరుమణి మాడంత రుద్రాక్ష
యాపకాయంత లింగము నాకేమిదిగ
అని గుడ్డికన్ను మూసుకొని
మంచికన్ను చూపె
కుడికంటి వుతకము కుంభద్వారములై
పారె
ఎడమకంటి వుతకము ఏరులై పారె
వో వో యని నక్కనారాయుడు
అడలంగ జూచి
"గుడ్డినక్కను నేను గుర్తెరగనయ్యా
మంచినక్కకు యిస్తి మాడంత
రుద్రాక్ష"
అని బ్రహ్మ అదృశ్యమాయె
బ్రహ్మలోకమునకు
అంతట పరమట దేశాన శాంబము
వచ్చెను
వాన పరుషములు లేక చెరువులు
గుంటలు
కాల్వలు పైరులు పంటలు నీళ్ళు లేక
శాంబము దొణికె
నక్కనారాయుడికి భోజనము
లేకపోయె
తూర్పురాజ్యమున నెలకు మూడు
వర్షాలు కురిసి
చెరువులు నిండి గుంటలు నిండి
కాల్వలు పారి
చెరువులకిందను మాగాణములు పండి
సుష్టుగా నుండెను తూర్పురాజ్యంబు
తల్లిదండ్రుల విడచి దాయాదుల
విడచి
అన్నదమ్ముల విడచి ఆత్మబంధువుల
విడచి
పెండ్లాము బిడ్డల విడచి తాను వుండే
స్థళగృహములు విడచి
వాన కురిసిన దేశానకు వచ్చెను
నక్కనారాయణ
పదికాళ్ళ జీవాలు పాతాళ మృగములు
పట్టి భక్షించి కందమూల ఫలాదులు
తిని
పొట్టపట్ట యేరుక తిని చెరువునీళ్లు
తాగి
ఆకలి దాహము తీరి అలసట మాని
సరిగొట్టిన నారకట్టవలె నక్క తా
బలిసె
కరువు శాంబము తీరెను
నక్కనారాయుడికి
చల్లని శ్రీపొన్న వ్యక్షాలకింద
నిద్రపోతుండెను

నక్క-నారాయణ అన్నలు తమ్ములు ఆలుబిడ్డలు
కలలో మనసుకు పొడగట్టిరి
కలవరించెను తమవారిని కలియబోదామని
కదిలెను నక్క-నారాయణ తమ దేశమునకు
మలలు మాల్యవంతములు మరివేగ దాటిరాగాను
మలలో వున్నాది మగసింహ మొకటి
వీడుదినముల నుండి ఆహారము లేక
వీమీ దొరకక ఎతుకుత వస్తూవున్నాది
నక్క-నారాయణ ఎదురాయె నట్టడివిలోన
సింహాన్ని చూచి నక్క-నారాయణ
నెత్తిన తాటికాయ పడిన చందాన
కాళ్ళాడక నక్క- గడగడ వణికి
తన పాలిటి శ్రీహరిని దలంచి
ఆవుధైర్యమున బలికె ఆ సింహముతోను
"దండమో సింహాలబావ: దండ"మని పలికె
శిరస్సు సాష్టాంగముగా పొర్లి దండములు పెట్టి
"వుండి వుండి నా పాదాలు వులమంట లెత్తె
చూచి చూచి నా నయనము చెడెను" అని
కోరిందములు తగిలిన గుడ్డికన్ను చూపెను
నక్కను చూచి సింహము నాలుకలు గోయుచు
పోకుండ నక్కను పొట్టలో ఏసుకొందు ననుచు
వుండెను సింహంబు వుదరంబుతోను
సింహాన్ని బొంకించి తమచారిని చేరుదుననుచు
ఆలోచన చేసి నక్క-నారాయణ అప్పుడిట్లనియె :
"నన్ను భక్షించిన నీ ఆకలి తీరదు బావరో వినుమ :
నాకన్న దొడ్డది నీకన్న దొడ్డది
నీలగిరి మృగము పాడుబావిలోను నిద్రబోవుచున్నాది
దాని తలకాయ నాకివ్వండి గుండెలు మాంసము గురుతుగా మీకు
పోదాము రావయ్య వో స్వామినాథ :
ఆశ పుట్టి సింహము అప్పుడిట్లనియె:
"నమ్ముదున నీమాట నక్క-నారాయణ"
చిక్కెను సింహము మన చేతిలోన దక్కెను కండలని నక్క-నారాయణ

"వో సింహాఁబావ: కల్ల కాదు ఈ
భూదేవితో"డని
తన శిరస్సు భూమ్మీద
టొక్కుటొక్కున టోకించె నపుడు
నమ్మెను సింహము నక్కటక్కులకు
అబద్ధమైతే అక్కడనే నక్కను
భక్షింతు ననుచు
ముందర పరా: నక్కనారాయణ
నీవు
నక్క ముందర సింహము వెనక
పాడుబావికాడికి వచ్చిరి
బావి బారెడు దూరము వుండంగానే
"వోఁయి సింహాల బావ: వో
మేనమామ:
సింహగాలి మహా దొడ్డది అన్నారు
నీవు ఇంతటనే వుండు నేను
వుండజూచి వచ్చేను"
సింహము నిలచెను నక్క బావికాడికి
వచ్చెను
తూర్పువొడ్డుకు వచ్చి నక్క
తొంగి తొంగి చూచె
పొద్దుకు ఎదురు నీడ కానకపోయె
పొద్దుకిందుగా వచ్చి మెట్టుమీద
కాలు వూనతొక్కినాది
తోక జల్పించి వొళ్ళు జుంజరించి
చెవులు బిక్కరించి పళ్ళు యాలకించి
కండ్లు వురిమి చూచి బావిలో
తొంగి తొంగి చూచె
సగముబావికి సరిపోయె దాని నీడ
కొండవలె సింహరాజును బావిలో
ఇరగదొయ్యి గలనని
సింహముకాడికి నక్క తర్లి వచ్చినాది
"ఇప్పుడిట్లు నీలగిరి మృగము
నీళ్ళపైన మేస్తూ వున్నాది బావ:
నేను ఎట్టు పోయి చూస్తినో
అట్లనే నీవు పోయి చూడమనెను"
సింహాలరాజు బావికాడికి వచ్చి
మెట్టుమీద కాలు వూనదొక్కి
చెవులు బిక్కరించి తోక జల్పించి
వొళ్ళు జుజ్జరించి గుడ్లు దిక్కరించి
పండ్లు యాలగించి బావిలో తొంగి
చూచేటప్పటికి
తననీడ తన కన్నులకు మహా
దొడ్డమృగముగా వుండెను
"వున్నాదోయి నక్కనారాయణా:"
"ఆహా సద్దుళాయకు బావ:
నీ ఆలుకుడు విని అది లోపలికి పోతే
నన్నుపట్టి భక్షింతామని వున్నావ నీవు:
ఎనకకు ఏడడుగులు వచ్చి
ముందరికి మూడు లగువులు వేసి
బావిలో గుబుళ్ళున దుమకవయ్య:"

నక్క చెప్పినట్టు బావిలో సింహము
గుబుళ్ళున దుమికెను
ఆదరి ఈదరి గెడ్డ లెస్సగ
తట్టుకున్నాది
పట్టుచిక్కక సింహరాజు
"నమ్మితిరో నక్కనాయణ!
నమ్మంగనే నిన్ను, నాలుగు
దోవలు చేసింది"
"నమ్మితే ఏమాయె నా మేనమామ!
ఆగెడ్డ ఈగెడ్డ లేసుకొట్టుకోరేదా?
కండలు గుండెలు నీకు కసిగండలు
కాలేదా?
ఆలుబిడ్డలమీద ఆశల విడిచి
హరిహరో యనుచు
అడుగుజారవయ్య!
నీకు హరిపురము గలుగును

నన్ను నమ్మినవారికి నరలోకము
లేదు
నన్ను నమ్మినివారికి నాగలోకము
లేదు
మోక్షలోకము వారికి మొనసి
వుంటినయ్య"
బావిగెడ్డస నక్క గంతులు వేసి
వూల తావేసి
తనకులము వారందరు గుంపులు
గూడిరి
తానే పక సింహము నేనే పక నక్క
నక్కచేతిలో సింహము చిక్కింది
ఎరుగడేమో!
అంతవాణ్ణి నేను కాలేనురన్న
అంత ప్రతిబంటు అవుము నాపేరు

## కరియావులరాజు బోడికలకు ఈగచాటువ చెప్పుట

ఈగవలె వాని బిరుదుకింద ఈగి
రమ్మన్నాడా?
ఈగకు వచ్చిన వృత్తాంతము వింరోయి
నా అన్నలారా!
చెంచుల వొళ్ళెమ్మ చెంచుల
పోతినాయుడు

కొండవుట్టగానే చెంచుల
పోతినాయుడు పుట్టెను
పోతినాయుడు పుట్టగానే కోన పుట్టింది
ఆ కోన పుట్టగానే చెంచుల వొళ్లెమ్మ
పుట్టింది
చెంచుల పోతినాయుడికి వొళ్లెమ్మకు

సంతానము లేక వారు చాల దుఃఖమున
రాయిగాని రాయంతా శిలగాను నోమి
చెట్టుగాని చెట్టంతా పత్రిగా పోమి
నిండుబిందెలు నోమి నారేళ్లు నోమి
ఎక్కి-పోయి కొన్నాళ్లు ఏలేశ్వరములు
నోమి
దిగివచ్చి కొన్నాళ్లు దీపాంత్రాలు నోమి
గంగవుతకాలు కలపొన్నలకు నోమిరి
చిన్నేటి వుతకాలు పెన్నేటికి నోమిరి
పెన్నేటి వుతకాలు చిన్నేటికి నోమిరి
ఎందునా వారికి గర్భం ఫలించక
పోయె
సగముప్రాయము పోయెను సంతానము
వుడిగెను
వక వక వెంట్రుకా నెరసె వళ్ళు
రవిదీసె
అంతట గోడికఈశ్వరుని కొలిచి
పూజచేసె
గోడిగఈశ్వరుని వరాన పుత్రుండు
గలిగె
ఆ కొండగృహములలో వుండే ఆ
చెంచువారికి
ఆముదము లేదు నూనె దొరకదు
తలకు తేనె, వొళ్ళుకు తేనె, కడుపుకు
తేనె, పైకి తేనె
తేనెతో కొన్నాళ్ళు కాలము గడుపుచు
నుండిరి

తేనె తాగిన బాలుడు నానాటికి తీసి
చిక్కి-పోతాడు
వకనాటి దినమందు చెంచుల వల్లెమ్మ
"నా పున్న పెన్నెలా! నా జోన్నకోడె!
కలవల చెలికాడా! కాంతిగల రాజ!
లేకలేక కన్నాము శోకరహకుజ్జి
గోడుండి కన్నాము గోవు ఆవుకోడెను
తేనె తాగిన బాలుడు చిక్కి-పోతాడు
నూనె తాగిన బాలుడు నునుపు
పెరుగును
తేనెకు నూనెకు సరిమార్చుక ర"
మ్మనెను
అంతట పోతినాయుడు అతి
వేడ్క-తోను
రొండు కొడుములకు తేనె పోసుకొని
పారుటాకు పోసి వాసెనలు కట్టి
ఎదురుచట్టె గోటికావిడిగా గట్టెను
ఏట జాగిలన్ని ఎంటబెట్టుకొని
చిలకల మలబాకు మొలక వేసు
కొనెను
జమదగ్ని పట్నానికి తర్లి వచ్చినాడు
సందులు గొందులు వీథులు బజార్లు
ఎరుకల బాసన ఏనాది బాసన
మధువో మధువో యని మధువమ్మ
సాగెను
మధువయింది ఎవరికి తెలియంగలేక
పిలిచింది లేదు వకరు ఆడిగింది లేదు

ముయ్యేడు వీధులు తిరిగి చాలించి
కులగిరి పట్నానికి తర్లి వచ్చినాడు
కులగిరి పట్నం ముయ్యేడు వీధులు తిరిగి
బాజారమ్మ బే మధువు మధువు అని అమ్ముతా వచ్చె
చదువు శాస్త్రములు చదివినాడు యామల పోలిసెట్టి
మధువు అంటేను ఏనాది బానన తేనె అనుకొని
తన దివాణముకాడికి పిలిపించెను చెంచుల పోతినాయుని
ఈ తేనెకావిడి ఇక్కడ దించమన్నాడు
పొరుటాకుల వాసెరలు ఇప్పమన్నాడు
తేనె పలచంగా వున్నదో చిక్కగా వున్నదో అని
గోటి పెనికిన తీసి గోడకు మీటెను
చుక్కవలె ఆ తేనె చక్కగా నిలచె
ఆ తేనెకు వక ఈగ వాలె
ఈగకు ఈగపులి పొంచె
ఈగపులికి పరడ పొంచె
పరడకు బల్లి పొంచె
బల్లికి ఎలుక పొంచె-
ఎలుకకు యామల పోలిసెట్టి పునుగుపిల్లి పొంచె
యామల పోలిసెట్టి పునుగుపిల్లికి
చెంచుల పోతినాయుని జాగిలము పొంచె
ఈగను ఈగపులి చంపె
ఈగపులిని పరడ చంపె
పరడను బల్లి చంపె
బల్లిని ఎలుక చంపె
ఎలకను యామల పోలిసెట్టి పునుగు పిల్లి చంపె
యామల పోలిసెట్టి పునుగుపిల్లిని
చెంచువారి యాటజాగిలము చంపె,
దినము వకటింటికి నూరువరాలు
పునుగాటి తెచ్చును నా పునుగుపిల్లి
అటుపంటి పిల్లిని యాటజాగిలము చంపెనని
తూచేటి తూనికకట్టె తీసుకొని
యాటజాగిలాన్ని తరిమి తరిమి కొట్టంగసాగె :
"వినవయ్య యామల పోలిసెట్టి నా విన్నపము నీవు
కొండగృహములలో వుండే చెంచు వారము మేము
యాటజాగిలము మాకు తోడు
మేము యాటజాగిలానికి తోడు
యాటజాగిలాన్ని కొట్టవద్దురయ్య :
నల్లమలకు పోయి నాలుగువేల పునుగుపిల్లులు తెచ్చి ఇచ్చేను

ఎర్రమలకు పోయి ఏడువేల పునుగు
పిల్లుల తెచ్చి యిచ్చేను
పచ్చమలకు పోయి పదివేల పునుగు
పిల్లుల తెచ్చి యిచ్చేను
అని కోపము చల్లార్చెను యామల
పోలిసెట్టిని
దిమాణముకాడ కూర్చుండ బెట్టుకొని
తేనెకు నూనెను సరిమార్చుకుంటూ
వుండిరి
ఆ సమయమున యాటజాగిలము
వచ్చి
చెంచుల పోతినాయుని తొడలమీద
ఆదమరచి నిద్రపోతూ వుండెను
తూచేటి తూనికకర్ర తీసుకొని
యాటజాగిలాన్ని అట్టే కణతలకు
పట్టికొట్టెను
విలవిల తనుక యాటజాగిలము
విడిచె ప్రాణములు
చెంచుల పోతినాయుడికి వుగ్రకోపంబు
వచ్చెను
మొనసి కోమటిబుద్ధికి ఇంత
పోసంబు లేదు
ఇంత మనివి చెప్పి సముదాయిస్తి నేను
రాజు మొకమున పొడవగా రాని
కోపంబు
ఈపు పొడవగా రాదు అని
అన్యాయముగా నా యాటజాగిలాన్ని
చంపితివి నీవు
అని చిలకలమొలబాకు చిలుకు ధట్టించి
యామల పోలిసెట్టి ఎదరొమ్మున
బొడిచె
దూదిపాన్పువలె వాడు భూమ్మీద
దుడ్డున పడెను
బజారమ్మడె చెంచులపోతినాయుడు
తర్లిపోతూ వుండగాను
యామల పోలిసెట్టిభార్య లక్ష్మిదేవమ్మ
అంగడికాడికి తర్లివచ్చినాది
తమపురుషుడు పడివున్నపాటు కన్నుల
జూచెను
మ్రొరోయని లక్ష్మమ్మ ఏడ్పంగ
సాగెను
ఇంత అన్యాయముగదా ఈ
కులగిరిపట్నమందు
ఇంత దిక్కుదెస లేదా ఈ కులగిరి
పట్నాన
అని యిట్లు లక్షువమ్మ అరవంగసాగె
కో అంచే కోటికి కూడిరి కోడెకోమిట్లు
వారి వారి ఆయుధములు వారు
అందుకొని
సంచులు, అడ్డలు, పళ్లు,ఎంచెంచి
కొలిచేటి పిచ్చమానికలు

తూచేటి గుండ్లు రూనెకట్టెంతో
చెంచువాణ్ణి చూలనే కొట్టిరి
అడ్డలతో చెంచువాణ్ణి తణగ గొట్టినారు
మానికలతో చెంచువాణ్ణి మగ్గనే
కొట్టిరి
పళ్లతో చెంచువాణ్ణి పట గొట్టినారు
సంచులతో చెంచులవాణ్ణి చావగొట్టినారు
చెంచులవాడిని యాటకాగిలాన్ని
కాలి వరియెంటిగట్టి గవినికవతల
వేసిరి పాతబావిలోన
అంత వొళ్లెమ్మ మూడు గెడియలు
చూచెను
మూడు దినములు చూచెను
మూడు గెడియలకు రాకపాయ
మూడు దినములకు రాకపాయ
ఏది సుద్ది ఏది వార్త తెలియక పాయ
ననుచు
దాసాని పువ్వులు కోసి గంపకు
పెట్టుకోని
పొడుగాటి ఎదురుచట్టెకు కుమారుని
వుయ్యాలతొట్టె తగిలించి
పువ్వులమ్మతా వచ్చెను పూబోణి
వొళ్లెమ్మ
కులగిరి పట్నానికి తర్లి పచ్చినాది
మగువలు సిళ్ళకు మచ్చేటి నీలాటి
రేవుకు తర్లివచ్చినాది

యాల పస్తిపన్ను లేఁ అన్యాచారి
పట్నానికి ?
ఎవరో నిన్ను సుధ్యాహ్నమువేళ
మధువో మధుమో యని పలుమర్మ్యాతా
డిచ్చె
నో అంచే కోనికి కూడినాడు లోడె
రోకుట్లు
యాటకాగిలాన్ని చెంచువాణ్ణి
చావగొట్టి పాడుబావిలో అటు
వేసినారు
అని యిట్లు ఆ పగుచలు
ఆరవిచ్చగాను
దాసాని పువ్వులగంప ధరణిపై విడచి
గుప్పుగుప్పున రొమ్ము గుమ్మిక ఇంతి
కొవ్వాడి వెంట్రుకలు కొట్లుమిట్లాడ
ఆహా యని పురుషపైని మోహమునను
కుండల ఆమంబు కుమిలిస యట్లు
కుమ్మరాము చిచ్చుపలె కుమారిలసాగె
తన పుణ్యపురుషుని కడకు తగ
దరలివచ్చె
బావిలో పడివున్న పురుషుని జూచి
పడి పొర్లాడుచు పణతి మూర్చిల్లె
నేలపై పురుషుని పెట్టి నెలత
భ్రమజెందె
వాలుకన్నుల నీళ్లు వరదలై పారె

కుడిచెయ్యి లోగాను తన పురుషునికి
వలంపూరి తిరిగి
తొణకి తమ పురుషుని తొడల
జేర్చుకొనెను
వో హో యని వొళ్లెమ్మ వలపోవ
దొడిగె
కొండ గృహములలో పుట్టి
మలల మాల్యవంతములలో పెరిగి
ఈ కులగిరిపట్నమందు కోమట్ల
చేతిలో
చావను వ్రాసినాడా బ్రహ్మ ;
.....
.....నో కొడుకును
అని గంధపుచెక్కలు తెప్పించి
కాష్టము ఏరుపరచి
పురుషుణ్ణి యాటజాగిలాన్ని దహనము
చేపించె
ఆడనుంచి చెంచుల వొళ్లెమ్మ
నల్లమలకు వచ్చెను నాలుగువేల
చెంచుల గూర్చెను
ఎర్రమలకు పోయి ఏడువేల
చెంచుల కూర్చెను
పచ్చమలకు పోయి పదివేల చెంచుల
కూర్చెను
చెంచువారి దండు ఎంటబెట్టుకొని
కులగిరి పట్నానికి తర్లివచ్చెను
చెంచుల వొళ్లెమ్మ
"వినరోయి అన్నలార ; నా
తమ్ములార ;
చీరగట్టిన ఆడకూతురు మనకు
తోబుట్టుమర్యాద
మొలతాడుగట్టిన మొగవాడు మనకు
బావమరిది మారు
మొలతాడు గట్టిన మొగవాడు లేకుండ
ఏరు పిడకలు ఏరినట్లు ఏరవలె మీరు"
అని చెంచువారి దండుకు సెలవు
ఇచ్చినాది
గోయిందా యని కులగిరిపట్నం
కోటలు బొరబడిరి
సందుగొందులు చాట్లు బొరబడిన
ఎందెందు బొచ్చినా ఎతికి పోసీక
లుంగల బొడిచిరి కత్తులతో నరికిరి
మొలతాడు గట్టిన మొగవాడు
ప్రాణలింగమాయె
ఏడుపుట్ల నల్లగాజులు ఏడుపుట్ల
నల్లపూసలు
ఏడుపుట్ల లక్కాకు ఈ
వక్కదినవారమందు
నీలాటి రేవులో ముండమోయించె ఆ
ఈగ కాదంటవయ్యా
అంతవాణ్ణి నేను కాలేనురన్న
అంతకు ప్రతిబంటు అవుదు నాపేరు

## కరియావులరాజు బోడికలకు బల్లిచాటుప చెప్పుట

బల్లివలె వాని బిరుదుకింద బాగి
రమ్మన్నాడా ;
బల్లికొచ్చిన వార్త వినరా
నాయన్నలార ;
కాళ్లచేతులు లేని ఎఱగగీత జోరీగల
బంట్రోతు
దినము వకింటికి గుక్కెడు రక్తం
బొక్కెడు కంద
ఆహారం తెచ్చి పెట్టుతూ వుండెను
జీవరాసులు గోవులు మేకలు
పశువు లన్నియును పూర్జివ మాయె
వకనాటి దినమందు మనిషిరక్తమున్ను
మనిషికింద తెచ్చియిచ్చెను
వుప్పపులుసు తినేటి శరీరం
మహారుచిగా నుండును
"వినవో జోరీగ బంట్రోత ;
ఇన్నాళ్లు తెచ్చినది
చప్పిడి రక్తం చప్పిడి మాంసం
ఈనాడు మహారుచిగా వున్నది
ఇకమీద ఇటువంటి మాంసం
ఇటువంటి రక్తం తెమ్మని పలికె
"అట్లానే తెస్తాను సామీ" యనెను
జోరీగబంట్రోతు
తర్లిపోతూ వుండెను జోరీగ
బంట్రోతు
బల్లి దరవాజాలో కాచుకొని వుండెను
"నీమోయి జోరీగబంట్రోత ;
విరవిర పొయ్యేవు ;
"దొరవారి భోజనానికి నరుంరక్తం
నరమాంసం
కొంచుకపోతూ వున్నాను"
"నాకు వినపడలేదు, ఇంకిట్ల వచ్చి
చెప్ప"మన్నాడు
వక అడుగువచ్చి మాటచెప్పెను
"పెద్దమనుష్యుణ్ణి, వినబడలేదు
చెవుకాడికి వచ్చి చెప్ప"మన్నాడు
చెవికాడికి వచ్చి చెప్పబోగాను
జోరీగను బట్టి నోట వేసుకొనెను
సరుల బతికించిందే బల్లి కాదంటయ్యా?
అంతవాట్టి నేను కాలేనురన్న
అంతకు ప్రతిబంటును అవుదును నేను
చీమవలె వాడి బిరుదుకింద చేరి
రమ్మన్నాడా ;
చీమపేరు గట్టిగా వినరా
సీమభూములను

.....

అని యిట్లు కరియావులరాజు
ఆనలేయగాను
అనుమంతు సంజీవరాయుడు
దేవళానికి తర్లివచ్చినాడు
"వినవయ్య సంజీవి దేవపుత్ర:
అనుమంతుపీర:
సంజీవి తెచ్చిక సాహసఘనుడ
అనుమంతుని వంశమువాణ్ణి నేను
అనుమంతా: నీవాడను నేను
నీచుడు గట్టిన బిరుదులు నీమీద
నీడలు పారుతున్నావి
నీవక్క బాహుబలిమిన వక్క లగువు
సత్తవ
నాకు ఇచ్చినట్లు అయితే
నీచుడు గట్టిన బిరుదులనీడలు
విడిపిస్తా" ననెను
అని యిట్లు కరియావులరాజు
ఆంజనేయుని వేడెను
అనుమంతు సంజీవరాయుడి మోప్రాన
వున్న
పువ్వులతోమాల రాజుకుడిబుజమున
వ్రాలె
అనుమంతు లగువు చిక్కెను రాజుకు
ఆడనుండి కరియావులరాజు శూరుల
గెమినికాడికి వచ్చెను.

## కరియావులరాజు బేతాళుని బిరుదులను విరుగదన్నుట

"వినరోయి వోరుగంటివార: వీర
పరివారమా:
కత్తిన కోసీననియేరు, కటారున
పొడిచి నేలతోసి ననియేరు
ముడియిప్పి నేలతోసి ననియేరు
బేతాళుడు కట్టిన బిరుదులు కముజు
కావలెను
నా యెడమకాలి బొబ్బెలు వక్క
డేగ కావలెను
బేతాళుడు కట్టించిన బిరుదులు వక
సాతికొంగ కావలెను
నా యెడమకాలి బొబ్బెలు వక్క
సాల్వ కావలెను"
అని అస్తకాండ్యాల చెల్లిన వారి
అయ్యల దలచినాడు
మేడేన వరిగిన మేనమామల
దలచినాడు

కాండేన వరిగిన కన్నతండ్రిని
తలచినాడు
బొల్లావు బసవన్ను బోరున తలచి
తనపాలి కాగొర్ల తెలుగురాయుణ్ణి
మతిన వేడినాడు
ఎగసెను కరియావులరాజు సతావీడు
యోజనాల బొడుగు
సాతికొంగమీద సాల్వ సంధించినట్లు
కముజుమీద డేగ వడిసిన రీతి
తన్నెను వాని బిరుదులు తావులు
తర్ల లేకుండ
పేనిగ తలకాయలంతేసి చిరుము
మువ్వల ఎగర తన్నినాడు
గానిగ కలమానులంతేసి గజ్జెల
కటారు విరగ తన్నినాడు
నూనూలు మోకులు తెగి నుగ్గునుగ్గు
లాయె
తోలుమాకులు తెగి తొంమ్మిదులాయె
వినప గొలుసు తెగితెగి విరిగె
కతారు
బారిమోకులు తెగిపడె భూమిమీద
సాపసుట్టుగ వాడి బిరుదులు ధరణిపై
వ్రాలె
ఈదిన వక తునక విరుసున వక
తునక
సదుర్న వక మువ్వ సావిడిన వక
మువ్వ

గుంటిచెరువున వక మువ్వ,
గుప్పుతెప్పున దుముకె
గుంటిచెరువు పచ్చాలు తల్లడిల్లదొరగె
బేతాళుడు సాము జేసేడి చిత్రం
గరిడిలో వకమువ్వ గల్లుర పడెను
వోరుగంటి పట్టాభిరుద్రుని
నుదురున వక మువ్వ జల్లుమపడెను
సాపసుట్టుగ వాడి బిరుదులు
ధరణిపై వ్రాలె
ఆడ కావిష్ల వున్న చోడికలు
విరిగిన చనుకలు నుదిటులు మోపులు
గట్టుకొని
బేతాళుడు సాముచేసేటి గెరిడి
మొగసాల
గెరిడిమొగసాల గెమినిచుంపర
పేసిరి
"చాలించు చాలించు బేతాళ నీ
చదువులు మాను
వీరసాలు ఆడితివి బేతాళ ఇదిగో
విరిగె కటారు
పవురుషాలు ఆడితివి బేతాళ నీ
బలుచిన్నె తొలిగె
తన్నెను నీబిరుదులు తావులు తర్లు
లేకుండ
సాపసుట్టుగ నీబిరుదులు ధరణిపై
వ్రాలె"
అని యిట్టు బోడికలు ఆడు మాటలకు

## బేతాళుడు కరియూవులరాజుతో పోట్లాటకు సిద్ధమగుట

పెటపెట దంతములు పెట్టార్చి
కొరికెను
అదిరిపడి బేతాళుడు ఆకాశమంటెను
మిట్టిపడి బేతాళుడు మిన్నంటుకొనెను
కొలువులో కొందర్ని కొట్టి
దుమికించె
వురువున పందిళ్లు వూచి పడదోచె
జారుబండన జారి జీరుబండన నిలిచె
జీరుబండన జారి జారుబండన నిలిచె
తొమ్మిదిమూళ్ళది తొడువు జముజాలి
కరువాలు వొరదీసి కత్తి జళిపించె
అప్పుడు బేతాళుడు ఆడె నొకమాట
"కలిగెనా నా సురియకు నరా
మాంసంబు నేడు
బిరుదు తన్నినవాణ్ణి ఎక్కడికి
పోకుండనైన
కనిపెట్టుక నుండుడా మీరు
మాళ్ళి దిగుజానికి పోయి
సెలవు తీసుకొని వచ్చి నేను తర్లి
వస్తాను"
అని పట్టు బేతాళుడు ఇరిగిన తునకలు
మొత్తమోటులు కత్తు గెమిడికొడ
కట్టించె
తల్లిదిగుజానికి తర్లి పెచ్చినాడు

ముందర దరవాజాకాడికి వచ్చేటప్పటికి
ముత్యాల ఆరతులు తెచ్చిరి
ఎనక దరవాజాకాడికి వచ్చేటప్పటికి
ఎర్రకూడు తీసినారు
మూడో దరవాజాకాడికి వచ్చేటప్పటికి
మిత్తికూడు తీసినారు
నాలుగో దరవాజాకాడికి వచ్చేటప్పటికి
పచ్చకూడు తీసినారు
అయిదో దరవాజకాడికి వచ్చేటప్పటికి
మగువలు ఆరతులు పట్టిరి
తల్లిదావుకు వచ్చెను ప్రదక్షిణము
తిరిగి
తల్లికి పడి సాగిలి మ్రొక్కి
మరిరెండు అస్తాల మనిమికి నిలిచెను
కొమారుని మొకారబిందము తల్లి
తప్పక చూచెను
"సిరిగల మొకారబిందము సిరులు
తొలగినాది
కాంతిగల మొకారబిందము కళలు
తొలగినాది
వడిగల మొకారబిందము వసివాడ్లు
వాడినాది
ఎవ్వరితో యుద్ధం వొప్పితివి కొడుకా

ఎవ్వరితో కార్యం వొప్పితివి
కొడుకా ?"
అని యిట్లు లింగమాదేవి
అడిగినందులకు
"దక్షిణాది నుంచి కరియూవుల నేనాగ
కన్య వచ్చినాది
కన్యను పెండ్లాడ కదిలి పోవలెను
దీవించి నను బంపు ధీరునిమీదికి
అక్షించి నను బంపు అమరునిమీదికి"
అని యిట్లు బేతాళుడు అనిన
మాటలకు

## బేతాళునితల్లి గొల్లవారితో విరోధము వద్దని కొడుకుకు చెప్పుట

కాంగనే కొమార ! నేనొక్క కాని
కలగంటి
వుత్తరాది నుంచి వొక కొమ్ము చేనుగ
వచ్చె
దక్షిణాదినుంచి వొక కొమ్ము చేనుగ
వచ్చె
రెండు వేనుగులు నడివీధిలో గిరిబడె
దక్షిణాది కొమ్ము చేనుగ వుత్తరాది
కొమ్ము చేనుగను
కుంబస్థలమున బొడిచి కూలంగ
దోసె
వల్లకాడు పోట్లాడ వద్దురా కొడుకా !
గొల్లవారితో విద్ధము వద్దురా కొడుకా!
గొల్లవారితో జగడము వొద్దురా
కొడుకా!
గొల్లవారితో పోరు వొద్దురా కొడుకా!
ఎలమంచి గొల్లలు కొడుకా!
ఎడ్డెమచ్చరీలు
పంపాద్రిగొల్లలు కొడుకా !
పట్టుమచ్చరీలు
ద్వారావతిగొల్లలు కొడుకా!
కావుమచ్చరీలు
వడ్డార మంచేను అడ్డాము నడుతురు
చలమంచేను చత్రాత నార
తీసేటివారు
మేకపెంటిక దీవి గన్న రాజులు వారు
మన పానుగంటికి పరదక్షిణాన
శనేశ్వరుడు అనే చట్టబండకింద
రాజనం మేసేటి రాజనం కోడిపుంజు
వుండెను

పంటవారి చిన్నది
భామనాయుకురాలితో
కోడిబందెము వొప్పెను
బ్రహ్మనాయుండు
జెట్టిపెరుమాళ్లు చెవులగోపన్న
ఇద్దరూ వచ్చి
వురవాళ్లు వేసి గుండు వుర్లదీసినారు
తలకోలలు వేసి గుండు తర్లదీసినారు
కలకోడి పుంజును కాంచక
పోయేటినాడు
మీతండ్రి రాయబేతాళుడు దళములు
తీసుకొని
రాళ్ళదిడ్డి బైరావ' అనే
రాతికనుమకాడికి అడ్డముబోయెను

కత్తిన నరుకలేదు కటారున
పొడవలేదు
వలచాత వొంచుకొని దాచేత మర్దించి
ధరణిపై త్రోసినారు
అటువంటి వారితో యుద్ధం వద్దురా
కొడుకా:"
అని యిట్లు లింగమాదేవి అనిన
మాటలకు
"ఆంపినా నేను పోదును అంపకున్నా
నేను పోదును"
అని యిట్లు బేతాళుడు అనిన
మాటలకు

## భార్యఅనుమతి గైకొని యుద్ధమునకు పొమ్మని బేతాళునికి తల్లి చెప్పుట

"ఏనరా: నా కొమార: విన్నపము
నీవు
పెండ్లి ప్రయోజనము కాకముందు
తల్లితండ్రి దీవెన
పెండ్లి అయినతరువాత నీకు
కులాంగనదీవెన
మగువ చిటిగోపు తావుకు తర్లి
పో"మ్మనెను

ఆడనుంచి బేతాళుడు చిటిగోపునగరికి
తర్లివచ్చినాడు
పంగళా రైలు తీసుక మగువ
చిటిగోపు
దరవాజకాడికి ఆ రైలు తెచ్చెను
ఆ రైలు పట్టించె అతి వేడ్కతోను
పురుషుని మొకారబిందము తప్పక
చూచెను

"ఎవరితో యుద్ధము వొప్పితివి
ప్రాణేశ:
ఎవరితో కార్యము వొప్పితివి
ప్రాణేశ :
ఎవరితో జగడము వొప్పితివి
ప్రాణేశ :
నీ సిరిగల మొకారబిందము సిరులు
తొలిగి వున్నాది
కాంతిగల మొకారబిందము కళలు
రాలిగి వున్నాని"

అని యిట్లు చిటిగోపు అడుమూటంకు
"దక్షిణాదినుంచి కరియావులనాగ ఒనే
కన్య వచ్చి వున్నాది
కన్యను పెండ్లాడ నేను కడెలి
పోవలెను
నిను నమితిపోరు తెస్తునే మగుడ
చిటిగోపు:"
అని యిట్లు బేతాళుడు ఆడు వార్తలకు

## బేతాలునిభార్య చిటిగోపునకు ఉపశకునము లగుట

"కాంగనే నా పుణ్యపురుషుడు:
నేనొక్క కానికల గంటి
దక్షిణాదినుంచి వక్క కొమ్ము బేసుగ
వచ్చె
మన వూవలతోటలో వుండే
వూడలమ్రిని
తుంబ స్తళమున పొడిచి
కూలంగదోసెను
మొనలు కిందాయె మోటులు మీదాయె
వల్లకాదు పోట్లాట వద్దు ప్రాణేశ:"
'దక్షిణాది కొమ్ము బేసుగ కరి
యావులరాజు
ప్రపంచమంతా నేను, కలకోలు
కాలమైన వారికి కాలాన చావు
లేదు'
'చెడిపోయి నేను వడ్లవారింట
వడియేకులు వడక కలగంటి
వల్లకాదు పోట్లాట వద్దు ప్రాణేశ:'
'కరియావుల రాజును కత్తుల
గెరిడిలో చంపిన వెనుక
అతని భార్య వడ్లవారింట వడియేకులు
వడక పంతమున్నాది ధామ:'
పప్పుతో పదివేలు శాకాపకూరలు
కావించినాది

చారెడు బియ్యము చేటకొమ్మున బోసుకొని
బేతాళుని వంటకు దంచబోగాను
కాకిమూకలు గూడి బియ్యము కవురు లాడి పోయె
''వల్లకాదు పోట్లాట వద్దు ప్రాణేశ!''
''కరియావులరాజు బలగము కాకిగుంపు కద్దు
కాకులకు కూడువేసి వారు కన్నీరు పెట్టేరు''
కడిగి గాలించి బియ్యము వంటశాయ పోగాను
వకపక్క వుడికి వకపక్క వుడకక
ముప్పాలు బియ్యమై పోయెను వంట
పప్పుచట్టి పగిలి మూడు కుప్పలై పడెను
''వల్లకాదు పోట్లాట వద్దు ప్రాణేశ!''
'వినవె చిటిగోపు! నీకు విన్న వించేను

కత్తుల గెరిడిలోను కరియావులరాజు శిరసు
గాజు స్తంభానికి వేసి నొక్కిన వెనుక
వాని తలమెదుడు మూడు కుప్పలై నిలుచు పంథమున్నాది'
వంటచేయ చిటిగోపు వర్జించినాది
వుట్లమీద నూనె సిద్దెలకు వంచి
సిద్దెనూనె సిరిగిన్నెలకు వంచి
సిరిగిన్నెలో నూనె శిరసు అంటపోగాను
దారబందము తాకి తలవమురు చిందెను
'వల్లకాదు పోట్లాట వద్దు ప్రాణేశ
అనేకవిధముల అపుశకున మాయె'
అని యిట్లు చిటిగోపు ఆడు మాటలకు
'కత్తుల గెరిడిలో వాని శిరస్సు వుత్తరించిన వెనుక
వాని రక్తంబొట్లు నేల బడను పంత మున్నాది'

## చిటిగోపుహితవు వినక బేతాళుడు పోట్లాటకు బయలుదేరుట

అని యిట్లు బేతాళుడు అనిన మాటలకు
అందముగా అరిటాకు సుందర నిమిడి
అన్నము వడ్డించె అతిథ చిటిగోపు
అన్నము భోంచేసి హస్తములు కడిగి
వయ్యన ఎగుళ్లు వడచిన వెనుక
లగువు చల్లాతము బిగువుగా తొడిగినాడు

శిరసున కట్టినాడు కిసురుకత్తులును
రొమ్మున కట్టినాడు రోషణిన్న
కత్తులూను
ఈపున కట్టినాడు విసురు కత్తులూను
ముంజాత కట్టినాడు కురచ బాకులూను
మోకాలు కట్టినాడు మోపుదిడ్లు కుత్తులు
వకచెంప వెంట్రుక దిగ గొరిగించినాడు
పసుపు వూసి కుంకముబొట్లు
పెట్టినాడు
వకచెంప స్త్రీరూపు వకచెంప పురుష
రూపు
వేదుపందిరూపు వేషమేసినాడు
దట్టెముపై రెండు ఆయుధాలు
ధరియించినాడు
తన దగ్గిరవున్న పిల్లబోడికలకు
మీసాలు దిగ గొరిగించినాడు చీరలు
కట్టించినాడు
పసువుబూసి కుంకము బొట్లు
పెట్టించినాడు
అరివేణిబుడ్లు వారిచేత అందిచ్చినాడు
ఇరుపార్శ్వాలా గౌరికల్యాణం
పాడించుకుంటూ
విసురిసురు కోపాన వీధులకు వచ్చేను
సాములు పరవళ్లు చేస్తూ భేతాళుడు
సాగివస్తూ వుండెను
ఏడి కరియావుల రాజు? ఏడి ఏడి?
యనుచు కలవరిస్తూ వచ్చేను

తిమురుచూ లేచెను కరియావుల రాజు
ధీరత సింహమురీతి
ఎదురేగి ఏడు అడుగులు ఏతెంచి
పోయెను
ఏడి ఏడని నీవు కలవరిస్తూ వచ్చినావు
ఏడిది ముట్టరాదు ఉడుకుది అంటరాదు
ఏడిదిగాక నీపాలిటి కరియావుల రాజు
సద్ది అనుకుంటివా?
అని యిట్లు కరియావులరాజు అనిన
మాటలకు
ఎదురొమ్మున వున్న నల్లగుండె వీడు
దబ్బలై పగిలె
అప్పుడు బేతాళుడు ఆడె నొకమాట:
'సింహరాహు గలవాడు కరియావుల
రాజు
పంజమాటలు ఆడి నన్ను పారి
పొమ్మనక
సింహముముందర తెచ్చి
తోస్తిరా నన్ను
కోసమాటలు ఆడి నన్ను పారి
పొమ్మనక
రోషాలు ఎక్కించి బాలుడంటిరి మీరు'
అని యిట్లు బేతాళుడు బోడికలమీద
దూరెను
అప్పుడు బేతాళుడు ఆ కరియావుల
రాజు
అన్నలు తమ్ములుగా భావించుకొనిరి

# బేతాళుడు కరియావులరాజు ద్వంద్వ యుద్ధమునకు సిద్ధమగుట

"యాడ పోట్లాడదాము తమ్ముడా, కరియావుల రాజ ?"
"అన్నవు నీవు ఎక్కడ సెలవిస్తే అక్కడ నే"ననెను
"ఈథిన పోట్లాడదామా కరియావుల రాజ ?
"ఈథిన పోట్లాడితే ఇల్లాళ్లు మెచ్చరు"
"చదుర్న పోట్లాడదామా కరియావుల రాజ?"
"చదుర్న పోట్లాడితే సభవారు మెచ్చరు"
"రచ్చన పోట్లాడదామా కరియావుల రాజ ?"
"రచ్చన పోట్లాడితే రాజులు మెచ్చరు"
"బజార్న పోట్లాడదామా కరియావుల రాజ ?"
"బజార్న పోట్లాడితే బావలు మెచ్చరు"
"ఎక్కడ చెప్పినాను అక్కడ వోక్షములు తెస్తూన్నావు
ఇక యాడ పోట్లాడదాము కరి యావుల రాజ ?"

"కోటి గెరిడీలలోను మేటైన గెరిడి కతుల గెరిడిలో వక చెయ్యి ఇచ్చేను పదర !"
కత్తు గెరిడి అనగాను బేతాళుడు గల్లున నవ్వెను
ఏక త్తి సందునైనా తొలగదోసి సంహారం చేస్తానని ధైర్యము పుట్టెను
బేతాళుడు ముందర రాజు వెనక వీథిలమ్మిడి తర్లి వస్తూ వుండగాను
వోరుగంటి ప్రజలు వో వో అని అడలంగ సాగిరి
కూతుళ్లు గలవారు రాజును చూసి కుమారిల్ల సాగిరి
కొడుకులు గలవారు రాజును చూసి గోడున అడిలేరు
సూర్య చంద్రులకు వోక్షము వున్నాది ఈ రాజుకు వోక్షము లేదు
రామ లక్ష్మణులకు వోక్ష మున్నాది ఈ రాజుకు వోక్షము లేదు
కంచమున కుడిచి వారితల్లి మంచాన పడినా

మల్లెల పాన్పుమీద వాకిలల్లికి
మనసెట్లు పొందెను ?
ఏటి ఇసుక నైనా ఎంచంగవచ్చును
బేతాళుడు చంపిన మాష్టీ నెంచంగ
రాదు
తల ఎంట్రుకలైనా ఎంచంగ వచ్చును
బేతాళుడు చంపిన వారిని ఎంచంగ
రాదు
మింటిమీది చుక్కలైనా ఎంచంగవచ్చు
బేతాళుడు చంపిన వారిని ఎంచంగ
రాదు
ఆకాశవాణి మింటికి ఎగదియ్యరాదా
ఈ రాజును ?
భూమమ్మ పాయిచ్చి కొంచక పోరాదా
ఈ రాజును ?
"అక్కలారా ! నా చెల్లిండ్లలారా !
అలివేణులారా !
దుఃఖము నీకేల ? దుగుదాయ మేల !
చింతింప నీకేల ? శివుని దూరనేల ?
గెడియకెల్ల కత్తుల గెరిడిలో బేతాళుని
పొడిచి
కొవ్వుల కండలుగా భూతాలకు విందు
పెట్టి
గెరిడెల్లి వచ్చేటి రాజును నేను"
అని సకల జనులకూ శోకము
మాన్పెను కరియావుల రాజు

బేతాళుడు ముంచర రాజు పెనక
కత్తులగెరిడికాడికి చర్లి వచ్చినారు
"పడవోయి కరిమాపురాజ
గెరిడిలోకి నీవు"
"నీవు ముంచర ప పయ్యా నేను
పెనక వచ్చేను"
అని యిట్లు రాజు ఆగు మాటలకు
తాను గట్టిన బిరుదుకించ తాను
సిగ్గుపడక దూరెను బేతాళ
అనుచుంతు లగువ్రజేసి కరిమావుల
రాజు
కత్తుల గెరిడిలో గల్లున ఎగిరి
దుమికెను
కోటానకోట్లు ఆ గెరిడిలో కోర
దానవులు
కరియావుల రాజుమీదికి గ్రక్కున
వచ్చిరి
ఎడమచేత మర్దించి ధరణిపై
వొంచినాడు
గెడియసేపు నిదానించుడీ భూత
రాక్షసులార !
బేతాళుని పొడిచి కొవ్వుల కండలుగా
భూతాలకు ఇందుపెట్టి
గెరిడెల్లి పోయేను అని యిట్లు
భూతాలకు ఆనతి జెప్పెను

అప్పుడు బేతాళుడు నాలుగు అల్లలు గీసె
తమ్ముడా ! కరియావులరాజు అల్ల వొప్పుకోమనెను
నీవు అన్నవు ముందర వొప్పుకుంటే చిక్కి మిగిలిన అల్లలు నా పాలు అనెను
వుత్తరపుతట్టు అల్ల వొప్పుకొనెను అన్న బేతాళ
అప్పుడు కరియావులరాజు అళ్ళున నవ్వి
''నాలుగు అల్లలు వుండంగ బేతాళ ! వుత్తరపు అల్ల వొప్పుకుంటివి ? వూరికి వుత్తరాన కాడు అన్నారు కాడు వొప్పుకుంటివి నీకు కాడే గెతి గదర !"
''నీవి ఎన్ని అస్తాలు ? ఎన్ని ఆయుధములు ?" అని అడిగెను బేతాళుడు
''నీవు అన్నవు ముందర జెప్పితేను అటువెనక చెప్పుతా" ననెను
''నావి ధట్టెముపై రెండాయుధాలు మూడు అస్తాలు తొమ్మిదిమూళ్లది తొడుపు జముదాళి వకటి"
అని యిట్లు బేతాళుడు ఆడు మాటలకు
"వినరా ! బేతాళ ! విన్న పము నీవు దేవేంద్ర దేవతలు అష్ట దిక్పాలకులు ఇచ్చిన అస్తాలు రెండు మాతండ్రి సింహాద్రినాటి మూడు జానల ముప్పిరి సురియ వకటి నీవక్క అస్తము నీవక్క సురియ నామీద వుండజూపు"మన్నాడు
"ముందర ముప్పైమూడు ఆయుధాలు మూడు అస్తాలు నామీద వుండ జూపు" మన్నాడు

## పోట్లాట

ఆల్లవేసి కటారు అటుఎగర జిమ్మె పోటులేదని మచ్చపుటమ తానెగసి శిరుసున కట్టివున్న కిసురుకత్తులు తీసినాడు
ఘాత మీదను ఘాత గగ్గోలుపరచి

బాకు సాధన పరువళ్లతోను కరియావులరాజు మీదికి కదిసెను బేతాళ
ఎదురొమ్మున బొడిచెను రాజును బేతాళుడు

కరియావుల రాజును గరీన పొడిచె
ఎడమచేత కత్తులు ఎగరదట్టి వేసె
పోటులేదని మచ్చపుటము తానెగసె
ఈపున కట్టివున్న ఇసురుకత్తులు
తీసినాడు
దక్షిణంవున్న కరియావుల రాజును
వుత్తరం తోలినాడు
కరియావుల రాజును కటారున
పొడిచినాడు
ఎడమచేత కటారు నెగదట్టినాడు
రొమ్మున గట్టివున్న రోషబిళ్ల కత్తులు
తీసినాడు
వుత్తరంవున్న కరియావులరాజును
దక్షిణం తోలినాడు
కరియావుల రాజును ఘల్లున పొడిచెను
ఎడమచేత కత్తులు ఎగర తట్టినాడు
పోటులేదని మచ్చపుటము తానెగసె
ముంజేత గట్టివున్న మురుగుబిళ్ల
కత్తులు తీసినాడు
దక్షిణంవున్న కరియావులరాజును
తూర్పు దిప్పినాడు
ఘాతజేసి కరియావుల రాజును ఘల్లున
పొడిచినాడు
ఎడమచాత కత్తులు ఎగర తట్టినాడు
మోకాటికి కట్టివున్న మోపుదిండ్ల
కత్తులు తీసినాడు

ఘాతమీదను ఘాత గగ్గోలుపరచి
కరియావులరాజును పక్కన
పొడిచినాడు
పక్కన పొడిచినకత్తులు కడబడ
జిమ్మినాడు
పోటులేదని మచ్చపుటము తానెగసె
తొమ్మిదిమూళ్లది తొడుపు జముదాళి
తీసినాడు
సాములు చేయుచు పరువళ్లతోను
నాలుగు మూలల తిప్పెను
కరియావులరాజును
కత్తులగెరిడి కనబడకుండాను
రవధూళి ఎగిరెను
ఎర్రగావు కప్పెను కత్తుల గెరిడంతా
వోరుగంటి ప్రజలు బేతాళుని
బొడికలు
గొప్పైన గుడిగోప్రాలు ఎక్కి కోట
బురుజులు ఎక్కి
బేతాళుని విధము చూస్తూ వున్నారు
రవధూళి ఎగిరెను రాజును
బేతాళుడును కానరాలేదు
అప్పుడు బేతాళుడు ఆడె నొకమాట
"నాదట్టి ముప్పైరెండు ఆయుధాలు
అయింది
మూడు అస్త్రాలు అయింది
నీ వక అస్త్రము నీవొంటి సురియ

నామిద వుండజూప"మనెను
"వినరాఅన్న బేతాళనీవలె ఎడమ
దట్టెమున చూపి
కుడిదండెమున జూపే రాజులము
గాము
కుడిదండెమున జూపి ఎడమన జూపే
రాజులము గాము
సూర్యచంద్రులకు వోక్షము వున్నాది
నా ఆస్తానికి వోక్షము లేదు
రామలక్ష్మణులకు వోక్ష మున్నాది
నా అస్తానికి వోక్షము లేదు
నడిమేలు వుంగరమునందుల నల
సురియ వస్తాది

సూసి తప్పించుకోరా అన్న బేతాళ
పుడతానే పుట్టింది నొష్ట సుక్క-బొట్టు
వకటి
పుట్టుమచ్చకు నా సురియ మసులు
చున్నాది
సూటిగా బెట్టింతు నీనొష్ట సుక్క-
బొట్టు వకటి
నీ సుక్క-బొట్టుకు నా సురియ
మసులుచున్నాది
అని ఎడమకాలి బొక్కెలు దుమ్ము
ఎగరజిమ్మినాడు
బేతాళుడి నొష్టదుమ్ము చుక్క-వలె
నిలిచె

## కరియావుల రాజు బేతాళుని వధించుట

భూతమీదను భూత గగ్గోలుపరచి
ఎడమపాదమున బేతాళుని కుదర
దొక్కినాడు
బేతాళుడి సుక్క-బొట్టుకు సురియ
సురియ సూటిగా విడిచినాడు
పొడిచెను కరియావులరాజు పోటు
గెండిగుండ ఎళ్ళివచ్చె
మతిదప్పి బేతాళుడు మానై
కరియావుల రాజుమీద వరగ
బోగాను

దాచేత మర్దించి ధరణిపై తోసెను
మూడు దోసిళ్ల రక్తము ఎత్తి
వోరుగంటి శంభునికి కానుక
బెట్టినాడు
కొలువుకండలుగా భూతాలకు
సెలవిచ్చినాడు
వోరుగంటి ప్రజలు బేతాళుని బోడికలు
బేతాళుని వరసవార్లు బేతాళుడు
వరగగాను
అతిక సంతోషమున అక్షన నవ్వారి

అప్పుడు కరియావులరాజు ఆడె
నొకమాట
"బేతాళునికి వరసదార్లు వున్నట్లయితే
వానికి అన్నలు తమ్ములు,బావలు
మరుదులు
నీడుతరాల దాయదాయాదులు
ఎవరైనగాని
వున్నట్లయితే ఇప్పుడే రండి ఈకత్తి
గెరిడికి
లేకుంటే మానుకోని వుండండా మీరు
సురియకు నిమ్మకాయలు దారము
విడచి
వరలో వుత్తరిస్తివైన సురియ చేసేది
రాజునుగాను"
అని యిట్లు కరియావులరాజు
ఆకసంయెత్తు
"వానికి అన్నలులేరు తమ్ములు లేరు
దాయాదిబలగము లేరు
వాడు వక్కడే వుండెరు పసిగొయ్య
ఈ పట్నాన వాడు
వక్కరూ నీకేతిలో చచ్చెను"
అని యిట్లు వోరుగంటివాడు అనిన
మాటలకు
కిత్తులగెరిడి గల్లున ఎగిరిదాటి

## కరియావుల రాజు బేతాలుని తమ్ములను చంపుట

నడివీధిగుండా రాజు నడిచిరాగాను
వాడికి గల తమ్ముడు
ముచ్చుకాసూర్యుడు
ముద్దుబేతాళ అనువాడు
"మా యన్నను చంపి నువ్వు
ఎందుబోతావు?
తిరుగు నామీదికి తిరుగు" అన్నాడు
తిరిగి చూచి కరియావుల రాజు ధీరుడై
నిలచి
ఇంత మోసము వున్నది
వోరుగంటివారిలోను
ఏమి వుండినా నన్ను ఏమి
కాయగలవని
జుట్టు బట్టుకొని నేలకు వంచినాడు
పిడిగుద్దులు గుద్దినాడు
ముచ్చుకాసూర్యుణ్ణి
నెత్తురు గక్కుచు ముచ్చుకాసూర్యుడు
నేలపై వరిగెను

మరి మూడడుగులు రాజు
మొనసిరాగాను
వాడిగల తమ్ముడు రంపాల కేశవయ్య
రాయబేతాళుడు
"మా యన్నల ఇద్దర్ని చంపి నీవు
ఎందుబోతావు?
తిరుగు నామీదికి యుద్ధానికి
తిరగమన్నాడు"
కన్నుల చూచెను కరియావులరాజు
చెయ్యి బట్టుక వాడి నెత్తిన గుద్దగాను
జానెడు పొడువు నాలిక తెరిచెను
వాడి శిరసు పగిలి మెదుడు కుప్పలుగా
పడెను
ముగ్గురి మాష్టీల కొట్టెను వక్క-
ముమ్మరమ్మునను
ఆడనుంచి కరియావులరాజు తర్లి
వొస్తూవుండగాను
స్నానమాడు జలధిలోకి తానుపోయినాడు
స్నానమాడి రాజు ధవళవస్త్రము గట్టి
విభూది పూసెను ఆ రాజఘనుడు
సంతవీధులగుండా రాజు
తర్లివచ్చినాడు

## కరియావుల రాజు శంభుని సేవించుట

శంభుని దేవళానికి చేరంగ వచ్చెను
ప్రదక్షిణం తిరిగి పరమేశ్వరు చూచి
శంభునికి శివపూజలు కావించినాడు
పందుము సెనిగెలు పలారము
చేయించె
శివపూజలు చేసి శివుని మెప్పించి
అన్నలు పోయిన దోవ తమ్మునికి
తెలియక
అనుమంతు సంజీవరాయుడు దేవళానికి
తగ దర్లివచ్చె
అంజలి జేసి మ్రొక్కె ఆంజనేయునికి
పిల్లబంటుని పిలిచి భీకరంబున
తన తేజీని తెమ్మని విన్నవించెను
కరియావుల రాజుకొలువుకు అశ్వాన్ని
తెచ్చెను
అశ్వాన్ని ఎక్కెను ఆ రాజఘనుడు
ఈదులు బజార్లు విడిబడి రాజు
సన్నజంబుల వీరబయటికి తర్లి
వచ్చినాడు
తమకు ఎత్తించి వుండేటి కరకంచు
గుడారులో కొలువుదీరినాడు
అంతట వోరుగంటివారు
పానుగంటివారు

గవిలికొండవారు గవిచెర్లవారు
కొలువుచావిడిగా కొలువై కూర్చుండిరి

ఆ పట్నము ఏలేటి పట్టాభిరుద్రుని
కొలువుకు పిలిపించుకొని
అందఱుగుమిగూడి ఆలోచన చేసిరి

## పట్టాభిరుద్రుడు కరియావుల రాజుపై అయితమరాజుకు పితూరీ చెప్పుట

"భూమిలో యాదవులు పుణ్యాత్ములని
చెప్పుదురు
శరణంటే కాస్తురు అభయమంటే
వెనకేసుకొస్తురు
శరణంతా బిరుదులు వారిమందన
చెల్లివున్నాది అని చెప్పుదురు
తిరుణాళ్ళని మాభూమికి మీరు
తర్లివచ్చినారు
తిరుణాళ్ళ సేవించి మీరు లిరిగి
పోకుండ
మీతమ్ముడు కరియావుల రాజు
అనేవాడు వచ్చి
మా పట్నమంతా అల్లకల్లోలము చేసి
బేతాళుడు కట్టించిన బిరుదులు
వేగిరం తన్ని
ముగ్గురు మాష్టీలను వక్క-
ముమ్మరంబున జంపి
మా పట్నమంతా రూఢిపరచి
మీ తమ్ముడు కరియావులరాజు
తర్లివచ్చినాడు" అని
నెత్తురు తడిసిన కోకలు హర్కార్ల
చేత
సన్నజంబుల వీరబయటికి
అంపించినారు
ఆడనుంచి హర్కార్లు తగ దర్లివచ్చిరి
అయితమరాజు కొలువుకు అతివేగ
వచ్చిరి
నెత్తురుకోకలువారు అయితమరాజు
ముందర వుంచిరి
నెత్తురుకోకలు చూచి రాజు ఆగ్రుడై
మండెను
కన్నుల కోపంబు గడలుకొనంగ
భగ్గుభగ్గున మండి పల్లికొండను పిలిచె

## అయితమరాజు కరియావులరాజునుచంపుట కాజ్ఞయొసంగుట

"వినవే విద్ధముల ఇలగురువ :
ఇల్లటను అల్లుడా :
పందముల పల్లికొండ : బంధు
సహోదరుడ :
నా తమ్ముడు కరియావులరాజు
అయినచోట వాడు కానితనము
తెస్తాడు
కలహము లేనిచోట కలహము
తెస్తాడు
పోరు లేనిచోట పోరు తెస్తూవున్నాడు
జగడము లేనిచోట జగడము తెస్తాడు
ఎన్నాళ్లకైనా మనకు మోసమేను మన
పట్నానికి మోసమేను"
అగ్గులు గురియుచు బగ్గుబగ్గున మండి
"ఈ రాజును పెట్టుకొనేది అగ్గులు
వొడిగట్టినట్టు
బావ రావే పల్లికొండ : కరియావుల
రాజును చంప
నెత్తురుకోకలు వోరుగంటికి
ఆంపించు బావ :"
ఆ మాటలు విని పల్లికొండ బగ్గుబగ్గున
మండి ఆడె నొకమాట
"వినవయ్య నా మరది : అయితమరాజ
పగవారి మాటలు విని నీ సైదోడును
చంపుమనేవు మరిది ముందువెనుక
తెలియక :
కరియావుల రాజును చంపుమంటిని
నా చిన్నమరిది :
ముందువచ్చే యోచన తెలియక పోయె
నా చిన్నమరిది :"
అని యిట్లు పల్లికొండ ఆడుమాటలకు
ఆగ్రుడై మండి అయితమరాజు ఆడె
నొకమాట
చేసెను కోపంబు శంకలేకుండ
"నెత్తురు కోకలు వోరుగంటికి
అంపించవే బావ
లేకుంటే బావ పల్లికొండ : ఆయుధం
మీద ప్రాణం వొప్పిస్తూ వున్నాను"
"వల్లవుల నా మరిది : వలురాచమరిది :
మీకు పట్టపుదొరలకు ఇంత కోపంబు
యాల :
మేము ఏమి కాయగలము :
మంచి"దని వప్పుకొనెను మరి
పల్లికొండ :
ఆడనుండి వచ్చెను మరి పల్లికొండ
ఏడు నిలువులలోతు కావుపాతర
తావించినాడు

అశ్వానికి గెడ్డి కవళం ఆ కావు
పాతరలో కావించినాడు
ఆ రాజుకు అన్నములు ఆ కావు
పాతరలో వుంచెను
ఆ కావుపాతరమీద పలకలు
పరిపించినాడు
కరియావుల రాజుకొలువుకు వచ్చెను
బావ పల్లికొండ
"మా మనవి చేకొని మమ్ము
రక్షించవయ్యా
పిన్నమామలకు అల్లుడా : బిరుదుగల
రాజు :
నిన్నటి దినము మేము వోరుగంటికి
పోయిన వెనుక
మరిదీ : కరియావుల రాజు : నన్ను
జంబుల వీరబయలు విడిచి
వోరుగంటికి వొచ్చినారని పట్టాభి
రుద్రుడు కమ్మలు పంపెను
కమ్మ చదువగాను వోరుగల్లంతా
అలాకు పరచినట్లు వుండెను
అంతట మీయన్న అయితమరాజు
కొలువుకు
వోరుగంటివారు పొనుగంటివారు
గవిలికొండవారు గవిచెర్లవారు
నెత్తురుకోకలు అంపించినాడు
అది చూచి మాయన్న ఆగ్రహుడై మండి
వల్లవుల నా మరిది : పలురాచమరిదిః
కాకులు దూరని కారడవిలోను
చీమలు దూరని చిట్టడవిలోను
నిను చంపి నెత్తురుకోకలు
వోరుగంటివారికి పంపించమన్నాడు
ఎంత చెప్పిన వినలేదు మీయన్న
అయితమరాజు
నా మనవి నీపు చిత్తగించినట్లుంటే
ఏదుగెదియలు నిన్ను కాపుపాతర్లో
వుంచి.
ఎనిమిదో గెడియకు మరిది
కరియావులరాజు
మీ అన్న అయితమరాజుకొలువుకు
నిన్ను తెచ్చేను నా చిన్నిమరదా"
అని కరియావుల రాజుకు చూచి
చెప్పినాడు
కోపమున లేచి కరియావులరాజు
ఆగ్రహుడై మండెను
తెల్లని కన్నులకు తెచ్చె రక్తంబు
గరగర అంబులు నాటినట్లాయెను
అంతట బావ పల్లికొండ ఆడె
నొకమాట